శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభగవద్రామానుజవిరచితే

# శ్రీశారీరకమీమాంసాభాష్యే

ఉపాసనాధ్యాయాభిధాన

తృతీయేధ్యాయే వైరాగ్యనామకో ప్రథమః పాదః

## ॥ తదన్తరప్రతిపత్త్యధికరణమ్ ॥ 3-1-1 ॥

*॥ సి.సూ.॥ తదన్తరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్॥ 3-1-1 ॥*

అతిక్రాన్తాధ్యాయద్వయేన - నిఖిలజగదేకకారణం నిరస్తనిఖిలదోషగన్ధం అపరిమితోదారగుణసాగరం సకలేతరవిలక్షణం పరంబ్రహ్మ ముముక్షుభిరుపాస్యతయా వేదాన్తాః ప్రతిపాదయన్తీత్యయమర్థః, స్మృతిన్యాయవిరోధ

---

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

అస్మద్గురుభ్యో నమః

శ్రీ.ఉ.వే.పురిశై నడాదూర్ కృష్ణమాచార్యస్వామినే నమః

# సుఖబోధిని

ఉపాసనాధ్యాయమను మూడవ అధ్యాయము. వైరాగ్యపాదమనబడు మొదటి పాదము.

## ॥తదంతరప్రతిపత్త్యధికరణము ॥ 3-1-1 ॥

***॥సి.సూ.॥ తదన్తరప్రతిపత్తౌ రంహతిసంపరిష్వక్తః ప్రశ్న నిరూపణాభ్యామ్॥ 3-1-1 ॥***

**స్వతస్సిద్ధం శుద్ధస్ఫటికమణి భూభృత్ ప్రతిభటమ్**
**సుధాసధ్రీచిభిః ద్యుతిభిరవధాత త్రిభువనమ్।**
**అనన్తైః త్రయ్యన్తైః అనువిహితహేషాహలహలమ్**
**హతాశేషావద్యం హయవదనమీడీమహి మహః॥**

నాలుగధ్యాయములుగల ఈ శారీరకశాస్త్రమందు మొదటి రెండధ్యాయములు ఒక పేటిక యనియు, తరువాతి రెండు అధ్యాయములైన మూడవ, నాలుగవ అధ్యాయములును రెండవ పేటిక అనియు చెప్పుదురు.

మొదటి రెండు అధ్యాయములను విషయద్వికమనిగాని సిద్ధద్వికమనిగాని చెప్పుదురు. తరువాతి రెండు అధ్యాయములును విషయిద్వికము లేక సాధ్యద్వికము అనియు, అందురు.

పూర్వద్వికమందు బ్రహ్మమను విషయమునుగురించి వివరింపబడుటచే అది విషయద్వికమనబడు చున్నది. బ్రహ్మము సిద్ధముగా (ఎల్లప్పుడును) నుండుటచే దానిని గురించి వివరించు ద్వికము సిద్ధద్వికమని కూడ చెప్పబడుచున్నది.

ఉత్తరద్వికమందు బ్రహ్మమును ఉపాసనాత్మకజ్ఞానమునకు, అనుభవమునకు విషయముగా చేసికొని, ఉపాసనమును గురించియు, దానివలన కలుగు భగవదనుభవమును గురించియు చెప్పుటచే విషయిద్వికము అనియు అందురు. అనగా, మూడవ అధ్యాయములో బ్రహ్మవిద్యను - బ్రహ్మోపాసనమును గురించి విచారము చేయబడుచున్నది. ఉపాసనమనునది బ్రహ్మమును పొందుటకు సాధనము లేక ఉపాయము. అందుచే మూడవ అధ్యాయము సాధనాధ్యాయమనబడుచున్నది.

(గమనిక- పూర్వద్వికము అనగా ముందరి రెండు అధ్యాయములు. ఉత్తరద్వికమనగా తరువాతి రెండు అధ్యాయములు. పేటిక అనగా ఒకే విషయమును గురించి రెండు అధ్యాయములలో చెప్పబడుటచే రెండు అధ్యాయములను ఒక పేటిక అని యందురు. ఇట్లే అధికరణములలోకూడ పేటికలు ఉండును.)

ఉపాయమనగా ఒక జ్ఞానవికాసవిశేషము. ఈ జ్ఞానవికాసవిశేషము కరణ-ఇంద్రియ సాపేక్షమై, శాస్త్రవిహితమై, సత్యత్వాది స్వరూపనిరూపకధర్మములతో కూడిన ఆయావిద్యావిశేషప్రతినియతగుణములచే నియతబ్రహ్మవిషయమై యుండును. ఇట్లు బ్రహ్మము విషయము, ఉపాసనము విషయి యగుచున్నవి. విషయినిగురించి విచారింపబడుటచే మూడవ అధ్యాయము విషయిద్వికమునకు చెందుచున్నది.

ఈ ఉపాసనముచే సాధ్యమైన ప్రాప్తిరూపమైన ఉపేయముకూడ ఒక జ్ఞానవికాసవిశేషము. ఉపేయమును గురించి నాలుగవ అధ్యాయములో చెప్పబడుచున్నది. ఉపేయమైన జ్ఞానవికాసవిశేషము కరణనిరపేక్షమై స్వభావప్రాప్తమై గుణవిభూత్యాదులన్నింటిచేతను పరిపూర్ణమైన బ్రహ్మవిషయమై యుండును. అనగా ముక్తదశలో అప్రాకృతదేశవిశేషములో పొందబడు పరిపూర్ణబ్రహ్మానుభవమును గురించి చెప్పబడుటచే, అనుభవములో బ్రహ్మము విషయమగుచున్నది. అనుభవమను జ్ఞానవికాసవిశేషము విషయి యగుచున్నది.

ఉపాసనమును, దానిచే బ్రహ్మానుభవము లభింపబోవుటచే సాధ్యముగనుకను(సిద్ధము గాదు), వాటిని గురించి విచారించు మూడవ, నాలుగవ అధ్యాయములు గలద్వికము సాధ్యద్వికము అనబడుచున్నది. ఇట్లు ఉపాయమునుగురించియు, ఉపేయమును గురించియు, పొందబడు ఫలమును గురించియు ఉత్తరద్వికములో వివరింపబడుటచే ఉత్తరద్వికమును విషయిద్వికము లేక సాధ్యద్వికమని చెప్పుదురు. ఇట్లు పేటికాద్వికసంగతి వివరింపబడినది.

***సంగతి:-*** ఇంతవరకు సిద్ధవిషయనిరూపణపరమైన పూర్వద్వికమును గురించిన విచారణము చేయబడినది. ఇకపై సాధ్యద్వికనిరూపణపరమైన ఉత్తరద్వికమునుగురించి విచారింపబడును. మొదట ఉత్పత్తిక్రమేణ సాధనమును అనగా ఉపాయమునుగురించిన విచారము చేయబడుచున్నది. అనగా, సాధ్యమనునది సాధనానుష్ఠానములేక సిద్ధించదు గనుక, నాలుగవ అధ్యాయములో నిరూపింపబడబోవు సాధ్యాంశమునకు పూర్వము సాధనమునుగురించి చింతనమని మూడవ అధ్యాయమునకును, నాలుగవ అధ్యాయమునకును సంగతి.

మొదటి రెండు అధ్యాయములలో తత్త్వమును గురించి విచారించబడినది. మూడవ అధ్యాయములో హితమును, నాలుగవ అధ్యాయములో పురుషార్థమును గురించియు విచారించుచున్నారని చెప్పవచ్చును. వెనుక చెప్పబడిన రెండు అధ్యాయములలో మొదటి అధ్యాయములో "నిఖిలజగదేకకారణమై, దోషలేశముకూడ లేనివాడై, అపరిమితోదారగుణసాగరుడై సకలేతరవిలక్షణుడై చేతనాచేతనములకంటెను విలక్షణుడైయున్న పరబ్రహ్మము ముముక్షువులచే ఉపాసింపదగినవాడు అని వేదాంతములు - ఉపనిషత్తులు చెప్పుచున్న"వని వివరించియున్నారు.

సాంఖ్యాదులు స్మృతిననుసరించి బ్రహ్మకు చెప్పబడిన జగత్కారణత్వమును ఆక్షేపించగా, దానికి పరిహారమును రెండవ అధ్యాయములో మొదటిపాదమందు అనగా స్మృతిపాదములో చెప్పియున్నారు. రెండవదైన తర్కపాదములో ఇతరమతములను నిరసించుట జరిగినది. మూడవ,నాలుగవ వియత్, ప్రాణ



**పరిహారపరపక్షప్రతిక్షేప-వేదాన్తవాక్య పరస్పరవిరోధపరిహారరూపకార్యస్వరూపసంశోధనైః తద్దుర్ధర్షణత్వహేతుభిః సహ స్థాపితః; అతోఽధ్యాయద్వయేన బ్రహ్మణః స్వరూపం ప్రతిపాదితమ్। ఉత్తరేణేదానీం తత్ప్రాప్త్యుపాయైః సహ ప్రాప్తిప్రకారశ్చిన్తయితు మిష్యతే। తత్ర తృతీయాధ్యాయే ఉపాయభూతోపాసనవిషయా చిన్తా వర్తతే। ఉపాసనారంభాభ్యర్హితోపాయశ్చ ప్రాప్యవస్తువ్యతిరిక్తవైతృష్ణ్యం ప్రాప్యతృష్ణాచేతి, తత్సిద్ధ్యర్థం జీవస్య లోకాన్తరేషు సఞ్చరతో జాగ్రతః స్వపతః సుషుప్తస్య మూర్ఛతశ్చ దోషాః పరస్య చ బ్రహ్మణస్తద్రహితతా కల్యాణగుణాకరత్వం చ ప్రథమద్వితీయయోః పాదయోః ప్రతిపాద్యన్తే।**

**తత్ర దేహాత్ దేహాన్తరం గచ్ఛన్ అయం జీవో దేహాన్తరారమ్భహేతుభిర్భూతసూక్ష్మైః సంపరిష్వక్త ఏవ గచ్ఛతి, ఉత**

---

పాదములలో ఒకదానితో నొకటి వ్యతిరేకించునట్లు చెప్పబడిన ఉపనిషద్వాక్యములతో పరమాత్మకంటే వేరైన ఇతరములన్నింటికిని కార్యత్వమును స్థాపించుట కుదరదు అని చెప్పు సాంఖ్యాదుల ఆక్షేపణములకు ప్రతిపక్షులచే సమాధానము చెప్పవీలులేనివిధముగా ఇతరహేతువులతో పరమాత్మవ్యతిరిక్తమైన సర్వము పరమాత్మకార్యమేనని స్థాపించిరి. ఇట్లు రెండు అధ్యాయములచే జగత్కారణమైన బ్రహ్మమును గురించి విచారించిరి. ఇప్పుడు సిద్ధవిషయమునుగురించి విచారము చేయబడుచున్నదని అర్థము. విషయము స్థాపితమైనది గనుక, విషయివిచారణము చేయబడుచున్నదని అర్థము. అనగా, బ్రహ్మప్రాప్తికి ఉపాయమును, బ్రహ్మప్రాప్తిప్రకారమును విచారించుచున్నారు. "అతిక్రాన్త అధ్యాయద్వయేన" అని ప్రారంభించి, ఇంతవరకు సంగతిని ప్రసాదించుచున్నారు.

మూడవ అధ్యాయములో ఉపాయభూతోపాసనవిషయమును గురించి విచారించుచున్నారని చెప్పబడినది. కాని, మొదటిరెండు పాదములలో ఉపాసనమును గురించి ఏమియు చెప్పలేదే అని అనవచ్చును. దానికి సమాధానము చెప్పుచున్నారు. ఉపాసనమును ఆరంభించుటకు పూర్వము ప్రాప్యవస్తువు తప్ప ఇతరవిషయములలో వైరాగ్యము, పరమాత్మయందు ప్రీతియు కావలెను. ఇవియున్ననే ఎవరైనను పరమాత్మనుగురించి ఉపాసించుదురు. లేనిచో ఉపాసించుటకు ప్రయత్నమే చేయడుగదా! "పరమాత్మని యో రక్తః విరక్తః అపరమాత్మని" అని శాస్త్రము చెప్పుచున్నది. కనుక, బ్రహ్మవ్యతిరిక్తవిషయములయందు వైరాగ్యము కలుగుటకు లోకాంతరములలో సంచరించు జీవునికి జాగ్రద్దశలో - తెలివిగా ఉన్న దశలో- స్వప్న, సుషుప్తి, మూర్ఛాదశలలోకూడ కలుగు దోషములును; పరమాత్మ- జీవునికి సంక్రమించు దోషములు అంటనివాడు, కల్యాణగుణపరిపూర్ణుడు అని మొదటి రెండు పాదములలో క్రమముగా చెప్పబడుచున్నవి.

అయ్యా! జన్మజరామరణములుగల సంసారమందు ప్రయాణించుచున్న పురుషుడుగదా వేదాంత శాస్త్రమును అభ్యసించుట, శ్రవణము చేయుటలను తెలుసుకొనుటకు గదా ప్రవర్తించుచున్నాడు. ఇట్లు సంసారమందు ప్రీతిలేని వైరాగ్యశాలియే వేదాంతశాస్త్రమును అభ్యసించుటకు ప్రారంభించును! ఇట్లుండగా, మరల పరమాత్మవ్యతిరిక్తవిషయములో వైరాగ్యము కలుగుటకు ఈ పాదమును సూత్రకారుడు ఎందుకు ఆరంభించుచున్నారు?

ఈ ప్రశ్నకు సమాధానమును వినుడు - శాస్త్రశ్రవణమునకు కావలసిన వైరాగ్యము అనియు, ఉపాసనము చేయుటకు కావలసిన వైరాగ్యము అనియు వైరాగ్యమనునది రెండు విధములు. వీటిలో శాస్త్రశ్రవణమునకు కావలసిన వైరాగ్యముకంటె విలక్షణమైనది ఉపాసనారంభమునకు కావలసిన వైరాగ్యము. అందుచే దానికి కావలసిన వైరాగ్యమును వివరించుటకు మొదటి పాదము ఆరంభింపబడుచున్నది.

**నేతి చిన్తాయాం, – యత్రయత్ర జీవో యాతి, తత్రతత్ర భూతసూక్ష్మాణాం సులభత్వాత్ అసంపరిష్వక్తో యాతీతి ప్రాప్తమ్। పశ్చాదపి పూర్వపక్షబీజాని ఉపన్యస్య నిరసిష్యతి॥**

---

మోక్షముకొరకు ఉపాసనానుష్ఠానముయొక్క ఆరంభదశలో ఈ లోకమందును పరలోకమందును సంచరించుచున్న తనయొక్క జాగ్రత్, స్వప్న, సుషుప్తి, మూర్ఛావస్థలలో నున్న దుఃఖహేతువులను ప్రత్యక్షముగా తెలుసుకొనినవాడగుటచేత వెంటనే ఉపాసనమును అనుష్ఠించుటకు ఆరంభించుచున్నాడు. ఈవిధముగా తీవ్రమైన వైరాగ్యము కలుగుటకొరకే ఈ వైరాగ్యపాదమును ఆరంభించుచున్నారు.

**విషయము:-** ఒక దేహమును వదలి, వేరొకదేహమును ధరింపబోవు జీవాత్మను గురించిన విచారము ఇచ్చటి విషయము.

**సంశయము:-** దేహాంతరమును అనగా ఇప్పుడున్న శరీరమును వదలి వేరు శరీరమును ధరించునపుడు ఈ జీవుడు వేరు శరీరాపత్తికి కారణమైన భూతసూక్ష్మములతో కలసియే పోవుచున్నాడా? లేక భూతసూక్ష్మములను వదలివేసి జీవుడుమాత్రమే వెళ్ళుచున్నాడా?

(మనశరీరము పృథివ్యప్తేజోవాయురాకాశములను అయిదుభూతములచే సృష్టింపబడినది. పాంచభౌతికమైన శరీరమని దీనిని అందురు. ఒకడు మరణించునపుడు ఈ శరీరమును దాటి భూతసూక్ష్మములతో సృష్టమైన సూక్ష్మశరీరముతో కలసియే దేశాంతరమునకు పోయి దేహాంతరమును పొందుచున్నాడు. ఈ విధముగా సూక్ష్మశరీరముతోపాటు కలసియే తిరిగివచ్చి మనుష్యాదిశరీరములను పొందుచున్నాడని సిద్ధాంతము. భూతసూక్ష్మమన్నచో ఏమి అనువిషయమును వివరించుటకు ఇది వ్రాయబడినది)

**సంశయము వచ్చుటకు కారణము:-** భూతసూక్ష్మములు అన్నిచోట్లను లభించునుగనుక భూతసూక్ష్మములు లేకుండనే పోవును అని చెప్పవచ్చునని తోచుచున్నది. కాని, పంచాగ్నివిద్యలో "తం ఉత్క్రామన్తం ప్రాణోనూత్క్రామతి" అని శ్రుతి చెప్పుటచేతను, ప్రశ్నసమాధానములను చూచినందునను, భూతసూక్ష్మములతోపాటుగనే పోవును అని చెప్పవలెననియు తోచుచున్నది. ఈ రెండు పక్షములలో యుక్త్యనుసారమైన పక్షమేది అనుదానిని నిర్ణయించుటకు సాధ్యముకానివానికి సంశయము కలుగును.

**॥సి.సూ.॥ తదన్తరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్ ॥ 3-1-1 ॥**

**సూత్రార్థము:-** ***తదన్తరప్రతిపత్తౌ***= దేహాన్తరమును పొందుటకు పోవుచున్నపుడు, **సంపరిష్వక్తః**= (సూక్ష్మ శరీరముతో) ఉన్నదిగనే, ***రంహతి***=(జీవుడు)పోవుచున్నాడు. **ప్రశ్ననిరూపణాభ్యాం**= ప్రశ్న,సమాధానములచే అట్లు వివరింపబడుటచే.

**పూర్వపక్షము:-** జీవుడు ఎచ్చటికి పోవునో ఆయా దేశములలో అన్ని భూతసూక్ష్మములు సులభముగా లభించును గనుక, ఇచ్చటినుండి భూతసూక్ష్మములతోబాటుగాకాక వేరుగనే పోవుచుండును అని చెప్పవలెను. దీనికారణమును తరువాత వచ్చు సూత్రములలో వివరించి చెప్పబోవుచున్నారు.

(మూడవ అధ్యాయముయొక్క మొదటి పాదమునకు వైరాగ్యపాదమని పేరు. ఈ వైరాగ్యపాదములో ఛాందోగ్యోపనిషత్తులోని అయిదవ ప్రపాఠకములో తృతీయఖండము మొదలు దశమఖండము వరకు ఉన్న శ్రుతివాక్యముల అర్థము విచారింపబడుచున్నది. అందుచే ఉపనిషత్తుయొక్క సారము వ్రాయబడుచున్నది.



అరుణుడు అనువారి కుమారుడు ఆరుణి. వారియొక్క కుమారుడు ఆరుణేయుడు. వీరికి శ్వేతకేతువు అని పేరు. ఇతడు ఒకసారి పాంచాలదేశాధిపతి సభకు పోయెను. జీబాలుడి కుమారుడగు ప్రవాహణుడు అను రాజు అప్పుడు రాజ్యపరిపాలనము చేయుచుండెను. అతడు తనయొక్క సభకు వచ్చిన శ్వేతకేతువును ఆదరించి, "అబ్బాయీ! మీ తండ్రిగారు మీకు అన్ని విద్యలను నేర్పించితిని, ఇక నీవు రాజసభలకు వెళ్ళి రావచ్చును అని అనుమతి ఇచ్చితిరా?" అని అడిగేడు.

శ్వేతకేతువు- పూజ్యులైన మహారాజా! అనుమతించబడ్డాను.

శ్వేతకేతువుయొక్క సమాధానమును వినిన ప్రవాహణమహారాజు- 1. వేత్థ యదితోఽధి ప్రజాః ప్రయంతీతి - ఈ లోకంనుండి ఊర్ధ్వలోకమునకు పోవుచున్నారే దానిని గురించి తెలుసుకొనినావా?

శ్వేతకేతువు- "న భగవః" - స్వామీ దానిని గురించి నాకు తెలియదు.

ప్రవాహణుడు- 2. వేత్థ యథా పునరావర్తన్తే? - యాగాదులను అనుష్ఠించినవారు తిరిగి వచ్చు మార్గమునుగురించి తెలుసుకొనినావా?

శ్వేతకేతువు- తెలియదు.

ప్రవాహణుడు- 3. వేత్థ పథో దేవయానస్య పితృయాణస్య చ వ్యావర్తనా? - దేవయాన, పితృయానముల భేదకాకారమును (భేదములను) గురించి తెలుసుకొనినావా?

శ్వేతకేతువు- న భగవః- తెలియదు

ప్రవాహణుడు- 4. వేత్థ యథా అసౌ లోకః న సంపూర్యతా? - ఈ లోకమునుండి అనవరతము - ఎల్లప్పుడును- పోవుచున్న పురుషులచే ఏకారణముచే స్వర్గలోకమనునది నిండకుండ ఉన్నది? అనగా ఈ లోకమునుండి పోవుచున్నవారిలో స్వర్గలోకమును పొందువారు ఎవరు? అని ప్రశ్నయొక్క అభిప్రాయము.

శ్వేతకేతువు- న భగవః- తెలియదు

ప్రవాహణుడు- 5. వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవంతీతి - అప్ అను అయిదవ ఆహుతిలో పురుషుడు ఏ పేరును, ఏవిధముగా పొందును? అను విషయమును తెలుసుకొనినావా?

శ్వేతకేతువు- నైవ భగవః- అదియును తెలియదు.

ప్రవాహణుడు- ఋషికుమారా! నేను అడిగిన అయిదు ప్రశ్నలలోనొకదానికి కూడ సమాధానము చెప్పుట తెలియని మీరు ఆచార్యులచేత అనుశిష్టుడవు- అనుమతింపబడినావని ఎట్లు చెప్పితివి? అని ప్రశ్నించెను.

దీనితో మనస్సు కష్టపెట్టుకొనిన శ్వేతకేతువు రాజు అనుమతితో తన తండ్రివద్దకు వచ్చి చెప్పెను - "తండ్రీ! ఆ రాజన్యుడు నన్ను అయిదు ప్రశ్నలడిగెను. అవి ఏవనగా, 1. కర్మిణాం గన్తవ్యదేశమ్ (యజ్ఞాది పుణ్యకార్యములను చేసినవారు వెళ్లగలిగిన దేశము), 2. పునరావృత్తిప్రకారమ్ (తిరిగి వచ్చు మార్గప్రకారము), 3. దేవయాన,పితృయానభేదమ్(దేవమార్గమునకు, పితృయానము(పితృమార్గము)నకును ఉన్న భేదములు) 4. అముష్యలోకస్య అప్రాప్తారం (స్వర్గలోకమును పొందనివారు ఎవరు?), 5. పంచమ్యాహుతావాపః పురుషవచసో భవన్తి- (అప్ అను అయిదవ ఆహుతిలో పురుషుడు ఏపేరును ఎట్లు పొందును?) అని. తండ్రీ వీటిలో ఒక్కదానికి కూడ నేను సమాధానము చెప్పలేకపోతిని. వాటిని నాకు మీరు ఎందుకు ఉపదేశించలేదు?

అనినాడు. దానిని వినిన తండ్రి "శ్వేతకేతూ! వీటిని గురించి నాకే తెలియదు. నాకు తెలిసినచో నా కుమారుడైన నీకు సమావర్తనకాలమందు ఉపదేశించకుండ ఉందునా?'' అనెను.

తరువాత ఇరువురును ప్రవాహణరాజావద్దకు పోయిరి. రాజు వారిని ఆహ్వానించి, అర్ఘ్యపాద్యాదులను సమర్పించి పూజించెను. ఆ తరువాత మహర్షిని చూచి, మనుష్యసంబంధముగనో, అర్థసంబంధముగనో మీకు కావలసినదానిని కోరుడు, దానిని ఇత్తును అనెను.

ఆరుణి- హే రాజా! విత్తము మీవద్దనే ఉండనీయుడు. దానివలన నాకు ఏమి ప్రయోజనము? నా కుమారుడు శ్వేతకేతువును మీరడిగిన అయిదు ప్రశ్నలను గురించి తెలుసుకొనవలెనని వచ్చితిని. వాటిని గురించిన సమాధానమును నాకు చెప్పవలెను అని అనెను.

ప్రవాహణుడు- (ఆరుణి తాను ప్రశ్నించిన ప్రశ్నలకు సమాధానమును చెప్పలేనివారై తనవద్దకు వచ్చుటను చూచి బాధపడినాడు) గౌతమమహర్షీ! చిరకాలము మీరిచ్చట యుండుడు. తరువాత చెప్పుదును అనెను. తిరిగి, బ్రాహ్మణోత్తమా, మీకు పూర్వము ఇంతవరకును ఈ విద్యను ఏకారణముచేతనో ఒక్క బ్రాహ్మణుడుకూడ తెలుసుకొనలేదు. అందుచే అన్నిలోకములలోను క్షత్రియులుమాత్రమే ఈ విద్యను తెలిసినవారుగానున్నారు. అందుచే క్షత్రియులే ఇతరులకు దీనిని ఉపదేశించవలెను. బ్రాహ్మణులకు ఈ పంచాగ్ని విద్యనుగురించి ఏమియును తెలియదు. కనుక మిమ్మలను కొంతకాలము ఇక్కడ ఉండమని చెప్పితిని. ఇందుకు కోపించి, ఈవిషయమును బ్రాహ్మణశ్రేష్ఠులొకరివద్ద తెలుసుకొనుదును అని భావించి మీరు వెళ్ళిపోవద్దు. నేను చాలకాలము ఇచ్చట నుండుటకు చెప్పినదానిని సహించమని ప్రార్థించుచున్నాను అనెను.

రాజు కోరినట్లు చిరకాలము వసించిన గౌతమునికి రాజు పంచాగ్నివిద్యను ఉపదేశించెను. మొదట అయిదవప్రశ్నగా అడిగిన ప్రశ్నకు సమాధానము చెప్పుచున్నాడు. ఈ సమాధానము మిగతప్రశ్నల సమాధానములకు అనుకూలముగా నుండుటచే అయిదవప్రశ్నకే మొదట సమాధానమును చెప్పుచున్నాడు.

జలముయొక్క అయిదవ ఆహుతి అనునది పురుషశబ్దముచే ఎందుకు చెప్పబడుచున్నది? దీనిని తెలుసుకొనిరా? అని ప్రశ్న. దీనికి ఆహుతి అని చెప్పుట ఏమి? అనగా, అగ్నిలోనే ఆహుతిని చేయుదురు. అందుచే ఇచ్చట ఏది అగ్నిగా చెప్పబడుచున్నది? సమిధ, పొగ, అర్చిస్సు, నిప్పుయొక్క రవ్వలు వీటిని యాగము చేయుస్థలములలో చూచుదుము. ఇచ్చటకూడ అవి కావలెను గదా! అవి ఏవి అను విషయమును చెప్పుచున్నాడు.

"అసావావలోకో గౌతమ! అగ్నిః తస్య ఆదిత్య ఏవ సమిత్. రసమ్ యో ధూమః, అహః అర్చిః, చంద్రమా అంగారాః నక్షత్రాణి విస్ఫులింగాని (గౌతమా! స్వర్గలోకమే అగ్ని, సూర్యుడు సమిధ, సూర్య కిరణములు పొగ, అహస్సు(పగలు) అర్చిస్సు, చంద్రుడు అంగారము(నిప్పులు), నక్షత్రములు - నిప్పురవ్వలు)

కస్య ఏతస్మిన్ అగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతేః సోమో రాజా సమ్భవతి॥

(ఆదిత్యాదులను సమిధగా గల ద్యులోకమనబడు స్వర్గలోకమను అగ్నియందు, దేవాః- ఇంద్రియములు, శ్రద్ధాం- వైదికప్రయోగములలో శ్రద్ధ అని చెప్పబడు అప్-జలమును ఆహుతి చేయుచున్నవి. దానిచే సోమోరాజా భవతి-(యజ్ఞాదిగతి అనుష్ఠించిన పుణ్యవిశేషముచే స్వర్గలోకమును పొందిన జీవుడు స్వర్గలోకములో సుఖమును అనుభవించుటకు తగిన) దివ్య- అందమైన శరీరముగలవాడగుచున్నాడు)



**తత్ర సిద్ధాన్తమాహ- తదన్తరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః - ఇతి। సంజ్ఞామూర్తిక్లుప్తిః (శారీ.2-4-17) ఇతి మూర్తిశబ్దేన దేహః ప్రస్తుతః, స తచ్ఛబ్దేన పరామృశ్యతే। తదన్తరప్రతిపత్తౌ - దేహాన్తరగమనే భూతసూక్ష్మైః సంపరిష్వక్తో జీవో రంహతి - గచ్ఛతీత్యర్థః। కుతః? ప్రశ్ననిరూపణాభ్యామ్ - ప్రశ్నప్రతివచనాభ్యామ్। పఞ్చాగ్నివిద్యాయామేవం ప్రశ్నప్రతివచనే ఆమ్నాయేతే- శ్వేతకేతుం కిలాఽఽరుణేయం పాఞ్చాలః ప్రవాహణః కర్మిణాం గన్తవ్యదేశమ్, పునరావృత్తిప్రకారం, దేవయాన పితృయాణపథవ్యావర్తనే, అముష్యలోకస్యాప్రాప్తారం చ వేత్థేతి పృష్ట్వా ఇదమపి పప్రచ్ఛ, "వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి" (ఛా.5-3-3) ఇతి। తత ఇమం పశ్చిమం ప్రశ్నం ప్రతిబ్రువంశ్చ ద్యులోకమగ్నిత్వేన రూపయిత్వా, "తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి; తస్యా ఆహుతేః సోమో రాజా సంభవతి" (ఛాం.5-4-2) ఇత్యాదినా - దేవాఖ్యాః జీవస్య ప్రాణాః అగ్నిత్వేన రూపితే ద్యులోకే శ్రద్ధాఖ్యం వస్తు ప్రక్షిపన్తి; సా చ శ్రద్ధా సోమరాజాఖ్యామృత మయ దేహరూపేణ పరిణమతే; తం చామృతమయం దేహం త ఏవ ప్రాణాః పర్జన్యోగ్నిత్వేన రూపితే ప్రక్షిపన్తి; స చ దేహస్తత్ర ప్రక్షిప్తో వర్ష భవతి; తచ్చ వర్షం త ఏవ ప్రాణాః పృథివ్యామగ్నిత్వరూపితాయాం ప్రక్షిపన్తి; తచ్చ తత్ర ప్రక్షిప్త మన్నం భవతి; తచ్చాన్నం త**

---

ఆ తరువాత స్వర్గలోకములో అనుభవించవలసిన పుణ్యకర్మానుభవము గడచినపిదప పర్జన్యుడు అను అగ్నిలో ఇంద్రియములు సోమరాజాను హోమము చేయును. దానిచే సోమరాజు అని చెప్పబడు ఆ దేహము ద్రవముగా మారి జీవునితో మేఘమండలమందు పడును.

ఆ తరువాత పృథివి అను అగ్నిలో ఇంద్రియములు వర్షమును - హోమము చేయును. దానిచే భూమి(అన్నముల)యందు వరి, గోధుమ, మినుములు(తినుబడి పదార్థములు) మొదలైనవి పుట్టుచున్నవి.

ఆ తరువాత పురుషుడను అగ్నిలో ఇంద్రియములు అన్నమును హోమముచేయుచున్నవి. ఆ అన్నమనునది పురుషునిలో రేతస్సుగా మారుచున్నది.

ఆ తరువాత, స్త్రీయను అగ్నిలో ఇంద్రియములు రేతస్సును ఆహుతి చేయుచున్నవి. రేతోరూపమైన ఆ అప్ అను భూతసూక్ష్మములు(జలములు) యోనిద్వారా స్త్రీయందు ప్రవేశించి గర్భముగా పరిణమించు చున్నవి.

"ఇతి తు పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి.'' (వెనుక చెప్పిన విధముగా శ్రద్ధ, సోమరాజు, వృష్టి, అన్నము, రేతస్సు అను ఆహుతులలో ఒకటైన రేతస్సను అయిదవ ఆహుతిలో "అప్'' శబ్దముచే చెప్పబడిన భూతసూక్ష్మములు పురుషశబ్దాభిలపనీయాని - పురుషశబ్దముచే చెప్పదగినవిగా అగుచున్నవి.)అని అయిదవ ప్రశ్నమునకు సమాధానమును ఉపదేశించెను.

**సిద్ధాంతము** - తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః - రెండవ అధ్యాయములో చివరి అధికరణము సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణము. ఇచ్చట సంజ్ఞామూర్తి అనుపదములోనున్న మూర్తిశబ్దముచే - దేహము ప్రస్తావింపబడినది. ఆ దేహము ఈ సూత్రములోనున్న 'తత్' అనుపదముచే పరామర్శింపబడుచున్నది. అనగా, తత్ అనగా పూర్వోక్తమైన (వెనుక ప్రస్తావింపబడిన) శరీరము చెప్పబడుచున్నది. (ఇష్టాధికారియైన జీవుడు) తదంతరప్రతిపత్తౌ- దేహాంతరమును పొందునపుడు, సంపరిష్వక్తః- భూతసూక్ష్మములతోకలసియే, రంహతి- పోవుచున్నాడు. గచ్ఛతీత్యర్థః. ఏలననగా, ప్రశ్ననిరూపణాభ్యామ్ - ప్రశ్న ప్రతివచనములచే. భూతసూక్ష్మములతో కలసియే పోవుచున్నాడని నిశ్చయింపబడుచున్నది.

అయ్యా! ఆపః పురుషవచసో భవంతి అని రేతస్సను అయిదవ ఆహుతియందు అప్ అనునది పురుషుడు అని చెప్పతగినదాయెను. పురుషశబ్దాపలపనీయాని భవంతి అని తెలియుచున్నది. అనగా,

ఏవ పురుషోగ్నిత్వరూపితే ప్రక్షిపన్తి; తచ్చ తత్ర ప్రక్షిప్తం గర్భో భవతి– ఇత్యుక్త్వా, ఆహ – "ఇతి తు పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి" (ఛాం.5–9–1) ఇతి । ఏవం పఞ్చమ్యామాహుతౌ హుతాయాం ఆపః పురుషశబ్దాభిలప్యా భవన్తీత్యర్థః । ఏవముక్తే, పూర్వస్వపి ఆహుతిష్వనువర్తమానానామేవాపాం సూక్ష్మరూపాణామిదానీం పురుషాకారత్వం భవతీత్యుక్తం భవతి । అత ఏవ ప్రశ్నప్రతివచనాభ్యాం దేహహేతుభూతైః భూతసూక్ష్మైః సహ తత్ర తత్ర యాతీతి గమ్యతే ॥ ॥ 1 ॥

నను, "ఆపః పురుషవచసః" ఇత్యుక్తే అపాం పురుషాకారపరిణామప్రతీతేః గచ్ఛతా జీవేన తాసామేవ పరిష్వఙ్గః ప్రతీయతే । అతః కథం సర్వేషాం భూతసూక్ష్మాణాం పరిష్వఙ్గ ఇతి – తత్రాహ –

॥ సి.సూ.॥ త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్ ॥ 3–1–2 ॥

తుశబ్దః చోద్యం వ్యావర్తయతి । దేహారమ్భకాణామపాం కేవలానాం న దేహారంభసంభవః । దేహాద్యారమ్భాయ హి "తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్" (ఛాం.6–3–3)ఇతి త్రివృత్కరణమ్। కేవలానామపాం శ్రవణం తు తాసాం భూయస్త్వాత్ । దేహే చ లోహితాదిభూయస్త్వేన ఆరమ్భకేష్వపాం భూయస్త్వం గమ్యతే ॥ 2 ॥

॥ సి.సూ.॥ ప్రాణగతేశ్చ॥ 3–1–3 ॥

ఇతశ్చ భూతసూక్ష్మపరిష్వక్తస్య గమనమితి గమ్యతే । ఉత్క్రామతి జీవే ప్రాణానాం తదనుగతిః శ్రూయతే, "తముత్క్రామన్తం ప్రాణోనూత్క్రామతి; ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి" (బృ.6–4–2)ఇతి । స్మర్యతే చ "మనష్షష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి । శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః । గృహీత్వైతాని సంయాతి

---

అయిదవ ఆహుతిలో పురుషాకారముగా పరిణమించుచున్నది అని తెలియుచున్నది. (స్థూలశరీరముగలదై, పురీ శేతే ఇతి పురుషః - శరీరములోనున్న జీవుని పురుషుడు అని అనుచున్నారు. స్త్రీని మాత్రము చెప్పుట లేదు) కనుక, దేహాంతరమును పొందబోవు జీవునితో అప్‌కు (జలములకు)మాత్రము చేరుట ఉన్నదని తెలియుచున్నది. 1

ఇట్లుండగా, అన్ని భూతసూక్ష్మములతో కలసి పోవుచున్నాడని ఎట్లు చెప్పవచ్చును? అను ప్రశ్నకు సమాధానమును చెప్పుచున్నారు.

॥సి.సూ.॥ త్ర్యాత్మకత్వాత్ తు భూయస్త్వాత్ ॥ 3-1-2 ॥

**సూత్రార్థము:- త్ర్యాత్మకత్వాత్ తు=** (త్రివృత్కరణప్రక్రియచే ప్రతి భూతసూక్ష్మమును) మూడు భూతములను కలిగియుండుటచే(భూతసూక్ష్మములన్నియు పురుషదేహమై జీవునితోకూడ పోవుచున్నవి), **భూయస్త్వాత్=** (వాటిలో జలమైన అప్, దేహమందు) అధికముగనున్నందున ఆ భూతసూక్ష్మములు 'ఆపః' అని చెప్పబడుచున్నవి)

తు శబ్దము వెనుక చెప్పబడిన చోద్యమును అనగా ఆక్షేపమును నిరసించుచున్నది. 'అప్పు'లే దేహమును సృష్టించుచున్నవి. అయినను, త్రివృత్కరణము చేయబడని కేవలజలములచేత మాత్రమే దేహము తయారవదు. శరీరము తయారగుటకు గదా "తాసాం త్రివృతం త్రివృతం ఏకైకాం అకరోత్" అని త్రివృత్కరణము చేయబడుచున్నది. ఇచ్చట "ఆపః పురుషవచసో భవంతి" అని వెనుక చెప్పబడిన శ్రుతిలో అప్‌మాత్రము చెప్పబడియుండగా ఇతరభూతసూక్ష్మములనుకూడ చేర్చుకొనుట ఉచితమగునా? అన్నచో, త్రివృత్కరణము చేయబడిన భూతాంతరాసంస్పృష్టమైన కేవలఅప్‌చేత మాత్రము శరీరమును తయారు చేయుట కుదరదు. ఇచ్చట అప్‌ను మాత్రము చెప్పియుండుట భూతసూక్ష్మములచేత సృష్టింపబడిన శరీరములో అప్‌యొక్క భాగము రక్తము, మజ్జ మొదలైనవి ఎక్కువగా నుండుటచే దేహారంభమునకు అప్‌ను కారణముగా చెప్పిరి.

"అంతయు త్రివృత్కరణముచేత త్ర్యాత్మకత్వాత్ భూతాంతర సంపరిష్వక్తో రంహతి అపాం భూయస్త్వాత్ - అప్‌భాగము అధికముగా నుండుటచే అప్‌శబ్దముచే చెప్పబడినది" అని సూత్రార్థము.

అయ్యా, "వైశేష్యాత్తు తద్వాదః"(2-4-19) అను సూత్రములో త్రివృత్కరణముతరువాత "పృథ్వి,



అప్, తేజస్" అని ఎందుచే చెప్పబడుచున్నది? అన్న ప్రశ్నకు త్రివృత్కరణము చేయబడినవాటిలో పృథ్వియొక్క భాగము అధికముగానున్నచో దానిని పృథ్వి అనియు, అప్‌భాగము ఎక్కువగానున్నచో దానిని అప్ అనియు చెప్పబడుచున్నది అని సమాధానము చెప్పబడియున్నదిగదా! తిరిగి 'భూయస్త్వాత్' అని ఎందుకు సూత్రకారుడు చెప్పవలెను? పునరుక్తిదోషమురాదా? అని అనుమానించవలదు. ఇచ్చట శరీరములో అప్‌భాగము అధికముగానుండుటను తెలియచేయుటకే భూయస్త్వాత్ అని చెప్పిరి.

భాష్యమందు "దేహారంభకాణాం" అనుటకు దేహారంభకాణాం భూతసూక్ష్మాణాం మధ్యే అని అర్థము. పైన 'దేహారంభకేషు అపామ్' అని చెప్పియుండుటను గమనించవచ్చును. (2)

॥ సి.సూ.॥ ప్రాణగతేశ్చ॥ 3-1-3 ॥

**సూత్రార్థము:- ప్రాణగతేశ్చ=** (లోకాంతరమునకు పోవు జీవునితోబాటు)ఇంద్రియములుకూడ పోవుటచే, (ఇంద్రియములకు స్థానమైన భూతసూక్ష్మములుకూడ పోవుచున్నవి).

ఇక పైని చెప్పబోవు కారణముచేతకూడ భూతసూక్ష్మపరిష్వక్తునికిమాత్రమే గమనము సంభవించును అని తెలియుచున్నది. ఈ సూత్రముచే మరియొకటి సాధింపబడుచున్నదని సందేహించకుండుటకు "ఇతశ్చ భూతసూక్ష్మ' అని ఆరంభములో ప్రసాదించియున్నారు. ఉత్క్రాన్తిని పొందు జీవునితో ముఖ్యప్రాణము - ఊపిరి కూడ పోవుచున్నది. దానిని అనుసరించి అన్ని ప్రాణములును - ఇంద్రియములును - పోవుచున్నవి. 'తం ఉత్క్రామన్తం ప్రాణః అనూత్క్రామతి, ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణాః అనూత్క్రామన్తి" (బృ.6-4-2) (ఉత్క్రాన్తిని పొందు తం-అధ్యక్షుడైన జీవుని, అనుసరించి ముఖ్యప్రాణముకూడ ఉత్క్రాన్తిని పొందుచున్నది. జీవుని అనుసరించిపోవు ముఖ్యప్రాణమును అనుసరించి ముఖ్యప్రాణాధీనములైన ఇతరప్రాణములుకూడ - అనగా ఇంద్రియములన్నియు కూడ , ఉత్క్రాన్తిని పొందుచున్నవి) అని శ్రుతి చెప్పుచున్నది.

మనఃషష్ఠాని ఇంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ।
శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః॥
గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్ ॥ (గీ.15-7,8)

(జీవులు వారివారి కర్మలను అనుసరించి ప్రకృతిపరిణామమైన శరీరములో నుండు మనస్సును ఆరవ ఇంద్రియముగా చెప్పుచున్న ఇంద్రియములనే తెలుసుకొనుటకు ఇచ్చటచ్చటకు పోవుచున్నారు. శరీరేంద్రియములను నియమించు అధికారము పొందిన జీవుడు ఏ శరీరమును పొందుచున్నాడో, ఏ శరీరము నుండి బయలుదేరుచున్నాడో ఆయా సమయములలో తనశక్తిచే ఈ ఇంద్రియములతో, భూతసూక్ష్మములతో

వాయుర్గన్ధానివాఽఽశయాత్" (గీ.15-7) ఇతి । న చ నిరాశ్రయాణాం గతిరుపపద్యత ఇతి తదాశ్రయభూతానాం భూతసూక్ష్మాణామపి గతిరభ్యుపగన్తవ్యా ॥ 3 ॥

## ॥ సి.సూ.॥ అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న భాక్తత్వాత్ ॥ 3-1-4 ॥

యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం వాగప్యేతి, వాతం ప్రాణః చక్షురాదిత్యమ్" (బృ. 5-2-13) ఇత్యాదినా ప్రాణానాం జీవమరణకాలే అగ్న్యాదిష్వప్యయశ్రవణాన్న తేషాం జీవేన సహ గమనమితి గతిశ్రుతిరన్యథా నేయేతి చేత్ – న; భాక్తత్వాత్

---

బాటు (సూక్ష్మశరీరముతో) వెళ్ళుచున్నాడు. ఆయా శరీరములకు వేరువేరుగా ఇంద్రియములు ఉండవు, వాయువు పుష్పము, చందనము, కస్తూరి మొదలైన వస్తువులనుండి ఎట్లు ఆయా వస్తువుల సూక్ష్మభాగములతో కూడ వాసనను ఎత్తుకొని పోవుచున్నదో, అట్లే ఇంద్రియములను భూతసూక్ష్మములతో కలసియే తోడ్కొని పోవును. స్వర్గలోకమునకు పోవునపుడును, అచటినుండి భూలోకమునకు తిరిగి వచ్చునప్పుడును భూతసూక్ష్మములతో కలసియే పోయి వచ్చును.) అని స్మృతి చెప్పుచున్నది. (శ్లోకములో యచ్చ ఉత్క్రామతి అనుచోట నున్న యచ్చ అనుపదమునకు యస్మాత్ దేహాత్ - ఏ శరీరమునుండి అని అర్థము. 'తస్మాత్' అను పదమును అధ్యాహరించుకొని ఆ శరీరమునుండి, ఏతాని - ఈ ఇంద్రియములను, గృహీత్వా, సంయాతి - పోవుచున్నాడు అని అర్థము) కనుక నిరాశ్రయముగా ఇంద్రియములు ఉండవు, పోలేవు. అణువైన జీవునితో కలసియుండుట కుదరదు. కనుక, ఇంద్రియములకు ఆశ్రయభూతమైన భూతసూక్ష్మములతో చేరినవానిగనే జీవుడు స్వర్గాదిలోకములకు పోవును అని తెలియుచున్నది.

సూత్రములోనున్న ప్రాణశబ్దము ముఖ్యాముఖ్యప్రాణపరముగా గ్రహించవలెను.

'ఇతశ్చ భూతసూక్ష్మపరిష్వక్తస్య గమనమితి' అని చెప్పబడియుండుటచేకూడ చివరన "తదాశ్రయ-భూతానాం భూతసూక్ష్మాణామపి గతిః అభ్యుపగన్తవ్యా'అని యుండుటచే సర్వభూతపరిష్వంగమే చెప్పబడినది.3

## ॥సి.సూ.॥ అగ్న్యాదిగతి శ్రుతేరితి చేన్న భాక్తత్వాత్ ॥ 3-1-4॥

"యత్రాస్య పురుషస్య మృతస్య అగ్నిం వాగప్యేతి, వాతం ప్రాణః చక్షురాదిత్యమ్"(బృ.5-2-13) (మరణమును పొందు దశలోనున్న జీవుని వాక్కు అగ్నిలో లయమును పొందును. ప్రాణము వాయువును పొందును. కన్ను ఆదిత్యుని పొందును.) అని చెప్పబడియుండుటచే ప్రాణములకు - ఇంద్రియములకు జీవుని మరణకాలమందు అనగా శరీరవియోగకాలమందు అగ్న్యాదులలో లయమును చెప్పియుండుటచేత జీవునితో ఇంద్రియములు పోవుట లేదు అనియే చెప్పవలెను అన్నచో అది సరి కాదు. "తం ఉత్క్రామంతం సర్వే ప్రాణాః ఉత్క్రామంతి" అను గతిశ్రుతికి వేరువిధముగా అర్థము చెప్పవలెనని పూర్వపక్షి వాదించుట సరికాదు. ఎందుకనగా - భాక్తత్వాత్ - అగ్న్యాదులలో చెప్పబడిన లయము భాక్తము అనగా గౌణము. భాక్తమని ఏకారణముచేత చెప్పబడుచున్నది? అన్నచో, లోమములు - శరీరములోనున్న రోమములు ఓషధులను, కేశములు -అనగా తలమీది వెంట్రుకలు వనస్పతిని, పొందుచున్నవి. "ఓషధీర్లోమాని వనస్పతీన్ కేశాః" అని శ్రుతి చెప్పుచున్నది. కాని లోమకేశములు లయమును పొందలేదని ప్రత్యక్షముగా చూచుచున్నాము. అందుచే అనభియద్భిః - లయమును పొందని లోమకేశములతో కలసి వాగాదుల లయమును చెప్పి యున్నందున ఇంద్రియములకు అగ్న్యాదులలో లయము చెప్పబడలేదని తెలియుచున్నది. కనుక చక్షురాదులు



అగ్న్యాదిష్వప్యయశ్రవణస్య । కథం భాక్తత్వమ్? "ఓషధిర్లోమాని, వనస్పతీన్ కేశాః" ఇతి అనపియద్భిర్లోమాదిభిః సహ శ్రవణాత్ । అతశ్చక్షురాద్యప్యయశ్రుతిరధిష్ఠాతృదేవతాపక్రమణపరా ॥ 4 ॥

## ॥ సి.సూ. ॥ ప్రథమేఽశ్రవణాదితి చేన్న; తా ఏవ హ్యుపపత్తేః ॥ 3-1-5 ॥

యదుక్తమ్- అద్భిః సూక్ష్మాభిర్భూతాన్తరసంసృష్టాభిః పరిష్వక్తో జీవో గచ్ఛతీతి ప్రశ్నప్రతివచనాభ్యా మవగమ్యత ఇతి – తన్నోపపద్యతే; ద్యులోకాగ్నివిషయే ప్రథమే హోమే అపాం హోమ్యత్వాశ్రవణాత్। "తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి" (ఛాం.5-4-2) ఇతి శ్రద్ధైవ హి హోమ్యత్వేన శ్రుతా। శ్రద్ధా నామ జీవస్య మనోవృత్తివిశేషత్వేన ప్రసిద్ధా। అతో నాఽఽపస్తత్ర

---

లయమును పొందుచున్నవనుట వాటి అభిమానిదేవతలైన అగ్న్యాది దేవతలతో వాగాదివ్యాపారములు లీనమై ఒకటైనవని అర్థము. భాష్యమందు "అపక్రమణపరా" అనుదానికి అధిష్ఠానరూపవ్యాపారములనుండి అగ్న్యాదులకు నివృత్తిని చెప్పుచున్నదని అర్థము. (ఓషధీర్లోమాని- లోమాభిమానదేవత, ఓషధి-అభిమానదేవతను అప్యేతి- అనగా లోమాభిమానిత్వం విహాయ- లోమాభిమానిత్వమును వదలి కేవల ఓషధి అభిమానిగా అగు చున్నది. అగ్నిం వాగప్యేతి అన్నప్పుడును వాగభిమానియైన దేవత అగ్ని-అభిమానిని పొందుచున్నది. (శ్రుత ప్రకాశిక) అనగా, వాగాది ఇంద్రియములు ఆకల్పము - కల్పకాలపర్యంతము నాశములేకుండ స్థిరముగా నుండుటచేతను, సాత్త్వికాహంకారమునుండి వచ్చినవగుటచేతను, అగ్నిం వాగప్యేతి అని వాక్కునకు అగ్ని యందు లయమనగా వాగింద్రియాభిమాని- భూతమైన అగ్నికి వాగింద్రియాధిష్ఠానమునకు అనుకూలమైన వ్యాపారములేకపోవుటచే మరణదశలో మరణమును పొందియుండు జీవసంబంధియైన ఈ వాగింద్రియమును తదభిమానదేవతయైన అగ్ని మాటాడునట్లు చేయుటలేదని అర్థము. దీనిచేతనే భాక్తం- అనగా గౌణం అని సూత్రకారులు ప్రసాదించిరి. కనుక, ఇంద్రియములతో వాటికి ఆశ్రయమైన భూతసూక్ష్మములతోనే జీవుడు పోవుచున్నాడు. (4)

## ॥సి.సూ.॥ ప్రథమేఽశ్రవణాదితి చేన్న తా ఏవ హ్యుపపత్తేః ॥ 3-1-5 ॥

**సూత్రార్థము:-** **ప్రథమే**= మొదటి హోవ ుములో, **అశ్రవణాత్** = (అప్ హోమము చేయబడ వలెనని శ్రుతిలో)చెప్పబడనందున, (అప్మొదలైన భూతసూక్ష్మములతోనే జీవుడు లోకాంతరములు పోవుననుట కుదరదు) **ఇతి చేత్**= అని అన్నట్లైతే, **న**= ఇది సరికాదు. **తాః ఏవ హి**= అప్పే గదా (శ్రద్ధాశబ్దముచే చెప్పబడుచున్నది) **ఉపపత్తేః**= ప్రశ్నసమాధానములు తగినట్లుండవలసినందున.

అయ్యా! సూక్ష్మమైన భూతాంతరములతో నున్న అప్తోబాటు జీవుడు పోవుచున్నాడని ప్రశ్న ప్రతి-వచనములచే తెలియుచున్నదని చెప్పుట కుదరదు. ద్యులోకాగ్నివిషయమందు మొదటి హోమమందు అప్పులను హోమ్యముగా చెప్పలేదు. "తస్మిన్నేతస్మిన్ అగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి" (ఛాం.5-4-2) అను శ్రుతిలో శ్రద్ధయే మొట్టమొదట హోమ్యముగా చెప్పబడియున్నది. శ్రద్ధ అనునది జీవునియొక్క మనోవృత్తి విశేషమని ప్రసిద్ధము. కనుక, అప్పనునది అచ్చట హోమ్యముగా హోమము చేయతగినది కాదే! అన్నచో, ఇది సరికాదు. ఎందుచేతననగా - తాః ఏవ- ఆప ఏవ- అప్పే శ్రద్ధాశబ్దముచేత చెప్పబడుచున్నదని ప్రశ్నప్రతి-వచనములు ఉపపాదించుచున్నవి. ఉపపత్తేః అనగా పంచప్రతివచనోపపత్తిః శ్రద్ధాశబ్దస్య అప్ అర్థకత్వోపపత్తిః। అప్రూపమైన శ్రద్ధకే సోమరాజభావత్వోపపత్తి. ఇట్లు ఈ మూడింటిని ఇకపై చెప్పబోవు భాష్యమందు క్రమముగా

**హెూమ్యా ఇతి చేత్ – న, యతః తాః- ఆప ఏవ శ్రద్ధాశబ్దేన తత్రాభిధీయన్తే। కుతః? ప్రశ్నప్రతివచనోపపత్తేః। "వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి" (ఛాం.5-3-3) ఇతి ప్రశ్నస్య ప్రతివచనోపక్రమే హి శ్రద్ధా ద్యులోకాగ్నౌ హెూమ్యత్వేన శ్రుతా; తత్ర యది శ్రద్ధాశబ్దేనాऽऽపో నోచ్యేరన్, తతః అన్యథా ప్రశ్నోऽన్యథా ప్రతివచనమితి అసంగతం స్యాత్ । "ఇతి తు పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసః" (ఛాం.5-9-1) ఇతి ప్రతివచన నిగమనం చ శ్రద్ధాయా అప్త్వమేవ సూచయతి। 'వేత్థ యథా' ఇతి హి ప్రశ్నగతః ప్రకారః, "ఇతి తు పఞ్చమ్యామ్" ఇతీతిశబ్దేనపరిహారే నిగమ్యతే। శ్రద్ధాసోమరాజ వర్షాన్నరేతోగర్భరూపేణాపాం పరిణామ(క్రమ)ముక్త్వా హి ఏవమాపః పురుషవచస ఇతి నిగమ్యతే। శ్రద్ధాశబ్దస్య చాప్సు వైదికప్రయోగో దృశ్యతే – "అపః ప్రణయతి। శ్రద్ధా వా ఆపః" (అష్ట.2-4-33) ఇతి। "శ్రద్ధాం జుహ్వతి; తస్యా ఆహుతేః సోమో రాజా సంభవతి" ఇతి సోమాకారేణ పరిణామశ్చాపామేవోపపద్యతే। అతో భూతాన్తరసంసృష్టాభిరద్భిః సంపరిష్వక్తో జీవో రంహతీత్యుపపన్నమ్॥ 5 ॥**

## ॥సి.సూ.॥ అశ్రుతత్వాదితి చేన్నేష్టాదికారిణాం ప్రతీతేః॥ 3-1-6॥

**యత్ పునః ఉక్తమ్ – అద్భిః సంపరిష్వక్తో జీవో యాతీత్యయమర్థ ఏతస్మాద్వాక్యాదవగమ్యత ఇతి – తన్నోపపద్యతే, అస్మిన్ వాక్యే జీవస్యాశ్రవణాత్। అత్ర హి శ్రద్ధాదయ ఏవాంబ్వవస్థావిశేషాః హెూమ్యత్వేన శ్రుతాః; న తు జీవస్తత్పరిష్వక్త ఇతి చేత్ – తన్న, ఇష్టాదికారిణాం ప్రతీతేః – అస్మిన్నేవ వాక్యే హ్యుత్తరత్ర, బ్రహ్మజ్ఞానవిధురేష్టాపూర్తదత్తకారిణో ద్యులోకం ప్రాప్య సోమరాజానో భవన్తి; పుణ్యకర్మావసానే చ పునరాగత్య గర్భం ప్రాప్నువన్తీత్యుచ్యతే, "అథ య ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే, తే ధూమమభిసంభవన్తి" (ఛాం.5-10-3) ఇత్యారభ్య, "పితృలోకాదాకాశమాకాశాచ్చంద్రమసమ్; ఏష సోమో రాజా; తత్ దేవానామన్నమ్; తం దేవా భక్షయంతి। తస్మిన్ యావత్సంపాతముషిత్వాऽథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే", "యోయో హ్యన్నమత్తి, యోయో రేతః సిఞ్చతి, తద్భూయ ఏవ భవతి" ఇతి। అత్రాపి 'ద్యులోకాగ్నౌ శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతేః**

---

ఉపపాదించుచున్నారు. "వేత్థ యథా పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి" అను ప్రశ్నకు సమాధానము చెప్పనారంభించినపుడు ద్యులోకాగ్నియందు హెూమ్యముగా శ్రద్ధయనునది చెప్పబడినది. అచ్చట శ్రద్ధాశబ్దము చేత అప్ చెప్పబడలేదన్నచో ప్రశ్న ఒకవిధముగను, సమాధానము వేరువిధముగను చెప్పినట్లగును. కనుక ప్రశ్నప్రతివచనములు సంగతమే కాకపోవును. ఎందులకనగా - ప్రతివచనము చివరన "ఇతి తు పఞ్చమ్యామాహుతా వాపః పురుషవచసో భవంతి" అని సమాధానమును చెప్పి పూర్తిచేయబడినది. ప్రతివచనమందు ఆపః అని చెప్పియుండుటచే ఆరంభమందు చెప్పబడిన శ్రద్ధా శబ్దము అప్పులనే చెప్పుచున్నది. "వేత్థయథా" అనునది ప్రశ్నను సూచించుచున్నది. "ఇతి తు పంచమ్యామ్" అన్నపుడు అచటనున్న ఇతి శబ్దముచే పరిహారము - అనగా సమాధానము చెప్పి పూర్తిచేయుటను సూచించుచున్నది. శ్రద్ధ, సోమరాజా, వర్ష, అన్న, రేతస్ గర్భం అను రీతిలో పరిణమించుటను చెప్పిగదా "ఏవం ఆపః పురుషవచసః" అని పూర్తిచేసిరి. 'అపః ప్రణయతి శ్రద్ధా వా ఆపః' అని అప్ అనుదానిని వైదికప్రయోగమందు శ్రద్ధాశబ్దముచే చెప్పుచున్నారు. 'శ్రద్ధాం జుహ్వతి తస్యాః ఆహుతేః సోమో రాజా సంభవతి' అని సోమాకారముగా అప్పులు మాత్రమే పరిణమించుట సాధ్యము. మనోవృత్తివిశేషరూపశ్రద్ధచేత సోమాకారములో పరిణమించుట సాధ్యముగాదు. అనగా, మనోవృత్తివిశేషరూప శ్రద్ధకు సోమరాజభావమును గురించి ఉపాదానత్వము సంభవించదు అని అభిప్రాయము. కనుక భూతాంతరములతో కలసిన అప్పులతో కలసియే జీవుడు పోవుచున్నాడని ఉపపన్నమగుచున్నది. (5)

## ॥సి.సూ.॥ అశ్రుతత్వాదితి చేన్నేష్టాదికారిణాం ప్రతీతేః ॥3-1-6॥

**సూత్రార్థము:- అశ్రుతత్వాత్**= (ఈ వాక్యములో జీవునిగురించి) చెప్పబడకపోవుటచే (భూతసూక్ష్మములతోబాటు జీవుడు లోకాంతరములకు వెళ్ళుచున్నాడు అనుట కుదరదు), **ఇతి చేత్**= అన్నట్లైతే, **న**= అది సరికాదు. **ఇష్టాదికారిణాం ప్రతీతేః**= (ఈ వాక్యమందే వెనుక)యాగాదులను చేయు జీవులగురించి చెప్పబడినందున.

వెనుక చెప్పబడిన వాక్యముచే అప్పులతోబాటు (భూతసూక్ష్మపరిష్వక్తుడైన) జీవుడు పోవుచున్నాడని తెలియుచున్నదని మీరుచెప్పిరి. ఇట్లుచెప్పుట సరిగాదు. ప్రవాహణుడు చెప్పు సమాధానములో ఈ మహావాక్యమందు జీవునిగురించి ఏమియు చెప్పబడలేదే? ఇచ్చట అప్పుల అవస్థావిశేషమైన శ్రద్ధాదులే హెూమ్యత్వేన చెప్పబడియున్నవి. అందుచే అప్పాదిపరిష్వక్తుడైన జీవుడు చెప్పబడలేదు అను ఆక్షేపమునకు సమాధానము-

అది సరికాదు. అయ్యా మీరు ఈవిధముగా ఆక్షేపించుట సరిగాదు. ఇష్టాదికారిణాం ప్రతీతేః - ఇష్టాదులను చేయు అధికారులు ఇచ్చట చెప్పబడినారని తెలియుచున్నది. ఈ వాక్యమందే ఉత్తరత్రా బ్రహ్మజ్ఞానములేనివారు - ఉపాసనముచేయనివారు ఇష్టాపూర్తదత్తాదికారులు (ఇష్టము- యాగము, పూర్తము- చెరువు త్రవ్వించుట, కోవెల కట్టించుట, మొదలైనవాటిని చేయువారు) ద్యులోకమును - స్వర్గలోకమును పొంది, సోమరాజాగాఅగుచున్నారు- స్వర్గానుభవయోగ్యమైన అందమైన శరీరమును గలవారుగా అగుచున్నారు. స్వర్గసుఖానుభవమును ఇచ్చిన పుణ్యకర్మానుభవముయొక్క చివరన అనగా పుణ్యకర్మఫలము నశించగనే, తిరిగి వచ్చి గర్భమును చేరుచున్నారు అని చెప్పుచున్నారు. కనుక ఇష్టాదికారియైన జీవుడు ఇచ్చట చెప్పబడుచున్నాడు. ఏవాక్యమందు ఈవిధముగా చెప్పబడుచున్నదన్నచో ఆవాక్యమును చెప్పుచున్నారు - "అథ య ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తం ఇత్యుపాసతే తే ధూమం అభిసంభవంతి" (ఛాం.5-10-3)- ఏ పురుషులు గ్రామమందే యుండి యాగము చేయుట, చెరువులు త్రవ్వించుట, దానముచేయుట ఉపవాసాది పుణ్యకర్మలను చేయుట(ఇతి ఉపాస్తే అన్నచోటనున్న ఇతి శబ్దముచే ఇటువంటి పుణ్యకర్మలను చెప్పుచున్నదని అర్థము) ఇత్యాదులను అనుష్ఠింతురో, వారు ధూమాభిమాని దేవతను పొందుచున్నారు" అని ఆరంభించి పితృలోకమునుండి ఆకాశము, ఆకాశమునుండి చంద్రుని, 'ఏష సోమోరాజా తత్ దేవానామన్నం, తం దేవాః భక్షయంతి" "తస్మిన్ యావత్ సంపాతం ఉషిత్వా అథ ఏతమేవ అధ్వానం పునః నివర్తన్తే యో యో హి అన్నమత్తి యో యో రేతః సించతి తత్ భూయ ఏవ భవతి" ఇతి. (సః= దేవతలకు ఉపకారభూతుడగుచున్నాడు. తం=దేవభావమును పొందిన ఇష్టాదికారిని ఆజానసిద్ధ దేవతలు, భక్షయంతి- తమయొక్క కైంకర్యములో (ఎద్దులను ఉపయోగించుకొనినట్లు)ఉపయోగించుకొనుదురు. పునః నివర్తంతే - ఎవడు వ్రీహి మొదలగు(వరిధాన్యము, మొదలైన)వాటిలో సంశ్లిష్టుడై తిరిగి వచ్చుచున్నాడో, ఆ జీవుడు, యోయో అన్నమత్తి - ఎవరెవరు అన్నమును తినుచున్నారో, వారు రేతస్సును వదలుచున్నారు. భూయః=పశ్చాత్ - తరువాత రేతస్సిగ్భావమును పొందుచున్నారు. రేతస్సిగ్యోగీ భవతీత్యర్థః)

ఇచ్చటకూడ ముందు, తరువాతను, - ఉభయత్ర, సోమరాజశబ్దముయొక్క ప్రత్యభిజ్ఞచేత (అతడే ఇతడు అను జ్ఞానముచేత) ఐకార్థ్యము శ్రద్ధావస్థ దేహాదివిశిష్టుడు సోమరూపదేహాదివిశిష్టునిగా అగుచున్నాడని

సోమో రాజా సంభవతి" ఇతి, తదేకార్థత్వాత్ శ్రద్ధావస్థదేహవిశిష్టో సోమరూపదేహవిశిష్టో భవతీత్యుక్తమితి గమ్యతే। దేహస్య జీవవిశేషణతైకస్వరూపస్య వాచకః శబ్దో విశేష్యే జీవ ఏవ పర్యవస్యతి । అతః సంపరిష్వక్తో జీవో యాతీత్యుపపద్యతే ॥ 6 ॥

నను చ "తం దేవా భక్షయన్తి" ఇతి దేవైర్భక్ష్యమాణత్వవచనాత్ , 'సోమో రాజా' ఇతి న జీవ ఉచ్యతే, జీవస్యానదనీయత్వాత్; తత్రాహ –

*సి.సూ.॥ భాక్తం వాఽనాత్మవిత్త్వాత్; తథా హి దర్శయతి ॥ 3–1–7 ॥*

వాశబ్దశ్చోద్యం వ్యావర్తయతి। ఇష్టాదికారిణోనాత్మవిత్త్వాత్ స దేవానాం భోగోపకరణత్వేన ఇహాముత్ర చ వర్తతే। ఇహేష్టాదినా తదారాధనం కుర్వన్నుపకరోతి; ఆరాధనప్రీతైర్దేవైర్దత్తమముం లోకం ప్రాప్య తత్ర తత్సమానభోగస్తదుపకరణం భవతి। "యథా పశుః ఏవం స దేవానామ్" (బృ. 3–4–10) ఇతి అనాత్మవిదః దేవానాముపకరణత్వం దర్శయతి శ్రుతిః। స్మృతిరపి ఆత్మవిదాం బ్రహ్మప్రాప్తిం, అనాత్మవిదాం చ దేవభోగ్యత్వం దర్శయతి, "దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి" (గీ.7–23) ఇతి। అతో జీవస్య దేవానాం భోగోపకరణత్వాభిప్రాయమన్నత్వేన భక్ష్యత్వవచనమ్; అతస్తత్ భాక్తమ్। తేన తృప్తిరేవ చ దేవానాం భక్షణమితి శ్రూయతే, "న వై దేవా అశ్నన్తి న పిబన్తి; ఏతదేవామృతం దృష్ట్వా తృప్యన్తి" ఇతి । తస్మాత్ భూతసూక్ష్మైః సంపరిష్వక్తో జీవో రంహతీతి సిద్ధమ్॥ 7 ॥

---

చెప్పినట్లు తెలియుచున్నది. జీవసంబంధమును స్పష్టముగా చెప్పని పూర్వవాక్యమునకు స్పష్టముగా జీవసంబంధమును చెప్పు ఉత్తరవాక్యముతో ఐకార్థ్యము చెప్పబడినట్లైనది అని అర్థము.

అయ్యా శ్రద్ధాదిశబ్దములు తత్తదవస్థ దేహవిశిష్టులనే చెప్పుచున్నది అనుట లక్షణచే చెప్పినదగునన్నచో ఇచ్చట లక్షణకు ప్రసక్తియే లేదు. ఈ అర్థము శక్తిచేతనే - ప్రత్యక్షముగా నేరుగా చెప్పబడుచున్నదనుచున్నారు. దేహస్య అని ఆరంభించి, దేహస్య- జీవవిశేషణతైకస్వరూపస్య - జీవునికి విశేషణముగనే యుండు గుణముగల శరీరవాచకశబ్దము విశేష్యమైన జీవునివిషయములో పర్యవసించుచున్నది. అనగా, శరీరవాచకశబ్దము శరీరిపర్యంతము చెప్పును గనుక శరీరియైన జీవాత్మను చెప్పును గనుక, అపాదిసంపరిష్వక్తుడైన జీవుడు పోవుచున్నాడని చెప్పుట ఉపపన్నమగుచున్నది. 6.

***॥ సి.సూ.॥ భాక్తం వాఽనాత్మవిత్త్వాత్; తథా హి దర్శయతి ॥ 3-1-7 ॥***

**సూత్రార్థము:-** ***భాక్తం వా=*** (దేవతలు సోమరాజుని భుజించుచున్నారు అని చెప్పుట) అముఖ్యము. **అనాత్మవిత్త్వాత్=** పరమాత్మను గురించిన యథార్థజ్ఞానము లేనివాడు గనుక (దేవతలకు ఉపకరణమైన అన్నమగుచున్నాడు అని) ***తథా హి దర్శయతి=*** వేదవాక్యముకూడ అట్లే చెప్పుచున్నది.

సూత్రములోనున్న వా శబ్దము వెనుకచెప్పిన ఆక్షేపమును నివర్తింపజేయుచున్నది. ఇష్టాదికారులు పరమాత్మను ఉపాసించువారు కారుగనుక వారు దేవతలకు ఇచ్చటను, పరలోకమందును కూడ భోగోపకరణములుగా నున్నారు. ఈ లోకములో యాగాదులను చేసి, వారిని ఆరాధించుటచే ప్రీతులైన ఆ దేవతలచే ఇయ్యబడిన స్వర్గలోకమును పొంది, అచ్చట వారితో సమానమైనభోగమును పొంది వారికి ఉపకరణము లగుచున్నారు. "యథా పశుః ఏవం స దేవానామ్" (బృ.3-4-10) - ఈలోకమునందు మనుష్యులకు ఎద్దు మొదలైన పశువులు ఎట్లు ఉపకరణములగుచున్నవో, అట్లే యాగాదులను చేసి స్వర్గలోకమునకు పోయినవారు దేవతలకు ఉపకరించుదురు' అని అనాత్మవిదులను గురించి శ్రుతి చెప్పుచున్నది.



**॥ ఇతి తదన్తరప్రతిపత్త్యధికరణమ్ ॥ 1 ॥**

---

"దేవానాం దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి" (గీ.7-23)

ఇంద్రాదిదేవతలను ఆరాధించువారు వారిని పొంది వారితో సమానభోగములను పొందినట్లే నా భక్తులుకూడ నన్ను పొంది నాతో సమానభోగమును పొందుదురు. (మద్భక్తా అపి మాం యాన్తి అని అన్వయము) మద్భక్తా యాంతి మామపి అని అన్వయించి అర్థమును చెప్పవచ్చును. కనుక, అన్నత్వేన భక్ష్యత్వవచనము జీవుడు దేవతలకు భోగోపకరణమగుటను చెప్పుచున్నది. అందుచే అన్నత్వవచనము భాక్తము అనగా గౌణము. దేవలోకమందు వారికి సేవకులుగా నుండుటచే భోగోపకరణత్వము. పనిచేయువారిని చూచుటయే వారికి భోగము. అందుచే కలుగు తృప్తియే వారికి భక్షణము అని శ్రుతి చెప్పుచున్నది. 'న వై దేవాః అశ్నన్తి న పిబన్తి ఏతదేవ అమృతం దృష్ట్వా తృప్యన్తి'(ఛాం.3-6-1) (దేవతలు తినుటయనునది లేదు, త్రాగుటయును లేదు. ఈ అమృతమును చూచియే సంతోషమును పొందుదురు). కనుక భూతసూక్ష్మములచే సంపరిష్వక్తుడుగనే అనగా, భూతసూక్ష్మములతో కలసియే జీవుడు పోవుచున్నాడని సిద్ధించుచున్నది. 7.

**ప్రశ్న సమాధానము:-**

**ప్రశ్న:-** మూడవ అధ్యాయమునకు సాధనాధ్యాయము అని పేరు. ఈ విషయమందు ఒక ప్రశ్న వచ్చుచున్నది. ముక్తియనునది పురుషప్రయత్నసాధ్యమా? కాదా? ముక్తియనునది నిత్యము సాధ్యముకాదు అన్నచో సాధనాధ్యాయము అని చెప్పుట వ్యర్థమే యగును. అనగా- మోక్షసాధనమైన ఉపాసనమునుగురించి వివరించి చెప్పు మూడవ అధ్యాయమును అభ్యసించుట వ్యర్థమగును అని తాత్పర్యము. ముక్తి ఉపాసనముచే సాధ్యమగుచున్నదన్నచో ఉత్పన్నములన్నింటికిని వినాశము అవర్జనీయముగనుక ముక్తి అనిత్యమగును. కనుక పునరావృత్తిలేనిది అపవర్గము అని చెప్పుట ఎట్లు కుదురును?

**సమాధానము:-** ఈ ప్రశ్నకు ఇతరమతసిద్ధాంతముల ప్రకారముగను, మన సిద్ధాంతప్రకారముగను చెప్పబడియున్న సమాధానము ఇచ్చట చెప్పుచున్నాము. పూర్వము లేనిదైన(అనుభవించబడనిదైన) బ్రహ్మానుభవ రూపమైన ముక్తియనునది పరబ్రహ్మోపాసనముచేయు పురుషునిచే సాధింపబడుచున్నది. ఈ ముక్తియనునది కర్మసంబంధముచే కలిగిన ధర్మభూతజ్ఞానసంకోచవికాసరూపము అను కారణముచే ఉత్తరావధినాశ రహితముగానగుచున్నది. అనగా బ్రహ్మానుభవరూపమైన ముక్తియనునది జ్ఞానసంకోచప్రధ్వంసాభావమే. ప్రధ్వంసాభావము ఉత్పన్నమైనను దానికి వినాశములేదు. "సాదిః అనన్తః ప్రధ్వంసాభావః" అనిగదా ప్రధ్వంసాభావలక్షణము చెప్పబడుచున్నది. దీనితో ముక్తికి పునరావృత్తి లేదని సిద్ధించినది. ఈ సమాధానము ఇతరమతముననుసరించి చెప్పబడినది. భావాన్తరాభావవాదులమైన మనసిద్ధాంతములో జ్ఞానసంకోచనివృత్తి యనునది జ్ఞానవికాసరూపభావముగనే యున్నది. దానికి నిత్యత్వము 'న చ పునరావర్తతే' అను ప్రమాణముచే సిద్ధించుచున్నది. జ్ఞానమునకు వికాసమనునది స్వాభావికమేగదా! కర్మకృతశరీరప్రయుక్తముగా జ్ఞానసంకోచము కలుగుచున్నది.

ఉపాసనము చేసినందున కలుగు పరమపురుషప్రసాదముచే జ్ఞానసంకోచము నివర్తింపగా స్వాభావికమైన జ్ఞానవికాసము నిత్యముగా భాసిల్లునని 'స చ ఆనన్త్యాయ కల్పతే' (శ్వే.5-9) అను శ్రుతి వాక్యము చెప్పుచున్నది. ధాన్యపుమొనను నూరుభాగములుగా చేసి, అందులో ఒకభాగమును తిరిగి

॥కృతాత్యయాధికరణమ్॥ 3-1-2॥

॥ సి.సూ.॥ కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యథేతమనేవం చ ॥ 3-1-8॥

కేవలేష్టాపూర్తదత్తకారిణాం ధూమాదినా పితృయాణేన పథా గమనం కర్మఫలావసానే పునరావర్తనం చామ్నాతమ్, "యావత్సంపాతముషిత్వాథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే" (ఛాం.5-13) ఇతి। తత్ర ప్రత్యవరోహనన జీవః కిమనుశయవాన్

నూరుభాగములుగా చేసినచో అందులోని ఒకభాగము ఎంతసూక్ష్మముగానుండునో అంత సూక్ష్మముగా జీవాత్మ యుండును. మోక్షమందు ధర్మభూతజ్ఞానవికాసముచే విభుత్వలక్షణమైన ఆనన్త్యమును పొందుచున్నది అని శ్రుతి సాక్షాత్తు చెప్పుచున్నది. కనుక ముక్తియనునది సాధ్యమని చెప్పుటలో ఎట్టి దోషమును లేదు. దీనితో సాధనాధ్యాయారంభము సఫలమేయగును. ఈ ప్రశ్నయు, సమాధానమును "సాధ్యాముక్తిః న చేత్ స్యాత్ ప్రసజతి విఫలా సాధనాధ్యాయక్లుప్తిః" అను 269వ అధికరణసారావళి శ్లోకమునందు చెప్పబడినవి.

తదన్తరప్రతిపత్త్యధికరణము సంపూర్ణము.

## ॥ కృతాత్యయాధికరణము ॥ 3-1-2॥

**సంగతి:-** అనాత్మవిదులైన ఇష్టాదికారులు పరలోకమందు ఆజానదేవతలకు భృత్యులుగా -అనగా కైంకర్యపరులుగానుండి దుఃఖమును అనుభవించుటవలె ఆ లోకమందు అనుభవించు భోగమునకును నాశమున్నది గనుక, వచ్చు దుఃఖముకూడ ఉండునని ఇందులో చెప్పుచున్నారు.

లేదా, సుకృతఫలమును అనుభవించుటకై ప్రస్థితస్య - బయలుదేరిన- ఇష్టాదికారికి ప్రకృతిసంబంధము వదలలేనిది అని వెనుకటి అధికరణములో చెప్పబడినది. (దీనిచే బ్రహ్మవిద్యకును, కర్మలకును గల వాసి మేరుపర్వతమునకు ఆవగింజకునుఉన్న వాసివంటిదని చెప్పబడినట్లైనది. బ్రహ్మవిద్య ఉపాసనముచే సిద్ధించు ఫలమును అనుభవింపబోవు విద్వాంసునియొక్క ప్రకృతిసంబంధమును లేదా కర్మసంబంధమును స్థాపించుచున్నది.) ఈ అధికరణములో పుణ్యకర్మలను చేసినవారికి ప్రకృతిసంబంధమునకు కారణమైన కర్మసంబంధము వదులుటకు సాధ్యముకాదు అని అనుచున్నారని సంగతి.

**విషయము:-** "యావత్సంపాతం ఉషిత్వా అథ ఏతమేవ అధ్వానం పునః నివర్తన్తే" అను శ్రుతి వాక్యమును గురించినది. స్వర్గలోకమందు పుణ్యఫలమును అనుభవించి తిరిగి వచ్చుచున్న జీవునియొక్క భుక్తశిష్టమైన కర్మను గురించినది.

**సంశయము:-** తిరిగి వచ్చు జీవుడు తిరిగి వచ్చునపుడు అనుశయవానునిగా తిరిగి వచ్చుచున్నాడా? లేక కర్మలులేకనే తిరిగి వచ్చుచున్నాడా?

**సంశయము వచ్చుటకు కారణము:-** శ్రుతిలో "యావత్సంపాతం ఉషిత్వా", "ప్రాప్యాన్తం కర్మణః" పుణ్యకర్మనశించునంతవరకు ఫలమును అనుభవించి తిరిగి వచ్చుచున్నాడు అని చెప్పుటచే కర్మసంబంధము లేకనే తిరిగి వచ్చుచున్నాడని స్పష్టమగుచున్నది. "రమణీయచరణాః రమణీయాం యోనిమాపత్యేరన్", "కపూయచరణాః కపూయాం యోనిమాపత్యేరన్" - పుణ్యకర్మలను చేసినవారు బ్రాహ్మణాదులుగను, పాపకర్మలు చేసినవారు శునకవరాహచండాలులుగను పుట్టుదురు అని శ్రుతి చెప్పుటచే ప్రకృతి-సంబంధమునకు హేతుభూతమైన - బ్రాహ్మణాదిజన్మకు కారణమైన కర్మలతో జీవుడు తిరిగి వచ్చుచున్నాడని



ప్రత్యవరోహతి, ఉత నేతి సంశయ్యతే। కిం యుక్తమ్? కర్మణః కృత్స్నస్యోపభుక్తత్వాత్ నానుశయవానితి ప్రాప్తమ్। అనుశయో హ్యుపభుక్తశిష్టం కర్మ। తచ్చ కృత్స్నఫలోపభోగే సతి నావశిష్యతే। 'యావత్సంపాతముషిత్వా' ఇతి వచనాత్ కృత్స్నోపభోగశ్చ జ్ఞాయతే। సంపతత్యనేన స్వర్గం లోకమితి సంపాతః కర్మ ఉచ్యతే। శ్రుత్యన్తరం చ "ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కిఞ్చేహ కరోత్యయమ్। తస్మాల్లోకాత్ పునరేత్యస్మై లోకాయ కర్మణే" (బృ.6-4-6)ఇతి ॥

ఏవంప్రాప్తేఽభిధీయతే- అనుశయవాన్ ప్రత్యవరోహతి -ఇతి। కుతః? దృష్టస్మృతిభ్యాం - శ్రుతిస్మృతిభ్యామిత్యర్థః। శ్రుతిస్తావత్- 'తత్ య ఇహ రమణీయచరణా అభ్యాశో హ యత్ తే రమణీయాం యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనిం

చెప్పవలసియున్నది. ఈ పక్షములలో ఏ పక్షము యుక్తిమంతముగానున్నదో నిశ్చయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

॥ సి.సూ.॥ కృతాత్యయేనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యథేదమనేవం చ॥ 3-1-8 ॥

**సూత్రార్థము:-** **కృతాత్యయే**= చేయబడిన కర్మయొక్కఫలము అనుభవంపబడి పూర్తియైన పిదప, **అనుశయవాన్**= కర్మశేషముగలవానిగనే (జీవుడు తిరిగి వచ్చుచున్నాడు.) **దృష్టస్మృతిభ్యాం**= శ్రుతిస్మృతుల వలన (ఇది తెలియుచున్నది). **యథేతం**= (ఒక భాగము)వెళ్ళిన మార్గమును, **అనేవంచ**=(మరియొక భాగము)వేరుమార్గముగను (తిరిగి వచ్చుచున్నాడు)

**పూర్వపక్షము:-** అన్ని కర్మలయొక్క ఫలములును అనుభవింపబడినందున అనుభవింపగా మిగిలిన కర్మలతోనే తిరిగి వచ్చుచున్నాడని చెప్పుట కుదరదు. కృతాత్యయే- కృతస్య కర్మణః అనుభవేన వినాశే (వారువారు చేసినకర్మలఫలములను అనుభవించుటచే పుణ్యపాపరూపకర్మలన్నియు నశించినవెంటనే) అనుశయః=భుక్తశిష్ట కర్మ - అనుశయవాన్ - (అనుశయమనగా అనుభవించగా మిగిలినకర్మ) అనుభవించినది పోవగా మిగిలిన కర్మతో, న ప్రత్యవరోహతి- తిరిగివచ్చుట లేదు. అనగా, అన్ని కర్మలఫలములను పూర్తిగా అనుభవించినందున మిగిలిన కర్మలే ఉండవు. 'యావత్ సంపాతం ఉషిత్వా' - కర్మ ఉన్నంతవరకు స్వర్గములో వసించి అనిగదా శ్రుతి చెప్పుచున్నది. సంపతతి అనేన స్వర్గలోకం ఇతి సంపాతః - అనగా స్వర్గలోకము కర్మఫలముగా పొందబడుటచే సంపాతశబ్దముచే కర్మ చెప్పబడుచున్నది.

'ప్రాప్యాన్తం కర్మణః తస్య యత్కించేహ కరోత్యయం తస్మాత్ లోకాత్ పునరేతి అస్మై లోకాయకర్మణే' ఇచ్చట ఏకర్మమును చేయుచున్నాడో ఆ కర్మఫలము పూర్తిగా అనుభవించునంతవరకు స్వర్గమందు సుఖమును అనుభవించి తరువాత ఆ లోకమునుండి తిరిగి వచ్చుచున్నాడు. ఈ లోకమునందు కర్మలను చేయుటకు అని వేరొక శ్రుతియు చెప్పుచున్నది. కనుక కర్మశేషము లేకనే తిరిగి వచ్చుచున్నాడు అనియే చెప్పవలెను.

కర్మలు లేకనే మరియొక జన్మను ఎట్లు పొందుట కుదురును? "రమణీయ చరణాః", 'కపూయ చరణాః' అను శ్రుతులకు అర్థమేమి? అని అడుగుచున్నారు. దీనికి సమాధానము చెప్పుచున్నాము, చరణ శబ్దమునకు ఆచారమని అర్థము. ఆచారముచే మంచి నడువడి, చెడు నడువడులచే ఆయా జన్మములను పొందుచున్నాడని చెప్పుచున్నాము.

**సిద్ధాంతము:-** అనుశయవాన్ ప్రత్యవరోహతి - అనుభవించినది నశించగా, మిగిలిన కర్మలతో తాను తిరిగి ఎందుకు వచ్చుచున్నాడు అన్నచో దృష్టస్మృతిభ్యాం- శ్రుతిస్మృతులచే ఈవిధముగా అర్థము చెప్పబడుచున్నది. తథా హి "తత్ యే ఇహ రమణీయచరణాః అభ్యాశో హ, యత్ తే రమణీయాం

**క్షత్రియయోనిం వైశ్యయోనింవా। అథ య ఇహ కపూయచరణా అభ్యాశో హ యత్ తే కపూయాం యోనిమాపద్యేరన్ శ్వయోనింవా సూకరయోనిం వా చణ్డాలయోనిం వా' (ఛాం.5-10-7) ఇతి ప్రత్యవరూఢాన్ ప్రతి శ్రూయతే। అముష్మాల్లోకాత్ ప్రత్యవరూఢేషు రమణీయకర్మాణో రమణీయాం బ్రాహ్మణాదియోనిం ప్రతిపద్యన్తే; కపూయచరణాః- కుత్సితకర్మాణః కుత్సితాం శ్వ-సూకర-చణ్డాలాదియోనిం ప్రతిపద్యన్త ఇతి ప్రత్యవరూఢానాం పుణ్యపాపకర్మయోగం దర్శయతి । స్మృతిరపి "వర్ణా ఆశ్రమాశ్చ స్వకర్మనిష్ఠాః ప్రేత్య కర్మఫలమనుభూయ తతః శేషేణ విశిష్టదేశజాతికులరూపాయుశ్శ్రుతవృత్తవిత్తసుఖమేధసో జన్మ ప్రతిపద్యన్తే; విష్వఞ్చో విపరీతా నశ్యన్తి" (గౌతమ-2-11) ఇతి । తథా - "తతః పరివృత్తౌ కర్మఫలశేషేణ జాతిం రూపం వర్ణంబలం మేధాం ప్రజ్ఞాం ద్రవ్యాణి ధర్మానుష్ఠానమితి ప్రతిపద్యన్తే । తత్ చక్రవదుభయోర్లోకయోః సుఖ ఏవ వర్తతే"**

---

యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనిం క్షత్రియయోనిం వైశ్యయోనిం వా అథ యే ఇహ కపూయచరణాః అభ్యాశో హ యత్ తే కపూయాం యోనిమాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిం వా చణ్డాలయోనిం వా'' అని తిరిగి వచ్చువారినిగురించి శ్రుతి చెప్పుచున్నది.

(తత్ - తేషు- వారిలో, యే-ఎవరు, అభ్యాశః-అభ్యాగంతారః(అభ్యాట్ అభ్యాశౌ అభ్యాశః దిశః అన్నట్లు ప్రథమా బహువచనము.) పరలోకమునుండి ఈ లోకమునకు తిరిగి వచ్చుచున్నారో. 'హ' అనునది ప్రసిద్ధిని చెప్పును. యత్ -యదా- ఎప్పుడు, తే-వారు, రమణీయచరణాః-రమణీయమైన కర్మలను గలవారుగా నున్నచో (చర్యత ఇతి చరణమ్- కర్మాచరణశబ్దముచే కర్మ చెప్పబడుచున్నది.) అనగా, అనుభవించినది నశించగా, మిగిలిన పరిపక్వదశను పొందిన సుకృతకర్మలనుగలవారిగానున్నచో, తదా- అప్పుడు వారు బ్రాహ్మణాదిపుణ్యజన్మలను పొందుదురు. స్వర్గసుఖమును అనుభవించిన తరువాత తిరిగి వచ్చునపుడు అనుభవించినది పోగా, మిగిలిన పరిపక్వదశను పొందిన పాపకర్మలతోనున్నవారైనచో, తదా-అప్పుడు వారు శునకజాతిలోనో, సూకరయోనిలోనో-పందిగనో, జన్మింతురు. అనగా భుక్తశిష్టకర్మను అనుసరించి జన్మను పొందుదురు) అని స్వర్గసుఖానుభవానంతరము తిరిగి వచ్చువారినిగురించి శ్రుతి చెప్పుచున్నది. ఇట్లు స్వర్గలోకమునుండి తిరిగి వచ్చువారు పుణ్యపాపకర్మలతోనే తిరిగి వచ్చుచున్నారని శ్రుతి చెప్పినట్లైనది. స్మృతికూడ ఇట్లే చెప్పుచున్నది. "వర్ణాః ఆశ్రమాచ్చ స్వకర్మనిష్ఠాః ప్రేత్య కర్మఫలం అనుభూయ, తతః శేషేణ విశిష్టదేశ జాతి కుల రూప ఆయుః శ్రుత విత్తవృత్త సుఖమేధసో హి జన్మ ప్రతిపద్యన్తే. విష్వఞ్చః విపరీతా నశ్యన్తి'' (గౌతమ.2ప్ర.11అధ్యా.12, 13)వర్ణాశ్రమములకు తగిన కర్మలను చేయువారు మరణమును పొందిన తరువాత ఈ లోకమునుండి స్వర్గలోకమునకు పోయి, పుణ్యకర్మఫలమును అనుభవించుటయు మిగిలిన కర్మచే పుణ్యక్షేత్రము, ఉన్నతమైన జాతి, మంచికులము, మంచి అందము, పూర్ణాయుస్సు, తేటయైన జ్ఞానము, మంచి చదువు, ధనము, మంచి నడువడి, సుఖము, మేధ, వీటినిగల జన్మను పొందుదురు. వీరికి వ్యతిరేకముగానున్నవారు పాపకర్మలుగలవారు నాశమును పొందుదురు) అని గౌతముడు చెప్పుచున్నాడు. ఈవిధముగనే ఆపస్తంబులుకూడ చెప్పుచున్నారు. "తతః పరివృత్తౌ కర్మఫలశేషేణ జాతిం, రూపం, వర్ణం, బలం మేధాం ప్రజ్ఞాం ద్రవ్యాణి, ధర్మానుష్ఠానం ఇతి ప్రతిపద్యన్తే, తత్ చక్రవత్ ఉభయోర్లోకయోః సుఖే ఏవ వర్తతే' (ఆపస్తంబ.2-1-2-3) స్వర్గలోకమునుండి తిరిగి వచ్చునపుడు కర్మఫలాధిక్యముచే జాతి, రూపము, వయస్సు, బలము, మేధ, ప్రజ్ఞ, ద్రవ్యము, ధర్మానుష్ఠానము, అని ఎన్నోవిధములైన మంచి ఫలములను పొందుదురు. ఇది చక్రమువలె తిరుగుచుండును. దీనితో రెండు లోకములలోను సుఖమును అనుభవింతురు.



**(ఆపస్తమ్బ.గృ.2-1) ఇతి। 'యావత్సంపాతమ్' ఇతి ఫలదానప్రవృత్తకర్మవిశేషవిషయమ్। యత్కించేహ కరోత్యయం' ఇతీదమపి తద్విషయమేవ । అభుక్తఫలానామకృతప్రాయశ్చిత్తానాం చ కర్మణాం కర్మాన్తరఫలానుభవాన్నాశోఽప్యనుపపన్నః । అతోఽముం లోకం గతాః సానుశయా ఏవ యథేతమనేవం చ పునర్నివర్తన్తే - ఆరోహణప్రకారేణ ప్రకారాన్తరేణ చ పునర్నివర్తన్తే ఇత్యర్థః । ఆరోహణం తు చన్ద్రమసః స్థానాదాకాశవాయుధూమాభ్రమేఘక్రమేణ । తత్రాకాశావరోహణాత్ యథేతమ్; వాయ్వాదిప్రాప్తేః పితృలోకాద్యప్రాప్తేశ్చానేవమ్॥**

---

అయ్యా, శ్రుతిలో యావత్ సంపాతమ్ ఉషిత్వా అని చెప్పబడుటకు అర్థమేమి? అన్నచో సమాధానము చెప్పుచున్నాము. 'యావత్ సంపాతమ్' అనునది ఫలమును ఇచ్చుటకు ఆరంభించిన కర్మవిశేషమును చెప్పుచున్నది. 'ప్రాప్యాన్తం కర్మణః తస్య' అను శ్రుతిలో చెప్పిన 'యత్కిఞ్చిత్ కరోతి' అనునదియు, ఫలదానప్రవృత్తమైన కర్మవిశేషమును చెప్పుచున్నదనియే గ్రహించవలెను.

స్వర్గము కావలెను అను కోరికతో అనుష్ఠింపబడిన కర్మలలో ఏకదేశమైన - అనగా ఒక భాగమైన ఫలమును ఇచ్చుటకు మిగిలియున్నది. అదియే అనుశయశబ్దముచే చెప్పబడుచున్నదని చెప్పి అది ఫలదానప్రవృత్తశబ్దముచే వ్యవచ్ఛేదింపబడుతున్నది అందురా! లేక స్వర్గార్థము అనుష్ఠింపబడిన కర్మకంటెను వేరైన ఐహికఫలమును ఇయ్యగల వేరొక కర్మ అనుశయశబ్దముచే చెప్పబడుచుండగా, దానియొక్క వ్యవచ్ఛేదమే ఇచ్చుట విషయమనుచున్నారా?

దీనికి సమాధానము చెప్పుచున్నాము. ఫలదానప్రవృత్తమైన కర్మకంటెను (దానివంటిదే) వేరైన కర్మయే అనుశయము. స్వర్గార్థము అనుష్ఠింపబడిన కర్మయొక్క ఏకదేశము (ఒక భాగము) అనుశయశబ్దముచే చెప్పబడలేదు. "ఫలదానప్రవృత్తకర్మవిశేషవిషయం'' అని భాష్యమందు చెప్పబడుట గమనించుడు. కనుక కర్మాంశవిషయము అని చెప్పకూడదు. పైగా, ఇష్టాదేః కర్మణః స్వర్గాది భోగాదేవ సమాప్తత్వాత్ - యజ్ఞాదికర్మలు స్వర్గాది భోగముచేతనే - అనుభవముచేతనే సమాప్తమగుటచేత - అనియు చెప్పబోవుచున్నారు. కనుక, స్వర్గఫలమును ఇచ్చుటకు ఆరంభించిన కర్మనుకాక ఐహికఫలమును ఇయ్యగల కర్మాంతరములే అనుశయశబ్దముచే చెప్పబడుచున్నవి. అట్టి కర్మలుగలవారై తిరిగి వచ్చుచున్నారు. ఫలమును అనుభవింపకను, ప్రాయశ్చిత్తము చేయకను ఉన్న కర్మలకు మరియొక కర్మఫలమును అనుభవించినంతమాత్రముచే నాశము చెప్పుట ఉపపన్నము కాదు. కనుక, స్వర్గలోకమును పొందిన వారు భుక్తశిష్టమైన - వేరొక కర్మతో స్వర్గమునకు వెళ్ళిన మార్గముద్వారాను, వేరు మార్గము ద్వారాను (యదేతం అనేవం చ) మరియొకసారి తిరిగి వచ్చుచున్నారని అర్థము. దీనివలన ఇష్టాదికారులు ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము, పితృలోకము, ఆకాశము, చంద్రుడు అను క్రమములో మీదికి వెళ్ళుచున్నారు. క్రిందకు తిరిగి వచ్చునపుడు చంద్రుడు, ఆకాశము, వాయువు, ధూమము అభ్రము, మేఘము అను క్రమములో వచ్చుచున్నారు. చంద్రునినుండి ఆకాశమునకు వచ్చుచున్నాడని చెప్పిన అవరోహణము 'యదేతం' వెనుక చెప్పిన మార్గమే. ఆరోహణక్రమములో ఆకాశమునుండి చంద్రుని పొందుచున్నాడు. అవరోహణసమయమున చంద్రునినుండి ఆకాశమును పొందుచున్నాడు. ఇట్లు వెళ్ళునప్పుడు, తిరిగి వచ్చునపుడు ఆకాశప్రాప్తి యున్నది. ఇదియే 'యదేతమ్'. వాయువు మొదలైనవాటిని పొందుట పితృలోకాదులను పొందకుండుటయు 'అనేతమ్'. మార్పు గలదు. వెనుక వెళ్ళినమార్గమందే తిరిగి రాక వేరు మార్గమందు వచ్చుచున్నాడని అర్థము. (8).

**॥ సి.సూ ॥ చరణాదితి చేన్న తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినః॥ 3-1-9॥**

'రమణీయచరణాః', 'కపూయచరణాః' ఇతి న చరణశబ్దేన పుణ్యపాపరూపం కర్మాభిధీయతే; చరణశబ్దస్య లోకవేదయోరాచారే ప్రసిద్ధేః। లౌకికాః ఖలు చరణమాచారః శీలం వృత్తమితి పర్యాయాన్ అభిమన్యన్తే। వేదే చ "యాన్యన–వద్యాని కర్మాణి తాని సేవితవ్యాని....యాన్యస్మాకం సుచరితాని తాని త్వయోపాస్యాని" (తై.శీ.11) ఇతి చరణకర్మణీ భేదేన వ్యపదిశ్యతే; అతః చరణాత్ – శీలాత్ యోనివిశేషప్రాప్తిః, నానుశయాదితి చేత్ – తన్న। చరణశ్రుతిః కర్మోపలక్షణార్థేతి (హి) కార్ష్ణాజినరాచార్యో మన్యతే, కేవలాదాచారాత్ సుఖదుఃఖప్రాప్త్యసంభవాత్। సుఖదుఃఖే హి పుణ్యపాపరూపకర్మఫలే ॥ 9 ॥

**॥సి.సూ.॥ ఆనర్థక్యమితి చేన్న తదపేక్షత్వాత్॥ 3-1-10॥**

---

**॥ సి.సూ.॥ చరణాదితి చేన్న, తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినః॥ 3-1-9 ॥**

**సూత్రార్థము:- చరణాదితి చేత్=** (శ్రుతిలో 'కపూయచరణాః, రమణీయచరణాః' అని)మంచి నడువడిని మాత్రమే చెప్పుటచేత (పుణ్యాపాపరూపమైన కర్మ ఇచ్చుట చెప్పబడుట లేదు) అన్నచో, **న=** అది సరికాదు. **తదుపలక్షణార్థా=** (చరణం అనునది) పుణ్యాపాపరూపకర్మను లక్షణవలన చూపుచున్నదని, **కార్ష్ణాజినః** = కార్ష్ణాజినముని (వ్యాఖ్యానించెను).

'రమణీయ చరణాః', 'కపూయ చరణాః' అనునప్పుడు చెప్పబడిన చరణశబ్దముచే పుణ్యాపాపరూపమైన కర్మలు చెప్పబడుట లేదు. లోకములోను, వేదములోనుకూడ, చరణశబ్దము ఆచారరూప అర్థములో ప్రయోగింపబడుచున్నదని ప్రసిద్ధము. లౌకికులు చరణమ్-ఆచారః-శీలమ్-వృత్తమ్ అని వీటినన్నింటిని పర్యాయపదములని అభిప్రాయపడుచున్నారు. అనగా, చరణశబ్దమును ఆచారశబ్దముచేత చెప్పవచ్చునని అభిప్రాయపడుచున్నారు. వేదమందుకూడ, "యాని అనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని", (ఏవి దోషములేని కర్మలో, వాటినే చేయవలెను), 'యాని అస్మాకం సుచరితాని తాని త్వయా ఉపాస్యాని' (మనచే అనుష్ఠింప బడుచున్న శాస్త్రమునకు అవిరుద్ధమైన కర్మలే నీచే అనుష్ఠింపబడతగినవి) అని చరణకర్మలు వేరువేరుగా చెప్పబడియున్నవి. అనగా, అనవద్యాని కర్మాణి అనుటచే యాగాదులు చెప్పబడుచున్నవి. "యాని అస్మాకం సుచరితాని" అనుటచే ఆచారమనునది చెప్పబడుచున్నది అని పూర్వపక్షియొక్క అభిప్రాయము. కనుక, చరణాత్ - మంచి ఆచరణముచే బ్రాహ్మణ్యాదియోని ప్రాప్తి అనగా బ్రాహ్మణ్యాది పుణ్యాజన్మలను పొందు చున్నాడు. కనుక, న అనుశయాత్- భుక్తశిష్టమైనకర్మచే ఈ లోకమందు జన్మించుచున్నాడు అని చెప్పకూడదు- ఇతి చేత్ న. ఇట్లు చెప్పరాదు. చరణశ్రుతియనునది కర్మోపలక్షణార్థా ఇతి - పుణ్యాపాపరూపకర్మలను రెంటిని చెప్పుచున్నదని కార్ష్ణాజిని అను ఆచార్యులు అభిప్రాయమును వెలిబుచ్చుచున్నారు. ఆచారముచే సుఖదుఃఖములను అనుభవించుచున్నాడని కాదు. సుఖదుఃఖములు పుణ్యాపుణ్యాకర్మల ఫలము. అనగా ఆచారమును అంగముగా గల పుణ్యాపాపరూపకర్మలయొక్క ఫలమని అర్థము.

**॥సి.సూ.॥ ఆనర్థక్యమితి చేత్ న, తదపేక్షత్వాత్ ॥ 3-1-10॥**

**సూత్రార్థము:- ఆనర్థక్యం ఇతి చేత్=** (ఆచారముచే సుఖదుఃఖములు కలుగుట లేదు అన్నచో) అది ఫలములేనిది అగుచున్నదన్నచో, **తదపేక్షత్వాత్ న=** (పుణ్యాపాపరూపకర్మ) అట్టి ఆచారమును అపేక్షించుటచే ప్రయోజనము లేనిది కాదు.



ఏవం తర్హ్యఫలత్వాదాచారస్య స్మృతివిహితస్య ఆనర్థక్యమేవేతి చేత్ – తన్న; తదపేక్షత్వాత్ పుణ్యస్య కర్మణః। ఆచారవత ఏవ పుణ్యకర్మస్వధికారః, 'సన్ధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హః సర్వకర్మసు', (దక్షస్మృతిః) 'ఆచారహీనం న పునన్తి వేదాః (దక్ష.2-1) ఇత్యాదివచనేభ్యః। అతశ్చరణశ్రుతిః కర్మోపలక్షణార్థేతి కార్ష్ణాజినేరభిప్రాయః॥ 10 ॥

**॥ సి.సూ.॥ సుకృతదుష్కృతే ఏవేతి తు బాదరిః ॥ 3-1-11 ॥**

పుణ్యం కర్మాచరతి, పాపం కర్మాచరతిఇతి కర్మణిచరతేః, ప్రయోగాత్, పృథఙ్నిర్దేశస్య చ ప్రత్యక్షశ్రుత సిద్ధ-ఆచారానుమితశ్రుతిసిద్ధవిషయత్వేన గోబలీవర్దన్యాయేనోపపత్తేః; ముఖ్యే సంభవతి న లక్షణా న్యాయ్యేతి సుకృతదుష్కృతే ఏవ చరణశబ్దాభిధేయే ఇతి బాదరిరాచార్యో మన్యతే । అత్ర బాదరిమతమేవ స్వమతమ్; ఆచారానుమితశ్రుతి

---

ఈ విధముగా స్మృతివిహితమైన ఆచారము సుఖానుభవహేతువు కానేరదు అని చెప్పినచో, స్మృతులలో చెప్పబడినవన్నియు వ్యర్థమైపోవును అని చెప్పకూడదు. ఎందుచేతననగా, తదపేక్షత్వాత్- పుణ్యస్య కర్మణః- పుణ్యాకర్మలు ఆచారమును అంగముగా అపేక్షించుటచే స్మృతిలో విధింపబడిన కర్మలు వ్యర్థమగుట లేదు. సదాచారమున్నవానికే పుణ్యాకర్మలను అనుష్ఠించుటకు అధికారము అనగా అర్హత కలుగుచున్నది. "సంధ్యాహీనో అశుచిః నిత్యం అనర్హః సర్వకర్మసు'- సంధ్యావందనముచేయనివాడు అపరిశుద్ధుడగుచున్నాడు. అందుచే వానికి ఎట్టి పుణ్యాకార్యములను చేయుటకును అర్హతలేకపోవునని శాస్త్రము చెప్పుచున్నది. 'ఆచారహీనం న పునంతి వేదాః- వేదాధ్యయనమును పూర్తిగా చేసి దానిని ప్రతిరోజూ పారాయణము చేయుచున్నను వాడు ఆచారహీనుడగుటచే వానిని వేదము పరిశుద్ధునిగా చేయదు అను వచనములచే పుణ్యాకర్మలు సదాచారమును అంగముగా గలవి అని తెలియుచున్నది. అందుచే స్మృతివచనములు సార్థకమగుచున్నవి. కనుక చరణశబ్దము లక్షణయా పుణ్యాపాపరూపకర్మనే చెప్పుచున్నదని కార్ష్ణాజిని అభిప్రాయపడుచున్నారు అని వెనుకటి సూత్రముతో ఈ సూత్రమునకు సంగతిగా 'అతః' అని ఆరంభించు వాక్యములో తెలుపుచున్నారు. (10)

**॥సి.సూ.॥ సుకృతదుష్కృతే ఏవేతి తు బాదరిః॥ 3-1-11॥**

**సూత్రార్థము:- సుకృతదుష్కృతే ఏవ=** (చరణశబ్దము) పుణ్యాపాపకర్మలనే (నేరుగా చెప్పుచున్నది), **ఇతి తు బాదరిః=** అని బాదరిముని నిర్ధారించుచున్నారు.

'పుణ్యాం కర్మ ఆచరతి పాపం కర్మ ఆచరతి' అని కర్మలలో చరతిశబ్దము ప్రయోగింపబడియుండుట గమనించవచ్చును. (కర్మణి చరతేః ప్రయోగాత్= కర్మానుష్ఠానే ప్రయోగాత్ - కర్మానుష్ఠానే ప్రయోగాత్ ఇత్యర్థః -శ్రుత) కనుక, చరణశబ్దము కర్మను చెప్పగల శబ్దమని తెలియుచున్నది. అప్పుడు 'యాని అనవద్యాని కర్మాణి', 'యాని అస్మాకం సుచరితాని' అని కర్మను, ఆచారమును వేరువేరుగా శ్రుతి ఎందుకు చెప్పవలెను అన్నచో, ప్రత్యక్ష - సాక్షాత్తుగా చెప్పబడిన శ్రుతిసిద్ధమైన కర్మ 'యాని అనవద్యాని కర్మాణి' అనువాక్యముచే చెప్పబడుచున్నది. ఆచారానుమిత శ్రుతిసిద్ధమైన కర్మ 'యాని అస్మాకం సుచరితాని' అను వాక్యముచే చెప్పబడుచున్నది. ఈ అర్థము గోబలీవర్దన్యాయముచే ఉపపన్నమగుచున్నది. బాదరిః-'ముఖ్యే సంభవతి న లక్షణా' (ఒక శబ్దమునకు దాని ముఖ్యమైన అర్థము చెప్పుట కుదిరినచో లక్షణచేత అర్థమును చెప్పకూడదు) అను న్యాయముచేత సుకృతదుష్కృతములు చరణశబ్దముచే ముఖ్యార్థముగనే చెప్పబడుచున్నవని ఆచార్య బాదరి అభిప్రాయము. వీరు కార్ష్ణాజిని యభిప్రాయముకంటె భిన్నమైన అభిప్రాయముతోనున్నవారు.

విహితసన్ధ్యావన్దనాదేః కర్మాన్తరాధికారసంపాదనం ఫలమితి తు స్వీకృతమ్ అతః సానుశయా ఏవ ప్రత్యవరోహన్తి ॥

॥ ఇతి కృతాత్యయాధికరణమ్॥ 2 ॥

## ॥ అనిష్టాదికార్యాధికరణమ్ ॥ 3-1-3 ॥

### ॥పూ.సూ.॥ అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్॥ 3-1-12 ॥

కేవలేష్టాపూర్తదత్తాదికారిణః చన్ద్రమసం గత్వా సానుశయా ఏవ నివర్తన్త ఇత్యుక్తమ్; ఇదానీమనిష్టాదికారిణోऽపి

---

అనగా, కార్ష్ణాజిని లక్షణచే చరణశబ్దమునకు కర్మార్థమును చెప్పగా, బాదరి శబ్దశక్తిచే ముఖ్యార్థముగా కర్మను చెప్పుచున్నారు.

ఈ విషయములో బాదరియొక్క మతమే బాదరాయణుల మతము. ఆచారానుమితశ్రుతివిహిత సంధ్యావందనాదులకు వేరొక వైదికకర్మానుష్ఠానమునకు యోగ్యతను కలిగించుటయే ఫలము అను కార్ష్ణాజిని అభిప్రాయమును గ్రహించుచున్నారు. కనుక, భుక్తశిష్టకర్మలతోడనే జీవులు తిరిగి వచ్చుచున్నారు. (11)

కృతాత్యయాధికరణము సమాప్తము.

## ॥ అనిష్టాదికార్యాధికరణము ॥ 3-1-3 ॥

**సంగతి:-** ప్రకృతిసంబంధము, దానికికారణమైన కర్మసంబంధమును, వదలుట సాధ్యముకాదు అని వెనుకటి రెండు అధికరణములలోను చెప్పబడినది. ఈ అధికరణములో, తిరిగి వచ్చువారు సాధు-పుణ్యకర్మలతోనే తిరిగి వచ్చుచున్నారు అను నియమములేదు అనుచున్నారు. లేదా, చంద్రుని పొంది, తిరిగి వచ్చు ఇష్టాదికారులకు కర్మానుగుణయోనిప్రాప్తి - అనగా కర్మాగుణమైన జన్మము చెప్పబడినది. ఇతరులకు - అనగా పాపకర్మలను చేసినవారికిసుఖమునియ్యగల చంద్రమండలప్రాప్తియు లభించదని అధికమైన కష్టమును తెలుపుటకు ఈ అధికరణము ప్రాప్తమైనదని సంగతి.

**విషయము:-** అనిష్టాదికారులను గురించినది.

**సంశయము:-** అనిష్టాదికారులకు చంద్రప్రాప్తియున్నదా? లేదా? అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** 'యే వై కే చ అస్మాత్ లోకాత్ ప్రయన్తి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి (కౌషీ.1-2) (ఈ లోకమునుండి పోవుచున్నవారందరును చంద్రుని పొందుచున్నారు)అనుటచే అనిష్టాదికారులు కూడ చంద్రుని పొందుదురని తోచుచున్నది. ఇష్టాదికారులను గురించి చెప్పు ప్రకరణమందు ఈ శ్రుతి యున్నందున ఇచ్చట ప్రయోగింపబడిన సర్వశబ్దము ఇష్టాదికారులందరిని చెప్పుచున్నదని తోచుచున్నది. ఈ పక్షములలో ఏ పక్షము యుక్తియుక్తమైనది అనుదానిని నిర్ణయించుటకు సాధ్యము కానివానికి సంశయము కలుగుచున్నది.

### ॥ పూ.సూ.॥ అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్ ॥ 3-1-12 ॥

**సూత్రార్థము:- అనిష్టాదికారిణామపి చ=** యాగాదులను అనుష్ఠించనివారికి కూడ, **శ్రుతమ్=** చంద్రలోకము చెప్పబడుచున్నది.

**పూర్వపక్షము:-** ఈ అధికరణములో మొదటి అయిదు సూత్రములును పూర్వపక్షసూత్రములు. మిగిలిన అయిదుసూత్రములును సిద్ధాంతసూత్రములు. (అనిష్టాదికారులు రెండువిధములుగా నుందురు.



చన్ద్రమసం గచ్ఛన్తి, నేతి చిన్త్యతే । యే విహితం న కుర్వన్తి, నిషిద్ధం చ కుర్వన్తి, తే ఉభయేऽపి పాపకర్మాణోऽనిష్టాదికారిణః । కిం యుక్తమ్? తేऽపి చన్ద్రమసం గచ్ఛన్తీతి । కుతః? తేషామపి హి తద్గమనం శ్రుతమ్; "యే వై కే చాస్మాల్లోకాతః ప్రయన్తి, చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి" (కౌషీ.1-2) ఇత్యవశేషేణ సర్వేషామేవ గతిశ్రవణాత్॥ 12 ॥

ఏవం తర్హి సుకృతదుష్కృతకారిణోరుభయోప్యవిశిష్టైవ గతిః స్యాత్, నేత్యాహ-

### ॥ పూ.సూ. ॥ సంయమనే త్వనుభూయేతరేషామారోహావరోహౌ తద్గతిదర్శనాత్ ॥ 3-1-13 ॥

తుశబ్దః శంకాం వ్యావర్తయతి । ఇతరేషాం - అనిష్టాదికారిణాం చన్ద్రారోహావరోహౌ సంయమనే- యమశాసనే తత్ప్రయుక్తయాతనాః అనుభూయైవ; నాన్యథా । కుతః? తద్గతిదర్శనాత్ । దృశ్యతే హి పాపకర్మణాం యమవశ్యతయా

---

శాస్త్రములలో విధింపబడిన కర్మలను అనుష్ఠింపక వదలినవారు ఒకవిధమునకు చెందినవారు. నిషిద్ధకర్మలను చేయువారు రెండవవర్గమునకు చెందినవారు. ఇట్లు రెండువిధములైన అనిష్టాదికారులును చంద్రుని పొందుదురు అనియే చెప్పవలెను. ఎందువలననగా- 'యే అస్మాల్లోకాత్ ప్రయన్తి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి (ఎవరు మరణించిన తరువాత ఈ లోకమునుండి పోవుచున్నారో, వారందరును చంద్రునే పొందుదురు) అని శ్రుతి స్పష్టముగా చెప్పుచున్నది. ఈ శ్రుతిలోనున్న 'సర్వ'శబ్దమునకు సంకోచముచెప్పి, కొందరు ఇష్టాదికారులు అని చెప్పుటకు కారణమేమియు లేదు. పైగా, దేహారంభమునకు పంచమాహుతి అపేక్షితమై యున్నది. మొదటి ఆహుతిచే చంద్రప్రాప్తి చెప్పబడినది. అచ్చటినుండి, క్రమముగా వచ్చినగదా యోషిత్తు యందు పంచమాహుతి సంభవించును. ఇట్లు శ్రుత్యర్థాపత్తిచేతకూడ చంద్రప్రాప్తి సిద్ధించుచున్నది. (12)

అయ్యా! అట్లైనచో, సుకృతులును అనగా పుణ్యము చేసినవారును, దుష్కృతులును - పాపము చేసినవారును ఒకే మార్గములో వెళ్ళుదురని చెప్పబడినట్లైనది. అప్పుడు పాపము ఫలములేనిదేయగును. అనగా పాపముచేసినవారును ఇష్టాదికారులవలెనేగదా ధూమాదిమార్గమందు వెళ్ళుదురు. రెండు విధములైన వారికిని పోవుమార్గమునందు భేదము లేనందున పాపమునకు ఫలము లేదనియే చెప్పినట్లగునుగదా!

అయ్యా, ఇట్లు చెప్పుట సరికాదు.

### ॥ పూ.సూ. ॥ సంయమనే త్వనుభూయేతరేషామారోహావరోహౌ తద్గతిదర్శనాత్ ॥ 3-1-13॥

**సూత్రార్థము: ఇతరేషాం=** అనిష్టాదికారులైన పాపులకును, **ఆరోహావరోహౌ=** చంద్రలోకమును పొందుట, చంద్రలోకమునుండి వదలుట, **సంయమనే అనుభూయ తు=**యముని ఆజ్ఞచేత కలుగు దుఃఖా-నుభవము తరువాతనే, **తద్గతిదర్శనాత్-** (పాపులకు) యమలోకమునకు పోవుట అనునది చెప్పబడుట వలన.

సూత్రములోనున్న తుశబ్దము వెనుక చెప్పబడిన ఆక్షేపము సరికాదని తెలుపుచున్నది. ఇతరేషాం అనగా అనిష్టాదికారులకు, చంద్రలోకమునకుఆరోహణము దానినుండి అవరోహణములు యమశాసనముచే అనగా యముని నియమనముచే కలుగు యాతనను (సంయమేన ఇతి నిమిత్తసప్తమీ, యమాజ్ఞయా ఇత్యర్థః, 'సంయమేన' అనగా యమాలయే అని అర్థము చెప్పకూడదు. నచికేతుడు మొదలైనవారు యమునివద్దకు చేరుటయు ఒకవిధమైన యాతనను- అనగా దుఃఖమును అనుభవించలేదా? కనుక యముని ఆజ్ఞకు లోబడినవారికే దుఃఖానుభవము ఉండునని అభిప్రాయము) అనుభవించిన పిదపనే చంద్రప్రాప్తి కలుగుచున్నది. వేరువిధమేమియు లేదు. ఎందుకనగా, తద్గతి దర్శనాత్ అని పాపకర్మలను చేసినవారు యమునికి వశ్యులై

తద్గమనమన, 'అయంలోకో నాస్తి (న) పర (కఠ.1-2-6) ఇతి మానీ పునఃపునర్వశమాపద్యతే మే', "వైవస్వతం సంగమనం జనానాం యమం రాజానమ్ (ఆరణ.3-9) ఇత్యాదిషు॥ 13 ॥

**॥పూ.సూ.॥ స్మరన్తి చ ॥ 3-1-14 ॥**

స్మరన్తి చ సర్వేషాం యమవశ్యతాం పరాశరాదయః, "సర్వే చైతే వశం యాన్తి యమస్య భగవన్ కి"(వి.పు.3-7-5)

---

అతనివద్దకు పోవుచున్నారని శ్రుతి చెప్పుటచే ఇట్లు చెప్పబడినది. 'అయం లోకో నాస్తి పర ఇతి మానీ పునః పునః వశమాపద్యతే మే'(కఠ.1-2-6)(అయం లోకః=మనచే చూడబడుచున్న ఈ లోకమే యున్నది. పరో నాస్తి= పరలోకము అని ఏమీ లేదు, ఇతి=అని (ఈ విధముగా) మానీ=చెప్పువాడు, పునఃపునః= మరలమరల తిరిగి తిరిగి, మే వశం=నావశమును ఆపద్యతే= పొందును. అనగా, నాచే విధింపబడిన యాతనలకు విషయ మగుచున్నాడని అర్థము.) "వైవస్వతం సంగమనం జనానాం యమం రాజానం'' (ఆరణ 2-1) (వైవస్వతం - సూర్యపుత్రుడైన, రాజానం యమం=యమధర్మరాజును, జనానాం సంగమనమ్= జనములకు తనను పొందుటకు కారణమైన) అను శ్రుతులలో యమసదనమునకు వెళ్ళి అతని ఆజ్ఞప్రకారము యమయాతనను అనుభవింతురని చెప్పబడినది. ఆతరువాత చంద్రుని పొందును. అందుచే సుకృతమునకును దుష్కృత మునకును గతి మార్పు ఉండుటచేత పాపమునకు ఫలము లేదని చెప్పుట సరికాదు, కుదరదు. 13

**॥పూ.సూ.॥ స్మరన్తి చ ॥ 3-1-14 ॥**

**సూత్రార్థము:- స్మరన్తి చ=** స్మృతులలో కూడ ఈ విషయము చెప్పబడినది.

వెనుకటి సూత్రములో ప్రకృతమైన ఆరోహాదులలో యమవశ్యతని గురించి చెప్పు స్మృతిని చూపుచున్నారు. "సర్వే చైతే వశం యాన్తి యమస్య భగవాన్ కిల। ఆయుషోన్తే తతో యాన్తి యాతనాః తత్పర చోదితాః। యాతనాభ్యః పరిపృష్టాః దేవాద్యాసు అథ యోనిషు। జన్తవః పరివర్తన్తే శాస్త్రాణామేష నిర్ణయః। (వి.పు.4-3-75)

(వీరందరును ఆయుస్సు గడచినవెంటనే పూజ్యుడైన యమునికి వశులగుదురు. అనగా యమునివద్దకు పోవుదురు. ఆ తరువాత అతడిచే నియమింపబడినవారై నరకయాతనను అనుభవింతురు. పాపఫలమైన యాతనను అనుభవించిన తరువాత దేవాదియోనులలో ఈ జంతువులు మరల మరల పుట్టుదురు. ఇది శాస్త్రములలో చెప్పబడిన నిర్ణయము.)

ఇట్లు అందరికిని యమవశ్యత యున్నదని పరాశరాది మహర్షులు ప్రసాదించిరి. ఈ శ్లోకములో 'సర్వే' అను పదమును జాగ్రత్తగా గమనించవలెను. దీనికి అర్థము చెప్పు రీతిలో సర్వేషాం అని భాష్యములో చెప్పియున్నారు. కనుక, యాతనానుభవానంతరము చంద్రలోకమును పొందుచున్నారు అని వెనుకటి సూత్రములో చెప్పినదానిని ఈ సూత్రములో స్థిరీకరణము చేసిరి. అనగా, ఎవరు ఇష్టాదికారులో, అనగా పుణ్యమును చేతురో వారు చంద్రలోకమునకు పోవుదురు. ఎవరు అనిష్టాదికారులో - పాపమును చేతురో వారు యమశాసనముచే నరకయాతనను అనుభవించిన తరువాత చంద్రుని పొందుదురు అని అర్థము.

ఒకడు ఇష్టాదికారి అనగా పుణ్యము చేసినవాడు. అతడు పాపమునుకూడ చేసినచో వాని విషయమందు



ఇత్యాదిషు॥14॥

**॥ పూ.సూ.॥ అపి సప్త ॥ 3-1-15 ॥**

పాపకర్మణాం గన్తవ్యత్వేన రౌరవాదీన్ సప్త నరకానపి స్మరన్తి ॥ 15 ॥

నను సప్తసు లోకేషు గచ్ఛతాం కథం యమసదనప్రాప్తిః ? అత్ర ఆహ-

**॥ పూ.సూ.॥ తత్రాపి తద్వ్యాపారాదవిరోధః ॥ 3-1-16 ॥**

తేష్వపి సప్తసు యమాజ్ఞయైవ గమనాదవిరోధః ॥ 16 ॥

అతోనిష్టాదికారిణామపి యమలోకం ప్రాప్య స్వకర్మానురూపం యాతనాశ్చానుభూయ పశ్చాచ్చన్ద్రారోహావరోహౌ

---

వాడు చేసిన పుణ్యాపాపక్రమము ననుసరించి యాతనగాని, దేవలోకప్రాప్తిగాని లభించుచున్నది. అతడు ఇష్టాదికారిగా నున్నచో యమవశ్యత ఉండదని చెప్పుటకు లేదు. అందరికిని యమవశ్యత చెప్పబడియుండుటచే అతడికి కూడ యమవశ్యత యుండును.

ఈ శ్లోకమందు చెప్పబడిన 'సర్వే' అన్న పదము వైష్ణవేతరులను సూచించినది. ఎందుకనగా, వెనుక చెప్పిన శ్లోకములను చెప్పిన తరువాత, మైత్రేయుడు ఎవరు యమవశ్యులుకారు అని యడుగగా, పరాశరమహర్షి

శ్లో, స్వపురుషమభివీక్ష్య పాశహస్తం, వదతి యమః కిల తస్య కర్ణమూలే ।
పరిహర మధుసూదనప్రపన్నాన్ ప్రభురహం అన్యనృణాం న వైష్ణవానామ్॥ (వి.పు.3-7-14)

(యమధర్మరాజు పాశమును పట్టుకొని తన విధినిర్వహణమును బయలుదేరుచున్న తన కింకరుని చూచి, వానిని తనవద్దకు పిలచుకొని, వాని చెవిలో మధుకైటభులను సంహారముచేసిన శ్రీమన్నారాయణుని శరణుపొందిన వారి సమీపమునకు మీరు వెళ్ళకండి ! విష్ణుభక్తులైనవారిని నియమించుగల శక్తి నాకు లేదు ఇతరులకుమాత్రమే నేనుస్వామిని) అని చెప్పుటచేత సర్వశబ్దముచే వైష్ణవేతరులనుమాత్రమే గ్రహించవలెను.14.

**॥ పూ.సూ.॥ అపి సప్త ॥ 3-1-15 ॥**

సూత్రార్థము:- **సప్త అపి (స్మరన్తి)=** ఏడు నరకములును (స్మృతులలో చెప్పబడినవి)

పాపకర్మలను చేసినవారు పొందు -గన్తవ్యదేశము- రౌరవాది నరకములు ఏడు అని స్మృతులు చెప్పుచున్నవి. అవి యేవనగా - రౌరవము, మహారౌరవము, తపనము, అవీచి, సంహారము, కాలసూత్రము, కుంభీపాకము అనునవి. 15

అయ్యా, ఏడు నరకములకు పోవువారు యమసదనమునకు ఎందుకు పోవలెను?

**॥ పూ.సూ.॥ తత్రాపి తద్వ్యాపారాత్ అవిరోధః ॥ 3-1-16॥**

**సూత్రార్థము:- తత్రాపి=** ఆ ఏడులోకములందును, **తద్వ్యాపారాత్=** యముని ఆజ్ఞయే చెల్లుబడి యగుటచే, **అవిరోధాత్=** (యమలోకమునకే పాపులు వెళ్ళుదురనుటలో)విరోధము లేదు.

ఆ ఏడు నరకములును యముని ఆజ్ఞచేతనే నడచుచుండుటచే అట్లు చెప్పుటకు ఎట్టి విరోధమును లేదు. అనగా, యమాజ్ఞను పొందిన తరువాతనే నరకములకు పోవుటచే విరోధము ఏమియు లేదని తాత్పర్యము. వ్యాపారః- ప్రశాసనరూపము అనునది 'యమాజ్ఞయా' అని ప్రసాదించిరి. కనుక, అనిష్టాదికారులును యమలోకమును పొంది, వారి కర్మానురూపముగా యాతనను అనుభవించిన తరువాత చంద్రుని

స్తః ఇతి ప్రాప్తే ఉచ్యతే –

**॥ సి.సూ.॥ విద్యాకర్మణోరితి తు ప్రకృతత్వాత్ ॥ 3–1–17 ॥**

తు శబ్దః పక్షవ్యావృత్త్యర్థః। అనిష్టాదికారిణామపి చన్ద్రప్రాప్తిరస్తీత్యేతన్నోపపద్యతే। కుతః ? విద్యాకర్మణోరితి। విద్యాకర్మణోః ఫలభోగార&థత్వాత్ దేవయానపితృయాణయోః। ఏతదుక్తం భవతి – అనిష్టాదికారిణాం యథా విద్యావిధురత్వాతఽ దేవయానేన పథా గమనం న సంభవతి; తద్వదేవేష్టాపూర్తదత్తవిధురత్వాత్ పితృయాణేన చంద్రగమనమపి న సంభవతి – ఇతి। దేవయానపితృయాణయోః విద్యావిషయత్వం పుణ్యకర్మవిషయత్వం చ కథమవగమ్యత ఇతి చేత్ – ప్రకృతత్వాత్ తయోః ప్రకృతా

---

పొందుటయు, మరలమరల పోవుటయు వచ్చుటయు ఉండును. 16

**॥ సి.సూ.॥ విద్యాకర్మణోః ఇతి తు ప్రకృతత్వాత్ ॥ 3-1-17 ॥**

**సూత్రార్థము:- ప్రకృతత్వాత్ తు=** ప్రకరణమును పరిశీలించినచో, **విద్యాకర్మణోః ఇతి=** బ్రహ్మవిద్యను అనుష్ఠించిన వారికే దేవయానము, కర్మలను అనుష్ఠించినవారికి పిత్రుయాణము(లభించును) అని (తెలియుచున్నది)

**సిద్ధాంతము:-** సూత్రములోనున్న 'తు'శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. అనగా పూర్వపక్షి చెప్పునది సరికాదు అని తెలుపుచున్నది. అనగా, అనిష్టాదికారులకును చంద్రప్రాప్తి యుండును అనునది ఉపపన్నముగాదని తాత్పర్యము. ఎందుకనగా, విద్యాకర్మణోః ఇతి - ఉపాసనమును లేక యజ్ఞాదికర్మలను అనుష్ఠించినవారికి వాటియొక్క ఫలమును అనుభవించుటకే గదా అర్చిరాది, ధూమాదిమార్గములు చెప్పబడియున్నవి. (ఫలభోగార్థత్వాత్ - సంబంధసామాన్యవిశేషయా షష్ఠీ. తాదర్థ్యం తత్ఫలభోగార్థత్వమ్. ఇతిశ్చ - హేతావిత్యర్థః) (శ్రుత)

అయ్యా! ఇష్టాదికారులను, అనిష్టాదికారులను గురించి చెప్పిన ఈ సందర్భములో విద్యను గురించి సూత్రమందు ఎందుకు చెప్పవలెను? అను ప్రశ్నకు సమాధానము చెప్పబడుచున్నది. ఏతదుక్తం భవతి - అనుటచే దృష్టాన్తార్థం - ఉదాహరణమునకు విద్యనుగురించి చెప్పుచున్నారు. అనగా, విద్యను - ఉపాసనమును అనుష్ఠించనందున అనిష్టాదికారులకు ఎట్లు తగిన మార్గమందు- అనగా అర్చిరాదిమార్గమందు- గమనము సంభవించదో, అదే విధముగా ఇష్టాపూర్తములను అనుష్ఠించనందున పితృయాణమార్గమందు వెళ్ళుటయు చంద్రప్రాప్తియు సంభవించదు. ఉపాసనము చేసినందుకు ఫలము అర్చిరాదిమార్గమందు చెప్పినదే యగును. యజ్ఞాది పుణ్యకర్మలను చేసినందుకు ఫలము ధూమాదిమార్గమందు వెళ్ళుటయే అని ఎట్లు తెలిసినది? అనగా (భాష్యమందు విద్యాకర్మవిషయత్వమ్ అన్నచోటనున్న విషయశబ్దముచే ఫలము వివక్షితము. విషిణ్వాన్ హి విషయః (శ్రుత) ప్రకృతత్వాత్ - తయోః విద్యాకర్మలను గురించి చెప్పబడుటచే. అనగా, దేవయానమును గురించి చెప్పుటచే విద్యను, పితృయాణమును గురించి చెప్పుటచే కర్మను చెప్పుచున్నదని నిశ్చయించవలెను. ప్రకృతము "తత్ యే ఇత్థం విదుః, యే చ ఇమే అరణ్యే శ్రద్ధా తప ఇతి ఉపాసతే"(ఛాం.5-10-1) (పూర్వము ప్రస్తుతమైన సంసారి జీవుని స్వరూపము, తత్ అనుపదముచే పరామర్శింపబడుచున్నది. తత్- ఆ ప్రత్యగాత్మస్వరూపమును వెనుక చెప్పినవిధముగా ద్యు, పర్జన్య, పృథివి, పురుష, యోషిత్తులలో శ్రద్ధా, సోమ, వృష్టి, అన్న రేతశ్శరీరకముగను దేహాదిలక్షణప్రకృతివియుక్తముగను, బ్రహ్మాత్మకముగను ఎవరు ఉపాసిం



హి దేవయానే విద్యాః, పితృయాణే చ కర్మ, "తద్యే ఇత్థం విదుః యే చేమే, అరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే" (ఛాం.5–10–1) ఇత్యుక్త్వా, "తేర్చిషమభిసంభవన్త్యర్చిషోహః" ఇత్యాదినా దేవయానవచనాత్; "అథ యే ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే" ఇత్యుక్త్వా, "తే ధూమమభిసంభవన్తి" ఇత్యాదినా పితృయానవచనాచ్చ। "యే వై కే చాస్మాల్లోకాత్ ప్రయన్తి, చంద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి" ఇత్యేతదపి వచనం "యే ఇష్టాదికారిణః, తే సర్వే' ఇతి పరిణేయమ్। 17॥

నను పాపకర్మణాం చంద్రగమనాభావే పఞ్చమాహుత్యసంభవాత్ శరీరారమ్భ ఏవ నోపపద్యతే । "పఞ్చమ్యా మాహుతావాపః పురుషవచసో భవన్తి" ఇతి హి శరీరారమ్భః శ్రూయతే। సా చాహుతిశ్చన్ద్రప్రాప్తిపూర్వికైవేతి దర్శితమ్। అతః శరీరారమ్భాయైవ తేషామపి చన్ద్రారోహావరోహౌ అవశ్యాభ్యుపేత్యావిత్యత ఆహ –

**॥సి.సూ. ॥ న తృతీయే తథోపలబ్ధేః ॥ 3–1–18 ॥**

తృతీయస్య స్థానస్య శరీరారమ్భాయ న పఞ్చమ్యామాహుత్యపేక్షా। కుతః? తథా ఉపలబ్ధేః। తృతీయస్థానశబ్దేన

---

చుచున్నారో,) అని ఆరంభించి 'తే అర్చిషం అభిసంభవంతి, అర్చిషో అహః' (వారు అర్చిస్సును- అగ్నిలోకమును పొందుదురు అచ్చటనుండి అహస్సును - అనగా పగటికి అభిమానిదేవతను పొందుచున్నారు) అని దేవయానమునుగురించి, చెప్పియుండుటచేతను, 'అథ యే ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తం ఇత్యుపాసతే' (ఎవరు గ్రామములలో యాగాదులను చేయుట, చెరువులు త్రవ్వించుట, దానమిచ్చుట, మొదలైన పుణ్యకార్యములను చేయుదురో) అని చెప్పి, "తే ధూమం అభిసంభవంతి" (వారు ధూమాదిమార్గమునే పొందుదురు) అని పితృయాణమును గురించి చెప్పియుండుటచేతను, ప్రకృతము విద్యాకర్మవిషయత్వము సిద్ధించుచున్నది. అనిష్టాదికారులను గురించి ప్రస్తావమే ఇచ్చట లేదు.

అయ్యా! "యే కే చ అస్మాత్ లోకాత్ ప్రయన్తి, చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి" (కౌ.1-2) (మరణించి ఈలోకమునుండి పోవువారందరును చంద్రునే పొందుచున్నారు)అను శ్రుతి యున్నదే! అన్నచో, ఆ శ్రుతికి - యే - ఎవరు ఇష్టాదికారులో అని సర్వశబ్దమునకు సంకోచమును చెప్పి అర్థమును చెప్పవలెను. ప్రకృతమందు చెప్పబడని అనిష్టాదికారులనువదలి సర్వశబ్దమును సంకోచించి, (అనిష్టాదికారులను తొలగించి) కేవలము ఇష్టాదికారులను చెప్పుట న్యాయమే యగును. 17

ఇచ్చట నొక ఆక్షేపము. పాపకర్మలను చేసినవారు చంద్రుని పొందలేరన్నచో, పంచమాహుతి లేనందున వారికి శరీరారంభమే లేకపోవును. "పంచమ్యామ్ ఆహుతౌ ఆపః పురుషవచసో భవన్తి" (స్త్రీయందు హోమము చేయబడిన జలములు పురుషుడు అని చెప్పగలిగినదగుచున్నది) అనిగదా శ్రుతి చెప్పుచున్నది. ఆ ఆహుతి చంద్రప్రాప్తిపూర్వకమైనది. కనుక, అనిష్టాదికారులకు శరీరసంబంధముకొరకు చంద్రుని పొందుటయు తిరిగి వచ్చుటయు (ఆరోహావరోహములు) తప్పక అంగీకరించవలెనని ఆక్షేపము. దానికి సమాధానముగా తరువాతి సూత్రమును ప్రసాదించుచున్నారు.

**॥సి.సూ.॥ న తృతీయే తథోపలబ్ధేః॥ 3-1-18 ॥**

**సూత్రార్థము:- తృతీయే=**మూడవ స్థానమైన పాపులవిషయములో, **న=**(దేహప్రాప్తిని ఎదురు చూచుట) లేదు. **తథా ఉపలబ్ధేః=** శ్రుతిలో ఆవిధముగా కనబడదు.

మూడవస్థానమైన నరకమును పొందువారికి శరీరసంబంధముకొరకు పంచమాహుతియొక్క అపేక్ష అవసరము లేదు. ఎందుకనగా, తథోపలబ్ధేః తృతీయస్థానశబ్దముచే మూడవ స్థానము అని చెప్పుటచే

కేవలపాపకర్మాణ ఉచ్యన్తే, తేషాం దేహారమ్భే పఞ్చమాహుత్యనపేక్షత్వముపలభ్యతే । "వేత్థ యథా కేనాసా లోకో న సంపూర్యతే"(ఛాం.5-3-3) ఇత్యస్య ప్రశ్నస్య ప్రతివచనే, "అర్థైతయోః పథోర్న కతరేణ చ న, తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవన్తి జాయస్వ మ్రియస్వ ఇతి । ఏతత్ తృతీయం స్థానమ్ । తేనాసా లోకో న సంపూర్యతే" (ఛాం.5-10-8) ఇతి తృతీయస్థానస్య ద్యులోకారోహావరోహాభావేన ద్యులోకాసంపూర్తివచనాదస్య తృతీయస్థానస్య శరీరారంభాయ న పఞ్చమాహుత్యపేక్షా । "పఞ్చమ్యామాహుతౌ " ఇతి చ అపాం పఞ్చమాగ్నిసంబంధస్య పురుషవచస్త్వహేతుత్వమాత్రం ప్రతిపాదయతి; నాన్యన్నివారయతి, అవధారణాశ్రవణాత్ ॥18 ॥

॥సి.సూ.॥ స్మర్యతేऽపి లోకే॥3-1-19 ॥

పుణ్యకర్మణామపి కేషాఞ్చిత్ పఞ్చమాహుత్యనపేక్షయా దేహారమ్భో లోకే స్మర్యతే ద్రౌపదీ-ధృష్టద్యుమ్నప్రభృతీనామ్॥ 19॥

---

కేవలపాపకర్మలను చేయువారినిమాత్రము చెప్పుచున్నది. అనగా, వెనుకచెప్పబడిన ద్యులోక, బ్రహ్మలోకముల కంటెను క్షుద్రజంతువులు నివసించు స్థానము మూడవది అని యుండుటచే ఆ స్థానసంబంధముచే పాపకర్మలను చేసినవారిని మాత్రమే, అనగా అనిష్టాదికారులనే తృతీయస్థానము అనుచున్నదని అర్థము. వారికి పంచమాహుతి లేకుండగనే శరీరమువారికి కలుగుచున్నదని చెప్పుచున్నది. "వేత్థ యథా అసౌ లోకః న సంపూర్యతే" (ఛాం.5-3-3) (ఆ ద్యులోకమనునది దేనిచే పూర్ణము కాకుండ నున్నదో నీకు తెలియునా?) అను ప్రశ్నకు సమాధానము చెప్పబడుచున్నది - "అథ ఏతయోః పదోః న కతరేణ చ న। తాని ఇమాని క్షుద్రాణి అసకృదావృత్తీని భూతాని భవంతి జాయస్వ మ్రియస్వేతి। ఏతత్ తృతీయం స్థానమ్। తేనాసా లోకో న సంపూర్యతే' (ఏ ప్రాణులువెనుక చెప్పబడియున్న రెండు మార్గములలో ఒకదానిలోకూడ వెళ్ళలేదో, ఆ రెండు మార్గములలో ఏదైన యొకమార్గములో పోవుటకు కారణమైన విద్యాకర్మలను చేయనివారు అని అర్థము. ఆ క్షుద్రప్రాణులు మరలమరల పుట్టుటయు, మరణించుటయు చేయుచుండునది తృతీయస్థానము. ఆ అనిష్టాదికారులచే ద్యులోకము నిండుటయనునది యుండదు) అని తృతీయస్థానమునకు - పాపులకు ద్యులోకారోహావరోహములు లేనందున ద్యులోకమును నింపుటయు లేదు-అని శ్రుతి చెప్పుచున్నది. అందుచే అనిష్టాదికారులకు శరీరముండుటకు పంచమాహుతిని ఎదురుచూచుట లేదు. పంచమాహుతి అనునది అయిదవదైన యోషిత్తు - స్త్రీ యను అగ్నిలో చేర్చబడిన జలములకు పురుషవచస్త్వమునకు కారణమాత్రత్వమును చెప్పుచున్నది. ఈ శ్రుతిలో ఏవకారములేదుగనుక మరియొక విధముగా శరీరము కలుగదు అని నిషేధింపబడినది కాదు. 18

అయ్యా, క్షుద్రజంతువులైన క్రిమికీటాదులకు పురుషశబ్దవాచ్యత్వాననుభావాత్ - వాటిని పురుషశబ్దముచే లోకమందు చెప్పబడకపోవుటచే వాటికి పంచమాహుతిని అపేక్షించుటయు, చంద్రప్రాప్తియు అవశ్యము కాదా? అన్నచో దానికి సమాధానము ప్రసాదించుచున్నారు.

**॥సి.సూ.॥ స్మర్యతేऽపి చ లోకే ॥ 3-1-19॥**

**సూత్రార్థము:- లోకే=** లోకములో, **స్మర్యతేऽపి=** (ధృష్టద్యుమ్నుడు మొదలైనవారికి అయిదవ ఆహుతి లేకనే దేహ మున్నదని )స్మృతులలోకూడ చెప్పబడుచున్నది.

పుణ్యము చేసినవారిలో కొందరికి- ద్రౌపది, ధృష్టద్యుమ్నులకు పంచమాహుతినిరపేక్షముగా శరీరము



॥సి.సూ.॥ దర్శనాచ్చ ॥ 3-1-20 ॥

శ్రుతావపి దృశ్యతే కేషాఞ్చిత్ పఞ్చమాహుత్యనపేక్షయా దేహారమ్భః, "తేషాం ఖల్వేషాం భూతానాం త్రీణ్యేవ బీజాని భవన్తి ఆణ్డజం జీవజముద్భిజ్జమ్" (ఛాం.6-3-1) ఇతి। ఏషు ఉద్భిజ్జస్వేదజయోః భూతయోః పఞ్చమాహుతి మన్తరేణోత్పత్తిర్దృశ్యతే ॥ 20 ॥.

నను స్వేదజానామత్ర న సంకీర్తనమస్తి, "త్రీణ్యేవ బీజాని" ఇతి వచనాత్; తత్రాహ-

॥సి.సూ.॥ తృతీయశబ్దాదవరోధః సంశోకజస్య ॥ 3-1-21 ॥

---

కలుగుట ఇతిహాసపురాణములు చెప్పుచున్నవి. సూత్రమందున్న "అపి" శబ్దమునకు పుణ్యకర్మలను చేసినవారిలో కూడ అని అర్థము. పుణ్యవంతుల విషయములోకూడ శరీరారంభమునకు పంచమాహుతి నియమము లేదన్నచో పాపులను గురించి వేరుగా చెప్పవలెనా? కిం పునః పాపకర్మిణామితి భావః. 'చ'శబ్దము వెనుకచెప్పిన సూత్రార్థముతో కలుపుకొనవలెనని చూపుచున్నది. ఉక్తసముచ్చయమును చెప్పుచున్నది. 'లోకే' అను పదము వేదమును మూలముగాగల స్మృతియందు చెప్పబడినది కాదు అని సూచించుచున్నది. ద్రౌపది, ధృష్టద్యుమ్నుల జన్మ ప్రత్యక్షముగా చూచిగదా స్మృతిలో చెప్పిరి అని తాత్పర్యము. 19

**॥సి.సూ.॥ దర్శనాచ్చ ॥ 3-1-20 ॥**

**సూత్రార్థము:- దర్శనాత్ చ=** శ్రుతిలోకూడ (పంచమాహుతి లేకనే కొందరికి దేహమున్నట్లుగా) కనబడుచున్నందున (ఇది స్పష్టమగుచున్నది)

కొన్నింటికి పంచమాహుతినిరపేక్షముగా శరీరారంభమని శ్రుతిలోకూడ చెప్పబడియుండుటను చూచుచున్నాము. "తేషాం ఖలు ఏతేషాం భూతానాం త్రీణ్యేవ బీజాని భవంతి॥ ఆణ్డజం, జీవజం,ఉద్భిజ్జమ్" (ఛాం.6-3-1). అండజాతులు మూడగుటచే దాని బీజములుకూడ మూడు. త్రీణ్యేవ బీజానీత్యర్థః - ఆణ్డజం= అండముల(గ్రుడ్డు)నుండి జన్మించు పక్షి, సర్పము మొదలైనవి. అండజము అని చెప్పవలసియుండగా శ్రుతిలో ఆండజం అని చెప్పుట స్వార్థమందు అణ్ప్రత్యయముచే సాధువగును గనుక. జీవజం - జరాయుజం గర్భసంచిలోనుండి జన్మించు, మనుష్యులు, గోవులు, మేకలు, ఏనుగులు మొదలైనవి. యద్యపి పక్షులు మనుష్యాదులవలె జీవములనుండి పుట్టునవియే అవి జీవజములుగా నున్నను, పక్షులు మొదలైనవి గ్రుడ్డునుండి పుట్టుటచే అండజములని అనబడుచున్నవి. ఉద్భిజ్జం - ఉద్భిద్య జాయత ఇతి ఉద్భిజ్జమ్. స్థావరములు భూమిని పగులగొట్టుకొని పుట్టుటచే అవి ఉద్భిజ్జములనబడుచున్నవి. చెట్టు, మొక్క, లతలు(తీగలు) మొదలైనవి ఉద్భిజ్జములు. 20

అయ్యా స్వేదము మొదలైనవాటినుండియు, భూమిలోనున్న వేడిచేతను పుట్టుచున్న పేను, పురుగులు మొదలైనవాటిని స్వేదజములని యందుము. వాటిని శ్రుతి చెప్పక త్రీణ్యేవ అని అవధారణముతో చెప్పి యుండుట ఎట్లు కుదురును? అన్నచో, దానికి సమాధానముగా తరువాతి సూత్రమును ప్రసాదించుచున్నారు.

**॥ సి.సూ.॥ తృతీయశబ్దావరోధః సంశోకజస్య॥ 3-1-21 ॥**

**సూత్రార్థము:- సంశోకజస్య=** స్వేదమునుండి జన్మించు ప్రాణులకు, **తృతీయశబ్దాదవరోధః=** మూడవదైన ఉద్భిజ్జశబ్దమువలననే సంగ్రహము (కలుగుచున్నది.)

సంశోకజస్య–స్వేదజస్యాపి "ఆణ్డజం జీవజముద్భిజ్జం" ఇత్యత్ర తృతీయేనోద్భిజ్జశబ్దేనావరోధః– సంగ్రహో విద్యత ఇత్యర్థః। అతః కేవలపాపకర్మణాం చన్ద్రప్రాప్తిర్న సంభవతి ॥ 21 ॥

॥ ఇతి అనిష్టాదికార్యధికరణమ్ ॥ 3 ॥

**॥తత్స్వాభావ్యాపత్త్యధికరణమ్॥ 3-1-4 ॥**

వెనుక చెప్పబడినవాటిలో మొదటి రెండును అనగా అండజములు, జీవజములు పంచమాహుత్యపేక్ష గలిగినవిగా జన్మించుచున్నవి. అందుచే పంచమాహుతినిరపేక్షముగా జన్మించు స్వేదజములను ఉద్భిజ్జములలో చేర్చబడినవిగా, మూడువర్గములే అని శ్రుతిలో చెప్పబడినవి. సంశోకజస్య- స్వేదజమునకును మూడవదైన ఉద్భిజ్జశబ్దముచేత అవరోధః - సంగ్రహము అనగా ఉద్భిజ్జశబ్దముచే పంచమాహుతినిరపేక్షమైన స్వేదజముకూడ చెప్పబడినది.

గమనిక:- మహాపుణ్యాత్ములైన ప్రజాపతి, పశుపతి, సనకసనందనాదులు పంచమాహుతి-నిరపేక్షముగనే శరీరమును పొందియున్నారు. కనుక పంచమాహుతియనునది శరీరారంభమునకు అవశ్యము కావలసినది కాదు.

వేడితనమున్న భూమిలో వర్షము కురియుట, దానిచే పురుగులు, కీటకములు మొదలైనవి అధికముగా పాపముచేసినవి పుట్టుచున్నవి. అందుచే పంచమాహుతినిరపేక్షముగా శరీరమును పొందినవి. కీటాదులలో కొన్నింటికి పంచమాహుతియున్నది. దీనిని "వృష్టిభూత్వా ప్రవర్షతి, స ఇహ కీటో వా పతంగో వా శార్దూలో వా" (కౌ-1-12) అని కౌషీతకిలో చెప్పబడియుండుటచే పురుగులు వగైరాలలో కొన్నింటికి పంచమాహుతియు ఉన్నదని తెలియుచున్నది. 21.

॥ అనిష్టాదికార్యధికరణము సమాప్తము ॥ 3 ॥

## ॥ తత్స్వాభావ్యాపత్త్యధికరణము ॥ 3-1-4 ॥

**సంగతి:-** ఇష్టాదికారులకు చంద్రమండలప్రాప్తిని చెప్పిరి. కొంతమందికి (అనిష్టాదికారులకు) చంద్రప్రాప్తి లేదనిరి. వెనుకటి అధికరణములలో చంద్రుని పొంది పుణ్యకర్మల ఫలమును అనుభవించి వెనుదిరుగువారికి అచేతనస్వాభావ్యాపత్తిరూప హేయభావమును చెప్పుచున్నారు అని పేటికా సంగతి.

**విషయము:-** చంద్రునినుండి వెనుతిరిగి వచ్చు ప్రకారమును "అథ ఏవమేవ అధ్వానం పునః నివర్తన్తే యదేకమాకాశమ్. ఆకాశాత్ వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి। ధూమో భూత్వా అభ్రం భవతి। అభ్రం భూత్వా మేఘో భవతి। మేఘో భూత్వా ప్రవర్షతి" (చంద్రుని పొంది సుకృతఫలమును అనుభవించిన ఇష్టాదికారులు పిదప ఏ మార్గములో పోవుదురో, అదే మార్గమందు తిరిగి వచ్చుచున్నారు. చంద్రునినుండి ఆకాశము, ఆకాశమునుండి వాయుభావమును పొందుదురు. దానినుండి ధూమ, అభ్ర, మేఘభావమును పొంది ప్రవర్షతి) అభ్రమ్- అపో బిభ్రతీత్యభ్రమ్. జలధారణావస్థను అనగా నీరున్న మేఘమును అభ్రము అని చెప్పుదురు. మేఘశబ్దము 'మిహ సేచనే' అను ధాతువునుండి వచ్చినది గనుక, వర్షోన్ముఖావస్థను - వర్షమును కురియు అవస్థను- గల మేఘమును చెప్పుచున్నది. మేఘముగానుండి, వర్షధారారూపముతో భూమియందు పడుచున్నది అని ఫలితార్థము. ఆకాశమును పొందుట యథేతమ్, వాయువు మొదలైనవాటిలో



**॥సి.సూ.॥ తత్స్వాభావ్యాపత్తిరుపపత్తేః ॥ 3-1-22 ॥**

ఇష్టాదికారిణో భూతసూక్ష్మపరిష్వక్తాః సానుశయాశ్చన్ద్రమసోऽవరోహన్తీత్యుక్తమ్। అవరోహప్రకారశ్చ, "అథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే యథేతమాకాశం ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి, ధూమో భూత్వాభ్రం భవతి, అభ్రం భూత్వా మేఘో భవతి, మేఘో భూత్వా ప్రవర్షతి" (ఛాం.5-10-5)ఇతి వచనాత్ 'యథేతమనేవఞ్చ' ఇత్యుక్తమ్

'అనేవమ్ చ' అని శ్రుతిలో చెప్పబడిన ఆకాశాదిభావమును గురించి విచారించుచున్నారు.

**సంశయము:-** ఈ శ్రుతిలో చెప్పబడిన ఆకాశాదిభావము అనునది దేవమనుష్యాదిభావమువలె ఆకాశశరీరప్రాప్తియా లేక తత్సాదృశ్యాపత్తిమాత్రమేనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** శ్రద్ధావస్థలోనున్నవానికి సోమరాజభావమువలెనే ఆకాశాది భావము అని చెప్పవచ్చునని తోచుచున్నది. ఆకాశాదిభావములలో సుఖదుఃఖముల ఉపభోగము లేనందున సోమాదిభావమువలె చెప్పకూడదు. సాదృశ్యాపత్తినే చెప్పవలెను అనియు తోచుచున్నది. ఇందు ఏది యుక్తిని అనుసరించియున్నది? అని నిష్కర్షించలేనివానికి సంశయము కలుగుచున్నది.

**॥సి.సూ.॥ తత్స్వాభావ్యాపత్తిరుపపత్తేః ॥ 3-1-22 ॥**

**సూత్రార్థము:- తత్స్వాభావ్యాపత్తిః=** (జీవుడు ఆకాశాదులను చేరునపుడు) ఆ ఆకాశము మొదలైనవాటి స్వభావము గలవానిగా (వాటికి సాటియైనవాడుగా) నగుచున్నాడు. **ఉపపత్తేః=** (ఆవిధముగా భావించుటయే) తగినదగుటచే.

**పూర్వపక్షము:-** శ్రద్ధావస్థమైన భూతసూక్ష్మమునకు సోమభావమువలె ఆకాశాదిభావము - ఆకాశాది శరీరకత్వము - ఆకాశమును శరీరముగా గలది యగుచున్నది. ఆకాశాదిభావవిషయమందు విశేషము ఏమియు చెప్పబడనందునను, ప్రకరణస్థత్వావిశేషముచేతను ఇట్లే చెప్పవలెను. అనగా, ప్రథమాహుతియందును పురుషవచస్త్వమును పొందుచున్నది అను విషయమందు వివాదము లేదు. మధ్యను, దానివలెనే యుండుటయే యుక్తమగుచున్నది. శ్రుతిలో ఆకాశాదిభావము చెప్పబడకపోయినందునను వాయుర్భూత్వా అని వాయ్వాది భావములు - అనగా వాయువుగా నగుచున్నాడు అని చెప్పబడియుండుటచేతను, అగ్ర్యప్రాయన్యాయము చేతను (అగ్ర్యాణాం బహుత్వే తన్మధ్యగతస్యాపి అగ్ర్యబుద్ధివిషయత్వమ్) -శ్రేష్ఠులు అనేకులున్నపుడు ఒకడు శ్రేష్ఠునిగా లేకపోయినను, వానినికూడ శ్రేష్ఠునిగనే గ్రహించుటవలె పైన వాయ్వాదిభావము చెప్పునపుడు ఆకాశమునకును ఒకే రీతిలో ఆకాశాదిభావము చెప్పబడుచున్నది.

**సిద్ధాంతము:-** తత్స్వాభావ్యాపత్తిరేవ ఇతి। తత్స్వాభావ్యాపత్తి అనగా తత్సాదృశ్యాపత్తి. ఆకాశాత్ పృథఙ్నిర్దేశః అనర్హసంసర్గః। అనగా, ఆకాశసాదృశ్యమును పొందుచున్నది. ఆకాశము వేరు, భూతసూక్ష్మము వేరు అని విడదీసి చూచుటకు సాధ్యముకాని రీతిలో సంసర్గమును (చేరికను) పొందియున్నది. ఎందుకనగా, ఉపపత్తేః- సోమభావ, మనుష్యభావాదులు అన్నియు సుఖదుఃఖములను అనుభవించుటకు సోమమనుష్యాది శరీరములుగా భూతసూక్ష్మములు అగుచున్నవి. ఆకాశాదులలో సుఖదుఃఖముల ఉపభోగము- అనగా అనుభవము లేనందున ఆకాశాదిభావమనునది ఉపపన్నమగుచున్నది. తత్సాదృశ్యాపత్తియే ఉపపన్నమగును. తత్సాదృశ్యాపత్త్యభిప్రాయము ఆకాశాదిభావవచనము. తత్సంసర్గ హేతుక- భేదక స్థూలాకారభావమును

। తత్రాస్యాఽఽకాశాదిప్రతిపత్తౌ దేవమనుష్యాదిభావవత్ ఆకాశాదిభావః, ఉత తత్సాదృశ్యాపత్తిమాత్రం (తత్సాదృశ్యమాత్రమ్) (తత్స్వాభావ్యాపత్తిమాత్రమ్)ఇతి విశయే- శ్రద్ధావస్థస్య సోమభావవదవిశేషాదాకాశాదిభావః - ఇతి ప్రాప్తే-

తత్స్వాభావ్యాపత్తిరేవేత్యుచ్యతే। తత్స్వాభావ్యాపత్తిః - తత్సాదృశ్యాపత్తిరిత్యర్థః। కుత ఏతత్? ఉపపత్తేః। సోమభావ-మనుష్యభావాదౌ హి సుఖదుఃఖోపభోగాయ తద్భావః । అత్ర త్వాకాశాదౌ సుఖదుఃఖోపభోగాభావాత్ తద్భావానుపపత్తే స్తదాపత్తివచనం తత్సంసర్గకృతతత్సాదృశ్యాపత్త్యభిప్రాయమ్ ॥ 22 ॥

॥ ఇతి తత్స్వాభావ్యాపత్త్యధికరణమ్ ॥ 4 ॥

## ॥ నాతిచిరాధికరణమ్ ॥ 3-1-5 ॥

### ॥సి.సూ.॥ నాతిచిరేణ విశేషాత్ ॥ 3-1-23 ॥

---

చెప్పుట కాదు. అనగా, ఆకాశముతో భూతసూక్ష్మముల చేరికచే భూతాకాశము ఏర్పడుట లేదని తాత్పర్యము. ఉపపత్తేః- ఆకాశాదులు పూర్వమే యున్నందున ఆకాశాదిరూపేణ భూతసూక్ష్మములు పరిణమించుచున్నవి అని చెప్పుట కుదరదు. ఇట్లు అంగీకరించకపోయినచో, భూతాకాశమునకు తరువాత వాయుభావమును పొందునపుడు పూర్ణమైన ఆకాశముకూడ లేకపోవలసి వచ్చును. ఆవిధముగా, చెప్పుట కుదరదు గనుక, ఆకాశసాదృశ్యాపత్తిని పొందుచున్నది అని కల్పించుటయే న్యాయమగును. పైగా, ఆకాశాదులలో కర్మఫలమును అనుభవించుచున్నాడని చెప్పలేనందునను, రేతస్సిగ్భావమందు తుల్యావస్థను చెప్పుట సాధ్యము కానందునను, తత్తదంతర్భావమాత్రవివక్షచే - ఆకాశాదులతో విడదీయుటకు వీలుకానిరీతిలో చేరియున్నదని చెప్పుటచేతనే ఆకాశాదిభావవ్యవహారము సిద్ధించుచున్నదని తాత్పర్యము. ఇంకను, తిరిగి వచ్చువారికి ఆకాశాదిభావము తచ్ఛరీరకత్వము - ఆకాశమును శరీరముగా గలిగియుండుట కాదు. సృష్టికాలము ఆరంభించి ప్రళయకాలము వరకును ఆకాశాది అభిమానిదేవతలు వేరు క్లుప్తముగా నుండుటచే ప్రతిక్షణమును తిరిగి వచ్చువారికి ఆకాశాది దేవతాత్వము సిద్ధించదు. (22)

తత్స్వాభావ్యాపత్త్యధికరణము సమాప్తము॥ 4 ॥

## ॥ నాతిచిరాధికరణము॥ 3-1-5 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో ఆకాశాదిసాదృశ్య ఆపత్తిని చెప్పిరి. ఈ అధికరణములో ఆకాశాదులలో ఎంతకాలము ఉన్నాడు అనుదానినిగురించి విచారించుచున్నారు.

**విషయము:-** భూతసూక్ష్మములతో ఆకాశాదులలో నుండు కాలమును గురించినది.

**సంశయము:-** ఆకాశాదినుండి వ్రీహిభావపర్యంతము వాటిసాదృశ్యమును పొందిన జీవుడు ఆకాశాదులలో బహుకాలము ఉండునా? లేక అట్టి నియమేమియు లేదా? అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** వ్రీహ్యాదులలో ఎంతోకాలము ఉండుచున్నాడు అని శ్రుతి చెప్పుచున్నదని తోచుచున్నది. అదేవిధముగా ఇతరవిషయములలో అట్టి వచనమేమియు లేనందున ఇంతకాలముండవలెను అను నియమమేమియు ఉండదనియు తోచుచున్నది. ఇందులో యుక్తిమత్పక్షమును నిర్ణయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥సి.సూ.॥ నాతిచిరేణ విశేషాత్ ॥ 3-1-23 ॥

**సూత్రార్థము:- నాతిచిరేణ=** (ధాన్యమును పొందువరకు జీవుడు) అధికమైన కాలము (ఆకాశాదులలో) ఉండడు. **విశేషాత్=** (ధాన్యమందు ఎక్కువ కాలముండవలెనని) సూచించి చెప్పుటచేత.



ఆకాశప్రాప్తిప్రభృతి యావద్ వ్రీహ్యాదిప్రాప్తి కిం తత్రతత్ర నాతిచిరం తిష్ఠతి, ఉతానియమ ఇతి విశయే, నియమహేత్వభావాదనియమః - ఇతి ప్రాప్తే ఉచ్యతే - నాతిచిరేణ ఇతి। కుతః? విశేషాత్ - ఉత్తరత్ర వ్రీహ్యాదిప్రాప్తౌ, "అతో వై ఖలు దుర్నిష్ప్రపతరమ్" ఇతి (ఛాం.5-10-6) విశిష్య కృచ్ఛ్రనిష్క్రమణత్వాభిధానాత్ పూర్వత్ర హ్యాకాశాదిప్రాప్తావచిరనిష్క్రమణం గమ్యతే। దుర్నిష్ప్రపతరమితి ఛాన్దసః తశబ్దలోపః; దుర్నిష్ప్రపతతరమ్- దుఃఖనిష్క్రమణతరమిత్యర్థః॥ 23 ॥

॥ ఇతి నాతిచిరాధికరణమ్॥ 5 ॥

## ॥ అన్యాధిష్ఠితాధికరణమ్ ॥ 6 ॥

### ॥సి.సూ.॥ అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్॥ 3-1-24 ॥

---

**పూర్వపక్షము:-** ఆకాశాదులలో బహుకాలము జీవుడు ఉండుచున్నాడు. స్వల్పకాలముమాత్రము ఉండవలెనని నియమమును చెప్పుటకు కారణము లేనందున, హేత్వభావముచే అనియమము - అనగా నియమము లేదు- అనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** నాతిచిరేణ ఇతి- కొంచెము విలంబముతో పోవుచున్నాడు. ఎందుకనగా, విశేషాత్ - ఉత్తరత్ర - వ్రీహ్యాది ప్రాప్తిలో "అతోవై ఖలు దుర్నిష్ప్రపతరమ్" వ్రీహ్యాదులనుండి చాల శ్రమపడి, చాలకాలము అచ్చటనే యుండి, బయటకు వచ్చుచున్నాడు అని తెలియుచున్నది. శ్రుతిలో 'దుర్నిష్ప్రపతతరమ్' అని యుండవలెను. కాని దుర్నిష్ప్రపతరమ్ అని యున్నది. ఛాందసత్వములో తశబ్దము లోపించినది. అందుచే ఈ ప్రయోగము సాధువే. వ్రీహినుండి చాల శ్రమపడి బయలుదేరుచున్నాడన్నచో దేనికంటె అతిశయము అని ప్రతియోగిని అపేక్షించుచున్నది. ఆ వాక్యమందు ప్రతియోగిని చెప్పలేదు. స్వవాక్యమందు ప్రతియోగిని గురించి చెప్పనిచో, బుద్ధిస్థమైనదిప్రతియోగి యగుచున్నది. "బౌద్ధప్రతియోగ్యపేక్షాయామపి అతిశాయికః" అని వామనులు చెప్పియున్నారు. ఇట్లు పూర్వము కలసియున్న ఆకాశాదులు బుద్ధిస్థమై సన్నిహితమై యుండుటచే అవి ప్రతియోగులగుచున్నవి. తథాచ, వ్రీహ్యాదులలో ఆకాశాపేక్షయా చిరకాలము ఉండవలెనని చెప్పియున్నందున ఆకాశాదులలో అవస్థానము దానికంటెను స్వల్పకాలమే తక్కువగా చెప్పవలెను గనుక, ఆకాశాదులనుండి కొంచెము కాలము వాటితో నుండి, అక్కడినుండి బయలుదేరి వెళ్ళుచున్నాడు. నాతిచిరమేవ తిష్ఠతి. వ్రీహ్యాదులనుండి దుర్నిష్ప్రపతతరమ్ - శ్రమపడి బయలుదేరుచున్నాడు అని చెప్పుటచే ఆకాశాదులకంటెను చాలకాలము వసించియుండుట తెలియుచున్నది. కనుకనే నాతిచిరం తిష్ఠతి అని విశేషించియున్నారు. (23)

నాతిచిరాధికరణము సమాప్తము.

## ॥ అన్యాధిష్ఠితాధికరణము ॥ 3-1-6 ॥

**సంగతి:-** స్వర్గమునుండి తిరిగి వచ్చువారు ఆకాశమునుండి మేఘపర్యంతములలో ఎట్లు సంశ్లేషిత్వమును పొందుచున్నారో అట్లే పైన చెప్పబడిన వ్రీహ్యాదులయందును సంశ్లేషమాత్రమేనని సమర్థించుటచే సంగతి.

**విషయము:-** 'మేఘో భూత్వా ప్రవర్షతి త ఇహ వ్రీహియవా ఓషధి వనస్పతయః తిలమాషా ఇతి జాయన్తే' అను శ్రుతియందు 'జాయన్తే' అను పదముయొక్క అర్థమును గురించి విచారించుచున్నారు.

అవరోహన్తో జీవాః వ్రీహ్యాదిభావేన జాయన్త ఇతి శ్రూయతే, "మేఘో భూత్వా ప్రవర్షతి। త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమాషా ఇతి జాయన్తే" (ఛాం.5-10-5)ఇతి। తే కిమన్యైర్భోక్తృభిర్వ్రీహ్యాదిశరీరైరధిష్ఠితాన్ వ్రీహ్యాదీన్ ఆశ్లిష్యన్తి, ఉత తే భోక్తారో వ్రీహ్యాదిశరీరా జాయన్త ఇతి విశయే- "జాయన్తే" ఇతి వచనాత్, దేవో జాయతే, మనుష్యో జాయత ఇతివద్ వ్రీహ్యాదిశరీరా ఏవేతి ప్రాప్తే -ఉచ్యతే - అన్యాధిష్ఠితే ఇతి। జీవాన్తరేణాధిష్ఠితే వ్రీహ్యాదిశరీరే తేషాం సంశ్లేషమాత్రమేవ। కుతః? పూర్వవదభిలాపాత్ - ఆకాశాదిమేఘపర్యన్తవత్ కేవలతద్భావాభిలాపాత్। యత్ర హి భోక్తృత్వమభిప్రేతమ్, తత్ర తత్సాధనభూతం కర్మాభిలప్యతే, "రమణీయచరణా.... కపూయచరణాః" ఇతి ॥ ఇహ చాఽఽకాశాదివత్ న అభిలప్యతే కర్మ;

---

(వర్షసంశ్లిష్ట భూతసూక్ష్మపరిష్వక్తులైన జీవులు, ఇహ- ఈ భూమియందు పడి వేరుజీవులచే అధిష్ఠితమైన వ్రీహ్యాదులతో సంశ్లేషమును పొందుచున్నారు)

**సంశయము:-** స్వర్గమునుండియు ఆకాశాదిక్రమముగా, దిగుచున్న జీవులు వ్రీహ్యాదిశరీరములతో నున్నవారిగా జన్మించుచున్నారా? లేక వేరు జీవాధిష్ఠితములైన వ్రీహ్యాదులలో సంశ్లేషించుచున్నారా? (భాష్యమందు సిద్ధాంతకోటిని మొదటను, పూర్వపక్షకోటిని రెండవదిగను ప్రసాదించియున్నారు. వేరు అధికరణములలోవలె, వ్యాఖ్యానములలోనున్నట్లును ఇచ్చట మార్పుచేసి వివరించుచున్నాము)

**సంశయము వచ్చుటకు కారణము:-** విషయవాక్యమందు 'వ్రీహియవ మాషా జాయన్తే' అని చెప్పబడియుండుటచే వ్రీహ్యాదిశరీరమును పొందుటకు కారణమైన కర్మను ఇచ్చట చెప్పనందున వ్రీహ్యాది శరీరమును పొందుచున్నాడు అని చెప్పవచ్చునని తోచుచున్నది. వ్రీహ్యాదిశరీరమును పొందుటకు కారణమైన కర్మను ఇచ్చట చెప్పనందున వెనుకటివలె సంశ్లేషమాత్రమని తోచుచున్నది. వీటిలో ఏది యుక్త్యనుసారముగా నున్నదో నిర్ధారింపలేనందున సంశయము కలుగుచున్నది.

## ॥ సి.సూ.॥ అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్ ॥ 3-1-24 ॥

**సూత్రార్థము:- అన్యాధిష్ఠితే**=(దిగిన జీవుడు వ్రీహియగునపుడు) వేరొకజీవునిచే అధిష్ఠితమైన వ్రీహిలో (సంయోగమును మాత్రమే పొందుచున్నాడు), **పూర్వవత్ అభిలాపాత్**= వెనుక చెప్పిన ఆకాశాదులు అయినట్లే (అనుభవించవలసిన ధర్మమును చెప్పకనే) చెప్పబడుటచేత.

**పూర్వపక్షము:-** వెనుక చెప్పిన శ్రుతిలో 'జాయన్తే' అని చెప్పియుండుటచే, 'దేవో జాయతే', 'మనుష్యో జాయతే' అనుచోట్లలో, దేవమనుష్యాదిశరీరవిశిష్టునిగా జన్మించుచున్నాడు అనినట్లుగనే, ఇచ్చటకూడ, వ్రీహ్యాదిశరీరవిశిష్టునిగనే జన్మించుచున్నాడు- అనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** అన్యాధిష్ఠితే- వేరు క్షేత్రజ్ఞులచే అధిష్ఠితమైన వ్రీహ్యాదులలో ఆకాశాదిక్రమముగా తిరిగి వచ్చు జీవులకు సంశ్లేషమాత్రమును 'జాయన్తే' అనుపదము చెప్పుచున్నది. ఎందుకనగా, పూర్వవదభిలాపాత్- ఆకాశాదిమేఘపర్యన్తము వెనుక చెప్పినట్లే వ్రీహ్యాది సంశ్లేషమాత్రమే చెప్పబడుటచే అని సూత్రమునకు అర్థమును చెప్పుచున్నాము. ఉత్తరత్ర, స్వర్గమునుండి తిరిగి వచ్చుచున్నవారికి - జీవులకు శరీరములుండుటను గురించి చెప్పు ప్రకరణమందు, 'రమణీయచరణాః రమణీయాం యోనిం ఆపద్యేరన్' అని ఆయా శరీరములు కలుగుటకు కారణమైన సుకృతదుష్కృతరూపకర్మను శ్రుతి చెప్పుచున్నది. అదేవిధముగా, ఇచ్చట సుఖదుఃఖానుభవార్థము వ్రీహ్యాదిభావము ఏర్పడియుండెనన్నచో ఇచ్చట కూడ దానికి సాధనమైన కర్మను



ఫలప్రదానే ప్రవృత్తస్య స్వర్గోపభోగ్యఫలస్యేష్టాదేః కర్మణః స్వర్గోపభోగాదేవ సమాప్తత్వాత్, అనారబ్ధస్య "రమణీయ చరణాః...కపూయచరణాః" ఇతి వక్ష్యమాణత్వాత్ మధ్యే కర్మాన్తరాభావాచ్చ। అత ఆకాశాదిభావవచనవత్ వ్రీహ్యాదిభావేన జన్మవచనమౌపచారికమ్॥ 24॥

## ॥సి.సూ.॥ అశుద్ధమితిచేత్ - న; శబ్దాత్ ॥ 3-1-25 ॥

నైతదస్తి- యదన్యయాధిష్ఠితే వ్రీహ్యాదిశరీరే సంశ్లేషమాత్రమ్, భోక్తృత్వహేతుసద్భావాత్ । స్వర్గోపభోగ్యఫలమిష్టాదికర్మైవ అశుద్ధమ్- పాపమిశ్రమ్; అగ్నీషోమీయాదిహింసాయుక్తత్వాత్। హింసా చ "న హింస్యాత్ సర్వాభూతాని" (యజు.3-1-2-5-5)ఇతి నిషిద్ధత్వాత్ పాపమేవ॥

---

చెప్పియున్నారు. అట్లు చెప్పనందున 'ఆకాశాదిభావవచనమువలె కేవలవ్రీహ్యాదిభావమును మాత్రము చెప్పుచున్నది.

ఆరంభమందు ఇష్టాపూర్తాదికర్మ చెప్పబడియున్నదే అని భావించవలదు. ఫలమును ఇచ్చుట నారంభించిన ఇష్టాదికర్మలు స్వర్గభోగానుభవముచే నశించిపోవును. ఫలమును ఇచ్చుటకు ఆరంభించని కర్మలు 'రమణీయచరణాః, కపూయచరణాః' అని ఉత్తరత్ర అనగా తరువాత చెప్పబడును. మధ్యను - అనగా ప్రకరణములో మధ్యను కర్మాంతరములు చెప్పబడలేదు. లేదా ఆకాశాదిప్రాప్తికి మనుష్యాదిప్రాప్తికి మధ్యను ఎట్టికర్మయు లేదు. కనుక జీవుడు వ్రీహ్యాదులను కర్మఫలానుభవముకొరకే ఏర్పడిన శరీరముగా చెప్పక, వాటితో సంశ్లేషముగనే గ్రహించును.

అయ్యా! వ్రీహ్యాది ప్రాప్తి అహేతుకమని చెప్పుట కుదరదు. కనుక కర్మ ఇచ్చట చెప్పబడలేదు అని మీచే ఎట్లు చెప్పబడుచున్నది?

స్వామీ! మీరు చెప్పునది సత్యమే. కాని, ప్రాప్తికి, మనుష్యాదిజన్మమునకు నిమిత్తమైనది కర్మయే కావలెను గనుక, కర్మాంతరాభావాత్ అని ప్రసాదించిరి. న తు కర్మాభావాత్ అని వ్రీహ్యాది శరీరములను పొందు జీవులు వాటిని ధాన్యపు పైరుకోతలసమయములోనే వాటినుండి పోవుచున్నారు. పంటను కోతలు చేసి, ఎండబెట్టి, నూర్పులుచేసి, ధాన్యమును వేరుచేసి, దంచి, వచ్చిన వరిబియ్యమును నీటిలో నానబెట్టి వండి తినుట మొదలగుఅవస్థలలోకూడ వదలకుండ అనువర్తించుటయే వాటిని శరీరముగా గల జీవులకు సంభవించదు. కనుక, తత్సంస్పృష్టమైన అనగా వాటితో చేరియున్న జీవులకే సంభవించును. 24

## ॥సి.సూ॥ అశుద్ధమితిచేత్ -న శబ్దాత్ ॥ 3-1-25 ॥

**సూత్రార్థము:- అశుద్ధమ్**= (జ్యోతిష్టోమాది కర్మలు) పాపముతో కూడినవి. (అందుచే, దిగివచ్చు జీవుడు ధాన్యం మొదలైనవిగానే పుట్టును అనియే కుదురును) ఇతి **చేత్**= అని అన్నట్లైతే, **న**= (ఆ కర్మలు) పాపముతో చేరినవి కావు. (ఎందుచేత అట్లు చెప్పుట అనగా) **శబ్దాత్**= శ్రుతులు అట్లు చెప్పుటచే.

అయ్యా! 'అన్యజీవాధిష్ఠితమైన వ్రీహ్యాదిశరీరములో సంశ్లేషమాత్రమే. సుఖదుఃఖానుభవమునకు కారణమైన కర్మ ఇచ్చట చెప్పబడలేదు గనుక, వ్రీహ్యాదిశరీర ప్రాప్తి లభించదు' అని మీరు చెప్పినది యుక్తము కాదు. ఇచ్చటకూడ దుఃఖానుభవమునకు కారణమైన కర్మయున్నది. స్వర్గసుఖానుభవమునకు కారణమైన ఇష్టాదికర్మయే అశుద్ధము - అశుద్ధితోకూడియున్నది. ఇచ్చట అశుద్ధము అనగా అశుద్ధితోకూడియున్నది అనియే అర్థమును చెప్పవలెను. 'పాపము'అనునది అశుద్ధిరూపముగనుక, పాపమిశ్రం అని ప్రసాదించిరి.

**న చాత్ర పదాహవనీయాదివదుత్సర్గాపవాదభావః సంభవతి; భిన్నవిషయత్వాత్। అగ్నీషోమీయహింసావిధి హింసాయాః క్రతూపకారకత్వం బోధయతి; 'న హింస్యాత్' ఇతి తు హింసాయాః ప్రత్యవాయఫలత్వమ్॥**

---

పాపముతోకూడినది. అగ్నిషోమీయాది హింసతోకూడినది. అనగా, అగ్నిషోమీయయాగమందు ఛాగపశువును - తెల్లని మేకను చంపి, దాని వపను తీసి హోమము చేయునట్లుగా "అగ్నిషోమీయం పశుమాలభేత'', అని విధించియుండుటచే ఛాగపశుహింసను చేయవలసియున్నది. దానిచే ఆ యాగము పాపమిశ్రమగుచున్నది. "న హింస్యాత్ సర్వాభూతాని'' (ఎట్టి ప్రాణినికూడ హింసింపకూడదు.)అని శాస్త్రము ప్రాణిహింసను నిషేధించి యున్నది. శాస్త్రము నిషేధించినను యాగమందు ప్రాణిహింసను చేసినందున యాగము పాపమిశ్రమైనది అనుచున్నాము. కనుక యాగము చేసిన సుకృతవిశేషముచే స్వర్గఫలమును అనుభవించి యున్నాడు. ఆ తరువాత, యాగమందు ఛాగపశుహింసను చేసిన పాపముచే వ్రీహ్యాదిశరీరమును పొందుచున్నాడు.

స్వామీ! ఉత్సర్గాపవాదన్యాయముచే అగ్నిషోమీయపశ్వాలంభనమునకు హింసాత్వమే సంభవించదు అని తెలియుటచే వివరించి చెప్పుచున్నాము. వినుడు -

ఉపాత్తవిశేషవ్యతిరిక్తవిషయే సామాన్యశబ్దస్య విరోధిపరిహారాయ సఙ్కోచః।

ఉత్సర్గాపవాదన్యాయము అనునది విశేషించి విధింపబడిన విషయమును తప్పించి మిగతవిషయములలోనే ప్రవర్తించును అని సామాన్యశాస్త్రమునకు సంకోచము చెప్పవలెను. అప్పుడుమాత్రమే సామాన్యశాస్త్రమునకును విశేషశాస్త్రమునకును కలిగిన విరోధమునకు పరిహారము చేయబడినదగును. ఇచ్చట 'న హింస్యాత్ సర్వాభూతాని' అని ప్రాణిహింసాసామాన్యమును శాస్త్రము నిషేధించుచున్నది. 'అగ్నిషోమీయం పశుమాలభేత' అని అగ్నిషోమీయయాగమును ఉద్దేశించి ఛాగపశువును చంపి దాని వపను తీసి హోమము చేయునట్లు విశేషించి విధించినది. ఈ రెండు శాస్త్రములును ఒకటి చెప్పినదానికి మరియొకట చెప్పినది వ్యతిరేకముగా నున్నది. వీటిలో ఏది అనుష్ఠించతగినది? దేనిని వదలవలెను? రెండును సమఫలమున్న శాస్త్రములే గదా! అను సందేహము వచ్చుచున్నది అప్పుడు ఉత్సర్గాపవాదన్యాయముతో విరోధపరిహారమును చేయవలెను. విశేషశాస్త్రముతో సామాన్యశాస్త్రమునకు విరోధము వచ్చినందున (సామాన్యశాస్త్రమునకు అపవాదముగా విశేషవిధి యున్నందున) విరోధపరిహారార్థము సామాన్యశాస్త్రమునకు విహితేతరవిషయమందు ప్రాణిహింస పాపమగును. సామాన్యశాస్త్రము ఆ సందర్భములలోనే ప్రవర్తించును అని చెప్పవలెను. అనగా, 'న హింస్యాత్' అను నిషేధశాస్త్రము అగ్నిషోమీయ ఛాగపశుహింసవిషయములో ప్రవృత్తము కాదు.కనుక యాగమునకు పాపసంబంధములేదు. ఇట్లు పాపముయొక్క ఫలమై వ్రీహ్యాదిశరీరమును చెప్పుట కుదరదు. అందుచే అన్యాధిష్ఠితమైన వ్రీహ్యాదులలో సంశ్లేషమాత్రమే చెప్పవలెను.

అయ్యా, పూర్వమీమాంసలో 'పదే జుహోతి' అను వాక్యముచే సోమలతను కోరువాడు పశువుయొక్క కాళ్ళగిట్టలయందు హోమము చేయవలెనని చెప్పబడియున్నది. 'యదాహవనీయే జుహోతి' అని (ఒక యాగమును మొదటవిధించి, దానికొరకై కావలెనని చెప్పక) సామాన్యముగా ఆహవనీయహోమము చెప్పబడియున్నది. అచ్చట, ఉత్సర్గాపవాదన్యాయముతో పదహోమవ్యతిరిక్తస్థలములో ఆహవనీయ హోమమును చేయవలెను అని నిర్ణయించియున్నారు అని గ్రహించి, ఇచ్చట కూడ ఉత్సర్గాపవాదమును మీరు చెప్పుచున్నారు. ఇది సరికాదు. భిన్నవిషయత్వాత్- భిన్నోద్దేశ్యత్వాత్ విధినిషేధయోః - అనగా



**అథోచ్యేత- అగ్నీషోమీయాదిషు విధితః ప్రవృత్తేర్న తద్విషయం నిషేధవిధిరాస్కన్దతి; రాగప్రాప్తవిషయత్వాత్ తస్యేతి॥ నైవమ్। ఇహాపి, రాగప్రాప్తేరవిశిష్టత్వాత్ । "స్వర్గకామో యజేత" ఇత్యాదౌ హి కామినః కర్తవ్యతయా యాగాద్యుపదేశాత్ యాగాదేః స్వర్గాదిసాధనత్వ మవగమ్య ఫలరాగత ఏవ యాగాదౌ ప్రవర్తతే। అగ్నీషోమీయాదిష్వపి తేషాం ఫలసాధనభూతస్య యాగాదేరుపకారకత్వం శాస్త్రాదవగమ్య రాగాదేవ ప్రవర్తతే। లౌకిక్యామపి హింసాయాం కేనచిత్ ప్రమాణేన హింసాయాః స్వసమీహితసాధనత్వమవగమ్య రాగాత్ ప్రవర్తత ఇతి న కశ్చన విశేషః। తథా నిత్యేష్వపి కర్మసు "సర్వవర్ణానాం స్వధర్మానుష్ఠానే**

---

అగ్నిషోమీయహింసావిధి యనునది అనగా హింసించుట - పశ్వాలంభనము క్రతువునకు ఉపకరించునది యగుచున్నదని బోధించుచున్నది. 'న హింస్యాత్' అనునది హింసించినచో పాపము వచ్చును అని చెప్పుచున్నది. ఒకే విషయమందు రెండు శాస్త్రములు ప్రవర్తించినచో గదా ఉత్సర్గాపవాదన్యాయము ప్రవర్తించును? ఆహవనీయే జుహోతి అను వాక్యముచే హోమము చేయునట్లు ఎచ్చటెచ్చట చెప్పబడియున్నదో, ఆయాస్థలములలో ఆహవనీయహోమమునకు ప్రాప్తియున్నది. సోమక్రయణస్థలములో చేయబడు హోమసమయమందును దానికి ప్రాప్తియుండగా, "పదే జుహోతి'' అని విశేషించి చెప్పినందున పదహోమ వ్యతిరిక్తస్థలమందే ఆహవనీయహోమమునకు ప్రాప్తి చెప్పబడుచున్నది. ఉత్సర్గాపవాదన్యాయముచేత ఇచ్చట క్రతూపకారమొకటి, ప్రత్యవాయఫలవిషయము మరియొకటి. కనుక, వేరువేరువిషయములుగనుక, ఉత్సర్గాప వాదన్యాయమునకు ప్రసక్తియే లేదు.

ఇక తరువాత, ప్రాభాకరుడు చెప్పిన పరిహారమును అనుసరించి అథోచ్యేత అని మొదలుపెట్టి సాంఖ్యుడు శంకించుచున్నాడు. అయ్యా! అగ్నిషోమీయయాగమందు ఛాగపశుహింస శాస్త్రమందు విధింపబడి యుండుటచే చేయబడుచున్నది. నిషేధశాస్త్రము ఈ విషయమందు ప్రవేశించదు. అనగా బాధకము కాదు. నిషేధశాస్త్రము రాగముచేత - ప్రయోజనమును ఆశించి చేయు హింసావిషయమందుమాత్రమే ప్రవర్తించును.

సమాధానము:- అట్లుకాదు. అగ్నిషోమీయయాగవిషయమందును రాగప్రాప్తి అవిశిష్టమే అనగా తుల్యమే. దీనిని వివరించి చెప్పుచున్నారు. "స్వర్గకామో యజేత'' అని స్వర్గఫలమందు ఆశగలవాడు యాగమును చేయవలెనని శాస్త్రము ఉపదేశించుచున్నది. అందుచే యాగమునకు స్వర్గసాధనత్వమును తెలుసుకొని, ఫలమందు ఆశచేతనే యాగాదులలో ప్రవర్తించుచున్నాడు. అయ్యా! యాగాదులలో ప్రవృత్తి ఫలమందు ఆశచేతనే అనునది అట్లుండనిండు. దీనిచే హింసకు రాగప్రాప్తత్వమును ఎట్లు చెప్పుచున్నారు? సమాధానమును వినుడు- అగ్నిషోమీయాదులలోకూడ ఛాగపశ్వాలంభనమునకును ఫలసాధనభూత యాగాద్యుపకారకత్వము శాస్త్రముచే తెలుసుకొని, ఆశచేతనే వాటియందు ఆ హింసలయందు ప్రవర్తించుచున్నాడు. లౌకికహింసయందు కూడ ఏదో ఒక ప్రమాణముచేతనే ఈ హింసను చేయుటచే, ఇదియే ఆశించుఫలమును సాధించిపెట్టగలదని తెలిసియే - ఆశచేతనే ప్రవర్తించుచుండుటచే విహితవిషయహింసకును విహితేతరవిషయమందు లౌకికముగా చేయు హింసకును తేడా ఏమియున్నది? కో విశేషః? ఇరువురును ఆశచేతనే చేయుచున్నారని తుల్యమైనను ఫలసాధనగ్రాహిప్రమాణవైషమ్యము ఉన్నది. ఫలమందు ఆశలేకుండకూడ కొన్ని కర్మలలో - నిత్యకర్మలలో ప్రవృత్తియుండుట చూచుచున్నాముగదా అని భావించుటకుదరదు. "సర్వవర్ణానాం స్వధర్మానుష్ఠానే పరమపరిమితం సుఖమ్'' (ఆపస్తంబ-2-1-2-2-1) (అన్నివర్ణములవారికిని వారివారి వర్ణాశ్రమధర్మము ననుష్ఠించుట చేతనే అపరిమితమైన సుఖము(మోక్షము) కలుగుచున్నది) అను వచనము నిత్యకర్మానుష్ఠానములకును

పరం అపరిమితం సుఖమ్" (ఆప.2-1-2-2) ఇత్యాదివచనాత్ ఫలసాధనత్వమవగమ్య రాగాదేవ ప్రవృత్తిరితి తేషామ పృశుద్ధి యుక్తత్వమ్॥

అత ఇష్టాదీనాం పాపమిశ్రత్వేనాశుద్ధియుక్తానాం స్వర్గేనుభావ్యం ఫలం స్వర్గేఽనుభూయ హింసాంశస్య ఫలం వ్రీహ్యాది స్థావరభావేనానుభూయతే। స్థావరభావం చ పాపఫలం స్మరన్తి, "శరీరజైః కర్మదోషైర్యాతి స్థావరతాం నరః"(మను.12-9) ఇతి। అతో వ్రీహ్యాదిభావేన భోగాయానుశయినో జాయన్త ఇతి చేత్–

తన్న; కుతః? శబ్దాత్– అగ్నీషోమీయాదేః సంజ్ఞపనస్య స్వర్గలోకప్రాప్తిహేతుతయా హింసాత్వాభావశబ్దాత్। పశోర్హ్వి

---

ఫలసాధనత్వమును చెప్పుచున్నది. శ్రీవిష్ణుపురాణమందుకూడ నిత్యకర్మానుష్ఠానములకు ఫలములు చెప్పబడియున్నవి. లేదా, ప్రత్యవాయపరిహారఫలమును చెప్పవచ్చును. కనుక, ఆశచేతనే నిత్యకర్మానుష్ఠాన మందును ప్రవర్తించుట యున్నది. దానిచే అవియును అశుద్ధియుక్తములే - సంవత్సరపశ్వాలంభనాదులచే పాపమిశ్రమేయగును. అందుచే ఇష్టాదులు పాపములతో కూడియున్నందున యాగాదిఫలమును స్వర్గమందు అనుభవించి హింసాఫలమును వ్రీహ్యాదిస్థావరములుగా - వ్రీహ్యాదిశరీరములను పొంది అనుభవించును. "శరీరజైః కర్మదోషైః యాతి స్థావరతాం నరః" (శరీరముతో హింసించినచో దానివలన కలుగు పాపముచే స్థావరముగా - చెట్టు, పొద, లత, ధాన్యము, ఉలవలు మొదలైనవిగా జన్మించును)అని మనుస్మృతి చెప్పు చున్నది. కనుక, ఛాగపశువును చంపుటచే కలుగు పాపముచే వ్రీహ్యాదిశరీరవిశిష్టునిగా జన్మించుచున్నాడను నదియే న్యాయమగును. 'జాయన్తే' అనుపదమునకు గౌణముగా అర్థమును చెప్పుట న్యాయము కాదు. ముఖ్యే సంభవతి, గౌణస్య అన్యాయత్వాత్ ఇతి చేత్ -

తన్న- మీరు చెప్పునది సరికాదు. ఎందువలన మీరిట్లు చెప్పుచున్నారన్నచో, శబ్దాత్ - అగ్నీషోమీయయాగాదులలో సంజ్ఞపనము స్వర్గలోకఫలప్రాప్తికి కారణమగుటచే హింసకాబోదు అను వేదశబ్దముచేత. ఇక హింసయొక్క లక్షణమును చెప్పుచున్నాము- "మరణోద్దేశ్యక మరణానుకూలవ్యాపారో హింసా" (మరణమును కలిగించవలెనను భావముతో మరణమును కలిగించు వ్యాపారమును చేయుట హింస.) అని లక్షణము చెప్పినచో అధికవేదనను కలిగించు చేష్టలచే కొట్టుట మొదలైనవి హింసకానివగును. అందుచే, తీవ్రసంవేదజనక వ్యాపారత్వం హింసాత్వం (అధికమైన వేదనను కలిగించు వ్యాపారమే హింస) అని హింసాలక్షణమును మార్చి చెప్పినచో వ్రణచికిత్సచేయుచున్నపుడు తాత్కాలికముగా బాధను కలిగించుటచే అదియును హింసయే అగును. ఇష్టాపత్తి - అది సమ్మతమే అని చెప్పుట కుదరదుగదా! వ్రణచికిత్స చేయువానిని హింసించుచున్నాడని చెప్పుట లేదుగదా! ప్రత్యుత కాపాడుచున్నాడు అనియే చెప్పుదుము. అందుకని బహుమానముకూడ ఇత్తుము. వానివిషయములో కృతజ్ఞతను తెలుపుదుము. కనుక, "బలవత్ హితాజనకత్వే సతి, తీవ్రవేదనాజనకత్వవ్యాపారో హింసా"( ఎక్కువగా మంచిని చేయనిదియు, తీవ్రమైన వేదనను కలిగించునదియు అగు వ్యాపారమే హింస) అని హింసయొక్క లక్షణము చెప్పవలెను. వ్రణచికిత్సనమయములో తీవ్రమైన వేదన యున్నను, తరువాత ఆరోగ్యమును కలిగించుటచేత హితసాధనమగుటచేత దానిని హింసయని చెప్పుట లేదు. ప్రకృతమున ఛాగపశుసంజ్ఞపననిమిత్తముగా ఆ పశువు స్వర్గలోకమును పొందుచున్నది అని శబ్దము చెప్పుచున్నది. 'హిరణ్యశరీరః ఊర్ధ్వం స్వర్గం లోకమేతి



సంజ్ఞపన నిమిత్తాం స్వర్గలోకప్రాప్తిం వదన్త శబ్దమామనన్తి,(-) "హిరణ్యశరీర ఊర్ధ్వం స్వర్గం లోకమేతి" ఇత్యాదికమ్। అతిశాయితాభ్యుదయసాధనభూతో వ్యాపారోఽల్పదుఃఖదోపి న హింసా; ప్రత్యుత రక్షణమేవ। తథా చ మన్త్రవర్ణః, " న వా ఉ ఏతన్మ్రియసే న రిష్యసి దేవాన్ ఇదేషి పథిభిః సుగేభిః। యత్ర యన్తి సుకృతో నాపి దుష్కృతః తత్ర త్వా దేవః సవితా దధాతు " (తై.2-6-9) ఇతి। చికిత్సకం చ తాదాత్వివాల్పదుఃఖకారిణామపి రక్షకమేవ వదన్తి, పూజయన్తి చ తజ్ఞాః॥ 25 ॥

ఇతశ్చౌపచారికం వ్రీహ్యాదిజన్మవచనమ్–

**॥సి.సూ.॥ రేతస్సిగ్యోగోఽథ॥ 3-1-26 ॥**

వ్రీహ్యాదిభావవచనానన్తరం "యో యో హ్యన్నమత్తి యో రేతః సిఞ్చతి, తద్భూయ ఏవ భవతి" ఇతి రేతస్సిగ్భావోఽనుశయినాం శ్రూయమాణో యథా తద్యోగమాత్రం ప్రతిపాదయతి, తద్వత్ వ్రీహ్యాదిభావోఽపీత్యర్థః॥ 26 ॥

---

(దివ్యమైన శరీరముతో మీదిలోకమైన స్వర్గమును పొందుచున్నది) అని ఆదిపదముచేత 'తస్మాత్ యజ్ఞే వధః అవధః' (కనుక యాగమందు వధమనునది అవధమేయగును. శ్రుతిలో వధం అని చెప్పుట పామరులు చెప్పు వధను అనువదించుటయే యగును)

అతిశయించిన హితమును సాధించియిచ్చు వ్యాపారము కొంచెము దుఃఖమును కలిగించునదిగా నున్నను, అది హింస కానేరదు. అది రక్షణమే యగును. 'న వా ఉ ఏతన్ మ్రియతే న రిష్యసి దేవాన్ ఇదేషి పథిభిః సుగేభిః యత్ర యన్తి సుకృతో నాపి దుష్కృతః తత్ర త్వా దేవః సవితా దధాతు"(తై.2-6-9) (హే పశువా! అభిమంత్రణపూర్వకముగా యాగముకొరకు చంపబడబోవు నీకు ఇది మరణముకానేరదు. హింసయు కానేరదు, శోభనమైన మార్గములద్వారా దేవతను పొందబోవుచున్నావు పాపులచే పొందసాధ్యముకానిదియు, సుకృతులచేపొందబడు లోకము ఏదియున్నదో అట్టిలోకమునకు సవిత్రుడు నిన్ను తీసుకొని పోవుగాక) అని శ్రుతి చెప్పుచున్నది. తాదాత్వికదుఃఖకారియైన చికిత్సకుని అనగా వైద్యుని రక్షకుడు అనియే గదా లోకములో చెప్పుదురు! అదేవిధముగా, ఛాగపశువిషయమందును చేయబడు సంజ్ఞపనము హింస కానేరదు. 25.

వ్రీహ్యాదిజన్మవచనము ఔపచారికము - గౌణము అని పైన చెప్పుచున్నారు-

**॥సి.సూ.॥ రేతస్సిగ్యోగోఽథ ॥ 3-1-26 ॥**

**సూత్రార్థము:-** ***అథ***=(వ్రీహ్యాదిభావవచన) పిదప, ***రేతస్సిగ్యోగః*** =(యథా తథా) వీర్యమును వదలు పురుషునిగా నగును అని చెప్పుట (ఎట్లు ఆ పురుషునితో సంబంధమును కలుపుకొనుటను చెప్పుచున్నదో, అట్లే ధాన్యమగునప్పుడును అదే రీతిలో చెప్పవలెను)

వ్రీహ్యాదిభావవచనానంతరము "యో యో హి అన్నమత్తి, తద్భూయ ఏవ భవతి" (ఇచ్చట సః అను పదమును అధ్యాహరించుకొనవలెను. వ్రీహ్యాదిసంశ్లిష్టుడై తిరిగి వచ్చుచున్న జీవుడు ఎవడో, అతడు ఏయే పదార్థములను భుజించుచున్నాడో, ఎవడు రేతస్సును వదలుచున్నాడో అట్టివాడు రేతస్సిగ్భావమును పొందుచున్నాడు. అనగా రేతస్సంశ్లిష్టుడగుచున్నాడు. భుజించువారిలో వెయ్యిమందిలో నొకడుమాత్రమే రేతస్సిక్‌గా నగుచున్నాడు. రేతస్సిక్ యొక్క సంశ్లేషమును పొందుటలేకపోయినను, తిరిగి వ్రీహ్యాదిభావమును ప్రతీక్షించుచున్నాడు అని తెలుపుటకై రెండవ 'యచ్చ' పదము. అనగా వీప్స యున్నది)అని తిరిగి వచ్చువారికి చెప్పబడిన రేతస్సిగ్భావము సంశ్లేషమాత్రమని ఎట్లు చెప్పబడుచున్నదో, అట్లే వ్రీహ్యాదిభావముకూడ

**॥సి.సూ.॥ యోనేః శరీరమ్॥ 3-1-27 ॥**

యోనిప్రాప్తేః పశ్చాదేవానుశయినాం శరీరప్రాప్తిః। తత్రైవ సుఖదుఃఖోపభోగసద్భావాత్ । తతః ప్రాక్ ఆకాశాదిప్రాప్తిప్రభృతి తద్యోగమాత్రమేవేత్యర్థః॥ 27 ॥

॥ఇతి అన్యాధిష్ఠితాధికరణమ్॥ 6 ॥

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే

తృతీయస్యాధ్యాయస్య ప్రథమః పాదః ॥ 1 ॥

---

సంశ్లేషమాత్రమేనని గ్రహించవలెను. 26

ఎంతవరకు సంశ్లేషము? శరీరము ఎప్పుడు కలుగుచున్నది? అను ప్రశ్నలకు సమాధానమును ప్రసాదించుచున్నారు-

## ॥సి.సూ.॥ యోనేః శరీరమ్॥ 3-1-27 ॥

**సూత్రార్థము:-** ***యోనేః***= (స్త్రీయొుక్క) గర్భమునుపొందిన తరువాత, ***శరీరమ్***= (కర్మానుభవమునకు తగిన) శరీరమును (సృష్టింపబడును)

యోషిత్తు(స్త్రీ)యొక్క యోనిప్రాప్తికి తరువాతనే తిరిగి వచ్చు జీవునికి శరీరప్రాప్తి కలుగుచున్నది. అచ్చటనే సుఖదుఃఖానుభవము కలుగుచున్నది. అంతకు ముందు ఆకాశప్రాప్తి మొదలు రేతస్సిగ్భావపర్యన్తము వాటి సంశ్లేషమాత్రమే. ఎచ్చట పుణ్యాపుణ్యరూపమైన కర్మలు ఉన్నవో, అచ్చటనే సుఖదుఃఖములు యున్నవి. ఎచ్చట సుఖదుఃఖములున్నవో, అచ్చటనే దానికి కారణమైన శరీరమున్నది. కనుక, ఆకాశాదులలో కర్మము చెప్పబడనందున దాని ఫలభూతమైన సుఖదుఃఖముల అనుభవములేనందున దానికి కారణమైన శరీరముకూడ లేదని తాత్పర్యము.॥ 27

***ప్రశ్నోత్తరములు:-***

***ప్రశ్న:-*** స్వామీ! మీరు పశ్వాలంభనముచే వ్రీహ్యాదిస్థావరభావమును పొందునట్లు చెప్పి ఉత్సర్గాపవాద న్యాయమును వదలుచున్నారు. అట్లైనచో, "శరది పశుమాలభేత" ఇత్యాది నిత్యహింస ఎట్లు మీకు సిద్ధించును - "శరది పశుమాలభేత" అనునది నిత్యకర్మకు చెందినది. ఫలము చెప్పబడనందున, స్వర్గాదిఫలములు చెప్పబడినచోగదా రాగప్రాప్తమగుచున్నది! రాగప్రాప్తమైన హింసనుగదా వ్రీహ్యాదిప్రాప్తికి కారణముగా చెప్పుచున్నారు. శరత్కాలమందు చేయు పశుహింసనుగురించి ఏమి చెప్పుదురు?

**సమాధానము:-** ఆ విషయమందుకూడ రాగము -ఆశయున్నందుననే చేయుట. వారివారి వర్ణాశ్రమధర్మానుష్ఠానములను ఆచరించినచో అపరిమితమైన ఫలము లభించును అనిగదా శాస్త్రము చెప్పుచున్నది! అపరిమితఫలము నుద్దేశించియే అందరును నిత్యకర్మానుష్ఠానమును చేయుచున్నారు.

స్వామీ! మీరు ఇట్లు చెప్పుట సరికాదు. మీరు చెప్పినట్లైనచో, నిత్యకామ్యకర్మలలో వ్యత్యాసమే లేకపోవును. పైగా, శ్రుతిస్మృతిపురాణాదులలో పంచమహాయజ్ఞములను గురించి చెప్పునప్పుడు

శ్లో. పంచసూనా గృహస్థస్య చుల్లీపేషణ్యుపస్కరః ।
కణ్డనీ చోదకుంభశ్చ బధ్యతే యాస్తు వాహయన్ ॥ (మను 3-68)



అయిదు హింసాస్థానములు ప్రతిదినము గృహస్థుకు యున్నవి. అవియేవనగా, ధాన్యములతో సంబంధించిన పురుగులు కీటకములు వండిననపుడు నశించుచున్నవి. అందుచేతను, ధాన్యమును కోతలుకోసి, నూర్చునప్పుడును, దంచిన ధాన్యమును చెరిగి, బియ్యమును వేరుచేయునపుడును, బియ్యమును పిండిగా దంచినప్పుడును, జలములలోనున్న సూక్ష్మక్రిమికీటాదులను హింసించుటచేత కలుగు పాపమును పోగొట్టుకొనుటకు పంచమహాయజ్ఞములను - వైశ్వదేవమును తప్పక చేయవలెనని చెప్పియుండుటచే విహితమైన విషయమందు నిషేధమునకు విషయముకానిది ఏదియును లేదు. అందుచే కేవలపుణ్యాత్మకమైన కర్మయనునది వేదభాగమందు ఏదియును సిద్ధించదు. కనుక, ఉత్సర్గాపవాదన్యాయమును గ్రహించి, యాగమందు విహితమైన పశ్వాలంభనము దోషము కాదు అని గ్రహింపవలెను. ఈ విషయమును శ్రీదేశికులు కిఞ్చ నిషేధమ్ (అధి.286)అను శ్లోకములో ప్రసాదించియున్నారు.

అన్యాధిష్ఠితాధికరణము సమాప్తము

మూడవ అధ్యాయములో మొదటి పాదము సమాప్తము.

## అనుబంధము

యాగాదులను చేసి స్వర్గలోకమునకు పోయి, పుణ్యఫలమును అనుభవించిన తరువాత స్వర్గలోకమునుండి తిరిగి వచ్చి స్త్రీయొక్క గర్భమును పొందు ప్రకారమును, తండ్రియొక్క దేహమును పొందిన జీవుడు పడు కష్టములును ఇందులో వివరించబడుచున్నవి. మొదటి అధికరణమైన తదంతరప్రతిపత్త్యధికరణమునందు ఈ విషయము సంగ్రహముగా చెప్పబడినది. జీవుడు జాగ్రద్దశలో అనుభవించు కష్టములను వైరాగ్యము కలుగుటకు వివరించి చెప్పుచున్నాము. ఇది భాష్యాదులలో చెప్పబడకపోయినను, ఉపనిషత్తులలోను ఇతరస్థలములలోను చెప్పబడియున్నవాటిని వ్రాయుచున్నాము.

### తిరిగి ఈ ప్రపంచమునకు వచ్చుట.

స్వర్గమునుండి, ఈ లోకమునకు తిరిగి వచ్చుచున్నపుడు, ఆలోకములోనిసుఖదుఃఖభోగము కొరకున్న స్థూలశరీరమునకుచెందిన పంచభూతాంశములు నిప్పువద్ద పెట్టిన ముద్దగట్టిన నెయ్యి కరిగి జారినట్లుగా కరిగి ఆకాశమును చేరును. ఆ అణువులను పట్టుకొని జీవాత్మ ఆకాశమునకు వచ్చి చేరును. పిదప వాయువును పొందును. అప్పుడు జీవాత్మ వాయువుతో కలసిపోయి ఒక్కటైనట్లుగా కంటికి కనబడకనున్న ఆ భూతాంశములను పట్టుకొనియే దానిని చేరియుండును. తరువాత జీవుడు వాయువుతో కలసినవాడై అనేకస్థలములను ఆ అణువులతోబాటు ఈడ్చుకొనబడి ధూమము అనబడు మార్గమున నీటియావిరితో కలసినవాడగును. అట్లు నీటియావిరిలోనకు వచ్చి చేరియుండునపుడు ఆ భూతాంశాణువులతోకూడియే వచ్చి ఆ నీటియావిరిలోకూడ వేరుగా కనబడనిస్థితిని పొందును. నీటియావిరి మేఘరూపమున పరిణమించు నపుడు జీవాత్మ మేఘమందు ఆ భూతాంశాణువులతోకూడియే చేరును. అది వర్షమేఘమగు నపుడు ఆ యణువులతో కూడిన జీవుడుకూడ ఆ వర్షమేఘముతోబాటు కలసియుండి, అది వర్షించునపుడు ఆ వర్షబిందువుద్వారా ఈ భూలోకమును పొందును. జీవాత్మ ఎచ్చటకు పోయినను, ఏ కర్మఫలమును అనుభవించుటకు పోయినను, వానికర్మలచేత నియమింపబడిన భూతాంశములతో కలసియే యుండును. ఆ అణువులును పొందవలసిన స్థూలదేహమునకు తగినట్లుగా సరిపోవును.

జీవుడు వర్షముతోబాటు ఎన్నో కొండలు మొదలగు ఎత్తైన ప్రదేశములలో వర్షించు స్థలములను చేరును. అచ్చటినుండి, జలప్రవాహముద్వారా పొదలు, లతలు చెట్లు మొదలగువాటిలో చేరును. లేక కొండలు మొదలగు ఎత్తైన ప్రదేశములలో వర్షించక సాధారణభూమిలోనున్న ధాన్యము, యవ, గోధుమ, తిల, మాషములు మొదలగు ఓషధులుగనో లేక కాయగూరలు పండ్లు మొదలైనవాటికి హేతువులైయున్న మొక్కలనో, చెట్లనో వర్షబిందువులద్వారా వచ్చి చేరును.

వర్షబిందువులను చేరినతరువాత, జీవుడు మనుష్యునిగా జన్మించుట చాల అరుదైన విషయము. ఎందుకనగా, మేఘము ఎత్తైన కొండలలో వర్షించునపుడు అచ్చటినుండి ఆ జీవుడు నదీమూలముగా సముద్రమునే చేరునట్లు ఏర్పడవచ్చును. లేదా మరుకాంతారభూములలో మేఘము వర్షించవచ్చును. అప్పుడు అచ్చటచేరి, మరల ఆవిరియై మీదకు వెళ్ళి మేఘములో కలవవచ్చును. కొండపై వర్షించినచో సెలయేళ్ళద్వారా నదిలోనికి చేరి అచ్చటినుండి సముద్రములో కలసిపోవచ్చును. సముద్రమందు మకరములు మొదలైన జంతువులచే తినబడినప్పుడు వాటి దేహమును పొందును. ఆ మకరములు చేపలు సముద్రమందు జీవించుచున్నపుడు వేరు జంతువులచే తినబడినచో ఆజంతువుయొక్క దేహమును చేరునట్లగును. ఆ వేరు జంతువుయొక్క దేహము సముద్రమందు నశించునపుడు సముద్రజలమును తిరిగి పొందును. ఆ జలము ఆవిరిగా మీదికిచేరి తిరిగి మేఘములో చేరును. మరల మేఘము వర్షము ఇట్లు వీటిద్వారా ఎడారి ప్రదేశములు, చవిటి భూములు కొండలు మొదలైన ప్రదేశములలో పడి జీవుడు ఆప్రదేశములను చేరును. పిదప అచ్చటనున్న పాములు మొదలైన జంతువులద్వారా మృగములచే భుజింపబడి వాటి దేహమును చేరును. ఆ సరీసృపాదిజంతువునో, లేక మృగముమొదలైనవాటినో తిను వేరు దేహమును చేరును. అట్లే లెక్కలేనన్ని జంతువుల దేహములను మారిమారి తిరుగుచునే పొందును.

లేదా మేఘము తినుటకు వీలుకాని స్థావరపదార్థములలో వర్షించునపుడు జీవుడు ఆ స్థావరములను చేరి వేరొక దేహిని వెంటనే చేరుట కుదరక, వాటిలోనే చాలకాలము ఉండవలసివచ్చును. ఆ స్థావరాదులు ఎండలో కాలి, ఎండిపోవునపుడు ఆ జీవుడుకూడ ఆ స్థావరముతోటే కాలి చాలకాలము అచ్చటనే యుండవలసివచ్చును.

లేదా, తినుటకు పనికివచ్చు మొక్కలపై, చెట్లపై, ఆ మేఘము వర్షించునపుడు ఆమొక్కలు, చెట్లు మొదలైనవి మనుష్యుడు మొదలైన ప్రాణులకు ఆహారముగా చాలకాలముండవలసివచ్చును. అట్లైనను, వాటిలో చేరిన జీవుడుకూడ మరియొక ప్రాణియొక్క దేహమును పొందుట మొదలైనవేమియు లేకనే చాలకాలము ఆ మొక్కలనో, చెట్లనో ఆశ్రయించి యుండవలసివచ్చును.

లేదా, దేహమును చేరి వర్షబిందువులద్వారా వరిధాన్యము, యవలు గోధుమలు మొదలైన ఆహారపదార్థములలో వచ్చి చేరినను, ఎవని దేహమును పొందినచో రేతస్సుద్వారా గర్భకోశమును పొందవచ్చో వాని దేహమును పొందక వేరుమనిషియొక్క దేహమును చేరినను చేరవచ్చును. ఎట్లు అనగా బాలుడు, నపుంసకుడు, ముసలివాడు మొదలైనవారిలో చేరవలసి వచ్చును. లేదా ఏమనిషియొక్క దేహమును చేరినచో శుక్లముద్వారా గర్భకోశము చేరవచ్చునో అట్టి మనుష్యుని దేహమును కాకతాళీయన్యాయముగా అప్పటికి చేరినను గర్భమందు దోషముండి దానిచే దేహము కలగకుండ గర్భస్రావాదులచే జారిపోయి, జలము, మట్టి మొదలైనవాటిలో చిక్కి, వెనుకటివలెనే చాలకాలము తిరుగుచుండవలసివచ్చును. ఈవిధముగా కోటిసారులు విరామములనుండి తప్పించుకొని నత్తపాకుడువలె గర్భకోశమందు ఎట్టి దోషమును పొందక



ప్రాణముతో నున్నదై గర్భకోశమునుండి సరిగా వెలికి వచ్చునట్లైనచో మనుష్యజన్మము పొందవచ్చును.

లేదా వెనుక చెప్పినట్లు వరిధాన్యము, గోధుమ, యవ మొదలైన ధాన్యములను వర్షముద్వారా చేరికూడ మృగములు పక్షులు మొదలైనజంతువులచే తినబడినచో మనుష్యజన్మము పొందక మృగమో, పక్షిగనో జన్మించి తిరిగి తిరిగి చక్రములో కొట్టుకొనవలసివచ్చును. ఇట్లున్న జీవగతిలో మనుష్యజన్మమును పొందకనే వెనుక చెప్పిన జంతువుల జన్మములలోనే అనేకయుగములు జీవాత్మ తిరుగుచుండవలసివచ్చును. ఇట్లు తిరుగుచున్నపుడు యాదృచ్ఛికముగా పుణ్యకర్మఫలము లభించవచ్చును. అప్పుడు వర్షమునుండి జీవాత్మ వరి, గోధుమ, యవలు మొదలగు ధాన్యములనో రకరకములైన కాయగూరలుగనో అల్లము, దుంపలు మొదలగు దుంపజాతియందో చేరి వాటిద్వారా మనుష్యదేహమును పొంది మనుష్యజన్మమును పొందుటకు కారణమగును. ఈ వివరము "తస్మిన్ యావత్సంపాతం ఉషిత్వా అథ ఏతమేవ అధ్వానం పునర్నివర్తతే యథేతమాకాశం ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి ధూమో భూత్వా అభ్రం భవతి। అభ్రం భూత్వా మేఘో భవతి మేఘో భూత్వా ప్రవర్షతి త ఇహ వ్రీహి యవా ఓషధివనస్పతయస్తిలమాషా ఇతి జాయన్తే। అతో వై ఖలు దుర్నిష్ప్రపతరం యో యోహ్యన్నమత్తి యోయో రేతస్సించతి తద్భూయ ఏవ భవతి'' (ఛాం.5-10-5,6)లో చెప్పబడియున్నది. దీని యర్థము-

స్వర్గమందు అనుభవింపవలసిన కర్మలు తీరునంతవరకు యుండి, తిరిగి ఈ మార్గముద్వారానే తిరిగి వచ్చుచున్నారు. ఇచ్చటినుండి వెళ్లినట్లే, అచటినుండి, ఆకాశమును, ఆకాశమునుండి వాయువును, వాయువునుండి ధూమమనెడి ఆవిరిని, దానినుండి తెల్లని మేఘమును, తరువాత దానినుండి వర్షుక వలాహకమును పొందుచున్నారు. మేఘమునుండి వర్షముద్వారా వరి, యవ, పొదలు, లతలు, వృక్షములు తిలలు, మాషములు మొదలైనవాటిలో వచ్చి చేరుచున్నారు. జీవాత్మలు ఈ వస్తువులలో వచ్చి చేరువరకు వెనుకచెప్పిన ఒక్కొక్క వస్తువులోను, ఎక్కువ ఆలస్యమును చేయక తొందరగనే గతి(మార్గము) ఏర్పడును. ఆ తరువాత, ఆ పదార్థములను ఆహారముగా తీసుకొను దేహమును పొందుచున్నవి. పిదపఆ దేహమందున్న శుక్లధాతువులో చేరి, జన్మమును పొందుచున్నారు. వరి, యవ మొదలైనవాటిని చేరిన పిదప చాల మెల్లగా జన్మమును పొందుచున్నారు.'' మరియు,

"తత్ య ఇహ రమణీయచరణా అభ్యాశోహ, యత్తే రమణీయాం యోనిమాపద్యేరన్ బ్రాహ్మణ-యోనిం వా క్షత్రియయోనిం వా అథ య ఇహ కపూయచరణా అభ్యాశోహ యత్ తే కపూయాం యోని మాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిం వా చణ్డాలయోనిం వా ।''(ఛాం.10-5-7)-

"ఇచ్చట పుణ్యకర్మ ఫలోదయముతోబాటు వచ్చు జీవులు పుణ్యయోనియైన బ్రాహ్మణజన్మమును గాని, క్షత్రియజన్మమునుగాని లేక వైశ్యజన్మమునుగాని పొందుచున్నారు. పాపకర్మఫలోదయముతో వచ్చువారు పాపజన్మమైన శునకజన్మముగాని, సూకరజన్మమునుగాని చండాలజన్మముగాని పొందుదురు'' ఇత్యాదిగా ఛాందోగ్యాదిశ్రుతివాక్యములవలన తెలియబడుచున్నది.

ఇట్లు తిరిగి, ఇచ్చటకు వచ్చిచేరునపుడు మనుష్యశరీరహేతువులైన కర్మములచే ఆజ్ఞాబద్ధులైన జీవులు మనుష్యులు తిను అన్నపానాదులమూలముగానే తమ దేహములను పొందుచున్నారు. పుణ్యపాపలోకములలో నున్న శరీరమును పొందినతరువాత ఈలోకములో కాయగూరలద్వారా మనుష్యశరీరములో వచ్చి చేరువరకు జీవాత్మలకు ఏమియుతెలియని మూఢావస్థయే యుండును గనుక, సుఖదుఃఖజ్ఞానము ఉండదు. గద్దలు మొదలైన పక్షులకు ఆవాసస్థానమైన వృక్షమును వదలి, బయలుదేరి

ఆహారముకొరకై మాంసాదులను తీసుకొని చెట్టుకొమ్మలు మొదలగు ఏదో ఒకచోటుచూచుకొని కూర్చొని ఆయాహారమును తినుటవలె, జీవాత్మ ఏదైన ఒక స్థూలదేహమును ఆశ్రయించి, కర్మఫలములైన సుఖదుఃఖములను అనుభవించవలెనని భావించుట సహజము. కనుక స్థూలదేహసంబంధములేని సమయములో లోకాంతరమందు అనుభవించిన దేహము పోయినదిమొదలుగా, క్రమముగా ఇచ్చటకు వచ్చి మనుష్యదేహమును ఆశ్రయించుటయను స్థితివరకు సుఖదుఃఖానుభవము లేకపోయినను, ఇచ్చట పురుషమనుష్యదేహమందు ఆహారముద్వారా వెళ్ళునప్పటినుండి, ఆ దేహమునువదలి స్త్రీగర్భమును పొందువరకును ఉన్న మధ్యకాలమందును సుఖదుఃఖానుభవములచే ఆటుపోట్లను అనుభవించుట సహజమని శాస్త్రములు మనకు జననమరణములలో అసహ్యము కలుగుటకేనని చెప్పుచున్నవి.

## తండ్రియొక్క దేహమును జీవుడు ఆశ్రయించుట

త్రాటి ఉరితో కట్టబడిన చేద మొదలైనవి బావులు మొదలైనవాటిలో ప్రవేశించినవిధముగనే జీవాత్మ పూర్వకర్మలను త్రాళ్ళతో కట్టబడి తండ్రియొక్క దేహమను బావిలో కర్మఫలదాతయైన ఈశ్వరునిచే వేయబడుచున్నాడు. వస్తువులను దొంగిలించి చిక్కినవాడును, రాజపురుషులచే బలవంతముగా ఈడ్చబడి తన ఆస్తిని పోగొట్టుకొనినవాడును, స్త్రీలు ముసలివారు మొదలైన స్వజనములను వదలి దూరమైనవాడైన దొంగను అడ్డుకొని తరువాత కట్టబడి రాజభటులచే చెరసాలకు తీసుకొనిపోయి చేరినవిధముగా, ఆ జీవుని ఇంద్రియాభిమానులైన దేవతలు ఆహారముద్వారా తండ్రియొక్క దేహములో ప్రవేశించునట్లు చేతురు. అన్నపానాదులైన ఆహారములద్వారా తండ్రియొక్క నోటిలో ప్రవేశించునపుడు ఆ జీవాత్మకు ఆ నోటిలో ప్రవేశించునపుడు ఆ జీవాత్మకు ఆ నోటిలో ప్రవేశించుట తేలుమొదలగు విషజంతువులున్న గుంటలో కాలుపెట్టినట్లు తోచును. యోనిద్వారముగుండా గర్భమందు ప్రవేశించుటవలె తండ్రియొక్క నోటిద్వారా వాని దేహమును పొందునప్పుడు జీవాత్మకున్న స్థితియగును. కామముచేత బాధింపబడిన స్త్రీ, పురుష సంగమమును కోరి గర్భధారణను పొందునట్లు ఆకలిబాధతోనున్న పురుషుడు జీవాత్మతోకూడియున్న ఆహారమును కావలెనని ఆ యాహారముద్వారా జీవుడైన గర్భమును తన దేహమందు ధరించును. దీనితో తల్లియొక్క దేహమందువలెనే జీవాత్మ తండ్రియొక్క దేహమందును గర్భవాసమును పొందును.

అన్నపానాదియాహారముతోబాటు ఏకమైన ఈ జీవుడు తండ్రి నోటిలో పడుటయు, వాని దంతములచే ఆ అన్నము నమలబడునపుడు జీవాత్మకూడ ఆ దంతములచే కరవబడి చాల బాధపడును. దంతములలో నున్న దుర్వాసనచేతగూడ కష్టమును పొందును. ఆవిధముగా యాతనపడుచు ఆహారముద్వారా కంఠద్వారమును పొందునపుడు జీవుడు క్రిమివలె వణుకును. కంఠమందు నిండియున్న కఫముచే క్రిందకు మీదకు త్రోయబడి సహించలేని అవస్థను పొందును. కొంగనోటికి చిక్కిన చేపవలె కఫముతోనున్న కంఠద్వారమందు అటునిటు తిరిగి కష్టపడును. కంఠమందున్న కఫము ఆహారమును చేరియున్న జీవాత్మ. దుర్వాసనకొట్టుచున్న బురదలో త్రోయబడి, ఇటునటు త్రోయబడి, ఊపిరియాడకకొట్టుకొనుచున్న శిశువువలె బాధపడును. ఈవిధముగా తండ్రియొక్క కంఠస్థానమందు బాధనొంది తరువాత వాని హృదయస్థానమందున్న పిత్తమును చేరును. అచ్చటనున్న పిత్తము ఉడకబెట్టి మలమువలె నగును. ఆహారముతో ఆ పిత్తమును చేరునప్పుడు జీవాత్మ ఉడికి కాచిన నూనెలో పడిన పురుగువలె చాలయాతనను పొందును. ఆ పురుగు మాడిపోవును. జీవాత్మమాత్రము నశించక బాధను సహించును. మరుగుతున్న నూనె పాత్రయందు క్రిందమీదలై క్రుంగి, సాగదీయబడి సుడితిరిగినవిధముగా హృదయస్థానమందు పిత్తముచే



ఉడకపెట్టబడి సుడిచుట్టబడియుండును. దానితోబాటు జీవుడుకూడ క్రిందిమీదులై త్రోయబడినపుడు కలుగు ఘోరమైన యాతనను ఇచ్చట వ్రాయుటకు కూడ సాధ్యముగాదు.

ఈ విధముగా, పిత్తాశయములో యాతన అనుభవించి తరువాత ఆ ఆహారముతో వాతాశయమును జీవుడు పొందును. వాతాశయమందున్న వాయువులో చేరునప్పుడు జీవుడు సుడిగాలిలో చిక్కుకొన్న చిన్న లేతచిగురువలె అచ్చటను సుడిలోచిక్కి క్రిందుమీదులై సుడులుతిరుగును. వడ్రంగిచేతిలోని ఉలి దారువును చెక్కినట్లు ఈ వాతము ఆహారముతోచేరిన ఈ జీవుని ఖండఖండములగా చెక్కివేసి జఠరాగ్నిలో త్రోయును. దానిచే ఆ జీవునికి సహించరాని బాధయే కలుగును. అంతేగాక ఆ వాయువు నిప్పువలె ఆ జీవుని తపింపజేయును. ఈవిధముగా అచ్చట బాధననుభవించి జఠరాగ్నిని చేరును.

## జీవుడు అన్నముతోబాటు తండ్రియొక్క జఠరాగ్నిని చేరుట.

జఠరాగ్ని అన్నముతో కూడియున్న ఈ జీవుని పచనముచేయును. అయినను జీవుడుమాత్రము నశించడు. జఠరాగ్నిచే  పచనము చేయబడిన అన్నము ఉత్తమము, మధ్యమము అధమము అని మూడువిధములుగా నగును. ఆవిధముగా పాకమునందిన అన్నముయొక్క అధమపరిణామము మలమగును. మధ్యమ పరిణామము మాంసమగును. ఉత్తమపరిణామము తండ్రియొక్క మనస్సు పనిచేయుటకు కారణమైన పోషకాంశమగును.

"అన్నస్య యః స్థవిష్ఠో భాగః తత్ పురీషం భవతి । యో మధ్యమః తత్ మాంసం భవతి। యో అణిష్ఠః తత్ మనః'' (ఛాం.6-5-1)

అన్నముయొక్క అధమభాగము మలముగను, మధ్యమము మాంసముగను, ఉత్తమము మనస్సుగను పరిణమించును- ఇత్యాది వాక్యములచే ఛాందోగ్యము మొదలగు ఉపనిషత్తులలో ఈ విషయము చెప్పబడినది. ఆ యన్నముయొక్క మధ్యమభాగముతో ఏకమై జీవాత్మ మాంసమై రుధిరము(రక్తము), త్వక్కు(చర్మము), మేధస్సు, అస్తి(ఎముక), మజ్జ అను అయిదు ధాతువులను వాయువుద్వారా పొందును. ఆవిధముగా ఒక్కొక్కధాతువుయందును చేరియున్నపుడు ఆ జీవునికి కలుగు దుఃఖము అనంతము. దానిని ఇచ్చట స్వల్పముగా చెప్పుదుము. అన్నముయొక్క మధ్యమభాగమునుండి జీవుడు త్వక్కును పొందును. మనుష్యశరీరముయొక్క హృదయమునుండి సహస్రములైన నాడులు నిండుగా బయలుదేరి దేహమంతటికిని వ్యాపించి యుండును.

అత్ర ఏతత్ ఏకశతం నాడీనాం తాసాం శతం శతం నాడీనాం ఏకైకస్యాం ద్వాసప్తతిద్వాసప్తతిః ప్రతిశాఖా నాడీసహస్రాణి భవన్తి అసు వ్యానశ్చరతి। (ప్రశ్నో. 3-6)

"హృదయమునుండి నూటొక్కనాడులును, వాటిలో ఒక్కొక్కదానినుండి, నూరునూరు నాడులును వాటిలో ఒకొక్కదానినుండియు డెబ్బదిరెండు డెబ్బదిరెండువేలనాడులును ఉద్భవించి, దేహమంతయును వ్యాపించియుండును.వాటన్నిటిలోను వ్యానమనెడి వాయువు సంచరించుచుండును.'' ఇత్యాదివాక్యములచే ప్రశ్నోపనిషత్తు మొదలైనవాటిలో ఈ వివరము చెప్పబడియున్నది. ఆ విధముగా, అతిసూక్ష్మములై భూతద్దము మొదలగు సాధనములచేతకూడ చూడబడనివిగానున్న నాడులద్వారా ఆ జీవుడు త్వక్కు అను చర్మధాతువును చేరును. మాంసరుధిరధాతువులలో చేరియున్నపుడు జీవునికి కలుగు దుఃఖమును కొంచెముగా చెప్పుదుము. అప్పుడు ఆ ధాతువులు తండ్రియొక్క దేహమందు ఏర్పడు వాతపిత్తకఫముల వ్యత్యాసవైషమ్యములచే మరుగుట మొదలైన మార్పులను పొందును. దానిచే అచ్చట చేరిన జీవాత్మ ఒకప్పుడు మూర్ఛను పొందును. ముళ్ళగోరింటపూవులరంగుగల ఆ ధాతువుల లోపల బైటలకు తిరుగుచున్నపుడు చాల భయమును పొందును

తరువాత జీవుడు అటనుండి అగ్నివాయువులచే మేదస్సు అనబడుధాతువును చేరును. భీకరమైన అగ్నిచే మరిగియుండు నీటిలో వేయబడిన శెనగపిండిరంగుగల మేదస్సు అను ధాతువును జీవుడు చేరి బాధనుపొంది తరువాత అస్థి యనబడు ఎముకధాతువును చేరును.

మనుష్యశరీరమైన ఇంటికి స్తంభములవలె మూడువందలఅరవై ఎముకలు ఉన్నవని యోగశాస్త్ర గ్రంథములు చెప్పుచున్నవి. పాకముచేయబడు మజ్జిగపులుసు మొదలైనవాటి సారముగా వేయబడిన బెండకాయ, వంకాయ, చేమదుంపలు మొదలైనవాటిని పొందినట్లుగా జీవాత్మ మేదస్సు అను ధాతువునుండి, ఎముకధాతువును పొందును. ఎముకలను చేరి, అచ్చట అంతులేని బాధను అనుభవించి తరువాత ఎములమధ్యనున్న మజ్జ అను ధాతువును చేరును.

## మజ్జయను ధాతువునుండి, జీవుడు శుక్లమును చేరుట.

మజ్జయను ధాతువులో జీవాత్మ యుండునప్పుడు తండ్రియొక్క మనస్సును కామాగ్ని దహించబోవును. అగ్నిలో వేసిన పాత్రమందలి నెయ్యి కరిగినట్లు తండ్రియొక్క మనస్సును కామాగ్ని దహించునపుడు ఆ దేహముయొక్క ఎముకలలోనున్న మజ్జ అను ధాతువు మరిగి కరిగి వీర్యమను ధాతువగును. తండ్రియైనవాడు జన్మాంతర పాపములను అవివేకమును గలవాడై కామాగ్నిచే అస్తులలోనున్న మజ్జ కరిగి వీర్యమగునపుడు దానిని బహిర్గతముచేయక దేహమందే స్తంభనము చేసియుంచుట కామాగ్నిని జ్వలింపక వైరాగ్యమను జలములచే శమనము చేసియుండుట శక్తిలేనివానిగా నగుటయే.

## కామదోషముచేత కలుగు విషయము

సద్గురుసేవ, సత్సంగము, సచ్ఛాస్త్రపరిశీలనము మొదలైనవిలేని అవివేకిచే కామాగ్ని ఉదయించుటకు అవకాశమియ్యక తన చిత్తమును కాపాడుకొనుట లేక కామాగ్ని ఉదయించునపుడు వివేకవైరాగ్యతీర్థములచే దానిని శమనము చేసికొనుట, లేక కామాగ్నిచే అస్తులలోనున్న మజ్జ అను ధాతువు కరిగి, వీర్యమగునపుడు దానిని తనదేహమందే స్తంభింపచేసి దానిని తనలోనే అణచికొనుటయనునది కొంచెముకూడ సాధ్యముకాదు. పశుపక్ష్యాదులకును ఈవిషయము సాధ్యముకాదు. పశుపక్ష్యాదుల చిత్తములో కామాగ్ని ఉదయించినపుడు ఆ యగ్నిచే దహింపబడి వీర్యమును బైటకు వదలుట అనునది సహజమగును. మనుష్యజన్మ యొక్క ప్రయోజనము కామాగ్ని కలుగకుండ వివేకజలముతో చిత్తమును ఎల్లప్పుడును శీతలముగనే యుంచుకొనుటయే యగును. దానిచే, మనుష్యజన్మము పశుపక్ష్యాదిజన్మలలోదిగజారినదే యగును. గర్భమందున్న సంతానమును ప్రసూతివాయువు బయలుదేరదీసినపుడు ఆ సంతానము బైటపడకుండ తల్లియైన స్త్రీచే స్తంభనము చేయుట కుదరనట్లుగా కామాగ్నికి మనసునందు బాగుగా అవకాశమిచ్చిన పురుషునిచే మజ్జ కరిగి వీర్యమగునపుగు ఆ వీర్యము సహింపరానిదేయగును. పాదరసము స్థిరత్వమునెట్లు పొందదో అట్లే కామాగ్నిచే కరిగిన మజ్జయొక్క సారమైన వీర్యము దేహమందు స్థానమును పొందదు. తల్లి యొక్కగర్భమునుండి శిశువును ప్రసూతివాయువు బయటకు త్రోసివేయుటవలె తండ్రియొక్క దేహమునుండి మజ్జయను ధాతువుయొక్క పరిణామమైన వీర్యమును కామాగ్ని ఎగద్రోయును. తల్లియొక్క దేహమందు గర్భవాసమువంటిదే తండ్రియొక్క దేహమందు గర్భవాసము.

పురుషేహవా హయమాదితో గర్భో భవతి యదేతద్రేత స్తదేతత్సర్వేభ్యో గేభ్యస్తేజస్సంభృతమ్।

"పురుషునియందు ఇతనిపూర్వులు గర్భమైనారు. ఏది రేతస్సు అనబడు పదార్థమో, అది తండ్రియొక్క సర్వాంగములనుండియు స్రవించిన తేజస్" ఇత్యాదివాక్యములచే ఐతరేయాద్యుపనిషత్తులలో ఇట్లు చెప్పబడినది.



కల్లుతాగినవానికి త్రాగినమైకముచే కళ్ళుతిరిగినపుడు ఎదురుగాకనబడుచున్న ఇల్లు, భవంతులు, గోపురము మొదలైనవన్నియు తిరుగుచున్నట్లు కనబడును. అదేవిధముగా కామమోహముచేత మనసు కలతచెందినపుడు ఉన్నదున్నట్టు కనబడదు. ఒకవస్తువు వేరువస్తువువలె తోచును. పిత్తాధిక్యదోషముచేత పానకాది మధురమైనవస్తువులుకూడ చేదుగా అనిపించును. అదేవిధముగా అశుద్ధమైన వస్తువులుకూడ కామమోహముచేత అతిశుభ్రమైనవస్తువులుగా ఉత్తమమైనవిగా తోచును. ఎంగిలి, లాలాజలము, కఫము, మొదలైన అశుద్ధపదార్థములతో నిండియున్న స్త్రీముఖము పూర్ణచంద్రునివలె కనబడును. ఇచ్చట వ్రాయుటకు కూడ తగని చాలనీచమైన కార్యములనుకూడ స్త్రీశరీరముపై కామమోహముచే మృగమువలె చేయుచు ప్రవర్తించును. అవివేకియైన వాడు కామముచే మోహమును పొంది, మజ్జనుండి వీర్యపరిణామము కలుగునపుడు పుణ్యాపాపములు తెలియవు. ఎవరు హితుడో, ఎవడు అహితుడో తెలుసుకొనలేకపోవును. పెద్దలను గౌరవించడు. భయము లజ్జ మొదలైనవి వానికి లేకపోవును. తరువాత వచ్చు అనర్థములను ఎరుగడు. తన దేహమునకు వచ్చు దోషమును తలంచడు. మనుష్యజన్మయొక్క ప్రయోజనమును మరచిపోవును మహావిద్వాంసుడైనను కామదోషముచే పరమమూఢునివలె ప్రవర్తించును. నశింపజేయు బంధములో చిక్కిన కోతి, తానుకూర్చొనియున్న చింతచెట్టు కొమ్మను ఎల్లప్పుడు తలంచునట్లు స్త్రీలయొక్క దేహావయవములనే తలంచుచుండును. పెద్దలముందైనను స్త్రీలనే మరల మరల చూచును. కామదోషముచే కలతచెందినవానికి మనుష్యజన్మప్రయోజనమును పొందుటకు ఏమాత్రమును మార్గములేదని నిశ్చయమును గ్రహించవలెను. ఇక ఇంకనున్న విషయములను చూతము.

ఈ విధముగా, తండ్రియొక్క దోషముచే కరిగిన మజ్జయను ధాతువు రేతస్సుగా పరిణమింపగా, దానిలోనున్న జీవుడు స్త్రీగర్భమును పొందును. మజ్జ కరిగి శుక్లముగా పరిణమించునపుడు ఆ రేతస్సు గర్భకోశమును పొందుపుడును దానిని పొందియున్న జీవునికి సంభవించు శ్రమమును చెప్పుట అసాధ్యమని భయపడి దీనితో నిలుపుచున్నాము.

స్వర్గలోకమునుండి జీవాత్మ ఈ లోకమునకు వచ్చి తిరిగి మనుష్యజన్మమును పొందుటలోని వివరము ఉపనిషత్తులలో చాలవిశేషముగా బోధింపబడియుండుటచే ఆ విషయము ఇచ్చట ఇంతగా చెప్పబడినది. ఆహారములద్వారా తండ్రియొక్క దేహమును పొందినది మొదలు శుక్లమూలముగా అచ్చటినుండి బయటపడువరకును జీవుడు పొందు దుఃఖములను చెప్పినట్లుగా ఆ జీవుడు గర్భకోశము చేరినది మొదలు గర్భమునుండి జనించువరకును అనుభవించు దుఃఖములను, పుట్టినది మొదలు మరణించువరకు అనుభవించు దుఃఖములను ఇచ్చట చెప్పుట అవశ్యమేయైనను, ఇచ్చట దానినిచెప్పకపోవుటకు కారణము ఆ రెండువిషయములనుగురించి చెప్పు పుస్తకములు విరివిగా అభించుటయే. గర్భవాసదుఃఖములును, జన్మించిన తరువాత ఎదురగు జీవితములోని దుఃఖములును లోకములో ప్రసిద్ధమే. (ఆధారము-బ్రహ్మవిద్యారహస్యము)

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే అప్పలార్యాయ నమః

# శ్రీశారీరకమీమాంసాభాష్యే

తృతీయాధ్యాయే ఉభయలిఙ్గపాదనామక ద్వితీయః పాదః

॥ సన్ధ్యాధికరణమ్ ॥ 3-2-1 ॥

॥ పూ.సూ. ॥ సన్ధ్యే సృష్టిరాహ హి ॥ 3-2-1 ॥

ఏవం కర్మానురూపగమనాగమనజన్మాదియోగేన జాగ్రతో జీవస్య దుఃఖిత్వం స్థాపితమ్; ఇదానీమస్య స్వప్నావస్థా

---

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే అప్పలార్యాయ నమః

శ్రీమతే రఘునాథాయ నమః

శ్రీభాష్యసుఖబోధినిలో

## మూడవ అధ్యాయములో ఉభయలింగపాదమనబడు రెండవ పాదము

### ॥ సంధ్యాధికరణము ॥ 3-2-1 ॥

**సంగతి:-** వెనుకటి పాదములో సంసారియైన జీవునికి వైరాగ్యము కలుగుటకు సంసారములో నున్న దోషములను జాగ్రద్దశలో తెలుపుటకు కర్మానురూపముగా గమనాగమనము, జన్మము, సుఖదుఃఖానుభవయోగము, వీటిచే దుఃఖిత్వము నిరూపింపబడినవి. సుఖానుభవము ఉన్నను, "స్వర్గేపి బాధభీతస్య క్షయిష్ణోః నాస్తి నిర్వృతిః" (స్వర్గసుఖానుభవమునకు కారణమైన పుణ్యము గడచినంతనే మనము తిరిగి భూలోకమునకు పోబోవుచున్నాము అని భావించి వ్యథను చెందువానికి సుఖానుభవమెట్లుండును?) అను వచనముచే దుఃఖప్రాచుర్యముచే స్వర్గానుభవసమయములోకూడ దుఃఖమే ఎక్కువగా నుండుటచే దుఃఖిత్వము నిరూపింపబడినది. స్వర్గక్షయిష్ణుత్వమును కృతాత్యయే- కృతస్య పుణ్యస్య నాశే, అను సూత్రఖండముచే సూత్రకారులే చెప్పియున్నారు.

పరమాత్మప్రాప్తియందు ఆశను కలిగించుటకు - ప్రాప్యతృష్ణాజననార్థము- ప్రాప్యమైన బ్రహ్మమునకు ప్రాప్యత్వ ఉపాయత్వములు సిద్ధించుటకు అతడి నిఖిలహేయప్రత్యనీకత్వము, అనన్తకల్యాణ-గుణాకరత్వములను నిరూపణము చేయుటకు రెండవదైన ఉభయలింగపాదమును ఆరంభించుచున్నారు.

సంసారమందున్న జీవునికి స్వాప్నకాలిక కర్మఫలానుభవనిరూపణముచే స్వప్నావస్థలోకూడ దోషము ఉన్నదని చూపుటకును పరమాత్మ విచిత్రశక్తియుక్తుడై యున్నాడని చూపుటకును ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది.

స్వామీ! జాగ్రదవస్థలోనున్న దోషములను వైరాగ్యపాదమందు నిరూపణము చేయుటవలె స్వప్నావస్థలోనున్న దోషములను కూడ వెనుకటి పాదములోనేగదా నిరూపించియుండవలెను! ఉభయలింగ పాదమందు జీవగతదోషములను ఎందుకు చెప్పుచున్నారు?

అయ్యా! స్వప్నపదార్థములను భగవానుడు సృష్టించుచున్నాడని అన్నచో, పరమాత్మయొక్క విచిత్రశక్తిరూపకల్యాణము చెప్పబడినట్లగును. అందుచే ఉభయలింగపాదమందు ఈ అధికరణమునకు తరువాతనే మిగత మూడు అధికరణములను చెప్పవలసియుండుటచే అగత్యా- వేరుమార్గములేక వాటినికూడ ఈ పాదమందు చెప్పియున్నారు.

స్వామీ! మొదటి రెండు అధ్యాయములలో పరమాత్మయొక్క అసాధారణగుణములతో బ్రహ్మమును బహుప్రకారముగా ప్రతిపాదించిరిగదా! సాధనమును చెప్పుటకు వచ్చిన ఈ అధ్యాయము మధ్యలో వెనుక స్పష్టముగా చెప్పబడిన బ్రహ్మమునుగురించి మరియొకసారి ఎందుకు విచారించుచున్నారు?

అయ్యా! దీనికి సమాధానము చెప్పుచున్నాను, వినుడు. ఇది సాధనాధ్యాయము అనునది నిజమే! అయినను, ఇచ్చట బ్రహ్మమును గురించి విశేషించి విచారించవలసియున్నది. అనగా సాధ్యోపాయము, సిద్ధోపాయము అని సాధనము రెండు విధములు. సిద్ధోపాయము ఈశ్వరుడే. సాధ్యోపాయము సద్విద్య, దహరవిద్య, ఉపకోసలవిద్యాదిభేదములతోయున్న భగవానునివిషయమున చేయు భక్తియే. విద్యాభేదము రూపభేదముచే కలుగుచున్నది. రూపము అనునది విద్యకు వేద్యము. ఉపాసింపబడు పరబ్రహ్మమే ప్రధానముగా చెప్పబడుచున్నది. వేద్యమైన బ్రహ్మముయొక్క గుణభేదముచే - అనగా, అపహతపాప్మత్వము, త్రైలోక్య శరీరకత్వ భామనిత్వాది గుణభేదములతో విద్యాభేదము చెప్పబడుచున్నది. ఇట్లు సాధనాధ్యాయప్రతిపాద్యమైన సాధనరూపభక్తికి విషయమగుటచేతను స్వయంసిద్ధోపాయమగుటచేతను - సాధనమగుటచేతను సాధనాధ్యాయమునందు బ్రహ్మవిషయచింత ఉపపన్నమేయగును. సాధనమును గురించి విచారించుటచేత విద్యకు ఉపకారము ఎట్లగును? అన్నచో, ప్రాప్యమైన బ్రహ్మముపై అతిశయించిన తృష్ణ కలుగుటకు పరమాత్మకు సిద్ధోపాయత్వము, సిద్ధోపేయత్వము ప్రతిపాదించుచున్నారు. ఇచ్చట సిద్ధోపాయత్వము, సిద్ధోపేయత్వము రెండును విశేషముగా చెప్పవలెను. ఉపాయము ఉపేయము రెండును బ్రహ్మమేనని తెలిసినచో అతడిని గురించిన ఆశ కలుగునుగదా! ఆశ అధికముగానిచో ఉపాయానుష్ఠానమందు అధికారమే లేకుండపోవును. స్వర్గమందు కోరికగలవారుగదా యాగముచేయుటకు అధికారులగుచున్నారు. కనుక బ్రహ్మమునకు ఉభయలింగప్రతిపాదనము ముఖ్యముగా ఉపకరించుటచేత సాధనాధ్యాయమందు బ్రహ్మవిషయ చింత విఫలము - వ్యర్థము అని భావించనవసరము లేదు.

**విషయము:-** "న తత్ర రథా, న రథయోగా, న పన్థానో భవన్తి; అథ రథాన్ రథయోగాన్ పథః సృజతే -న తత్ర ఆనన్దా ముదః ప్రమోదా భవన్తి; అథ ఆనన్దాన్ ముదః ప్రముదః సృజతే। న తత్ర వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యో భవన్తి; అథ వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే । స హి కర్తా"(బృ.6-3-10)అను శ్రుతిలో చెప్పబడి యున్న కర్త ఎవరు? అనువిషయమును గురించి విచారము చేయుచున్నారు.



ఈ శ్రుతిలో అర్థమును వ్రాయుటకు పూర్వము ఈ అధికరణముయొక్క అర్థమును బాగుగా తెలుసుకొనుటకు ఈ శ్రుతికి ముందరనున్న ఉపయుక్తమైన శ్రుతిని, దాని అర్థమును వ్రాయుచున్నాము.

"తస్య వా ఏతస్య పురుషస్య ద్వే ఏవ స్థానే భవత ఇదం చ పరలోకస్థానం చ। సన్ధ్య తృతీయం స్వప్నస్థానమ్। తస్మిన్ సన్ధ్యే స్థానే తిష్ఠన్నేతే ఉభే స్థానే పశ్యతీదం చ పరలోకస్థానం చ । అథ యథాక్రమోఽయం పరలోకస్థానే భవంతి తమాక్రమాక్రమ్యోభయాన్ పాప్మన ఆనన్దాంశ్చ పశ్యతి।"

జీవాత్మ ఈలోకమందును పరలోకమందును తాను శరీర, ఇంద్రియాదులను పరిగ్రహించుచున్నాడు. కనుక, ఈ రెండు లోకములే శరీరపరిగ్రహస్థానములు. స్వప్నమందు అట్లుకాదా అను శంకరాగా తస్యా ఏతస్య అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు. జీవునికి ఈ లోకమును, పరలోకమే శరీరపరిగ్రహస్థానమని లోకప్రసిద్ధమైనదే. సంధ్యం తృతీయం స్వప్నస్థానమ్. సంధౌ భవమ్. స్వప్నరూపస్థానము వెనుక చెప్పబడిన ఇహలోకము, పరలోకములలో ఉన్నవాటిని అనుభవించుటకు యోగ్యమగుటచే సంధ్యం అను పదముచే మూడవ స్వప్నస్థానము చెప్పబడుచున్నది. అయ్యా మరణించినవాడు పరలోకమును చూచుచున్నాడు. జీవించియున్నవాడు జాగ్రద్దశలో కన్ను విప్పిచూచుచున్నప్పుడు ఈ లోకమును చూచుచున్నాడు. స్వప్నావస్థలో ఒకప్పుడు ఈ లోకమును చూచుచున్నాడు. మరియొకసమయములో స్వర్గనరకాది పరలోకములను చూచుచున్నాడు. కనుక రెండుస్థానములను చూచుటకు యోగ్యమైనది ఈ స్వప్నస్థానము అని అర్థము. దీనిని వివరించి తస్మిన్స్థానే అని ఆరంభించి చెప్పుచున్నది. అయ్యా! ఈ లోకమును వదలి వెళ్ళిన తరువాతనే వచ్చునట్టి పరలోకమును ఒకడు చూచును. ఇట్లుండగా, పరలోకమును స్వప్నావస్థపురుషుడు చూచుచున్నాడు అని చెప్పుట ఎట్లు సంభావితమగును? కనుక, దృశ్యమైన అనగా చూడబడుచున్న పరలోకస్థానము వేరొకటియే అయియుండునన్నదానికి సమాధానమును చెప్పుచున్నారు. - అథయథా ఆక్రమోయం....ఇత్యాది.- ఆక్రమతి అనేనేతి ఆక్రమః- ఆశ్రయః పుణ్యాపాపరూపః- ఎటువంటి పుణ్యాపాపవిశిష్టుడై, అథ- తథా- స్వప్నమందు ప్రతికూలము, అనుకూలము అనియున్న రెండువిధములైన పదార్థములను చూచుచున్నాడు. దానిచే స్వప్నమందు చూడబడు స్థానము-ఈ దేహముకంటె వేరైన దేహమునకు భోగ్యమైన ఆ కాలమునకు మాత్రము ఈశ్వరసృష్టమైన సూక్ష్మపుణ్యాపుణ్యఫలరూపమైన ఇది పరలోకస్థానమే.

ఇక విషయవాక్యమునకు అర్థము వ్రాయబడుచున్నది. ***రథః***= రథము, ***రథయోగాః*** =రథమునకు పూన్చబడిన గుఱ్ఱములు. **పన్థానః**= రథములు నడచు మార్గములు మొదలైన జాగ్రద్దశలో అనుభవ యోగ్యములైనవి. ***తత్ర***= స్వప్నమందు, **నసన్తి**= కనబడవు, న జ్ఞాయన్తే కాని స్వప్నము చూచు పురుషుడు మాత్రము స్వప్నమును చూచునప్పుడు మాత్రము అనుభవింపతగినదై రథాదిపదార్థములను పరమాత్మ సృష్టించుచున్నాడు. స్వప్నమందు ఆనందము, మోదము, ప్రమోదము - ఇవి జాగ్రద్దశలో అనుభవింపగలిగినవి కావు. అనుకూలమైన వస్తువును చూచుటవలన కలుగు ప్రీతి **ఆనందము**. ఆవస్తువు తనది అను ప్రీతి **మోదము**. దానిని తనదిగా అనుభవించుటచేత కలుగు ప్రీతి **ప్రమోదము**. ఆనందము, మోదము, ప్రమోదములను స్వప్నమును చూచు పురుషుడు మాత్రము స్వప్నమును చూచుసమయములోమాత్రము అనుభవించునట్లుగా పరమాత్మ సృష్టించుచున్నాడు. **వేశాన్తాః**= చిన్న చెరువులు. 'వేశన్తః పల్వలం చ అల్ప

। న తత్ర ఆనన్దా ముదః ప్రముదో భవన్తి; అథానన్దాన్ ముదః ప్రముదః సృజతే। న తత్ర వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యో భవన్తి; అథ వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే। స హి కర్తా" (బృ.6-3-10) ఇతి।

సరః' ఇతి అమరకోశః- వేశాన్తాః అని దీర్ఘము ఛాందసము. అనగా వేదమందు ప్రయోగించబడియున్నను మనము వేశన్తాః అనియే ఉచ్చరించవలెను అని అర్థము. పుష్కరిణ్యః స్రవన్తయః - నదులు. వీటిని పుష్కరణీః స్రవన్తీః అని ద్వితీయాన్తముగా మార్చి చెప్పుకొనవలెను. స్వప్నమును చూచువాడు ఒకప్రదేశములో రథము మొదలైనవి ఉన్నట్లును, వాటిని తాను, తనతోటివారును చూచినట్లును, స్వప్నము కనబడినట్లును గ్రహించుచున్నాము. ఎచ్చట రథము ఉన్నట్లు చూచెనో అచ్చట ఉన్న వేరొకడు దానిని చూచుట లేదు. స్వప్నము చూచువానికిమాత్రమే ఉదయము నిద్రలేచినతరువాత రాత్రి ఎచ్చట రథమున్నట్లు చూచెనో అచ్చటికి పోయి చూచినచో, అచ్చట దానిని చూచుటలేదు. రథము అచ్చటినుండి వేరుస్థలమునకు ఈడ్చ బడినదా? అన్నచో దానికి తగిన చిహ్నములును తెలియవు. అచ్చటనే నాశముపొందినదని చెప్పుటకును ఎట్టి గురుతులును కనబడుట లేదు. ఇట్లు ఇటువంటి విచిత్రమైన స్వప్నయథార్థములను సృష్టించుట ఎట్లు కుదురును? అన్నచో స హి కర్తా- సకల ప్రపంచనాటకసూత్రధారియైన సర్వేశ్వరుడు గదా అచ్చట కర్త. అచ్చట సృష్టించుచున్నవాడు. అతడికి ఏది చేయసాధ్యము కాదు? అనునది 'హి' శబ్దముయొక్క అభిప్రాయము.

**సంశయము:-** స్వప్న మందు రథాదులను జీవుడే సృష్టించుచున్నాడా? లేక పరమాత్మ సృష్టించు చున్నాడా?

**సంశయము వచ్చుటకు కారణము:-** "స హి కర్తా" అను వాక్యమందు తచ్ఛబ్దముచే 'సః' అనుటచే "సంధ్యం తృతీయం స్వప్నస్థానం తస్మిన్ - సంధ్యే స్థానే తిష్ఠన్, ఏతే ఉభేస్థానే పశ్యతి ఇదం చ పరలోకస్థానం చ" అని యున్న మూడు వాక్యములలో ప్రస్తుతుడైన స్వప్నద్రష్టను పరామర్శించి, వానికి స్వప్నపదార్థస్రష్టృత్వము చెప్పబడియుండుటచే జీవుడే కర్త అని తెలియుచున్నది. ప్రజాపతివాక్యమందు సత్యసంకల్పత్వాదులు చెప్పబడియుండుటచేతను, జీవుడే స్వప్నమందు మాత్రము సృష్టించుచున్నాడని చెప్పవచ్చును. స్వప్నకాలమందు మాత్రము చూడబడునదియై ఆ పురుషుడు మాత్రము చూడగలిగినదై అతివిచిత్రమైన దానిని సృష్టించుట జీవునికి సాధ్యము కాదుగనుక, పరమాత్మయే స్వప్నపదార్థకర్తయనియే చెప్పవలెననియు తోచుచున్నది. వీటిలో ఏపక్షము యుక్తియుక్తమో నిర్ణయించలేనివానికి సందేహము వచ్చుచున్నది.

### ॥ పూ.సూ.॥ సన్ధ్యే సృష్టిరాహ హి ॥ 3-2-1 ॥

**సూత్రార్థము:- సన్ధ్యే=** స్వప్నస్థానములో, **సృష్టిః (జీవేన)=** (పదార్థముల) సృష్టి (జీవునిచేతనే చేయబడుచున్నది), **ఆహ హి=** (వేదవాక్యము అట్లే) చెప్పుచున్నది గదా!

**పూర్వపక్షము:-** మొదటి రెండు సూత్రములును పూర్వపక్షసూత్రములు. సన్ధ్యే- స్వప్నమందు, సృష్టియనునది జీవునిచే చేయబడుచున్నది. ఎందుకనగా, సంధ్యం అన్న పదముచేత స్వప్నస్థానము చెప్పబడుచున్నది. 'సంధ్యం తృతీయం స్వప్నస్థానం' అని శ్రుతి చెప్పుచున్నది. ఆ సమయమందు చేయబడు సృష్టి, జీవునిచేతనే చేయబడుచున్నది. 'స హి కర్తా' అనిగదా శ్రుతి చెప్పుచున్నది. (సూత్రమందున్న "ఆహ హి' అనుపదమునకు వివరణమిది) కనుక, స్వప్నద్రష్టయైన జీవుడే స్వప్నపదార్థములను సృష్టించుచున్నాడు.



తత్ర సంశయః- కిమియం రథాదిసృష్టిర్జీవేనైవ క్రియతే; ఆహోస్విదీశ్వరేణ ఇతి। కిం యుక్తమ్? సన్ధ్యే సృష్టిర్జీవేనేతి। కుతః?- సన్ధ్యం స్వప్నస్థానముచ్యతే, "సన్ధ్యం తృతీయం స్వప్నస్థానం" ఇతి వచనాత్। సా తు జీవేనైవ క్రియతే। "సృజతే ; స హి కర్తా" ఇత్యాహ హి। స్వప్నదృక్ జీవ ఏవ తత్ర ప్రతీయతే ॥ 1 ॥

### ॥పూ.సూ.॥ నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ ॥ 3-2-2 ॥

కిఞ్చ - ఏనం జీవం స్వప్నే కామానాం నిర్మాతారమేకే శాఖినోऽధీయతే, "య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః (కఠ.2-5-8) ఇతి। పుత్రాదయశ్చ తత్ర కామ్యమానతయా కామశబ్దేన నిర్దిశ్యన్తే; నేచ్ఛామాత్రమ్। పూర్వత్ర హి, "సర్వాన్ కామాన్ ఛన్దతః ప్రార్థయస్వ" (కఠ.1-1-25), "శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వ" (కఠ.1-1-23) ఇతి పుత్రాదయ ఏవ కామాః ప్రకృతాః అతో రథాదీన్ జీవః స్వప్నే సృజతి। జీవస్య చ సత్యసఙ్కల్పత్వం ప్రజాపతివాక్యే శ్రుతమ్। అథ ఉ

వివరించి చెప్పుచున్నాము- 'ఇహలోక పరలోకములలో అనుభావ్యములను చూచుచున్నాడు' అని మొదట చెప్పి, 'స యత్ర స్వపితి' అని వానినే ప్రస్తావించి 'స్వయం నిర్మాయ స్వేన భాసా స్వేన జోతిషా ప్రస్వపితి అత్రాయం పురుషః స్వయం జ్యోతిర్భవతి' అని ఆరంభించి, 'న తత్ర రథాః రథయోగాః' అని చెప్పియుండుటచే జీవాత్మయే స్వప్న పదార్థసృష్టికర్త అని నిశ్చయింపబడుచున్నది.

అయ్యా! మరియొక శ్రుతిలో - కఠవల్లిలో 'య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః, తదేవ శుక్రం తద్బ్రహ్మ' అని స్వప్నపదార్థస్రష్టగా పరమాత్మనే చెప్పియుండుట చూచుచున్నాము. 'తదేవ తద్బ్రహ్మ' అని పరమాత్మయొక్క అసాధారణమైన అంశములు చెప్పబడియున్నవి గదా! అను ఆశంకకు సమాధానమును చెప్పుచున్నారు.

### ॥పూ.సూ.॥ నిర్మాతారం చ ఏకే పుత్రాదయః చ॥ 3-2-2 ॥

**సూత్రార్థము:- ఏకే (శాఖినః)=** ఒకే కఠశాఖకు చెందినవారు, **నిర్మాతారం=** స్రష్టారం- స్వప్న పదార్థములను సృష్టించువానిగా జీవుని, (**ఆహుః=** చెప్పుచున్నారు), **పుత్రాదయః చ=** పుత్రాది (నిర్దేశాచ్చ) పుత్రుడు, పౌత్రుడు మొదలైనవారుకూడ (కోరబడే పదార్థములుగా చూపబడుచున్నారు).

పైగా, ఈ జీవుని స్వప్నమందు కోరునట్టి సమస్తమును సృష్టించగలవానిగా కఠశాఖలో చెప్పబడి యున్నది. 'య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః' (ఇంద్రియములు కరణత్వమును పోగొట్టుకొని యున్నపుడు ఎవడు ప్రకాశించుచు అతడికి కావలసినదానిని అతను కోరుకొనిన విధముగా నిర్మించుచున్నాడో) అని శ్రుతి చెప్పియుండుట గమనీయము. ఇచ్చట కామ్యమైనదిగా పుత్రాదులే కామ-శబ్దముచే నిర్దేశింపబడుచున్నారు. కేవల ఇచ్ఛామాత్రము చెప్పబడలేదు. దీనికి పూర్వము యముడు నచికేతుని చూచి "సర్వాన్ కామాన్ ఛన్దతః ప్రార్థయస్వ। శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వ।" అని పుత్రాదులే కామశబ్దముచేత చెప్పబడుటచే ప్రకృతము - అనగా ఇప్పటితో సంబంధమున్నట్టుగా నున్నది. కనుక, పుత్రాదులను సృష్టించుటవలె స్వప్నపదార్థములను కూడ - రథాదులను జీవుడే సృష్టించుచున్నాడని చెప్పవలెను. జీవునికి స్వప్నపదార్థములను సృష్టించుటకు కావలసిన ఉపకరణములు లేకపోయినను, జీవునికి సత్యసంకల్పత్వము ప్రజాపతివాక్యములో చెప్పబడియున్నందున జీవుడు స్వప్నపదార్థములను సృష్టించుచున్నాడనుట యుక్తమేయగును. కామం కామం సంకల్ప్య సంకల్ప్య, అని అర్థముతో భగవానుడే

పకరణాద్యభావేఽపి సృష్టిరుపపద్యతే॥2॥

ఇతి ప్రాప్తేఽభిధీయతే –

సి.సూ.॥ మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్ ॥ 3-2-3 ॥

తుశబ్దః పక్షం వ్యావర్తయతి। స్వప్నే రథపుష్కరిణ్యాద్యర్థజాతం మాయామాత్రం పరమపురుషసృష్టమిత్యర్థః। మాయాశబ్దో హ్యాశ్చర్యవాచీ; 'జనకస్య కులే జాతా దేవమాయేవ నిర్మితా'(రా.1-1-27) ఇత్యాదిషు తథా దర్శనాత్। అత్రాపి – "న తత్ర రథా న రథయోగా న పన్థానః" – సకలేతరపురుషానుభావ్యతయా న భవన్తీత్యర్థః, "అథ రథాన్ రథయోగాన్ పథః సృజతే"

---

సృష్టించుచున్నాడు అని చెప్పకూడదు. భగవానునికి ఒక సంకల్పమే సరిపోవునుగదా! పలుసారులు సంకల్పించునా? కనుక జీవుడే స్వప్నపదార్థసృష్టికర్త. 2

## ॥సి.సూ.॥ మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్ ॥ 3-2-3 ॥

**సూత్రార్థము:- మాయామాత్రం తు**=ఆశ్చర్యరూపమైన స్వప్నపదార్థముల సృష్టి (పరమాత్మదే తప్ప జీవునిది కాదు), **కార్త్స్న్యేన అనభివ్యక్తస్వరూపత్వాత్**= (సంసారిజీవుడు)పూర్తిగా జ్ఞానప్రకాశము కలగనివాడు గనుక.

**సిద్ధాంతము:-** సూత్రములోనున్న 'తు'శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. అనగా, స్వప్నమందు చూడబడు పదార్థములను సృష్టించువాడు జీవుడు కాడు; పరమపురుషుడే స్వప్నపదార్థములను సృష్టించుచున్నాడు అని చెప్పునదిగా నున్నది. స్వప్నమందు చూడబడు రథపుష్కరిణ్యాదిపదార్థజాతము, మాయామాత్రం అనగా అత్యాశ్చర్యరూపము. ఆశ్చర్యరూపముకానిది ఏదియును లేదు అని అర్థము. ఆశ్చర్యమనగా "అపూర్వతయా అనుభూయమానత్వం, అనుభవితృ పూర్వబుద్ధ్యగోచరత్వం, అనుభూతవస్త్వన్తర విలక్షణత్వం చ' - ఇతఃపూర్వము అనుభవించనిదియు, ఇప్పుడు కొత్తదిగా అనుభవింపబడునదియు, అనుభవించువాని బుద్ధికి ఇదివరకు గోచరముకానిదియు, ఇంతవరకును అనుభవించిన వస్త్వంతరములకంటె విలక్షణముగను ఉండుటచే ఆశ్చర్యము అనబడుచున్నది. ఈ అర్థము శ్రుతివాక్యముచే వచ్చుచున్నది. మాయామాత్రం- పరమపురుషసృష్టం ఇత్యర్థః- ఈ అర్థము మాయామాత్రం అనుపదమునకు వాచ్యార్థము కాదు. శబ్దముయొక్క అర్థము కాదు. లభ్యార్థము -అనగా దానిచే లభించగల అర్థము.

'మాయామాత్రం ఆశ్చర్యరూపమేవ; అనాశ్చర్యరూపం న కిఞ్చిదపీత్యర్థః। పరమపురుషసృష్టమితి తు శబ్దార్థ ఉక్తః అని శ్రుతప్రకాశికలో నున్నది.

మాయ అన్నపదమునకు మిథ్య అని ప్రపంచమిథ్యావాదులు చెప్పుదురు. అట్లు అర్థమును చెప్పకూడదు అనుటకు మాయాశబ్దమునకు అర్థమును చెప్పుచున్నారు. 'మాయాశబ్దోహి ఆశ్చర్యవాచి'. ఈవిధముగా అర్థమును చెప్పుటకు ప్రమాణమును చూపుచున్నారు. "జనకస్య కులే జాతా దేవమాయేవ నిర్మితా' (రామా.1-1-27) (జనకుని కులములో అనగా జనకుని గృహములో- యజ్ఞగృహములో -విశేషక్షేత్రమందు - యజ్ఞభూమిలో ఆవిర్భవించినది. దేవమాయ రూపుదాల్చినట్లు సృష్టింపబడినది- విష్ణువుయొక్క ఆశ్చర్య రూపమైన శక్తియే రూపుదాల్చినట్లు యున్నది అని అర్థము. దీనిచే సీత సౌందర్యపరాకాష్ఠపొందియున్నది అని చెప్పినట్లు అయినది. ఇట్లు ఈ శ్లోకమందున్న మాయాశబ్దమునకు మిథ్య అని చెప్పినచో కుదరదే అని



– స్వప్నదృగనుభావ్యతయా తత్కాలమాత్రావసానాన్ సృజతే ఇత్యాశ్చర్యరూపత్వమేవాహ। ఏవం విధాశ్చర్యరూపా సృష్టిః సత్యసఙ్కల్పస్య పరమపురుషస్యైవోపపద్యతే; న జీవస్య। తస్య సత్యసఙ్కల్పాదియుక్తస్యాపి సంసారదశాయాం కార్త్స్న్యేనానభివ్యక్త స్వరూపత్వాన్న జీవస్య తథావిధాశ్చర్యసృష్టిరుపపద్యతే। "కామం కామం పురుషో నిర్మిమాణః' ఇతి చ పరమపురుషమేవ నిర్మాతారమాహ ; "య ఏషు సుప్తేషు జాగర్తి', "తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే। తస్మినన లోకాః శ్రితాః సర్వే

---

ఆశ్చర్యము అని అర్థము చెప్పబడినది. అదేవిధముగా ఇచ్చట కూడ శ్రుతిలోనున్న మాయాశబ్దమునకును ఆశ్చర్యార్థమునే గ్రహించవలెను.

స్వామీ! 'న భవన్తి' అని శ్రుతిలో చెప్పియుండుటచే మిథ్యాత్వము చెప్పబడినట్లు తెలియుచున్నదే!

అయ్యా! దీనికి సమాధానమును చెప్పుచున్నాము వినుడు- అత్రాపి- న రథాః న రథయోగాః న పన్థానః అనుచోటకూడ స్వప్నమును చూచు పురుషుడుగాక ఇతరపురుషులు అనుభవింపదగినదిగా న భవన్తి - లేవు అనియే అర్థము. ఇందుచే మిథ్య అని ఎట్లు అర్థమును చెప్పవచ్చును? అయ్యా! స్వప్నమందు అందరును చూచునట్లుగా 'న అభవన్' అని శ్రుతి చెప్పియున్నచో మీరు చెప్పు అర్థము గ్రహింపదగినదిగా నుండును. 'న భవన్తి' అనియే చెప్పబడియున్నది. 'స్వామీ! నేను చెప్పునది జాగ్రత్తగా వినవలెను. అవి పూర్వము లేవు అనగా పూర్వకాలీనాభావము, మిథ్యాత్వము లోకసిద్ధమగుచున్నది అనికాదా? ఇట్లు చెప్పినచో 'న భవన్తి' అని ఎందుకు చెప్పవలెను? 'ప్రసక్తస్య హి ప్రతిషేధః' అను న్యాయముప్రకారము వస్తువు ఉన్ననే నిషేధించవచ్చును. వస్తువే లేనపుడు నిషేధించుటయేమి? ఈ ఆక్షేపమును పరిహరించుటకు మాయాశబ్దమునకు మిథ్య అనిమాత్రమే అర్థమును చెప్పుచున్నాము. పూర్వకాలీనాభావము అనుదానిని వదలుచున్నాము, అన్నచో, 'సృజతి' అనునది కుదరకపోవును. మిథ్యయైన - లేనటువంటి పదార్థమును సృష్టించుట ఎట్లు? ప్రసిద్ధముగా కనబడు రథాదులను అనుభవించుటను ప్రతిషేధించుచున్నది అన్నను, రథాదులను సృష్టించుచున్నాడు అను వాక్యము వ్యర్థమగును. లోకములో ప్రసిద్ధముగా కనబడు రథాదులు స్వప్నమందు అనుభవించుబడుచున్నట్లుగా లేవు అనునది లోకసిద్ధమే గదా! స్వప్నదృష్టములకు జాగ్రద్దశలో చూడబడినవాటికంటె, అన్యత్వము లోకసిద్ధముకాదా? ఈ ఆక్షేపమును పరిహరించుటకై ప్రసిద్ధ రథాదులు లభించవు అని చెప్పుచున్నారేయన్నచో విజాతీయవిచిత్ర సృష్టిపరత్వము అవశాత్ అంగీకరింపబడిన దగుచున్నది. అప్పుడు ఆ వైలక్షణ్యము అర్థవశాత్ సకలేతర అననుభావ్యత్వ, తత్కాలమాత్రవస్థాయిత్వరూప మని మాయాశబ్దమునకు అర్థము చెప్పబడినట్లగుచున్నది. (శ్రుత). ఇట్టి వివిధమై విచిత్రమైయున్న ఆశ్చర్యమైన సృష్టి సత్యసంకల్పుడైన పరమపురుషునికే సంభవించును; జీవునికి సంభవించదు- అని సూత్రములోనున్న మాయామాత్రమనుదాని యర్థము చెప్పబడినది. ఇక "కార్త్స్న్యేన అనభివ్యక్త స్వరూపత్వాత్" అను (సూత్రము లోని) హేతుఖండమునకు అర్థము చెప్పబడుచున్నది. జీవుడు సత్యసంకల్పయుక్తునిగానున్నను, సంసారదశలో సమస్తమును పూర్తిగా తెలుసుకొనలేని స్థితిని - జ్ఞానసంకోచమును పొందియుండుటచే అనగా, కార్త్స్న్యేన అనభివ్యక్తస్వరూపుడు అయినందువలననే సత్యసంకల్పత్వము ఆవిర్భవించనందున కేవలసత్యసంకల్పత్వగుణ విశిష్టుడు అనుటమాత్రముచేతనే వెనుక చెప్పిన వివిధవిచిత్రసృష్టి జీవునిచేత చేయబడసాధ్యము కాదు అని ప్రసాదించుచున్నారు. దీని తరువాత పూర్వపక్షయుక్తిని ఖండించుచున్నారు "కామం కామం పురుషో

తదు నాత్యేతి కశ్చన" ఇత్యుపక్రమసంహారయోః పరమపురుషాసాధారణస్వభావప్రతీతేః। "అథ వేశాన్తాన్ పుష్కరిణ్యః స్రవన్తయః సృజతే। స హి కర్తా" ఇతి చ, తథా శ్రుత్యా ఐకార్థ్యాత్ పరమపురుషమేవ కర్తారమాహ ॥3॥

స్వాభావికం చేత్ జీవస్యాపహతపాప్మత్వాదికం, కుతస్తన్నాభివ్యజ్యత ఇత్యత ఆహ-

**॥సి.సూ.॥ పరాభిధ్యానాత్తు తిరోహితం తతో హ్యస్య బన్ధవిపర్యయౌ ॥ 3-2-4 ॥**

తుశబ్దః శఙ్కావ్యావృత్త్యర్థః ; పరాభిధ్యానాత్ – పరమపురుషసఙ్కల్పాత్ అస్య జీవస్య స్వాభావికం రూపం తిరోహితమ్।

---

నిర్మిమాణః" అనుటచే పరమపురుషునే స్వప్నపదార్థనిర్మాతగా శ్రుతి చెప్పుచున్నది. ఎట్లనగా- 'యః ఏష సుప్తేషు జాగర్తి - తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవ అమృతముచ్యతే' 'తస్మిన్లోకాశ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన' అని ఉపక్రమమందును అనగా ఆరంభమందును, ఉపసంహారమునందును - చివరన కూడ పరమపురుషుని అసాధారణస్వభావము చెప్పబడియున్నందున పరమపురుషుడే స్వప్నపదార్థనిర్మాత అని చెప్పవలెను. 'వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే స హి కర్తా' అను శ్రుతియు వెనుక ఎత్తుకొనబడిన ఘటకశ్రుతియు ఒకేవిధమైన అర్థమునే బోధించుటచే పరమపురుషుడే స్వప్నమందు రథాదివివిధవిచిత్ర పదార్థములను సృష్టించుచున్నాడు, అతడినే కర్తగా ఛాందోగ్యశ్రుతికూడ చెప్పుచున్నది. 3

స్వామీ! జీవునికి అపహతపాప్మత్వాది గుణములు ఎల్లప్పుడును ఉన్నవనియే స్వాభావికగుణములన్నచో అవి ఎందుచే పూర్తిగా ప్రకాశించుట లేదు? ఈ ప్రశ్నకు సమాధానమును ప్రసాదించుచున్నారు -

**॥సి.సూ.॥పరాభిధ్యానాత్ తు తిరోహితం తతో హి అస్య బన్ధవిపర్యయౌ॥ 3-2-4 ॥**

**సూత్రార్థము:- పరాభిధ్యానాత్ తు=** పరమపురుషసంకల్పముచేతనే, **తిరోహితం=** (జీవుని స్వరూపము) కప్పబడినది. **అస్య బన్ధవిపర్యయౌ=**ఈ జీవునికి సంసారబంధము, అది నశించుట, **తతః హి=** ఆ పరమపురుషసంకల్పముచేతనే గదా!

సూత్రమందున్న తు అను శబ్దము వెనుక చెప్పిన సందేహమును నివర్తింపచేయుచున్నది.

అయ్యా! 'పరాభిధ్యానాత్ - తిరోధానవిపర్యయౌ' అనిగదా సూత్రము ఉండవలెను. 'బన్ధవిపర్యయౌ' అని యున్నదే అన్నచో, బంధమనునది భగవత్సంకల్పముచే కలుగుచున్నది అనగా తదంతర్గతమైన - బంధమందు అంతర్గతమైన తిరోధానము, పరమపురుషసంకల్పముచే కలుగుచున్నవి అని సిద్ధించుచున్నది. దానిచే వ్యాపకమైన బంధమును సూత్రకారుడు ప్రసాదించుచున్నారు. పరునకు వైషమ్యనైర్ఘృణ్యాదోషనివృత్త్యర్థం అనాదీతి అని చెప్పుచున్నారు. అనాదికాలముగా చేయుచు వచ్చిన కర్మపరంపరచే అపరాధియైన జీవుని స్వాభావికమైన కల్యాణరూపము పరమపురుషుడు కప్పివేయబడునట్లు చేయుచున్నాడు. తతః- ఆ పరమపురుషునియొక్క సంకల్పము చేతనే అస్య- జీవునికి బంధవిపర్యయౌ- బంధము, మోక్షము కలుగునని శ్రుతులు చెప్పుచున్నవి. "యదాహి ఏవైష ఏతస్మిన్ అదృశ్యే అనాత్మ్యే అనిరుక్తే అనిలయనే అభయం ప్రతిష్ఠాం విన్దతే, అథ సోஉభయం గతో భవతి। యదా హి ఏవ ఏతస్మిన్ను దరమన్తరం కురుతే అథ తస్య భయం భవతి।''' (తై.7-2) (ఎప్పుడు ఉపాసకుడు కన్ను మొదలైన ఇంద్రియములకు కనబడనివాడును కర్మకృతశరీరము లేనివాడును దానిచేతనే జాత్యాదులను సూచించు దేవాదిజాతులచే చెప్పబడనివాడును, ఆధారశూన్యుడును భయములేనివాడును అగు భగవానునియందు అభయము కొరకు నిరంతరస్మృతిసన్తతిరూపమైన నిష్ఠను



అనాదికర్మపరమ్పరయా కృతాపరాధస్య హ్యస్య స్వాభావికం కల్యాణరూపం పరమపురుషస్తిరోధాపయతి; తతః తత్సఙ్కల్పాదేవ హి అస్య జీవస్య బన్ధమోక్షౌ శ్రుతౌ. "యదా హ్యేవైష ఏతస్మిన్ అదృశ్యేஉనాత్మ్యేஉనిరుక్తేஉనిలయనేஉభయం ప్రతిష్ఠాం విన్దతే, అథ సోஉభయం గతో భవతి। యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే, అథ తస్య భయం భవతి" "ఏష హ్యేవానన్దయాతి" (తై.ఆనం.7-2) "భీషాஉస్మా ద్వాతః పవతే"(తై.ఆనం.9-1)ఇత్యాదిషు ॥4 ॥

**॥సి.సూ.॥ దేహయోగాద్వా సోஉపి ॥ 3-2-5 ॥**

సోஉపి తిరో(ధాన)భావో దేహయోగద్వారేణ వా భవతి, సూక్ష్మాచిచ్ఛక్తియోగద్వారేణ వా; సృష్టికాలే

---

పొందుచున్నాడో అప్పుడు ఆతడు అభయమును పొందుచున్నాడు. ఎప్పుడు ఈ ఉపాసకునికి పరమాత్మవిషయములో ధ్యానమందు విచ్ఛేదము స్వల్పము కలిగినను వానికి భయము కలుగును) ఏష హి ఏవ ఆనందయాతి (ఈ పరమాత్మయే ఆనందించునట్లు చేయును.) భీషాస్మాద్వాతః పవతే(భగవానుడు ఎక్కడ శిక్షించునో యని భయముచే, వాయువు, భూమి, అగ్ని, కాలాదులు వారివారి కార్యములను సరిగా చేయుచున్నారు) ఇత్యాది శ్రుతులలో చెప్పబడియున్నవి. 'ఇత్యాదిషు' అన్నచోటనున్న ఆదిపదముచేత 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః సంసారమోక్షసిద్ధి బంధహేతుః' అను శ్వేతాశ్వరశ్రుతిని గ్రహించవలెను. పరమాత్మకు క్షేత్రజ్ఞసంసారబంధహేతుత్వ మనునది తత్ప్రయోజకసంకల్పవద్రూపమ్ - క్షేత్రజ్ఞుని నియమించుచున్న పరమాత్మసంకల్పమును గలదియైయుండుట. ఇట్లు జీవాత్మయొక్క సంసారబంధమునకు పరమాత్మ-సంకల్పప్రయోజ్యత్వము ఉండుటచే బంధమందు అంతర్గతమైన సత్యసంకల్పత్వాది జీవస్వరూపతిరోధానము యొక్క భగవత్సంకల్పప్రయోజ్యత్వము సిద్ధించుచున్నదని ఈ సూత్రముయొక్క తాత్పర్యము. 4.

అయ్యా! అపహతపాప్మత్వాది కల్యాణగుణములయొక్క తిరోధానమునకు భగవత్సంకల్పమే కారణమని దేనివలన చెప్పుచున్నారు? ప్రకృతియు, (శరీరమును) వారువారు చేసిన కర్మలుగదా స్వరూప తిరోధానమునకు హేతువులగుచున్నవి? వాటిచేతనే స్వరూపతిరోధానము కలగవలెనని చెప్పవలెనన్నచో, చెప్పుచున్నారు -

**॥సి.సూ. ॥ దేహయోగాద్వా సోஉపి ॥ 3-2-5 ॥**

**సూత్రార్థము:-** భగవత్సంకల్పమునకు ద్వారభూతమైయున్నవి ప్రకృత్యాదులు. **సోஉపి=** తిరోధానభావముకూడ, **దేహయోగాద్వా=** శరీరసంబంధమూలముగనే, భవతి. అనగా, భగవత్సంకల్పము దేహమునిచ్చి దానిమూలముగనే తిరోధానమును కలుగచేయుచున్నది అని అర్థము.

సూత్రమందున్న 'వా' శబ్దము వికల్పమును చెప్పుచున్నది. కాని తుల్యబలవికల్పమును చెప్పలేదు. అనగా దహరవిద్యయనునది గాని సద్విద్యయనునదిగాని అనుష్ఠించవచ్చును అనుదానివలె తుల్యబలవికల్పము చెప్పబడలేదు. కాని, వ్యవస్థితవికల్పము అని వేదాంతదీపములో స్పష్టముగా ప్రసాదించియున్నారు. 'దేహద్వారేణవా భవతి, సూక్ష్మ అచిచ్ఛక్తిద్వారేణవా'' అని శ్రీభాష్యశ్రీసూక్తి. ఇచ్చట శక్తిశబ్దముచే భగవానుని వదలియుండలేని విశేషణత్వము - భగవదపృథక్సిద్ధవిశేషణత్వము వివక్షితము. వెనుక చెప్పినవాటిని వివరించి చెప్పుచున్నారు. సృష్టికాలములో దేహావస్థమైన అచిద్వస్తువుయొక్క చేరికచే కలుగుచున్నది. దేవమనుష్యాదిదేహాకారముగా పరిణతమైన అచిత్సంబంధముచే సృష్టివేళలో తిరోధానము కలుగుచున్నది.

దేహావస్థేనాచిద్వస్తునా సంయోగాద్భవతి; ప్రళయకాలే నామరూపవిభాగానర్హాతిసూక్ష్మాచిద్వస్తుయోగాత్। అతోఽనభివ్యక్త-స్వరూపత్వాత్ స్వప్నే జీవో న రథాదీన్ సఙ్కల్పమాత్రేణ స్రష్టుం శక్నోతి। "తస్మిన్ లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన" ఇతి సర్వేషు సుప్తేషు జాగరణం సర్వలోకాశ్రయత్వ మిత్యాదయో హి పరమపురుషస్యైవ సంభవన్తి। అతో జీవానామల్పాల్ప-కర్మానుగుణఫలానుభవార్థం తావన్మాత్రకాలావసానాన్ తదేకానుభావ్యాన్ అర్థాన్ ఉత్పాదయతి ॥ 5 ॥

**॥సి.సూ.॥ సూచకశ్చ హి శ్రుతేరాచక్షతే చ తద్విదః ॥ 3-2-6 ॥**

ఇతశ్చ స్వాప్నా అర్థా న జీవసఙ్కల్పపూర్వకాః; యతః స్వప్నోఽభ్యుదయానభ్యుదయయోః సూచకః శ్రుతేరవగమ్యతే, "యదా కర్మసు కామ్యేషు స్త్రియం స్వప్నేషు పశ్యతి। సమృద్ధిం తత్ర జానీయాత్ తస్మిన్ స్వప్ననిదర్శనే" (ఛాం.5-2-9) ఇతి; అథ స్వప్నాః- పురుషం కృష్ణం కృష్ణదన్తం పశ్యతి; స ఏనం హన్తి" ఇత్యాదేశ్చ। స్వప్నాధ్యాయవిదశ్చ స్వప్నం శుభాశుభయోః సూచకమాచక్షతే । సూచకత్వం చ స్వసఙ్కల్పాయత్తస్య నోపపద్యతే। తథా చ అశుభస్యానిష్టత్వాత్ శుభస్య సూచకమేవ

---

ప్రళయకాలమందు నామరూపవిభాగానర్హము అతిసూక్ష్మమునైన అచిత్తుతో సంయోగముచేత తిరోధానము కలుగుచున్నది. కనుక, అనభివ్యక్తస్వరూపు డగుటచే స్వప్నమందు జీవుడు రథాదులను (సంకల్పము ఆవిర్భవించనందున) సృష్టించుటకు శక్తిగలవాడు కాడు. తస్మిన్ లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన(కఠ.5-8) - లోకమంతయు నిదురించునపుడు ఒకడు నిదురించక, మేలుకొనియున్నాడు అనునదియు సర్వలోకాశ్రయత్వముకూడ పరమపురుషుడొక్కనికే సంభవించును. ఇందుచే మాయామాత్రం - అను సూత్రభాష్యములో 'పరమపురుషాసాధారణస్వభావప్రతీతేః' అని అసాధారణధర్మము ఫలానిది అని వివరించి చెప్పనిదానిని ఇచ్చట "సర్వేషు సుప్తేషు జాగరణం, సర్వలోకాశ్రయత్వం'', ఇత్యాదులచే వివరించి చెప్పిరి. స్వామీ! ఈశ్వరుడు సృష్టించుచున్నాడు అన్నచో, ఎందుకు స్వప్నములో అస్థిరమైన రథాదులను సృష్టించవలెను? అన్నచో, జీవులు చేసిన అల్పాల్పకర్మల ఫలములను అనుభవించుటకు ఆ కాలములోమాత్రము అనుభవించి పూర్తికాగలదై, వాడొక్కడుమాత్రమే అనుభవింపదగిన స్వప్నపదార్థములను సృష్టించుచున్నాడు. అనగా - అల్పాల్పకర్మఫలానుభవార్థము అస్థిరమైన స్వప్నపదార్థములను సృష్టించుచున్నాడని అర్థము. ॥ 5 ॥

అయ్యా! సత్యసంకల్పత్వాది జీవస్వరూపము జాగ్రద్దశలో తిరోహితమైనను, స్వప్నదశలో అది ఆవిర్భవించుచున్నది అనుచున్నాము. దానిచే స్వప్నపదార్థములను జీవుడే సృష్టించుచున్నాడని చెప్పవచ్చును గదా! అన్నచో, చెప్పుచున్నారు-

***॥ సి.సూ.॥ సూచకశ్చ హి శ్రుతేరాచక్షతే చ తద్విదః ॥ 3-2-6 ॥***

ఇంకను చెప్పుచున్నారు- స్వప్నపదార్థములు జీవులచే సృష్టింపబడినవి కావు అని. ఎందుచేతననగా - భవిష్యత్ శుభాశుభసూచకము స్వప్నము అని శ్రుతులు చెప్పుచున్నవి. 'యదా కర్మసు కామ్యేషు స్త్రియం స్వప్నేషు పశ్యతి । సమృద్ధిం తత్ర జానీయాత్ తస్మిన్ స్వప్ననిదర్శనే॥'' (ఛాం.5-2-9) (కామ్యమైన కర్మలను చేసియున్నవాడు స్వప్నమందు సుమంగళియైన స్త్రీని చూచినచో వానికి అతడు చేయుచున్న కామ్యఫలము చేతికందును అని తెలుసుకొనవలెను. ఆ స్వప్నదర్శనమందు సమృద్ధిని తెలుసుకొనవలెను. ఆ విషయమందు స్వప్నము సుఖమగుచున్నది.) అనియు, "అథ స్వప్నాః - పురుషం కృష్ణం కృష్ణదంతం పశ్యతి స ఏనం హన్తి''



సృష్ట్వా పశ్యేత్। అతః స్వప్నే సృష్టిరీశ్వరేణైవ కృతా॥6॥

॥ఇతి సన్ధ్యాధికరణమ్ ॥ 1 ॥

## ॥తదభావాధికరణమ్॥ 3-2-2 ॥

**॥సి.సూ.॥ తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ ॥ 3-2-7 ॥**

ఇదానీం సుషుప్తిస్థానం పరీక్ష్యతే। ఇదమామ్నాయతే, "తద్యత్రైతత్ సుప్తః సమస్తః సంప్రసన్నః స్వప్నం న విజానాతి,

---

(నల్లనిదంతములుగల నల్లని మనుజుని స్వప్నమందు చూచినచో, వాడు ఇతడిని చంపును) ఇత్యాదులు శుభాశుభసూచకములని తెలుపు శ్రుతులు. స్వప్నమనునది సూచకః- శుభాశుభసూచకమ్ అని శ్రుతేః - శ్రుతులనుండి, అవగమ్యతే - తెలియుచున్నది అని తద్విదః- స్వప్నమును చెప్పు వేదవాక్యములలోని అర్థమును తెలిసినవారు, ఆచక్షతే- చెప్పుచున్నారు అని సూత్రార్థము. ఇట్లుండగా, జీవుడు తనకుతానే అనిష్టసూచకమైన స్వప్నమును సృష్టించుకొనునా? అనువిషయమును పరామర్శించి చూడవలెను. అశుభమును ముందుగనే సూచించు స్వప్నమును వదలి శుభసూచకములైన స్వప్నములనే గదా సృష్టించి చూచును. కనుక స్వప్నపదార్థసృష్టి అనునది ఈశ్వరకర్తృకమనియే చెప్పవలెను.

ఈ అధికరణములో జీవాత్మకు - అనిష్టమును సూచించు పదార్థములను స్వప్నమందు చూచుటచే కలుగునవి భయశోకాదిదోషములు. పరమాత్మకు విచిత్రస్వప్నపదార్థసృష్టిచే అచిన్త్యశక్తిరూపమహిమావిశేషము అనునవి చెప్పబడినవి. 6

సంధ్యాధికరణము ముగిసినది.

## ***॥తదభావాధికరణము॥ 3-2-2 ॥***

***సంగతి:-*** స్వప్నమును గురించివిచారించిన తరువాత, సుషుప్తి స్థానమునుగురించి విచారించుచున్నారు.

**విషయము:-** సుషుప్తిస్థానమును గురించినది. దీని సంబంధముగా శ్రుతులు "తత్ యత్ర ఏతత్ సుప్తః సమస్తః సంప్రసన్నః స్వప్నం న విజానాతి, ఆసు తదా నాడీషు సృప్తో భవతి'' (ఛాం,8-6-6) (తత్ - తస్మాత్ అందుచేత, యత్ర- ఎప్పుడు సమస్తః-ఉపసంహృతకరణమండలః- అన్ని ఇంద్రియములను తనలో చేర్చుకొనినవాడై. అనగా, వాటి వ్యాపారము లేనివాడై, అందుచేతనే సంప్రసన్నః- బాహ్యపదార్థముల సంబంధముచే కలుగు దోషము లేనివాడు. స్వప్నం న విజానాతి- స్వప్నమును చూచుట లేదో. (ఇదియే సుషుప్తి- నిద్రావస్థ) తదా- అప్పుడు ఆసు నాడీషు- నాడులలో, సృప్తః-ప్రవిష్టునిగా నగుచున్నాడు. బ్రహ్మమును పొందుటకు పురీతత్ అను మాంసఖండమందుండు నాడులలో ప్రవేశించుచున్నాడని అర్థము) అనియు, ఆ విధముగనే "అథ యదా సుషుప్తో భవతి, యదా న కస్యచన వేద - హితా నామ నాడ్యో ద్వాసప్తతిసహస్రాణి హృదయాత్ పురీతతం అభిప్రతిష్ఠన్తే, తాభిః ప్రత్యవసృప్య పురీతతి శేతే" (బృ.4-1-19) (స్వప్నమునకు తరువాత, యదా- ఎప్పుడు నిద్రించుచున్నాడో, యదా తు-ఎప్పుడు, న కస్యచన వేద- దేనినికూడ తెలుసుకొనుటలేదో, (దీనిచే నిద్రయొక్క స్వరూపము అత్యంతజ్ఞానసంకోచము అని చెప్పబడినట్లైనది), తదా- అప్పుడు, హితా నామ నాడ్యః- ఆత్మకు హితమునుచేయుటచే హితా అని పేరుగల 72వేలనాడులు, హృదయాత్-

**ఆసు తదా నాడీషు సృప్తో భవతి"(ఛాం.8-6-6) ఇతి; తథా 'అథ యదా సుషుప్తో భవతి, యదా న కస్యచన వేద- హితా నామ నాడ్యో ద్వాసప్తతిసహస్రాణి హృదయాత్ పురీతతమభిప్రతిష్ఠన్తే, తాభిః ప్రత్యవసృత్య పురీతతి శేతే" (బృ.4-1-19) ఇతి; తథా "యత్రైతత్ పురుషః స్వపితి నామ, సతా సోమ్య తదా సంపన్నో భవతి" (ఛాం.6-8-1) ఇతి । ఏవం నాడ్యః పురీతద్ బ్రహ్మ చ సుషుప్తిస్థానత్వేన శ్రూయన్తే; కిమేషాం వికల్పః సముచ్చయో వేతి విశయే – నిరపేక్షప్రతీతేః యుగపదనేకస్థానవృత్త్యసంభవాచ్చ వికల్పః ఇతి ప్రాప్తే-**

---

హృదయమును పొంది, పురీతతమ్- పురీతత్ అని చెప్పబడు హృదయాంతర్వర్తియైన మాంస పిండమును గురించి అభిప్రతిష్ఠన్తే- బయలుదేరుచున్నవి, తాభిః- ద్వారభూతమైన ఆ నాడులనుండి, ప్రత్యవసృప్య- తిరిగివచ్చి, పురీతతి- పురీతత్ అనుచోట, శేతే-శయనించుచున్నవి- పండుకొనుచున్నవి) అనియు, ఆవిధముగనే "యత్ర ఏతత్ పురుషః స్వపితి నామ, సతా సౌమ్య తదా సంపన్నో భవతి(ఛాం.6-8-1) (యత్ర- ఎప్పుడు పురుషః-జీవుడు స్వపితీతి- నిద్రించుచున్నాడని ఎప్పుడు చెప్పబడుచున్నాడో ఏతత్ పురుషః- ఈ పురుషుడు, తదా -అప్పుడు -ఆ నిద్రాసమయమున, (సతా సదేవ సోమ్య ఇదమగ్రే ఆసీత్ అని ప్రకృతమైన) సచ్ఛబ్దవాచ్యుడైన పరమాత్మతో సంపన్నో భవతి- చేరినవాడు అగుచున్నాడు) అనియు, చెప్పుచున్నవి.

**సంశయము:-** వెనుక చెప్పిన శ్రుతులు నాడులు, పురీతత్ బ్రహ్మము వీటిని సుషుప్తిస్థానములుగా చెప్పుచున్నవి. వీటిలో ఏదో ఒకదానిలో నిద్రించుచున్నాడు అని వికల్పమా? లేక అన్నింటిలోను ఒకే సమయమున నిద్రించుచున్నాడని సముచ్చయమా? అనగా మూడింటిలో ఏదో ఒకటి సుషుప్తి స్థానమని వికల్పముగా చెప్పబడుచున్నదా? మూడును కలసి సుషుప్తిస్థానమని చెప్పబడుచున్నదా అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** ఏకప్రయోజన ప్రయోజనభేదాభ్యాం సంశయః। అనగా, నాడీ, పురీతత్, బ్రహ్మము, అన్నియు సుషుప్తిస్థాన మన్నచో ఒకే సమయములో అణువైన జీవునికి ఇవన్నియు సుషుప్తిస్థానములుగా కాలేవు గనుక వికల్పముచెప్పవలెనని తోచుచున్నది. ప్రాసాద. ఖట్వా, పర్యంక స్థానమందు వేరువేరు ప్రయోజనవత్తుగా చెప్పబడియున్నదని చెప్పినచో ఇవన్నియు ఏకసమయములో సుషుప్తిస్థానముగా చెప్పవచ్చునన్నట్లు అనిపించుచున్నది. వీటిలో ఏపక్షము యుక్తియుక్తము అని నిశ్చయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

## ॥ సి.సూ.॥ తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ ॥ 3-2-7 ॥

**సూత్రార్థము:-** ***తదభావః***= స్వప్నాభావము, సుషుప్తియనునది, ***నాడీషు***= నాడులలోను, పురీతత్ అను పేరుగల మాంసపిండవిశేషమందును, ***ఆత్మని***= పరమాత్మయందును కలుగుచున్నది. ***తచ్ఛ్రుతేః***- నాడీ, పురీతత్, పరమాత్మ అనునవి సుషుప్తిస్థానముగా శ్రుతియందు చెప్పబడియుండుటచే.

**పూర్వపక్షము:-** నిరపేక్షత్వప్రతీతేః- ఒక్కొక్క శ్రుతియు స్వతంత్రమైన ప్రమాణము గనుక, ఏతావాతా రెండు శ్రుతులను చెప్పి, ఒకదానిని సుషుప్తిస్థానమని చెప్పకూడదు. ప్రతిదానియందును సప్తమీవిభక్తి చెప్పుటచే నిరపేక్షత్వము ద్యోతమగుచున్నది. వ్రీహిభిః యజేత యవైః యజేత అనునపుడు వేరువేరుగా విభక్తికరణముగా శ్రవించుటచేత వ్రీహిని, యవలను, ధాన్యమును ఒకే యాగమునుద్దేశించి చెప్పినట్లుగా, ఇచ్చట కూడ నాడి మొదలగు అధికరణములును ఒకే వ్యక్తినిగురించి చెప్పునవిగనే గ్రహించవలెను. అనగా, నాడిలోనో,



**ఉచ్యతే – తదభావః –ఇతి । తదభావః స్వప్నాభావః – సుషుప్తిః, నాడీషు పురీతతి ఆత్మని చ భవతి । ఏషాం స్థానానాం సముచ్చయ ఇత్యర్థః । కుతః? తచ్ఛ్రుతేః – త్రయాణాం స్థానత్వశ్రుతేః । న చ కార్యభేదేన సముచ్చయే సంభవతి పాక్షికబాధగర్భ**

---

పురీతత్‌లోనో, పరమాత్మయందో ఏదో ఒక స్థానములో శయనించుచున్నాడు అనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** తదభావః ఇతి - తదభావః-స్వప్నాభావము, సుషుప్తి. నిద్ర నాడులలోను, పురీతత్ లోను, పరమాత్మయందును ఒకే సమయమున సముచ్చయము కలుగుచున్నది. ఎందుచేతననగా- శ్రుతేః - శ్రుతి చెప్పుటచే అని అర్థము. ప్రాసాద (మేడ), ఖట్వా(మంచము) పర్యంకము (పరుపు) అను రీతిలో కార్యభేదమున్నందున సముచ్చయము సంభవించును. అనగా మూడును ఒకేసమయమందు సుషుప్తిస్థానము కావచ్చును. నాడులద్వారా చెప్పవలసియున్నందున నాడులను ప్రాసాదస్థానముగా గ్రహించవలెను. పురీతత్ అను మాంసపిండవిశేషములో భగవానుడున్నందున మాంసపిండమును ఖట్వాస్థానముగా గ్రహించవలెను. పరమాత్మవద్ద జీవుడు శయనించి యుండుటచే పరమాత్మను పర్యంకముగా గ్రహించవలెను. కనుక పరమాత్మయే సాక్షాత్సుషుప్తిస్థానము. ఇట్లు ఆయా అంశములలో వైలక్షణ్యమున్నందున (మార్పు ఉన్నందున) ఆయా అంశములలో నిరపేక్షత్వము సిద్ధించుచున్నది. ఇట్లు కార్యభేదేన సముచ్చయము సంభవించుటచే పాక్షికబాధమున్న వికల్పమును అంగీకరించుట న్యాయముకాదు.

వికల్పమును చెప్పు స్థానములలో అన్నింటిలోను ఎనిమిదివిధములైన దోషములు ఉండును. అనగా వికల్పమనునది అష్టదోషదుష్టము అందురు. అందుచే వికల్పమును తప్పించుట ఉచితము. అగతికస్థలములలో అంగీకరించినను, గత్యంతరమున్న స్థలములలో వికల్పమును అంగీకరించుట న్యాయముకాదని తాత్పర్యము. ఇక అష్టదోషములను చెప్పుచున్నాము - వ్రీహిభిః యవైః వా యజేత' (వ్రీహులతోగాని యవలతోగానిహోమము చేయవలెను) అను విధిని యనుసరించి, వ్రీహిచే (వరిధాన్యముతో) హోమము చేసినచో, యవలతో హోమమును చేయునట్లు చెప్పిన శాస్త్రమును అంగీకరించనందున యవశాస్త్రమందు ప్రామాణ్యత్యాగము చేయబడినట్లైనది. దానిచే ఆ శాస్త్రము ప్రమాణము కాదు అని అప్రామాణ్యస్వీకారము చేసినట్లైనది. (తిరిగి) యవలతో హోమము చేయుటచే యవశాస్త్రవిషయమందు వెనుక స్వీకరించిన అప్రామాణ్యమును వదలి నట్లైనది. వదలివేసిన(త్యక్త)ప్రామాణ్యమును, స్వీకరింపబడినదైనది అని యవశాస్త్రమందు నాలుగువిధ దోషములు వచ్చుచున్నవి. యవలతో హోమము చేసి వ్రీహులతో హోమము చేయకుండ వదలినచో, ఈ విధముగనే నాలుగువిధములైన దోషములు సంభవించుచున్నవి. ఇట్లు వికల్పమనునది ఎనిమిది దోషములతో నున్నదగును. మూడింటికి వికల్పము చెప్పబడినచో, ఇంకను దోష మధిక మగును. ఇట్టి దోషమును నాడి, పురీతత్, బ్రహ్మము అను వికల్పము చెప్పబడిన సుషుప్తిస్థానములలో ఊహించుకొనవలెను.

నను - ప్రామాణ్యత్యాగము దోషము కావచ్చును. ప్రామాణ్యస్వీకారము ఎట్లు దోషమగును? అన్నచో, త్యక్తప్రామాణ్యమును తిరిగి ప్రమాణముగా స్వీకరించుట దోషముగా చెప్పుచున్నారు.

భాష్యమందు 'కార్యభేదేన సముచ్చయే సంభవతి పాక్షికబాధగర్భవికల్పో న న్యాయ్యః'' అని సంగ్రహముగా ప్రసాదించుటకు వైన వివరముగా అర్థము వ్రాయబడినది. శ్రుతప్రకాశికలో ఒక్కొక్కదానిలోను, నాలుగువిధములైన బాధలను ప్రసాదించియున్నారు. అనగా, 1. ఫలసాధనప్రతిపత్తిబాధ, 2. అనుష్ఠాన

వికల్పో న్యాయ్యః। సంభవతి చ ప్రాసాదఖట్వాపర్యఙ్కవత్ నాడ్యాదీనాం కార్యభేదః। తత్ర నాడీపురీతతౌ ప్రాసాదఖట్వాస్థానీయౌ; బ్రహ్మ తు పర్యఙ్కస్థానీయమ్। అతో బ్రహ్మైవ సాక్షాత్సుషుప్తిస్థానమ్॥ 7 ॥

॥సి.సూ.॥ అతః ప్రబోధోఽస్మాత్ ॥3-2-8 ॥

యతో బ్రహ్మైవ సాక్షాత్సుషుప్తిస్థానమ్ అతః, అస్మాత్ – బ్రహ్మణః ఏషాం జీవానాం ప్రబోధః శ్రూయమాణ ఉప

---

బాధ, 3. అపూర్వోత్పత్తిబాధ, 4. ఫలబాధము అని. 7

## సి.సూ.॥ అతః ప్రబోధోఽస్మాత్ ॥ 3-2-8 ॥

**సూత్రార్థము:-** **అతః**= ( దేనిచే బ్రహ్మమే సాక్షాత్సుషుప్తిస్థానమని చెప్పబడినదో)దానిచే, **అస్మాత్**= పరబ్రహ్మమునుండి ఈ జీవులకు, **ప్రబోధమ్**= మేలుకొలుపు చెప్పిన 'సత ఆగమ్య న విదుః సత ఆగచ్ఛామహే' (ఛాం.6-10-2)(బ్రహ్మమువద్దనుండినిదురించి లేచి వచ్చినను, బ్రహ్మము(నిద్రాస్థానము)వద్ద నుండి, ఉత్థితాః = ఆగతాః=లేచి వచ్చితిమి' అనునది తెలుసుకొనుట లేదు) అని శ్రుతి చెప్పుట తగినదియే యగుచున్నది.

ఈ అధికరణములో పరమాత్మ జీవునికి విశ్రమణస్థానమైయుండి, జీవుని ఇంద్రియములు జాగ్రద్దశలో వాటివాటి కార్యములను చేయుచు అలసిపోవుచున్నవి. అందుచే శ్రాంతుడైన జీవునికి సుషుప్తికాలమందు భగవానుడు ఆ శ్రమను పోగొట్టుటచే (భగవానునికి)శ్రమాపనోదనరూప కల్యాణగుణము చెప్పబడినది.

జీవునికి స్వాపదశలో 'న బాహ్యం కిఞ్చన వేద నాన్తరమ్' అని జ్ఞానసామాన్యాభావము- ఎట్టి జ్ఞానమును లేనందున అచిత్ప్రాయునిగానున్నాడు అను దోషము చెప్పబడినది.

### ప్రశ్నసమాధానములు-

**ప్రశ్న-** అయ్యా నిదురించుసమయములోగదా స్వప్నము వచ్చుట! అందుచే సుషుప్తి తరువాతనే స్వప్నమునుగురించి విచారింపవలెను. ఇచ్చట స్వప్నమును మొదట విచారించుటకు కారణమేమి?

**సమాధానము:-** అయ్యా మీరు చెప్పునది సత్యమే. అయినను, శ్రుతిలో 'స్వప్నమ్ న విజానాతి ఆసు తతా నాడీషు సృప్తో భవతి' అని స్వప్నాభావమును సుషుప్తి అని చెప్పియుండుటచే స్వప్నవిచారానంతరము సుషుప్తిని విచారించుచున్నారు. కనుకనే 'తదభావో నాడీషు తచ్ఛ్రుతేః ఆత్మనిచ' అని సూత్రమును ప్రసాదించియున్నారు. తదభావః అనగా స్వప్నాభావము

**ప్రశ్న:-** సూత్రమందు నాడీషు ఆత్మని అనిగదా చెప్పియున్నారు. భాష్యకారులు 'పురీతత్' ను ఎందుకు చేర్చిరి?

**సమాధానము:-** శ్రీభాష్యకారులు సూత్రాక్షరములకు వ్యాఖ్యానము చేతునని ప్రతిజ్ఞచేసియున్నారు గదా! అందుచే, 'ఆత్మని చ' అని సూత్రములో చకారమును అధికముగా చెప్పియుండుటచే, శ్రుతిలో చెప్పబడిన పురీతత్నుగూడ చేర్చి వ్యాఖ్యానించిరి.

॥తదభావాధికరణము ముగిసెను॥ 2 ॥



పద్యతే, "సత ఆగమ్య న విదుః సత ఆగచ్ఛామహే" (ఛాం.-6-10-2) ఇత్యాదిషు ॥ 8 ॥

॥ఇతి తదభావాధికరణమ్ ॥ 2 ॥

॥ కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణమ్ ॥ 3-2-3 ॥

॥సి.సూ.॥ స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః ॥ 3-2-9 ॥

కిం సుషుప్త ఏవ ప్రబోధసమయే ఉత్తిష్ఠతి, ఉతాన్య ఇతి సంశయే – అస్య సకలోపాధివినిర్ముక్తస్య బ్రహ్మణి సంపన్నస్య ముక్తాదవిలక్షణత్వేన ప్రాచీనశరీరేన్ద్రియాదిసంబన్ధాభావాదన్యః ఇతి ప్రాప్తే – ఉచ్యతే స ఏవ తు ఇతి । తుశబ్దః పక్షం

---

## ॥ కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము ॥ 3-2-3 ॥

**సంగతి:-** సుషుప్తి తరువాత లేచినవాడు - నిదురనుండి లేచినవాడు నిదురించుచున్నవానికంటె వేరైనవాడు అను ఆక్షేపమునకు పరిహారము చెప్పుచున్నారు అని సంగతి. లేక, సుషుప్తికాలమందు కలిగిన పరమాత్మసంబద్ధించు ముక్తికాలిక పరమాత్మసంబద్ధిత్వము 'అస్తి న వా' అని విచారించుచున్నారు. దీనిచే సుషుప్తిదశలో భగవానునిచే చేయబడు ఉపకారము ఎటువంటిది అనునది ఈ అధికరణములో నిశ్చయింపబడుచున్నదని సంగతి.

**విషయము:-** నిద్రనుండి లేచినవానిని గురించినది.

**సంశయము:-** నిద్రించినవాడే లేచుచున్నాడా? లేక వేరొకడు లేచియున్నాడా? అనగా నిద్రించినవాడు వేరు, లేచియున్నవాడు వేరు అని చెప్పవలెనా? లేక ఇద్దరును ఒక్కడేనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** స్వాపకాలమందు 'న కఞ్చన పాప్మానం స్పృశతి' అని నిదురించువానికి పరమాత్మసంపత్తిని చెప్పియుండుటచే పాపసంబంధము లేదని చెప్పియుండుటచేతను ప్రబోధసమయమందు లేచినవాడు వేరు అని చెప్పవలెనని తోచుచున్నది. ఈ సంపత్తియనునది సర్వోపాధివినిర్ముక్తసంపత్తి కాదుగనుక నిదురించుచున్నవాడే లేచుచున్నాడనియే చెప్పవలెనన్నట్లుకూడ చెప్పవలెనన్నట్లు తోచుచున్నది. ఈ పక్షములలో ఏ పక్షము యుక్తియుక్తముగానున్నదని నిర్ణయింపశక్తిలేనివానికి సంశయము కలుగును.

## ॥ సి.సూ.॥ స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః ॥ 3-2-9 ॥

**సూత్రార్థము:-** **కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః**= కర్మ, ఆలోచన, వేదవాక్యము, మోక్షవిధులు అను నాలుగు కారణములచే, **స ఏవ**= నిద్రిస్తున్న జీవుడే (నిద్రిస్తున్నవాడేతప్ప మరియొకడు కాడు)

**పూర్వపక్షము:-** 'సదా సోమ్య తదా సంపన్నో భవతి'(ఛాం.6-8-1) అని సుషుప్తికాలమందు పరమాత్మసంపత్తి చెప్పియుండుటచేతను, 'న కఞ్చన పాప్మానం స్పృశతి' అని శ్రుతిలో (నిద్రించునపుడు ఎట్టి పాపసంబంధమును కలుగుట లేదు) అనిచెప్పబడియుండుటచేతను, బృహదారణ్యకములో (6-3-32) 'సలిల ఏకోద్రష్టా అద్వైతో భవతి, ఏషబ్రహ్మలోకః సమ్రాట్.... ఏషా అస్య పరమా గతిః ఏషా అస్య పరమాసంపత్. ఏషోఽస్య పరమో లోకః, ఏషోఽస్యపరమానన్దః' (బృహదారణ్యకములో సుషుప్తినిగురించి విస్తారముగా చెప్పబడియున్నది) (సుషుప్తిలో) బ్రహ్మసంపత్తిని పొందినవాడు, జలములో జలము కలిసినట్లుగా స్వచ్ఛస్వభావుడైన పరమాత్మవద్ద లయమును పొందిన ద్రష్టయైన జీవుడు ప్రాజ్ఞాత్మపరిష్వంగముచే ఏకీభూతుడై పరమాత్మతో

వ్యావర్తయతి। స ఏవ ఉత్తిష్ఠతి । కుతః? కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః । కర్మ తావత్ – సుషుప్తేన పూర్వకృతం పుణ్యపాపరూపం తత్త్వజ్ఞానాత్ ప్రాక్ తేనైవ భోక్తవ్యమ్। అనుస్మృతిరపి – య ఏవాహం సుప్తః, స ఏవ ప్రబుద్ధోస్మీతి । శబ్దోపి సుషుప్తప్రబుద్ధః స ఏవేతి దర్శయతి – "త ఇహ వ్యాఘ్రో వా సింహెూ వా వరాహెూ వా కీటో వా పతఙ్గో వా దంశో వా మశకో వా యద్యద్ భవన్తి తదాభవన్తి" (ఛాం.6-10-2) ఇతి । విధయశ్చ మోక్షార్థాః సుషుప్తస్య ముక్తత్వేనర్థకాస్స్యుః । న చాసౌ సర్వోపాధివినిర్ముక్త

---

ఒకనిగానుండును. అనగా, నిద్రించుచున్నవాడు దేవుడు, మనుష్యుడు అను భేదస్థితిలేని వాడుగానగుచున్నా) డని అర్థము. కర్మసంబంధముచే ఏర్పడిన శరీరాదిసంబంధము లేనివాడగుచున్నాడు. ఇచట బ్రహ్మలోక శబ్దముచే "బ్రహ్మైవలోకః బ్రహ్మలోకః" అని పరమాత్మ చెప్పబడుచున్నాడు. అయ్యా బ్రహ్మలోకము అనునది పరమాగతి గదా! ఉన్నతతమమైన గతియైన బ్రహ్మలోకమును సుషుప్తికి ఆధారముగా ఎట్లు చెప్పవచ్చును అన్నచో, "ఏషా అస్య పరమాగతిః - అర్చిరాదిమార్గముద్వారా వెళ్ళిపొందగల పరమగతి ఇతడేగదా! ఏషా అస్య పరమాసంపత్. ఉపాసనాదులచే పొందగల పరమప్రాప్యము ఇతడే గదా! ఏషః అస్య పరమో లోకః - ఈతడే శాశ్వతమైన నిత్యమైన భోగస్థానము. ఏషః అస్య పరమానన్దః- జీవునికి నిరతిశయ అనుకూలము ఇతడే) అని చెప్పి తైత్తిరీయోపనిషత్తులో చెప్పబడిన ప్రకారము మనుష్యానందాదులకంటెను అతిశయించిన ఆనందమని పైన వివరించి చెప్పుచున్నారు. సుషుప్తి దశలో బ్రహ్మసంపత్తిని పొందినవానికి ముక్తునికంటెను భేదము లేదు. (ముక్తాత్ అవిలక్షణత్వమ్) అనునది పైన చెప్పిన శ్రుతులు స్పష్టముగా చెప్పుచున్నవి. అంతేకాక సుషుప్తునికి పునరావృత్తిహేతువనునది ఏమియు లేదు. కనుక నిద్రించినవాడు వేరు. కన్నువిప్పి లేచినవాడు వేరు అనియే నిశ్చయించవలెను.

అట్లైనచో కర్మానుస్మృతి శబ్దవిధులకు విరోధము వచ్చునే అనవచ్చును. వాటికి యథాకథఞ్చిత్ అర్థము చెప్పి విరోధపరిహారము చేయవచ్చును. అనగా, కర్మఫలభోగనియమము సుషుప్తిలేనిదశలో అని చెప్పుచున్నాము. అనుస్మృతియనునది సేయం దీపజ్వాలా అన్నప్పటివలె భ్రాన్తిరూపము అనుచున్నాము. శబ్దస్థలమున "తద్య ఇహ వ్యాఘ్రోవా'ఇత్యాది శబ్దములు పూర్వము నిద్రించినవాడు ఎటువంటి శరీరము గలవానిగా ఉండెనో, అటువంటి శరీరమును గలవానిగా మరియొకడు లేచుచున్నాడు - ఉత్తిష్ఠతి అనురీతిలో (అర్థమును చెప్పుకొనవలెను.)

**సిద్ధాంతము:-** 'స ఏవ తు'. తుశబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. స ఏవ ఉత్తిష్ఠతి - నిద్రించుచున్నవాడే లేచియున్నాడు. ఎందుచేతననగా, కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః - కర్మ, అనుస్మృతి, శబ్ద, విధులచే తెలియుచున్నది. కర్మ- నిద్రించుచున్నవానిచే వెనుక చెయ్యబడిన పుణ్యాపాపరూపకర్మ యనునది తత్త్వజ్ఞానము- బ్రహ్మోపాసననిష్పత్తి కలుగుటకు పూర్వము వానిచే అనుభవింపబడినదిగా కావలెను గనుక, పుణ్యాపాపకర్మఫలమును - సుఖదుఃఖములను అనుభవించుటకు అతడే లేచియున్నాడు. అనుస్మృతి- ప్రత్యభిజ్ఞ - య ఏవాహం -ఎట్టివాడనై నేను నిద్రించితినో, స ఏవాహం ప్రబుద్ధోస్మి- అట్టివానిగనే లేచియున్నాను అని ప్రత్యభిజ్ఞ కలుగుటచేతనునిద్రించినవాడే లేచియున్నాడు, శబ్దోపి - శ్రుతియు, నిద్రించినవాడే లేచుచున్నా డను చున్నది. "త ఇహ వ్యాఘ్రో వా సింహెూ వా వరాహెూ వా కీటో వా పతఙ్గో వా దంశో వా మశకో వా యద్యద్ భవన్తి తదాభవన్తి" (ఛాం.6-10-2) యద్యద్ భవన్తి తదాతదా భవన్తి। శ్రుతిలో తదా అని యున్నది. శ్రుతప్రకాశికలో



ఆవిర్భూతస్వరూపః; "తద్యత్రైతస్సుషుప్తః (ఛాం. 8-11) ఇతి సుషుప్తం ప్రకృత్య, 'నాహ ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాతి, 'అయమహమస్మీతి, నో ఏవేమాని భూతాని; వినాశమేవాపీతో భవతి; నాహమత్ర భోగ్యం పశ్యామి" ఇతి వచనాత్। ముక్తస్య చ, పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే ... స తత్ర పర్యేతి జక్షత్ క్రీడనన రమమాణః" (ఛాం.8-12-3) "స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి" (ఛాం.7-25-2) "సర్వం హి పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః" (ఛాం.7-26-2) ఇతి సర్వజ్ఞత్వాది శ్రూయతే। అతః సుషుప్తః సంసరన్నేవ ఆయస్తసర్వకరణో జ్ఞానభోగాద్యశక్త విశ్రమస్థానం

---

తథా అని వ్యాఖ్యానింపబడి యున్నది. 'తత్ ఆభవన్తి అని పదచ్ఛేదము చేయవలెను. కనుక అతః యథా తథా శబ్దఘటనేన ఫలితార్థమిదం' అని భావప్రకాశికలో నున్నది. (నిద్రించిన జీవుడు వ్యాఘ్రశరీరమును గలవానిగా నిద్రించినచో పులిగనే లేచును. సింహముగా నున్నచో సింహముగనే లేచును) అని శ్రుతి చెప్పుచున్నది. కనుక నిద్రించినవాడే లేచుచున్నాడు. విధయశ్చ- నిద్రించినవాడు ముక్తుడగుచున్నాడు అనినచో మోక్షార్థము ఉపాసనము చేయవలెను అని విధించిన వాక్యములు అర్థములేనివగును. కనుక కూడ నిద్రించినవాడే లేచుచున్నాడు.

'సదా సోమ్య తదా సంపన్నో భవతి' అని నిద్రాసమయములో సచ్ఛబ్దవాచ్యుడైన పరమాత్మవద్దకు చేరి యున్నాడని శ్రుతి చెప్పినను, ఆ సంపత్తి సర్వోపాధివినిర్ముక్తమైన ఆవిర్భావరూపముకాదు. అనగా, పుణ్యాపాపరూప సర్వకర్మబంధములనుండి విడివడి అపహతపాప్మత్వాది గుణాష్టకావిర్భావము కాదు. సుషుప్తిదశలో జ్ఞానసంకోచమే ఉన్నది. దీనిని వివరించుచు చెప్పుచున్నారు - 'తద్యత్ర ఏతత్ సుషుప్తః' అని నిద్రించువానిని గురించి చెప్పుట ఆరంభించి "నాహఖలు అయం ఏవం సంప్రతి ఆత్మానం జానాతి, 'అయం అహం అస్మీతి' నో ఏవ ఇమాని భూతాని; వినాశమేవ అపీతో భవతి; నాహం అత్ర భోగ్యం పశ్యామి॥ (ఛాం.8-11-2) నిద్రించుచున్నవాడు తనను గురించి యథావత్తుగా ఏమియు తెలుసుకొనలేదు. నిద్రించుచున్నపుడు ఏ సుఖమును, భోగ్యమును చూడలేదు. వినాశమే అనుభవించెను జ్ఞానసంకోచమునే పొందుచున్నాడు. అనగా సుషుప్తిలో సర్వప్రవృత్తిశూన్యత్వము, జ్ఞానసంకోచమే చెప్పబడినవి. ముక్తునిగురించి 'పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణ అభినిష్పద్యతే స తత్ర పర్యేతి, జక్షత్ క్రీడన్ రమమాణః (పరంజ్యోతిని పొంది స్వస్వరూపాపత్తిని పొందుచున్నాడు. ముక్తుడు అచ్చట సన్తోషముగా ఆడుచునున్నాడు) స స్వరాడ్భవతి (అకర్మవశ్యునిగా అగుచున్నాడు)। స సర్వేషు లోకేషు కామచారో భవతి (ముక్తుడు సమస్తలోకములయందును ఇష్టసంచారమును చేయుచున్నాడు) సర్వం హ పశ్యః పశ్యతి సర్వం ఆప్నోతి సర్వశః'(ముక్తుడు సర్వజ్ఞుడై సమస్తమును అక్కడనుండే చూచుచున్నాడు. తలంచిన వాటినన్నంటిని పొందుచున్నాడు) అని ముక్తునికి సర్వజ్ఞత్వాదులు వచ్చునట్లు శ్రుతులు చెప్పుచున్నవి. కనుక, సుషుప్తునికి సమస్తేంద్రియములును వదలిపోయినందున జ్ఞానభోగాదులను అనుభవించుటకు శక్తిలేనివాడై సంసారములో నుండియే విశ్రామస్థానముగా పరమాత్మను పొంది అలసటను తీర్చుకొని సుఖదుఃఖానుభవమునకై తిరిగి లేచుచున్నాడు.

స్వాపదశలో చెప్పబడినట్టి 'న కఞ్చన పాప్మానం స్పృశతి' అనుటచే పాపకర్మానుష్ఠానాశక్తి యనునది చెప్పబడినది. సుఖదుఃఖములను అనుభవించకనే పరమాత్మవద్ద సంపత్తిని పొందుచున్నాడు. సతి సంపత్తి అనునది శరీరేంద్రియాధిష్ఠాతయైవాటిని నియమింపకనే - అనగా వ్యాపారాంతరములను చేయక బ్రహ్మమువద్ద స్థితిమాత్రము చెప్పుచున్నది.

॥ కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము ముగిసినది.

పరమాత్మానముపసంపద్యాశ్వస్తః పునర్భోగాయోత్తిష్ఠతి ॥9 ॥

॥ ఇతి కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణమ్ ॥ 3 ॥

## ॥ ముగ్ధాధికరణమ్ ॥ 3-2-4 ॥

### ॥ సి.సూ.॥ ముగ్ధేర్ధసమ్పత్తిః పరిశేషాత్ ॥ 3-2-10 ॥

ముగ్ధమధికృత్య చిన్త్యతే। కిమియం మూర్ఛా సుషుప్త్యాదిష్వన్యతమావస్థా, ఉతావస్థాన్తరమితి విశయే -

---

## ॥ ముగ్ధాధికరణము ॥ 3-2-4 ॥

**సంగతి:-** జ్ఞానసఙ్కోచము సుషుప్తి, మూర్ఛాదులలోకూడ తుల్యములేగనుక సుషుప్త్యవస్థా-విచారానన్తరము ముగ్ధావస్థనుగురించి విచారించుచున్నారు.

**విషయము:-** మూర్ఛావస్థను గురించినది.

**సంశయము:-** మూర్ఛ అనునది జాగ్రద్, స్వప్న, సుషుప్త్యాది అవస్థలలో దేనిలోనో ఒకదానిలో చేరినదా లేక వేరు అవస్థయా? అనగా సుషుప్తి మొదలగువాటిలో చేరని అవస్థయా అని సందేహము.

**సంశయము వచ్చుటకు కారణము:-** భేదాభేదాభ్యాం సంశయః- జ్ఞానసంకోచమునది సుషుప్త్యవస్థ యందును ఉండుటచే సుషుప్త్యవస్థలో చేర్చవచ్చునేమోనని అనిపించుచున్నది. మూర్ఛనిమిత్తము, ఆకార వైరూప్యములను చూచినచో సుషుప్త్యాద్యవస్థలలో చేరదనియు వేరు అవస్థయని చెప్పవలెనోయేమోననితోచు చున్నది. వీటిలో యుక్తియుక్తమైన పక్షమేది అని నిర్ణయించుటకు శక్తిలేనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥ ముగ్ధే అర్ధసమ్పత్తిః పరిశేషాత్ ॥ 3-2-10 ॥

**సూత్రార్థము:-** **ముగ్ధే**= మూర్ఛ చెందిన మనుష్యుని సంగతి, **అర్థ సంపత్తిః**= (మరణముయొక్క) సగభాగమనే స్థితి యగును. **పరిశేషాత్**= (ఇంద్రియములు మొదలైనవి అన్ని పనులని పూర్తిచేసి అలసటచే మేలుకొనుటయో, నిద్రించుటయో, కలగనుటయో కాదు. శవములు లేవు గనుక, మరణావస్థ కాదు. కనుక, మరణముయొక్క సగభాగమనే స్థితి) మిగిలియుండుటచేత.

**పూర్వపక్షము:-** సుషుప్త్యాద్యన్యతరావస్థలో మూర్ఛాశబ్దప్రయోగము ఉపపన్నమే గనుక అవస్థాన్తర-కల్పనమందు ప్రమాణము ఏమియు కనబడనందున అన్యతమావస్థయందు సుషుప్తి-జాగ్రత్- స్వప్న-మరణాద్యవస్థలలో ఏదో ఒకదానిలో చేరినదిగానే గ్రహించవలెను.

**సిద్ధాంతము:-** ముగ్ధే అర్ధసమ్పత్తిః ఇతి- ముగ్ధే= మూర్ఛను పొందిన పురుషునివిషయములో ఏ అవస్థ కనబడుచున్నదో, సా = ఆ అవస్థ మరణావస్థయొక్క భాగమగును. కనుక, ముగ్ధావస్థయనునది స్వాపాదులలో చేరదు. ఎందుకనగా, పరిశేషాత్=వేరుమార్గము లేనందున. అనగా, జాగ్రదవస్థ, స్వప్న, సుషుప్తి మరణాద్యవస్థలలో మూర్ఛావస్థను చేర్చుట సాధ్యము కాదుగనుక మూర్ఛావస్థను వేరైనదిగనే గ్రహించవలెను. దీనిని వివరించుచున్నారు. మూర్ఛ అనునది జ్ఞానములేనందున స్వప్నజాగ్రదవస్థలలో చేరినది కాదు. నిమిత్తము మారినందునను, ఆకారమందు మార్పు ఉండుటచేతను సుషుప్తిలోనో, మరణములోనో చేర్చుటకును కుదరదు. అనగా సుషుప్తియందువలె జ్ఞానసంకోచమున్నను. నిద్రకు కారణము నిమిత్తము అన్ని ఇంద్రియములును ఎల్లప్పుడును పనిచేయుచుండుటచే అలసిపోయి విశ్రమించుటయే.



సుషుప్త్యాదీనామన్యతమావస్థాయామేవ మూర్ఛాప్రసిద్ధ్యుపపత్తేః అవస్థాన్తరకల్పనే ప్రమాణాభావాదన్యతమావస్థేతి ప్రాప్తే – ఉచ్యతే – ముగ్ధేర్ధసమ్పత్తిః ఇతి। ముగ్ధే పురుషే యా తస్యావస్థా, సా మరణాయార్ధసమ్పత్తిః। కుతః? పరిశేషాత్। న తావత్ స్వప్నజాగరౌ, జ్ఞానాభావాత్; నిమిత్తవైరూప్యాదాకారవైరూప్యాచ్చ న సుషుప్తిమరణే। నిమిత్తం హి మూర్ఛాయా అభిఘాతాదిః। పారిశేష్యాత్ మరణాయార్ధసంపత్తిమూర్ఛా। మరణం హి సర్వప్రాణదేహసంబంధోపరితః; సూక్ష్మప్రాణదేహసంబంధావస్థితి మూర్ఛా ॥ 10॥

॥ ఇతి ముగ్ధాధికరణమ్ ॥ 3-2-4 ॥

## ॥ ఉభయలిఙ్గాధికరణమ్ ॥ 3-2-5 ॥

### ॥సి.సూ.॥ న స్థానతోऽపి పరస్యోభయలిఙ్గం సర్వత్ర హి ॥ 3-2-11 ॥

దోషదర్శనాద్వైరాగ్యోదయాయ జీవస్యావస్థావిశేషా నిరూపితాః। ఇదానీం బ్రహ్మప్రాప్తితృష్ణాజననాయ ప్రాప్యస్య

---

మూర్ఛకు నిమిత్తము - అభిఘాతాదులు అనగా దెబ్బ తినుట, అత్యన్తానిష్టవిషయమునుఎదురుచూడని సమయములో వినుట మొదలైనవి. మూర్ఛకును మరణమునకును ఆకారవైరూప్యము ఉన్నది గనుక, మరణావస్థలో మూర్ఛను చేర్చుట కుదరదు. మరణావస్థలో అన్ని ప్రాణములయొక్క ఉపరతి ఏర్పడుచున్నది. మూర్ఛావస్థలో సూక్ష్మమైన ప్రాణసంబంధము దేహమందు ఉండుటను గమనించుచున్నాము. కనుక, ఆకారవైరూప్యముండుటచే మరణావస్థలో మూర్ఛావస్థ చేరదు. సుషుప్తిసమయమందు ఊపిరి అధికముగానుండుటయు గమనించు చున్నాము. మూర్ఛాకాలమందు అతిసూక్ష్మమైన ప్రాణవాయు-సంచారము ఉన్నది. మరణకాలమందు కొంచెముకూడ ప్రాణసంచారములేదని ఆకారవైరూప్యము కనబడుటచే పరిశేషాత్ మూర్ఛ అనునది వేరు అవస్థ. జాగ్రదాద్యవస్థలలో చేరదు. 10

## ॥ ఉభయలిఙ్గాధికరణము ॥ 3-2-5 ॥

**సంగతి:-** ప్రాప్యేతరమందు- పరమాత్మతప్ప ఇతరములలో, వైతృష్ణ్యమ్=వైరాగ్యము కలుగుటకు జీవాత్మకు జాగ్రత్, స్వప్న, సుషుప్తి, మూర్ఛావస్థలకు కారణమైన ఆయా అవస్థల శరీర సంబంధముచే ఆయా అవస్థలలో కలుగు ఫలానుభవము విశదముగా నిరూపింపబడినది. ఇప్పుడు బ్రహ్మప్రాప్తిలో ఆశ కలుగుటకు పరమాత్మ జాగ్రదాది అవస్థలకు కారణమైన జీవాధిష్ఠితశరీరములో అంతర్యామిగా నున్నను, శరీరసంబంధమును పొందియున్నను, భగవానునికి ఆయా శరీరములతో సంబంధముచే కలుగగల సుఖదుఃఖాది అపురుషార్థసంబంధలేశాభావమును, కల్యాణగుణయోగమును నిరూపణము చేయుటకు ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది.

ఉభయలింగపాదములో స్వప్నసుషుప్తులను విచారించుటకు కారణము పరమాత్మకు వివిధము, విచిత్రము అయిన స్వప్నపదార్థస్రష్టృత్వగుణవిశేషము, సుషుప్తిస్థానమైయున్నాడను కల్యాణగుణమును చెప్పబడుటచే స్వప్నసుషుప్తులను గురించి, ఈ పాదమందు విచారించుట సంగతమే యగునని వెనుకనే వివరించితిమి. సుషుప్తినిరూపణసాపేక్షమగుటచే ఈ పాదములో మూర్ఛావస్థనుగురించియు విచారించవలసి వచ్చినది. భాష్యమందున్న సుషుప్త్యాది స్థానేషు అను పదములకు సుషుప్త్యాద్యవస్థలలో అని అర్థము. ఆరభతే అను పదమునకు సూత్రకారః అని చేర్చుకొనవలెను.

**బ్రహ్మణో నిర్దోషత్వకల్యాణగుణాత్మకత్వప్రతిపాదనాయారభతే। సంబంధమాపాదయన్త్యపురుషార్థజననాని భవన్తీతి, దేహయోగాద్వా (శారీ.3-2-5) ఇత్యత్రోక్తమ్। తచ్చ దేహసంబంధస్య అపురుషార్థత్వేన భవతి; ఇతరథా కర్మాణ్యేవ దుఃఖం జనయిష్యన్తి; కిం దేహసంబంధేన? అతోఽకర్మవశ్యత్వే సత్యపి నానావిధాశుచిదేహసంబంధోఽపురుషార్థ ఏవ; అతః తన్నియమనార్థం స్వేచ్ఛయా తత్ప్రవేశేఽప్యపురుషార్థ సంబంధోఽవర్జనీయః, పూయశోణితాదిమజ్జనం హిస్వేచ్ఛాకారిత మప్యపురుషార్థ ఏవ। అతో యద్యపి జగదేకకారణం సర్వజ్ఞత్వాది కల్యాణగుణాకరం చ బ్రహ్మ– తథాపి, "యః పృథివ్యాం తిష్ఠన్" "యశ్చక్షుషి తిష్ఠన్", "యో రేతసి తిష్ఠన్", "య ఆత్మని తిష్ఠన్" (బృ.మాధ్యం. 6-7) ఇత్యాదివచనాత్ తత్రతత్రావస్థితస్య**

---

**విషయము:-** పరమాత్మయొక్క నిరస్తనిఖిలదోషత్వ, కల్యాణగుణాకరత్వలక్షణ ఉభయ-లింగత్వమును గురించి విచారించుచున్నారు.

**సంశయము:-** సుషుప్త్యాదిస్థానములలో నున్న జీవునికి ఆయా శరీరములయందు ఉన్నందున ఏయే దోషములు చెప్పబడినవో, ఆయా దోషములు తత్తదన్తర్యామియైయున్న పరమాత్మకు ఉండునా? ఉండవా అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** సంధ్యాధికరణములో "దేహయోగాత్ వాసోఽపి (3-2-5) అను సూత్రములో దేహసంబంధమాత్రముచేతనే జ్ఞానసంకోచము కలుగుచున్నది అని చెప్పుటచే శరీరసంబంధ ప్రయుక్తముగా పరమాత్మకును దోషమువచ్చునని చెప్పవలెనుగదా! జీవాత్మకు కర్మసంబంధముచే శరీరసంబంధము కలుగుచున్నది. పరమాత్మకు స్వేచ్ఛచే శరీరసంబంధమేర్పడుచున్నది. కనుక శరీరసంబంధ మాత్రముచే తత్ప్రయుక్తమైన దోషములు చెప్పుట సరికాదని తోచుచున్నది. ఈ పక్షములలో ఏ పక్షము యుక్తియుక్తమో నిర్ధారణముచేయు సాధ్యముకానివానికి సంశయము కలుగుచున్నది.

### ॥ సి.సూ.॥ న స్థానతోఽపి పరస్య ఉభయలిఙ్గం సర్వత్ర హి ॥ 3-2-11 ॥

సూత్రార్థము:- **స్థానతోఽపి=** (పృథివి, ఆత్మ మొదలగు బ్రహ్మశరీరములైన)స్థానములతో, **పరస్య న=** పరమపురుషునికి (హేయతలు) లేవు. **సర్వత్ర=** అన్ని శ్రుతులయందును, స్మృతులయందును, **ఉభయలిఙ్గం హి=** (బ్రహ్మమునకు, సమస్తహేయగుణములు లేకపోవుటయు, సమస్తకల్యాణగుణములును ఉండుటయు) రెండు వేరువేరు చిహ్నములను గలవాడనిగదా చెప్పబడుచున్నది.

**పూర్వపక్షము:-** జాగరాద్యవస్థ శరీరసంబంధప్రయుక్తముగా ఆయా దోషములు జీవునికివలెనే పరమాత్మకు కూడ సంభవించును.

అయ్యా! 'సంభోగప్రాప్తిః ఇతిచేత్ న వైశేష్యాత్'' (శారీ.1-2-8) అను సూత్రములో ఉపాసకుని అనుగ్రహించుటకు పరమాత్మ ఉపాసకుని హృదయపుండరీకమందు వేంచేసియున్నాడన్నచో హృదయాన్తర్వర్తి యైన జీవునికి వలె పరమాత్మకును సుఖదుఃఖోపభోగప్రాప్తి అనగా సుఖదుఃఖములను అనుభవించవలసి వచ్చునుగదా! అని ఆక్షేపింపగా, అది సరికాదు. వైశేష్యాత్ - శరీరమందు జీవాత్మ యుండుటకు కారణము వేరు. పరమాత్మ యుండుటకు కారణము వేరు. జీవాత్మ వెనుకటి జన్మములలో చేసిన కర్మఫలములను అనుభవించుటకు శరీరసంబంధమును పొందుచున్నాడు. పరమాత్మ ఉపాసకుని అనుగ్రహించుటకు తన ఇచ్ఛచేత శరీరమందు ప్రవేశించుచున్నాడు. కనుక, శరీరాంతర్వర్తిత్వమాత్రముచేత సుఖదుఃఖానుభవప్రాప్తి



**తత్తత్సంబంధరూపాపురుషార్థాః సన్తి– ఇతి ॥**

**ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే– న స్థానతోఽపి పరస్య – ఇతి। న పృథివ్యాత్మాదిస్థానతోఽపి పరస్య బ్రహ్మణః అపురుషార్థగన్ధః**

---

ఉండునని చెప్పుటకు వీలు లేదని చెప్పబడినది. 'స్థిత్యదనాభ్యాం చ'(శారీ.1-3-6) అను సూత్రములో

ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే ।

తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్ అన్యః అభిచాకశీతి॥ (ముండ.3-1-1)

(శరీరమను ఒక వృక్షముపై రెండు పక్షులు - జీవపరమాత్మలు ఉన్నవి. జీవాత్మకు కర్మజ్ఞానములు రెండు రెక్కలు; పరమాత్మకు నిత్యవిభూతి, లీలావిభూతి అని రెండు రెక్కలు ఉన్నవి. సయుజౌ- అపహతపాప్మత్వాది సమానమైన కల్యాణగుణములను గలవారు ఇద్దరును. సఖాయౌ - ఒకరినొకరు వదలియుండలేనివారు. వీరిలో ఒకడు - జీవాత్మ కర్మఫలములను బాగుగా అనుభవించుచున్నాడు. మరియొకడు (పరమాత్మ) కర్మఫలములను అనుభవించక ప్రకాశించుచున్నాడు)అను దీనిని ఆక్షేపించుటకు పూర్వమే పరిహారము చెప్పియుండుటచే తిరిగి ఆక్షేపించు ప్రసక్తియే లేదే! స్వామీ! మీరు చెప్పునది సత్యమే. అయినను పుణ్యాపాపకర్మలు శరీరసంబంధమును కలిగించి, అపురుషార్థ ఉద్బాధకములగుచున్నవని దేహయోగాద్వా అను సూత్రములో చెప్పిరి. అట్టి దేహసంబంధము అపురుషార్థమగుచున్నది. లేనిచో కర్మలే ప్రత్యక్షముగా దుఃఖజనకములు కావలసివచ్చును. కర్మలు దేహముద్వారా దుఃఖమును కలిగించుచున్నవని చెప్పుట అట్లుండనిండు. దానిచే ఏమిలాభము అన్నచో చెప్పుచున్నాను వినుడు- ద్వారభూతమైనదియే సాక్షాత్తు అపురుషార్థమునకు కారణమగుచున్నది. దీనికి ఒక ఉదాహరణమును చెప్పుచున్నాను. ఒక రాజుయొక్క కోపము వధమునకు కారణమైనను, వధము కత్తిచే నరుకబడుటద్వారా కలుగుటచే, ద్వారభూత ఖడ్గప్రహారమునకు వధమును గురించి సాక్షాత్తు హేతుత్వము ఎట్లు చెప్పబడుచున్నదో, అట్లే ఇచ్చటకూడ ద్వారభూతమైన శరీరమునకే సాక్షాత్ అపురుషార్థహేతుత్వము చెప్పబడుచున్నది. కనుక అకర్మవశ్యునిగా ఉన్నను, పలువిధములైన అశుచిదేహసంబంధము అపురుషార్థమే యగును. అందుచే శరీరాంతర్వర్తియైన జీవాత్మను నియమించుటకు తన ఇచ్ఛచేత అంతఃప్రవేశము చేసినను వస్తుస్వభావాయత్తమైన అపురుషార్థ-సంబంధము వదలలేనిదే యగును. స్వేచ్ఛచేత మూత్రము ప్రవహించు మురికి కాలవలో గెంతినను అపురుషార్థసంబంధము (దుర్వాసన) ఎట్లు అనుభవించియే తీరవలసినదిగా నున్నదో, అదేవిధముగా అపురుషార్థసంబంధము వచ్చియే తీరును. ఒకడు స్వేచ్ఛగా తన మెడను నరుకుకొనినచో మరణము సంభవించదా యేమి? యద్యపి పరమాత్మ జగత్కారణభూతుడు, సర్వజ్ఞుడు, సత్యసంకల్పుడు, సకలకల్యాణగుణాకరుడే. తథాపి- అయినను, "యః పృథివ్యాం తిష్ఠన్'', "య ఆత్మని తిష్ఠన్'', 'యః చక్షుషి తిష్ఠన్', 'యో రేతసి తిష్ఠన్' (పృథివిలోపలనున్నాడు, ఆత్మలోపల నున్నాడు, కంటిలో నున్నాడు, రేతస్సులో నున్నాడు) ఇత్యాది శ్రుతివాక్యములు ఆయా వస్తువు ప్రతిదానిలోను ఉన్నాడు అని చెప్పుటచేత ఆయా వస్తుసంబంధప్రయుక్తదోషము వదలలేనిదే యగును.

**సిద్ధాంతము:-** 'న స్థానతోపి పరస్య ఇతి' పృథివ్యాదిస్థానములలో నున్నను, న- పరబ్రహ్మమునకు అపురుషార్థసంబంధము సంభవించుట లేదు. ఎందుచేతననగా, ఉభయలింగం సర్వత్ర హి - శ్రుతిస్మృతులు ఉభయలింగము - నిరస్తనిఖిలదోషత్వ, కల్యాణగుణాకరత్వలక్షణోపేతము అనిగదా చెప్పుచున్నవి. తథా

**సంభవతి। కుతః? ఉభయలిఙ్గం సర్వత్ర హి - యతః సర్వత్ర శ్రుతిస్మృతిషు పరం బ్రహ్మ ఉభయలిఙ్గమ్ ఉభయలక్షణ మభిధీయతే; నిరస్తనిఖిల దోషత్వ కల్యాణగుణాకరత్వలక్షణోపేతమిత్యర్థః। "అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోऽపిపాసః సత్యకామః సత్యసఙ్కల్పః "(ఛాం.8-1-5) "సమస్తకల్యాణగుణాత్మకోऽసౌ స్వశక్తిలేశోద్ధృత భూతసర్గః.....**

---

హి- అపహతపాప్మ విజరో విమృత్యుః విశోకః విజిఘత్సః అపిపాసః సత్యకామః సత్యసఙ్కల్పః' (ఛాం.8-1-5) ( పాపములు లేనివాడు, ముసలితనము, మరణము, శోకము, ఆకలి, దాహము మొదలైన దోషములు లేనివాడు. సత్యకామసత్యసంకల్పత్వమను కల్యాణగుణములను గలవాడు) అని సమస్తహేయప్రత్యనీకుడై సమస్తకల్యాణగుణగణుడై- ఉభయలింగములు గలవాడై పరబ్రహ్మము ఉన్నదని శ్రుతి చెప్పుచున్నది. నిర్దోషత్వశ్రుతివలె కల్యాణగుణాకరత్వశ్రుతియు దోషశంకానిరాసనోపయోగిని. కల్యాణగుణానాం దోషప్రతిపక్షరూపత్వాత్ "సమస్తకల్యాణగుణాత్మకోసౌ। స్వశక్తిలేశోధృతభూతవర్గః॥ తేజోబలైశ్వర్యమహావబోధ సువీర్య శక్త్యాదిగుణైకరాశిః॥ పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయః సన్తి పరావరేశే"(వి.పు. 6-5-84,85) (ఈ భగవానుడు సమస్తకల్యాణగుణములు గలవాడు, తేజస్సు బలము, ఐశ్వర్యము, జ్ఞానము, వీర్యము, శక్తి మొదలైన గుణములకు స్థానమైనవాడు. పరులుగా చెప్పబడువారికిని ఈశ్వరుడైన బ్రహ్మమునకు క్లేశాదులు ఏమియును లేవు) "సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమంపదమ్" (వి.పు.1-22-53) (ఇచ్చట పదశబ్దము పద్యత ఇతి పదం అను వ్యుత్పత్తిచే దివ్యాత్మస్వరూపమును చెప్పుచున్నది. విష్ణువు అను పేరుగల పరమప్రాప్యము చెప్పబడుచున్నది. అందు అవిద్యాస్మితారాగద్వేషాభినివేశాః క్లేశాః (యోగసూ.2-3)(అవిద్య, అస్మిత (అహంకారము), రాగము, ద్వేషము, అభినివేశరూపములైన పంచక్లేశములు లేవు అనుచున్నారు. అవిద్య యనగా అనిత్యమును నిత్యముగను, అనాత్మను ఆత్మగను, భావించుట. అస్మిత అనగా దృగ్దర్శనశక్తయోః ఏకాత్మతేవాస్మితా(యోగసూ.2-6) (పురుషుడు అన్తఃకరణముతో కలిసి ఒకటిగా నుండుటవలె భావించుట అస్మిత. చూచునట్టి ఆత్మయైన పురుషుడు అనాత్మయైన అంతఃకరణమందు నేను - అనగా ఆత్మ చూచుటకు సాధనము తానే అని అభిమానించుట. చూచుటకు సాధనము అంతఃకరణము. ఇది అహంకారము, బుద్ధి, చిత్తము, మనస్సు అని నాలుగు విధములు. వీటిలో అహంకారము మూలము. చిత్తమనునది వెనుక అనుభవించినదానిని తలచునది. మనస్సు అనునది ప్రకృతవిషయములను తెలుసుకొనునది. బుద్ధి అనునది అవివేకము కలిగి సందేహము వచ్చినచో తీర్మానము చేయునది. ఆత్మ ఎల్లప్పుడును పరిణామము లేనిది. అంతఃకరణము ఎల్లప్పుడును పరిణమించుచునేయుండునది. ఆత్మ చేతనము అంతఃకరణము అనాత్మ, జడము. మనము కోపము, దుఃఖము సంతోషము మొదలైన అనుభవములను పొందునపుడు నేను కోపిని, నేను దుఃఖిని, నేను సంతోషిని అని చెప్పునపుడు అంతఃకరణముతోచేరి మనను చెప్పుచున్నాము, తలంచుచున్నాము. ఆత్మయు, అంతఃకరణమును సంబంధించినచో విషయముల అనుభవము కలుగును. రాగము- వెనుక అనుభవించిన సుఖమును తలుచుకొనుటచే సుఖమందుగాని సుఖసాధనమందుగాని కలుగు ఆశను రాగమని చెప్పుదురు. ద్వేషము- వెనుక అనుభవించిన దుఃఖమును తలుచుకొనుటచే దుఃఖమందుగాని దుఃఖసాధనమందుగాని కలుగు భయముగాని, అసహ్యముగాని ద్వేషము అనబడును. అభినివేశము- స్వభావమై వాసనారూపముగా వర్తమానమై



**తేజోబలైశ్వర్యమహావబోధసువీర్యశక్త్యాదిగుణైకరాశిః। పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయః సన్తి పరావరేశే" (వి.పు. 6-5-84), "సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్" (వి.పు.1-22-53) ఇత్యాది శ్రుతిస్మృతిభ్యః ఉభయ లక్షణం హి బ్రహ్మ అవగతమ్॥ 11 ॥**

### ॥సి.సూ. ॥ భేదాదితి చేన్న ప్రత్యేకమతద్వచనాత్ ॥ 3-2-12 ॥

**యథా జీవస్య ప్రజాపతివాక్యావగతాపహతపాప్మత్వాద్యుభయలిఙ్గస్యాపి దేవాదిదేహయోగరూపావస్థాభేదా దపురుషార్థయోగః, తథా అన్తర్యామిణః పరస్యాపి స్వతోऽపహతపాప్మత్వాద్యుభయలిఙ్గస్య తత్తద్దేవాదిశరీరయోగరూపావస్థా- భేదాదపురుషార్థయోగోవర్జనీయ ఇతి చేత్- తన్న; ప్రత్యేకమతద్వచనాత్ "యః పృథివ్యాం తిష్ఠన్....య ఆత్మని తిష్ఠన్" (బృ.మాధ్యం.6-7) ఇత్యాదిషు ప్రతిపర్యాయమ్ - "స త ఆత్మాన్తర్యామ్యమృతః" ఇత్యన్తర్యామిణోऽమృతత్వవచనేన తత్రతత్ర స్వేచ్ఛయా నియమనం కుర్వతః తత్తత్సంబంధప్రయుక్తాపురుషార్థ ప్రతిషేధాత్। జీవస్య తు తత్స్వరూపం తిరోహితమితి**

---

సాధారణమనుష్యునియందును విద్వాంసులయందును, స్థిరముగా నుండునదియైన ఒక పట్టు. ఈ విధమైన క్లేశములు భగవత్స్వరూపమందు లేవందురు. ఆదిపదముచే పుణ్యాపాపరూపకర్మమును, జాతి ఆయుస్, భోగరూపములైన దాని విభాగములును వాసనారూప ఆశయము, వివక్షితములు. "క్లేశకర్మవిభాగాశయైః అపరామృష్టః పురుషవిశేషః ఈశ్వరః" (యోగ.1-24) అనిగదా యోగసూత్రము చెప్పుచున్నది). ఇట్టి శ్రుతి స్మృతులచే ఉభయలింగముగా బ్రహ్మము తెలియుచున్నది. 11.

### ॥సి.సూ.॥ భేదాత్ ఇతిచేత్ న ప్రత్యేక మతద్వచనాత్ ॥ 3-2-12 ॥

**సూత్రార్థము:-** **భేదాత్**=(జీవునికి అపహతపాప్మత్వాది లక్షణములున్నను, ఆయా శరీర సంబంధములచే దోషమున్నట్లు అపహతపాప్మత్వాదులు గల పరమాత్మకు శరీరసంబంధము అను) అవస్థాభేదముచే (దోషము ఉండవచ్చును), **ఇతి చేత్**= అనినచో, **న**= (దోషములు పరమాత్మకు) లేవు. **ప్రత్యేకం**= (శరీర సంబంధమును చెప్పు ప్రతి ఒకవాక్యములోను, **అతద్వచనాత్**=(పరమాత్మ) దోషములు లేనివాడని చెప్పుటచే.

అయ్యా! జీవాత్మకు అపహతపాప్మత్వాదిగుణములుస్వభావసిద్ధముగా నున్నవని శ్రుతి చెప్పుచున్నది. అందుచే జీవాత్మయు, ఉభయలింగములుగలదని తెలియుచున్నది. అయినను దేవాది దేహసంబంధ రూపావస్థాభేదముచేత అపురుషార్థసంబంధము జీవాత్మకు ఎట్లు ఏర్పడుచున్నదో అదేవిధముగా అంతర్యామిగా నున్న పరమాత్మకును స్వతః అపహతపాప్మత్వాది ఉభయలింగస్య ఆయా దేవాదిదేహసంబంధ ప్రయుక్తమైన అవస్థాభేదముచే అపురుషార్థసంబంధము వదలుటకు సాధ్యముకానిది. అపహతపాప్మత్వాదులు జీవునికి శుద్ధ స్వరూపమందు లేదా ముగ్ధదశలో ఉన్నట్లుగా అవస్థాభేదముతో నిర్వహించుచున్నట్లు పరమాత్మకు ఉభయ లింగత్వము శరీరసంబంధములేనిదశలోనని నిర్వహించవచ్చును. అట్లు చెప్పినచో, అట్లు ఆక్షేపించుట సరికాదు. ప్రత్యేకము అతద్వచనాత్ - "యః పృథివ్యాం తిష్ఠన్", 'య ఆత్మని తిష్ఠన్' ఇత్యాదివాక్యములలో ప్రతి ఒక్కవాక్యమందును "స తే ఆత్మా అన్తర్యామి అమృతః" అని అంతర్యామికి అమృతత్వము చెప్పబడినందున ఆయా వస్తువులలో స్వేచ్ఛచే ప్రవేశించి నియమనము చేయు భగవానునికి ఆయా వస్తుసంబంధమైన అపురుషార్థము నిషేధింపబడియున్నది. అమృతశబ్దము ఏదో ఒకసారి మాత్రము చెప్పబడియున్నందున నిత్యత్వపరముగా

"పరాభిధ్యానాత్తు తిరోహితమ్" (3-2-4) ఇత్యత్రోక్తమ్॥

నను స్వేచ్ఛయా కుర్వతోఽపి తత్తద్వస్తుస్వభావాయత్త అపురుషార్థసంబంధోఽవర్జనీయ ఇత్యుక్తమ్ ॥ నైతద్యుక్తమ్। న హ్యచిద్వస్త్వపి స్వభావతోఽపురుషార్థస్వరూపమ్; కర్మవశ్యానాం తు కర్మస్వభావానుగుణ్యేన పరమపురుషసంకల్పాదేకమేవ వస్తు కాలభేదేన పురుషభేదేన చ సుఖాయ దుఃఖాయ చ భవతి । వస్తుస్వరూపప్రయుక్తే తు తాద్రూప్యే, సర్వం సర్వదా సర్వస్య సుఖాయైవ దుఃఖాయైవ వా స్యాత్ । న చైవం దృశ్యతే । తథా చోక్తమ్ "నరకస్వర్గసంజ్ఞే వై పాపపుణ్యే ద్విజోత్తమ । వస్త్వేకమేవ దుఃఖాయ సుఖాయేర్ష్యాగమాయ చ। కోపాయ చ యతః, తస్మాద్వస్తు వస్త్వాత్మకం కుతః। తదేవ ప్రీతయే భూత్వా

అర్థమును గ్రహించవచ్చును. మరలమరల చెప్పబడుటచేత ప్రతిసారియు చెప్పబడిన ఆయా వస్తువులలోనుండు దోషవిశేషసంబంధము భగవానునకు లేదు అనునదే అమృతశబ్దము యొక్క అర్థమనియు చెప్పవలెను.

స్వామీ! జీవునికి ఉభయలింగత్వము శ్రుతిలో చెప్పబడియు, అతడికి ఎట్లు అపురుషార్థసంబంధము చెప్పబడుచున్నది? అన్నచో, జీవాత్మయొక్క స్వాభావికమైన కల్యాణరూపము పరమాత్మసంకల్పముచే తిరోహితమగుచున్నది - కప్పబడుచున్నది అని 'పరాభిధ్యానాత్తు తిరోహితం''(3-2-4) అను సూత్రములో చెప్పియున్నారు. తిరోహితమైనది శ్రుతిసిద్ధము. "అథ తస్య భయం భవతి'' అని, "మత్తః స్మృతిః జ్ఞానమ్ అపోహనం చ'' వీటిచే జీవునికి చెప్పబడిన ఉభయలింగత్వశ్రుతియొక్క అర్థమును సంకోచించి చెప్పవలెను అని వచ్చుచున్నది. పరమాత్మకు నియంత ఎవరును లేనందున అతడి విషయమైన ఉభయలింగశ్రుతిని సంకోచింపనవసరము లేదు.

అయ్యా! తనయిచ్ఛచేత పూయశోణితాదులలో మునిగినను ఆయా వస్తుస్వభావముచే అపురుషార్థసంబంధము వదలసాధ్యముకానిది అని వెనుకనే చెప్పియున్నాము. అది యుక్తము కాదు వివరించి చెప్పుదును- 'నహి ఇతి'- క్షేత్రజ్ఞునికిమాత్రము అపురుషార్థసంబంధము ఔపాధికమనుటకు వీలులేదు. అచేతనమునకును అపురుషార్థసంబంధము స్వభావప్రయుక్తము కాదని అపిశబ్దముయొక్క తాత్పర్యము. అచిద్వస్తువును, స్వభావముచేతనే అపురుషార్థస్వరూపము కాదు. కర్మవశ్యులయొక్క కర్మస్వభావానుగుణముగా పరమపురుషసంకల్పముచే ఒక వస్తువు ఒకనికి ఒకసమయములో సుఖముకొరకగును. అదే వస్తువు అతడికే వేరొక సమయములో దుఃఖముకొరకు అగుచున్నది. పురుషభేదేన ఒక్కొక్కవిధముగా నుండుట చూచుచున్నాము. కనుక అపురుషార్థమనునది వస్తుస్వభావప్రయుక్తము కాదు అని నిశ్చయించవలెను. వస్తుస్వరూపప్రయుక్తముగనే అపురుషార్థము వచ్చుచున్నదన్నచో ఒక వస్తువు అన్నికాలములలోను అందరికిని సుఖముకొరకో, దుఃఖముకొరకో కావలెను. అట్లున్న వస్తువేదియును కనబడుట లేదు. అగ్ని హేమంతఋతువులో సుఖముగా నుండును. వసంతఋతువులో అదే అగ్ని తాపమును కలిగించుట చూచుచున్నాము. ఒకే వస్తువు తనది అన్నచో దాని నాశమందు దుఃఖము కలుగుచున్నది. దానిచే ఆ వస్తువుయొక్క నాశము దుఃఖకరమగుచున్నది. అదే వస్తువు ఇతరులకు చెందినదైనపుడు దాని నాశమందు దుఃఖము కలుగుట లేదు. వీటిని మనము ప్రత్యక్షముగా చూచుచున్నాము. ఒకే వస్తువునకు విరుద్ధములైన రెండు విధములైన స్వభావాన్వయము ఉపపన్నము కానేరదు. ఈవిషయమును మనము కల్పించుటలేదు. విష్ణుపురాణమందు ఇది స్పష్టముగా చెప్పబడి యున్నది -

శ్లో. "నరకస్వర్గసంజ్ఞే వై పాపపుణ్యే ద్విజోత్తమ ।
వస్త్వేకమేవ దుఃఖాయ సుఖాయేర్ష్యాగమాయ చ॥



పునర్దుఃఖాయ జాయతే। తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే। తస్మాత్ దుఃఖాత్మకం నాస్తి న కించిత్ సుఖాత్మకమ్ (వి.పు. 2-6, 46,47,48) ఇతి। అతో జీవస్య కర్మవశ్యత్వాత్ తత్తత్కర్మానుగుణ్యేన తత్తద్వస్తుసంబంధ ఏవాపురుషార్థస్స్యాత్; పరస్య తు బ్రహ్మణః స్వాధీనస్య స ఏవ సంబంధః తత్తద్విచిత్రనియమనరూపలీలారసాయైవ స్యాత్ ॥ 12 ॥

॥సి.సూ.॥ అపిచైవమేకే ॥ 3-2-13 ॥

అపిచ ఏకే శాఖినః ఏకస్మిన్నేవ దేహసంయోగే జీవస్యాపురుషార్థమ్, పరస్య తు తదభావం నియమనరూపైశ్వర్యాయత్త దీప్తియోగం చ స్వశబ్దేనాధీయతే, "ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యో అభిచాకశీతి" (ముం.3-1-1) ఇతి ॥ 13 ॥

కోపాయ చ యతః, తస్మాద్వస్తు వస్త్వాత్మకం కుతః?।
తదేవ ప్రీతయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే ॥
తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే।
తస్మాత్ దుఃఖాత్మకం నాస్తి న కించిత్ సుఖాత్మకమ్ (వి.పు. 2-6, 46,47,48)

(పాపము చేసినవారికి దాని ఫలముగా రాగల నరకము ఇచ్చుట పాపము అనబడును. పుణ్యము చేసినవారికి దాని ఫలముగా వచ్చు స్వర్గము ఇచ్చుట పుణ్యము అనబడును. ఒకే వస్తువు కాలభేదముచేత సుఖదుఃఖములకు ఈర్ష్య కలుగుటకు కారణమగుచున్నది. ఏది కోపము కలుగుటకు కారణమగుచున్నదో, అదియే వేరొక సమయములో ప్రసాదకారణమగుచున్నది. అందుచే ఒక వస్తువు అపురుషార్థముగనే యుండును అని ఎట్లు చెప్పగలము? ఒక వస్తువే మొదట ప్రీతికారకమై పిదప వేరొకసమయములో దుఃఖమును కలిగించుటకు కారణమగుచున్నది. ఒకప్పుడు కోపమునకు కారణమగుచున్నది. వేరొక సమయమున ప్రసాదమునకు (అనుగ్రహమునకు) కారణమగుచున్నది. కనుక, ఏ ఒక్క వస్తువును ఎల్లప్పుడును దుఃఖరూపముగనే యుండుననియో, సుఖరూపముగనే యుండుననియో చెప్పుటకు సాధ్యము కాదు. కనుక జీవాత్మ కర్మపరవశముగా నున్నందున వారివారి కర్మానుగుణముగా ఆయా వస్తువుల సంబంధమే అపురుషార్థమగుచున్నది. స్వతంత్రుడైన పరమపురుషునికి ఆయావస్తుసంబంధములు విచిత్రనియమరూప లీలారసముకొరకే యగుచుండును. స్వాధీనుడైనవాడు తనకుతానే అపురుషార్థమును కలిగించుకొనుచున్నాడు అనునది కుదరదు గనుక, ఈశ్వరునికి ఈ వస్తువులు లీలోపకరణతయా పురుషార్థముగా నగుచున్నవని తెలియుచున్నది. 12

॥సి.సూ.॥ అపి చైవమేకే ॥ 3-2-13 ॥

**సూత్రార్థము:-** **అపి చ**= అంతేగాక, **ఏకే**=ఒకే శాఖకు చెందినవారు, **ఏవం** =ఈవిధముగా చెప్పుచున్నారు.

- (ముండకోపనిషత్తులో) ఒకే శరీరములో జీవపరమాత్మలు ఉన్నను, జీవునికి అపురుషార్థత్వమును, పరబ్రహ్మమునకు అపురుషార్థసంబంధాభావమును, జీవాత్మను నియమించుట యను ఐశ్వర్యయోగముచే నిరతిశయదీప్తియోగమును, చెప్పుచున్నారు.

శ్లో. ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే ।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యో అభిచాకశీతి॥'' (ముం.3-1-1)

ఇచ్చట స్వశబ్దముచే వెనుకటి సూత్రములో అస్పష్టార్థవ్యాఖ్యేయమైన శ్రుతి చెప్పబడినది. ఈ సూత్రములో స్పష్టార్థ శ్రుతి చెప్పబడినది. అభిహితః అను అభిప్రాయముచేత "స్వశబ్దేన అధీయతే' అని ప్రసాదించిరి.(13)

అథ స్యాత్ - "అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" (ఛాం,6-3-2) ఇతి బ్రహ్మాత్మకజీవానుప్రవేశపూర్వకం నామరూపవ్యాకరణమితి బ్రహ్మణోఽపి తదాత్మభూతస్య దేవమనుష్యాదిరూపత్వం తన్నామభాక్త్వం చాస్తి। తతశ్చ "బ్రాహ్మణో యజేత" ఇత్యాది విధినిషేధశాస్త్రగోచరత్వేన కర్మవశ్యత్వమవర్జనీయమితి - తత్రాహ-

**॥సి.సూ.॥ అరూపవదేవ హి తత్ ప్రధానత్వాత్ ॥ 3-2-14 ॥**

దేవాదిశరీరానుప్రవేశే తేనతేన రూపేణ యుక్తమప్యరూపవదేవ తత్ - బ్రహ్మ రూపరహితతుల్యమేవ। జీవవత్ శరీరిత్వనిబన్ధనం కర్మవశ్యత్వమస్య న విద్యత ఇత్యర్థః । కుత? నిర్వాహకత్వేన ప్రధానత్వాత్ । "ఆకాశో వై నామ నామరూపయోర్నిర్వహితా తే యదన్తరా తద్బ్రహ్మ॥ (ఛా.8-14-1) ఇతి సర్వానుప్రవేశేపి నామరూపకార్యాస్పర్శేన

స్వామీ! 'అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అని బ్రహ్మాత్మక జీవానుప్రవేశ పూర్వకముగా నామరూపవ్యాకరణము చేయబడుచున్నది. ఇట్లైనచో అంతర్యామియైన బ్రహ్మమునకును దేవమనుష్యాదిరూపత్వము, తన్నామభాక్త్వమును ఉన్నవని గ్రహించవలెను. దానిచే "బ్రాహ్మణో యజేత - బ్రాహ్మణుడు యాగము చేయవలెను", "బ్రాహ్మణః న సురాం పిబేత్ - బ్రాహ్మణుడు కల్లు త్రాగకూడదు" ఇత్యాది విధినిషేధవాక్యములకు గోచరమగుట - విషయమగుటచే కర్మసంబంధము తప్పక వదలుటకు సాధ్యముకానిదగును. అనగా కర్మవశ్యత్వము పరమాత్మకును సంభవించును అని తాత్పర్యము. ఈ ఆక్షేపమునకు తరువాతి సూత్రములో సమాధానము ప్రసాదించుచున్నారు.

**॥ సి.సూ.॥ అరూపవదేవ హి తత్ ప్రధానత్వాత్ ॥ 3-2-14 ॥**

**సూత్రార్థము:-** ***తత్***= ఆ బ్రహ్మము, **అరూపవదేవ హి**= రూపము లేనట్లున్నదియే గదా! (ఎందువలన అనగా), **ప్రధానత్వాత్**= (ఇతరపదార్థములను )నిర్వహించునది గనుక.

అయ్యా! భగవానునికి శరీరానుప్రవేశము ఉన్నను, ఆ శరీరముతో కలసియున్నను, ఆ బ్రహ్మము రూపరహితమే - శరీరములేనిదే. అనగా, జీవునికివలె శరీరత్వప్రయుక్త కర్మవశ్యత్వము పరమాత్మకు లేదు అని అర్థము. ఎందుచేతననగా, నిర్వాహకత్వముచేత ప్రధానత్వము భగవానునికి ఉండుటచేత "ఆకాశో వై" అని ఆరంభించి చెప్పబోవు శ్రుతిలో నిర్వాహకత్వముచే ప్రధానముగా చెప్పబోవుటతో "నిర్వాహకత్వేన ప్రధానత్వాత్" అనుచున్నారు. "ఆకాశో వై నామ నామరూపయోః నిర్వహితా తే యదన్తరా తత్ బ్రహ్మ" (ఛాం.8-14-1) (శ్రుతులలో ఆకాశమని ప్రసిద్ధమైన భగవానుడు నామరూప(నామము- మనుష్యుడు, దేవత ఇత్యాది పేరులు, రూపము-మనుష్యాదిశరీరములు)నిర్వహణమునకు కర్త. నామరూపములమధ్యను ఉండి వాటిచేత స్పృశింపబడనివాడు ఎవడో అతడే బ్రహ్మము)అని సమస్తవస్తువులలోను అనుప్రవేశించి యున్నను, నామరూపకార్యసంబంధములు లేనివాడై నామరూపనిర్వహణత్వము- నిర్వోఢృత్వము బ్రహ్మమునకు శ్రుతి చెప్పుచున్నది.

స్వామీ! పృథివి, ఆత్మ మొదలైనవాటిని శరీరముగా గలవానిగా నుండుటచే వాటికి అన్తర్యామి అని చెప్పుచునే ఆ బ్రహ్మము అరూపవత్- శరీరములేనిది అని ఎట్లు చెప్పుచున్నారు? అనగా రూపసంబంధము లేదని దేనివలన చెప్పుచున్నారు? అని ప్రశ్నయొక్క తాత్పర్యము.

అయ్యా! చెప్పుచున్నాను వినుడు- జీవాత్మ ఆయాశరీరసంబంధముచే కలుగు సుఖదుఃఖములను



నామరూపయోర్నిర్వోఢృత్వమేవ బ్రహ్మణః ప్రతిపాదయతి । నను తచ్ఛరీరకత్వేన తదన్తర్యామిత్వే కథమరూపవదితి రూపసంబంధరహిత తుల్యత్వముచ్యతే? ఇత్థమ్- యథా జీవస్య తత్తజ్జన్యసుఖదుఃఖభావత్వేన తత్తద్రూపసంబంధః, తథా తదభావాత్ పరస్యారూపవత్త్వమ్ । విధినిషేధశాస్త్రాణ్యపి కర్మవశ్యమేవాధికుర్వన్తి। తస్మాదరూపతుల్యమేవ పరంబ్రహ్మ ।

అనుభవించుటచే ఆయా శరీరసంబంధములు ఎట్లు చెప్పబడుచున్నవో, అటువంటి సుఖదుఃఖానుభవితృత్వము అంతర్యామికిలేనందున పరమాత్మ అరూపవత్తు- శరీరములేకపోవుటకు తుల్యమే అనుచున్నాము.

నను - దీనిచే సుఖదుఃఖముల అస్పర్శము చెప్పబడుచున్నదే తప్ప నియమేన అస్పర్శము చెప్పబడలేదు. ఈవిధమైనచో, "బ్రాహ్మణో యజేత" అన్నప్పుడు బ్రాహ్మణశబ్దము తదన్తర్యామి పరమాత్మపర్యన్తము చెప్పుటలేదు అన్నచో ఆ వాక్యమునకర్థమేమి? అనగా సమాధానము చెప్పుచున్నాను వినుడు - శబ్దములు నిష్కర్షకశబ్దములు, అనిష్కర్షకశబ్దములు అని రెండువిధములు. వాటిలో నిష్కర్షక శబ్దములు విశేషణమాత్రము చెప్పునవి. గోత్వశరీరాది శబ్దములవంటివి. అనిష్కర్షక శబ్దములు విశేషణవిశిష్టవిశేష్యవాచి శబ్దములు. శుక్లత్వాది శబ్దములు. నిష్కర్షకశబ్దములు తిరిగి నియతనిష్కర్షకములనియు, వైవక్షికనిష్కర్షకములు అని రెండు విధములు. వాటిలో నియతనిష్కర్షములు గోత్వజాత్యాది శబ్దములు. వైవక్షికనిష్కర్షకములు వివక్షానుగుణముగా విశేషణవిశిష్టమును, విశేషణమాత్రతను, చెప్పు శుక్లాది శబ్దములు. శుక్లశబ్దము శుక్లః పటః ఇత్యాదులు విశేష్యపర్యన్తవివక్షలో శుక్లరూపవిశిష్టమును చెప్పుచున్నవి. విశేషణమాత్రవివక్షలో పటస్య శుక్లం ఇత్యాది విశేషణపర్యన్తత్వవివక్షలో అవి తద్విశిష్టజీవవిశిష్టపరమాత్మపర్యంతము చెప్పునవి. విశేషణమాత్రవివక్షలో ఏ విశేషణము వివక్షితమో, అంతవరకుమాత్రమే చెప్పును. తథా చ దేవ శబ్దము (దేవరూపాకృతివివక్షలో దేవమాత్రతను), దేవత్వవిశిష్టపిండమాత్రవివక్షలో. దేవరూప శరీరమును పిండవిశిష్టజీవవివక్షలో అట్టి జీవుని చెప్పుచున్నట్లు ఇచ్చట బ్రాహ్మణాదిరూపవైవక్షికనిష్కర్షక శబ్దములు వివక్షచేత జీవరూపవిశేషణమాత్రపరములు గనుక అనన్వయముచేత దోషము లేదు అని భావము.

శుక్లశబ్దముయొక్క గుణిపర్యన్తాభిధానస్వారస్యమందుకూడ, పటస్య శుక్లః అనే వాక్యమందు అర్థానుపపత్తిచేత శుక్లశబ్దము ఎట్లు ధర్మమాత్రపరమో, అట్లే బ్రాహ్మణో యజేత అనే వాక్యమందును అర్థానుపపత్తిచే జీవమాత్రపర్యంతత్వము ఆశ్రయించుచున్నదని అర్థము. అట్లే యస్య పృథివీ శరీరం ఇత్యాదివాక్యములలో కూడ కనబడుచున్నదని భావము. యథా బ్రాహ్మణాది శబ్దానాం బ్రహ్మపర్యన్తత్వేపి, బ్రాహ్మణః శుక్లః ఇతివత్ విశేషణభూత జీవమాత్రే కర్మవశ్యత్వాన్వయాత్ బ్రహ్మణః సద్వారకం కర్మవశ్యత్వమితి। ఏతదుక్తం భవతి - ప్రకారవాచి శబ్దములు ప్రకారిపర్యంతము చెప్పును అను న్యాయము ప్రకారము, బ్రాహ్మణశబ్దము తదంతర్యామిపరమాత్మపర్యంతము చెప్పును అన్నది నిజమే. అయినను, పటస్య శుక్లః - పటముయొక్క తెల్లదనము అన్నప్పుడు అర్థానుపపత్తిచే తెలుపురంగును మాత్రమే ఎట్లు చెప్పుచున్నదో, అట్లే బ్రాహ్మణో యజేత అన్నపుడు అర్థానుపపత్తిచేత పరమాత్మ కర్మవశ్యుడు కానందున విధినిషేధశాస్త్రములు అతడిని కట్టుబాటు చేయలేనందున బ్రాహ్మణశరీరకజీవునిమాత్రమే కట్టుబాటు చేయును అని నిశ్చయించుచున్నాము. పటస్య శుక్లః అనునదివలె యస్య పృథివీ శరీరమ్ అనియున్నదానిని గమనించుడు. లేక బ్రాహ్మణాది శబ్దములు తదంతర్యామి బ్రహ్మపర్యంతము చెప్పునవిగాయున్నను, బ్రాహ్మణః శుక్లః - బ్రాహ్మణుడు

**తతశ్చాన్తర్యామిరూపేణావస్థితమపి బ్రహ్మ నిరస్తనిఖిలదోషత్వకల్యాణగుణాకరత్వరూపోభయలిఙ్గమేవ॥**

**నను చ "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై.ఆన.1-1) ఇత్యాదిభిర్నిర్విశేషప్రకాశైకస్వరూపబ్రహ్మోవగమ్యతే। అన్యత్తు సర్వజ్ఞత్వసత్యసంకల్పత్వజగత్కారణత్వసర్వాన్తరాత్మత్వ- సత్యకామత్వాదికం "నేతినేతి" (బృ. 4-3-6) ఇత్యాదిభిః ప్రతిషిధ్యమానత్వేన మిథ్యాభూతమిత్యవగన్తవ్యమ్; తత్ కథం కల్యాణగుణాకరత్వనిరస్తనిఖిలదోషత్వరూపోభయలింగత్వం బ్రహ్మణ ఇతి – అత ఆహ–**

**॥ సి.సూ.॥ ప్రకాశవచ్చావైయర్థ్యాత్ ॥3-2-15 ॥**

**యథా సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ (తై.ఆనం.1-1) ఇత్యాదివాక్యావైయర్థ్యాత్ ప్రకాశస్వరూపత్వం బ్రహ్మణోఽభ్యుపగమ్యతే– తథా సత్యసఙ్కల్పత్వసర్వజ్ఞత్వజగత్కారణత్వసర్వాత్మకత్వనిరస్తనిఖిలావిద్యాదిదోషత్వాద్యభిధాయి**

---

తెలుపు అన్నపుడు తెల్లరంగు అనునది జీవునివిషయములో ఎట్లు సంబంధించక కేవలశరీరమునకు మాత్రమే సంబంధించుచున్నదో, అట్లే కర్మవశ్యత్వము విశేషణభూతజీవమాత్రమందు అన్వయించును గనుక, బ్రహ్మమునకు కర్మవశ్యత్వము సాక్షాత్తు లేదు. జీవద్వారకమే యని తాత్పర్యము. కనుక, పరమాత్మ అరూపతుల్యమేవ - శరీరసంబంధము లేనిదానివంటిదే యగును. అందుచే పరమాత్మ అంతర్యామిరూపేణ శరీరసంబంధమును పొందియున్నను సమస్తదోషరహితత్వ కల్యాణగుణత్వరూపమైన ఉభయలింగమే.

అద్వైతులు చెప్పు ఆక్షేపము:- సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' ఇత్యాది వాక్యములచే నిర్విశేషప్రకాశైక స్వరూపము బ్రహ్మ అనునది తెలియుచున్నది. దీనిని వివరించి చెప్పుచున్నాను. జ్ఞానమాత్రస్వరూపమునకు సంకల్పాశ్రయత్వము ఎట్లు కుదురును? జ్ఞాతకేగదా తదాశ్రయత్వము సంభవించును! జ్ఞాత అహంకారరూప మైన (గ్రంథిస్థమైన) అంతఃకరణమే గదా! కనుక నిర్విశేషప్రకాశైకస్వరూపము బ్రహ్మము సత్యజ్ఞానాది గుణనిషేధము అర్థాత్ సిద్ధించుచున్నది. శ్రుతియే గుణములు లేవని నిషేధించుటయు కనబడుచున్నది. ఒకచోట సర్వజ్ఞత్వసత్యసంకల్పత్వజగత్కారణత్వసర్వాన్తరాత్మత్వ సత్యకామత్వాదులను చెప్పి, వాటిని నేతి నేతి- లేదు లేదు అని నిషేధించియుండుటచే ఈ కల్యాణగుణములు మిథ్యాభూతములు అని తెలుసుకొన వలెను. ఇట్లుండగా, కల్యాణగుణాకరత్వనిరస్తనిఖిలదోషత్వరూపోభయలింగత్వము బ్రహ్మమునకు లక్షణముగా ఎట్లు చెప్పబడుచున్నది? ఈ ఆక్షేపమునకు సమాధానము తరువాతి సూత్రములో ప్రసాదించుచున్నారు -

**॥ సి.సూ॥ ప్రకాశవచ్చ అవైయర్థ్యాత్ ॥ 3-2-15 ॥**

***సూత్రార్థము:*** ***ప్రకాశవత్ చ*** =(బ్రహ్మము ప్రకాశస్వరూపమైనది అని చెప్పు వాక్యములు వ్యర్థము కాకుండుటకు) బ్రహ్మము ప్రకాశస్వరూపమైనది అని అంగీకరించిట్లు, ***అవైయర్థ్యాత్***= (బ్రహ్మము సకల కల్యాణగుణములను కలదిగను, అవిద్యాదిదోషరహితమనియు చెప్పు వాక్యములు) వ్యర్థము కాకుండుటకును (బ్రహ్మము ఉభయలింగమని గ్రహించి తీరవలెను)

అయ్యా! స్వయముగా జ్ఞానస్వరూపత్వము బ్రహ్మమునకు ఎందుకు ఒప్పుకొనవలెను అన్నచో, సత్యజ్ఞానాదివాక్యము వ్యర్థముగాకూడదు అనుటకు అనుచున్నారు. అట్లు సత్యసంకల్పత్వ-సర్వజ్ఞత్వ-జగత్కారణత్వ-సర్వాత్మకత్వ-నిరస్తనిఖిలావిద్యాదిదోషత్వాదులను చెప్పుచున్న వాక్యములు వ్యర్థము కాకుండుటకు బ్రహ్మము ఉభయలింగము అనియే చెప్పవలెను.



**వాక్యా వైయర్థ్యా దుభయలిఙ్గమేవ బ్రహ్మ॥15॥**

**॥ సి.సూ.॥ ఆహ చ తన్మాత్రమ్ ॥ 3-2-16 ॥**

**కిఞ్చ, "సత్యం జ్ఞానమనన్తం" (తై.ఆన.1-1) ఇత్యాదివాక్యం బ్రహ్మణః ప్రకాశస్వరూపతామాత్రం ప్రతిపాదయతి; నాన్యత్ సత్యసఙ్కల్పత్వాదికం వాక్యానతత్రావగతం నిషేధతి। "నేతి నేతి" (బృ.4-3-6) ఇతి చ నిషేధస్య విషయోనన్తరమేవ వక్ష్యతే ॥ 16 ॥**

**॥సి.సూ.॥ దర్శయతి చాథో అపి స్మర్యతే ॥ 3-2-17 ॥**

**దర్శయతి చ వేదాన్తగణః కల్యాణగుణాకరత్వం నిరస్తనిఖిలదోషత్వం , – "తమీశ్వరాణాం పరమం మహేశ్వరం**

---

అయ్యా! జ్ఞానస్య సర్వజ్ఞత్వాద్యయోగము సంబంధములేకపోవుట యనునది వ్యాప్తిచేత చెప్పుచున్నారా? అనగా జ్ఞానము అనునది ఒక గుణము. యత్ గుణభూతం తత్ గుణాన్తరాశ్రయం న భవతి అను వ్యాప్తిని చెప్పుచున్నచో, జ్ఞానస్వరూపముగా చెప్పబడు బ్రహ్మము కస్యచిత్ - మరియొక ద్రవ్యమునకు గుణముగా చెప్పినట్లగుచున్నది.

అయ్యా! శ్రుతి, బ్రహ్మమును ప్రధానముగా చెప్పుటచే దానిని ఒక వస్తువునకు గుణభూతముగా చెప్పుట సాధ్యముకాదు అన్నచో, -అనగా శ్రుతికి విరోధముగా మనము అర్థముచెప్పకూడదు అన్నచో, తర్హి - అప్పుడు, సత్యజ్ఞానాదిగుణములును శ్రుతిలో చెప్పబడియుండుటచేతనే వాటినికూడ అంగీకరించవలెను. ఈవిధముగా అంగీకరించినచో వ్యాప్తికి విరోధము లేదు. గుణభూతజ్ఞానమునకు గుణాద్యాశ్రయత్వము చెప్పినచోగదా మీరు చెప్పు వ్యాప్తికి భంగము కలుగును! మేము జ్ఞానమును ద్రవ్యముగాగదా చెప్పుచున్నాము. కనుక అది ఉపపన్నమే. 15.

**॥సి.సూ॥ ఆహ చ తన్మాత్రమ్ ॥ 3-2-16 ॥**

**సూత్రార్థము:- *తన్మాత్రం ఆహ చ*=** (సత్యం జ్ఞానం అని ఆరంభమగు వాక్యము) బ్రహ్మము ప్రకాశస్వరూపమని మాత్రమే చెప్పెను. (ఇతరశ్రుతులలో చెప్పబడిన కల్యాణగుణములను నిరసించ లేదు.)

సత్యం జ్ఞానం మొదలైన వాక్యము బ్రహ్మమునకు ప్రకాశ(జ్ఞాన)స్వరూపతామాత్రమును చెప్పుట లేదు, ఇతరసత్యసంకల్పత్వాది కల్యాణగుణములను నిషేధించుచున్నదిగదా! అన్నచో 'నేతినేతి' అని కల్యాణ గుణములను నిషేధించుటలేదు. అట్లైనచో దానికి విషయము మరియేమి?అనుదానిని వివరముగా చెప్పుచున్నాము. (16)

ఇట్లు వెనక రెండు సూత్రములచే ఆర్థనిషేధము జ్ఞానమాత్ర (ప్రకాశమాత్ర) స్వరూపము అనుటచే ఇతరగుణములు అర్థాత్ నిషేధింపబడినవియగుచున్నవి అను ఆక్షేపమునకు పరిహారముకూడ చెప్పబడినది. ఇక తాము ప్రసాదించిన పరిహారమునకు ప్రమాణములను చూపుచున్నారు.

**॥ సి.సూ.॥ దర్శయతి చ అథో అపి చ స్మర్యతే ॥ 3-2-17॥**

సూత్రార్థము:- ***అథో దర్శయతి చ***= వేదవాక్యములు పూర్తిగా (బ్రహ్మము ఉభయలిఙ్గమని) చెప్పుట చేయుచున్నవి, ***స్మర్యతే అపి***=స్మృతులలోకూడ ఈ విషయము ఘోషింపబడినది.

భగవానుడు సకలకల్యాణగుణాకరుడు, నిరస్తనిఖిలదోషగంధుడు అని వేదాంతవాక్యసమూహములు - ఉపనిషద్వాక్యసమూహములు చెప్పుచున్నవి. వేదాంతవాక్యగణము అనునది సూత్రములోనున్న అథో

**తం దైవతానాం పరమం చ దైవతమ్ । స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః । న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే। పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" (శ్వే.6-7-8) "యః సర్వజ్ఞః సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః" (ముం.1-1-9) "భీషాస్మాత్ వాతః పవతే భీషోదేతి సూర్యః "(తై.ఆనం.8-4), "సః ఏకో బ్రహ్మణ ఆనన్దః" (తై.ఆ.9-1) "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ । ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనేతి" (శ్వే.9-19), "నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నరఞ్జనమ్" ఇత్యాది॥ స్మర్యతే చ – "యో మామజ మనాదిం**

---

అను శబ్దమునకు అర్థము. అథో శబ్దః కార్త్స్న్యపరః - పూర్తిగా అని అర్థము. తథాహి - "తమీశ్వరాణాంపరమం మహేశ్వరం, తం దైవతానాం పరమం చ దైవతం, స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిత్ జనితా న చాధిపః । న తస్య కార్యం కరణం చ విద్యతే, న తత్సమశ్చాప్యధికశ్చ దృశ్యతే । పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ ॥'' (శ్వే.3-2-8) ఈశ్వరులలో ఉత్కృష్టమైన, పరుడైన ఈశ్వరుడై, దైవతములలో ఉన్నతోన్నతమైన దైవతమనియు అతడే జగత్కారణము, ఇంద్రియములను కరణములకు అధిపుడైన జీవునికిని అధిపుడు. అతడికి ఉత్పాదకుడో అతడికంటె పరమైనవాడో ఎవరును లేరు. ఆ భగవానునికి శరీరమో ఇంద్రియమో లేవు. అతడికి సమమైనవాడుగాని, అతడికంటె గొప్పవాడుగాని లేడు. అతడి శక్తి పరమైనదికూడ- ఉన్నతమైనదిగను, వివిధముగను ఉన్నదని శాస్త్రము చెప్పుచున్నది. "జ్ఞానబలాభ్యాం సహితా సృష్టిసంహారాది లక్షణాక్రియా - జ్ఞానబలక్రియా'' (జ్ఞానబలములతో కూడిన సృష్టిసంహారలక్షణమైన క్రియ జ్ఞానబలక్రియ అనబడుచున్నది. ఇది స్వభావసిద్ధమనియు, "యః సర్వజ్ఞః సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః'' (ముండక-1-1-10) సర్వవస్తు జ్ఞానమును గలవాడు- సర్వజ్ఞుడు, సర్వవిత్- ఆయా వస్తువులయొక్క జ్ఞానమును గలవాడు అని అర్థము. అనగా, స్వరూపముచేతను, ప్రకారముచేతను, సర్వవిషయజ్ఞానమును గలవాడు అని అర్థము. యస్య జ్ఞానమయం తపః - యస్య - బ్రహ్మణః - పరబ్రహ్మమునకు సంకల్పరూప జ్ఞానమును తప్ప జగత్స్రష్టుత్వోపయుక్త కర్మాన్తరము వేరొక ప్రయత్నము లేదని అర్థమనియు, "భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః'' (తై.ఆన.1-8-4) - మరుత్తు, అరణి పావకుడు త్రితచనాథ కాలుడు మొదలైనవారు అతడనిన భయముచే వారివారికి నిర్ణయించబడిన కార్యములను సరిగా చేయుచున్నారనియు, "స ఏకో బ్రహ్మణ ఆనన్దః'' అని బ్రహ్మానందముయొక్క ఒకభాగము ఏకదేశమనియు, "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ'' (తై.ఆన.9-1)- వాక్కునకు మనమునకు భగవానుని ఆనందగుణము ఇంత అని పరిచ్ఛేదించి చెప్పుటకు సాధ్యముకాలేదు (ఆనందపు ఎల్లను చూడసాధ్యము కాక మనస్సు, వాక్కు వెనుకకు తిరిగినవి). ఇట్టి ఆనందగుణమును గలవాడు పరమాత్మ అని ఉపాసించుటచే బ్రహ్మోపాసనముచే అన్నివిధములైన కష్టములును సర్వవిధభయములును, నివర్తించుచున్నవని చెప్పు వాక్యములు భగవానునికి కల్యాణ-గుణాకరత్వమును చెప్పుచున్నవి. ఇకపైన చెప్పబోవు శ్రుతివాక్యమైన "నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరంజనం'' అనునది నిరస్తనిఖిలదోషత్వమును చెప్పుచున్నది. (నిష్కలం- నిరవయవము, అనగా అవయవములు లేకపోవుట. నిష్క్రియం- కృతకృత్యం, శాన్తం- అశనయాపిపాసో శోకమోహౌ జరామృత్యు అని చెప్పబడు ఊర్మిషట్కరహితము. నిరవద్యం- ఆశ్రితులవిషయమందు పరాఙ్ముఖునిగా ఉన్నాడు అను దోషము లేనివాడు, నిరంజనమ్ - అసంగస్వభావుడు)



**చ వేత్తి లోకమహేశ్వరమ్" (గీ. 10-3), "విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్" (గీ.10-42), "మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాః చరమ్॥ హేతునాఽనేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే" (గీ. 9-10), "ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః। యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః" (గీ.15-17), "సర్వజ్ఞః సర్వకృత్ సర్వశక్తిజ్ఞానబలద్ధిమాన్ । అన్యూనశ్చాప్యవృద్ధిశ్చ స్వాధీనోఽనాదిమాన్ వశీ॥ క్లమతన్ద్రీభయక్రోధకామాదిభిరసంయుతః । నిరవద్యః పరః ప్రాప్తేర్నిరధిష్ఠోఽక్షరః క్రమః" (వి.పు.5-1-47-48) ఇత్యాది॥**

---

శ్లో. యో మామజ మనాదిం చ వేత్తి యోగమహేశ్వరం ।
విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్॥
మయా అధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్॥
హేతునాఽనేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే ॥
ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః॥
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః॥
యో మామజ మనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ ॥ (గీ.10,9,15అ-42, 10, 15)

( 1- మనుష్యులలో ఎవడు నన్ను ఇతరులతో సమానమైనవాడు అను మోహములేక, జన్మలేనివానిగను, ఆదిరహితుడుగను, లోకమునకు అశ్వరులుగానున్నవారికిని ఈశ్వరునిగను తెలుసుకొనుచున్నాడో అనియు, 2- సమస్తచేతనాచేతనములను వస్తువులయొక్క స్వరూప, స్థితి,ప్రవృత్తులు అన్నియు నా సంకల్పాధీనములే. నాయొక్క సంకల్పాధీనముకాక నడవదు. నాయొక్క ప్రభావకోటిలో ఇక భాగముచే సమస్తమును నా వశముచేసుకొని యుందును., 3- వెనుక చెప్పబడిన క్షరాక్షరశబ్దములచే చెప్పబడిన బద్ధముక్తజీవులకంటె వేరైనవాడు ఉత్తమమైన పురుషుడు. శ్రుతులు అతడిని పరమాత్మయని చెప్పుచున్నవి. ఎందుకనగా - లోకత్రయ మావిశ్య బిభర్తి- లోక్యత ఇతి లోకః - ప్రమాణములతో తెలియబడు అచేతనము, అచేతనసంబంధమున్న బద్ధజీవుడు, అచేతనసంబంధము లేని ముక్తజీవుడు అనునవి లోకత్రయశబ్దముచే చెప్పబడుచున్నవి. ఈ మూడింటిలో ఆత్మగా ప్రవేశించి, వాటిని ధరించుచుండుటచేతను, వాటిని నియమించుచుండుటచేతను పరమాత్మ ఉత్తమపురుషుడు అనబడుచున్నాడు.) అనియు,

సర్వజ్ఞః సర్వకృత్ సర్వశక్తిజ్ఞానబలద్ధిమాన్ ।
అన్యూనశ్చాప్యవృద్ధిశ్చ స్వాధీనో నాదిమాన్ వశీ॥
క్లమతన్ద్రీభయక్రోధకామాదిభిరసంయుతః ।
నిరవద్యః పరః ప్రాప్తేర్నిరధిష్ఠోఽక్షరః క్రమః'' (వి.పు.5-1-47-48)

భగవానుడు సమస్తమును తెలసినవానిగను, సమస్తమును సృష్టించుచున్నవానిగను సామాన్యవిశేష జ్ఞానము గలవానిగను, బలము, శక్తిమొదలైనవాటినిగలవానిగను ఉన్నాడు. సర్వకార్యరూపునిగానున్నను, కార్యదోషము లేనివాడై అచింత్యమైన ఈశ్వరభావమును గలవాడు అనుచున్నారు. అన్యూన అనుటచే వృద్ధిక్షయములు లేనివాడు, స్వాధీనుడు, ఉత్పత్తి లేనివాడు. వశీ-సకలజగన్నియంత, క్లమః-శ్రమము, తంద్రీ-బద్ధకము లేక ఆలస్యము, భయము, క్రోధము, కామము వీటితో సంబంధము లేనివాడు. అనగా, ఇటువంటి

అతః సర్వత్రావస్థితస్యాపి బ్రహ్మణః ఉభయలిఙ్గత్వాత్ తత్తత్స్థానప్రయుక్తా దోషా న పరంబ్రహ్మ స్పృశన్తి ॥ 17 ॥

**॥సి.సూ. ॥ అత ఏవ చోపమా సూర్యకాదివత్ ॥ 3-2-18 ॥**

యతో నానావిధేషు స్థానేషు స్థితస్యాపి పరస్య బ్రహ్మణో న తత్ప్రయుక్తదోషభాక్త్వమ్, అత ఏవ జలదర్పణాది ప్రతిబిమ్బితసూర్యాదివత్ పరమాత్మా తత్రతత్రావస్థితోపి నిర్దోష ఇతి శాస్త్రేషూపమా క్రియతే – “ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్। తథాత్మైకో హ్యనేకస్థో (స్తు) జలాధారేష్వివాంశుమాన్ ॥” (యాజ్ఞ.3-144) ఏక ఏవ హి భూతాత్మా

---

దోషములు లేనివాడు అని అర్థము. నిరవద్యుడు, నిర్మలుడు, నిరధిష్ఠః- నిరాధారుడు, పరః ప్రాప్తేః - ప్రాప్తేః పరః- దుష్ప్రాపుడు-పొందుటకు సాధ్యము కానివాడు అని అర్థము. క్రమః- అప్రతిబంధః- అడ్డులేని మహోత్సాహమును గలవాడు, (వృత్తి-సర్గ-దాయనేషు క్రమః అను పాణినిసూత్రమందు వృత్తిః- అప్రతిబంధః, సర్గః- ఉత్సాహః, దాయనమ్- స్ఫీతతా -ఇత్యాదర్శనాత్) అను ఇత్యాదిస్మృతులును బ్రహ్మమునకు కల్యాణగుణాకరత్వమును, నిర్దోషత్వమును చెప్పుచున్నవి. కనుక, సమస్తకార్యవస్తువులలోనును ఉన్నను, బ్రహ్మము ఉభయలింగమే. ఆయా స్థానప్రయుక్తములైన దోషములు పరబ్రహ్మమును స్పృశించవు. 17.

**॥సి.సూ.॥ అత ఏవ చ ఉపమా సూర్యకాదివత్ ॥ 3-2-18 ॥**

**సూత్రార్థము:-** ***అతః ఏవ***= అందువలననే, **సూర్యకాదివత్**= (నీటిలో ప్రతిఫలించు) సూర్యుడు ఆకాశము మొదలైనవి, **ఉపమా చ**= ఉపమానముగ (శాస్త్రములలో చూపబడినవి)

శ్లో. ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్ ।
తథాత్మైకో హ్యనేకస్థో జలాధారేష్వివాంశుమాన్ ॥
ఏక ఏవ హి భూతాత్మా భూతేభూతే వ్యవస్థితః ।
ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచన్ద్రవత్ ॥ (యాజ్ఞ.3-144)

ఆకాశమొకటే ఘటాద్యుపాధిభేదముచేత ఘటాకాశమని, పటాకాశమని ఇత్యాదిగా వేరువేరుగా ఎట్లు చెప్పబడుచున్నదో, తటాకాది జలాధారములలో ప్రతిబింబితమైన సూర్యుడు ఎట్లు కనబడుచున్నాడో, అట్లే పరమాత్మయు సమస్తవస్తువులలో నున్నప్పటికిని, ఒకటే స్వభావము గలవాడుగా నున్నాడు. అనగా, ఆకాశము ఎన్నో వస్తువులతో ఏవిధముగా సంబంధముగలదో, అదే విధముగా భగవానుడొక్కడే సమస్తవస్తువులలోను వాటిలో ప్రతిదానితో వేరువేరుగా సంబంధము కలవానిగా నున్నాడు. సూర్యుని ప్రతిబింబము జలాధారాదులలో కనబడుచున్నను, వాటిలోనున్న దోషము ఎట్లు సూర్యుని స్పృశించుటలేదో, ఆ విధముగనే భగవానుడు సర్వకార్యవర్గములలో (అంతర్యామిగా)నున్నను, వాటి దోషములచే స్పృశింపబడకనే యున్నాడు. అత ఏవ- అందుచేతనే, సూర్యకాదివత్-జల, దర్పణప్రతిబింబిత సూర్యవత్ -జలములు, దర్పణములు ఇత్యాదులలో కూడ ప్రతిబింబించిన సూర్యులవలె, పరమాత్మ ఆయా వస్తువులలో నున్నను, వాటివాటి దోషములచే స్పృశింపబడనివాడుగానున్నాడని చెప్పుటకు శాస్త్రమందు అనగా శ్రుతిలో ఆకాశ, సూర్య చంద్రాదులు ఉదాహరణముగా చూపబడియున్నారు. సూర్యకాదివత్ అనుపదములో ఆదిశబ్దముచే ఆకాశమును గ్రహించవలెను. కనుకనే ఆకాశమేకం అను శ్రుతిని ఎత్తుకొనిరి. సూర్యకాదివత్ అనినతరువాత సూత్రమందు ఇతి అను పదమును అధ్యాహరించుకొనవలెను. లేనిచో ఉపమాశబ్దము అన్వయించదు. సూర్యకాదివత్ ఇతి ఉచ్యమానా



భూతే వ్యవస్థితః ॥ ఏకధా బహుధా చైవం దృశ్యతే జలచన్ద్రవత్” (అమృతబిం.)ఇత్యాదిషు ॥18 ॥

అత్ర చోదయతి –

**॥.పూ.సూ.॥ అమ్బువదగ్రహణాత్తు న తథాత్వమ్॥ 3-2-19 ॥**

తుశబ్దశ్చోద్యం ద్యోతయతి। అమ్బువదితి సప్తమ్యన్తాత్ వతిః। అమ్బుదర్పణాదిషు యథా సూర్యముఖాదయో గృహ్యన్తే, న తథా పృథివ్యాదిషు స్థానేషు పరమాత్మా గృహ్యతే। అమ్బ్వాదిషు హి సూర్యాదయో భ్రాన్త్యా తత్రస్థా ఇవ గృహ్యన్తే; న పరమార్థతస్తత్రస్థాః। ఇహ తు “యః పృథివ్యాం తిష్ఠన్.... యోప్సు తిష్ఠన్....య ఆత్మని తిష్ఠన్” (బృ.మాధ్యం.6-7) ఇత్యేవ

---

ఉపమా ఇత్యర్థః ॥ 18.

ఈ విధముగా చెప్పబడిన సిద్ధాంతమును ఆక్షేపించుచున్నారు -

**॥ పూ.సూ.॥ అమ్బువదగ్రహణాత్తు న తథాత్వమ్ ॥ 3-2-19॥**

సూత్రములోనున్న తుశబ్దము వెనుక చెయ్యబడిన నిర్ణయముపై ఆక్షేపమును చూపుచున్నది. అంబువత్ అనునది సప్తమ్యంతమందు వతిప్రత్యయము వచ్చి ‘తత్ర తస్యేవ’ అను సూత్రముచేత అమ్బువత్ అని వచ్చినది. కనుక అంబుని అని సప్తమీవిభక్తినే ఇచ్చట గ్రహించవలెను.

స్వామీ! జలమందును దర్పణము మొదలైనవాటియందును సూర్యాదులు భ్రాన్తిచే వాటియందున్నట్లు గ్రహింపబడుచున్నవి. పృథివ్యాదులయందుపరమాత్మ యథార్థముగనే నుండుటచే, భ్రాంతిచేత ఆయాస్థలములలో ఉన్నట్లు గ్రహింపబడలేదు. అనగా, యథా - ఎట్లు జలములో లేని సూర్యాదులు జలములో నున్నట్లు గ్రహింపబడుచున్నారో, తథా- ఆవిధముగనే పృథివ్యాదులలో లేని బ్రహ్మము పృథివ్యాదులలో నున్నట్లు గ్రహింపబడనందున, అనగా యథార్థముగ బ్రహ్మమే అచ్చట నుండుటచే, సూర్యకాదివత్ నిర్దోషత్వరూపమైన సూర్యసాదృశ్యము కుదరదు అని సూత్రార్థము. ఇట్లు పృథివ్యాదులలో పరమాత్మ యథార్థముగనే నున్నాడు అన్నచో, జలాదులలో సంబంధించని సూర్యసాదృశ్యము కుదరదు గదా! కనుక సూర్యకాదులవలె బ్రహ్మముకూడ పృథివ్యాదివస్తువులతో సంబంధించుట లేదు అనియే చెప్పవలెను. ఆ సంబంధాభావము పృథివ్యాదులపరమార్థములు - మిథ్యాభూతములు - భ్రాన్తిపరికల్పితములు అని చెప్పుటయే సరియైనదగును అని నిశ్చయించుటచే జగన్మిథ్యాత్వసర్వగుణరహితత్వాదులు సిద్ధించుచున్నవని పూర్వపక్షి అభిప్రాయము.

అయ్యా ఈవిధముగానైనచో, సంబంధము లేదనియే ఇచ్చట వివక్షితము అని అనుచున్నవారైతే, సమస్తవస్తువులతోను సంబంధమున్న ఆకాశదృష్టాంతము ఎట్లు కుదురును? అన్నచో, సూర్యకాదివత్ అను వెనుకటి సూత్రములో ఆదిశబ్దముచేత చంద్రునే గ్రహించవలెను; ఆకాశమును గ్రహించకూడదనియే పూర్వపక్షియొక్క అభిప్రాయము. కనుకనే మొదట చెప్పబడిన ఆకాశమును వదలి చివరగా చెప్పబడిన అంశుమానుని దృష్టాంతముగా తీసుకొనినందున అసంబంధిత్వము - సంబంధము లేకపోవుటయే సూత్రకారులకు వివక్షితము అని తెలియుచున్నది అనుచున్నాడు పూర్వపక్షి.

“యః పృథివ్యాం తిష్ఠన్... యో అప్సు తిష్ఠన్.... య ఆత్మని తిష్ఠన్” ఇత్యాది వాక్యములచే యథార్థముగనే పరమాత్మ పృథివ్యాదులలో ఉన్నవాడని గ్రహింపబడుచున్నాడు. అతః సూర్యాదేః అమ్బుదర్పణాది ప్రయుక్త

మాదినా పరమార్థత ఏవ పరమాత్మా పృథివ్యాదిషు స్థితో గృహ్యతే। అతః సూర్యాదేరమ్బుదర్పణాదిప్రయుక్తదోషాననుషఙ్గః తత్రతత్ర స్థిత్యభావాదేవ। అతో న తథాత్వమ్ – దార్ష్టాన్తికస్యన దృష్టాన్తతుల్యత్వమిత్యర్థః॥ 19 ॥

పరిహరతి –

**॥సి.సూ. ॥ వృద్ధిహ్రాసభాక్త్వమన్తర్భావాదుభయసామఞ్జస్యాదేవం దర్శనాచ్చ ॥ 3-2-20 ॥**

పృథివ్యాదిస్థానాన్తర్భావాత్ స్థానినః పరస్య బ్రహ్మణః స్వరూపతో గుణతశ్చ పృథివ్యాదిస్థానగత వృద్ధిహ్రాసాది దోషభాక్త్వమాత్రం సూర్యాదిదృష్టాన్తేన నివర్త్యతే । కథమిదమవగమ్యతే? ఉభయసామఞ్జస్యాదేవమ్ – ఉభయ దృష్టాన్తసామఞ్జస్యాదేవమితి నిశ్చీయతే। "ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్", "జలాధారేష్వివాంశుమాన్"

---

దోషము సంభవించదు. ఆయా స్థలములలో సిద్ధ్యభావాదేవ - వాటిలో నిజముగ, లేనందుననే. అతో న తథాత్వమ్ - దార్ష్టాన్తికస్య న దృష్టాన్తతుల్యత్వం ఇత్యర్థః॥ 19.

వెనుక చెప్పబడిన ఆక్షేపమునకు పరిహారమును తరువాతి సూత్రములో ప్రసాదించుచున్నారు-

***॥సి.సూ.॥ వృద్ధిహ్రాసభాక్త్వమ్ అన్తర్భావాత్ ఉభయసామఞ్జస్యాత్ ఏవం దర్శనాచ్చ ॥ 3-2-20 ॥***

**సూత్రార్థము:-** **అన్తర్భావాత్=** (పృథివ్యాది స్థానముల)లోపలనే యుండుటచేత, **వృద్ధిహ్రాసభాక్త్వం=** (పృథివ్యాదిస్థానముల)వృద్ధిపొందుట, కుంచించుకొనుట ఇత్యాదిమార్పులను (బ్రహ్మముకూడ) కలిగియున్నదే (సూర్యదృష్టాంతములో నిరసింపబడుచున్నది), ***ఉభయసామఞ్జస్యాత్ ఏవం=*** రెండు దృష్టాంతములును తగియుండుటకు ఇట్లు (గ్రహించి తీరవలెను), ***దర్శనాత్ చ=*** (లోకమందు ఏకదేశదృష్టాంతము) కనబడుచున్నందున కూడ, (**న=** వెనుకటి పూర్వపక్షము అసంగతము)

వెనుక 'ఆహ చ తన్మాత్రం' అను సూత్రములో జ్ఞానమాత్రస్వరూపము అనుటచే జ్ఞానగుణకత్వమును నిషేధించెననియు, నిర్గుణత్వాదివాదము కల్యాణగుణత్వమును నిషేధించదనియు చెప్పిరి. ఇప్పుడు పృథివ్యాది స్థానములలోనున్నను,స్థానీయుడైన పరమాత్మకు స్వరూపముచేతను, గుణముచేతను, పృథివ్యాదిస్థానములలో నున్న వృద్ధిహ్రాసములు మాత్రము సూర్యాదిదృష్టాంతముచే నివర్తింపబడుచున్నవి. అనగా, తటాకాది జలాధారములు పెద్దవి, చిన్నవిగను మారుచున్నను, వాటిలో ప్రతిబింబించు సూర్యాదులకు ఎట్లు వృద్ధిహ్రాసాదులు లేవో, అట్లే పృథివ్యాదులలో నున్నను, వాటికి కలుగుచున్న వృద్ధిహ్రాసాదులు పరమాత్మకు లేవు అనియే సూర్యకాదిదృష్టాంతముచే చెప్పబడుచున్నది. ఇట్లు దేనిచే చెప్పుచున్నామందురా? ఉభయ సామంజస్యాదేవం నిశ్చీయతే। - ఆకాశసూర్యదృష్టాంతములు సమంజసములగుటకు ఈ విధముగా అర్థమును చెప్పవలెనని నిశ్చయింపబడుచున్నది. "ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్', జలాధారేష్వపివాంశుమాన్" అని దోషముతోకూడిన అనేకవస్తువులలో నిజముగాలేని సూర్యుని (రెండు) దృష్టాంతములలో చెప్పుట పరమాత్మకు పృథివ్యాదివస్తువులలోనున్న దోషములు లేవని స్పష్టము చేయుటకే ప్రతిపాద్యమని చెప్పిననే సమంజసమగుచున్నది. సర్వత్రస్థితియనునది అపరమార్థమన్నచో ఆకాశదృష్టాంతము కుదరదు. అన్నింటిలోను పరమార్థతః- యథార్థముగనే ఉన్నదన్నచో జలసూర్యాది దృష్టాంతము కుదరకపోవును. కనుక రెండు దృష్టాంతములకును అనుయాయి- తగినట్టుగా నుండు ఆకారము వృద్ధిహ్రాసభాక్త్వాది దోషాభావము స్వీకరింపతగినది. ఏవం అని సూత్రము చివరనున్న అంశము సమఞ్జసం భవతి అని పూర్తియగు భాష్య-



ఇతి దోషవస్త్వనేకేషు వస్తుషు వస్తుతోऽవస్థితస్యాకాశస్య, వస్తుతోऽనవస్థితస్యాంశుమతశ్చోభయస్య దృష్టాన్తస్యోపాదానం హి పరమాత్మనః పృథివ్యాదిగతదోషభాక్త్వనివర్తనమాత్రే ప్రతిపాద్యే సమఞ్జసం భవతి। ఘటకరకాదిషు తథా వృద్ధిహ్రాసభాక్షు పృథక్పృథక్ సంయుజ్యమానమప్యాకాశం వృద్ధిహ్రాసాదిదోషైర్న స్పృశ్యతే – యథా చ జలాధారేషు విషమేషు దృశ్యమానోऽంశుమాన్ తద్గతవృద్ధిహ్రాసాదిభిర్న స్పృశ్యతే – తథాऽయం పరమాత్మా పృథివ్యాదిషు నానాకారే ష్వచేతనేషు, చేతనేషు చ స్థితః తత్తద్గతవృద్ధిహ్రాసాదోషైరసంస్పృష్టః సర్వత్ర వర్తమానోప్యేక ఏవ– అస్పృష్టదోషగన్ధః కల్యాణగుణాకర ఏవ।

ఏతదుక్తం భవతి– యథా జలాదిషు వస్తుతోऽనవస్థితస్యాంశుమతో హేత్వాభావాత్ జలాదిదోషానభిష్వఙ్గః, తథా పృథివ్యాదిషు అవస్థితస్యాపి పరమాత్మనో దోషప్రత్యనీకాకారతయా దోషహేత్వభావాన్న దోషసంబంధః – ఇతి। దర్శనాచ్చ –

---

వాక్యముతో కలసి అర్థమును చెప్పి, స్మృతివచనమునకు అర్థమును చేర్చి చెప్పుచున్నారు. ఘటకరకాదిషు అనుటచే - ఘటకరకాదులను పెద్ద, చిన్న వస్తువులలో(ఘటము అనగా పెద్దకుండ. కరకము అనునది చిన్న పాత్రము)చేరియున్న ఆకాశము వేరువేరుగా యథార్థముగనేయున్నను, ఆ ఆకాశము ఘటకరకాదులకున్న వృద్ధిహ్రాసాదులను దోషములను పొందదుగదా! అనగా, ఆకాశము పెద్దదిగను, చిన్నదిగను ఎట్లు అగుట లేదో అట్లే ఈ పరమాత్మ పృథివ్యాదినానాకారరూపములైన చేతనాచేతనములలో నున్నప్పటికిని, ఆయా వస్తువులలో నున్న వృద్ధిహ్రాసాదిదోషముల సంబంధము అంటనివాడై, ఏక ఏవ అస్పృష్టదోషగన్ధః కల్యాణగుణాకర ఏవ.

స్వామీ! ఇట్లైనచో, జలసూర్యాది దృష్టాంతము ఎందుకు చెప్పినట్లు? దోషము సంబంధించదు అన్నచో, పరమార్థ, అపరమార్థములు రెంటికిని అనుయాయి - తగియున్న ధర్మమేది? అను ప్రశ్నకు ఏత దుక్తం భవతి అని సమాధానమును చెప్పుచున్నారు. దేశవిప్రకర్షములు, కాలవిప్రకర్షములు, స్వభావవిప్రకర్షములు (దూరదేశములోనున్నది, ఎంతో కాలముపూర్వము ఉన్నది, స్వభావములో మార్పులేనిది) అని మూడు విప్రకర్షములు. వీటిలో ఒక్కొక్క విప్రకర్షమును దోషాసంభవాంశమునకు అనగా దోషసంబంధము లేకపోవుటకు కారణమగుచున్నది. వీటిలో దేశవిప్రకర్షమునకు ఉదాహరణము జలసూర్యాదులు. స్వభావవిప్రకర్షమునకు ఉదాహరణము ఆకాశము. దేశవిప్రకర్షమువలె స్వభావవిప్రకర్షముకూడ దోషాసంబంధమునకు కారణ మగుచున్నది. వీటిని తెలుపుటకు దృష్టాంతద్వయము- రెండు ఉదాహరణములు చెప్పబడినవి. రెండు దృష్టాంతములలోను, దేశకాలస్వభావసన్నికర్షసముదాయాభావము దోషాసంస్పర్శమునకు సమానమైన కారణమగుచున్నది. సన్నికర్షత్రయసముదాయము, జలాదులలో సూర్యుడు యథార్థముగ లేకపోవుటచేత దోషాస్పర్శమునకు కారణమగుచున్నది. జలమందున్ననేగదా అందులోనున్న దోషము సంబంధించును! అట్లు లేకపోవుటచే - హేత్వభావముచేత - సంబంధము లేకపోవుచున్నది. జలాదులలోని దోషముతో చేరియుండుట అనునది ఎట్లు లేదో, అట్లే పృథివ్యాదులలొ పరమాత్మ యున్నను, దోషప్రత్యనీకాకారతయా - పరమాత్మ హేయప్రత్యనీకుడుగదా! దోషములకు విరోధియగుటచే దోషసంబంధము కలుగుటకు కారణము లేనందున దోషసంబంధము లేదు. దర్శనాచ్చ - సర్వాత్మనా- అన్ని విధములుగను సాధర్మ్యము కుదరక పోయినను, వివక్షితాంశమందు సాధర్మ్యముతో దృష్టాంతము చెప్పుట లోకములో చూచుచున్నాము. సింహో మాణవకః అనునప్పుడు శూరత్వముతోమాత్రమే- ఇతరాంశములను పరామర్శించకనే విద్యార్థికి సింహమును

**దృశ్యతే చైవం సర్వాత్మనా సాధర్మ్యాభావేఽపి వివక్షితాంశసాధర్మ్యాత్ దృష్టాన్తోపాదానం, సింహ ఏవ మాణవక ఇత్యాదౌ। అతః స్వభావతో నిరస్తనిఖిలాజ్ఞానాది దోషగన్ధస్య సమస్తకల్యాణగుణాకరస్య పృథివ్యాదిస్థానతోఽపి న దోషసంభవః ॥ 20 ॥**

**అథ స్యాత్- "ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తంచైవామూర్తంచ" (బృ.4-3-1) ఇతి ప్రకృత్య సమస్తం స్థూలసూక్ష్మ రూపం ప్రపంచం బ్రహ్మణో రూపత్వేన పరామృశ్య, 'తస్య హైతస్య పురుషస్య రూపం, యథా మహారజనం వాసః"(బృ.**

దృష్టాంతముగా చెప్పుచున్నాము. కనుక, పృథివ్యాదిస్థానములలో నున్నను, స్వభావముచేతనే నిరస్తనిఖిల అజ్ఞానాదిదోషగంధస్య, సమస్తకల్యాణగుణాకరస్య న దోషసంభవః॥ 20

అయ్యా నిషేధమనునది విహితవ్యతిరిక్తవిషయమందుమాత్రమే కుదరునని చెప్పుట అసంగతము. విహితమైనవైన మూర్తామూర్తములను బ్రహ్మమునకు నిషేధించియుండుటచే నిర్విశేషమే బ్రహ్మము అను ఆక్షేపమును అథస్యాత్ అను వాక్యముతో చేయుచున్నారు.

స్వామీ! బృహదారణ్యకములో "ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తంచామూర్తంచ'' అని ఉపక్రమించి, స్థూలసూక్ష్మరూపమైయున్న ప్రపంచమంతటిని పరామర్శించుచు 'తస్య హ వా ఏతస్య పురుషస్య రూపమ్। యథా మహారజనం వాసః' ఇత్యాదివాక్యములచే ఆకారవిశేషము- దివ్యమంగళవిగ్రహవిశేషమును చెప్పి, "అథాతః ఆదేశః నేతి నేతి। న హ్యేతస్మాత్ ఇతి నేత్యేతత్ పరమస్తి'' అని ప్రకృతము - ఇప్పుడు వెనుక చెప్పిన బ్రహ్మకు (స్వేతర)సమస్తమును ప్రకారము, విశేషణమని ఇతి అను పదముచేత పరామర్శించి, అవి అన్నింటిని నిషేధించి, అన్ని విశేషణములకునుఅధిష్ఠానమాత్రమైయున్నది తన్మాత్రబ్రహ్మము. ఇటువంటి విశేషములన్నియు తన స్వరూపమును తెలియని బ్రహ్మముచేత కల్పింపబడుచున్నదని చూపుచున్నది. కనుక, ఉభయలింగత్వము బ్రహ్మమునకు ఎట్లు సిద్ధించును అని ఆక్షేపించుచున్నారు.

దీనిని వివరించి చెప్పుచున్నారు -

ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తంచ అమూర్తంచ।
మర్త్యంచ అమర్త్యంచ స్థితంచ యచ్చ సచ్చ త్యచ్చ॥ (బృహ.4-3-1)

(బ్రహ్మమునకు రెండు శరీరములు. వావ శబ్దము ప్రసిద్ధిని చెప్పుచున్నది. ఆ రెండు రూపములును ఏవి యనగా అవి మూర్తామూర్తములు అని చెప్పబడినది. మూర్తమనగా కఠినము. అమూర్తమనగా కఠినము కానిది. మర్త్యము - అవ్యాపకము - అంతటను వ్యాపించనిది. యత్- వ్యాపకము - అంతటను వ్యాపించి యుండునది. ఏతి గచ్ఛతి సర్వాణి ఇతి -యత్- వ్యాపకమితి యావత్। సత్- కంటిచే ప్రత్యక్షముగా చూడబడ గలది. చాక్షుషప్రత్యక్షోపలభ్యము. స్వతః రూపవత్ అని అర్థము. త్యత్- కంటిచే చూడబడలేనిది) వీటిలో మూర్తత్వ, మర్త్యత్వ, స్థితత్వ, సత్త్వరూప ధర్మములను గలవి పృథివి, అప్, తేజస్సులు. అమూర్తత్వ, అమర్త్యత్వ, యత్త్వ, త్యత్త్వరూప నాలుగుధర్మములను గలవి వాయువు, ఆకాశము అని చెప్పి, పృథివ్యాది రసత్వేన, ఆదిత్యమణ్డలమును వాయ్వాకాశరసత్వేన ఆదిత్యమండలాంతర్వర్తియైన పురుషుని చెప్పి, అధ్యాత్మతను గురించియు, ఈవిధముగా వివరించిన పిదప, మూర్తామూర్తరూపుడైన పరమపురుషునికి "యథా మాహారజనం వాసః' అని విగ్రహమనునది కుసుమపరాగమున్న వస్త్రమువలెను, పాండుకంబళము వలెను, ఇంద్రకోపము (ఆర్ద్రపురుగు)వలెను, మిణుగురుపురుగువలెను, మెరుపునకు సదృశమైన వర్ణము కలిగినదైయున్నదని మొదట



**4-3-6) ఇత్యాదినా, ఆకారవిశేషం చాభిధాయ, "అథాత ఆదేశో నేతి నేతి; న హ్యేతస్మాదితినేత్యన్యత్ పరమస్తి॥ (బృ.4-3-6) ఇతి సర్వం ప్రకృతం బ్రహ్మణః ప్రకారమితిశబ్దేన పరామృశ్య తత్ సర్వం ప్రతిషిధ్య, "సర్వవిశేషాధిష్ఠానం సన్మాత్రమేవ బ్రహ్మ; విశేషాస్త్వేవంవిధం స్వస్వరూపమజానతా బ్రహ్మణా కల్పితాః ఇతి దర్శయతి। అతః కథముభయలిఙ్గత్వం బ్రహ్మణ ఇతి- అత్రాహ -**

***॥సి.సూ.॥ ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః ॥ 3-2-21 ॥***

**నైతదుపపద్యతే, యద్బ్రహ్మణః ప్రకృతివిశేషవత్త్వం నేతినేతి ఇతి ప్రతిషిధ్యత-ఇతి; తథా సతి, భ్రాన్తజల్పితాయమానత్వాత్। న హి బ్రహ్మణో విశేషణతయా ప్రమాణాన్తరాప్రజ్ఞాతం సర్వం తద్విశేషణత్వేనోపదిశ్య, పునస్తదేవానున్మత్తః**

చెప్పిరి. తరువాత, "అథాత ఆదేశః నేతినేతి'' అను వాక్యముచే వెనుక చెప్పబడిన రూపద్వయమునకు నిషేధము చేయబడినది. కనుక నిష్ప్రపంచం బ్రహ్మ అని తెలియుచున్నది అని పూర్వపక్షియొక్క వాదము. 'న హ్యేతస్మాత్ ఇతి నేతి అన్యత్ పరమస్తి ఇతి''ఇతి న- ఉక్తప్రకారవిశిష్టము న- వెనుకచెప్పబడిన ప్రకారవిశిష్టము కాదు. ఇతి ఉచ్యమానాత్ అన్యత్ కిమపి న - ఇట్లు చెప్పబడినదానికంటెను వేరొకటి లేదు. బ్రహ్మమొక్కటే సత్యము అని పూర్వపక్షి ఈ వాక్యమునకు అర్థమును చెప్పుచున్నాడు.

ఈ ఆక్షేపమునకు సమాధానముగా తరువాతి సూత్రమును చెప్పుచున్నారు.

***॥సి.సూ. ॥ ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః॥ 3-2-21॥(146)***

**సూత్రార్థము:-** **ప్రకృత ఏతావత్త్వం హి** = వెనుక చెప్పబడిన రూపములుమాత్రము గలిగియున్నది అనినదానిని గదా, **ప్రతిషేధతి**= (నేతి,నేతి అనుచు)ఉపనిషత్తు నిరసించుచున్నది. ***తతః***= ఆ తరువాతనుగూడ, ***భూయః బ్రవీతి***= తిరిగి (గుణగణములను) చెప్పుచున్నది.

మీరు అట్లుచెప్పుట ఉపపన్నము కాదు. బ్రహ్మమునకు వెనుక చెప్పబడిన విశేషత్వమును నేతి అనుటచే నిషేధించుచున్నదని చెప్పిన ఆక్షేపణము కుదరదు. వెనుక చెప్పినదానినే నిషేధించుచున్నదన్నచో అది పిచ్చివాని వాగుడుమాత్రమే యగును.

మీరు ఈవిధముగా చెప్పుట సరికాదు. భేదమనునది లోకసిద్ధము. దానిని అనువదించి నిషేధించు చున్నదన్నచో, భ్రాంతిజల్పితముకాదా అని అనుచున్నారు. న హి బ్రహ్మణః ఇతి -

మీరు ఈవిధముగా చెప్పుట సరిగాదు. ప్రత్యక్షముచేతనో, అనుమానముచేతనో అప్రాప్తమైన (తెలుసుకొనుటకు సాధ్యముకాని )విశేషణములను బ్రహ్మవిశేషత్వేన ఉపదేశించి, తిరిగి ఆ విశేషణములను పిచ్చివాడు తప్ప ఎవరు ప్రతిషేధమును చేయును? యద్యపి వెనుక చెప్పినవాటిలో తేజోబన్నాది కొన్ని పదార్థములు ప్రమాణాంతరప్రసిద్ధములే! తథాపి- అయినను, అవి బ్రహ్మమునకు ప్రకారములు అనునది తెలియదు. దానినే శ్రుతి చెప్పుచున్నది. వాయ్వంతరిక్షముల స్వరూపము, అవి బ్రహ్మమునకు ప్రకారములు అనియును, ఇదివరకు చెప్పబడనివి. అందుచే లోకసిద్ధమైన భేదమును అనువదించుట అని చెప్పవీలుగాదు. ఇచ్చటనే వాటినిగురించి చెప్పుచున్నారు. అందుచే వాటి నిషేధము ఉపపన్నము కాదు. (అతః తన్నిషేధో నోపపద్యతే'' అనునంతవరకు సూత్రములోనున్న హి శబ్దముయొక్క అభిప్రేతార్థము చెప్పబడినది.) యస్మాత్ ఏవం తస్మాత్ ప్రకృత ఏతావత్త్వం ప్రతిషేధతి ఇదం వాక్యమ్ - ప్రమాణాంతరములచే తెలుసుకొనలేని

**ప్రతిషేధతి। యద్యపి, నిర్దిశ్యమానేషు కేచన పదార్థాః ప్రమాణాన్తరప్రసిద్ధాః– తథాऽపి, తేషాం బ్రహ్మణః ప్రకారత్వమప్రజ్ఞాతమేవ; ఇతరేషాం తు స్వరూపం బ్రహ్మణః ప్రకారత్వం చాజ్ఞాతమ్। అతస్తేషామనువాదాసంభవాత్ అత్రైవోపదిశ్యన్తే। అతస్తన్నిషేధో నోపపద్యతే। యస్మాదేవమ్, తస్మాత్ ప్రకృతైతావత్త్వం బ్రహ్మణః ప్రతిషేధతీదం వాక్యమ్। యే బ్రహ్మణో విశేషాః ప్రకృతాః; తద్విశిష్టతయా బ్రహ్మణః ప్రతీయమానా ఇయత్తా నేతి నేతి ఇతి ప్రతిషిధ్యతే॥ నేతి నేతి– నైవం నైవమ్– ఉక్తప్రకారమాత్రం విశిష్టం న భవతి బ్రహ్మ। ఉక్తప్రకారవిశిష్టతయా యా బ్రహ్మణ ఇయత్తా ప్రకృతా, సాऽత్ర ఇతిశబ్దేన పరామృశ్యత ఇత్యర్థః॥ యతశ్చ నిషేధానన్తరం బ్రహ్మణో భూయో గుణజాతం బ్రవీతి, అతశ్చ ప్రకృతివిశేషణయోగిత్వమాత్రం బ్రహ్మణః ప్రతిషేధతి। బ్రవీతి హి భూయో గుణజాతమ్, "న హ్యేతస్మాదితి నేత్యన్యత్ పరమస్తి। అథ నామధేయం సత్యస్య సత్యమితి; ప్రాణా వై**

---

విశేషణములను చెప్పి, దానినే నిషేధించదు అని ఎందువలన చెప్పితిమో, అందుచేతనే ఈ వాక్యము మూర్తామూర్తరూపవిగ్రహవత్త్వము ఏది చెప్పబడినదో, ఇటువంటి అచేతనప్రకారకము మాత్రము కాదు, కింతు- చేతనప్రకారమైకూడ ఉన్నది అనియు మరల అనేకకల్యాణగుణములను చెప్పుటకును "అథాత ఆదేశః నేతి నేతి" అని ఆరంభించుచున్నది. అనగా, బ్రహ్మమునకు విశేషముగా చెప్పబడిన ప్రకృతవిశేషవిశిష్ట-పరిచ్ఛిన్నముగా చెప్పబడిన బ్రహ్మముయొక్క విశేషములు మాత్రము -ఇటువంటివి - ఇంతమాత్రము అనుటను నేతి, నేతి అని నిషేధించుచున్నది. నేతి నేతి- నైవం నైవం - ఉక్తప్రకారవిశిష్టమాత్రం న భవతి బ్రహ్మ- వెనుక చెప్పిన ప్రకారవిశిష్టమాత్రముగ బ్రహ్మము లేదు. ఇంతమాత్రమునే లేదు. ఇయత్త అనగా ఇతిశబ్దముచేత పరామర్శింపబడుచున్నది అని అర్థము. ఈ సూత్రమందు ప్రకారనిషేధము చెప్పబడుచున్నది అనువారి పక్షములో "ప్రకృతైతావత్త్వం ప్రతిషేధతి" అన్న సూత్రఖండమందున్న 'త్వ' ప్రత్యయము ఉపపత్తి-మత్తు కానేరదు - చేరదు. కనుక, ఏతావత్ అనియే చెప్పియుండవలెను. ఏతావత్త్వం అని చెప్పుటచే ఇయత్తనుమాత్రమే నిషేధించుచున్నది అని నిశ్చయించవలెను.

స్వామీ! "నేతి నేతి" అని నిషేధింపబడిన తరువాత బ్రహ్మమునకు (వెనుకకూడ) అధికగుణములను దేనిచే చెప్పుచున్నారో, దానిచేతకూడ వెనుక విశేషణములుగా చెప్పబడినవి బ్రహ్మమునకు ఉండునని - ఇయత్తనుమాత్రమే నిషేధించుచున్నదని చెప్పవలెను. "బ్రవీతి చ భూయః" - నిషేధించిన తరువాత అధిక కల్యాణగుణములను చెప్పియుండుటను చూడవచ్చును. (భాష్యమందు నిషేధానంతరము అన్నచోటనున్న అనంతరశబ్దముచేత సూత్రమందున్న భూయః అనుదానికి అధికము అని అర్థము) "న హ్యేతస్మాత్ ఇతి నేత్యన్యత్ పరమస్తి, అత నామధేయం సత్యస్య సత్యమితి, ప్రాణావై సత్యం తేషామేష సత్యమితి "॥

అయ్యా ఈ శ్రుతిలోనున్న "న హ్యేతస్మాత్" అనగా నిషేధమాత్రపరముగా, అర్థము చెప్పవలెను అని తెలియుచున్నది. గుణపరముగా, అర్థము చెప్పుటకు లేదే, స్వరూపస్య సత్యత్వమును ఈ శ్రుతి చెప్పుచున్నది. కనుక, ఈ శ్రుతి గుణమును చెప్పునని చూపుట సరికాదు.

అయ్యా ఈ శ్రుతికి అర్థమును తెలుసుకొననందున ఈవిధముగా ఆక్షేపించుచున్నారు. దీని అర్థమును చెప్పుచున్నాను వినుడు. దీని అర్థము - "ఇతి న " అని ఇయత్తారహితముగా ఏ బ్రహ్మము చెప్పబడినదో, తస్మాత్- ఆ బ్రహ్మముకంటెను, అన్యత్- వేరొక వస్తువు, పరం నహ్యస్తి - ఉత్కృష్టమైనది లేదు. బ్రహ్మము తప్ప(స్వేతర) స్వరూపముచేతను, గుణముచేతను, మరియొక ఉత్కృష్టమైనది లేదు. ఇచ్చట బ్రహ్మము కంటెను వేరొక వస్తువు లభించదు అని నిషేధించినదని అర్థము చెప్పకూడదు. అట్లైనచో, అన్యత్ పరం



**సత్యమ్; తేషామేష సత్యమ్" (బృ.4-3-6)ఇతి। అయమర్థః - ఇతి నేతి యద్బ్రహ్మ ప్రతిపాదితమ్, తస్మాదేతస్మాదన్యద్వస్తు పరం న హ్యస్తి –– బ్రహ్మణోऽన్యత్ స్వరూపతో గుణతశ్చోత్కృష్టం నాస్తీత్యర్థః। తస్య చ బ్రహ్మణః సత్యస్య సత్యమితి నామధేయమ్। తస్య చ నిర్వచనమ్, "ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్" ఇతి॥ ప్రాణశబ్దేన ప్రాణసాహచర్యాత్ జీవాః పరామృశ్యన్తే। తే తావత్ సత్యమ్, వియదాదివత్ స్వరూపాన్యథాభావరూపపరిణామాభావాత్। తేషామేష సత్యమ్ – తేభ్యోऽప్యేష పరమపురుషః సత్యమ్ – జీవానాం కర్మానుగుణ్యేన జ్ఞాన సంకోచవికాసౌ విద్యేతే, పరమపురుషస్య త్వపహతపాప్మనస్తౌ న విద్యేతే; అతస్తేభ్యోऽప్యేష సత్యమ్। అతశ్చ ఏవం వాక్యశేషోదితగుణజాతయోగాత్ "నేతినేతి" ఇతి బ్రహ్మణఃసవిశేషత్వం న ప్రతిషిధ్యతే; అపి తు పూర్వప్రకృతేయత్తామాత్రమ్। అత ఉభయలిఙ్గమేవ పరం బ్రహ్మ॥ 21॥**

**బ్రహ్మణః ప్రమాణాన్తరాగోచరత్వేన తత్సంబంధితయా మూర్తామూర్తాదిరూపానువాదేన తన్నిషేధాసంభవాత్ ప్రకృతేయత్తాప్రతిషేధ ఉక్తః; తదేవ ప్రమాణాన్తరగోచరత్వం ద్రఢయతి–**

---

అను పదములు వ్యర్థముగా ప్రయోగింపబడినవగును) దీనిని ఇంకను ఉపపాదించుచున్నారు- ఆ బ్రహ్మమునకు సత్యస్య సత్యమ్ అని నామధేయము. "తస్య చ నిర్వచనమ్ - నిష్కృష్టవచనమ్ అప్రమాణేభ్యః ప్రమాణభూతం వచనం ఇత్యర్థః" ప్రాణా వై సత్యం తేషాం ఏషసత్యమితి - ప్రాణశబ్దముచేత ప్రాణసహచరులైన (ముఖ్యప్రాణముతో కలసియేయున్న) జీవులు చెప్పబడుచున్నారు. జీవులు సత్యశబ్దముచే చెప్పబడుచున్నారు. ఎందుచేననగా, ప్రకృతివలె (ప్రకృతిపరిణామమైన ఆకాశాదులవలె స్వరూపాన్యథాభావరూపమైన) పరిణామము లేనందున, (స్వరూపమందు మార్పు లేనందున)చేతనులు సత్యము అనబడుచున్నారు. తేషాం ఏషః సత్యం- తేభ్యోపి- వాటికంటెను ఈ పరమపురుషుడు సత్యము. జీవులకు కర్మానుగుణముగా జ్ఞానసంకోచ-వికాసములు కలుగును. అపహతపాప్మమైన పరమపురుషునికి జ్ఞానసంకోచవికాసములు లేవు. అందుచే, వారికంటెను, పరమాత్మ సత్యమని చెప్పబడుచున్నాడు. అందువలననే చేతనాచేతనములకంటెను ఉత్కృష్టుడు అతడొక్కడే. అతడికంటెను ఉత్కృష్టమైనది మరియొకటి లేదు. (భాష్యమందు తేషామేష సత్యం అను పదములకు తేభ్యోపి అని అర్థము చెప్పిరి. ఎందుకనగా తేషాం - వాటిలో అన్న అర్థము (నిర్ధారణషష్ఠ్యర్థము) కుదరదుగనుక. అనగా, బ్రహ్మము చేతనాచేతనములతోబాటు చేరదుగనుక, అనగా విలక్షణమైనది గనుక, - షష్ఠ్యర్థము కుదరదని గ్రహించి, తేభ్యః- వాటికంటెను అని పంచమ్యంతమును ప్రసాదించిరి.) కనుక, వాక్యశేషమందు చెప్పబడిన గుణజాతముల సంబంధముచే "నేతి నేతి" అని బ్రహ్మమునకు సవిశేషత్వమును -కల్యాణగుణాకరత్వమును ప్రతిక్షేపించుట లేదు.కాని, వెనుక చెప్పబడిన గుణములుమాత్రము బ్రహ్మమునకు ఉన్నవను ఇయత్తామాత్రము నిషేధింపబడుచున్నది. కనుక పరబ్రహ్మము ఉభయలింగమే. 21

బ్రహ్మము ప్రమాణములచేత తెలుసుకొనబడసాధ్యముకానిదే. మూర్తామూర్తములను బ్రహ్మసంబంధిగా చెప్పి, వాటిని శ్రుతియే నిషేధించుచున్నది అనునది పిచ్చివాని ప్రలాపమువంటిదే యగును - అని ప్రకృతమైన ఇయత్తానిషేధము చెయ్యబడుచున్నది అని చెప్పబడుచున్నది. పైగా, ప్రమాణాంత-రాగోచరత్వమును తరువాతి సూత్రములో నిర్ధారించుచున్నారు.

### ॥సి.సూ.॥ తత్ అవ్యక్తం ఆహ హి ॥ 3-2-22 ॥

**సూత్రార్థము:-** ***తత్*** = ఆ బ్రహ్మము, **అవ్యక్తం**=(శాస్త్రముతప్ప వేరు ప్రమాణములచే) తెలుసుకొన గల సాధ్యము కానిది. **ఆహ హి**= (శాస్త్రమే అట్లు) చెప్పినది గదా!

**॥ సి.సూ.॥ తదవ్యక్తమాహ హి ॥ 3-2-22 ॥**

**తత్ – బ్రహ్మ ప్రమాణాన్తరేణ న వ్యజ్యతే। ఆహ హి శాస్త్రమ్, "న సం దృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చైనమ్", (త్తై.నారా.10) "న చక్షుషా గృహ్యతే నాపి వాచా" ఇత్యాది ॥**

**హేత్వన్తరం చాహ–**

**॥సి.సూ.॥ అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్॥ 3-2-23 ॥**

**అపి చ సంరాధనే-సమ్యక్ప్రీణనే భక్తిరూపాపన్నే నిదిధ్యాసన ఏవాస్య సాక్షాత్కారః; నాన్యత్రేతి శ్రుతిస్మృతిభ్యామవగమ్యతే। "నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష**

---

"న సన్దృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చ నైనమ్" (తై.నారా.10), "న చక్షుషా గృహ్యతే నాపి వాచా" (ముండ.3-1-8) (ఈ పరమాత్మయొక్క రూపము అనగా దివ్యమంగళవిగ్రహము దేవమనుష్యాది- చక్షువులకు దర్శనసాధ్యము అగుట లేదు. కనుకనే ఎవరును చక్షురింద్రియముచే గ్రహించలేరు.) ప్రధానము- ప్రకృతి అని అవ్యక్తశబ్దమునకు అర్థమును చెప్పకూడదనుటకు ప్రమాణాన్తరేణ న వ్యజ్యతే అని అర్థమును భాష్యములో ప్రసాదించిరి. 22.

హేత్వన్తరమాహ - దేనిచే బ్రహ్మమనునది వేరు ప్రమాణముచే తెలియబడుటలేదో, అందువల్లనే సంరాధనాపేక్ష - భక్తి యను ఆరాధన-ఉపాసనచే అనుచున్నారు.

**॥సి.సూ.॥ అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్ ॥ 3-2-23 ॥**

**సూత్రార్థము:- అపి=** ఇంకను **సంరాధనే=** చక్కగా ఆనందింపజేయుట అను భక్తి రూపమైన ఉపాసనచేతనే (ఈయనను సాక్షాత్కరించుకొనవచ్చును. **ప్రత్యక్షానుమానాభ్యామ్=** శ్రుతిస్మృతులనుండి (ఈ విషయము స్పష్టము)

సూత్రములోనున్న 'అపి' అను శబ్దమునకు అపిచ - ఇంకను అని అర్థము. సంరాధనే- సమ్యక్ ప్రీణనే - చాలసంతోషమును కలిగింపగల భక్తిరూపాపన్ననిదిధ్యాసనచేతనే ఈ పరమాత్మను సాక్షాత్కరించుకొన సాధ్యము. వేరొకదానిచే తెలుసుకొనుటకు సాధ్యముగాదు అని శ్రుతిస్మృతులనుండి తెలియుచున్నది. శ్రుతి- 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్॥' (ముండకము 3-2-3) (ఇచ్చట ప్రవచనశబ్దముచే మననము లక్షణద్వారా చెప్పబడుచున్నది. మేధాశబ్దము నిదిధ్యాసమును చెప్పుచున్నది. ఇట్లు కేవల శ్రవణమనన నిదిధ్యాసములచే బ్రహ్మమును పొందుట సాధ్యము కాదు. న ప్రాప్యః ఇత్యర్థః, మరి దేనిచేత ఆయన ప్రాప్యుడు? అన్నచో, యమేవైష వృణుతే- ఎవరిని ఆయన వరించునో, తేన లభ్యః- అట్టి జీవునిచేతనే పొందబడదగినవాడు. (వరణీయేన ప్రాప్యః ఇత్యర్థః- ప్రియతముడే వరణీయునిగా నగును) తనయందు ప్రీతిగలవాడే ప్రియతముడగును. (ప్రియతమశ్చ వరణీయో భవతి, ప్రియతమత్వం చ స్వస్మిన్ ప్రీతిమత ఏవ) అనగా ఎవనికి పరమాత్మయందు నిరతిశయమైన ప్రీతిగలదో, అతడే పరమాత్మను పొందును అని అర్థము.ప్రీతిరూపాపన్నభగవదుపాసనమునకు భగవత్ప్రీతిద్వారా భగవత్ప్రాప్తిహేతుత్వము చెప్పబడినది. తస్యైష ఆత్మా - అట్టివానికి ఈ పరమాత్మ స్వాత్మానం ప్రకాశయతి- స్వానుభవమును కలిగించుచున్నాడు



**ఆత్మా వివృణుతే తనూం స్వామ్", (ముం.3-2-3), "జ్ఞానప్రసాదేన విశుద్ధసత్త్వస్తతస్తు నం పశ్యతి నిష్కలం ధ్యాయమానః" (ముం.3-1-8) ఇతి శ్రుతిః। స్మృతిరపి "నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ... భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోऽర్జున। జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప।" (గీ.11-53,54) ఇతి। భక్తిరూపాపన్నమేవోపాసనం**

---

అని అర్థము)

"జ్ఞానప్రసాదేన విశుద్ధసత్త్వః తతస్తు తం పశ్యతి నిష్కలం ధ్యాయమానః" (ముం.3-18) - (ఇచ్చట జ్ఞానశబ్దముచేత పరమాత్మ చెప్పబడుచున్నాడు. జ్ఞాయతే అనేన అని వ్యుత్పత్తి. "ప్రజ్ఞా చ తస్మాత్ ప్రసృతా పురాణీ।" అను శ్రుతిప్రకారము జ్ఞానప్రసరణకు కారణమైన పరమాత్మ జ్ఞానశబ్దముచేత చెప్పబడుచున్నాడు. నిష్కలం- దోషములేని పరమాత్మను ధ్యానించువాడు పరమాత్మప్రసాదముచేత, పరిశుద్ధమైన అంతఃకరణము గలవాడగుచున్నాడు. ఆ తరువాత తం పశ్యతి - ఆ పరమాత్మను దర్శించుచున్నాడు. దర్శనసమానాకారజ్ఞానేన తం విషయీకరోతీత్యర్థః

స్మృతియు "నాహం వేదైర్నతపసా న దానేన న చేజ్యయా।
భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప॥ (గీ. 11-53,54)

హే అర్జునా! నీవు ఇప్పుడు నన్ను ఎట్లు చూచుచున్నవానిగా నుంటివో, ఈ విధముగనే నేను నాయందు భక్తిలేకుండ కేవలము వేదాధ్యయనమును మాత్రమే చేయుట, ఇతరులకు బోధించుట, జపించుట, వేదము యొక్క అర్థమును తెలుసుకొనుట మొదలైనవాటిచేతను, తపస్సు, దానము, హోమము- వీటిచేతను యథార్థముగా చూడబడువాడను కాను. అనన్యమైన భక్తిచేతనే యథార్థముగ, శాస్త్రముల సహాయముతో తెలుసుకొనుటకు, ఉన్నదానిని ఉన్నట్టు దర్శించుట, యథార్థముగ ప్రవేశింపదగినవాడను) ఇట్లు భక్తిరూపాపన్న మేవ ఉపాసనమ్- సంరాధనమ్. భగవానునికి ప్రీతిని కలిగించదగినది అని వెనుకనే చెప్పితిమి. కనుక, నిదిధ్యాసనాయ- సంరాధనముకొరకు బ్రహ్మస్వరూపమును "ద్వే వావ బ్రహ్మణో"ఇత్యాది శాస్త్రము బ్రహ్మమునకు మూర్తామూర్తరూప వైశిష్ట్యమును వెనుక లేనిదానినియు, ప్రస్తుతము ఉపదేశించుచున్నాను, ఇది అనువాదము కానేరదు.

**సూచన:-** సంరాధనశబ్దమునకు నిదిధ్యాసనమని భాష్యమందు అర్థముచెప్పబడినది. నిదిధ్యాసన మనునది దర్శనసమానాకారస్మృతిసంతతి. ఇచ్చట, అంతటితో నాగక, పరజ్ఞానపర్యంతము అను అర్థమును గ్రహించవలెను. అప్పుడే, అస్య సాక్షాత్కారః అని చెప్పుట కుదురును. 'పరభక్తిః అదృష్టార్థప్రత్యక్షాభినివేశమ్ పరజ్ఞానం తు తస్యైవ సాక్షాత్కారపరిస్ఫుటః" అని ప్రమాణము చెప్పబడుట చూచుచున్నాము. పరభక్తి యనగా - ఇప్పుడే భగవానుని సాక్షాత్కరించుకొనవలెనను అభినివేశమును కలిగియుండుట అభినివేశమనగా సాక్షాత్కారము వచ్చిననే తప్ప వదలలేని తీవ్రమైన ఆశావిశేషము. ఈ పరభక్తి అన్తిమప్రత్యయానన్తరము యథావన్నిష్పన్నమై దేహవియోగానన్తరము దేశవిశేషావచ్ఛిన్న పరిపూర్ణభగవదనుభవమునకు జనకముగా నుండునదైనను, ఇచ్చటనున్న కాలమందే సాక్షాత్కారమును పొందవలెనను అభినివేశమునకు కారణమని భావము. ఈ యభినివేశరూపేచ్ఛామాత్రకారణముగా ఉపాయనిష్పత్తిలేకనే యుండగా, ఇక్కడనున్నపుడే

సంరాధనమ్; తస్య ప్రీణనమితి పూర్వమేవోక్తమ్। అతో నిదిధ్యాసనాయ బ్రహ్మస్వరూపముపదిశత్, "ద్వే వావ బ్రహ్మణః" ఇత్యాదిశాస్త్రం బ్రహ్మణో మూర్తామూర్త రూపద్వయాదిరూపద్వయాదివిశిష్టతాం ప్రాగసిద్ధాం నానువదితుం క్షమమ్॥ 23 ॥

**॥సి.సూ.॥ ప్రకాశిదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్॥ 3-2-24 ॥**

ఇతశ్చ ప్రకృతైతావత్త్వమేవా ప్రతిషేధతి, న మూర్తామూర్తాదివిశిష్టత్వమ్; యతః సాక్షాత్కృతపరబ్రహ్మస్వరూపాణాం వామదేవాదీనాం దర్శనే ప్రకాశాదివత్ జ్ఞానానన్దాదిస్వరూపవత్ మూర్తామూర్తాదిప్రపఞ్చవిశిష్టతాయా అపి బ్రహ్మగుణత్వావైశేష్యం ప్రతీయతే। "తద్ధైతత్ పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చ(బృ.3-4-10)

---

భగవత్ప్రసాదవిశేషముచేత పరిపూర్ణసాక్షాత్కారమును కలిగించును. ఈ సాక్షాత్కారము పరజ్ఞానమనబడుచున్నది. (రహస్యత్రయసారము) అని చెప్పబడుటచేత, సంరాధనే - సమ్యక్ ప్రీణనే - భక్తిరూపాపన్నే నిదిధ్యాసనే ఏవ అస్య సాక్షాత్కారః అని పరజ్ఞానకాలమందు కలుగు సాక్షాత్కారమునే చెప్పవలెను. ఈ విధముగా చెప్పబడినచో, "సాక్షాత్కృతపరబ్రహ్మస్వరూపాణాం వామదేవాదీనామ్ దర్శనే ప్రకాశాదివత్ మూర్తామూర్తాది ప్రకాశవిశిష్టతాయా అపి, బ్రహ్మగుణవైశేష్యం ప్రతీయతే" అని తరువాతి సూత్రములో చెప్పుట చక్కగా తగినట్లే యున్నది. దర్పణములో "సంరాధనే- భక్తిరూపాపన్నే తస్య దర్శనసమానాకారజ్ఞాన విషయత్వేఽపి, సమ్యగ్దృష్టత్వరూపవ్యక్తత్వాభావాత్। దర్శనసమాకారధ్యానాన్తరభావి భగవత్ప్రదాయత్త పరజ్ఞాన-విషయతయా తు వ్యక్తత్వం భవేత్। తత్ ధర్మభూతజ్ఞానబలాత్ ; న తు మనసేతి। ఇదమేవజ్ఞానప్రసాదేనేతి మన్త్రేణోచ్యతే॥" అని వ్యాఖ్యానింపబడియున్నది. 23

**॥సి.సూ.॥ ప్రకాశాదివచ్చ అవైశేష్యం ప్రకాశశ్చ కర్మణి అభ్యాసాత్ ॥ 3-2-24 ॥**

**సూత్రార్థము: ప్రకాశాదివత్ చ**= జ్ఞానము, ఆనందము మొదలైన స్వరూపనిరూపకధర్మములవలె, **అవైశేష్యం**= (మూర్తామూర్తరూపమైన పదార్థములను బ్రహ్మము శరీరముగా కలిగి యుండుట) భేదములేని (యోగులచేత)సాక్షాత్కరింపబడుచున్నది. **కర్మణి**= ఉపాసనము అను కార్యమందు **అభ్యాసాత్**= ప్రతిరోజా విచ్ఛేదము లేక అభ్యసించుటచేత, **ప్రకాశః చ**= (ఇట్టి) బ్రహ్మసాక్షాత్కారము కలుగును.

ఇంకను, నేతి నేతి అని ప్రకృతములో ఇట్టిది, ఇట్టిది అని పరిచ్ఛేదించి చెప్పుటను నిషేధించినదే తప్ప, బ్రహ్మమునకు మూర్తామూర్తవైశిష్ట్యమును నిషేధించుటలేదు అని ప్రసాదించుచున్నారు. వామదేవాదులు బ్రహ్మస్వరూపమును సాక్షాత్కారము చేసుకొనినవారు. అనగా ప్రత్యక్షముగా దర్శించినవారు. వారు జ్ఞానానన్దస్వరూపముగా బ్రహ్మమును దర్శించినవారు. ప్రకాశాదివత్ అనగా జ్ఞానానన్దాది స్వరూపమువలె వారికి మూర్తామూర్తప్రపంచవిశిష్టముగను ఆ బ్రహ్మము తెలియుచున్నది. "తత్ హి ఏతత్ పశ్యన్ ఋషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవంసూర్యశ్చ" (బృహ-3-4-10) (తత్ హి ఏతత్-బ్రహ్మ పశ్యన్-బ్రహ్మమును ఉపాసనము చేయుచున్న వామదేవులు "నేను మనువుగా నైతిని, సూర్యునిగా నున్నాను, నాయొక్క ఆత్మయే మనువునకు ఆత్మ, సూర్యునికిని ఆత్మ"- అని ప్రతిపాదించెను. మన్వాదులతో తనకు ఐకాత్మ్యతను (ఒకే ఆత్మను గలిగియుండుట) సాక్షాత్కరించుకొనిరి అని అర్థము.

అయ్యా! మూర్తామూర్తాది ప్రపంచవిశిష్టప్రతీతి భ్రాంతి కదా! అను శంకరాగా, సూత్రమందున్న ఉత్తరఖండముయొక్క అర్థమును బ్రహ్మస్వరూపభూత అని ఆరంభించి ప్రసాదించుచున్నారు. బ్రహ్మ-



ఇత్యాది । బ్రహ్మస్వరూపభూత ప్రకాశానన్దాదిశ్చ తేషాం వామదేవాదీనాం సంరాధనాత్మకే కర్మన్యభ్యాసాదుపలభ్యతే? తద్వచ్చాభ్యస్తసంరాధనానాం తేషాం మూర్తామూర్తాది విశిష్టత్వమప్యవివేషేణ ప్రతీయత ఇతి అర్థః॥ 24॥

ఉక్తం బ్రహ్మణ ఉభయలిఙ్గత్వముపసంహరతి –

**॥సి.సూ.॥అతోఽనన్తేన తథా హి లిఙ్గమ్॥ 3-2-25 ॥**

అతః ఉక్తైర్హేతుభిః బ్రహ్మణః అనన్తేన కల్యాణగుణగణేన విశిష్టత్వం సిద్ధమ్। తథా హి సతి ఉభయలిఙ్గం బ్రహ్మ ఉపపన్నం భవతి॥ 25 ॥ ఇతి ఉభయలిఙ్గాధికరణమ్॥ 5 ॥

---

స్వరూపభూతమైన ప్రకాశ-(జ్ఞాన)ఆనందాదులు వామదేవాది ఉపాసకులకు సంరాధనరూపకర్మయందు అభ్యాసముచే బ్రహ్మము జ్ఞానానందస్వరూపము అని తెలియుచున్నది. అట్లే ముదిరిన ఉపాసకులైన వామదేవాదులవంటివారలకు మూర్తామూర్తాది విశిష్టత్వమును, అవిశేషేణ జ్ఞానానందాదితుల్యముగా, తోచుచున్నదని అర్థము. అనగా, ఉపాసనముచే సాక్షాత్కరించినచోగదా ప్రకాశానందాదులకు పారమార్థ్యతను అంగీకరింతురు. అది భ్రాన్తిసిద్ధము కాదు. దానివలె, మూర్తామూర్తప్రపంచవిశిష్టత్వాదులును పారమార్థ్యములే గాని భ్రాన్తిసిద్ధములు కావని అర్థము. సూత్రమందున్న మొదటి ప్రకాశశబ్దమునకు బ్రహ్మస్వరూపమైన జ్ఞానానందము అర్థమని చెప్పబడియున్నది. రెండవ ప్రకాశశబ్దమునకు తత్త్వజ్ఞానముచేత కలుగు సర్వప్రకాశము అర్థముగా చెప్పబడియున్నది. 24.

వెనుక బ్రహ్మమునకు చెప్పిన ఉభయలింగత్వమును పూర్తిచేయుచు చెప్పుచున్నారు-

**॥సి.సూ.॥ అతో అనన్తేన తథా హి లిఙ్గమ్ ॥ 3-2-25॥**

**సూత్రార్థము:- అతః**=వెనుక చెప్పిన కారణములచే, **అనన్తేన**= (వెనుక చెప్పిన) అపరిచ్ఛిన్నమైన కల్యాణగుణములతో (కూడియున్నదిగనే బ్రహ్మము ఉన్నది) ***తథా హి***= ఇట్లుండుటచే, ***లిఙ్గమ్***= (బ్రహ్మము) ఉభయలిఙ్గముగనే అనగా హేయగుణరహితము, కల్యాణగుణాకరముగనే యున్నది.

వెనుక చెప్పబడిన కారణములన్నింటిచేతను, బ్రహ్మమునకు అపరిచ్ఛిన్నమైన కల్యాణగుణగణ విశిష్టత్వము, సిద్ధించుచున్నది. తథా హి- అప్పుడే, ఉభయలింగము అనగా నిరస్తనిఖిలదోషత్వము, కల్యాణ-గుణాకరత్వము కలిగియున్న రూపమైన ఉభయలింగత్వము బ్రహ్మమునకు ఉపపన్నమగుచున్నది.

**ప్రశ్న,సమాధానములు-**

**ప్రశ్న-** ఈ ఉభయలింగాధికరణమందు పూర్వపక్షి ఎవరు? అద్వైతియా? వేరొకరా? అద్వైతి యన్నచో, హేయవస్తుసంబంధముచే జీవునివలె పరమాత్మయు దోషముగలవాడు అని చెప్పవలసివచ్చునుగదా! అను పూర్వపక్షము చేయుట కుదరదుగదా! వారు జీవబ్రహ్మములకు ఐక్యమునుగదా చెప్పుదురు. అందుచే అద్వైతి పూర్వపక్షి అని చెప్పుటకుదరదే. వేరొకరు పూర్వపక్షి అని చెప్పుటయు సరికాదు. ప్రకాశమాత్రస్వరూపమైన బ్రహ్మమునకు కల్యాణగుణములు అన్నియు మిథ్య అని ఇతరులు చెప్పలేదే! కనుక ఈ అధికరణమునకు పూర్వపక్షి ఎవరను ప్రశ్న వచ్చుచున్నది.

**సమాధానము:-** జీవబ్రహ్మములు వేరువేరను భావముతో అధికరణపూర్వపక్షము ప్రవర్తించుట జరిగినది. దానికి "న స్థానతోఽపి పరస్యోభయలిఙ్గమ్" - పృథివ్యాది స్థానములలో నున్నప్పటికిని హేయ

ప్రత్యనీకత్వ కల్యాణైకతానత్వరూప ఉభయలింగము బ్రహ్మము అని శ్రుతిస్మృతులన్నియు చెప్పుచున్నవని బాదరాయణులు సమాధానమును చెప్పిరి. పైనున్న సూత్రములలో అద్వైతమతరీతిగా పూర్వపక్షము చేసి, ఆ మతమును ఖండించుటచేత అద్వైతియే ఈ అధికరణమునకు పూర్వపక్షి యని గ్రహించవలెను.

అద్వైతులు "నిర్గుణం నిరంజనం' అని శ్రుతి చెప్పినదిగనుక, బ్రహ్మమననది గుణములు లేనిది, అనగా సర్వగుణశూన్యము అని చెప్పుటయే ప్రామాణికమగును. సత్యకామత్వసత్యసంకల్పాదిగుణములను చెప్పు శ్రుతివాక్యముల గతి యేమగును? అన్నచో, అవి అవిద్యాపరికల్పితమైన అర్థవాదవాక్యములే యగునని అనగా గుణవచనమనునది ప్రలోభనార్థమే చెప్పబడినవి; యథార్థముగా వాటిని చెప్పలేదు, గుణములు లేవన్నచో బ్రహ్మమునకు దోషత్వమే స్వాభావికమని గ్రహించకూడదు. వస్తువృత్త్యా నిర్దోషము - నిర్గుణము అని యున్న (వస్తుస్వరూపేణ అవస్థితస్య)బ్రహ్మమునకు అవిద్యయొక్క సంబంధముచే జీవభావమును అనుభవించుటయే తప్ప, వస్తుస్థితిలో దోషము లేనిది అనుటయే ప్రామాణికమగును. గుణము, విగ్రహము, సంసారసంబంధము మొదలైనవన్నియును స్వప్నదశలో సంభవించగల రాజ్యపట్టాభిషేక, శిరచ్ఛేద, చోర, వ్యాఘ్ర ఇత్యాదులచే కలుగు మోద,భయాదులవంటివే యగును. అనగా, బ్రహ్మమునకు నిర్దోషత్వము, నిర్గుణత్వము, వాస్తవము. గుణవిగ్రహాదులు అవిద్యచే ఏర్పడినవియే. అవాస్తవములు మిథ్య. బ్రహ్మభిన్నమైన జీవునిసంసారము మిథ్య. కనుక నిర్దోషత్వమే బ్రహ్మము అని యర్థము. ఈ విధముగా, జీవునియొక్కయు, ఈశ్వరునియొక్కయు ఐశ్వర్యమును అపహరించు మిథ్యావాదులను నిరాకరించుటకే ఈ అధికరణమును సూత్రకారులు ఆరంభించియున్నారు.

అద్వైతులు నిర్గుణము నిరంజనము ఇత్యాది వాక్యములతో బ్రహ్మము నిర్గుణము అందురు. కల్యాణగుణములును చెప్పబడియున్నవిగదా! అన్నచో, అవి మొదటలో చెప్పబడినవి. నిర్గుణవాక్యములు అనన్తరసందర్భములలో చెప్పబడినవి, నిషేధరూపమైన అర్థమును చెప్పుటచే లోకమందును విధిపూర్వకముగనే నిషేధము ఉండుటయు మనము చూచుచున్నాముగదా! లేనిదానిని నిషేధించుట సాధ్యము కాదుగదా! గుణవిధాయక శాస్త్రము ముందుగను, నిషేధశాస్త్రము తరువాతిదిగ నుండవలెను. అందుచే గుణవిధాయక శాస్త్రము బాధ్యమై నిషేధశాస్త్రము బాధకముగ చెప్పబడవలెను. ఇట్లు పూర్వవాక్యము కంటెను పరవాక్యము ప్రబలమని గ్రహింపవలెను. ఇట్లే కర్మప్రతిపాదకశాస్త్రములోకూడ నున్నది.

పూర్వమీమాంసలో అపచ్ఛేదాధికరణములో "పఞ్చఋుత్విజః సమన్వారబ్ధాః'' - వీరు ఒకరి కచ్చను పట్టుకొని వేదిని చుట్టి రావలెను. అధ్వర్యువును ప్రస్తోత పట్టుకొనవలెను. ప్రస్తోతను ప్రతిహర్తయు, ప్రతిహర్తను ఉద్గాతయు, ఉద్గాతను బ్రహ్మ, బ్రహ్మను యజమానుడు పట్టుకొని వేదియొక్క వెలుపలిప్రక్కననే ప్రదక్షిణము చేయవలెను. చుట్టి వచ్చుచున్నపుడు, విచ్ఛేదము కలిగినచో, దానికి ప్రాయశ్చిత్తము చెప్పబడినది. "బహిష్పవమానం ప్రసర్పంథం యద్యుద్గాతా అపచ్ఛిద్యేత అదక్షిణః తద్యజ్ఞః సంస్థాప్యః తేన పునః యజేత'' (ప్రదక్షిణము చేయుచున్నపుడు ఉద్గాతచేతిని వదలి విచ్ఛేదము ఏర్పడినచో, ఋుత్విక్కులకు దక్షిణయివ్వకనే ఆ యాగమును వదలివేయవలెను. యజమానుడు తిరిగి ఆ యాగమును చేయవలెను. అప్పుడు వెనుకనిచ్చినదిగా చెప్పబడిన దక్షిణనే ఇయ్యవలెను) ప్రతిహర్తచేతిని ఎత్తి విచ్ఛేదము కలిగినచో "సర్వవేతసమ్ దద్యాత్''(అంతద్రవ్యమును ఇచ్చివేయవలెను). ఈ రెండుశాస్త్రములును అపచ్ఛేదాధికరణమునకు విషయము.



ఉద్గాత ఒకయాగమందు చేతిని వదలినచో దానికిగల ప్రాయశ్చిత్తమును చేయవలెను. ప్రతిహర్త ఒక యాగ మందు చేతిని వదలివేసినచో, దానికి తగిన ప్రాయశ్చిత్తమును చేయవలెను. ఒక యాగమందు వీరు పౌర్వాపర్యేణ - ముందువెనుకలుగా చేతులు వదలివేసి యాగమునకు విచ్ఛేదమును కలిగించినచో, "పూర్వశాస్త్రస్య దౌర్బల్యం, పరశాస్త్రస్య ప్రాబల్యమ్''. అనగా, ముందు చేతిని వదలివేసి విచ్ఛేదమును కలిగించినవారికి చెప్పబడిన ప్రాయశ్చిత్తమును వదలి, తరువాతివారు చేసిన విచ్ఛేదమునకు విధింపబడిన ప్రాయశ్చిత్తమును అనుష్ఠించవలెను. ఈ విధముగా పూర్వశాస్త్రమునకు దౌర్బల్యమును సిద్ధాంతముగా అపచ్ఛేదాధికరణమందు చెప్పియున్నారు. కనుక, పూర్వమీమాంసాన్యాయమునకు విరోధము లేకుండ, పరశాస్త్రమైన నిర్గుణవాక్యము ప్రబలము అని చెప్పి సగుణవాక్యములు నిరాకరింపబడవలెను అని.

ఈ విధముగా అద్వైతులు చెప్పుట పూర్వమీమాంసాన్యాయములకు విరోధమే యగును. అనగా, ఉత్సర్గాపవాదన్యాయము అని ఒక న్యాయమున్నది. దాని ప్రకారము ఇచ్చటకూడ అర్థమును చెప్పుకొనవలెను. అనగా, 'న హింస్యాత్ సర్వా భూతాని' అను శాస్త్రము సర్వప్రాణిహింసను నిషేధించినది. ఉత్సర్గమనగా సామాన్యమని అర్థము. ప్రాణిహింస చేయకూడదు - త్యజించవలెను అనుటచే ఇది ఉత్సర్గశాస్త్రమగుచున్నది. "అగ్నీషోమీయం పశుమాలభేత'' (అగ్నీషోమీయయాగములో పశ్వాలంభనము చేయవలెను అని శాస్త్రము విధించుచున్నది.) ఇది సామాన్యశాస్త్రమునకు వ్యతిరేకమైనది. ఈ రెంటిలో ఏ శాస్త్రమును ప్రామాణికముగా గ్రహించవలెను అని విచారము. కాని, అపవాదశాస్త్రముచే ఉత్సర్గశాస్త్రము బాధింపబడుచున్నది. అందుచే అగ్నీషోమీయయాగవ్యతిరిక్తస్థలములలో మాత్రము ప్రాణిహింసచేయకూడదు అని ఉత్సర్గశాస్త్రమునకు సంకోచమును చెప్పి అర్థమును చెప్పవలెనే తప్ప, ఉత్సర్గశాస్త్రముచే అపవాదశాస్త్రము బాధింపబడి అగ్నీషోమీయ యాగమందును పశ్వాలంభనము చేయకూడదని నిషేధించుచున్నదని చెప్పకూడదు అని పూర్వమీమాంసలో ఉత్సర్గాపవాదాధికరణమందు నిర్ణయింపబడినది. కనుక, ఇచ్చటకూడ, నిర్గుణం నిరంజనమ్ ఇత్యాది ఉత్సర్గ శాస్త్రము సత్యసంకల్పత్వసర్వజ్ఞత్వాది కల్యాణగుణగణములను చెప్పు శాస్త్రముచే బాధింపబడి, కల్యాణగుణవ్యతిరిక్త దేహగుణములను నిషేధించుచున్నదని గ్రహించవలెనే తప్ప, నిర్గుణవాక్యముచేత కల్యాణగుణములు నిషేధింపబడినవని అర్థమును గ్రహించరాదు. ఇట్లు ఇచ్చట, ఉత్సర్గాపవాదన్యాయమునే ప్రమాణముగా గ్రహించవలెను.

అయ్యా! నేనును పూర్వమీమాంపలో చెప్పబడిన అపచ్ఛేదన్యాయమును గ్రహించియే, పరస్య ప్రాబల్యము-పరుని ప్రాబల్యము, పూర్వముయొక్క దౌర్బల్యమును చెప్పితినే?

స్వామీ! అపచ్ఛేదన్యాయము ఇచ్చట ఉపయోగించబడదు. ఉత్సర్గాపవాదన్యాయముచేసగుణనిర్గుణ వాక్యములకు విషయభేదముచేత విరోధము లేదు అని చెప్పితిమి. ఆ విధముగనే విరోధమనునది శాన్తించిన తరువాత అపచ్ఛేదన్యాయమునకు ప్రసక్తియే లేదుగదా! తుల్యవిషయముగా నున్నచోగదా! విరోధము వచ్చుట. విషయభేదే సతి, న విరోధప్రసక్తిః. కనుక అపచ్ఛేదన్యాయమునకు ఇచ్చట అవకాశమే లేదు. అంతే కాదు, అపచ్ఛేదన్యాయము అనియతమైన పూర్వాపరవిషయములోనే ప్రవృత్తమగును. నీసిద్ధాంతప్రకారము, నిర్గుణ-శాస్త్రము ఎప్పుడును పరముగనే యుండును. గుణవిధాయకశాస్త్రము సర్వదా పూర్వముగనే ఉండవలెనుగదా!

కనుక, అనియతపూర్వాపరవిషయములో చెప్పబడిన అపచ్ఛేదన్యాయమును నియతపూర్వాపరవిషయమందు (ఇచ్చట) ప్రమాణముగా గ్రహింపలేము.

పైగా, ఉపక్రమాధికరణన్యాయము ప్రకారము సగుణవాక్యమునకే ప్రాబల్యమును చెప్పవలెను. పూర్వమీమాంసలో ఉపక్రమాధికరణములో దాత,ప్రతిగృహీతలలో ఎవరు అశ్వప్రతిగ్ర హణమును చేయవలెను అని సందేహమురాగా, ఉపక్రమవాక్యము ననుసరించి దాతయే అశ్వప్రతిగ్రహణముచేయవలెనని "ప్రజాపతి ర్వరుణాయాశ్వమానయన్" అని నిర్ణయించియుండుటచే అట్లే ఇచ్చటకూడ సగుణవాక్యము పూర్వము చెప్పబడియుండుటచేత ప్రబలమగుచున్నది. "పునః నిర్గుణవాక్యములలో ప్రాబల్యము ప్రశ్న లేదు" అని నిర్ణయించవలెను.

ఇంకను, భేదమును అంగీకరించని మీరు పూర్వశాస్త్రములు పరశాస్త్రములు అని ఎట్లు నిర్ణయము చేయుదురు? భేదము లేకుండ పూర్వాపరములను నిర్ణయించుట సాధ్యము గాదే అందుచేత మీచే అపచ్ఛేద న్యాయమును ఉపపన్నము చేయలేరు. కనుక, మీరు చెప్పు నిర్గుణవాక్యప్రాబల్యము, దానికి ప్రమాణముగా చెప్పు అపచ్ఛేదన్యాయము సిద్ధింపనేరవు. కనుక బ్రహ్మము హేయప్రత్యనీకమై కల్యాణగుణవిశిష్టముగనే యుండును అని సిద్ధించుచున్నది.

స్వామీ! నేను శ్రుతిని ప్రమాణముగా తీసుకొని మిథ్యాత్వమును ఇప్పుడు స్థాపింతును. శ్రుతి చెప్పునదియే తత్త్వము. యథార్థము. మాతాపితృసహస్రయోరపి - వేయిమంది మాతాపితరులకంటెను వత్సలతరమైనది శాస్త్రము. న ఖలు మాతా విషం దదాతి - తల్లి విషమును ఇయ్యలేదుగదా! అట్లే శ్రుతి లేని మిథ్యాత్వమును చెప్పదుగదా! శ్రుతి చెప్పుదానిని చెప్పుదును - వినుడు- "అసదేవేదమగ్ర ఆసీత్" (పరిదృశ్యమైన ఈ జగత్తు అసత్తుగనే యుండెను. ) అని శ్రుతి చెప్పుటచే, ప్రపంచమిథ్యాత్వము సిద్ధించుచున్నది (అనుచున్నారు) ఇదియును యుక్తిమత్తు కానేరదు. ఏలననగా, ఈ వాక్యముతరువాత 'కతమసదస్సజ్జాయతే?" అన్న వాక్యమున్నది. (అసత్తునుండి సత్తైన జగత్తు ఎట్లు సృష్టింపబడును?) అని ప్రశ్న వచ్చుచున్నది. ఇందుచే కార్యస్య - ప్రపంచస్య సత్త్వమ్ అంగీకృత్య, కారణాసత్త్వమును ఆక్షేపించుచున్నది. కనుక కార్యమపి సత్ - యథార్థము. కారణమపి సత్ - యథార్థము అని చెప్పబడినట్లైనది. కనుక, "తద్ధైక ఆహుః' అని ఏకశబ్దముచే అసత్త్వమనునది ఇతరుల(పూర్వపక్షుల) పక్షమని స్పష్టమగుచున్నది.

అయ్యా! ఈ వాక్యమును వదలివేసి, మరియొకశ్రుతివాక్యమును చెప్పుచున్నాను వినుడు - "యథా సోమ్య ఏకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్", 'వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' అని వెనుక చెప్పబడిన శ్రుతివాక్యమునకు పూర్వమున్న ఈ శ్రుతివాక్యము మృత్తికేత్యేవ సత్యమ్ అని చెప్పియుండుటచేత ప్రపంచము మిథ్య అని సిద్ధించుట లేదా?

అయ్యా మీరు చెప్పు ఈవాదముకూడ సరికాదు. ఎందులకనగా ఇచ్చట కార్యమునకు కారణాతిరిక్త- ద్రవ్యమే- అదిమాత్రమే నిషేధింపబడుచున్నది. కార్యమనునది కారణాతిరిక్తద్రవ్యము కాదనిమాత్రమే చెప్పుచున్నది, ఇతరద్రవ్యము కాదు సుమా అని నిషేధించుచున్నదే తప్ప కార్యముయొక్క మిథ్యాత్వమును చెప్పుట లేదు. "సర్వం మృణ్మయం విజ్ఞాతం భవతి' తరువాతనున్న "మృత్తికేత్యేవ" అను అవధారణమును సూక్ష్మముగా పరిశీలించినచో కార్యమపి మృత్తికేత్యేవ అని చెప్పుటయే ప్రామాణికమగును. ఇట్లైనచో, మరి



## ॥అహికుణ్డలాధికరణమ్॥3-2-6 ॥

### ॥॥ పూ.సూ.॥ ఉభయవ్యపదేశాత్ తు అహికుణ్డలవత్॥ 3-2-26॥

**మూర్తామూర్తాత్మకస్య అచిత్ప్రపంచస్య బ్రహ్మణో రూపత్వం "ద్వే వావ బ్రహ్మణో రూపే"(బృ.4-3-1) ఇత్యాదినోపదిశ్యతే।**

**"అథాత ఆదేశో నేతి నేతి"(బృ.4-3-6) ఇతి మూర్తామూర్తాదివస్తురూపతయా బ్రహ్మణః ఇయత్తా ప్రతిషిధ్యతే।**

యొక శ్రుతివాక్యమును చెప్పుచున్నాను. వినుడు. అనగా "నేహ నానాస్తి" అను శ్రుతివాక్యము మాకు అవలంబన మగుచున్నది. సరి ఇట్లు చెప్పుటయు సరిగాదు. "ఘటత్వవిశిష్టే ఘట ఇవ ప్రభావిశిష్టే భాస్కర ఇవ" అనినట్లుగా చేతనాచేతనవిశేషణయుక్తమైన బ్రహ్మము నుండి జగత్తు అనునది ఆ చేతనాచేతనవిశిష్టమైన బ్రహ్మముయొక్క ప్రకారముగా, విశేషణముగా - ప్రకారతైకస్వభావముగనుక పృథగవస్థాభావాత్ - వేరుగా నుండుట అనునది సాధ్యముగాదు గనుక బ్రహ్మమునుండి భేదమనునది లేదు అని అంగీకరించి అబ్రహ్మాత్మకమైన నానావస్తువు లేదు అని ఈ శ్రుతి వాక్యమునకు అర్థమని గ్రహించవలెను. "నేతి నేతి" అను శ్రుతియు, ఇట్టిది కాదు, ఇట్టిది కాదు అని నిషేధించుచున్నదే తప్ప ప్రపంచమిథ్యాత్వమును చెప్పుట లేదు. కనుక ఈవిధముగా ఈ అధికరణములో మృషావాదుల పక్షము సూత్రకారులచేతనే ఖండింపబడుచున్నది అని ఈ అధికరణ సారాంశముగా అధికరణసారావళిలో చెప్పబడుచున్నది.

ప్రతి అధికరణములోను, శ్రుతప్రకాశికలో పరమతనిరసనము ప్రత్యేకముగా చేయబడుచున్నది. ఉభయలింగాధికరణములో పరమతమును నిరసించక అహికుండలాధికరణములో ఈ అధికరణములో చెప్పవలసినదానిని ప్రసాదించుచున్నారు.

ఉభయలింగాధికరణము ముగిసినది.

## ॥అహికుణ్డలాధికరణము॥ 3-2-6 ॥

**సంగతి:-** మూర్తామూర్తములైన అచిత్ప్రపంచముయొక్క రూపము "ద్వేవావ బ్రహ్మణో రూపే" (బృ.4-3-1) అనునది. 'అథాత ఆదేశః నేతి నేతి' (మూర్తామూర్తమైన అచిద్వస్తుశరీరమాత్రము బ్రహ్మము అని తలంచవలదు.) అని ఇయత్తను మాత్రము నిషేధించుచున్నది. "న హ్యేతస్మాత్ నేత్యన్యత్ పరమస్తి" అని బ్రహ్మముకంటెను అన్యత్ - వేరైన ఉత్కృష్టమైన వస్తువు లేదు అని చెప్పబడినది. ఈ విషయమును స్పష్టము చేయుటకు అనగా ఉపపాదించుటకు "అథ నామధేయం సత్యస్య సత్యమ్ ప్రాణావై సత్యం, తేషామేష సత్యమ్" అని (ప్రాణశబ్దనిర్దిష్టమైన ప్రాణసహచరులైన జీవులకంటెను పరమాత్మ సత్యము అనియు, ఆ బ్రహ్మమునకు ఎప్పుడును జ్ఞానసంకోచములేనందున ప్రాణములకంటెను సత్యమైనవాడు). ఇట్లే "ప్రధానక్షేత్రపతి ర్గుణేశః" అని శ్రుత్యంతరములో రూపత్వమును వివరించియుండుటను చూపిరి. "పతిం విశ్వస్య ఆత్మేశ్వరమ్" (తై.నా.3), "నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం"(శ్వే.6-13) మొదలైన శ్రుతులచేతను, ఈ యర్థము తెలియవచ్చుచున్నదని వెనుకటి అధికరణములో చెప్పబడినది. (ఇచ్చట చెప్పబడియున్న శ్రుతుల అర్థము వెనుకటి అధికరణములో విశదముగా భాష్యమందున్నదానిని అనుసరించియే వ్రాయబడినది.)

గుణేశః, ఆత్మేశ్వరం ఇత్యాదులలో ఈశ్వరత్వము చెప్పబడియుండుటచే (ఈశ్వరుడు అనగా నియంత

"న హ్యేతస్మాదితి నేత్యన్యత్ పరమస్తి" ఇతి బ్రహ్మణోన్యదుత్కృష్టం న హ్యస్తీతి ప్రతిపాదితమ్। తదుపపాదనాయ, "అథ నామధేయం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్" ఇతి ప్రాణశబ్దనిర్దిష్టేభ్యశ్చేతనేభ్యోప్యేష సత్యమితి కదాచిదపి జ్ఞానాదిసఙ్కోచాభావాదుక్తమ్। తథా "ప్రధానక్షేత్రపతిర్గుణేశః" (శ్వే.6-16) "పతిం విశ్వస్యాత్మేశ్వరమ్॥" (త్రై.నా.3), 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్।"(శ్వే.6-13) ఇత్యాది శ్రుతేశ్చ అయమర్థోఽవగమ్యతే -

తస్యాచిద్వస్తునో బ్రహ్మస్వరూపత్వప్రకార ఇదానీం చిన్త్యతే బ్రహ్మణో నిర్దోషత్వసిద్ధ్యర్థమ్- కిం అస్యాచిద్వస్తుని బ్రహ్మరూపత్వం అహికుణ్డలన్యాయేన, ఉత ప్రభాప్రభావతోరివైకజాతియోగేన, ఉత జీవస్యేవ విశేషణవిశేష్యతయా

---

అని అర్థము) నియామ్యములైన వస్తువులు లేక నియంతగా నుండుట సాధ్యముకాదుగదా! అందుచే నియామ్యత్వలక్షణమైన విభూతిత్వము సిద్ధించుచున్నది అదియే రూపమనబడుచున్నది. రూపత్వమునే వివరించి చూపుచున్నారు అని గ్రహించవలెను.

భాష్యములో "చేతనాచేతనాత్మక(చిదచిత్) ప్రపంచస్య బ్రహ్మణః" అని చెప్పక, "అచిత్ప్రపఞ్చస్య" అని చెప్పుటచే అన్యయోగమును వ్యవచ్ఛేదించిరని తలంచరాదు. సంగతికై అచిత్తును మాత్రము చెప్పిరని గ్రహించవలెను. "ద్వే వావ బ్రహ్మణో రూపే"అని ఇచ్చట రూపవిధిగా భావించకూడదు. నిషేధించుటకై అనువదించిర"ని గ్రహించవలెను. పక్షమును ఖండించుటకై 'నేతి నేతి' అని ఇయత్తను ప్రతిషేధించుటయగును.

**విషయము:-** అచిద్వస్తువునకు బ్రహ్మరూపత్వప్రకారము విచారింపబడుచున్నది.

**సంశయము:-** అచిద్వస్తువునకు బ్రహ్మరూపత్వము అహికుణ్డలన్యాయేనవా? (రీతిలోనా?) అనగా పాము చుట్టచుట్టుకొనుట, సాగియుండుట వలెనా?ఒక్కొక్క ద్రవ్యముఅవస్థావిశేషమునుపొందియుండుట వంటిదా? లేక ప్రభాప్రభావద్రూపేణ ఏకజాతీయయోగేనవా(సంబంధముచేతనా?) అనగా ఒకే జాతికి చెందినదా? (ఇచ్చట ఖండ, పూర్ణశృంగములుగల ఏకజాతీయ గోవ్యక్తిని దృష్టాంతముగా చూపుట సాధ్యమైనను, గుణప్రధానభావమును చెప్పవలెనని ఉద్దేశించి ప్రభాప్రభావద్రూపేణ అని ప్రసాదించిరి) లేక జీవునివలె విశేషణవిశేష్యమై, అంశాంశీభావము చెప్పబడుచున్నదా? అనగా, వెనుక అంశాధికరణములో జీవునికిని బ్రహ్మమునకును అంశాంశిభావము చెప్పబడినది. ఆవిధముగా ఇచ్చటకూడ అచిత్తుకును, బ్రహ్మమునకును అంశాంశిభావము చెప్పబడుచున్నదా? అని సంశయము.

అయ్యా! "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్" (శా.మీ. 1-4-23), "తదనన్యత్వ మారంభణ శబ్దాదిభ్యః" (శా.మీ. 2-1-15) అను సూత్రములలో సూక్ష్మచిదచిద్వస్తువిశిష్టబ్రహ్మమునుండి స్థూలచిదచిద్విశిష్టము యొక్క ఉత్పత్తియు, తదనన్యత్వము నిర్ణయింపబడియుండుటచే- అచిత్తునకును, బ్రహ్మమునకును అంశాంశిభావము నిర్ణయింపబడియుండుటచే, అచిత్తుకును బ్రహ్మమునకును అంశాంశిభావము నిర్ణయింపబడినందున ఈ అధికరణములో సంశయమునకు ప్రసక్తియే లేదే?

అయ్యా మీరు చెప్పునది నిజమే. కాని, ఈ అధికరణములో ఇక విచారించి, స్థాపింపబోవు విశేషణవిశేష్యభావముతోనే ప్రకృత్యధికరణమందును ఆరంభణాధికరణమందును విశేషణవిశేష్యభావముతోనే చెప్పబడినవని గ్రహింపవలెను.



అంశాంశిభావేన ఇతి।

ఇహ స్థాప్యమానం విశేషణవిశేష్యభావమఙ్గీకృత్య, "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్" (శారీ.1-4-23), "తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్యః" (శారీ.2-1-15) ఇత్యత్ర సూక్ష్మచిదచిద్వస్తువిశిష్టాద్బ్రహ్మణః స్థూలచిదచిద్వస్తువిశిష్టస్యోత్పత్తిరనన్యత్వం చోక్తమ్।

కిం యుక్తమ్? అహికుణ్డలవదితి; కుతః? ఉభయవ్యపదేశాత్। "బ్రహ్మైవేదం సర్వమ్"(బృ.4-5-1) "ఆత్మైవేదం

---

**సంశయము వచ్చుటకు కారణము:-** "బ్రహ్మైవేదం సర్వమ్" అని బ్రహ్మమునకును ప్రపంచమునకును తాదాత్మ్యతను- ఐక్యమును చెప్పుచున్నది. "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అని అచిద్వస్తువులో, జీవునితో భగవానుడు అనుప్రవేశము చేయుచున్నాడనుటచే అచిత్తునకును బ్రహ్మమునకును భేదము చెప్పబడుచున్నది. ఇట్లు రెండువిధములుగా, చెప్పబడియుండుటచేత వీటికి బాధకముగాకుండ, ఒకటే పాము కుండలభావమును, (చుట్టుకొని కంకణమువలెనుండుట), ఋజుభావము అనగా పొడవుగానుండుటయు - రెండింటిని పొందుచున్నది. అదే విధముగా, బ్రహ్మము రెండు అవస్థలు గలదిగానున్నది అని చెప్పవచ్చుననిపించుచున్నది. బ్రహ్మమే అచిత్తుగాకూడ నున్నది అన్నచో, భేదశ్రుతులు వ్యర్థమైపోవును, బ్రహ్మమునకు పరిణామిత్వము అంగీకరించినట్లగును. ఇందులకై ప్రభా-ప్రభావద్రూపేణ ఉన్నవనిచెప్పినచో తాదాత్మ్యము, భేదము సిద్ధించుచున్నవి అని చెప్పవచ్చునని తోచుచున్నది. ఇట్లైనచో, తేజస్త్వజాతి ప్రభయందును, ప్రభావాన్ వద్దను ఉన్నట్టు ఈశ్వరత్వజాతి బ్రహ్మమునందును, అచిత్తులోను, ఉన్నట్లు అంగీకరించినట్లగును. అందుచే ఇదియును సరికాదు. అంశాంశిభావమును అంగీకరించినచో, భేదశ్రుతి బాధింపబడునేమో యని తోచుచున్నది. కనుక ఈ పక్షములలో ఏ పక్షము యుక్తిమంతమైన పక్షమో నిర్ణయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

**॥పూ.సూ.॥ ఉభయవ్యపదేశాత్ తు అహికుణ్డలవత్ ॥ 3-2-26 ॥**

**సూత్రార్థము:-** ***ఉభయవ్యవదేశాత్***= (బ్రహ్మముకంటెను లోకము) రెండువిధములుగను (వేరైనవిగను, వేరు కాదనియు) ఉన్నవిగా శ్రుతి చెప్పుటచే, **అహికుణ్డలవత్ తు**= పాము తన శరీరమును కుంచించుకొనినట్లు, పొడవుగా సాగదీసినట్లుగను (బ్రహ్మస్వరూపమే అచిత్తే'నది.)

**పూర్వపక్షము:-** అహికుణ్డలవత్ అనగా పాము కుండలభావమును, ఋజుభావమును కలిగియున్నట్టుగనే, బ్రహ్మమే అచిద్భావమును, బ్రహ్మభావమును పొందుచున్నది అని చెప్పవలెను. ఎందుకనగా, ఉభయవ్యపదేశాత్ - "బ్రహ్మైవేదం సర్వమ్" (ఇదం = పరిదృశ్యమైన ప్రపంచమంతయు సంపూర్ణముగా బ్రహ్మమే) అనియు, "ఆత్మైవేదం సర్వమ్" అనియు శ్రుతులు బ్రహ్మమునకును ప్రపంచమునకును తాదాత్మ్యతను చెప్పుచున్నవి. "హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేన ఆత్మనానుప్రవిశ్య" అను శ్రుతి అచిత్తునకును, బ్రహ్మమునకును భేదమును చెప్పుచున్నది. కనుక, పాముయొక్క కుండలభావము, ఋజుభావమువలె బ్రహ్మముయొక్క సంస్థానవిశేషమే అచిద్వస్తువులు అని సిద్ధించుచున్నది. అనగా, అహేః అహిత్వేన, అభేదేఽపి కుణ్డలభావ, ఋజుభావ-రూపసంస్థానవిశేషమును కలిగియుండుటచే భేదమును కలిగినదగుచున్నదో, ఆ విధముగనే బ్రహ్మము స్వరూపేణ అభేదముగను - అనగా ఒక్కటిగను, కార్యప్రపంచమును

సర్వం" (ఛాం.7-25-2) ఇతి తాదాత్మ్యవ్యపదేశాత్, "హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేనాత్మనానుప్రవిశ్య" (ఛాం.6-3-2) ఇత్యాది భేదవ్యపదేశాచ్చ అహేః కుణ్డలభావ- ఋజుభావవత్, తస్యైవ బ్రహ్మణః సంస్థానవిశేషా ఏవాచిద్వస్తూని ॥ 26 ॥

॥ పూ.సూ. ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్॥ 3-2-27 ॥

వాశబ్దః పక్షవ్యావృత్త్యర్థః। బ్రహ్మస్వరూపస్యైవాచిద్రూపేణావస్థానే భేదశ్రుతయః; బ్రహ్మణోऽపరిణామిత్వవాదిన్యోऽపి బాధితా భవేయుః। అతః యథా తేజస్త్వేన ప్రభాతదాశ్రయయోః భిన్నయోరపి, తాదాత్మ్యమ్, ఏవమచిత్ప్రపంచస్య బ్రహ్మణో రూపత్వమిత్యర్థః॥27॥

॥సి.సూ.॥ పూర్వవద్వా॥ 3-2-28॥

వాశబ్దః పక్షద్వయవ్యావృత్త్యర్థః। ఏకస్యైవ ద్రవ్యస్యావస్థావిశేషయోగే (ऽపి) బ్రహ్మస్వరూపస్యైవాచిద్ద్రవ్యరూపత్వాత్

---

పొందియుండుటచే భేదము గలదిగను అగుచున్నదని అర్థము.

స్వామీ! పాము అనునది విశ్రాంతిని తీసుకొనుటయు, సంచరించుటయు అను భోగవిశేషముకొరకు కుండలభావ, ఋజుభావరూపమైన సంస్థానవిశేషమును పొందియుండుట అనునది యుక్తమే యగును. సర్వజ్ఞుని గను, సర్వశక్తిమంతునిగ నున్న బ్రహ్మమునకు జ్ఞానానందములు లేని అచిత్ప్రపంచతాపత్తి యుక్తముగాదు.

అయ్యా, బ్రహ్మము తనయొక్క ప్రయోజనమును ఉద్దేశించి ప్రవర్తించుట లేదు. ప్రాణులను అనుగ్రహించుటకు కార్యప్రపంచమగుచున్నది. భోగానుష్ఠానాద్యుపయుక్తప్రపంచాత్మతాపత్తిని బ్రహ్మము పొందుచున్నది. అనగా కార్యప్రపంచరూపమైనది అని అర్థము. 26.

॥పూ.సూ. ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్ ॥ 3-2-27॥

**సూత్రార్థము:-** **ప్రకాశాశ్రయవత్=** (వేరువేరైన)కాంతి, దానికి ఆశ్రయమైన (సూర్యుడు మొదలైన) ద్రవ్యము అనునవి, **తేజస్త్వాత్=** ఒకే తేజోద్రవ్యముగనుక, (ప్రకాశము, ప్రకాశమునకు ఆశ్రయమైనవి రెండును ఒకటిగా నుండుటవలె), (వేరైన బ్రహ్మమును, ప్రపంచమును ఒకటిగనే గ్రహించవలెను)

వా శబ్దము అహికుండలభావమును, అంశాంశిభావమును (పక్షద్వయమును- సంశయకోటిలోని రెండుపక్షములను) వ్యావర్తించుచున్నది. బ్రహ్మస్వరూపమే అచిద్రూపేణ యున్నదన్నచో భేదశ్రుతి బాధింపబడును. బ్రహ్మమునకు అపరిణామిత్వమును చెప్పు శ్రుతియు బాధితమగును. అందుచే తేజస్స్వరూప ఏకజాతీయయోగేన ఐక్యము. ఈవిధముగనే అచిద్బ్రహ్మణోః బృహత్వరూప ఏకజాతీయయోగేన ఐక్యమ్, వ్యక్త్యాత్మనా భేదమ్ చెప్పబడినట్లైనది. ఈ సూత్రముకూడ పూర్వపక్షసూత్రమే. 27.

॥ సి.సూ.॥ పూర్వవద్వా ॥ 3-2-28 ॥

సిద్ధాంతము:- వాశబ్దము పూర్వపక్షద్వయమును వ్యావర్తించుచున్నది. అనగా, వెనుక చెప్పిన అహికుండలన్యాయమును, ప్రభాప్రభావద్రూపేణ ఏకజాతీయము అను పక్షమును వ్యావర్తించుచున్నదని అర్థము. పూర్వవద్వా అనుపదములచే అహికుండలవత్‌ను చెప్పవలెనని అర్థమును తీసుకొనరాదనుటకు "వా శబ్దః పక్షద్వయవ్యావృత్త్యర్థః" అని ప్రసాదింపబడినది. ఒకే ద్రవ్యమునకు అవస్థావిశేషమును అంగీకరించినచో బ్రహ్మస్వరూపమునకే అచిద్ద్రవ్యస్వరూపమును అంగీకరించినట్లగును. కనుక, ఉక్త దోషమునుండి రాహిత్యము లేకపోవును. అనగా అబాధితార్థకభేదశ్రుతులు బాధింపబడును అని అర్థము. దానివలన ప్రభాప్రభావద్రూప



ఉక్తదోషాదనిర్మోక్షః। అథ ప్రభా,తదాశ్రయయోరివ అచిద్బ్రహ్మణోర్బ్రహ్మత్వజాతియోగమాత్రమ్- ఏవం తర్హ్యశ్వత్వగోత్వవత్ బ్రహ్మేపీశ్వరే చిదచిద్వస్తునోశ్చానువర్తమానం సామాన్యమితి సకలశ్రుతిస్మృతివ్యవహారవిరోధః। పూర్వవదేవ - "అంశో నానావ్యపదేశాత్" (శారీ. 2-3-42), "ప్రకాశాదివత్తు నైవం పరః" (శారీ. 2-3-45) ఇతి జీవవత్ పృథక్సిద్ధ్యనర్హ-విశేషణత్వేనాచిద్వస్తునో బ్రహ్మాంశత్వమ్। విశిష్టవస్త్వేకదేశత్వేనాభేదవ్యవహారో ముఖ్యః । విశేషణవిశేష్యయోః స్వరూపస్వభావభేదేన భేదవ్యవహారో ముఖ్యః బ్రహ్మణో నిర్దోషత్వం చ రక్షితమ్। తదేవం ప్రకాశజాతిగుణశరీరాణాం మణివ్యక్తిగుణ్యాత్మనః ప్రతి అపృథక్సిద్ధలక్షణవిశేషతయా యథా అంశత్వమ్; తథేహ జీవస్యాచిద్వస్తునశ్చ బ్రహ్మ ప్రతి అంశత్వమ్ ॥ 28 ॥

॥సి.సూ.॥ ప్రతిషేధాచ్చ॥ 3-2-29 ॥

స వా ఏష మహాన్ అజ ఆత్మాऽజరోऽమరః" (బృ.6-4-25) "నాస్య జరయైతజ్జీర్యతి" (ఛాం.8-1-5) ఇత్యాదిభిః

---

ఏకజాతీయము అని చెప్పినచో అశ్వత్వ గోత్వమువలె బ్రహ్మము ఈశ్వరచిదచిత్తులలో అనువర్తమైన సామాన్యము - జాతి అని చెప్పినట్లైనది. ఇట్లు చెప్పినచో శ్రుతిస్మృతి-వ్యవహారములకు విరోధము వచ్చును. పూర్వవదేవ - "అంశో నానావ్యపదేశాత్"(శారీ.2-3-42), (ప్రత్యగాత్మ పరమాత్మకు అంశము అనగా అపృథక్సిద్ధవిశేషణము. ఎందుచేతననగా, నానా వ్యపదేశాత్ - భేదవ్యపదేశముచేత అని అర్థము.) 'ప్రకాశాదివత్తు నైవం పరః" (శారీ.2-3-45) (జీవుడు పరమాత్మయొక్క అంశము. అయినను జీవాత్మ ఎటువంటి స్వరూపస్వభావము గలవాడో పరమాత్మ అట్టివాడు కాడు. పరమాత్మ తాదృశస్వరూప స్వభావములు లేనివాడు.) అని పృథక్స్థిత్యనర్హవిశేషణత్వేన బ్రహ్మాంశత్వము - విడదీయలేని విశేషణమైన అచిద్వస్తువు బ్రహ్మమునకు అంశమగుచున్నది. విశిష్టవస్తువులో ఏకదేశమైయుండుటచే అభేదవ్యవహారము ముఖ్యముగనే యున్నది. విశేషణవిశేష్యముల స్వరూపస్వభావములు వేరువేరుగ నున్నచో భేదవ్యవహారముకూడ ముఖ్యముగనే యున్నది. బ్రహ్మణః నిర్దోషత్వమను అంశముకూడ రక్షితము. శరీరగతమైన బాలత్వయువత్వాది దోషములు విశేష్యమైన శారీరునికి అనగా జీవునికి ఎట్లు సంభవించవో, అట్లే అచేతనవస్తుగతమైన దోషములు విశేష్యభూత బ్రహ్మమువద్ద సంభవించవు అని అర్థము.

అపృథక్సిద్ధవిశేషణమై అంశముగా నుండుట యున్నదా? యను ప్రశ్నకు సమాధానముగా ప్రకాశము మణిని వదలి వేరుగా నుండనిదై మణియొక్క అంశమైయై యుండుట చూచుచున్నాము. ఇదేవిధముగా జాతి-వ్యక్తి, గుణము-గుణి, శరీరము-ఆత్మ మొదలైనవి అపృథక్సిద్ధవిశేషణములై ఎట్లు అంశము, అంశి అగుచున్నవో, అదేవిధముగా ఇచ్చటకూడ జీవుడును, అచిద్వస్తువును బ్రహ్మయొక్క అంశములే. 28.

॥ సి.సూ.॥ ప్రతిషేధాచ్చ ॥ 3-2-29 ॥

**సూత్రార్థము:-** **ప్రతిషేధాత్ చ** (బ్రహ్మమునకు అచేతనస్వభావములు లేవని) నిరసించుటచేతను, (జగద్బ్రహ్మలకు శరీరశరీరిభావరూపముగనే అంశాంశిభావమని తెలియుచున్నది.)

"స వా ఏష మహాన్ అజ ఆత్మాజరోమరః"(బృ.6-4-25), "నాస్య జరయా ఏతత్ జీర్యతి"(ఛాం.8-1-5) అను శ్రుతివాక్యములు బ్రహ్మమునకు అచిత్తుయందున్న జర - అనగా ముసలితనము, మొదలైన ధర్మములు లేవు అని నిషేధించియుండుటచే విశేషణవిశేష్యభావమే - అంశాంశిభావమే చెప్పవలెను.

స్వరూపపరిణామము లేకపోయినచో కార్యకారణములకు అనన్యత్వము మొదలైనవి ఎట్లు ఉప

**బ్రహ్మణోఽచిద్ధర్మప్రతిషేధాచ్చ విశేషణవిశేష్యత్వనైవాంశాంశిభావ ఇత్యర్థః॥ అతః సూక్ష్మచిదచిద్వస్తువిశిష్టం కారణభూతం బ్రహ్మ, స్థూలచిదచిద్వస్తువిశిష్టం కార్యభూతం బ్రహ్మేతి కారణాత్ కార్యస్యానన్యత్వమ్, కారణభూతబ్రహ్మవిజ్ఞానేన కార్యస్య జ్ఞాతతేత్యాది సర్వముపపన్నమ్॥ బ్రహ్మణో నిర్దోషత్వం చ రక్షితమ్। బ్రహ్మణో నిర్దోషత్వేన కల్యాణగుణాకరత్వేన చోభయలిఙ్గత్వమపి సిద్ధమ్॥ 29 ॥**

**॥ఇతి అహికుణ్డలాధికరణమ్॥**

## ॥పరాధికరణమ్॥3-2-7॥

### ॥పూ.సూ.॥ పరమతస్సేతూన్మానసమ్బన్ధభేదవ్యపదేశేభ్యః॥ 3-2-30 ॥

**ఇదానీమస్మాత్ పరస్మాత్ జగన్నిమిత్తోపాదానరూపపరమకారణాత్, పరబ్రహ్మణః పరమపి కిఞ్చిత్ తత్త్వమస్తీతి కైశ్చిద్ధేత్వాభాసై రాశఙ్క్య నిరాక్రియతే, అస్యోపాస్యస్య నిర్దోషత్వానవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణాకరత్వస్థేమ్నే॥**

---

పన్నములగును? అను ప్రశ్నకు సమాధానమును చెప్పుచున్నారు. - సూక్ష్మచిదచిద్వస్తువిశిష్టము కారణభూత బ్రహ్మము, స్థూలచిదచిద్విశిష్టము కార్యభూతబ్రహ్మము అని కార్యకారణములకు అనన్యత్వము. కారణభూత-విజ్ఞానేన కార్యస్య జ్ఞాతతేత్యాది- కారణభూతమైన బ్రహ్మమును తెలుసుకొనినచో, కార్యము సర్వము తెలిసిన దగును అని సర్వము ఉపపన్నమగుచున్నది. జ్ఞాతతేత్యాది అన్నచోట ఉన్న ఆదిశబ్దముచే సమానాధికరణ శబ్దములు వివక్షితములగుచున్నవి. విశేషణవిశేష్యభావేన - అంశాంశిత్వము చెప్పుటచే బ్రహ్మమునకు నిర్దోషత్వము రక్షింపబడినట్లైనది. బ్రహ్మణః నిర్దోషత్వేన కల్యాణగుణాకరత్వేన ఉభయ లింగత్వసిద్ధి. అనగా, బ్రహ్మము హేయప్రత్యనీకము, కల్యాణైకతానమై యున్నదిగనుక ఆ బ్రహ్మమునకు ఉభయలింగత్వము సిద్ధించుచున్నది అని అర్థము. 29

అహికుణ్డలాధికరణము ముగిసినది

## పరాధికరణము 3-2-7

***సంగతి:-*** ఉభయలింగాధికరణమందు పరమాత్మ హేయప్రత్యనీకుడు, కల్యాణగుణాకరుడు అని ప్రసాదించిరి. వెనుకటి అధికరణములో పరమాత్మకు ఉభయలింగత్వమును స్థిరపరచుటకై నిర్దోషత్వమును వివరించి చెప్పిరి. ఈ అధికరణములో పరమాత్మ చేతనాచేతనశరీరకుడై యున్నను, ఆ కారణముచేత వచ్చిన దోషము లేకపోయినను, జగత్కారణునిగా సర్వాంతర్యామిగా చెప్పబడిన పరమాత్మ కంటెను, వస్త్వంతరము (ఉత్తీర్ణమైన బ్రహ్మము) ఒకటి యుండుటచే కల్యాణగుణత్వమునకు, లోటు ఒకటి కలుగుచున్నదని ఆక్షేపము. ఇట్లు వెనుకటి అధికరణమున ఆక్షేపించిన సంగతి, భాష్యమందే పూర్వాధికరణము లోనున్న నిగమన - చివరలోనున్న- వాక్యముతో అన్వయించదగినదిగా ఈ అధికరణారంభవాక్యమందు సంగతిని ప్రసాదించిరి. అనగా, వెనుకటి అధికరణములో చివరివాక్యమైన "బ్రహ్మణః నిర్దోషత్వేన కల్యాణగుణాకరత్వేన చ ఉభయలిఙ్గమపి సిద్ధమ్" అను దానితో "ఇదానీం అస్మాత్ పరస్మాత్ జగన్నిమిత్త ఉపాదానరూపపరమకారణాత్ పరబ్రహ్మణః పరమపి కిఞ్చిత్ తత్త్వమస్తీతి కైశ్చిత్ హేత్వాభాసైః ఆశంక్య నిరాక్రియతే" అను ఈ అధికరణవాక్యము సంగతిని చెప్పుచున్నదని అర్థము. (బ్రహ్మము నిర్దోషమైనది గనుకను, సకలకల్యాణగుణములు గలదగుటచేతను, ఉభయలింగత్వము బ్రహ్మమునకు సిద్ధించుచున్నది



**తత్రేయమాశఙ్కా - యదిదం పరంబ్రహ్మోభయలిఙ్గమ్, ఏతస్మాత్ నిఖిలజగత్కారణాత్ పరమపి కిఞ్చిత్ తత్త్వమస్తి। కథమ్॥**

---

అని వెనుకటి అధికరణముయొక్కచివరలో చెప్పబడినది. ఈ అధికరణములో జగన్నిమిత్త, ఉపాదాన కారణమైన ఈ బ్రహ్మముకంటెను ఉత్కృష్టమైన తత్త్వము ఒకటి యున్నదని కొన్ని హేత్వాభాసములచే ఆక్షేపించి, పరిహరించుచున్నారని వెనుక చెప్పిన భాష్యమునకు అర్థము) భాష్యమందున్న అస్మాత్ అనునది సూత్రమందున్న 'అతః'అను పదముయొక్క అర్థము. "న స్థానతోపి పరస్య"అను సూత్రమందు పరశబ్దము ఉండుటను ఈ వాక్యములోని పరస్మాత్ అను పదము జ్ఞాపకము చేయుచున్నది . పరమకారణత్వప్రయుక్తమైన ఉత్కర్షమును తెలుపుచున్నది. పరబ్రహ్మణః అనుచోటనున్న పరశబ్దము, అనగా, కారణాంతరరాహిత్యమును - ఇతరకారణములేవియును లేకపోవుట చెప్పుచున్నది. ఈ ఉభయలింగమైన పరబ్రహ్మమునకు నిర్దోషత్వమును, అనవధికాతివయ అసంఖ్యేయకల్యాణగుణాకరత్వమును స్థిరపరచుటకై ఈ అధికరణము ప్రాప్తమగుచున్నది. అనగా ఆరంభింపబడుచున్నది.

స్వామీ! ఈ అధికరణపూర్వపక్షదశలో బ్రహ్మమునకు ఉభయలింగత్వము బాగుగా స్థాపింపబడలేదు. ఇది ఇట్లుండగా, ఉభయలింగత్వమును స్థిరపరుచుటకు అని ఎట్లు కుదురును?

అయ్యా మీరువిన్నది యుక్తియుక్తమైనను, పూర్వపక్షము అత్యంతము సారవంతముగనుక, ఉభయ లింగత్వమును సిద్ధవత్కృత్వతః చెప్పుచున్నారు. అందుచేతనే కైశ్చిద్ధేత్వాభాసైః అని సాయించిరి.

**విషయము:-** జగత్కారణభూత బ్రహ్మముయొక్క పరత్వమును గురించి విచారించుచున్నారు.

***సంశయము:-*** ఉభయలిఙ్గత్వేన అభిమతమైన బ్రహ్మముకంటెను ఉత్కృష్టమైనది పరమైనది అని ఒకటి యున్నదా? లేదా? అని సంశయము.

***సంశయము వచ్చుటకు కారణము:-*** సేతు, ఉన్మాన, సంబంధ, భేదవ్యపదేశాదులచే ఈ బ్రహ్మమే పరబ్రహ్మమని చెప్పుట సాధ్యము కాదు అని చెప్పవలెనన్నట్లు తోచుచున్నది. వీటికే వేరువిధముగా అర్థమును చెప్పుకొనినచో, ఈ జగత్కారణమైన బ్రహ్మమునే పరము, ఉత్కృష్టమైన బ్రహ్మము అని చెప్పవలెననియు తెలియుచున్నది. ఈ విషయమందు యుక్తమైన పక్షమేది అని నిర్ణయింపజాలని వానికి సంశయము కలుగుచున్నది.

### పూ.సూ.॥ పరమతః సేతూన్మానసమ్బన్ధభేదవ్యపదేశేభ్యః॥ 3-2-30 ॥

**సూత్రార్థము:- సేతూన్మానసమ్బన్ధభేదవ్యపదేశేభ్యః=** పరమాత్మ సేతువు అనియును, దీనికి మానము(కొలత)ను, (ప్రాపకమైన దీనికి వేరొక ప్రాప్యముతో) సంబంధమును, (ఆ వేరు వ్యక్తితో) భేదమును చెప్పుటచేత, ***అతః పరమ్=*** ఈ పరమాత్మవస్తువుకన్న గొప్పది వేరొక పదార్థము గలదు.

**పూర్వపక్షము:-** ఈ సూత్రము పూర్వపక్షసూత్రము. జగత్కారణభూతమైన బ్రహ్మము కంటెను వేరొక తత్త్వము ఉన్నదని పూర్వపక్షియొక్క అభిప్రాయము. దానిని నాలుగు హేతువులతో స్థాపించుచున్నాడు. సూత్రము చివరనున్న వ్యపదేశశబ్దము సేతు మొదలైన అన్ని శబ్దములలోను అన్వయించుచున్నది. ఇట్లు సేతు వ్యపదేశాత్, ఉన్మానవ్యపదేశాత్, సంబంధవ్యపదేశాత్, భేదవ్యపదేశాత్ అని నాలుగు హేతువులతో తన పక్షమును స్థాపించుచున్నాడు. "అథ య ఆత్మా స సేతుః విధృతిః" (ఛాం.8-4-1) అను శ్రుతి ఈ పరమాత్మను సేతువు అని వ్యపదేశించుచున్నది. అనగా పరమాత్మ సేతువు అని చెప్పుచున్నది. లోకములో

**'అథ య ఆత్మా స సేతరువిధృతిః' (ఛాం.8-4-1) ఇతి అస్య పరస్య సేతుత్వవ్యపదేశాత్‌। సేతుశబ్దస్య చ లోకే కూలాన్తరప్రాప్తిహేతౌ ప్రసిద్ధేరితోన్యదనేన ప్రాప్తవ్యమస్తీతి గమ్యతే। తథా, 'ఏతం సేతుం తీర్త్వాన్ధస్సన్ అనన్ధో భవతి" ఇతి**

---

సేతువు అనగా కూలాంతరమునకు - ఆవలి ఒడ్డునకు చేరుటకు సాధనముగా చెప్పబడుచున్నది. కనుక ఈ బ్రహ్మముకంటెను ప్రాప్తవ్యము - పొందవలసినది- మరియొకటి ఉన్నదని తెలియుచున్నది. ఏతం సేతుం తీర్త్వా అన్ధస్సన్ననన్ధో భవతి (ఛాం.8-4-2) అని సేతుశబ్దముచేత చెప్పబడిన ఈ పరమాత్మను దాటి, వేరొక ప్రాప్యమును పొందవలెనని తెలియుచున్నది.

ఉన్మానవ్యపదేశముచేతను; ఉన్మితం - అనగా పరిమితము అని అర్థము; ఈ బ్రహ్మమును పరిమితులతో చెప్పినందునను, "చతుష్పాత్ షోడశకలమ్"- అని పరిమితముగా చెప్పుటచేత సేతుశబ్దముచేత చెప్పబడినదానికంటెను, వేరైన ప్రాప్యము అపరిచ్ఛిన్నమైనది అని తెలియవచ్చుచున్నది.

సంబంధవ్యపదేశముచేతను - సేతు సేతుమత్తులకు ప్రాపకత్వ ప్రాప్యత్వ సంబంధము చెప్పబడి యుండుట గమనీయము. "అమృతస్య పరం సేతుం దగ్ధేంధనమివానలమ్" (శ్వే.6-1-9) (దగ్ధమైన ఇంధనము వలె స్వయంప్రకాశమైన అమృతస్య - మోక్షమునకు పరమైనది సేతువు), 'అమృతస్య ఏష సేతుః' (మోక్షమును పొందుటకిది సేతువు) అని చెప్పి యుండుటచేత పరాత్ - ఉత్కృష్టమైన ఈ బ్రహ్మముకంటెను ఉత్కృష్టమైనది వేరొకటి యున్నది అని తెలియుచున్నది. మొదట కేవల సేతుశబ్దము చెప్పబడినది. ఇచ్చట ప్రతిసంబంధినిర్దేశ సహితముగా - సేతువును దాటి పొందబడు స్థానమును చేర్చి చెప్పబడినది.

భేదవ్యపదేశముచేతను- పరముకంటెను పరమైనది వేరుగా చెప్పబడుటచేతను, 'పరాత్పరం పురుషం ఉపైతి' (ముండ.3-2-8) (పరునికంటెను వేరైన పరమపురుషుని పొందుచున్నాడు) 'పరాత్ పరమ్యత్ మహతో మహాన్తం' (తై. నారా.1-5) (పరముకంటెను పరమైనది, మహత్తుకంటెను మహత్తైనదియు)అనియు, ఈ విధముగా, "తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్" "తతోయదుత్తరతరమ్ తత్ అరూపం అనామయమ్" (శ్వే.3-9) (ఆ పురుషునిచే పురుషుడు అనబడు భగవానుడైన వాసుదేవునిచే ఇదం సర్వం - ఇదంతయు - ఈ దృశ్యప్రపంచమంతయు) పూర్ణం - నిండియున్నది - వ్యాపింపబడి యున్నది.) అని అర్థము (పూర్వము చెప్పబడిన పురుషునికంటెను ఏది ఉత్కృష్టమైనదో, అది కర్మకృతశరీరము - అనగా దుఃఖము లేనిది.) అని వేరైనదిగా భేదేన వ్యపదేశము చేయబడియుండుటచే. ఇట్లు ఈ నాలుగుకారణములచేతను జగత్కారణభూతమైన బ్రహ్మము కంటెను వేరొక ఉత్కృష్టమైన వస్తువు - తత్త్వము ఉన్నదని తెలియుచున్నది.

భాష్యమందు ఉన్మానవ్యపదేశమునకు ప్రమాణముగా చతుష్పాత్షోడశకలము అనునది చూపబడి యున్నది. ఇటువంటి శ్రుతి ఏదియు లేదు. కాని, షోడశకలాబ్రహ్మవిద్య ఛాందోగ్యోపనిషత్తులో నాల్గవ ప్రపాఠకములో అయిదవఖండములో ఆరంభించి చెప్పబడియున్నది. అనగా, హారీతుని శిష్యుడైన సత్యకామునికి ఋషభుడు మొదలైనవారు షోడశకలాబ్రహ్మవిద్యను ఉపదేశించియున్నారు. అందు బ్రహ్మమునకు ప్రకర్శవాన్, అనన్తవాన్, జ్యోతిష్మాన్, ఆయతనవాన్ అని నాలుగుపాదములు చెప్పబడినవి. ప్రాచీదిక్ (తూర్పుదిక్కు)కలా, ప్రతీచి(పడమటిదిక్కు)కలా,దక్షిణాదిక్(దక్షిణదిక్కు)కలా, ఉదీచీదిక్(ఉత్తర దిక్కు)కలా అని ఈ నాలుగుకళలును (కళ=అవయవము) బ్రహ్మమునకు ప్రకాశవాన్ అను పాదము. దీనిని ఉపదేశించిరి ఋషభులు. పృథ్వి, అంతరిక్షము, ద్యు, సముద్రము అను నాలుగు కళలుగలది అనన్తవాన్



**తరితవ్యతా చాస్యాభిధీయతే; అతశ్చాన్యత్ ప్రాప్యమస్తి। ఉన్మానవ్యపదేశాచ్చ - ఉన్మితం - పరిమితం ఇదం పరంబ్రహ్మ; (ఛాం.3-18-2) చతుష్పాదబ్రహ్మ షోడశకలమ్ ఇత్యున్మానవ్యపదేశాత్ । స చాయమున్మానవ్యపదేశః తేన సేతునా ప్రాప్యస్యానున్మితస్య అస్తితాం ద్యోతయతి । తథా సంబంధవ్యపదేశశ్చ సేతుసేతుమతోః ప్రాపకత్వప్రాప్యత్వలక్షణో దృశ్యతే, (శ్వే.6-18) "అమృతస్య పరం సేతుం దగే&థన్ధనమివానలమ్" "అమృతస్యైష సేతుః" (ముం.2-2-5) ఇతి। అతశ్చ పరాత్ పరమస్తి। భేదేన చ పరాత్పరం వ్యపదిశ్యతే, "పరాత్పరం పురుషముపైతి" (ము.3-2-8), 'పరాత్పరం యన్మహతో మహాన్తమ్" (తై.నారా.1-5) ఇతి చ। తథా "తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్॥ తతో యదుత్తరతరం తదరూపమనామయమ్" (శ్వే.3-9) ఇతి। అత ఏభ్యో హేతుభ్యః పరస్మాద్బ్రహ్మణః పరమపి కిఞ్చిదస్తీతి గమ్యత ఇతి॥ ఏవం ప్రాప్తేభిధీయతే–**

## ॥ సి.సూ.॥ సామాన్యాత్తు॥ 3-2-31॥

**తుశబ్దః పక్షం వ్యావర్తయతి। యత్తావదుక్తం సేతువ్యపదేశాత్ పరాత్ పరమస్తీతి తన్నోపపద్యతే । న హ్యయమత్ర కిఞ్చిత్ప్రాప్తం ప్రతి సేతురుచ్యతే ; "ఏషాం లోకానామసంభేదాయ॥" ఇతి సేతుసామాన్యేన సర్వలోకాసఙ్కరకరత్వశ్రుతేః ।సినోతి–**

---

అను పాదము. దీనిని అగ్ని ఉపదేశించెను. అగ్ని, సూర్యుడు, చంద్రుడు విద్యుత్ అను నాలుగు కళలు గలది జ్యోతిష్మాన్ అను పాదము. ఇది హంసచేత ఉపదేశింపబడినది. ప్రాణము, చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు అను నాలుగుకళలను గలది ఆయతనవాన్ అను పాము. దీనిని ఉపదేశించివారు మద్గు. మద్గు అనునది జలములోనుండు పక్షివిశేషము. హంసయు, మద్గు, వృషభదేవతచే, ఆవిష్టమై ఉపదేశింపబడినవి. ఈ విద్యను షోడశకళాబ్రహ్మవిద్యను ఉపదేశించునట్లు "ఆచార్యునిద్వారా విద్యను అధికరించిననే విద్య స్థిరప్రతిష్ఠితమగు" ననుటచే ఆచార్యుని సత్యకాములు ప్రార్థింపగా, దేవతలు ఉపదేశించునట్లు మార్పులేకుండ హారీతులును ఉపదేశించిరి. ఇటువంటి నాలుగుపాదములుగలదగుటచే చతుష్పాత్త్వము, షోడశకళత్వములు బ్రహ్మమునకు చెప్పబడినవి. ఈ అర్థమునమనువదించి భాష్యమందు 'చతుష్పాదః షోడశకళః'అని ప్రసాదించిరి. ఇది శ్రుతి వాక్యముకాదు. కొన్ని పుస్తకములలో ప్రశ్నోపనిషత్ 6-1 అని ఆకరము సూచించిరి. అది సరికాదు. అచ్చట చెప్పబడిన షోడశకళపురుషుడు జీవుడే, బ్రహ్మముకాదు. 30

## ॥ సి.సూ.॥ సామాన్యాత్తు॥ 3-2-31 ॥

**సూత్రార్థము:- సామాన్యాత్ తు=** (సేతువులకు) సామాన్యమైన(రెండు ప్రక్కలను ఉన్న పదార్థములను కలసిపోవకుండ కాపాడుట అను) గుణముచేతనే (సేతుశబ్దము చెప్పుచున్నది.)

సామాన్యాత్తు - ఈ సూత్రముచే పూర్వపక్షి చెప్పిన మొదటి హేతువును నిరసించుచున్నారు. సూత్రములోనున్న తు శబ్దము పూర్వపక్షమును నివర్తించుచున్నది. సామాన్యమ్ అనగా సాదృశ్యము. జలసేతు- ఆనకట్ట అనునది జలముల అసాంకర్యమును చేయుటవలె ఇదికూడ చేతనాచేతనముల అసాంకర్యమును చేయుచున్నది. అనగా సేతువ్యపదేశముచే - బ్రహ్మమును సేతువు అని చెప్పుటచే బ్రహ్మముకంటెను పరమైనది వేరొకటి ఉన్నదని తెలియుచున్నది అని మీరు చెప్పుట ఉపపన్నము కానేరదు. ఇచ్చట కూలాంతర (ఆవలి ఒడ్డు)ప్రాపకత్వేన మరియొక ప్రాప్యమును సేతువుగా చెప్పుట లేదు. "ఏషాం లోకాకరం అసంభేదాయ" సేతువు అనగా ఆనకట్ట లేక వారధి అని అర్థము. భూమిపై నీరు ప్రవేశించి, అన్ని ప్రదేశములను ఒక్కటిగా కలిపివేయకుండుటకు నీటికి ఆనకట్టవేయుదురు. అదేవిధముగా, సర్వలోకసాంకర్యము జరుగకుండుటకు

బధ్నాతి స్వస్మిన్ సర్వం చిదచిద్వస్తుజాతమసఙ్కీర్ణమితి సేతురుచ్యతే। "ఏతం సేతుం తీర్త్వా"ఇతి తరతిశ్చ ప్రాప్తివచనః యథా "వేదాన్తం తరతి" ఇతి॥

**॥సి.సూ.॥ బుద్ధ్యర్థః పాదవత్॥ 3-2-32 ॥**

యోఽయమ్ – చతుష్పాద్బ్రహ్మ షోడశకలమ్,(పూ.సూ.) "పాదోఽస్య విశ్వా భూతాని"" ఇత్యున్మానవ్యపదేశః; స బుద్ధ్యర్థః

---

పరమపురుషుడు సేతువుగా - ఆనకట్టగా, వారధిగా నున్నాడని అర్థము. అవయవవ్యుత్పత్తితో సంకరార్థకము సేతుశబ్దము అని చూపుచున్నారు "సినోతి'' అని. సినోతి- బధ్నాతి (బంధించుచున్నారు) స్వస్మిన్- తనవిషయమందు సమస్త చేతనాచేతనవస్తు సముదాయములను అసంకీర్ణములుగా, అనగా కలసిపోకుండ నుంచుచున్నాడని చెప్పుటచే సేతువు అని చెప్పబడుచున్నాడు. ఇట్లైనచో "ఏతం సేతుం తీర్త్వా'' అని శ్రుతిలో 'తీర్త్వా' - సేతువును దాటి అని స్పష్టముగా చెప్పబడియున్నదిగదా! దానికి ఏమి అర్థమును చెప్పుదురు? అన్నచో, ఇచ్చట వేదాన్తం తరతి అనునప్పటివలె అర్థమును చెప్పుకొనవలెను. అనగా తీర్త్వా అనుపదమునకు చేరి అను అర్థమునే గ్రహించవలెను. తరతిశ్చ ప్రాప్తివచనః కదా! 31.

**॥సి.సూ. బుద్ధ్యర్థః పాదవత్॥ 3-2-32 ॥**

**సూత్రార్థము:-** **బుద్ధ్యర్థః**= (బ్రహ్మమునకు పరిమితి చెప్పుట) ఉపాసనకొరకే యగును. **పాదవత్**= (వాక్కు మొదలైనవాటిని బ్రహ్మమునకు) పాదముగా చెప్పినవిధముగనే.

రెండవ కారణమును ఈ సూత్రములో నిరసించుచున్నారు. 'చతుష్పాత్ బ్రహ్మ షోడశకలమ్' అను ఉన్మానము చెప్పబడియుండుట "పాదోఽస్య విశ్వా భూతాని''(పు.సూ)- పరమపురుషునికి చరాచరాత్మకమైన ఈ ప్రపంచము పాదః-అంశము అని చెప్పబడిన ఉన్మానవ్యపదేశము, బుద్ధర్థమునకే, అనగా ఉపాసనార్థమే. సర్వవ్యాపియైన పరబ్రహ్మమును సులభముగా తెలుసుకొని ఉపాసించుటకు ఈ విధముగా ఒక మానమును కల్పించుకొని చెప్పబడినది. 'సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ' (తై.ఆన.1) అను వాక్యముచేత జగత్కారణభూతుడైన బ్రహ్మము స్వతః ఇయత్తతో తెలుసుకొనుటకు సాధ్యముకాదని తెలియుచున్నది. దానిచే ఉపాసకులు బ్రహ్మమును బాగుగా తెలుసుకొని ఉపాసించుటకు ఈ విధముగా శ్రుతి చెప్పుచున్నది. అపరిచ్ఛేద్యవాక్యము జగత్కారణభూతపరబ్రహ్మమును చెప్పుటలేదు. కాని అతడికంటె వేరైన మరియొకనినే చెప్పుచున్నదని భావించవలదు. 'తస్మాద్వా ఏతస్మాదాత్మనః ఆకాశః సంభూతః' (తై.ఆ.1), "సోఽకామయత బహుస్యామ్ ప్రజాయేయ'(తై.ఆ.9) అని సత్యజ్ఞానాదులచే చెప్పబడిన పరమాత్మనుండియే ఆకాశాదులు సృష్టింపబడినవి, అతడే నేను అనేకములుగ అగుదునుగాక అని సంకల్పించెను' కనుక అతడే జగత్కారణమనుటలో సందేహము లేదు.

పాదవత్- కనుక, 'వాక్ పాదః ప్రాణః పాదః చక్షుఃపాదః శ్రోత్రం పాదః' ఇత్యాది వాక్యములచే బ్రహ్మమునకు వాగాదిపాదవ్యపదేశము ఏవిధముగా ఉపాసనార్థము అని అనుచున్నామో, అదేవిధముగా షోడశకలాబ్రహ్మవిద్యయందును పాదోఽస్య విశ్వా భూతాని అనునప్పుడుకూడ గ్రహించవలెను.

దీనినే కొంత వివరింతుము. - వాక్పాదః ప్రాణఃపాదః చక్షుర్పాదః శ్రోత్రంపాదః' (ఛాం.1-8-2) మనస్సు అను బ్రహ్మము నాలుగు పాదములను గలది అని యర్థము. వాగాదులు మనస్సుచే నియమింప



ఉపాసనార్థః; "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై.ఆనం.1) ఇత్యాదిభిర్జగత్కారణస్య బ్రహ్మణోఽపరిచ్ఛిన్నత్వావగమాత్ స్వత ఉన్మితత్వాసంభవాత్। జగత్కారణత్వం హి తస్యైవ శ్రేయతే, (తై.ఆన.1) "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి"(తై.ఆనం.6) ఇతి। అతో యథా "వాక్ పాదః ప్రాణః పాదః చక్షుః పాదో శ్రోత్రం పాదః" (ఛాం.3-18-2)ఇత్యాదినా బ్రహ్మణో(మనసో?) వాగాదిపాదవ్యపదేశ ఉపాసనార్థః, ఏవమయమపి॥ 32 ॥

స్వయమనున్మితస్య కథముపానార్థతయాఽప్యున్మానసంభవః; తత్రాహ-

**॥సి.సూ.॥ స్థానవిశేషాత్ ప్రకాశాదివత్॥ 3-2-33 ॥**

---

బడునవి గనుక మనఃపాదాధ్యాసము వాగాదులకు యుక్తమేయగును. మనస్సు యథార్థముగనే వాగాదిపాదవత్తుగా కానేరదు గనుక, ఉపాసనార్థము ఇట్లు చెప్పబడినదిగా ఎట్లు భావించుచున్నామో అట్లే చతుష్పాత్త్వ షోడశకలాదులు బ్రహ్మమునకు చెప్పుట ఉపాసనార్థము అని గ్రహించవలెను.

వాక్పాదం ఇత్యాదులు బ్రహ్మమునకు చెప్పబడినట్లు భావింపరాదు. అపుడు 'అతః యథా' అని దృష్టాంతముగా చెప్పుట కుదరదు. బ్రహ్మవిషయమైన ఉన్మానవ్యపదేశాక్షేపమునకు వేరుస్థలములలోనున్న బ్రహ్మవిషయముగా చెప్పిన వాక్యమును దృష్టాంతముగా చెప్పుట (ఆక్షేపమునకు) పరిహారము కాదు. తరువాతి సూత్రముయొక్క వ్యాఖ్యానమందు శ్రుతప్రకాశికలో 'దృష్టాన్తభూత వాగాదివిషయం ఇదం సూత్రమ్' అని యుండుటను గమనించుడు. ఈసూత్రముయొక్క శ్రుతప్రకాశికావ్యాఖ్యానములో 'నహి నిఖిలజగత్కారణస్య ఈశ్వరస్య వాక్ప్రాణచక్షురాది కతిపయవస్తుపరిచ్ఛిన్నత్వం సంభవతి' అనువాక్యమునకు నిఖిలజగత్తునకు కారణమైన ఈశ్వరునికి వాగాదులచే పరిచ్ఛిన్నత్వము సంభవించదు, ఆ ఈశ్వరుని ప్రతీకములైన మనస్సుయొక్క ఆకాశముయొక్క- అనియే అర్థము. కనుక, 'మనోబ్రహ్మేత్యుపాసీత' అని యున్న దృష్టవిధి ప్రకరణములో వాగాదిపాదములు చెప్పబడియుండుటచే బ్రహ్మమునకు వాగాది పాదచతుష్టయమును చెప్పినదని భావించకూడదు. అట్లైనచో, 'చతుష్పాద్బ్రహ్మ' 'వాగేవ బ్రహ్మణః చతుర్థః పాదః' అని చెప్పబడియుండుటకు విరోధము వచ్చునే అని సందేహింపనవసరములేదు. ఉపనిషద్భాష్యకారులు "మన ఆఖ్యం బ్రహ్మ చతుష్పాత్' అనియు, 'మనోరూపస్య బ్రహ్మణః' అనియు, 'బ్రహ్మరూపస్య మనసః వాగేవ చతుర్థః పాదః' అనియు ఈ వాక్యములకు అర్థమును ప్రసాదించియుండుట గమనీయము. కనుక, మనస్సు అను బ్రహ్మము వాగాదిపాదచతుష్టయములను గలది అనియే అర్థమును చెప్పవలెను. 32.

ఉపాసనముకొరకు అపరిచ్ఛిన్నమైన వస్తువునకు పరిమితత్వము అనగా పరిమాణము, కొలత, ఎట్లు కుదురును? అను ఆక్షేపమునకు సమాధానము ప్రసాదించుచున్నారు-

**॥సి.సూ.॥ స్థానవిశేషాత్ ప్రకాశాదివత్ ॥ 3-2-33॥**

**సూత్రార్థము:-** **స్థానవిశేషాత్**=(అపరిచ్ఛిన్నమైన బ్రహ్మమునకు పరిమితులను చెప్పుట) ఉపాసనము కొరకే యగును. **ప్రకాశాదివత్** = (వ్యాపించియుండు) ప్రకాశము, ఆకాశము మొదలైనవాటిని (కిటికి, ఘటము' మొదలగు స్థానములతో సంబంధముచే) కిటికివెలుగు, ఘటాకాశము అని ప్రయోగించుట వలె.

ప్రతిపన్నమైన అనగా కనబడు వాగాది స్థానవిశేషరూపమైన ఉపాధిభేదముచే ఆ స్థానసంబంధము గలదిగా అనుసంధానము సంభవించును. ఎట్లు అన్నచో, ప్రకాశాదివత్ - అన్నిస్థానములలోను వ్యాపించియున్న

ప్రతిపన్న వాగాదిస్థానవిశేషరూపోపాధిభేదాత్ తత్సమ్బన్ధితయోన్మితత్వానుసన్ధానం సంభవతి; యథా ప్రకాశాకాశాదేర్వితతస్య వాతాయనఘటాదిస్థానభేదైః పరిచ్ఛిద్యానుసన్ధానసంభవ ఇత్యర్థః॥ 33॥

॥ సి.సూ.॥ ఉపపత్తేశ్చ। 3-2-34॥

యదుక్తమ్- "అమృతస్యైష సేతుః" (ముం.3-2-5) ఇతి ప్రాప్యప్రాపకసంబంధవ్యపదేశాత్ ప్రాపకాత్ పరం ప్రాప్యమస్తీతి – తన్న, ప్రాప్యస్య పరమపురుషస్య స్వప్రాప్తౌ స్వస్యైవోపాయత్వ ఉపపత్తేః॥ 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్॥" (ముం.3-2-3) ఇతి అనన్యోపాయత్వశ్రవణాత్॥ 34 ॥

ప్రకాశమునకు కిటికి, కుండ మొదలైన ఉపాధిభేదముచే పరిమితిని కల్పించి, అనుసంధానము ఎట్లు సంభవించుచున్నదో, అట్లే, కుదురును అని అర్థము. ఈ సూత్రము వెనుకటి సూత్రమునకు శేషముగా గ్రహింపవలెను.33

॥సి.సూ.॥ ఉపపత్తేశ్చ॥ 3-2-34 ॥

**సూత్రార్థము:-ఉపపత్తేః చ** = (ప్రాప్యమైన పరమాత్మవస్తువు తనను పొందుటకు తానే ఉపాయమగుట) తగినదే యగుటచే.

ఈ సూత్రముచే మూడవ కారణమును నిరసించుచున్నారు. అనగా, "సంబంధవ్యపదేశముచే -'సేతు సేతుమ'త్తునకును ప్రాపకత్వ ప్రాప్యత్వరూపసంబంధము చెప్పబడియుండుటచే ప్రాపకాత్ పరం ప్రాప్యమ్ అని ప్రాపకముకంటె ప్రాప్యము వేరు అని తెలియుచున్నది" అని చెప్పుటయు సరికాదు. ప్రాప్యుడైన -అనగా పరమపురుషుడైన తనను పొందుటకు - స్వప్రాప్తేః స్వస్యైవ ఉపాయత్వమ్- తానే ఉపాయమగుచున్నాడు అనుట ఉపపన్నమే.

"నాయమాత్మా ప్రవచనేన లభ్యః న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్"(ముం.3-2-3) (పరమాత్మ కేవలము మననముచేతనో, కేవల నిదిధ్యాసముచేతనో కేవల శ్రవణముచేతనో ప్రాప్యుడుకాడు అనగా లభించడు. ఈ పరమాత్మ ఏ ఉపాసకుని వరించునో, అట్టివానిచేతనే పొందబడును. ప్రియతముడు ఎవడో వాడే అతడిచే వరింపబడును. తమయందు ప్రీతిగలవాడే ప్రియతముడగుచున్నాడు. ఇందుచే, ఎవడు పరమాత్మయందు నిరతిశయమైన ప్రీతిని కలిగియుండునో, వాడే పరమాత్మను పొందగలడు అను అర్థము సిద్ధించుచున్నది. ఇట్లు ప్రీతిరూపాపన్న భగవదుపాసనము భగవత్ప్రాప్తికి కారణమగుచున్నది. అట్టి ఉపాసకునికే ఈ పరమాత్మ తనను ప్రకాశింప జేయును. స్వానుభవమును ఇచ్చును అని అర్థము) అను శ్రుతి అనన్యోపాయత్వమును చెప్పుచున్నది. వివృణుతే తనూమ్ స్వామ్ అనుటచే ప్రాపకత్వ ప్రాప్యత్వము చెప్పబడుచున్నది. 34.

॥సి.సూ.॥ తథాన్యప్రతిషేధాత్॥ 3-2-35 ॥

**సూత్రార్థము:-** ***తథా***= ఆ విధముగనే, **అన్యప్రతిషేధాత్**= (పరమాత్మకంటె గొప్పదైన) వేరొక తత్త్వము లేదు అని చెప్పుటచేత (భేదవ్యపదేశముచేత వేరు తత్త్వము ఉన్నదనుట కుదరదు)

ఈ సూత్రముచేత నాలుగవదిగా చెప్పబడిన కారణము నిరసింపబడుచున్నది. దూష్యమైన అంశమును "యత్పునః" అను పదములచే సూచించుచున్నారు. 'తతో యదుత్తరతరం', 'పరాత్ పరం పురుషం'



॥సి.సూ.॥ తథాऽన్యప్రతిషేధాత్॥ 3-2-35 ॥

యత్ పునరుక్తమ్- "తతో యదుత్తరతరమ్", "పరాత్పరం పురుషమ్", "అక్షరాత్ పరతః పరః" ఇత్యాదిభేదవ్యపదేశాత్ పరాత్పరమస్తీతి – తన్నోపపద్యతే; తత్రైవ తతోऽన్యస్య పరస్య ప్రతిషేధాత్, "యస్మాత్పరం నాపరమస్తి కిఞ్చిద్యస్మాన్నాణీయో న జ్యాయోऽస్తి కశ్చిత్"(శ్వే.3-9) యస్మాదపరం పరం నాస్తి కిఞ్చిత్ – న కేనాపి ప్రకారేణ పరమస్తీత్యర్థః। తథాऽన్యత్రాపి "న హ్యేతస్మాదితి నేత్యన్యత్ పరమస్తి"(బృ.4-3-6) ఇతి; ఇతి నేతి నిర్దిష్టాదేతస్మాద్ బ్రహ్మణోऽన్యత్ పరం న హ్యస్తీత్యర్థః। తథా, 'న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః" (తై.నారా.1-8)ఇతి। తద్ధి జగదుపాదానకారణతయాऽనన్తరముక్తమ్, "సర్వే నిమేషా

'అక్షరాత్ పరతః పరః' ఇత్యాది వాక్యములలో భేదవ్యపదేశముండుటచే పరాత్ పరం ఒక వస్తువు ఉన్నదని ఏది మీచే చెప్పబడినదో అది ఉపపన్నము కాదు. ఎందుచేతననగా - తత్రైవ- ఆ శ్వేతాశ్వతరోపనిషత్తులోనే తతః-ప్రకృతము జగత్కారణముగా చెప్పబడిన బ్రహ్మముకంటెను, అన్యస్య-మరియొక ఉత్కృష్టమైనది,- ప్రతిషేధాత్- 'యస్మాత్పరం నా పరమస్తి కించిత్ యస్మాత్ న అణీయః న జ్యాయోస్తి కశ్చిత్' అని నిషేధింపబడియుండుటచే 'యస్మాత్ అపరం పరం నాస్తి కించిత్ న కేనాపి ప్రకారేణపరమస్తి ఇత్యర్థః'. యస్మాత్ అపరం - యద్భిన్నం - దేనికంటెను వేరైన వస్తువు పరం- సర్వోత్కృష్టమైనది, న-లేదో. ఇచ్చట యస్మాత్ అను పదమును పరం అను పదముతో అన్వయింపక, అపరం-వేరొకటి, యస్మాత్-దేనికంటెను, పరం నాస్తి అని (యస్మాత్ అనుదానిని పరం అనుపదముతో) అన్వయించి అర్థమును చెప్పవలెను. అందుచే దీనికంటెను ఉత్కృష్టమైనది లేదు అని చెప్పబడినది. ఈ విధమైనచో సమమైనది ఉన్నది అని అర్థాత్ సిద్ధించును. "న తత్సమశ్చ అభ్యధికశ్చ దృశ్యతే॥"అను శ్రుతిలో చెప్పినప్రకారము, సమనిషేధము చేసినట్టు కాదు. ఇది మనకు అనిష్టము. అపరశబ్దవైయర్థ్యముకూడ వచ్చును. 'పరంచ అపరం చ నాస్తి ఇతి' ఉత్కృష్ట అపకృష్ట నిషేధపరం ఇదం వాక్యం అనియు చెప్పుట కుదరదు. అపుడు నఞ్‌ను ఆవృత్తి చేయవలసివచ్చును. అందుచే యస్మాత్ అను పంచమ్యన్తపదమును అపరం అను పదముతోనే అన్వయించి అర్థమును చెప్పవలెను. పంచమ్యన్తపదమునకు అన్యశబ్దముతో అన్వయము శ్రుతిస్మృతులలో స్పష్టముగా చెప్పబడియుండుటను చూచుచున్నాము. 'నేతి ఏతస్మాత్ అన్యత్ పరమస్తి', 'తస్మాదన్యత్ న పరం కిఞ్చిదస్తి', 'నాస్తి పరం తతోऽన్యత్' ఇత్యాదులయందు చూచుచున్నాము. యస్మాత్ పరం అని అన్వయించినను జగత్కారణతయా శ్రుతుడైన పురుషునికంటెను 'నహ్యేతస్మాదితి నేతి అన్యత్ పరమస్తి' (బృ.4-3-6) ఇతి నేతి ఇయత్తారహితముగా చెప్పబడిన మూర్తామూర్తవిశిష్టబ్రహ్మము కంటెను, అన్యత్- వేరొక, పరం-ఉత్కృష్టము, నాస్తి అని చెప్పబడినది. తైత్తిరీయమందు 'న తస్య ఈశే కశ్చన తస్య నామ మహద్యశః' (తై.నా.1-10) ( ఈ పరమపురుషునికి మీదివాడు (ఈశ్వరుడు- నియంత) ఎవరును లేరు. నిఖిలజగత్తును లీలగా సృష్టించి రక్షించువాడు అను కీర్తి అతడికొక్కనికే, మరియెవ్వరికిని లేదు. నామ- ఇది ప్రసిద్ధము గదా!) ఇదియే జగత్కారణము అనునది "సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి"(తై.నా1-8), "స ఆపః ప్రదుఘే ఉభే ఇమే అన్తరిక్షమథో సువః" విద్యుత్‌వంటి వర్ణముగల పరమపురుషునినుండి ఇవన్నియు సృష్టములు. ఆ విద్యుత్పురుషుడు జలము, అంతరిక్షము - వీటిని, ప్రదుఘే-సృష్టించెను. ఇట్టి వాక్యములచేత జగత్కారణముగా చెప్పిన తరువాతనేకదా దానికి (ఆ జగత్తునకు)ఈశితృత్వము చెప్పబడియున్నది. పిమ్మట, 'అద్భ్యః సంభూతః హిరణ్యగర్భ ఇత్యష్టౌ

జజ్ఞిరే విద్యుతః పురుషాదధి.... స ఆపః ప్రదుఘే ఉభే ఇమే" (తై.నారా.-1-12)ఇతి చ జగత్కారణం పురుషమేనం ప్రత్యభిజ్ఞాపయతి॥

"తతో యదుత్తరతరమ్" ఇతి కిముచ్యతే ఇతి చేత్ - పూర్వత్ర, "వేదాహమేతం పురుషం మహాన్తమాదిత్యవర్ణం తమసః పరస్తాత్, తమేవం విదిత్వాతి మృత్యుమేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ" ఇతి, "పరయ బ్రహ్మణో మహాపురుషస్య వేదనమేవామృతత్వ సాధనమ్, నాన్యోఽమృతస్య పన్థాః" ఇత్యుపదిశ్య, తదుపపాదనాయ "యస్మాత్పరం నాపరమస్తి కిఞ్చిత్ యస్మాన్నాణీయోన జ్యాయోస్తి కశ్చిత్। వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠన్త్యేకస్తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్" ఇతి పురుషస్య పరత్వం తద్వ్యతిరిక్తస్య పరత్వాసంభవఞ్చ ప్రతిపాద్య "తతో యదుత్తరతరం తదరూపమనామయమ్। య ఏతద్విదురమృతాస్తే భవన్త్యథేతరే దుఃఖమేవాపియన్తి" ఇతి పూర్వోక్తమర్థం హేతుతో నిగమయతి - యత్ ఉత్తరతరం పురుషతత్త్వమ్ తదేవారూపమనామయం యతః। తతో య ఏతత్ పురుషతత్త్వం విదుః త ఏవామృతా భవన్తి అథేతరే దుఃఖమేవాపియన్తి

---

(తై.నా.1-12) అను వాక్యముకూడ ఈతడిని- ఈ పరమపురుషుని జగత్కారణముగా ప్రత్యభిజ్ఞాయతే- తలంచుచున్నది.

అయ్యా! ఇట్లైనచో "తతో యదుత్తరతరమ్" ఆ పురుషతత్త్వముకంటెను పరతరమైన-వేరొకఉత్కృష్టమైన వస్తువుఉన్నదని చెప్పుచున్నదే! దానికి ఏమి అర్థము చెప్పుదురు?

అయ్యా ఈ ప్రకరణమును చెప్పి, ఈ ప్రకరణమునకు అనుగుణముగా అర్థమును చెప్పుచున్నాను వినుడు- శ్వేతాశ్వతరోపనిషత్తులో మూడవ అధ్యాయము 8-10 మంత్రములు-

వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్।
తమేవ విదిత్వా అతిమృత్యుమేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ॥ 8
యస్మాత్పరం నాపరమస్తి కిఞ్చిత్ యస్మాత్ నాణీయః న జ్యాయోస్తి కశ్చిత్॥
వృక్ష ఇవస్తబ్ధో దివి తిష్ఠత్యేకఃతేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్॥ 9
తతో యదుత్తరతరం తదరూపమనామయమ్।
య ఏతద్విదురమృతాస్తే భవన్తి అథేతరే దుఃఖమేవాపియన్తి॥ 10

(ప్రకృతిమండలముకంటెను పైనున్న లోకములో -దివి -జ్యోతిర్మయమైన మహాపురుషుడున్నాడు. జ్యోతిర్మయమైన శరీరముగల అతడినే ఉపాసించిమృత్యుశబ్దముచే చెప్పబడు సంసారమును దాటుచున్నాడు. అయనాయ- అతడిని పొందుటకు వేరొక ఉపాయము లేదు అను అర్థమును నేను తెలుసుకొంటిని ఈ అర్థమందు వివాదము లేదు అని మహర్షులు పరస్పరము చెప్పు వచనమిది." (8)

(ఎవనికంటెను వేరు వస్తువు పరమైనది - ఉత్కృష్టమైనది లేదో, దేనికంటెను అతిశయముగా అంతఃప్రవేశయోగ్యమైన ఉత్కృష్టమైన వస్తువు లేదో, దేనికంటెను పెద్దది లేదో, ఏది అప్రాకృతలోకములో అవాప్తసమస్తకామమై బ్రహ్మరుద్రాదులనుకూడ తృణముగా భావించి వృక్షమువలె లొంగని స్వభావముగలదై యున్నదో, తేన- ఆ పురుషశబ్దముచే చెప్పబడు భగవానుడైన వాసుదేవునిచే పూర్ణమిదం- సర్వం వ్యాప్తం(9)

(ఏకారణముచేత పురుషునికంటెను, ఉత్కృష్టమైనదో, సమమైనదో లేదో, అందుచే అన్నింటికంటెను ఉత్కృష్టమైనది, అది కర్మకృతశరీరము లేనిది. దానిని ఉపాసించనివారు దుఃఖమునే పొందుదురు.) (10)



ఇతి ॥ అన్యథోపక్రమవిరోధానన్తరోక్తివిరోధశ్చ॥

పరాత్పరం పురుషముపైతి దివ్యమ్" ఇతి - పూర్వత్ర, "అక్షరాత్పరతః పరః" (ము.2-1-2) ఇతి అక్షరాత్అవ్యాకృతాత్ యః పరః ఇతి సమష్టిపురుషః, తస్మాత్ పరో యోఽదృశ్యత్వాదిగుణకః సర్వజ్ఞః పరమపురుషః, స ఏవేహాపి 'పరాత్ పరః' ఇతి సమష్టిపురుషాత్పరత్వే నోచ్యతే ॥35 ॥

---

వీటిలో మొదటి మంత్రముచేత పరమపురుషుడైన మహాపురుషుని ఉపాసించుట అమృతత్వముకొరకు- మోక్షప్రాప్తికొరకు సాధనమని ఉపదేశించి, యస్మాత్ పరం నాపరమస్తి కిఞ్చిత్ అనుమంత్రముచే పురుషునికి పరత్వము, అతనికి తప్ప ఇతరులకు పరత్వము సంభవించదు అనియు చెప్పి, 'తతో యదుత్తరతరం' అను మంత్రముచే వెను చెప్పిన అర్థమునకు హేతువుచెప్పి పూర్తిచేయుచున్నారు. తతః- వెనుక చెప్పిన కారణముచే ఉత్తరతరం- సర్వోత్కృష్టముగా, యత్- వెనుక చెప్పబడిన ఏ పురుషతత్త్వమైతే యున్నదో, తత్ -ఆ సర్వస్మాత్పరమైన పురుషతత్త్వము. అదియే అరూపము, అనామయము, యతః- దేనివలననో, తతః- దానిచేతనే ఇచ్చట ఉపాసించినవారు ముక్తులగుచున్నారు ఇతరులు దుఃఖమును పొందుచున్నారు. ఈ విధముగా, అర్థమును చెప్పకపోయినచో ఉపక్రమోపసంహారములకు విరోధమును, తరువాత చెప్పబడియున్న మంత్రమునకు విరోధమును వచ్చును.

పరాత్పరం పురుషం ఉపైతి దివ్యం - (ముం.3-2-8) అను శ్రుతివాక్యమునకు పూర్వము "దివ్యో హ్యమూర్తః పురుషః స బాహ్యాభ్యన్తరో హ్యజః। అప్రాణోహ్యమనాః శుభ్రో హి అక్షరాత్ పరతః పరః॥ వృక్షః స్తబ్ధో దివి తిష్ఠతి ఏకః।" అని ద్యుసంబంధిగా చెప్పబడిన పురుషుడు "తత్ అపాణిపాదం" అనుటచే అమూర్తమై, తేన పూర్ణం సర్వం అని బాహ్య, ఆభ్యన్తరసర్వవస్త్వాత్మకముగను, అచక్షుశ్శ్రోత్రం అని ఇంద్రియము లేనిది గనుకను, దివ్యాది - దివి అని ఆరంభించి శుభ్రపర్యన్తవిశేషణవిశిష్టముగా ఏ పురుషుడుచెప్పబడినాడో, అతడు అవ్యాకృతమైన అక్షరముకంటెను పరుడైన సమష్టిపురుషునికంటెను కారణత్వేన (వీటికి కారణుడై ఉండుటచే) పరన్- ఉత్కృష్టుడు అను శ్రుతిలో చెప్పబడినట్లు అక్షరం -అవ్యాకృతమైన - ప్రకృతికంటెను, పరుడు - సర్వజ్ఞుడైన పరమపురుషుడు అతడే "పరాత్పరః" అన్నప్పుడుగూడ, చెప్పబడుచున్నాడు. అనగా, సమష్టిపురుషునికంటెను, పరునిగా చెప్పబడుచున్నాడు. అశ్నుతే - వ్యాప్నోతి అను వ్యుత్పత్తిచేతను, (న క్షరతీతి అక్షరం) అను వ్యుత్పత్తిచేతను, తనయొక్క వికారములకంటెను వ్యాపకమైన - పేరుపెట్టి చెప్పదగినది గాకుండనున్న క్షరణస్వభావవత్తైన అవ్యాకృతమైన ప్రకృతికిని, అక్షరశబ్దప్రయోగము ఉన్నది. కనుక ఇచ్చట అక్షరశబ్దముచే భూతయోనియైన అక్షరం - జగత్కారణమైన పరమాత్మ చెప్పబడలేదు. భూతయోనియైన అక్షరునికి 'స బాహ్యాభ్యన్తరః' అను చోట తచ్ఛబ్దముచే నిర్దిష్టమైనవానికి తస్మాత్ పరత్వం సంభవించదు గనుక, 'న హి తస్యైవ తతః - పరతః - పరత్వమ్ సంభవతి విరోధాత్) 35

## ॥సి.సూ॥ అనేన సర్వగతత్వమాయామశబ్దాదిభ్యః ॥ 3-2-36 ॥

**సూత్రార్థము:-** **అనేన**= ఈ బ్రహ్మముచేతనే, **సర్వగతత్వం**= సమస్తజగత్తు వ్యాపింపబడియున్నది (అని తెలియుచున్నది), **ఆయామశబ్దాదిభ్యః**= సర్వవ్యాప్తి, (అన్నియు అతడే అయియుండుట) మొదలగువాటికి బ్రహ్మమును చెప్పు వేదవాక్యములచే (ఇది స్పష్టము).

**॥సి.సూ.॥ అనేన సర్వగతత్వమ్ ఆయామశబ్దాదిభ్యః॥ 3-2-36 ॥**

అనేన బ్రహ్మణా సర్వగతత్వం – సర్వస్య జగతో వ్యాప్తత్వం, ఆయామశబ్దాదిభ్యః సర్వవ్యాప్తివాచిశబ్దేభ్యో అవగమ్యమానం అస్మాత్పరం నాస్తీత్యవగమయతి। ఆయామశబ్దస్తావత్, "తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్॥ (శ్వే.3-8-9), "యచ్చ కిఞ్చిజ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేఽపి వా। అన్తర్బహిశ్చ తత్ సర్వం వ్యాప్య నారాయణః స్థితః॥ (తై.నా.13), "నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః॥" (ముం.1-1-6) ఆదిశబ్దాత్ "బ్రహ్మైవేదం సర్వమ్",

వెనుకటి సూత్రములలో అధికవస్తువాదములోని దూషణము చెప్పబడినది. ఈ సూత్రమందు తమపక్షమునకు ప్రమాణము చెప్పుచున్నారు. అనేన - బ్రహ్మముచేత, సర్వగతత్వం- సర్వజగత్తును వ్యాపించి యుండుట, ఆయామశబ్దాదిభ్యః= సర్వవ్యాప్తిని చెప్పు శబ్దముచే తెలుసుకొనుట, అస్మాత్ పరమ్- వేరొకటి లేదు అని తెలుపుచున్నది. వ్యాప్తిని చెప్పు శ్రుతివాక్యములను చెప్పుచున్నారు. తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్- ఆ పురుషశబ్దవాచ్యునిచే, ఇదం సర్వం వ్యాప్తం- (యచ్చ కిఞ్చిత్ జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేపి వా అన్తర్బహిశ్య తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః (నారా.సూక్త)- ఈ లోకములో ఏవి కంటితో చూడబడు చున్నవో, ఏవి చెవితో వినబడుచున్నవో ఆ వస్తువులలోపలను బైటను నారాయణుడు వ్యాపించి యున్నాడు.) 'నిత్యం, విభుం, సర్వగతం, సుసూక్ష్మం, యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' (ముండ.1-11-6) -నిత్యం- కాలములో అపరిచ్ఛిన్నమై, విభుం-ప్రభువై (దేశముచేత అపరిచ్ఛిన్నమై) సర్వగతం- అన్ని వస్తువులలోను లోలోపల ప్రవేశించియున్నదియు, దీనికి కారణము- సుసూక్ష్మం- అత్యంతము సూక్ష్మమైనదియును, కావలెను. ఈవిధమైన విశేషణవిశిష్టముగా ఏదియున్నదో, అది వ్యవహితము. ఏది అక్షరశబ్దముచే చెప్పబడుచున్నదో, దానిని సర్వప్రాణులకును ఉపాదానకారణముగా, ధీరాః- మంచి జ్ఞానముగలవారు, పరిపశ్యన్తి- పరిపూర్ణముగా చూచుచున్నారు. యోనిశబ్దమునకు ఉపాదానకారణత్వము "యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ" అను వాక్యశేషముచే తెలియుచున్నదని ప్రకృత్యధికరణమందు భాష్యకారులు ప్రసాదించియున్నారు. నియంతృత్వేన వ్యాప్తిజ్ఞాపనార్థము 'నిత్యం విభుం' అను శ్రుతి చెప్పబడినదని శ్రుతప్రకాశికలో యున్నది. సూత్రమందున్న ఆదిశబ్దముచే "బ్రహ్మైవేదం సర్వమ్" (బృ.4-5-1), "ఆత్మైవేదం సర్వమ్"(ఛాం,7-25-2) ఇత్యాదులను గ్రహించవలెను. "ఇత్యాదయః" అన్నప్పుడు ఉన్న ఆదిశబ్దముచే జగత్కారణవ్యతిరిక్త తత్త్వనిషేధపరమైన వాక్యములను గ్రహించవలెను. అనగా, ధారకత్వనియంతృత్వాదులను ముందరనుంచుకొని, వ్యాప్తిని చెప్పు వాక్యములను గ్రహించవలెను. అన్ని విద్యలలోను ఉపాస్యవిశేష్యముగా నిర్ణయింపబడిన పరమాత్మకు, నారాయణానువాకములో "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః" అనుటచే నియన్తృతయా వ్యాప్తిచెప్పబడియున్నది. "తద్విశ్వముపజీవతి" అనుటచే ధారకత్వమును, "పతిం విశ్వస్య" అనుషచే శేషిత్వమును చెప్పబడినవి. నియమనార్థము వ్యాప్తి, ధారణ, శేషిత్వాదులు చెప్పబడియుండుటచే కృత్స్నప్రపంచశరీరకత్వము బ్రహ్మమునకు సిద్ధించుచున్నది. దీనిచే ఈ పురుషునికంటె పరమైన తత్త్వము ఏదియును లేదు అని చెప్పుటకు ప్రమాణమును చెప్పినట్లయ్యెను. మరియొక తత్త్వము ఉన్నను, దీనికి కృత్స్నప్రపంచశరీరకత్వము సంభవించదు. పైగా, 'విశ్వతః పరమం నిత్యం- ప్రపంచముకంటె ఉత్కృష్టమైనది, 'అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య' (లోపల, బయటకూడ వ్యాపించి) 'విశ్వమేవేదగ్ం పురుషః - పరిదృశ్యమైన ఈ ప్రపంచము పురుషుడే'



(బృ.4-5-1), "ఆత్మైవేదం సర్వమ్" (ఛాం.7-25-2) ఇత్యాదయో గృహ్యన్తే అత ఇదం పరంబ్రహ్మైవ సర్వస్మాత్ పరమ్॥36॥

॥ ఇతి పరాధికరణమ్॥ 7 ॥

## ॥ ఫలాధికరణమ్॥ 3-2-8 ॥

**॥సి.సూ.॥ ఫలమత ఉపపత్తేః॥ 3-2-37 ॥**

ఉక్తముపాసిసిషోపజననార్థం – జీవస్య సర్వావస్థాసు సదోషత్వమ్, ప్రాప్యస్య చ పరమపురుషస్య నిర్దోషత్వం,

అను వాక్యములచే త్రివిధపరిచ్ఛేదరాహిత్యము చెప్పబడియున్నది. సహస్రశీర్షత్వాది (వేయితలలు మొదలైన వాటిని గల)విశిష్టపురుషుని ప్రతిపాదించుచున్న పురుషసూక్తమందు 'యద్భూతం యచ్చ భవ్యం' అని కాలాపరిచ్ఛేద్యతయు, 'స భూమిం విశ్వతో వృత్వా' అని దేశపరిచ్ఛేద రాహిత్యము, 'పురుష ఏవేదగ్ం సర్వమ్' అని వస్తుపరిచ్ఛేదరాహిత్యమును చెప్పబడినవి. కనుక ఈ పరంబ్రహ్మమే అన్నింటికంటెను ఉత్కృష్టమైనది. ఇట్లు వీటిచేత వేరొక ఉత్కృష్టతరవస్తువు నిషేధింపబడినది.

పరాధికరణము ముగిసినది.

## ॥ఫలాధికరణము॥ 3-2-8 ॥

**సంగతి:-** జీవునికి సంసారముపై వైరాగ్యము కలుగుటకు జాగ్రదాది అవస్థలలో కలుగు దోషములను మొదట నిరూపించిరి. తరువాత పరమాత్మను పొందుట అను ఆశను వృద్ధిపొందించుటకు బ్రహ్మము నిర్దోషమైనది - హేయప్రత్యనీకము, కల్యాణగుణాకరము, సర్వస్మాత్ పరమైనది - అనగా ఉత్కృష్టమైనది అని వివరముగా చెప్పిరి. తదుపరి మూడవపాదములో ఉపాసమును గురించి చెప్పబోవు చున్నారు. ఉపాసనమునకు ఫలము ఈ పరమపురుషునివలననే లభించునని ఈ యధికరణములో చెప్పు చున్నారని సంగతి. లేదా, ఎవడు, మహాప్రభువు, వదాన్యుడో అతడే ఫలార్థులచే సేవింపబడుచున్నాడు, ఆశ్రయింపబడుచున్నాడు అనియు మనము లోకములో చూచుచున్నాము. మహా ప్రభువైనను, అతడు దానగుణములేని లోభియైనచో వానిని అర్థులు యాచించరు. ఒకడు ఉదారుడైనను వాడు దరిద్రుడైనచో వానినిగూడ యాచకులు యాచించరు. కనుక మూడవపాదములో ఉపపాదింపబడబోవుచున్న ఉపాస్యత్వము సిద్ధించుటకై భగవానునికి సర్వస్మాత్ పరత్వము వెనుకటి అధికరణములో చెప్పబడియున్నది. ఈ అధికరణములో మహాపురుషునికి మహాఫలప్రదత్వరూప మహావదాన్యతను చెప్పుచున్నారు అనియు సంగతి చెప్పబడుచున్నది.

**విషయము:-** కర్మ ఉపాసనాదులకు ఫలము లభించు ప్రకారమును గురించినది.

**సంశయము:-** కర్మ ఫలమునిచ్చునా? లేక పరమపురుషుడు ఫలమునిచ్చునా? అనగా కర్మోపాసనాదులచే కలుగు అపూర్వమనునది స్వర్గాపవర్గరూపఫలమును ఇచ్చుచున్నదా? లేక కర్మ, ఉపాసనము మొదలైనవాటిచే ఆరాధింపబడిన వాయ్వాది దేవతాంతర్యామివలన గాని, సాక్షాత్తు బ్రహ్మమువలనగాని ఫలము లభించుచున్నదా? అని ప్రశ్నయొక్క తాత్పర్యము.

**సంశయము వచ్చుటకు కారణము:-** స్వర్గకామో యజేత, ముముక్షుర్వై ధ్యాయీత ఇత్యాది విధివాక్యములను పరామర్శించుటచే కర్మలచే కలుగు అపూర్వమే ఫలమును ఇచ్చుచున్నదని అని

**కల్యాణగుణాకారత్వం, సర్వస్మాత్పరత్వంచ॥ అతః పరమ్ ఉపాసనం వివక్షన్, ఉపాసీనానాం పరస్మాదేవాస్మాత్ పురుషాత్ తత్ప్రాప్తరూప మవర్గాఖ్యం ఫలమితి సంప్రతిబ్రూతే। తుల్యన్యాయతయా శాస్త్రీయ మైహికాముష్మికమపి ఫలం అత ఏవ**

---

చెప్పవచ్చునని తోచుచున్నది. 'స ఏవ ఏకం పూతిం గమయతి' అను శ్రుతి వాయుదేవతాంతర్యామియైన భగవానుడుఫలమునిచ్చువాడని తెలియుచున్నది. "యమేవైష వృణుతే తేన లభ్యః", 'అన్నాదః వసుదానః' అను శ్రుతులను చూచినచో సాక్షాత్తుగా పరమాత్మయే ఫలమును ఇచ్చును అని తెలియుచున్నది. ఇట్లు శ్రుతి విప్రతిపత్తిచే ఈ పక్షములలో ఏ పక్షము సరియైనదో నిశ్చయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥సి.సూ.॥ ఫలమత ఉపపత్తేః॥ 3-2-37 ॥

**సూత్రార్థము:-** **అతః**= ఆ పరమపురుషునినుండియే, **ఫలం**= (భోగమోక్ష)ఫలములు (లభించు చున్నవి) **ఉపపత్తేః** = (ఆయనకే ఫలమునీయగల సామర్థ్యత, గొప్పతనము) ఉండుటచేత.

**సిద్ధాంతము:-** ఈ అధికరణములో సిద్ధాంతము ఆరంభమందే యున్నది. భాష్యమందు ప్రాప్యుడైన పరమపురుషునికి నిర్దోషత్వ, కల్యాణగుణాకరత్వ, సర్వస్మాత్పరత్వములు ఉక్తములని యున్నది. సర్వస్మా-త్పరత్వము అందరికంటెను ఉత్కృష్టత్వము అనునది కల్యాణగుణాకరత్వములో అంతర్భూతము - చేరియున్నదే యగును. అయినను, సర్వస్మాత్పరత్వమును స్థాపించుటకు ప్రత్యేకముగా పరాధికరణమును సూత్రకారులు ప్రసాదించియుండుటచే భాష్యమందును వేరుగా ప్రసాదించియున్నారు. శారీరకసూత్రమందు 'ముక్తిః అతః ఉపపత్తేః' అనియే ప్రసాదింపబడియుండవలెను. ఇట్లు విశేషించి చెప్పక 'ఫలమ్ అతః' అని సామాన్యముగా చెప్పుటకు తుల్యన్యాయతయా అని ఆరంభించి కారణమును చెప్పుచున్నారు. ముక్తి యనునది పరమపురుషునివల్లనే లభించునట్లే శాస్త్రములో విధింపబడిన ఐహికఫలమును, - అనగా ఈ లోకములో అనుభవింపదగిన పశు, పుత్రవృష్టి, అన్నాదిఫలములను, ఆముష్మికమైన స్వర్గాదిఫలములును పరమపురుషుని నుండియే లభించుచున్నవని తెలుపుటకే 'ఫలమ్ అతః' అని సామాన్యముగా సూత్రకారులు ప్రసాదించిరి. ఇట్లు చెప్పుటకు ప్రసక్తియేమి? అన్నచో, ధర్మార్థకామములనియ్యగలవాడు కర్మారాధ్యుడును, ఫలప్రదాతయు, అగుపరమపురుషుడే అని, మోక్షమందు ఇచ్ఛగల ఉపాసకుడు అనుసంధించుకొనవలెను గనుక సామాన్యముగా ఫలమతః అని ప్రసాదించిరి. కనుక ఉపాసనము చేయుటకు ఉపయోగించునట్లు ఉభయలింగత్వాదులను గురించి విచారించిన పిదప, తదుపయోగి అర్థాంతరనిరూపణము చెయ్యబడుచున్నది అని భాష్యమందు సంగతి చెప్పబడినది. కర్మోపాసనాదులచే ఆరాధింపబడిన పరమపురుషుడే స్వర్గాపవర్గ(మోక్ష)ఫలములను ఇచ్చుచున్నాడు. అనగా యాగాదికర్మలచే ప్రీతిచెందిన భగవానుడు వాయ్వాది దేవతలకు అంతర్యామిగా నుండి ఫలమును ఇచ్చుచున్నాడు; ఉపాసనముచే ఆరాధింపబడి ప్రీతుడైన భగవానుడు సాక్షాత్తుగనే ఫలమును ఇచ్చుచున్నాడు అని అర్థము. ఈవిధముగా దేనిని బట్టి చెప్పుచున్నారు? అనగా - ఉపపత్తేః - అతడే సర్వజ్ఞుడు, సర్వశక్తుడు, మహోదారుడు. అతడు యాగదానహోమాదులచేతను, స్వస్వరూపావాప్తిరూప మోక్షమును ఇచ్చుటకు సమర్థుడు. సర్వజ్ఞత్వము, అర్థులపేక్షించు ఫలములు ఏవి? వాటిని పొందుటకు విరోధిగానున్నవి యేవి? వాటిని నివర్తింపజేసి ఫలమును ఏవిధముగా ఇయ్యవలెను, అను విషయములను తెలుసుకొనుటకు ఉపయోగించును. సర్వశక్తిత్వము భోగ్యభోగోపకరణాదులను సృష్టించుటకు ప్రతిబంధకమైన



**పరస్మాత్ పురుషాద్భవతీతి సామాన్యేన 'ఫలమతః' ఇత్యుచ్యతే। కుత ఏతత్? ఉపపత్తేః – స ఏవ హి సర్వజ్ఞః, సర్వశక్తిః, మహోదారో, యాగదానహోమాదిభిరుపాసనేన చాఽఽరాధితః ఐహికాముష్మికభోగజాతమ్, స్వస్వరూపావాప్తిరూప మపవర్గంచ దాతుమీష్టే; న హ్యచేతనం కర్మ క్షణధ్వంసి కాలాన్తరభావిఫలసాధనం భవితుమర్హతి॥ ॥ 37 ॥**

### ॥ సి.సూ.॥ శ్రుతత్వాచ్చ ॥ 3-2-38 ॥

**"స వా ఏష మహానజ ఆత్మాన్నాదో వసుదానః" (బృ. 6-4-24) "ఏషహ్యేవానన్దయాతి" (తై.ఆనం.7-1) ఇతి**

---

వాటిని నిరసించుటకు ఉపయోగించును. ఈరెండును ఒకరికి ఈయలేని లోభివద్దనున్నచో ప్రయోజనము లేదుగనుక, అతడు మహోదారుడు అనుచున్నారు. ఈవిధముగా సర్వజ్ఞుడై, సర్వశక్తిమంతుడై, మహోదారుడైన వానివలననే అర్థులు కోరు ఫలములను ఇచ్చుట సాధ్యము. అచేతనమై, క్షణధ్వంసియైన కర్మ కాలాంతరమందు రాగల ఫలమునకు సాధనము కానేరదు. "న హి అచేతనం కర్మ క్షణధ్వంసి కాలాన్తరభావి ఫలసాధనం భవితుమర్హతి" అను భాష్యపంక్తికి ఈవిధముగా అర్థమును చెప్పుకొనవలెను. కిం- కర్మముచే కలుగు అపూర్వమునకు ఫలసాధనత్వము చెప్పుచున్నావా? ఉత - లేక, ఫలమనునది కర్మను అనుష్ఠించి పూర్తియగుటతోడనే లభించుచున్నదని చెప్పుదువా? లేక యాగాదికర్మలు అనుష్ఠించిన వెంటనే నాశమును పొందినను, కాలాంతరమందు ఫలమును కలిగించగలశక్తిని గలదు అని చెప్పుచున్నావా? అని నాలుగువిధములైన వికల్పములను మనస్సులో పెట్టుకొని ఈ విధముగా ప్రసాదించియున్నారు.

అచేతనమైనది చేతనాధిష్ఠితమైనపుడే కార్యకరమగుచున్నది అని ప్రత్యక్షముగా చూచుచున్నాము. శాస్త్రము కూడ అట్లే చెప్పుచున్నది. కనుక, అచేతనమైన అపూర్వమునకు ఫలహేతుత్వము సంభవించదని 'న హి అచేతనం కర్మఫలసాధనం భవతి' అని వివరించిరి. క్షణధ్వంసి అనుటచే కర్మయే ఫలపర్యంతము ఉన్నదని చెప్పురెండవ పక్షమును నిరాకరించుచున్నారు. అనగా, యాగాదికర్మలను అనుష్టించి పూర్తిచేసిన వెంటనే అవి నశించుటను చూచుచుండుటచే అవి ఫలమును ఇచ్చునంతవరకును ఉండునని చెప్పు రెండవ పక్షము సరికాదు అని తాత్పర్యము. కాలాన్తరభావి- అనుటచే కర్మ దాని అనుష్ఠానమైనవెంటనే ఫలమును ఇచ్చును అను పక్షము నిరాకరింపబడుచున్నది. ఇప్పుడే స్వర్గాదిఫలము లభించుచున్నదనుట ప్రత్యక్షానుభవమునకు విరోధముగా నుండుటచే ఇట్లు చెప్పుట కుదరదు. వినష్టమైన కర్మయే ఫలమును ఇచ్చుచున్నదను నాలుగవ పక్షముకూడ సరికాదు. ఆవిధముగా అంగీకరించినచో అతిప్రసంగము - కారణములేకనే కార్యము సృష్టమవవలెను. అందుచే 'న భవితుమర్హతి' అని ప్రసాదించుచున్నారు. 37

### ॥సి.సూ.॥ శ్రుతత్వాచ్చ॥ 3-2-38 ॥

**సూత్రార్థము:-** **(శ్రుతత్వాచ్చ)**= పరమపురుషునినుండే భోగమోక్షఫలములు లభించును అని వేదవాక్యములు చెప్పుటచేత కూడ.

అచేతనమైన కర్మకు ఫలప్రదానయోగ్యత లేనందునను ఈశ్వరునికే ఫలప్రదానయోగ్యత యుండుట చేతను, అతడే ఫలప్రదుడు అని కల్పించుచున్నాము అని వెనుకటి సూత్రమునందు చెప్పబడినది. ఈ సూత్రములో భగవానుడే సర్వఫలప్రదుడు అని శ్రుతులు కంఠోక్తముగ అనగా స్పష్టముగా చెప్పుచున్నదను చున్నారు. "స వా ఏష మహాన్ అజః ఆత్మా అన్నాదః వసుదానః" అను శ్రుతి ఫలములను -అనగా భోగములను

భోగాపవర్గరూపం ఫలమయమేవ దదాదీతి హి శ్రూయతే ॥ 38 ॥

సంప్రతి పూర్వపక్షమాహ-

॥ పూ.సూ॥ ధర్మం జైమినిరత ఏవ ॥ 3-2-39॥

అత ఏవ - ఉపపత్తేః శాస్త్రాచ్చ యాగదానహోమోపాసనరూపధర్మమేవ ఫలప్రదం జైమినిరాచార్యో మన్యతే। లోకే హి కృష్యాదికం మర్దనాదికం చ కర్మ ససాక్షాద్వా పరమ్పరయా వా స్వయమేవ ఫలసాధనం దృష్టమ్। ఏవం వేదేఽపి యాగదానహోమాదీనాం సాక్షాత్ఫలసాధనత్వాభావేపి పరమ్పరయా అపూర్వద్వారేణ ఫలసాధనత్వముపపద్యతే। తథా, 'యజేత స్వర్గకామః'(యజు.2-5-5) ఇత్యాదిశాస్త్రమపి సిషాధయిషితస్వర్గస్య కర్తవ్యతయా యాగాది అభిదధత్ అన్యథానుపపత్త్యా

---

భగవానుడే ప్రసాదించుచున్నాడనుచున్నది. "ఏష హి ఏవ ఆనన్దయాతి'' అను శ్రుతి పరమాత్మయే అపవర్గమును అనగా మోక్షమును ఇచ్చి ముక్తుని ఆనందించునట్లు చేయుచున్నాడనుచున్నది. అన్నాదః- ఆనందయాతి అనువాక్యము అన్నదః - ఆనందయాతి అని యుండవలెను. వేదప్రయోగము గనుక దీర్ఘమును సాధువుగా గ్రహించవలెను. 38.

ఇప్పుడు పూర్వపక్షమును చెప్పుచున్నారు-

॥పూ.సూ.॥ ధర్మం జైమినిః అత ఏవ॥ 3-2-39 ॥

**సూత్రార్థము:-** ***అత ఏవ=*** ఉపపత్తి శ్రుతి అని వెనుకచెప్పిన కారణములతో, ***ధర్మం=*** యాగము, దానము, ఉపాసనము, ఇత్యాది(చేతనుని)ప్రయత్నములు, **జైమినిః=** జైమిని అను మహర్షి (భోగమోక్షములను ఇచ్చునవిగా చెప్పిరి గదా!)

ధర్మమే - యాగదానహోమోపాసనాది కర్మలే- ఫలమును ఇచ్చును అని జైమినిమహర్షి చెప్పుచున్నారు. ఎందులకనగా, అత ఏవ - ఉపపత్తితో- శాస్త్రముతో ఈ విధముగా నిర్ణయింపవలసియున్నది. దీనిని వివరించి చెప్పుచున్నారు. లోకములో కృషి మొదలగు కార్యములు- పంటలను పండించుట మొదలైన పనులు పరంపరగా ఫలసాధనములగుట చూచుచున్నాము. తైలముతో శరీరములో బాధకలుగుచున్న స్థలములలో మర్దనము చేయుట మొదలగునవి శరీరములోని నొప్పులను పోగొట్టి సాక్షాత్తుగనే ఫలసాధనమగుట చూచుచున్నాము గదా! ఇట్లు కానిచో, వీటిలో ప్రవర్తించుటయే ఉండదుగదా! ఈ ఫలములు దృష్టఫలములు దృష్టద్వారా జరుగుచున్నవి. అదృష్టద్వారముగా ఫలసాధనమగుట లేదు. "యజేత స్వర్గకామః'' అని యాగ,దాన, హోమాదులు ఫలసాధనములగుచున్నవి అనునది లోకవేదసిద్ధములుగానుండగా, పరమపురుషప్రసాదము చేతనే ఫలసిద్ధి అని ఎందుకు చెప్పవలెను? అని జైమినియొక్క అభిప్రాయము.

అయ్యా, ఆశుతర(సద్యో)వినాశియైన- శీఘ్రముగా నశించగల యాగాదులు కాలాంతరమందు అనగా మరియొకప్పుడు ఎప్పుడో పొందబోవు స్వర్గాది ఫలమునకు ఎట్లు సాధనమగును? అనవచ్చును. యాగాదివిధిచే తెలియజేయబడిన స్వర్గాది ఫలసాధనత్వ అన్యథానుపపత్తిచే - వేరు మార్గములేనందున యాగాదులు స్వర్గాది ఫలములను కలిగించువరకు ఉండగల అపూర్వము అని పేరుగల ఒక ధర్మవిశేషమును కలిగించుచున్నవి. దాని మూలముగా యాగాదులు ఫలసాధనములగుచున్నవి అని కల్పించుటచే యాగాదులకు స్వర్గాది ఫలసాధనత్వము ఉపపన్నమే యగును. 39



అపూర్వద్వారేణ ఫలసాధనత్వమవగమయతి॥39॥

॥ సి.సూ.॥ పూర్వం తు బాదరాయణో హేతువ్యపదేశాత్ ॥ 3-2-40 ॥

తుశబ్దః పక్షవ్యావృత్త్యర్థః। పూర్వోక్తం పరమపురుషస్యైవ ఫలప్రదత్వం భగవాన్ బాదరాయణో మన్యతే। కుతః? హేతువ్యపదేశాత్ - "యజ- దేవపూజాయామ్" ఇతి దేవతారాధనభూతయాగాద్యారాధ్యభూతాగ్నివాయ్వాదిదేవతానామేవ తత్తత్ఫలహేతుతయా తస్మింస్తస్మిన్నపి వాక్యే వ్యపదేశాత్ - వాయవ్యం శ్వేతమాలభేత భూతికామః। వాయుర్వైక్షేపిష్ఠా దేవతా

---

॥సి.సూ.॥ పూర్వం తు బాదరాయణో హేతు వ్యపదేశాత్ ॥ 3-2-40 ॥

**సూత్రార్థము:-** ***పూర్వం తు=*** మొదటి రెండు సూత్రములలో చెప్పబడినవిధముగా పరమపురుషుడే భోగమోక్షఫలములను ప్రసాదించువాడని, ***బాదరాయణః=*** (బ్రహ్మసూత్రకారులైన) బాదరాయణులు (భావించుచున్నారు.) ***హేతువ్యపదేశాత్=*** (వేదవాక్యములలో యాగములచే ఆరాధింపబడు వాయ్వాది దేవతలకు అంతర్యామియైన పరమపురుషునియే భోగమోక్షఫలములకు) హేతువుగా చెప్పుటచేత.

తు శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. ఫలప్రదత్వము- ఫలమునిచ్చుట మొదటి సూత్రమందు (3-2-37)చెప్పబడినట్లు పరమపురుషునికే సంభవించునని బాదరాయణులు - వ్యాసులవారు భావించుచున్నారు. ఎందుకనగా, దేవపూజను చేయుట అను అర్థములో యజధాతువు ఉపయోగింపబడి నందున ఆరాధనభూత యాగాదులచే ఆరాధ్యులైన అగ్నీంద్రాది దేవతలే ఆయా ఫలములను ఇచ్చుచున్నారని చెప్పియుండుటచేత - అనగా "వాయవ్యం శ్వేతమాలభేత భూతికామో వాయుర్వై క్షేపిష్ఠా దేవతా వాయుమేవ స్వేన భాగధేయేన ఉపధావతి స ఏవ ఏనం భూతిం గమయతి'' (ఐశ్వర్యమును కోరువాడు వాయుదేవతకు తగిన తెల్లని మేకను వధించి, దాని వపను తీసి యాగము చేయవలెను. వాయువు తొందరగా ఫలమునిచ్చు దేవత. వాయుదేవతకు ప్రియమైన తెల్లని మేషముయొక్క హవిర్భాగముచేత వాయుదేవతనే సేవించుచున్నాడు. ఆ వాయుదేవతయే ఇతడికి ఐశ్వర్యమును ఇచ్చుచున్నది) అని ఇటువంటి శ్రుతులలో ఫలమును కోరువారికి ఫలసాధకమైనది చెప్పబడినది. వాయ్వాది దేవతలు ఫలమును ఇచ్చుచున్నట్లు శ్రుతిలో చెప్పియుండుటచేతను వాటికి అంతర్యామిగా నున్న భగవానుడే ఫలమును ఇచ్చుచున్నాడని వేదాంతుల సిద్ధాంతము. ఈ వాక్యములను అర్థవాదవాక్యములు (స్తోత్రముచేయు వాక్యములు) ఇవి ముఖ్యమైనవికావు అని ప్రక్కకు నెట్టివేయుట కుదరదు. 'మన్త్రార్థవాదయోః అనుష్ఠానార్థప్రకాశనస్తుత్యోః అన్యతరపరత్వాత్ న స్వార్థే ప్రామాణ్యం ఇత్యత్ర ఆహ- విధ్యపేక్షిత ఏవ ఇతి' - మంత్ర, అర్థవాదములకు ప్రతీయమానమైన అర్థములో తాత్పర్యము లేకపోయినను, "రాత్రిసత్రప్రతిష్ఠా అపగోరణశతయాతనా సాధ్యసాధనభావ శర్కరాంజనద్రవ్య పశువిశేషాది అర్థవాదాద్యుపయుక్తో అర్థః; విధ్యపేక్షితయా భవద్భిరేవ స్వీకృతః ఇతి భావః'' - అనగా పూర్వమీమాంసలో వెనుక చెప్పబడియున్న స్థలములలో మంత్రార్థవాదములు విధికి అపేక్షితములై యున్నవి అని మీచేతనే అంగీకరింపబడియుండుటచే అర్థవాదమని ప్రక్కకు తప్పించుట సాధ్యము కానిదని తాత్పర్యము.

అపగోరణయాతనాసాధ్యసాధనభావ- అపగోరణం- వధము చేయు ప్రయత్నము చేయుట. శతయాతనా - నరకవిశేషము, అపగోరణమ్ - 'యో బ్రాహ్మణాయఅపగురేత్ తమ్ శతేనయాతయాత్ (ఎవడు బ్రాహ్మణుని వధించు ప్రయత్నము చేయునో వానికి శతేన యాతయాత్- నూరువర్షములు నరకమందు

। వాయుమేవ స్వేన భాగధేయేనోపధావతి । స ఏవైనం భూతిం గమయతి"(తై.2-1-1) ఇత్యాదిషు – కామినః సిషాధయిషిత ఫలసాధనత్వ ప్రకారోపదేశోऽపి విధ్యపేక్షిత ఏవేతి నాతత్పరత్వశఙ్కా యుక్తా । ఏవమపేక్షితేऽపి ఫలసాధనత్వప్రకారే శబ్దాదేవావగతే సతి, తత్పరిత్యాగమ్ అశ్రుతాపూర్వాది పరికల్పనం చ ప్రామాణికా న సహన్తే। లిఙాదయోపి దేవతారాధన-భూతయాగాదేః ప్రకృత్యర్థస్య కర్తృవ్యాపారసాధ్యతాం వ్యుత్పత్తిసిద్ధాం శబ్దానుశాసనానుమతామభిదధతి, నాన్యదలౌకికమితి ప్రాగేవోక్తమ్ । తదేవం "వాయుర్వైక్షేపిష్ఠా దేవతా" ఇత్యాదిశబ్దాత్ వాయ్వాదీనాం ఫలప్రదత్వమవగమ్యతే । వాయ్వాద్యాత్మనా చ పరమపురుష ఏవాऽऽరాధ్యతయా ఫలప్రదాయిత్వేన చావతిష్ఠత ఇతి శ్రూయతే, "ఇష్టాపూర్తం బహుధా జాయమానం విశ్వం బిభర్తి భువనసకచ నాభిః । తదేవాగ్నిః తద్వాయుః తత్సూర్యః తదు చన్ద్రమాః" (తై.నారా.1-6) ఇతి । అన్తర్యామిబ్రాహ్మణే

---

యాతనను ఇయ్యవలెను.)అను శ్రుతి 'తస్మాత్ బ్రాహ్మణాయ నాపగురేత' (కనుక, బ్రాహ్మణుని వధించు ప్రయత్నము చేయకుము.)అను నిషేధవిధియొక్క అర్థవాదము. నాపగురేత అన్నపుడు హేతు హేతుమతోర్లిఙ్ అను అనుశాసనబలముచే అపగోరణశతయాతనయోః సాధ్యసాధనభావమునకు అర్థవాదము కావలసివచ్చినది అని స్వీకరించినందున అని అర్థము.

శర్కరాంజనద్రవ్యస్య "అక్తాః శర్కరా ఉపదధాతి" (చిన్న గులకరాతిని నూనెలో నానబెట్టవలెను-అంజనము చేయవలెను) అని శ్రుతి విధించుచున్నది. నూనెతోను, నెయ్యితోను జలములతోను అంజనము చేయవచ్చును గనుక దేనితో చేయవలెను? అను సంశయము వచ్చినది అప్పుడు "తేజోవై ఘృతమ్' అని స్తోత్రము చేయబడిన నెయ్యి అంజనద్రవ్యముగా స్వీకరింపబడినది.

'పశునా యజేత' అన్నపుడు "ఛాగస్య వపాయాః'' అను మంత్రవాక్యముతో ఛాగవిశేషమును గ్రహించునపుడు కూడ విధ్యపేక్షితముగా మీచేతనే అంగీకరించబడియున్నది గదా! అని తాత్పర్యము. ఇట్లైనచో, దేవతలుకూడ ఫలములను ఇత్తురుగాక! అపూర్వము ఫలమును ఇవ్వవచ్చుగదా! అనగా అపూర్వము ఫలమును ఇచ్చునదిగా ఎందుకు ఒప్పుకొనకూడదు? అను ప్రశ్నకు ఏవం అని ఆరంభించి సమాధానమును చెప్పుచున్నారు - ఈ విధముగా ఫలసాధనత్వప్రకారమైనది అనగా ఫలమును దేవతలే ఇచ్చుచున్నారు అనునది 'యజేత' అను శబ్దముచేతనే నిశ్చయింపబడిన పిదప, దానిని పరిత్యజించి వాక్యమందు చెప్పబడని అపూర్వమును కల్పించుటను ప్రామాణికులు - ప్రమాణములతో అర్థమును చెప్పువారు- సహింపరు - అంగీకరింపరు. అపూర్వమును అంగీకరించినచో శ్రుతహానం - అశ్రుతకల్పనం అను దోషము వచ్చును అని చెప్పబడినది.

స్వామీ! దేవతలు ఫలమును ఇత్తురని చెప్పినను, అపూర్వమును ఒప్పుకొనియే తీరవలెను. ఎందుకనగా, కర్మ, ఉపాసనాదులచే ఆరాధింపబడి దానిచే ప్రసన్నుడైన భగవానుడు ఫలమును ఇచ్చుచున్నాడు అను పక్షములోకూడ కర్మోపాసనాదులను అనుష్ఠించిన వెంటనే ప్రసాదం - అనగా అనుగ్రహము కలుగుచున్నట్లు చెప్పుట కుదరదు. ఎందుకనగా, పరమస్వతంత్రుడైన భగవానుడు ప్రసన్నుడై అనుగ్రహించిన తరువాత ఫలము లభించుటకు విలంబము కలుగకూడదుగదా! అనగా కర్మోపాసనాది ఫలములను వెంటనే అనుభవింపక ఇచ్చుటనే ఉండుటను చూచుచున్నాము గదా! అని తాత్పర్యము. పైగా ప్రయాజాది అంగములను అనుష్ఠించిన వెంటనే భగవానుడు ప్రీతుడగుచున్నాడని అన్నచో ప్రధానయాగమును చేయక వదలినను మిగిలిన అంగముల వైకల్యము కలిగినను ఫలము తప్పక లభించవలసి వచ్చును. కనుక, కర్మానుష్ఠానాన్తరమేవ - కర్మానుష్ఠానమైన



చ "యో వాయౌ తిష్ఠన్ యస్య వాయుః శరీరమ్", "యోగ్నౌ తిష్ఠన్", య ఆదిత్యే తిష్ఠన్" (బృ.5-6) ఇత్యాది శ్రూయతే। స్మర్యతే చ "యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయాऽర్చితుమిచ్ఛతి। తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్। స తయా శ్రద్ధయా యుక్తః తస్యారాధనమీహతే । లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్ ॥" (గీ.7-21.23)ఇతి, "అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ"॥(గీ.9-24,25) ఇతి। ప్రభురితి ఫలప్రదాయీత్యర్థః । "దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి", "యాన్తి మద్యాజినోపి మామ్॥" ఇతి చ। లోకే చ కృష్యాదిభిర్విచిత్రరూపాన్ ద్రవ్యవిశేషాన్ సంపాద్య, తైః రాజానం భృత్యద్వారేణ, సాక్షాద్వాऽర్చయన్తి; అర్చితశ్చ రాజా తత్తదర్చనానుగుణం ఫలం ప్రయచ్ఛన్ దృశ్యతే।

---

వెంటనే అపూర్వము పుట్టుచున్నది. అది పరిపక్వదశని పొంది ఫలమును పొందించు సమయము వచ్చినపుడు భగవానుని ప్రసాదము కలుగుచున్నది అని గ్రహించవలెను. కనుక దేవతలు ఫలములను ఇచ్చుచున్నారని అంగీకరించినను అపూర్వమును అంగీకరించవలదు అని చెప్పుట కుదరదు అను ఆక్షేపమునకు సమాధానము ప్రసాదించుచున్నారు ఏవం అని ప్రారంభించి. ప్రామాణికా న సహన్తే- ప్రమాణములతో అర్థనిర్ణయము చేయువారు అంగీకరించరు. కర్మోపాసనాదులుదేవతాప్రసాదమునకు - సంతోషమునకే కారణమగుచున్నవి అని చెప్పు పక్షము - అనగా అపూర్వమును ద్వారముగా అంగీకరించవలెను అను మీ పక్షము సరికాదు. ఎందువలననగా, ఒక రాజుని విందుకు పిలచి, అతడిని ఆరాధింపదలచి భోజనమును పెట్టుటకు ముందు దానికి అంగముగా అర్ఘ్యపాద్యాదులను సమర్పించి ఆసనమిచ్చినచో ఈ సంభవములచే ఆ రాజు ప్రీతుడైనట్లు, ప్రయాజాది అంగయాగాదులచేతను భగవానుడు సంతోషించుచున్నాడు. ఫలప్రదానము చేయుటకు కారణమైన ప్రధానయాగమునకు హేతుభూతప్రీతివిశేషము ఉన్నందున జీవునితో సంబంధమున్న అపూర్వకల్పనమును ప్రామాణికులు ఎప్పటికిని అంగీకరింపలేరు.

అయ్యా! యజధాతువు - ప్రకృతి దేవతారాధనరూపమైన అర్థమును చెప్పుచున్నది. లిఙాదులు - ప్రత్యయము అపూర్వమును చెప్పుచున్నది అను పక్షమును ఆశ్రయించుచున్నాము. అప్పుడు శ్రుతహాన-అశ్రుతకల్పనము అను దోషము లేదుగదా! అన్నచో, ఇదియును అంగీకరింపతగినది కాదు. లిఙాదులు శబ్దానుశాసనాభిమతమై వ్యుత్పత్తిసిద్ధమైన కర్తృవ్యాపారమునే చెప్పును. వేరొక అలౌకికమైన అర్థమును బోధించదు. "అతో విధివాక్యేష్వపి, ధాత్వర్థస్య కర్తృవ్యాపారసాధ్యతా మాత్రం శబ్దానుశాసనసిద్ధమేవ లిఙాదేర్వాచ్యమితి అవసీయతే। ధాత్వర్థస్య చ యాగాదేః అగత్యా దేవతాన్తర్యామి పరమపురుష సమారాధన రూపతా, సమారాధితాత్ పరమపురుషాత్ ఫలసిద్ధిశ్చేతి 'ఫలమత ఉపపత్తేః' ఇత్యత్ర ప్రతిపాదయిష్యతే' అని వెనుకనే జిజ్ఞాసాధికరణసిద్ధాంతము చివరలో చెప్పితిమి అనుచున్నారు. పూర్వవాదమందు అపూర్వము, దానికి లిఙ్‌శబ్దవాచ్యత్వము, ఇట్లు రెండింటిని కల్పింపవలసియున్నది. వీటిచే - వాయుర్వై క్షేపిష్ఠా దేవతా-వంటి శబ్దములచే వాయ్వాది దేవతలే ఫలమును ఇచ్చుచున్నవి అని తేలుచున్నది. పరమపురుషుడు కాదే! అన్నచో, వాయ్వాది దేవతాంతర్యామియైన పరమపురుషుడే యాగాదులచే ఆరాధింపబడుటచే అతడే సమస్తఫలములను ఇచ్చువాడైయున్నాడు. "ఇష్టాపూర్తం బహుధాజాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్య నాభిః తదేవాగ్నిః తద్వాయుః తత్సూర్యః తదు చన్ద్రమాః''(తై.నా.16) (ఇష్టం= యాగాది, పూర్తం ఖాతాదులు(చెరువు త్రవ్వుట, గోపురము కట్టుట మొదలైనవి) అగ్నీంద్రాది దేవతాసంబంధిగా భూతభవిష్యత్కాలములలో చేయబడిన,

**వేదాన్తాస్తు అతిపతితసకలేతరప్రమాణసంభావనా మూమిం, నిరస్తసమస్తావిద్యాదిదోషగన్ధం స్వాభావికానవధికాతిశయా-పరిమితోదారగుణసాగరం పురుషోత్తమం ప్రతిపాద్య, తదారాధనరూపాణి చ యాగదానహొమాత్మకాని, స్తుతినమస్కారకీర్తనార్చనధ్యానాని చ తదారాధనాని, ఆరాధితాత్ పరస్మాతఎ పురుషాత్ భోగాపవర్గరూపం ఫలం చ వదన్తీతి సర్వం సమఞ్జసమ్॥ 40 ॥**

**॥ ఇతి ఫలాధికరణమ్ ॥ 8 ॥**

చేయబడు సమస్తవిధమైన కర్మలను, బిభర్తి- స్వీకరించుచున్నాడు - వాటిచే ఆరాధింపబడుచున్నాడు. భువనస్య నాభిః- కర్మఫలమును ఇచ్చువాడై, వాటికి ఆధారభూతుడు. అతడే అగ్ని. వాయువు, సూర్యుడు చంద్రుడు- అని శ్రుతి చెప్పుచున్నది. ఇదే విషయము అంతర్యామి బ్రాహ్మణమందు "యో వాయౌ తిష్ఠన్; యస్య వాయుః శరీరమ్, యో అగ్నౌ తిష్ఠన్, య ఆదిత్యే తిష్ఠన్," ఇత్యాదులలో య అను పదముచేత చెప్పబడి యున్నది. ఇక స్మృతులలో "యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి। తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్॥"(భ.గీ.7-21) (ఎవరెవరు సూర్యుడు, ఇంద్రుడు, వాయువును, అగ్ని మొదలైన నా శరీరములను శ్రద్ధతో ఆరాధింపవలెనని కోరుచున్నారో, వారందరును ఆయా దేవతలకు నేను అంతర్యామిగా నున్నాను; అందుచే వారు నాకు శరీరములు అని తెలుసుకొనక యున్నను, వీరు నా శరీరములను అతిశ్రద్ధతో ఆరాధించుచున్నారని నేను తెలుసుకొని ఆయా శ్రద్ధలనే విఘ్నములేనివిగా చేయుచున్నాను)

"అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ॥"(గీ.9-24) నేను సర్వకర్మలకు ఆరాధ్యుడను ఆ ఆరాధనచే ప్రీతిచెందునట్టివాడను, ఫలమును ప్రసాదించువాడను. (ప్రభుః - ఫలప్రదాత అని అర్థము) "దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి" (గీ. 9-23) (ఇంద్రాదిదేవతలను ఆరాధించు అల్పబుద్ధి గలవారికి ఇంద్రాది దేవతలకు సమమైన భోగములను ఇత్తును. అల్పఫలములను ఆశించక నన్ను సంతోషింపచేయుట ఒక్కటియే ఫలముగా భావించి భక్తితో నన్ను ఆరాధించువారు నన్నే పొందుదురు) "మద్యాజినోపి మామ్" (గీ.9-25) (నన్నుద్దేశించి యాగముచేయువారు సర్వజ్ఞుడను, సత్యసంకల్పుడను అనవధికాతిశయానందమై యున్న నన్ను పొందుచున్నారు)అని గీతలో చెప్పబడియున్నది.

లోకములో కృషి మొదలైనవాటిచే - పంటలను పండించుట, పలువిధములైన ద్రవ్యవిశేషములను సంపాదించి వాటిచే రాజును సాక్షాత్తుగానో, వాని భృత్యులద్వారానో ఆరాధించుదురు. ఆ విధముగా ఆరాధింపబడిన రాజు, వారు చేసిన పూజకు తగినట్లుగా ఫలములనిచ్చుచుండుట మనము చూచుచున్నాము. ఉపనిషత్తులు శబ్దేతరప్రమాణములచే తెలుసుకొనసాధ్యముగాని, అవిద్యాదోషగంధరహితుడును, స్వాభావికముగనే అనవధికాతిశయ, అపరిమిత ఉదారగుణసాగరుడైన పురుషోత్తముని ప్రతిపాదించి, అతడి ఆరాధనారూపమైన యాగదానహొమాదులను, స్తుతినమస్కారకీర్తనార్చనాధ్యానములను, అతడికి ఆరాధనముగా చేసి, వాటిచే ఆరాధింపబడిన ఆ పరమపురుషునినుండి భోగము, అనగా స్వర్గము, అపవర్గము అనబడు మోక్షము మొదలైన ఫలములను పొందుచున్నారని చెప్పుచున్నవని సర్వము సమంజసమే. అర్థవాదవాక్యములన్నియు, తగియున్నవిగనే యగుచున్నవి. 40.

### ప్రశ్న-సమాధానములు

**ప్రశ్న:-** స్వామీ! పరమాత్మయే ఫలమును ఇచ్చుచున్నాడని దేవతాధికరణములోనే నిర్ణయింపబడినది



**ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే తృతీయాధ్యాయస్య ద్వితీయః పాదః ॥ 3-2 ॥**

**శ్రీమతే భగవద్రామానుజాయ నమః**

**శుభమస్తు॥**

గదా! తిరిగి దానినిగురించి ఎందుకు విచారించవలెను? - అనగా - దేవతాధికరణము (శారీ.1-3-7-సూ25)లో "మన్త్రార్థవాదయోశ్చ", "వాయుర్వైక్షేపిష్ఠా దేవతా వాయుమేవ స్వేన భాగధేయేనోపధావతి స ఏవ ఏనం భూతిం గమయతి॥", "యదనేన హవిషా ఆశాస్తే తత్స్యాత్ తదృత్యాత్ తదస్మై దేవా రాతన్తామ్ ఇత్యాదిషు దేవతాయాః కర్మణా ఆరాధితాయాః ఫలదాయిత్వం తదనుగుణం చ ఐశ్వర్యం ప్రతీయమానం అపేక్షితత్వేన వాక్యార్థే సమన్వీయతే దేవపూజాభిధాయినోయజితాదోశ్చ యాగాఖ్యం కర్మ స్వారాధ్యదేవతా ప్రదానమ్ ప్రతీయతే" అనుటచే దేవతయే ఫలమును ఇచ్చునని నిర్ణయింపబడినదని తాత్పర్యము. దేవత అనుటచే తదంతర్యామియైన పరమాత్మనే చెప్పినది. "కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధ అవైయర్థ్యాదిభ్యః" (శారీ.2-3-41) అను సూత్రములోకూడ కర్మానుగుణముగా ఫలమును ఇచ్చువాడు పరమపురుషుడే అని నిర్ణయింపబడియున్నది. తిరిగి, ఈ అధికరణమునందును పరమపురుషుడే ఫలప్రదుడు అని నిర్ణయించుటచే పునరుక్తిదోషము రాదా? అను శంక కలుగుచున్నది.

అయ్యా! పరమాత్మయే సర్వఫలములను ఇచ్చుచున్నాడు అని నిర్ణయింపబడియుండుటచేతను, కొన్ని శ్రుతివాక్యములు అతడిని "సాక్షీచేతా కేవలః నిర్గుణశ్చ", "అవాకీ అనాదరః" - సాక్షిగ తానున్నాడు (కార్యములను చేయడు) గుణములు లేనివాడు, మాటాడడు అలక్ష్యస్వభావము గలవాడు అనియు చెప్పుచున్నవి. వీటిని బాగుగా పరామర్శించి చూచినచో పరమాత్మ మనకు ఫలములను ఎట్లు ఇచ్చును? అను శంక కలుగుచున్నది. ఉపాసించువారికి సందేహమున్నచో ఉపాసించుటకు ఉత్సాహము కలుగదు. కనుక వారికి ఉత్సాహమును కలిగించుటకై ఈ అధికరణములో భగవానుడే ఫలప్రదుడు అని తిరిగి చెప్పుచున్నారు. అనగా, భగవానుడు సాక్షిగను, అవాకిగను ఉన్నాడనుట అన్యపరము - ఉపాసనము చేయనివారి విషయములో అట్లుండునని తాత్పర్యము. అన్యార్థం- చేతనుని ప్రథమప్రవృత్తివిషయములో సాక్షిగను, ఇతరులనుండి తనకు కావలసినది ఏమియు లేనందున అవాకిగ - మాటాడనివానిగ నుండునని అర్థము చెప్పవలెనేతప్ప ఉపాసకునివిషయములో అట్లుండునని చెప్పకూడదు. భగవానుడు వ్యాజమాత్రసాపేక్షుడై కావలసిన సమస్తఫలములను ఇచ్చుచున్నాడు. కనుక, అందరును వారు కోరుకొను ఫలములను పొందుటకు వారివారి అధికారానుగుణముగా తమతమ వ్యాపారములచే భగవానుని సంతోషింపజేయుటకు ఉపాసనమును చేయవలెను అని ఉపదేశించుటకై ఈ అధికరణములో అతిస్వల్పవ్యాజమాత్ర సాపేక్షుడై కావలసిన ఫలములన్నింటినీ ఇచ్చుచున్నాడు అని భగవానునికి సర్వఫలప్రదత్వరూపమైన ఉదారగుణము చెప్పబడుచున్నది. ఇందుచే పునరుక్తిదోషము లేదని అధికరణసారావళిలో "యద్యప్యారాధ్యమూలం" అను 317వ శ్లోకములో శ్రీవేదాంతదేశికులు ప్రసాదించియున్నారు.

ప్రశ్న:- ఈ అధికరణములో సిద్ధాంతమును మొదటనే ఎందుకు చెప్పుచున్నారు? "ధర్మం జైమిని అత ఏవ" అను సూత్రముచే పూర్వపక్షమును చెప్పి, 'పూర్వం తు బాదరాయణః హేతువ్యపదేశాత్' అను సూత్రముచే సిద్ధాంతమును చెప్పిరి. ఇదియేసరిపోవుచుండగా, అధికరణారంభమందు "ఫలమత ఉపపత్తేః",

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభగవద్రామానుజవిరచితే

---

"శ్రుతత్వాచ్చ" అను రెండు సూత్రములచే సిద్ధాంతమును చెప్పెను. ఇది ఇతరాధికరణములను చెప్పు పద్ధతికి భిన్నమైనది. ఇట్లు ఎందుకు జరిగినది?

సమాధానము:- పరమోదారుడైన భగవానుడు సర్వఫలములను ఇచ్చుట పరమసంతోషముతో పూర్వపక్షముకంటె ముందుగనే ప్రసాదింపబడినదని గ్రహింపవలెను. చివరగా చెప్పబడిన సిద్ధాంతసూత్రములో "పూర్వం తు" అను పదములకు "పూర్వోక్తం పరమపురుషస్యైవ ఫలప్రదత్వం భగవాన్ బాదరాయణో మన్యతే" అని అర్థమును చెప్పుటచే వెనుక చెప్పబడిన సిద్ధాంతమునకే హేత్వంతరమును ప్రసాదించిరిగనుక చివర చెప్పబడిన సిద్ధాంతమే సరిపోయియుండును అని ఆక్షేపించుటకు ప్రసక్తియే లేదు.

అథవా - జైమినియొక్క సిద్ధాంతముమాత్రమే ఈ అధికరణములో నిరసింపబడలేదు. ఇంకను కొన్ని మతములనుకూడ నిరసించుటకు ఆరంభమందు సిద్ధాంతమును చెప్పిరి. అనగా- తత్త్వజ్ఞానముచే మోక్షము అనువారి పక్షములో తత్త్వజ్ఞానము కలిగిననే అవిద్య నివర్తించును అవిద్యానివృత్తియే మోక్షము. అనగా - అవిద్యానివృత్తిరేవ హి మోక్షః అని యనువారి పక్షములో మోక్షము బ్రహ్మాధీనముకానందున మోక్షప్రదత్వము బ్రహ్మమునకు సంభవించదు అని చెప్పువారి పక్షమున్ను, జగత్తును పారమార్థికమని అంగీకరించిన తార్కికులుకూడ "దుఃఖజన్మప్రవృత్తిదోషమిథ్యాజ్ఞానానాం ఉత్తరోత్తరాపాయే తదనన్తరాపాయాత్ అపవర్గః (న్యాయదర్శనము. 1-1-2) (తత్త్వజ్ఞానముచే మిథ్యాజ్ఞానము నశించును. మిథ్యాజ్ఞానము పోయినచో దోషము పోవును. దోషము పోయినచో ప్రవృత్తి నశించును. ప్రవృత్తిలేనిచో జన్మ నశించును. జన్మము పోయినచో దుఃఖము తొలగును. దుఃఖము తొలగినచోఆత్యన్తిక అపవర్గము నిశ్శ్రేయసము అనగా మోక్షము లభించును. అనగా, అనాత్మయైన శరీరమందు ఆత్మబుద్ధియనునది మిథ్యాజ్ఞానము - మిథ్యాజ్ఞానముచే అనుకూలవిషయములయందు రాగము, ప్రతికూలవిషయములపై ద్వేషము కలుగును. వీటిచే దోషములు సంభవించును. దోషప్రయుక్తముగా శరీరముచే హింసించుట, దొంగతనము చేయుట, అసత్యమాడుట, పరుషభాషణము, అసంబద్ధభాషణము, మనస్సులో ఇతరులకు ద్రోహము తలంచి దానిని చేయుట, ఇతరుల ద్రవ్యమును అపహరించవలెనను ఆశ, నాస్తిక్యము ఇటువంటి పాపములలో ప్రవర్తించుట కలుగును. ఇచ్చట ప్రవృత్తికి సాధనమైన ధర్మాధర్మములు ప్రవృత్తిశబ్దముచే చెప్పబడుచున్నవి. ప్రవృత్తిచే జన్మము వచ్చుచున్నది. జన్మముచే దుఃఖము కలుగుచున్నది. దుఃఖము తొలగినచో అపవర్గము- మోక్షము లభించుచున్నది.) అని చెప్పుటచే వారి పక్షముకూడ ఇచ్చట నిరసింపబడుచున్నది.

పరాధికరణము ముగిసినది.

మూడవ అధ్యాయము రెండవ పాదము పూర్తియైనది.

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభగవద్రామానుజవిరచితమైన



శ్రీ శారీరకమీమాంసాభాష్యే

తృతీయాధ్యాయే తృతీయః గుణోపసంహారపాదః

॥ సర్వవేదాన్తప్రత్యయాధికరణమ్ ॥ 3-3-1 ॥

॥ సి.సూ.॥ సర్వవేదాన్తప్రత్యయం చోదనాద్యవిశేషాత్ ॥3-3-1 ॥

ఉక్తం బ్రహ్మోపాసిసిషోపజననాయ వక్తవ్యం బ్రహ్మణః ఫలదాయిత్వపర్యన్తమ్ । ఇదానీం బ్రహ్మోపాసనానాం గుణోపసంహార-వికల్పనిర్ణయాయ విద్యాభేదాభేదచిన్తా ప్రస్తూయతే । ప్రథమం తావదేకస్యాః వైశ్వానరవిద్యాదికాయాః అనేకశాఖాసు శ్రూయమాణాయాః కిమేకవిద్యాత్వమ్, ఉత విద్యాభేద ఇతి చిన్త్యతే । అవిశేషపునశ్శ్రవణస్య ప్రకరణాన్తరస్య చ భేదకత్వాత్ శాఖాన్తరే చోభయోరవర్జనీయత్వాత్ విద్యాభేద ఇతి ప్రాప్తమ్। అత ఏవ "తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత

---

శ్రీ శారీరకమీమాంసాభాష్యమందు

## తృతీయాధ్యాయము- గుణోపసంహారపాదమనబడు మూడవ పాదము

## ॥ సర్వవేదాన్తప్రత్యయాధికరణము ॥ 3-3-1 ॥

**సంగతి:-** వెనుకటి పాదములో ముముక్షూపాస్యత్వము, ప్రాప్యత్వము సిద్ధించుటకు పరబ్రహ్మమునకు నిరస్తనిఖిలదోషత్వము, కల్యాణగుణాకరత్వము, అనన్తవిభూతిమత్త్వము, సర్వస్మాత్ పరత్వము, మహోదారత్వము, మొదలైన కల్యాణగుణములున్నవని చెప్పబడినది. ఈ పాదములో పరమాత్మయొక్క మహావైభవమును వినినందున పరమపురుషుని పొందవలెనను ఆశచే వేదాంతమందు అనగా ఉపనిషత్తులలో విహితమైన ఉపాసనమందు ప్రవర్తించుట కలుగుచున్నది. అపుడు ఉపాసనములకు సముచ్చయమా? వికల్పమా? వికల్పమన్నచో వైశ్వానర, దహరోపాసనములు ఎన్నో శాఖలలో చెప్పబడియుండుటచే అవి ఏయే శాఖలలో ఏయే గుణములు బ్రహ్మమునకు చెప్పబడియున్నవో, వాటిని మాత్రము ఆయా శాఖలలో అనుసంధానింపవలెనా? శాఖాంతరములలో - వేరు ఉపనిషత్తులలో చెప్పబడిన గుణాంతరములనుకూడ చేర్చియే ఉపాసింపవలెనా? అను సందేహమును నివర్తింపజేయుటకు మూడవ పాదము ఆరంభింపబడినది.

వెనుక చెప్పబడిన పది పాదములచే మోక్షోపాయమునకు ఉపయుక్తమైనతత్త్వజ్ఞానము స్థిరప్రతిష్ఠముగా చేయబడినది. ఇక పైన వచ్చు ఆరు పాదములచే పరబ్రహ్మప్రాప్తియను ఫలముతో పర్యాప్తియు, దానికి కారణమైన ఉపాసనమును విశదముగా ప్రసాదించుచున్నారు అనియు సంగతి చెప్పబడినది.

శ్లో. ప్రపద్యే ప్రణవాకారం భాష్యం రఙ్గమివాపరమ్।
పరస్య బ్రహ్మణో యత్ర శేషిత్వం స్ఫుటమీక్ష్యతే॥

(మరియొక రంగవిమానమువలె ప్రణవాకారముగా ప్రకాశించుచున్న శ్రీభాష్యమును శరణముగా ఆశ్రయించుచున్నాను) ప్రణవములో అ,ఉ,మ అను మూడు అక్షరములున్నవి. అదేవిధముగ శ్రీభాష్యముకూడ అమరియున్నదని శ్రీ శ్రుతప్రకాశికాచార్యులవారు అనుచున్నారు. మంగళశ్లోకములో ఆరంభమందు "అఖిలభువన..." అని ఆరంభించుటచే అ అనిమొదట అకారము ప్రణవములోవలె అమరియున్నది. ఈ పాదారంభమున 'ఉక్తమ్' అని ఆరంభించినందున మధ్యన 'ఉ' అను అక్షరము అమరియున్నది.

శ్రీభాష్యమునకు చివరన 'సర్వం సమఞ్జసమ్' అని పూర్తిచేసినందున ప్రణవములోవలె 'మ'కారమున్నది. అందుచేతనే 'ప్రణవాకారం భాష్యం' అని ప్రసాదించేరని మన పెద్దలు చెప్పుదురు.

మాయావాదిమతమును నిరసించుటకే ఈ పాదమును సూత్రకారులు ప్రసాదించుచున్నారు. బ్రహ్మవ్యతిరిక్తమైన సమస్తము మిథ్య అందురు మృషావాదులు. వారు చెప్పునది - మూడవ పాదముచే తత్త్వజ్ఞానము సంపాదింపబడిన పిదప విద్వాంసుడు చేయవలసిన ఉపాసనమో లేక వేరేమైనగాని, నిత్యనైమిత్తిక కర్మలుగాని ఏమియును లేవు. "దగ్ధాఖిలాధికారత్వాత్ బ్రహ్మజ్ఞానాగ్నినామునిః। వర్తమానః శ్రుతేర్మూర్ధ్ని నైవస్యాత్ వేదకింకరః॥"- ఎవరు అహంకారాద్యుక్తులో, వారు వేదకింకరులు. అనగా వేదమందు విధింపబడిన కర్మలను అనుష్ఠింపవలసినవారు. వేదశాస్త్రమందు చేయకూడదని నిషేధింపబడవలసినవాటిని వదలవలసిన వారు. కర్తృత్వ భోక్తృత్వాదులు అనాత్మ(అంతఃకరణ)ధర్మములుగనుక జ్ఞానులు సంసారమునకు కారణమైన కామ్యకర్మలను అనుష్టించవలసిన అవసరము లేదు. వేదవిహితమైన కర్మలనుకూడ చేయవలసిన అవసరము లేదు. బ్రహ్మోపాసనముకూడ సాంసారికధర్మమందు చేరినదే గనుక కామ్యకర్మవలెనే జ్ఞానులకు విడువవలసినదే యగును. బ్రహ్మము 'నజ్ఞేయమ్' తెలుసుకొనదగినది కాదు. 'న ఉపాస్యమ్'- ఉపాసింప దగినదికూడ కాదు. 'న ప్రాప్యమ్' పొందబడవలసినదియును కాదు. వేదములచే వెనుక చెప్పిన ఈ అర్థములు చెప్పబడుటయు లేదు- న జ్ఞాప్యతే. బ్రహ్మము నిత్యమై స్వయంప్రకాశమైయుండుటచేత బ్రహ్మము స్వయం ప్రకాశమని చెప్పబడుటయు లేదు. అనిర్వచనీయమైనచో బ్రహ్మము ఎట్లు సిద్ధించును? అన్నచో, బ్రహ్మము సిద్ధించవలెనని ఎక్కడ నున్నది? అందుచేతనే వేదాంతులు అవచనేనైవ ప్రోవాచ' అనుచున్నారు. ఈ విధముగా మాయావాదులు తమ సిద్ధాంతమునకు సారభూతముగా గ్రహించిన సద్విద్యనుకూడ వదలి వేసిరి. కిముత - మరి యేమి? వివిధగుణపరిష్కారములతో కూడిన దహర,శాండిల్యాది విద్యలను పరిత్యజించుటను గురించి వినుట యెందుకు? కనుక మాయావాదుల సిద్ధాంతమును నిరసించుటకే మూడవ పాదము ఆరంభింపబడుచున్నది.

మన భాష్యకారులు 'ముక్తిలాభాయ మురరిపుభజనం యావజ్జీవం అనువర్త్యం వక్తి' - ముక్తిని పొందుటకు మురరిపువైన శ్రీమన్నారాయణుని జీవించియున్నంతకాలము ఉపాసించవలెను అని ప్రసాదించి యున్నారు. అనగా తత్త్వజ్ఞానముచేత తాను పరమాత్మకు శేషభూతుడను అని తెలుసుకొనుచున్నాడు. పరశేషతైకస్వరూపుడైన ఈ ముముక్షువునకు (జీవునికి) ఆత్మస్వరూపానుగుణముగా, పరమపురుషుని చేరి, అతడికి కైంకర్యము చేయవలెను అను ఆశ కలుగుచున్నది. 'సన్తోదాస్యైకజీవనః'. అందుచే మోక్షమనెడు పురుషార్థమును పొందుటకు దానికి విరోధిగానున్న కర్మలను నివర్తింపగల భక్తియోగమును "ప్రయాణాన్తం ఓంకార మభిధ్యాయీత' అని చెప్పినవిధముగా యావజ్జీవము - జీవించియున్నంతవరకును అనుష్ఠింపవలెను అని ప్రసాదించియున్నారు.

**విషయము:-** బ్రహ్మోపాసనములకు గుణోపసంహారవికల్పములను నిర్ణయించుటకు విద్యాభేదా భేదములను గురించి విచారించుచున్నారు. వేరొకస్థలములో చెప్పిన గుణములను మరియొక స్థలములో ఉపయోగించుకొనుటకై స్వీకరించుట ఉపసంహారము అనబడును. ఆయాస్థలములలో చెప్పినవాటిని ఆయాస్థలములలోనే ఉపయోగించుకొనుట వికల్పమనబడును. వీటిని నిర్ణయించుటకు ఈ పాదము



**శిరోవ్రతం విధివత్ యైస్తు చీర్ణమ్" (ముం.3-2-10) ఇతి శిరోవ్రతవతామాథర్వణికనామేవ విద్యోపదేశనియమ ఉపపద్యతే।**

ఆరంభింపబడినది. విద్యలు ఒకటే అన్నచో ఉపసంహారము. విద్యలు వేరువేరు అన్నచో అది వికల్పమగును.

స్వామీ విద్యాయాః నానాత్వే- విద్యలు వేరువేరు అన్నచో కథం వికల్పః? వికల్పము ఎట్లు చెప్పగలరు? భిన్నార్థత్వాత్ - వేరువేరు అర్థములను గలవిగానున్నందున.

అయ్యా! మీ ఆక్షేపము సరియైనదే. దానిచే ఏకవిద్యోపకారత్వేన - ఇతరస్థలములలో చెప్పబడిన గుణములను సముచ్చిత్య- చేర్చి అనుసంధించుట ఉపసంహారము. తదభావో వికల్పః - ఉపసంహారాభావము వికల్పము. అనగా ఉపసంహారాభావమునే వికల్పశబ్దార్థముగా గ్రహించవలెను. దీనిచే మీ ఆక్షేపమునకు సమాధానము చెప్పబడినది.

**సంశయము:-** మొదట అనేకశాఖలలో చెప్పబడిన వైశ్వానరవిద్యయనునది ఒకటే విద్యయా? లేక ప్రతిశాఖము భిన్నమా? లేక ప్రతిశాఖయు వేరు వేరు విద్యయా?భాష్యమందు ఉన్న "ఏకస్యాః వైశ్వానరవిద్యాయాః అనేకశాఖాశ్రూయమాణాయాః" అనుటకు "ఏక సంజ్ఞాత్వేన ఏకఫలత్వేన శ్రూయమాణాయాః" అని అర్థమును గ్రహించవలెను. అనగా, పేరు, ఫలమును ఒకటిగనే ఉన్న అనేకశాఖలలో చెప్పబడియున్న వైశ్వానరవిద్య ఒకటేనా లేక వేరువేరు విద్యలా?అని భాష్యపంక్తికి అర్థము. ఈ విధముగా, అర్థమును చెప్పనిచో, 'ఏకవిద్యాయాః' ఏకవిద్యాత్వం ఉత విద్యాభేదః? అను సందేహము కలుగుటకు ప్రసక్తియే లేదు. అనగా, ఏకస్యాః వైశ్వానర విద్యాయాః అని ఒకవిద్యగా నిర్ణయముచేసినపిదప విద్యాభేదముండునా? అని శంకించుటకు ప్రసక్తియే లేదని తాత్పర్యము. అందుచేతనే ఏకసంజ్ఞైకత్వేన ఏక ఫలత్వేన శ్రూయమాణాయాః అని అర్థము చెప్పవలెను.

**సందేహము వచ్చుటకు కారణము:-** అవిశేష పునశ్శ్రవణము ప్రకరణభేదము ఉన్నందున విద్యాభేదము చెప్పవచ్చని తోచుచున్నది. పూర్వమీమాంసలో శాఖాంతరాధికరణమందు చెప్పబడిన సిద్ధాంతప్రకారము - న్యాయముననుసరించి చూచినచో, విద్యాభేదము లేదని తోచును. ఈ రెండు పక్షములలో ఏ పక్షము యుక్తిమన్తమైనదో నిర్ణయింపలేనందున సంశయము కలుగును.

### ॥ సి.సూ.॥ సర్వవేదాన్తప్రత్యయం చోదనాద్యవిశేషాత్ ॥3-3-1 ॥

**సూత్రార్థము:- సర్వవేదాన్తప్రత్యయం=** (యజుస్సు, సామము మొదలగు శాఖలుగల) అన్ని వేదాన్తములలోను తెలుపబడు (వైశ్వానరవిద్య మొదలైన) ఉపాసనము ఒకటియే. **చోదనాద్యవిశేషాత్=** (ఎందుకనగా,)విధివాక్యము, ఫలసంయోగము, ఉపాస్యాకారము, పేరు మొదలైనవి అన్నియు ఒకటిగనే యున్నవి గనుక.

**పూర్వపక్షము:-** ఒకే విద్యనే మార్పులు లేకుండ వేరువేరు శాఖలలో అనగా వేరువేరు ప్రకరణములలో చెప్పబడియుండుట భేదహేతువులు. అనగా, వేరువేరు విద్యలు అని చెప్పుటకు కారణములగుచున్నవి. ఒకే విద్యగా నున్నచో శాఖాంతరములయందు ఎందుకు చెప్పవలెను? రెండు శాఖలలో చెప్పబడినవాటిలో ఒకదానిని వదలి, మరియొకదానిని గ్రహించుట కుదరదు. రెండును ఉపనిషత్తులేయైనందున ఇది కుదరదు. అందుచే విద్యాభేదము - వేరువేరు విద్యలనియే చెప్పవలెను.

ఈ అధికరణములో చెప్పబడు పూర్వపక్షసిద్ధాంతములు రెండును పూర్వమీమాంసలో జైమినిచేత

చెప్పబడినవాటిని అనుసరించి చెప్పబడుచున్నవి. అనగా, 'శబ్దాన్తర, అభ్యాస, సంఖ్యా, సంజ్ఞా, గుణ, ప్రకరణాంతరము' అను ఆరును భేదకహేతువులు. వీటిని పూర్వపక్షహేతువులు అందురు. శబ్దాన్తరే సతి - అపర్యాయధాతుభేదమున్నచో, కర్మభేదము, -కర్మలు అనగా క్రియలు వేరైనవి. ఉదాహరణము- జ్యోతిష్టోమయాగమును చెప్పు ప్రకరణములోనే చెప్పబడిన 'సోమేన యజేత', 'దాక్షిణాని జుహోతి' (సోమయాగమందు మాధ్యందిన సవనమందు దక్షిణను ఇచ్చుటకు ముందుగా చేయబడు హవనములు దాక్షిణములు అని చెప్పబడుచున్నవి. దక్షిణను ఇచ్చువానిచే చేయబడుటచే దీనికి ఈ పేరు వచ్చినది.)హిరణ్యాం ఆత్రేయాయ దదాతి' అనునప్పుడు ధాతుభేదముండుటచే ఇవి వేరువేరు కర్మలు.

అవిశేషపునః శ్రవణం అభ్యాసః ఒక్కనికే - (ఏకస్యైవ యజుధాతోః) అవిశేషాత్- గుణ, విధాన తాత్పర్యాది విశేషాభావేన, యా పునః శ్రుతిః - పునః శ్రవణమ్ (తిరిగి చెప్పబడియున్నదో,) అదియు కర్మభేదమును చేయగలిగినది. అగ్నిహోత్రమ్ జుహోతి అను హేతుమత్తును ఉద్దేశించి "దధ్నా జుహోతి" అను గుణవిధి సంభవించుటచే "జుహోతి" అనునది తిరిగి (అభ్యాసమ్) చెప్పబడియున్నను ఇది సవిశేషమగుటచే ఇచ్చట క్రియా భేదము లేదు. 'సమిధో యజతి' 'తనూనపాదం యజతి", "ఇటో యజతి", బర్హిర్యజతి" "స్వాహాకారం యజతి" అనుచోట్లలో అయిదుసారులు యజతి అను పదము చెప్పబడినది. దీనిచే యజిపద అభ్యాసముచే కర్మభేదము అనునది తెలియుచున్నది. కర్మైకత్వే- ఒకే యాగము అన్నచో అభ్యాసము, మరల మరల చెప్పుట నిరర్థకమే యగును. ఇచ్చట సమిన్నామకమైన యాగమును గురించి తనూనపాదాదులు నాలుగును ద్రవ్యదేవతాదులను విధించునట్లు చెప్పుట లేదు. దేవతనే విధించుచున్నదన్నచో 'అగ్నయే స్వాహా, ఇన్ద్రాయస్వాహా విష్ణవే స్వాహా"లలోవలె చతుర్థ్యంతముగా - నాలుగవవిభక్తిగలదిగా నుండ వలెను. కనుక ఇచ్చట "అగ్నిహోత్రం జుహోతి' అన్నట్లుగా ద్వితీయాంతముగా నుండుటచేత - సమిధ్యాగము, <u>తనూనపాద్యాగము</u> అని వీటికి పేరు అనియే గ్రహించవలెను.

అయ్యా ఇట్లైనచోసంజ్ఞాభేదముచే కర్మభేదము అని చెప్పినట్లైనది తప్ప అభ్యాసముచే కాదు- అని చెప్పవలసివచ్చునని అనుమానించవనవసరము లేదు. "అథ ఏష జ్యోతిః' ఇత్యాదిస్థలములలో యాగమును తెలుసుకొనుటకు పూర్వమే సంజ్ఞ యుండుట తెలియుచున్నది. అభ్యాసస్థలములో యాగమును చెప్పిన తరువాతనే సంజ్ఞ- నామము తెలియుచున్నది. కనుక రెండును భేదహేతువులగుచున్నవి.

సంఖ్యా:- కర్మను విధించుచున్న వాక్యమందు 'తిస్ర ఆహుతీర్జుహోతి' అనునదియే కర్మభేదకము.

సంజ్ఞా:- "అథైష జ్యోతిః", "అథైష విజ్యోతిః" అనునవి వేరువేరు సంజ్ఞలు -అనగా పేరులుగలవి. దానిచే సంజ్ఞ కర్మభేదమునకు కారణమగుచున్నది. గుణభేదముకూడ కర్మభేదమునకు కారణము. "వైశ్వదేవీ ఆమిక్షా", "వాజిభ్యో వాజినమ్' ఇటువంటివి ప్రకరణాన్తరము- సత్రప్రకరణములో మాసాగ్నిహోత్రవిధానము కర్మభేదకమగుచున్నది. అని భేదకప్రమాణములను చెప్పియున్నారు. శబ్దాన్తరాధికరణములో (జైమి. 2-2-1) కర్మభేదకహేతువులుగా చెప్పబడిన ఆరు హేతువులను ఈ అధికరణములో సంగ్రహముగా చెప్పి పూర్వపక్షమును వివరించుచున్నారు. సూత్రమందును, శ్రుతప్రకాశికయందును ఆకాశాన్తరాధికరణ సిద్ధాంతమును చెప్పియున్నారు. అయినను, ఆ అధికరణమందు చెప్పబడిన పూర్వపక్షహేతువులను ఇచ్చట తిరిగి వ్రాయకుండ, శబ్దాంతరాధికరణములో చెప్పబడిన పూర్వపక్షహేతువులతో పూర్వపక్షమును వివరించుట



**విద్యైక్యే హి విద్యాఙ్గస్య శిరోవ్రతస్యాన్యేషామపి శాఖినాం ప్రాప్తేర్నియమో నోపపద్యతే-**

**ఏవం ప్రాప్తే ఉచ్యతే -సర్వవేదాన్తప్రత్యయమేకముపాసనమితి। కుతః? చోదనాద్యవిశేషాత్। చోదనా తావత్ – "ఉపాసీత"**

ఎందుకు జరిగినది అని ఆక్షేపించవచ్చును. దీనికి కారణమును చెప్పుచున్నాము - శాఖాన్తరాధికరణములో పూర్వపక్షహేతువులు ఎన్నో చెప్పబడియుండుట మాత్రమే కాకుండ, అధికరణసారావళిలో "భేదః శబ్దాన్తరాద్యైః...." (365) అను శ్లోకములో శబ్దాన్తరాధికరణముతో పూర్వపక్షమును చేసి, శాఖాన్తరనయనముదితమ్ అనుటచే సిద్ధాంతమును ప్రసాదించియుండుటచే, ఇచ్చటకూడ అట్లే వివరింపబడినది.

స్వామీ వీరు చెప్పిన భేదహేతువులనట్లుండనిండు. దానిచే నేమి?శాఖాన్తరాధికరణసిద్ధాన్తయుక్తితో విద్యాఽభేదమును - ఒకటే విద్య అని సాధించుచున్నాము.

అయ్యా, మీరు చెప్పునది యుక్తమే దానివలననే చరితార్థమైనందున తిరిగి ఇచ్చట ఆవిషయమును గురించియే ఎందుకు విచారించబడుచున్నది అను ఆక్షేపము వచ్చును. కనుక, అచ్చట చెప్పబడిన పూర్వపక్ష యుక్తులకును, హేతువులకును పైన ఒక ఆశంక - అధికాశంక - ఆక్షేపమురాగా దానిని పరిహరించుటకై ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది. ఆ అధికాశంక యేమి యన్నచో- ముండకోపనిషత్తులో చెప్పబడు అక్షరవిద్యయు, శాఖాంతరమందు వాజసనేయకములో చెప్పబడు అక్షరవిద్యయు ఒకటే అనుచున్నారు, ఆధర్వణికులు మాత్రము విద్యాంగముగా నివురుగప్పిన నిప్పు ఉన్న పాత్రమును తమశిరస్సుపై యథాశాస్త్రముగా పెట్టుకొని, వ్రతమును అనుష్ఠింపవలెను. (దీనికి శిరోవ్రతము అని పేరు). "తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివత్యైస్తు శీర్ణమ్" అని శ్రుతి చెప్పుచున్నది. మీరు శాఖాన్తరాధికరణ-సిద్ధాంతము ప్రకారము రెండు అక్షరవిద్యలను ఒకటి అన్నచో ఆధర్వణికులవలె వాజసనేయులు కూడ, విద్యాంగముగ శిరోవ్రతమును అనుష్ఠించవలసి వచ్చును. అట్లు అన్ని శాఖలవారును శిరోవ్రతమును అనిష్ఠించుటలేదుగదా! కనుక, శాఖాభేదముచే విద్యాభేదమును అంగీకరించియే తీరవలెను. అందుచే శాఖాంతరాధికరణసిద్ధాంతన్యాయముతో విద్యైక్యమును చెప్పకూడదు. విద్యైక్యమును చెప్పినచో శిరోవ్రత మనునది ఆధర్వణీయులే అనుష్ఠించవలెను అను నియమము ఉపపన్నము కాకపోవును అని పూర్వపక్షి అభిప్రాయము. అధికాశంకను "అత ఏవ" అని ఆరంభమగు వాక్యములచే ప్రసాదించిరి. అత ఏవ-విద్యాభేదాదేవేత్యర్థః

**సిద్ధాంతము:-** సర్వవేదాన్తప్రత్యయం ఏకం ఉపాసనమ్. సూత్రమందు సర్వవేదాన్తప్రత్యయమ్ అని యున్నను ఏకం ఉపాసనమ్ అని చేర్చుకొనవలెనని దానిని చేర్చుకొని అర్థమును చెప్పియున్నారు. 'సర్వేషు వేదాన్తేషు ప్రతీయమానమ్' ఇత్యర్థః- ఎన్నో ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడిన ఉపాసనము ఒకటియే. ప్రతీయతే అనేన ఇతి ప్రత్యయః సర్వో వేదాన్తప్రత్యయః - ప్రతిపాదకః యస్య తత్ సర్వవేదాన్తప్రత్యయమ్. కర్మకాండమందు శాఖాన్తరాధికరణమందు "ఏకం వా సంయోగరూపచోదనాఖ్యా విశేషాత్" (జైమిని-2-4-9-9) అను సిద్ధాంతసూత్రమందున్న ఏకం అని నపుంసకలింగప్రయోగముండుటను అనుసరించి, ఉపాసనము అని చెప్పబడి యున్నది. జైమినీయసూత్రమందు ఐక్యహేతువులను చెప్పునపుడు మొదట సంయోగమును చెప్పియుండుటచే ఇచ్చటకూడ "సంయోగాద్యవిశేషాత్" అనియే చెప్పియుండవలెను. కాని చోదనా- విధి ప్రధానమగుటచే "చోదనాద్యవిశేషాత్" అని ప్రసాదించిరి. ఆదిపదముచే జైమిని సూత్రమందున్న సంయోగ,

(బృ.3-4-5), "విద్యాత్" (కఠ.6-17) ఇత్యేవంజాతీయకో ధాత్వర్థవిశేషవిధిః। ఆదిశబ్దేన, "ఏకం వా సంయోగరూప చోదనాఖ్యావిశేషాత్' (పూర్వ.2-4-9) ఇతి కర్మకాణ్డశాఖాన్తరాధికరణసూత్రోక్తాః సంయోగరూపాఖ్యాః గృహ్యన్తే। ఏషాం చోదనాదీనామవిశేషాత్ సైవేయం విద్యేతి శాఖాన్తరే ప్రత్యభిజ్ఞాయతే। తథాహి – ఛాన్దోగ్యవాజసనేయకయోః "వైశ్వానరముపాస్తే" (ఛాం.5-18-1) ఇతి చోదనా తావదేకరూపా; వేద్యైకనిరూపణీయస్వరూపస్య విధిపర్యాయస్యోపాసేర్వేద్యభూతవైశ్వానరైక్యాత్ రూపమస్యవిశిష్టమ్; ఆఖ్యా చ వైశ్వానరవిద్యేత్యవిశిష్టా। ఫలసంయోగోఽప్యుభయత్రాపి బ్రహ్మప్రాప్తిరూపోఽవశిష్టః। అత ఏభిః ప్రత్యభిజ్ఞానాత్ శాఖాన్తరేఽపి విద్యైక్యమ్॥ 1 ॥

యత్తూక్తమ్– అవిశేషపునశ్శ్రవణాత్ ప్రకరణాన్తరాచ్చ విధేయభేదప్రతీతేర్న విద్యైక్యమితి – తదనుభాష్య పరిహరతి–

॥సి.సూ.॥ భేదాన్నేతిచేత్ ఏకస్యామపి॥ 3-3-2 ॥

అవిశేషపునశ్శ్రుత్యా ప్రకరణాన్తరాచ్చ విధేయభేదాన్న విద్యైక్యమితి చేత్ –

---

రూప, ఆఖ్యా అనువాటిని గ్రహించవలెను.

(ఇక జైమినీయసూత్రముయొక్క అర్థమును వ్రాయుచున్నాము. "సర్వశాఖాసు అగ్నిహోత్రాది కర్మా ఏకం వా - ఏకమేవ'' - అన్నిశాఖలయందును చెప్పబడిన అగ్నిహోత్రకర్మ అనునది ఒకటే. ఎందుచేతననగా - సంయోగాద్యవిశేషాత్. సంయోగః-ఫలసంబంధము, రూపమ్-వేద్యాకారమ్, చోదనా- విధిః, ఆఖ్యా-నామధేయమ్; ఇవన్నియు, ప్రతిశాఖం-ఒక్కొక్కశాఖలోను, అవిశేషాత్- అవైలక్షణ్యాత్- మార్పులేకుండుటచే, తదేవేదమితి- అదియే ఇది అని, ప్రత్యభిజ్ఞాయతే- ప్రత్యభిజ్ఞ కలుగుచున్నది అని శాఖాంతరాధికరణ సిద్ధాంతమందు అర్థము చేయబడియున్నది. ఈ అర్థము ఇచ్చట కుదురునని ఇక వ్రాయుచున్నాము.)

అన్ని వేదాన్తములలోను ప్రతిపాదింపబడిన ఉపాసనము ఒకటే. ఏకమేవ. ఎందుకనగా, చోదనాద్యవిశేషాత్. చోదనా- విధిః. విధి- యనగా ఉపాసీత- విద్యాత్ ఇత్యేవం జాతీయః - ఇటువంటి ధాత్వర్థవిశేషవిధిః- అనగా ఒక శాఖలో 'ఉపాసీత' అనియు, వేరొకశాఖలో 'విద్యాత్' అని మారియున్నను, అచ్చటకూడ తత్త్వార్థము ఒకటిగనే యుండుటచేత ఐక్యము చెప్పవలెనని తాత్పర్యము. చోదనాదులన్నియు మార్పులేనందున, సైవేయం విద్యేతి - అదియును ఇదే విద్య అనిప్రత్యభిజ్ఞయున్నది. ఇది అన్నివిద్యలకును సామాన్యమే. ఇక వైశ్వానరవిద్యను గురించి విచారించుదుము - ఛాందోగ్యములోను, వాజసనేయకములోను 'వైశ్వానరం ఉపాసీత' అని చోదనావిధి ఒకే విధముగనే యున్నది. విధిపర్యాయమైన ఉపాసనమందు వేద్యభూతమైన వైశ్వానర ఐక్యముచేత రూపముకూడ ఒకే విధముగా నున్నది. రెండు శాఖలలోను 'వైశ్వానరవిద్య' అను ఆఖ్య- పేరు మార్పులేకనే యున్నది. రెండు స్థలములలోను బ్రహ్మప్రాప్తిరూపఫలముకూడ - సంయోగముకూడ మార్పులేనిదే. కనుక, ఈ కారణములచేత "సైవేయం విద్యా'' అని ప్రత్యభిజ్ఞ యుండుటచే శాఖాంతరమందున్న వైశ్వానరవిద్యయు ఛాందోగ్యమందు చెప్పబడియున్న వైశ్వానరవిద్యయు, ఒకటే అని విద్యైక్యము చెప్పబడియున్నది.

స్వామీ!అవిశేషపునఃశ్రవణమున్నందునను, ప్రకరణభేదమున్నందునను విద్యాభేదము ఉన్నట్లు అనిపించుటచేతను ఒక్కొక్క శాఖలోను వేరువేరు విద్య చెప్పబడుచున్నది అని తెలియుటచేత ఇచ్చట విద్యైక్యము చెప్పుట కుదరదు అని పూర్వపక్షిచెప్పినదానిని అనువదించి పరిహసించుచున్నారు.

॥సి.సూ.॥ భేదాన్నేతి చేదేకస్యామపి ॥ 3-3-2 ॥

**సూత్రార్థము:- *భేదాత్*=** (తిరిగి చెప్పబడినటువంటి) విద్యాభేదమును వివరించుటచే, **న=** విద్యలు



ఏకస్యామపి విద్యాయాం ప్రతిపత్తృభేదాత్ పునశ్శ్రుతిః ప్రకరణాన్తరం చోపపద్యతే। యత్ర హ్యేకస్మిన్ ప్రతిపత్తరి పునశ్శ్రుతిః ప్రకరణాన్తరం చ విద్యతే, తత్రాన్యథానుపపత్త్యా విధేయభేదాత్ విద్యాభేదః। ప్రతిపత్తృభేదే తు తత్ప్రతిపత్త్యర్థతయా పునశ్శ్రుత్యాది ఉపపత్తేస్తత్ర న విధేయాన్తర సంభవః॥2 ॥

యచ్చోక్తం శిరోవ్రతవతామాథర్వణికానామేవ విద్యోపదేశనియమదర్శనాత్ విద్యాభేదః ప్రతీయత ఇతి – తత్రాహ–

॥సి.సూ.॥ స్వాధ్యాయస్య తథాత్వే హి సమాచారేధికారాచ్చ సవవచ్చ తన్నియమః॥ 3-3-3 ॥

నైతదస్తి – శిరోవ్రతోపదేశనియమదర్శనం విద్యాభేదం ద్యోతయతి – ఇతి। శిరోవ్రతస్య విద్యాఙ్గత్వాభావాత్ । స్వాధ్యాయస్య తథాత్వే హి తన్నియమః। స్వాధ్యాయస్య తథాత్వసిద్ధ్యర్థే తజ్జన్యసంస్కారభావక్త్వసిద్ధ్యర్థే హి

---

ఒకటి కాలేవు. **ఇతిచేత్=** అని చెప్పినచో, **ఏకస్యామపి** = ఒకే విద్యలో కూడా (ఆయా శాఖలకు చెందినవారు అనుసంధించుకొనుటకు తిరిగి చెప్పబడుట తగియేయుండుటచే విద్యాభేదము సిద్ధించదు)

భేదాన్నేతిచేత్ అను సూత్రఖండముచేత పూర్వపక్షమును అనువదించి, ఏకస్యామపి అను ఖండముచే పరిహరించుచున్నారు. భేదాన్నేతిచేత్ అవిశేషపునఃశ్రుతి యున్నను, ప్రకరణభేదముండుటచేతను, విధేయభేదాత్ న విద్యైక్యమ్ ఇతి చేత్- విద్యైక్యము లేదన్నచో (విధేయమ్-సామాన్యమ్, విద్యావిశేషమ్-ఉపాసనమ్) ఏకస్యామపి - ఒకే విద్యావిషయములోకూడ ప్రతిపత్తృభేదముచేత పునఃశ్రుతియు, తిరిగి చెప్పుటకూడ ప్రకరణాంతరములలో ఉపపన్నమగుచున్నది. అందుచే ఆ ప్రకరణములలో విద్యైక్యము సిద్ధించుచున్నది. అనగా, ప్రకరణభేదమున్నను విద్యాభేదము లేదు అని పరిహారము చెప్పబడినది. ప్రతిపత్తృ భేదముచే ఐక్యోపపత్తిని 'యత్ర' అను పదముచే వ్యతిరేకముఖమున చెప్పుచున్నారు. 'యత్ర'-ఎచ్చట ఒక పురుషునిగురించియే పునఃశ్రుతియు- తిరిగి ఉపదేశించుటయు ప్రకరణభేదము ఉన్నవో అచ్చట అన్యథానుపపత్త్యా - వేరుమార్గము లేకపోయినందున ప్రకరణభేదముచేత విద్యాభేదమును అంగీకరించవలసి యున్నది. అనగా అన్యథానుపపత్తిచేత ఆయా శాఖలను అధ్యయనముచేయు పురుషభేదముచేత వీటికి ఉపపత్తిని అంగీకరించలేదు కాని, అవిశేషపునఃశ్రవణము, ప్రకరణభేదములను హేతువులుగా చెప్పుట వ్యర్థమేయగునని తాత్పర్యము. కనుక ప్రతిపత్తృభేదముచే వినువారు వేరువేరుగానున్నపుడు పునఃశ్రవణాదులు ఉపపన్నములగుటచే అచ్చట విద్యైక్యము - న విద్యాభేదః. దీనికి ఒక ఉదాహరణమును చెప్పుచున్నాము. శ్రీభాష్యగ్రంథమును ఒక్కొక్కరు ఒక్కొక్క ఆచార్యులవద్ద కాలక్షేపము చేయుచున్నారు. వేరువేరు స్థలములలో వేరువేరు పురుషుల కాలక్షేపము చెప్పినను, కాలక్షేపము చేయు గ్రంథము ఒక్కటే గదా! అదేవిధముగా విద్యైక్యమును గ్రహించవలెను.

మొదటి సూత్రములో శాఖాన్తరాధికరణసిద్ధాంతమందు చెప్పబడిన హేతువు సంగ్రహముగా ఉపపాదింపబడినది. ఈ సూత్రములో పూర్వపక్షి చెప్పిన శంకయొక్క పరిహారము సంగ్రహముగా చెప్పబడినది. 2.

శిరోవ్రతమును ఆథర్వణికులు మాత్రము విద్యోపదేశము పొందుటకు అంగముగా అనుష్ఠించవలెనని నియమముండుటచే అక్షివిద్యాభేదమును ఒప్పుకొనవలెనని చెప్పినదానికి పరిహారమును ప్రసాదించుచున్నారు-

॥సి.సూ.॥ స్వాధ్యాయస్య తథాత్వే సమాచారే అధికారాచ్చ సవవచ్చ తన్నియమః॥ 3-3-3॥

**సూత్రార్థము:- స్వాధ్యాయస్య=** వేదాధ్యయనమునకు, ***తథాత్వే హి*=** (ఆ శిరోవ్రతముచే కలుగు) సంస్కారము సిద్ధించుటకే, **తన్నియమః=** (అథర్వణవేదమునకు చెందినవారికి) శిరోవ్రతనియమమున్నది.

శిరోవ్రతోపదేశనియమః. న విద్యాయాః కుత ఏతత్? "నైతదచీర్ణవతోఽధీతే"(ముం.3-2-11) ఇతి తస్యాధ్యయనసంయోగాత్; సమాచారేఽధికారాచ్చ- సమాచారాఖ్యే గ్రన్థే "ఇదమపి వేదవ్రతేన వ్యాఖ్యాతమ్" (ము.3-1-10) ఇత్యతిదేశాత్ । "తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత"- వేదవిద్యామిత్యర్థః। సవవచ్చ తన్నియమః - యథా హి సవహోమాః సప్తసూర్యాదయః శతౌదనపర్యన్తాఆథర్వణికైకాగ్నిసంబంధినస్తత్రైవ భవన్తి; న త్రేతాగ్నిషు ॥ 3 ॥

**॥సి.సూ.॥ దర్శయతి చ ॥ 3-3-4 ॥**

దర్శయతి చ శ్రుతిః ఉపాసనస్య సర్వవేదాన్తప్రత్యయత్వమ్; తథా హి ఛాన్దోగ్యే, "తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమ్"

---

**సమాచారే అధికారాత్ చ=** సమాచారము అను గ్రంథములో శిరోవ్రతము వేదవ్రతముగా చెప్పబడుటచే (ఇది సిద్ధించుచున్నది.) **సవవత్ చ=** సవహోమములు అథర్వణవేదమునకు చెందిన ఏకాగ్నులకొరకువలె శిరోవ్రతముకూడ వారికొరకేగదా! (కనుక శిరోవ్రతము విద్యకు అంగముగానుండుటచే విద్యాభేదము కల్పించుట సరికాదు.

శిరోవ్రతోపదేశము ఆథర్వణికులకు మాత్రము అను నియమముండుటచే విద్యాభేదమును తెలుపుచున్నదని చెప్పుట యుక్తము కాదు. శిరోవ్రతము విద్యాంగమైనచోగదా విద్యైక్యముచే సర్వశాఖాప్రత్యయ న్యాయముచే అన్నిశాఖలవారికిని శిరోవ్రతప్రాప్తి. శిరోవ్రతము విద్యాంగము కాదు. ఎందుచేతననగా - శిరోవ్రతస్య విద్యాంగత్వాభావాత్. అనగా, అధ్యయనాంగత్వాత్ ఇత్యర్థః. స్వాధ్యాయస్య తథాత్వేహి తన్నియమః. స్వాధ్యాయస్య - అధ్యయనమునకు తథాత్వసిద్ధ్యర్థమ్ దానిచే కలుగు సంస్కారభాక్త్వసిద్ధికొరకుగదా శిరోవ్రతము చెప్పబడియున్నది. విద్యకు కాదు. ఎందుకనగా, నైతత్ అశీర్ణవ్రతో అధీతే। (ఈ శిరోవ్రతమును అంగముగా అనుష్ఠించనివాడు అధ్యయనము చేయుట లేదు.)అని అధ్యయనసంస్కారఫలముగా చెప్పబడియున్నది. సమాచారే అధికారాచ్చ- సమాచారే- సమాచారాఖ్యగ్రన్థే- సమాచారమను పేరుగల గ్రన్థమునందు "ఇదమపి వేదవ్రతేన వ్యాఖ్యాతమ్" వేదవ్రతేన- శిరోవ్రతముచేత ఇదియును వ్యాఖ్యానింపబడినది. శిరోవ్రతమందు చెప్పవలసినవాటిని అన్నింటిని పూర్తిగా చెప్పి వ్రతాంతరమును చెప్పనారంభించి అచ్చట శిరోవ్రతమందు చెప్పబడినవే ఇచ్చటకూడ గ్రహింపవలెను అని అతిదేశము చేయునపుడు శిరోవ్రతము వేదవ్రతశబ్దముచేత చెప్పబడియున్నది. విద్యాంగమైనచో విద్యావ్రతము అనిగదా చెప్పియుండెడివారు! కనుక అధ్యయనాంగముగనే గ్రహించవలెను.

స్వామీ! శిరోవ్రతమనునది అధ్యయనాంగమన్నచో "తేషమేవైతాం బ్రహ్మవిద్యాం వదేత" (ముం. 3-1-10) అను వాక్యమునకు అర్థమేమి?

అయ్యా, బ్రహ్మవిద్యాం అన్నప్పుడున్న బ్రహ్మశబ్దమునకు - వేదము అని అర్థము. (బ్రహ్మస్య విజానతః(గీ.2-46) అనునప్పుడు బ్రహ్మ అణతీతి బ్రాహ్మణః- బ్రహ్మచాత్ర వేదః" అని తాత్పర్యచంద్రికలో ప్రసాదించబడినది గమనీయము). సవవచ్చ తన్నియమః - కస్యచిత్కర్మవిశేషస్య శాఖావిశేషవతాం అసాధారణ్యా ప్రయుక్తమితి. కొన్ని కర్మవిశేషములకు ఒకశాఖవారికిమాత్రము అని అసాధారణముగా చెప్పబడుట యుక్తమే యగును. సప్తసూర్యదేవతాకకర్మయనునది "ఆరోగోభ్రాజః పటరః పతఙ్గః స్వర్ణరో జ్యోతిషీమాన్విభాసః" ఇత్యాదిచే చెప్పబడినది. సప్తసూర్యకర్మ ఆరంభించి శతోదనపర్యన్తమైన హోమములను ఏకాగ్నినిగలవారైన



ఇత్యుక్త్వా, "కిం తదత్ర విద్యతే తదన్వేష్టవ్యమ్॥ (ఛాం.8-1-1) ఇతి ప్రశ్నపూర్వకం అపహతపాప్మత్వాదిగుణాష్టకవిశిష్టః పరమాత్మా తస్మిన్ ఉపాస్య ఇత్యుక్తమ్। తైత్తిరీయకే తు ఛాన్దోగ్యస్థం ప్రతినిర్దేశముపజీవ్య, "తత్రాపి దహ్రం గగనం విశోకస్తస్మిన్ యదన్తస్తముపాసితవ్యమ్॥"(తై.నారా.10-23) ఇతి గుణాష్టకవిశిష్టస్య పరమాత్మన ఉపాసనముచ్యతే । తత్ ఉభయత్ర విద్యైకత్వేన గుణోపసంహారాదేవోపపద్యతే॥ 4 ॥

తదేవం శాఖాన్తరాధికరణన్యాయసిద్ధం విద్యైక్యం స్థిరీకృత్య తత్ప్రయోజనమాహ -

**॥సి.సూ॥ ఉపసంహారోర్థాభేదాద్విధిశేషవత్ సమానే చ॥ 3-3-5 ॥**

ఏవం సర్వవేదాన్తేషు సమానే సతి ఉపాసనే వేదాన్తరామ్నాతానాం గుణానాం వేదాన్తాన్తరే ఉపసంహారః కర్తవ్యః। కుతః? విధిశేషవత్ అర్థాభేదాత్ - యథైకస్మిన్ వేదాన్తే శ్రుతో వైశ్వానరదహరాదివిధిశేషో గుణస్తద్విద్యాసంబంధాత్

---

ఆథర్వణికులు మాత్రమే చేయుదురు. త్రేతాగ్నులైన ఇతరులకు లేవు. అదేవిధముగా శిరోవ్రతము ఆథర్వణికులకు మాత్రమే అని చెప్పబడుట యుక్తమే. 3.

**॥సి.సూ.॥దర్శయతి చ॥ 3-3-4 ॥**

**సూత్రార్థము:- దర్శయతి చ=** (వేరువేరు శాఖలలో చెప్పబడిన దహరవిద్య ఒకటే అని) శ్రుతి చూపుచున్నది.

అన్ని వేదాంతములలోను ప్రతిపాదింపబడిన ఉపాసనము ఒకటే అని శ్రుతియే చూపుచున్నది. తథాహి- దీనిని వివరించుచు చెప్పుచున్నారు. ఛాందోగ్యమందు దహరవిద్యను చెప్పునపుడు తస్మిన్ యదన్తః తత్ అన్వేష్టవ్యమ్ (ఛాం,8-1-1) (దహరాకాశమందు ఏది యున్నదో దానిని ఉపాసనము చేయవలెను.)అని చెప్పిరి. అది వినిన శిష్యుడు "కిం తత్ర విద్యతే యదన్వేష్టవ్యమ్"-చాలసూక్ష్మమైన దహరాకాశమందు ఉపాసించవలసినది ఏమి యున్నది? అని అడిగెను. ఈవిధముగా ప్రశ్నపూర్వకముగా అపహతపాప్మత్వాదిగుణ విశిష్టుడైన పరమాత్మ అనువాడు ఉపాసించబడవలెనని అచ్చట చెప్పబడియున్నది. తైత్తిరీయోపనిషత్తులో ఛాందోగ్యోపనిషత్తులో చెప్పబడినదానిని ఉపజీవించి "తత్రాపి దహ్రం గగనం విశోకః తస్మిన్ యదన్తః తదుపాసితవ్యమ్" (తై.నారా.88) (పుండరీకముకంటెను సూక్ష్మమైన గగనము అనగా దహరాకాశము, దానియందు ఉన్నదానిని ఉపాసించవలెను) అని చెప్పబడియున్నది. అనగా, అపహతపాప్మత్వాదులను చెప్పక లోపలనున్నదానిని ఉపాసింపవలెనని మాత్రము చెప్పియున్నది. ఈ రెండుస్థలములలోను చెప్పబడిన విద్య ఒకటేయగుటచే మరియొకవేదాంతమునుండి దీనిని తెలుసుకొనవలెనను భావముచేతనే తైత్తిరీయమందు విశదముగా చెప్పక వదలబడినది. ఇట్లు ఇది సర్వవేదాన్తప్రత్యయమును ద్యోతము చేయుచున్నది. ఈ రెండు స్థలములలోను విద్యైక్యము గుణోపసంహారముచేతనే ఉపపన్నమగుచున్నది. 4.

ఇట్లు శాఖాన్తరాధికరణసిద్ధమైన విద్యైక్యమును స్థిరీకరణము చేసి, - అనగా స్థాపించి, ఇకపై దాని ప్రయోజనమును చెప్పుచున్నారు.

**॥సి.సూ.॥ ఉపసంహారోర్థాభేదాద్విధిశేషవత్ సమానే చ॥ 3-3-5 ॥**

**సూత్రార్థము:- సమానే చ=** (అన్ని వేదాంతములలోను చెప్పబడు దహరాద్యుపాసనము) ఒకటైనప్పుడు, **ఉపసంహారః=** ఒకే శాఖలో చెప్పబడిన విద్యాగుణములను వేరు శాఖలో చెప్పబడు ఆ విద్యలోకూడ)

**తదుపకారరూప ప్రయోజనసిద్ధ్యర్థ మనుష్ఠీయతే; తథా వేదాన్తాన్తరోదితోపి తద్విద్యాసంబంధిత్వేన తదుపకారావిశేషా దుపసంహర్తవ్య ఇత్యర్థః। చశబ్దోవధారణే॥ 5 ॥**

**॥ఇతి సర్వవేదాన్తప్రత్యయాధికరణమ్॥**

## ॥అన్యథాత్వాధికరణమ్॥ 3-3-2 ॥

### ॥పూ.సూ.॥ అన్యథాత్వశబ్దాదితి చేన్నావిశేషాత్॥ 3-3-6॥

**ఏవం చోదనాద్యవిశేషాత్ విద్యైకత్వం, ఏకత్వే చ గుణోపసంహారః కర్తవ్య ఇత్యుక్తమ్; అతఃపరం కాశ్చనవిద్యా**

---

చేర్చుకొనవలెను. (ఎందుకనగా,) **అర్థాభేదాత్=** (ఆ విద్యకు అంగముగానున్నదానిద్వారా), దానికి ఉపకరించుటలో వ్యత్యాసము లేనందున, **విధిశేషవత్=** (ఒకే వేదాంతమందు అనేకస్థలములలో చెప్పబడు వైశ్వానరవిద్య, దహరవిద్య మొదలైనవాటి)విధికి శేషమైన అంగములు(అంగికి ఉపకరించుటచే అన్నిస్థలములలో చేర్చుకొనబడుట)వలె.

వెనుక చెప్పినట్లుగా, అన్ని వేదాంతములయందును ఉపాసనము సమానమైనపుడు - ఒకటే అని చెప్పబడుటచే, వేదాన్తాన్తరములలో చెప్పబడిన గుణములకు వేదాంతాంతరములలో అనగా వేరు ఉప-నిషత్తులలో ఉపసంహారమును చేయవలెను -అనగా చేర్చుకొనవలెను. (సమానే సత్యుపాసనే - ఏకసంజ్ఞకమై - ఒకే పేరుగలది, ఒకే ఫలము గలదిగనున్న ఉపాసనము అని అర్థము)గుణానాం- గుణశబ్దేన అంగముచ్యతే. ఇచ్చట గుణశబ్దముచే అంగము చెప్పబడుచున్నది. బ్రహ్మగుణములకు మాత్రము ఉపసంహారమనునది లేదు. కిన్తు- వైశ్వానరవిద్యాంగప్రాణాగ్నిహోత్రతుల్యములైన ఇతరములైన అంగములనుకూడ ఉపసంహారము చేయవలెను) ఎందుకనగా- విధిశేషవత్ అర్థాభేదాత్- అనగా ఏవిధముగా ఒకవేదాంతమందు చెప్పబడిన వైశ్వానరాదివిధిశేషమైన గుణములు ఆ విద్యతో సంబంధమున్నదిగా నున్నచో, ఆ విద్యకు ఉపకరించు ఆ ప్రయోజనముసిద్ధించుటకు (అనుసంధింపబడుచున్నదో) అనుష్ఠించబడుచున్నదో, అట్లే విద్యాంతరమందు చెప్పబడినను ఆ విద్యకు సంబంధించినదిగానుండుటచే ఇదియును విద్యకు ఉపకరించునదిగనుండుటచేతనే, వేరు ఉపనిషత్తులలో చెప్పబడిన గుణములనుకూడ ఉపసంహారము చేయవలెను అని తాత్పర్యము. అర్థాభేదాత్- ఉపకారలాభస్య తుల్యత్వాత్ ఇత్యర్థః. సూత్రమందున్న చశబ్దమునకు ఏవ-అవధారణము అని అర్థము. 5.

**ప్రశ్న-సమాధానములు:-** అయ్యా, ఈ పాదముయొక్క అర్థమును తెలుపునపుడు భాష్యకారులు "ఇదానీం బ్రహ్మోపాసనానాం గుణోపసంహారవికల్పనిర్ణయాయ విద్యాభేదాభేదచిన్తా ప్రస్తూయతే" అని చెప్పియున్నారు. వీటిలో ఏది పరమార్థము? అర్థద్వయస్య విచారేసతి - ఈ రెండువిషయములను విచారించుచున్నారు అన్నచో, ఈ పాదమందు అర్థైక్యము సిద్ధించదు. అనగా ఒకపాదమందు ఒక అర్థమే విచారింపబడవలెను. భేదాభేదములు పరస్పరవిరుద్ధములు. రెండు అర్థములు ఈ పాదములో విచారింపబడుటచే రెండు విషయములు ఇచ్చట చింతింపబడును కనుక వాటిలో ఏదో ఒకవిషయము విచారింపబడునని అన్నచో, దానినిగురించికూడ కొంత విచారించెదము. 1. భేదచింతయా; లేక 2.అభేదచిన్తయా? లేక, 3. కొన్ని స్థలములలో భేదమును గురించి చింతించుచున్నారు. కొన్ని స్థలములలో అభేదమునుగురించి చింతించుచున్నారని



భావించవలెనా? లేక 4. భేదాభేదచింతయా? వీటిలో మొదటి పక్షము సరిగాదు. భేదచిన్తయనునది ఈ పాదములో అన్ని అధికరణములలోను చేయబడనందున సార్వత్రికత్వాభావాత్ భేదచిన్త చేయుచున్నారని చెప్పుట కుదరదు. ఈవిధముగనే అభేదచింత అన్ని అధికరణములలోను చేయబడనందున అభేదచింత చేయుచున్నారు అనుటయు కుదరదు. పాదమంతటికిని అనుగతార్థము - అనగా తగియుండునట్లు అర్థము సిద్ధించనందున మూడవపక్షమునుకూడ ఒప్పుకొనుట అనునది లేదు. పరస్పరవిరుద్ధములైన భేదాభేదములు విచారింపబడుచున్నవి అను పక్షముకూడ సరికాదు.

అయ్యా, చిన్తాశబ్దము సంశయాత్మకమైన విచారమును - పక్షద్వయమును చెప్పుచున్నది అన్నను, ఈ పాదమందు, 'గుణోపసంహార అనుపసంహారచిన్తా క్రియతే' అను భాష్యశ్రీసూక్తికి తగియుండదు. ఇదియే ఈ పాదముయొక్క ప్రధానార్థము. పైగా, గుణోపసంహారపాదమను పేరుకూడ కుదరకనే పోవును. కనుక శ్రీభాష్యకారశ్రీసూక్తి "విద్యాభేదాభేదచిన్తా క్రియతే' అనుదానికి అర్థమేమి?

**సమాధానము:-** ఇచ్చట భేదమో, అభేదమో ప్రధానముగా విచారింపబడలేదు. కాని భేదాభేదగుణోప-సంహారార్థమే విచారింపబడుచున్నది. ఇందుచే గుణోపసంహారపాదము అను ప్రసిద్ధియు ఉపపన్నమగుచున్నది. మరియు, వెనుక లేవనెత్తిన ఆక్షేపము తిరిగి వచ్చునేమో యని యనవచ్చును. యథాయోగ్యం గుణోపసంహార-అనుపసంహారములు రెంటియందును ఒకటి చెప్పబడుచున్నదనవచ్చును. అప్పుడు ఈ పాదమందు ఇదియే అర్థము అని ఐకార్థ్యము - ఒకే అర్థము సిద్ధించదు. కనుక, వేద్యావచ్ఛిన్నవిద్యానియమమును ఈ పాదము చెప్పుచున్నది అని చెప్పినచో ఐకార్థ్యము సిద్ధించుచున్నది. వేద్యమనగా వేద్యాకారము - ఉపాస్యాకారము - అనగా ఉపాసింపబడుగుణములు అభిన్నమైనచో, విద్యయు అభిన్నమే, ఒకటియే. కనుక, వేద్యానురూపముగా విద్యానియమమును చెప్పుటచే పాదముయొక్క అర్థైక్యము సిద్ధించుచున్నది. వేద్యభేదము అనగా గుణభేదముచేత ఏర్పడుచున్నదే తప్ప బ్రహ్మభేదముచేతగాదు. అందుచే, గుణోపసంహారపాదము అను ప్రసిద్ధియు సుతరాం సంగతమగుచున్నది.

**ప్రశ్న:-** స్వామీ!గుణోపసంహారపాదమని ఈ పాదమునకు పేరు అని మీరు చెప్పుచున్నారు. అందుచే విద్యైక్యమును ప్రతిపాదించు ఈ పాదమందు భేదచింతయనునది ఎట్లు చేయబడుచున్నది? అన్నచో, ఐకార్థ్యము లేనిచో, కొన్ని స్థలములలో భేదముకూడ ఉండునని అపవాదముగా చెప్పబడుచున్నదేతప్ప భేదముకూడ ఈ పాదముయొక్క అర్థముగా గ్రహించకూడదనియే చెప్పవలెను.

**సమాధానము:-** శ్రీభాష్యకారులు విద్యాభేదాభేద చిన్తాక్రియతే అని ప్రసాదించుటచే భేదమును గురించియు, అభేదమును గురించియు చింతింపబడుచున్నది అని ప్రసాదించియుండుటచే రెండుచింతనములును యుక్తమే యగుచున్నవి. పాదమంతటికిని అనువృత్తమైన - తగియుండునట్లు అర్థము ఏది అన్నచో 'వేద్యావచ్ఛిన్న విద్యానియమమ్' అని తొలుతనే చెప్పితిమి.

**ప్రశ్న:-** అయ్యా గుణభేదముచే విద్యాభేదము చెప్పబడినది. అట్లైనచో ఫలభేదముకూడ చెప్పవలెను. "యథాక్రతుః అస్మిన్లోకే పురుషో భవతి తథా ఇతః ప్రేత్య భవతి' అని శ్రుతి చెప్పుచున్నది.(ఉపాసకులు పరమాత్మను ఏయే గుణములతో కూడుకొనియున్నవానిగా ఉపాసించుచున్నారో, ఆయా గుణవిశిష్టునిగా బ్రహ్మమును

ఇచటినుండి పోయిన తరువాత ముక్తదశలో అనుభవించుచున్నారు అని (శ్రుతియొక్క యర్థము) ఇచ్చట యాదృశగుణవిశిష్టునిగా ఉపాసించుచున్నారో తాదృశగుణవిశిష్టునిగా బ్రహ్మమును అనుభవించుచున్నారు అని విశేషించిచెప్పుటచేత ఇతరగుణములను అనుభవించుటలేదు అని విశేషవిధానమైనది శేషియొక్క ఇతర గుణములను నిషేధించుటయగునను న్యాయముచేత ఉపాసితగుణవ్యతిరిక్తగుణవిశిష్టబ్రహ్మప్రాప్తి అర్థాత్ నిషేధింపబడినట్లైనది. కనుక, మోక్షమందు పరిపూర్ణబ్రహ్మాను అనుభవించుట అనునది ఎప్పుడును సిద్ధించదు.

**సమాధానము:-** 'యథా క్రతురస్మిన్లోకే పురుషో భవతి" అన్నపదములచేత ఉపాస్యాకారమునకు లోటులేకుండ ప్రాప్తిచెప్పబడినది. 'తథైవ భవతి' అనుటచే ఉపాస్యాకారము సంపూర్ణముగా ప్రాప్యమగునని చెప్పియుండుటచేత ఉపాస్యగుణములను లోటులేకుండ అనుభవించుచున్నాడని చెప్పుటజరిగినది. కొన్ని గుణములను అనుభవించుట లేదు అన్నచో ఉపాస్యగుణములన్నింటిని పూర్తిగననుభవించుచున్నాడు అనుట కుదరకపోవును. అధికాకారరసము బంధమని తత్క్రతున్యాయముచే విధింపబడుటయు లేదు, నిషేధింప బడుటయు లేదు. విశిష్యమొక్కదానినే విధించినచో ఇతరములను నిషేధించుట యగును అని చెప్పుట సరికాదు. ఇది భ్రాన్తిమూలమైన ఆక్షేపము. ఇతరగుణములను విధించుచున్న ప్రమాణాంతరము లేదు అన్నచోగదా తత్క్రతున్యాయముచేత అర్థాత్ వేరు గుణములు నిషేధింపబడినవని చెప్పుట! ఈ విషయములో ముక్తుడు "నిరఞ్జనః పరమం సామ్యముపైతి" అని పరమసామ్యాపత్తిని పొందుచున్నాడు అని శ్రుతి చెప్పియుండుటచేత, విధాయకప్రమాణాంతరమున్నచో పరిపూర్ణబ్రహ్మానుభవము సర్వవిద్యానిష్ఠులకును ప్రాప్తమగుచున్నది - సిద్ధించుచున్నది. "న హి వచనవిరోధే న్యాయః ప్రవర్తతే" అని చెప్పినట్లుగా పరమసామ్యశ్రుతికి విరోధముగా తత్క్రతున్యాయము ప్రవర్తించదు. తత్క్రతు శ్రుతి ఉపాసనవిషయములైన గుణాదులు ప్రాప్తిరూపానుభమందును అవశ్యము విషయమేయగును విషయము కాకపోవుట యుండదను అయోగవ్యవచ్ఛేదమును చేయుచున్నది. 'నాకారాన్తరవర్జనమ్' అని శ్రీమద్రహస్యత్రయసారములో శ్రీ దేశికులు ప్రసాదించియుండుట గమనీయము.

స్వామీ! ముక్తదశలో పరమసామ్యాపత్తిని శ్రుతి చెప్పుచున్నది అని అంగీకరించినచో, ముక్తునికి ఈశ్వరత్వమును కూడ అంగీకరించవలసి వచ్చునుగదా! అని అనుమానించనవసరము లేదు. సూత్రకారులు "భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ' అను సూత్రమందు బ్రహ్మముతో సర్వకల్యాణగుణములను అనుభవించుచుండును అని ఆనందానుభవమాత్రమే సామ్యమని మాత్రశబ్దముతో చెప్పియుండుటచేత ముక్తునికి జగత్కారణత్వ, ఈశ్వరత్వాదులు కూడ రావచ్చునేమో అని శంకించుప్రసక్తియే లేదు. కనుక ఏ విద్యయందును, ఫలవైషమ్యమునకు ప్రసక్తియే లేదు. సర్వవిద్యానిష్ఠునకును ముక్తదశలో పరిపూర్ణబ్రహ్మానుభవము ఉన్నది. ఫలమందు వైషమ్యము లేదు. మార్పు అనునది లేదు.

**ప్రశ్న:-** స్వామీ! ఛాందోగ్యోపనిషత్తులో మధువిద్య, శాండిల్యవిద్య, సంవర్గవిద్య, ఉపకోసలవిద్య పంచాగ్నివిద్య అనువాటిని చెప్పిన తరువాతనే వైశ్వానరవిద్య చెప్పబడినది. ఇట్లుండగా, ఇచ్చట మొట్టమొదటనే వైశ్వానరవిద్యను గురించి విచారించుట యేమి?

**సమాధానము:-** వైశ్వానరవిద్యలో మూర్ధాదిపాదపర్యన్తము ద్యులోకాదులను శరీరముగా పరికల్పనము చేయుటచే - త్రైలోక్యశరీరకునిగా చెప్పుటచే సవిగ్రహోపాసరూపమైన వైశ్వానరవిద్య ఇతరపరవిద్యలకంటెను ప్రధానమగుచున్నది అనుటచే మొదట వైశ్వానరవిద్యను గురించిన విచారము గలదు. పరాశరమహర్షి బ్రహ్మవిద్యను



**అధికబుత్య, ప్రత్యభిజ్ఞాహేతుభూతచోదనాద్యవిశేషోస్తి, నేతి నిరూప్య నిర్ణీయతే। అస్త్యుద్గీథవిద్యా వాజినాం ఛన్దోగానాం చ। వాజినాం తావత్ 'ద్వయా హ ప్రాజాపత్యాః దేవాశ్చాసురాశ్చ" (బృ3–3–1)ఇత్యారభ్య, "తే హ దేవా ఊచుః హన్తాసురాన్ యజ్ఞే ఉద్గీథేనాత్యయామ" ఇత్యుద్గీథేనాసురవిధ్వంసనం ప్రతిజ్ఞాయ, ఉద్గీథే వాగాదిమనఃపర్యన్తదృష్టౌ అసురైరభిభవముక్త్వా,**

---

గురించి చెప్పునపుడు విగ్రహవిశిష్టబ్రహ్మమును గురించి ఆరంభదశలో చింతించుము -అనగా ఉపాసించవలెను. ఎందుకనగా, శుభాశ్రయత్వాత్. శుభత్వేసతి, ఆశ్రయత్వాత్. శుభత్వమనగా సర్వపాపములను పోగొట్టగల సామర్థ్యతను కలిగియుండుట. ఆశ్రయిత్వం-సులభముగా ధ్యానించుటకు తగినదిగా నుండుట. ఈ రెండును దివ్యమంగళవిగ్రహమునకే యుండును. అయినను, భగవత్స్వరూపమునకు సమస్తపాపములను పోగొట్టు లక్షణమున్నది. కాని ఆచార్యత్వము లేదు. సర్వత్రవ్యాప్తమైన బ్రహ్మయొక్క స్వరూపమును మనస్సులో నుంచుకొని ధ్యానము చేయుట సంభవము కాదు. అందువలననే, మహర్షి "న హి యోగయుజాశక్యమ్" అని ప్రసాదించిరి. యోగయుజా- ఆరూఢయోగేన- ప్రక్రాన్త ఉపాసనేన - ఆరంభస్థితిలోనున్న ఉపాసకునిచే స్వరూపము ఉపాసింప బడుటకు శక్యము గాదు. కనుక దివ్యమంగళవిగ్రహవిశిష్టుని మాత్రమే ఉపాసింపవలెను. త్రైలోక్యశరీరవిశిష్ట బ్రహ్మోపాసనమును వైశ్వానరవిద్యయందు చెప్పియుండుటచే దీనిని మొదట విచారించిరని గ్రహించవలెను. అంతే కాక, పూర్వకాండమందు శాఖాంతరాధికరణములో ఐక్యమునకు కారణముగా చెప్పబడిన హేతువులన్నియు వైశ్వానరవిద్యలోనే పూర్ణముగా నున్నందునను, దానినే మొదట విచారించిరి. ఇచ్చట చెప్పబడిన సమాధానమును దృష్టిలోనుంచుకొని శ్రీభాష్యకారులు ఈ అధికరణప్రారంభమునందు "ప్రథమం తావత్" అను రెండుపదములచేత సూచించిరి. అధికరణసారావళిలో ఉన్నవిధముగనే ఇచ్చట ప్రశ్నసమాధానములు వ్రాయబడియున్నవి.

సర్వవేదాన్తప్రత్యయాధికరణము సమాప్తము.

## ॥అన్యథాత్వాధికరణము॥ 3-3-2 ॥

ఈ అధికరణార్థమును వ్రాయుటకు ముందు ఉపనిషత్తులో చెప్పబడిన ఈ అధికరణసంబంధమైన కథను మొదట వ్రాయుచున్నాము. బృహదారణ్యకోపనిషత్తులో మూడవ ప్రపాఠకంలో మూడవఖండం ఆరంభంలో కర్మాంగభూత ఉద్గీథకర్తయైన ఉద్గాతవద్ద ముఖ్యప్రాణదృష్టిని విధించుటకు ఒక కథను చెప్పుచున్నారు. ప్రజాపతియొక్క సంతానము దేవతలు అసురులు అని రెండు వర్గములు. వారిలో దేవజాతికి చెందినవారు తక్కువసంఖ్యలోనున్నవారు, అసురులు ఎక్కువమంది. దేవతలు, అసురులుకూడా త్రైలోక్యాధిపత్యమును పొందుటకు యుద్ధము చేసిరి. అప్పుడు దేవతలు అసురులను జయించుటకు ఉపాయమును తెలుసుకొనిరి. అందుచే వారు సంతోషించి ఇట్లు చెప్పిరి. "యజ్ఞాంగభూత ఉద్గీథమును గానము చేయు ఉద్గాతయందు ప్రాణదృష్టిరూపోపాసనమును చేయుటచే అసురులను జయించగలము. లేనిచో అధికసంఖ్యాకులైన అసురులను అల్పసంఖ్యాకులైన మనచే జయించుట సాధ్యముగాదు." (అని దేవతలు వారిలో ఒకరితోనొకరు చెప్పుకొనిరి.) దేవతలు మొదట వాక్కునుచూచి, చెప్పిరి- త్వం న ఉద్గాయ - ఓ వాక్కా! నీవు మాకొరకు గానము చేయుము." అని ప్రార్థించిరి. వాక్కు దానికి సమ్మతించి వాఙ్నిమిత్తముగా వచ్చు యోగమేదియున్నదో దానిని - అనగా, పాడుటచే వినువారికి కలుగు సుఖానుభవము దేవతలకు కలుగుగాక అని ఉద్గానము చేసినది. గానముచే దేవతలకు భోగమును సంపాదించి యిచ్చుచున్నదని

**"అథ హ ఇమమాసన్యం ప్రాణమూచుః" ఇత్యాదినా ఉద్గీథే ప్రాణదృష్ట్యా అసురపరాభవముక్త్వా, 'భవత్యాత్మనా; పరాస్య ద్విషన్ పాప్మాభ్రాతృవ్యో భవతి; య ఏవం వేద" ఇతి శత్రుపరాజయఫలాయోద్గీథే ప్రాణదృష్టిర్విహితా। ఏవం ఛన్దోగానామపి "దేవాసురా హ వై యత్ర సంయేతిరే"(1-2) ఇత్యారభ్య "తద్ధదేవా ఉద్గీథమాజహ్నుః అనేనైనాన్ అభిహనిష్యామః" ఇతి ఉద్గీథేనాసుర**

---

అర్థము. కల్యాణ- మంచి శుభకరములైన మాటలను చెప్పుచుండు, స్వభావమున్న వాక్కు తన కార్యమును చేసినది. (అనగా, దేవతలు జయించిననే గానసుఖమును అనుభవించుట సాధ్యముగనుక శుభమునే చెప్పుచుండుట అను స్వభావముగల వాగింద్రియము దేవతలకు జయము కలుగునట్లు గానము చేసినది అని తాత్పర్యము.)

ఈ విషయమును - వాక్కనబడు ఉద్గాతద్వారా మనలను దేవతలు జయింపజూచుచున్నారు అని అసురులు తెలుసుకొనిరి, వెంటనే అతిశీఘ్రముగా ఉద్గాతను అనగా వాగింద్రియమునకు పాపసంబంధమును గలదిగా చేసిరి. అంతవరకును శుభకరములైన వాక్యములనే చెప్పుచువచ్చిన వాక్కు ఆనాటినుండి కోపము వచ్చినపుడు పరుషమైన వాక్కులను, అమంగళకరమైన మాటలను అసత్యవాక్కులను నిందావాక్యములను చెప్పుట మొదలైనవాటిని చెప్పుట ఆరంభించినది. (ఇందుచే ఇంద్రియములకు పాపమందు ప్రవృత్తియనునది అసురబుద్ధిచేతనే కలుగుచున్నది అని తెలియుచున్నది.) ఆ తరువాత ప్రాణమును - ఘ్రాణేంద్రియమును (ముక్కు) ఉద్గానము చేయునట్లు దేవతలు అడిగిరి. దీనిని తెలుసుకొనిన అసురులు దానికిని పాపసంబంధమును కలిగించిరి. అంతవరకును మంచి సువాసనలను మాత్రమే వాసనచూచుచున్న ముక్కు దుర్వాసనలను పీల్చుట ఆరంభించినది. ఆ తరువాత కన్ను, చెవి, మనస్సులను ప్రార్థించిరి. అసురులచే వాటికిని పాపసంబంధమును కలిగించుటతో నేత్రము అమంగళకరమైన దృశ్యములను చూచుట, చెవి చెడుమాటలను దుశ్శబ్దములను వినుట, మనస్సు చెడు ఆలోచనలను చేయుట మొదలగు దుష్కర్మలను చేయుట మొదలుపెట్టినది. చివరగా, ముఖ్యప్రాణమును - ఊపిరిని ప్రార్థించిరి. ప్రాణము ఉద్గానము చేసినది. దీనిని తెలుసుకొని, అసురులు పరుగుపెట్టి వచ్చిరి. పాపసంబంధమును ప్రాణమునకు కలిగించిరి. ప్రాణమును చేరిన పాపము రాతిచే కొట్టబడిన మట్టిబెడ్డవలె చెదిరిపోయినది. ఆ తరువాత దేవతలు అసురులను జయించి రాజ్యమును పొందిరి. కనుక ఎవరు ఉద్గాతయందు ప్రాణదృష్టిని పెట్టుదురో వారు ఉన్నతస్థానమును పొందుచున్నారని చెప్పబడినది.

ఇదేవిధముగా, ఛాందోగ్యోపనిషత్తులో (1-2-1) ఈ వృత్తాంతము చెప్పబడినది. అచ్చట ఉద్గీథావయవమైన ప్రణవమందు ప్రాణదృష్టినిపెట్టి ఉపాసించిరని యున్నది. ఇతరవిషయములయందు మార్పు లేదు. ఉద్గాత యందు ప్రాణదృష్టిని పెట్టుటయు, ఉద్గీథావయవమందు ప్రాణదృష్టిపెట్టినట్లు సిద్ధాంతార్థము చెప్పియున్నది. ఇక భాష్యమందున్నవిధముగా అర్థమును చూతుము.

***సంగతి:-*** వెనకటి అధికరణములో చోదనాదులు ఒకేవిధముగా నుండుటచే విద్య ఒకటే యని చెప్పుటచేత, గుణోపసంహారము చేయవలెను అనిరి. ఈ అధికరణములో ఒక విద్యను చెప్పి, అందులో ప్రత్యభిజ్ఞకు కారణమైన చోదనాదులు ఒకటిగనే ఉన్నవా లేవా అనువిషయమును గురించి విచారించి నిర్ణయము చేయుచున్నారు. ఇచ్చట ఉద్గీథవిద్యయందును అదేవిధముగా విద్యైక్యము ఉండవచ్చును అని



**పరాభవం ప్రతిజ్ఞాయ తద్వదేవోద్గీథే వాగాదిదృష్టౌ దోషమభిధాయ, "అథ హ ఏవాయం ముఖ్యప్రాణఃతముద్గీథ ముపాసాఞ్చక్రిరే" ఇత్యాదినా ఉద్గీథే ప్రాణదృష్ట్యా అసురపరాభవముక్త్వా, "యథాశ్మానమాఖణ మృత్వా విధ్వంసతే, ఏవం హైవ స విధ్వంసత, య ఏవం విది పాపం కామయత" ఇతి శత్రుపరాభవాయ ఉద్గీథే ప్రాణదృష్టివిహితా॥**

**వేదనవిషయవిధిప్రత్యయాశ్రవణేపి ఫలసాధనశ్రవణాత్ వేదనవిషయో విధిః కల్ప్యతే। ఉద్గీథవిద్యాయాః క్రత్వర్థత్వేన**

---

అవాంతరసంగతి.

**విషయము:-** ఉద్గీథవిద్య వాజసనేయకమందును ఛాందోగ్యమందును చెప్పబడియున్నది. వాజసనేయకమందు "ద్వయాహ ప్రాజాపత్యా దేవాశ్చఅసురాశ్చ" (ప్రజాపతియొక్క సంతానము దేవతలనియు, అసురులనియు అనిరెండువిధములు) అని ఆరంభించి, "తేహదేవా ఊచుఃహన్తా అసురాన్ యజ్ఞే ఉద్గీథేన అధ్యయామః"(వారిలో దేవతలు చెప్పుచున్నారు - అసురులను యజ్ఞాంగభూతమైన ఉద్గీథముచే అధ్యయామః- అధితరేమ-జయింతుము) అని ఉద్గీథముచేత అసురవిధ్వంసనము -అసురులను నశింపజేతుమని ప్రతిజ్ఞ చేసి, ఉద్గీథములో వాగాదిమనఃపర్యన్తమైనవాటిదృష్టిచే అసురులకు పరాభవమును - ఓటమిని చెప్పి, 'అథ హ ఏనం ఆసన్యం ప్రాణమూచుః' (తరువాత ముఖ్యప్రాణమును ప్రార్థించిరి) అని ఉద్గీథములో ప్రాణదృష్టితో అసురపరాభవమును చెప్పి 'భవత్యాత్మనాపరాస్యద్విషన్ భ్రాతృవ్యో భవతి య ఏవం వేద" (ఎవడు దీనిని తెలుసుకొని, ఉద్గీథమందు (ఉద్గాతవద్ద)ప్రాణదృష్టి పెట్టి ఉపాసించుచున్నాడో, అతడు ఆత్మ-మనస్సు సమీచీనమైన విశేషమైన మనస్సుగలవాడగుచున్నాడు. ఇతడికి విరోధియైన శత్రువు పాపియై పరాభవమును పొందును) అని శత్రుపరాజయముకొరకు ఉద్గీథమందు ప్రాణదృష్టి విధింపబడు చున్నది.

ఈవిధముగనే ఛాందోగ్యమందును "దేవాసురాహవై యత్ర సంయేతిరే (ఏకాలమందు దేవతలును అసురులును యుద్ధము చేసిరో) అని ఆరంభించి, తద్ధహ దేవా ఉద్గీథం ఆజహ్రుః? అనేన ఏనాన్ అభిహనిష్యామః(తత్ - తదా -అప్పుడు దేవతలు ఉద్గీథం- (ఉద్గీథావయవమైన)ప్రణవమును ఉపాయముగా స్వీకరించి ఈ అసురులను జయింతుము అని ఉద్గీథముచే అసురపరాభవమును ప్రతిజ్ఞ చేసి ఆ దేవతలు వాగాదులలో దృష్టిని చెప్పి, వాటియందు పాపసంబంధము కలుగగనే, "అథ హ ఏవాయం ముఖ్యప్రాణం తం ఉద్గీథం ఉపాసాం చక్రిరే"( వారు ముఖ్యప్రాణమును ఉపాసించిరి) అనుటచే, ఉద్గీథమందు ప్రాణదృష్టిచే అసురపరాభవమును చెప్పి "యథా అశ్మానమాఖణంబుుత్వావిధ్వంసతే య ఏవమ్ హవై సవిధ్వంసతే య ఏవం విది పాపం కామయతే"(ముఖ్యప్రాణమును పాపసంబంధముగలదిగాచేయుటకు ప్రవర్తించిన అసురులు ఆ ముఖ్యప్రాణమును చేరి, వారంతటవారుగా నశించిరి. దృఢతరమైన - గట్టి పాషాణములపై కొట్టిన మట్టి గడ్డ, కొబ్బరికాయ మొదలైనవి ఎట్లు చెదిరిపోవునో, అట్లే అసురులును చెదిరిపోయి నశించిరి.) అని శత్రుపరాజయముకొరకు ఉద్గీథమందు ప్రాణదృష్టితో ఉపాసనము చెప్పబడినది. ఇచ్చట ఉపాసనమును విధించు విధిప్రత్యయము లేకపోయినను, ఉపాసాంచక్రిరే అని చెప్పియుండుటచేతను దీనికి ఫలసాధనత్వము చెప్పియుండుటచేతను, ఉపాసనమును గురించిన విధి కల్పింపబడుచున్నది.

స్వామీ! ఇది ఫలసాధనమైనచోగదా విధిని కల్పించుట! ఉద్గీథములో ప్రాణదృష్టినుంచుట ఫలసాధనమగుటలేదు. క్రతుసాద్గుణ్యార్థము ఉద్గీథోపాసనము చేయబడుచున్నది. శత్రుజయము మొదలైన

**క్రతుసాద్గుణ్య ఫలత్వేపి ఆర్థవాదికమపి ఫలం తదవిరుద్ధం గ్రాహ్యమేవేతి దేవతాధికరణే ప్రతిపాదితమ్॥**

**తత్ర సంశయ్యతే – కిమత్ర విద్యైక్యం, ఉత నేతి। కిం యుక్తమ్? విద్యైక్యమితి। కుతః? ఉభయత్రోద్గీథస్యై- వాధ్యస్త ప్రాణభావస్యోపాస్యత్వశ్రవణాత్ చోదనాద్యవిశేషాత్। ఫలసంయోగస్తావత్ శత్రుపరిభవరూపో న విశిష్యతే। రూపమప్యధ్యస్త ప్రాణభావోద్గీథాఖ్యోపాస్యైక్యా దవిశిష్టమ్। చోదనా చ విదిధాత్వర్థగతావిశిష్టా। ఆఖ్యా చోద్గీథవిద్యేత్యవిశిష్టా।**

**అత్ర రాద్ధాన్తిచ్ఛాయయా పరిచోద్య, పరిహరతి – అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాత్ ఇతి। యదుక్తం విద్యైక్యమితి,**

---

ఫలములుచెప్పియుండుట అర్థవాదమేయగును. అనగా స్తోత్రమేయగును. అనగా, అది ప్రమాణముకానేరదు. దానికి ఫలసాధనత్వమందు తాత్పర్యము లేదుగనుక, విధి కల్పించుట కుదరదు.

స్వామీ! ఇది అర్థవాదము అనగా స్తోత్రమును చేయుట అనగా ఒక కార్యమందు రుచిని కలిగించుచున్నది. గుణములేనివాటిని స్తుతించిననే ఆశ కలుగుటలేదు. కనుక, అర్థవాదమందు తాత్పర్యముండనే యున్నది. కనుక అర్థవాదముకూడ ప్రమాణమే యగును అని దేవతాధికరణములో చెప్పబడినది. గుణగతనేన హి స్తుతిత్వం గుణానాం అసద్భావే స్తుతిత్వమేవ హీయేత। న చ అసతా గుణేన కథితేన ప్రరోచనా జాయతే। అతః కర్మప్రరోచయన్తః గుణసద్భావం బోధయన్త్యేవ అర్థవాదః (దేవతాధికరణము)

**సంశయము:-** వాజసనేయకమందు చెప్పబడిన ఉద్గీథవిద్యయు ఛాన్దోగ్యమందు చెప్పబడిన ఉద్గీథ విద్యయు ఒకటేనా లేక వేరైనవా?

**సంశయము కలుగుటకు కారణము:-** రెండుస్థలములలోను చెప్పబడియున్న కథలును శత్రు-పరాజయరూపఫలమును ఒకటిగనే యున్నందున ఒకే విద్య అని చెప్పవచ్చునని తోచుచున్నది. వాజసనేయకములో ఉద్గాతయందు ప్రాణదృష్టియు, ఛాందోగ్యములో ఉద్గీథావయవప్రణవమందు ప్రాణదృష్టియు చెప్పబడియుండుటచే ఉపాస్యభేదముచేత విద్యాభేదము చెప్పవలెనని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తమంతమైన పక్షము అని నిర్ణయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

***॥పూ.సూ.॥ అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాత్॥ 3-3-6 ॥***

**సూత్రార్థము:-** ***శబ్దాత్***= (బృహదారణ్యక, ఛాందోగ్య)వేదవాక్యములనుండి, **అన్యథాత్వం**= (వాటిలో చెప్పబడు ఉద్గీథవిద్యలకు) భిన్నత్వము (తెలియుచున్నది.) **ఇతిచేత్**= అనినచో, **న**=అది కుదరదు. **అవిశేషాత్** = (రెండు శాఖలయందును ఉపక్రమమందు ఉద్గీథమందే ప్రాణదృష్టి విధింపబడుట) వ్యత్యాసము లేకుండనే కనబడుటచేత.

**పూర్వపక్షము:-** రెండు ఉపనిషత్తులలోను, చెప్పబడిన విద్య ఒకటే. ఎందుకనగా, రెండు స్థలములలోను ఉద్గీథమందు ప్రాణదృష్టిని పెట్టి ఉపాసించునట్లు చెప్పియుండుటచేత చోదనాదులు ఒకటే. శత్రుపరాభవరూపమైన ఫలములోకూడ మార్పులేదు. రూపముకూడ అనగా వేద్యాకారముకూడ ఉద్గీథములో ప్రాణదృష్టిని ఉంచవలెనని ఒకే విధముగానే యున్నది. ఉద్గీథోపాసనము అను ఆఖ్య - పేరుకూడ ఒకటిగనే యున్నది, అందుచే విద్యైక్యమే సిద్ధించును.

ఆపైన, సిద్ధాంతి చెప్పు యుక్తిని అనుసరించి ఆక్షేపించి పరిహారమును - అనగా అన్యథాత్వం శబ్దాత్ ఇతి చేన్న అవిశేషాత్ అని పూర్వపక్షమును ప్రసాదించుచున్నారు.



**తన్నోపపద్యతే। రూపభేదాత్; రూపాన్యథాత్వం హి శబ్దాదేవ ప్రతీయతే। వాజసనేయకే హి “ అథ హేమమాసన్యం ప్రాణమూచుః; త్వం న ఉద్గాయేతి। తథేతి తేభ్య ఏష ప్రాణ ఉద్గాయత్” ఇతి ఉద్గానస్య కర్తరి ప్రాణదృష్ట్యాసురపరాభవముక్త్వా, “య ఏవం వేద” ఇతి కర్తర్యేవ ప్రాణదృష్టిరేవం శబ్దాదవగమ్యతే। ఛాందోగ్యే “అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాం చక్రిరే’ ఇతి ఉద్గానస్య కర్మణ్యుద్గీథేప్రాణదృష్ట్యా అసురపరాభవముక్త్వా, ‘య ఏవం విది పాపం కామయతే’ ఇత్యేవం శబ్దాత్ కర్మణ్యేవోద్గీథే ప్రాణదృష్టివిహితా। అత ఏకత్ర కర్తరి ప్రాణదృష్టిశబ్దాత్ , అన్యత్ర కర్మణి ప్రాణదృష్టిశబ్దాచ్చ రూపాన్యథాత్వం స్పష్టమ్। రూపాన్యథాత్వే చ విధేయభేదే సతి కేవలచోదనాద్యవిశేషః అకిఞ్చిత్కర ఇతి విద్యాభేద ఇతి చేత్ – తన్న; అవిశేషాత్ – అవిశేషేణ హ్యుభయత్ర ఉద్గీథసాధనకపరపరిభవ ఉపక్రమే ప్రతీయతే; వాజసనేయకే “తే హ దేవా ఊచుః; హన్తాసురాన్ యజ్ఞే ఉద్గీథేనాత్యయామ” ఇత్యుపక్రమే శ్రూయతే; ఛాన్దోగ్యేపి, “తద్ధ దేవా ఉద్గీథమాజహ్రురనేనైనానభిహనిస్యామః” ఇతి। అత ఉపక్రమావిరోధాయ, “తేభ్య ఏష ప్రాణ ఉదగాయత్” ఇత్యధ్యస్తప్రాణభావ ఉద్గీథ ఉద్గానకర్మభూత ఏవ పాకాదిష్వోదనాదివత్ సౌకర్యాతిశయవివక్షయా కర్తృత్వేనోచ్యతే అన్యథోపక్రమగత ఉద్గీథశబ్దః కర్తరి లాక్షణికః స్యాత్। అతో విద్యైక్యమ్॥ 6 ॥**

---

స్వామీ! మీరు విద్యైక్యమును చెప్పుట ఉపపన్నము కానేరదు. రూపభేదముండుటచే విద్యాభేదమును చెప్పవలెను. శబ్దాత్- రూపభేదము దానిని ప్రతిపాదించుచున్న శబ్దముచేతనే తెలియుచున్నది. తథాహి- వాజసనేయకమందు “అథ హ ఇమం ఆసన్యం ప్రాణం ఊచుః త్వం నః ఉద్గాయ’ అనియు, ‘తథా ఇతి తేభ్యః ఏషః ప్రాణః ఉద్గాయత్’’ (దేవతలు ముఖ్యప్రాణమును చూచి, నీవు మాకొరకు ఉద్గీథమును గానము చేయుము అని అడిగిరి. ప్రాణముకూడ అట్లే చేతును అని చెప్పి ఉద్గీథమును గానము చేసెను) అని యున్నది. ఇట్లు ఇచ్చట ఉద్గానకర్త - ఉద్గీథమును గానము చేయువానియందు ప్రాణదృష్టిని కలిగి యుండుటను ఏవం శబ్దముచే చెప్పబడియుండుటను చూడగలము.

ఛాందోగ్యమందు ‘అథహ య ఏవ అయం ముఖ్యప్రాణః తం ఉద్గీథం ఉపాసనం చక్రిరే’ (తం- ఉద్గీథావయవమైన ప్రణవమును ఉపాసనము చేయుదురు)అని యున్నది. ఇట్లు ఉద్గానకర్మ- గానమందు విషయమైన ఉద్గీథమందు ప్రాణదృష్టిని పెట్టి అసురులను జయించుటను చెప్పి, ‘య ఏవం పాపం కామయతే’ అని ఏవం శబ్దముచేత కర్మయైన ఉద్గీథమందే ప్రాణదృష్టియనునది విధింపబడియున్నదని తెలియుచున్నది. కనుక, ఒకచోట కర్త అనగా ఉద్గాతయందు ప్రాణదృష్టియు, వేరొకచోట కర్మయందు - ఉద్గీథమందు ప్రాణదృష్టియు చెప్పబడియుండుటచే శబ్దముచేత రూపాన్యథాత్వము ఉపాస్యాకారభేదమును బాగుగా తెలియుచున్నది. ఉపాస్యాకారము వేరైనందున విద్యాభేదము ఏర్పడుచున్నది. విద్యాభేదమేర్పడినపిదప చోదనాదులు ఒకటిగానుండు ప్రయోజనము లేదు. కనుక, ఇచ్చట విద్యాభేదమునే చెప్పవలెను, ఇతిచేత్ -అన్నచో, న- ఇట్లు చెప్పుట సరికాదు. అవిశేషాత్ - రెండు స్థలములలోను ఉపక్రమమందు ఉద్గీథముచేతనే శత్రుపరాభవమును చెప్పియుండుటచేత. వాజసనేయకమందు “తే హ దేవా ఊచుః హన్త అసురాన్ యజ్ఞే ఉద్గీథేన అధ్యయామః’’ అని ఆరంభింపబడినది. ఛాందోగ్యమందుకూడ “తద్ధ దేవా ఉద్గీథం ఆజహ్నుః అనేనైవ ఏనాన్ అభిహనిష్యామః’’ అని చెప్పబడియున్నది. కనుక ఉపక్రమవిరోధము లేక పోవుటకై ‘తేభ్యః ఏష ప్రాణ ఉదగాయత్’ అధ్యస్తప్రాణభావమును గల ఉద్గీథము ఉద్గానమందు కర్మయే. పాకమందు ఓదనమైన

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే-

**॥సి.సూ.॥ న వా ప్రకరణభేదాత్ పరోవరీయస్త్వాదివత్ ॥ 3-3-7 ॥**

నవేతి పక్షం వ్యావర్తయతి। నచైవైతదస్తి, యత్ విద్యైక్యమితి; కుతః? ప్రకరణభేదాత్ । ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత" ఇతి ప్రకృతముద్గీథావయవభూతం ప్రణవం ప్రస్తుత్య "ఏతస్యైవాక్షరస్యోపవ్యాఖ్యానం భవతి...దేవాసురా హవై యత్ర సంయేతిరే" (ఛాం.1-1-10) ఇత్యారభ్య "అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాఞ్చక్రిరే" ఇతి ఉద్గీథావయవభూతప్రణవవిషయముపాసనం ఛన్దోగా అధీయతే। వాజినస్తు తాదృశప్రాచీనప్రకరణాభావాత్, "హన్తాసురాన్ యజ్ఞ ఉద్గీథే నాత్యయామ" ఇతి కృత్స్నముద్గీథం ప్రస్తుత్య, "అథ హేమమాసన్యం ప్రాణమూచుః త్వం న ఉద్గాయ" ఇత్యాది కృత్స్నోద్గీథవిషయమధీయతే। అతః ప్రకరణభేదేన విధేయభేదః, విధేయభేదే చ రూపభేద ఇతి న విద్యైక్యమ్।

---

కర్మయే ఎట్లు కర్తగా "పచ్యతే ఓదనః" అని స్వయముగా వివక్షితమగుచున్నదో, అట్లే ఇచ్చట సౌకర్యాతిశయముకొరకు కర్తృత్వేన చెప్పబడుచున్నది. లేనిచో ఉపక్రమమందు చెప్పబడియున్న ఉద్గీథశబ్దము కర్తను లక్షణగా చెప్పుచున్నదని చెప్పవలసివచ్చును. కనుక విద్యైక్యము అనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** ఇట్లు పూర్వపక్షము ప్రాప్తమైయుండగా, సిద్ధాంతమును ప్రసాదించుచున్నారు -

***॥సి.సూ.॥ న వా ప్రకరణభేదాత్ పరోవరీయస్త్వాదివత్॥ 3-3-7 ॥***

**సూత్రార్థము:-** ***న వా***= (వెనుకటి పూర్వపక్షసూత్రములో చెప్పినట్లుగా ఉద్గీథవిద్యలు రెండును ఒకటే అనిచెప్పుట) తప్పు. ***ప్రకరణభేదాత్***= (రెండింటిలోను) ప్రకరణము వేరువేరుగానుండుటచేత, ***పరోవరీయస్త్వాదివత్***= ప్రణవములో పరోవరీయస్త్వము మొదలైన గుణములతోనున్న పరమాత్మ అను భావనతో ఉపాసించుట భిన్నమగుటవలె.

న వా అనునవి పూర్వపక్షమును వ్యావర్తించుచున్నవి. ప్రకరణభేదాత్ - ప్రకరణభేదమున్నందున విద్యైక్యమును చెప్పుట యుక్తము కాదు. దీనిని వివరించుచున్నారు. ఛాందోగ్యమందు "ఓమిత్యేతదక్షరం ఉద్గీథ ముపాసీత" (ఛాం.1-1-1) అని ఆరంభమందు ఉద్గీథావయవభూతమైన ప్రణవమును ప్రస్తావించి, "ఏతస్యైవాక్షరస్యోపవ్యాఖ్యానం భవతి.. దేవాసురా హవైయత్ర సంయేతిరే" (ఛాం.1-1-10) అని చెప్పి "దేవాసురా హ వై యత్ర సంయేతిరే" (ఈ అక్షరశబ్దముచేత చెప్పబడుచున్న పరమాత్మను గురించి కథ ఒకటి చెప్పబడుచున్నదని చెప్పి, దేవతలును అసురులును యత్ర- ఏ సమయమందు పోరాడిరో) అని ఆరంభించి, 'అథహ య ఏవాయం ముఖ్యప్రాణః తం ఉపాసాం చక్రిరే"(ఛాం.1-2-7)(అప్పుడు దేవతలు ముఖ్యప్రాణమును ఉపాసించిరి)అని ఉద్గీథావయవమైన ప్రణవవిషయోపాసనము చెప్పబడియున్నది. అనగా, సామయందు "ప్రస్తావము, ఉద్గీథము, ప్రతిహారము, ఉపద్రవము, నిధనము' అని అయిదుభాగములు గలవు. వాటిలో రెండవది ఉద్గీథము. ఉద్గీథం నామ సామావయవో భక్తివిశేషః తదవయవః ప్రణవః.-ఉద్గీథమనునది సామాన్యమైన అన్ని ఉద్గీథములను చెప్పును. ఇచ్చట 'ఓం ఇతి ఏతదక్షరం ఉద్గీథం ఉపాసీత।' అని చెప్పబడియుండుటచే కృత్స్న(సమస్తమైన)ఉద్గీథమును చెప్పుచున్నది అనుటను వ్యావర్తించుచున్నది. ఇచ్చట "ఓం ఇతి ఏతదక్షరం ప్రణవం ఉపాసీత' అని చెప్పవలసియుండగా, "ఉద్గీథం ఉపాసీత" అని చెప్పుట ప్రణవమునకు స్వరవిశేషము సిద్ధించుటకై అని గ్రహించవలెను.



కిఞ్చ, "అథ హ య ఏవాయంముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాఞ్చక్రిరే" ఇతి పూర్వప్రకృతః ఉద్గీథావయవభూతః ప్రణవ ఏవాధ్యస్తప్రాణభావశ్ఛన్దోగానాముపాస్యః, వాజినాం తు కృత్స్నస్యోద్గీథస్యకర్తోద్గాతా ప్రాణదృష్ట్యోపాస్య ఇతి । "అథ హేమమాసన్యం ప్రాణమూచుస్త్వం న ఉద్గాయేతి। తథేతి తేభ్య ప్రాణ ఉద్గాయత్" ఇతి ఉద్గాతరి ప్రాణాధ్యాసం నిర్దేశ్య, "య ఏవం వేద" ఇత్యుద్గాతైవాస్తప్రాణభావ ఉపాస్యో విధీయతే। అతశ్చ రూపభేదః। న చ ఉద్గాతర్యుపాస్యే విహితే, 'ఉద్గీథే నాత్యయామ" ఇత్యాఖ్యాయికోనక్రమవిరోధః శఙ్కనీయః; ఉద్గాతురుపాసనే ఉద్గీథస్య ఉద్గానకర్మభూతస్య అవశ్యాపేక్షితత్వాత్ తస్యాపి పరపరిభావాఖ్యం ఫలం ప్రతి హేతుత్వాత్ । అతో రూపభేదాద్విద్యాభేద ఇతి చోదనాద్యవిశేషేపి న విద్యైక్యమ్। పరోవరీయస్త్వాదివత్ - యథైకస్యామపి(మేవ)శాఖాయాముద్గీథావయవభూతే ప్రణవే పరమాత్మదృష్టివిధానసామ్యేపి

---

వాజసనేయకములో ప్రారంభమందు ఛాందోగ్యములో చెప్పబడినట్లు ఉద్గీథావయవభూత ప్రణవము ఉద్గీథశబ్దముచేత చెప్పబడనందున "హన్త అసురాన్ ఉద్గీథేన అత్యయామః'(హన్త అనునది సంతోషాతిశయమును చూపుచున్నది. అసురులను ఉద్గీథముచేత నాశము చేయుచున్నాము) అని సాధారణముగ సమస్త ఉద్గీథమును చెప్పి, "అథ హ ఏనం ఆసన్యం ప్రాణమూచుః త్వం న ఉద్గాయ!" ఇత్యాదులచేతను కృత్స్న ఉద్గీథమునే చెప్పియున్నారు. కనుక, ప్రకరణ(ప్రకరణంవిధేయార్థప్రతిపాదకప్రదేశవిశేషః)భేదముచే విషయభేదము చెప్పబడినది. అనగా, ప్రకరణం-ప్రక్రమః-ఉపక్రమము. ఆరంభమందు భేదముండుటచేమార్పున్నందున విషయభేదమని అర్థము. విషయభేదమున్నందున రూపభేదము. అందుచే విద్యైక్యము చెప్పుట కుదరదు. ఇంతవరకును సూత్రమందలి 'న'అనుపదముచే చెప్పబడిన పూర్వపక్షమును వ్యావృత్తి వివరింపబడినది.

ఇక పైన "కిఞ్చ" అని ఆరంభించి, సూత్రమందున్న వా అనుశబ్దమందు అభిప్రేతమైన అర్థమును చెప్పుచున్నారు. 'అథ య ఏవాయం ముఖ్యప్రాణః తం ఉద్గీథం ఉపాసాంచక్రిరే' అని వెనుక ప్రకృతమైన - అనగా ఆరంభింపబడిన ఉద్గీథావయవము అధ్యస్తప్రాణభావముగా ఛందోగులకు ముఖ్యముగా చెప్పబడియున్నది. వాజసనేయులకు కృత్స్న (సమస్తమైన)ఉద్గీథమునకు కర్త ప్రాణదృష్ట్యా ఉపాస్యుడగుచున్నాడు. "అథహ ఇమం ప్రాణం ఊచుః, త్వం న ఉద్గాయ ఇతి- తేభ్యః ఏషః ప్రాణ ఉదగాయత్" అని ఉద్గాతయందు ప్రాణదృష్టిని కలిగియుండవలెనని చెప్పి "య ఏవం వేద" అని ఉద్గాతయే అధ్యస్తప్రాణభావునిగా ఉపాసించవలెను. అనగా, ఉద్గాతయందు ప్రాణదృష్టినిపెట్టి, ఉపాసించవలెనుఅని విధించుచున్నది. అందుచేతనే రూపభేదము.

స్వామీ! ఉద్గాతయందు 'ఉద్గీథేన అత్యయామః(అతి+అయామః)" అని ఉపక్రమములో ఉద్గీథముచే అసురులను మించిపోయి వారిని జయింతుము అని ప్రతిజ్ఞ చేయుటతో విరోధము వచ్చునే!

అయ్యా! విరోధము వచ్చుచున్నదని భావించవలదు. ఉద్గానకర్త ఉద్గీథమునుగదా గానము చేయబోవుచున్నాడు! అప్పుడు ఉద్గీథము కర్మయగుచున్నది. అందుచే ఉద్గీథము పరంపరగా ఫలమునకు కారణమగుచున్నది. ఈ అభిప్రాయముచేతనే 'ఉద్గీథేన అత్యయామః' అని చెప్పబడినది. ఇట్లు ఉద్గీథేన అనగా 'ఉద్గాతృకీయమైన ఉద్గీథము' అని అర్థము వచ్చుచున్నది. కనుక రూపభేదముచే విద్యాభేదము. చోదనా, ఆఖ్యా- విధి, పేరు అనునవి ఒకటిగానున్నను, విద్యైక్యమును చెప్పుట కుదరదు. పరోవరీయస్త్వాదివత్

హిరణ్మయపురుషదృష్టివిధానాత్ పరోవరీయస్త్వాదిగుణవిశిష్టదృష్టివిధానమర్థాన్తరభూతమ్॥ 7 ॥

॥సి.సూ.॥ సంజ్ఞాతశ్చేత్ తదుక్తమ్, అస్తి తు తదపి॥ 3-3-8॥

ఉద్గీథవిద్యేతి సంజ్ఞైక్యాత్ తత్- విద్యైక్యముక్తం చేత్ – తత్ సంజ్ఞైక్యం విధేయభేదేఽప్యస్త్యేవ; యథా అగ్నిహోత్రసంజ్ఞా నిత్యాగ్నిహోత్రే, కుణ్డపాయినామయనాగ్నిహోత్రే చ; యథా చోద్గీథవిద్యేతి ఛాన్దోగ్యే ప్రథమప్రపాఠకోదితాసు బహ్వీషు విద్యాసు॥8 ॥

॥ సి.సూ.॥ వ్యాప్తేశ్చ సమఞ్జసమ్॥ 3-3-9 ॥

---

- ఒకే శాఖలో ఉద్గీథావయవభూతప్రణవమును పరమాత్మగా నెంచుట(ఉపాసనముకొరకు) తగియున్నను, హిరణ్యగర్భపురుషదృష్టివిధానముకంటెను పరోవరీయస్త్వాది గుణవిశిష్టదృష్టివిధానము వేరైనదిగా ఎట్లు గ్రహింప బడుచున్నదో, అట్లే ఇచ్చటకూడ గ్రహింపవలెను. అనగా, ఉపాస్యము ఒకటేయై, దృష్టివిశేషణము ఒకటియేయై యున్నను, దృష్టిలో విశేషణీభూతమైన పరమాత్మకు హిరణ్మయత్వపరోవరీయస్త్వధర్మము మాత్రము వేరుగానున్నందున అచ్చట విద్యాభేదము చెప్పబడియున్నది. ఇచ్చట ఉపాస్యభేదమే యున్నందున విద్యాభేదమునుగురించిన సందేహమునకు ప్రసక్తియే లేదు. పరోవరీయః అన్నపుడు, పరోరజాః - రజసః పరః పరోరజాః అని పరశబ్దమునకు పూర్వనిపాతము. అదేవిధముగా, వరీయసాం పరః పరోవరీయాన్ తస్య భావః పరోవరీయస్త్వం (వరిష్ఠః- శ్రేష్ఠులలో ఉన్నతమైనవాడు). 7.

॥సి.సూ.॥ సంజ్ఞాతశ్చేత్ తదుక్తమ్, అస్తితు తదపి॥ 3-3-8॥

**సూత్రార్థము:- సంజ్ఞాతః=** (ఉద్గీథవిద్య అనబడు) పేరొకటైనందున, **తదుక్తం చేత్=** విద్యలు ఒకటే అని చెప్పబడినచో, ***తదపి అస్తి తు=*** పేరొకటిగా నుండుట (విధింపబడు విషయములు) వేరువేరుగా నున్నపుడు కూడ కనబడుచున్నది.

సంజ్ఞాతః- ఉద్గీథవిద్య అనే సంజ్ఞ-పేరు ఒకటిగ నున్నందున, తత్- విద్యైక్యము, ఉక్తం చేత్- చెప్పుదుమన్నచో తదపి- అట్టి సంజ్ఞైక్యము విద్యాభేదములోకూడ అస్తితు- ఉన్నది కదా! అగ్నిహోత్రము అను సంజ్ఞ నిత్యాగ్నిహోత్రమందును, కుండపాయిలయొక్క అగ్నిహోత్రమందును, (ప్రతిదినమును చేయు అగ్నిహోత్రమందును, ఒక మాసము మాత్రముచేయు హోమముతో పూర్తియగు ఒకసారిమాత్రము చేయు అగ్నిహోత్రమందును, "జ్యోతిష్టోమేయ యజేత", "వాజపేయేన యజేత" అను పద్ధతిలో భేదము ఉన్నను, అగ్నిహోత్రము అనియే ఎట్లు చెప్పబడుచున్నదో, అట్లే ఇచ్చటకూడ విద్యాభేదస్థలమందుకూడ ఉద్గీథవిద్య అను సంజ్ఞ ఉన్నట్టుగా గ్రహింపవలెను. స్వవాక్యమందే భేదమును చూపు నామధేయము లేకపోయినను, అవిచ్ఛిన్న సంప్రదాయక్రమముగా చెప్పబడి వచ్చుచున్న ఆయా విద్యానామధేయమందు ప్రమాణముగా గ్రహింపవలెను. పైగా, ఛాందోగ్యమందు మొదటి ప్రపాఠకమందు చెప్పబడియున్న ఎన్నో విద్యలయందు ఉద్గీథవిద్య అనబడు సంజ్ఞను కూడ చూడవచ్చును. 8.

అయ్యా! ఛాందోగ్యమందు మొదటి ప్రపాఠకములో ప్రణవోపాసనమందు, ఉద్గీథవిద్య అనబడు



ఛాన్దోగ్యే ప్రథమప్రపాఠకే ఉత్తరాస్వపి, విద్యాసూద్గీథావయవస్య ప్రణవస్య ప్రథమప్రస్తుతస్య ఉపాస్యత్వేన వ్యాప్తేశ్చ తన్మధ్యగతస్య "తద్ధ దేవా ఉద్గీథమాజహ్రుః" ఇత్యుద్గీథశబ్దస్య ప్రణవవిషయత్వమేవ సమఞ్జసమ్। అవయవే చ సముదాయశబ్దః 'పటో దగ్ధః' ఇత్యాదిషు దృశ్యతే। అతశ్చోద్గీథావయవభూతః ప్రణవ ఏవోద్గీథశబ్దనిర్దిష్ట ఇతి స ఏవ ప్రాణదృష్ట్యోపాస్యః ఛాన్దోగ్యే ప్రతిపత్తవ్యః । వాజసనేయకే తు కృత్స్నోద్గీథవిషయ ఉద్గీథశబ్ద ఇతి కృత్స్నోద్గీథస్య కర్తా ఉద్గాతా ప్రాణదృష్ట్యోపాస్య ఇతి విద్యానానాత్వం సిద్ధమ్॥ 9 ॥

---

నామధేయము చెప్పబడినట్టు గ్రహింతుము. ఇచ్చట కూడ కృత్స్నోద్గీథమునే చెప్పినట్లు గ్రహించుటలో బాధకము ఏమియు లేనందున విద్యైక్యము అనియే చెప్పవచ్చును గదా! అను ఆక్షేపమునకు సమాధానము ప్రసాదించుచున్నారు -

ఓమ్ ఇత్యేతదక్షరమ్" (ఛాం.1-1-1)అని ఆరంభించి, "తేను విదిత్వా ఊర్ధ్వం ఋచ, సామ్నో యజుషః, స్వరమేవప్రావిశన్ యథా వా ఋచం ఆప్నోతి ఓం ఇత్యేవేతిస్వరమ్" (ఛాం.1-4-3) (మనస్సులో భయమును పొందిన దేవతలు స్వరశబ్దముచే చెప్పబడు ఓంకారమును ఉపాసించుటకు ఆరంభించిరి) అనియు, "అసౌ వా ఆదిత్యః ఉద్గీథ ఏష ప్రణవః ఓమిత్యేష స్వరం యేతి" (ఛాం,1-5-1) (ఈ ఆదిత్యుడు ఉద్గీథము. ఇతడే ప్రణవము. ఈ ఆదిత్యుడు ప్రణవమును చెప్పుచునే కార్యమును చేయుచున్నాడు.)అనియు, ఇదే విధముగా 'అథ అధ్యాత్ ముఖ్యః ప్రాణః తం ఉద్గీథం ఉపాసీత ఓమితిః ఏషస్వరం యేతి"(ఛాం.1-5-3) '(అధ్యయనమును ఉపదేశించుచున్నారు. ఈ ముఖ్యప్రాణమును ఉద్గీథముగా ఉపాసింపదగును ఈ ముఖ్యప్రాణము వాగాది ఇంద్రియములకొరకు ఓమ్ అనిప్రణవముగా అనుజ్ఞ(అంగీకరించినది)ను ఇచ్చినది. కనుక, ప్రాణమే ప్రణవము, ఉద్గీథము)ఇత్యాది వాక్యములలో ప్రణవవిషయము స్పష్టముగా గమనించవచ్చును.

॥ సి.సూ.॥ వ్యాప్తేశ్చ సమఞ్జసమ్॥ 3-3-9 ॥

**సూత్రార్థము:- వ్యాప్తేశ్చ=** (ఛాందోగ్యములో మొదటనున్న విద్యలలోకూడ ప్రణవము ఉపాసింప తగినదిగా) అనేకస్థలములలో చెప్పబడియుండుటచేత, **సమఞ్జసమ్=** (మధ్యనున్న ప్రకృతమైన ఉద్గీథ విద్యలోకూడ ఉద్గీథశబ్దముచేత దాని అవయవమైన ప్రణవమే సూచింపబడుచున్నదని గ్రహించుట)తగినదే.

ఛాందోగ్యములో మొదటి ప్రపాఠకమందు ప్రస్తుతమైన ఉద్గీథావయవమైన ప్రణవమునకు తరువాత నున్న ప్రపాఠకములలోనున్న విద్యలయందును వ్యాప్తి - అర్థవ్యాప్తి యుండుట గమనించుచున్నాము.

ఇట్లు మొదటిభాగమందువలె తరువాతకూడ ప్రణవమునుమాత్రమే గ్రహించి ఉద్గీథవిద్య యుండుటచేత, మధ్యనుకూడ నున్న "తత్ హ దేవ ఉద్గీథం ఆజహ్రుః" అనుచోటనున్న ఉద్గీథశబ్దమునకు కూడ ప్రణవవిషయత్వము చెప్పుటయే తగియున్నది.

అయ్యా! అవయవమాత్రమందు సముదాయ(ఉద్గీథ)శబ్దప్రయోగము ఎట్లు కుదురును? అను ప్రశ్నకు సమాధానమును చెప్పుచున్నారు. - వస్త్రమందు ఏకదేశము నిప్పుచే కాలిపోయినను, "పటో దగ్ధః" వస్త్రము కాలిపోయినది అనియే చెప్పుట సామాన్యముగ మనము చూచుచున్నాముగద! అదేవిధముగ, ఇచ్చట అవయవమందు సముదాయప్రయోగము. పటో దగ్ధః - అను ఉదాహరణము వ్యాకరణశాస్త్రమందు చూపబడినది. కనుక, ఉద్గీథావయవభూతమైన ప్రణవమే ఉద్గీథశబ్దముచేత సూచింపబడియున్నది. ఇట్లు

॥ఇతి అన్యథాత్వాధికరణమ్॥ 3-3-2 ॥

## ॥ అథ సర్వాభేదాధికరణమ్॥ 3-3-3॥

ఛాందోగ్యమందు ప్రణవమే ప్రాణదృష్ట్యా ఉపాస్యమని చెప్పబడినదిగా గ్రహించవలెను. వాజసనేయకమందు కృత్స్నోద్గీథమును (సంపూర్ణమైన ఉద్గీథమును) ఉద్గీథశబ్దము చెప్పుచున్నది. కృత్స్నోద్గీథగానకర్త - ఉద్గాత, ప్రాణదృష్ట్యా ఉపాస్యమని చెప్పబడియున్నది.

ఆక్షేపము:- స్వామీ! అధ్యాతమ్- వేదాన్త(ఉత్తరమీమాంసా)శాస్త్రమందు గుణోపసంహార పాద మందు బ్రహ్మవిద్యను గురించియేగదా విచారింపవలెను! బ్రహ్మవిద్యను గురించియే విచారించియున్నారు. ఇట్లుండగా, ఈ అధికరణమందు ఉద్గీథవిద్యను గురించి, విచారించుట యేల? అంతేకాదు, శత్రుపరాజయ రూపమైన క్షుద్రఫలముగలది ఈ ఉద్గీథోపాసనము. ఇటువంటి ఉద్గీథవిద్యను, మోక్షము దానికి సాధన మైనవాటిని తదుపయుక్తమైన అర్థమును ప్రతిపాదించుచున్న ఈ శాస్త్రమందు విచారించుట యుక్తముకాదు.

సమాధానము:- బ్రహ్మవిద్యయందువలె ఉద్గీథవిద్యయందును సంయోగ,రూప, చోదనాదులు ఒకే విధముగానుండుటచే ఇచట విచారింపబడుచున్నదని కొంతమంది చెప్పుదురు. మరికొంతమంది ఉద్గీథ విద్యకు కామ్యఫలమును చెప్పినను, బ్రహ్మవిద్యానుష్ఠానమనకు విరోధులైనవారిని నిరసించి బ్రహ్మవిద్యను అనుష్ఠించుటకు ఉపయుక్తముగా నుండుటచే ఇచ్చట విచారింపబడుచున్నది అందురు. అనగా బ్రహ్మవిద్యను అనుష్ఠించవలదు, దీనివలన వచ్చు ఫలము నశ్వరమైనది, అని వాదించు శత్రువుల వాదములలో చెప్పబడు హేత్వాభాసములను నిరూపించి వారివాదనలను నిరసించి - వారిని పరాజయముపొందించుచు పరిభవము చేయుటయే ఉద్గీథోపాసనప్రయోజనము. ఇది బ్రహ్మవిద్యకు ఉపకరించునదిగనే యుండుటచేత ఉద్గీథవిద్యను ఇచట విచారించుచున్నారని గ్రహించవలెను.

ఇంకను, రెండువిధములైన సమాధానములు చెప్పబడుచున్నవి. బ్రహ్మదృష్టిపరమైన ఉద్గీథా ద్యుపాసనములలో బ్రహ్మమును గురించి విచారించు ఈ శాస్త్రములో ఉద్గీథవిద్యనుగురించి విచారించుటలో సంగతియుండునని ఒకవిధమైన సమాధానము.

మరియొకటి- "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి'' అని చెప్పబడుటచే ఉద్గీథోపాసనమును చేసి బ్రహ్మవిద్యాంగమైన కర్మలను అనుష్ఠించినచో అవి బ్రహ్మవిద్యోత్పత్తి ప్రతిబంధకములను నిరసించి బ్రహ్మవిద్యను సాధించుటచే ఉద్గీథవిద్య ఇచట సంగతమగుచున్నదని.

ఉద్గీథము అనునది సామయొక్క అవయవము. -అనగా భక్తివిశేషము. ఉద్గీథావయవము అనునది ప్రణవము. వీటిలో భేదము ప్రసిద్ధము.

అన్యథాత్వాధికరణము ముగిసినది.

## ॥సర్వాభేదాధికరణము॥ 3-3-3॥

ఈ అధికరణసంబంధమైన ఉపనిషత్తుయొక్క అర్థమును మొదట వ్రాయుచున్నాము. బృహదారణ్యక మందు ప్రాణవిద్యను గురించి చెప్పుచున్నారు. ప్రాణమే ఇంద్రియములలో జ్యేష్ఠము, శ్రేష్ఠమును అయినది. శరీరములో ప్రాణవ్యాపారమునకు తరువాతనే ఇంద్రియవ్యాపారములు ఉండుటచే ప్రాణము శ్రేష్ఠమైనది. ప్రాణమును జ్యేష్ఠమనియు, శ్రేష్ఠమనియు ఎవరు ఉపాసింతురో వారు తమజ్ఞాతులలో కోరినచో ఇతరుల యందుకూడ జ్యేష్ఠులుగను, శ్రేష్ఠులుగనూ అగుచున్నారు.



### ॥సి.సూ.॥ సర్వాభేదాదన్యత్రేమే॥ 3-3-10 ॥

ఛాన్దోగ్యవాజసనేయకయోః ప్రాణవిద్యా ఆమ్నాయతే, "యో హ వై జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ వేద, జ్యేష్ఠశ్చ హ వై శ్రేష్ఠశ్చ భవతి । ప్రాణో వావ జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ" ఇత్యాది। తత్ర జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకం ప్రాణముపాస్యం ప్రతిపాద్య, వాక్చక్షుశ్శ్రోత్రమనస్సు వసిష్ఠత్వప్రతిష్ఠాత్వ సమ్పత్త్వాయతనత్వాఖ్యాన్ గుణాన్ ప్రతిపాద్య వాగాదీనాం దేహస్య చ ప్రాణాయత్తస్థితిత్వేన తదాయత్త తత్తత్కార్యత్వేన చ ప్రాణస్య శ్రైష్ఠ్యం ప్రతిపాద్య, వాగాదిసంబంధితయా శ్రుతాన్ వసిష్ఠత్వాదీన్ గుణాంశ్చ ప్రాణసంబంధితయా ప్రతిపాదయతి। ఏవం ఛాన్దోగ్యవాజసనేయకయో ర్జైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకో వసిష్ఠత్వాదిగుణకశ్చ ప్రాణ ఉపాస్యః ప్రతిపాదితః; న పునర్వసిష్ఠత్వాదయో వాగాదిసంబంధినోగుణాః ప్రాణసంబంధితయా ప్రతిపాదితాః। తత్ర సంశయః– కిమత్ర విద్యా భిద్యతే,

ఎవరు వాక్కును వసిష్ఠముగా (గొప్పదిగా) ఉపాసింతురో వారు జ్ఞాతులలో అతిశయించిన వసుమంతులుగా అనగా ధనవంతులుగా నగుచున్నారు. అతిశయేన వసుమాన్ వసిష్ఠః. ఎవరు వసిష్ఠుడు? వాక్కే వసిష్ఠము. లోకములో వాగ్మియే - బాగుగా మాటాడుట తెలసినవాడే ఎక్కువగా పణమును సంపాదించుట మనము చూచుచున్నాము కనుక, వాక్కే ధనమును సంపాదించుటకు కారణముగా నున్నది. అందుచే వాక్కే వసిష్ఠమగుచున్నది.(వసుమత్తా సంపాదకస్త్యజనకత్వం వసిష్ఠత్వమ్)

ఎవరు కంటిని ప్రతిష్ఠగా ఉపాసించుచున్నారో, వారు ఈ లోకమందును పరలోకములోనుకూడ ప్రతిష్ఠావంతులగుచున్నారు. కంటితో ఎత్తుపల్లములను తెలుసుకొని తడబాటుపడి క్రిందపడకుండ నున్నం దున ప్రతిష్ఠకు కారణముగా కన్ను ఉన్నది. అందుచే కంటిని ప్రతిష్ఠ అనుచున్నాము.

ఎవరు శ్రోత్రమును - చెవిని- సంపదగా ఉపాసింతురో, వారు కోరినఫలములను పొందుదురు. చెవి యున్నందుననే అందరును వేదమును అభ్యసించి వేదసంపన్నులు కాగలరు. కనుక సంపత్ అను గుణమునుగల శ్రోత్రేందియమును సంపదగా చెప్పుట.

ఎవడు మనస్సును ఆయతనముగా ఉపాసించునో అతడు తనను చేరినవారికి అయతనముగా నగుచున్నాడు. పుష్పము, చందనము మొదలైనవాటితో ఏర్పడు సుఖమునకు స్థానముగా నుండుటయే మనస్సునకు ఆయతనత్వము.

ఇక ముఖ్యప్రాణమే గొప్పది అని చెప్పుటకు ఇచ్చట ఒక ఆఖ్యాయిక - అనగా కథ చెప్పబడుచున్నది. ఈ వాగాదులు తమలో ఏది గొప్పది అనుదానిని గురించి వివాదము లేవదీసినవి. అప్పుడు నేనే గొప్పదానిని, నేనే గొప్పదానిని అని ప్రతి ఇంద్రియమును తానే అన్నింటికన్న గొప్పదానినని చెప్పుకొనెను. ముఖ్యప్రాణము కూడ తనను గొప్పదిగా చెప్పెను. ఆ తరువాత అవి తమను సృష్టించిన బ్రహ్మవద్దకు పోయి స్వామీ! మాలో ఎవరు శ్రేష్ఠమో - గొప్పదో చెప్పవలెనని అడిగినవి. దానికి చతుర్ముఖుడు "మీలో మీకు స్థానమైన శరీరములో నుండి ఎవరు బైటకు పోయినచో ఆ శరీరము పాపిష్ఠతరముగా అగునో అది చేష్టలుడిగినదగునో, మీలో ఆ

**ఉత నేతి। కిం యుక్తమ్? భిద్యత ఇతి। కుతః? రూపభేదాత్। యద్యప్యుభయత్ర ప్రాణ ఏవ జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యగుణక ఉపాస్యః - తథాప్యేకత్ర వసిష్ఠత్వాదిభిరపి గుణైర్యుక్తః ప్రాణ ఉపాస్యః ప్రతీయతే; ఇతరత్ర తు తద్విధుర ఇత్యుపాస్యరూపభేదాత్ విద్యాభేదః- ఇతి ప్రాప్తే బ్రూమః- సర్వాభేదాదన్యత్రేమే। నాత్ర విద్యాభేదః। అన్యత్ర కౌషీతకినాం ప్రాణవిద్యాయామపి ఇమే-**

---

ఇంద్రియమే శ్రేష్ఠమైనది అని నిశ్చయము అని జెప్పెను.

దీనిని వినిన వాగింద్రియము తాను శ్రేష్ఠమైనదా కాదా అని పరీక్షించుకొనుటకు ఒక సంవత్సరకాలము శరీరమునుండి బైటకు పోయినది. తరువాత తిరిగి వచ్చి, ఇతరేంద్రియములను చూచి, నేను లేకపోగా మీరు మీరు ఏవిధముగా జీవించగలిగిరి? అని ప్రశ్నించినది. అందుకు సమాధానముగా మిగిలిన ప్రాణములు అనగా ఇంద్రియములు ఇట్లు చెప్పినవి. - అయ్యా మూగివాడైనవాడు మిగిలిన ఇంద్రియములతో కార్యములను చేసుకొనుచు ఎట్లు జీవించగలడో, అట్లే మేమును మీరు పోయిన పిదప జీవించితిమి -అని సమాధానము చెప్పినవి. దీనిని విన్న వాగింద్రియము తనకు శ్రేష్ఠత లేదని తెలుసుకొని తిరిగి శరీరములో ప్రవేశించినది. అదేవిధముగా, కన్నుకూడ పోయెను. అది తిరిగి వచ్చి మిగిలిన ఇంద్రియములను తాను లేనప్పుడు ఎట్లు జీవించినవని ప్రశ్నించెను. గ్రుడ్డివాడు జీవించినట్లుగా మిగిలిన ఇంద్రియములు జీవించినవి అని తెలుసుకొని తనకును శ్రేష్ఠత లేదని గుర్తించి శరీరములో తిరిగి ప్రవేశించినది. అట్లే శ్రోత్రేంద్రియము, మనస్సు కూడ తమకును శ్రేష్ఠత లేదని గుర్తించి శరీరములో తిరిగి ప్రవేశించినవి.

చివరగా ముఖ్యప్రాణము శరీరమునుండి బైటకు పోవనారంభించగా, ఇతర ప్రాణములు అనగా ఇతరేంద్రియములు తమతమస్థానములనుండి బైటకుపోవనారంభించినవి. అనగా అవి తమతమ కార్యములను చేయుట ముఖ్యప్రాణము లేకుండ కుదరలేదు. దీనికి ఉదాహరణమును చూపుచున్నారు - మంచి జాతి గుఱ్ఱమును పరీక్షించుటకు అశ్వారోహకుడు దాని వెన్నుపై తట్టినచో ఆ జాతిగుఱ్ఱము దానిని కట్టియుంచిన కట్టుకర్ర మొదలైనవాటిని వదల్చుకొని అచ్చటినుండి ఎట్లు బయటకు బయలుదేరునో అదేవిధముగ ముఖ్యప్రాణము బైటపోవుటకు బయలుదేరినది. అట్లే ఇతరప్రాణములు అనగా ఇంద్రియములు బయటికి పోవనుద్యుక్తమైన ముఖ్యప్రాణమును చూచి, "నీవేగదా మాలో శ్రేష్ఠమైనదానవు, నీవు శరీరమునుండి వెలుపలికి పోకూడదు'' అని ప్రార్థించినవి. ఆ తరువాత రాజునకు ప్రజలు కప్పము కట్టినట్లు వాగాది ఇంద్రియములు తమవద్దనున్న వసిష్ఠత్వాదిగుణములను ముఖ్యప్రాణమునకే తగినవిగా సమర్పించి తాము ముఖ్యప్రాణమువంటివే నని అనిపించుకొనినవి.

అయ్యా!మేము మీ అధీనముగా నుండుటచే మాలోని గుణములుకూడ మీ అధీనమేనని భావించి మీకు చెందినవిగనే మావద్దనున్నవని తలంచుచున్నాము. కనుక మీరే మాకు వసిష్ఠులు, ప్రతిష్ఠులు, సంపద, ఆయతనము, అయినవారు అని యనినవి. అందుచేతనే ముఖ్యప్రాణాధీనస్థితిలోనున్నవిగావున వాగాది ఇంద్రియములను ప్రాణములు అనియే చెప్పుదురు- అని ఛాందోగ్య(5-1)మందును, బృహదారణ్యకము(8-1)లోను, కౌషీతకి(2-14)లోను చెప్పబడియున్నది.

***సంగతి:-*** వెనుకటి అధికరణములో ప్రాణదృష్టిరూపోపాసనమందు విద్యాభేదాభేదమునుగురించి విచారించుట జరిగినది. ఈ అధికరణములో ప్రాణోపాసనమునుగురించి విచారింపబడుచున్నది. వెనుకటి అధికరణములో ధర్మిభేదముచే విద్యాభేదము అనబడగా, ఈ అధికరణములో ధర్మభేదముతో విద్యాభేద-



**వసిష్ఠత్వాదయో గుణా ఉపాస్యాస్సన్తి। కుతః? సర్వాభేదాత్ - ప్రతిజ్ఞాతప్రాణజ్యైష్ఠ్యశ్రైష్ఠ్యోపపాదనప్రకారస్య సర్వస్య తత్రాప్యభేదాత్। తథాహి- ఛాన్దోగ్య వాజసనేయినాం ప్రాణవిద్యాయాం, "అహం శ్రేయసి వ్యూదిరే"(ఛాం.5-1-6), "అహం శ్రేయసే వివదమానాః" (బృ.8-1-7)ఇతి చోపక్రమ్య వాగాద్యేకైకాపక్రమణే అన్యేషాం సప్రాణానింద్రియాణాం శరీరస్య చ స్థితిం తత్తత్కార్యం చ అవికలం ప్రతిపాద్య ప్రాణోత్క్రమణే సర్వేషాం విశరణం అకార్యకరత్వం చాభిధాయ సర్వేషాం ప్రాణాధీనస్థితిత్వతదధీనకార్యత్వాభ్యాం ప్రాణస్య జ్యైష్ఠ్య(శ్రైష్ఠ్య?)ముపపాదితమ్। ఏవముపపాదితం వాగాదికార్యస్య ప్రాణాధీనత్వం, "అథ హైనం వాగువాచ యదహం వసిష్ఠోఽస్మి త్వం తత్ వసిష్ఠోఽసి" ఇత్యాదినా వాగాదిభిరనూద్యతే।**

---

మును చెప్పవచ్చునే అను ఆక్షేపమురాగా, ధర్మభేదములేనందున విద్యాభేదము లేదని చెప్పుచున్నారు.

***విషయము:-*** ప్రాణవిద్యను గురించినది. ఛాందోగ్యమందును, వాజసనేయకమందును ప్రాణవిద్య చెప్పబడియున్నది. "యోహవై జ్యేష్ఠశ్రేష్ఠశ్చ వేద జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ భవతి। ప్రాణో వావ జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ॥'' (ముఖ్యప్రాణమును జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను ఎవడు ఉపాసించునో వాడు జ్యేష్ఠుడును శ్రేష్ఠుడును అగుచున్నాడు. ప్రాణము వచ్చిన తరువాత ఇంద్రియములు వచ్చినవి గనుక ప్రాణమే జ్యేష్ఠము, శ్రేష్ఠము) ఇచ్చట జ్యైష్ఠ్యశ్రైష్ఠ్య-గుణకముగా ప్రాణోపాసనమును చెప్పి, వాక్కు, చక్షుస్సు, శ్రోత్రము, మనములలో వసిష్ఠత్వ, ప్రతిష్ఠాత్వ, సంపదిత్వాయతనత్వము అనుగుణములను చెప్పి, వాగాదులును శరీరమును ప్రాణాధీనమైన స్థితిని గలవిగానున్నను, తదధీనముగా కార్యములుగలవిగానున్నను, ప్రాణమును జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను చెప్పి వాగాదులకు ఉన్నగుణములగా చెప్పబడిన వసిష్ఠత్వాది గుణములును ప్రాణాధీనముగా చెప్పబడి యున్నవి. ఈ విధముగా జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకముగను వసిష్ఠత్వాదిగుణకముగను ప్రాణమును ఉపాసించవలెనని ఛాందోగ్యమందును, వాజసనేయకమందును చెప్పబడియున్నది. కౌషీతకీ ఉపనిషత్తులో కూడ ప్రాణవిద్యయందు జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకముగా ప్రాణమును ఉపాసింపవలెనని చెప్పబడియున్నది. కాని వాగాదులకున్న వసిష్ఠత్వాది గుణములు ప్రాణసంబంధితయా చెప్పబడలేదు

***సంశయము:-*** ఈ మూడు ఉపనిషత్తులలో చెప్పబడిన ప్రాణవిద్య వేరువేరైనదా? లేక ఒకే విద్యయా?

***సంశయము కలుగుటకు కారణము:-*** అన్ని ఉపనిషత్తులలోను జ్యైష్ఠ్య, శ్రైష్ఠ్యగుణకముగా ప్రాణవిద్య చెప్పబడియుండుటచే ఒకే విద్యయనిచెప్పుదుమో యని తోచుచున్నది. కౌషీతకిలో ప్రాణసంబంధము గలవిగా వసిష్ఠత్వాదులు చెప్పబడుటచే వేరు వేరు విద్యలని చెప్పవలెననియు తోచుచున్నది. వీటిలో ఏపక్షము యుక్తియుక్తమైనదో నిర్ణయింపసాధ్యముకానివానికి సంశయము కలుగుచున్నది.

***॥సి.సూ.॥ సర్వాభేదాత్ అన్యత్రేమే॥ 3-3-10 ॥***

***సూత్రార్థము:-*** ***అన్యత్ర***= కౌషీతకిలో చెప్పబడిన ప్రాణవిద్యయందును, ***ఇమే***= (ఛాందోగ్య బృహదారణ్యకములలో చెప్పబడిన ప్రాణవిద్యలయందు కనబడు వసిష్ఠత్వము మొదలగు)ఈ గుణములు కూడ (ఉపాసింపదగినవే యగుచున్నవి. ఎందుకనగా,) ***సర్వాభేదాత్***= (ప్రాణము జ్యేష్ఠముగను, శ్రేష్ఠముగను ఉన్నదని ప్రతిజ్ఞచేయుటను తెలుపు పద్ధతులు) అన్నియు, (ఛాందోగ్యబృహదారణ్యకవిద్యలవలెనె, కౌషీతకిలో చెప్పబడిన ప్రాణవిద్యయందును), వేరుగా లేనందున.

***పూర్వపక్షము:-*** ఇవి వేరువేరు విద్యలే. ఎందులకనగా, రూపభేదాత్- ఉపాస్యాకారము వేరువేరుగా నుండుటచేత. అన్ని ఉపనిషత్తులును ప్రాణమును జ్యైష్ఠ్య, శ్రైష్ఠ్యగుణకముగా చెప్పియున్నను, ఒకచోట

కౌషీతకినాం ప్రాణవిద్యాయామపి ప్రాణజ్యైష్ఠ్యశ్రైష్ఠ్యప్రతిపాదనాయ వాగాదిషు వసిష్ఠత్వాదయః ప్రతిపాదితాః – "అథ హేమా దేవతాః ప్రజాపతిం పితరమేత్యాబ్రువన్, కోవై నః శ్రేష్ఠః" ఇత్యాదినా వాగాదిగతాః గుణాః వాగాదయశ్చ దేహశ్చ ప్రాణాధీనా ఇతి ప్రాణస్య జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యముపపాదితమ్॥ వాగాదిభిః స్వస్వగుణానాం వసిష్ఠత్వాదీనాం ప్రాణాధీనత్వానువాదమాత్ర తు న కృతమ్। నైతావతా రూపభేదః; వాగాదీనాం వసిష్ఠత్వాదీనాం ప్రాణాధీనత్వానువాదమాత్ర తు న కృతమ్। నైతావతా రూపభేదః; వాగాదీనాం వసిష్ఠత్వాది- గుణాన్వితానాం ప్రాణాధీనకార్యత్వోపపాదనేనైవ ప్రాణస్య వాగాది వసిష్ఠత్వాదిగుణహేతుత్వస్య సిద్ధత్వాత్ । తదేవ హి ప్రాణస్య వసిష్ఠత్వాదిగుణయోగిత్వమ్; యత్ వాగాదివసిష్ఠత్వాదిహేతుత్వమ్। అతోఽత్రాపి వసిష్ఠత్వాదిగుణయోగాత్ ప్రాణో జ్యేష్ఠః ప్రతిపన్న ఇతి నాస్తి విద్యాభేదః॥ 10 ॥

ఇతి సర్వాభేదాధికరణమ్॥ 3-3-3॥

---

వసిష్ఠత్వాదిగుణకముగను, వేరొకచోట అట్లు కానట్లును చెప్పియుండుటచే ఉపాస్యాకారమందు భేదము వచ్చుటచే విద్యాభేదము సిద్ధించుచున్నది.

**సిద్ధాంతము:-** సర్వాభేదాత్ అన్యత్ర ఇమే - ఇచ్చట విద్యాభేదము లేదు. అన్యత్ర- కౌషీతకి ప్రాణవిద్య యందును, ఇమే- వసిష్ఠత్వాదిగుణములు ఉపాస్యముగా నున్నవి. అనగా, వసిష్ఠత్వాదిగుణములతో బాటు గనే ఉపాసించవలెను అని కౌషీతకిలోకూడ చెప్పబడినట్లు గ్రహించవలెనని తాత్పర్యము. ఎందుకనగా, సర్వాభేదాత్- ప్రాణమునకు ప్రతిజ్ఞాతముగా జ్యైష్ఠ్య, శ్రైష్ఠ్యత్వోపపాదనప్రకారము అన్నిస్థలములలోను ఒకే విధముగా నుండుటచేత. "తథాహి" అని ఆరంభించి దానిని వివరించి చెప్పుచున్నారు - ఛాందోగ్యమందు "అహంశ్రేయసి వ్యూదిరే"అనియు, వాజసనేయకమందు "అహం శ్రేయసే వివదమానాః" అనియు ఆరంభించి వాగాదులు ఒక్కొక్కటియు (శరీరమునుండి)వెలుపలకు పోయినప్పుడు ప్రాణముతో చేరియున్న ఇంద్రియములు శరీరమును ఎట్లున్నవి అనుదానిగురించియు, వాటి కార్యములను గురించియు చెప్పి వాటికి ప్రాణాధీనస్థిత్వ, తదధీనకార్యములచే ప్రాణమునకు జ్యైష్ఠ్యము, శ్రైష్ఠ్యము ఉపపాదింపబడినవి. ఈవిధముగా వాగాదుల కార్యములు ప్రాణాధీనముగా ఉపపాదింపబడుట "అథ హ ఏనం వాగువాచ-యదహం వసిష్ఠాఽస్మి త్వం తత్ వసిష్ఠోఽసి" అనువాటిచే వాగాదులు అనువదించుట ఉపపాదింపబడినది. కౌషీతకీప్రాణవిద్యయందును ప్రాణమునకు జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యములను ప్రతిపాదించుటకు వాగాదులకు వసిష్ఠత్వాదులు చెప్పబడినవి. "అథ హః ఇమా దేవతాః ప్రజాపతిం పితరమేత్య అబ్రువన్- కోవై నః శ్రేష్ఠః" ఇటువంటివాక్యములచే వాగాదులలోనున్న గుణములు, వాగాదులు, శరీరము, అన్నియు ప్రాణాధీనములు అని ప్రాణమునకు జ్యైష్ఠ్యము ఉపపాదింపబడెను వాగాదులు తమతమ గుణములు ప్రాణాధీనములు అనునది మాత్రము అనువదింపబడలేదు. దీనిచే రూపభేదము చెప్పబడినదని చెప్పుటసాధ్యముకాదు. వసిష్ఠత్వాది గుణములతో చేరియున్న వాగాదికార్యములు ప్రాణాధీనములు అనుటచేతనే ప్రాణమునకు వాగాదుల వసిష్ఠత్వాదిగుణహేతుత్వము సిద్ధించుచున్నది. వాగాదిగుణహేతుత్వము ఏదో అదియే ప్రాణమునకు వసిష్ఠత్వాదిగుణయోగిత్వము. కనుక కౌషీతకిలోకూడ వసిష్ఠత్వాదిగుణసంయోగముచేతనే -అనగా సంబంధము చేతనే ప్రాణము జ్యేష్ఠమగుచున్నది అనుటచే విద్యాభేదము లేదు.

॥ సర్వాభేదాధికరణము ముగిసినది ॥

## ॥ ఆనందాద్యధికరణము ॥ 3-3-4 ॥

**సంగతి:-** ఇంతకుముందు మూడు అధికరణములలో విద్యలకు భేదాభేదమును గురించి



## ॥ ఆనన్దాద్యధికరణమ్॥ 3-3-4

ప్రాణవిద్యాఙ్గవిషయమన్యదపి నిరూపణమనన్తరమేవ కరిష్యతే। యథా ప్రాణస్య వసిష్ఠత్వాద్యనుసన్ధానేన వినా జ్యైష్ఠ్యానుసన్ధానానుపపత్తేరనునక్తానామపి వసిష్ఠత్వాదీనాం కౌషీతకిప్రాణవిద్యాయాం ప్రాప్తిః; తథా బ్రహ్మస్వరూపానుసన్ధానం యైర్గుణైర్వినా నోపపద్యతే, తే బ్రహ్మవిద్యాసు సర్వాసు అపి అనుసన్ధేయా ఇత్యయమర్థః ప్రతిపాద్యతే-

॥సి.సూ.॥ ఆనన్దాదయః ప్రధానస్య॥ 3-3-11॥

---

విచారించిరి. వాటియందు మొదటి అధికరణములో వైశ్వానరవిద్యయందు వాయుః ప్రాణాః అని వాయువును పరమపురుషునియొక్క ప్రాణముగా ధ్యానము చేయవలెనని పరికల్పనము చేయబడినది. తరువాత ఉద్గీథ విద్యలో ఉద్గీథాదులలో ప్రాణదృష్టిని కలిగియుండవలెనని ప్రాణమును గురించి విచారించిరి. మూడవ అధికరణమందు సాక్షాత్తుగా ప్రాణమును గురించి విచారము చేయబడెను. కనుక, వెనుకటి అధికరణములకు ఒకదానితోనొకదానికి సంబంధమున్నది. వెనుకటి అధికరణమందు జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యాదిగుణములను ప్రాణమునకు చెప్పుటచే తదంతర్గతమైన - వాటిలో ఇమిడియున్న వసిష్ఠత్వాదులును అనుసంధింపదగినవేయని ఉపపాదింప బడినది. ఈ అధికరణమందు బ్రహ్మము సర్వవిద్యావేద్యముగానుండుటచే బ్రహ్మముయొక్క స్వరూపనిరూపక ధర్మములైన ఆనందాదులు బ్రహ్మస్వరూపాంతర్గతములు గనుక అన్నివిద్యలయందును అనుసంధానము చేయవలెను అని చెప్పబడుచున్నది.

శ్రీభాష్యమందు- ప్రాణవిద్యకు అంగమైన విషయవిచారమును ఎత్తుకొని చేయబోవుచున్నను, మధ్యను ప్రాణమునకు వసిష్ఠత్వాదిగుణములు లేకుండ జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యాదులు ఉపపన్నము కానేరవు. అందుచేత కౌషీతకీ ఉపనిషత్తులో చెప్పబడకపోయినను, వసిష్ఠత్వాదిగుణములను అనుసంధించుకొనవలెనని(వెనుకటి అధికరణములో) నిర్ణయించినవిధముగా, ఏ గుణములు అన్ని బ్రహ్మవిద్యలయందును అనుసంధించవలెనని ఈ అధికరణములో నిర్ణయింపబడుచున్నదని ప్రాసంగికసంగతిని ప్రసాదించియున్నారు.

**విషయము:-** ఆనందాదిబ్రహ్మస్వరూపనిరూపకగుణములను గురించి విచారించుచున్నారు.

**సంశయము:-** బ్రహ్మస్వరూపగుణములను అన్నిబ్రహ్మవిద్యలందును అనుసంధించవలెనా?లేక ఆనందాదిగుణములు ఏయేవిద్యలలో చెప్పబడినవో ఆయా విద్యలయందు మాత్రము అనుసంధింపబడవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-**ఆయాప్రకరణములలో అధీతములైన గుణములను ఉపసంహారము చేయుట కూడదు గనుక, ఆనందాదిగుణములను అన్నివిద్యలయందును అనుసంధించనక్కరలేదని తోచు చున్నది. ఆనందాదిగుణములు స్వరూపనిరూపకధర్మములుగనుక అన్నివిద్యలలోను అనుసంధింపబడవలెననియు తోచుచున్నది. వీటిలో ఏపక్షము యుక్తియుక్తమో తెలియనివానికి సందేహము వచ్చుచున్నది.

॥ సి.సూ.॥ ఆనందాదయః ప్రధానస్య ॥ 3-3-11 ॥

**సూత్రార్థము:-** **ప్రధానస్య** = ముఖ్యముగా నుపాసింపబడు గుణియైన బ్రహ్మస్వరూపమునకు (**అభేదాత్**= అన్నివిద్యలలోను వేరువేరుగా చెప్పబడనందున)**ఆనందాదయః**= ఆనందము మొదలగు స్వరూపనిరూపకగుణములు (అన్నివిద్యలయందును) అనుసంధింపదగినవి.

**పూర్వపక్షము:-** ప్రకరణాంతములలో చెప్పబడిన గుణములను ఉపసంహరించుటకు ప్రమాణ

**అత్ర బ్రహ్మస్వరూపగుణానాం సర్వాసు పరవిద్యాసూపసంహారోస్తి, నేతి విచార్యతే। అప్రకరణాధీతానాముపసంహారే ప్రమాణాభావాత్ ప్రకరణశ్రుతానామేవోపసంహార ఇత్యేవం ప్రాప్తే బ్రూమః – ఆనన్దాదయః ప్రధానస్య। అభేదాదితి వర్తతే; ప్రధానస్య గుణినో బ్రహ్మణః సర్వేషూపాసనేష్వభేదాత్, గుణ్యపృథగ్భావాద్గుణానాం, సర్వత్రానన్దాదయస్తద్గుణా ఉప సంహర్త్తవ్యాః॥ 11 ॥**

---

మేదియు లేనందున ఆయా ప్రకరణములలో చెప్పబడినవాటినే ఉపసంహారము చేయవలెను. అనగా, ఆనందాదులు ఏ ప్రకరణము- అనగా ఏవిద్యలోచెప్పబడియున్నవో, ఆ ప్రకరణములో (ఆ విద్యలో) చెప్పబడని గుణములను ఉపసంహరించకూడదు. "తస్యైతస్య తదేవరూపం యదముష్యరూపమ్" అని అక్షివిద్యలో ఆదిత్యవిద్యలో చెప్పబడిన గుణములను అనుసంధించునట్లు అతిదేశించబడి యున్నవిధముగనే రూపాతిదేశము చేయబడని స్థితిలో గుణోపసంహారము చేయకూడదు. ఒకే ప్రకరణమందు చెప్పబడనటువంటి గుణములనుకూడ అనుసంధించుకొనవలసివచ్చును. అందుచేత ప్రకరణాధీతములైన గుణములకే ఉప - సంహారము చెప్పవలెను. అనగా - ఆనందాదిగుణములను సర్వవిద్యలయందును అనుసంధింపకూడదు.

**సిద్ధాంతము:-** ఆనందాదయః ప్రధానస్య - "సర్వాభేదాత్ అన్యత్రేమే" అను వెనుకటి సూత్రములో నున్న 'అభేదాత్' అనుపదమును ఇచ్చుట చేర్చుకొనవలెను. అభేదాత్ అనగా ఒకటే గనుక అని అర్థము. ప్రధానమనగా గుణములుగల పరమాత్మ. అట్టి గుణియైన పరబ్రహ్మము అన్ని ఉపాసనములలోను ఒక్కటియే గనుక, ఆనందాదులను అనుసంధించుకొనవలెను. అనగా అభేదముచే - గుణినివదలి గుణములు వదలియుండవు, గుణితో ఒక్కటిగనే చేరియుండుటచే అన్ని విద్యలయందును ఆనందాది గుణములను ఉపసంహారము చేయవలెను. చేర్చుకొనవలెను. ఇది అభేదాత్ అను పదముయొక్క ఫలితార్థము.

స్వామీ! వెనుకటి సూత్రములో 'సర్వాభేదాత్' అని సర్వా-సమస్తము- అను పదమును చేర్చుకొని చెప్పబడియున్నపుడు అందులో అభేదాత్ అను పదమును మాత్రము ఇచ్చుట చేర్చుకొనుట యుక్తముకాదే!

అయ్యా మనబుద్ధిచే ఆ అంశము(పదమును)మాత్రము నిష్కర్షించి చేర్చుకొనుటలో తప్పులేదు. 'అథ శబ్దానుశాసనమ్' అని చెప్పబడినపుడు - 'కేషాం శబ్దానాం - ఏ శబ్దములకు?' అను ప్రశ్న వచ్చుచున్నది. అందులో 'అనుశాసనమ్' అనుదానిని వదలి చెప్పుటవలె ఇచ్చుటకూడ చెప్పుచున్నాము. భాష్యమందు 'ఆనందాది గుణానాం' అని చెప్పబడక గుణానాం అని సాధారణముగా చెప్పుట తరువాతి సూత్రముయొక్క అవతారిక కొరకు అని గ్రహించవలెను. ఆనందాదయః అనగా ఆనందత్వాదయః అని భావప్రధానముగా గ్రహించవలెను. ద్వ్యేకయోః.. అను పాణినిసూత్రమందు 'ద్విత్వ ఏకత్వయోః' అని భావప్రధానముగా చెప్పుట వలె, ఇచ్చుటను చెప్పవలెను. సూత్రకారుల అభిప్రాయము ఇదియే. లేనిచో ఏకేషు అని సూత్రమును ఏర్పరచి యుందురు. కనుక, ఇచ్చుట ఆనందాది(ఆనందత్వ-అనుకూలముగా ప్రకాశించుట, సత్యత్వ-వికారము లేకుండుట, జ్ఞానత్వ-తానే ప్రకాశించుట, అనన్త్వ- దేశకాలవస్తుపరిచ్ఛేదము లేకుండుట, అమలత్వ- హేయగుణరాహిత్యము) బ్రహ్మస్వరూపగుణములను అన్ని విద్యలయందును ఉపసంహారము చేయవలెను.

ఇట్లైనచో, గుణములు గుణినివదలి యుండవుగనుక ఆనందాదులు సర్వవిద్యలయందును అనుసంధింపబడవలెను అన్నచో 'తస్య ప్రియమేవ శిరః' ఇత్యాదిశ్రుతులలో బ్రహ్మగుణముగా చెప్పబడియున్న ప్రియశిరస్త్వాదులును బ్రహ్మముతో చేరియేయుండుటచే ఆనందాదిగుణములవలె ప్రియశిరస్త్వాదులును అన్నివిద్యలయందును అనుసంధింపవలసివచ్చును, అను ఆక్షేపమునకు సమాధానమును ప్రసాదించుచున్నారు.11



**॥సి.సూ.॥ ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌ హి భేదే ॥3-3-12 ॥**

**బ్రహ్మస్వరూపగుణాన్ అప్రాప్తా ఉచ్యమానాయాంప్రియశిరస్త్వాదీనామప్రాప్తిః తేషాం అబ్రహ్మగుణత్వాత్; బ్రహ్మణః పురుషవిధ త్వరూపణామాత్రాన్తర్గతత్వాత్ ప్రియశిరస్త్వాదీనామ్। అన్యథా శిరఃపక్షపుచ్ఛాద్యవయవభేదే సతి బ్రహ్మణోప్యుపచయాపచయౌ ప్రసజ్యేయాతామ్। తథా చ సతి, "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ) ఇత్యాది విరుధ్యతే॥ ॥ 12॥**

**నన్వేమేవ బ్రహ్మసంబంధినామేవైశ్వర్యగాంభీర్యౌదార్యకారుణ్యాదీనాం గుణానామనన్తానగుణ్యపృథక్స్థితత్వమాత్రేన తత్రాశ్రుతానామప్యుపసంహారే సర్వే సర్వత్ర ప్రసజ్యేరన్, ఆనన్త్యాదుపసంహారశక్తిశ్చ -తత్రాహ-**

**॥సి.సూ.॥ ఇతరేత్వర్థసామాన్యాత్॥ 3-3-13॥**

---

## ॥ సి.సూ.॥ ప్రియశిరస్త్వాది అప్రాప్తి ఉపచయాపచయౌ హి భేదే॥ 3-3-12 ॥

**సూత్రార్థము:- ప్రియశిరస్త్వాద్యప్రాప్తిః=** (బ్రహ్మముయొక్క స్వరూపనిరూపకగుణములు కాకపోవుటచే) ప్రియశిరస్త్వము ఇత్యాది గుణములు అన్నివిద్యలయందును అనుసంధేయములు గావు. **భేదే** = (బ్రహ్మమునకు తల, తోక మొదలగు)అవయవభేదములను అంగీకరించినచో, **ఉపచయాపచయౌ హి=** పెరుగుట, తగ్గుట మొదలైన హేయతలు కలుగును గదా!

బ్రహ్మస్వరూపగుణములైన ఆనందాదులను అన్నిబ్రహ్మవిద్యలయందును అనుసంధింపవలయును. బ్రహ్మగుణములు కానందున ప్రియశిరస్త్వాదులను ఆ విధముగా అనుసంధించవలసిన అవసరము లేదు. బ్రహ్మమునకు పురుషవిధత్వరూపణమాత్రముచే ప్రియశిరస్త్వాదులు అంతర్గతములగుచున్నవి. భేదే- అన్యథా. అనగా ఇట్లు అర్థము చెప్పుకొనక, శిరస్సు, పుచ్ఛము, పక్షము ఇత్యాది అవయవభేదమును అంగీకరించినచో బ్రహ్మమునకు ఉపచయాపచయములు - అనగా పెరుగుట, తరుగుట అనునవి అంగీకరించ వలసివచ్చును. అట్లు అంగీకరించుటలో తప్పేమన్నచో, బ్రహ్మమనునది స్వరూపస్వభావములయందు ఎట్టి వికారములు (మార్పులు) లేనిది. 'అస్థూలమనణు అహ్రస్వం'... అనగా స్థూలముకానిది, అణుపరిమాణము కానిది, చిన్నదికానిదనియు, 'సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ' అనియు చెప్పు శ్రుతులతో విరోధము వచ్చును. 12.

బ్రహ్మసంబంధి- బ్రహ్మమునకు గల గాంభీర్య, ఔదార్య, కారుణ్య, మాధుర్యాది గుణములును గుణిని వదలి వేరుగా నుండనివి గనుక, అన్నివిద్యలయందును వాటినికూడ ఇట్లే ఉపాసించవలసి వచ్చునుగదా! - ఏవమేవ ప్రసజ్యేరన్ ఆ గుణములు అనంతములుగనుక, ఉపసంహారము చేయుట కుదరదే అను ఆక్షేపమునకు సమాధానమును తరువాతి సూత్రములో ప్రసాదించుచున్నారు.

## ॥సి.సూ.॥ఇతరే తు అర్థసామాన్యాత్॥ 3-3-13॥

**సూత్రార్థము:- ఇతరే తు=** (ప్రియశిరస్త్వము ఇత్యాది గుణములకంటె,) వేరైన (స్వరూపనిరూపక) ఆనందమువంటి కొన్ని గుణములు మాత్రము, **అర్థసామాన్యాత్=** (గుణి అను స్వరూపనిరూపకస్వభావములై) గుణి ఆవిర్భవించు ప్రతిస్థలమునందును ఇవిగూడ అవతరించునవే గనుక (అన్ని విద్యలయందును అనుసంధింపతగినవే యగును)

తు శబ్దము వెనుకచెప్పిన ఆక్షేపమును నివర్తించుచున్నది. ఇతరే తు - ఆనందాదులు అర్థసామాన్యాత్ ఏవి అర్థస్వరూపనిరూపణధర్మముచే అర్థప్రతీతి కలుగుటకు సంబంధముగలవిగా, అనగా కారణముగా

**తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి। ఇతరే తు ఆనన్దాదయః అర్థసామాన్యాత్ సర్వత్రానువర్తన్తే। యేత్వర్థసమానాః – అర్థస్వరూపనిరూపణ ధర్మత్వేనార్థప్రతీత్యనుబన్ధినః; తేర్థస్వరూపవత్ సర్వత్రానువర్తన్తే। తే చ గుణాః సత్యజ్ఞానానన్దామల–త్వానన్తత్వాని। "యతోవా ఇమాని" (తై.భృ.–1) ఇత్యాదినా జగత్కారణతోపలక్షితం బ్రహ్మ, "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై.ఆ.), "ఆనన్దోబ్రహ్మ" (తై.భృ)ఇతి ఆనన్దాదిభిర్హి స్వరూపతో నిరూప్యతే। అతః ఉపాస్యబ్రహ్మస్వరూపావగమాయ సర్వాసు విద్యాస్వానన్దాదయోనువర్తన్తే। యే తు నిరూపితస్వరూపస్య బ్రహ్మణః కారుణ్యాదయో గుణాః ప్రతిపన్నాః, తేషాం గుణ్యపృథక్స్థితత్వేపి ప్రతీత్యనుబన్ధిత్వాభావాత్, యే యత్ర శ్రుతాః, తే తత్రోపసంహార్యాః –ఇతి నిరవద్యమ్॥ 13 ॥**

**యది – ఉపచయాపచయప్రసఙ్గాత్ ప్రియశిరస్త్వాదయో బ్రహ్మణః పురుషవిధత్వరూపణమాత్రార్థాః, న తు బ్రహ్మగుణాః – తర్హ్యతథారూపస్య బ్రహ్మణః తథాత్వేన రూపణం కిమర్థం క్రియతే? అతథాభూతస్య హి తథాత్వరూపేణ కేనచిత్ ప్రయోజనేన భవితవ్యమ్। యథా "ఆత్మానం రథినం విద్ధి"(కఠ.1–3–3) ఇత్యాదినోపాసకసంమ తదుపకరణానాం**

---

నున్నవో, అవి అర్థస్వరూపమువలె అన్నిస్థలములలోను అనువర్తించుచున్నవే. అర్థస్వరూపశబ్దముచే ధర్మిస్వరూపము చెప్పబడుచున్నది. ధర్మి అవతరించు ప్రతిసందర్భమునందును ఇవిగూడ నియమేన అవతరించునని సామాన్యశబ్దముచే చెప్పబడుచున్నది. అటువంటి గుణములు సత్యత్వ, జ్ఞానత్వ, అనన్తత్వ అమలత్వ, ఆనందత్వాదులు. "యతో వా ఇమాని భూతాని'' ఇత్యాదులచే జగత్కారణతయా ఉపలక్షితమైన బ్రహ్మముయొక్క స్వరూపము "సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ'', "ఆనన్దో బ్రహ్మ'' ఇత్యాదులచే నిరూపించి చూపబడుచున్నది. కనుక, ఉపాస్యబ్రహ్మయొక్క స్వరూపమును తెలుసుకొనుటకు అన్ని విద్యలయందును ఆనందత్వాదిగుణములను చేర్చుకొనవలెను. అనగా - ఆనందాదులు స్వరూపనిరూపకధర్మములుగనుక అవిలేకుండ బ్రహ్మమును తెలుసుకొనుట సాధ్యముగాదు అనుటచే అవి అన్నివిద్యలయందును అనుసంధింపబడుచున్నవని తాత్పర్యము. నిరూపితస్వరూపవిశేషగుణములైన కారుణ్యాదులు గుణిని వదలి యుండకపోయినను, బ్రహ్మస్వరూపమును తెలుసుకొనుటకు కారణములుకానందున కారుణ్యాదిగుణములు ఏవిద్యయందు చెప్పబడియున్నవో, ఆ విద్యలోమాత్రము ఆ గుణములను అనుసంధింపవలెనని చెప్పుట ఏవిధమైన లోటును లేనిది.

భాష్యమందు జగత్కారణత్వేన ఉపలక్షితమని ఎందుకు చెప్పుచున్నారన్నచో, "తజ్జలాన్ ఇతి శాన్త ఉపాసీత'' అని జగత్కారణత్వవిశిష్టముగా బ్రహ్మమును ఉపాసింపవలెనని శాండిల్యవిద్యయందును మరికొన్ని విద్యలయందును చెప్పబడియున్నది. ఇట్లు కొన్ని విద్యలలో (జగత్కారణత్వవిశిష్టముగా) ఉపాసించునట్లు విధించలేదు, కనుక ఏ విద్యలో జగత్కారణత్వము అనుసంధించవలెనో అందులోనే జగత్కారణత్వము ఉపలక్షణమగుచున్నది (జ్ఞాప్యాన్తర్భావాత్). కనుకనే జన్మాద్యధికరణమున ఉపలక్షణత్వమును విశేషణత్వమును అంగీకరించియున్నారు.

జన్మాద్యధికరణమందే బ్రహ్మలక్షణము చెప్పబడిన తరువాత మరల ఈ అధికరణమున సత్యత్వాదులను లక్షణముగా స్వరూపనిరూపకధర్మములుగా ఎందుకు చెప్పుచున్నారు?

అచ్చట ప్రకృతి, పురుష, కాల విశిష్టబ్రహ్మమునకు జగత్కారణత్వము లక్షణముగా చెప్పబడినది. ఇచ్చట విశేష్యమైన కేవలబ్రహ్మమునకు సత్యజ్ఞానాదులు లక్షణముగా చెప్పబడుచున్నది. అందుచే పౌనరుక్త్య దోషములేదు. అనగా, జగత్కారణత్వము విశిష్టానుసంధానమందు మాత్రమే, విశేష్యమాత్రానుసంధానమందు కారణత్వము అనుసంధించనవసరము లేదను అభిప్రాయముతో ఉపలక్షణమని ప్రసాదించియున్నారు.13.



ప్రియశిరస్త్వాదులను బ్రహ్మగుణముగా అంగీకరించినచో ఉపచయాపచయమును అంగీకరించవలసి వచ్చును గనుక అవి బ్రహ్మగుణములుకావు. పురుషవిధత్వరూపణమాత్రము - పురుషునిగా బ్రహ్మమును తెలుపుచున్నది అనిమాత్రము గ్రహించవలెను అనినచో పురుషాకారముగా లేని బ్రహ్మమును పురుషవిధత్వరూపణము ఎందుకు చేయబడుచున్నది? ఒకవిధముగా నున్న వస్తువును వేరొకదానిగా భావించవలెను అన్నచో దానికి ఏదైన ఒక ప్రయోజనముండవలెనుగదా! ఇచ్చట ఉదాహరణమునకై ఒకదానిని చెప్పుచున్నాము - కఠవల్లిలో "ఆత్మానం రథినం విద్ధి'' శరీరం రథమేవ చ బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ ఇంద్రియాణి హయాన్యాహుః విషయాన్ తేషుగోచరాన్,'' (ఆత్మ రథమునందు ఉండి నడిపించువానిగను, అతడి శరీరమే రథముగను, బుద్ధి సారథిగను మనస్సు పగ్గములు(కళ్ళెములు)గను, ఇంద్రియములు గుఱ్ఱములుగను శబ్దాదివిషయములు రథము పోవు మార్గములుగను తెలుసుకొనుము) అని రూపణము చెప్పియుండుట ఉపాసనమునకు ఉపకరణముగా నున్న శరీరేంద్రియాదులను వశీకరణము చేసుకొనవలెనని చెప్పుటకు "ఆత్మేన్ద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః'' అని చెప్పియున్నారు. అట్టి ప్రయోజనమొకటి ఇచ్చటనున్నట్లు తెలియలేదే అనుటచే ప్రియశిరస్త్వాదులకు బ్రహ్మగుణత్వము అవశ్యము అంగీకరించవలెనని పూర్వపక్షి చెప్పు ఆక్షేపమునకు సూత్రకారులు తరువాతి సూత్రములో సమాధానమును ప్రసాదించుచున్నారు.

(ఇచ్చట తైత్తిరీయోపనిషత్తులో ఆనందవల్లిలోనున్న ఉపనిషద్భాగమును వ్రాయుచున్నాము.)

తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ అన్యోన్తర ఆత్మా ఆనన్దమయః। తేన ఏష పూర్ణః స వా ఏష పురుషవిధ ఏవ తస్య పురుషవిధతామ్। అన్వయం పురుషవిధః తస్య ప్రియమేవ శిరః। మోదో దక్షిణఃపక్షః ప్రమోద ఉత్తరఃపక్షః। ఆనన్ద ఆత్మా। బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా। (తై.ఆ.2-5)

(ఆ విజ్ఞానమయునికంటెను వేరైనవాడై అతనియందే యున్న ఆత్మయనువాడు ఆనందమయుడు అను పేరు గలవాడు. అతడిచేతనే ఈ విజ్ఞానమయుడు పూర్ణుడు అనగా నిండైనవాడు. స వా ఏషః - ఆ ఆనందమయుడుకూడ పురుషరూపముగలవాడే. ఆ విజ్ఞానమయుని పురుషరూపమును అనుసరించి , అయమ్-ఈ ఆనందమయుడును పురుషరూపముగలవాడే. తస్య - ఆ ఆనందమయునికి ప్రియమేవ- ఇష్టమైన వస్తువులను చూచినందున కలుగు సుఖమే శిరః- శిరస్సు, మోదః- ఇష్టవస్తువును పొందుటవలన కలుగు సుఖము దక్షిణః పక్షః- కుడి ప్రక్క. ప్రమోదః- ఇష్టమైన ప్రియమైన వస్తువును ఇష్టవినియోగముచే కలుగు సుఖము ఉత్తరః పక్షః-ఎడమ పార్శ్వము. ఆనందః- ఆనందమనునది (అధికసుఖము) ఆత్మా- శరీరమధ్యభాగము. బ్రహ్మ- బ్రహ్మము, ప్రతిష్ఠా- ఆధారమైన, పుచ్ఛమ్- తోక.) అనగా, విజ్ఞానమయుడు అని చెప్పబడుచున్న జీవాత్మకు లోపల అంతర్యామిగానున్నవాడు ఆనందమయుడు అని పేరుగల బ్రహ్మమే. ఇచ్చట ఆనందమును మధ్యనడుముగను, బ్రహ్మమును పుచ్ఛముగను, విడదీసి చెప్పియుండుటచే ఆనందమే బ్రహ్మమని చెప్పియుండుట ఎట్లు కుదురునన్నచో, బ్రహ్మము, ఆనందము ఒక్కటిగానున్నను, ఆనందమను పేరుగలది నడుముగను బ్రహ్మము అని పేరుగలది తోకగను ఉన్నట్టు చెప్పుటలో ఎటువంటి బాధకమును

చ రథిరథాదిత్వరూపణం ఉపాసనోపకరణభూత శరీరేంద్రియాదివశీకరణార్థం క్రియత ఇత్యుక్తమ్ న చేహ తథావిధం కిఞ్చిత్ ప్రయోజనం దృశ్యతే ఇతి బలాద్ బ్రహ్మగుణత్వం ప్రియశిరస్త్వాదీనామభ్యుపేత్యమ్। తత్రాహ-

**॥సి.సూ.॥ ఆధ్యానాయ ప్రయోజనాభావాత్॥ 3-3-14 ॥**

ప్రయోజనాన్తరాభావాత్ ఆధ్యానాయాయ రూపణోపదేశః క్రియతే। ఆధ్యానం అనుచిన్తనం ఉపాసనముచ్యతే। "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యత్ర ఉపదిష్ట ఆధ్యానరూపవేదనసిద్ధయే హ్యానన్దమయబ్రహ్మప్రతిపత్త్యర్థమానన్దమయం బ్రహ్మ ప్రియమోదాదిరూపేణ విభజ్య శిరఃపక్షాదిత్వేన రూపయిత్వోపదిశ్యతే। యథాన్నమయః పురుషః అయం దేహః శిరఃపక్షాదిభిః, "తస్యేదమేవ శిరః" ఇత్యాదినా బుద్ధావారోప్యతే , యథా చ ప్రాణమయమనోమయవిజ్ఞానమయాః "తస్య ప్రాణ ఏవ శిరః" ఇత్యాదినా ప్రాణాద్యవయవైర్బుద్ధావారోప్యన్తే - ఏవమేభ్యోర్థాన్తర- భూతస్తదన్తరాత్మా ఆనన్దమయోపి ప్రియమోదాదిభిరేకదేశైః

లేదు. బ్రహ్మము ఆనందమనగా, ఆనందమయుడని ఆనందముచే వ్యాపరింపబడినవాడు ఆనందప్రచురుడు అని చెప్పుట ఎక్కడ? అన్నచో, (ఉపాసకుల సౌకర్యార్థము)తల మొదలైన అవయవములుగా రూపణమును చేయబడిన ప్రియము మొదలగు ఆనందపు అంతర్భాగములచే వ్యాపరింపబడినవాడని తాత్పర్యము.

చివరగా, "బ్రహ్మవిదాప్నోతి పరమ్' అని ఆరంభించి చివరకు బ్రహ్మపుచ్ఛమ్ ప్రతిష్ఠా అని బ్రహ్మమును అవయవముగా చెప్పినందున బ్రహ్మమే ఆనందమయుడు అని నిర్ణయించవలెను.

**॥సి.సూ.॥ ఆధ్యానాయ ప్రయోజనాభావాత్॥ 3-3-14 ॥**

**సూత్రార్థము:- ప్రయోజనాభావాత్=** ఇతరమైన ప్రయోజనము లేనందున, **ఆధ్యానాయ=** (బ్రహ్మమును) ఉపాసించుటకొరకు (దానికి శిరస్సు, పుచ్ఛము ఇత్యాదుల రూపణము చేయబడుచున్నది.

వేరొక ప్రయోజనము లేనందున ఈవిధమైన రూపణము చేయబడుచున్నది. ఆధ్యానమనగా, అనుచింతనము. అనగా ఉపాసనము. "స్యాత్ చిన్తా స్మృతిః ఆధ్యానమ్" అని నిఘంటు. ఇట్లా ఉపాసనోపయోగి శాస్త్రజన్యజ్ఞానసిద్ధ్యర్థమిత్యర్థః - ఉపాసనముచేయుటకు ఉపయోగపడగల శాస్త్రముచే కలిగిన జ్ఞానము కలుగుటకు రూపణము చేయబడుచున్నది అని అర్థము. "బ్రహ్మవిదాప్నోతి పరమ్' అన్నప్పుడు ఉపదిష్టమైన ధ్యానరూపవేదనము ఉపాసనము. అట్టి ఉపాసనము సిద్ధించుటకు గదా ఆనందమయబ్రహ్మ ప్రతిపాద్యర్థము. ఆనందమయమైన బ్రహ్మము ప్రియమోదాదులుగా విభజ్య - విడదీసి, శిరస్సు, పక్షము, పుచ్ఛము మొదలైన వాటిగా రూపణము చేసి ఉపదేశించుచున్నారు. అన్నమయుడైన ఈ (పురుషశరీరము శిరఃపుచ్ఛాదులచేత) 'తస్య ఇదమేవ శిరః' ఇత్యాదులచే బుద్ధిలో తెచ్చిపెట్టుకొనుటకు ఏవిధముగా ఉపదేశించుచున్నారో, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయములు "తస్య ప్రాణ ఏవ శిరః తస్య యజిరేవ శిరః తస్య శ్రద్ధైవ శిరః" ఇత్యాదులచేత ప్రాణాద్యవయవములుగా ఏవిధముగా ఆరోపణము చేయబడుచున్నవో అట్లే వీటికంటెను వేరైన విలక్షణమైయున్నవాడు వాటికి (విజ్ఞానమయునికి)అన్తరాత్మయైన ఆనన్దమయుడును ప్రియమోదాదులచే శిరస్సు మొదలైన అవయవములుగా రూపణము చేయబడుట ఆధ్యానాయ- సులభముగా ఉపాసనము చేయుటకు బుద్ధిలో ఆరోపింపబడుచున్నది. ఈవిధముగా, ఆనందమయోపలక్షణత్వముచే ప్రియశిరస్త్వాదులకు ఎల్లప్పుడును ఆనందాదులకువలె అనువృత్తి చెప్పుటకు లేదు. 14.

**॥ సి.సూ.॥ ఆత్మశబ్దాచ్చ॥ 3-3-15 ॥**



శిరఃప్రభృతిత్వేన రూపితైరాధ్యానాయ బుద్ధావారోప్యతే। ఏవమానన్దమయోప లక్షణత్వాత్ ప్రియశిరస్త్వాదీనాం న సర్వదా ఆనన్దమయప్రతీతావనువర్తతే ॥ 14॥

**॥సి.సూ.॥ ఆత్మశబ్దాచ్చ॥ 3-3-15 ॥**

"అన్యోఽన్తరాత్మాఽఽనన్దమయః" ఇత్యాత్మశబ్దేన నిర్దేశాత్ ఆత్మనశ్చ శిరఃపక్షపుచ్ఛాసంభవాత్ ప్రియశిరస్త్వాదయః తస్య సుఖప్రతిపత్త్యర్థం రూపణమాత్రమితి గమ్యతే ॥ 15 ॥

నను "అన్యోఽన్తర ఆత్మా ప్రాణమయః", "అన్యోఽన్తర ఆత్మా మనోమయః" ఇత్యాత్మశబ్దస్యానాత్మస్వపి పూర్వం ప్రయుక్తత్వాత్, "అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయః" ఇత్యాత్మశబ్దస్య పరమాత్మవిషయత్వం కథం నిశ్చీయతే? తత్రాహ -

**॥సి.సూ.॥ ఆత్మగృహీతిరితరవత్ ఉత్తరాత్॥ 3-3-16 ॥**

'అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయః' ఇత్యత్రాఽఽత్మశబ్దేన పరమాత్మన ఏవ గ్రహణమ్; ఇతరవత్- యథేతరత్ర "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్। స ఈక్షత లోకాన్నుసృజై" (ఐత.-1-1-1) ఇత్యాదిష్వాత్మశబ్దేన పరమాత్మన ఏవ గ్రహణమ్, తద్వత్॥

**సూత్రార్థము: ఆత్మశబ్దాత్ చ=** (ఆనందమయుని గురించి) ఆత్మశబ్దమును వ్యవహరించుట చేతను, (ప్రియశిరస్త్వము మొదలగునవి రూపకల్పన మాత్రమే.)

"అన్యోన్తర ఆత్మా ఆనన్దమయః" అని ఆనందమయుడే ఆత్మశబ్దముచే నిర్దేశింపబడినాడు. ఆత్మ నిరవయవము అనగా అవయవము లేనిది. దానికి శిరస్సు పక్షము(ప్రక్క) పుచ్ఛము మొదలైనవి ఉండుటకే వీలులేదే! ఎందుకనగా అవయవము లేనిదానికి అట్టివి ఉండుట అసంభవముగదా! అందుచే ప్రియశిరస్త్వాదులు ఆనందమయుని సులభముగా తెలుసుకొని ధ్యానము చేయుటకు అట్లు రూపణము చేయబడినదని తెలియుచున్నది. 15.

"అన్యోఽన్తర ఆత్మా ప్రాణమయః", 'అన్యోఽన్తర ఆత్మా మనోమయః' అనినప్పుడు గూడ ఆత్మకాని అచేతనములవిషయములోకూడ ఆత్మశబ్దప్రయోగము చేయబడియుండుట దీనికి పూర్వానువాకములలో చెప్పబడియుండుట చూచుచున్నాము. అందుచే, 'అన్యోఽన్తర ఆత్మా ఆనన్దమయః' అన్నప్పుడు ప్రయోగింపబడి యున్న ఆత్మశబ్దము ఆత్మనే చెప్పుచున్నదని ఎట్లు నిశ్చయముగా చెప్పుదురు? అను ఆక్షేపమునకు సమాధానమును ప్రసాదించుచున్నారు.

**॥సి.సూ.॥ ఆత్మగృహీతిః ఇతరవత్ ఉత్తరాత్ ॥ 3-3-16 ॥**

**సూత్రార్థము:- ఆత్మగృహీతిః=** (ఆత్మా ఆనన్దమయః) ఆత్మశబ్దముచే (పరమాత్మయే) గ్రహింపబడుచున్నది. **ఇతరవత్=** (ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ స ఈక్షత లోకాన్ను సృజై(ఐతరేయ1-1-1) ఇత్యాది) ఇతరవాక్యములలోకూడ (ఆత్మశబ్దముచే పరమాత్మయే గ్రహింపబడినట్లు) **ఉత్తరాత్=** (సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ(తై.ఆనం.6-2) అని ఆనందమయవిషయమైన) తరువాతి వాక్యమునుండి (ఇది స్పష్టమగుచున్నది.)

'అన్యోఽన్తర ఆత్మా ఆనన్దమయః' అన్నపుడు ఆత్మశబ్దముచే పరమాత్మనే గ్రహించవలెను. ఇతరవత్- 'ఆత్మా వా ఇదం ఏక ఏవ అగ్ర ఆసీత్, స ఈక్షత లోకాన్ను సృజ' అనుచోట ఉన్న ఆత్మశబ్దముచే పరమాత్మయే చెప్పబడుచున్నాడని ఎట్లు చెప్పుచున్నామో, అదేవిధముగా, ఇచ్చటగూడ గ్రహింపవలెను. ఎందుకనగా, ఉత్తరాత్- 'సోకామయత బహుస్యాం ప్రజాయేయ' అని ఆనందమయుడైన పురుషుడు అనేకములుగా

**కుత ఏతత్? ఉత్తరాత్ – "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ" ఇతి ఆనన్దమయవిషయాదుత్తరాద్వాక్యాత్ ॥16 ॥**

**॥సి.సూ.॥ అన్వయాదితి చేత్ – స్యాదవధారణాత్ ॥ 3-3-17॥**

**పూర్వత్ర ప్రాణమయాదిషు అనాత్మసు ఆత్మశబ్దాన్వయదర్శనాత్ నోత్తరాన్నిశ్చేతుం శక్యత ఇతి చేత్– స్యాదవధారణాత్। స్యాదేవ నిశ్చయః। కుతః? అవధారణాత్। పూర్వత్రాపి "తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః" ఇతి పరమాత్మన ఏవ**

---

అగుటను సంకల్పించి, సృష్టించెనని పైవాక్యములో చెప్పబడియుండుటచే ఆత్మశబ్దముచే అచేతనమును గ్రహించకూడదను విషయము స్పష్టముగా తెలియుచున్నది. 16

**॥సి.సూ.॥ అన్వయాదితి చేత్ స్యాత్ అవధారణాత్॥ 3-3-17 ॥**

**సూత్రార్థము:- అన్వయాత్**=దీనికి ముందరి ప్రకరణములలోనున్న ప్రాణమయుడు మొదలైన జడపదార్థముల విషయమందుకూడ ఆత్మశబ్దముయొక్క అన్వయము కనబడుటచే, ఆత్మశబ్దముచే నిశ్చయించుట సాధ్యముగాదే, **ఇతి చేత్**= అనినచో, **స్యాత్**= నిశ్చయించుటకు ఆటంకము లేదు. ఎందుచేతననగా, **అవధారణాత్** = ప్రాణమయుడు ఇత్యాదులవిషయమందును ఆత్మశబ్దముచేత పరమాత్మయే బుద్ధిలో భావింపబడుటచేత.

మొదట అనాత్మలైన - అచేతనములైన- ప్రాణమయాదులలో ఆత్మశబ్దాన్వయమును అనగా ప్రయోగమును చూచుచున్నాము గనుక, ఉపక్రమమునకు విరోధము లేకుండనే ఉపసంహారమునకు అర్థమును చెప్పవలెనన్నచో, స్యాత్ -స్యాదేవనిశ్చయః- ఉపక్రమమునకు విరోధము లేకుండగనే పూర్వోక్తరీత్యా ఏవ- వెనుక చెప్పబడినట్లే నిర్ణయించబడుచున్నది. ఎట్లనగా, అవధారణాత్ - వెనుకకూడ పరమాత్మయే బుద్ధికి విషయీకరించబడినందున, 'తస్మాద్వా ఆత్మన ఆకాశః సంభూతః' - పరమాత్మనుండి ఆకాశము సృష్టింపబడినది- అని మొదటనే (ప్రారంభములోనే) పరమాత్మయే బుద్ధిలో నిశ్చయింపబడినాడు. అనగా మీరు ఉపక్రమముగా చెప్పుటకు పూర్వము - ఉపక్రమోపక్రమములోనే ఆత్మశబ్దముచేత పరమాత్మయే చెప్పబడుచున్నాడని నిశ్చయము చేసికొనినారుగదా! అందుచే దానికి విరోధము లేకుండనే ఉత్తరవాక్యమందును ఉపక్రమబాధము లేదని తాత్పర్యము.

అట్లైనచో మధ్యన ప్రాణమయమనోమయత్వాదులలో అనగా అపరమాత్మవస్తువులలో పరమాత్మ-శబ్దము ఎందుకు ప్రయోగింపబడినది? అను ఆశంకకు సమాధానము చెప్పుచున్నాము-

అన్నమయశరీరమందు ఉన్న ప్రాణమయమునందు పరమాత్మదృష్టిని చెప్పి, (ప్రాణమయమునే పరమాత్మగా భావించునట్లు చేసి) ఆ తరువాత ప్రాణమయమందున్న మనోమయమందు పరమాత్మదృష్టిని యుంచి, పిదప, మనోమయమందున్న విజ్ఞానమయమందు పరమాత్మబుద్ధిని కల్పించి, ఆ విజ్ఞానమయమందున్న ఆనందమయములో మొదటనే కల్పించిన పరమాత్మబుద్ధినే కల్పించుకొనుట చెప్పబడినది. ఆ తరువాత ఆనందమయమందు వేరేదియు లేనందున ఆనందమయములో పరమాత్మబుద్ధితో ఉపసంహారమైనది. తరువాత 'సోఽకామయత'- అతడు సంకల్పించెను అని వాక్యముండుటచే ప్రారంభమున అపరమాత్మ-వస్తువులో- పరమాత్మ కాకపోయినను, అందు పరమాత్మయను బుద్ధిని ఆత్మశబ్దప్రయోగము చేయబడినది. కనుక ఉపక్రమవిరోధముఅను దోషము చెప్పుటకు అవకాశమే లేదు.



**బుద్ధ్యావతారితత్వాత్। అన్నమయాదన్తరే ప్రాణమయే ప్రథమం పరమాత్మబుద్ధిరవతీర్ణా; తదనన్తరం చ ప్రాణమయాదన్తరే మనోమయే తతో విజ్ఞానమయే; తత ఆనన్దమయే, ప్రక్రాన్తా పరమాత్మబుద్ధిః తదన్తరాభావాత్, ఉత్తరాచ్చ 'సోఽకామయత'**

---

***గమనిక***- సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ అను వాక్యము బ్రహ్మము అచిత్తుకు సజాతీయమా, లేక జీవసజాతీయమా అను శంకను నివర్తించుచున్నది. అనగా బ్రహ్మస్వరూపము ఇతరవస్తువులకంటెను విలక్షణమైనదని చూపుచున్నది. దానిని వివరింతుము - ఈ శ్రుతిలోనున్న సత్యపదము నిరుపాధికమైన సత్తగల బ్రహ్మమును చెప్పుచున్నది. అనగా నిరుపాధికసత్త అనుటకు మార్పు ఏదియు లేదని అనగా నిర్వికారము అని అర్థము. అందుచే వికారాస్పదమైన అచిత్తు, దానితో చేరియుండెడి చేతనము వివక్షితములగుచున్నవి. వేరువేరు పేరులను పొందుటకు యోగ్యమైనవగుటచే వాటికంటెను విలక్షణమైనది. వేర్వేరు అవస్థలను అవి పొందుచుండుటచేత వాటికి నిరుపాధికసత్త లేదు. అచేతనవస్తువనునది స్వరూపమందే మార్పుగలదు. జ్ఞానసంకోచవికాసములుండుటచేత స్వభావమందు మార్పుగలది చేతనము. ఇట్లు అచేతన-వస్తువుకంటెను, బద్ధచేతనములకంటెను బ్రహ్మము విలక్షణమైనది అని సిద్ధించినది.

జ్ఞానము అను పదము నిత్యము, అసంకుచితమునగు జ్ఞానైకాకారమును చెప్పుచున్నది. అనగా జ్ఞానపదము ఎల్లప్పుడును ఎట్టి లోటును లేని సంపూర్ణమైన జ్ఞానమొక్కటే ఆకారమైయుండుటను చెప్పుచున్నది. అందుచే మొదట కొంతకాలము (బద్ధదశలో)సంకోచమును పొందిన జ్ఞానముగల ముక్తులు ఇచ్చట వ్యావర్తింపబడినారు.

జ్ఞానశబ్దమునకు ప్రవృత్తినిమిత్తము ఏమి? (ఒక శబ్దము ఏ వస్తువును బోధించుటకు ఏర్పడియున్నదో, ఆ వస్తువు ఆ శబ్దముయొక్క ప్రవృత్తికి కారణమగును. ఇట్లు ఆ వస్తువును ఆ శబ్దముయొక్క ప్రవృత్తినిమిత్తమందురు. ఘటశబ్దమునకు ఘటత్వము ప్రవృత్తినిమిత్తము - కుండ అను శబ్దమునకు కుండగానుండు లక్షణము ప్రవృత్తినిమిత్తము. శుక్లము అను పదమునకు తెలుపుదనము ప్రవృత్తి నిమిత్తము) అనగా జ్ఞానశబ్దము ఏ అర్థముతో ప్రవర్తించును అని ప్రశ్నింపబడుచున్నది. విషయావగాహి జ్ఞానాఖ్యద్రవ్యత్వమ్ - ఇతరవస్తువులను విషయీకరించు జ్ఞానము అను ద్రవ్యమైయుండుట జ్ఞానశబ్దమునకు అర్థము అన్నచో అది ధర్మిపర్యంతము చెప్పనందున (అపర్యవసానాత్) బ్రహ్మమునకు జ్ఞానధర్మము మాత్రము చెప్పినట్లగును. అనగా జ్ఞానస్వరూపము అని చెప్పినట్లు కానేరదు. అందుచే స్వప్రకాశతారూపము జ్ఞానత్వము - స్వయంప్రకాశమైన జ్ఞానత్వము జ్ఞానశబ్దమునకు అర్థము అన్నచో బ్రహ్మము జ్ఞానస్వరూపము అని చెప్పినట్లగును. దానికి జ్ఞానమను ధర్మమున్నదని చెప్పదు. ఇట్లైనచో 'తద్గుణసారత్వాత్ తు తద్వ్యపదేశః' (2-3-29) అను సూత్రములో ఆత్మకు జ్ఞానము అను ధర్మము సారతమమైన గుణము అని చెప్పబడియుండుటచే జ్ఞానము గుణమగును. స్వరూపము మాత్రము జ్ఞానము అన్నచో ఈ సూత్రమునకు విరోధము వచ్చును. కనుక, 'జ్ఞానశబ్దస్య స్వయంప్రకాశతారూపజ్ఞానత్వం ప్రవృత్తినిమిత్తమ్' - జ్ఞానమను పదమునకు స్వయంప్రకాశమైయుండుట అను జ్ఞానస్వభావము ప్రవృత్తినిమిత్తమని చెప్పబడుచున్నది అన్నచో, వెనుక చెప్పిన తద్గుణ-సారత్వాత్ అను సూత్రముతో విరోధము ఉండదు. అనగా, స్వరూపమును తాను చెప్పునట్టి జ్ఞానమును చెప్పదు అను ఆక్షేపము రాదని తాత్పర్యము. ఎందుకనగా, జ్ఞానత్వము ప్రవృత్తినిమిత్తము అనుచున్నాము.

ఒక వస్తువును గురించిన జ్ఞానమును - తెలివిని కలిగించునది జ్ఞానత్వము- ధర్మభూతజ్ఞానమును చెప్పుచున్నది. 'ధర్మభూతజ్ఞానద్రవ్యాభిధానేపి జ్ఞానత్వస్య ప్రవృత్తినిమిత్తత్వాత్. స్వరూపస్య జ్ఞానత్వం "ప్రకాశవచ్చావైయర్థ్యాత్" (3-2-15) అని సూత్రకారుడు ప్రసాదించియున్నారు.అనగా, ఆ ధర్మభూతజ్ఞానము జ్ఞానద్రవ్యమును - ఆత్మను- చూపునపుడును జ్ఞానత్వమే ప్రవృత్తినిమిత్తమగుచున్నది. నేను అని చెప్పు జ్ఞానైకాకారమైన ఆత్మయు ఒక ద్రవ్యమే. అహమ్, అహమ్(నేను, నేను) అని తనను తెలుపునట్టి లక్షణము స్వరూపమునకు ఉన్నది. తనను తెలిపినచో తెలుసుకొనును అను లక్షణము -జ్ఞానత్వము అను సాధారణ మైనందున ప్రవృత్తినిమిత్తము స్వరూపమందును ఉన్నది. ఇతరవస్తువును తెలుపు లక్షణము జ్ఞానమును ధర్మమునకును ఉన్నది. ఈవిధముగా, రెంటికిని ఇతరవస్తువులనియో, తాను అనియో భేదమును, ఉద్దేశించక తెలుపు లక్షణము (జ్ఞానత్వము) ప్రవృత్తినిమిత్తము రెంటికిని సామాన్యమగుటచే జ్ఞానశబ్దముచే రెండింటిని చెప్పుటలో విరోధము లేదు.

అనన్తపదము - దేశకాల వస్తుపరిచ్ఛేదరహితమైన స్వరూపమును చెప్పుచున్నది. అనగా, దేశముచేతను, కాలముచేతను, వస్తువుచేతను హద్దులు లేని స్వరూపమును చెప్పుచున్నదని అర్థము. దేశముచే పరిచ్ఛేదము అనగా - ఈ దేశమున ఉన్నది, మరియొక దేశమున లేదు అనులక్షణము. ఒక వస్తువు (ఉదా: ఘటము) ఇచ్చట నున్నది, వేరొకచోట లేదు అని చెప్పగలిగినట్లు భగవానుని గురించి చెప్పుటకు వీలుపడదు. భగవత్స్వరూపము విభువుగనుక సమస్తప్రదేశములలోను వ్యాపించియుండుటచే వేరొక దేశమందు లేదు అని చెప్పుటకు సాధ్యము గాదు. కనుక దేశపరిచ్ఛేదరహితము అనుచున్నాము. భగవత్స్వరూపము నిత్యము గనుక అన్నికాలములయందును ఉండునది గావున, కాలపరిచ్ఛేదముకూడ చెప్పుటకు సాధ్యము కాదు. అనగా, నిన్నను ఉండెను, ఇవాళ లేడు అని చెప్పుట సాధ్యము కాదు అని అర్థము. ఘటః, పటో న- ఘట మనునది పటము కాదు అని ఘటమందు పటభేదమును చెప్పునట్లు సమస్తవస్తువులలో పరమాత్మ యుండుటచే వస్తుపరిచ్ఛేదము చెప్పుట కుదరదు. కనుక అనంతపదము భగవానుడు త్రివిధపరిచ్ఛేదరహితుడు అని చెప్పుచున్నది. ఈ త్రివిధపరిచ్ఛేదరాహిత్యమును 'నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయమ్' అను శ్రుతి స్పష్టముగా చెప్పుచున్నది. సర్వగతుడు సర్వాన్తర్యామిగా అంతటను వ్యాపించియున్నాడు. అనగా, సర్వశరీరియై సర్వాన్తరాత్మ అని యర్థము. దానికి కారణమును చెప్పుచున్నారు సుసూక్ష్మం అని అత్యన్త-సూక్ష్మముగానుండుటచే సర్వవస్తువులలో నున్నదని తాత్పర్యము. అవ్యయం అను పదము అన్ని వస్తువులలో నున్నను, వాటిలోనున్న దోషము అంటనివాడుగా నున్నాడని చెప్పుచున్నది. భక్తులును ముక్తులును నిత్యులును అన్ని కాలములయందును ఉన్నను, అన్ని దేశములలోను అన్ని వస్తువులలోను లేనందున వారు త్రివిధపరిచ్ఛేద రహితులుకానేరరు.

'దేశతః కాలతోవాపి గుణతః వస్తుతోఽపివా। అవధిర్యస్య నాస్తీతి సోఽనన్తః సముదాహృతః'అనియు, "నాన్తం గుణానాం గచ్ఛన్తి తేన అనన్తోఽయముచ్యతే।" అనియు గుణపరిచ్ఛేదరహితుడనియు చెప్పినప్పుడు త్రివిధపరిచ్ఛేదరాహిత్యమును మాత్రము చెప్పుటకు కారణమేమి? అను ఆశంకకు సమాధానము చెప్పుచున్నారు - వస్తుస్వభావతః పరిచ్ఛేదః వస్తు పరిచ్ఛేదః వస్తుపరిచ్ఛేదమనగా- సమాభ్యధికాన్తరవత్ సమమై, అధికమైయున్న వస్తువులను కలిగియుండుట. అది లేకపోవుట సమాభ్యధికరాహిత్యము. "న తత్ సమశ్చ అభ్యధికశ్చ దృశ్యతే"



అని శ్రుతి చెప్పుచున్నది. ఇది సర్వోత్కర్షరూపము. అనగా నిఖిలహేయప్రత్యనీకత్వవిశిష్టసకలకల్యాణగుణ గణుడు అనిచివరగా చెప్పబడినది. ఈ విధముగా అర్థమును చెప్పుకొనినపుడు గుణతోఽపి పరిచ్ఛేదరాహిత్యము వస్తుపరిచ్ఛేదమందు పర్యవసించుటచే త్రివిధపరిచ్ఛేదరహితుడు అని చెప్పబడినది. అందుచేతనే శ్రుతియు నిత్యం విభుం సర్వగతం అని మూడు పరిచ్ఛేదరాహిత్యమును చెప్పినది.

భగవానునికంటే వేరైన చేతనాచేతనవస్తువులు అనేకములున్నపుడు వస్తుపరిచ్ఛేదరహితుడు అని చెప్పుట ఎట్లు కుదురును?

దేశకాలపరిచ్ఛేదమన్నచో పరిమితి. దేశకాలవర్తిత్వమును చెప్పుచున్నది అని తద్రాహిత్యము సర్వదేశసర్వకాలవర్తిత్వమును చెప్పునట్లే వస్తుపరిచ్ఛేదరహితము అన్నచో, సర్వవస్తుప్రకారిత్వము. దీనిచే వస్త్వన్తరము లేదని అర్థము కాదు. పరిమితవస్త్వన్తరప్రకారిత్వము ఘటపటాదులకు సంభవించినను, సర్వవస్తు ప్రకారిత్వమువాటికి సంభవించదు గనుక, వస్తుపరిచ్ఛేదరహితుడు అనుట. 'సర్వగతః', 'పురుష ఏవేదగ్ం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మ', 'జ్యోతీంషి విష్ణుః భువనాని విష్ణుః' అను సామానాధికరణ్యశ్రుతులు సర్వవస్తువులలోను అంతర్యామిగా భగవానుడున్నాడని చెప్పుటచే సర్వవస్తుప్రకారిత్వము సిద్ధించుచున్నది. ఇదియే వస్తుపరిచ్ఛేదరాహిత్యము. 'సర్వాన్తర్యామియగుటచే సర్వవస్తువులకును తాను ప్రకారియై తనకు ప్రకార్యన్తరములేనందున ఫలాని వస్తువువలె అను వస్తుపరిచ్ఛేదము లేకుండయుండుట అని చెప్పబడినది.' అని అభిజ్ఞులు ఈశ్వరప్రకరణమందు కటాక్షించిరి.

ఇక న్యాయసిద్ధాంజనమందు బ్రహ్మమునకు త్రివిధపరిచ్ఛేదరాహిత్యమును నిరూపించు ప్రకరణములో స్వామి దేశికులు ప్రసాదించిన విధమును వ్రాయుచున్నాము.

ప్రశ్న:- జగత్తునకును బ్రహ్మమునకును అత్యన్తభేదమున్నపుడు త్రివిధపరిచ్ఛేదరాహిత్యమును ఉపపాదించుట ఎట్లు కుదురును?

సమాధానము:- దేశకాలపరిచ్ఛేదరాహిత్యము అనగా, దేశకాలపరిచ్ఛేదాభావము. అది సర్వదేశసర్వకాల ములయందును ఉన్నందున సిద్ధించుచున్నది.

వస్తుపరిచ్ఛేదరాహిత్యమునుగురించి వరదనారాయణభట్టారకులు న్యాయసుదర్శనములో "వస్తు పరిచ్ఛేదోనామ ఇయద్గుణకః ఇయద్విభూతిమాన్ ఇత్యేవం విధః। తద్రహితం బ్రహ్మ" (వస్తుపరిచ్ఛేదము అనునది ఇన్ని గుణములుగలవాడు, ఇంతమాత్రము విభూతులుగలవాడు అని పరిమితితో చెప్పుట. తద్రహితం బ్రహ్మ- ఈ విధమైన పరిమితులతో చెప్పుటకు సాధ్యముకాని గుణములను, విభూతులను గలది బ్రహ్మము) అని ప్రసాదించిరి. వస్త్వన్తరభావో వా వస్తుపరిచ్ఛేదః। తద్రహితం బ్రహ్మ(వస్త్వన్తరభావము అనగా వేరువస్తువు లేదు అని చెప్పుటకు లేదు. - వస్త్వన్తరసద్భావము - వేరు వస్తువు ఉన్నది -అని చెప్పుటకు కుదరనిది వస్త్వన్తరరాహిత్యము. అట్లు వేరొక వస్తువు లేనిదే బ్రహ్మము అని చెప్పవచ్చును. అనగా, బ్రహ్మవ్యతిరిక్తమైన సర్వవస్తువులును బ్రహ్మశరీరమేగనుక బ్రహ్మవ్యతిరిక్తమైన వస్తువే లేదు అని తాత్పర్యము. 'యత్రతు సర్వం ఆత్మైవాభూత్' అని బ్రహ్మత్వావిర్భావదశలో 'అయం అసౌనయవతి' అను వ్యవహారము లేదని అర్థము. శ్రీభాష్యకారులు ప్రకృత్యధికరణములో 'బ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరాభావాత్' అని ప్రసాదించియుండుట

**ఇతి వాక్యాత్ ప్రతిష్ఠితేతి, ఉపక్రమేప్యపరమాత్మని పరమాత్మబుద్ధ్యా ఆత్మశబ్దాన్వయః ఇతి నిరవద్యమ్॥ 17**

**॥ఇతి ఆనన్దాద్యధికరణమ్॥ 3-3-4॥**

---

గమనించదగినది.

ఇదే అర్థమును "గుణైః ఇయత్తారాహిత్యాత్ వస్తునా అపరిచ్ఛిన్నత్వంచ అవగమ్యతే' (ఇంతమాత్రము గుణములే అని పరిమితితో చెప్పుట సాధ్యము కాదు గనుక వస్తువుచే అపరిచ్ఛిన్నత్వము తెలియుచున్నది) అని నారాయణార్యులు ప్రసాదించియున్నారు. ఇంతమాత్రము గుణములున్నవి అని పరిచ్ఛేదించి చెప్పుట కుదరనిది వస్త్వపరిచ్ఛేదము అను పక్షమే విశేషమైనది. ఎందులకనగా, పరమ మహత్పరిమాణాశ్రయమై స్వశేషభూతమైన చిదచిద్వస్త్వన్తరశాలియైన బ్రహ్మమునకు వస్త్వన్తరాభావమును మన బుద్ధిలో పెట్టుకొనుట శ్రమముతో కూడినదిగావున ఇయద్గుణఃఅను పక్షమే విశిష్టమైనది అని ప్రసాదించియున్నారు.

అనన్తపదముచే అచేతనబద్ధముక్తవ్యావృత్తి సిద్ధించుటచే సత్యజ్ఞానపదములు వ్యర్థములే కదా అను ఆశంకకు సమాధానము - శిష్యునికి ప్రకృతి, బద్ధ, ముక్త, నిత్య వ్యావృత్తిని తెలుసుకొనవలెనను ఆశ - జిజ్ఞాస కలుగు క్రమమును అనుసరించి, పరిహారము చెప్పబడినది. కనుక తరువాత చెప్పబడిన (ఉత్తర) విశేషణముచే పూర్వము చెప్పబడిన విశేషణములకు వైయర్థ్యశంకకు అవకాశము లేదు.

సత్యాదివాక్యే అనన్తపదేనైవ సర్వపరిచ్ఛేదసిద్ధౌశంకాక్రమేణ వ్యవచ్ఛేదాత్ పూర్వవిశేషణద్వయమ్ (శ్రీ న్యాయసిద్ధాంజనము. )

ఆనందాద్యధికరణము ముగిసినది.

## ॥ కార్యాఖ్యానాధికరణము॥ 3-3-5॥

**సంగతి:-** ఏకాన్తరిత పూర్వాధికరణసంగతిః. అనగా - ఈ అధికరణమునకు ముందరి అధికరణము ఆనందాద్యధికరణము. దానికి ముందరి అధికరణమైన సర్వాభేదాధికరణముతో ఈ అధికరణమునకు సంగతి. పూర్వము ఆరంభింపబడిన ప్రాణవిద్యలో విచారింపబడవలసినదానిని ఇచ్చట విచారించుచున్నారు.

**విషయము:-** ఛాందోగ్యమందును, వాజసనేయకమందును ప్రాణమును జ్యేష్ఠముగా, శ్రేష్ఠముగా ఉపాసించ వలెను అని చెప్పి, ప్రాణమునకు వస్త్రముగా అప్పు-జలము చెప్పబడియున్నది. ఛాందోగ్యములో 'స హోవాచ కిం మే వాసః భవిష్యతి' 'ఆప ఇతి స హోచుః' (ప్రాణము నాకు ఏది వస్త్రముగానుండును? అని ప్రశ్నించగా, ఇంద్రియములు అప్పు-జలమే అని సమాధానమును చెప్పినవి.) తస్మాద్వా ఏతత్ అశిష్యన్తః పురస్తాచ్చ ఉపరిష్టాచ్చ అద్భిః పరిదధతి లమ్భుకో వాసో భవతి అనగ్నో భవతి" (అందుచేతనే భుజించువాడై ముందును, ఉపరిష్టాత్- తరువాతను, జలముచేత వేష్టనము- పరిషేచనము చెప్పబడినది. దానిచే, లంబుకో హవై వాసో భవతి-వాసో లబ్ధవాన్ భవతి-వస్త్రమును పొందినవానిగా నగుచున్నాడు, నగ్నత లేనివాడగుచున్నాడు.) అని చెప్పబడియున్నది.

వాజసనేయకమందు "కింమే వాసః" అని ప్రాణము అడుగగా, వాగాదులు 'ఆపో వాసః' అని చెప్పుచున్నవి - 'తద్విద్వాంసః శ్రోత్రియాః అశిష్యన్త ఆచామన్తి అశిత్వా చ ఆచామన్తి ఏవమేవ తదనం అనగ్నం



## ॥ కార్యాఖ్యానాధికరణమ్॥ 3-3-5 ॥

### ॥సి.సూ.॥ కార్యాఖ్యానాదపూర్వమ్॥ 3-3-18॥

**పూర్వప్రస్తుతప్రాణవిద్యాశేషభూతమిదానీం చిన్త్యతే। ఛాన్దోగ్యవాజసనేయకయోః జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ భవిష్యతీతి। ఆప ఇతి హోచుః। తస్మాద్వా ఏతదశిష్యన్తః పురస్తాచ్చోపరిష్టాచ్చాద్భిః పరిదధతి। లమ్భుకో హ వాసో భవతి। అనగ్నో భవతి" ఇతి। వాజసనేయకే, కిం మే వాసః ఇతి ప్రాణే న పృష్టా వాగాదయః ఊచుః "ఆపో వాసః" ఇతి। "తద్విద్వాంసఃశ్రోత్రియా**

---

కుర్వన్తః మన్యన్తే। తస్మాదేవంవిత్ అశిష్యన్ ఆచామేత్ అశిత్వా చ ఆచామేత్ ఏవమేవ తదనం అనగ్నం కురుతే" - శ్రోత్రియులైన విద్వాంసులు భోజనము చేయుటకు పూర్వమును తరువాతను ఆచమనము చేయుదురు. ఇట్లే తదనం - ఆ ప్రాణమును అనగ్నం - నగ్నముకానిదిగా చేయవలెనని భావింతురు. కనుక భోజనము చేయుటకు పూర్వము తరువాతకూడ ఆచమనము చేసి ప్రాణమును నిర్వాణములేకుండ చేయ వలెను. ఈవిధముగా చేయువారు తత్క్రతున్యాయముచే ఎప్పుడును వస్త్రమున్నవారే అగుదురు.

**సంశయము:-** ఇచ్చట ఆచమనానంతరమును విధించుచున్నదా? లేక జలములను ప్రాణమునకు వస్త్రముగా అనుసంధింపవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** అశిష్యన్ ఆచామేత్, అశిత్వా ఆచామేత్ అని విధి యుండుటచే ప్రాణవిద్యానిష్ఠునికి ఆచమనాంతరమును విధించుటవలె తోచుచున్నది. "కిం మే వాసః" "ఆపో వాసః" అని ఉపక్రమమందు చెప్పియుండుటను పరామర్శించినచో జలములయందు వాసత్వదృష్టి పెట్టవలెను అన్నట్లు తోచుచున్నది. ఈ రెండు పక్షములలో ఏది యుక్తమయినది? అని తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥ సి.సూ.॥ కార్యాఖ్యానాదపూర్వమ్॥ 3-3-18॥

**సూత్రార్థము:-** **అపూర్వం=** (అప్‌లనబడు జలములను ప్రాణమునకు వస్త్రముగా ననుసంధించుకొనుట అను) అప్రాప్తమైన అర్థమే (విధింపబడినది. ప్రాప్తమైన ఆచమనము కాదు) **కార్యాఖ్యానాత్=** అప్రాప్తమైన అర్థమును చెప్పుటయే శాస్త్రమునకు సహజము గనుక.

**పూర్వపక్షము:-** అశిష్యన్ ఆచామేత్, అశిత్వా ఆచామేత్ అని ఆచమనవిషయములో విధిప్రత్యయము ఉన్నప్పటికిని, "ఏతమేవ తదనం అనగ్నం కురుతే' అనునప్పుడు విధిప్రత్యయము లేనందునను, అనగ్నతా-సంకీర్తనస్య- వస్త్రములేనివాడు కాలేడు అనునది కేవలము స్తోత్రము చేయుటయే యగునని చెప్పవలెను. (స్తుత్యర్థతయా న అనుసన్ధానార్థతయా) కనుకను భోజనాంగమైన ఆచమనము స్మృత్యాచారసిద్ధమైనందునను ఈ ఆచామేత్ అని విధించియుండుటచే ప్రాణవిద్యాంగముగా స్మృత్యాచారసిద్ధమైన ఆచమనమునకు వ్యతిరిక్తమగు ఆచమనము ఇచట విధింపబడుచున్నదని గ్రహించవలెను.

అయ్యా! ఈ శ్రుతిలోనే భోజనాంగముగా ఆచమనము విధింపబడుచున్నది. శ్రుతి లేనిచో, స్మృత్యాచారములెట్లు ప్రమాణములగును? స్వామీ! శ్రుత్యంతరములో కర్మలను ఆరంభించునపుడు కర్మాంగముగా ఆచమనమనునది సాధారణముగా విధింపబడియుండుటను గమనించి, భోజనమందుకూడ స్మృత్యాచారములచే ఆచమనము ప్రాప్తమగుచున్నదని భావించవలెను.

అశిష్యన్త ఆచామన్తి; అశిత్వా చాచామన్తి, ఏతమేవ తదనమనగ్నం కుర్వన్తో మన్యన్తే। తస్మాదేవంవిత్ అశిష్యన్ ఆచామేత్, అశిత్వా చాచామేత్। ఏతమేవ తదనమనగ్నం కురుతే" ఇతి।

తత్ర సంశయః – కిమత్ర ఆచమనం విధీయతే, ఉతాపాం ప్రాణవాసస్త్వానుసన్ధానమితి। 'అశిష్యన్ ఆచామేదశిత్వాచాచామేత్' ఇత్యాచమనే విధిప్రత్యయశ్రవణాత్, 'ఏతమేవతదనమనగ్నం కురుతే' ఇతి వేదనే విధిప్రత్యయాభావాత్ అనగ్నతాసఙ్కీర్తనస్య స్తుత్యర్థతయా అన్వయోపపత్తేశ్చ, భోజనాఙ్గస్య ఆచమనస్య స్మృత్యాచారప్రాప్తత్వేన, విధిప్రత్యయబలాత్ ప్రాణవిద్యాఙ్గమాచమనాన్తరం విధీయతే –

ఇతి ప్రాప్తే బ్రూమః– ఆచమనీయానాం అపాం ప్రాణస్య వాసస్త్వానుసన్ధానమేవ(వేహ) అపూర్వమ్–

---

**సిద్ధాంతము:-** ఆచమనము చేయబడిన జలములకే ప్రాణవాసస్త్వానుసంధానమే ఈ ప్రకరణములో అపూర్వము అనగా ఇదివరకు ప్రమాణాంతరములచే ప్రాప్తముకానిది విధింపబడుచున్నది. అనగా, యదిదం కించ ఆస్వభ్యః ఆకీటపతంగేభ్యః తత్ తే అన్నమ్ (ఆయా ప్రాణులు తినునట్టి వస్తువులలో ప్రాణమును వృద్ధిచేయగలవాటిలో ప్రాణాన్నత్వదృష్టి విధింపబడుచున్నది) (అన్నిప్రాణుల అన్నమును తినుట కుదరదు గనుక అచ్చుట ప్రాణదృష్టినే చేయవలెను) దాని తరువాత చెప్పబడిన ఇచ్చుటకూడ ప్రాణవాసస్త్వానుసంధానం అనగా ప్రాణవాసస్త్వదృష్టివిధియే గ్రహింపబడవలెను అని తాత్పర్యము. కార్యాఖ్యానాత్- ప్రమాణాంతరముచే పొందబడని విషయమును విధించుటచేగదా శబ్దమునకు అర్థత్వము సిద్ధించుచున్నదని అర్థము. భాష్యమందు ప్రాణవాసస్త్వమేవ ఇహ అపూర్వమ్ - అప్రాప్తం విధీయతే అప్రాప్త ఆఖ్యానాత్ అని యున్నది. ఇచ్చుట అప్రాప్తాఖ్యానరూపహేతువుతో అప్రాప్తముగా విధింపబడుచున్నదని చెప్పినచో, సాధ్యావిశిష్టత, సాధ్యము, హేతువు రెండును ఒకటే అగుచున్నవి అను దోషము వచ్చును. కనుక అప్రాప్తాఖ్యానాత్ అనుపదమునకు శాస్త్రస్య అర్థవత్త్వం ఇత్యర్థః అని అర్థమును చెప్పియున్నారు.

అయ్యా! అజ్ఞాతమును జ్ఞాపనము చేయుటయే ప్రయోజనము. తెలిసిన విషయమును తెలుపుటలో ప్రయోజనమేమున్నది? ప్రాణవాసస్త్వ అనుసంధానము అప్రాప్తమైనను ఆచమనవిషయమందు విధిప్రత్యయ ముండుటచే రెండవ ఆచమనము అప్రాప్తముగనుక అదియే ఇచ్చుట విధింపబడుచున్నదని ఎందుకు చెప్పకూడదు? అన్నచో, దానికి సమాధానము ఇదిగో - ఉపక్రమమందు అనగా ప్రారంభమున "కిం మే వాసః? ఆపో వాసః, అద్భిః పరిదధతి'' అనియు, చివరగా అనగా ఉపసంహారమందు - ఏవమేవ తదనం అనగ్నం కురుతే'' అనియు చెప్పబడియుండుటచే, అప్పులలో ప్రాణవాసస్త్వదృష్టిని చెయ్యవలెను అని స్పష్ట మగుటచే, భోజనాంగమైన ఆచమనము స్మృత్యాచారప్రాప్తముగనుక ఆ ఆచమనమును అనువదించుచు ఆచమనముచేయబడిన జలములలో - తీర్థమందు - ప్రాణవాసస్త్వానుసంధానము విధింపబడుచున్నదని గ్రహించవలెను. దానిచేతనే ఛాందోగ్యోపనిషత్తులో "తస్మాద్వా ఏతదశిష్యన్తః పురస్తాచ్చ, ఉపరిష్టాచ్చ అద్భిః పరిదధతి''(కనుకనే భోజనమునకు పూర్వము, తరువాతను తీర్థముతో పరిషేచనమును చేయుచున్నారని తీర్థముతో పరిధానమే చెప్పబడియున్నది. ఆచమనము చెప్పబడలేదు.

అయ్యా! అపూర్వమగు ఆచమనము ప్రాణవిద్యానిష్ఠుని విషయములో ఇతఃపూర్వము విధింపబడని ఆచమనాంతరము విధింపబడలేదు అని చెప్పినచో, భోజనాంగతయా ఆచమనము స్మృత్యాచారసిద్ధముగనుక



అప్రాప్తమిహ(ప్తం) విధీయతే, కార్యాఖ్యానాత్ – అప్రాప్తాఖ్యానాత్; అప్రాప్తాఖ్యానే శబ్దస్యార్థవత్త్వాదిత్యర్థః। ఏతదుక్తం భవతి (ఛా)"కిం మే వాసః", (బృ) "ఆపో వాసః" (ఛా) "అద్భిః పరిదధతి" (బృ) "ఏతమేవ తదనమనగ్నం కురుతే" ఇత్యుపక్రమోప-సంహారయోర్వాక్యస్యాపాం ప్రాణవాసోదృష్టిపరత్వప్రతీతేః ఆచమనస్య స్మృత్యాచారప్రాప్తత్వాత్, ఆచమనమనూద్య ఆచమనీయాస్వప్సు ప్రాణవాసస్త్వానుసన్ధానం విధీయతే ఇతి। అత ఏవ ఛాన్దోగ్యే, "తస్మాద్వా ఏతదశిష్యన్తః పురస్తాచ్చోపరిష్టాచ్చ అద్భిః పరిదధి" ఇతి అద్భిః పరిధానమేవోక్తమ్, నాచమనమ్॥ 18॥

॥ఇతి కార్యాఖ్యానాధికరణమ్॥ 5 ॥

## ॥సమానాధికరణమ్॥ 3-3-6 ॥

### ॥ సి.సూ.॥ సమాన ఏవం చా భేదాత్ ॥ 3-3-19 ॥

వాజసనేయకే అగ్నిరహస్యే శాణ్డిల్యవిద్యాఽఽమ్నానతా, "సత్యం బ్రహ్మేత్యుపాసీత । అథ ఖలు క్రతుమయోఽయం

---

ఆచామేత్ అని ఇచ్చుట ఎందుకు విధింపబడుచున్నది?

**సమాధానము:-** స్నాత్వా భుఞ్జీత అన్నపుడు రాగత్వప్రాప్తమైన భోజనవిషయమందు భుంజీత అని విధిప్రత్యయమున్నది. అయినను, అచ్చుటనున్న భోజనవిధిని అప్రాప్తమైన స్నానవిధిపరముగా గ్రహించు చున్నాము. అనగా, స్నానము చేసియే భుజించవలెను అని విధించినట్లు చెప్పబడుచున్నది. అదే విధముగా ఇచ్చుటకూడ పూర్వప్రాప్తమైన ఆచమనవిషయమందేవిధియుండి తరువాతి ఆచమనమందు విధిలేకపోయినను, ఆచమనవిధి చెప్పబడియున్నట్లు అప్రాప్తమైన ప్రాణవాసస్త్వానుసంధానమునందే విధియొక్క తాత్పర్యమని గ్రహించుటయే యుక్తమగును. ఇందుచే శబ్దాంతరాన్వయమందు విరోధమేమియు లేదు. వేరొకచోట అన్వయించుట మీమాంసకులు అంగీకరించిరి. కనుక ఆచామేత్ అని ఆచమనమందు విధిప్రత్యయమున్నను తాత్పర్యము ప్రాణవాసస్త్వమును అనుసంధించుకొనుటకే అని గ్రహించవలెను. 18

## ॥సమానాధికరణము॥ 3-3-6 ॥

**సంగతి:-** వెనుకటి కార్యాఖ్యానాధికరణము ప్రాణవిద్యాశేషముగా ప్రసక్తానుప్రసక్తముగా చెప్పబడినది. అంతకంటె ముందరి అధికరణము ఆనందాద్యధికరణము. అందులో స్వరూపప్రతిపత్త్యన్తర్భూత గుణములైన ఆనందాదులను ఉపసంహారము చేయవలెను. అనగా, అన్నివిద్యలయందును అనుసంధానము చేయవలెనని చెప్పిరి. ఈ అధికరణమందు సత్యసంకల్పత్వాన్తర్భూతమైన వశిత్వాదిగుణములకు ఉప-సంహార్యత్వమును చెప్పుచున్నారు. అనగా, వశిత్వాదిగుణములను ఉపసంహారము చేయవలెననుచున్నారు.

**విషయము:-** వాజసనేయకమందు అగ్నిరహస్యములో (1-10-6)శాండిల్యవిద్య చెప్పబడియున్నది. "సత్యం బ్రహ్మేత్యుపాసీత, అథ ఖలు క్రతమయోఽయం పురుషః'' అని ఆరంభించి, "స ఆత్మానం ఉపాసీత మనోమయం ప్రాణశరీరం భారూపం ఆకాశ ఆత్మానం....సత్యసంకల్పమ్'' అని చెప్పబడియున్నది. అందులో "మనోమయోఽయం పురుష భాస్సత్యః? తస్మిన్ అంతర్హృదయేయథా వ్రీహిర్వా యవో వా। స ఏష సర్వస్య వశీ సర్వస్య ఈశానః అసర్వస్య అధిపతిః సర్వమిదం ప్రశాస్తి యదిదం కించ ఇతి'' (మనోమయః-పరిశుద్ధమైన మనస్సుచే గ్రహింపబడువాడు భారూపుడు. నిర్వికారుడు దేహము నశించినను వికారము లేనివాడు, ఉపాసకుని హృదయ మందు ధాన్యముకంటెను, యవధాన్యముకంటెను, స్వల్పపరిమాణమున్నవాడు. అట్టివాడు అన్నింటికిని నియంత,

**పురుషః" (1-10 - 6) ఇత్యారభ్య, "స ఆత్మానముపాసీత మనోమయం ప్రాణశరీరం భారూపమాకాశాత్మన", "సత్యసఙ్కల్పమ్" ఇతి । తథా తస్మిన్నేవ బృహదారణ్యకే పునరపి శాండిల్యవిద్యాఽఽమ్నాయతే, "మనోమయోఽయం పురుషో భాస్సత్యః తస్మిన్ అంతర్హృదయేయథా వ్రీహిర్వా యవో వా। స ఏష సర్వస్య వశీ సర్వస్య ఈశానః అసర్వస్య అధిపతిః సర్వమిదం ప్రశాస్తి యదిదం కించ ఇతి"(బృ7-6-1) ఇతి। తత్ర సంశయః – కిమత్ర విద్యా భిద్యతే ఉత నేతి। సంయోగచోదనాఖ్యానా మవిశేషేపి వశిత్వాద్యుపాస్యగుణభేదేన రూపభేదాత్ విద్యాభేదః – ఇతి ప్రాప్తే ఉచ్యతే –**

**సమాన ఏవమితి । యథాఽగ్నిరహస్యే మనోమయ–ప్రాణశరీర–భారూప–సత్యసంకల్పత్వగుణగణః శ్రుతః, ఏవం**

---

శేషి, ఇక్కడనున్నవన్నింటిని నియమించుటచే ధరించియుంచువాడు) అని వాజసనేయకము- శతపథబ్రాహ్మణము. దానికి పూర్వభాగము బృహదారణ్యకము. దానికి ముందుభాగము అగ్నిరహస్యము. ఇట్లు వాజసనేయకము, బృహదారణ్యకము రెండును ఒకే శాఖకు చెందినవి. కనుకనే "తస్మిన్నేవ- వాజసనేయకములోనే ఉన్న బృహదారణ్యకే అని అర్థముచెప్పిరి.

**సంశయము:-** వాజసనేయకములోను, బృహదారణ్యకములోను చెప్పబడిన శాండిల్యవిద్యలు వేరు వేరైనవా లేక రెండును ఒకటేనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** వశిత్వాది గుణములు ఒకచోట చెప్పబడియున్నవి. వేరొకచోట చెప్పబడలేదు. కనుక విద్యాభేదమును చెప్పవలెనని తోచుచున్నది. ఇతరగుణములు రెండుచోట్లను చెప్పబడియుండుటచే వశిత్వమును సత్యసంకల్పత్వములో అంతర్గతమని చెప్పి విద్యైక్యమును చెప్పవచ్చుననియు తోచుచున్నది. ఈ రెండు పక్షములలో ఏ పక్షము యుక్తియుక్తము అని నిశ్చయించలేనివారికి సందేహము కలుగుచున్నది.

## ॥ సి.సూ.॥ సమాన ఏవం చాభేదాత్ ॥ 3-3-19 ॥

**సూత్రార్థము:-** **సమానే (సతి)=** (మనోమయత్వము మొదలగు గుణములురెండు శాండిల్యవిద్యల యందును) సమానముగా నున్నపుడు, **ఏవం చ=** బృహదారణ్యక శాండిల్యవిద్యయందును, **అభేదాత్=** (వశిత్వము మొదలగు గుణములు సత్యసంకల్పత్వముకంటె) వేరు కానందున, (రెండు విద్యలును ఒకటే).

**పూర్వపక్షము:-** సంయోగ, చోదన, ఆఖ్య అనునవి ఒక్కటే అయినను వశిత్వము మొదలైన ఉపాస్య గుణములు వేరైనచో - రూపభేదముచే విద్యాభేదము చెప్పవలెను. అనగా, సమిధో యజతి ఇత్యాదులలోవలె, అవిశేషపునఃశ్రవణమున్నచో విద్యాభేదమును అంగీకరించవలెనని తాత్పర్యము. ఈ విషయములో అధ్యేతృ భేదముచే అవిశేషపునఃశ్రవణము, దానిచే విద్యాభేదము లేదని చెప్పుట కుదరదు. శాఖాభేదమున్నచో అధ్యేతృ భేదముచే విద్యైక్యమును చెప్పవచ్చును. ఒకే శాఖలో అధ్యేతృభేదముచే విద్యాభేదమును సామాన్యముగా ఎప్పుడును అంగీకరించుట లేదు. అందుచే విద్యాభేదమును అంగీకరించియే తీరవలెను. వశిత్వాదిగుణములను అధికముగా విధించుటకు తిరిగి చెప్పబడినది - పునఃశ్రవణము అని చెప్పుట కుదరదు. ఇచ్చట గుణమును విధించుచున్న వాక్యమేదియు కానరాదు. అందుచే విద్యాభేదమును అవశ్యము అంగీకరించవలెను.

**సిద్ధాంతము:-** సమానమే. అగ్నిరహస్యములో మనోమయప్రాణశరీరభారూప,సత్యసంకల్పత్వాది గుణగణములు ఏవిధముగ చెప్పబడియున్నవో, అట్లే బృహదారణ్యకములోకూడ మనోమయత్వాదులు



**బృహదారణ్యకేఽపి మనోమయత్వాదికే సమానే సతి అధికస్య వశిత్వాదేశ్చ సత్యసంకల్పత్వగుణాభేదాన్న రూపభేదః । అతో విద్యైక్యమ్॥ 19॥ ॥ఇతి సమానాధికరణమ్॥ 6 ॥**

---

సమానములుగా నుండగా, అనగా ఒకే విధముగా చెప్పబడియుండుటచేత అధికముగా చెప్పబడిన వశిత్వాదులు సత్యసంకల్పత్వములో అంతర్భూతమే గనుక, సత్యసంకల్పత్వమందు అంతర్గతమైయున్నందున (గుణాభేదాత్ న రూపభేదః) రూపభేదము లేదు. కనుక, విద్యైక్యమే యున్నది. అనగా, బృహదారణ్యకములో వశిత్వము అధికముగా చెప్పబడియున్నది. వాజసనేయకములో, బృహదారణ్యకములో చెప్పబడని సత్యసంకల్పత్వము అధికముగా చెప్పబడియున్నది. ఇట్లు రెండును సమానమే. అనగా, వశిత్వము సత్యసంకల్పత్వకార్యమే గనుక - సత్యసంకల్పత్వవివరణమే గనుక, రెండును రెండుస్థలములలోను చెప్పబడియున్నట్లుగనే గ్రహించవలెను. కనుక, వివరణ-వివరణి రూపముగనుక రూపభేదములేదు. కనుక, విద్యాభేదము లేదు అని తాత్పర్యము.

స్వామీ! వశిత్వము సత్యసంకల్పత్వమందు అంతర్గతముగా ఉండవచ్చును. అధిపతిశబ్దముచేత చెప్పబడు శేషిత్వము సత్యసంకల్పత్వధర్మము కానేరదుగదా! కనుక రూపభేదమును చెప్పవలెను.

అయ్యా! సత్యసంకల్పత్వము అనునది సంకల్పించినదానిని సంకల్పించినవిధముగా నెరవేర్చుట గదా! కొన్ని నియమనవిషయములలో చెల్లకపోవుట అనులోటు లేకపోవుటయే శేషిత్వము. ఇతరులకు స్వతంత్ర మైన వస్తువులో ఇతరులకు స్వాతంత్ర్యము లేకపోవచ్చును. ఇచ్చట అట్లుగాక సంకోచములేని ఐశ్వర్యము (ఈశ్వరత్వము - నియమనత్వము) సత్యసంకల్పత్వాంతర్భూతమగుటలో ఆక్షేపమునకు ప్రసక్తియే లేదు.19

**ప్రశ్న:-** ఈ అధికరణములో వశిత్వాదిగుణములు వేరు, సత్యసంకల్పత్వాదులు వేరు. గనుక గుణభేదముచే విద్యాభేదమును పూర్వపక్షముగా చెప్పుటయు, వశిత్వాదులు సత్యసంకల్పత్వాదిగుణాభిన్నములు కనుక విద్యైక్యము అని సిద్ధాంతము చెప్పబడుట యుక్తము గాదు. ఎందుకనగా, మనోమయత్వ, భారూపత్వాది గుణముల ప్రత్యభిజ్ఞచే విద్యైక్యము సిద్ధించునపుడు రెండుచోట్లను ఒక్కొక్కదానిలోను చెప్పబడని గుణములు ఉపసంహారము చేయుఉట వెనుకటి అధికరణన్యాయసిద్ధమే గనుక పూర్వపక్షమును చెప్పు ప్రసక్తి లేనందున గుణాభేదేన, చెప్పబడు సిద్ధాంతముకూడ అనుపపన్నమే. అంతేకాదు, సత్యసంకల్పత్వము, వశిత్వము అనునవి వేరు వేరు గుణములనుటలో సందేహము లేదు. వాటిలో వ్యాప్యవ్యాపకభావమును కల్పించి అభేదమును చెప్పి, గుణోపసంహారమును చెప్పినచో బ్రహ్మగుణములన్నియు పరస్పరము వ్యాప్యవ్యాపకములే. అందుచే అన్ని గుణములను అన్ని విద్యలలోను ఉపసంహారము చేయవలసివచ్చును.

**సమాధానము:-** వశిత్వ,సత్యసంకల్పత్వగుణములు రెండును పరస్పరవిరుద్ధగుణములని పూర్వపక్షి యొక్క అభిప్రాయము. వశిత్వం హి - వశ్యత్వమ్. వశము అనగా ప్రభువుగా నుండుట. లేక వశపడియుండుట - దానినిగలవాడు వశి. "వశౌ జనస్పృహాయత్తతేష్వాయత్తత్వ ప్రభుత్వయోః" అనుచున్నది నిఘంటు. ఇట్లు ఇందులో వశి శబ్దము భక్తపరవశునిగానుండుట, ప్రభువుగానుండుట చెప్పుచున్నది. పూర్వపక్షి భక్తులకు వశమైనవానిగానుండుట అను అర్థముతో ఆక్షేపించుచున్నారు. "ఇమౌ స్మ మునిశార్దూల కింకరౌ సముపాగతౌ" (ఋషిశ్రేష్ఠుడవైన ఓ విశ్వామిత్ర మహర్షీ! దాసులమైన మేము వచ్చితిమి.) అని రామలక్ష్మణులు విశ్వామిత్రునికి కింకరులుగా నుండుటను ప్రమాణముగా తీసుకొనుచున్నారు. కనుక వశిత్వము, సత్యసంకల్పత్వము విరుద్ధ

### ॥సంబంధాధికరణమ్॥ 3-3-7 ॥

### ॥ సి.సూ. ॥ సంబంధాదేవమన్యత్రాపి ॥ 3-3-20 ॥

**బృహదారణ్యకే శ్రూయతే, "సత్యం బ్రహ్మ" (బృ.7-4-1) ఇత్యుపక్రమ్య, "తత్ యత్ సత్యమసౌ స ఆదిత్యో య ఏష**

ధర్మములు. అందుచే వశిత్వము సత్యసంకల్పత్వమునకు అంతర్గతము కానేరదు అని పూర్వపక్షియొక్క అభిప్రాయము. దీనిచే వెనుకటి అధికరణన్యాయముతో గుణోపసంహారము చేయుట కుదరదని ఈ అధికరణము చెప్పబడుచున్నది.

సిద్ధాంతి "జగద్వశే వర్తతే ఇదం కృష్ణస్య సచరాచరమ్" (జంగమస్థావరములతోనున్న ఈ జగత్తు శ్రీకృష్ణుని వశమందు ఉన్నది)అను అర్థముతో- అనగా వశీ అనుపదమునకు ప్రభు అను అర్థముతో- సత్యసంకల్పత్వమందు అంతర్భూతమనుచున్నారు. కనుక, రెండు గుణములకును పరస్పరవిరోధము లేదు అనుచున్నారు. వశునిగానుండుట అను అర్థము చెప్పినను, విరోధము లేదు. సర్వస్యవశిత్వం న సర్వవశ్యత్వమ్. అపి తు వశ్యసర్వవస్తుత్వమ్. ఆశ్రితవశ్యత్వమ్. ఇట్లు సత్యసంకల్పముచేతనే గదా ఆశ్రితవశ్యునిగా నున్నాడు. ఈ రెండువిధములైన అర్థములను "వశిత్వాదేశ్చ సత్యసంకల్పత్వగుణాభేదాత్" అను శ్రీభాష్యశ్రీసూక్తికి తగియున్నదే. ఈ పూర్వపక్షసిద్ధాంతములు భావప్రకాశిక, స్తోత్రరత్నభాష్యములననుసరించి వ్రాయబడినది.

సమానాధికరణము సమాప్తము

## ॥ సంబంధాధికరణము ॥ 3-3-7 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణమందు అగ్నిరహస్యమందున్న శాండిల్యవిద్యయందును, బృహదారణ్యక మందున్నశాండిల్యవిద్యయందును మనోమయత్వాది గుణపూర్ణుడైన బ్రహ్మమే ఉపాస్యము గనుక ఉపసంహారము చేయవలెనని చెప్పబడినది. అదేవిధముగా అక్షి, ఆదిత్యవిద్యయందు చెప్పబడిన వ్యాహృతి- శరీరకుడైన సత్యబ్రహ్మము రెండుచోట్లను ఉపాస్యమగుటచేత విద్యైక్యము అనుటచే రహస్యనామములైన అహః, అహమ్ అనువాటిని అక్షి, ఆదిత్యవిద్యలయందు ఉపసంహారము చేయవలెను అని సంగతి.

**విషయము:-** బృహదారణ్యకములో చెప్పబడియున్న అక్షి, ఆదిత్యవిద్యలలో ఉపాసనాశేషముగా చెప్పబడిన "అహః", "అహమ్" అను రహస్యనామముల ఉపసంహారమును గురించినది. ఇచ్చట విషయ వాక్యమును వ్రాసి దాని అర్థమును వ్రాయుచున్నాము - "తద్యత్సత్యం అసౌ ఆదిత్యఏషః ఏతస్మిన్ మణ్డలే పురుషః యశ్చాయమ్ దక్షిణే అక్షన్ పురుషః..."(బృ.7-4-1). (దీనికి ముందరి బ్రాహ్మణములో సత్యత్వేన హృదయోపాసనను చెప్పిరి. ఇప్పుడు అక్షి ఆదిత్యాంతర్వర్తియైన బ్రహ్మము నిర్వికారరూప(సత్యముగా నుండుటచే) సత్యత్వేన వ్యాహృతిశరీరకత్వేన(సత్యమైనవాడుగను వ్యాహృతిశరీరకుడుగను) ఉపాసనమును చేయవలెను అని చెప్పుచున్నారు. తత్సత్యమని "య ఏషోన్తరాదిత్యే హిరణ్మయ పురుషో దృశ్యతే" "య ఏషోన్తరక్షిణి పురుషో దృశ్యతే" అని ఛాందోగ్యశ్రుతి ప్రసిద్ధము. అక్షన్ అక్షిణీ - కళ్ళలో అని అర్థమును చెప్పి, "య ఏష ఏతస్మిన్ మండలే పురుషః తస్య భూః ఇతి శిరః ఏకం శిరః ఏకం ఏతదక్షరమ్, భువః ఇతి బాహుద్వౌ బాహుత్వే ఏతే అక్షరే సువరితి ప్రతిష్ఠా ద్వే ప్రతిష్ఠే ద్వే ఏతే అక్షరే తస్య ఉపనిషత్ అహః ఇతి హన్తి పాప్మానం జహాతి చ య ఏవం వేద")



**తఏతస్మిన్ మణ్డలే పురుషః యశ్చాయం దక్షిణేऽక్షిన్" ఇత్యుపక్రమ్య, ఆదిత్యమండలేऽక్షిణి చ సత్యస్య బ్రహ్మణో వ్యాహృతిశరీరత్వేనోపాస్యత్వముక్త్వా, "తస్యోపనిషత్ అహరితి" - అధిదైవతమ్, తస్యోపనిషదహమితి" - అధ్యాత్మమ్- ఇతి ద్వే ఉపనిషదౌ - రహస్యనామనీ ఉపాసనశేషతయా ఆమ్నాయేతే। తే కింయథాశ్రుతస్థానవిశేషనియతత్వేన వ్యవస్థితే ఉత ఉభయత్రోభే అనియమేనేతి సంశయే సత్యస్య వ్యాహృతిశరీరస్యై- వోపాస్యస్య బ్రహ్మణో ద్వయోస్థానయోః**

ఆదిత్యమండలంలో నున్న సత్యపురుషునికి భూః అను వ్యాహృతి శిరస్సు. అనగా దానిని శిరస్సుగా ధ్యానము చేయవలెనని అర్థము. శిరస్సు అనునది ఒక్కటియే. కనుక భూః అను ఒక అక్షరమును శిరస్సుగా చెప్పబడినది. భువః అను వ్యాహృతిని సత్యపురుషుని భుజములుగా ధ్యానము చేయవలెను హస్తములు రెండు గనుక భువః అను రెండక్షరములను చేతులుగా ధ్యానము చేయుమని చెప్పబడినది. సువః అనుటచే సత్యపురుషుని శ్రీపాదములుగా ధ్యానము చేయవలెను. సువః అను వ్యాహృతి రెండు అక్షరములను గలదిగా నుండుటచే రెండు శ్రీపాదములుగా ధ్యానము చెప్పబడినది. ఆదిత్యమండలాన్తర్వర్తియైన ఈ పురుషునికి అహః అని రహస్యనామా - సంకేతనామము. ఇట్లు ఆదిత్యమండలాన్తర్వర్తియైన పురుషుని ఎవడు ఉపాసించు చున్నాడో, అతడు పాపమును పోగొట్టుకొనుచున్నాడు. పాపమును విడచుచున్నాడుకూడ. అహః అనగా 'హన్తి' 'జహాతి' అను రెండు రూపములును ఉన్నవి గనుక రెంటిని చెప్పుట అని తాత్పర్యము.

ఈ విధముగా అక్షిరన్తర్వర్తియైన సత్యపురుషుని వ్యాహృతిశరీరకునిగా ఉపాసనము చేయునట్లుగా చెప్పి అక్ష్యంతర్వర్తియైన పురుషునికి "అహమ్" అను రహస్యనామమని చెప్పబడియున్నది.

భాష్యమందున్న "ఉపనిషదౌ" అనగా రహస్యనామములు అని అర్థము.

**సంశయము-** ఈ రహస్యనామములు ఏయే స్థానములలో చెప్పబడియున్నవో వాటియందు మాత్రము అనుసంధానము చేయవలెనా? లేక ఆదిత్య, అక్షి అను రెండుస్థలములలోనున్నా నియమము లేకనే అనుసంధించవలెనా? అని సందేహము.

**సంశయము వచ్చుటకు కారణము:-** ఉపాస్యగుణములు మార్పులేకుండ యుండుటమాత్రమే (అభేదమాత్రము) విద్యాభేదమునకు - విద్యైక్యమునకు కారణము గనుక ఇచ్చట వ్యాహృతిశరీరకునిగా రెండు విద్యలలోను చెప్పబడియుండుటచే విద్యైక్యాత్ ఉపసంహారము చేయవలెనన్నట్లు తోచుచున్నది. స్థానముకూడ ఉపాస్యమందు చేరినదే అన్నచో - అనగా స్థానైక్యమపి అభేదహేతువుగా గలిగినచో వ్యాహృతిశరీరత్వము రెండు చోట్లను చెప్పబడియుండుటచేతను, అక్షి, ఆదిత్యస్థానభేదము ఉన్నది గనుక, విద్యైక్యము చెప్పుట కుదరదు గనుక, విద్యాభేదముచే "అహః', 'అహమ్' అనియు రహస్యనామా ఏయేవిద్యలయందు చెప్పబడియున్నదో, ఆయా విద్యలోమాత్రమే అనుసంధించవలెనని తోచుచున్నది. ఈ రెంటిలో ఏ పక్షము యుక్తియుక్తమైనది అని నిర్ణయించలేనందున సందేహము వచ్చుచున్నది.

### ॥పూ.సూ॥ సమ్బన్ధాదేవ మన్యత్రాపి ॥ 3-3-20 ॥

**సూత్రార్థము:-** **ఏవం**= వెనుక చెప్పిన ప్రకారము, **అన్యత్ర అపి** = వేరు ప్రకరణములో కూడ (అక్షిలోను, ఆదిత్యమండలములోను ఉండే సత్యం అనే ఒకే బ్రహ్మమునకు) **సంబంధాత్**= రెండు స్థలములతో సంబంధము చెప్పబడుటచే (విద్యలు ఒకటే గనుక, రెండు స్థలములలోను చెప్పబడు అహస్, అహం అను

సంబంధాదుపాస్యైక్యేన రూపాభేదాత్ సంయోగాద్యభేదాచ్చ విద్యైక్యాదనియమేనేతి ప్రాప్తమ్। తదిదముచ్యతే – సంబన్ధాదేవమన్యత్రాపీతి। యథా మనోమయత్వాదిగుణవిశిష్టస్యైకత్వాదుపాస్యైక్యేన రూపాభేదాత్ విద్యైక్యాత్ గుణోపసంహారః, ఏవమన్యత్రాక్ష్యాదిత్యసంబంధినో బ్రహ్మణః సత్యస్యైకత్వేన విద్యైక్యాదుభయోరుబయత్రోపసంహారః॥ 20 ॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే –

॥ సి.సూ,॥ న వా విశేషాత్॥ 3-3-21 ॥

న వైతదస్తి- యత్ విద్యైక్యాదుపసంహారః ఇతి। కుతః? విశేషాత్ – ఉపాస్యరూపవిశేషాత్। బ్రహ్మణః ఏకత్వే ప్యేకత్రాదిత్యమండలస్థతయా ఉపాస్యత్వమ్, ఇతరత్రాక్ష్యాధారతయోపాస్యత్వమితి స్థానసంబంధిత్వభేదేన రూపభేదాత్ విద్యాభేదః। నైవం శాండిల్యవిద్యాయాః ఉపాస్యస్థానం భిద్యతే; ఉభయత్ర హృదయాధారత్వేనోపాస్యత్వాత్। అతో వ్యవస్థితే ఇతి ॥ 21॥

॥సి.సూ.॥ దర్శయతి చ॥ 3-3-22 ॥

దర్శయతి చాక్ష్యాధారాదిత్యాధారయోర్గుణానుపసంహారమ, "తస్యైతస్య తదేవ రూపమ్, యదముష్య రూపమ్" (ఛాం.1-7-5) ఇత్యాదినా రూపాద్యతిదేశేన। స్వతో హ్యప్రాప్తౌ అతిదేశేన ప్రాపత్యపేక్షా॥ 22॥

॥ఇతి సంబంధాధికరణమ్॥ 7 ॥

॥ సంభృత్యధికరణమ్॥ 3-3-8 ॥

॥ సి.సూ.॥ సంభృతిద్యువ్యాప్త్యపి చాతః॥ 3-3-23 ॥

తైత్తిరీయకే (-) రాణాయణీయానాం ఖిలేషు చ, "బ్రహ్మ జ్యేష్ఠా వీర్యాసంభృతాని బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివమాతతాన।

---

నామములు రెండుస్థలములలోను కలిపి చెప్పుకొనవలసినవే)

**పూర్వపక్షము:** సత్యమైనవాడును వ్యాహృతిశరీరకుడుగను ఉన్న బ్రహ్మమే రెండు స్థానములలోను - అక్షి, ఆదిత్యస్థానములలో సంబంధముగలదిగా నుండుటచేత రూపైక్యముచే - అనగా ఉపాస్యాకారము ఒక్కటిగనే యున్నందునను, ఫలసంయోగాదులును ఒక్కటిగనే యున్నను, విద్య ఒక్కటే యగుటచే అనియమేన అనుసంధించవలెను. అనగా, గుణోపసంహారము చేయవలెను గనుక "అహః", "అహమ్" అనువాటిని రెండు స్థానములలోను అనుసంధించవలెను. ఈ రహస్యనామములు చెప్పబడిన స్థలములలోనే - విద్యలలోనే అనుసంధించవలెను అను నియమము లేదని తాత్పర్యము.

ఈ సూత్రము పూర్వపక్షసూత్రము. యథా- ఎట్లు రెండు శాండిల్యవిద్యలలోను మనోమయత్వాదులు ఉపాస్యత్వేన సంబంధాత్ విద్యైక్యాత్ గుణోపసంహారము చేయబడినదో, ఏవం-అట్లే అన్యత్రాపి- వ్యాహృతి విద్యలోగూడ వ్యాహృతిశరీరకుడైన బ్రహ్మమునకు ఆదిత్యస్థానమందును, అక్షిస్థానమందును ఉపాస్యతయా సంబంధాత్ (ఉపాస్యునిగ సంబంధముండుటచే) 'అహః', అహమ్' అను నామములకును ఉపసంహారము ప్రాప్తమగుచున్నదని ఈ సూత్రమునకు అర్థము. 20

॥సి.సూ.॥ న వా విశేషాత్ ॥ 3-3-21॥

**సూత్రార్థము:- విశేషాత్ వా=** రూపము వేరైనది గనుకనే, **న** = వెనుకచెప్పిన ప్రకారము గ్రహింపబడుటకు వీలుకాదు.

**సిద్ధాంతము:-** వ్యాహృతిశరీరకత్వేన ఉపాసనమనగా రెండు స్థానములలోను చెప్పబడియుండుట చేత రూపాభేదాత్ విద్యైక్యము. కనుక "అహః", "అహమ్" అనువాటికి రెండు స్థానములలోను ఉపసంహారము చెప్పబడినదనుట "న చైతదస్తి'' - అట్లుసరికాదు. ఎందుకనగా, విశేషముగా ఉపాస్యమైన బ్రహ్మము ఒక్కటే అయినను ఒకవిద్యలో ఆదిత్యమండలమందు ఉన్నదిగా ఉపాస్యమగుచున్నది. మరియొకచోట అక్ష్యాధారతయా - కుడికంటిలోనున్నదిగా ఉపాస్యమగుచున్నది. స్థానసంబంధభేదముచేత రూపభేదము చేత విద్యాభేదము. అనగా, వ్యాహృతిశరీరకునికి ఆదిత్యమండల, దక్షిణాక్షిరూప, స్థానములును ఉపాస్యకోటిలో చేరినవే గనుక ఉపాస్యస్థానభేదముచేత రూపభేదము, అందుచే విద్యాభేదము అని తాత్పర్యము. ఇట్లు శాండిల్యవిద్యలో స్థానభేదము చెప్పబడలేదు. అచ్చట రెండుచోట్లను హృదయమొక్కటే ఉపాసనస్థానముగా చెప్పబడియున్నది. కనుక అచ్చట విద్యైక్యము సిద్ధించినది. 21.



॥ సి.సూ.॥ దర్శయతి చ॥ 3-3-21 ॥

**సూత్రార్థము:- దర్శయతి చ=** (ఈ రెండు విద్యలయందును గుణములకు ఉపసంహారము లేదనుట) శ్రుతికూడ చూపుచున్నది.

తస్య ఏతస్య తదేవరూపమ్ యదముష్య రూపమ్''(ఛాం.1-7-5) అనిచాక్షుషపురుషునికిని, ఆదిత్యమండలపురుషునికిని రూపాద్యతిదేశము చెప్పబడియున్నను, విద్యాభేదమున్నదని సిద్ధించుచున్నది. స్థానభేదమున్నను, విద్యాభేదమున్నదని తెలియుచున్నది. స్థానభేదమున్నను, విద్యైక్యమున్నదన్నచో అతిదేశము లేకనే చాక్షుషపురుషునికిని, ఆదిత్యమండలపురుషునికిని రూపాదులు ప్రాప్తములేగనుక అతిదేశము చేయుట వ్యర్థమగును. కనుక గుణానుపసంహారము - అనగా, ఆయాస్థానములలో చెప్పబడిన నామములు ఆయా స్థానములలో మాత్రమే అనుసంధింపబడవలెను అను నియమమును గ్రహించవలెనని తాత్పర్యము.

॥సంబంధాధికరణము ముగిసినది॥

॥ సంభృత్యధికరణము ॥ 3-3-8 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో స్థానభేదముండుటచే ఉపాస్యములుగా చెప్పబడిన నామములు ఆయా విద్యలయందుమాత్రమే చెప్పబడవలెనను వ్యవస్థ చేయబడినది. అదేవిధముగా అనారభ్యాధీతముగా చెప్పబడిన సంభృత్యాది గుణవిశేషములకును స్థానభేదముచే వ్యవస్థను చేయవలెనని చూపుటకు ఈ అధికరణము ఆరంభింపబడుచున్నదని సంగతి.

**విషయము:-** "బ్రహ్మజ్యేష్ఠా వీర్యాసంభృతాని బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివం ఆదధాన బ్రహ్మభూతానాం ప్రథమో అథజజ్ఞే తేనార్హతి బ్రహ్మణా స్పర్ధితుం కః''ఇతి (రాణాయనీయశాఖశ్రుతి) (బ్రహ్మ-బ్రహ్మముచే, జ్యేష్ఠా- ప్రశస్తమైన, వీర్యా=దేవాసురయుద్ధమందు పరాక్రమము, సంభృతాని= అప్రతిహతమైనదై ధరింపబడినది. జ్యేష్ఠం= బ్రహ్మము, అగ్రే= ముందుగా, దివం= ఆకాశమును, ఆదధాన= వ్యాపించియున్నది, బ్రహ్మము, భూతానాం= ప్రాణివర్గములకు, ప్రథమము=మొదటనే జజ్ఞే=ఉండెను. తేన=అతిశయించిన వీర్యమై దేశకాలవ్యాప్తిశాలియైయున్న ఆ బ్రహ్మముతో, స్పర్ధితుమ్=స్పర్థను కలిగియుండుటకు (యుద్ధము చేయుటకు) కః= ఎవరు సమర్థుడు? అనగా సమర్థుడెవరును లేడు అని అర్థము. ఈ శ్రుతి ఖిలశ్రుతి యన్నచో ముందువెనుకలు లేకుండ చెప్పబడిన శ్రుతి యని గ్రహించవలెను. ఈ శ్రుతిలో బ్రహ్మమునకు

**బ్రహ్మభూతానాం (ఋతస్య బ్రహ్మ)(త్రై) ప్రథమోత జజ్ఞే తేన అర్హతి బ్రహ్మణా స్పర్ధితుం కః" ఇతి బ్రహ్మణి జ్యేష్ఠానాం వీర్యాణాం సంభృతిః ద్యువ్యాప్తిశ్చేత్యాది గుణజాత మామ్నాతమ్। తేషాముపాసనవిశేషమనారభ్యాధీతానాం గుణానాం సర్వాసు విద్యాసూపసంహారే ప్రాప్తే – ఉచ్యతే –**

**సంభృతిద్యువ్యాప్త్యపి – ఇతి। సంభృతిద్యువ్యాప్తోతి సమాహారద్వంద్వత్వాదేకవద్భావః। సంభృత్యాదిక మనారభ్యాధీత**

---

అడ్డులేని వీర్యత్వము, ద్యులోకవ్యాప్తిత్వము, అను రెండు గుణములు చెప్పబడినవి. దీనిని బ్రహ్మస్వరూప-పరముగా తీసుకొనగూడదు. అపరిచ్ఛిన్నమైన బ్రహ్మమును ద్యుపరిచ్ఛిన్నవత్తుగా చెప్పుట కుదరదు. కనుక, ఉపాసనార్థమై ఈ గుణములు చెప్పబడియున్నవని గ్రహించవలెను.

**సంశయము:-** ఈ గుణములు ఒక ఉపాసనమును ఆరంభించి చెప్పు ప్రకరణమందు చెప్పబడక పోవుటచే (అనగా, శాండిల్యవిద్య, దహరవిద్య, ఉపకోసలవిద్య అని చెప్పినట్లు ఒక విద్యను చెప్పి ఆ ప్రకరణ మందు చెప్పుట కాదుగనుక) ఈ గుణములను సర్వవిద్యలయందును అనుసంధించవలెనా లేక కొన్ని విద్యలలోనే అనుసంధించవలెనా? అని సందేహము.

**సంశయము వచ్చుటకు కారణము:-** సర్వవిద్యాన్వయసంభవాఽసంభవాభ్యాం సంశయః - అనగా దహర శాండిల్యవిద్యాదులలో అల్పమైన హృదయపుండరీకవర్తిగా ద్యులోకవ్యాప్తుడైనవానిని అనుసంధించుట కుదరదుగనుక ఇట్టి విద్యలలో కాక వైశ్వానరవిద్యవంటి విద్యలలోనే అనుసంధించవలెనని తోచుచున్నది. శాండిల్యవిద్యలో హృదయాన్తర్వర్తియైన పురుషుని "జ్యాయాన్ పృథివ్యాః' అనియు, హృత్పుండరీకవర్తియైన దహరాకాశమైనవాడనియు "యావాన్ వా అయమ్ ఆకాశః తావాన్ ఏష అంతర్హృదయ ఆకాశః" (దహరాకాశమైన వాడు మన కంటిచే చూడబడు ఆకాశమువలె అంతటను వ్యాపించువాడు) అనియు చెప్పియుండుటను చూచినచో సర్వవిద్యలయందును అనుసంధించవచ్చునన్నట్లు తోచుచున్నది. ఈ పక్షములలో ఏది యుక్తమో నిర్ణయింపశక్యముకానివానికి సందేహము కలుగుచున్నది.

**॥ సి.సూ.॥ సంభృతిద్యువ్యాప్త్యపి చాఽతః॥ 3-3-23॥**

**సూత్రార్థము:- సంభృతిద్యువ్యాప్తి అపి చ=** శ్రేష్ఠమైన వీర్యతను కలిగి యుండుట, ద్యులోకమును వ్యాపించి యుండుట వంటి గుణగణము, **అతః=** వెనుక చెప్పినట్లుగా ఒక సూచింపబడిన స్థానముయొక్క సంబంధము గలదని తెలియుటచే (అట్టి స్థానములలో ఉపాసనమును చెప్పు విద్యలకే సంబంధించినవి)

**పూర్వపక్షము:-** వీర్యత్వ, ద్యులోకవ్యాప్తిత్వాది గుణములను గురిగా గల విద్యలలోనే అనుసంధించ వలెనని చెప్పుటకు ప్రమాణమేదియు లేనందునను, దహర, శాండిల్య విద్యలలో "యావాన్వా అయమాకాశః", "జ్యాయాన్ ఏభ్యః" అని చెప్పబడియుండుటచేతను సర్వవిద్యలయందును ఉపసంహారము చేయవలెను.

**సిద్ధాంతము:-** హృదయాది అల్పదేశావచ్ఛిన్నతయా ఉపాసనమును చెప్పియున్న దహరవిద్య మొదలగువాటిలో చెప్పబడిన ఉపాసనములలో ద్యుపరిచ్ఛిన్నతయా బ్రహ్మమునకు ఉపాసనము సంభవించదు. అనగా, సంభృత్యాదికము అనారభ్యాధీతమైనను దానిచేతనే స్థానభేదముతో కొన్ని ఉపాసనములలోమాత్రమే ఈ గుణములను అనుసంధానము చేయవలెను అని వ్యవస్థను చేయవలెను. అన్ని విద్యలయందును ఉప సంహారము చేయకూడదు.

అనారభ్యాధీతముగా చెప్పబడిన ఈ గుణములకు స్థానవిశేషనియతముగా అనుసంధించవలెనని



**మపి అత ఏవ స్థానభేదాత్ వ్యవస్థాప్యమ్; న సర్వత్రోపసంహర్తవ్యమ్। కథమనారభ్యాధీతానాం స్థానవిశేషనియతత్వమ్? స్వసామర్థ్యాదితి బ్రూమః। ద్యువ్యాప్తిస్తావత్ హృదయాద్యల్పస్థానగోచరాసు విద్యాసు నోపసంహర్తుం శక్యా; సంభృత్యాదయోఽపి తత్సహచారిణస్తత్తుల్యదేశా ఇతి అల్పస్థానవిషయాసు విద్యాస్వనుసంహార్యాః। శాండిల్యదహరాది విద్యాస్వల్పస్థాన విషయాసు, (ఛాం.3-14-3) "జ్యాయాన్ పృథివ్యాః", "యావాన్ వా అయమాకాశస్తాదానేషోన్తర్హృదయ ఆకాశః" (ఛాం.8-1-3) ఇత్యాదయః తత్రతత్రాశక్యోపసంహారాః మనోమయత్వాపహతపాప్మత్వాది విశిష్టస్యోపాస్యస్య మాహాత్మ్యప్రతిపాదనపరాః॥ 23 ॥**

**॥ ఇతి సంభృత్యధికరణమ్॥ 8 ॥**

**॥పురుషవిద్యాధికరణమ్॥ 3-3-9 ॥**

**॥సి.సూ.॥ పురుషవిద్యాయామపి చేతరేషామనామ్నానాత్॥ 3-3-24॥**

**తైత్తిరీయకే పురుషవిద్యాఽఽమ్నాయతే, "తస్యైవ విదుషో యజ్ఞస్యాత్మాయజమానః, శ్రద్ధా పత్నీ, శరీరమిధ్మమ్, ఉరో**

---

దేనివలన చెప్పుచున్నారు? అను ప్రశ్నకు సమాధానము-

ద్యువ్యాప్తియనునది హృదయాద్యల్పస్థానములలో ఉపాసనము చేయునట్లుగా చెప్పబడిన విద్యలలో ఉపసంహారము చేయుట శక్యము గాదు. "హృదయపరిచ్ఛిన్నత్వ ద్యుపరిచ్ఛిన్నత్వయోః విరోధాత్" అని తాత్పర్యము

సంభృతిశ్చ, ద్యువ్యాప్తిశ్చ - తయోః సమాహారః సంభృతిద్యువ్యాప్తిః అని సమాహారద్వంద్వసమాసము చెప్పుటచే ఏకవద్భావము. దీనిచే సంభృతి, ద్యువ్యాప్తి రెండును సన్నియోగశిష్టములై కలసియే యుండును. కనుక సంభృత్యాదులను, వాటితో చేరియున్న ద్యువ్యాప్తిని కూడ ఏయే స్థానములలో (విద్యలలో)చేర్చి అనుసంధించుట సాధ్యమో ఆయా విద్యలలోనే అనుసంధింపవలెను. అల్పస్థానమైన హృదయాదిప్రదేశములలో సంభృత్యాదులను మాత్రము ఉపసంహారము చేయవచ్చుననకూడదు. శాండిల్యవిద్యలోను, దహరవిద్యలోను అల్పస్థానమైన హృదయాంతర్వర్తితయా అనుసంధానము చేయుస్థలములలో "జ్యాయాత్' "యావాన్వా అయమాకాశః" ఇత్యాదులను ఉపసంహారము చేయుట సాధ్యముకాదుగనుక, వాటిని అనుసంధించనవసరము లేదు. శాండిల్యవిద్యలో మనోమయత్వాదిగుణములను, దహరవిద్యలో అపహతపాప్మత్వాదులను మాత్రమే అనుసంధింపవలెను. ఇట్టి ఉపాస్యబ్రహ్మముయొక్క మాహాత్మ్యమును "జ్యాయాన్", "యావాన్ వా అయమాకాశః" అనునవి చెప్పబడుచున్నవి.

సంభృతిః- జ్యేష్ఠ, వీర్య, పూర్ణత్వము; ద్యువ్యాప్తిః- ద్యులోకవ్యాప్తిత్వము, అపి చ- ఈ రెండును, అతః- కాలభేదముచే వ్యవస్థితము అని సూత్రార్థము.

॥ సంభృత్యధికరణము ముగిసినది.

**॥ పురుషవిద్యాధికరణము ॥ 3-3-9 ॥**

ఈ అధికరణసంబంధమున్న ఉపనిషద్భాగములను, వాటి అర్థములనుమొదట వ్రాయుచున్నాము. "తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానః శ్రద్ధాపత్నీ, శరీరం ఇధ్మం, ఉరో వేదిః, లోమాని బర్హిః వేదశ్శిఖా, హృదయం యూపః, కామ ఆజ్యమ్, మన్యుః పశుః, తపో అగ్నిః శమయితా, దక్షిణావాక్ హొతా, ప్రాణ ఉద్గాతా, చక్షురధ్వర్యుః, మనో బ్రహ్మ, శ్రోత్రమగ్నీత్, యావద్ధియతే సా దీక్షా, యదశ్నాతి, యత్పిబతి,తదస్య

**వేదిర్లోమాని బర్హి" (తై.నారా.52) ఇత్యాదికా। ఛాన్దోగ్యేఽపి పురుషవిద్యాఽఽమ్నాయతే, "పురుషో వావ యజ్ఞః। తస్య యాని**

సోమపానం యద్రమతే తదుపసతః, యత్సంచరతి ఉపవిపది ఉత్తిష్ఠతే చ సప్రవర్గ్యః యన్ముఖం తదాహవనీయః యదస్య విజ్ఞానం తజ్జుహోతి, యత్సాయంప్రాతరత్తి తత్సమిధః, యత్సాయంప్రాతర్మధ్యందినమ్ చ తాని సవనాని, యే అహోరాత్రే తే దర్శపూర్ణమాసౌ, యే అర్ధమాసాశ్చ మాసాశ్చ తే చాతుర్మాస్యాని, యే ఋతవః పశుబంధా, యే సంవత్సరాశ్చ పరివత్సరాశ్చ దేహర్గణాః సర్వవేధసం వా ఏతత్సత్రమ్, యన్మరణం తదవబృధః" (వెనుకటి అనువాకములో చెప్పినవిధముగా ఆత్మయను హవిస్సును పరమాత్మయందు చేర్చుట యను యాగమునకు కావలసిన వస్తువులను ఈ అనువాకము చెప్పుచున్నది. తస్యైవం విదుషః - వెనుక చెప్పినట్లు ఆ విద్వాంసుని, యజ్ఞస్య-యజ్ఞముగా రూపణముచేయబడిన న్యాసవిద్యకు - అనగా శరణాగతికి, ఆత్మా-ఆత్మయనునది, యజమానః-యజమానుడు, శ్రద్ధా-ఆస్తిక్యబుద్ధి, పత్నీ- ధర్మపత్ని, శరీరమ్- శరీరము, ఇధ్మమ్-సమిధ, ఉరః-వక్షస్థలము వేదిః-యాగము చేయు స్థానము.(అగ్నికుండము). లోమాని-శరీరమందుగల రోమములు, బర్హిః-పరిస్తరణము, శిఖా-తలమీది జుట్టు. వేదః- దర్భలకట్ట, హృదయము యూపము, యూపస్తంభము కామః-ఆశ, ఆజ్యమ్- నెయ్యి, వన్యుః-కోపము, పశుః- పశువు తెల్లటిమేక, తపః- ఆలోచన అను జ్ఞానము అగ్నిః-నిప్పు, శమయితా-"సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలాన్ ఇతి శాన్తః" అని చెప్పినవిధముగా అన్ని వస్తువులును అనుకూలములుగా నుండుటకు ఉపయోగించుసమస్తము బ్రహ్మాత్మకము అను జ్ఞానము, దక్షిణా-దక్షిణ, వాక్-వాక్కు, హోతా-హోత, ప్రాణః-ప్రాణము, ఉద్గాతా- సామగానము చేయు ఋత్విక్కు, యావద్ధ్రియతే-ఎంతకాలము ప్రాణములను ధరించియున్నదో, సా -అది, దీక్షా-దీక్ష, యదశ్నాతి-దేనిని భుజించునో, యత్పిబతి-దేనిని త్రాగునో, తత్-అది, అస్య- ఈ యాగమునకు సోమపానం-సోమరసమును త్రాగినదగును. యద్రమతే- దేనితో ఆడుచున్నాడు అనునది, తత్ అది, ఉపసత్- ఉపసత్తను యాగము. సంచరతి- నడచు చున్నాడు, ఉపవిశతి-కూర్చొనియున్నాడు, ఉత్తిష్ఠతే-లేచుచున్నాడు అనుట ఏదైతే ఉన్నదో, అది, ప్రవర్గ్యః-ప్రవర్గ్యము అనుయాగము. ముఖం-ముఖమనునది, ఆహవనీయః-ఆహవనీయమను అగ్ని, అస్య యత్ విజ్ఞానమ్-వీని జ్ఞానము ఏదైతే ఉన్నదో, తత్ -దానిని జుహోతి- హోమము చేయుచున్నాడు, సాయం- సాయంకాలమందును, ప్రాతః-ఉదయకాలమందును, అత్తి ఇతి యత్-దేనినితినుచున్నాడందుమో అది, సమిధః-సమిధలు, సాయం ప్రాతః మధ్యం దినంచ- సాయంకాలము, ఉదయము, మధ్యాహ్నముఅనునవి, తాని సవనాని- మూడు సవనములు. యే అహోరాత్రే-పగలు, రాత్రుళ్ళు, తే- అవి, దర్శపూర్ణమాసౌ-దర్శ, పూర్ణమాసములు అను ఇష్టులు. యే-అర్ధమాసాశ్చ, మాసాశ్చ-పక్షములు మాసములు, చాతుర్మాస్యాని- చాతుర్మాస్యము అనుయుగములు, ఋతవః-ఋతువులు, పశుబంధాః-పశుబంధము అనునవి, సంవత్సరాః- సంవత్సరములు, పరివత్సరాః-వర్షముయొక్క అంతర్భాగములు, అహర్గణాః-అహర్గణములనబడునవి, ఏతత్- ఈ సత్రముఅనబడు యాగము సర్వవేధసమ్-సమస్తసంపదను దక్షిణగా గలది. యన్మరణమ్- మరణము, తత్ అవబృధః- అవబృధస్నానమగును అని తైత్తిరీయుపనిషత్తు యొక్క చివరలో న్యాసవిద్య- బ్రహ్మ(పురుష)విద్య చెప్పబడియున్నది. (తై.నారా.52)

ఛాందోగ్యములోకూడ (3-16-1) పురుషవిద్య చెప్పబడియున్నది.

పురుషో వావ యజ్ఞః తస్య యాని చతుర్వింశతి వర్షాణి తత్ ప్రాతస్సవనం చతుర్వింశత్యక్షరా గాయత్రీ-



**చతుర్వింశతివర్షాణి" (ఛాం.3-16-1) ఇత్యాదికా। తత్ర సంశయః – కిమత్ర విద్యాభిద్యతే, ఉత నేతి। పురుషవిద్యేతి నామైక్యాత్ పురుషావయవేషు యజ్ఞావయవకల్పనాసామ్యేన రూపైక్యాత్, తైత్తిరీయకే ఫలసంయోగాశ్రవణాత్, "ప్ర హ షోడశవర్షశతం**

గాయత్రం ప్రాతస్సవనం తతస్య వసవో అన్వాయత్తాః ప్రాణావావ వసవః। ఏతేహీదం సర్వం వాసయన్తి.

(దీర్ఘాయుస్సును ఫలముగా గల పురుషవిద్య ఆరంభింపబడుచున్నది. పురుషోవావయజ్ఞః- పురుషుడు తనయందు యజ్ఞదృష్టిని పెట్టవలెను. తస్య యాని చతుర్వింశతివర్షాణి తత్ప్రాతస్సవనం- నూటపదహారు సంవత్సరములు గల పురుషాయుస్సులో మొదటి ఇరవైనాలుగు సంవత్సరములు ప్రాతస్సవనము. అనగా ఇరవైనాలుగుసంవత్సరములను ప్రాతస్సవనముగా భావించవలెనని తాత్పర్యము. దీనికి కారణము ఇరవైనాలుగు అక్షరములుగలది గాయత్రీమంత్రము. "గాయత్రం ప్రాతస్సవనమ్"అని చెప్పియుండుటచే ఇరువదినాలుగుసంవత్సరములను ప్రాతస్సవనముగా దృష్టిపెట్టమని చెప్పబడుచున్నది. చతుర్వింశతి సంవత్సరములలో ప్రాతస్సవనత్వ అధ్యాసము యుక్తమగును. ప్రసిద్ధమైన యాగములో ప్రాతస్సవనమునకు వసువులు స్వాములు. వారుకూడనుండి రక్షించుచుందురు. ఇచ్చట ప్రసిద్ధవసువులను చెప్పలేదు. "ప్రాణావావ వసవః" అని ప్రాణమును వసువుగ చెప్పుట జరిగినది. ఎందుకనగా, "ఏతేహి ఇదం సర్వం వాసయన్తి" - శరీరము శిథిలము కాకుండ నుండుట ప్రాణాధీనముగా నుండుటచే ప్రాణమును వసవం అని చెప్పిరి.)

పురుషవిద్యానిష్ఠుని ఈ ఇరువదినాలుగవ వయస్సులో జ్వరము మొదలగు రోగములుబాధించునే గాని అతడు తరువాత చెప్పు మంత్రమును చెప్పవలెను. అనగా "ప్రాణా వసవ ఇదం మే ప్రాతస్సవనం మాధ్యందినంసవనం అనుసంధత్తా", "హే ప్రాణములైన వసువులారా! నాకు యజ్ఞరూపమైన ప్రాతస్సవనము నడచుచున్నది. ఇప్పుడు గడచుచున్న ఈ ప్రాతస్సవనము మాధ్యందినసవనముతో విచ్ఛిత్తి - ఆటంకములు లేనిదిగా చేయవలెను. అనగా, నేను రోగములేనివాడుగను, రోగమును పొందకుండనుండునట్లుగను అనుగ్రహించవలెను")అని "తమ్ చేత్ ఏతస్మిన్వయసా " అని మంత్రము.

అథ యాని చతుశ్చత్వారింశత్ వర్షాణి తన్మాధ్యన్దినం సవనమ్. చతుశ్చత్వారింశతక్షరాత్రిష్టుప్. త్రైష్టుపమ్ మాద్యందినం సవనమ్. (ఇరువదినాలుగు సంవత్సరములకు పైన నలుబడినాలుగు సంవత్సరములు మాధ్యందిన సవనము. నలభైనాలుగు అక్షరములుగలది త్రిష్టుప్ అను ఛందస్సు. "త్రైష్టుపమ్ మాధ్యందినం సవనమ్" అని శ్రుతి చెప్పుటచే నలుబదినాలుగు సంవత్సరములను మాధ్యందినసవనముగా చెప్పబడినది. యౌవనవయస్సులో ఇంద్రియములకు శబ్దాదివిషయములలో ప్రావణ్యమును కలిగించుచుండునుగనుక పురుషులను రోదయన్తీతి-కష్టపెట్టుటచే యౌవనకాలమును రుద్రుడు అనుట.ఈ వయస్సులో - అనగా ఇరువదినాలుగుసంవత్సరములకు పైబడి అరువదియెనిమిది వయస్సువరకును రోగాదులు లేకుండ కాపాడవలెను)

అథ అష్టాచత్వారింశద్వర్షాణి తత్ తృతీయసవనమ్. అష్టాచత్వారింశదక్షరా జగతీజాగతం తృతీయ సవనమ్. (అరువదియెనిమిది సంవత్సరములకు పైబడిన నలుబడియెనిమిది సంవత్సరములు (116సంవత్సరముల వయస్సు వరకును) మూడవ సవనము. అరువదియెనిమిది సంవత్సరములకు పైబడి నూటపదునారు సంవత్సరములవరకును (ఆసమాప్తి) ఆయుస్సును ఇచ్చి తృతీయసవనమును విచ్ఛిత్తిలేకుండ చేయవలెను.

**జీవతి" (ఛాం.3-16-7) ఇతి ఛాన్దోగ్యే శ్రుతస్యైవ పురుషవిద్యాఫలత్వాత్ ఫలసంయోగస్యాప్యవిశేషాత్ విద్యైక్యం ఇతి ప్రాప్తే ఉచ్యతే –**

**ఉభయత్ర ఆమ్నాయతోర్విద్యయోః పురుషవిద్యాత్వేఽపి విద్యాభేదోఽస్త్యేవ। కుతః? ఇతరేషామనామ్నానాత్ – ఏకస్యాం**

ఇక

***సంగతి:-*** వెనుకటి అధికరణములో ద్యువ్యాప్తి సన్నిధి సమామ్నాయతమైన - ద్యువ్యాప్తితో చేర్చి చెప్పబడిన సంభృత్యాదిగుణములకు ద్యువ్యాప్తికి ఉచితమైన స్థానమును చెప్పి, ఏకవిద్యాత్వము చెప్పబడినది. అట్లే బ్రహ్మవిద్యాసన్నిధి సమామ్నాతమైన పురుషవిద్య బ్రహ్మవిద్య సన్నిధిలో పఠితముగనుక పురుషవిద్యకిగూడ బ్రహ్మవిద్యాశేషత్వము చెప్పబడుచున్నది.

***విషయము:-*** తైత్తిరీయోపనిషత్తులో "తస్యైవం విదుషోయజ్ఞస్య ఆత్మా యజమానః, శ్రద్ధా పత్నీ" అని ఆరంభించి "యన్మరణం తత్ అవబృధః" అని పురుషవిద్యయనునది చెప్పబడినది. (ఆ విద్వాంసుని యజ్ఞముగా రూపణము చేయబడిన న్యాసవిద్యకు ఆత్మయనునది యజమాని, దైవభక్తి ధర్మపత్ని.... మరణము అవబృధస్నానము. సమాప్తిత్వసామ్యముతో మరణమును అవబృధముగా చెప్పుచున్నదని అర్థము) ఛాందోగ్యమునందును, "పురుషోవావ యజ్ఞః తస్య యాని చతుర్వింశతక్షరాణి"(3-16-1) అని ఆరంభించి, "తన్మరణమేవ అవబృధ" అని పురుషవిద్య చెప్పబడియున్నది. వీటిలో చెప్పబడియున్న పురుషవిద్యను గురించి ఇచ్చట విచారింపబడుచున్నది.

***సంశయము:-*** ఈ రెండు ఉపనిషత్తులలోను చెప్పబడిన పురుషవిద్య ఒకటేనా, లేక వేరువేరైనవా?

***సంశయము వచ్చుటకు కారణము:-*** తైత్తిరీయములో చెప్పబడిన పురుషవిద్యకు బ్రహ్మవిద్యాంగత్వమున్నదని యొకప్పుడు, లేదని మరియొకప్పుడును తోచుటచే సంశయము కలుగుచున్నది.

***॥ సి.సూ ॥ పురుషవిద్యాయామపి చేతరేషామనామ్నానాత్ ॥ 3-3-24॥***

***సూత్రార్థము:-*** **పురుషవిద్యాయాం అపి చ=** పురుషవిద్యలు రెండింటిలోను, (రూపఫలభేదములు ఉండినందున విద్యలు వేరగుచున్నవి). **ఇతరేషాం అనామ్నానాత్=** ఒకశాఖలో చెప్పబడిన గుణములు వేరొక శాఖలో చెప్పబడనందున.

***పూర్వపక్షము:-*** పురుషవిద్య అని పేరు ఒక్కటిగనున్నను, పురుషావయవములో యజ్ఞత్వపరికల్పనము ఒకటిగ నున్నను, రూపము అనగా ఉపాస్యాకారము ఒకటిగనున్నను, తైత్తిరీయములో ఫలసంయోగము చెప్పబడనందునను, ఛాందోగ్యమందు చెప్పబడియున్న "బ్రహ్మషోడశం శతవర్షశతం జీవతి" (నూటపదహారు వత్సరములు ప్రకర్షేణ- గొప్పగా- జీవించుచున్నాడు. ప్రజీవతి అని అన్వయించు కొనవలెను) అను ఫలమునే తైత్తిరీయమందు చెప్పబడిన పురుషవిద్యకును ఫలముగా గ్రహించవలెను గనుక ఫలసంయోగముకూడ ఒకటిగనున్నను, రెండుచోట్లను మరణమును అవబృధముగా చెప్పియుండుటచేతను రెండు స్థలములలోను చెప్పబడిన పురుషవిద్య ఒకటేనని చెప్పవలెను.

స్వామీ! భాష్యమందు "పురుషావయవేషు యజ్ఞత్వకల్పనాత్ రూపైక్యాత్" అని పూర్వపక్షములో చెప్పుట ఎట్లు కుదురును? ఛాందోగ్యములో త్రేధా విభక్తమైన పురుషాయుస్సును గదా సవనముగా చెప్పబడుచున్నది.



**శాఖాయాం ఆమ్నాతానాం గుణానామన్యత్రానామ్నానాత్। తథాహి – "యత్ సాయం ప్రాతర్మధ్యన్దినం చ తాని సవనాని" ఇత్యాదయస్తైత్తిరీయకే ఆమ్నాతాః ఛాన్దోగ్యే సవనత్వేన నామ్నాయన్తే। త్రేధా విభక్తం పురుషాయుషం ఛాన్దోగ్యే సవనత్వేన**

అయ్యా మీరు అడిగిన ప్రశ్న సరియైనదే. ఇచ్చట భాష్యములో చెప్పబడిన పురుషావయవశబ్దము తత్సంబంధిధర్మపరము. అనగా పురుషసంబంధిధర్మములలో యజ్ఞావయవ సామ్యమందుకూడ - అనగా యజ్ఞావయవము ఒక్కటేయైనను, అని అర్థమును చెప్పినచో ఏబాధకమును లేదు. భాష్యమందు "తైత్తిరీయే ఫలసంయోగాశ్రవణాత్" అను వాక్యఖండమునకు (విరోధి ఫలశ్రవణే సతి, సంయోగభేదః స్యాత్) "రెండు పురుషవిద్యలలోను వేరువేరైన ఫలములు చెప్పబడినందున ఫలభేదము చెప్పవలసివచ్చును" అని తాత్పర్యము. తైత్తిరీయమందు ఫలము చెప్పనందున "అనుక్తం అన్యతోగ్రాహ్యమ్" అను న్యాయముచే ఛాందోగ్యమందు చెప్పబడిన ఫలమునే ఇచ్చటకూడ చెప్పుచున్నాము అని అర్థము.

స్వామీ! తైత్తిరీయమందు ఫలము చెప్పబడలేదనుట సరికాదు. పురుషవిద్యను చెప్పిన తరువాత, ఉత్తరతః - పైన బ్రహ్మణో మహిమానమాప్నోతి అని బ్రహ్మప్రాప్తిని ఫలముగా చెప్పబడినదిగదా!

అయ్యా మీరు చేయు ఆక్షేపము యుక్తియుక్తముకాదు. పురుషవిద్యకు బ్రహ్మప్రాప్తిని ఫలముగా చెప్పుట తగునా? అని యోచించుడు. కనుక వెనకటి అనువాకములో చెప్పడిన బ్రహ్మవిద్యకు ఫలముగనే దీనిని గ్రహించవలెను అను అభిప్రాయముచేతనే "ఫలసంయోగాశ్రవణాత్" అని చెప్పితిమి.

***సిద్ధాంతము:-*** రెండు స్థలములలోను చెప్పబడిన విద్యలకు పురుషవిద్య అనిఒకటే పేరు ఉన్నను విద్యాభేదమున్నదనియే చెప్పవలెను. ఎందుకనగా, ఇతరేషాం అనామ్నానాత్ - ఒక శాఖలోచెప్పబడిన గుణములను మరియొక శాఖలో చెప్పబడకపోవుటచే రూపభేదముచేత విద్యాభేదమున్నదని చెప్పవలెను. దీనిని వివరించి చెప్పుదుము. తైత్తిరీయములో "యత్సాయంప్రాతర్మధ్యందినం చ తాని సవనాని" అని చెప్పబడినది, ఛాందోగ్యమందు చెప్పబడలేదు. మూడుగా విభజించి చెప్పబడిన పురుషాయుఃప్రమాణము ఛాందోగ్యములో సవనములుగా కల్పించబడినది. ఛాందోగ్యములో అశిశిషాదులు తినవలెనను కోరిక మొదలైన వాటిని దీక్షగా కల్పించబడినది. తైత్తిరీయములో అట్లు చెప్పబడలేదు. యజమానపత్న్యాది పరికల్పనముకూడ వేరువేరుగా చెప్పబడియున్నవి. కనుక రెండింటికిని రూపభేదముండుటచే విద్యాభేదము సిద్ధించుచున్నది. అదేవిధముగా ఫలములుకూడ వేరువేరుగనే యున్నవి. తైత్తిరీయోపనిషత్తు మొదటి అనువాకములో "బ్రహ్మణే త్వా మహస ఓమిత్యాత్మానం యుంజీత"(బ్రహ్మజ్యోతిస్సులో ఓం అని చెప్పి నీయొక్క ఆత్మను చేర్చగలవు") అని బ్రహ్మవిద్యను చెప్పి దానికి ఫలముగా "బ్రహ్మణో మహిమానమాప్నోతి" అని బ్రహ్మప్రాప్తిని చెప్పినది. ఆ తరువాత "తస్యైవం విదుషః" అని చెప్పబడిన పురుషవిద్య, వెనుకటి అనువాకములో చెప్పబడిన విద్యానిష్ఠుని తచ్ఛబ్దముచే పరామర్శించి, అతనికే పురుషవిదత్వేన యజ్ఞాది పరికల్పనము చెప్పబడినట్లు తెలియుచున్నది. కనుక బ్రహ్మవిద్యాంగముగనుక 'ఫలవత్సన్నిధౌ అఫలం, తదంగం' అను న్యాయముచే బ్రహ్మప్రాప్తియే పురుషవిద్యకు ఫలమని తెలియుచున్నది. (రెండు విషయములనుచెప్పి ఒకదానికిమాత్రము ఫలమును చెప్పి రెండవదానికి ఫలమును చెప్పకపోయినచో ఫలము చెప్పబడనిదానిని చెప్పబడినదానికి అంగముగా గ్రహించవలెనని నిర్ణయింపబడినది.) పురుషవిద్యకు బ్రహ్మప్రాప్తిని ఫలముగా చెప్పుట కుదరదు గనుక

**కల్ప్యతే। ఛాన్దోగ్యేశ్రుతానామశిశిషాదీనాం దీక్షాదిత్వకల్పనం తైత్తిరీయకే న కృతమ్; యజమానపత్న్యాది పరికల్పనం చాన్యథా । అతో రూపముభయత్ర భిద్యతే – తథా ఫలసంయోగోపి భిద్యతే; తైత్తిరీయకే హి పూర్వానువాకే, బ్రహ్మణే త్వా మహస ఓమిత్యాత్మానం యుఞ్జీత" ఇతి బ్రహ్మవిద్యామభిధాయ తత్ఫలత్వేన, "బ్రహ్మణో మహిమానమాప్నోతి" ఇత్యుక్త్వా, 'తస్యైవం విదుషః' ఇత్యాదినా ఆమ్నాతా పురుషవిద్యాప్యైవ బ్రహ్మవిదుషో యజ్ఞత్వకల్పనమితి గమ్యతే। అతో బ్రహ్మవిద్యాఙ్గత్వాత్**

---

పూర్వానువాకములో చెప్పబడిన బ్రహ్మవిద్యయొక్క ఫలము ఇచ్చట చెప్పబడినట్లు వెనుకనే చెప్పబడినది.

అయ్యా! వెనుకటి అనువాకమందును 'బ్రహ్మణో మహిమానమాప్నోతి' అని బ్రహ్మప్రాప్తి బ్రహ్మవిద్యాఫలముగా చెప్పబడియున్నది. ఉత్తరానువాకములోకూడ 'బ్రహ్మణో మహిమానమాప్నోతి' అని బ్రహ్మప్రాప్తి అనేది ఫలముగా చెప్పబడియున్నది. దీనిని, పూర్వానువాకములో చెప్పబడిన బ్రహ్మవిద్యకు ఫలముగా చెప్పినచో పునరుక్తియే గదా! చెప్పినదే మరల చెప్పుట గదా!

అయ్యా! అట్లుకాదు. ముందరి అనువాకమందు చెప్పబడిన బ్రహ్మప్రాప్తిని "స్వర్గకామో యజేత" అనునప్పుడు స్వర్గకామపదము అధికారివిశేషణమైనట్లు ఇచ్చట కూడ అధికారివిశేషముగనే గ్రహించవలెను. అనగా బ్రహ్మప్రాప్తికామః ఏవం కుర్యాత్ (బ్రహ్మమును పొందగోరువాడు ఈవిధముగా చేయవలెను) అని అర్థము. తరువాతి అనువాకములో బ్రహ్మవిద్యాంగభూతమైన పురుషవిద్యలో పురుషావయవములలో యజ్ఞపరికల్పనమును చెప్పి, ఈ విధముగా అంగముతోబాటునిర్వర్తింపబడిన బ్రహ్మవిద్యకు ఫలము బ్రహ్మప్రాప్తి అని 'బ్రహ్మణో మహిమానమాప్నోతి' అని పూర్తిచేయుచున్నారు.

ఛాందోగ్యములో పురుషవిద్య ఆయుఃప్రాప్తిని ఫలముగా గలది అని చెప్పబడినది. కనుక - రూపఫల సంయోగభేదముండుటచే ఉపాస్యాకారము, ఫలము, వేరువేరుగా నుండి విద్యాభేదము సిద్ధించు చున్నది. అందుచే ఒకచోట చెప్పబడిన గుణములను వేరొకచోట ఉపసంహారము చేయవలసిన అవసరము లేదు.

శ్రీభాష్యకారసిద్ధాంతమును అనుసరించి, రెండు పురుషవిద్యావిషయములుగా చేయబడిన రెండు సిద్ధాంతములను ఇక వ్రాయుచున్నాము -

కొంతమంది మేధావులు న్యాసవిద్యానిష్ఠుడైన పురుషునివిషయములో యజ్ఞదృష్టిని కలిగియుండవలెనని విధింపబడలేదు అనుచున్నారు. ఎందులకనగా, 'తస్యైవం విదుషో' అని ఆరంభమగు ఈ అనువాకములో 'యే అర్ధమాసాశ్చ మాసాశ్చ తే చాతుర్మాస్యాని యే ఋతవః తే పశుబంధాః యే సంవత్సరాశ్చపరివత్సరాశ్చ దేహర్గణాః' అని యజ్ఞమందు అంగముకాని చాతుర్మాస్యపశుబంధ అహీనము మొదలగు నానావిధములైన వస్తువులను (అంగములను చెప్పుచున్నసందర్భములో)అంగిలనుకూడ చెప్పియుండుట కుదరనిది. కనుక, యజ్ఞమునకు అంగములుకానివాటిని, (అంగిని) కలిపి చెప్పుటచేవిద్యవలె కనబడుచున్న ఈ శ్రుతి ముందరి అనువాకపు చివరన 'బ్రహ్మణే త్వామహస ఓమితి ఆత్మానం యుఞ్జీత' అని ఆరంభించబడిన న్యాసవిద్య, దానిని అనుష్ఠించుచున్న పురుషుడు ఇతరవిద్యలకు అంగముగా అనుష్ఠించవలసినఅంగములను అపేక్షించ కుండనే ఫలమును ఇచ్చునది అని సూచించి అంగసాధ్యవిద్యాంతరములను అపేక్షించి గొప్పది అని తెలుపు చున్నందున స్తుతిపరము (విధిపరము కాదు) అని చెప్పుటయే ఉచితమగును అనుచున్నారు.

మరికొంతమంది శ్రుతి అంగియైన కొన్నింటిని అంగములతో చేర్చిచెప్పుటను గురించి విచారించుటకు



**బ్రహ్మప్రాప్తిరేవాత్ర ఫలమ్ । "ఫలవత్సంనిధావఫలం తదఙ్గమ్" ఇతి న్యాయాత్ తైత్తిరీయకామ్నాతా పురుషవిద్యా బ్రహ్మవిద్యాఙ్గమితి గమ్యతే। ఛాన్దోగ్యేతు ఆయుఃప్రాప్తిఫలా పురుషవిద్యేత్యుక్తమ్। అతో రూపసంయోగయోర్భేదాత్ విద్యాభేద ఇత్యేకత్రామ్నాతానాం గుణానామితరత్రానుపసంహారః ॥ 24॥**

**॥ఇతి పురుషవిద్యాధికరణమ్॥ 9 ॥**

## ॥ వేధాద్యధికరణమ్ ॥ 3-3-10 ॥

### ॥సి.సూ॥ వేధాద్యర్థభేదాత్ ॥ 3-3-25 ॥

**ఆథర్వణికా ఉపనిషదారమ్భే, "శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య" ఇత్యాదీన్ మన్త్రాన్ అధీయతే । సామగాశ్చ**

---

మనమెవరము? మనకేమి యధికారమున్నది? కనుక అట్లుకూడ ఒక యాగము ఉన్నదనియే గ్రహించవలెను అనుచున్నారు.

ఈ రెండు పక్షములను భాష్యకారుల సిద్ధాంతమునకు తగినవే. మొదటి పక్షములో న్యాసవిద్య స్తుతిపరమగుటచేతను, విద్యాత్వాభావముచేతను రెండింటికిని ఐక్యము లేదు అనుచున్నారు. రెండవ పక్షములో రూపభేదముచేత విద్యాభేదమును చెప్పుచున్నారు. ఈ పక్షములలో మొదటిపక్షమే యుక్తియుక్తముగానుండుటచే ఆ పక్షమే గ్రహింపతగినదని చింతామణిలో కుమారదేశికులు నుడివినారు.

ప్రశ్న- రెండు పురుషవిద్యలకును రూపభేదము ఫలభేదము సుస్పష్టముగా నున్నపుడు పురుషవిద్య అను నామమాత్రసామ్యముతో భేదాభేదచింతను చేసి రెండును ఒకేవిద్య అని హఠముతో, బలాత్కారముగా పూర్వపక్షమును బలపరచుట యుక్తము కాదు. కనుక ఈ అధికరణమును ఆరంభించుటకు ప్రసక్తియే లేదు.

సమాధానము- తైత్తిరీయమందు రెండు విద్యలు చెప్పబడియున్నవి. "బ్రహ్మణే త్వా మహస ఓమితి ఆత్మానం యుఞ్జీత" అని ముందరి అనువాకములో చెప్పబడిన న్యాసవిద్య ఒకటి. మరియొకటి తస్యైవం విదుషః అని ఆరంభమై చెప్పబడిన పురుషవిద్య. ఈ పురుషవిద్య ముందరి అనువాకమందు చెప్పబడిన న్యాసవిద్యాశేషభూతము. కనుక బ్రహ్మవిద్యాఫలమైన బ్రహ్మప్రాప్తి (అంగిఫలము) పురుషవిద్యకు (అంగమునకు) తైత్తిరీయములో చెప్పబడినది. అందుచే తైత్తిరీయమందు చెప్పబడిన న్యాసవిద్యకు శేషభూతమైనది ఈ పురుషవిద్య అని నిర్ణయించుటకే ఈ అధికరణము ఆరంభింపబడినది.

ఛాందోగ్యములో చెప్పబడిన పురుషవిద్య యనునది బ్రహ్మవిద్యకు అంగముకాదు. ఆయుఃప్రాప్తిని ఫలముగా గల స్వతంత్రమైన విద్య. కనుక రెండింటికిని భేదము సిద్ధించుచున్నది అని దేశికులు అధికరణసారావళిలో ప్రసాదించిరి.

పురుషవిద్యాధికరణము సమాప్తము.

## ॥ వేధాద్యధికరణము ॥ 3-3-10 ॥

***సంగతి:-*** బ్రహ్మవిద్యాసన్నిధిలో చెప్పబడినపురుషవిద్యకు బ్రహ్మవిద్యాంగత్వము వెనుకటి అధికరణములో చెప్పబడినది. అదేవిధముగా, 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అని బ్రహ్మవిద్యాసన్నిధిసమామ్నాతమైన 'శంనో మిత్రః' ఇత్యాది మంత్రములకును, బ్రహ్మవిద్యాంగత్వము రావచ్చును అని ఆశంకించి దానిని ఈ అధికరణములో పరిహరించుచున్నారు.

రహస్యబ్రాహ్మణారమ్భే, “దేవ సవితః ప్రసువ యజ్ఞం ప్రసువ” ఇత్యాద్యామనన్తి। కాఠకాస్తైత్తిరీయాశ్చ “శంనో మిత్ర శ్శం వరుణః” ఇత్యాదికమ్। శాట్యాయనినశ్చ, “శ్వేతాశ్వో హరినీలోసి” ఇత్యాదికమ్। ఐతరేయిణస్తు మహావ్రతబ్రాహ్మణమధీయతే, “ఇంద్రో హవై వృత్రం హత్వా మహానభవత్” ఇత్యాదిః, కౌషీతకినోఽపి మహావ్రతబ్రాహ్మణమేవ “ప్రజాపతిర్వై సంవత్సరః। తస్యైష ఆత్మా యన్మహావ్రతమ్” ఇతి। వాజసనేయినస్తు ప్రవర్గ్యబ్రాహ్మణమ్, “దేవా హవౌ సత్రం నిషేదుః” ఇత్యాది।

తత్ర సంశయః– కిముపనిషదారమ్భేషు అవధీతాః “శుక్రం ప్రవిధ్య”, “శంనో మిత్రః” ఇత్యాదయో మన్త్రాః ప్రవర్గ్యాదీని చ కర్మాణి, విద్యాఙ్గం ఉత నేతి। కిం యుక్తమ్? విద్యాఙ్గమితి। కుతః? సంనిధిసమామ్నానాత్ విద్యాంగత్వప్రతీతేః। యద్యపి. “శుక్రం ప్రవిధ్య” ఇత్యాదీనాం మన్త్రాణాం ప్రవర్గ్యాదేశ్చ కర్మణః శ్రుతిలింగవాక్యైర్బలవద్భిర్యథాయథం కర్మసు వినియోగో

---

**విషయము:-** ఆధర్వణికులు ఉపనిషత్తును చెప్పుటకు ఆరంభించునపుడు ‘శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య’ అను మంత్రమును చెప్పుదురు. సామవేదగాయకులు రహస్యామ్నాయమును పఠించుటకు ముందు ‘దేవ సవితః ప్రసువ యజ్ఞం ప్రసువ’ అను మంత్రమును చెప్పుదురు. కాఠకులు, తైత్తిరీయులు ‘శంనో మిత్ర శ్శం వరుణః’ అను మంత్రమును చెప్పుదురు. శాట్యాయనీయులు ‘శ్వేతాశ్వో హరినీలోసి’అను మంత్రమును చెప్పుదురు. ఐతరేయులు మహావ్రతబ్రాహ్మణమును పఠించుటకు ముందుగా ‘ఇంద్రో హవై వృత్రం హత్వా మహానభవత్’ మొదలైన మంత్రములను చెప్పుదురు. కౌషీతకియులు మహావ్రత-బ్రాహ్మణమును పఠించుటకు ముందుగా ‘ప్రజాపతిర్వై సంవత్సరః। తస్యైష ఆత్మా యన్మహావ్రతమ్’అను మంత్రమును చెప్పుదురు. వాజసనేయులు ప్రవర్గ్యబ్రాహ్మణమును పఠించుటకు ముందుగా ‘దేవా హవౌ సత్రం నిషేదుః’ అను మంత్రమును చెప్పుదురు.

**సంశయము:-** ఉపనిషదారంభమున పఠించు ‘శుక్రం ప్రవిధ్య’, ‘శంనో మిత్రః’ ఇత్యాది మంత్రములు, మహావ్రతము, ప్రవర్గ్యాది కర్మలు విద్యాంగములా? కావా?

**సంశయము వచ్చుటకు కారణము:-** శ్రుతి,లింగ,వాక్యములను చూచినచో అభిచారాదికర్మలలో మాత్రమే ‘శుక్రం ప్రవిధ్య’ ఇత్యాది మంత్రముల కుపయోగమని తోచుచున్నది. బ్రహ్మవిద్యాప్రకరణములో ఉపనిషత్తులలో చెప్పబడియున్నందున విద్యాంగముగా చెప్పవచ్చును అనియు తోచుచున్నది. ఈ పక్షములలో ఏది యుక్తియుక్తమైన పక్షము అని నిర్ణయించలేనివారికి సంశయము కలుగుచున్నది. ప్రవర్గ్యాది కర్మలు కర్మాంగములుగనుక విద్యాంగమా? అని సందేహించుటకు కారణము లేకపోయినను, తలెత్తినందుకు ఆపాతతః సందేహించుచున్నట్లు చెప్పవలెను.

### ॥సి.సూ.॥ వేధాద్యర్థభేదాత్ ॥ 3-3-20 ॥

**సూత్రార్థము:** ***వేధాద్యర్థభేదాత్***= “శుక్రం ప్రవిధ్య” మొదలైన మంత్రములలోవలె (శంనో మిత్రః’ వంటి మంత్రములలోకూడ) వేరు అర్థము కనబడుటచేత (అవి కూడ విద్యకు అంగములు కావు)

**పూర్వపక్షము:-** విద్యాప్రకరణమందు చెప్పబడినందున విద్యాంగము అనియే చెప్పవలెను. యద్యపి ‘శుక్రం ప్రవిధ్య’ ఇత్యాది మంత్రములకును ప్రవర్గ్యము మొదలైన కర్మలకును ప్రకరణముకంటె బలీయమైన శ్రుతిలింగవాక్యములచే కర్మలయందే వినియోగమని తెలియుచున్నది. అయినను, ‘శంనో మిత్రః’, ‘సహనా-వవతు’, ఇత్యాది మంత్రములకు అన్యత్ర- కర్మలయందు వినియోగము లేనందునను, విద్యాప్రకరణమందు చెప్పబడియుండుటచేతను విద్యాంగము అనునది అంగీకరించియే తీరవలెను గనుక అన్ని విద్యలయందును



ఽవగమ్యతే. తథాఽపి “శంనో మిత్రః”, “సహనా వవతు” ఇత్యాదేర్మన్త్రస్థాన్యత్ర వినియోగాభావాత్ విద్యాధికారాచ్చ విద్యాఙ్గత్వమవర్జనీయమితి సర్వాసు విద్యాసు ఇమే మన్త్రాః ఉపసంహర్తవ్యాః–

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే– వేధాద్యర్థభేదాత్। “శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య”, “ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి”, ‘ఋతమవాదిషమ్ సత్యమవాదిషమ్’.... “తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై” ఇత్యాదిభిర్లింగైరభిచారాధ్యయనాదిష్వేషాం వినియోగావగమాన్న విద్యాంగత్వమ్। ఏతదుక్తం భవతి – యథా ‘హృదయం ప్రవిధ్య’ ఇత్యాదిమంత్రసామర్థ్యాత్ “శుక్రం ప్రవిధ్య’ ఇత్యాదీనామభిచారాదిశేషత్వమవగమ్యతే, ఏవమేవ ‘ఋతం వదిష్యామి’ ‘తేజస్వినావధీతమస్తు’ ఇత్యాదిమంత్ర సామర్థ్యాదేవ

---

ఈ మంత్రములను ఉపసంహారము చేయవలెను.

**సిద్ధాంతము:-** ‘వేధాద్యర్థభేదాత్’, ‘శుక్రం ప్రవిధ్య’, ‘హృదయం ప్రవిధ్య’, ‘ఋతం వదిష్యామి’, ‘సత్యం వదిష్యామి’, ‘ఋతమవాదిషమ్ సత్యమవాదిషమ్’, ‘తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై’ ఇత్యాది లింగములచే అభిచారఅధ్యయనాదులలో వీటికి వినియోగమనునది ఉన్నట్టు తెలియుటచే విద్యాంగముగా చెప్పుట కుదరదు. అనగా, ‘శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య సర్వం ప్రవిధ్య ధమనీః ప్రవిధ్య శిరోప్రవిమృజ్య ధృతా ధృతా విక్రుద్ధ’ (ఈ మంత్రము అభిచారకర్మలలో దేవతను ప్రార్థించునదగును. హే దేవతా! నాయొక్క శత్రువుయొక్క శుక్రం - తేజిష్ఠమైనఅంగమును ప్రవిధ్య - విదారయ-బ్రద్దలు చేయుము. హృదయమును కూడ బ్రద్దలుచేయుము. ధమనీః- ధమనులనబడు రక్తనాళములలోకి పోయి బ్రద్దలు చేయుము. ఈ విధముగా నాయొక్క శత్రువు మూడుమూడుముక్కలగునట్లు బ్రద్దలై నాశమును పొందవలెను.)అని అభిచారకర్మలో ఈ మంత్రము చెప్పబడుచున్నది.

‘శంనో మిత్రః శం వరుణః శం నో భవతు అర్యమా। శం న ఇంద్రో బృహస్పతిః। శంనో విష్ణురురుక్రమః నమో బ్రహ్మణే నమస్తే వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి। ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి....ఓం శాన్తిః శాన్తిః శాన్తిః’ (సూర్యుడు, వరుణుడు, అర్యమా(ఆదిత్యులలో ఒకడు), ఇంద్రుడు బృహస్పతిలోకములను కొలిచిన విష్ణువు అనువారు అధ్యయనముచేయుచున్న మాకు సుఖమును ఇచ్చుగాక).

‘సహ నౌ అవతు। సహ నౌ భునక్తు। సహ వీర్యం కరవావహై తేజస్వినౌ అధీతమస్తు మావిద్విషావహై । ఓం శాన్తిః శాన్తిః శాన్తిః’ (నౌ- శిష్య ఆచార్యులమగు మనము ఇద్దరమును సహ - ఏకకాలమందు అవతు- బ్రహ్మవిద్య రక్షించుగాక. సహ నౌ భునక్తు - మనలను పరమాత్మను అనుభవించునట్లు చేయుగాక. సహవీర్యం కరవావహై- బ్రహ్మవిద్యకు తగిన కార్యమును అనగా వేగముగా ఫలమునుఇయ్యగల సామర&థ్యముతో చేయుదుము గాక. తేజస్వి నౌ అవధీతమస్తు - మనచే చేయబడుచున్న వేదాధ్యయనమును తేజస్వీ- ఫలమునిచ్చు సామర్థ్యముగలది అస్తు -అగుగాక. మా విద్విషావహై - మనము ఒకరితోనొకరు ద్వేషమును పొందకుండునట్లు అగుదుము గాక. బ్రహ్మవిద్యకురాగల విఘ్నములకు శాంతిః-అంతము కలిగినదగుగాక) అని అధ్యయనాంగముగా ఈ మంత్రములను చెప్పబడియున్నవి.

ఇట్లు శుక్రం ప్రవిధ్య అను మంత్రము అభిచారకర్మలలో ప్రయోగింపబడును. శంనో మిత్రః అను మంత్రము అధ్యయనాంగముగా విధింపబడియుండుటచే వీటిని విద్యాంగములుగా చెప్పకూడదని తాత్పర్యము.

స్వాధ్యాయ శేషత్వం "శంనో మిత్రః" ఇత్యాదిమంత్రణామవగమ్యతే అతో న తేషాం విద్యాంగత్వం ఇతి ॥ "శుక్రం ప్రవిధ్య" ఇత్యాదీనాం ప్రవర్గ్యాది బ్రాహ్మణానాం చేహ పాఠో దివాకీర్త్యత్వారణ్యేనువాక్యత్వకృతః ॥25 ॥

॥ ఇతి వేధాద్యధికరణమ్ ॥ 10 ॥

## ॥ హాన్యధికరణమ్ ॥ 3-3-11 ॥

॥సి.సూ.॥ హానౌ తూపాయనశబ్దశేషత్వాత్ కుశాచ్ఛన్దస్స్తుత్యుపగానవత్ తదుక్తమ్ ॥ 3-3-26 ॥

ఛన్దోగా ఆమనన్తి – "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య। ధూత్వా శరీర

---

అయ్యా! వెనుక చెప్పబడిన 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాది మంత్రములు బ్రహ్మవిద్యకు అంగముకాదు అని స్పష్టముగా తెలియునపుడు సూత్రమందు "వేధాద్యర్థభేదాత్" అని ఎందుకు చెప్పుచున్నారు? అన్నచో ఏతదుక్తం భవతి - ఇది దృష్టాంతముగా చెప్పబడినది. 'హృదయం ప్రవిధ్య' ఇత్యాదిమంత్రసామర్థ్యముచేత 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాది మంత్రములకు అభిచారయాగశేషత్వము కనబడుచున్నది గనుక అభిచార-కర్మాంగత్వము ఎట్లు తెలియుచున్నదో, అట్లే 'ఋతం వదిష్యామి', 'తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై' ఇత్యాది మంత్రసామర్థ్యముచేత 'శంనో మిత్రః' ఇత్యాది మంత్రములు వేదాధ్యయనశేషమని తెలియవచ్చుచున్నది. అందుచే అవి విద్యాంగములు కావు. కనుక, 'శంనో మిత్రః' ఇత్యాది మంత్రములే ఈ అధికరణమునకు విషయము. 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాదులును ప్రవర్గ్యాది బ్రాహ్మణములును ఇచ్చట -అనగా ఉపనిషత్తులలో చెప్పబడుటకు కారణము పగలే అనుసంధించబడవలసినవి, అరణ్యములో అనుసంధింపబడవలసినవి అని తెల్పుటకే.

స్వామీ! అరణ్యములలో అనుసంధించబడవలెను అనుట రహస్యముగా నుండటకు గనుక అది విద్యాసంబంధిగనుక విద్యాంగత్వము వాటికి సిద్ధించుచున్నది.

అయ్యా అట్లు చెప్పుట యుక్తము కాదు. అడవులలో అనుసంధింపబడవలెను అని చెప్పుటకు కారణము అనుపనీతులు- ఉపనయనము కానివారు, స్త్రీలు, వినకూడదని చెప్పుటకే తప్ప దృష్టాంతము కాదు. 'ఏతదారణ్యకమ్ సర్వం నావ్రతీ శ్రోతుమర్హతి' అని ప్రమాణము చెప్పుచున్నది. 25.

॥ వేధాద్యధికరణము ముగిసినది ॥

## ॥ హాన్యధికరణము ॥3-3-11 ॥

***సంగతి:-*** బ్రహ్మవిద్యాప్రకరణమందు చెప్పబడిన "శుక్రం ప్రవిధ్య" ఇత్యాదిమంత్రములకు లింగబలముచే అభిచారాదియాగాంగత్వమే యున్నది. బ్రహ్మవిద్యాంగత్వము లభించదు అని వెనుకటి అధికరణములో నిర్ణయింపబడినది. ఈ అధికరణములో బ్రహ్మవిద్యాప్రకరణములో చెప్పబడిన ఉపాసకుని పుణ్యాపాపముల హాని, ఉపాయనములగురించి విచారింపబడుచున్నది.

**విషయము:-** బ్రహ్మోపాసకుని పుణ్యాపాపముల హాని ఉపాయనమును గురించినది.

ఛాందోగ్యములో "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య, ధూత్వా శరీరం అకృతం కృతాత్మా బ్రహ్మలోకం అభిసంభవామి" (ఛాం.8-13-1) (గుఱ్ఱము తనశరీరమునందున్న రోమములకంటిన బూడిద మొదలైనవాటిని ఎట్లు ఒకే సమయమున దులుపుకొనునట్లు, అదే విధముగా,



మకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామి" (ఛాం.8-13-1) ఇతి॥ ఆథర్వణికాశ్చ "తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి" (ముం.3-1-3) ఇతి॥ శాఠ్యాయనినస్తు, 'తస్యపుత్రా దాయముపయన్తి సుహృదః సాధుకృత్యాం ద్విషన్తః పాపకృత్యామ్" ఇత్యాది। కౌషీతకినస్తు "తత్ సుకృతదుష్కృతే ధూనుతే తస్య ప్రియా జ్ఞాతయః సుకృతముపయన్తి, అప్రియా దుష్కృతమ్।" (1-36) ఇతి । ఏవం క్వచిత్ పుణ్యపాపయోర్హానిః, క్వచిత్ ప్రియాప్రియేషు తత్ప్రాప్తిః, క్వచిదుభయం చ శ్రుతమ్। తదుభయమేకైకవిద్యాయాం శ్రుతమపి సర్వవిద్యాఙ్గమాస్థేయమ్, సర్వబ్రహ్మవిద్యానిష్ఠస్యాపి బ్రహ్మ

---

సమస్తపాపములను వదల్చుకొని, రాహుముఖమునుండి విడిపించుకొనిన చంద్రునివలె బ్రహ్మోపాసకుడనైన నేను ఈ శరీరమునుండి వదలబడి నిత్యమైన బ్రహ్మలోకమును పొందుబోవుచున్నాను) అని బ్రహ్మవిద్యానిష్ఠుడు తన పుణ్యాపాపములను వదలిపోవునని - హానమును మాత్రము అనుసంధించినట్లు చెప్పబడియున్నది. ముండకోపనిషత్తులోకూడ "తథా విద్వాన్ పుణ్యాపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి" (ఉపాసకుడు పుణ్యాపాపములను వదలి భగవానునితో పరమసామ్యమును (భోగసామ్యమును) పొందుచున్నాడు) అని హానం మాత్రము చెప్పబడియున్నది.

శాట్యాయనీశాఖలో "తస్య పుత్రాః దాయముపయన్తి సుహృదః సాధుకృత్యాం ద్విషన్తః పాపకృత్యాం" (బ్రహ్మవేత్తయొక్క మరణసమయమందు అతడి పుత్రులు అతడి ధనమును పొందునట్లే బ్రహ్మవేత్తయొక్క సుహృత్తులు అతడి పుణ్యమును(పుణ్యఫలమును), అతనిని ద్వేషించువారు - విరోధులు - పాపమును (పాపఫలమును) పొందుదురు అని ఉపాయనమును మాత్రము- పుణ్యాపాపఫల సంక్రమణము- చేరుట - మాత్రము చెప్పబడినది.

కౌషీతక్యుపనిషత్తులో "తత్ సుకృతదుష్కృతే ధూనుతే తస్య ప్రియాజ్ఞాతయః సుకృతముపయన్తి। అప్రియాః దుష్కృతమ్॥" (కౌషీ-1-36) (ఉపాసకుడు మరణకాలమందు అతడు పూర్వము చేసియున్న పుణ్యాపాపములను వదలుచున్నాడు. అతనియందు ప్రీతినిగల బంధువులు అతనియొక్క సుకృతఫలములను విరోధులు పాపఫలములను పొందుచున్నారు) అని హానమ్- విడుదలను, ఉపాయనము - చేరుట - రెండును చెప్పబడియున్నవి. అనగా, కొన్ని ఉపనిషత్తులలో హానము, ఒక ఉపనిషత్తులో ఉపాయనమును కౌషీతకిలో రెండును చెప్పబడియున్నవి. ఇట్లు ఉపనిషత్తులలో మార్పులతో చెప్పబడియున్నను, వీటిని ఉపాసకుడు విద్యాంగములుగ సర్వవిద్యలలోను అనుసంధించవలెను. శాండిల్యవిద్యయందు "ఏతమిదః ప్రేత్య అభిసంభవితాస్మి" (మరణమును పొందుటయును బ్రహ్మమును పొందుటకు పోవుచున్నాను) అనియు "బ్రహ్మలోకం అభిసంభవామి" (శరీరమును వదలి బ్రహ్మలోకమును పొందుబోవుచున్నాను) అనియు చెప్పియుండుటచే ఛాందోగ్యములోకూడ అనుసంధానమునే అంగముగా గ్రహించవలెను.

బ్రహ్మప్రాప్తిని పొందుబోవు అందరు బ్రహ్మవేత్తలును పుణ్యాపాపములను వదలిన తరువాతనే బ్రహ్మమును పొందవలెను. హానమ్- విడదల- లేకుండ ఉపాయనము - పొందుట- సంభవించదుగదా! కనుక ఈ అనుసంధానము సర్వవిద్యానిష్ఠులకును ప్రాప్తమగుచున్నది.

"ఏతమితః ప్రేత్య అభిసంభవితాస్మీతి యస్య స్యాదత్తా" అని అనుసంధానమును ఇతికరణముతో శ్రుతిలో చెప్పబడియుండుటచే తత్క్రతున్యాయముచేత ఫలముకూడ పుణ్యాపాపవిధూననపూర్వకముగనే

ప్రాప్నువతః పుణ్యపాపప్రహాణస్యావశ్యమ్భావిత్వాత్, ప్రహీణవిషయత్వాచ్చోపాయనస్య । తచ్చిన్తనం చ విధాయమానం సర్వవిద్యాంగం భవితుమర్హతి ॥

తత్రేదం విచార్యతే – హానిచిన్తనముపాయనచిన్తనముభయచిన్తనం చ వికల్ప్యే(ల్పే)రన్, ఉపసంహ్రియేరన్ వా। కిం యుక్తమ్? వికల్ప్యే(ల్పే)రన్నితి । కుతః? పృథగామ్నానసామర్థ్యాత్ । సముచ్చయే హి సర్వత్రోభయానుసన్ధానం స్యాత్, తచ్చ కౌషీతకివాక్యేనైవ సిద్ధమిత్యన్యత్రామ్నానమనర్థకమేవ స్యాత్ । అతో అనేకత్రామ్నానస్య వికల్ప ఏవ ప్రయోజనమ్। న

లభించుచున్నది. కనుక హానోపాయనములను సర్వవిద్యలలోను అంగముగా అనుసంధించవలెను అని తెలియుచున్నది. ఇంతవరకును ఈ అధికరణముయొక్క విషయమునుగురించి వివరించుట జరిగినది.

**సంశయము:-** ఇచ్చట విధింపబడిన హానిచింతనము ఉపాయనచింతనము, ఉభయచింతనము (కౌషీతకిలో చెప్పబడిన హానోపాయనములు రెండును చింతనములు) అనువాటిని వికల్పముగా అనుసంధించవలెనా? లేక చేర్చి అనుసంధించవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** 'ఉపాయచిన్తనస్య శేషత్వ, అశేషత్వాభ్యాం సంశయః'. అనగా ఉపాయనచింతనము, హానివాక్యశేషమై విద్యాంగమగుచున్నదా? లేక స్వతంత్రముగనే విద్యాంగమగుచున్నదా? అనుదానిని పరామర్శించినచో రెండువిధములుగను తోచుటచేత సంశయము కలుగుచున్నది. ఉపాయనమును గురించి ఒకశాఖలో చెప్పబడియున్నది. హానమును గురించి మరియొకశాఖలో చెప్పబడియున్నది. రెండింటికిని సంబంధము లేనందున, రెండును స్వతంత్రమైన చింతనములే యగును. అందుచే వికల్పముగనే గ్రహించవలెను అని తోచుచున్నది. కౌషీతకిలో రెండింటిని చెప్పియుండుటచేత హానములేకుండ అనగా విడుదలలేకుండ ఉపాయనము-చేరుట, సంభవించదు గనుక ఉపాయనమునకు హానివాక్యశేషత్వము చెప్పవలెను. కనక, సముచ్చయమే చెప్పవలెనని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తము?అని నిశ్చయించుట సాధ్యము కాని పక్షమున సంశయము వచ్చుచున్నది.

**॥సి.సూ.॥ హానౌ తూపాయనశబ్దశేషత్వాత్ కుశాచ్ఛన్దస్తుత్యుపగానవత్తదుక్తమ్॥ 3-3-26 ॥**

**సూత్రార్థము హానౌ తు**=(పుణ్యాపాపములు ఉపాసకుని వదలిపోయినవి అని చెప్పుట) హాని-వాక్యమును మాత్రమో, (పుణ్యాపాపములు ఇతరులకు చేరుచున్నవి అని చెప్పు ఉపాయనవాక్యమును మాత్రమో చెప్పునపుడు, చెప్పనివేరొకదానినికూడ చెప్పుకొనవలెను) **ఉపాయనశబ్దశేషత్వాత్**= ఉపాయనవాక్యము (హానివాక్యమునకు) శేషమైనందున, **కుశాచ్ఛన్దస్తుత్యుపగానవత్** - కుశా, ఛందస స్తుతి, ఉపగానము అనువాటి విషయములో (ఒకచోట ,చెప్పబడు వాక్యము వేరొకచోట చెప్పబడు వాక్యమునకు శేషముగా గ్రహింపబడుట) వలె, **తదుక్తమ్**=పూర్వమీమాంసలో (10-8)సూత్రములో ఈ విషయము చెప్పబడినది.

**పూర్వపక్షము:-**వేరువేరు ఉపనిషత్తులలో చెప్పబడియున్నందున వికల్పముగ అనుసంధానము చేయవలెనని చెప్పినచో - రెండింటినీ అన్ని విద్యలలోను అనుసంధించవలెనని చెప్పబడినది. అది కౌషీతకి ఉపనిషత్తులోనే సిద్ధించునపుడు వేరువేరుగా చెప్పబడినది అర్థము లేనిదగును. కనుక వికల్పముగనే గ్రహించవలెను. అధ్యేతృభేదముచే అధ్యయనము చేయువారు ఎంతోమంది యుండుటచే వేరువేరుస్థలములలో చెప్పబడియుండెనని పరిహారము చెప్పుట కుదరదు. ఒకే విషయమును చాలస్థలములలో చెప్పిననే ఈ



చాధ్యేతృభేదేన పరిహర్తుం శక్యమనేకత్రామ్నానమ్। అవిశేషపునశ్శ్రవణమ్ హ్యధ్యేతృభేదపరిహార్యమ్ । అత్ర తు హానిరేవ ద్వయోః శాఖయోః ఉపాయనమేవ చైకస్యామ్। న చ విద్యాభేదేన వ్యవస్థాపయితుం శక్యమ్, సర్వశేషభూతమిదమనుసన్ధానమిత్యుక్తత్వాత్॥

అత్రేదముచ్యతే– హానౌ తూపాయనశబ్దశేషత్వాత్– ఇతి । తు శబ్దః పక్షం వ్యావర్తయతి హానావితి ప్రదర్శనార్థమ్ । కేవలాయాం హానౌ కేవలే చ ఉపాయనే శ్రూయమాణే తయోరితరేతరసముచ్చయోఽవశ్యమ్భావీ । కుతః? ఉపాయనశబ్దశేషత్వాత్ – ఉపాయనశబ్దస్య హానివాక్యశేషత్వాత్ । ఉపాయనవాక్యస్య హి హానివాక్యశేషత్వమేవోచితమ్। విదుషా త్యక్తయోః పుణ్యపాపయోః ప్రవేశస్థానవాచిత్వాదుపాయన వాక్యస్య॥

సమాధానము అంగీకరించతగినదియగును. ఇచ్చట హానిమాత్రము రెండు ఉపనిషత్తులలోను, ఉపాయనము మాత్రము ఒక ఉపనిషత్తులోను చెప్పబడియుండుట గమనీయము.

విద్యాభేదముతో - అనగా, హానిని చెప్పియున్న విద్యలో హానియు, ఉపాయనమును చెప్పినవిద్యలో ఉపాయనమును, రెండింటిని చెప్పినవిద్యలో రెండింటిని, అనుసంధించవలెనని చెప్పుట కుదరదు. ఈ అనుసంధానము సర్వవిద్యాశేషభూతమని మీచేతగూడ అంగీకరింపబడినందున విద్యాభేదముచే వ్యవస్థను చేయుట కుదరదు. అందుచేత వికల్పముగనే గ్రహించవలెను అనగా హానమునో, ఉపాయనమునో రెండింటినో వేరువేరుగా గ్రహించవలెనని తాత్పర్యము.

**సిద్ధాంతము:-** హానౌ తు ఉపాయనశబ్దశేషత్వాత్ - ఇచ్చట సూత్రములో చెప్పబడిన తుశబ్దము పూర్వపక్షమును నిరసించుచున్నది. హానిశబ్దము ఉపాయనశబ్దమును కూడ చెప్పినట్లు గ్రహించవలెను. ప్రదర్శనార్థమ్ - ఉపలక్షణమ్. శ్రుతిలో హానినిమాత్రము చెప్పియున్నను, ఉపాయనశబ్దమును ఆమ్నాతముగా చెప్పియున్నను, ఒకదానితోనొకదాని సంబంధము విడువరానిదిగా తప్పక కావలసినది. ఎందుకనగా, - ఉపాయనము - మరియొకనిని పొందుట అనునది, ఇచ్చట వదలుట అనునది లేకుండగనే పూర్తికాదుగనుక ఉపాయనవాక్యమునకు హానివాక్యశేషత్వమును అంగీకరించుట ఉచితమేయగును. విద్వాంసునిచే విడువబడిన పుణ్యాపాపములు చేరుస్థానమునుగదా ఉపాయనవాక్యము చెప్పుచున్నది! కనుక ఇతరేతరసముచ్చయము సిద్ధించుచున్నది.

అయ్యా మరియొక ఉపనిషత్తులో చెప్పబడిన హానివాక్యమునకు శాఖాన్తరములో చెప్పబడియున్న ఉపాయనవాక్యము శేషమగుట కుదరదని మేము ముందరనే చెప్పియున్నామే!

అయ్యా మీమాటను ప్రమాణముగా తీసికొనుటకు సాధ్యము కాదు. పూర్వమీమాంసలో ప్రదేశాంతరములో చెప్పబడియున్న వాక్యమునకు మరియొక చోట చెప్పబడిన వాక్యమును శేషముగా అంగీకరించియున్నందున ఇచ్చటకూడ ఆవిధముగానే తీసుకొనవచ్చును. దీనికి ఎన్నో ఉదాహరణములను చెప్పుచున్నాము - వినుడు -

'కుశాః ఛన్దః స్తుత్యుపగానవత్' - కుశాః -కాలాపులు "కుశా వానస్పత్యాః" (ఉద్గాతయైనవాడు ఉద్గానము - సామగానము చేయునపుడు లెక్కకొరకు వనస్పతిసంబంధమైన కుశను సమిధగా వేయవలెను) అని చెప్పియున్నారు. 'కుశా శబ్దః ఆకారాన్త స్త్రీలిఙ్గః స్తోత్రీయకణ్ణార్థేషు శంకుషు వర్తతే ఇత్యభియుక్తోక్తేః" అని

**ప్రదేశాన్తరామ్నాతస్య వాక్యస్య ప్రదేశాన్తరామ్నాతవాక్యశేషత్వే దృష్టాన్తా ఉపన్యస్యన్తే- కుశాచ్ఛన్దస్స్తుత్యుపగానవదితి। కాలాపినః "కుశా వానస్పత్యాః" ఇత్యామనన్తి । శాఠ్యాయనినాం తు "ఔదుమ్బర్యః కుశాః" ఇతి వాక్యం సామాన్యేన వానస్పత్యత్వేనావగతాః కుశాః ఔదుమ్బర్య ఇతి విశింషత్ తద్వాక్యశేషతామాపత్యతే। తథా "దేవాసురాణాం ఛన్దోభిః" ఇత్యాదినా అవిశేషేణ దేవాసురాణాం ఛన్దసాం ప్రసక్తే (పైఙ్గి) "దేవచ్ఛన్దాంసి పూర్వమ్" ఇతి వచనం క్రమవిశేషం ప్రతిపాదయత్ తద్వాక్యశేషతాం గచ్ఛతి। తథా "హిరణ్యేన షోడశినః స్తోత్రముపాకరోతి" ఇత్యవిశేషేణ ప్రాప్తే, "సమయావిషితే సూర్యే షోడశినః**

---

భావప్రకాశిక. కుశా అనుపదముచే సమిధను చెప్పునప్పుడు అది ఆకారాన్తస్త్రీలింగశబ్దము. అయోవికారమును చెప్పునప్పుడు కుశీ అని ఈకారాన్తస్త్రీలింగము. దర్భను చెప్పునప్పుడు అకారాన్తః అస్త్రీలింగము. జలమును చెప్పునప్పుడు కుశమ్ అని నపుంసకశబ్దము. క్షత్రియుని చెప్పినచో పుల్లింగశబ్దమని కుశాశబ్దమును గురించిన వివరము.

ఇచ్చట కుశా వానస్పత్యాః అని సామాన్యముగా వనస్పతిసంబంధియైన కుశా అని చెప్పియుండుటచేత 'ఏచెట్టుయొక్క సమిధ' అనే ప్రశ్న వచ్చును. దానికి ఔదంబర్యః కుశాః - మేడిచెట్టుయొక్క సమిధలు అని శాఠ్యాయనిలు చెప్పియుండుటను "వానస్పత్యాః కుశాః" అన్నదానితో చేర్చి అర్థమును చెప్పవలెను. అనగా మేడిచెట్టుయొక్క సమిధతో గణనము చేయవలెను అని నిర్ణయించియున్నారు. కనుక ఒక ప్రకరణములో చెప్పబడిన వాక్యమునకు వేరొకచోట చెప్పబడియున్న వాక్యముతో సంబంధమును కల్పించి అర్థమును చెప్పుట యుక్తమేయగును.

ఛందః- శ్రుతిలో ఒకచోట "దేవాసురాణాం ఛందోభిః"- దేవతల, రాక్షసుల ఛందస్సులచే చెప్పవలెను అని చెప్పబడియున్నది. వీటిలో దేవఛందస్సును మొదట చెప్పవలెనా? రాక్షసులఛందస్సు మొదట చెప్పవలెనా? అను ప్రశ్న వచ్చుచున్నది.

'దేవాసురాణాం ఛన్దోభిః' అను వాక్యమందు దేవతను మొదట చెప్పియుండుటచేత దేవఛందస్సునే మొదట చెప్పవలెను అని వచ్చుచున్నదే, సందేహము వచ్చు ప్రసక్తియే లేదుగదా! అని అనవచ్చును. కాని 'అల్పాచ్తరం పూర్వమ్' అను న్యాయము ప్రకారము అల్పాచ్కమైన దేవశబ్దమును మొదట చెప్పబడినదని భావించుటచేత సందేహము వచ్చుచున్నది. అనగా, క్రమమును ఇచ్చట గ్రహించలేదు అని తాత్పర్యము. కనుక, మరియొకచోట 'దేవచ్ఛందాంసి పూర్వమ్' - దేవఛందస్సును మొదట అనసంధించవలెను అని చెప్పియుండుటచేత ప్రకరణాంతరములో చెప్పబడిన వాక్యమునననుసరించి 'దేవాసురాణాం ఛన్దోభిః' అను వాక్యమునకు అర్థనిర్ణయము చేయబడియుండుట గమనీయము.

స్తోత్రం- 'గానవిశేషవిశిష్ట ఉచ్చారణమ్ - రాగవిశేషముతో ఉచ్చరించుట స్తోత్రమనబడును' ఒక శాఖలో ' హిరణ్యేన షోడశినః స్తోత్రముపాకరోతి' - హిరణ్యమును పెట్టి షోడశీస్తోత్రమును ఆరంభించవలెను' అని చెప్పినది.

ఈ వాక్యమందు ఈ స్తోత్రమును ఏ కాలమందు చెప్పవలెనన్నది చెప్పబడలేదు. వేరొకశాఖలో "సమయావిషితే సూర్యే షోడశినః స్తోత్రముపాకరోతి'' (కా.న.11) సమయావిషితే - ఈషతుతే - ఇత్యర్థః (శ్రుత) కొంచెము ఉదయమైన వేళలో షోడశియొక్క స్తోత్రమును ఆరంభింపవలెను అని చెప్పియుండుటచే



**స్తోత్రముపాకరోతి"(యజు-6-6) ఇతి విశేషవిషయం వాక్యం తద్వాక్యశేషతాం భజతే। తథా "ఋత్విజ ఉపగాయన్తి" ఇతి అవిశేషప్రాప్తస్య "నాధ్వర్యురుపగాయేత్"(యజు3-6) ఇతి వాక్యమనధ్వర్యువిషయతామవగమయత్ తద్వాక్యశేషత్వ మృచ్ఛతి॥**

**ఏవం సామాన్యేనావగతమర్థం విశేషే వ్యవస్థాపయితుం క్షమస్య వాక్యస్య తచ్ఛేషత్వమనభ్యుపగచ్ఛద్భిస్తయో ర్రర్థయో**

---

ఈ వాక్యము మరియొక శాఖలో చెప్పబడిన "హిరణ్యేన షోడశినః స్తోత్ర ముపాకరోతి'' అను వాక్యమునకు శేషమగుచున్నది అని చెప్పబడియుండుటనుగూడ గమనించవలెను.

'సమయావిషితే సూర్యే'అనుటకు "ఉదితశబ్దః ప్రకాశమాత్రపరః'', 'సమయావిషితే'-'ప్రకాశమానే అర్ధాస్తమితే ఇత్యర్థః పర్యవసితః - సమయావిషితే సూర్యే అనువాక్యఖండమునకు కొంచెము వెలుగు ఉన్నప్పుడు సగంసగం అస్తమిస్తున్నపుడు- అని అర్థమని ప్రసాదించబడియున్నది. దాన్నిబట్టి సంప్రదాయార్థముగా గ్రహించవలెను. ఈ అర్థమే అన్ని వ్యాఖ్యాములలోను ప్రసాదించబడియున్నది.

ఉపగానమ్- 'ఋత్విజా ఉపగాయన్తి' - ఋత్విక్కులు ఉపగానము చేయవలెను అని ఒకశాఖలో చెప్పబడియున్నది. ఇచ్చట ఋత్విక్కులు అని సామాన్యముగా చెప్పబడియుండుటచేత అందరు ఋత్విక్కులకును ఉపగానమనునది ప్రాప్తమైయుండగా, శాఖాంతరమందు 'న అధ్వర్యుః ఉపగాయేత్' - అధ్వర్యు ఉపగానము చేయకూడదు అని నిషేధించబడుటచేత అధ్వర్యువు తప్ప మిగతా ఋత్విక్కులు ఉపగానము చేయవలెను అని వచ్చుచున్నది. కనుక, ఈ వాక్యము "ఋత్విజా ఉపగాయన్తి" అనే వాక్యమునకు శేషముగా గ్రహించవలెను అని నిర్ణయించబడుట గమనీయము. వెనుక చెప్పబడియున్న ఉదాహరణములు అన్నియు పూర్వమీమాంసలో విచారింపబడి నిర్ణయింపబడినవి.

ఈ వాక్యములకు శాఖాంతరములలో చెప్పబడిన వాక్యశేషత్వమును అంగీకరించనిచో బాధకమేమి? అన్నచో చెప్పుచున్నాము. సామాన్యముగా చెప్పబడిన అర్థమును విశేషములో పర్యవసింపజేయనిచోవికల్పమును అంగీకరించవలసివచ్చును వికల్పము లేకనే అర్థము చెప్పగలిగినపుడు - సాధ్యమైనపుడు అష్టదోషదుష్టమైన వికల్పమును ఎత్తుకొనుట న్యాయము కాదు. ఈ న్యాయము పూర్వమీమాంసలో "అపితు వాక్యశేషత్వాత్ అన్యాయ్యత్వాత్ వికల్పస్య విధీనాం ఏకదేశః స్యాత్'' (10-8) (వాక్యశేషముతో అర్థనిర్ణయము చేయుట శక్యముగా నున్నపుడు విధింపబడినవాటిలో ఒకదానిని ఎత్తుకొని ఇతరములను విడచుట అను వికల్పమును అంగీకరించుట న్యాయము కాదు) అను సూత్రమందు చెప్పబడియున్నది.

కనుక కేవలహానము కేవలోపాయనము అనునవి కుదరవుగనుక అనగా- హానములేకుండ ఉపాయనము మాత్రము, ఉపాయనము లేకుండ హానము మాత్రము సంభవించవు గనుక, కుదరవు గనుక, రెండును కలసియే అనుసంధింపబడవలెను. అందుచే ఇచ్చట వికల్పమును ఎత్తుకొనుటకు కుదరదు.

అయ్యా! హానము ఉపాయనము ఒకదానితోనొకటి కలసియుండుట అనగా కౌషీతకిలో చేర్చియే అనుసంధానము సరిపోవును గనుక మిగత ఉపనిషత్తులలో వేరువేరుగా చెప్పబడుట వ్యర్థమగును అని పూర్వపక్షి చెప్పినదానికి సమాధానము చెప్పబడలేదే! అన్నచో,

అచ్చటచ్చట అనుసంధానము చేసినవారు వేరువేరుగా నుండుటచే ప్రతిపత్తృభేదముచేత వేరువేరుగా చెప్పబడినదని గ్రహించుటలో ఎట్టి విరోధమును లేదు.

ప్రశ్న:- అయ్యా పూర్వమీమాంసలో శాస్త్రబలం ప్రయోక్తరి - వారువారు అనుష్ఠించు పుణ్యాపాపకర్మల

ర్వికల్పః సమాశ్రయితవ్యః । స చ సంభవన్నాం గతౌ న యుజ్యతే। తదుక్తం పూర్వస్మిన్ కాణ్డే (10-8) "అపి తు వాక్యశేషః స్యాత్ అన్యాయ్యత్వాదివకల్పస్య విధీనామేకదేశః స్యాత్॥ ఇతి । తదేవం కేవలహానోపాయనవాక్యయోరేకవాక్యత్వాత్ కేవలస్య హానస్య కేవలస్య చోపాయనస్యాభావాత్ వికల్పో నోపపద్యతే । కౌషీతకినాముభయామ్నానమవిశేషపునశ్రవణత్వేన ప్రతిపత్తృభేదాదవిరుద్ధమ్॥ 26 ॥ ఇతి హాన్యధికరణమ్॥ 11 ॥

## ॥ సామ్పరాయాధికరణమ్ ॥ 3-3-12 ॥

### ॥సి.సూ.॥ సామ్పరాయే తర్తవ్యాభావాత్ తథాహ్యన్యే ॥ 3-3-27 ॥

సుకృతదుష్కృతయోర్హానిముపాయనం చ సర్వాసు విద్యాసు చిన్తనీయమిత్యుక్తమ్। తద్ధానం కిం దేహవియోగకాలే దేహా దుత్క్రాన్తస్యాధ్వని చ ఉత దేహవియోగకాల ఏవేతి విశయే – ఉభయత్రేతి యుక్తమ్, ఉభయధా శ్రుతత్వాత్ । ఏవం హి కౌషీతకినః సమామనన్తి, "స ఏతం దేవయానం పన్థానమాపద్య అగ్నిలోక మాగచ్ఛతి" (1-3-4) ఇత్యుపక్రమ్య, "స ఆగచ్ఛతి విరజాం నదీమ్। తాం మనసాత్యేతి । తత్ సుకృతదుష్కృతే ధూనుతే" ఇతి । అత్ర వాక్యే అధ్వని సుకృతదుష్కృతహానిః ప్రతీయతే। తాణ్డినస్తు "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య । ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామి" (ఛాం.8-1)ఇతి । అత్ర తు దేహవియోగకాల ఇతి ప్రతీయతే। శాట్యాయనకేపి, "తస్యపుత్రాః దాయముపయన్తి, సుహృదః సాధుకృత్యామ్, ద్విషన్తః పాపకృత్యామ్" ఇతి పుత్రేషు దాయసంక్రాన్తిసమకాలం శ్రూయమాణం దేహవియోగకాలే ఇతి గమ్యతే। అతః సుకృతదుష్కృతసంక్రమణ శ్రూయమాణం దేహవియోగకాలే ఇతి గమ్యతే। అతః

---

ఫలములైన సుఖదుఃఖములు కర్మలను అనుష్ఠించువారినే వచ్చి చేరును అని నిర్ణయించియుండుటచే ఇచ్చట బ్రహ్మవేత్తయొక్క సుహృత్తునకు (స్నేహితులైనవారికి ) బ్రహ్మవేత్తయొక్క సుకృతమో (పుణ్యమో) దాని ఫలము సుఖమో, బ్రహ్మవిద్వేషికి (బ్రహ్మవేత్తయందు విరోధముగలవారికి) పాపమో దాని ఫలమగు దుఃఖమో వచ్చునని చెప్పుట శాస్త్రసమ్మతముకాదే!

సమాధానము:- అయ్యా మీరు చెప్పునది మేము అంగీకరించుచున్నాము. ఒకని సుకృతదుష్కృతములో వాటిఫలములైన సుఖదుఃఖములో మరియొకనికి రావు. ఇచ్చట చెప్పబడియున్న సిద్ధాంతముయొక్క యథార్థమును జాగ్రత్తగా విని తెలుసుకొనుడు. ఇచ్చట బ్రహ్మవేత్తకు ఒకడు అనుకూలునిగా - సుహృత్తుగా నుండి బ్రహ్మవేత్తకు అనుకూలాచరణము చేసి బ్రహ్మవేత్తను సంతోషింపజేయువాడైనచో దానివలన కలుగు సుకృతవిశేషముచే బ్రహ్మవేత్తకు ఫలమునివ్వకుండ మిగిలిపోయిన పుణ్యముయొక్క ఫలమైన సుఖమునకు సమమైన సుఖము నాతడనుభవించునట్లు భగవానుడు అనుగ్రహించును. అట్లే బ్రహ్మవేత్తవిషయములో ఒకడు అతడిని ద్వేషించుచు ప్రతికూలాచరణమును చేసి, ఆ బ్రహ్మవేత్త బాధపడునట్లు చేయువాడైనచో దాని ఫలముగా బ్రహ్మవేత్త అనుభవించగా మిగిలిన పాపముయొక్క - పాపఫలమైన దుఃఖమునకు సదృశమైన దుఃఖమును వాడు అనుభవించునట్లు భగవానుడు చేయుచున్నాడు. ఇట్లు బ్రహ్మవేత్తయొక్క సుహృత్తో, ద్వేషియో వారువారు చేసిన పుణ్యపాపముల ఫలమునే అనుభవించుదురని నిర్ణయింపబడియున్నది. ఇందు శాస్త్రవిరోధము ఏమియు లేదు అని స్వామి వేదాంతదేశికులుకూడ అధికరణసారావళిలో ప్రసాదించిరి.

హాన్యధికరణము ముగిసినది.

## ॥సామ్పరాయాధికరణము॥ 3-3-12 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో బ్రహ్మవేత్త పుణ్యపాపముల హానోపాయనముల నన్నివిద్యల లోను అనుసంధించవలెనని చెప్పిరి. ఈ అధికరణములో పుణ్యపాపములను విడచుకాలమును గురించి విచారించుచున్నారు.

**విషయము:-** విద్వాంసుని పుణ్యపాపములు నశించుకాలమును గురించి.

కౌషీతకీ ఉపనిషత్తులో "స ఏతం దేవయానం పన్థానం ఆపద్య అగ్నిలోకమాగచ్ఛతి" (1-2)(బ్రహ్మవేత్త దేహమును విడువగనే దేవయానమని చెప్పబడు అర్చిరాదిమార్గమును పొంది అగ్నిలోకమును చేరుచున్నాడు.)



అని ఆరంభించి "స ఆగచ్ఛతి విరజాం నదీం, తాం మనసా అధ్యేతి తత్ సుకృతదుష్కృతే ధూనుతే"(1-37) (అగ్నిలోకమునుండి క్రమముగా వెళ్ళి విరజానదిని చేరును దానిని మనసా - సంకల్పముచేత దాటి అచ్చట పుణ్యపాపములను వదలుచున్నాడు) అని చెప్పబడియున్నది.

ఛాందోగ్యములో "అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య ధూత్వా శరీరం అకృతం కృతాత్మా బ్రహ్మలోకం అభిసంభవామి" (8-13) (గుఱ్ఱము ధూళిలో దొర్లి లేచి వెంట్రుకలకు అంటుకొనియున్న ధూళిని విదల్చుకొనినట్లును. చంద్రుడు రాహుముఖమునుండి విడివడి నట్లును, శరీరమున వదలి భాగ్యశాలియైన నేను నిత్యమైన బ్రహ్మలోకమును పొందుచున్నాను) అని శరీరమును వదలునప్పుడు సుకృతదుష్కృతములను వదలునని చెప్పబడుచున్నది.

శాట్యాయనశ్రుతిలో "తస్య పుత్రా దాయముపయన్తి సుహృదః సాధుకృత్యాం, ద్విషన్తః పాపకృత్యాం" (ఉపాసకుని మరణకాలమందు ఆ ఉపాసకుని పుత్రులు వాని సంపదను పొందుదురు. స్నేహితులు - అనగా ఉపాసకునికి అనుకూలులుగానున్నవారు వానిపుణ్యమును, ఉపాసకునియందు ద్వేషబుద్ధిగల వాని శత్రువులు పాపమును పొందుదురు) అని చెప్పబడియున్నది. అనగా విద్వాంసుని(బ్రహ్మవేత్తయొక్క) పుత్రులు తండ్రియొక్కధనమును పొందుసమయముననే బ్రహ్మవేత్తయొక్క పుణ్యపాపములను వాని సుహృత్తులు, ద్వేషులును పొందుదురు అని చెప్పబడినది. కనుక దేహవియోగకాలమందు సుకృతదుష్కృతములు వదలిపోవును అని తెలియుచున్నది.

**సంశయము:-** ఈ విషయవాక్యములప్రకారము బ్రహ్మవేత్తయొక్క మరణకాలమందు కొన్ని పుణ్యపాపములును, మరణకాలము తరువాత అర్చిరాది మార్గమందు విరజానదిని దాటిన తరువాత కొన్ని పుణ్యపాపములును పోవుచున్నవి అని చెప్పవలెనా? లేక మరణకాలమందే పోవుచున్నవని నియమము చెప్పవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** శ్రుతులలో రెండువిధములుగా చెప్పబడియుండుటను పరామర్శించినచో సంశయము కలుగుచున్నది. అనగా, అర్చిరాదిమార్గమందు వెళ్ళుటకు శరీరము కావలసి యున్నది. శరీరము పుణ్యపాపఫలములను అనుభవించుటకు కలుగుచున్నది. కనుక కౌషీతకిలో చెప్పిన ప్రకారము విరజానదిని దాటిన తరువాతనే పుణ్యపాపములు వదలిపోవుచున్నవని చెప్పవలెనని తోచుచున్నది. సూక్ష్మశరీరము విద్యాఫలముగా వచ్చుటకే అని చెప్పవలెను. దానికి పుణ్యకర్మలు అవసరము లేదు. కనుక దేహవియోగకాలమందే - మరణకాలమందే పుణ్యపాపములన్నియు నశించుచున్నవని చెప్పవచ్చునని

సుకృతదుష్కృతయోరేకదేశో దేహవియోగకాలే హీయతే; శేషస్త్వధ్వని–

ఇతి ప్రాప్తే ఉచ్యతే – సామ్పరాయే ఇతి। సామ్పరాయే– దేహాదపక్రమణకాలే ఏవ విదుషః సుకృతదుష్కృతే నిరవశేషం హీయతే। కుతః? తర్తవ్యాభావాత్ – విదుషో దేహవియోగాత్పశ్చాత్ సుకృతదుష్కృతాభ్యాం తరితవ్యభోగాభావాత్। విద్యాఫలభూతబ్రహ్మప్రాప్తివ్యతిరేకేణ హి సుకృతదుష్కృతాభ్యాం భోక్తవ్యే సుఖదుఃఖే న విద్యేతే। తథా హ్యన్యే దేహవియోగాదూర్ధ్వం బ్రహ్మప్రాప్తివ్యతిరిక్తసుఖదుఃఖోపభోగాభావ మధీయతే, (ఛాం.8-12) "అశరీరం వావ సన్తం న

---

తోచుచున్నది. వీటిలో యుక్తిముక్తమైన పక్షమేదో నిర్ణయింపసాధ్యము కాక సంశయము కలుగుచున్నది.

**॥ సి.సూ.॥ సామ్పరాయే తర్తవ్యాఽభావాత్ తథాహి అన్యే ॥ 3-3-27 ॥**

**సూత్రార్థము:- సామ్పరాయే=** శరీరమును వదలి (మోక్షమును పొందుటకు వెళ్ళునప్పుడు (ఉపాసకుని పుణ్యాపాపములు పూర్తిగా నశించును) **తర్తవ్యాఽభావాత్=** (శరీరమును వదలిపోయినపిదప పుణ్యాపాపములచే) అనుభవించవలసిన సుఖదుఃఖభోగములు లేనందున, ***తథా హి అన్యే=*** ఇతర శ్రుతివాక్యములును అట్లే చెప్పుచున్నవి గదా!

**పూర్వపక్షము:-** బ్రహ్మవేత్త (ఉపాసకుడు) అర్చిరాదిమార్గమందు పోవుటకు శరీరము అవశ్యము కావలెను. ఆ మార్గమందు దేవగణములు ఇతడిని ఉపచరించి మార్గమునందు నడిపించుదురు అని శాస్త్రము చెప్పుటచే, దానికి పుణ్యకర్మల ఆవశ్యకత యున్నది. కనుక కొన్ని పుణ్యకర్మలు విరజానదిని దాటునంత వరకును ఉండునని కౌషీతకిలో చెప్పిన ప్రకారము అంగీకరించవలెను. దేహవియోగసమయమందు అర్చిరాదిగమనమునకు ఉపయోగించని ఇతరకర్మలు అన్నియు తొలగిపోవుచున్నవనియే చెప్పవలెను. ఇట్లు దేహవియోగకాలమందును విరజానదిని దాటిన తరువాత కర్మలు తొలగుచున్నవని నిర్ణయించవలెను గనుక దేహవియోగకాలమందే అను నియమము చెప్పకూడదు. దేహవియోగకాలమందే పుణ్యాపాపములు అన్నియు నశించునని నియమమును చెప్పినచో, మార్గమధ్యమందు విరజానదిని దాటినతరువాత సుకృతదుష్కృతములను వదలుచున్నాడని చెప్పిన కౌషీతకి శ్రుతి అర్థములేకుండ పోవును. మనకు అన్ని శ్రుతులును ప్రమాణములేయగును. కనుక, రెండు చోట్లను పోవుచున్నవనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** సాంపరాయే- దేహవియోగకాలమందు - మరణకాలమునందే అన్ని సుకృతదుష్కృతములును వదలిపోవుచున్నవను నియమము చెప్పవలెను. ఎందులకనగా తర్తవ్యాభావాత్- బ్రహ్మవిద్యాఫలమైన బ్రహ్మప్రాప్తిని తప్పించి అనుభవించవలసిన సుఖదుఃఖములు మరియేవియును లేనందున (అత్ర తరతిః ప్రాప్తివచనః) "తథాహి అన్యే- అశరీరం వావ సన్తంన ప్రియాప్రియే స్పృశతః" (ఛాం.8-12-1) (శరీరసంబంధము లేనివానికి సుఖదుఃఖములు సంభవించవు) శరీరవియోగానంతరము కర్మకృతశరీరము లేనందున- అని తాత్పర్యము. 'ఏష సంప్రసాదో అస్మాత్ శరీరాత్ సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే' (ఛాం.8-12-2) (వెనుక చెప్పిన ప్రకారము ఉపాసనము చేసిన ఈ జీవుడు ఈ దేహమును వదలి బయలుదేరి దేశవిశేషమందు వేంచేసియుండు పరంజ్యోతిస్సును - అనగా బ్రహ్మమును అర్చిరాది మార్గముద్వారా చేరి తన స్వరూపముయొక్క వికాసమును పొందుచున్నాడు. అనగా, సంసారవ్యవస్థను వదలి పరమాత్మతుల్యముగా ఆవిర్భవించుచున్నాడని అర్థము.



ప్రియాప్రియే స్పృశతః ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే", తస్య తావదేవచిరం యావన్న విమోక్ష్యేఽథసంపత్స్యే(ఛాం.6-14) ఇతి ॥27॥

**॥ సి.సూ.॥ ఛన్దత ఉభయావిరోధాత్॥ 3-3-28॥**

ఏవమర్థస్వాభావ్యాత్ సుకృతదుష్కృతహానికాలేఽవధృతే సతి, ఉభయావిరోధేన- శ్రుతేరర్థస్వభావస్య చా విరోధేన ఛన్దతః యథేష్టం పదానామన్వయో వర్ణనీయః। కౌషీతకివాక్యే, "తత్ సుకృతదుష్కృతే ధూనుతే" ఇతి చరమశ్రుతో వాక్యావయవః, "ఏతం దేవయానం పన్థానమాపద్య' ఇతి ప్రథమశ్రుతావయవాత్ ప్రాగనుమయితవ్య ఇత్యర్థః ॥ 28 ॥

---

"తస్య తావదేవచిరం యావన్నవిమోక్ష్యే అథ సమ్పత్స్యే" (ఉపాసకునికి ప్రారబ్ధశరీరపతనము తొలగువరకే ఆలస్యము. ఆ శరీరమునుండి విడిపడిన వెంటనే బ్రహ్మమును పొందుచున్నాడు) అను శ్రుతి ప్రారబ్ధశరీరమును వదలిన మరుక్షణమునందే అర్చిరాదిమార్గముద్వారా బ్రహ్మను చేరుచున్నాడు అని చెప్పుటచేత దేహవియోగానంతరము ఉపాసకుడు అనుభవించవలసిన భోగములు సుఖదుఃఖములు ఏవియును ఉండవు అని తెలియుచున్నది. 27 ॥

అయ్యా! కౌషీతకి శ్రుతిలో విరజానదిని దాటినపిదప సుకృతదుష్కృతములను వదలుటయని స్పష్టముగా చెప్పుటలో అర్థమేమి? అనుప్రశ్నకు సమాధానమును ఈ క్రింది సూత్రములో చెప్పుచున్నారు.

**॥సి.సూ.॥ ఛన్దత ఉభయాఽవిరోధాత్ ॥ 3-3-28 ॥**

**సూత్రార్థము:- *ఉభయాఽవిరోధాత్=*** వేదవాక్యము, అర్థస్వభావము అను రెండింటికిని పరస్పరవ్యతిరేకత లేకుండ, **ఛన్దతః=**(కౌషీతకిలో)ఇష్టప్రకారము అన్వయమును చెప్పుకొనవలెను.

ఈ విధముగా అర్థస్వభావముచేత - ప్రారబ్ధశరీరమును విడచినతరువాత అనుభవించవలసిన సుఖదుఃఖములు లేకపోవుట అను అర్థస్వభావముచేత సుకృతదుష్కృతముల హానియనునది ప్రారబ్ధదేహావసానమందే అని నిశ్చయింపబడినపుడు, ఉభయ అవిరోధేన -ఇతరశ్రుతులకును, కౌషీతకీశ్రుతికిని అర్థస్వభావమునకును కౌషీతకీశ్రుతికిని విరోధము లేకుండ. ఛందతః-- ఇష్టప్రకారము - సౌకర్యప్రకారము కౌషీతకిలో "య ఏతం దేవయానం పంథానం ఆపద్య అగ్నిలోకం ఆగచ్ఛతి" అని ఆరంభించి ఎన్నోవాక్యములను చెప్పి, "విరజాన్తాం మనసా అత్యేతి సుకృతదుష్కృతే ధూనుతే" అని పూర్తి అగుచున్నది. ఈవిధమైన మహావాక్యముచే పదములకు అన్వయమనునది ఎట్లు చెప్పవలెను అనగా, మహావాక్యావయవములను పదస్థానమందు సౌకర్యమునుబట్టి అన్వయము చెప్పవలెను. దీనిని వివరించుచున్నాము - కౌషీతకిలో మహావాక్యము చివరన ఉన్న - తత్ సుకృతదుష్కృతే ధూనుతే అనునది మహావాక్యారంభములోనున్న ఏతం దేవయానం పంథానం అనువాక్యఖండమునకు ముందు చేర్చవలెను. అప్పుడు "సుకృతదుష్కృతే ధూనుతే ఏతం దేవయానం పంథానం ఆపద్య అగ్నిలోకమాగచ్ఛతి - సుకృతదుష్కృతములను వదలిపెట్టి దేవయానమార్గమును పొంది, అగ్నిలోకమునకు వచ్చుచున్నాడు' అని చెప్పినట్లయినది. ఈవిధముగా అన్వయించి అర్థమును చెప్పుటచేత ఇతరశ్రుతులకును, ఈ శ్రుతికిని ఐకకంఠ్యము - ఐక్యము - అన్ని శ్రుతులును ఒకే విధముగా అర్థమును చెప్పుచున్నవని తాత్పర్యము. అర్థస్వభావమునకును కౌషీతకిశ్రుతికిని విరోధము లేకపోవుట సిద్ధించినది.28.

ఈ అర్థమును పూర్వపక్షి ఆక్షేపించుచున్నాడు.-

అత్ర పూర్వపక్షో ప్రత్యవతిష్ఠతే–

**॥పూ.సూ.॥ గతేరర్థనత్త్వముభయధాన్యథా హి విరోధః ॥ 3-3-29 ॥**

సుకృతదుష్కృతయోరేకదేశస్య దేహవియోగకాలే హానిః, శేషస్య చ పశ్చాదితి ఉభయధా కర్మక్షయే సత్యేవ గతే రర్థ వత్త్వమ్; దేవయానగతిశ్రుతేరర్థవత్త్వమిత్యర్థః। అన్యథా హి విరోధః – దేహవియోగకాల ఏవ సర్వకర్మక్షయే సూక్ష్మశరీరస్యాపి వినాశః స్యాత్; తథా సతి కేవలస్యాత్మనో గమనం నోపపద్యతే। అత ఉత్క్రాన్తిసమయే విదుషో నిశ్శేషకర్మక్షయో నోపపన్నః ॥ 29 ”
అత్రోత్తరమ్ –

**॥సి.సూ.॥ ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్॥ 3-3-30 ॥**

---

**॥పూ.సూ.॥ గతేః అర్థత్వం ఉభయధా అన్యథా హి విరోధః ॥ 3-3-29॥**

**సూత్రార్థము:-** ***ఉభయధా***=(పుణ్యాపాపములలో ఒక భాగము దేహమును వదలి వెళ్ళేటప్పుడు, మిగతాభాగము తరువాత వదలిపోవుచున్నదని) రెండువిధములుగా భావించినచో, ***గతేః అర్థవత్త్వం***= అర్చిరాదిగతిని చెప్పు వేదవాక్యము అర్థవంతమగును. ***అన్యథా***= వేరువిధముగా, (దేహమును వదలి వెళ్ళునప్పుడు అన్ని పుణ్యపాపములును వదలిపోవుచున్నవని) భావించినచో, ***విరోధః హి***= (సూక్ష్మశరీరముకూడ నశించిపోవును గనుక, శరీరములేని జీవాత్మ అర్చిరాదిగతిలో వెళ్ళుటయే) కుదరకపోవునుగదా!

విద్వాంసుల పుణ్యాపాపముల ఏకదేశము - ఒక భాగము, ప్రారబ్ధదేహవియోగకాలమందు పోవుచున్నది అనియు, ఇతరములైనవి తరువాత మార్గమందు పోవుచున్నవనియు చెప్పినచో, కౌషీతకీశ్రుతిలో చెప్పినది అర్థవంతమగును. దానికి బదులుగా, దేహవియోగకాలమందే అన్ని కర్మలును నశించుచున్నవని చెప్పినచో, సూక్ష్మశరీరమునకును నాశము వచ్చును. అనగా కర్మఫలమునుఅనుభవించుటకే శరీరము వచ్చుచున్నదిగనుక కర్మలన్నియు దేహవియోగకాలమందే నశించిపోవును అన్నచో, కారణములేకనే కార్యమైన సూక్ష్మశరీరముకూడ ఉండదు అని తాత్పర్యము. సూక్ష్మశరీరములేనిచో కేవల ఆత్మకు అర్చిరాదిగమనము చంద్రసంవాదము మొదలైనవి సంభవించలేవు. కనుకమరణకాలమందే అన్ని పాపములును నశించుపోవుచున్నవని చెప్పుట ఉపపన్నము కానేరదు. 29

**ఆక్షేపము:-** శరీరములేని ఆత్మకు గమనము సంభావితముకాదని చెప్పుట కుదరదు. అణుద్రవ్యముగనుక, గమనము కుదురును అన్నచో కరణకళేబరములు లేనివానికి సంకల్పించుట అనునది సంభవించదు. పరంజ్యోతిని పొందినపిదపనే స్వరూపావిర్భావము కలిగి సత్యసంకల్పాదులు కలుగుచున్నవి. కనుక, కేవలాత్మకు గమనము ఉపపన్నము కానేరదు.

తరువాత సూత్రములో "ఉపపన్నః" అని సమాధానము చెప్పుటచే ఈ సూత్రమందు విరోధః అనుపదమునకు సంగతికొరకు "నోపపన్నః" అని భాష్యమందు ప్రసాదించియున్నారు.

ఈ ఆక్షేపమునకు సమాధానమును తరువాతి సూత్రములో ప్రసాదించుచున్నారు -

**॥సి.సూ.॥ ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్ ॥ 3-3-30 ॥**

**సూత్రార్థము:-** ***తల్లక్షణార్థోపలబ్ధేః***= (కర్మము నశించిన ముక్తునికిగూడ) దేహసంబంధము



ఉపపన్న ఏవోత్క్రాన్తికాలే సర్వకర్మక్షయః। కథమ్? తల్లక్షణార్థోపలబ్ధేః। పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభి-నిష్పద్యతే॥ (ఛాం.8-12-2,3), "స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః" (ఛాం.7-25-2), "స స్వరాడ్భవతి॥ తస్య సర్వేషు లోకేషుకామచారో భవతి", "స ఏకధా భవతి త్రిధా భవతి" (ఛాం.7-26-2) ఇత్యాదిషు దేహసంబంధాఖ్యోర్థో హ్యుపలభ్యతే । అతః క్షీణకర్మణోఽపి, సూక్ష్మశరీరయుక్తస్య దేవయానేన గమనముపపద్యతే॥

కథం సూక్ష్మశరీరమప్యారమ్భకకర్మవినాశేఽవతిష్ఠత ఇతి చేత్– విద్యామాహాత్మ్యాదితి బ్రూమః। విద్యా హి స్వయం సూక్ష్మ శరీరస్యానారమ్భికాఽపి ప్రాకృతసుఖదుఃఖోపభోగసాధనస్థూలశరీరస్య సర్వకర్మణాం చ నిరవశేషక్షయేపి స్వఫలభూత బ్రహ్మప్రాప్తి ప్రదానాయ దేవయానేన పథైనం గమయితుం సూక్ష్మశరీరం స్థాపయతి॥ లోకవత్– యథా లోకే సస్యాదిసమృద్ధ్యర్థ మారబ్ధే

---

(శ్రుతులలో) కనబడినందున, **ఉపపన్నః**=(ముక్తుడు శరీరమును వదలి పోవునపుడు అన్నికర్మలు వదలిపోవుట) కుదురును. ***లోకవత్***= లోకములో (పంటచేనికి నీరు ఇచ్చిన చెరువు పంటలకే కాక, స్నానమునకు, త్రాగుటకునుకూడ ఉపయోగపడిన)విధముగనే (కర్మానుభవమునకు ఏర్పడిన సూక్ష్మశరీరము కర్మము వదలిపోయిన తరువాత కూడ, విద్యామాహాత్మ్యముచే యుండి, ముక్తుడు అర్చిరాదిమార్గమందు పోవుటకు ఉపకరించును)

ఉపపన్నః- ఉపపన్న ఏవ ఉత్క్రాన్తికాలే సర్వకర్మక్షయః- విద్వాంసుడు శరీరమును వదలి బయటకు పోవుచున్నసమయమున అతడి పుణ్యాపాపకర్మలు అన్నియు వదలిపోవును అనుట ఉపపన్నమే. తగియున్నదే యగును. ఎట్లు ఉపపన్నమనగా- తల్లక్షణార్థోపలబ్ధేః- కర్మలు అన్నియు నశించినను, ముక్తునికి శరీరమున్నదని తెలియుటచేత దేహవియోగకాలమందు కర్మలన్నియు తొలగినపిదపకూడ సూక్ష్మశరీరము ఉండును. ఇందులో ఎట్టి విరోధమును లేదు. 'లక్షణశబ్దః స్వవాచీ అకర్మహేతుకదేహసంబంధరూపప్రమేయ ఉపలబ్ధేః ఇత్యర్థః' (శ్రుత ప్ర.) 'పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' (పరంజ్యోతిస్స్వరూపమైన భగవానుని పొంది తన సహజస్వరూపమును - జ్ఞానవికాసమును పొందుచున్నాడు), "స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః"(ముక్తుడు అచ్చట భుజించుచు, క్రీడించుచు ఆనందించుచున్నాడు), "సస్స్వరాడ్భవతి" (ముక్తుడు అకర్మవశ్యునిగా నగుచున్నాడు) "స సర్వేషు లోకేషు కామచారో భవతి" (ముక్తపురుషుడు అన్నిలోకముల యందును యథేచ్ఛగా సంచరించగలవానిగా నగుచున్నాడు) "స ఏకధా భవతి, త్రిధా భవతి" (ముక్తుడు స్వేచ్ఛగా ఒకశరీరమునో, మూడు శరీరములనో కలిగినవాడవగలుగుచున్నాడు) ఇత్యాదిశ్రుతివాక్యములలో (కర్మసంబంధములేని) శరీరము ఉన్నదని చెప్పబడియుండుట కనబడుచున్నది. కనుక, దేహవియోగకాల మందు అన్నికర్మలును నశించినను, సూక్ష్మశరీరముతో దేవయానమార్గమందు పోవుట ఉపపన్నమేయగును.

అయ్యా! 'తదుపలబ్ధేః' అన్నచో కర్మసంబంధములేని శరీరముండుట కనబడుచున్నదను అర్థము ఉండుటచే, తల్లక్షణార్థోపలబ్ధేః' అని మరల శబ్దములను ప్రయోగించుచున్నారు?

దీనికి సమాధానము చెప్పుచున్నాము- ఆవిర్భూతస్వరూపునికి -అనగా ముక్తపురుషునికి కర్మకృతదేహ సంబంధము లేదు. ప్రాకృతశరీరమువంటి ఆకారముగల - సజాతీయమైన దేహసంబంధము మాత్రమే. కాని దానివలె యుండుటచే ఇదియును కర్మసంబంధమున్న ప్రాకృతదేహముకాదని తెలుపుటకు "తల్లక్షణార్థోపలబ్ధేః' అని లక్షణశబ్దమును అధికముగా చేర్చియున్నారు.

స్వామీ! సూక్ష్మశరీరారంభకమైన కర్మయనునది నశించిపిదప సూక్ష్మశరీరముండుట ఎందువలన?

తటాకాదికే, తద్ధేతుషు తదిచ్ఛాదిషు వినష్టేష్వపి, తదేవ తటాకాదికమశిథిలం కుర్వన్తస్తత్ర పానీయపానాది కుర్వన్తి, తద్వత్॥30॥

అథ స్యాత్- జ్ఞానినాం సాక్షాత్కృతపరతత్త్వానాం దేహపాతసమయే కర్మణో నిరవశేషక్షయాత్ దేహపాతాదూర్ధ్వం సూక్ష్మశరీరమాత్రం గత్యర్థమనువర్తతే, సుఖదుఃఖానుభవో న విద్యతే ఇతి యదుక్తమ్- తన్నోపపద్యతే; వసిష్ఠావా(పా)న్తర తపఃప్రభృతీనాం సాక్షాత్కృతపరతత్త్వానాం దేహపాతాదూర్ధ్వం దేహాన్తరసంగమః పుత్రజన్మవిపత్త్యాదినిమిత్త సుఖదుఃఖానుభవశ్చ దృశ్యతే ఇతి। అత్ర ఉత్తరం పఠతి-

**॥సి.సూ.॥ యావదధికారమవస్థితిరాధికారికాణామ్॥ 3-3-31॥**

నాస్మాభిః సర్వేషాం జ్ఞానినాం దేహపాతసమయే సుకృతదుష్కృతయోర్వినాశ ఉక్తః, అపితు యేషాం జ్ఞానినాం

---

కథం అవతిష్ఠతే? విద్యామాహాత్మ్యముచే అని చెప్పుచున్నాము. అనగా, విద్యయనునది సూక్ష్మశరీరమును కలిగించుటలేదు. సుఖదుఃఖోపభోగమునకు - అనగా సుఖదుఃఖములను అనుభవించుటకు సాధనమైన ప్రాకృతస్థూలశరీరముయొక్క సర్వకర్మలును నశించినను విద్య తన ఫలమునిచ్చుటకు దేవయానమార్గముచే ఇతడిని పిలుచుకొని పోగా, ఇతడికి సూక్ష్మశరీరమును స్థాపించుచున్నది- ఉండునట్లు చేయుచున్నదని తాత్పర్యము. ఇంకను వివరించి చెప్పుచున్నాము - పాపమనునది దాని ఫలమును అనుభవింపజేయుటకు నరకమును పొందుటకు తగిన యాతనాశరీరమును ఎట్లు ఇచ్చుచున్నదో, పుణ్యము దానిఫలమైన సుఖమును అనుభవించుటకు స్వర్గమును చేరుటకు అతిసుందరమైన శరీరమును ఏవిధముగా నిచ్చుచున్నదో, ఆవిధముగనే బ్రహ్మవిద్యకూడ దాని ఫలమును అనగా బ్రహ్మప్రాప్తిని పొందుటకు కారణమైన సూక్ష్మశరీరమును స్థాపించుచున్నదని అర్థము.

లోకవత్- లోకములో పంటచేనును కాపాడుటకు బావులు, చెరువులు, కాలవలు త్రవ్వటను చూచుచున్నాము. పంటలుపండి కోతలు ముగిసినను ఆ బావులు, చెరువులు, కాలువలను పూడ్చివేయకనే ఉపయోగించుచు కాపాడుట వాటినుండి, త్రాగుటకు నీళ్ళను ఎత్తుకొని పోవుటను చూచుచున్నాముగదా! అదేవిధముగా సుఖదుఃఖములను అనుభవించుటకొఱకు శరీరము ఏర్పడుచున్నది. సుఖదుఃఖములను అనుభవించి పూర్తియైనతరువాతకూడ (సూక్ష్మ)శరీరము ఉన్నదని అంగీకరించవలెను. వేరొకకారణముకొరకై ఏర్పడినది దీనికి కారణముకాకపోయినను మరియొక కార్యమునకు ఉన్నదని ఇచ్చట ఉదాహరణముగా గ్రహింపవలెను. 30.

**॥సి.సూ. ॥ యావదధికారమవస్థితిరాధికారికాణామ్॥ 3-3-31॥**

**సూత్రార్థము:-** ***ఆధికారికాణాం*** - (వసిష్ఠాది)అధికారిపురుషులకు, ***యావదధికారం***= వారి పదవి పూర్తియగువరకును, **అవస్థితిః**= (పదవికి కారణమైన) కర్మను పొడిగించుట, దానివలన పదవిని పొడిగించుట మాత్రమే యున్నది. (అంతవరకును అర్చిరాదిగతి లేదు)

అయ్యా ! మేము అందరుజ్ఞానులకును శరీరమును వదలుసమయమందు సుకృతదుష్కృతముల వినాశమును చెప్పలేదు. అపితు, కాని ఏయేజ్ఞానులు దేహమును వదలినపిదప అర్చిరాదిమార్గమును పొందుచున్నారో, వారికే దేహపాతసమయమందు సుకృతదుష్కృతహానిని చెప్పుచున్నాము. అధికారపదవిలో నున్న వసిష్ఠాదులు అర్చిరాదిమార్గమందు వెళ్ళలేదు. ఆరంభింపబడిన అధికారము పూర్తికానందున -



దేహపాతానన్తరమర్చిరాదికా గతిప్రాప్తా, తేషాం దేహపాతసమయే సుకృతదుష్కృతహానిరుక్తా వసిష్ఠాదీనాంత్వాధికారికాణాం న దేహపాతానన్తరమర్చిరాదిగతిప్రాప్తిః; ప్రారబ్ధస్యాధికారస్యాసమాప్తత్వాత్। తేషాం కర్మవిశేషేణాధికారవిశేషం ప్రాప్తానాం యావదధికారసమాప్తి తదారంభకం కర్మ న క్షీయతే। ప్రారబ్ధస్య హి కర్మణో భోగాదేవ క్షయః। అతః ఆధికారికాణాం తదారమ్భకం కర్మ యావదధికారమవతిష్ఠతే। అతస్తేషాం న దేహపాతాదనన్తరమర్చిరాదిగతిప్రాప్తిః॥ 31॥

ఇతి సామ్పరాయాధికరణమ్॥ 12 ॥

---

ప్రారబ్ధకర్మము ఉండుటచే - ప్రారబ్ధకర్మావసానమందు - అనగా చివరనే అర్చిరాదిమార్గమందు గమనము చెప్పబడియున్నది.

వారికి - ప్రారబ్ధకర్మవిశేషముచే అధికారపదవిని పొందియున్న వశిష్ఠాదులకు వారు పొందియున్న పదవీకాలము ముగియునంతవరకును ఆ పదవిని పొందుటకు కారణమైన కర్మలు నాశమును పొందవు. ప్రారబ్ధకర్మ దాని ఫలమైన సుఖదుఃఖములను ఇచ్చుచున్నది. దానిని వారు అనుభవించినపిదపనే నాశమును పొందును. కనుక అధికారపదవిలో నున్నవారికి ఆయా అధికారపదవులను పొందుటకు కారణమైన ప్రారబ్ధకర్మ, యావదధికారం- ఆ పదవియున్నంతవరకు ఉండును. కనుకనే వారికి శరీరమును వదలి బయటకు బయలుదేరిన పిదపగూడ అర్చిరాదిమార్గప్రాప్తి లేదు. అనగా -పదవియందున్న వశిష్ఠాదులు ప్రారబ్ధకర్మ ఫలమును అనుభవించవలసియున్నదిగాన వారికి దేహవియోగసమయమందు అన్నికర్మలును నాశమును పొందుటలేదు. దానిచే వారు ప్రారబ్ధకర్మఫలమైన సుఖదుఃఖములను అనుభవితురు. కనుక ఎట్టి విరోధమును లేదు. 31

## ప్రశ్నసమాధానములు

ప్రశ్న:- ఈ అధికరణమందు ప్రారబ్ధకర్మయొక్క అంతమైన శరీరావసానకాలమందు సుఖదుఃఖము లన్నియు నశించిపోవుచున్నవని నిర్ణయింపబడినది. కాని తదధిగమాధికరణములో (4-1-7)దర్శనసమానాకార మైన సిద్ధి కలుగునపుడే ప్రారబ్ధేతరపుణ్యాపాపములన్నియు వినాశమును పొందుచున్నట్లు చెప్పియున్నారు. వీటిలో వ్యతిరేకత యున్నదే!

సమాధానము:- ఉపాసనారంభములోను, చివరనకూడ భగవానుని ప్రీతివిశేషమును రెండు అధికరణములలోను చెప్పుటచే, విరోధములేదు. అనగా, ఉపాసనారంభమందు దానిచే ప్రీతినందిన భగవానుడు ఉపాసనముయొక్క సమాప్తిలో ఉపాసకుని అఘమును - పాపమును క్షమిష్యే - క్షమించుచున్నాను అని సంకల్పించుచున్నాడు. సంకల్పమందు "క్షమిష్యే క్షాన్తమ్" ఇచ్చట భేదముండుటచే విరోధము లేదు.

ప్రశ్న:- "తస్యతావదేవ చిరం యావన్నవిమోక్ష్యే" అని ప్రారబ్ధదేహావసానపర్యంతమే ఆలస్యము. అనగా ప్రారబ్ధస్థూలదేహము పోవగనే మోక్షమును పొందుచున్నాడని చెప్పవలెను. స్థూలదేహావసానమందు సమస్తకర్మలును నశించుచున్నవని ఈ అధికరణమందు నిర్ణయించియుండుటచే, బ్రహ్మలోకమును పొందుటకు అర్చిరాదిమార్గమందు పోవు ఆలస్యమునుకూడ సహించుటలేదు అని చెప్పవలెను. అట్లే కానిమ్ము అని చెప్పివేయుట కుదరదు. ఆలస్యమును అంగీకరించనిచో అర్చిరాదిగమనమును చెప్పుట ప్రయోజనకారి కానేరదు. అనగా, అర్చిరాదిమార్గమందు పయనించుటకు పూర్వము మోక్షమును పొందినచో అర్చిరాది-

గమనమును చెప్పుట వ్యర్థమగును అని తాత్పర్యము. అంతేగాక, అర్చిరాదిమార్గముద్వారా వెళ్ళి పరంజ్యోతిస్సును పొందిన తరువాతనే స్వాభావికమైన జ్ఞానవికాసరూపమైన మోక్షమును పొందుచున్నాడన్న శ్రుతివాక్యమునకు విరోధము వచ్చును. కనుక, ప్రారబ్ధదేహావసానకాలమందే అన్ని కర్మలును నశించిపోవు చున్నవని చెప్పుట యుక్తముకానేరదు.

సమాధానము:- ప్రారబ్ధదేహావసానమందే సర్వకర్మలును నశించిపోయినవి. అర్చిరాదిమార్గముద్వారా పోయి శ్రీవైకుంఠలోకమందు బ్రహ్మమును పొందిన పిదపనే స్వాభావికమైన జ్ఞానవికాసమును పొందుచున్నాడు. "తస్య తావదేవ చిరమ్"అను శ్రుతి స్థూలశరీరమును విడచునంతవరకును విలంబమనుచున్నది. ఇక సుఖదుఃఖములకు కారణమైన కర్మలు నశించినందున మోక్షమే అనుచున్నది. అయినను, జ్ఞానసంకోచమునకు కారణమైన సూక్ష్మమైనకర్మశేషము అనువర్తించుచున్నది. "పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణ అభి నిష్పద్యతే" (పరంజ్యోతిని పొందినతరువాత స్వాభావికమైన జ్ఞానవికాసమోక్షమును పొందుచున్నాడు.) అని శ్రుతి చెప్పుట చూచుచున్నాము. కారణములేకుండ అంతవరకును జ్ఞానసంకోచముకలుగుటలేదు. అదియే భగవన్నిగ్రహము. ఆ జ్ఞానసంకోచమును మాత్రము కలిగించు భగవన్నిగ్రహము భగవానుని పొందిన తరువాత - పర్యంకారోహణముతరువాత భగవదనుగ్రహముచే జ్ఞానసంకోచమును కలిగించిన కర్మ నశించి స్వాభావికమైన జ్ఞానవికాసము కలుగుచున్నది. ఇట్లు చెప్పినచో దేనికిని విరోధము లేదు. అంతయును ఉపపన్నమగుచున్నది. ఈ విషయమును శ్రీవేదాంతదేశికులు "నిశ్శేషం కర్మనశ్యతే ఇహాయది" అని ఆరంభమగు అధికరణసారావళీశ్లోకము(354)లో

"స్యాద్ధీసంకోచమాత్రస్థితికృత అనుగతః సూక్ష్మసంస్కారయోగః" అనిప్రసాదించియున్నారు.

ప్రశ్న:- సూక్ష్మశరీరముతో అర్చిరాదిమార్గమందు పోవుచున్న విద్వాంసుడు సూక్ష్మశరీరమును ఎప్పుడు వదలుచున్నాడు? "తాం విరజాం మనసా అధ్యేతి" అనుటచే సూక్ష్మశరీరమును విరజయొక్క ఇవతలిఒడ్డుననే వదలి సంకల్పముచేత - ధర్మభూతజ్ఞానముచే విరజానదిని దాటుచున్నాడని చెప్పవలెనుగదా! విద్వాంసుడు విరజానదిలో స్నానముచేయుచున్నాడా? లేదా?

సమాధానము:- శ్రుతిలో "తాం విరజాం మనసా అధ్యేతి" అని చెప్పియుండుటయొక్క అర్థమును తెలసిన నడాదూరమ్మాళ్ "ముక్తోర్చిర్దినపూర్వపక్ష" అను శ్లోకములో "సీమాన్తసింధ్వాప్లుతః" (వైకుంఠలోకపు ఎల్లలోనున్న విరజానదిలో మునిగి) అని ప్రసాదించియున్నారు. కనుక స్నానము చేయుననియే చెప్పవలెను. శ్రీవేదాంతదేశికులు పరమపదసోపానమందు ఎనిమిదవ "దివ్యదేశప్రాప్తి" పర్వముయొక్క ఆరంభములో అత్యద్భుతమైన అర్చిరాది పదవిలో నిత్యసూరులతో గొప్పగా పోయి విమల, మధురసురభితశీతలమైన విరజాప్రవాహమునందు అవగాహించి మలినరహితుడై..." అని ప్రసాదించిరి. అనగా అర్చిరాదిమార్గముద్వారా పోయి మలినములేనిదియును రుచిగలదియు మంచి సుగంధముగలదియు చల్లనిదియు అయిన విరజాప్రవాహమందు మునిగి తనతో చేరియున్న భూతసూక్ష్మములచే తయారైన సూక్ష్మశరీరమును అందు వదలివేసి నిర్మలుడై అని అర్థము. ఇట్లు విరజానదిలో స్నానము చేయుచున్నాడనియు, ఆనదిలోనే సూక్ష్మ శరీరమును వదలుచున్నాడనియు స్పష్టముగా ప్రసాదించియున్నారు.

న్యాయసిద్ధాంజనములో నిత్యవిభూతిపరిచ్ఛేదములో "పరమపదేఽపి, అర్చిరాదిమార్గేణ సూక్ష్మశరీరస్య"



**॥ అనియమాధికరణమ్॥ 3-3-13 ॥**

***॥ సి.సూ.॥ అనియమః సర్వేషామవిరోధః శబ్దానుమానాభ్యామ్ ॥ 3-3-32 ॥***

**ఉపకోసలాదిషు యేషూపాసనేష్వర్చిరాదిగతిః శ్రూయతే, కిం తన్నిష్ఠానామేవ తయా బ్రహ్మప్రాప్తిః ఉత సర్వేషాం**

అను పంక్తులకు ఉపనిషద్భాష్యకారులు శ్రీరంగరామానుజులు వ్యాఖ్యానములో "అత్ర పరమపద శబ్దః విరజానద్యభిప్రాయః విద్యామాహాత్మ్య అనువృత్తసూక్ష్మశరీరస్య విరజాస్నానానన్తరమేవ నివృత్తిప్రతిపాదనాత్ విరజాయాః శుద్ధసత్త్వమయత్వాత్" అని ప్రసాదించియున్నారు. రత్నపేటికలో "అత్ర పరమపదశబ్దేన విరజానదీరూపశుద్ధసత్త్వద్రవ్యం వివక్షితమ్ సూక్ష్మశరీరస్య విరజానదీతరణవిరహాత్ స్నానానన్తరమేవ తన్నివృత్తే ఇచ్ఛా". ఇచ్చట పరమపదశబ్దముచే విరజానదియను శుద్ధసత్త్వద్రవ్యము చెప్పబడియున్నది. సూక్ష్మశరీరముతో విరజానదిని దాటుట సాధ్యముగాదు గనుక నదిలో స్నానముచేయునపుడు ఆ సూక్ష్మశరీరమును విడచి అచటినుండి సంకల్పముచే దాటుచున్నాడని ప్రసాదించియున్నారు. ఇట్లు విరజానదిలో స్నానము చేయు చున్నాడనియు, విరజానదిలోనే సూక్ష్మశరీరమును వదలుచున్నాడనియు నిర్ణయింపబడియున్నది.

సాంపరాయాధికరణము ముగిసినది.

## ॥అనియమాధికరణము ॥ 3-3-13 ॥

***సంగతి:-*** వెనుకటి అధికరణములో అర్చిరాదిగమనమును గురించినప్రస్తావము వచ్చినందున అర్చిరాదిగమనము సర్వవిద్యానిష్ఠులకును ఉన్నదనియు, అది వాటన్నిటికిని సాధారణమనియు (సర్వవిద్యా-నిష్ఠులును అర్చిరాదిమార్గమందు పోయియే బ్రహ్మమును పొందుదురు) అనువిషయమును నిర్ణయించుటకై ఈ అధికరణము ఆరంభింపబడినది.

**విషయము:-** అర్చిరాదిమార్గగమనమును గురించినది.

**సంశయము:-** అర్చిరాదిగతి ఉపకోసలవిద్య, పంచాగ్నివిద్య, పర్యంకవిద్యల ప్రకరణములలో చెప్పబడి యున్నది. కనుక, ఈ విద్యానిష్ఠులుమాత్రము సన్నిధిసమామ్నాత ఉపాసనానిష్ఠులుమాత్రమే అర్చిరాది మార్గములో వెళ్ళి బ్రహ్మమును పొందుదురు అని చెప్పవలెనా? లేక సర్వబ్రహ్మవిద్యానిష్ఠులును అర్చిరాదిమార్గములోనే వెళ్ళుదురు అని చెప్పవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** కొన్నివిద్యలలో మాత్రము అర్చిరాదిగమనమును గురించి చెప్పబడినందున, ఆ విద్యానిష్ఠులకుమాత్రము అర్చిరాదిగమనము ఉన్నదని చెప్పవలెనని తోచుచున్నది. పంచాగ్నివిద్యనుగురించి చెప్పునపుడు "యేచేమే అరణ్యే శ్రద్ధామ్ తప ఇత్యుపాసతే.... అరణ్యే శ్రద్ధా సత్యం ఉపాసతే" అని బ్రహ్మోపాసకులు అందరిని సాధారణముగా చెప్పుటచే సమస్తవిద్యానిష్ఠులకును అర్చిరాది గమనముండునని చెప్పవలెనని తోచుచున్నది. అనగా సత్యం తపః అను శబ్దములు ఉపాస్యమైన బ్రహ్మమును చెప్పుటచే సర్వవిద్యానిష్ఠులకును బ్రహ్మమే ఉపాస్యము గనుక సర్వవిద్యానిష్ఠులకును అర్చిరాదిగమనము ఉన్నదని తాత్పర్యము. తపః సత్య శబ్దములు బ్రహ్మమును చెప్పునని చెప్పుటకంటె సత్యవచనాదులనే చెప్పుట ఉచితమగునుగనుక, అట్లు ప్రసిద్ధియుండుటచే ఇతరవిద్యానిష్ఠులకు అర్చిరాదిగమనము లభించదని చెప్పవలెనని తోచుచున్నది. సర్వవిద్యాసాధారణ్యబోధకశాస్త్రసత్త్వాస్త్వాభ్యాం సంశయః। ఇందులో ఏపక్షము

బ్రహ్మోపాసననిష్ఠానామితి సంశయే - ఇతరేష్వనామ్నానాత్, (ఛాం.5-10-1) "యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే", శ్రద్ధాం "సత్యముపాసతే" (బృ.8-2-14) ఇతి ఇతరసకలబ్రహ్మవిద్యోపస్థాపకత్వే ప్రమాణాభావాచ్చ తన్నిష్ఠానామేవేతి నియమో ప్రాప్తేఽభిధీయతే - అనియమః - ఇతి। సర్వేషాం- సర్వోపాసననిష్ఠానాం తయైవ గన్తవ్యత్వాత్ తన్నిష్ఠానామేవేతి నియమో

---

యుక్తియుక్తమో నిర్ణయించలేనందున సంశయము కలుగుచున్నది.

### ॥ సి.సూ.॥ అనియమః సర్వేషామవిరోధః శబ్దానుమానాభ్యామ్ ॥ 3-3-32 ॥

**సూత్రార్థము:- సర్వేషాం అనియమః=** ఉపాసకులందరిచేతను వ్యత్యాసములేక (అర్చిరాదిగతి చేతనే బ్రహ్మము) పొందబడుచున్నది. (ఎందుచేతననగా,) **శబ్దానుమానాభ్యామ్=** (అట్లు అంగీకరించిననే) శ్రుతి స్మృతులతో విరోధము లేకపోవును.

**పూర్వపక్షము:-** ఇతరేషు అనామ్నానాత్- ఇతరవిద్యలలో అర్చిరాదిగమనమును గురించి చెప్పబడ నందున సర్వవిద్యానిష్ఠులకును అర్చిరాదిగమనము సాధారణమని చెప్పుట కుదరదు.

ఛాందోగ్యమందు 'తద్యే ఇత్థం విదుః యేచ ఇమే అరణ్యే శ్రద్ధాం తప ఇత్యుపాసతే తే అర్చిషమేవ అభిసంభవన్తి' (వెనుక చెప్పబడిన సంసారిజీవుని స్వరూపము తత్ అనుటచే పరామర్శింపబడుచున్నది. తత్ - ప్రత్యగాత్మస్వరూపమును, యే - ఎవరు, ఇత్థమ్- వెనుక చెప్పబడినవిధముగా ద్యు, పర్జన్య, పృథివీ, పురుష, యోషిత్తులలో, శ్రద్ధా-సోమ-వృష్టి-అన్న-రేతశ్శరీరకముగాను, దేహాదివిలక్షణప్రకృతివియుక్తముగను బ్రహ్మాత్మకముగను ఎవరు ఉపాసింతురో, తే - వారును, ఎవరు, అరణ్యే- అడవులలో నుండి శ్రద్ధతో తపశ్శబ్దముచే చెప్పబడిన బ్రహ్మమును ఉపాసించుదురో, వారును అర్చిరాదిగతిని పొందుదురు) అనియు, వాజసనేయకమందును "యః ఏవం ఏతద్విదుః యేచ అమీ అరణ్యే శ్రద్ధా సత్యమ్ ఉపాసతే తే అర్చిషమేవ అభిసంభవన్తి॥" అనియు చెప్పియుండుటచే, పంచాగ్నివిద్యానిష్ఠులకువలె, యేచేమే-... అని విద్యాంతర-నిష్ఠులకును అర్చిరాదిగతియనునది చెప్పియుండుటచే అందరికిని అర్చిరాదిగమనమున్నదనియే చెప్పవలెను. (ఈవిధముగా సిద్ధాంతికి అభిమతమైన వాక్యనిర్వాహమును చెప్పి ఆక్షేపింపబడుచున్నది) ఈ ఆక్షేపమును పూర్వపక్షి నిరసించుచున్నాడు - "శ్రద్ధాతప ఇత్యుపాసతే" శ్రద్ధను సత్యముగా ఉపాసించుదురు అని ఇతరములైన సకలబ్రహ్మవిద్యలయొక్క ఉపస్థాపకత్వమందు ప్రమాణాభావముచే ఈ వాక్యములకు పంచాగ్నివిద్యతప్ప మిగతా అన్నిబ్రహ్మవిద్యలను చెప్పుననుటకు కారణము లేనందున, పంచాగ్నివిద్యానిష్ఠులకు మాత్రమే అని చెప్పవలెను. అనగా, ఆ వాక్యములలో శ్రద్ధ, సత్యవచన తపోనిష్ఠులకు మాత్రమే అర్చిరాది చెప్పబడుచున్నది. సత్య,తపశ్శబ్దములకు ప్రసిద్ధమైన అర్థమును వదలి, బ్రహ్మపరముగా అర్థమును చెప్పుటకు ఏ ఒక్క కారణమును కుదరనందున సత్య, తపశ్శబ్దములచే బ్రహ్మమును చెప్పుచున్నవని చెప్పుట కుదరదు గనుక ఆ విద్యానిష్ఠులకు మాత్రమే అని పూర్వపక్షియొక్క అభిప్రాయము.

అంతేగాక మీరు చెప్పినవిధముగా సర్వవిద్యానిష్ఠులకును అర్చిరాదిగతి ఈ వాక్యములచేత చెప్పబడుచున్నట్లు అంగీకరించినచో, ఛాందోగ్యమందు ఉపకోసలవిద్యాప్రకరణములో ఆ విద్యానిష్ఠులకు అర్చిరాదిగతి విధానము వ్యర్థమగును. రెండు ఉపనిషత్తులలో పంచాగ్నివిద్య చెప్పబడియుండుట శ్రోతలు వేరువేరుగానుండుటచే రెండు ఉపనిషత్తులలో చెప్పబడియున్నది. అవిశేషపునః శ్రవణమ్ ఉండుట



నాస్తి। సర్వేషాం తయైవ గమనే హి సతి, శబ్దానుమానాభ్యాం - శ్రుతిస్మృతిభ్యామవిరోధః। అన్యథా విరోధః ఏవేత్యర్థః। శ్రుతి స్తావత్ ఛాన్దోగ్యవాజసనేయకయోః పఞ్చాగ్నివిద్యాయా మర్చిరాదిమార్గేణ సర్వబ్రహ్మోపాసననిష్ఠానాం గమనమాహ। "య ఏవమేవతద్విదుః, యే చామీ అరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే, తేఽర్చిష మభిసంభవన్తి॥ ఇతి ఛాన్దోగ్యే। "య ఇత్థం విదుః" ఇతి

---

గమనీయము. ఈవిధముగా ఉపకోసలవిద్యయందు లేనందున వ్యర్థమే యగును అని తాత్పర్యము.

**సిద్ధాంతము:-** అనియమః-ఉపకోసలపంచాగ్నివిద్యానిష్ఠులకుమాత్రమే అర్చిరాదిగమనము అని నియమము లేదు. సర్వేషాం - అన్నివిద్యలచేతను ఉపాసించువారు అర్చిరాదిమార్గములోనే బ్రహ్మమును పొందవలసి యుండుటచే ఉపకోసలపంచాగ్నివిద్యతో ఉపాసించువారికే అని ఒక నియమమును చెప్పకూడదు. ఎందులకనగా- సర్వేషాం- అందరు ఉపాసకులును అర్చిరాదిమార్గములోనే పోయిననే బ్రహ్మమును పొంద వలసి యుండుటచే, నియమము లేదు. సర్వవిద్యానిష్ఠులును ఆ మార్గమందు పోయిననే శబ్దానుమానాభ్యాం - శ్రుతిస్మృతులతో అవిరోధః- విరోధము లేకపోవుట - ఈ అర్థమునకు విరోధము లేకుండనుండును. ఇట్లు అంగీకరించకపోయినచో, విరోధమే వచ్చును. "ఏవమేతద్విదుః యే చ అమీ శ్రద్ధాం సత్యం ఇత్యుపాసతే తే అర్చిషం అభిసంభవన్తీతి" వాజసనేయకమందును అర్చిరాదిమార్గముచే సర్వబ్రహ్మోపాసకులకును గమనము చెప్పబడియున్నది. అనగా, "యే ఇత్థమ్ విదుః" అని పంచాగ్నివిద్యానిష్ఠులను చెప్పి, "యేచేమే" అను పదములచేత శ్రద్ధాపూర్వకముగా అనగా శ్రద్ధతో బ్రహ్మోపాసన చేయువారిని గురించి అర్చిరాదిగతి చెప్పబడియున్నది.

అయ్యా పూర్వపక్షమందు మీరు ఈ విధముగా అర్థము చెప్పి ఆక్షేపించునపుడు సత్య, తప శబ్దములకు ప్రసిద్ధార్థపరిత్యాగము చేయుటకు కారణము లేదని చెప్పి యున్నాము.

స్వామీ! వాస్తవమే! దానికి ప్రమాణము - కారణము చెప్పుచున్నాను వినుడు. 'సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ', 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్యమ్' అనియు, సత్యశబ్దముచే బ్రహ్మమును చెప్పియుండుట గమనించ వలెను. తపః శబ్దము సత్యశబ్ద స్థానములో చెప్పబడియుండుటచే సత్యశబ్దమునకు చెప్పిన అర్థమే దీనికి గ్రహించవలెను. పైగా, "పరమం యో మహత్తపః" అనునపుడుకూడ తపఃశబ్దము బ్రహ్మవాచకముగా చెప్పబడి యుండుటయు గమనీయము. శ్రద్ధాపూర్వకముగా బ్రహ్మోపాసనము చేయవలెను అనుదానిని 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్యమ్' అని ఆరంభించి "శ్రద్ధాత్వేవ విజిజ్ఞాసితవ్యా" అని చెప్పబడియున్నది. స్మృతి లోకూడ - గీతలో "అగ్నిర్జ్యోతి రహః శ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్। తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మవిదో జనాః" (గీ. 8-24) (అగ్ని, పగలు శుక్లపక్షము, ఉత్తరాయణము - ఈ మార్గమందు పోవు బ్రహ్మవేత్తలు బ్రహ్మమును పొందుదురు.) అని చెప్పబడియున్నది. అనగా, ఇచట విద్యావిశేషమును చెప్పక 'బ్రహ్మ బ్రహ్మవిదో జనాః' అని సామాన్యముగా చెప్పబడియుండుటచే సర్వవిద్యానిష్ఠులకును అర్చిరాదిగతి యుండునని నిశ్చయింపబడు చున్నది. ఈవిధముగా అనేక శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. అవి యేవనగా - "తయా ఊర్ధ్వమాయన్ అమృతత్వమేతి" (అర్చిరాదిమార్గములో పైకి ప్రయాణముచేసి, మోక్షమును పొందుచున్నాడు). 'సూర్యద్వారేణ తే విరజాః ప్రయాన్తి'(మూర్ధన్యనాడిద్వారా స్థూలశరీరమునుండి బైటకు వచ్చి, వీరు సూర్యకిరణములద్వారా సూర్యమండలమును చేరి, విరజను పొందుచున్నారు. 'అథ ఉత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యా

**పఞ్చాగ్నివిద్యానిష్ఠాన్ "యే చేమే" ఇత్యాదినా శ్రద్ధాపూర్వకం బ్రహ్మోపాసీనాం శ్చోద్దిశ్య అర్చిరాదికా గతిరుపదిశ్యతే (త్రై.ఆన.1) "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ", "సత్యంత్వేవ విజిజ్ఞాసితవ్యమ్" (ఛాం.7-17) ఇతి సత్యశబ్దస్య బ్రహ్మణి ప్రసిద్ధేః తపశ్శబ్దస్యాపి తేరైకార్థ్యాత్ సత్యతపశ్శబ్దాభ్యాం బ్రహ్మైవాభిధీయతే। "శ్రద్ధాపూర్వకం బ్రహ్మోపాసనం చాన్యత్ర శ్రుతమ్", "సత్యం త్వేవ**

---

ఆత్మానం అన్విష్య ఆదిత్యం అభిజ్యన్తే' (తపః శ్రద్ధాద్యంగకమైన ఉపాసనచే పరమాత్మను ఉపాసనము చేసి, ఆదిత్యుని పొందుచున్నారు అని యు శ్రుతులు చెప్పుచున్నవి. స్మృతులును

స హి ఆశ్రమః విజిజ్ఞాస్యః సమస్తైః ఏవమేవ తు।
ద్రష్టవ్యస్తు అనుమన్తవ్యః శ్రోతవ్యశ్చ ద్విజాతిభిః॥

యః ఏవం ఏనం యజన్తి యే చ ఆరణ్యకమాశ్రితాః।
ఉపాసతే తపః సత్యం శ్రద్ధయా పరయాయుతా॥

క్రమాత్ తే సంభవంతి అర్చిరహః శుక్లం తథా ఉత్తరమ్।
అయనం దేవలోకం చ సవితారం స వైద్యుతమ్॥

తత్ర తత్పురుషో దివ్యో అమానవః బ్రహ్మ లౌకికాన్।
కరోతి పునరావృత్తిః తేషాం ఇహ న విద్యతే॥

(అన్ని ఆశ్రమములవారును ఉపాసించదగినవాడు. ద్విజాతి- త్రైవర్ణికులు శ్రవణ,మనన నిదిధ్యాసనములను చేయుటకు తగినవారు. ఎవరు పరమాత్మను శ్రవణమననాదులచే తెలుసుకొని ఆడవులకు పోయి, శ్రద్ధాపురస్సరముగా తపః- సత్యమును, (తపస్, సత్య శబ్దవాచ్యుడైన బ్రహ్మమును శ్రద్ధతో ఉపాసింతురో వారు క్రమముగా అర్చిస్సు, (అగ్నిలోకమును)చేరి, పగలు, శుక్లపక్షము, ఉత్తరాయణము, సంవత్సరము, వాయులోకము, సూర్యుదు, చంద్రుడు విద్యుత్పురుషుడు అనబడు అమానవుడు వీరిద్వారా బ్రహ్మలోకమును పొందుచున్నారు. లౌకికమైన కార్యబ్రహ్మయొక్క లోకమును పొందినవారివలె వీరు తిరిగివచ్చుట యనునది యుండదు అని ఉపబ్రహ్మణము చెప్పుట గమనీయము. అనగా, ఛాందోగ్య, వాజసనేయకశ్రుతుల అర్థమును వివరించి చెప్పబడియుండుట చూడవచ్చునని అర్థము.

అయ్యా, అన్నివిద్యలను అనుష్ఠించినవారికిని అర్చిరాదిగతి యున్నదని చెప్పినచో, ఛాందోగ్యములో ఉపకోసలవిద్యయందును పంచాగ్నివిద్యాప్రకరణమునందును అర్చిరాదిగతిని ప్రత్యేకముగా ఎందుకు చెప్పుట జరిగినది? అనగా, పంచాగ్నివిద్యాప్రకరణములో చెప్పబడినందుననే ఉపకోసలవిద్యానిష్ఠునికి అర్చిరాదిగతి ప్రాప్తమని యుండగా, ఉపకోసలవిద్యయందు చెప్పబడినది వ్యర్థమేనా? వ్యర్థం సత్ కిఞ్చిత్ జ్ఞాపయతి అను న్యాయమునుబట్టి ఆయావిద్యానిష్ఠులకు మాత్రము అని చెప్పవలెనుగదా! అని తాత్పర్యము.

అయ్యా! సర్వవిద్యానిష్ఠులకు అర్చిరాదిగతి ప్రాప్తము గనుక, ఉపకోసలవిద్యలో చెప్పబడినది అనువాదమాత్రమేనని గ్రహించవలెను. "తత్ యే ఇత్థమ్ విదుః" అని ఆరంభించి, "యే చేమే అరణ్యే' అని



**విజిజ్ఞాసితవ్యమ్" ఇత్యుపక్రమ్య, శ్రద్ధాత్వేవ విజిజ్ఞాసితవ్యా" ఇతి। స్మృతిరపి, అగ్నిర్జ్యోతిరహః శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్। తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః" (గీ.8-24) ఇతి సర్వేషాం బ్రహ్మవిదామనేనైవ మార్గేణ గమనమిత్యాహ। ఏవం జాతీయకాః శ్రుతిస్మృతయో బహ్వ్యః సన్తి। ఏవం సర్వవిద్యాసాధారణీ ఇయం గతిః ప్రాప్తైవోపకోసలవిద్యాదావనూద్యతే॥ 32 ॥**

**॥ ఇతి అనియమాధికరణమ్॥ 13 ॥**

---

యున్న వాక్యమునకు ఆ ప్రకరణములో శ్రుతమైన - చెప్పబడిన, అర్చిరాదిగతి ఆ విద్యానిష్ఠులకు మాత్రము అని పూర్వపక్షి సంకోచించి అర్థమును చెప్పుచున్నాడు. అచ్చటచ్చట గతియనునది చెప్పబడి యుండుటచే అనువాదమేనని అభిప్రాయము. సిద్ధాంతి పంచాగ్నివిద్యాప్రకరణమందు సంకోచించి చెప్పనవసరము లేదని అనుచున్నాడు. ఉపకోసలాదివిద్యాప్రకరణమందే అనువాదమనుచున్నారు.

బ్రహ్మోపాసకులు అందరును అర్చిరాదిగతిచింతనము చేయవలెను. అది సిద్ధించుటకు ఈ అధికరణములో సర్వవిద్యానిష్ఠులకును అర్చిరాదిగమనము ఉన్నదని నిర్ణయించబడినది.

సర్వేషామ్- అందరు ఉపాసకులకును అర్చిరాదిమార్గముతోనే బ్రహ్మప్రాప్తి శ్రుతిసిద్ధమగుటచే ఉపకోసలవిద్యానిష్ఠులకు మాత్రము అర్చిరాదిగతి అనునియమము సంభవించదు అనియమా- ఈవిధముగా నియమము లేకపోవుటను - అందరు సర్వవిద్యానిష్ఠులకును అర్చిరాదిగతియనునది ఉన్నదని అంగీకరించి నందుననే శబ్దానుమానం యామ్ - శ్రుతిస్మృతులతో విరోధములేదని చెప్పబడుచున్నదని సూత్రార్థము.

**ప్రశ్న**- అయ్యా! అర్చిరాది (మార్గ)గతి చింతనమును చేయుటకు అర్చిరాదిమార్గమనునది సర్వవిద్యానిష్ఠులకును సామాన్యమైనదని చెప్పవలెనా? అర్చిరాది(మార్గ)గతి చింతనము చేయనవసరము లేదే! సర్వవిద్యానిష్ఠులును అర్చిరాదిమార్గచింతనము చేయవలెను అనుటకు ప్రమాణమేమున్నది?

**సమాధానము:-** "అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి", "మామేవ యే ప్రపద్యన్తే మాయాం ఏతాం తరన్తితే" "మోక్షమిచ్ఛేత్ జనార్దనాత్" ఇత్యాది వాక్యములచే తనను ఆశ్రయించినవారికి భగవానుడు మోక్షమును ఇచ్చుటకు ఉత్సుకుడైయున్నాడని తెలియుచున్నది. ఆ పార్థసారథి గీతలో మోక్షమును పొందవలెను అని కోరినవాడు ఉపాదేయమైన - పొందబడవలసిన అర్చిరాదిమార్గమును అగ్నిర్జ్యోతిః అనుటచేతను, విడవవలసినదానిని "ధూమోరాత్రిః" అని చెప్పుటచేతను సూచించి, ఆ తరువాత, "నైతే సృతీ పార్థ! జానన్ యోగీ ముహ్యతి కశ్చన"(8-28)(ఓ అర్జునా! ఈ రెండుదారులనూ తెలుసుకొనిన ఏ యోగియు, మరణ కాలమున ఎట్టి మోహమును పొందడు. అర్చిరాది మార్గమును తలంచుకొనుచుండువాడు అర్చిరాది మార్గములోనే పయనించును. కనుక ఓ అర్జునా! నీవు ప్రతి దినము అర్చిరాదిమార్గచింతనమును చేయుట అను యోగమును చేయుచుండుము) అని ప్రసాదించియుండుటచేత సర్వవిద్యానిష్ఠులును అర్చిరాదిగతిచింతనము చేయవలెను అని నిశ్చయింపబడుచున్నది. అర్చిరాదిగతిచింతనము అనునది ఉపలక్షణము. బ్రహ్మప్రాప్తికి ఉపయుక్తమైన దేహావసానమందు సర్వకర్మలును నాశము (సాంపరాయాధికరణార్థము)పొందును. నశించిన పుణ్యములు సుహృత్తులకును, పాపములు ద్వేష్టలకును సంక్రమించును అని హానోపాయనములను (హాన్యధికరణార్థము), విరజానదీతరణము మొదలైనవన్నియు ఫలములగుటచే వాటినన్నింటిని ఉపాయ దశలోకూడ తలంచుకొనవలెను.

**ప్రశ్న:-** హానోపాయనచింతనము విద్యాంగమే. అయినను, ఆ అంగమును పైన నాలుగవ పాదమందు

## ॥ అక్షరద్యధికరణమ్ ॥ 3-3-14 ॥

### ॥ సి.సూ.॥ అక్షరధియాం త్వవిరోధః సామాన్యతద్భావాభ్యా మౌపసదవ త్తదుక్తమ్॥ 3-3-33 ॥

బృహదారణ్యకే శ్రూయతే (బృ. 5-4-4) ఏతద్వై తదక్షరం గార్గి, బ్రహ్మణా అభివదన్తి అస్థూలమనణ్వ మహ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహమచ్ఛాయమతమోవాయ్వనాకాశమసఙ్గమరసమగన్ధ మచక్షుష్కమశ్రోత్రమవాగమనోతేజస్క మప్రాణ మసుఖ మమాత్ర మనన్తర మబాహ్యమ్। న తదశ్నాతి కిఞ్చన...। ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ

చింతించవలెనేగాని విద్యాస్వరూపోపదేశపరమైన ఈ పాదమందు అంగమునుగురించి తలంచుట ఉచితము కాదే! కనుక, అంగపాదమందు చెప్పవలసినదానిని ఈ పాదములో చెప్పుట అసంగతము- కుదరదు.

**సమాధానము:-** విద్యాంగములు రెండువిధములు. కొన్ని జ్ఞానరూపములు, కొన్ని క్రియారూపములు. జ్ఞానరూపమైన గతిచింతనాదులు ప్రధానభూతవిద్యవంటివి అని స్పష్టము చేయుటకు ఇచ్చట చెప్పబడినది. కర్మరూపమైన అంగములు అధికముగా అంగపాదమందు చింతింపబడును. జ్ఞానరూపమైన అర్చిరాది-చింతనము కర్మలకంటె విలక్షణమైనది అని తెలుపుటకు ఈ పాదములో హానాదిచింతనమును సూత్రకారులు చెప్పియుండుట సంగతమేయగును.

అనియమాధికరణము ముగిసినది.

## ॥ అక్షరద్యధికరణము ॥ 3-3-14 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో బ్రహ్మోపాసనము చేయువారందరికిని అర్చిరాదిగతి యుండునని నిర్ణయింపబడినది. ఆవిధముగనే సర్వబ్రహ్మవిద్యలయందును అస్థూలత్వాది గుణములు అనుసంధింపబడవలెనని ఈ అధికరణములో చెప్పబడుచున్నది.

**విషయము:** 'ఏతద్వై తదక్షరం బ్రాహ్మణా అభివదంతి అస్థూలం, అనణు, అహ్రస్వం, అదీర్ఘం, అలౌకికం, అచ్ఛాయం, అతమః, అవాయు, అనాకాశం, అసంగం, అరసం, అగంధం, అచక్షుష్కం, అశ్రోత్రం, అవాక్, అమనః, అతేజస్కం, అప్రాణం, అసుఖం, అమాత్రం, అనంతరం, అబాహ్యం, న తత్ అశ్నాతి కించన, ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే, గార్గి, సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః' (బృ.5-8-7) (గార్గియొక్క ప్రశ్నకు యాజ్ఞవల్క్యులు సమాధానము చెప్పు ప్రకరణములో ఈ శ్రుతి(విషయ)వాక్యమున్నది. గార్గి అన్ని ఉపనిషత్తులలోను 'యస్య తమః శరీరం, యస్యఅవ్యక్తం శరీరం' ఇత్యాదులచే ప్రసిద్ధమైన అక్షరము - న క్షరతీతి అక్షరం- స్వరూపమందును స్వభావమందును మార్పులు లేని బ్రహ్మము అవ్యాకృతమైన ఆకాశమునకును - పరమాకాశమైన శ్రీవైకుంఠమునకును, ఆధారమని బ్రహ్మవేత్తలు చెప్పుదురు. ఆ బ్రహ్మమును గురించి వివరించి చెప్పుచున్నాను, అస్థూలం- స్థూలము కంటె భిన్నమైనది, పెద్దదిగానున్నదాని కంటె వేరైనది. అట్లైనచో అణువుగా - సూక్ష్మమైనదిగా ఉన్నదా అన్నచో అది అనణు- సూక్ష్మమైనదికాదు. అట్లైనచో, దీర్ఘమైనదా అన్నచో అది దీర్ఘము కాదు. ఇట్లు మిగత అన్ని పదములకును అర్థము చెప్పుకొనవలెను. అమాత్రం అనగా మాత్ర అనునది ఇంద్రియమును చెప్పుచున్నది. అనగా బ్రహ్మము ఇంద్రియముకంటె భిన్నమైనది అని అర్థము. ఈ అక్షరశబ్దముచే చెప్పబడువాడైన పరమాత్మచేతనే సూర్యుడు చంద్రుడు, మొదలైనవారు నిలపెట్టబడి క్రిందపడకుండ నున్నారు. "ద్యౌః స చంద్రార్క నక్షత్రం ఖందిశో భూర్మహోదధిః...



విధృతౌ తిష్ఠతః" ఇతి । తథా ఆథర్వణే, "అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణ మచక్షుశ్శ్రోత్రం తదపాణిపాదమ్" (ముం.1-1-5) ఇతి ।

తత్ర సంశయః- కిమిమే అక్షరశబ్దనిర్దిష్టబ్రహ్మసంబంధితయా శ్రుతాః అస్థూలత్వాదయః ప్రపఞ్చప్రత్యనీకతా స్వరూపాః సర్వాసు బ్రహ్మవిద్యాస్వనుసన్ధేయాః, ఉత యత్ర శ్రూయన్తే తత్రైవ- ఇతి । కిం యుక్తమ్? యత్ర శ్రూయస్తత్రైవేతి । కుతః? విద్యాన్తరస్య రూపభూతానాం గుణానాం విద్యాన్తరస్య రూపత్వే ప్రమాణాభావాత్; ప్రతిషేధరూపాణామేషా మానన్దాదివత్ స్వరూపావగమోపాయత్వభావాచ్చ। ఆనన్దాదిభి రవగతస్వరూపే హి బ్రహ్మణి స్థూలత్వాదయః ప్రపఞ్చధర్మాః

వాసుదేవస్య వీర్యేణ విధృతాని'' అని చెప్పబడుట చూడుడు. ఆధర్వణములో - ముండకోపనిషత్తులో "అథ పరా యయా తదక్షరం అధికం యదేతత్ అద్రేశ్యమగ్రాహ్యమగోచరమవర్ణ మచక్షుశ్శ్రోత్రం అపాణిపాదమ్'' (1-1-5) అక్షరశబ్దముచేత చెప్పబడు పరమాత్మ జ్ఞానేంద్రియములకు విషయము కానేరడు. అగ్రాహ్యమ్- చేతులతో పట్టుకొనుటకుగాని, వదలుటకు విషయము కాడు, అగోత్రం- అతడికి కులము లేదు. అవర్ణమ్- బ్రాహ్మణక్షత్రియాదివర్ణము గలవాడు కాడు. అచక్షుశ్శ్రోత్రం-జ్ఞానేంద్రియములు లేనివాడని ప్రసిద్ధము. అపాణిపాదం - కర్మేంద్రియములు లేనివాడు. నిత్యం- కాలపరిచ్ఛేదము లేనివాడు.

**సంశయము:-** అక్షరబ్రహ్మమును చేరునని చెప్పబడిన అస్థూలత్వాదులు ప్రపంచప్రత్యనీకతా స్వరూపాప్రపంచమునకు ఎదిరితట్టైనది. బ్రహ్మము దానియొక్క ప్రపంచప్రత్యనీకత్వరూపస్వరూపనిరూపక ధర్మమైన అస్థూలత్వాది ధర్మములు అన్ని బ్రహ్మవిద్యలలోను అనుసంధింపబడవలెనా? లేక ఈ అస్థూలత్వాదులు ఏ విద్యలో చెప్పబడియున్నవో అంద్రులోమాత్రమే అనుసంధించవలెనా?

**సంశయము కలుగుటకుకారణము:-** అస్థూలత్వాదులు జ్ఞానబలైశ్వర్యాదులవలె నిరూపితస్వరూప-విశేషణములుగా గుణములుగా తీసుకొనినచో వాటిని చెప్పిన విద్యలోమాత్రము అనుసంధించవలెనని తోచుచున్నది. స్వరూపనిరూపకధర్మములుగా గ్రహించినచో అన్నివిద్యలలోను అనుసంధింపబడవలెనని తోచును. ఇట్లు ఈ గుణములు స్వరూపనిరూపకధర్మములా? లేక నిరూపితస్వరూపవిశేషములా అనుదానికి సమాధానమును నిర్ణయింపలేనందున సంశయము వచ్చుచున్నది.

### ॥సి.సూ.॥ అక్షరధియాంత్వవరోధః సామాన్యతద్భావాభ్యామౌపసదవత్తదుక్తమ్ ॥ 3-3-33 ॥

**సూత్రార్థము:** **అక్షరధియాం**= అక్షరము అనబడు పరమాత్మవస్తువునకు చెప్పబడు (అస్థూలత్వాది గుణములను గురించి) విద్యలకు, **అవరోధస్తు**= (అన్ని విద్యలయందును) సంగ్రహమే. ఎందుచేతననగా - **సామాన్యతద్భావాభ్యాం**= (బ్రహ్మము అన్ని విద్యలకును)సామాన్యమే గనుకనూ, (అస్థూలత్వాది) గుణములు బ్రహ్మమునందు అమిరియున్నవిగనుకను, **ఔపసదవత్**=ఉపసత్తునకు గుణభూతమైన మంత్రమువంటివి. తదుక్తమ్= ఈ విషయము (పూర్వమీమాంస మొదటి కాండమందును) చెప్పబడియున్నది.

**పూర్వపక్షము:-** అస్థూలత్వాదులు ఏ విద్యలో చెప్పబడియున్నవో, ఆ విద్యయందుమాత్రము వాటిని అనుసంధించవలెను. అనగా అస్థూలత్వాదులు అక్షరవిద్యలో చెప్పబడియుండుటచేత వాటిని అక్షరవిద్యలో మాత్రము అనుసంధించవలెను. ఎందుకనగా, ఒక విద్యలో ఉపాస్యములుగా చెప్పబడిన గుణములు మరియొక విద్యలో ఉపాస్యముగా చెప్పుటలో ప్రమాణాభావముచేత - ప్రమాణము లేనందున అన్ని విద్యలయందును అనుసంధించబడవలెనని చెప్పకూడదు భగవానుడు హేయప్రత్యనీకుడుగనుక అస్థూలత్వాదులును

**ప్రతిషిధ్యన్తే; నిరాలమ్బనప్రతిషేధాయోగాత్ –**

**ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే– అక్షరధియాం త్వవరోధః– ఇతి । అక్షరబ్రహ్మసంబంధినీనాస్థూలత్వావిధియాం సర్వబ్రహ్మవిద్యాస్వవరోధః– సంగ్రహణమిత్యర్థః । కుతః? సామాన్యతద్భావాభ్యామ్– సర్వేషూపాస్యస్యాక్షరస్య బ్రహ్మణః సమానత్వాత్, అస్థూలత్వాదీనాం తత్స్వరూపప్రతీతౌ భావాచ్చ । ఏతదుక్తం భవతి– అసాధారణాకారేణ గ్రహణం హి వస్తునో**

ప్రపంచప్రత్యనీకాకారమును చెప్పుటచేత వస్తుసామర్థ్యముచేత అన్ని విద్యలయందును అనుసంధించవలెనని చెప్పుట కుదరదు. ఇవి ప్రతిషేధరూపముగా - స్థూలాద్భిన్నం -పెద్దదిగానుండుటకంటె వేరైనదిగానుండుట. వీటికి ఆనందాదులవలె బ్రహ్మస్వరూపమును తెలుసుకొనుటకు ఉపాయమగుట అనునది లేదు. ఆనందాది స్వరూపనిరూపకధర్మములచే బ్రహ్మస్వరూపము తెలుసుకొనిన పిదప బ్రహ్మమునందు స్థూలత్వాది ప్రపంచధర్మములు లేవని చెప్పబడుచున్నది. అస్థూలత్వాదులను చెప్పు శ్రుతి చెప్పుచున్నది. అనగా, “లబ్ధరూపే క్వచిత్ తాదృగేవ నిషిధ్యతే'' (ఒక వస్తువు సిద్ధించినచో అందు ఏదో ఒకదానిని నిషేధించ వచ్చును అను న్యాయము ప్రకారము) బ్రహ్మము అనునది ఒకటి సిద్ధించక అందులో స్థూలత్వాదులు నిషేధించుట సాధ్యము కాదుగదా! కనుక, ఆనందాదులచే బ్రహ్మస్వరూపమును తెలుసుకొన్న తరువాత అందు అస్థూలత్వాదులు స్వరూపనిరూపకధర్మములు కానేరవు.

సిద్ధాంతము:- అక్షర ధియాం అవరోధః - అక్షరబ్రహ్మసంబంధియైన అస్థూలత్వాదులు అన్ని బ్రహ్మవిద్యలలో చేర్చి అనుసంధించబడవలెను. అవరోధః- సంగ్రహణమ్ - చేర్చుకొనవలెను అని అర్థము. ఎందులకనగా - సామాన్య తద్భావాభ్యాం - అన్ని ఉపాసనలలోను ఉపాస్యమైన అక్షరబ్రహ్మము, సమానత్వాత్- సమానముగనుక అస్థూలత్వాదిగుణములును (దాని స్వరూపప్రతిపత్తిలో) భావాశ్చ- అనువర్తించుచున్నవి. అనగా, గుణములు ప్రధానమును అనువర్తించునవి గనుక ప్రధానమైన అక్షరబ్రహ్మము సర్వవిద్యలయందును అనువర్తించును గనుక, అనుసంధింపబడవలెను గనుక, దాని గుణములకును అనుసంధేయత్వము - అనువర్తించుచున్నదని తాత్పర్యము; సామాన్యతద్భావం- రెండును కలసి హేతువులు. అన్ని బ్రహ్మవిద్యలలో, బ్రహ్మము ఉపాస్యముగా నున్నదన్నచో అస్థూలత్వాది గుణములకు బ్రహ్మస్వరూపప్రతీతికి అనుబంధిత్వము - కారణత్వము ఎట్లు సంభవించును? ఏతదుక్తం భవతి - ఒక వస్తువును తెలుసుకొనవలెను అన్నచో దాని అసాధారణ - దానికి మాత్రమేయున్న ఆకారముతో గదా తెలుసుకొనవలెను! ఎచ్చట బ్రహ్మమును తెలుసుకొన వలెననినను, దాని అసాధారణాకారముతో తెలుసుకొనవలెను. ఆనందాదులు స్వరూపనిరూపకధర్మములుగా ఆనందాద్యధికరణములో నిర్ణయింపబడియుండుటచేతను కేవల ఆనందాదులు ప్రత్యగాత్మలోకూడ నున్నవిగనుక అవి బ్రహ్మమునకు అసాధారణాకారము కానేరదు. హేయప్రత్యనీకత్వవిశిష్టానందాదులే బ్రహ్మకు అసాధారణాకారము.

అయ్యా, హేయసంబంధాభావమనునది ప్రత్యగాత్మకు గూడ గలదే హేయప్రత్యనీకానందాదులు బ్రహ్మమునకు అసాధారణమని దేనివలన చెప్పుచున్నారు?

అయ్యా, ప్రత్యగాత్మయనునది స్వతః - యథార్థముగా- హేయప్రత్యనీకమే. కాని, హేయసంబంధమును పొందుటకు దానికి యోగ్యతయున్నది. అది పరమాత్మకి లేదు.



**గ్రహణమ్ । న చ కేవలమానన్దాది బ్రహ్మణో ఽసాధారణమాకారముపస్థాపయతి; ప్రత్యగాత్మన్యప్యానన్దాదేర్విద్యమానత్వాత్ । హేయప్రత్యనీకో హ్యానన్దాదిర్బ్రహ్మణోఽసాధారణం రూపమ్॥ ప్రత్యగాత్మనస్తు స్వతో హేయవిరహిణోఽపి హేయసమ్బన్ధయోగ్యతాఽస్తి; హేయప్రత్యనీకత్వం చ చిదచిదాత్మకప్రపఞ్చధర్మభూతస్థూలత్వాది విపరీతరూపమ్। అతో ఽసాధారణాకారేణ**

స్వామీ! బ్రహ్మమునకు హేయప్రత్యనీకత్వము అసాధారణధర్మమని అంగీకరింతుము. కాని అస్థూలత్వాదులు అసాధారణధర్మములు అని ఎట్లు చెప్పుచున్నారు?

అయ్యా హేయప్రత్యనీక మనగా నేమి అనుదానిని వివరించుచున్నాను- చేతనాచేతనాత్మకత జగత్తు యొక్క ధర్మము. స్థూలత్వాదులు దానియొక్క విపరీతరూపము. అనగా పెద్దదిగానో అణువుగనో, దీర్ఘ మైనదిగనో కాకుండ నున్నది.

ఇదియే హేయము అను శంకా-సందేహ-నివర్తకమగుచున్నది. కనుక, అసాధారణాకారేణ బ్రహ్మమును అనుసంధానము చేయవలెనన్నచో అస్థూలత్వాదివిశేషిత - అస్థూలత్వాదులతో కూడిన జ్ఞానానన్దాద్యాకారముగా బ్రహ్మమును అనుసంధించవలెను. అస్థూలత్వాదులు ఆనందాదులవలె బ్రహ్మస్వరూపమును తెలుసు కొనుటకు లక్షణములు గనుక - స్వరూపనిరూపకధర్మముగనుక, సమస్తబ్రహ్మవిద్యలలోను వాటితో బ్రహ్మమును అనుసంధించవలెను. స్థూలత్వాదివిరోధిశబ్దోపి లభ్య ఆకారః అస్థూలత్వాదిః - పెద్దదిగా నున్నదని అనుటకు విరోధియైన ఆకారము సూక్ష్మమనునది. ఆ శబ్దముచే చెప్పబడునదియే అస్థూలత్వము. అనగా, భావాన్తరాభావవాదులైన (అభావమనునది ఒక భావమగుచున్నది అని మన సిద్ధాంతము) మనసిద్ధాంతము ప్రకారము, ఇచ్చట బ్రహ్మము పెద్దదిగా లేదు అనినచో సూక్ష్మముగా నున్నదని చెప్పినట్లైనది. వేరొకచోట శ్రుతి బ్రహ్మమును “సుసూక్ష్మమ్'' అని చెప్పియుండుట గమనీయము.

దీని భావమేమనగా - సిద్ధాంతసారాంశమును వివరించి చెప్పుచున్నాము - అచేతనముకంటెను, బద్ధముక్తనిత్య త్రివిధచేతనులకంటెను, విలక్షణమైనబ్రహ్మము అన్ని బ్రహ్మవిద్యలయందును ఉపాస్యము. **సత్యత్వము** - స్వరూపమందు విచారము లేనందున, అచేతనముకంటెను విలక్షణము. అనగా - స్థూలత్వాది వికారరహిత స్వరూపము గలది బ్రహ్మము. దీనినే అమలమ్ అనుచున్నాము. స్వభావ, అన్యథాభావరహితత్వము - బద్ధచేతనునికంటెను విసజాతీయత్వము వైలక్షణ్యము. **జ్ఞానత్వము**- సంకోచవికాసరూపావస్థాద్వయజ్ఞాన రహితత్వము. అనగా, సంకోచవికాసరూపావస్థాద్వయవద్భిన్నజ్ఞానవత్స్వరూపము. ఎల్లప్పుడును జ్ఞానసం కోచము లేని జ్ఞానత్వము ముక్తునికి లేనందున ముక్తునికంటెను, విసజాతీయము. ముక్తుడు బద్ధదశలో జ్ఞానసంకోచము గలవాడుగనుండి ముక్తిపొందినపిదపనే ఆవిర్భూతస్వరూపుడుగా జ్ఞానవికాసమును పొందియున్నాడు.

**అనన్తత్వము**:- దేశకాలవస్తుపరిచ్ఛేదరహితమైన రూపము. నిత్యుని ఆత్మ అణువుగా నుండుటచే దేశవస్తుపరిచ్ఛిన్నముగనే యుండును. అందుచే నిత్యచేతనునికంటె విలక్షణమైనది బ్రహ్మము. **ఆనన్దత్వము**- అపరిచ్ఛిన్నమైన ఆనందస్వరూపత్వము. ఇది వెనుక చెప్పబడిన బద్ధముక్తనిత్యులయొక్క ఆనందముకంటెను విసజాతీయమైనది. వారి ఆనందము పరిచ్ఛిన్నము- ఆ ఆనందమును పరిమితితో ఇంత అని చెప్పదగినది. ఈవిధముగా వైజాయత్తతను - మార్పును - వైలక్షణ్యమును అనుసంధించకుండ పోయినచో అచేతన,

బద్ధ, ముక్త, నిత్య విసజాతీయత్వేన బ్రహ్మస్వరూపానుసంధానము సిద్ధించదు గనుక, ఈ సత్యత్వ, జ్ఞానత్వ, అనన్తత్వ, అమలత్వ, ఆనందత్వరూపములనబడు అయిదు గుణములును- స్వరూపనిరూపకధర్మములును, అన్ని బ్రహ్మవిద్యలయందును అనుసంధింపబడవలెను.

అనన్తపదముచేతనే చేతనాచేతనములకంటెను వైలక్షణ్యము సిద్ధించుటచేతను, అచేతనస్వరూప మందును త్రివిధచేతనులయొక్క స్వరూపమందును ఏయే దోషములున్నవో, అవి బ్రహ్మస్వరూపమందును స్వభావమందును, ఉన్నవా అను శంక-సందేహమును నివర్తించుటకు ఈ అయిదుగుణములను అనుసంధించవలెను.

ఆనందాద్యధికరణమందు అమలత్వమును సత్యపదమందు అంతర్గతము చేసి, అనుసంధించవలెను. ఈ అర్థము భాష్యమందు "చిదచిదాత్మక ప్రపంచధర్మభూత స్థూలత్వవిపరీతరూపమ్" అనియు, "అస్థూలత్వాది విశేషిత జ్ఞానానందాద్యాకారంబ్రహ్మ అనుసంధేయమ్" అనియు ప్రసాదించియున్నందున తెలియవచ్చు చున్నది. జన్మాద్యధికరణభాష్యములో "సత్యం, జ్ఞాన మనన్తం బ్రహ్మ" అనే శ్రుతియొక్క అర్థమును ప్రసాదిం చునపుడు, సత్యత్వవిశేషణముచేత అచేతనముయొక్క బద్ధచేతనుని వ్యావృత్తిని చెప్పుట, అమలత్వమును సత్యత్వశరీరములో చేర్చవలెనను అభిప్రాయముచేతనే. ఆనందాద్యధికరణములో "ఇతరే తు అర్థసామాన్యాత్" అను సూత్రభాష్యములో "తే చ గుణాః సత్యజ్ఞానానంద, అమలత్వ, అనన్తత్వాని" అని ప్రసాదించియుండుటను గమనించవచ్చును.

స్వామీ! అమలత్వము ఆనందాద్యధికరణములోనే చెప్పబడినచో, ఈ అధికరణమును ఆరంభించుట ఎందులకు?

అయ్యా! ఈ అధికరణములో చేయబడిన నిర్ణయమును ఆధారముగా తీసుకొనియే ఆనందాద్యధి-కరణములో అమలత్వమును అనుసంధించునట్లు చేర్చబడినది. "ఏతదధికరణం ఉపజీవ్యపూర్వం ఆనందాదిషు అమలత్వం చ సహపఠితమ్" అని శ్రుతప్రకాశికలో సమాధానము ప్రసాదించబడియుండుటయు గమనీయము. అథవా - ఆనందాద్యధికరణములో సాధారణముగా స్థూలత్వాది దోషములు లేకపోవుటకంటెను ఉపనిషత్తులలో విషయవాక్యములలో చెప్పినప్రకారము జీవులయొక్క శరీరేంద్రియాది దోషములను విశేషించి చెప్పి, అట్టివి లేనివాడు అని వైలక్షణ్యమును దృఢపరచుటకొరకై ఈ అధికరణము ప్రాప్తమైనదనియు చెప్పవచ్చును.

ఇక చింతామణిలోనున్నప్రకారము సత్యజ్ఞానాదిపదములకు ప్రయోజనమును ఇచ్చట వ్రాయుచున్నాము.

ఈ అధికరణములో బ్రహ్మగుణమాత్రము చెప్పబడలేదు. కారణత్వమందు శంకింపబడిన దోషమునకు పరిహారము చెప్పుటచేత, స్వరూపమును తెలుసుకొనుటకు కారణమైన గుణవిశేషము చెప్పబడి యున్నది. ఆ గుణమే అమలత్వము. అమలత్వముతోకూడిన సత్యత్వాదులును చెప్పబడుచున్నవి. దీనిని వివరింతుము.

**జ్ఞానత్వము** - స్వభావమందు జ్ఞానసంకోచము లేనివానిని చెప్పుచున్నది. దీనివలన స్వభావమందు జ్ఞానసంకోచముగల సంసారి-బద్ధచేతనునికంటె వేరైనవాడు అని చెప్పినట్లైనది. **అనంతత్వము**- అవధి లేదా పరిచ్ఛిన్నత యొక్క రాహిత్యమును - పరిమితి లేకపోవుట చెప్పబడుచున్నది. ముక్తుడు పూర్వము



**బ్రహ్మానుసన్దధతా అస్థూలత్వాదివిశేషితజ్ఞానానన్దాద్యాకారం బ్రహ్మానుసన్ధేయమితి అస్థూలత్వాదీనాం ఆనన్దాదివత్ బ్రహ్మస్వరూపప్రతీత్యన్తర్భావాత్ సర్వాసు బ్రహ్మవిద్యాసు తథైవ బ్రహ్మానుసన్ధేయమితి।**

**గుణానాం ప్రధానానువర్తిత్వే దృష్టాన్తమాహ– ఔపసదవతదితి । యథా జామదగ్న్యచతూరాత్రపురోడాశ్యుపసద్గుణ భూతః సామవేదపఠితః, "అగ్నిర్వై హౌత్రం వేః" (తాండ్యమహాబ్రాహ్మణ–21–10–11) ఇత్యాదికో మంత్రః ప్రధానానువర్తితయా**

---

జ్ఞానసంకోచము గలవానిగా నున్నను, ముక్తదశలో జ్ఞానసంకోచములేనివానిగా నుండుటచే స్వరూపములోగాని, స్వభావమందుగాని వికారము లేనివాడే. అయినను, "జ్ఞానమునకు పూర్వము అవధిని చెప్పియుండుటచే పరిచ్ఛేదరాహిత్యము లేనందున ముక్తుడు జ్ఞానత్వముగలవాడు కానేరడు. కనుక, ఆ పదము ముక్తుని వ్యావర్తించుచున్నది. **ఆనందత్వము**: - నిరతిశయానందవత్త్వము. దీనిచే ఇతరమతస్థులు చెప్పు నిరానంద బ్రహ్మము వ్యావర్తింపబడుచున్నది. **అమలత్వము**- ఈ గుణముచేత పరతంత్రచేతనుడగుటచే నిత్యుడు వ్యావర్తింపబడు చున్నాడు. అంతేకాక, నిత్యుడు కూడ అణుస్వరూపుడగుటచే దేశ, వస్తు పరిచ్ఛేదరాహిత్యమును చెప్పు అనన్తపదముచేతనే వ్యావృత్తి చెప్పబడినది. అయినను, ధర్మభూతజ్ఞానము విభువు, నిత్యము గనుక దానిమూలముగా దేశకాలవస్తుపరిచ్ఛేదరాహిత్యము నిత్యునివిషయములో చెప్పబడినది. అందుచే నిత్యవ్యావృత్తి అనన్తపదముచేత చెప్పబడదు. అమలత్వమొక్కటే అచేతన, బద్ధ,ముక్త,నిత్యచేతనముల వ్యావృత్తిని చెప్పుచున్నది. నిత్యుడును పరతంత్రచేతనుడగుటచే సంసారమును పొందుటకు యోగ్యత కలిగి యుండును. భగవదపచారరూపసహకారియోగ్యత లేనందున నిత్యము అసంసారిగ నుండును. సర్వనియంతయైన ఈశ్వరుడు స్వతంత్ర చేతనుడుగనుక సంసారమును పొందుటకు కావలసిన స్వరూపయోగ్యత లేనివాడగు చున్నాడు. కనుక ఇటువంటి అమలత్వము ఈశ్వరునికి అసాధారణగుణమగును. అంతేకాక, ఇతరసంసార-నివర్తకత్వముకూడ ఈశ్వరునికి అసాధారణగుణమగును. అది అమలత్వమే. దీనిచే సర్వేశ్వరుడు స్వయముగా మలరహితుడు గనుకను, ఇతరుల మలములకు ప్రతిభటుడు గనుకను, అతడొక్కడే అమలుడు అనబడుచున్నాడు.

అట్లైనచో, అమలత్వగుణమొక్కటియే సరిపోవునుగదా! సత్యత్వాదిగుణములెందుకు? అను ప్రశ్న వచ్చును. అందుకు సమాధానమును చెప్పుచున్నాము - లక్షణము రెండువిధములుగా చెప్పబడును. ఒక విశేషముతోనే అన్ని అలక్ష్యములనుండి వ్యావృత్తిని చెప్పుట ఒక పక్షము. వేరొక పక్షము అనేకవిశేషణములచేత బుద్ధిలో వరుసగా కలిగిన అలక్ష్యవ్యావృత్తిని అదే క్రమములో చేసి, లక్ష్యస్వరూపమును నిరూపించి చూపుట. ఇదియే భాష్యకారుల మనస్సులోనున్నదిగా కనబడుచున్నది. వస్త్వంతరములలోనున్న దోషములు బ్రహ్మమునకు వచ్చునని శంకించి, సత్య,జ్ఞాన,అనన్త,ఆనంద,అమలపదములచే ఆయా దోషములు క్రమముగా వ్యావర్తింపబడినవి. ఇట్లు సందేహముకలిగిన క్రమమును ఉద్దేశించి సత్యాదిగుణములు చెప్పబడినవి. మనము సులభముగా తెలుసుకొనుటకు ఆనందమయాధికరణమందు అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములు ముందుముందు అధికత్వేన - గొప్పతనము గలదిగా ఎట్లు చెప్పబడినవో, అట్లే ఇచ్చటకూడ క్రమముగా సర్వాధికునిగా భగవానుడు చెప్పబడుచున్నాడు. కనుక, ప్రారంభములోనే అమలత్వగుణముచేత ఇతరవ్యావృత్తిని గరపినచో భగవానుని సర్వాధికునిగా చెప్పుట కాదని భావించుటచే

**యాజుర్వైదికేనోపాంశుత్వేన ప్రయుజ్యతే। తదుక్తం ప్రథమే కాణ్డే, "గుణముఖ్యవ్యతిక్రమే తదర్థత్వాన్ముఖ్యేన వేదసంయోగః" (3-2-9) ఇతి॥ 33॥**

సత్యత్వాదిగుణములు తప్పక కావలసివచ్చినవి.

గుణములు ప్రధానమును అనుసరించియే యుండుననుటకు ఉదాహరణమును చూపుచున్నారు- "ఔపసదవత్" అని. జామదగ్న్య చతూరాత్రపురోడాశోపసద్గుణభూతమైన మంత్రము "అగ్నిర్వై హోత్రం వేః" ఇత్యాది. అనగా - జామదగ్న్యచతూరాత్రం- జమదగ్నిచే అనుష్ఠింపబడిన చతూరాత్రమను కర్మ జామదగ్ని చతూరాత్ర అహీనవిశేషమునకు పురోడాశముచే ఉపసత్తు విధింపబడుచున్నది. అందులో ఒక పురోడాశము మొదలు పన్నెండు పురోడాశములతో పన్నెండు హోమములు చెప్పబడియున్నవి. ఈ ఉపసత్తు అనునది జమదగ్నిః పుష్టికామః చతూరాత్రేణ యజతే... పురోడాశిన్య ఉపసదే భవతి" (యజు.కాణ్డ.7-1-9-35) అని యజుర్వేదమందు చెప్పబడియున్నది. దీనికి అంగమైన మంత్రము - "అగ్నిర్వై హోత్రం వేః అధ్వరం పితరం వైశ్వానరవేః స అఘః ఇంద్రాయ దేవేభ్యోజుహుతాహవిః స్వాహా" (ఓ అగ్నిదేవా! హోమము చేయు నాయొక్క కార్యమును - హోమకృత్యమును, వేః-విద్ధి- తెలుసుకొనుము. అగః-ఆభిముఖ్యమును, కురు- నాకు ప్రత్యక్షమగుము. మా- నన్ను, పితరం-రక్షకుని- ప్రపంచములోనున్న మనుష్యులకు హితమును చేయువానిని, అవసే-నాయొక్క యాగముకొరకు ఇంద్రాదులనుద్దేశించి నాచే ఇయ్యబడు హవిస్సును నీవు గ్రహించవలెను" అని ఈ మంత్రమునకు అర్థము.) అనునది సామవేదమందు చెప్పబడియున్నది. ఈ మంత్రమును ఎట్లు ఉచ్చరించుట అను సంశయము కలుగుచున్నది. అనగా, ఈ మంత్రము సామవేదమందు చెప్పబడియుండుటచే "ఉచ్చైః సామ్నా" అనిచెప్పినట్లు ఉచ్చస్వరముతో చెప్పవలెనని తెలియుచున్నది. అయినను, యజుర్వేదములో చెప్పబడిన కర్మకు అంగమగుటచే "ఉపాంశు యజుషా" అనిన ప్రకారము అంగమైన ఈ మంత్రమును ఉపాంశుస్వరముతో - తక్కువదైన స్వరముతో చెప్పవలెనని నిర్ణయింపబ ఇట్లు ఈ మంత్రము సామవేదమందు చెప్పబడియున్నను, ఉపసత్ యజుర్వేదమందు చెప్పబడినక్రియగనుక, ప్రధానభూతమైన ఉపసత్క్రియకు అంగమైన ఈ మంత్రమును ఉపాంశుస్వరములోనే చెప్పవలెను. తదుక్తం ప్రథమే కాణ్డే- పూర్వమీమాంసలో నిర్ణయింపబడినది "గుణముఖ్యవ్యతిక్రమే తదర్థత్వాత్ ముఖ్యేన వేదసంయోగః" (పూర్వమీ.3-2)

(మంత్రము ఒక వేదములో చెప్పబడియున్నది. అనుష్ఠేయార్థప్రకాశకమైన ఆ మంత్రమును అనుసంధించవలసిన క్రియ వేరొక వేదమందు చెప్పబడియున్నది. అచ్చట విహితమైన మంత్రముయొక్క స్వరమును అనుసంధించవలెనా? లేక ప్రధానకర్మయొక్క స్వరమును అనుసంధింపవలెనా అను శంక రాగా, గుణముఖ్యవ్యతిక్రమే- అంగమునకును, ప్రధానమునకును (గుణభూతమైన మంత్రమునకును, ప్రధానభూతమైన ఉపసత్తునకును) వ్యతిక్రమే- విధింపబడిన వేదములయొక్క స్వరముగురించి విరోధము వచ్చినచో, ముఖ్యేన- ప్రధానముననుసరించి, వేదసంయోగః- వేదసంబంధమైన స్వరమును స్వీకరించవలెను. ఎందుచేతననగా - తదర్థత్వాత్- ప్రధానకర్మను ఉద్దేశించిగదా అంగము విధింపబడుచున్నది! ప్రధానమును విధించుచున్న విధి అంగముతోబాటుగనే విధించుచున్నది. కనుక, మంత్రము సామవేదమంత్రమే అయినను, ఉపాంశుస్వరముతోనే అనుసంధింపబడవలెనని ఈ సూత్రముయొక్క అర్థము).



**నన్వేవం సర్వాసు బ్రహ్మవిద్యాసు బ్రహ్మణ ఏవ గుణిత్వాత్ గుణానాం చ ప్రధానానువర్తిత్వాత్, "సర్వకర్మా, సర్వగంధః సర్వరసః" (ఛాం.3-14-4) ఇత్యాదేర్గుణజాతస్య ప్రతివిద్యం వ్యవస్థితస్యావ్యవస్థా స్యాత్। తత్రాహ-**

***॥సి.సూ.॥ ఇయదామననాత్ ॥ 3-3-34 ॥***

**ఆమననాత్ - ఆభిముఖ్యేన మననమ్- అనుచిన్తనమ్। ఆమననార్థేతోరియదేవ గుణజాతం సర్వత్రానుసన్ధేయత్వేన ప్రాప్తమ్, యత్ అస్థూలత్వాదివిశేషితమానన్దాదికమ్। యేన గుణజాతేన వినా బ్రహ్మస్వరూపస్యేతరవ్యావృత్తస్యానుసన్ధానం**

అయ్యా, వేరొక విద్యలో చెప్పబడియున్న అస్థూలత్వాది గుణములను మరియొకవిద్యలోకూడ అనుసంధిచుట యుక్తమే యగును ప్రధానముననుసరించి, గుణములకును సర్వవిద్యానుయాయిత్వము పూర్వమీమాంసలోకూడ చెప్పబడియున్నది. అనగా, యజుర్వేదమందు చెప్పబడిన ఉపసత్కర్మకు సామవేదమంత్రమును ఉపసత్కర్మవిధిలో చెప్పబడినవిధముగ అనుసంధించవలెనని చెప్పినచో సరిపోవు చుండగా, ఉచ్చైస్స్వరమా, ఉపాంశుస్వరమా అను విచారము, నిర్ణయము మనకు అవసరము లేదుగదా!

అయ్యా!, మీరుచెప్పినట్లు స్వరమునుగురించి విచారమవసరములేదు. కాని, ఇచ్చట పూర్వమీమాంసా- సూత్రమును ప్రమాణముగా చూపియున్నారు. ఆ సూత్రములో స్వరమునుగురించి విచారింపబడియుండుటచే ఇచ్చటకూడ దానిని చెప్పవలసివచ్చినదని గ్రహించవలెను.

గుణముఖ్యప్రధానాధికరణమందున్న విషయవాక్యము మొదలైనవి ఇచ్చట తారుమారైనవి. అయినను, మన సిద్ధాంతమునకు జైమినియొక్క సూత్రమును ప్రమాణముగా చూపుటయే సూత్రకారుల ఆశయముగా భాష్యకారులు అభిప్రాపడి ఆ అధికరణములో ముఖ్యముగా స్వరమును గురించి విచారించియుండుటచే ఇచ్చట స్వరమును గురించి సూచించియున్నారు.

అయ్యా, అన్ని బ్రహ్మవిద్యలలోను బ్రహ్మమే గుణి అనగా ప్రధానము. గుణములన్నియు, ప్రధానమును అనువర్తించునవియే గనుక, "సర్వగంధః', 'సర్వరసః' ఇత్యాదిగుణజాతములను ప్రతి విద్యయందును (సర్వ విద్యలయందును)అనుసంధించవలెను అను వ్యవస్థ ఏర్పరచవలసివచ్చును. అట్లైనచో, అనేకశాఖలలో చెప్పబడి యున్న అస్థూలత్వాది గుణములకు సర్వవిద్యానుయాయిత్వము అంగీకరించినచో వీటివలె ప్రధానానువర్తిగా ప్రాప్తములైన సర్వగంధాదిగుణములకును సర్వవిద్యలయందును ఉపసంహారము చేయవలసి వచ్చును. అనంతములైన ఈ గుణములను ఉపసంహారము చేయుట శక్యము కాదు. కనుక, వేరువేరు శాఖలలో చెప్పబడిన గుణములకు ప్రధానానువర్తిత్వము చెప్పకూడదు. ఈ ఆక్షేపమునకు సమాధానము ప్రసాదించుచున్నారు -

***॥సి.సూ.॥ ఇయదామననాత్ ॥ 3-3-34 ॥***

**సూత్రార్థము:-** **ఇయత్=** (ఆనందాద్యధికరణములోను, వెనుకటి సూత్రములోను, చెప్పినట్లుగా, అస్థూలత్వము మొదలైనవాటితో కూడిన ఆనందాది) ఈ చెప్పబడినగుణములే (అన్ని విద్యలలోను అనుసంధింప తగినవి) **ఆమననాత్=** (వీటిచేతనే బ్రహ్మస్వరూపము) తెలియును గనుక.

ఆమననమ్- ఆభిముఖ్యేన మననం, అనుచింతనమ్. ఇయదామననాత్- బ్రహ్మస్వరూపనిరూపకముగా ఈ గుణములను మాత్రము చెప్పియుండుటచే అస్థూలత్వాది గుణజాతములుమాత్రము అనుసంధింపబడ వలసినవిగా ప్రాప్తమైనవి. అస్థూలత్వాది విశిష్టమైన ఆనందాదులు స్వరూపనిరూపకధర్మములుగనుక వాటిని

న సంభవతి, తదేవ సర్వత్రానువర్తనీయమ్; తచ్చేయదేవేత్యర్థః । ఇతరే తు సర్వకర్మత్వాదయః ప్రధానానువర్తినోఽపి చిన్తనీయత్వేన ప్రతివిద్యం వ్యవస్థితాః॥34॥

॥ ఇతి అక్షరద్యధికరణమ్ ॥ 14 ॥

## ॥ అన్తరత్వాధికరణమ్ ॥ 3-3-15 ॥

### ॥ సి.సూ.॥ అన్తరా భూగ్రామమత్స్వాత్మనోన్యథా భేదానుపపత్తిరితి చేన్నోపదేశవత్ ॥ 3-3-35 ॥

బృహదారణ్యకే ఉషస్తప్రశ్న ఏవమామ్నాయతే, "యత్ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః, తం మే వ్యాచక్ష్వ" (బృ.5-4-1)ఇతి । తస్య ప్రతివచనమ్ "యః ప్రాణేన ప్రాణితి స త ఆత్మా సర్వాన్తరః; యోఽపానేనాపానితి స త ఆత్మా" ఇత్యాది । అతుష్టేన తేన పునః పృష్ట ఆహ "న దృష్టేర్ద్రష్టారం పశ్యేః; న శ్రుతేః శ్రోతారం శృణుయాః, న మతేర్మన్తారం మన్వీథాః; న విజ్ఞాతేర్విజ్ఞాతారం విజానీయాః; ఏష ఆత్మా సర్వాన్తరః । అతోఽన్యదార్తమ్" ఇతి । తథా తదనన్తరం కహోలప్రశ్నే చైవమామ్నాయతే, "యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తం మే వ్యాచక్ష్వ" ఇతి । ప్రతివచనం చ, "యోఽశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి' ఏవం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ" ఇత్యాది, "అతోఽన్యదార్తమ్" ఇత్యన్తమ్ । తత్ర సంశయ్యతే – కిమనయోర్విద్యాభేదోఽస్తి, నేతి కిం యుక్తమ్?

భేద ఇతి కుతః? రూపభేదాత్ । ప్రతివచనభేదాద్రూపం భిద్యతే ప్రశ్నస్యైకరూప్యేఽపి ప్రతివచనప్రకారో హి భేదేనోపలభ్యతే । పూర్వత్ర ప్రాణనాదీనాం కర్తా సర్వాన్తరాత్మత్వేనోచ్యతే; పరత్రాశనయాపిపాసాదిరహితః । అతః పూర్వత్ర ప్రాణితా దేహేన్ద్రియబుద్ధిమనః ప్రాణవ్యతిరిక్తః ప్రత్యగాత్మోచ్యతే; పరత్ర తు తదతిరిక్తోఽశనాయాపిపాసాదిరహితః పరమాత్మా । అతో రూపభిద్యతే భూతగ్రామవతశ్చ ప్రత్యగాత్మనః, తస్య భూతగ్రామస్య సర్వస్యాన్తరాత్మత్వేన సర్వాన్తరత్వమప్యుపపన్నమ్ । యద్యపి ప్రత్యగాత్మనః సర్వాన్తరత్వం భూతగ్రామమాత్రాపేక్షత్వేనాపేక్షికమ్ – తథాపి తదేవ గ్రాహ్యమ్ । అన్యథా ముఖ్యాన్తరాత్మపరిగ్రహలోభాత్ పరమాత్మస్వీకారే ప్రతివచనభేదో నోపపద్యతే ప్రతివచనం హి పూర్వత్ర ప్రత్యగాత్మవిషయమ్, పరమాత్మనః ప్రాణితృత్వాపానితృత్వాద్యసంభవాత్ । పరం చ పరమాత్మవిషయమ్; అశనాయాపిపాసాద్యతీతత్వాత్ । తదిదమాశఙ్క్యతే–అన్తరా భూతగ్రామవత్స్వాత్మనోఽన్యథా భేదానుపపత్తిరితి చేత్ – ఇతి । అన్తరా– సర్వాన్తరాత్మకత్వేన ప్రథమప్రతివచనం భూతగ్రామవస్వాత్మనః– భూతగ్రామవాన్– తదన్తరః స్వాత్మా– ప్రత్యగాత్మా సర్వాన్తర ఇత్యుచ్యత ఇత్యర్థః ।

---

వదిలి బ్రహ్మస్వరూపమును ఇతరవ్యావృత్తముగా తెలుసుకొనసాధ్యముకాదు గనుక, వీటిని అన్నివిద్యలలోను అనుసంధింపవలెను. ఇయదేవ- ఈ గుణములు మాత్రమే, "ఇతరములైన సర్వకర్మలు" ఇత్యాది గుణములు ప్రధానానువర్తులుగా నున్నను, అవి నిరూపితస్వరూపవిశేషణములుగనుక, వాటిని ఆయా విద్యలలో మాత్రమే అనుసంధించవలెనని వ్యవస్థ చేయబడినది.

॥ అక్షరద్యధికరణము ముగిసినది. ॥ 14 ॥

## ॥అన్తరత్వాధికరణము ॥ 3-3-15 ॥

ఈ అధికరణములో నున్న విషయవాక్యములను ఉపనిషత్తులోనున్నట్లుగా వ్రాసి మొదట వాటి అర్థములను కూడ వ్రాసి ఆ తరువాత అధికరణసంగతి మొదలైనవాటిని వ్రాయుదుము.

యాజ్ఞ్యవల్క్యులను జనకుని సభలోనుండు మహర్షులు కర్మలను గురించి పలుప్రశ్నలనడిగి, వాటన్నింటికిని వారు యథావత్తుగా సమాధానము చెప్పగా విని సంతోషించిన ఆ మహర్షులు కర్మకాండమందు దృఢమైన పాండిత్యముగల ఆ యాజ్ఞ్యవల్క్యులను బ్రహ్మకాండమందు కొన్ని ప్రశ్నలను అడగవలెనని భావించిరి. మొదట ఉషస్తి అను చాక్రాయణులు యాజ్ఞ్యవల్క్యులను అడుగుచున్నారు -

"యాజ్ఞ్యవల్క్య ఇత్యువాచ - యత్ సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తం మే వ్యాచక్ష్వ ఇతి" "యాజ్ఞ్యవల్క్యమహర్షీ! యత్ సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ - అపరోక్షాత్ - అపరోక్షమ్ ఇత్యర్థః - అపరోక్షత్వము అనునది సర్వదేశకాలసన్నిహితత్వము. దేశకాలసన్నికర్షో హి అపరోక్షదర్శనమ్. అపరోక్షాత్ అన్నచో, ప్రత్యక్షమని అర్థము. అన్నిదేశములందును అన్ని కాలములందును (సన్నిహితముగా) సమీపమందు ఉండునది. దేశముచేతను, కాలముచేతను, సమీపములోనున్నచో, ఇంద్రియసన్నికర్షముచే (సంబంధముచే) ఆ వస్తువు ప్రత్యక్షముగ తెలియుచున్నది గదా! అపరోక్షాత్ సాక్షాత్ బ్రహ్మ - గౌణము కాక ముఖ్యమగు బ్రహ్మమనునది ఏది? - సర్వాన్తరః ఆత్మా చ- "ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యః మన్తవ్యః నిదిధ్యాసితవ్యః" అనుటచే దర్శనకర్మత్వేన - చూడబడినదై చెప్పబడిన వస్తువు ఏదియుండునో, తత్ మే ఆచక్ష్వ- ఆ ఆత్మవస్తువును నాకు చెప్పుడు. ప్రదర్శయ - చూపుడు. అనియనెను.



ఉషస్తుల ప్రశ్నకు యాజ్ఞ్యవల్క్యులు సమాధానము చెప్పుచున్నారు. 'ఏష తే ఆత్మా, సర్వాన్తరః ఇతి'- "నీయొక్క ఆత్మ ఏదియున్నదో, అదియే సర్వాంతరమైనది- అన్నింటిలోను ఉన్నటువంటిది" అని. నీయొక్క ఆత్మ సర్వాంతరమైనది అని చెప్పుచున్నారుగదా! అది యుక్తమే- ఆ ఆత్మయనునది కతమః- ఎట్టిది అని మీ యభిప్రాయము అని తెలసినది. అనగా- నాయొక్క దేహము, ఇంద్రియములు, మనస్సు, ప్రాణము, బుద్ధి, జీవులలో దేనిలోనైనను ఒకదానిని సర్వాంతర్యామిగా చెప్పుదురా? లేక వీటికంటెను, విలక్షణమైనదొక దానిని చెప్పుచున్నారా? యద్యపి, తే ఆత్మా అని ఈ వ్యతిరేకనిర్దేశముచే - నీయొక్క ఆత్మ అని విడదీసి చెప్పుటచేతనే కంటితో చూడబడు శరీరముకంటెను వ్యతిరిక్తమైన ఒకవస్తువు ఉన్నట్లు సిద్ధించుచున్నది. సర్వాంతర్యామి వేరుగానున్నది అని తేలుచున్నది. తథాపి- అయినను, ఇంద్రియాదులలో ఏదో ఒకటిగా నుండవచ్చునేమో యను సందేహము నివర్తించుట లేదుగనుక ఈ ప్రశ్నను అడిగిరి.

దీనికి యాజ్ఞ్యవల్క్యులు సమాధానము చెప్పుచున్నారు. "యః ప్రాణేన ప్రాణితి అపానేన అపానితి... సతే ఆత్మా సర్వాన్తరః ప్రాణాదిభిః ప్రాణాది వ్యాపారకర్తా యః సతే ఆత్మా. సర్వాన్తరః - ప్రాణాపానాదులచే వాటియొక్క వ్యాపారములను అనగా ఊపిరి తీసుకొనుట మొదలగు కార్యములను చేయువాడు ఎవడో వాడు నీయొక్క ఆత్మ అని సమాధానము చెప్పిరి. ఇచ్చట - ప్రాణేన - ప్రాణితి అని ఊపిరి తీయు నా ఆత్మసర్వాంతరము- జీవునిలోపలనుండునది అని చెప్పుట - జీవుడు అణువుకదా, ప్రతి దేహము కంటెను భిన్నమైనదిగదా! అందుచే అన్నింటిలోను ఉండుట ఎట్లు కుదురును అని "అతః కతమో యాజ్ఞ్యవల్క్య సర్వాన్తరః" అని సర్వాన్తరః అని చెప్పుట ఎట్లు అని ప్రశ్న. దానికి సమాధానముగా "న దృష్టేర్ద్రష్టారః.." ఇత్యాదిగా యాజ్ఞ్యవల్క్యులు సమాధానమును చెప్పిరి.

**సంగతి:-** వెనుకటి అధికరణములో హేయప్రత్యనీకత్వము బ్రహ్మమునకు అసాధారణ లక్షణమని చెప్పబడినది. అట్లయినచో, అశనాయాద్యతీతత్వవిశిష్టము బ్రహ్మము కావలెను. ప్రాణయితృత్వాది విశిష్టుడు జీవుడు కావలెను అను శంకచే ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది.

**విషయము:-** బృహదారణ్యకములోనున్న ఉషస్తకహోలప్రశ్నలు, వాటికి యాజ్ఞ్యవల్క్యుల

**అన్యథా "యః ప్రాణేన ప్రాణితి" యోఽశనాయాపిపాసాయాద్యతీతః-" ఇతి ప్రతివచనభేదానుపపత్తిరితి చేత్-**

**అత్రోత్తరం - నేతి । న విద్యాభేద ఇత్యర్థః ఉభయత్ర పరవిషయత్వాత్ ప్రశ్నప్రతివచనయోః । తథా హి- "యత్ సాక్షాదపరోక్షా ద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః" ఇతి ప్రశ్నస్తావత్ పరమాత్మవిషయ ఏవ। బ్రహ్మశబ్దస్య పరమాత్మా సాధారణత్వేఽపి**

---

సమాధానములను గురించినది.

**సంశయము:-** ఉషస్తకహోలప్రశ్నలకు యాజ్ఞ్యవల్క్యులు చెప్పిన సమాధానశ్రుతివాక్యములు విద్యాభేదమును చెప్పుచున్నవా? లేక విద్యైక్యమును చెప్పుచున్నవా? అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** ప్రాణయితృత్వాదులు జాగ్రద్దశలో జీవునికి ఉండుట కనబడుచుండుటచే, ఉషస్తులకు చెప్పిన సమాధానములో జీవుడే సర్వాంతరుడు అని తెలియుచున్నది. అశనాయాద్యతీతత్వాదులు పరమాత్మకే సంభవించును గనుక, విద్యాభేదము చెప్పవలెననియు తోచుచున్నది. సుషుప్తిదశలో సర్వవ్యాపారోపరతుడైన జీవునికి ప్రాణయితృత్వము సంభవించదు గనుక, పరమాత్మకే నిరుపాధికప్రాణయితృత్వము సంభవించునని తోచుటచే రెండుచోట్లను, పరమాత్మను గురించియే చెప్పి యుండుటచే, విద్యైక్యము చెప్పవలెనని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమైనది? అని తెలియకపోవుటచే సంశయము వచ్చినది.

***॥సి.సూ.॥ అన్తరా భూతగ్రామవస్వాత్మనోఽన్యథా భేదానుపపత్తిరితి చేన్నోపదేశవత్॥ 3-3-35॥***

**సూత్రార్థము:-** **అన్తరా=** (ఉషస్తప్రశ్నలో) అన్నింటికిని లోపలనుండువాడు (అని చెప్పు సమాధానము) **భూతగ్రామవత్స్వాత్మనః=** పంచభూతమయమైన శరీరమును నియమించు జీవాత్మను గురించినదే. **అన్యథా =** అట్లు కానిచో, **భేదానుపపత్తిః=** (ఉషస్తకహోళప్రశ్నలకు సమాధానములలో) భేదము కుదరకపోవును. (కనుక ఈ రెండు విద్యలును వేరైనవి) **ఇతి చేత్=** అనినచో, **న=** ఈ విద్యలు వేరుగావు, **ఉపదేశవత్=** (సద్విద్యలో) ఉపదేశమువలెనే.

**పూర్వపక్షము:-** ఈ విద్యలలో భేదమునే చెప్పవలెను. ఎందుకనగా, రూపవిశేషాత్- ఉపాస్యాకారము వేరువేరుగా నుండుటచే యాజ్ఞ్యవల్క్యుల ప్రతివచనము - సమాధానము వేరువేరుగా నుండుటచే రూపభేదమును చెప్పుచున్నాము. ఇద్దరి ప్రశ్నలును ఒకే మాదిరిగా ఉన్నను, సమాధానము చెప్పు విధము వేరుగానున్నట్లు తెలియుచున్నది. ఉషస్తుని ప్రశ్నకు సమాధానము చెప్పునప్పుడు మొదట ప్రాణాపానాదులకు కర్తయైనవాడు సర్వాంతరునిగా చెప్పబడుచున్నాడు. తరువాత కహోలునిప్రశ్నకు సమాధానముచెప్పునపుడు అశనాయాపిపాసాదిరహితుడు సర్వాంతరునిగా చెప్పబడుచున్నాడు. అనగా మొదట దేహ, ఇంద్రియ,బుద్ధి, మన, ప్రాణ వ్యతిరిక్తుడు అనగా వీటన్నింటికంటెను వేరైన ప్రత్యగాత్మ - జీవాత్మ చెప్పబడుచున్నాడు. అశనాయాపిపాసాదిరహితుడైన పరమాత్మ తరువాత చెప్పబడుచున్నాడు. కనుక, రూపము వేరైనది. అంతరా- మధ్యను అని అర్థము. శరీరములోపల జీవాత్మ ఉండుటచే సర్వాన్తరత్వము జీవాత్మకు సిద్ధించుచున్నది. అంతరా అనగా సర్వాన్తరత్వేన అని అర్థము. భూతగ్రామవత్ అనగా స్వాత్మన అనుదానికి విశేషణము. స్వమేవ ఆత్మా అనునది స్వాత్మవాచి. తననే స్వాత్మా అని చెప్పుచున్నది. తనయొక్క ఆత్మ అని చెప్పలేదు. సర్వదేహవ్యాప్తుడైన పరమాత్మకు శరీరాంతరవ్యాప్తిత్వము - శరీరముమధ్యన ఉన్నాడు అనుట కుదరదు



**ప్రత్యగాత్మన్యపి కదాచిదుపచరితప్రయోగదర్శనాత్ తద్వ్యావృత్త్యా పరమాత్మప్రతిపత్త్యర్థం "యత్సాక్షాద్బ్రహ్మ"ఇతి విశేషణం క్రియతే । అపరోక్షత్వమపి సర్వదేశసర్వకాలసంబంధిత్వమ్, "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై.ఆనం.1-1) ఇత్యనన్తత్వేనావగతస్య పరమాత్మన ఏవోపపద్యతే। సర్వాన్తరత్వమపి (బృమా)"యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరః" ఇత్యారభ్య "య**

---

గదా! ఇట్లు పాంచభౌతికశరీరాంతర్వర్తిగా నుండుటచే సర్వాంతర్వర్తిత్వరూపము సర్వాన్తరత్వము అని చెప్పబడినది. కనుక, ప్రత్యగాత్మకు సర్వాంతరత్వము సిద్ధించుటచే యాజ్ఞ్యవల్క్యులు ఉషస్తిప్రశ్నమునకు జీవాత్మయే సర్వాంతరుడు అని సమాధానము చెప్పిరి. ఇచ్చట సర్వాంతరత్వము అనునది సర్వచేతనాచేతన-వస్తువులలోను ఉండుటనే ఉషస్తుడు అడిగెను. అయినను, భూతాన్తరాత్మమాత్రాపేక్షితసర్వాన్తరత్వము ఆపేక్షితముగా గ్రహించవలెను. అనగా, అనేకపదములకు అస్వారస్యత్వముకంటెను ఒకపదమునకు అస్వారస్యము చెప్పుట ఉచితమగును. అన్యథా- అట్లు కానిచో, సర్వాంతరశబ్దమునకు ముఖ్యార్థమును వదలవలసిన అవసరము లేదు. ఎందుకనగా, పరమాత్మపరముగా అర్థమును చెప్పినచో, ప్రతివచనభేదము ఉపపన్నము రానేరదు. అనగా ఒకేవిధమైన ప్రశ్నకు వేరువేరువిధములుగా సమాధానము చెప్పుట కుదరదు అని తాత్పర్యము. ప్రాణయితృత్వ, అపానయితృత్వము మొదలైనవి పరమాత్మకు సంభవించవుగనుక, మొదట చెప్పినది జీవాత్మను గురించినదే. కహోలునికి చెప్పిన అశనాయాతీతత్వాదులు పరమాత్మకే సంభవించును అని పూర్వపక్షియొక్క అభిప్రాయమును చెప్పుచున్నారు. తదిదమ్ ఆశంక్యతే- అంతరాభూతగ్రామవస్వాత్మనే అన్యథా భేదానుపపత్తేః ఇతిచేత్ అని వెనుక చెప్పబడిన పూర్వపక్షమును సూత్రకారులు దీనిచే ప్రసాదించియున్నారు. అన్తరా భూతగ్రామవత్ సర్వాత్మనః అన్యథా భేదానుపపత్తేః - అన్తరా సర్వాన్తరత్వేన ప్రథమప్రతివచనము భూతగ్రామవత్ సర్వాత్మనః అనగా భూతవత్తదన్తరః సర్వాత్మా-ప్రత్యగాత్మ అనగా జీవాత్మయే సర్వాత్మ నబడుచున్నాడు. అన్యథా- అట్లు కానిచో, "యః ప్రాణేన ప్రాణితి", "యః అశనాయాపిపాసే" అని ప్రతివచనములలో మార్పు ఉపపన్నముకాదు అన్నచో, దానికి సమాధానము చెప్పుచున్నారు.

**సిద్ధాన్తము:-** న విద్యాభేదః - విద్యాభేదము లేదు. రెండుచోట్లనుకూడ ప్రశ్నయు, ప్రతివచనమును పరమాత్మను గురించినదే యగును. దీనిని వివరించి చెప్పుచున్నారు. "యః సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః" అను ప్రశ్న పరమాత్మను గురించినదే. బ్రహ్మశబ్దము పరమాత్మనే ముఖ్యముగా చెప్పు ననినను, ప్రత్యగాత్మను కొన్ని సమయములలో ఉపచారముగాతీసుకొనునట్లు కొన్ని వాక్యములలో చెప్పి యుండుట కనబడుటచే దానిని తొలగించుటకు అనగా పరమాత్మయే ఇచ్చట చెప్పబడియున్న బ్రహ్మశబ్దము చెప్పుచున్నదని తెలుపుటకు "యః సాక్షాత్ బ్రహ్మ" అని విశేషణమును చెప్పిరి. ఇట్లు సాక్షాద్బ్రహ్మశబ్ద-వాచ్యత్వము ఒక హేతువు. అపరోక్షత్వము కూడ ఒక హేతువు. దేశకాలసన్నికర్షము - అనగా దేశముచేతను, కాలముచేతను సమీపములోనుండు వస్తువునుగదా చూడగలుగుట! కనుక అపరోక్షమ్ బ్రహ్మ అనుటచే సర్వదేశములలోను సర్వకాలములలోను పరమాత్మ ఉండుటను చెప్పుచున్నది. "సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ" అను శ్రుతిలోనున్న అనంతపదముచేత చెప్పబడిన పరమాత్మకు సర్వదేశసర్వకాల సంబంధిత్వము తగినదే యగును. సర్వాంతరత్వము "యః పృథివ్యాం తిష్ఠన్ యః పృథివ్యా మంతరః" అని ఆరంభించి

ఆత్మని తిష్ఠన్ ఆత్మనో అన్తరః" ఇతి సర్వాన్తర్యామిణః పరమాత్మన ఏవ సంభవతి।

ప్రతివచనమపి తథైవ పరమాత్మవిషయమ్। "యః ప్రాణేన ప్రాణితి" ఇతి నిరుపాధికం ప్రాణనస్య కర్తృత్వం పరమాత్మన ఏవ; ప్రత్యగాత్మనః సుషుప్తౌ ప్రాణనం ప్రతి కర్తృత్వాభావాత్। ఏవమజానతోషస్తేన ప్రాణనే కర్తృత్వమాత్రముక్తం మన్వానేన, ప్రత్యగాత్మనోఽపి సాధారణత్వం ప్రతివచనస్య మత్వా అతుష్టేన పునః పృష్టః, తం ప్రతి ప్రత్యగాత్మనో వ్యావృత్తం నిరుపాధికత్వేన ప్రాణనస్య కర్తారం పరమాత్మాన మాహ– "న దృష్టేర్ద్రష్టారం పశ్యేః" ఇత్యాదినా। ఇంద్రియాధీనానాం దర్శనశ్రవణమనన విజ్ఞానానాం కర్తారం ప్రత్యగాత్మానం, ప్రాణనస్య కర్తృత్వేనోక్త ఇతి న మన్వీథాః; తస్య సుషుప్తిమూర్ఛాదౌ ప్రాణనాదేరకర్తృత్వాత్। (తై.ఆనం.7-1) "కోహ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్, యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్" ఇతి సర్వప్రాణిప్రాణనహేతృత్వం హి పరమాత్మన

"యః ఆత్మని తిష్ఠన్ ఆత్మనో అన్తరః'' అని చెప్పబడిన సర్వాంతర్యామియైన పరమాత్మకు సంభవించును.

ప్రాణముచే అని ప్రాణమును కారణముగా చెప్పుటచే ప్రాణాదులకంటెను వ్యతిరిక్తమైనది పరబ్రహ్మము అని సిద్ధించినది. నిద్రించునపుడు బాహ్యేంద్రియములు, అంతరింద్రియమైన మనస్సును వాటివాటి కార్యములను చేయకుండుటచే ప్రాణాతి- ఊపిరివదలుట మొదలైన వ్యాపారములు అప్పుడు నడచుట కనబడుటచేతకూడ ఇంద్రియములకంటెను వేరైనది బ్రహ్మము అని సిద్ధించుచున్నది. నిద్రావస్థలో జీవుడుకూడ ఏ కార్యమును చేయకనే యుండుటచే ప్రాణాద్యధిష్ఠాతయైన జీవుడే ప్రాణాపానాది కార్యములను చేయుచున్నాడని చెప్పుటయు కుదరదు. కనుక. జీవుడే సర్వాంతరుడు అని చెప్పుట కుదరదు. ఇట్లు దేహ, ఇంద్రియ, ప్రాణ జీవులకంటెను నీయొక్క ఆత్మ వేరైనది - విలక్షణమైనది. సర్వప్రాణ,ప్రాణయితయు అతడే(పరమాత్మయే), అతడే సర్వాంతరుడు అని సమాధానము చెప్పబడినది.

యాజ్ఞ్యవల్క్యుల అభిప్రాయమును బాగుగా తెలియనివారై జీవునికంటెను వేరైనవానిగా సర్వాంతరాత్మను చెప్పలేదే అని ఉషస్తుడు తిరిగి ప్రశ్నించెను. 'యదా విబ్రూయాత్ అసౌ కేః అసౌ అశ్వః ఇత్యేవమేవ ఏతద్వ్యపదిష్టం భవతి యదేవ సాక్షాత్ అపరోక్షం బ్రహ్మ''. ఓ యాజ్ఞ్యవల్క్యమునీ! మీరు చెప్పునది విరుద్ధమైనది. విరోధమనగా, గోవును చూపి ఈ పశువు గుఱ్ఱము అని చెప్పుట వంటిది. అట్లే "యః సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తత్ మే వ్యాచక్ష్వ'' అని నేను ప్రశ్నించిన ప్రశ్నకు "ఏతదాత్మా సర్వాన్తరః యః ప్రాణేన ప్రాణాతి'' అని సమాధానమును చెప్పిరి. ప్రాణనాదికర్తయైన జీవునికి సర్వాన్తరత్వము ఎట్లు సంభవించును? అది అణుస్వరూపముగలది గదా! కరణాధిపుడైన జీవుడే ప్రాణనకర్త. కొన్ని సమయములలో ఊపిరిని బిగపట్టియుంచుటయు, కొన్ని సమయములలో ఊపిరిని పీల్చి వేగముగా వదలుటయు మనము జాగ్రద్దశలో చూచుచున్నాము. కనుక జీవుడే ప్రాణనకర్త అని భావించి ప్రాణముకంటె జీవుడు వేరుగా నున్నను, అతడికే సర్వాన్తరత్వము ఎట్లు కుదురును అని ఉషస్తులు ప్రశ్నించిరని అభిప్రాయము.

ప్రతి శరీరములోను, ఒక్కొక్క జీవుడు ఉండుటచే సర్వాన్తరత్వము ఎట్లు సంభవించును? ఎప్పటికిని సంభవించదు. కనుక, విరోధములేకుండ, సమాధానమును చెప్పుడు అని అడిగిరి.

దీనికి యాజ్ఞ్యవల్క్యులు సమాధానమును చెప్పుచున్నారు - "న దృష్టేర్ద్రష్టారం పశ్యేః'' అని 'దర్శన, శ్రవణ, మనన, నిదిధ్యాసనానాం యః కర్తా జీవః' - చూచువాడు, వినువాడు, ప్రశ్నించువాడు, మననము చేయువాడు, ధ్యానము చేయువాడు ఎవడో అతడు జీవుడు; ఈ జీవుడు చూడబడువాడు, వినబడువాడు,



ఏవాన్యత్ర శ్రుతమ్।

అతః పూర్వప్రశ్నప్రతివచనే పరమాత్మవిషయే। ఏవముత్తరే అపి; అశనాయాద్యతీతత్వస్య పరమాత్మాసాధారణత్వాత్। ఉభయత్ర, "అతోఽన్యదార్తమ్" ఇత్యుపసంహారశ్చైకరూపః। ప్రశ్నప్రతివచనావృత్తిస్తు కృత్స్నప్రాణిప్రాణనహేతోః పరస్య బ్రహ్మణో అశనాయాద్యతీతత్వప్రతిపాదనాయ।

తత్ర దృష్టాన్తమాహ– –ఉపదేశవదితి। యథా సద్విద్యాయాం "ఉత తమాదేశమప్రాక్ష్యః" (ఛాం.6) ఇతి ప్రక్రాన్తే సదుపదేశే "భగవాంస్త్వేవ మే తద్ బ్రవీతు"ఇతి, "భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయతు" ఇతి ప్రశ్నస్య "ఏషోఽణిమా ఐతదాత్మ్యమిదం సర్వం తత్ సత్యమ్" ఇతి ప్రతివచనస్య చ భూయోభూయ ఆవృత్తిః సతో బ్రహ్మణః తత్తన్మాహాత్మ్యవిశేష

ఉపాసింపబడువానికంటె వేరైనవాడు. దర్శనకర్మభూతుడైన సర్వాంతరాత్మ ఇంద్రియాధీనదర్శనకర్తయైన జీవుని ప్రాణనాదికర్తృత్వేన న పశ్యేః- ప్రాణనాదుల కర్తగా జీవుని భావించవలదు. ఏషతే ఆత్మా - అని నేను చెప్పిన పరమాత్మకంటెను అన్యత్ - వేరైన ఔపాధిక ప్రాణయితృత్వాదులను గల జీవాత్మ ఆర్తమ్ - దుఃఖము గలది. కనుక జీవాత్మ పరమాత్మ కాదు అని సమాధానమును చెప్పిరి. ఈ సమాధానమును విని ఉషస్తుడు తృప్తిచెందినవాడై మరి యేమియు ప్రశ్నించక నుండెను.

ఆ తరువాత కహోళులు అను పేరుగల కుషీతకుని కుమారుడైన కౌషీతకేయుడు "యాజ్ఞ్యవల్క్య మహర్షీ! యదేవ సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తం మే వ్యాచక్ష్వ'' అని ఉషస్తుడు ఆరంభములో ప్రశ్నించిన ప్రశ్ననే తిరిగి వీరు అడిగిరి. ఉషస్తులకు చెప్పిన సమాధానమే సరిపోయినను, కహోలులకు సందేహము తీరలేదు. అనగా, జీవాత్మకంటెను పరమాత్మ వేరైనవాడనియు, అతడికే అసాధారణమైన ధర్మమును చెప్పలేదను అభిప్రాయముతో ప్రశ్నించెను. యద్యపి, నిరుపాధికసర్వప్రాణిప్రాణన హేతుత్వము, నిరుపాధికసర్వాన్తరాత్మత్వము అనునవి జీవునికి సంభవించవు గనుక, జీవుని వ్యావర్తిత్వము సిద్ధించినది. న దృష్టేర్ద్రష్టారం పశ్యేః ఇత్యాదులచే దర్శనశ్రవణకర్తయైన జీవునికి ద్రష్టవ్యత్వాదులు (కర్మత్వము) సంభవించవు అని చెప్పుటచే ముఖ్యబ్రహ్మత్వము సంభవించదని నిషేధింపబడినది. తథాపి- అయినను, జాగ్రద్దశలో జీవునికి ప్రాణయితృత్వము సంభవించును గనుకను, యత్ కిం దేహాపేక్షయా - ఏదో ఒక శరీరము కంటెను అంతరాత్మగా జీవుడు ఉండుటచేతను, అన్ని శరీరములలోను జీవాత్మ యున్నాడని చెప్పుటచేతను (ఆపేక్షితసర్వాన్తరత్వము సంభవించుటచేత)అని భావించుటచేత సర్వాన్తరత్వము జీవాత్మకు సంభవించునని భావించుటచేతను జ్ఞానస్వరూపుడైన జీవునికి జ్ఞానగుణకత్వము ఉన్నది గనుక, స్వరూపము వేరు ధర్మభూతజ్ఞానము వేరు గనుక, దృష్టేర్ద్రష్టారం పశ్యేః అనునదికూడ తగియున్నదే. కనుక, యాజ్ఞ్యవల్క్యులు ఉషస్తులకు చెప్పిన జీవవ్యావర్తకమైన ధర్మములు పరమాత్మకు మాత్రము ఉన్నవని చెప్పుట కుదరదని కహోళుల అభిప్రాయము. అందుచేత పరమాత్మనుమాత్రము సూచించు దృఢతరమైన వ్యావర్తకధర్మమును చెప్పి దానితో జీవునికంటెను పరమాత్మ వేరైనవాడని స్థాపించవలెనని ప్రశ్నించిన వారి యభిప్రాయము. కహోళప్రశ్నమునకుకూడ వెనుకటివలెనే ఏషతే ఆత్మా సర్వాన్తరః అని సమాధానము చెప్పిరి. ఈ సమాధానమును వినిన కహోళులు కతమః ఆత్మా యత్సర్వాన్తరః అని ప్రశ్నించిరి. దానికి యాజ్ఞ్యవల్క్యులు సమాధానమునిచ్చుచున్నారు - "యః అశనాయాపిపాసే శోకమోహౌజరామృత్యుం అత్యేతి'' (ఆకలి, దాహము

ప్రతిపాదనాయ దృశ్యతే – తద్వత్।

అత్ర ఏకస్యైవ సర్వాన్తరభూతస్య బ్రహ్మణః కృత్స్నప్రాణిప్రాణనహేతుత్వ- అశనాయాద్యతీతత్వప్రతిపాదనేన రూపైక్యాత్ విద్యైక్యమ్॥35॥

అథ స్యాత్ – యద్యప్యుభే ప్రశ్నప్రతివచనే పరబ్రహ్మవిషయే, తథాపి విద్యాభేదోఽవర్జనీయః, ఏకత్ర సర్వప్రాణిప్రాణన హేతుత్వేనోపాస్యమ్; ఇతరత్రాశనాయాద్యతీతత్వేనేతి ఉపాస్యగుణభేదేన రూపభేదాత్। ప్రష్టృభేదాచ్చ, పూర్వత్ర హి ఉషస్తః ప్రష్టా; ఉత్తరత్ర కహోలః ఇతి– తత్రాహ–

**॥సి.సూ.॥ వ్యతిహారో విశింషన్తి హీతరవత్॥ 3-3-36 ॥**

నాత్ర విద్యాభేదః, ప్రశ్నప్రతివచనాభ్యాం ఏకరూపార్థవిషయాభ్యామేకేన చ విధిపదేనైకవాక్యప్రతీతేః ప్రశ్నద్వయం

---

ఇష్టవినియోగముచేతను, అనిష్టవినియోగముచేతను కలుగు శోకము, కామముచేత కలుగు మోహము లేక అజ్ఞానము, జర-ముసలితనము, మృత్యువు -మరణము ఇత్యాదులు అన్నియు జీవునికి కర్మాధీనముగా వచ్చు శరీరసంబంధముచే కలుగుచున్నవి. అట్టిది లేనివాడు పరమాత్మ అనుటచే జీవునికంటెను వ్యావృత్తి సిద్ధించుచున్నది. అన్యత్ ఆర్తమ్ - దుఃఖముగలది అని సమాధానము చెప్పిరి.

ప్రతివచనముకూడ పరమాత్మను గురించినదే. "యః ప్రాణే ప్రాణితి" అని నిరుపాధిక ప్రాణయితృత్వము పరమాత్మకే సంభవించును. నిదురించుసమయమున ఏమియు తెలియక, దేనిని చేయకుండ నుండు సమయమున ప్రత్యగాత్మకు ప్రాణనకర్తృత్వము సంభవిచదు. ఈవిధముగా చెప్పినదానిని తెలియని ఉషస్తులు ప్రాణనకర్తృత్వము మాత్రము చెప్పినట్లుగా భావించి - అనగా జాగ్రదవస్థలోప్రత్యగాత్మకు ప్రాణనకర్తృత్వము ఉండుటచే ప్రత్యగాత్మకు కూడ సాధారణమైన లోకసామాన్యమైన ప్రాణనకర్తృత్వమును చెప్పినట్లుగా భావించి, దీనిచే - అనగా ఈ ప్రతివచనముచే - తృప్తిని పొందని ఉషస్తులు తిరిగి ప్రశ్నించిరి. దీనికి ప్రత్యగాత్మను వ్యావర్తించుచున్నదై - తొలగించుచున్నదై యున్న నిరుపాధికప్రాణనకర్త యైన పరమాత్మను చెప్పుచున్నారు. న ద్రష్టారం పశ్యేః అనుటచే ఇంద్రియాధీనమై చూచుట, వినుట, మననము చేయుట, తెలుసుకొనుట మొదలైనవాటికి కర్తయైన ప్రత్యగాత్మను ప్రాణనకర్తగా (నేను) చెప్పితిని అని భావించవలదు. జీవాత్మకు సుషుప్తి- నిద్రావస్థలోను, మూర్ఛావస్థలోనూ ప్రాణనకర్తృత్వము లేనందున పరమాత్మయే ప్రాణనకర్త. "కోహ్యేవ అన్యాత్ కః ప్రాణ్యాత్ యదేష ఆకాశః ఆనన్దో న స్యాత్" అని శ్రుతి స్పష్టముగా చెప్పుచున్నది. ఆనందమయమైన ఆకాశశబ్దవాచ్యుడైన పరమాత్మతప్ప ఎవరు రక్షకుడు కాగలడు? (ఎవడు ప్రాణనకర్తగా నగును అని అర్థము) కనుక మొదట అడగబడిన ప్రశ్నయు, దానికి చెప్పిన సమాధానమును పరమాత్మను గురించి చెప్పినదే. ఈవిధముగనే కహోళునకు చెప్పబడిన అశనాయాతీత్వాదులు పరమాత్మయొక్క అసాధారణధర్మములగుటచే రెండవదైన ప్రశ్నప్రతివచనములుకూడ పరమాత్మనుగురించినవే. రెండుచోట్లనుకూడ ప్రతివచనముయొక్క చివరన అన్యత్ ఆర్తమ్ అని పూర్తిచేయబడుట గమనీయము. ఒకేవిధమైన ప్రశ్నను మరలమరల ఎందుకడుగుచున్నాడు? ఆవిధముగనే సమాధానముకూడ చెప్పుచున్నారేల? అన్నచో సమస్తప్రాణిప్రాణనకర్తయైన పరమాత్మకు అశనాయాద్యతీతత్వమును కూడ చెప్పుటకు అని గ్రహించవలెను.

ప్రశ్నప్రతివచనములు మరలమరల ప్రశ్నింపబడి చెప్పుట సామాన్యవిషయమేనని తెలుపుటకు ఒక



తావత్ సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మవిషయమ్। ద్వితీయే ప్రశ్నే "యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః" ఇత్యేవకారశ్చ పూర్వత్రోషస్తేన పృష్టగుణవిశిష్టబ్రహ్మవిషయత్వం కహోలప్రశ్నస్యావధారయతి। ప్రతివచనం చోభయత్ర, "స త ఆత్మా సర్వాన్తరః" ఇతి సర్వాన్తరాత్మత్వవిశిష్ట బ్రహ్మవిషయమేకరూపమేవ। విధిప్రత్యయశ్చోత్తరత్రైవ దృశ్యతే, "తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్" ఇతి। ఏవం సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మైకవిషయత్వే ద్వయో రవగ(ధృ)తే సతి, ఏకస్మిన్నేవ సర్వాన్తరాత్మత్వవిశిష్టే బ్రహ్మణ్యుపాస్యే ఉషస్తకహోలయోరితరేతరబుద్ధివ్యతిహారః కర్తవ్యః। ఉషస్తస్య యా సర్వాన్తరాత్మనో

---

ఉదాహరణమును ఉపదేశవత్ అను పదముచే చూపుచున్నారు. సద్విద్యలో "ఉత తమాదేశమప్రాక్ష్యః" (నీవు ఆ ఆదేష్టను అనగా నియంతను తెలుసుకొనినావా?) అని ఆరంభించి సద్విద్యను ఉపదేశించునప్పుడు "భగవాన్ ద్వే వే బ్రవీతు" (స్వామీ! దేవరవారే నాకు ఆదేష్టనుగురించి ఉపదేశించవలెను) అని శ్వేతకేతు అడిగెను. అతడే మరల "భూయ ఏవ మా భగవన్ విజ్ఞాపయతు" (ఓ స్వామీ! మరల ఉపదేశించి కటాక్షించవలెను) అని మరల మరల ప్రశ్నించుటకు "ఏష అణిమా ఐతదాత్మ్యమ్ ఇదమ్ సర్వమ్ తత్ సత్యమ్" అను అదే సమాధానమును మరల మరల చెప్పుట బ్రహ్మమునకు ఆయా విధులలో మాహాత్మ్యమును తెలుపుటకు చెప్పబడెనని తెలియుచున్నది. అదే విధముగా, సర్వాన్తరభూతుడైన పరమాత్మ యొక్కనికే సర్వప్రాణిప్రాణన హేతుత్వము అశనాయాద్యతీతత్వమును చెప్పుటచే రూపైక్యాత్ విద్యైక్యమ్. 35.

అయినను, రెండు ప్రశ్నప్రతివచనములు పరమాత్మవిషయమును గురించియే యని అంగీకరింతును. అయినను, విద్యాభేదమును అంగీకరించియే యుండవలెను. ఒకచోట సర్వప్రాణిప్రాణయితృత్వము బ్రహ్మగుణముగా చెప్పబడియున్నది. వేరొకచోట అశనాయాద్యతీతత్వము బ్రహ్మగుణముగా చెప్పబడినది. ఇట్లు రూపభేదముచేత, విద్యాభేదమును తప్పక అంగీకరించవలెను. అంతేకాక, ప్రశ్నించువారు వేరువేరుగా నున్నందుచేతనుకూడ, విద్యాభేదమును చెప్పవలెను. ప్రష్టృద్వయసద్భావాత్ విద్యాభేదః భవతి ఇత్యర్థః - అనగా, ఒకనిని గురించి ఉపదేశింపబడిన గుణమునకు మరియొకనిచేత ఉపసంహారము చేయుట సంభవించదు అని తాత్పర్యము. ఇచ్చట మొదట ప్రశ్నించినవారు ఉషస్తులు. తరువాత ప్రశ్నించినవారు కహోళులు. కనుక. ప్రష్టృభేదముచే విద్యాభేదమును అంగీకరించవలెనను ఆక్షేపమునకు సమాధానమును చెప్పుచున్నారు -

**॥ సి.సూ.॥ వ్యతిహారో విశింషన్తి హి ఇతరవత్ ॥ 3-3-36 ॥**

**సూత్రార్థము:-** **వ్యతిహారః=** (ఉషస్తకహోళులమధ్య) విద్యాభేదములు (సమాధానముల ననుసరించి చేయదగినవి) **విశింషన్తి హి=** (రెండు విద్యలలోను సర్వాంతర్యామియైన ఒకే పరమాత్మవస్తువే యాజ్ఞ్యవల్క్యుల సమాధానములు) విశేషింపబడినవి గదా! **ఇతరవత్=** సద్విద్యలోవలె.

ఇచట విద్యాభేదము లేదు. ప్రశ్నప్రతివచనములు ఒకే విధముగా నుండుటచేతను, అర్థవిషయములు ఒకే విధముగా నుండుటచేతను, ఒకే ఒక విధిప్రత్యయముండుటచేతను. ఇవియన్నియు ఒకే వాక్యమని తెలియుచున్నది.

మొదటి ప్రశ్న:- సర్వాంతరాత్మత్వవిశిష్టబ్రహ్మవిషయము. రెండవప్రశ్నమందు "యదేవ సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః" అనియున్నది. ఈ ప్రశ్నలో 'యదేవ' అను ఏవకారముచే మొదటి ప్రశ్నతో సమానమైనదే. కనుక, ప్రశ్నము ఇద్దరికిని ఒకటే. సమానమైనదే. కనుక, ప్రశ్నము ఇద్దరికిని ఒకటే,

బ్రహ్మణః సర్వప్రాణిప్రాణనహేతుత్వవిషయా బుద్ధిః సా ఉషస్తేనాపి కార్యా। ఏవం వ్యతిహారే కృతే ఉభాభ్యాం సర్వాన్తరస్య బ్రహ్మణో జీవవ్యావృత్తిరవగ(ధృ)తా భవతి।

ఏవం సర్వాన్తరాత్మానం ప్రత్యగాత్మనో వ్యావృత్తమవగమయితుం సర్వప్రాణిప్రాణనహేతుత్వాశనాయాద్యతీతత్వ ప్రతిపాదనేన విశింషన్తి హి యాజ్ఞవల్క్యస్య ప్రతివచనాని । అతో బ్రహ్మణః సర్వాన్తరాత్మత్వమేవ చేత్, ప్రాణనహేతుత్వస్య అశనాయాద్యతీతత్వస్య చ ప్రష్టోః వ్యతిహృత్యానుసన్ధానం కిమర్థమ్? తదుచ్యతే – సర్వప్రాణిప్రాణనహేతుత్వేన సర్వాన్తరాత్మని జీవాద్వ్యావృత్తే బ్రహ్మణ్యుషస్తేనావగ(ధృ)తే సతి కహోలేన, జీవస్య సర్వాత్మనా అసంభావితేన స్వభావవిశేషేణ సర్వాన్తరాత్మా వ్యావృత్తోఽనుసన్ధేయ ఇతి కృత్వా, పునః ప్రశ్నః కృతః। యాజ్ఞవల్క్యోఽపి తదభిప్రాయ మభిజ్ఞాయ, ప్రత్యగాత్మనో ఽసంభావిత మశనాయాది ప్రత్యనీకత్వముక్తవాన్। అతశ్చోపాస్యస్య వ్యావృత్తిప్రతీతి– సిద్ధ్యర్థముభాభ్యాం పరస్పరబుద్ధివ్యతిహారః కర్తవ్యః।

ఇతరవత్– యథేతరత్ర సద్విద్యాయాం భూయోభూయః ప్రశ్నైః ప్రతివచనైశ్చ తదేవ సద్బ్రహ్మ వ్యవచ్ఛిద్యతే; న పునః

---

సామాన్యమే. అనగా, ఉషస్తులచే అడుగబడిన గుణవిశిష్టబ్రహ్మవిషయత్వము కహోళప్రశ్నమందును ఉన్నదని నిర్ధారణము అగుచున్నది.

రెండు స్థలములలోను ఉన్న ప్రతివచనమందుకూడ "స తే ఆత్మా సర్వాన్తరః" అని చెప్పియుండుటచే సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మమును గురించినది అనునది ఒకే పద్ధతిలో నున్నది.

విధిప్రత్యయము రెండవ ప్రతివచనము చివరనే యున్నది. అనగా, "తస్మాత్ బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్" అని. తిష్ఠాసేత్ - నిష్ఠాం లభతే- ఉపాసీత అని అర్థము. అవిశేషపునః శ్రవణముగదా భేదమునకు కారణమగుచున్నది! అనగా, వెనుక చెప్పినదానినే మరల కొంచెముకూడ వ్యత్యాసము లేకుండ చెప్పినచోగదా అది భేదమునకు కారణమగును అని తాత్పర్యము. ఇచ్చట అట్లుకానందున - విధి ప్రత్యయము రెండుచోట్లనుకూడ లేనందున విద్యైక్యము చెప్పబడుచున్నది.

ఈవిధముగా సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మవిషయత్వము రెండుచోట్లను-ఉషస్తప్రశ్నప్రతివచనములలో, కహోలప్రశ్నప్రతివచనములలోను నిశ్చయించునప్పుడు ఒకరు సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మమును ఉపాసించినచో, వారు (ఉషస్తులు) కహోళులప్రతివచనములలోనున్న గుణములను వ్యతిహారః కర్తవ్యః - అనగా ఉషస్తులకు చెప్పబడిన ప్రతివచనమందు చెప్పబడిన సర్వప్రాణిప్రాణనయితృత్వరూపగుణముతోబాటు కహోళులకు చెప్పిన ప్రతివచనమందున్న అశనాయాద్యతీతత్వగుణమునుకూడ చేర్చి అనుసంధించవలెను. ఇట్లు కహోళప్రతివచనమందు చెప్పబడిన అశనాయాద్యతీతత్వముతోబాటు సర్వప్రాణిప్రాణయితృత్వ గుణమును కూడ కలిపి అనుసంధించవలెను. కహోళులు వ్యతిహారః అని చెప్పుటచేత. ఇదియే సూత్రకారుల ఆశయము అని స్పష్టముగా తెలియుచున్నది.

ఈవిధముగా వ్యతిహారము చెప్పబడునపుడు సర్వాన్తరుడైన బ్రహ్మమునకు జీవునికంటెను వైలక్షణ్యము - వ్యావృత్తి - భేదము తెలుసుకొనబడినదగును. ఏనం సర్వాన్తరాత్మానం - ఈ పరమాత్మను ప్రత్యగాత్మ కంటెను వేరైనవానినిగా తెలుపుటకు సర్వప్రాణిప్రాణనయితృత్వము, అశనాయాద్యతీతునిగను చెప్పుటచే యాజ్ఞవల్క్యుల ప్రతివచనములు విశింషంతి- ఈ విశేషణములను విధించుచున్నవి. అందుచే బ్రహ్మమునకు సర్వాన్తరాత్మత్వము ఉపాస్యగుణము. సర్వప్రాణిప్రాణనయితృత్వము, అశనాయాద్యతీతత్వము మొదలైనవి



పూర్వప్రతిపన్నాత్ గుణాత్ గుణాన్తరవిశిష్టతయోపాస్యం ప్రతిపాద్యతే; తద్వత్॥ 36 ॥

తత్రాపి ప్రశ్నప్రతివచనభేదే సతి కథమైక్యమవగమ్యత ఇతి చేత్ – తత్రాహ–

॥ సి.సూ.॥ సైవ హి సత్యాదయః ॥ 3–3–37 ॥

సైవ హి – సచ్ఛబ్దాభిహితా పరమకారణభూతా పరా దేవతైవ, "సేయం దేవైక్షత"(ఛాం.6–3–2), "తేజః పరస్యాం దేవతాయామ్" (ఛాం.6–8–6) ఇతి ప్రకృతా, "యథా సోమ్య మధు మధుకృతో నిస్తిష్ఠన్తి" ఇత్యాదిషు పర్యాయేషు సర్వేషూపపాద్యతే। (హి) యతః "ఐతదాత్మ్యమిదం సర్వం తత్ సత్యం స ఆత్మా" ఇతి ప్రథమపర్యాయోదితాః సత్యాదయః

---

సర్వాన్తరాత్మత్వమునకు ఉపపాదకములు. ఉపాస్యగుణములు కావే!

అయ్యా! ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుచున్నాము- సర్వప్రాణిప్రాణయితృత్వముచేత సర్వాంతరాత్మయైన పరమాత్మవిషయమున జీవవ్యావృత్తి ఉషస్తులచే గ్రహింపబడినది. కాని, కహోళులు జీవాత్మకు సర్వదా సంభవించని స్వభావవిశేషముతో సర్వాంతరాత్మయైన వాడు (జీవునికంటెను) వ్యావృత్తుడని అనుసంధించుకొనవలెను అను ఉద్దేశ్యముతో తిరిగి ప్రశ్నించిరి. యాజ్ఞవల్క్యులుకూడ కహోళుల ఈ అభిప్రాయమును గ్రహించినవారై ప్రత్యగాత్మకు సర్వదా సంభవించని అశనాయాద్యతీతత్వాది గుణములను చెప్పిరి. అందుచే తాము ఉపాసించు సర్వాంతరాత్మయైన బ్రహ్మమునకు - అనగా పరమాత్మకు జీవాత్మకంటెను వ్యావృత్తి - వైలక్షణ్యము సిద్ధించుటకు ఇరువురును పరస్పరము గుణములను మార్పుచేసికొని చేర్చుకొని అనుసంధించవలెను. ఇతరవత్- యథా ఇతరత్ర- వేరొకచోట అనగా సద్విద్యలో భూయోభూయః- మరలమరల ప్రశ్నప్రతివచనములచే వెనుక చెప్పిన సత్యబ్రహ్మము - సచ్ఛబ్దవాచ్యమైన బ్రహ్మము వేరైనదాని కంటెను విలక్షణమైనది అని చూపబడినదో, న పునః-ఎట్లు వెనుక ప్రతిపన్నమైన గుణముకంటెను గుణాంతర-విశిష్టముగా ఉపాస్యముగా చెప్పబడలేదో, అదేవిధముగా ఇచ్చటకూడ గ్రహింపబడవలెను. 36.

అయ్యా, సద్విద్యలోను, ప్రశ్నప్రతివచనములు భేదించినప్పుడు విద్యైక్యము ఎట్లు చెప్పబడుచున్నది? దీనికి సమాధానమును చెప్పుచున్నారు -

॥ సి.సూ.॥ సైవ హి సత్యాదయః ॥ 3-3-37 ॥

**సూత్రార్థము:- సా ఏవ హి=** "సేయం దేవతా ఐక్షత" (ఛాం.6-3-2) (అట్టి ఈదేవతయే సంకల్పించినది) అని చెప్పబడిన పరదేవతయే గదా (సద్విద్యయందు అన్ని ప్రశ్నలలో చెప్పబడినది), **సత్యాదయః (హి)=** (అన్ని సమాధానములలోను) "తత్ సత్యం స ఆత్మా తత్ త్వమసి" (ఛాం.6-8-7) అని సత్యాదులే గదా ఉపసంహారమందు చెప్పబడినవి.

సైవ హి- పరమకారణమైన సచ్ఛబ్దముచేత చెప్పబడు దేవత "సేయం దేవతా" అను శ్రుతివాక్యమును అనుసరించి "సైవ" అని సూత్రములో చెప్పబడుచున్నది. సేయం దేవతా ఐక్షత (ఆ దేవత సంకల్పించినది) "తేజః పరస్యాం దేవతాయాం" అని ప్రకృతమైన 'యథా సోమ్య మధు మధుకృతః నిస్తిష్ఠన్తి - ఇత్యాది పర్యాయము లన్నింటిలోను, ఉపపాదింపబడుచున్నది. అనగా ప్రశ్న ప్రతివచనములచే ఉపపాదింప బడుచున్నదని అర్థము. అచ్చటకూడ, కారణమైన పరదేవతయే ఉపాస్యముగా చెప్పబడుచున్నదని తాత్పర్యము. ప్రశ్నప్రతివచనభేదము

సర్వేషు పర్యాయేషైపపాద్యోపసంహ్రియంతే।

కేచిత్తు "వ్యతిహారో విశింషన్తి హీతరవత్", "సైవ హి సత్యాదయః" ఇతి సూత్రద్వయమధికరణద్వయం వర్ణయన్తి। తత్ర పూర్వేణ -(జాబా) "త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే" (జాబా), "తద్యోఽహం సోఽసౌ; యోఽసౌ సోఽహమ్"ఇతి వాక్యే జీవపరయోర్వ్యతిహారానుసంధానం ప్రతిపాద్యత ఇత్యుచ్యతే - ఇత్యాహుః; తత్ - "సర్వం ఖల్విదం బ్రహ్మ" (ఛాం.3-14-1), "ఐతదాత్మ్యమిదం సర్వం.... తత్త్వమసి" (ఛాం.6-16-3) ఇత్యవగతసర్వాత్మభావ విషయత్వాదస్య వాక్యస్య, నాత్ర ప్రతిపాదనీయమపూర్వ మస్తీతి అనాదరణీయమ్। తత్తు వక్ష్యతే, "ఆత్మేతు తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ" (శా.మీ.4-1-3) ఇతి। న చ సర్వాత్మత్వానుసంధానాతిరేకేణ పరస్మిన్ బ్రహ్మణి జీవత్వానుసంధానమ్, జీవే చ పరబ్రహ్మత్వానుసంధానం తథ్యం సంభవతి। ఉత్తరేణ చ సూత్రేణ "స యో హైతన్మహత్ యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మ" ఇత్యాదివాక్యప్రతిపాదితస్య సత్యోపాసనస్య, "తద్యత్ సత్యం, అసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్ మణ్డలే పురుషః యశ్చాయం దక్షిణేఽక్షిన్" ఇత్యాదివాక్యప్రతిపాదితోపానస్య చైక్యం ప్రతిపాద్యతే ఇతి తదప్యయుక్తమ్, ఉత్తరవాక్యే అక్ష్యాదిత్య అక్ష్యాదిత్యస్థానభేదేన విద్యాభేదస్య పూర్వమేవ, "న వా విశేషాత్" (శా.మీ.3-3-21) ఇత్యనేన ప్రతిపాదితత్వాత్। న చ

---

లున్నను, ఎందుచేత ఒకేవిద్య అని చెప్పుచున్నామనగా, "ఐతదాత్మ్యమిదం సర్వం తత్ సత్యం స ఆత్మా'' అని మొదటి పర్యాయములో (మొదటి ప్రతివచనములో) చెప్పబడిన సత్యాదులు అన్ని సమాధానములలోను ఉపపాదింపబడి పూర్తిచేయబడియుండుటచే అనగా ఉపసంహారము చేయుటచేత ఒకే విద్య అని స్పష్టమగుచున్నది. ఈ సద్విద్యలో పరమకారణత్వవిశిష్ట దేవతయే ఉపాస్యము కారణత్వోపయోగి - కారణత్వమును స్థాపించుటకు కావలసిన గుణములు సత్యత్వ, జీవవిశేషత్వ అన్తర్యామిత్వాది గుణములు ఒక్కొక్క ప్రతివచనములో ఆవృత్తమగుట ఒకే విద్య అని తెలుపుటకేనని గ్రహించవలెను.

కేచిత్ - కొంతమంది వ్యతిహారో "విశింషంతి హి'' అను సూత్రమును వేరు అధికరణముగను, "సైవహి సత్యాదయః'' అను సూత్రమును ప్రత్యేకమైన అధికరణముగను చెప్పియున్నారు. వాటి మొదటి అధికరణములో "త్వం వా అహమస్మి భగవో దేవతే", "తద్యోఽహమ్ సోఽసౌ యోఽసౌ సోఽహమ్"అను వాక్యములలో జీవపరమాత్మలకు వ్యతీహారానుసంధానము - జీవుని పరమాత్మగను, పరమాత్మను జీవునిగను మార్పుచేసికొని అనుసంధానముచేయవలెనని చెప్పియున్నారు. అది యుక్తముగాదు. "సర్వం ఖలు ఇదం బ్రహ్మ', "ఐతదాత్మ్య మిదం సర్వమ్'' "తత్త్వమసి'' ఇత్యాది వాక్యములచే బ్రహ్మము సర్వాంతరాత్మగా నున్నది అని చెప్పబడియున్నది. ఇదే అర్థమును వెనుకచెప్పిన వాక్యములుకూడ చెప్పుచున్నవి. ఇట్లుగాక ఈ వాక్యములకు వేరొక అపూర్వమైన అర్థమును చెప్పవలెనని భావించవలసిన అవసరములేదు. దీనిని వివరించి చెప్పవలెనని "ఆత్మే తు ఉపగచ్ఛన్తి గ్రాహయన్తి చ''(4-1-3) అను సూత్రమందు చెప్పుచున్నామనుచున్నారు.

అయ్యా! "సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్'' అను సూత్రములో జగత్తాదాత్మ్యము- జగత్తునకును బ్రహ్మమునకును తాదాత్మ్యము - ఐక్యమును చెప్పిరి 'ఆత్మేతి తు ఉపగచ్ఛన్తి గ్రాహయన్తి చ' అను సూత్రమందు జీవునికిని పరమాత్మకును తాదాత్మ్యమును చెప్పుచున్నారని మేము చెప్పుచున్నాము. కనుక, మా సిద్ధాంతము సరిగాదని చెప్పుటకు లేదు అని అన్నచో -

దీనికి సమాధానము "న చ" అని ఆరంభించి సర్వాంతరాత్మభావముకాక తరచుగా పరమాత్మయందు



ద్వయోరనయోః, వ్యాహృత్యాదిశరీరకత్వేన రూపవతోః "హన్తి పాప్మానం జహాతి చ య ఏవం వేద" ఇతి పృథక్సంయోగచోదనావతోర్ద్వయోరుపాసనయోః, "స యో హైతన్మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మేతి, జయతీమాన్ లోకాన్" ఇతి సంయోగరూపాదిమత్తయా నిరపేక్షేణ పూర్వేణైకేనోపాసనేనాభేదః సంభవతి। నచ, "హన్తి పాప్మానం జహాతి" ఇతి గుణఫలాధికారత్వమ్; ప్రమాణాభావాత్। పూర్వేణైకవిద్యాత్వం ప్రమాణమితి చేత్- న, ఇతరేతరాశ్రయత్వాత్; ఏకవిద్యాత్వే నిశ్చితే పూర్వఫలస్యైవ ప్రధానఫలత్వేన ఉత్తరయోః ఫలయోర్గుణ ఫలత్వమ్, తయోర్గుణఫలత్వే నిశ్చితే సతి, సంయోగభేదాఽభావాత్ పూర్వేణ విద్యైక్యమితీతరేతరాశ్రయత్వమితి। ఏవమాదిభిర్యథోక్తప్రకారమేవ సూత్రద్వయమ్॥37॥ఇతి అన్తరత్వాధికరణమ్॥ 15 ॥

---

జీవాత్మానుసంధానమును, జీవాత్మయందు పరబ్రహ్మత్వానుసంధానము సంభవించదు చెప్పుచున్నారు- గరుడాది ధ్యానమువలె ఆరోపించుచున్నామని సమాధానము చెప్పుట కుదరదు. అది అపవర్గ మోక్షోపాయము కాదు. తత్త్వజ్ఞానమే అపవర్గమోక్షోపాయముగా మీచే చెప్పబడుచున్నది.

సైవ హి సత్యాదయః అను తరువాతి సూత్రమందు - అధికరణమందు 'సయోహవై మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మ' (బృ. 7-4-1). ఈ వాక్యముచే చెప్పబడిన సత్యోపాసనమునకును "తద్యత్ సత్య స ఆదిత్యః య ఏష ఏతస్మిన్ మణ్డలే పురుషో యశ్చాయం దక్షిణే అక్షిన్'' బృ.(7-5-1) అను వాక్యములచే చెప్పబడిన సత్యోపాసనకును "తత్ యత్ సత్య స ఆదిత్యః య ఏష ఏతస్మిన్ మణ్డలే పురుషో యశ్చాయం దక్షిణే అక్షిన్'' (బృ.7-5-1) అను వాక్యములచే చెప్పబడిన ఉపాసనమునకును ఐక్యము చెప్పబడుచున్నది అని చెప్పుటయు యుక్తియుక్తము కాదు. రెండవదిగా ఎత్తుకొనబడిన వాక్యమందు అక్షి, ఆదిత్య స్థానభేద ముండుటచే విద్యాభేదమును చెప్పవలెనని "పూర్వమే న వా విశేషాత్'' (3-3-21) అను సూత్రములో వివరించి యున్నాము. రెండుచోట్లను వ్యాహృతిశరీరకబ్రహ్మోపాసనము చెప్పబడియుండుటచే విద్యైక్యము చెప్పవలె నని చెప్పుట కుదరదు. "హన్తి పాప్మానం జహాతి య ఏవం వేద'' (బృ.7-5-2) అని వేరువేరు ఫలములు చోదనావిధులు గల ఈ రెండు ఉపాసనములకును "సద్యోహవై మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మేతి జయతి ఇమాన్ లోకాన్'' అని ఫలసంయోగాదులచే నిరపేక్షమైన మొదటి ఉపాసనముతో అభేదము సంభవించదు. హన్తిపాప్మానం జహాతి అని గుణఫలముగా - అంగఫలముగా చెప్పుటయు కూడదు. అందులకు ప్రమాణము - హేతువొక్కటియు లేనందున మొదటి విద్యతో ఐక్యము- ఒకటిగా నుండుటయే ప్రమాణము అనియు చెప్పుట కుదరదు. ఇతరేతరాశ్రయత్వాత్ - రెండును ఒకే విద్య అని నిశ్చయించినచో మొదట చెప్పబడినది ప్రధానఫలమనియు తరువాత చెప్పబడినవాటికి గుణఫలత్వమును సిద్ధించును. ఉత్తరత్ర చెప్పబడినవి గుణఫలములని నిశ్చయమైననే ఫలభేదములేనందున మొదట చెప్పబడిన విద్యతో ఐక్యము సిద్ధించును. కనుక ఇతరేతరాశ్రయత్వము అను దోషము వచ్చును. అందుచే వెనుక చెప్పినట్లుగనే రెండు సూత్రములకును అర్థము చెప్పవలెను. 37

**ముఖ్యగమనిక:**-ఈ అధికరణములో "భూతగ్రామవత్స్వాత్మనః'' అని జీవవాచకపదము సూత్రములో నుండుటచే జీవపరముగా పూర్వపక్షము చేయుటచే సూత్రస్వారస్యము లభించుచున్నదని భావించినవారై, భాష్యకారులు మొదటియోజనలో జీవుడే అని పూర్వపక్షమును చెప్పిరి. సిద్ధాంతముచే బ్రహ్మపరముగా

## ॥కామాద్యధికరణమ్॥ 3-3-16 ॥

### ॥ సి.సూ.॥ కామాదీతరత్ర తత్ర చాయతనాదిభ్యః ॥ 3-3-38 ॥

ఛాందోగ్యే శ్రూయతే, "అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ, దహరోస్మిన్ అన్తరాకాశః తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమ్" (ఛాం.8-1-1) ఇత్యాది; వాజసనేయకే చ, "స వా ఏష మహానజ ఆత్మా యోయం విజ్ఞానమయః ప్రాణేషు య ఏషోన్తర్హృదయ ఆకాశః, తస్మిన్ శేతే సర్వస్య వశీ సర్వస్యేశానః" (బృ.6-6-22) ఇత్యాది । తత్ర సంశయః కిమనయోర్విద్యాభేదః, ఉత నేతి। కిం యుక్తమ్? భేద ఇతి కుతః? రూపభేదాత్। అపహతపాప్మత్వాదిగుణాష్టకవిశిష్ట ఆకాశః ఛాన్దోగ్యే ఉపాస్యః ప్రతీయతే; అతో రూపభేదాత్ విద్యాభేదః – ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే – న భేద ఇతి । కుతః?

రూపాభేదాత్ – ఇతరత్ర తత్ర చ కామాద్యేవ హి రూపమ్– వాజసనేయకే ఛాన్దోగ్యే చ సత్యకామాదివిశిష్టమేవ బ్రహ్మోపాస్యమిత్యర్థః। కుత ఏతదవగమ్యతే? ఆయతనాదిభ్యః। హృదయాయతనత్వసేతుత్వవిధరణత్వాదిభిః తావదుభయత్ర సైవ విద్యేతి ప్రత్యభిజ్ఞాయతే। వశిత్వాదయశ్చ వాజసనేయకే శ్రుతాః ఛాన్దోగ్యశ్రుతస్య గుణాష్టకాన్యతమభూతస్య

---

ప్రసాదించిరి. సూత్రస్వారస్యమును దృష్టిలోనుంచుకొని ఈవిధముగా పూర్వపక్షమును చెప్పుట చాలఅజ్ఞతచేతనని చెప్పుట సారములేని వాదము. ఎందులకనగా "యత్ సాక్షాత్ అపరోక్షాత్ బ్రహ్మ" అని ఉషస్తులు ప్రశ్నించిరి. కహోలులు "యదేవ సాక్షాత్ అపరోక్షాత్" అని ప్రశ్నించిరి. ఇట్లు ఇరువురును బ్రహ్మశబ్దమునకు విశేషణముగా సాక్షాత్ అపరోక్షాత్ అను పదములను చేర్చి ప్రశ్నించినందున జీవపరముగా పూర్వపక్షము చెప్పుటలో స్వారస్యమేమియు లేదని భాష్యకారులు రెండవ యోజనలో రూపభేదముండుటచే విద్యాభేదమును చెప్పి పూర్వపక్షమును చేసి రూపభేదములేనందున విద్యాభేదములేదని సిద్ధాంతము ప్రసాదించిరని గ్రహించవలెను.

అన్తరత్వాధికరణము ముగిసెను.

## ॥ కామాద్యధికరణము ॥ 3-3-16 ॥

**సంగతి:-** ప్రాణిత్వత్వాదులకును అశనాయాద్యతీతత్వాదులకును ధర్మిభేదము లేనందున విద్యైక్యము వెనుకటి అధికరణమునందు చెప్పబడినది. ఈ అధికరణములో అపహతపాప్మత్వాది గుణాష్టకములకును వశిత్వాదులకును ధర్మిభేదమును ఆశంకించబడి నిరాకరింపబడుచున్నది.

**విషయము:-** ఛాందోగ్యములో "అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ, దహరోఽస్మిన్ అన్తరాకాశః తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమ్" (ఛాం.8-1-1)(పట్టణమునకు - నగరమునకు ఎన్నో మార్గములు ఉన్నవిధముగ కన్ను చెవి, ముక్కు, నోరు అను అనేకద్వారములుగల ఈ శరీరమును పురమని చెప్పుచున్నది. భగవానుడు ఈ శరీరమందు ఉన్నందున ఈ శరీరమును బ్రహ్మపురము (భగవానుని గృహము) అని చెప్పవచ్చును. ఈ శరీరములో నున్న హృదయమందు చిన్న పుండరీకమొకటి వేశ్మము అనగా వాసస్థానము. అందులో చిన్న ఆకాశమున్నది. ఆ ఆకాశములో నున్నదానిని ఉపాసించవలెను. అనగా, చిన్నదొక హృదయపుండరీకమందున్న ఆకాశశబ్దముచే చెప్పబడు పరమాత్మను అతనివద్దనున్న అపహతపాప్మత్వాదిగుణాష్టకమును ఉపాసించవలెనని యున్నది.

వాజసనేయకమందు "స వా ఏష మహాన్ అజః ఆత్మా యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు యః



సత్యసఙ్కల్పత్వస్య విశేషా ఏవేతి సత్యసఙ్కల్పావసహచారిణాం సత్యకామత్వాదీనా మపహతపాప్మత్వపర్యన్తానాం సద్భావ మవగమయన్తి। అతో రూపం న భిద్యతే। సంయోగీ అపి "పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే" (ఛాం.8-3-4) "అభయం వై బ్రహ్మ భవతి" (బృ.6-4-25) ఇతి బ్రహ్మప్రాప్తిరూపో న భిద్యతే । ఆకాశశబ్దః ఛాన్దోగ్యే పరమాత్మవిషయ ఇతి "దహర ఉత్తరేభ్యః" (శా.మీ.1-3-13) ఇత్యత్ర నిర్ణీతమ్। వాజసనేయకే తు ఆకాశే శయానస్య వశిత్వాదిశ్రవణాత్ తస్య శయానస్య పరమాత్మత్వే సతి, తదాధారాభిధాయిన ఆకాశశబ్దస్య "తస్యాన్తే సుషిరం సూక్ష్మమ్" (త్రై.నా.11)ఇతి హృదయాన్తర్గతస్య

---

ఏషోఽన్తర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే సర్వస్యవశీ సర్వస్యేశానః" (హృదయాన్తర్వర్తియైన ఆకాశమందు శయనించియుండు పరమాత్మ సమస్తమును తన వశములోనుంచుకొనువాడు, సమస్తమునకును నియంత) అని యున్నది. ఈ రెండు వాక్యములనుగురించి విచారింపబడుచున్నది.

**సంశయము:-** ఈ ఉపనిషత్తులలో చెప్పబడియున్న దహరవిద్యలు రెండును ఒకటియేనా? లేక వేరువేరైన విద్యలా? అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** ఛాందోగ్యములో దహరాకాశము ఉపాస్యముగ చెప్పబడినది. వాజసనేయకములో దహరాకాశములో పండుకొనియున్నవానిని ఉపాస్యునిగా చెప్పుట జరిగినది. కనుక ఉపాస్యభేదముచేత విద్యాభేదము చెప్పబడవలెను. ఛాందోగ్యములో అపహతపాప్మత్వాదివిశిష్టపరబ్రహ్మము ఉపాస్యము. వాజసనేయకములో వశిత్వాదివిశిష్టపరబ్రహ్మము ఉపాస్యముగా చెప్పబడియున్నది. ఇట్లు రెండుచోట్లను అపహతపాప్మత్వాది విశిష్టబ్రహ్మమే ఉపాస్యముగ చెప్పబడియుండుటచే విద్యైక్యమే చెప్పబడవలెనని తోచుచున్నది. ఈ రెండు పక్షములలో ఏది యుక్తియుక్తముగా నున్నది అని సందేహము కలుగుచున్నది.

### ॥ సి.సూ. కామాదీతరత్ర తత్ర చాయతనాదిభ్యః ॥ 3-3-38 ॥

**సూత్రార్థము:-** ***కామాది ఇతరత్ర తత్ర చ*** = బృహదారణ్యకములోను, ఛాందోగ్యమందును కూడ సత్యకామత్వాదులే (రూపములగును. ఎందులకనగా) ***ఆయతనాదిభ్యః***= హృదయమును ఆయతనముగా (వాసస్థానముగా) కలిగి ఉండడం, సత్యసంకల్పత్వముయొక్క విశేషమైన వశిత్వము మొదలైనవాటివల్లనూ, వాటితోబాటు చెప్పబడిన సత్యకామత్వము మొదలైనవి జ్ఞప్తికి తెచ్చుటచేతను.

**పూర్వపక్షము:-** విద్యాభేదమునే చెప్పవలెను. రూపభేదమున్నందున. అపహతపాప్మత్వాదిగుణాష్టక విశిష్ట ఆకాశము ఉపాస్యముగా ఛాందోగ్యమందు చెప్పబడియున్నది. వాజసనేయకమందు (హృదయ) ఆకాశమందు శయనించియున్నవాడు వశిత్వాది గుణవిశిష్టునిగా ఉపాస్యుడని చెప్పబడియున్నది. వశిత్వాది గుణవిశిష్టుడు అనుపదములోనున్న ఆదిపదముచేత "స వా ఏష మహానజమ్" అనువాక్యమందున్న దహరత్వవిరోధి మహత్వమును గ్రహించవలెను. ఒకచోట గుణాష్టకవిశిష్టుని, వేరొకచోట వశిత్వాదిగుణవిశిష్టుని చెప్పుటచే ధర్మభేదము స్పష్టముగా తెలియుచున్నది. ఒకచోట ఆకాశము ఉపాస్యముగను వేరొకచోట ఆకాశశయనుని ఉపాస్యముగను చెప్పియుండుటచేత ధర్మిభేదము ఉన్నదనియు, స్పష్టముగా తెలియుచున్నది. ఈ విధముగా ధర్మభేదము, ధర్మిభేదము రెండును ఉన్నందున రూపముచే- ఉపాస్యాకారభేదముచే, విద్యాభేదము సిద్ధించుచున్నది.

సుషిరశబ్దవాచ్యస్యా(వ)కాశస్యాభిధాయకత్వమవగమ్యతే। అతో విద్యైక్యమ్ ॥ 38 ॥

అథ స్యాత్ – యదుక్తమ్– వాజసనేయకే వశిత్వాదిభిః సహ సత్యకామత్వాదిసద్భావోఽవగమ్యతే ఇతి – తన్నోపపద్యతే; వశిత్వాదీనామేవ తత్ర పరమార్థతః సద్భావాభావాత్; తదభావశ్చ, "మనసైవానుద్రష్టవ్యం నేహ నానాఽస్తి కిఞ్చన। మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి ॥ ఏకధైవానుద్రష్టవ్యమేతదప్రమేయం ధ్రువమ్" (బృ.6-4-19) ఇతి ప్రకృతేన వాక్యేన "స ఏష నేతి నేత్యాత్మా" ఇత్యుత్తరేణ చోపాస్యస్య బ్రహ్మణో నిర్విశేషత్వప్రతీతేరవగమ్యతే। అతో వశిత్వాదయోఽపి స్థూలత్వాణుత్వవత్ నిషేధ్యా ఇతి ప్రతీయన్తే। అత ఏవ ఛాన్దోగ్యేఽపి సత్యకామత్వాదయో న బ్రహ్మణః పారమార్థికా గుణా

---

**సిద్ధాంతము:-** రూపము ఒకటిగా నుండుటచే విద్యాభేదమున్నదని చెప్పుటకు లేదు. ఇతరత్ర- తత్ర చ అచ్చటకూడ. రెండుస్థలములలోను చెప్పబడిన విద్యలకు కామాదులు- అనగా సత్యకామత్వ, సత్యసఙ్కల్ప త్వాదులే ఉపాస్యము. ఇతరత్ర చ అను సూత్రఖండమునకు ధర్మమాత్రమే ఉపాస్యమని అర్థము చెప్పకూడ దనుటకు తరువాతి వాక్యములో దాని అర్థమును వివరించుచున్నారు. అనగా, వాజసనేయకమందును, ఛాందోగ్యమందును సత్యకామత్వాదివిశిష్టబ్రహ్మమే ఉపాస్యమని అర్థము. దేనిచే ఇట్లు అర్థము చెప్పుచున్నా రన్నచో - ఆయతనాదిభ్యః- హృదయాయతనత్వ, సేతువిధరణత్వాదులచే రెండుచోట్లను సైవవిద్యా అను ప్రత్యభిజ్ఞ కలుగుచున్నది. అందుచే రెండుచోట్లను ఒకే విద్య యని తెలియుచున్నది. వాజసనేయకములో చెప్పబడిన వశిత్వాదిగుణములు ఛాందోగ్యములో చెప్పబడిన గుణాష్టకములలో ఒకటైన సత్యసంకల్పత్వ విశేషములగును. అందుచే సత్యసంకల్పత్వముతోబాటు చెప్పబడిన సత్యకామ, అపహతపాప్మత్వాది సమస్త గుణములును వాజసనేయకములోకూడ చెప్పబడినవనియే గ్రహించవలెను. కనుక రూపభేదములేదు. "పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే", "అభయం వై బ్రహ్మ భవతి" అని బ్రహ్మప్రాప్తిరూప ఫలముకూడ మార్పుచెందలేదు. ఛాందోగ్యములో ఆకాశశబ్దము పరమాత్మను చెప్పుచున్నదని "దహర ఉత్తరేభ్యః" అను సూత్రములో నిర్ణయింపబడియున్నది. ఆకాశశబ్దము ప్రసిద్ధిప్రాచుర్యముచేత భూతాకాశమునే అన్ని చోట్లను చెప్పును. ఇచ్చట పరమాత్మ అసాధారణమైన అపహత పాప్మత్వాది గుణములు ఆకాశమునకు చెప్పబడియున్నందున ప్రసిద్ధాకాశమునకు అది సంభవించదు గనుక, గుణములను ప్రసిద్ధికి అపవాదముగా గ్రహించి ఆకాశశబ్దము పరమాత్మను చెప్పునదిగా చెప్పబడియున్నది.

వాజసనేయకములో ప్రసిద్ధాకాశమును చెప్పుటకు బాధకమైన గుణములు ఏమియు చెప్పబడనందున అచ్చట ప్రసిద్ధాకాశమునే చెప్పునని గ్రహించవలెను. వాజసనేయకములో ఆకాశశయునునికే వశిత్వాది గుణములు చెప్పబడుటచే ఆకాశశయనుడు పరమాత్మయని నిశ్చయించునపుడు అతడికి ఆధారముగా చెప్పబడిన ఆకాశశబ్దమునకు "తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మమ్" అని హృదయాన్తర్గతుడైన సుషిరశబ్దవాచ్యుడైన వానికి ఆకాశశబ్దాదభిధేయత్వము అవగమ్యమగుచున్నది. అనగా ఆకాశశబ్దముచే చెప్పబడువాడు భగవానుడేనని తెలియుచున్నది. కనుక విద్యైక్యము.

ఒకచోట ఆకాశాన్తర్వర్తిగా చెప్పబడినది గుణములుగనుక ఆకాశశబ్దమునకు పరమాత్మపరత్వము నిర్ణీతము - ఆకాశశబ్దముచేత పరమాత్మ చెప్పబడునని నిర్ణయించబడినది. వేరొకచోట ఆకాశాన్తర్వర్తియైనవాడు ఉపాస్యునిగా చెప్పబడుటచేత అచ్చటనున్న ఆకాశశబ్దమునకు ప్రసిద్ధప్రాచుర్యముచే ప్రసిద్ధమైన ఆకాశమే



ఉచ్యన్తే; అతోఽపారమార్థికత్వాదేవంజాతీయకానాం గుణానాం మోక్షర్థేషూపాసనేషు లోప ఇతి – తత్రాహ –

॥ సి.సూ.॥ ఆదరాదలోపః ॥ 3-3-39 ॥

బహుగుణత్వేన ప్రమాణాన్తరాప్రాప్తానాం గుణానామేషాం సత్యకామత్వాదీనాం, "తస్మిన్ యదన్త స్తదన్వేష్టవ్యమ్... ఏష ఆత్మా అపహతపాప్మా విజరోవిమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసః సత్యకామః సత్యసఙ్కల్పః" "సర్వస్య వశీ సర్వస్యేశానః ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ" (ఛాం.8-1) ఇత్యాదిభిరనయోః శ్రుత్యోరన్యాసు చ మోక్షార్థోపాసనోపాస్యబ్రహ్మగుణత్వేన సాదరముపదేశాత్ ఏషామలోపః అపితూపసంహార

---

చెప్పబడుచున్నది అని భేదము.

ఈ అధికరణములో వ్యోమాతీతుడు ఆకాశశబ్దముచే చెప్పబడు భగవానునికంటె పరమైనవాడొకడు ఉన్నాడని చెప్పు పక్షము నిరసింపబడినది.

అయ్యా వాజసనేయకములో వశిత్వాదిగుణములతోకూడ సత్యకామత్వాదిగుణములనుకూడ చేర్చి అనుసంధింపవలెనని మీరు చెప్పినది ఉపపన్నము కానేరదు. అచ్చట వశిత్వాది గుణములు పరమార్థతః - యథార్థముగానున్నవి అనునది లేనందున, వశిత్వాదిగుణములు యథార్థముగ లేవని ప్రమాణములతో నిరూపించుచున్నాము. "మనసైవ అనుద్రష్టవ్యమ్" "మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతినేహ నానాస్తి కిఞ్చన।"(మనసుచేతనే చూడవలెను. ఇహ నానా నాస్తి కిఞ్చన- ఇచ్చట ఏమియు అనేకములుగా - ఒకటికంటె వేరైనవస్తువేమియు లేదు. అనేకవస్తువులున్నట్లు చూచువాడు సంసారమునుండి తిరిగి సంసారమునే పొందును.) "ఏకధైవానుద్రష్టవ్యమ్" - ఒకటి అనియే చూడవలెను అని ఆరంభింపబడిన వాక్యముతో "స ఏషనేతి నేతి ఆత్మా" అని తరువాత చెప్పబడియున్న వాక్యముచేతను ఉపాస్యమైన బ్రహ్మము నిర్విశేషమని తెలియవచ్చుచున్నది. కనుకనే ఛాందోగ్యములో సత్యకామత్వాదిగుణములు బ్రహ్మమునకు పారమార్థిక గుణములుగా చెప్పబడలేదు. కనుక ఇటువంటి అపారమార్థికములైన గుణములకు మోక్షార్థము చేయునట్టి ఉపాసనములలో లోపః- నాశము, సంబంధములేదు. ఛాందోగ్యములోని దహరవిద్య సగుణవిద్య-గుణములతో బ్రహ్మమును ఉపాసించవలెను. నామాద్యుపాసనములకువలె దీనికిని బ్రహ్మప్రాప్తి ఫలములేదు, పునరావృత్తి యున్నది, వాజసనేయకములో నిర్గుణవిద్యగనుక, విద్యైక్యము చెప్పకూడదు అని పూర్వపక్షి ఆక్షేపించుచున్నాడు.

ఈ ఆక్షేపమునకు సమాధానమును చెప్పుచున్నారు.

॥ సి.సూ.॥ ఆదరాదలోపః ॥ 3-3-39 ॥

**సూత్రార్థము:-** **ఆదరాత్**= (గుణములను ఉపనిషత్తు) ఆదరముతో చెప్పుటచే, **అలోపః**=(అవి) చేజార్చుకోదగినవి కావు.

ప్రత్యక్షముచేతనో, అనుమానముచేతనో బ్రహ్మగుణముగా తెలియని సత్యకామాదిగుణములకు "తస్మిన్యదన్తః తదన్వేష్టవ్యమ్" "ఏష ఆత్మా అపహతపాప్మా విజరోవిమృత్యుః విజిఘత్సః సత్యకామః", "సర్వస్య వశీ సర్వస్య ఈశాన", "ఏషభూతాధిపతిః,ఏషభూతపాలః ఏషసేతుఃవిధరణః ఏషాం లోకానాం అసంభేదాయ" ఇత్యాదిశ్రుతులచేతను, ఇంకను మరికొన్ని శ్రుతులచేతను, మోక్షార్థోపాసనముకొరకు ఉపాస్యగుణములుగా ఆదరముతో ఉపదేశించియుండుటచే వాటికి లోపము చెప్పుట కుదరదు. - ఆదరాత్ అలోపః - అపితు

ఏవ కార్యః। ఛాన్దోగ్యే తావత్, "తత్ య ఇహాత్మానమనువిద్యవ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్, తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" ఇతి సత్యకామత్వాదిగుణవిశిష్టస్య బ్రహ్మణో వేదనమభిధాయ, "అథ య ఇహాత్మానమననువిద్య వ్రజన్త్యేషాంశ్చ సత్యాన్ కామాన్, తేషాం సర్వేషు లోకేషు అకామచారో భవతి" ఇత్యవేదననిన్దా క్రియమాణా గుణవేదనవిశిష్టవేదనస్యాదరం దర్శయతి తథా వాజసనేయకే "సర్వస్య వశీ సర్వస్యేశానః... ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాలః" ఇతి భూయోభూయ ఐశ్వర్యోపదేశాత్ గుణేష్వాదరః ప్రతీయతే। ఏవమన్యత్రాపి। న చ మాతాపితృసహస్రేభ్యోఽపి వత్సలతరం శాస్త్రంప్రతారకవత్ అపారమార్థికాన్ నిరసనీయాన్ గుణాన్ ప్రమాణాన్తరాప్రతిపన్నాన్ ఆదరేణోపదిశ్య, సంసారచక్ర పరివర్తనేన పూర్వమేవ. బంభ్రమ్యమాణాన్ ముముక్షూన్ భూయోఽపి భ్రమయితుమలమ్। "నేహనానాస్తి కిఞ్చన"... "ఏకధైవానుద్రష్టవ్యమ్" ఇతి తు సర్వస్య బ్రహ్మకార్యత్వేన తదాత్మకత్వాదేకధానుదర్శనం విధాయ అబ్రహ్మాత్మకత్వేన పూర్వసిద్ధనానాత్వదర్శనం నిషేధతీత్యయమర్థః ప్రాగేవ

ఉపసంహార ఏవ కార్యః- చాల ఆదరముతో చెప్పబడిన ఈ గుణములను వదలుటకు లేదు. ఈ గుణములను చేర్చియే - కల్యాణగుణవిశిష్టునిగనే బ్రహ్మమును ఉపాసించవలెను. ఛాందోగ్యములో "తత్ య ఇహ ఆత్మానం అనువిద్య వ్రజన్తి ఏతాంశ్చ సత్యాన్ కామాన్ తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" అని సత్యకామత్వాది గుణవిశిష్టబ్రహ్మోపాసనమును, దాని ఫలమును చెప్పి, "అథ య ఇహ ఆత్మానం అననువిద్య వ్రజన్తి ఏతాం చ సత్యాన్ కామాన్ తేషాం సర్వేషు లోకేషు అకామచారో భవతి" అని బ్రహ్మమును గుణవిశిష్టముగా ఉపాసనముచేయనివానిని నిందించుటచే గుణవిశిష్టోపాసనవిషయమందు ఆదరమును చూపుచున్నది. అదేవిధముగా "సర్వస్యవశీ, సర్వస్య ఈశానః, ఏషసర్వేశ్వరః, ఏషభూతాధిపతిః, ఏష భూతపాలః" అని మరల "ఐశ్వర్యోపదేశాత్" - ఈశ్వరత్వమును - కల్యాణగుణములను ఉపదేశించుటచే గుణములలో ఆదరమున్నదని తెలియుచున్నది. ఈవిధముగనే వేరుచోట్లలోకూడ గ్రహించవలెను. మాతాపితృసహస్రముల కంటె వత్సలతరమైన శాస్త్రము, మరపించువారివలె అపారమార్థికమైన గుణములను ప్రమాణాన్తరములచే తెలియని గుణములను ఆదరముతో ఉపదేశించి పూర్వమే సంసారచక్రమందు క్రిందకు మీదకు తిరుగుచున్న ముముక్షువులను తిరిగి తిరిగి భ్రమింపచేయుటకు సమర్థము కాదు. అనగా భ్రమింపచేయదు అని అర్థము.

"నేహ నానాస్తి కిఞ్చన", "ఏకధైవ అనుద్రష్టవ్యమ్" అనునవి ప్రపంచములోనున్నవన్నియును బ్రహ్మముచే సృష్టింపబడినవి, కనుక బ్రహ్మకార్యత్వేన - బ్రహ్మమును ఆత్మగా గలవిగా నున్నవి గనుక, ఏకధానుదర్శనం - అన్నింటిని ఒక్కదానిగనే దర్శించవలెను అని విధించి, మొదట మనచే వేర్వేరుగా- అనేకములుగా- చూడ బడిన వస్తువులను అబ్రహ్మాత్మకములుగా- వేరువేరైనవిగా చూచుటను నిషేధించుచున్నదని వెనుకనే వివరించియున్నాము. "ఏష నేతినేతి ఆత్మా" అన్నచోట కూడ ఇతి శబ్దముచేత ప్రత్యక్షాది- ప్రమాణములచే తెలియబడు ప్రపంచమును పరామర్శించి "న తథావిధమ్ బ్రహ్మ" - ఇటువంటిది కాదు బ్రహ్మము - అని సర్వాత్మభూతమైన బ్రహ్మమునకు ప్రపంచముకంటెను వైలక్షణ్యమును ప్రతిపాదించుచున్నది. దానినే చెప్పు చున్నారు. "అగ్రాహ్యః న హి గృహ్యతే అశీర్యః; న హి తే శీర్య; అసఙ్గః న హి సజ్యతే। అవ్యథితః; న వ్యథతే, న రిష్యతి" (బృ.6-4-22). ప్రత్యక్షాదిప్రమాణాంతరములచే తెలియబడువస్తువుల కంటెను విసజాతీయము గనుక,- విలక్షణము గనుక, ప్రమాణాంతరములచే గ్రహింపబడునది కాదు. విశీర్యస్వభావమైన వస్తువుల కంటెను విసజాతీయమగుటచే- న హి శీర్యతే- నశించదు. ఈ విధముగనే ఇతరవాక్యములకుకూడ అర్థమును



ప్రపఞ్చితః। స ఏష నేతి నేత్యాత్మా" (బృ.6-4-22) ఇత్యత్ర చ, ఇతి శబ్దేన ప్రమాణాన్తరప్రతిపన్నం ప్రపఞ్చాకారం పరామృశ్య న తథావిధం బ్రహ్మేతి సర్వాత్మభూతస్య బ్రహ్మణః ప్రపఞ్చవిలక్షణత్వం ప్రతిపాద్యతే। తదేవ చానన్తరముపపాదయతి, "అగ్రాహ్యః న హి గృహ్యతే । అశీర్యః; న హి తేశీర్య; అసఙ్గః న హి సజ్యతే । అవ్యథితః; న వ్యథతే న రిష్యతి" ఇతి - ప్రమాణాన్తరగ్రాహ్యవిసజాతీయత్వాత్ ప్రమాణాన్తరేణ న గృహ్యతే వశరణీయవిసజాతీయత్వాన్న విశీర్యతే; ఏవముత్తరత్రానుసన్ధేయమ్। ఛాన్దోగ్యేఽపి, "నాస్య జరయైతజ్జీర్యతి, నవధేనాస్య హన్యతే; ఏతత్ సత్యం బ్రహ్మపురమ్। అస్మిన్ కామాః సమాహితాః" (ఛాం.7-1-5-6) ఇతి సర్వవిసజాతీయత్వం బ్రహ్మణః ప్రతిపాద్య తస్మిన్ సత్యకామత్వాదయో విధీయన్తే॥ 39 ॥

నన్వేవమపి, తత్ య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్, తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి । స యది పితృలోకకామో భవతి" ఇత్యాదినా, సత్యకామాదిగుణవిశిష్టవేదనస్య సాంసారికఫలసంబంధశ్రవణాత్ ముముక్షోర్బ్రహ్మప్రేప్సోర్న సగుణం బ్రహ్మోపాస్యమ్। పరవిద్యాఫలం చ "పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే" (ఛాం.7-3-4) ఇతీదమేవ। అతః సత్యకామత్వాదయో బ్రహ్మప్రేప్సోర్నోపసంహార్యా ఇతి; అత ఉత్తరం పఠతి-

**॥ సి.సూ.॥ ఉపస్థితేఽతస్తద్వచనాత్ ॥ 3-3-40 ॥**

ఉపస్థితిః- ఉపస్థానమ్। బ్రహ్మోపసమ్పన్నే సర్వబన్ధవినిర్ముక్తే స్వేన రూపేణాభినిష్పన్నే ప్రత్యగాత్మని అత ఏవ ఉప సంపత్తేరేవ హేతోః సర్వేషు లోకేషు కామచార ఉచ్యతే, "పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే। స ఉత్తమః

గ్రహించవలెను. ఛాందోగ్యములోకూడ, "నాస్య జరయా జీర్యతే. నవధ్యతే న అస్య న హన్యతే ఏతత్సత్యమ్ బ్రహ్మపురం అస్మిన్కామాః సమాహితాః" - ఇతడు ముసలితనముచే కష్టపడుట ఉండదు, ఇతడిని చంపుట అనునది ఉండదు, ఇతనిలో అన్ని కల్యాణగుణములును చేరియున్నవి అని సర్వవిసజాతీయత్వము - అనగా సమస్తవస్తువులకంటెను విలక్షణత్వమును బ్రహ్మమునకు చెప్పి, అతడికి సత్యకామత్వాదులు - కల్యాణగుణములు విధింపబడుచున్నవి. (39)

అయ్యా! "అత య ఇహ ఆత్మానం అనువిద్య వ్రజన్తి ఏతాన్ సత్యాన్ ఏతేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి స యది పితృలోకకామో భవతి" ఇత్యాదివాక్యములచే సత్యకామాదిగుణములతో చేయు బ్రహ్మోపాసనమునకు పితృలోకమును చేరుట మొదలైన సాంసారికఫలము చెప్పబడియున్నందున, బ్రహ్మమును పొందగోరు ముముక్షువు పరమాత్మోపాసనమునకు ఫలము "పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే"- పరమాత్మనుపొందుట స్వస్వరూపాపత్తినిపొందుటే యగును. కనుక సత్యకామత్వాదులు బ్రహ్మమును పొందవలెనని ఆశించినవారు ఉపసంహారము చేయవలసిన అవసరము లేదు.- అను ఈ ఆక్షేపమునకు సమాధానమును చెప్పుచున్నారు.

**॥ సి.సూ.॥ ఉపస్థితే అతః తత్ వచనాత్ ॥ 3-3-40 ॥**

**సూత్రార్థము:**- **ఉపస్థితే**= బ్రహ్మమును పొందినవాని విషయమున, **అతః**= బ్రహ్మమును పొందిన కారణముచేత, **తద్వచనాత్**= పితృలోకము మొదలైనవాటిని పొందుటను చెప్పుటచేత (సర్వలోక సంచారము సాంసారికఫలము కాదు, ముక్తిఫలమే)

ఉపస్థితిః- ఉపస్థానమగు బ్రహ్మమును పొంది, సర్వకర్మబంధములనుండి విడువడి స్వస్వరూపమును పొందిన జీవాత్మకు, అత ఏవ - ఉపసంపత్తేచేవ - బ్రహ్మమును పొందినందుననే "సర్వేషు లోకేషు కామచారో

పురుషః స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా యానైర్వా, జ్ఞాతిభిర్వా, నోపజనం స్మరన్నిదం శరీరమ్", స స్వరాట్ భవతి। తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి" (ఛాం. 7-2-52)ఇతి। తదేతత్ చతుర్థే నిపుణతరముపపాదయిష్యతే ।అతః సర్వేషు లోకేషు కామచారస్య ముక్తోపభోగ్యఫలత్వాత్ ముముక్షోః సత్యకామత్వాదయో గుణాః ఉపసంహార్యాః ॥ 40 ॥

॥ ఇతి కామాద్యధికరణమ్ ॥ 16 ॥

## ॥తన్నిర్ధారణానియమాధికరణమ్॥ 3-3-17 ॥

### ॥సి.సూ.॥ తన్నిర్ధారణానియమః తద్దృష్టేః పృథక్ హి అప్రతిబన్ధః ఫలమ్ ॥ 3-3-41 ॥

"ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత" ఇత్యాదీని కర్మాఙ్గాశ్రయాణ్యుపాసనాని, కర్మాఙ్గభూతోద్గీథాదిముఖేన

---

భవతి" అని చెప్పబడుచున్నది. "పరంజ్యోతి రుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే స ఉత్తమః పురుషః స తత్ర పర్యేతి, జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా, యానైర్వా, జ్ఞాతిభిర్వా, నోపజనం స్మరన్ ఇదం శరీరం", "స స్వరాడ్భవతి- తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి' అని శ్రుతి చెప్పుచున్నది. ఈ అర్థము నాలుగవ అధ్యాయములో నాలుగవ పాదమందు సంకల్పాధికరణములో నిపుణతరమ్ - చాల వివరముగా చెప్పబడును. కనుక, అన్ని లోకములందును తనయొక్క ఇష్టప్రకారము - సంకల్పప్రకారము, చెప్పుటయనునది ముక్తుడు అనుభవింపదగిన ఫలముగనుక ముముక్షువునకు సత్యకామత్వాది గుణములు ఉపసంహారము చేయబడవలెను. రెండు చోట్లను వీటిని చేర్చియే అనుసంధించవలెను.

॥ కామాద్యధికరణము మగిసెను ॥16 ॥

## ॥తన్నిర్ధారణానియమాధికరణమ్॥ 3-3-17 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో సత్యకామాదులకు ఉపసంహారము చేయవలెనని నిర్ణయింపబడినది. అట్టి ప్రసంగముచే ఉద్గీథాది ఉపాసనలనుకూడ సమస్తయాగములలోను కర్మాంగముగా - క్రత్వంగముగా నియమేన అనుష్ఠింపవలెనా అను శంకరాగా, ఈ అధికరణములో దానిని నిరసించుచున్నారు.

**విషయము:-** ఉద్గీథోపాసనానుష్ఠానమును గురించినది.

**సంశయము:-** "ఓమిత్యేతదక్షరమ్ ఉద్గీథ ముపాసీత"అని ఉద్గీథోపాసనము ఛాందోగ్యములో విధింపబడినది. ఈ ఉపాసనమును పర్ణతాదులవలె నియమముగా అనుష్ఠించవలెనా? లేక గోదోహనమునువలె ఫలమునందు కోరికగలవారు మాత్రము(అందరును తప్పక అనుష్ఠించవలెనను నియమములేకుండ) అనుష్ఠించవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** "యదేవ విద్యయా శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అను శ్రుతియొక్క అర్థమును పరామర్శించిచూచినచో, పర్ణతాదులవలె నియమేన అనుష్ఠించవలెనని తోచును. "తేన ఉభౌ కురుతః యశ్చైతదేవం వేద యశ్చ న వేద" అను శ్రుతివాక్యమునకు అర్థమును గమనించినచో అనుష్ఠించనవసరము లేదని తోచును. వీటిలో ఏపక్షము యుక్తియుక్తమో నిర్ణయించలేక సంశయము వచ్చుచున్నది.

(ఈ అధికరణపూర్వపక్షసిద్ధాంతములను వ్రాయుటకు పూర్వము ముఖ్యముగా తెలుసుకొనవలసిన కొన్ని విషయములను వ్రాయుచున్నాము.)

యాగప్రకరణమందు "జుహువా జుహోతి"- జుహువుతో హోమము చేయవలెనని శ్రుతి విధించు



జుహ్వాదిముఖేన పర్ణతాదివత్, కర్మాఙ్గత్వేన నిరూఢానుష్ఠానానీతి ఉద్గీథోపాసనసంబంధినః, "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా, తదేవ వీర్యవత్తరం భవతి" (ఛాం.1-1-10) ఇతి వర్తమాననిర్దేశస్య పర్ణతాదిసంబంధ్యపాపశ్లోకశ్రవణవత్ పృథక్ఫలత్వకల్పనాయోగాత్ క్రతుషు నియమేనోపసంహార్యాణీత్యేవం ప్రాప్తే ప్రచక్ష్మహే - తన్నిర్ధారణానియమః ఇతి ॥

---

చున్నది. హోమసాధనముగా జుహువు అనునది విధింపబడియున్నది. అనగా, జుహు అనునది హోమమును చేయుటకు సాధనమైన వస్తువు. ఆ వస్తువు కఱ్ఱతో చేయబడినదిగా నుండవలెనా లేక వేరువస్తువులతో కూడ చేయవచ్చునా? అను సందేహము రాగా, వేరొక ప్రకరణములో "యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపం శ్లోకం శృణోతి" పలాశపర్ణము (మోదుగ ఆకు)తో చేయబడిన జుహువుతో హోమము చేసినచో పాపములేదను మాటచే జుహువును అనువాదము చేసి అది పర్ణమయముగా నుండవలెనని చెప్పియుండుటచే పలాశపర్ణముతో - దర్వితో అన్నియాగములలోను హోమము చేయవలెనని నిశ్చయింపబడినది. ఇచ్చట జుహువుద్వారా పర్ణము యాగాంగమగుచున్నది.

"పశుకామః గోదోహనేన అపప్రణయేత్"-గోవును కోరువాడు కాంస్యపాత్రలో- కంచుపాత్రలో జలమును తీసుకొని ప్రణయనము చేయవలెను అని చెప్పబడియుండుటచే ఫలమును కోరువారు మాత్రమే గోదోహనమును చేయవలెను ఫలమందు కోరికలేనివారు గోదోహనము చేయనవసరము లేదని నిర్ణయించిరి. పూర్వమీమాంసలో ఇట్లు రెండునిర్ణయములు చేయబడియున్నవి. వీటిలో ఏసిద్ధాంతమును ఇచ్చట అవలంబించవలెను అని సందేహము వచ్చుచున్నది.

### ॥సి.సూ.॥ తన్నిర్ధారణానియమః తద్దృష్టేః పృథక్ హి అప్రతిబన్ధః ఫలమ్ ॥ 3-3-41॥

సూత్రార్థము:- తన్నిర్ధారణానియమః= (యాగములయందు) ఉద్గీథోపాసనమును అంగముగా గ్రహించవలెనను నియమము లేదు. తద్దృష్టేః= (వేదవాక్యమందు) నియమము లేకపోయినందున, హి= ఎందువలనననగా, అప్రతిబన్ధః పృథక్ ఫలమ్= (ఉద్గీథోపాసనకు) అడ్డులేకపోవుట అను ప్రత్యేకమైన ఫలము (చెప్పబడుచున్నది గదా!)

పూర్వపక్షము:- సమస్తయాగములయందును ఉద్గీథోపాసనమును తప్పక అనుష్ఠించవలెను. జుహువుద్వారా పర్ణతాదులు యాగాంగములుగా నియమేన అనుష్ఠించుటవలెనే ఉద్గీథముద్వారా ఉద్గీథోపాసనముకూడ క్రత్వంగమైనందున అంగమును తప్పక అనుష్ఠించవలెను. కనుక ఉద్గీథోపాసనమును తప్పక అనుష్ఠించియే తీరవలెను. ఇచ్చట ప్రోక్షణాదులవలె ఉపాసనమును అనుష్ఠించవలెనని చెప్పవలెను. అయినను, ప్రకరణాంతరములో చెప్పబడిన ఉపాసనము అంగమగునా? అను సందేహము కలుగును. దానిని నివర్తించుటకే ప్రకరణాంతరమందు చెప్పబడిన ప్రణతాదులను దృష్టాన్తముగా గ్రహించిరని చెప్పబడుచున్నది.

అయ్యా "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" -ఎవడు కర్మాంగమైన ఉద్గీథమును ప్రణవోపాసనముతో అనుష్ఠించునో అట్టి కర్మయే బలిష్ఠమైనది- ప్రతిబంధకములు లేనిదిగా నగునని వేరు పురుషార్థమును- ఫలమును చెప్పియుండుటచే ఇది క్రత్వంగముగా కుదరదు. కనుక ఉద్గీథోపాసనమును తప్పక అనుష్ఠించవలసిన అవసరము లేదు.

"గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" అని విహితమైన గోదోహనశబ్దముచే సూచింపబడిన కాంస్య

**నిర్ధారణం నిశ్చయేన మనసోऽవస్థాపనం; ధ్యానమిత్యర్థః । తన్నిర్ధారణానియమః– కర్మసూద్గీథాద్యుపాసనానామనియమః కుతః? తద్దృష్టేః । ఉపలభ్యతే హ్యుపాసనానుష్ఠానానియమః, "తేనోభౌ కురుతః, యశ్చైతదేవం వేద, యశ్చ న వేద" ఇతి అవిదుషోऽప్యనుష్ఠానవచనాత్ । న చాఙ్గత్వే సతి ఉపాసనస్యానుష్ఠానానియమ ఉపపద్యతే । ఏవముపాసనస్యానఙ్గత్వే నిశ్చితే సతి, ఉపాసనవిధేః ఫలాకాంక్షాయాం రాత్రిసత్రన్యాయేన వీర్యవత్తరత్వం కర్మఫలాత్ పృథగ్భూతమేవ ఫలమిత్యవ–గమ్యతే । కిమిదం వీర్యవత్తరత్వమ్? కర్మఫలస్యైవాప్రతిబన్ధః । ప్రతిబధ్యతే హి కర్మఫలం ప్రబలకర్మాన్తరఫలేన నావన్తం కాలమ్;**

---

పాత్రముతో అపప్రణయనమునకు యాగఫలమైన స్వర్గముకంటెను వేరైన పశురూపఫలసాధనము చెప్పబడియుండుటచే అదియే పురుషార్థమని తెలియుటచే, గోవు కావలెనను ఇచ్ఛయున్నచో, గోదోహనముచే కావలసిన అపప్రణయనము లేనందున ప్రణయనము చేయవలెను అనినవిధముగనే, వీర్యవత్తరత్వఫలమందు ఇచ్ఛయున్నచో, ఉపాసనము చేయవలెను. లేనిచో ఉపాసనము చేయనవసరములేదు అని చెప్పవలెను. (ఈ ఆక్షేపము సిద్ధాంతియొక్క అభిప్రాయమునమసరించి చెప్పబడినది)

దీనికి పూర్వపక్షి సమాధానము చెప్పుచున్నారు.

స్వామీ! మీరు చెప్పునది యుక్తియుక్తముకాదు. దృష్టాంతములో "గోదోహనేన పశుకామం ప్రణయేత్" అని విధిప్రత్యయమున్నందున, 'గోదోహనప్రణయనస్య పశురూపఫలసాధనత్వేన పురుషార్థం భవతి' అని తప్పక అంగీకరించవలెను. ఇచ్చట "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా, ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అని విధిప్రత్యయము లేనందున ఇచ్చట చెప్పబడిన ఫలము అర్థవాదమేయగును. దానిని ఉద్గీథోపాసన ఫలముగా చెప్పుటకు ఎట్టి ప్రమాణమును లేదు. క్రతుఫలముకంటె వేరొకఫలమునకు ఇది స్థానముకానేరదు. "యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపం శ్లోకం శృణోతి" అన్నప్పుడు చెప్పబడిన అపాపశ్లోకశ్రవణము అర్థవాదమని అంగీకరింపబడినది. కనుక, జుహువుద్వారా ప్రణతాదులు క్రతుసాధన మైనందున క్రతువుయొక్క ఫలమే దీనికిని ఫలమని గ్రహించినట్లే ఇచ్చటకూడ అర్థవాదముగనే గ్రహించవలెను. కనుక ఉద్గీథోపాసనము ఉద్గీథద్వారా అంగమైనందున యాగములన్నింటిలోను ఉద్గీథోపాసనమును నియమేన చేయవలెను.

అయ్యా, "యదేవ విద్యయా కరోతి అని చెప్పుటకు పూర్వము "తేన ఉభౌ కురుతః యస్య వేదా యస్య న వేదా" అని యున్నందున ఉపాసననియమము చెప్పకూడదు. గోదోహనాదులవలె అనియమమే చెప్పవలెను.

స్వామీ! మీవాదము సరికాదు. అదేవాక్యములో యదేవ విద్యయా కరోతి అనియుండుట గమనీయము. "దధ్నా జుహోతి" అనినవిధముగనే విద్యయా అని తృతీయావిభక్తి కరోతి అనుక్రియలో అన్వయించుటచేత విద్యకు కర్మాంగత్వము సిద్ధించుచున్నది.

సిద్ధాంతము:- తన్నిర్ధారణే అనియమః- నిర్ధారణమనగా- నియమేన మనసః అవస్థాపనమ్- బాహ్య విషయములయందు మనస్సును పోనీయక కట్టడి చేయుట - ధ్యానముచేయుట అని అర్థము. తన్నిర్ధారణా-ऽనియమః - ఇచ్చట క్రతు అను పదమును చేర్చుకొనవలెను. యాగములలో ఉపాసనము చేయవలెనను నియమము లేదు. దీనికి కారణమును చెప్పుచున్నారు. 'తత్ దృష్టేః- తేన ఉభౌ కురుతః యశ్చ ఏతదేవం వేద, యశ్చ న వేద' అని. ఉపాసించువాడు, ఉపాసించనివాడు, ఇద్దరును యాగములను చేయుచున్నారని.



**తదభావోऽప్రతిబన్ధః । స హ్యప్రతిబన్ధః కర్మఫలాత్ స్వర్గాదిలక్షణాత్ పృథగ్భూతమేవ ఫలమ్ । తదిదముచ్యతే – పృథక్ హి అప్రతిబన్ధః ఫలమితి । అతః కర్మాఙ్గాశ్రయాణామపి పృథక్ఫలత్వాద్ గోదోహనాదివత్ కర్మసూద్గీథాద్యుపాసనానామనియమేనోపసంహారః ॥ 41 ॥**

**॥ ఇతి తన్నిర్ధారణానియమాధికరణమ్ ॥ 17 ॥**

---

అవిద్వాంసుడుకూడ కర్మను అనుష్ఠించవలెనని వాక్యముండుటచేతనున్నూ. ఉద్గీథోపాసనము ఉద్గీథముద్వారా కర్మాంగమన్నచో ఉపాసనానుష్ఠాననియమము లేదు అని చెప్పుట కుదరదు. అంగమైనచో, నియమేన అనుష్ఠించవలసియుండును. ఇట్లు ఉద్గీథోపాసనము అంగము కాదు అని నిశ్చయింపబడినది. అందుచే, ఓమ్ అని ఉద్గీథమును ఉపాసించవలెను అను ఉపాసనవిధికి ఫలాకాంక్ష యుండగా, వీర్యవత్తరత్వ రూపార్థవాదఫలమనునది రాత్రిసత్రన్యాయముచేత సిద్ధించుచున్నది. అనగా క్రతిఫలమైన స్వర్గాదులకంటెను వేరు ఫలము ఉపాసనకు ఫలమని తెలియుచున్నది. "రాత్రిరుపేయాత్" అని విహితమైన రాత్రిసత్ర యాగమునకు ఫలాకాంక్ష - ఫలము ఏమి అను ఆకాంక్ష కలుగగా, "ప్రతితిష్ఠన్తి హవా ఏ తే ఏతా రాత్రి రుపయన్తి" అని అర్థవాదముగా చెప్పబడిన ప్రతిష్ఠారూపఫలమందు విధియొక్క తాత్పర్యము - విధియొక్క అభిప్రాయముగా గ్రహింపబడినది. అదే విధముగా, ఇచ్చటకూడ చెప్పవలెను.

ఇట్లు ఉద్గీథోపాసనమునకు క్రతుఫలమైన స్వర్గాదులకంటెను యాగమునకు వీర్యవత్తరత్వరూపాన్యఫలమునకు సాధనమగుటచే అది పురుషార్థముగనుక గోదోహనములో జలములను తీసుకొనవచ్చుటవలె ఉపాసనమును యాగములలో తప్పక అనుష్ఠించవలసిన అవసరము లేదు. వీర్యవత్తరత్వము కర్మఫలమునకు అప్రతిబంధము- ఆటంకములు లేకుండ చేయవలెను. యాగముయొక్క ఫలమైన స్వర్గము వెంటనే లభించక కొన్ని ప్రబలములైన పాపవిశేషములను చేయుచున్నది. అట్టి ప్రతిబంధములేకుండ చేయుటచే వీర్యవత్తరత్వము. ఇట్లు అప్రతిబంధమనునది స్వర్గఫలముకంటెను వేరైనదే యగును. దీనిని సూత్రకారులు అప్రతిబంధఫలమని ప్రసాదించియున్నారు. యదేవ విద్యయా కరోతి అనునది ప్రధానమైన యాగమునకు శేషము గా చెప్పబడలేదు. కర్మలు ఆలస్యము లేకుండ ఫలమును ఇచ్చుటకు ఉపకరించు ఫలాంతరమైన వీర్యవత్తరత్వరూపఫలమును ఇచ్చుటకు సాధనమగును. కనుక విద్యయా కరోతి అనునది ఉపపన్నమగుచున్నది.

తన్నిర్ధారణాధికరణము ముగిసెను.

## ॥ *ప్రదానాధికరణము॥ 3-3-18* ॥

**సంగతి:-** కామాద్యధికరణములో దహరవిద్యయందున్న సత్యకామత్వాదిగుణములనుగురించి విచారించబడినది. ఆ తరువాతి అధికరణము ప్రసక్తానుప్రసక్తముగా వచ్చినది. ఇప్పుడు ఈ అధికరణములో దహరవిద్యయందున్న వేరువిషయమును విచారించుచున్నారు. ఇట్లు వెనుకటి అధికరణమునకును పూర్వమైన కామాద్యధికరణముతో ఈ అధికరణమునకు సంగతి.

**విషయము:-** "తత్ య ఇహ ఆత్మానం అనువిద్య వ్రజన్తి ఏతాం చ సత్యాన్ కామాన్" అను దహరవిద్యోపాసనమును గురించినది.

**సంశయము:-** దహరవిద్యలో దహరాకాశమును- పరమాత్మను అపహతపాప్మత్వాదిగుణములను

## ॥ ప్రదానాధికరణమ్ ॥ 3-3-18 ॥

### ॥సి.సూ.॥ ప్రదానవదేవ తదుక్తమ్॥ 3-3-42 ॥

**దహరవిద్యాయాం "తద్య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్" (ఛాం.8-1-6) ఇతి దహరాకాశస్య పరమాత్మన ఉపాసనముక్త్వా, "ఏతాంశ్చసత్యాన్ కామాన్ " ఇతి గుణానామపి పృథగుపాసనం విహితమ్। తత్ర సంశయః- గుణచిన్తనేऽపి తత్తద్గుణవిశిష్టతయా దహరస్యాత్మనశ్చిన్తనమావర్తనీయమ్, ఉత నేతి। దహరాకాశస్యైవాపహతపాప్మత్వాదీనాం**

కూడ ఉపాసనము చేయవలెనని చెప్పబడియున్నది. గుణచింతనము చేయునప్పుడు ఆయా గుణవిశిష్టునిగా పరమాత్మను ఆవర్తనీయము - చేర్చి ఉపాసనము చేయవలెనా? లేక గుణములను చింతనము చేయుచున్నప్పుడు పరమాత్మచింతనము చేయనవసరము లేదా? అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** ధర్మిచింతనము చేయునపుడు పరమాత్మచింతనము చేయబడినది. పరమాత్మఒక్కడేగనుక గుణచింతనము చేయునప్పుడు తిరిగి పరమాత్మనుకూడ చేర్చి చింతనము చేయనవసరములేదని తోచుచున్నది. అపహతపాప్మత్వాదిగుణములు వేరువేరుగా నుండుటచే ఆయాగుణములతో విశిష్టుడైన పరమాత్మయు, గుణములును వేరువేరుగనుక ఒక్కొక్క గుణమును అనుసంధించునపుడు ఆయాగుణవిశిష్టపరమాత్మనే అనుసంధింపవలెనని తోచుచున్నది. ఇందు యుక్తియుక్తమైన పక్షమేది అని నిశ్చయింపలేనందున సంశయము కలుగుచున్నది.

### ॥సి.సూ.॥ ప్రదానవదేవ తదుక్తమ్॥ 3-3-42 ॥

**సూత్రార్థము:- ప్రదానవత్ ఏవ=** ('ఇంద్రాయ రాజ్ఞే', 'ఇంద్రాయ అధిరాజాయ', 'ఇంద్రాయ స్వరాజ్ఞే' అను మూడుస్థలములలోను) హవిష్ప్రదానావృత్తి చేసినట్లు, (ఏతాంశ్చ సత్యాన్ కామాన్ అనినప్పుడుకూడ ధర్మిచింతనము ఆవృత్తి చేయబడవలెను). **తదుక్తమ్=** ఈ విషయము ('నానా వా దేవతా పృథక్త్వాత్' అని సంకర్షకాండలో) చెప్పబడినది.

**పూర్వపక్షము:-** దహరవిద్యలో దహరాకాశశబ్దముచే చెప్పబడిన పరమాత్మను, అపహతపాప్మత్వాది గుణములను వేరువేరుగా ఉపాసనము చేయవలెనని విహితము. పరమాత్మను సర్వవిద్యానుయాయియైన సత్యత్వ, జ్ఞానత్వ, అనన్తత్వ, అమలత్వాది స్వరూపనిరూపకధర్మవిశిష్టునిగా స్వరూపమును ఉపాసనము చేసినచో పరమాత్మోపాసనము చేసినట్లగును. అపహతపాప్మత్వాదిగుణవిశిష్టునిగను, ఉపాసనము చేయవలసిన అవసరము లేదు. గుణియైన పరమాత్మవలె "ఏతాం చ సత్యాన్ కామాన్" అని గుణములను వేరువేరుగా చింతనము చేయవలెనని చెప్పబడియుండుటచే పరమాత్మను చేర్చకనే గుణములనుమాత్రము చింతనము చేయవలెను. (ఇందుచే గుణములను చెప్పకుండ గుణిచింతనము, గుణిని చెప్పకుండ కేవల గుణములను చింతనము చేయుట ఎట్లు చేయుట అను శంకాప్రసక్తియే లేదు)

**సిద్ధాంతము:-** ప్రదానవదేవ- హవిస్సును ప్రదానముచేయునప్పటివలె ఆవర్తనీయము. యద్యపి దహరాకాశ మొక్కటియే సమస్తగుణములకును గుణి. అట్టి దహరాకాశమును మొదట చింతనము చేయుట జరిగినది. అయినను, స్వరూపముకంటెను గుణవిశిష్టాకారము వేరుగనుక, "అపహతపాప్మా విజరః.. ' అనుటచే గుణవిశిష్టముగా ఉపాసించవలెనని విధింపబడుటచే - అనగా అపహతపాప్మా విజరః విమృత్యుః



**గుణిత్వాత్ తస్య చ సకృదేవ అనుసన్ధాతుం శక్యత్వాత్ గుణార్థం తచ్చిన్తనం నాऽऽవర్తనీయమ్ ఇతి ప్రాప్తే ఉచ్యతే -**

**ప్రదానవదేవేతి। ప్రదానవదావర్తనీయమేవేత్యర్థః। యద్యపి, దహరాకాశ ఏక ఏవాపహతపాప్మత్వాదిగుణానాం గుణీ; స చ ప్రథమం చిన్తితః - తథాపి స్వరూపమాత్రాత్ గుణవిశిష్ట ఆకారస్య భిన్నత్వాత్, "అపహతపాప్మా విజరః" ఇత్యాదినా గుణవిశిష్టతయా చోపాస్యత్వేన విహితత్వాత్ పూర్వస్వరూపేణానుసంహితస్యాపహతపాప్మత్వాదివిశిష్టతయా అనుసన్ధానమావృత్తిః కర్తవ్యా; యథా, "ఇంద్రాయ రాజ్ఞే పురోడాశమేకాదశకపాలం నిర్వపేత్, ఇంద్రాయాధిరాజాయ, ఇంద్రాయ స్వరాజ్ఞే" (యజు.2-3-6) ఇతీంద్రస్యైవ రాజత్వాదిగుణవిశిష్టత్వేऽపి తత్తద్గుణసంబంధ్యాకారస్య భిన్నత్వాత్ ప్రదానావృత్తిః**

అను వాక్యమందు ధర్మివిశేషణముగా ప్రస్తావింపబడినవాటినే "ఏతాం చ సత్యాన్ కామాన్' అని చెప్పబడినవి ఇట్లు పరమాత్మచింతనమందును గుణములనుకూడ చేర్చి అనుసంధింపవలెను. వెనుక స్వరూపేణ ఉపాసనము చేసినందుకే అపహతపాప్మత్వాది గుణవిశిష్టముగా అనుసంధానము చేయుటకు ఆవృత్తి చేయవలెను. 'ఇంద్రాయ రాజ్ఞే, పురోడాశమేకాదశకపాలం నిర్వపేత్, తీఇంద్రాయ అధిరాజాయ, ఇంద్రాయ స్వరాజ్ఞే" అని విధింపబడినప్పుడు హవిరుద్దేశ్యుడు ఒక్కడే యైనను, అతడు రాజుగనున్నను, రాజత్వ, అధిరాజత్వ స్వరాడ్త్వరూపహవిరుద్దేశ్యాకారభేదముచే హవిఃప్రదానావృత్తి చేయబడుచున్నది. (అనగా, ఇంద్రాయరాజ్ఞే స్వాహా, ఇంద్రాయస్వరాజ్ఞే స్వాహా, ఇంద్రాయ అధిరాజాయస్వాహా అని హవిస్సును అగ్నిలో చేర్చిన ప్రతిసారియును ఇంద్రశబ్దమునుకూడ చేర్చియే చెప్పుచున్నారు. అదేవిధముగా, అని తాత్పర్యము) అదే విధముగా, ప్రకృతమున గుణభేదముచే ఉద్దేశ్యాకారభేదముచే ఉద్దేశ్యభేదము కలుగుటచే గుణచింతనమునందును గుణియొక్క ఆవృత్తి చేయవలెను. హవిఃప్రదానావృత్తి చేయవలెననువిషయమునుగురించి పూర్వమీమాంసలో సంకర్షణ కాండలో "నానావాదేవతా పృథక్త్వాత్"అను సూత్రములో చెప్పబడియున్నది. ద్రవ్యభేదమున్నను, విశిష్టదేవతాభేద మున్నందునను మూడుద్రవ్యములు మూడు దేవసంబంధములుగా విధింపబడిన మూడు యాగములు వేరువేరుగా నుండుటచే ఆయాదేవతలనుద్దేశించి హవిఃప్రదానము చేయవలెనని సూత్రముయొక్క అర్థము.

**ప్రశ్న:-** దహరవిద్యలో రెండువిధముల ఉపాసనము చెప్పబడినది. వాటిలో ఒకటి నిర్గుణోపాసనము. మరియొకటి గుణవిశిష్టబ్రహ్మోపాసనము. ఇచ్చట ఎట్టి ఉపాసనము చేయబడుచున్నదో అట్టి ఫలము పొందబడునని తత్క్రతున్యాయము ననుసరించి నిర్గుణబ్రహ్మమే పొందబడుననువిషయమును శ్రుతి "పరంజ్యోతి రుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే" అని చెప్పుచున్నది. సగుణబ్రహ్మోపాసనము చేసినచో సగుణబ్రహ్మమును పొందును. దానిని గురించి "జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా యానైర్వా" అని శ్రుతి చెప్పుచున్నది. కనుక గుణములతోకూడ బ్రహ్మమును ఉపాసించినచో అది భోగమునకు హేతువగుచున్నది. ఇచ్చట క్రమముక్తి పక్షమును చెప్పుచున్నదని కల్పించుచున్నాము. అనగా, సగుణోపాసనముచే సగుణబ్రహ్మమును పొంది, భోగములను అనుభవించి పిదప నిర్గుణోపాసనముచే నిశ్శేషముగా అవిద్య తొలగగనే - అవిద్యానివృత్తిపూర్వకముగా నిర్గుణస్వరూపానుభవరూపమోక్షము క్రమముగా లభించుచున్నదని అర్థము.

**సమాధానము:-** అయ్యా మీరు రెండువిధముల ఉపాసనమును ప్రమాణానుసారముగా కల్పించుచున్నారా? ప్రమాణమును అనుసరింపలేదు అనుచున్నారా? ప్రమాణమును అనుసరించియే కల్పించుచున్నాను అని చెప్పినచో ఉపాసనమంతయు సగుణబ్రహ్మవిషయముగనే ఉండుటచేత ప్రమాణముతో

క్రియతే। తదుక్తం సాఙ్కర్షణే "నానా వా, దేవతాపృథక్త్వాత్" ఇతి ॥ 42 ॥

॥ ఇతి ప్రదానాధికరణమ్ ॥ 18 ॥

---

నిర్గుణోపాసనమును మీరు కల్పించుట కుదరదు. ప్రమాణములేక దేనినికూడ స్థాపించుట కుదరదు గనుక రెండవపక్షము సరికాదు. ఈ గుణములన్నియు, అసత్యమన్నచో "త ఇమే సత్యాః కామాః" అని అత్యాదరముతో శ్రుతి చెప్పుచున్నది. మీరు చెప్పిన పరంజ్యోతిరుపసంపద్య...సంపద్య స్వేనరూపేణ అభినిష్పద్యతే" అనుటకు తరువాత "జక్షత్ క్రీడన్ రమమాణః అని సగుణబ్రహ్మోపాసనఫలమును చెప్పినందునను, నిర్గుణోపాసనమును మీరు కల్పించుట సాధ్యము కాదు. పూర్వమే ఉభయలింగాధికరణములో నిర్గుణ వాక్యమునకు హేయగుణనిషేధపరముగా అర్థము నిర్ణయింపబడినది. అంతేకాక, శారీరకశాస్త్రమందు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా' అని ఆరంభించి 'అనావృత్తిశ్శబ్దాత్' అను వరకు నిర్గుణోపాసనమునకు ప్రసక్తియే లేదు. కనుక సగుణబ్రహ్మోపాసనముచేతనే మోక్షరూపఫలము సిద్ధించును. ఫలముకూడ సగుణబ్రహ్మమే.

అయ్యా! శాస్త్రముకూడ నిర్గుణోపాసనమును చెప్పలేదు, దానికి ఫలముకూడ లేకుండుగాక. కాని మా సంప్రదాయమందు పరంపరగా ఈవిధముగనే కల్పించుచున్నామన్నచో దీనికి తగిన సమాధానము చెప్పుచున్నాము వినుడు. ఈ పాదమునకు గుణోపసంహారపాదమని పేరు. ఇందు గుణనిషేధమును చేయు చున్నట్లు చెప్పుట పరిహాసనీయమేయగును.

ప్రదానాధికరణము ముగిసెను.

## ॥లిఙ్గభూయస్త్వాధికరణమ్॥ 3-3-19 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో దహరవిద్యను గురించి విచారించుట జరిగినది. ఆ ప్రకరణములో చెప్పబడిన నారాయణానువాకమునకు దహరవిద్యామాత్రశేషత్వమును ఈ అధికరణమందు నిరాకరించుచున్నారని సంగతి.

**విషయము:-** తైత్తిరీయ నారాయణానువాకమును గురించినది. తైత్తిరీయోపనిషత్తులో "దహరం పరవేశ్మభూతం యత్పుణ్డరీకం పురమధ్యసంస్థం తత్రాపి దహరం గగనం విశోకః తస్మిన్ యదన్తః తదుపాసితవ్యమ్" (పురమధ్యసంస్థం- యదిదం బ్రహ్మపురే అని ఛాందోగ్యములో చెప్పుచున్నట్లు పరమాత్మకు పట్టణమైన ఈ శరీరముయొక్క మధ్యనున్న దహరం- చిన్నదైన, విపాప్మం-పాపరహితమైన, వేశ్మభూతం- పరమాత్మకు వాసస్థానమైనదిగానున్న, యత్- ఏ, పుణ్డరీకం-తామరపుష్పములో, తత్రాపి-ఆ హృదయ- పుండరీకముకంటెను, విశోకః-శోకములేనిదియు, దహరమ్-అల్పము, చిన్నదియును అగు, గగనమ్- ఆకాశ మనబడు పరమాత్మ, తస్మిన్-ఆ పరమాత్మయొక్క అన్తః-లోపల, యత్-ఏది ఉన్నదో, తత్-అట్టి దహరాకాశమును, అతడి గుణములును, రెండును, ఉపాసితవ్యమ్- ఉపాసింపబడవలెను అని దహరవిద్యను చెప్పి, ఆ తరువాత, "యద్వేదాదౌ స్వరప్రోక్తః" అను అనువాకములో ధ్యానింపబడు దేవత నారాయణుడు అని చెప్పబడినది. ఆ తరువాత సహస్రశీర్షం అను అనువాకము - "సహస్రశీర్షం దేవం, విశ్వాక్షం విశ్వశంభువమ్, విశ్వం నారాయణం దేవం" అని ఆరంభించి "సోऽక్షర పరమః స్వరాట్" అనునంతవరకును నారాయణానువాకము చెప్పబడినది.



## ॥లిఙ్గభూయస్త్వాధికరణమ్॥ 3-3-19 ॥

### ॥ సి.సూ.॥ లిఙ్గభూయస్త్వాత్ తద్ధి బలీయః తదపి ॥ 3-3-43 ॥

తైత్తిరీయకే దహరవిద్యామనన్తరమధీయతే, "సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్। విశ్వం నారాయణం దేవమక్షరం పరమం ప్రభుమ్" (నా.11) ఇత్యారభ్య, "సోऽక్షరః పరమః స్వరాట్" ఇత్యన్తమ్। తత్ర సంశయః- కిం పూర్వప్రకృత విద్యయైకవిద్యాత్వేన తదుపాస్యవిశేష్యనిర్ధారణమనేన క్రియతే, ఉత సర్వవేదాన్తోదితపరవిద్యోపాస్య విశేష్యనిర్ధారణమితి। కిం యుక్తమ్? దహరవిద్యోపాస్యవిశేష నిర్ధారణమితి। కుతః? ప్రకరణాత్। పూర్వస్మిన్ననువాకే దహరవిద్యా హి ప్రకృతా, "దభ్రం విపాప్మం పరవేశ్మభూతం యత్ పుణ్డరీకం పురమధ్యసంస్థమ్। తత్రాపి దభ్రం గగనం విశోకః, తస్మిన్ యదన్తస్త

---

ఈ అనువాకములో అన్ని విద్యలలోను, శివ, శంభు, పరబ్రహ్మ, పరంజ్యోతి, పరమాత్మ మొదలైన శబ్దములచే ధ్యానింపబడు దేవత చెప్పబడియున్నను, ఆ పదములకు నారాయణుడే అర్థమని చెప్పబడుచున్నది.

అనగా, సహస్రశీర్షం - వేయిశిరస్సులు గలవాడును, దేవం- ప్రకాశించుచున్నవాడును, విశ్వాక్షం- అన్నిపదార్థములను చూచువాడును, విశ్వశంభువం-అన్నింటికి క్షేమమును కలిగించువాడును, విశ్వం-అన్నింటికిని ఆత్మగానున్నవాడును, దేవం-అన్నింటిలోను ఆత్మగా నున్నను, వాటియందున్న దోషములు అంటనివాడును, అక్షరం-నాశము లేనివాడును, పరం-చాల గొప్పవాడును, ప్రభుం - సర్వఫలములను ఇచ్చువాడును అయిన నారాయణుని అని ఆరంభించి, అతడే బ్రహ్మ, అతడే శివుడు, అతడే ఇంద్రుడు, అతడే అక్షరము, అతడే పరమాత్మ. అతడే స్వరాట్ అనినంతవరకును చెప్పబడియున్నది.

**సంశయము:-** వెనుక ప్రస్తుతమైన దహరవిద్యకే ప్రత్యేకమైనదిగా ఆ విద్యలో ఉపాసించవలసిన దేవతావిశేషమును నిర్ణయించుచున్నదా లేక సమస్తవేదాంతములలోను- అనగా అన్ని ఉపనిషత్తులలో చెప్పబడిన అన్నిపరవిద్యలలో ఉపాస్యవిశేషము నిర్ణయింపబడుచున్నదా?

**సంశయము వచ్చుటకు కారణము:-** దహరవిద్యాప్రకరణములో ఈ అనువాకము చెప్పబడి నందున దహరవిద్యలోమాత్రమే ఉపాస్యవిశేషము చెప్పియున్నట్లు గ్రహించవలెనని తోచుచున్నది. "స బ్రహ్మ స శివః' అనియున్న వాక్యములను పరామర్శించి చూచినచో, అన్ని విద్యలలోని ఉపాస్యవిశేషమును ఈ అనువాకము చెప్పుచున్నదని గ్రహించవలెనని తోచుచున్నది. వీటిలో ఏపక్షము యుక్తియుక్తమైనదో నిర్ణయించ లేనందున సంశయము కలుగుచున్నది.

### ॥ సి.సూ.॥ లిఙ్గభూయస్త్వాత్ తద్ధి బలీయః తదపి ॥ 3-3-43 ॥

**సూత్రార్థము:-** ***లిఙ్గభూయస్త్వాత్=*** (తైత్తిరీయ నారాయణానువాకము అన్ని పరవిద్యలయందును ఉపాసింపబడు పరమాత్మవస్తువు ఏ దేవత అని నిర్ధారించువిషయములో) చిహ్నములు (లింగములు) అనే వాక్యములు అనేకములుగా నున్నందున (ఆ విషయము తేలుచున్నది), ***తత్ హి బలీయః=*** ఆ వాక్యము (ప్రకరణముకంటె) బలీయమైనదిగదా. ***తత్ అపి=*** ఈ విషయము పూర్వమీమాంసలోకూడ చెప్పబడినది.

**పూర్వపక్షము:-** దహరవిద్యాప్రకరణములో చెప్పబడియున్నందున, దహరవిద్యోపాస్యవిశేషనిర్ణయమే చేయబడినది. "దభ్రం విపాప్మం పరవేశ్మభూతం యత్పుండరీకం పురమధ్యసంస్థం తత్రాపి గగనం విశోకః తస్మిన్ యదన్తః తదుపాసితవ్యమ్" అని దహరవిద్యగదా వెనుకటి అనువాకములో చెప్పబడియున్నది. ఈ

దుపాసితవ్యమ్" ఇతి। అస్మింశ్చానువాకే , "పద్మకోశప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్" ఇత్యాదినా హృదయపుణ్డరీకాభిధాన మస్య నారాయణానువాకస్య దహరవిద్యోపాస్యనిర్ధారణార్థత్వ ముపోద్బలయతీతి –

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే– లిఙ్గభూయస్త్వాత్– ఇతి। అస్య నిఖిలపరవిద్యోపాస్యవిశేషనిర్ధారణార్థత్వే భూయాంసి లిఙ్గాని దృశ్యన్తే। తథా హి – పరవిద్యాసు అక్షర–శివ–శమ్భు–పరబ్రహ్మ–పరంజ్యోతిః–పరతత్త్వ– పరమాత్మ ఆది శబ్దనిర్దిష్టముపాస్యం వస్త్విహ తైరేవ శబ్దైరనూద్య తస్య నారాయణత్వం విధీయతే; భూయసీషు విద్యాసు శ్రుతాన్ అనూద్య నారాయణత్వవిధాన భూయస్త్వం నారాయణ ఏవ సర్వవిద్యాసూపాస్య మస్థూలత్వాదివిశేషతానన్దాదిగుణకం పరం బ్రహ్మేతి విశేషనిర్ణయే (భూయః– బహుతరమ్) లిఙ్గం భవతి। అత్ర లిఙ్గశబ్దః చిహ్నపర్యాయః। చిహ్నభూతం వాక్యం బహుతరమస్తీత్యర్థః। తద్ధి ప్రకరణాద్బలీయః। తదప్యుక్త ప్రథమకాణ్డే, "శ్రుతిలిఙ్గవాక్యప్రకరణస్థానసమాఖ్యానం సమవాయే పా(ప)రదౌర్బల్యమర్థ

---

అనువాకములోకూడ "పద్మకోశప్రతీకాశం హృదయంచాపి అధోముఖమ్'' అని హృదయపుండరీకమును చెప్పిన నారాయణానువాకము దహరవిద్యలో ఉపాసింపబడు విశేష్యమునే చెప్పుచున్నది అనుటకు వెనుక చెప్పబడిన ప్రకరణరూపప్రమాణమునకు ఉపోద్బలకమగును.

**సిద్ధాంతము:-** లింగభూయస్త్వాత్- ఈ నారాయణానువాకము సర్వపరవిద్యలలోను ఉపాస్య విశేషమును నిర్ణయించుట చేయుచున్నదని చెప్పుటకు, భూయసీ- అనేకములైన లింగములు కనబడుచున్నవి. దీనిని వివరించుచున్నాము. పరవిద్యలలో అక్షర, శివ, శంభు, పరబ్రహ్మ, పరంజ్యోతి, పరతత్త్వ, పరమాత్మ ఇత్యాదిశబ్దములచేత చెప్పబడిన దేవత ఉపాస్యమని చెప్పబడుచున్నది. ఇచ్చట, ఆయా శబ్దములనే 'స బ్రహ్మ, స శివః, సేంద్రః, సోక్షరః పరమస్వరాట్' అని అనువదించుచు వాటి నారాయణత్వమును విధించుచున్నది. బ్రహ్మ, అక్షరశబ్దములచే చెప్పబడువాడు నారాయణుడే. శివ, శంభు శబ్దములచేత చెప్పబడువాడుకూడ నారాయణుడే అని విధించుచున్నది. అనేకవిద్యలలో చెప్పబడియున్నవాటిని శ్రుతియే అనువాదము చేసి నారాయణవిధానభూయస్త్వము నారాయణుడే సమస్తవిద్యలన్నింటిలోను ఉపాస్యుడు. అస్థూలత్వాదివిశేషిత ఆనందగుణకం పరబ్రహ్మమ్ అని విశేషించి నిర్ణయించుటలో భూయసీ- బహుతరం- అనేకమైన లింగముగు చున్నది. ఇచ్చట లింగశబ్దము "శ్రుతిలింగ''అన్నపుడు చెప్పబడిన లింగమును- స్మృతిని చెప్పలేదు. అపి తు, లింగశబ్దముచే చిహ్నమును - గుర్తును చెప్పుచున్నది. అనగా, లింగభూతవాక్యములు అనేకములు ఉన్నవని అర్థము. వాక్యమునుదది(పూర్వపక్షి చెప్పిన) ప్రకరణముకంటెను ప్రబలమైనది. పూర్వమీమాంసలో "శ్రుతి, లింగ,వాక్య,ప్రకరణ,స్థాన, సమాఖ్యానాం సమవాయే పరస్య దౌర్బల్యమ్ అర్థనిర్ణయే'' (శ్రుతి, లింగ, వాక్య, ప్రకరణ, స్థాన, పేరు ఇవి ఒకదానితోనొకటి కలసియున్నపుడు అర్థనిర్ణయము చేయవలసి వచ్చినచో, ముందుగా నున్నదానినే ప్రమాణముగా గ్రహించవలెను తరువాతిది ప్రమాణము కాదు అని నిర్ణయింపబడుచున్నది) కనుక, ప్రకరణమునకు ముందుగా చెప్పబడిన వాక్యమును గ్రహించియే అర్థనిర్ణయమును చేయవలెను. ఇచ్చట బహుతరవాక్యములు సర్వవిద్యలయందును చెప్పబడిన శివ, శంభు శబ్దములచే నారాయణుడు చెప్పబడుచున్నాడు అని చెప్పియుండుటచే అన్నిపరవిద్యలయందును నారాయణుడే ఉపాస్యుడు అని నిర్ణయింపబడుచున్నది.

"సహస్రశీర్షం దేవం'' అని అనువాకమందు "పద్మకోశం ప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్''



విప్రకర్షాత్" (పూ.మీ.3-3-14) ఇతి। యత్తూక్తమ్, "పద్మకోశప్రతీకాశం" ఇత్యాదివచనం దహరశేషత్వమస్యోపోద్బలయతీతి – తన్న; బలీయసా ప్రమాణేన సర్వవిద్యోపాస్యనిర్ధారణార్థత్వేవధృతే సతి, దహరవిద్యాయామపి తస్యైవ నారాయణ–స్యోపాస్యత్వేన తద్వచనోపపత్తేః। న చ సహస్రశీర్షమిత్యాది ద్వితీయానిర్దేశేన పూర్వానువాకోదితోపాసినా సంబన్ధః శంకనీయః; "తస్మిన్ యదన్తః తదుపాసితవ్యమ్" ఇత్యుపాసిగతేన కృత్ప్రత్యయేనోపాస్యస్య కర్మణోభిహితత్వాత్ తదుపాస్యే ద్వితీయానుపపత్తేః। "విశ్వమేవేదం పురుషః", "తత్త్వం నారాయణః పరః" ఇత్యాది ప్రథమానిర్దేశాచ్చ ప్రథమార్థే ద్వితీయా వేదితవ్యా। "అన్తర్బహిశ్చ తత్ సర్వం వ్యాప్య నారాయణః స్థితః", "తస్యాః శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః। స బ్రహ్మ స శివః సేన్ద్రః సోక్షరః పరమః స్వరాట్" ఇతి నిర్దేశైః సర్వస్మాత్ పరో నారాయణ ఏవ సర్వత్రోపాస్య ఇతి నిర్ణీయమానత్వాచ్చ ప్రథమార్థే ద్వితీయేతి నిశ్చీయతే ॥ 43 ॥

॥ఇతి లిఙ్గభూయస్త్వాధికరణమ్॥ 19 ॥

---

అను వాక్యము దహరవిద్యావిశేషమును సూచించుచున్నదని దహరవిద్యాశేషత్వము ఉపోద్బలేతి అని పూర్వపక్షి చెప్పినది సరికాదు. బలీయసమైన వాక్యప్రమాణముచే సర్వవిద్యోపాస్యముగా నిశ్చయింపబడునప్పుడు (తరువాత)దహరవిద్యయందును నారాయణుడే ఉపాస్యుడని అర్థముచెప్పినచో ఆ వచనము ఉపపన్నమగు చున్నది.

సద్విద్యలో "ఐతదాత్మ్యమిదం సర్వమ్'', "సర్వం పరమాత్మాత్మకమ్'' అని చెప్పి, తత్త్వమసి అని జీవవిశేషమందు (శ్వేతకేతువునకు) పర్యవసించినట్లు ఇచ్చటకూడ, చెప్పబడినదని గ్రహించవలెను.

అయ్యా! "సహస్ర శీర్షం దేవం'' అని ద్వితీయావిభక్తి యున్నందున ముందరి అనువాకమందు చెప్ప బడిన దహరమునుగదా! చెప్పవలెను అని శంకించవలదు. "తస్మిన్ యదన్తః తదుపాసితవ్యమ్'' అనునప్పుడు ఉపాసితవ్యం అన్నదానియందు కృత్ప్రత్యయేన ఉపాస్యః -కర్మచే అభిహితుడగుటచే, అనభిహితే కర్మణి అనుసూత్రముప్రకారము ద్వితీయావిభక్తి సంభవించదు. కనుక, విశ్వమేవేదం పురుషః, విశ్వం నారాయణః పరః అను చోట్ల ప్రథమావిభక్తి వెనుక చెప్పబడుటచేత కూడ ఇచ్చట కూడ "సహస్రశీర్షం'' అనుదానిని సహస్రశీర్షః అనియే గ్రహించవలెను. విశ్వమేవేదం అనుచోట ప్రపంచము పరమపురుషుడే (పరమపురుషుని ఆత్మగా గలది) అను చోట విశ్వం అను ద్వితీయావిభక్తికి ప్రథమావిభక్తియొక్క అర్థము చెప్పుటవలె సహస్రశీర్షం'' అను పదమునందున్న ద్వితీయావిభక్తికికూడ ప్రథమావిభక్త్యర్థమునే చెప్పవలెను.

స్వామీ! ఉపక్రమములో సహస్రశీర్షం అని ద్వితీయావిభక్తియున్నందున దానికి అనుగుణముగా ప్రథమావిభక్తులకు ద్వితీయావిభక్త్యర్థమును ఎందు చెప్పకూడదు?

అయ్యా! "అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః'', "తస్యాః శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః స బ్రహ్మ, సశివః సేంద్ర సోక్షరపరమస్వరాట్'' అని చెప్పియున్నందున సర్వస్మాత్పరుడైన నారాయణుడే సమస్తవిద్యలయందును ఉపాస్యుడు అని నిర్ణయింపబడియున్నందున సహస్రశీర్షం అనునప్పుడు ప్రథమార్థములో ద్వితీయావిభక్తి చెప్పబడియున్నదని గ్రహించవలెను.

లిఙ్గభూయస్త్వాధికరణము ముగిసినది.

## ॥పూర్వవికల్పాధికరణమ్ ॥ 3-3-20 ॥

**॥పూ.సూ.॥ పూర్వవికల్పః ప్రకరణాత్ స్యాత్ క్రియా మానసవత్ ॥ 3-3-44 ॥**

వాజసనేయకే అగ్నిరహస్యే మనశ్చిదాదయోగ్నయః శ్రూయన్తే, (10-4-3) మనశ్చితః, ప్రాణచితః, చక్షుశ్చితః, శ్రోత్రచితః, కర్మచితః అగ్నిచితః ఇతి । తత్ర సంశయః- కిమేతే మనశ్చిదాదయః సామ్పాదికత్వేన విద్యాఊపా అగ్నయః క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపాః, ఆహొస్విత్ విద్యామయక్రత్వనుప్రవేశేన విద్యారూప ఏవ ఇతి విశయే- క్రియారూపత్వం తావదాహ- పూర్వవికల్పః ఇత్యాదినా । చిత్యాగ్నిత్వేన సంపాదితానామేషాం మనశ్చిదాదీనాం

---

## ॥ పూర్వవికల్పాధికరణము ॥ 3-3-20 ॥

**సంగతి: -** వెనుకటి అధికరణములో నారాయణానువాకమునకు ప్రకరణముకంటెను బలీయసమైన వాక్యప్రమాణముచే దహరవిద్యా(మాత్ర)శేషత్వము నిరాకరింపబడినది. మనశ్చితాద్యగ్నులకు ప్రకరణముతో క్రియామయక్రత్వంగత్వమును అంగీకరించుటచే ఎట్టి బాధకమును లేనందున క్రియామయక్రత్వంగత్వమును అంగీకరించవచ్చునా యను శంకను నిరాకరించుటకు ఈ అధికరణము ఆరంభింపబడినది.

**విషయము:-** వాజసనేయకోపనిషత్తుకి చెందిన అగ్నిరహస్యమందు మనశ్చితః, వాగ్చితః, కర్మచితః, అగ్నిచితః అని చెప్పబడిన అగ్నులను గురించిన విచారము.

**సంశయము:-** ఈ మనశ్చితాదులు సంపాదించవలసిన విద్యారూపమైన అగ్నులు. క్రియామయ క్రత్వనుప్రవేశేన క్రియారూపమా? లేక విద్యామయక్రత్వనుప్రవేశేన విద్యారూపముగా చెప్పవలెనా? అని సంశయము.

భాష్యములో సూత్రమందు చెప్పినప్రకారము క్రియారూపాః విద్యారూపాః అని చెప్పి, దానిని వివరించి చెప్పుచున్నారు. 'క్రియామయక్రత్వనుప్రవేశేన విద్యామయక్రత్వనుప్రవేశేన' అని 'మనశ్చితాదీనాం స్వరూపమ్ విద్యారూప'మనుటలో విప్రతిపత్తి - అభిప్రాయభేదమున్నది. కనుక, సూత్రములో క్రియాశబ్దము లాక్షణికము. అనగా క్రియామయక్రత్వంగతయా క్రియాసంబంధిన్యః అని అర్థము.

**సంశయము వచ్చుటకు కారణము:-** వెనుక ఇష్టచితాగ్ని క్రియామయక్రతువుకొరకు చెప్పబడినది. ఆ ప్రకరణములో చెప్పబడినదిగా గ్రహించవలెనని తోచుచున్నది. తరువాతదిగా మనోమయవిద్యారూపక్రతువు చెప్పబడియుండుటచే విద్యామయక్రత్వనుప్రవేశేన విద్యామయం అని చెప్పవలెననియు తోచుచున్నది. ఈ రెండు పక్షములలోను ఏది యుక్తియుక్తమో తెలియక సంశయము కలుగుచున్నది.

**॥పూ.సూ.॥ పూర్వవికల్పః ప్రకరణాత్ స్యాత్ క్రియా మానసవత్ ॥ 3-3-44 ॥**

**సూత్రార్థము:-** (మనశ్చిత్ ఇత్యాది అగ్నులు) **క్రియా స్యాత్=** క్రియామయమైన యాగమునకు అంగభూతమైనవి. **ప్రకరణాత్=** క్రియామయమైన యజ్ఞమును చెప్పు ప్రకరణమైనందున, **పూర్వవికల్పః=** వెనుకటి ఇష్టచితాగ్నితో వికల్పించుచున్నది. **మానసవత్=** మనశ్చిదగ్నులవలె.

**పూర్వపక్షము:-** ఈ అధికరణములో మొదటి రెండు సూత్రములును పూర్వపక్షసూత్రములు. చిత్యాగ్నిత్వేన సంపాదింపబడిన ఈ మనశ్చిదాద్యగ్నులు చెప్పబడియున్నవి. మనోవ్యాపారములలో



క్రత్వనుప్రవేశసాకాంక్షాణాం స్వదేశే క్రతువిధ్యభావాత్ పూర్వత్ర (అగ్ని) "అసద్వా ఇదమగ్ర ఆసీత్" ఇత్యాదినా ఇష్టకచితస్యాగ్నేః ప్రకృతత్వాత్ తస్య చ క్రియామయక్రత్వవ్యభిచారిత్వేన తత్ర క్రతుసంనిధానాత్ తత్ప్రకరణగృహీతాః మనశ్చిదాదయః తేనేష్టకచితేనాగ్నినా వికల్ప్యమానాః క్రియారూపా ఏవ స్యుః । విద్యారూపాణామపి క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపత్వం మానసగ్రహవదుపపద్యతే యథా ద్వాదశాహే అవివాక్యే దశమేఽహని మానసగ్రహస్య మనోనిష్పాద్యగ్రహణాఽఽసాదనస్తోత్రశస్త్ర ప్రత్యాహరణభక్షణత్వేన విద్యారూపస్యాపి క్రియామయక్రత్వఙ్గతయా క్రియారూపత్వమ్ - తథేహాపి ॥ 44 ॥

**॥పూ.సూ.॥ అతిదేశాచ్చ॥ 3-3-45 ॥**

---

అధ్యస్తముగా అగ్నులు మనశ్చిత్ ఇత్యాదులని చెప్పబడుచున్నవి. ఇవి ఏయాగమునకు చెప్పబడినవో క్రతువిద్యాభావముచే యాగము విధింపబడనందున, పూర్వత్ర- దీనికి ముందు "అసద్వా ఇద మగ్ర ఆసీత్" ఇత్యాదులచే ఇష్టకచితాద్యగ్ని ప్రకృతమైనందున అది క్రియామయక్రతువునకు చెందినదగుటచే అచ్చట క్రతువు చెప్పబడియున్నది గనుక ఆ ప్రకరణములో చెప్పబడిన మనశ్చితాదులు ఆ యాగముకొరకు చెప్పబడినవి. అనగా, ఇష్టకచితాగ్నులు క్రియామయక్రతూపకారకములగుటచే క్రత్వంగత్వము ఇష్టకచితాగ్నికి సంభవించుటవలె మనశ్చిదాద్యగ్నులకును క్రియామయక్రత్వన్వయము చెప్పవలెనని తాత్పర్యము.

అయ్యా వెనుక చెప్పబడిన యాగమునకు ఇష్టకచితాద్యగ్నులు చెప్పబడినవిగదా! మనశ్చితాద్యగ్నులుకూడ తిరిగి చెప్పబడుచున్నవే?

అయ్యా మీరు చెప్పినది సత్యమే. అయినను, మనశ్చితాద్యగ్నులు వికల్పముగా చెప్పబడినవని చెప్పితిని. అనగా, ఆ క్రతువును ఇష్టకచితాగ్నితో మనశ్చిదాగ్నులతోచేయవలెనని తాత్పర్యము. కనుక, మనశ్చిదాద్యగ్నులు క్రియారూపములుగనే చెప్పవలెను. ఇచ్చట విద్యకు విధి లేనందున విద్యామయక్రత్వనుప్రవేశము చెప్పుటకు కుదరదు.

విద్యారూపములైన మనశ్చిదాదులు క్రియామయక్రతువులో అనుప్రవేశించుట ఎట్లుకుదరును? విద్యారూపములకు క్రియామయక్రత్వనుప్రవేశముచే క్రియారూపత్వము మానసగ్రహమువలె ఉపపన్నమగుచున్నది. అనగా, ద్వాదశాహములో - పన్నెండురోజులు చేయబడు యాగములో పదవనాడు మానసగ్రహమునకు (గ్రహమనగా పాత్రవిశేషమని అర్థము) వలె మానసనిష్పాద్యమైన గ్రహణము, సాధనము, స్తోత్రము, శస్త్ర ప్రత్యాహరణభక్షణత్వేన విద్యారూపమునకు క్రియామయక్రత్వంగముగా క్రియారూపత్వము ఎట్లు చెప్పబడియున్నదో, అట్లే ఇచ్చటకూడ గ్రహించవలెను.

**పూర్వవికల్పము:-** (ఇచ్చట మనశ్చితాదయః అనుపదమును చేర్చుకొనవలెను.) మనశ్చిదాద్యగ్నులు క్రియామయక్రతువునకు అంగములు. వెనుక చెప్పబడిన ఇష్టకచితాద్యగ్నులతో వికల్పముగా తీసుకొనవలెను. మానసగ్రహసాధనాదులవలె క్రియామయక్రత్వనుప్రవేశము ఉపపన్నమగుచున్నదని సిద్ధాంతము.

**॥పూ.సూ.॥ అతిదేశాచ్చ ॥ 3-3-45 ॥**

**సూత్రార్థము:- అతిదేశాత్ చ=**మొదట చెప్పబడు ఇష్టకచిదగ్నియొక్క వీర్యము మనశ్చిద్యాద్యగ్నులకు కూడ అతిదేశించబడినందున (మనశ్చిదాద్యగ్నులు క్రియామయమైనవే.)

ఇష్టకచితాగ్నితో మనశ్చిదాద్యగ్నులకు వికల్పము చెప్పుటచే మనశ్చిదాద్యగ్నులకు క్రియామయత్వము

ఇతశ్చేష్టకచితేనాగ్నినా మనశ్చిదాదీనాం వికల్పః క్రియారూపత్వం చావగమ్యతే; “తేషామేకైక ఏవ తావాన్ అసౌ పూర్వః” ఇతి పూర్వస్యేష్టకచితస్యాగ్నేర్వీర్యం మనశ్చిదాదీష్వతిదిశ్యతే। తేన తుల్యకార్యత్వాత్ వికల్పః। తతశ్చేష్టకచితవత్ తత్క్రతునిర్వర్తనేన తదఙ్గభూతాః మనశ్చిదాదయః క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపా ఏవేతి ॥ 45 ॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే–

॥సి.సూ॥ విద్యైవ తు నిర్ధారణాత్ దర్శనాచ్చ ॥ 3-3-46 ॥

తుశబ్దః పక్షం వ్యావర్తయతి। యదుక్తమ్– మనశ్చిదాదయః (క్రియామయక్రత్వనుప్రవేశేన) క్రియారూపా ఏవేతి – నైతదస్తి। విద్యారూపా ఏవైతే। విద్యారూపక్రత్వన్వయిన ఇత్యర్థః। కుతః? నిర్ధారణాత్ దర్శనాచ్చ। నిర్ధారణం తావత్ – “తే హైతే విద్యాచిత ఏవ। విద్యయా హైవైత ఏవంవిదశ్చితా భవన్తి” ఇతి । వాఙ్మనశ్చక్షురాదివ్యాపారాణాం ఇష్టకాదివత్ చయనానుపపత్తేః మనసా సంపాదితాగ్నిత్వేన విద్యారూపత్వే సిద్ధేఽపి, “విద్యాచిత ఏవ” “విద్యా హైవైతే” ఇతి చావధారణం విద్యామయక్రత్వన్వయేన విద్యారూపత్వజ్ఞాపనార్థమితి నిశ్చీయతే । దృశ్యతే చాత్రైవేషాం శేషీ విద్యారూపః క్రతుః, “తే

స్థాపించబడినది. “తేషాం ఏకైక ఏవ తావాన్ యావానసౌ పూర్వః” అని వెనుక చెప్పబడిన ఇష్టకచితాగ్నియొక్క వీర్యత - కార్యకరణసామర్థ్యము మనశ్చిదాదులలో అతిదేశము చేయబడినది. కనుక, ఇష్టకచితాగ్నిచేయు కార్యమును మనశ్చిదాదులుకూడ చేయును. అందుచే తుల్యకార్యకరత్వము వికల్పము. దానిచే ఇష్టకచితాగ్ని వలె ఆ క్రత్వనుప్రవేశముచే క్రతువునకు ఉపకరించుటచే క్రత్వంగభూతమైన మనశ్చిదాదులు క్రియామయ-క్రత్వనుప్రవేశముచే క్రియారూపములే. (45)

॥సి.సూ.॥ విద్యైవ తు నిర్ధారణాత్ దర్శనాచ్చ ॥ 3-3-46 ॥

**సూత్రార్థము:- విద్యా ఏవ తు**= (మనశ్చిత్ మొదలైన అగ్నులు) విద్యామయమైన యాగమునకు అంగమైనవియే. **నిర్ధారణాత్**= ఏవకారముతో చెప్పుటచేతను, **దర్శనాత్ చ**= (ఈ ప్రకరణములోనే విద్యామయమైన యాగము) కనబడుటచేతను.

**సిద్ధాంతము:-** సూత్రమందున్న ‘తు’శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. అనగా, మనశ్చితాదులు క్రియామయక్రత్వనుప్రవేశముచే క్రియారూపమే అని పూర్వపక్షి చెప్పినది సరికాదని నిరసించుట జరుగుచున్నది. అది విద్యారూపమేగాని క్రియారూపము గాదు. అవి విద్యామయక్రత్వన్వయము గలవియే. సూత్రములోనున్న విద్యాశబ్దము లక్షణచే విద్యామయక్రత్వనుప్రవేశమును చెప్పుచున్నది. ఎందుకనగా, **నిర్ధారణాత్, దర్శనాచ్చ-** నిర్ధారణమనగా, “తే హైతే విద్యాచిత ఏవ”, “విద్యాహైవైత ఏవం విదశ్చితా భవన్తి” అని శ్రుతి చెప్పుట గమనీయము. వాఙ్మనశ్చక్షురాదుల వ్యాపారములకు ఇష్టకాదులకు వలె చయనత్వము సంభవించదు గనుక, మనస్సుతో పొందబడిన అగ్నియైనందున విద్యామయత్వము సిద్ధించుటచే “విద్యాచిత ఏవ” “విద్యయా హి ఏవైతే” అని అవధారణము (ఏవకారమున్నందున) విద్యామయక్రత్వనుప్రవేశముచే విద్యారూపత్వజ్ఞానముకొరకు అని నిశ్చయింపబడుచున్నది. ఈ ప్రకరణములో దృశ్యతే- వీటికి మనశ్చితాదులకు శేషిభూతమైన విద్యామయక్రతువు మనస్సును “అధీయన్త మనసైవ అచీయన్త మనసైషుగ్రహా అగృహ్యన్త మనసాస్తువన్త మనసా అశంసన్, యత్కిఞ్చయజ్ఞే కర్మ క్రియతే, యత్కిఞ్చ యజ్ఞీయం కర్మ మనసైవ తేషు మనోమయేషు మనశ్చిత్సు మనోమయం అక్రియత” అని చెప్పియుండుటను చూడుడు. ఇష్టకచితాగ్నులలో ఏ క్రియామయమైన యజ్ఞీయ (యజ్ఞమునకు అంగమైన)కర్మ చేయబడుచున్నదో, అది



మనసైవాధీయన్త మనసైవాచీయన్త, మనసైషు గ్రహా అగృహ్యన్త, మనసాస్తువన్త, మనసాశంసన్, యత్కిఞ్చ యజ్ఞే కర్మక్రియతే, యత్కిఞ్చ యజ్ఞియం కర్మ, మనసైవ తేషు మనోమయేషు మనశ్చిత్సు మనోమయమక్రియత” ఇతి । ఇష్టకచితేష్వగ్నిషు యత్ క్రియామయం యజ్ఞీయం కర్మ క్రియతే; తన్మనోనిర్వర్త్యేషు మనశ్చిదాద్యగ్నిషు మనోమయమేవాక్రియతేతి వచనాత్ క్రతురపి విద్యామయోఽత్ర ప్రతీయతే ॥ 46 ॥

నన్వత్ర విధిపదాశ్రవణాత్ ఫలసంబంధాప్రతీతేశ్చ ఇష్టకచితాగ్న్యుపస్థాపితక్రియామయక్రతుప్రకరణాత్ విద్యామయ క్రత్వన్వయేన విద్యారూపతైషాం బాధ్యతే నేత్యాహ–

॥ సి.సూ.॥ శ్రుత్యాదిబలీయస్త్వాచ్చ న బాధః॥ 3-3-47 ॥

శ్రుతిలింగవాక్యానాం ప్రకరణాత్ బలీయస్త్వేన శ్రుత్యాద్యవగతః క్రతుః ఏషాం తదన్వయశ్చ దుర్బలేన ప్రకరణేన బాధితుం న శక్యతే। శ్రుతిస్తావత్, “తే హైతై విద్యాచిత ఏవ” ఇతి ॥ తాం వివృణోతి, విద్యయా హైవైత ఏవం విదశ్చితా భవన్తి” ఇతి । విద్యయా విద్యామయేన క్రతునా సంబద్ధాః మనశ్చిదాదయః చితా భవన్తీత్యర్థః। “తాన్ హైతాన్ ఏవం విదే సర్వదే సర్వదా సర్వాణి భూతాని చిన్వన్తి, అపి స్వపతే” ఇతి లిఙ్గమ్॥ వాక్యం చ “ఏవం విదే చిన్వన్తి” ఇతి। సమభివ్యాహారో వాక్యమ్ । ఏవంవిదే విద్యామయ క్రతుమతే సర్వదా సర్వాణి భూతాని చిన్వన్తీత్యర్థః। సర్వభూతకర్తృకం సర్వకాలవ్యాపి చయనం మనసా సంపాదిదితం పరిమితకర్తృకాలక్రియామయేష్టకచితకార్యద్వారేణ క్రత్వనుప్రవేశసంభవమలభమానం

మనస్సుచేత చేయబడు మనశ్చితాద్యగ్నులలో మనోమయమేవ అక్రియత అను వచనముచే యాగమును, విద్యామయమేనని తోచుచున్నది.

అయ్యా! ఇచ్చట విధిపదము లేనందున, ఫలసంబంధముకూడ చెప్పబడనందున. - అనగా తోచనందున. ఇష్టకచితాగ్నిచే తెలుపబడు క్రియామయక్రతు ప్రకరణమగుటచేవిద్యామయక్రత్వన్వయ ముండుటచే విద్యారూపమే యగుచున్నది అనునది బాధ్యతే - బాధింపబడుచున్నది అని చెప్పుట సరికాదు.

॥ సి.సూ॥ శ్రుత్యాది బలీయస్త్వాచ్చ న బాధః ॥ 3-3-47 ॥

**సూత్రార్థము:- శ్రుత్యాదిబలీయస్త్వాత్ చ**= శ్రుతి, లింగము, వాక్యము అను మూడును (ప్రకరణముకంటె) బలమైనవిగనుక, **న బాధః**= (మనశ్చిత్ మొదలైన అగ్నులు విద్యామయమైన యాగమునకు అంగమగుటను) ప్రకరణము అడ్డుకొనదు.

శ్రుతిలింగవాక్యములు ప్రకరణముకంటెను బలమైనవి కనుక శ్రుత్యాదులచే అవగతమైన క్రతువు వీటికి అన్వయము చెప్పుట దుర్బలమైన ప్రకరణముచే బాధింపబడసాధ్యము కాదు.“తేహైతే విద్యాచిత ఏవ” ఇత్యాదులు మనశ్చితాద్యగ్నులను విద్యాచితాగ్నులే అని నిరపేక్షావరూపమైన శ్రుతిప్రమాణము చెప్పుచున్నది. దీనిని ఇంకను వివరించుచున్నారు- “విద్యయా హైవైత ఏవం విదః చితా భవన్తి” - విద్య యను హేతువుచేతనే ఇట్టి ‘చితా భవన్తి’ అని వివరించుచున్నది. విద్యయా - విద్యామయమైన క్రతువుచేత సంబంధముగల మనశ్చితాదులు చితాగ్నులు అగుచున్నవని అర్థము.

“తాన్ హైతాన్ ఏవం విదే సర్వదా సర్వాణి భూతాని చిన్వన్త్యపి స్వపతే” అని లింగము. వాక్యం ఏవం విదే చిన్వన్తి అనునది వాక్యము చేర్చి చెప్పుట. సమభివ్యాహారో వాక్యమ్ - ఏవం విదే - విద్యామయక్రతువులో సర్వదా సర్వభూతములను చిన్వన్తి అని అర్థము. సర్వభూతములచేతను సర్వకాలములలోను చేయబడు చయనము మనస్సుచేత సంపాదింపబడినది. ఇది పరిమితమైన కొందరిచేత కొన్ని సమయములలో చేయబడు

విద్యామయక్రత్వనుప్రవేశే లింగం భవతి ॥ 47 ॥

యచ్చేదముక్తం - విధిప్రత్యయాశ్రవణాత్ ఫలసంబంధాప్రతీతేశ్చ క్రియామయాత్ క్రతోరన్యోత్ర విద్యామయః క్రతుః న సంభవతి- ఇతి, తత్రాహ-

**॥ సి.సూ.॥ అనుబన్ధాదిభ్యః ప్రజ్ఞాన్తరపృథక్త్వవత్ దృష్టశ్చ తదుక్తమ్ ॥ 3-3-48 ॥**

ఇష్టకచితాన్వయినః క్రియామయాత్ క్రతోర్విద్యామయోఽయం క్రతుః పృథక్త్వేన అనుబన్ధాదిభ్యః పృథక్త్వహేతుభ్యోఽవగమ్యతే। అనుబన్ధాః యజ్ఞానుబన్ధినో గ్రహాస్తోత్రశస్త్రాదయః, "మనసైషు గ్రహా అగృహ్యన్త, మనసాస్తువన్త, మనసాఽశంసన్" ఇత్యాదినా ప్రతిపాదితాః ॥ ఆదిశబ్దేన శ్రుత్యాదయః పూర్వోక్తా గృహ్యన్తే। శ్రుత్యాదిభిః సానుబన్ధైర్విద్యామయక్రతుః పృథగవగమ్యత ఇత్యర్థః। ప్రజ్ఞాన్తరపృథక్త్వవత్ - యథా ప్రజ్ఞాన్తరం దహరవిద్యాది క్రియామయాత్ క్రతోః పృథగ్భూతం శ్రుత్యాదిభిరవగమ్యతే, ఏవమయమపి। ఏవం చానుబన్ధాదిభిః పృథగ్భూతే విద్యామయే యజ్ఞేఽవగతే సతి, విధిః పరికల్ప్యతే।

---

క్రియామయ ఇష్టకచితకార్యద్వారా క్రత్వనుప్రవేశము సంభవించదు గనుక విద్యామయక్రత్వనుప్రవేశమందు లింగమగుచున్నది. 47.

ఇచ్చట విధి లేనందున - విధిశ్రవణాభావాత్- ఫలము చెప్పబడనందునను, క్రియామయమైన క్రతువు కంటె వేరైన విద్యామయక్రతువు సంభవించదను పూర్వపక్షి ఆక్షేపమునకు పరిహారమును చెప్పుచున్నారు.

**॥సి.సూ.॥ అనుబంధాదిభ్యఃప్రజ్ఞాన్తర పృథక్త్వవత్ దృష్టశ్చ తదుక్తమ్ ॥3-3-48 ॥**

**సూత్రార్థము:** **అనుబన్ధాదిభ్యః**=(యజ్ఞమునకు అనుబంధములైన గ్రహము, స్తోత్రము, శస్త్రము అనువాటిచే, వెనుక చెప్పిన శ్రుతి మొదలైనవాటివల్లను, (క్రియామయమైన యాగమునకు విద్యామయ యాగముకంటె భేదమున్నదని తెలియుచున్నది.) **ప్రజ్ఞాన్తర పృథక్త్వవత్**= ఉపాసనాంతరములైన దహర విద్యాదులు (క్రియామయమైన యాగముకంటె) వేరైనవే అని తెలియునట్లే, **దృష్టశ్చ**= (అనువాదరూపమే యుండు వాక్యములలోకూడ విధి కల్పించబడుట) కనబడుచున్నది. **తదుక్తం చ**= (పూర్వమీమాంసలో) ఈ విషయము చెప్పబడియున్నదికూడ.

ఇష్టకచితాన్వయియైన క్రియామయక్రతువుకంటెను విద్యామయమైన ఈ క్రతువు, పృథక్త్వేన - వేరని అనుబంధములైన హేతువులచే తెలియుచున్నది. అనుబంధములు అనగాయజ్ఞముతో సంబంధముకలిగి గ్రహము, స్తోత్రము, శస్త్రము మొదలైనవి. "మనసైషు గ్రహా అగృహ్యన్త మనసా అస్తువన్త, మనసా అశంసన్" మొదలైనవాటిచేత చెప్పబడుచున్నవి. సూత్రమందు అనుబంధాదిభ్యః అను పదములోని ఆదిశబ్దము వెనుకటిసూత్రములో ఎత్తుకొనబడిన శ్రుతులను చెప్పుచున్నది. శ్రుతిచేతను, లింగములచేతను వాక్యముచేతను అనుబంధముతోను, అంగములతోను, విద్యామయక్రతుక్రియామయక్రతువుకంటె వేరైనది అని తెలియు చున్నది. గ్రహము అనునది పాత్రవిశేషము. స్తోత్రమనునది గానవిశేషవిశిష్టముగా ఉచ్చరింపబడునది. స్తుతించుట. శస్త్రము- గానములేకుండ ఉచ్చరించుట శస్త్రమనబడును. ఇవన్నియు క్రియారూపములు కావు. కనుక ఈ అనుబంధములతో కూడినదిగా చెప్పబడు క్రతువు విద్యామయమే. ప్రజ్ఞాంతరపృథక్త్వాత్- క్రియామయక్రతువుకంటెను దహరవిద్యాదులు పృథక్కులుగా శ్రుతిచేతనే ఎట్లు ఏర్పడుచున్నవో, అదే విధముగా, ఇచ్చటకూడ. అనుబంధములతో విద్యామయక్రతువు అని నిశ్చయింపబడినపుడు ఇచ్చటకూడ విధిలేకపోయినను, విధిని కల్పించుచున్నాము. అనగా, అనుబంధములతో విద్యామయక్రతువు చెప్పబడి



దృష్టశ్చానువాదసరూపేషు కల్ప్యమానో విధిః। తదుక్తమ్ - "వచనాని త్వపూర్వత్వాత్" (పూ.మీ. 3-5-21) ఇతి।

ఫలం చ "తేషామేకైక ఏవ తావాన్, యావానసౌ పూర్వః" ఇత్యతిదేశాత్ స్వక్రతుద్వారేణేష్టక చితస్యాగ్నేర్యత్ ఫలమ్, తదేవ మనశ్చిదాదీనామపి స్వక్రతుద్వారేణ ఫలమిత్యవగమ్యతే ॥ 48 ॥

యత్ పునః అతిదేశేన తుల్యకార్యత్వావగమాత్ క్రియామయక్రత్వనుప్రవేశోఽవగమ్యత ఇత్యుక్తమ్, తత్రాహ-

**॥సి.సూ.॥ న సామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువన్న హి లోకాపత్తిః ॥ 3-3-49 ॥**

నావశ్యమతిదేశాదవాన్తరవ్యాపారస్యాపి తుల్యతయా భవితవ్యమ్; యేన క్రియామయక్రత్వనుప్రవేశ ఏషాం స్యాత్; యస్మాత్ కస్మాచ్చిత్ సామాన్యమాత్రాదతిదేశోపలబ్ధేః। ఉపలభ్యతే హి, "స ఏష ఏవ మృత్యుః, య ఏష ఏతస్మిన్ మణ్డలే పురుషః" ఇత్యాదిషు సంహర్తృత్వాది సామాన్యమాత్రాదతిదేశః; న హి తత్ర మణ్డలపురుషస్య మృత్యువత్ తల్లోకాపత్తిః తద్దేశప్రాప్తిరపి భవతి; ఏవమిహాపి మనశ్చిదాదీనాం ఇష్టకచితాగ్నివద్వ్యాపారాతిదేశమాత్రేణ, ఇష్టకచితాగ్నిదేశరూపక్రియామయక్రత్వనుప్రవేశేనాపి న భవితవ్యమ్। అత ఇష్టకచితాగ్నేః స్వక్రతుద్వారేణ యత్ ఫలమ్, తదేవ మనశ్చితాదీనామపి

---

యుండుటచే శ్రుతహానప్రసంగపరిహారార్థము - శ్రుతిలో చెప్పబడిన విద్యామయక్రతువునకు విధిలేదు అని చెప్పుటచే కలుగు దోషమును పరిహరించుటకు విధియనునది చెప్పడియున్నది. అంతేగాక, ఫలముగూడ చెప్పబడియున్నది. "తేషాం ఏకైక ఏవ తావాన్ యావానసౌ పూర్వః" అని అతిదేశముచేయుటచే ఇష్టకచితాగ్నికి ఆ యాగముద్వారా వచ్చు ఫలమే స్వక్రతుద్వారా మనశ్చితాగ్నులకును ఫలమని తెలియుచున్నది. అనగా ఫలమును కోరి విద్యామయక్రతువును అనుష్ఠించినచో వానికి ఫలము లభించును. ఫలమును కోరక దానిని అనుష్ఠించినచో అతడికి మోక్షమే ఫలము. (శ్రుత) 48.

అతిదేశము చేసినందున,- దానివలెనే ఇదియును అని చెప్పియుండుటచే, రెండును సమానమైన కార్యముగలవి అని తెలియుచున్నది. కనుక, క్రియామయక్రత్వనుప్రవేశమునునది ఇష్టకచిదగ్నులకు చెప్పబడినట్లే మనశ్చిదగ్నులకుకూడ క్రియామయక్రత్వనుప్రవేశమే చెప్పబడవలెను అని పూర్వపక్షి చెప్పగా, దానికి పరిహారమును చెప్పుచున్నారు-

**॥సి.సూ.॥ న సామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువన్న హి లోకాపత్తిః ॥ 3-3-49 ॥**

**సూత్రార్థము:-** **న**=(అతిదేశముచే ఇష్టకచిదగ్నివలె, మనశ్చిదాదులుకూడ క్రియామయక్రతువునకు అంగమని తేలుచున్నదనుట) కుదరదు. **సామాన్యాత్ అపి ఉపలబ్ధేః**= (వీర్యవత్తర మగుట అను ఫలములో) తుల్యతచే తగియున్నదిగా నున్నందున, **మృత్యువత్ న హి లోకాపత్తిః**= (స ఏష ఏవ మృత్యుః అను వాక్యమందు అతిదేశముచే) మృత్యువు అనబడు పురుషునికి మృత్యులోకమును పొందుట లేదుగదా!

అతిదేశము చేయబడినందుననే అవాంతరవ్యాపారము, క్రియామయక్రత్వనుప్రవేశము, తుల్యములుగా నుండవలెనను నిర్బంధము లేదు. సామాన్యాదుపలబ్ధేః- ఏదో ఒక విధముగా, సామాన్యమాత్రాత్- రెండు చోట్లకును సామాన్యధర్మమున్నను, అతిదేశమున్నది. దీనికి ఒక ఉదాహరణమును చెప్పుచున్నారు. మృత్యువత్ న హి లోకాపత్తిః- "స ఏవ మృత్యుః య ఏషేతస్మిన్ మణ్డలే పురుషః" అని సంహర్తృత్వరూపసామాన్యము - సామాన్యమైన(common) ధర్మము- అతిదేశము చేయబడియున్నది. అందుచే మండలపురుషుడు మృత్యు లోకములో ఉండవలెను అని చెప్పవలసిన అవసరము లేదు. మృత్యువువలె సంహర్తృత్వము అతడి దేశప్రాప్తియు కావలెనని చెప్పనవసరములేదు. అట్లే ఇక్కడకూడ మనశ్చిదగ్నులకు ఇష్టకచిదగ్నిభావము - తుల్యత్వాతి-

విద్యామయక్రతుద్వారేణ ఫలమితి అతిదేశాదవగమ్యతే ॥ 49 ॥

॥సి.సూ.॥ పరేణ చ శబ్దస్య తాద్విధ్యం భూయస్త్వాత్త్వనుబన్ధః ॥ 3-3-50 ॥

పరేణ బ్రాహ్మణేనాస్యాపి మనశ్చితాద్యభిధాయినః శబ్దస్య తాద్విధ్యం తద్విధత్వం – విద్యామయప్రతిపాదిత్వ మవగమ్యతే, పరేణ హి బ్రాహ్మణేన (అగ్ని-10-5-4) "అయం వావ లోక ఏవాఽగ్నిశ్చితః తస్యాఽప ఏవ పరిశ్రితః" ఇత్యాదినా "స యో హైతదేవం వేద లోకంపృణాం ఏనం భూతమేతత్ సర్వమభిసంపద్యతే" ఇతి పృథక్ఫలా విద్యైవ విధీయతే; తథా వైశ్వానరవిద్యాదౌ చ విద్యైవ విధీయతే। అతోఽగ్నిరహస్యస్య క్రియైకవిషయత్వం నాస్తి। ఏవం తర్హి, విద్యామయాః మనశ్చితాదయో బృహదారణ్యకేఽనుబద్ధవ్యా కిమర్థమిహాఽనుబధ్యంతే? తత్రోచ్యతే – భూయస్త్వాత్త్వనుబన్ధః ఇతి। మనశ్చితాదిషు సంపాదనీయానామగ్న్యఙ్గానాం భూయస్త్వాత్ తత్సంనిధావిహాఽనుబన్ధః కృతః॥ 50 ॥

॥ఇతి పూర్వవికల్పాధికరణమ్॥ 20 ॥

---

దేశముచేతనే ఇష్టకచిదాద్యగ్న్యతిదేశరూపక్రియామయక్రత్వనుప్రవేశముకూడ ఉండవలెనను నిర్బంధము లేదు. కనుక, ఇష్టకచితాగ్నికి స్వక్రతుద్వారా, ఏ ఫలము లభించుచున్నదో, అదే ఫలము మనశ్చిదాద్యగ్నులకు కూడ విద్యామయక్రతువుద్వారా లభించును అని అతిదేశముచే తెలియుచున్నది. (49)

ఈవిధముగా ప్రకరణముకంటెను, బలీయమైన శ్రుత్యాదులతో విద్యామయక్రత్వంగము వెనుక చెప్పబడినది. ఇప్పుడు ప్రకరణముతో విద్యామయత్వము ఉపపాదింపబడుచున్నది.

**॥ సి.సూ. ॥ పరేణ చ శబ్దస్య తాద్విధ్యం భూయస్త్వాదనుబంధః ॥ 3-3-50 ॥**

**సూత్రార్థము:- పరేణ చ=** తరువాతి బ్రాహ్మణముచే, **శబ్దస్య=**(మనశ్చిత్ మొదలైన వాటిని చెప్పునట్టి) శబ్దమునకు, **తాద్విధ్యం=**విద్యామయక్రతువును చెప్పునదిగానుండు లక్షణము (తెలియుచున్నది.) **భూయస్త్వాత్ తు=** (మనశ్చిత్ మొదలైనవాటికి కావలసిన అగ్నియంగములు) అధికముగా నున్నందుననే **అనుబన్ధః=** విద్యామయమైన మనశ్చిత్ మొదలైనవి ఇక్కడ అగ్నిరహస్యములో) చేర్చబడియున్నవి.

పరేణ చ- ముందున్న బ్రాహ్మణమందును, శబ్దస్య- ఈ మనశ్చితాగ్నిశబ్దములకు తాద్విధ్యం- విద్యామయత్వము చెప్పబడియుండుట తెలియుచున్నది. వెనుకటి బ్రాహ్మణములొ చెప్పబడుట చెప్పు చున్నారు. "అయం వావలోక ఏషా అగ్నిచితః తస్యాప ఏవ పరిశ్రితాః' (లోకః - ఈ భూలోకము అగ్నిచితః ఆపః సముద్రం పరిశ్రితాః - పరిస్తరణము అని అర్థము) "స యోహైత దేవం వేద లోకం పృణాం, ఏనం భూతమేతత్ సర్వమభిసంపద్యతే'' అని అగ్నిని ఈవిధముగా తెలుసుకొనినవాడు సమస్తప్రాణులకును శేషి యగునని వేరుఫలమున్న విద్య చెప్పబడియున్నది. అందుచే అగ్నిరహస్యములో క్రియావిషయత్వమును చెప్పుట సరికాదు. అట్లైనచో, విద్యామయమైన మనశ్చితాదులు బృహదారణ్యకమునకు చెందినవై యుండ వలెను, అచ్చట చెప్పక అగ్నిరహస్యములో ఎందుకు చెప్పబడినది అను ఆక్షేపమునకు సమాధానము చెప్పు చున్నారు. భూయస్త్వాత్ అనుబంధః- మనశ్చితాదులకు సంపాదింపవలసిన అగ్న్యంగములు ఇచ్చట అధికముగా చెప్పబడుటచే, వాటిని అగ్నిరహస్యములో అనుసంధానము చేయునప్పుడు మనశ్చితాదులను చేర్చియున్నారు.(50)

పూర్వవికల్పాధికరణము ముగిసెను.



॥శరీరేభావాధికరణమ్॥ 3-3-21 ॥

॥పూ.సూ.॥ ఏక ఆత్మనః శరీరే భావాత్ ॥ 3-3-51॥

సర్వాసు పరవిద్యాసు ఉపాస్య–ఉపాసన–స్వరూపవత్ ఉపాసకస్వరూపస్యాపి జ్ఞాతవ్యత్వముక్తమ్, "త్రయాణామేవ చైవముపన్యాసః ప్రశ్న" (శా.1-4-6) ఇతి; వక్ష్యతి చాస్య ప్రత్యగాత్మనః పరమాత్మాత్మకత్వేనానుసన్ధానమ్, "ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ" (శా.4-1-3) ఇతి ప్రత్యగాత్మనః పరమాత్మకత్వేనానుసంధానం, "ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ" (శా.4-1-3)। కిమయం ప్రత్యగాత్మా జ్ఞాతా కర్తా భోక్తా ఇహాముత్రసంచారక్షమోఽనుసంధేయః, ఉత ప్రజాపతివాక్యోదితాపహత–పాప్మత్వాదిస్వరూపః? కిం యుక్తమ్? జ్ఞాతృత్వాద్యాకారమాత్ర ఇత్యేకే మన్యన్తే; కుతః? అస్యోపాసకస్యాఽఽత్మనః శరీరే భావాత్; ఆత్మనః శరీరే వర్తమానస్య తాదృశమేవ రూపమ్। తావతైవానుసన్ధానేన తత్ఫలసిద్ధ్యుపపత్తేశ్చ; న హి కర్మస్వధికృతానాం స్వర్గాదిఫలార్థినాం జ్ఞాతృత్వాద్యతిరేకేణ, ఫలానుభవదశాయాం యాదృశం రూపం– తాదృశం రూపం సాధనానుష్ఠానదశాయా

---

**॥ శరీరేభావాధికరణము ॥ 3-3-21 ॥**

***సంగతి:-*** వెనుక లింగభూయస్త్వాధికరణములో సమస్తపరవిద్యలయందును పరమాత్మ యగు శ్రీమన్నారాయణుడే ఉపాస్యుడు అని నిర్ణయింపబడియున్నది. దాని తరువాతి అధికరణము ప్రసంగవశాత్తు వచ్చినది. ఈ అధికరణములో అన్ని పరవిద్యలయందును, నారాయణుడు ఉపాస్యుడని చెప్పినట్లు, అన్ని పరవిద్యలలోను, శుద్ధమైన ప్రత్యగాత్మయు ఉపాస్యుడని నిర్ణయము చేయుచున్నారని సంగతి.

**విషయము:-** ప్రత్యగాత్మయొక్క ఉపాసనమును గురించినది. అన్ని పరవిద్యలలోను, ఉపాస్య, ఉపాసనస్వరూపముతోపాటు ఉపాసకస్వరూపముకూడ తెలుసుకొనదగినదే అని "త్రయాణుమేవ చైవం ఉప-న్యాసః ప్రశ్నశ్చ'' (1-4-6) అను సూత్రములో ప్రసాదించియున్నారు. ప్రత్యగాత్మను పరమాత్మత్వేన అనుసంధానము చేయవలెనని నాలుగవ అధ్యాయమందు "ఆత్మేతితూపగచ్ఛన్తి గ్రాహ్యన్తి చ''(4-1-3)అను సూత్రములో ప్రసాదింపబడియున్నది. ఇట్లు వెనుక చెప్పిన సూత్రములు రెండింటినీ ఉపజీవించి ఈ అధికరణము ప్రాప్తమైనదని అర్థము.

భాష్యమందు త్రయాణాం అనుపదమునకు ఉపాయ, ఉపేయ, ఉపేతృపరముగా వ్యాఖ్యానము చేసియున్నారు. వేదాంతసారములోను, వేదాంతదీపములోనుకూడ ఉపాస్య, ఉపాసన, ఉపాసకపరముగా వ్యాఖ్యానము చేసియున్నారు. ఇట్లు మార్పుచేసి చెప్పియుండుటచేతను, అర్థమందు వ్యత్యాసమేమియు లేదను అభిప్రాయములో సర్వాసు పరవిద్యాసు అని ఆరంభించి చెప్పుచున్నారు.

***సంశయము:-*** ఈ ప్రత్యగాత్మను (జ్ఞాత, కర్త), భోక్త ఇచ్చటను, ఊర్ధ్వలోకమునందును సంచరించుటకు -పోయివచ్చుటకు యోగ్యమైన అని అనుసంధించవలెనా? లేక ప్రజాపతివాక్యములో చెప్పబడిన అపహతపాప్మత్వాది స్వరూపునిగా అనుసంధించవలెనా? అని సంశయము.

***సంశయము వచ్చుటకు కారణము:-*** ఇప్పుడున్న సంసారదశలో జ్ఞాతృత్వాదులే యున్నందున వాటినే అనుసంధించవలెనని తోచుచున్నది. తత్క్రతున్యాయముచే ఇచ్చట ఉపాసించినందుకు తగినట్లే ఫలముకూడ లభించునని తెలియుటచే ముక్తదశలోను, బద్ధదశలోను ఉన్న జ్ఞాతృత్వ, కర్తృత్వాదులే ఫలముగ వచ్చును గనుక వాటిని అనుసంధించకూడదని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమో నిశ్చయించ లేనందున సంశయము కలుగుచున్నది.

మనుసంధాతవ్యమ్; తావతైవ సాధనానుష్ఠానతత్ఫలయోః సిద్ధేరతిరిక్తానుసంధానే ప్రయోజనాభావాత్; తదవిశేషాదిహాపి తథైవ । నను చాత్ర "యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి, తథేతః ప్రేత్య భవతి" ఇతి విశేషవచనాదపహతపాప్మత్వాద్యాకార ఏవానుసంధాతవ్యం ఇత్యవగమ్యతే । నైవమ్, "తం యథా యథోపాసతే" ఇత్యుపాస్య విషయత్వాత్ తస్య॥ 51॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే–

॥ సి.సూ.॥ వ్యతిరేకస్తద్భావభావిత్వాన్న తూపలబ్ధివత్ ॥3-3-52 ॥

న త్వేతదస్తి – యత్ జ్ఞాతృత్వాద్యాకార ఏవానుసంధేయ ఇతి । అస్యాఽఽత్మనః సంసారదశాయాః మోక్షదశాయాం

---

॥పూ.సూ.॥ ఏక ఆత్మనః శరీరే భావాత్ ॥ 3-3-51॥

**సూత్రార్థము:-** **ఏకే=** (జీవాత్మ జ్ఞాతృత్వము, కర్తృత్వము, భోక్తృత్వము మొదలైనవాటిని కలిగినదిగనే ఉపాసనములలో అనుసంధింపతగినవని) కొతమంది (భావించుచున్నారు). (ఎందుకనగా,) **ఆత్మనః=** (ఉపాసకునిగా) ఆత్మకు **శరీరేభావాత్=** శరీరములో నుండుట కనబడుచున్నది గనుక.

**పూర్వపక్షము:-** ఏకాత్మనః అను ఈ సూత్రము పూర్వపక్షసూత్రము. ఈ ఉపాసకుని ఆత్మ శరీరమందుండుటచే జ్ఞాతృత్వ, కర్తృత్వ, భోక్తృత్వవిశిష్టునిగా అనుసంధించవలెనని కొందరు భావించుచున్నారు. శరీరమందున్న ప్రత్యగాత్మకు ఇదియే రూపము. ఇట్లు అనుసంధించుటచేతనే ఫలము సిద్ధించును గనుక, భోక్తృత్వాది విశిష్టునిగనే అనుసంధించవలెను. యాగాదికర్మలను అనుష్ఠించువారు స్వర్గాదిఫలమును కోరినవారు. జ్ఞాతృత్వాదులనుకాక, సామాన్యముగా స్వర్గాదిఫలములను అనుభవించు దశలో యాదృశరూపము - ఎట్టి స్వరూపమో, తాదృశరూపం- అటువంటి స్వరూపమును, సాధనానుష్ఠానదశలో అనుసంధింప నవసరము లేదు. అంతవరకేకాక, ఆ దశలోనే సాధనానుష్ఠానఫలములు సిద్ధించుటచే వీటికంటెను అతిరిక్తమైన అనుసంధానములో ప్రయోజనమేమియు లేదని, యాగాదులను చేయునప్పుడు కర్తృత్వ, భోక్తృత్వాదుల కంటె వేరైనవాటిని అనుసంధానమునెట్లు చేయడో, అట్లే ఉపాసనదశలోకూడ జ్ఞాతృత్వాదులనుమాత్రము అనుసంధానము చేసిన చాలును.

"యథాక్రతు రస్మిన్ లోకే పురుషో భవతి ఇతః ప్రేత్య భవతి" అని తత్క్రతున్యాయముచే ఇచ్చట ఏవిధముగా ఉపాసనము చేయునో అట్లే ఫలమును పొందును అని చెప్పియుండుటచే ఇచ్చట సాంసారికమైన కర్తృత్వ, భోక్తృత్వాదుల అనుసంధానము చేయుటచే దానికి తగినట్లుగనే సాంసారికఫలములనే ముక్తదశలో కూడ పొందవలసియుండును. కనుక అపహతపాప్మత్వాదివిశిష్టునిగనే ప్రత్యగాత్మను అనుసంధానము చేయవలెనను ఆక్షేపమునకు సమాధానము- అట్లుచెప్పుట సరికాదు. తత్క్రతున్యాయమును చెప్పుశ్రుతిలో "తం యథా యథా ఉపాసతే" అని ఉపాస్యుడైన పరమాత్మవిషయముగా తత్క్రతున్యాయమును చెప్పియుండుటచే జీవాత్మ ఉపాసనములో జ్ఞాతృత్వాదులను అనుసంధానము చేయుటచే ఎట్టి బాధకమును లేదు.

**సిద్ధాంతము:-**

॥ సి.సూ.॥ వ్యతిరేకస్తద్భావభావిత్వాన్న తూపలబ్ధివత్ ॥3-3-52 ॥

**సూత్రార్థము:-** **నతు=** వెనుక చేసిన పూర్వపక్షవాదము సరికాదు. **వ్యతిరేకః=** (ఈ ఆత్మకు సంసారదశ కంటె మోక్షదశలో అపహతపాప్మత్వమువంటి) భిన్నత్వము (ఏదైతే ఉన్నదో, అది అనుసంధింపదగినది)



యో వ్యతిరేకః సోఽపహతపాప్మత్వాదికోఽనుసంధేయః । అస్య మోక్షదశాయాం యాదృశం రూపం తాదృశరూప ఏవోపాసన వేలాయామాత్మాఽనుసంధేయ ఇత్యర్థః । కుతః? తద్భావభావిత్వాత్ తద్రూపాపత్తేః । "యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి, తథేతః ప్రేత్య భవతి" (ముద్గలో.3), "తం యథాయథోపాసతే, తథైవ భవతి" ఇతి యథోపాసనమేవ హి ప్రాప్తిః, శ్రూయతే । న చ పరస్వరూపమాత్రవిషయమేవేదమితి వక్తుం శక్యతే; ప్రత్యగాత్మనోఽప్యుపాస్యభూతపరబ్రహ్మశరీరతయా ఉపాస్యకోటి-నిక్షిప్తత్వాత్ । అతః ప్రజాపతివాక్యోదితాపహతప్మాత్వాదిగుణకప్రత్యగాత్మశరీరపరమాత్మోపాసనస్య తథారూపమేవ ప్రాప్యమిత్యుక్తం భవతి । అత ఏవ, "ఏవం క్రతుర్హ్వాముం లోకం ప్రేత్యాభిసంభవతి"(అగ్ని-1-10-6) ఇత్యుచ్యతే । తస్మాత్ ప్రత్యగాత్మా ప్రాప్యాకార ఏవానుసన్ధేయః । ఉపలబ్ధివత్ । యథా బ్రహ్మోపలబ్ధిర్విహితా యథావస్థితబ్రహ్మస్వరూపవిషయా, తథా ఆత్మోపలబ్ధిరపి "యథావస్థితాత్మస్వరూపవిషయేత్యర్థః । కర్మసు ఆత్మస్వరూపానుసంధానం న కర్మాఙ్గమ్; (యజు-2-5-5) "యజేత స్వర్గకామః" ఇతి కర్మానుష్ఠానమేవ హి ఫలాయ చోద్యతే । దేహాతిరిక్తజ్ఞాతృత్వాద్యాకారాత్మావగతిః కాలాన్తరభావి ఫలసాధనకర్మాధికారార్థేతి తావన్మాత్రమేవ తత్రాపేక్షితమితి న కిఞ్చిదపహీనమ్॥ 52 ॥

॥ఇతి శరీరేభావాధికరణమ్ ॥ 21 ॥

---

**తద్భావభావిత్వాత్=** ఆ అపహతపాప్మత్వాదిస్వరూపము గలవానిగా (ఫలదశలో) నున్నందున, **ఉపలబ్ధివత్=** (సహజస్వరూపబ్రహ్మోపాసనమునకే అట్టి బ్రహ్మప్రాప్తి శాస్త్రములలో) కనబడుచున్నట్లు.

ఈ ఉపాసకుడైన ప్రత్యగాత్మకు సంసారదశలోనున్న జ్ఞాతృత్వకర్తృత్వాదులు ఉపాసింపవలసిన యవసరము లేదు. సంసారదశకంటెను వేరైన మోక్షదశలో యః వ్యతిరేకః- ఏ అపహతపాప్మత్వాదిగుణ విశిష్టాకారమున్నదో, అదియే ఉపాసనదశలో అనుసంధింపబడవలెను. ఎందులకనగా, తద్భావభావిత్వాత్- అపహతపాప్మత్వాదివిశిష్టాకారమును పొందబోవుటచే అట్టి ఆకారవిశిష్టునిగనే అనుసంధానము సంగతమగు చున్నది. "యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి, యథా ఉపాసతే, తథైవ భవతి" అని ఉపాసించినందుకు తగినట్లు ప్రాప్తి చెప్పబడియున్నది.

అయ్యా! పరమపురుషమాత్ర ఉపాసనమునుగురించినది తత్క్రతున్యాయము అని మీరు చెప్పుట యుక్తము కాదు. ప్రత్యగాత్మ ఉపాస్యుడైన పరమాత్మకు శరీరముగనుక, ప్రత్యగాత్మ ఉపాస్యకోటియందు- ఉపాస్యమందు చేరినవాడగుచున్నాడు. అనగా, యథోపాసనఫలశ్రుతి విశేష్య(బ్రహ్మ)మాత్రవిషయముకాదు, విశిష్టవిషయమని అర్థము. అందుచే ప్రజాపతివాక్యమందు చెప్పబడిన అపహతపాప్మత్వాదిగుణకుడైన ప్రత్యగాత్మశరీరక పరమాత్మ ఉపాసనమునకు తథారూపమేవ ప్రాప్యం- దీనివంటిదే ప్రాప్యము (ఫలము లభించును) అని చెప్పినట్లైనది. అందుచేతనే "యథాక్రతురముం లోకం ప్రేత్య అభిసంభవతి" అని చెప్పబడు చున్నది. కనుకనే ప్రత్యగాత్మ పొందబోవు ఆకారమునే అనుసంధానము చేయవలెను. ఉపలబ్ధివత్- అనగా, బ్రహ్మోపలబ్ధి యనునది మథావస్థితమైన బ్రహ్మస్వరూపవిషయముగా నుండవలెనని విధించియుండుటవలె ఆత్మోపలబ్ధియు, యథావస్థిత ఆత్మవిషయముగనే యుండవలెనని అర్థము.

యాగాదులలో ఆత్మస్వరూపానుసంధానము చేయనవసరము లేదు. "యజతే స్వర్గకామః" అని ఫలముకొరకే విధింపబడియున్నది. అచ్చట దేహాతిరిక్త ఆత్మ ఒకటియున్నదని దానికి జ్ఞాతృత్వాదులు కలవనియు( ఆ ఆత్మ కాలాంతరమందు కలుగబోవు ఫలసాధనమునకు అధికారి అనియు) తెలుసుకొనవలెను. కనుక కఞ్చిదపహీనం- దానిచే ఎట్టి లోటును లేదు. 52.

॥ శరీరేభావాధికరణము ముగిసినది ॥

## అఙ్గావబద్ధాధికరణమ్॥ 3-3-22॥

### ॥ సి.సూ.॥అఙ్గావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదమ్ ॥ 3-3-53 ॥

(346) "ఓమిత్యేతదక్షరముద్గీథ ముపాసీత,"(ఛాం.1-1-1), "లోకేషు పఞ్చవిధం సామోపాసీత"(ఛాం.2-2-1), "ఉక్థముక్థమితి వై ప్రజా వదన్తి తదిదమేవోక్తం ఇయమేవ పృథివీ"(ఐ.ఆ.2-1-2), "అయం వావ లోకే ఏషోऽగ్నిశ్చిత"ః (అగ్ని.10-5-6) ఇత్యేవమాద్యాః క్రత్వఙ్గాశ్రయా ఉపాసనా భవన్తి; తాః కిం యాసు శాఖాసు శ్రూయన్తే, తాస్వేవ నియతాః, ఉత సర్వాసు శాఖాసూద్గీథాదిషు సంబధ్యన్తే ఇతి విచారః। సర్వవేదాన్తప్రత్యయత్వే స్థితేऽపి, ప్రతివేదం స్వరభేదాదుద్గీథాదయో భిద్యన్త ఇతి తత్రతత్ర వ్యవతిష్ఠేరన్ ఇతి యుక్తా శఙ్కా। కిం యుక్తమ్? వ్యవతిష్ఠేరన్నితి। కుతః? "ఉద్గీథముపాసీత" ఇతి

---

## ॥ అంగావబద్ధాధికరణము -3-3-22 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో ఎక్కడెక్కడ బ్రహ్మము ఉపాసింపబడుచున్నదో అక్కడక్కడ అన్నింటికంటె శుద్ధజీవునియు ఉపాసింపవలెనని నిర్ణయింపబడినది. అదేవిధముగా, ఏయే శాఖలలో ఉద్గీథము అధ్యయనము చేయబడినదో ఆయాస్థలములలో అన్నింటిలోను ఉద్గీథోపాసనము చేయవలెనని నిర్ణయించుటకు ఈ అధికరణము ఏర్పడినది.

**విషయము:-** ***ఓమిత్యేతదక్షరముద్గీథ ముపాసీత, లోకేషు పఞ్చవిధం సామ ఉపాసీత, ఉక్థముక్థమితి వై ప్రజా వదన్తి తదిదమేవోక్తం ఇయమేవ పృథ్వీ, అయం వావ లోకే ఏషోऽగ్నిశ్చితః*** ఇత్యాది క్రత్వంగాశ్రయమైన ఉపాసనములు.

**సంశయము:-** ఉద్గీథోపాసనములు ప్రతిశాఖలోను ఉన్నవాటిని ఆయాశాఖలలోమాత్రము ఉపాసనము చేయవలెనను నియమము చెప్పవలెనా లేక అన్ని శాఖలలోను ఉపాసించవలెనా అని చెప్పవచ్చునా?

**సంశయము వచ్చుటకు కారణము:-** ఉద్గీథశబ్దము ఉద్గీథసామాన్యమును చెప్పుచున్నదన్నచో అన్ని చోట్లను ఉద్గీథోపాసనము చేయవలెనని తోచుచున్నది. ప్రతిశాఖలోను ఒక్కొక్క విధమైన స్వరమున్నందున స్వరభేదముచే ఉద్గీథాదులు వచ్చుటచే ఆయాశాఖలలో చెప్పబడిన స్థలములలో మాత్రము ఉద్గీథోపాసనము చేయవలెననియు తోచుచున్నది. ఇందు ఏ పక్షము యుక్తియుక్తమో తెలియక సంశయము వచ్చుచున్నది.

స్వామీ! కర్మలును ఉపాసనములును సర్వశాఖాప్రత్యయన్యాయముచే అన్ని స్థలములలోను ఒకటిగనే అనుష్ఠింపబడవలెనని తెలియుచున్నదిగదా! అందుచే ఉద్గీథాదులు అన్నిచోట్లను ఒకటేగనుక, అన్నిచోట్లను అనుష్ఠింపబడు ఉద్గీథమును అనుసరించి ఉపాసనము ఒకేవిధముగా ప్రాప్తమైయున్నది. కనుక దీనికొరకు ఈ అధికరణము ఆరంభించవలసిన అవసరము లేదు.

అయ్యా! దీనికి సమాధానమును చెప్పుదుము వినుడు- సర్వశాఖాప్రత్యయన్యాయమున్నను ఉద్గీథాదుల స్వరభేదముచే ప్రతి ఉద్గీథవ్యక్తియు వేరగును గనుక, ఆయా స్వరవిశేషవిశిష్టవ్యక్తివిషయమైన ఉపాసనములా లేక సర్వోద్గీథవ్యక్తివిషయములా అని సంశయము కలుగుటచే ఈ అధికరణము ఆరంభించబడుట సఫలమే, యుక్తమే యగును.

### ॥ సి.సూ.॥ అఙ్గావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదమ్ ॥ 3-3-53 ॥

**సూత్రార్థము:-** **అఙ్గావబద్ధాః తు** = కర్మకు అంగమైన ఉద్గీథమును గురించిన ఉపాసనములు,



సామాన్యేనోద్గీథసంబంధితయా శ్రుతాయాః తస్యామేవ శాఖాయాం స్వరవిశేషయుక్తస్యోద్గీథవిశేషస్య సంనిధానాత్ తస్మిన్నేవ విశేషే పర్యవసానం యుక్తమితి। ఏవమాద్యాస్తాస్వేవ శాఖాసు వ్యవతిష్ఠేరన్నితి ॥ ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- అఙ్గావబద్ధాస్తు- ఇతి। తుశబ్దః పక్షం వ్యావర్తయతి। న హ్యుద్గీథాద్యఙ్గావబుద్ధా ఉపాసనాః తాస్వేవ శాఖాసు వ్యవతిష్ఠేరన్; అపితు ప్రతివేదం సంబధ్యేరన్; సర్వాసు శాఖాస్విత్యర్థః। హిశబ్దో హేతౌ। యస్మాత్ శ్రుత్యైవ ఉద్గీథాద్యఙ్గమాత్రావబద్ధాః - తస్మాత్ యత్రోద్గీథాదయః, తత్ర సర్వత్ర సంబధ్యేరన్। యద్యపి, స్వరభేదేనోద్గీథవ్యక్తయో భిద్యన్తే - తథాపి సామాన్యేనోద్గీథశ్రుత్యా సర్వా వ్యక్తయః సన్నిహితా ఇతి న క్వచిద్వ్యవస్థాయాం ప్రమాణమస్తి। సర్వశాఖాప్రత్యయన్యాయేన చ సర్వాసు శాఖాసు క్రతురేకః। అతః

---

**శాఖాసు=** ఆయా శాఖలలో, **న=**స్థిరమైనవి గావు, **ప్రతివేదం=** అని శాఖలలోను (అన్వయించుచున్నవి) **హి=** ఎందుకనగా, (అన్ని శాఖలలోను ఉద్గీథజాతికి చెందిన అన్నియు సంబంధించి యుండుటచే).

**పూర్వపక్షము:-** ఆయాస్థలములలో చెప్పబడిన ఉపాసనములు ఆయాస్థలములలోమాత్రమే అనుష్ఠింపబడవలెను. ఎందుకనగా, ఉద్గీథముపాసీత అని సామాన్యముగా ఉద్గీథసంబంధిగా చెప్పబడినను, ఏశాఖలో చెప్పబడియున్నదో, ఆ శాఖలోని స్వరవిశేషముతో కూడిన ఉద్గీథసన్నిధిలో అనుష్ఠింపబడినందున ఆ ఉద్గీథవిషయమందుమాత్రమే ఉద్గీథోపాసనమును అనుష్ఠించుటయే యుక్తమగును. అనగా, లోకములో 'గాం ఆనయ' -ఆవును తీసుకొని రమ్ము అని ఒక పెద్దమనిషి సామాన్యముగా చెప్పినచో, లోకములోనున్న పశువులనన్నింటిని తీసుకొనిరారుగదా! దగ్గరగానున్న ఆవునిమాత్రమే తీసుకొనివచ్చును! అదేవిధముగా, సన్నిహితమైన విశేషవ్యక్తివిషయముగ గ్రహించుటవలె ఇచ్చటకూడ, సన్నిహితమైన ఉద్గీథవ్యక్తివిషయముగనే గ్రహించవలెను. కనుక, ఉద్గీథోపాసనములు ఏయే స్థలములలో చెప్పబడియున్నవో, ఆయా ఉద్గీథాది విషయములుగనే గ్రహించవలెనను నియమమును చెప్పవలెను.

**సిద్ధాంతము:-** యాగాంగమైన విషయముగా ఉపాసనములు ఎచ్చటెచ్చట చెప్పబడియున్నవో, ఆయా శాఖలలోమాత్రమే ఉపాసనమును చేయవలెను అను వ్యవస్థ సరికాదు. అయితే అన్నిశాఖలయందును ప్రతివేదం-సంబంధించుచున్నవి, సూత్రములోనున్న హి శబ్దము దీనికి కారణమును చూపుచున్నది. ఎందుచేత శ్రుతియే ఉద్గీథోపాసనమును చెప్పినదో, అందుచేతనే ఆయాస్థలములలో మాత్రముకాక ఉద్గీథోపాసములు చేయవలెను.

స్వామీ! స్వరభేదముచే ఉద్గీథవ్యక్తులు వేరువేరగుచున్నవని చెప్పి దానికి "గామానయ" అను పదములను ఉదాహరణముగా చూపియున్నానుగదా!

అయ్యా! అట్లు చెప్పుట కుదరదని చెప్పుచున్నాను వినుడు - గామానయ అనునప్పుడు సామాన్యముగా గోవ్యక్తులన్నింటిని చెప్పినను, గోవ్యక్తులన్నింటిని తోలుకొని వచ్చుట సాధ్యము కాదుగనుక, సన్నిహితమైన గోవ్యక్తిమాత్రము అచ్చట వివక్షితమగుచున్నది. ప్రకృతమున ఉద్గీథశబ్దమునకు యత్కిఞ్చిదుద్గీథమాత్ర విషయముగా సంకోచించుటలో ప్రమాణమేమియు లేనందున ఉద్గీథశబ్దము - ఉద్గీథసామాన్యమును చెప్పునదిగనే గ్రహించవలెను. సన్నిహితత్వమేవ - సమీపములో చెప్పబడియుండుటయే వ్యక్తివిశేషమును చెప్పునదిగా సంకోచించుటకు ప్రమాణమగునని భావించవలదు. సన్నిహితత్వము అనునది ప్రకరణమందు చెప్పబడియుండుటవలె స్వబుద్ధిస్థత్వమును గ్రహించవలెను. అదేమనగా, సమస్తమైన ఉద్గీథవ్యక్తులును తన మనస్సులో - తన బుద్ధిలో కలిగియుండుటచే అన్ని ఉద్గీథవ్యక్తులును సన్నిహితములుగనే తోచుటచే

సర్వాసు శాఖాసు ఏకస్య క్రతోః సంనిధానాత్ క్రత్వఙ్గభూతోద్గీథాదయోఽపి సంనిహితా ఇతి నైకస్య సంనిధివిశేషోఽస్తీతి న వ్యవస్థా ॥ 53 ॥

॥సి.సూ.॥ మంత్రాదివద్వాఽవిరోధః ॥ 3-3-54 ॥

వాశబ్దశ్చార్థే । ఆదిశబ్దేన జాతిగుణసాంఖ్యాసాదృశ్యక్రమద్రవ్యకర్మాణి గృహ్యన్తే । యథా మన్త్రాదీనాం ఏకైకశాఖాస్వామ్నాతానామపి శేషిణః క్రతోః సర్వశాఖాస్వేకత్వేన యథాయథం శ్రుత్యాదిభిః సర్వాసు శాఖాసు వినియోగో న విరుధ్యతే, తద్వదిహాప్యవిరోధః ॥ 54 ॥

॥ఇతి అఙ్గావబద్ధాధికరణమ్॥ 22 ॥

---

సమస్తమైన ఉద్గీథములను గ్రహించుటలో ఎట్టి బాధకమును లేదు. పైగా, సర్వశాఖాప్రత్యయన్యాయముచే అన్నిస్థలములలోను అంగియైన యాగము ఒకటిగనే యున్నది. అన్నిశాఖలయందును క్రతువు ఒక్కటిగా ఉండుటచేతనే ఆ క్రతువుయొక్క సన్నిధిలో క్రతువునకు అంగముగా చెప్పబడిన ఉద్గీథాదులు సంనిహితములై యుండుటచే ఒక్కదానికే సన్నిధివిశేషమున్నట్లు వ్యవస్థను చెప్పకూడదు. 53.

ప్రకరణామ్నాతానాం - చెప్పబడినదానినే కారణముగా గ్రహించి వేరొకస్థానముతో సంబంధము లేదని చెప్పినచో, యాగములలో చెప్పబడు మంత్రములకుకూడ శాఖాంతరములలో సంబంధములేనట్లుగనే చెప్పవలసి వచ్చునను అతిప్రసంగము వచ్చును.

॥సి.సూ.॥ మంత్రాదివద్వా అవిరోధః ॥ 3-3-54 ॥

**సూత్రార్థము:-** ***మన్త్రాదివత్ వా***=(ఒక్కొక్కశాకయందును, ఒకే కర్మకు అంగముగా చెప్పబడిన) మంత్రము మొదలైనవి (అన్ని శాఖలలోను ఉన్న ఆ కర్మమునకు అంగమగుట)వలె, ***అవిరోధః***=(అచ్చటకూడ) విరోధము లేదు.

సూత్రమందున్న వా శబ్దమునకు చశబ్దముయొక్క అర్థమును గ్రహించవలెను. మన్త్రాది అను పదములో నున్న ఆదిశబ్దము గుణ, సంఖ్యా, సాదృశ్య, క్రమ, ద్రవ్యకర్మములను చేర్చుకొని చెప్పవలెను. మంత్రాదులు ప్రతిశాఖయందును చెప్పబడియున్నను, శేషియైన అనగా అంగియైన యాగము సర్వశాఖాప్రత్యయన్యాయముచే ఒకటేగనుక అక్కడక్కడ చెప్పబడినమంత్రాదులు శ్రుతులలో విధింపబడినట్లు అన్ని శాఖలందును వినియోగపడుట - అనగా ఉపయోగపడుటకు ఎట్టి విరోధమును లేదు. అనగా, శాఖాంతరములో చెప్పబడిన "అగ్నేర్వేర్హోత్రం వేః" అను మంత్రమునకు శాఖాంతరములో చెప్పబడిన యాగమందు పరిగ్రహము చెప్పబడుట చూచుచున్నాము. బహ్వృచరులచే చెప్పబడిన "యో జాత ఏవ ప్రథమో మనస్వాన్" సూక్తము "అధ్వర్యవే సజనీయం చస్యమ్" అని వినియోగము చెప్పబడుట చూచుచున్నాము. "అజో అగ్నీషోమీయః" అని ఉపదేశింప బడిన జాతి, అది చెప్పబడని శాఖాంతరములో "ఛాగస్యవపాయామేదసో అనుబ్రూహి" అని చెప్పి యుండుట ఎత్తుకొనుచున్నాము. ఈవిధముగనే గుణాదుల వినియోగమునుకూడ గమనించవలెను. 54

॥ అంగావబద్ధాధికరణము ముగిసినది. ॥



॥ భూమజ్యాయస్త్వాధికరణమ్ ॥ 3-3-23 ॥

॥ పూ.సూ.॥ భూమ్నః క్రతువజ్జ్యాయస్త్వం తథా హి దర్శయతి ॥ 3-3-55 ॥

"ప్రాచీనశాల ఔపమన్యవః" (ఛాం.5-11-1)ఇత్యారభ్య వైశ్వానరవిద్యా ఆమ్నాతా । తత్ర వైశ్వానరః పరమాత్మా త్రైలోక్యశరీర ఉపాస్యః శ్రుతః స్వర్లోకాదిత్యవాయ్వాకాశాప్పృథివ్యవయవః ॥ తత్ర చ ద్యౌర్మూర్ధా, ఆదిత్యశ్చక్షుః వాయుః ప్రాణఃఆకాశః సన్దేహః- మధ్యాకాశ ఇత్యర్థః, ఆపో వస్తిః, పృథివి పాదౌ-ఇత్యవయవవిశేషాః॥ తత్ర సంశయః- కిమస్య త్రైలోక్యశరీరస్య వ్యస్తస్యోపాసనం కర్తవ్యం, ఉత వ్యస్తస్య సమస్తస్యైవేతి । కిం యుక్తమ్?

వ్యస్తస్యేతి- కుతః? ఉపక్రమే వ్యస్తోపాసనోపదేశాత్ । తథాహ్యుపదిశ్యతే - ఔపమన్యవాదయః కిలోద్దాలకషష్ఠాః

---

॥ భూమజ్యాయస్త్వాధికరణము॥ 3-3-23 ॥

***సంగతి:-*** వెనుకటి అధికరణములో ఉద్గీథముయొక్క ఉపాసనమునుగురించి చెప్పబడినది. అందు సామవేదముయొక్క అవయవభూతమైన ఉద్గీథాదుల ఉపాసనమునుగురించి చెప్పబడినది. అందులో సామావయవభూతమైన ఉద్గీథాదుల ఉపాసనము సమస్తముగను, వ్యస్తముగను చేయవచ్చునని శ్రుతిసిద్ధము. అదేవిధముగా, వైశ్వానరవిద్యలోకూడ వ్యస్తముగను, సమస్తముగను ఉపాసనము చెప్పబడియున్నందున వ్యస్తముగా ఉపాసనము చేయవలెనా? లేక వ్యస్తముగను, సమస్తముగను (రెండువిధములుగను) వైశ్వానరోపాసనము చేయవలెనా? అను సందేహమును నివర్తింపచేయుటకు ఈ యధికరణము ప్రాప్తమైనది.

**విషయము:-** వైశ్వానరవిద్యను గురించినది. ఛాందోగ్యములో "ప్రాచీనశాల ఔపమన్యః" అని ఆరంభించి వైశ్వానరవిద్య చెప్పబడినది. అందు వైశ్వానరశబ్దముచేత చెప్పబడు పరమాత్మను త్రైలోక్యశరీరునిగా ఉపాసింపవలెనని చెప్పబడియున్నది. వైశ్వానరునికి స్వర్గలోకము, ఆదిత్యుడు, వాయు, ఆకాశము, అప్, పృథివి అవయవములుగా చెప్పబడియున్నది. వాటిలో ద్యులోకము మూర్ధా- శిరస్సు, వాయువు ప్రాణము - ఊపిరి, ఆకాశము సందేహము- మధ్యాకాశము నడుము, అప్- వస్తి-మూత్రము, పృథివి-పాదములు అని త్రైలోక్యశరీరకునిగా - అనగా మూడులోకములను శరీరముగా గలవానిగా, వైశ్వానరపరమాత్మను ఉపాసించ వలెనని వైశ్వానరవిద్య చెప్పుచున్నది.

**సంశయము:-** త్రైలోక్యశరీరమును వ్యస్తముగా ఉపాసనము చేయవలెనా? లేక సమస్తము చేరియున్న సమస్తముగను, వ్యస్తముగను- వేరువేరుగను, రెండువిధములుగను ఉపాసనము చేయవలెనా? లేక సమస్తముగానున్నదిగనే ఉపాసించవలెనా?

**సంశయమువచ్చుటకు కారణము:-** వ్యస్తోపాసనమునకు వేరుగా ఫలము చెప్పబడియున్నందున వ్యస్తోపాసనమునే చేయవలెనని తోచుచున్నది. సమస్తోపాసనమునకును ఫలము చెప్పబడియున్నందున సమస్తోపాసనమును- సమస్తావయవములును చేరియున్న వైశ్వానరుని ఉపాసించవలెననియు కనబడుచున్నది. వేరువేరుగా ఉపాసించినచో మూర్ధాదేవ్యపదిష్యత్ అని బాధకము చెప్పబడియున్నందున చేర్చియే ఉపాసనము చేయవలయుననియు తోచుచున్నది. వీటిలో యుక్తిమంతమైన పక్షమేది? అని నిశ్చయింపలేనందున సందేహము కలుగుచున్నది.

కేకయమశ్వపతిముపసద్య, "ఆత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి, తమేవ నో బ్రూహి"ఇతి పప్రచ్ఛుః। స చ తేభ్యః ప్రత్యేకం స్వోపాస్యాన్ ద్యుప్రభృతీన్ ఉక్తవద్భ్యో మూర్ధాదిషు వ్యరతేషు ఉపాసనం తత్ర తత్ర ఫలం చోక్తవాన్, "అత్త్యన్నమ్, పశ్యతి ప్రియం, భవత్యస్య బ్రహ్మవర్చసం కులే , య ఏతమేవ మాత్మానం వైశ్వానరముపాస్తే; మూర్ధా త్వేష ఆత్మన" ఇతి। "ఏష వై సుతేజా ఆత్మా వైశ్వానరః" ఇత్యాదినా తేషుతేషూపాసనేషు ఉపాస్యస్య వైశ్వానరత్వం చాహ। అతో వ్యస్తస్యైవోపాసనం కర్తవ్యమ్। పరత్ర "యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే" ఇతి, ద్యుప్రభృతిప్రదేశావచ్ఛిన్న-మాత్రే వైశ్వానరే ఉక్తస్య మూర్ధాద్యుపాసనస్య సమాసేనోపసంహారః ఇత్యవగన్తవ్యమ్।

అపర ఆహ– ఏవమేవ సమస్తస్యాప్యుపాసనం కార్యమితి; పృథక్ఫలనిర్దేశాత్ "వస్త్వేతమేవం ప్రాదేశమాత్ర మభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే, స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషుసర్వేష్వాత్మస్వన్నమితి" ఇతి। న చైతావతా

## ॥ పూ.సూ.॥ భూమ్నః - క్రతువజ్జ్యాయస్త్వం తథా హి దర్శయతి ॥ 3-3-55 ॥

**సూత్రార్థము:-** **భూమ్నః=** అన్ని అవయవములతోనున్న వైశ్వానరోపాసనమునకే, **జ్యాయస్త్వం=** ప్రామాణికత్వము, **క్రతువత్=** ద్వాదశకపాలయాగముయొక్క ఒకభాగమే అష్టాకపాలవాక్యములో అనువదింపబడినట్లుగా (పూర్ణవైశ్వానరుల ఒక భాగమైన అవయవములగురించిన ఉపాసనలు, వాటికి ఫలములును చెప్పబడుచున్నవి). ***తథా హి దర్శయతి=*** (అవయవముల ఉపాసనమును నిందించు) వేదవాక్యము కూడ దీనినే చూపుచున్నది.

**పూర్వపక్షము:** వ్యస్తోపాసనమే చేయవలెను. ఎందులకనగా, ఔపమన్యులు మొదలగు 5గురు మహర్షులును, 6వ మహర్షి ఉద్దాలకులును కలసి కేకయుడైన అశ్వపతిఅను రాజువద్దకు వెళ్లి మీరు ఉపాసించుచున్న వైశ్వానరవిద్యను మాకు ఉపదేశించవలెనని ప్రార్థించిరి. దానికి రాజు "మీరు ఉపాసించుచున్న విద్య యేదియో చెప్పుడని కోరెను. ఆ మహర్షులలో నొకరు ద్యులోకమును ఉపాసించుచున్నట్లు చెప్పగా, అది వైశ్వానర పరమాత్మకు ఉత్తమాంగమైన శిరస్సని ఆ రాజు చెప్పి ఆ వ్యస్తోపాసనమునకు ఫలమునుకూడ చెప్పెను. అనగా, "అత్త్యన్నం పశ్యతి, ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే, య ఏతమేవం ఆత్మానం వైశ్వానరం ఉపాస్తే మూర్ధా త ఏష ఆత్మనః" అని చెప్పెను. ఆయా ఉపాసనములలో ఉపాస్యుడు వైశ్వానరుడేనని చెప్పిరి. కనుక వ్యస్తోపాసనమే చేయవలెను. "యస్త్వేతమేవం ప్రాదేశమాత్రం అభివిమానం ఆత్మానం వైశ్వానరం ఉపాస్తే।" అని ద్యుప్రభృతిప్రదేశావచ్ఛిన్నమాత్రము వైశ్వానరునికి చెప్పబడినట్లు మూర్ధాద్యుపాసనమునకు సమాసేన ఉపసంహారము - చేర్చి చేయవలెనని తెలియవలెను. వేరొకరు - వ్యస్తోపాసనము చేయునట్లుగ సమస్తోపాసనమును- అన్నింటిని చేర్చి కూడ ఉపాసనము చేయవలెను అనుచున్నారు. ఎందుకనగా, వ్యస్తోపాసనమునకు వలె సమస్తోపాసనమునకు కూడ, వేరుగా ఫలమును చెప్పియుండుటను చూడుడు. అనగా, 'ప్రదేశమాత్రం అభివిమానం ఆత్మానం వైశ్వానరముపాస్తే స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మసు అన్నమత్తి' ఇట్లు ఉపాసనము చేయువాడు సర్వలోకములలోను, సర్వాత్మలయందును ఉన్న పరమాత్మయైన అన్నమును భుజించుచున్నాడు' అని ఫలము చెప్పబడినది.

అయ్యా! అట్లైనచో, వ్యస్తోపాసనమును వేరుగను, సమస్తోపాసనమును వేరుగను చెప్పుటచే మహావాక్యభేదము అను దోషము రాదా? అన్నచో, అనేకార్థప్రతిపాదనే - చెప్పినను వాక్యభేదము రాదనుటకు



వాక్యభేదః, యథా - భూమవిద్యోపక్రమే నామాద్యుపాసనం తత్తత్ఫలఞ్చాభిధాయ "ఏష తు వా అతివదతి యః సత్యేనాతివదతి" (ఛాం.7-16)ఇత్యాదినా భూమవిద్యాముపదిశ్య, "స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి" ఇతి తత్ఫలంచ వ్యపదిశతి; తత్ర - భూమవిద్యాపరత్వేఽపి వాక్యస్య నామాద్యవాన్తరోపాసనం తత్తత్ఫలం చాఙ్గీక్రియతే - తథా ఇహాపీతి–

ఏవం ప్రాప్తేఽభిధీయతే– భూమ్నో జ్యాయస్త్వమితి। భూమ్నః– విపులస్య– సమస్తస్యైవ జ్యాయస్త్వం ప్రామాణికత్వమిత్యర్థః; ఏకవాక్యత్వావగతేః । తథా హి, "ప్రాచీనశాల ఔపమన్యవః" ఇత్యుపక్రమ్య, "ఉద్దాలకో హ వై భగవన్తోఽయమారుణిః సంప్రతీమమాత్మానం వైశ్వానరమధ్యేతి, తం హన్తాభ్యాగచ్ఛామ" ఇతి వైశ్వానరాత్మబుభుత్సయా ఔపమన్యవాదయః పఞ్చమహర్షయః తముద్దాలకముపేత్య, తత్ర వైశ్వానరాత్మవేదనమలభమానాః తేన చ సహాశ్వపతిం కేకయం వైశ్వానరాత్మ-వేదినముపసంగమ్య "ఆత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి, తమేవ నో బ్రూహి" ఇతి పృష్ట్వా, తత్సకాశాత్ పరమాత్మానం వైశ్వానరం స్వర్లోకాదిపృథివ్యన్తశరీరముపాస్య మవగమ్య తత్ఫలం చ సర్వలోకసర్వభూత– సర్వాత్మగతాన్నభూతబ్రహ్మానుభవ

ఉదాహరణమును చూపుచున్నారు. అనగా, వైశ్వానరవిద్య రెండువిధములైన ఉపాసనములను చెప్పుచున్నట్లు అగునుగదా అని ఆక్షేపముయొక్క తాత్పర్యము. దోషము రాదని సమాధానము చెప్పుచున్నారు. అనగా భూమ-విద్యారంభమున నామాద్యుపాసనములను, వాటి ఫలములను చెప్పి, "ఏష తు వా అతివదతి యః సత్యేనాతివదతి" అనుటచేత భూమవిద్యను ఉపదేశించినతరువాత "స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి" (భూమవిద్యను ఉపాసించినవాడు అకర్మవశ్యుడగును. అన్నిలోకములలోను స్వేచ్ఛగా సంచరించగల వాడగును) అని దానికి భూమవిద్యయొక్క ఫలముకూడ చెప్పబడినది. అచ్చట భూమవిద్యాపరముగా ఆ విద్య చెప్పబడియున్నను, భూమవిద్యావాక్యములు నామాద్యవాన్తరోపాసనమును, దాని ఫలమును చెప్పియుండుటను అంగీకరించుటవలె ఇచ్చటకూడ, వైశ్వానరవిద్యయందును వ్యస్త-సమస్త ఉపాసనములను, వాటి ఫలములను ఎత్తుకొనుటచే వాక్యభేదము రాదు. అనగా, వ్యస్తోపాసనఫలమును అవాంతరఫలముగా గ్రహించుచున్నారని తాత్పర్యము. అనగా, సమస్తోపాసనము ప్రధానము, వ్యస్తోపాసనము ప్రాసంగికము అని తాత్పర్యము.

**సిద్ధాంతము:-** భూమ్నః జ్యాయస్త్వమితి - భూమ్నః విపులస్య- సమస్త ఉపాసనమునకు జ్యాయస్త్వము - శ్రైష్ఠ్యము- ప్రామాణికత్వము అని అర్థము. దానిచే ప్రగ్రహం- అన్నింటికిని ఏకవాక్యత్వము తోచుటచే దీనిని వివరించి చెప్పుచున్నాము - ఔపమన్యులు మొదలగువారు వైశ్వానరాత్మను పూర్తిగా తెలియనివారై ఉద్దాలకులవద్దకు పోయిరి. వారును దానినిగురించిన నిశ్చయజ్ఞానము లేనివారై వారితోకలసి వైశ్వానరవిద్యను ఉపాసించు అశ్వపతివద్దకు వెళ్ళి మీరు ఉపాసించుచున్న వైశ్వానరవిద్యను మాకు ఉపదేశించవలెనని కోరిరి. ఆ తరువాత అశ్వపతి అనువారు వైశ్వానరవిద్యను వారికి ఉపదేశించిరి. అనగా, ద్యులోకము మొదలు పృథివి వరకును ఉన్న శరీరముగలవానిగా త్రైలోక్యశరీరకునిగా ఉపాస్యమని చెప్పినారు. దానికి ఫలముగా, సర్వలోక, సర్వభూత సర్వాత్మకత- సమస్తమైన ఆత్మలయందును ఉన్నట్టి బ్రహ్మానుభవమును ఫలముగా చెప్పిరని ముగించినందున సమస్తవిశిష్టమునకు ఏకవాక్యత్వము తెలియుచున్నది. ఇట్లు ఏకవాక్యమును తెలుసుకొనినంతలో అవయవవిశేషములను ఉపాసింపవలెనని - వ్యస్తోపాసనమును చెప్పిన వచనములును, ఫలనిర్దేశము సమస్తోపాసనముయొక్క ఏకదేశానువాదమాత్రమని నిశ్చయింపవలెను.

"క్రతువత్ వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేత్ పుత్రో జాతే" అని విహితమైన ద్వాదశకపాలయాగమందు

మవగతవన్త ఇత్యుపసంహారతో వాక్యస్యైకత్వమవగమ్యతే। ఏవమేకవాక్యత్వేఽవగతే సతి అవయవవిశేషేషూపాస్తివచనం ఫలనిర్దేశశ్చ సమస్తోపాసనైకదేశానువాదమాత్రమితి నిశ్చీయతే। క్రతువత్ - యథా "వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేత్ పుత్రే జాతే" ఇతి విహితస్యైవ క్రతోరేకదేశాః, "యదష్టాకపాలో భవతి" ఇత్యాదిభిరనూద్యన్తే। తథా సమస్తోపాసనమేవ న్యాయ్యమ్, న వ్యస్తోపాసనమ్; తథా హి దర్శయతీయం శ్రుతిః వ్యస్తోపాసనే అనర్థం బ్రువతీ, "మూర్ధా తే వ్యపతిష్యత్ యన్మాం నాగమిష్యః" ఇతి, "అన్ధోఽభవిష్యో యన్మాం నాగమిష్యః" ఇత్యాదికా। అత ఇదమప్యపాస్తం, యత్ నామాద్యుపాసనసామ్యముక్తమ్। తత్ర హి నామాద్యుపాసనేష్వనర్థో న శ్రుతః; నామాద్యుపాసనేభ్యో భూమోపాసనస్యాతిశయితఫలత్వం శ్రుతమ్, "ఏష తు వా అతివదతి యః సత్యేనాతివదతి" ఇతి। తత ఏవ తత్ర భూమవిద్యాపరత్వేఽపి వాక్యస్య నామాద్యుపాసనానాం సఫలానాం వివక్షితత్వమ్; అన్యథా అతిశయితఫలత్వనిమిత్తాతివాదేన భూమవిద్యాస్తుత్యనుపపత్తేః। అతః సమస్తోపాసనమేవ న్యాయ్యమ్॥ 55 ॥

॥ ఇతి భూమజ్యాయస్త్వాధికరణమ్॥ 23 ॥

## ॥ శబ్దాదిభేదాధికరణమ్॥ 3-3-24 ॥

### ॥ సి.సూ.॥ నానాశబ్దాదిభేదాత్ ॥ 3-3-56 ॥

ఇహ బ్రహ్మవిద్యాః సర్వాః బ్రహ్మప్రాప్తిరూపమోక్షైకఫలాః సద్విద్యాభూమావిద్యదహరవిద్యోపకోసలవిద్యాశాణ్డిల్యవిద్యావైశ్వానరవిద్యాఽఽనన్దమయవిద్యాఽక్షరవిద్యాదికాః ఏకశాఖగతాః శాఖాన్తరగతాశ్చోదాహరణమ్; అన్యాః ప్రాణాద్యేకవిషయక-

---

"యదష్టాకపాలో భవతి" అనుచోట ఎట్లు ఏకదేశానువాదముగా చెప్పబడుచున్నదో అదేవిధముగా, ఇచ్చటకూడ ఏకదేశానువాదమని గ్రహించవలెను. ఇట్లు సమస్తోపాసనము చేయుటయే న్యాయమగును. కనుక, వ్యస్తోపాసనము చేయకూడదు. "తథా హి దర్శయతి" అని శ్రుతి చెప్పుచున్నది - వ్యస్తోపాసనము చేసినచో, వానికి కలుగు అనర్థమును శ్రుతి చెప్పుచున్నది. అనగా, "మూర్ధా తే వ్యపదిష్యత్ యన్మాం నాగమిష్యః" అనియు, "అన్ధోఽభవిష్యో యన్మాం నాగమిష్యః"- నావద్దకు రానిచో నీతల బ్రద్దలగును, "నావద్దకు రాకపోయినచో గ్రుడ్డివాడివగుదువు" అనియు వ్యస్తోపాసనముచే కలుగు అనర్థమును చెప్పియున్నారు. ఇట్లు నామాది ఉపాసనములకు భూమవిద్యలో అనర్థము చెప్పబడలేదు. కనుక, నామాద్యుపాసనసంశయము వైశ్వానరవ్యస్తోపాసనమునకు కుదరదు. భూమవిద్యలో నామాద్యుపాసనఫలములకంటెను, అతిశయించిన ఫలము భూమవిద్యకు చెప్పబడియున్నది. అనగా, "ఏషతు వా అతివదతి యః సత్యేన అతివదతి" అని. కనుకనే అచ్చట వాక్యము భూమవిద్యా-పరముగా నున్నను, ఫలముతోకూడిన నామాద్యుపాసనములు చెప్పబడినట్లైనది. ఆవిధముగా అంగీకరించలేదన్నచో, అతిశయితఫలత్వము సిద్ధించదు. అనగా, నామాద్యుపాసనములకంటె అతిశయించిన ఫలముగదా భూమవిద్యకు చెప్పబడియున్నది! కనుక భూమవిద్యను దృష్టాంతముగా చూపుట యుక్తముకాదు. అందుచే వైశ్వానరవిద్యలో సమస్తోపాసనమునే చేయవలెను.

భూమజ్యాయస్త్వాధికరణము ముగిసినది.

## ॥శబ్దాదిభేదాధికరణము ॥ 3-3-24 ॥

**సంగతి:-** వెనుక విద్యావిశేషములనుగురించి విచారించిరి. ఇక సర్వవిద్యావిషయవిచారము చేయబడుచున్నది. అథవా- వైశ్వానరవిద్యయందు వ్యస్తోపాసనము నిరాకరింపబడి సమస్తోపాసనమే చేయవలెనని చెప్పబడినది. ఇప్పుడు సద్విద్య, దహరవిద్య, ఉపకోసలాది విద్యలకు నానాత్వము భేదకప్రమాణ



ఫలాశ్చ ॥ కిమత్ర విద్యైక్యమ్, ఉత విద్యాభేద ఇతి సంశయ్యతే । అత్రైవాఽఽసాం పరస్పరభేదే సమర్థితే సతి, ఏకస్యా దహరవిద్యాదికాయాః సర్వవేదాన్తప్రత్యయన్యాయః। కిం యుక్తమ్ ? విద్యైక్యమితి। కుతః? వేద్యస్య బ్రహ్మణ ఏకత్వాత్। వేద్యం

---

మున్నందున దానిని అనుసరించి నానాత్వము ఉపపాదింపబడుచున్నదని సంగతి. అథవా- స్వర్గలోకాదులు అన్నింటిని అవయవముగా గల వైశ్వానరవిద్యవలె ఆయావిద్యలలో చెప్పబడిన సకలగుణవిషయతయా సమస్త బ్రహ్మవిద్యలకును ఐక్యమేనను శంకను నిరాకరించుటకు ఈ అధికరణము ప్రాప్తమైనది.

**విషయము:-** బ్రహ్మవిద్యలు అన్నియు బ్రహ్మప్రాప్తిరూపమోక్షమునే ఫలముగా గలవి. అనగా, సద్విద్య, భూమవిద్య, దహరవిద్య, ఉపకోసలవిద్య, శాండిల్యవిద్య, వైశ్వానరవిద్య, ఆనందమయవిద్య, అక్షరవిద్య మొదలగు విద్యలకు ఉదాహరణములు ఒకేశాఖలోను, అనేకశాఖలలోను కూడ నున్నవి. ఇచ్చట ఆదిశబ్దముచే న్యాసవిద్య చెప్పబడుచున్నది. వీటికంటె వేరైన ప్రత్యేకవిషయమైనను సమానమైన ఫలముగల ఉపాసనములును ఈ అధికరణమునకు ఉదాహరణములు.

**సంశయము:-** పరవిద్యలన్నియు ఒకటేనా లేక వేరువేరైనవా అని సంశయము.

**సంశయమువచ్చుటకు కారణము:-** బ్రహ్మవిద్యలన్నింటికిని బ్రహ్మమొకటే ఉపాస్యమగుటచేతను, మోక్షము ఫలమగుటచేతను, బ్రహ్మవిద్యలన్నియు ఒకటేనని చెప్పవలెనని తోచుచున్నది. ఒక్కొక్క విద్యయందును చెప్పబడుచున్న గుణవిశిష్టమైన బ్రహ్మము ఉపాస్యము. దానిచే తత్తద్గుణవిశిష్టమైన బ్రహ్మము వేరువేరుగానున్నందున విద్యాభేదమును చెప్పవలెనన్నట్లుకూడ కనబడుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమైన పక్షమో నిర్ణయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

అయ్యా! దహరవిద్య, శాండిల్యవిద్య, ఉపకోసలవిద్య, సద్విద్య అను విద్యలను వేరువేరుగా చెప్పి విద్యాభేదాభేదచింతను చేయుట ఎట్లు కుదరును? విద్యాభేదములుండుటచేతనే గుణోపసంహారానుపసంహారములు వెనుకటి అధికరణములలో చేయబడినవి. ఈ అధికరణములో విద్యాభేదము స్థాపించబడుట పునరుక్తముకాదా?

అయ్యా! అవిశేషపునఃశ్రవణము- అనగా ఒకచోట చెప్పబడినదానినే మరల చెప్పుటయు, ప్రకరణభేదముండుటయు విద్యాభేదమునకు కారణముగనుక అవి సిద్ధించినచోగదా విద్యావిశేషములకు భేదాభేద-విచారమునకు ప్రసక్తి కలుగును! కనుక, ఈ అధికరణములో చెప్పబడు సిద్ధాంతమును ఉపజీవించియే-భావించియే సర్వవేదాన్తప్రత్యయన్యాయము మొదట చెప్పబడినది. దానికి కావలసిన పరస్పరభేదము ఇచ్చట నిరూపింపబడుచున్నది అని యర్థము. దీనిని భాష్యములో "అత్రైవ ఆసాం పరస్పరభేదే సమర్థితే సత్యేవ అస్యాః దహరవిద్యాదికాయాసర్వవేదాన్తప్రత్యయన్యాయః" అని ప్రసాదించియున్నారు.

### ॥ సి.సూ. నానా శబ్దాదిభేదాత్ ॥ 3-3-56 ॥

**సూత్రార్థము:-** **నానా**= (సద్విద్య, ఆనందమయవిద్య మొదలైన బ్రహ్మవిద్యలు) వేరువేరైనవే. **శబ్దాది భేదాత్**= విధివాక్యము వేరైనదిగానున్నందునను, రూపము వేరుగానున్నందునను.

**పూర్వపక్షము:-** విద్యైక్యమునే చెప్పవలెను. ఎందుకనగా, ఉపాస్యమైన బ్రహ్మము అన్ని విద్యలయందును ఒకటిగానున్నందునను, రూపైక్యమున్నందునను బ్రహ్మప్రాప్తిరూపఫలముకూడ ఒక్కటియే

**హి విద్యాయాః రూపమ్। అతో రూపైక్యాద్విద్యైక్యమితి। ఏవం ప్రాప్తేఽభిధీయతే– నానా –ఇతి। విద్యాధికాయాః సర్వవేదాన్త–ప్రత్యయన్యాయః। కిం యుక్తమ్? విద్యైక్యమితి। కుతః? వేద్యస్య బ్రహ్మణ ఏకత్వాత్। వేద్యం హి విద్యాయాః రూపమ్। అతో రూపైక్యాద్విద్యైక్యమితి॥ ఏవం ప్రాప్తేఽభిధీయతే– నానా ఇతి। నానాభూతాః విద్యాః; కుతః? శబ్దాదిభేదాత్। ఆదిశబ్దేన అభ్యాస**

---

గనుకను, విద్యైక్యము చెప్పబడవలెను.

**సిద్ధాంతము:-** విద్యయనునది నానాభూతములు - అనేకవిధములు. శబ్దాదిభేదముచే అనగా సద్విద్య, ఆనందమయవిద్య, దహరవిద్యాదులు నానాపరవిద్యలు శబ్దభేదాత్- చేతనాశబ్దభేదముచేతను, రూపభేదము చేతను అని అర్థము. సూత్రములోనున్న ఆదిశబ్దముచే అభ్యాస, సంఖ్య, గుణ, ప్రక్రియ, నామధేయములు ఎత్తుకొనబడవలెను. పూర్వమీమాంసలో కర్మభేదహేతువులుగా చెప్పబడిన శబ్దాన్తర, అభ్యాస, సంఖ్య, సంజ్ఞ, గుణ, ప్రకరణాన్తరము అనుఆరు హేతువులతో విద్యాభేదము చెప్పబడుచున్నది అని తాత్పర్యము. దీని అర్థము సర్వవేదాన్తప్రత్యయాధికరణములో (పేజీ-128,129లు చూడుడు)చెప్పబడియున్నది. పూర్వమీమాంసలో చెప్పబడిన శబ్దాన్తరాదులచే విధేయభేదహేతువుకు అనుబంధాదులను గ్రహించవలెను. విధేయం- అంగములతోకూడిన ప్రధానకర్మ. అనుబన్ధాః-తదేకదేశతాత్పర్యర్థులు. శబ్దాదులు- అనుబంధభేదమునకు హేతువులు గనుక ప్రధానమైన విధేయభేదహేతువులని అర్థము. అనగా, ఆయా విద్యాప్రకరణములలో ఉపాస్యముగా చెప్పబడిన ఆనందమయత్వాది గుణములు వేరువేరుగా నున్నందున తద్భేదేన- ఆయా గుణవిశిష్టవిషయస్మృతిని చెప్పు ధ్యాయీత, ఉపాసీత అని చెప్పుచున్న విద్యావిధాయకశబ్దములకు భేదమున్నందున యజతి, దదాతి, జుహోతి, ఇత్యాది చోదనములచే విధింపబడిన యాగ, దాన, హోమాదికర్మలవలె బ్రహ్మవిద్యలకు పరస్పరభేదము చెప్పవలెను అని అర్థము.

స్వామీ! దృష్టాంతములో యజతి అనుచోట యజ ధాతువు దేవతోద్దేశద్రవ్యత్యాగమును చెప్పుచున్నది. దదాతి అనుశబ్దములో దా ధాతువు తనద్రవ్యమును పరస్వత్వాపాదనరూపదానవాచి. జుహోతి యందలి హుచ ధాతువు అగ్నిలో హవిస్సును వేయుటను చెప్పుచున్నది. ఇట్లు అర్థవితాకచోదనలు వేరువేరుగా నున్నందున ఆ కర్మలభేదము చెప్పబడుట యుక్తమే యగును. విద్యాప్రకరణమందు విద్యాత్ ఉపాసీత ఇత్యాది శబ్దములు సామాన్యవిశేషన్యాయముచే నిరంతరస్మృతిరూపధ్యానమును చెప్పుటచే అర్థభేదము లేనందున చోదనాభేదము సంభవించదు. కనుక, పూర్వమీమాంసాన్యాయముతో విద్యాభేదమును చెప్పుట కుదరదు.

అయ్యా! దీనికి సమాధానమును చెప్పుచున్నాను వినుడు. అర్థవిశేషావగాహినిస్మృతి ఉండదుగనుక ఉపాసీత, ధ్యాయీత ఇత్యాది విద్యావిశేషప్రకరణములలో శ్రుతములైన ఉపాసి ధాతువునకు ఆయా ప్రకరణములలో శ్రుతమైన ఆయా గుణవిశిష్టబ్రహ్మవిషయకస్మృతివాచకత్వమును తప్పక అంగీకరించవలెను గనుక ధాత్వర్థభేదము ఉండనే ఉన్నది. అనగా, ఉపాసీత ఇత్యాది విధులు ఆయా ప్రకరణములలో చెప్పబడిన గుణవిశిష్టునిగ బ్రహ్మమును ఉపాసించవలెనని విధించుటచే అర్థభేదమున్నందున గుణభేదమున్నదను అభిప్రాయముచే చోదనాభేదముచే విద్యాభేదము అని ప్రసాదించియున్నారు.

స్వామీ! చోదనాభేదమనునది రూపభేదప్రయుక్తముగనుక రూపభేదముచే విద్యాభేదము అని చెప్ప బడినది. కనుక సూత్రములో "శబ్దభేదాత్" అని భేదహేతువుగా శబ్దమును కలుపుట వ్యర్థమగును.

అయ్యా! అయినను, బ్రహ్మవిద్యయందు అన్తర్గతమైన న్యాసవిద్యకు బ్రహ్మవిద్యాన్తరత్వముకంటెను



**సఙ్ఖ్యాగుణప్రక్రియానామధేయాని గృహ్యన్తే; శబ్దాన్తరాదిభిరత్ర విధేయభేదహేతవో అనుబన్ధభేదాః దృశ్యన్తే। యద్యపి వేదోపాసీతేత్యాదయః శబ్దాః ప్రత్యయావృత్త్యభిధాయినః ప్రత్యయాశ్చ బ్రహ్మైకవిషయాః – తథాఽపి తత్తత్ప్రకరణోదిత జగదేకకారణత్వ అపహతపాప్మత్వాదివిశేషణవిశిష్టబ్రహ్మవిషయప్రత్యయావృత్త్యవబోధినః ప్రత్యయావృత్తిరూపా విద్యా భిందన్తి। బ్రహ్మప్రాప్తి–రూపఫలసంబంధ్యుపాసనవిశేషాభిధాయీని చ నిరాకాంక్షాణి వాక్యాని ప్రతిప్రకరణం విలక్షణవిద్యాభిధాయీనీతి నిశ్చీయతే।**

---

భేదము చెప్పవలసినందున తద్విధాయకశబ్దముయొక్క - దానిని విధించు శబ్దము న్యాసరూపార్థవిశేషవాచి కనుక, - ధ్యాయీత, ఉపాసీత అను శబ్దముకంటెను న్యాసవిద్యను విధించు శబ్దాన్తరములు ముఖ్యముగనే ఉన్నవి అను అభిప్రాయముచే సూత్రమందు శబ్దభేదః అని చేర్చియున్నారని గ్రహించవలెను.

**ఈ అధికరణముయొక్క సారార్థము-** అన్నివిద్యలయందును పరమాత్మయగు శ్రీమన్నారాయణుడే ఉపాస్యుడు. పొందబడువాడును, అనగా ప్రాప్యుడును ఆయనే. ఇట్లు ఉపాస్యము, ఫలముకూడ పరబ్రహ్మమే అని తెలినది. బ్రహ్మవిద్య అని పేరుకూడ ఒకటే. చోదన- అనగా విధియు ధ్యానోపాసనాది శబ్దములచేత చెప్పబడు భజనముకూడ ఒక్కటే. కనుక, సంయోగ, చోదనా, రూప, ఆఖ్యాదులు అన్నియు అన్ని బ్రహ్మవిద్యల యందును ఒకటిగనే యుండుటచేత విద్యైక్యము అని పూర్వపక్షము.దహరవిద్య, వైశ్వానరవిద్య, సద్విద్య, శాండిల్యవిద్య, అక్షరవిద్య అని విద్యల ఆఖ్య- సంజ్ఞ- పేరు వేరువేరుగానున్నందునను, ఆయా విద్యలలో ఉపాస్యములైన గుణములు వేరువేరుగా నున్నందునను, తత్తద్గుణవిశిష్టబ్రహ్మము వేరువేరుగా నున్నందునను రూపభేదముకూడ ఉన్నది. మధువిద్యకు వస్వాదిపదప్రాప్తిపూర్వక బ్రహ్మప్రాప్తి ఫలము (మిశ్రఫలము) వేరు విద్యలకు బ్రహ్మప్రాప్తి ఫలము. కనుక, ఫలసంయోగముకూడ వేరుగానున్నందున బ్రహ్మవిద్యలు నానా- అనేకములు అనియే చెప్పవలెను అని సిద్ధాంతము.

ప్రశ్న- స్వామీ! సూత్రకారులు నానాశబ్దాదిభేదాత్ అని శబ్దభేదమును చెప్పి, విద్యాభేదమును స్థాపించుచున్నారు. ఇది యుక్తము కాదు.-శబ్దభేదమనునది చోదనాభేదము. బ్రహ్మవిద్యలో వేద, విద్యాత్ ఉపాసీత, ధ్యాయీత ఇత్యాది చోదనలు అనగా విధిని చెప్పు క్రియలు వేరువేరుగా ఉన్నవని అనవచ్చును. దీనికి ఉదాహరణముగా పూర్వకాండలో నున్న యజతి, దదాతి, జుహోతి ఇత్యాదులవలె వేరువేరుగా, ధాతుభేదమున్నదని చెప్పవచ్చును. అయినను, ఇవి ఒకే అర్థముగలవని నిర్ణయించియుండుటచేత భేదము సిద్ధించదు. అనగా, వేదన, ఉపాసన, ధ్యానాది శబ్దములకు భేదమున్నను, అర్థభేదములేనందున, ఒకటిగనే యున్నపుడు శబ్దభేదమును చెప్పి విద్యాభేదమును ఎట్లు చెప్పుచున్నారు? అనగా, "వేదనం ఉపాసనం స్యాత్" అని వార్తికకారులును, భాష్యకారులును మోక్షోపాయభూతజ్ఞానవాచిశబ్దములకు భక్తిరూపాపన్నజ్ఞాన విశేషములో పర్యవసానము చెప్పియున్నందున విద్యాత్, ఉపాసీత, ధ్యాయీత అను శబ్దములుశబ్దములు యాగ,దాన,హోమవాచిశబ్దములవలె వేరైనవి కావు. కనుక, సూత్రకారులు "నానాశబ్దాదిభేదాత్" అని చెప్పుట కుదరదు - యుక్తము కాదు.

**సమాధానము:-** అయ్యా, మీరు చెప్పు ఆక్షేపమునకు సమాధానము చెప్పుచున్నాము. వినుడు. ఛాగాదికరణన్యాయముప్రకారము ముఖ్యమైన శబ్దభేదము లేదు. అయినను రూపభేదముతో గౌణముగా శబ్దభేదాత్ అని భేదమును చెప్పుచున్నారు. అనగా, రూపభేదమును దృఢీకరించుటకు గౌణముగా

అస్మిన్నర్థే "శబ్దాన్తరే కర్మభేదః"(పూ.మీ.1-1-2) ఇత్యాదిభిః పూర్వకాండోదితైః సూత్రైః సిద్ధేఽపి, పునరిహ ప్రతిపాదనం, "వేదాన్తవాక్యాని అవిధేయజ్ఞానపరాణి" ఇతి కుదృష్టినిరసనాయ । అతో విద్యాభేద ఇతి స్థితమ్ ॥ 56 ॥

॥ ఇతి శబ్దాదిభేదాధికరణమ్ ॥ 24 ॥

శబ్దభేదమున్నదని చెప్పుచున్నారు. కనుక"నానాశబ్దాదిభేదాత్" అని సూత్రకారులు చెప్పుట యుక్తమేయగును.

స్వామీ! "ప్రధానవదేవ తదుక్తమ్" అను సూత్రములో (ప్రధానాధికరణమందు) ఆఖ్యాదులు ఒకటిగా నున్నను, రాజత్వ, అధిరాజత్వ, స్వరాడ్త్వాది గుణభేదముచే యాగభేదమును చెప్పినట్లు గుణభేదముతో రూపభేదమును పూర్వమే నిర్ధారణము చేయబడియుండుటతో ఈ అధికరణము ఎందుకు చెప్పబడినది?

అయ్యా! మీరు చెప్పినది సత్యమే. అయినను, అద్వైతులు ఉపాసనమును- భక్తిని శాస్త్రము విధించలేదందురు. వారివాదమును నిరసించుటకే ఈ అధికరణమును ప్రసాదించియున్నారు. వేదన, ధ్యాన, ఉపాసనాది శబ్దములకు ఆయా ప్రకరణములతో పర్యాయత్వమును అంగీకరించినను, ఛాగపశున్యాయముతో వేదనాది సామాన్యశబ్దములను ధ్యానరూపవిశేషములో పర్యవసించినను, భాష్యకారుల ఉద్దేశ్య ప్రకారము భిన్నప్రకరణములలో చెప్పబడియున్నను, వేదనాదిశబ్దములకు పర్యాయతను అంగీకరించినను సర్వప్రకారములచేతను విధేయజ్ఞానముచేతనే అవిద్యానివృత్తిపూర్వక బ్రహ్మప్రాప్తి చెప్పబడుచున్నదనియే సూత్రకారుల ఆశయము.

నానాశబ్దాదిభేదాత్ అని సూత్రకారులు ప్రసాదించుటకు మరియొకవిధముగాకూడ సమాధానము చెప్పుచున్నాము - శబ్దభేదమును ముఖ్యముగనే చెప్పవలెను. "అనిత్యం అసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్" (అనిత్యమును, సుఖములేనిదిని అగు ఈ లోకమును పొందిన అర్జునా! నీవు నన్ను భజనము - ఉపాసనము చేయవలెను) అని భక్తిని, "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" అని శరణాగతిని విధించియున్నందున, న్యాసోపాసనాదిశబ్దభేదము స్పష్టముగా నున్నది. సద్విద్య, దహరవిద్య అనునది భక్తికి పేరు. అదేవిధముగా, న్యాసః శరణాగతిః అని ప్రపత్తికి పేరు. ఈవిధముగా ఆఖ్యాభేదమున్నది. సద్విద్య, దహరవిద్యాదులకు అపహతపాప్మత్వాది గుణభేదమున్నందున రూపభేదమున్నది. అదేవిధముగా న్యాసవిద్యకు భగవానుని ఉపాయాంతరస్థానాపత్తిరూపనిరపేక్షరక్షకత్వరూప- ప్రపత్తియొక్క రూపము - ఉపాస్యగుణము వేరుగా నున్నది. ఈ విధముగా రూపభేదముకూడ బాగుగా నున్నది. ఇట్లే వర్ణాశ్రమధర్మములు, శమదమాదులు భక్తివిద్యకు అంగములు. ఆనుకూల్యాదిపంచకములు ప్రపత్తివిద్యకు అంగములు. ఇట్లు సహకారికారణము వేరైయున్నది. విద్యాభేదమునకు మరియొక కారణముకూడ నున్నది. అనగా, ప్రపత్తియనునది సాధ్యభక్తిస్తు స హంత్రీ ప్రారబ్ధస్యాపి భూయసీ" అనినట్లు ప్రారబ్ధకర్మలనుకూడ తొలగించి శీఘ్రముగా ఫలమును ఇయ్యగలదు. భక్తిమాత్రము, ప్రారబ్ధదేహావసానమందే మోక్షమును ఇయ్యగలదు. ఈ విధముగా, సకించనుడు- శక్తుడు భక్తిమార్గమునవలంబించుటకు అధికారి. అశక్తుడు- అకించనుడు ప్రపత్తిమార్గమును అవలంబించుటకు అధికారి. ఉపాసకులు కొందరు మధువిద్యానిష్ఠులువస్వాదిపదప్రాప్తిపూర్వకబ్రహ్మమును పొందుచున్నారనియు, ఇతరోపాసకులు ప్రత్యక్షముగా భగవానుని పొందుచున్నారనియు భక్తులలో వ్యత్యాసమును చెప్పుటవలె ప్రపన్నులు ప్రారబ్ధకర్మఫలమునుకూడ అనుభవింపకనే బ్రహ్మయును పొందుదురనియు చెప్పవచ్చును. అట్టి పక్షమున శబ్దాదిభేదము "నానా" అని ముఖ్యముగనే చెప్పబడును.

॥శబ్దాదిభేదాధికరణము ముగిసినది. ॥ 24 ॥



॥ వికల్పాధికరణమ్ ॥ 3-3-25 ॥

॥ సి.సూ. ॥ వికల్పోఽవిశిష్టఫలత్వాత్ ॥ 3-3-57 ॥

బ్రహ్మప్రాప్తిఫలానాం సద్విద్యాదహరవిద్యాదీనాం నానాత్వముక్తమ్; ఇదానీం – ఆసాం విద్యానాం ఏకస్మిన్ పురుషే ప్రయోజనవత్త్వేన సముచ్చయోఽపి సంభవతి, ఉత ప్రయోజనాభావాత్॥ వికల్ప ఏవ ఇతి విశయే- కిం యుక్తమ్? సముచ్చయోఽపి సంభవతీతి । కుతః? ఏకఫలానాం భిన్నశాస్త్రార్థానామపి సముచ్చయదర్శనాత్ । దృశ్యతే హ్యేకస్మైవ స్వర్గాదేః

॥ వికల్పాధికరణము ॥ 3-3-25 ॥

**సంగతి:-** బ్రహ్మప్రాప్తిని ఫలముగా గల సద్విద్య, దహరవిద్య మొదలైనవిద్యలు అనేకములని వెనుకటి అధికరణములో చెప్పబడినది. బ్రహ్మప్రాప్తిని ఉద్దేశించి వీటిలో ఏఒక్కదానినైనను అనుష్ఠించినచో సరిపోవునని ఈ అధికరణములో చెప్పుచున్నారు. విద్యలలో భేదము సిద్ధించినతరువాతగదా సముచ్చయః వికల్పః అని సందేహించసాధ్యము! కనుక మొదట నానాత్వమును స్థాపించిరి.:

**విషయము:-** బ్రహ్మవిద్యానుష్ఠానమును గురించి.

**సంశయము:-** బ్రహ్మవిద్యలను (అధికఫలమునుద్దేశించి) అన్నింటిని చేర్చి అనుష్ఠించవలెనా? లేక వాటిలో ఏదో ఒకదానిని మాత్రము అనుష్ఠించవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** ప్రాప్తిరూపఫలము సాలోక్యము, సారూప్యము, సామీప్యము, సాయుజ్యము అని అనేకవిధములుగా చెప్పబడియుండుటచే ఒక్కొక్క ఫలమును ఉద్దేశించి ఒక్కొక్క విద్యను అనుష్ఠించవలెనని తోచుచున్నది. "లోకేషు విష్ణోః ప్రవదన్తి కేచిత్ సమీపం ఋచ్ఛన్తి చ కేచిదన్యే అన్యే తు రూపం సదృశం భజన్తే సాయుజ్యమన్యే సతు మోక్ష ఉక్తః" అనియుండగా, వీటిలో సాయుజ్యము మాత్రమే మోక్షమని అనుచున్నారు. దీనిచే ఏదో ఒకవిద్యను అనుష్ఠించిన సరిపోవును అని తోచుచున్నది. వీటిలో యుక్తియుక్తమైన పక్షమేది అని నిర్ణయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

॥ సి.సూ.॥ వికల్పోఽవిశిష్టఫలత్వాత్ ॥ 3-3-57 ॥

**సూత్రార్థము:- వికల్పః=** (బ్రహ్మవిద్యలలో) ఏదో ఒకదానినే అనుష్ఠించవలెను. **అవిశిష్టఫలత్వాత్=** (ఒక్కొక్కదానివలనను) కలుగు ఫలము వేరుగానందున.

**పూర్వపక్షము:-** సముచ్చయముకూడ సంభవించవచ్చును. ఎందుకనగా, ఫలమును గురించి విధించు శాస్త్రము "న ఏకం ప్రతిషిధ్యతే" అను న్యాయముచేత ఒకనిని గురించినది విధించినదికాదు. కనుక, అన్ని భజనవిధులును అందరికిని ఉద్దేశించినవే. కనుక, సముచ్చయమే సంభవించును. అంతేకాదు, ఇక చెప్పుచున్నాము - అగ్నిహోత్ర, దర్శపూర్ణమాస, జ్యోతిష్టోమాది యాగములలో ఏదో ఒకదానిని అనుష్ఠించినచో దానికి స్వర్గరూపఫలమువచ్చును. ఎవరైనను అధికఫలమును కోరి అన్నియాగములను (ఒక్కొక్కసమయములో) అనుష్ఠించవచ్చునని పూర్వమీమాంసలో నిర్ణయింపబడియుండుట కనబడుచున్నది. అదేవిధముగా ఫలమును కోరువారు తమకు అవకాశమున్నచో కావలసిన కొన్ని ఉపాసనములను అనుష్ఠించవచ్చును.

అయ్యా! బ్రహ్మవిద్యయనునది మరణకాలపర్యన్తము విచ్ఛేదములేకుండ ప్రతిదినమును అనుష్ఠించవలసియుండుటచే ఆరంభించిన విద్యను పూర్తిచేసి మరియొక విద్యను అనుష్ఠించుట సాధ్యము

**సాధనానామగ్నిహోత్రదర్శపూర్ణమాసాదీనాం తస్యైవ స్వర్గస్య భూయస్త్వాదపేక్షయైకత్ర పురుషే సముచ్చయః; ఏవమిహాపి బ్రహ్మానుభవభూయస్త్వాపేక్షయా సముచ్చయోఽపి సంభవతీతి। ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - వికల్ప ఏవ; న సముచ్చయః సమ్భవతీతి।**

కాదుగనుక, సముచ్చయము (అన్నియు కలియుట) సంభవించదని భావించవలదు. ప్రతిదినమును వెనుక ఆరంభించి అనుష్ఠించుచున్న విద్యను అనుష్ఠించని సమయములో మరియొక విద్యను అనుష్ఠించవచ్చునుగదా! ఆప్రయాణాధికరణములో ప్రతిదినము, నిరంతరము - ఎల్లప్పుడును ఉపాసనమును చేయవలెనని చెప్పలేదు గదా! సదా విద్యను అనుష్ఠించవలెనన్నచో, విద్యాంగముగా అనుష్ఠించవలసినదిగా చెప్పబడిన నిత్యనైమిత్తిక కర్మలను అనుష్ఠించుటకు అవకాశమే లేకపోవును. కనుక, కాలభేదేన విద్యాంతరములను అనుష్ఠించుట సాధ్యము. అందుచే సముచ్చయముకూడ సంభవించును.

సిద్ధాంతము:- వికల్పమునే చెప్పవలెను. సముచ్చయము(అన్ని విద్యలను చేర్చుట) సంభవించదు. ఎందుకనగా - అవిశిష్టఫలత్వాత్- అన్ని బ్రహ్మవిద్యలకును అనవధికాతిశయానన్తబ్రహ్మానుభవమను ఫలము అవిశిష్టము. విశేషాభావాత్- ఫలమందు వ్యత్యాసము లేదు. ఒకేవిధమైన ఫలము లభించుచున్నదని శ్రుతి చెప్పుచున్నది.- "బ్రహ్మవిదాప్నోతి పరం", "స ఏకో బ్రహ్మణ ఆనన్దః శ్రోత్రియస్య చ అకామహతస్య", "యదాపశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి" (బ్రహ్మమును ఉపాసించువాడు, పరం ఆప్నోతి.- పరదేవతయైన శ్రీమన్నారాయణుని పొందుచున్నాడు. శతగుణితచతుర్ముఖానందముకంటె అధికమైన ఆనందముగల బ్రహ్మానందము, శ్రోత్రియుడును, బ్రహ్మనిష్ఠుడును, అకామహతస్య - సమస్తసాంసారికభోగములను వదలినబద్ధుడు- ముక్తుడు చెప్పబడుచున్నాడు. ఇట్లు ముక్తునికి కూడ ఆ బ్రహ్మానందము ఉన్నది అని అర్థము.) ఇది ఒక బ్రహ్మానందము. బ్రహ్మోపాసకుడు దేదీప్యమైన దివ్యమంగళవిగ్రహముతో కూడిన, జగన్నియామకుడై, కర్తయై, జగత్తునకు ఉపాదానకారణమై (లేక, బ్రహ్మమై, ఉపాదానకారణమై)యున్న పరమపురుషుడగు వాసుదేవుని ఎప్పుడు దర్శించునో, అప్పుడు పుణ్యపాపములనుదులుపుకొని, ప్రకృతితో సంబంధమును తొలగించుకొనినవాడై అపహతపాప్మత్వాదిలక్షణమైన బ్రహ్మసంబంధముగల రూపముతో పరమసామ్యమును పొందును.

బ్రహ్మము తనకును ఇతరులకును (ముక్తులకు) తాను అనుభవించుచున్న అనవధికాతిశయానంద మగు చున్నది. అనగా, అనవధికాతిశయానందమైన బ్రహ్మము స్వసదృశమైన - తనతో సరిసమానమైన ఆనందమును ఇచ్చుచున్నాడు. అంతకంటెను, అధికమైన ఆనందము లేదుగనుక, అధికఫలమును ఉద్దేశించి, విద్యను అనుష్ఠించవలసినది లేదు. ఇట్టి బ్రహ్మానుభవము ఒక విద్యానుష్ఠానముచేతనే లభించుచున్నపుడు, వేరొకవిద్యను కూడ చేర్చి అనుష్ఠించవలసిన అవసరమేమున్నది? స్వర్గాదిఫలములు దేశకాలస్వరూప పరిచ్ఛిన్నములు. పరిమితములైన ఫలములు. స్వర్గాది ఫలములు నిర్ణీతదేశములందే తప్ప వేరొకప్రదేశములలో అనుభవింపసాధ్యము కానివి. అట్లే అవి ఒకానొకప్పుడు అనుభవింపబడవలసినవే తప్ప ఎల్లప్పుడును అనుభవము కలిగించవు. "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి" - ఆ పుణ్యఫలము నశించగనే, తిరిగి మర్త్యలోకమును పొందును. స్వరూపముచేతకూడ ఒక పరిమితికి లోబడినదే. బ్రహ్మానుభవము సర్వదేశసర్వకాలములయందును



**కుతః ? అవిశిష్టఫలత్వాత్। సర్వాసాం హి బ్రహ్మవిద్యానాం అనవధికాతిశయానన్దబ్రహ్మానుభవః ఫలమవిశిష్టం శ్రూయతే "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (తై.ఆనం.1), "స ఏకో బ్రహ్మణ ఆనన్దః శ్రోత్రియస్య చాకామహతస్య" (తై.ఆనం.8), "యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్। తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి"(ముం.3-1-3) ఇత్యాదిభ్యః। బ్రహ్మ హి స్వస్య పరస్య చ స్వయమనుభూయమానమనవధికాతిశయానన్దం**

అనుభవింపబడునది. స్వరూపముచేతకూడ అనవధికాతిశయానందమైయుండును. ఆత్మయున్నంతవరకును సర్వకాలములయందును అనుభవించును. స్వర్గసుఖమును కోరువారు ఒక యాగానుష్ఠానముచే కలుగగల ఫలముకంటెను అధికమైన ఫలమును పొందుటకు మరియొక యాగమును అనుష్ఠించవలెను. అందుచే అచ్చట సముచ్చయము సంభవించును. ఇచ్చట (బ్రహ్మానందఫలమునకు) ఒకవిద్యవలననే పూర్ణఫలము లభించుచున్నందున ఇచ్చట వికల్పమే చెప్పబడుచున్నది.

అయ్యా! సాలోక్యాది ఫలములుగా చెప్పుటకు ఏమి సమాధానమును చెప్పుదురు? - దీనికి సమాధానమును చెప్పుచున్నాము వినుడు - విష్ణులోకాదులలో సాలోక్యము, సామీప్యము మాత్రము పొందిన వారికి ముక్తవ్యపదేశము - అనగా ముక్తుడు అను పేరు అదూరవిప్రకర్షముచే నగును. సాయుజ్యమే మోక్షము అనబడును. సాలోక్యాదులు "శతే పంచాశత్" అనినట్లుగా, సాయుజ్యములోనే అంతర్భూతములు. కనుక, శ్రీవిష్ణులోకాదులలో ఉపాసకాధికారిభేదముచే సాలోక్యాదులను పొందినవారికిని ముక్తవ్యపదేశమున్నది. యత్తూక్తమ్- నిత్యకర్మలను, అగ్నిహోత్రాదియాగములను కాలభేదముచే అనుష్ఠించుటవలె, సద్విద్యాదహర-విద్యాదులను కాలభేదేన అనుష్ఠింపవచ్చునేయనుట సరికాదు. అనేకవిద్యలను ఒకడు కాలభేదముచే అనుష్ఠించ వచ్చును అని అంగీకరించినచో, ఆయా విద్యలకు మాత్రము కలిగిన విలక్షణమైన స్థానము, గుణము, రూపాదివిశిష్టబ్రహ్మధ్యానముచే కలుగు వాసనాస్థైర్యమును విద్యాంతరముయొక్క అనుష్ఠానముచే కలుగు వాసనాస్థైర్యము చెడును. "తస్మాత్ సర్వేషు కాలేషు మాం అనుస్మర" అన్న భగవదాజ్ఞ లేక విధి అన్ని విద్యలకును చెందినదే. కనుక, ఎల్లప్పుడును ఒకవిద్యయందు చెప్పబడిన గుణరూపాదులను ధ్యానముచేయుచునే యున్నచో, వాసనాస్థైర్యము అవశ్యము కలుగును. కర్మానుష్ఠానములో చేయబడునది క్రియయగుటచే ఇటువంటి విరోధము సంభవించదు.

అయ్యా అంతరాదిత్యవిద్యయందు "య ఏష అంతరాదిత్యే" అని ఆరంభించి, 'తస్య ఉదితి నామ స ఏషః సర్వేభ్యః ఉదితః। ఉదేతిహవై సర్వేభ్యః పాప్మభ్యః'అని ఆదిత్యమండలాంతర్వర్తియైన పరమాత్మనుపాసించు వాడు సర్వపాపములనుండియు విడువడుచున్నాడని చెప్పును. దహరవిద్యను ఉపాసించినచో, "అథ ఇహాత్మానం అనువిద్య వ్రజన్తి ఏతాంశ్చ సత్యాన్ కామాన్ తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" అని సర్వలోకములలోను స్వేచ్ఛగా సంచరించును అని ఫలము చెప్పబడినది. ఇట్లు యెన్ని బ్రహ్మవిద్యలకు అనిష్టనివృత్తియు, కొన్ని బ్రహ్మవిద్యలకు బ్రహ్మప్రాప్తియు చెప్పబడుటచే రెండింటిని అనుష్ఠించుట అవశ్యమగుచున్నది; కనుక సముచ్చయము తగును- అను ఆక్షేపముకూడ సరికాదు. అన్ని విద్యలును బ్రహ్మానుభవవిరోధి, అనాది-కర్మావిద్యాదులను తొలగించి, దానిద్వారా బ్రహ్మప్రాప్తిని పొందించుచున్నది. ఇవి వేరువేరు ఫలములుకావు. అందుచే భిన్నభిన్నబ్రహ్మవిద్యాఫలములు అవిశిష్టఫలాః. కనుక వికల్పమే చెప్పబడవలెను.

భవతి। స చ తాదృశో బ్రహ్మానుభవ ఏకయా విద్యయాఽవాప్యతే చేత్ – కిమన్యయేతి న సముచ్చయసంభవః। స్వర్గాదేర్హి దేశతః కాలతః స్వరూపతశ్చ పరిమితత్వేన తత్ర దేశాద్యపేక్షయా భూయస్త్వసంభవాత్ తదర్థినః సముచ్చయః సంభవతి; ఇహ తు తద్విపరీతస్వరూపే బ్రహ్మణి తన్న సంభవతి। సర్వాశ్చ విద్యాః బ్రహ్మానుభవవిరోధ్యనాదికర్మావిద్యానిరసనముఖేన బ్రహ్మప్రాప్తిఫలా ఇత్యవిశిష్టఫలత్వాత్ సర్వాసాం వికల్ప ఏవ॥ 57॥

బ్రహ్మప్రాప్తివ్యతిరిక్తఫలాస్తు విద్యాః స్వర్గాదిఫలకర్మవత్ యథేష్టం వికల్పేరన్, సముచ్చీయేరన్ వా, తాసాం పరిమితఫలత్వేన భూయస్త్వాపేక్షాసంభవాత్। తదాహ–

---

అయంభావః సమస్తబ్రహ్మవిద్యలకును బ్రహ్మానుభవమునకు ప్రతిబంధకములైన పుణ్యాపాపకర్మల నిశ్శేషక్షయవిశిష్టబ్రహ్మానుభవమే ఫలము. దీనిని "యదాపశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి" అను ముండకశ్రుతి చెప్పుచున్నది. ఈ శ్రుతిలో బ్రహ్మానుభవనిష్ఠునికి బ్రహ్మానుభవమునకు ప్రతిబంధకమైన (విరోధియైన) కర్మల నిశ్శేషక్షయము "పుణ్యపాపే విధూయ" అను పదములచేత చెప్పబడినది. "నిరంజనః పరమం సామ్యముపైతి" అనుటచే బ్రహ్మముతో సామ్యాపత్తి చెప్పబడినది. ఆ సామ్యము ఏ అంశములో అను జిజ్ఞాస కలుగగా, తైత్తిరీయోపనిషత్తులో ఆనందవిద్యాప్రకరణములో "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" అని బ్రహ్మవిద్యాఫలవిశేషము చెప్పబడియుండుటచే, సామాన్యవిశేషన్యాయముచేత సామాన్యముగా చెప్పబడిన సామ్యమునకు తైత్తిరీయమందు చెప్పిన విశేషములో పర్యవసానమగుటచే సలకకల్యాణగుణవిశిష్ట బ్రహ్మానుభవవిషయే సామ్యం అని తెలియుచున్నది. సః పూర్వప్రకృతబ్రహ్మోపాసకః బ్రహ్మణాసహ -బ్రహ్మతో కూడ, సర్వాన్ కామాన్- బ్రహ్మముయొక్క సమస్తకల్యాణగుణములను, అశ్నుతే- అనుభవించుచున్నాడు. క్షీరేణ సహ ఓదనం భుఙ్క్తే - పాలతోకూడిన ఓదనమును అనగా అన్నమును భుజించుచున్నాడు అన్నప్పటివలె ఈ అనుభవము భోగ్యసాహిత్యపరము. కామ్యన్త ఇతి కామాః అను వ్యుత్పత్తిననుసరించి కామశబ్దము (భోగ్యభూతములైన)కల్యాణగుణములను చెప్పుచున్నది. ఇట్లు 'సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' అను శ్రుతివాక్యము బ్రహ్మవిద్యానిష్ఠునికి సకలకల్యాణగుణములతోబ్రహ్మము బ్రహ్మవిద్యాఫలముగా అనుభవింపబడుచున్నది అని చెప్పుచున్నది. ఈ బ్రహ్మానుభవము బ్రహ్మమునకును సమానమని 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః శ్రోత్రియస్య చ అకామహతస్య"అను శ్రుతి చెప్పుచున్నది. ఈ సామ్యమే "పరమం సామ్యముపైతి"అను శ్రుతివాక్యములో సామ్యశబ్దముచేత చెప్పబడుచున్నదని నిశ్చయింపబడుచున్నది. ఇట్లు బ్రహ్మానుభవప్రతిబంధకకర్మలయొక్క నిశ్శేషక్షయవిశిష్ట, సకలకల్యాణగుణవిశిష్టబ్రహ్మానుభవము బ్రహ్మవిద్యాఫలమని "తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి" అను శ్రుతి చెప్పుచున్నదని నిశ్చయింపబడుచున్నది. (అధికరణరత్నమాల) 57.

బ్రహ్మప్రాప్తికాక వేరుఫలములుగల విద్యలు (ప్రాణోపాసనాదులు) స్వర్గాదిఫలముగల కర్మలవలె వారివారి ఇచ్ఛననుసరించి వికల్పముగనో, సముచ్చయముగనో అనుష్ఠించవచ్చును. వాటిఫలములు పరిమితముగా నున్నందున, అధికఫలాపేక్ష కలుగునుగనుక తరువాతి సూత్రములో దానిని చెప్పుచున్నారు-



॥సి.సూ.॥ కామ్యాస్తు యదా కామం సముచ్చీరేయన్, న వా పూర్వహేత్వభావాత్ ॥ 3-3-58 ॥

పూర్వహేత్వభావాత్ – అపరిమితఫలత్వాభావాదిత్యర్థః ॥ 58 ॥

॥ ఇతి వికల్పాధికరణమ్ ॥ 3-3-25 ॥

## ॥యథాశ్రయభావాధికరణమ్ ॥ 3-3-26 ॥

॥ పూ.సూ.॥ అఙ్గేషు యథాశ్రయభావః ॥ 3-3-59 ॥

ఉద్గీథాదిక్రత్వఙ్గేష్వాశ్రితాః, "ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత" (ఛా.1-1-1) ఇత్యాదికాః విద్యాః కిముద్గీథాదివత్ క్రత్వర్థతయా క్రతుషు నియమేనోపాదేయాః, ఉత గోదోహనాదివత్ పురుషార్థతయా యథాకామమితి విశయే – నియమేనోపదేయా ఇతి యుక్తమ్।

---

॥సి.సూ.॥ కామ్యాస్తు యదా కామం సముచ్చీయేరన్, న వా పూర్వహేత్వభావాత్ ॥ 3-3-58 ॥

పూర్వహేత్వభావాత్ - అపరిమితఫలత్వ అభావాత్ ఇత్యర్థః ॥

**సూత్రార్థము:- కామ్యాః తు**= కామ్యఫలములైన స్వర్గాదులను ఇచ్చు విద్యలు, **యథాకామం**= అనుష్ఠించినవాని ఇచ్ఛానుసారముగా, **సముచ్చీయేరన్**= చేర్చి అనుష్ఠింపవచ్చును, **న వా**= వేరువేరుగకూడ అనుష్ఠింపవచ్చును. **పూర్వహేత్వభావాత్**= వాటిఫలము బ్రహ్మవిద్యవలె అపరిచ్ఛిన్నము కాదు గనుక.

**సూచన:** బ్రహ్మప్రాప్తి అనునది పరమపురుషార్థము గనుక అదియును కోరి పొందదగినదిగనే యున్నను, దాని ప్రతిబంధకనివృత్త్యుపాయము, కామ్యవర్గమునుండి వేరుగా చెప్పబడియున్నది. నివృత్తిధర్మములు అన్నియు నైమిత్తికస్థానమందున్నవి. అనిష్టనివృత్తిముఖేన ఆశింపబడుచున్న పురుషార్థ(బ్రహ్మప్రాప్తి) సాధనముగానున్నచో దీనికిని కామ్యత్వము చెప్పుట కుదరదు. ప్రాయశ్చిత్తాన్తరములవలె దీనికిని నైమిత్తికత్వము చెప్పబడినది.

వికల్పాధికరణము ముగిసెను.

## ॥ యథాశ్రయభావాధికరణము ॥ 3-3-26 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణమందు చివరి సూత్రములో కామ్యఫలమును ఇయ్యగల విద్యలకు వారివారి ఇష్టప్రకారము ఏదోఒకదానిని అనుష్ఠించుటగాని, అన్నిటినిచేర్చి సముచ్చయముగా అనుష్ఠించుటగాని కూడును అను అనియమము చెప్పబడినది. అదేవిధముగా, ఉద్గీథోపాసనమును ఇష్టమున్నచో చేయవచ్చును. ఇష్టము లేనిచో చేయనవసరములేదు అని అనియమమా లేక ఉపాదాననియమమా అను సందేహమును నివర్తింపచేయుటకు ఈ అధికరణము ప్రాప్తమైనది.

**విషయము:-** క్రత్వంగాశ్రయమైన ఉద్గీథోపాసనమును గురించినది.

**సంశయము:-** "ఓమిత్యేతదక్షర ముద్గీథముపాసీత" ఇత్యాది విద్యలు ఉపాసనము క్రతువునకు అంగభూతమైన ఉద్గీథాదులవలె నియమముగా క్రత్వర్థము అనుష్ఠించుటవలె ఉపాసనమునుకూడ నియమముగా అనుష్ఠించవలెనా? లేక గోదోహనము(ఆవుకు పాలుపితుకుట)వలె ఫలమందు ఇచ్ఛయున్నచో అనుష్ఠించవచ్చును లేనిచో మానవచ్చును అని అనియమము చెప్పవలెనా?

**సంశయము కలుగుటకు కారణము:-** క్రతువునకు అంగముగా ఉద్గీథాదులవలె ఉపాసనముకూడ అంగమని చెప్పినచో తప్పక ఉపాసనమును అనుష్ఠించవలెనని తోచుచున్నది. అట్లు అంగముకానిచో, గోదోహనాదులవలె ఫలమందిచ్ఛయున్నచో అనుష్ఠించవచ్చును. లేనిచో అనుష్ఠించనక్కర లేదు అని

నను చ ఆసాం పురుషార్థత్వేనానియమః ప్రతిపాదితః, "తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబన్ధః ఫలమ్" (3-3-41)ఇత్యత్ర సత్యమ్; తదేవ ద్రఢయితుం కైశ్చిల్లిఙ్గదర్శనైర్యుక్త్యా చాఽఽక్షిప్యతే ॥ తత్ర హి "తేనోభౌ కురుతః" (ఛాం.1-1-10) ఇత్యనియమదర్శనాత్ పృథక్ఫలత్వముక్తమ్। ఉపాసనాశ్రయభూతోద్గీథాదివత్ ఉపాసనానామప్యఙ్గతయోపాదాననియమే బహవో హేతవ ఉపలభ్యన్తే। న హ్యత్ర "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" ఇత్యాదివత్ ఉపాసనావిధివాక్యే ఫలసంబంధః శ్రూయతే; 'ఉద్గీథముపాసీత' ఇత్యుద్గీథాదిసంబంధితయైవోపాసనం ప్రతీయతే । "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరమ్" ఇతి వర్తమానోపదేశరూపవాక్యాన్తరాద్ధి ఫలసంబంధో జ్ఞాయతే । స్వవాక్యేనైవ అవ్యభిచరిత క్రతుసంబంధ్యుద్గీథాదిసంబంధేన నిర్జ్ఞాతక్రత్వఙ్గభావస్య వాక్యాన్తరస్థవర్తమాన ఫలసంబంధ నిర్దేశః అర్థవాదమాత్రం స్యాత్, అపాపశ్లోకశ్రవణాదివత్ । అతో యథోద్గీథాదయ ఉపాసనాశ్రయాః క్రత్వఙ్గతయా ప్రయోగవిధినా నియమేనోపాదీయన్తే, తథా తదాశ్రితాశ్చ ఉపాసనాః తన్ముఖేన

---

తోచుచున్నది. వీటిలో యుక్తిమత్పక్షమేది అని నిర్ణయించలేనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥ సి.సూ. ॥ అఙ్గేషు యథాశ్రయభావః ॥ 3-3-59 ॥

**సూత్రార్థము:- అఙ్గేషు=** యాగమునకు అంగములైన ఉద్గీథోపాసనలు, ***యథాశ్రయభావః=*** వాటికి ఆశ్రయమైన ఉద్గీథమువలె యాగమునకు అంగములైయున్నవే.

**పూర్వపక్షము:-** తప్పక అనుష్ఠింపబడవలెను. స్వామీ! వీర్యవత్తరత్వరూపఫలములో ఇచ్ఛగలవాడు ఉద్గీథోపాసనమును అనుష్ఠించవలెను. ఫలముపై ఇష్టము లేనివాడు అనుష్ఠించవలసిన అవసరము లేదు. అని అనియమము తన్నిర్ధారణానియమాధికరణములో నిర్ణయింపబడినది. అట్లుండగా, మరల సందేహము కలుగుటకు కారణములేదు. కనుక ఈ అధికరణమును ఎందుకు ఆరంభించవలసివచ్చినది?

అయ్యా! మీరు చెప్పునది సత్యమే. దానినే - వెనుకచెప్పినదానినే దృఢపరచుటకు కొన్ని ఆక్షేప హేతువులను చెప్పి, ఇచ్చట ఆక్షేపించుచున్నారు. కనుక ఈ అధికరణము ఆరంభించుటలో ఎట్టి దోషమును లేదు. అచ్చట "తేన ఉభౌ కురుతః' అను శ్రుతిలో ఉపాసించువాడు ఉపాసింపనివాడు- ఇరువురును అనుష్ఠించు చున్నారని అనియమము చెప్పబడియుండుటచే పృథక్ఫలత్వము చెప్పబడినది. కాని ఉపాసనాశ్రయ- భూతోద్గీథా దులవలె ఉపాసనములును అంగములుగా నియమేన గ్రహించబడవలెననుటకు ఎన్నో హేతువులు ఉన్నవి.

స్వామీ! "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" (పశువును కోరినవాడు పాలుపితికే ఇత్తడిపాత్రతో నీటిని తీసుకొనిరావలెను) అనునపుడు చెప్పినవిధముగనే ఇష్టమున్నచో చేయవచ్చును అని చెప్పుట కుదరదు. అచ్చట విధివాక్యమందు ఫలసంబంధము పశువును ఇష్టపడువాడు ప్రణయేత్ అని యున్నవిధముగనే 'ఓమితి ఉద్గీథముపాసీత' అను విధివాక్యమందు ఉద్గీథసంబంధము మాత్రమే ఉన్నది. ఫలసంబంధము లేనందున గోదోహనమును దృష్టాంతముగా తీసుకొనకూడదు. "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అను శ్రుతివాక్యములో కరోతి అని వర్తమానప్రయోగమున్నందున ఫలసంబంధము ఉన్నట్లుగా తెలియుచున్నదని చెప్పుటకు లేదు. ఉపాసనమును విధించు వాక్యమందు అవ్యభిచరితక్రతు సంబంధులైన ఉద్గీథాదుల సంబంధముచేత నిశ్చయింపబడిన అంగభావము వాక్యాంతరములోని వర్తమానాపదేశరూపఫలసంబంధనిర్దేశమును అర్థవాదముగనే గ్రహించవలెను. 'యస్య పర్ణమయీ జుహూ భవతి' అని పర్ణమయమైన జుహూవుచేత హోమము చేసినచో "న స పాపఞ్శ్లోకం శృణోతి అని చెప్పబడిన ఫలము అర్థవాదమని నిశ్చయింపబడినట్లే ఇచ్చట అర్థవాదమనియే చెప్పవలెను. కనుక, ఉపాసనమునకు



క్రత్వఙ్గభూతా ఇతి నియమేనోపాదేయా ఏవ ॥ 59 ॥

### ॥ పూ.సూ ॥ శిష్టేశ్చ ॥ 3-3-60 ॥

శిష్టిః శాసనమ్, విధానమిత్యర్థః । 'ఉద్గీథముపాసీత" ఇత్యుద్గీథాఙ్గతయోః ఉపాసనవిధానాచ్చోపాదాననియమః "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" ఇత్యాదివత్ విధివాక్యేఽధికారాన్తరాశ్రవణాత్ ఉద్గీథాఙ్గభావ ఏవ హి విధేయ ఇతి గమ్యతే ॥ 60 ॥

### ॥పూ.సూ.॥ సమాహారాత్ ॥ 3-3-61 ॥

"హౌతృషదనాద్ధైవాపి దురుద్గీథమనుసమాహరతి" (ఛాం.1-5-5) ఇతి ఉపాసనస్య సమాహారనియమో దృశ్యతే । దురుద్గీథవేదనవిహీనముద్గీథమ్ । వేదనహానావన్యేన సమాధానం బ్రువత్ తస్య నియమేన ఉపాదానం దర్శయతి॥ 61 ॥

---

ఆశ్రయమైన ఉద్గీథము క్రతువునకు అంగముగా ప్రయోగవిధిచే తప్పక గ్రహించుటవలె ఉద్గీథమును ఆశ్రయించియున్న ఉపాసనముకూడ ఉద్గీథమూలముగా అంగమగుచున్నదని నియమేన అన్ని యాగములలోను ఉపాసనమును అనుష్ఠించియే తీరవలెను. 59

### ॥ పూ.సూ.॥ శిష్టేశ్చ॥ 3-3-60 ॥

**సూత్రార్థము:- శిష్టేః చ=** విధింపబడియుండుటచేతగూడ (ఉద్గీథోపాసనము యాగాంగమే).

శిష్టి అనగా శాసనము, విధి యని అర్థము. ఉద్గీథముపాసీత అని ఉద్గీథమునకంగముగా ఉపాసనము విధింపబడియుండుటచేతకూడ ఉపాసనమును తప్పక(నియమేన)అనుష్ఠించవలెను అని తెలియుచున్నది. అనగా, "ఓమిత్యేతదక్షరముద్గీథ ముపాసీత" అను నప్పుడు ద్వితీయాశ్రుతిచేత ఉపాసనమునకు ఉద్గీథ-శేషత్వమును చెప్పుటచే ఉద్గీథముద్వారా క్రతువునకు అంగమగుటచే, ఆ ఉపాసనము క్రతువునకు అంగమని నిశ్చయింపబడుచున్నది. "వ్రీహీన్ ప్రోక్షతి" అనునప్పుడు ప్రోక్షణము వ్రీహికి శేషముగా క్రతువునకు అంగమైనట్లు ఇచ్చటకూడ గ్రహించవలెనని తాత్పర్యము. "గోదోహనేన పశుకామస్య ప్రణయేత్" అను వాక్యములోవలె అధికారాంతరశ్రవణములేనందున ఉద్గీథాంగపర్వమేగదా విధేయము అని తెలియుచున్నది. 60

### ॥ పూ.సూ. ॥ సమాహారాత్ ॥3-3-61 ॥

**సూత్రార్థము:- సమాహారాత్=** (ఉద్గాతకు జ్ఞానం లేనపుడు హోతకున్న జ్ఞానముతో) సమాధానము చేసుకొనవలెనని చెప్పుటచే (ఉద్గీథోపాసనము యాగమునకు అంగమే).

"హౌతృషదనాద్ధైవాపి దురుద్గీథం అనుసమాహరతి" అని ఉపాసనమునకు సమాహారనియమము చెప్పబడి యున్నది. అనగా, "ఏవం య ఉద్గీథః స ప్రణవో, యః ప్రణవః స ఉద్గీథః" అనునప్పుడు ఉద్గాతచే చెప్పబడు ఉద్గీథావయవమైన ప్రణవము, హోతచే చెప్పబడవలసిన ఋక్కుల చివరచెప్పబడు ఓంకారమును చేర్చి అనుసంధించవలెను. దీనిని ఉద్గాత, హోత చేయవలెనని విధింపబడి, ఉద్గాతచే వెనుక చెప్పబడినట్లు ప్రణవముతో అనుసంధానము చేయబడనిచో, హౌతృషదనాద్ధైవాపి దురుద్గీథం అనుసమాహరతి అని దోషనివృత్తిప్రకారము చెప్పబడినది. సమాహారమనగా, సమాధానము. దురుద్గీథము వేదనహీనమైన ఉద్గీథము. వేదనములేక అనగా ఉపాసనముచేయకున్న చెప్పబడినచో దుష్టమగును. కనుక హౌతృషదనముచే ఆ దోషమునకు సమాధానము అనగా పరిహారము చెప్పబడుటచే వేదనము- ఉపాసనము తప్పక అనుష్ఠింపబడవలెనని తేలుటచేత, ఉపాదాన నియమము సిద్ధము. 61.

**॥పూ.సూ.॥ గుణసాధారణశ్రుతేశ్చ ॥ 3-3-62 ॥**

ఉపాసనగుణస్య ఉపాసనాశ్రయస్య ప్రణవస్య సోపాసనస్య, "తేనేయం త్రయీవిద్యా వర్తతే – ఓమిత్యాశ్రావయతి, ఓమితి శంసతి, ఓమిత్యుద్గాయతి" (ఛాం.1-1-19) ఇతి సాధారణశ్రుతేశ్చ ఉపాసనసమాహారో గమ్యతే। 'తేన' ఇతి ప్రకృతపరామర్శాత్ సోపాసన ఏవ ప్రణవః సర్వత్ర సంచరతి। అత ఉపాసనస్య ప్రణవసహభావనియమదర్శనాచ్చోద్గీథాద్యుపాసనానాముద్గీథాదివత్ నియమేనోపాదానమ్॥62॥

ఇతి ప్రాప్త ఉచ్యతే –

**॥సి.సూ.॥ న వా తత్సహభావాశ్రుతేః ॥3-3-63 ॥**

న చైతదస్తి, యదుద్గీథాద్యుపాసనానాం క్రతుషూద్గీథాదివత్ ఉపాదాననియమః ఇతి ॥ కుతః? తత్సహభావాశ్రుతేః; ఉద్గీథాఙ్గభావాశ్రుతేరిత్యర్థః । అఙ్గభావే హి సహభావనియమో భవతి । యద్యపి, "ఉద్గీథముపాసీత" ఇత్యస్మిన్ పదసముదాయేఽధికారాన్తరం న ప్రతీయతే – తథాపి తదనన్తరమేవ "యదేవవిద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" ఇతి విద్యాయాః క్రతువీర్యవత్తరత్వం ప్రతి సాధనభావః ప్రతిపాద్యతే। తేన క్రతుఫలాత్ పృథగ్భూతఫల-సాధనభూతా విద్యా, ఉద్గీథముపాసీతేతికర్తవ్యతయా విధీయతే। క్రతుఫలాత్ పృథగ్భూతఫలసాధనతయా అవగతస్య ఉపాసనస్య క్రత్వఙ్గభూతోద్గీథాఙ్గతయా వినియోగో నోపపద్యతే। అత(థ) ఉపాసనస్యాశ్రయాపేక్షాయాం సన్నిహిత ఉద్గీథాశ్రయమాత్రం భవతి। ఉద్గీథశ్చ క్రత్వఙ్గభూత ఇతి క్రతుప్రయుక్త ఉద్గీథాద్యాశ్రయే ఉపాసనే క్రత్వధికారిణ ఏవ క్రతోర్వీర్యవత్తరత్వేచ్ఛా-నిమిత్తమిదమిదమధికారాన్తరమితి న క్రతుషు తదుపాదాననియమః। వీర్యవత్తరత్వం చ క్రతుఫలస్య ప్రబలకర్మాన్తర-

**॥పూ.సూ.॥ గుణసాధారణ్యశ్రుతేశ్చ ॥ 3-3-62 ॥**

**సూత్రార్థము:** ***గుణసాధారణ్య శ్రుతేశ్చ***= (ప్రణవముయొక్క) గుణమైన ఉపాసనమునకు సాధారణమైన స్వభావము చెప్పబడుటచేతను కూడ.

ఉపాసనగుణమునకు అనగా ఉపాసనమునకు ఆశ్రయమైన ప్రణవమునకు, అనగా,ఉపాసనవిషయత్వ విశిష్ట ప్రణవమునకు, ప్రణవమును ఉపాసించుటను గుణమని సూచించుచున్నారు. "తేనేయం త్రయీ విద్యా వర్తతే" , "ఓమిత్యాశ్రావయతి ఓమితి శంసత్ ఓమితి ఉద్గాయతి" అని ఉపాసనముతోకూడిన ప్రణవమును అంతటను చెప్పియుండుటచే ఉపాసనసమాహారము అనగా అనువృత్తి యున్నదని స్పష్టమగుచున్నది. అనగా, 'తేన' అని ప్రకృతమును పరామర్శించుటచే, ప్రణవము అంతటను ఉపాసనముతోకూడనే సంచరించుచున్నదని తాత్పర్యము. అందుచే ఉపాసనమునకు ప్రణవసహభావము - అనగా ప్రణవముతో కలసియుండుట కనబడుటచే ఉద్గీథోపాసనములకు ఉద్గీథమువలె తప్పక ఉపాదానము అనుష్ఠింపబడవలెనని నిశ్చయించవలెను. 62.

**॥ సి.సూ.॥ న వా తత్సహభావాశ్రుతేః ॥ 3-3-63 ॥**

**సూత్రార్థము:-** ***తత్సహభావాశ్రుతేః*** = ఉద్గీథమునకు యాగాంగమగు స్వభావము చెప్పబడనందున, ***న వా*** = (ఉద్గీథోపాసనము యాగాంగమనుట) సరి కాదు.

ఉద్గీథాద్యుపాసనములను యాగములలో ఉద్గీథాదులవలె తప్పక అనుష్ఠింపబడవలెనను నియమము లేదు. న చ ఏతదస్తి- ఎందులకనగా, తత్ సహభావాశ్రుతేః- ఉపాసనమునకు నియమేన సహభావము అనగా అంగభావము చెప్పబడనందున, ఉపాసనమును నియమేన అనుష్ఠించవలెననుటకు లేదు. అంగ మనగా, అంగితో కలసి యుండవలెనను నియమము గలదు. అయినను, "ఉద్గీథ ముపాసీత" అనునప్పుడు అధికారాంతరము- ఫలాంతరసాధనత్వము చెప్పబడలేదు. అయినను తరువాత "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి" అని క్రతువుయొక్క వీర్యవత్తరత్వరూపా- ప్రతిబంధరూప ఫలసాధనభావము చెప్పబడుచున్నది. కనుకనే యాగఫలమైన స్వర్గఫలముకంటెను వేరైన ఫలమునకు సాధనభూతమైన విద్య "ఉద్గీథముపాసీత' అని ఉపాసనము చేయవలెనని విధింపబడుచున్నది. క్రతుఫలము కంటెను, వేరైన ఫలమునకు సాధనముగా చెప్పబడిన ఉపాసనమునకు క్రత్వఙ్గభూతోద్గీథమునకు అంగముగా చెప్పుట, ఉపపన్నము కానేరదు ఉపాసనమునకు ఆశ్రయాపేక్షరాగా- దేనిని ఉపాసనము చేయవలెనను అపేక్ష రాగా సన్నిహితమైన ఉద్గీథము ఆశ్రయమాత్రమగుచున్నది. ఉద్గీథము క్రతువునకు అంగమగుచున్నది. యాగప్రయుక్తమైన ఉద్గీథాది ఆశ్రయమైన ఉపాసనమందు క్రతువును చేయువారే యాగము ప్రతిబంధకములు లేకుండ ఫలమును ఇయ్యవలెనను వీర్యవత్తరత్వరూపేచ్ఛ మాత్రము ఇక్కడ అధికారాంతరము. కనుక, యాగములలో నియమేన ఉపాసనమును అనుష్ఠించవలెనను నియమము లేదు. వీర్యవత్తరత్వము అనునది యాగముయొక్క ఫలమునకు ప్రబలమైన కర్మాన్తరముచే పాపముచేత ప్రతిబంధకము కలుగకుండనుండుట అని అర్థము. అనగా, చేయు యాగమునకు విలంబము లేకుండ ఫలమును సాధించియిచ్చుచున్నదని అర్థము. పర్ణతాదులు "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అని విద్యయే ఫలసాధనమైనట్లు అపాపశ్లోకఫలమును గురించి సాక్షాత్తుగా సాధనభావము చెప్పబడలేదు. క్రత్వంగభూతజుహువాదిద్వారా అంగమగుటలో విరోధమేమియు లేనందున అంగభూతమైన పర్ణాదులకు ఫలాంతరసాధనత్వము సంభవించదు. కనుక అచ్చట ఫలశ్రుతి అర్థవాదమాత్రమైనది.

అనగా, ఫలసంబంధము విధివాక్యమందు చెప్పబడియుండుటగాని, వాక్యాంతరములో చెప్పబడుట గాని పురుషార్థత్వముకొరకును, క్రతువుకొరకును కారణము కానేరదు. కాని, యాగముకొరకు అన్నచో క్రత్వర్థత్వే ఫలసాధనములురెంటికిని విళంబితప్రతీతిత్వము ప్రయోజనము. వీటిలో ఏదో ఒకదానికే అవిలంబితప్రతీత్వము - పురుషార్థత్వే ప్రయోజనమగుచున్నది. "యస్య పర్ణమయీ జుహూర్భవతి" అను వాక్యములో ఫలము "నసపాయ శ్లోకం శృణోతి" అని వేరొకవాక్యంలో ఫలము చెప్పబడియున్నందున వాక్యాంతరములో నుండుటచే దాని ప్రతీతి- అనగా దానిని గురించిన జ్ఞానము ఆలస్యముగా వచ్చుచున్నది. తృతీయావిభక్తిలేనందున, పర్ణము సాధనమనియు విలంబముగనే తెలియునట్లున్నది. కనుక పర్ణత క్రత్వర్థ మగుచున్నది. గోదోహనేన పశుకామస్య ప్రణయేత్ అను వాక్యమందు పశుకామః అను ఫలము అదేవాక్యములో నున్నందున దానియొక్క - ఫలముయొక్క ప్రతీతి ఆలస్యము లేకుండ కలుగుచున్నది. గోదోహనము క్రియారూపముకానందున అది ఫలసాధనము కానేరదు. అపాం- ప్రణయనజలమును తీసుకొనివచ్చుట-మూలముగా, క్రియ కల్పింపబడవలసినందున, ఫలసాధనత్వప్రతీతి ఆలస్యముగా కలుగుచున్నది. కనుక, ఫలము, తత్సాధనములలో ఒకటి విలంబము లేకుండా కలుగుటచే అచ్చట ఫలశ్రుతి అర్థవాదము కాదు. కనుక, యాగఫలముకంటెను వేరు ఫలసాధనమగుటచే గోదోహనము పురుషార్థమగుచున్నది.

ప్రకృతమున ఉద్గీథోపాసనవిషయమందు "యదేవ విద్యయా, కరోతి శ్రద్ధయా తదేవ వీర్యవత్తరం భవతి"

ఫలేనాప్రతిబన్ధ ఇత్యుక్తమ్। క్రతోరవిలంబితఫలత్వమిత్యర్థః। పర్ణతాదీనాం తు "యదేవ విద్యయా కరోతి... తదేవ వీర్యవత్తరం భవతి" ఇతి విద్యాయాః ఫలసాధనత్వవత్, అపాపశ్లోకశ్రవణాదిఫలం ప్రతి సాక్షాత్సాధనభావో న శ్రుత ఇతి క్రత్వఙ్గభూత జుహ్వాద్యఙ్గతయా వినియోగావిరోధాత్ తదఙ్గభూతానాం ఫలాన్తరసాధనభావకల్పనానుపపత్తే స్తత్ర ఫలశ్రుతి రర్థవాదమాత్రం స్యాత్॥ 63.

## ॥ సి.సూ.॥ దర్శనాచ్చ ॥ 3-3-64 ॥

దర్శయతి చ శ్రుతిరుపాసనోపాదానానియమమ్ "ఏవంవిద్ధహ వై బ్రహ్మా యజ్ఞం యజమానం సర్వాశ్చర్త్విజోऽభిరక్షతి" (ఛాం. 4-17-10) ఇతి బ్రహ్మణో వేదనేన సర్వేషాం రక్షణం బ్రువతీ ఉద్గాతృప్రభృతీనాం వేదనస్యానియమే సతి ఏతదుపపద్యతే

---

అను చోట విద్యయా అని తృతీయావిభక్తియున్నందున, విద్యకు ఫలసాధనము విలంబము లేకనే తెలియుచున్నది. అది క్రియారూపమైనందున, సాక్షాత్తుగా, ఫలసాధనమగుచున్నది. వీర్యవత్తరత్వరూపఫలము వాక్యాంతరముచే తెలియుటచేత దాని ప్రతీతి విలంబితముగా కలుగుచున్నది. అనగా, ఫల, తత్సాధనత్వ ప్రతీతులలో ఏదో ఒకటి విలంబములేక కలుగుచున్నది అని గోదోహనమునకును దీనికిని సరిపోయియుండుటచే ఫలశ్రుతి అర్థవాదము కాదుగనుక, క్రతుఫలముకంటెను వేరైన వీర్యతరత్వరూపఫలమునకు సాధనముగనుక గోదోహనాదులవలె ఉద్గీథోపాసనమునకు పురుషార్థత్వము సిద్ధించుచున్నది. దానిచే 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి' అను విద్యకు ఏది విషయము అను జిజ్ఞాస కలుగగా, "ఓమిత్యేదక్షరం ఉద్గీథ ముపాసీత" అను వాక్యము ఉద్గీథరూపవిషయమును తెలుపుచున్నది. అంగమునకు విరోధియైన వేరొకఫలమునకు సాధనముగా చెప్పియుండుటచే ఉపాసనమునకు ఉద్గీథాంగత్వమును చెప్పుటలేదు. కనుక, ఉద్గీథోపాసనమునకు క్రతువులో అనగా యాగములో ఉపాదాన నియమములేదు. అనగా, యాగానుష్ఠానకాలమందు ఉద్గీథోపాసనము అవశ్యము చేయవలెనను నియమము లేదని అర్థము. 63.

## ॥ సి.సూ. ॥ దర్శనాచ్చ ॥ 3-3-64 ॥

**సూత్రార్థము:-** ***దర్శనాత్ చ***= (ఉద్గీథోపాసనము యాగాంగము కాదని వేదవాక్యము) చెప్పు (చూపించు)టచేత, (ఉద్గీథోపాసనమును యాగమందు ఎన్నడును స్వీకరించవలసిన అవసరము లేదు.

వెనుకటి సూత్రములో పూర్వపక్షయుక్తి నిరాకరింపబడినది. ఈ సూత్రమందు అతడు చెప్పిన హేతువులు నిరాకరింపబడుచున్నవి. శ్రుతి ఉపాసనోపాదానానియమమును చేయుచున్నది. అనగా, "ఏవం విద్వహవై బ్రహ్మ యజ్ఞం యజమానం సర్వాంశ్చ ఋత్విజో అభిరక్షతి" - "ఏవం విత్- యద్వృక్తోరిష్యేత్ భూః స్వాహేతి గార్హపత్యే జుహుయాత్" అనినట్లు దోషపరిహారరూపమైన బ్రహ్మయొక్క వేదనము యజ్ఞాదులను రక్షించుచున్నదని శ్రుతియొక్క అర్థము. బ్రహ్మ అని పేరుగల ఋత్విక్కర్తృకమైన వేదనముచే ఉద్గాతృప్రభృతి ఋత్విక్కులకు రక్షణము చెప్పబడియుండుటచేతను, ఉద్గీథోపాసనమునకు అనియమము సిద్ధించుచున్నది. ఇచ్చట చెప్పబడిన రక్షణము క్రతుఫలాప్రతిబంధరూపము. ఇట్టి క్రత్వప్రతిబంధరక్షణరూపఫలము బ్రహ్మాఖ్యఋత్విక్కర్తృకోపాసనముచేతనే సిద్ధించునని చెప్పియుండుటచే ఉద్గీథోపాసనమునకు అనియతత్వము- అనగా నియమము లేకపోవుట వెనుక చెప్పిన శ్రుతిచే చెప్పబడినట్లైనది.

హౌత్రృషనాద్ద్వావాపి ఇత్యాదిదోషపరిహారము ఉద్గీథోపాసనముతోకూడ యాగమును చేయు



। అనేన లింగేన పూర్వోక్తానాం సమాహారాదిలిఙ్గానాం ప్రాయికత్వమవగమ్యతే। అతో అనియమ ఏవేతి స్థితమ్ ॥ 64 ॥

॥ఇతి యథాశ్రయభావాధికరణమ్ ॥ 26 ॥

॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే

తృతీయాధ్యాయస్య గుణోపసంహారనామ తృతీయః పాదః ॥

---

సంకల్పముతో ఆరంభించి ఉపాసనమును చేయకపోయినచో, దానికి ప్రాయశ్చిత్తమును విధించుచున్నది. "తేనేయం త్రయీ విద్యా వర్తతే" అన్నచోట తచ్ఛబ్దము పూర్వప్రకృతమైన ఉద్గీథమాత్రమును పరామర్శించుచున్నది. "ఏవంవిద్వా వై బ్రహ్మ అను శ్రుతిలో చెప్పబడిన రక్షణముచేతనే జ్ఞాపింపబడుచున్నది. అందుచేతనే వెనుక చెప్పబడిన హేతువులచే విరోధమేమియు లేదు. కనుక ఉద్గీథోపాసనమును యాగములలో నియమేన అనుష్ఠించవలెనని లేదని సిద్ధించుచున్నది. 64

యదాశ్రయభావాధికరణము ముగిసెను.

మూడవ అధ్యాయములో గుణోపసంహారపాదమను మూడవ పాదము ముగిసెను.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీ శారీరకమీమాంసాభాష్యే

తృతీయాధ్యాయే అంగపాదనామ చతుర్థః పాదః

## ॥ పురుషార్థాధికరణమ్ ॥ 3-4-1 ॥

॥ సి.సూ. ॥ పురుషార్థోఽతశ్శబ్దాదితి బాదరాయణః ॥ 3-4-1 ॥

గుణోపసంహారానుపంహారఫలా విద్యైకత్వనానాత్వచిన్తా కృతా; ఇదానీం విద్యాతః పురుషార్థః, ఉత విద్యాంగకాత్ కర్మణ ఇతి చిన్త్యతే. కిం యుక్తమ్? అతః- విద్యాతః పురుషార్థ ఇతి భగవాన్ బాదరాయణో మన్యతే; కుతః? శబ్దాత్। దృశ్యతే హ్యౌపనిషదః శబ్దో విద్యాతః పురుషార్థం బ్రువన్, "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (తై.ఆ.1) "వేదాహమేతం పురుషం మహాన్తమాదిత్యవర్ణం తమసః పరస్తాత్। తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ"(ఉత్తరనా), "యథా నద్యః స్యన్దమానాః సముద్రే అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ। తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్" (ముం. 3-2-8) ఇత్యాదిః ॥ 1 ॥

అత్ర పూర్వపక్షీ ప్రత్యవతిష్ఠతే -

॥పూ.సూ॥ శేషత్వాత్పురుషార్థవాదో యథాఽన్యేష్వితి జైమినిః ॥ 3-4-2 ॥

నైతదేవం- యద్విద్యాతః పురుషార్థావాప్తిః శబ్దాదవగమ్యతే -ఇతి। న హ్యేషః "బ్రహ్మవిదాప్నోతి పరం' ఇత్యాదిశబ్దో వేదనాత్ పురుషార్థావాప్తి మవగమయతి, కర్మసు కర్తృభూతస్య ఆత్మనో యాథాత్మ్యవేదనప్రతిపాదనపరత్వాత్। అతః కర్తుః సంస్కారద్వారేణ విద్యాయాః క్రతుశేషత్వాత్ తత్ర ఫలశ్రుతిరర్థవాదమాత్రమ్; యథాఽన్యేషు ద్రవ్యాదిషు – ఇతి జైమినిరాచార్యో

---

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ భగవద్రామానుజవిరచితమైన శారీరకమీమాంసాభాష్యములో

మూడవ అధ్యాయములో అంగపాదమను నాలుగవ పాదము.

## ॥ పురుషార్థాధికరణము ॥3-4-1 ॥

**సంగతి:-** వెనుకటి పాదము గుణోపసంహారపాదము. అందులో గుణోపసంహారఫలకముగా విద్యైక్యచింతనము, విద్యానానాత్వచింతనమును, చేయబడినవి. ఈ పాదమునకు అంగపాదము అని పేరు. ఉపాసనావిచారము చేసిన పిదప, అంగపాదమును ప్రసాదించుచున్నారని అర్థాత్సిద్ధము. విద్యకు అంగిత్వము సిద్ధించినగదా అంగవిచారము చేయుట సాధ్యమగును! కనుక, అంగవిచారము చేయుటకు ఉపయోగముగా మొదటి అధికరణములో విద్యకు అంగిత్వము స్థాపింపబడుచున్నది. ఇప్పుడు - అంగపాదములో విద్య వలన పురుషార్థము లభించునా? లేక విద్యాంగమైన కర్మచే ఫలము లభించునా? అను శంకయే సంగతి- అనగా, వెనుకటి పాదములో విచారము విద్యనుగురించినది. ఈ పాదములో విద్యాంగమైన కర్మనుబట్టి విచారింపబడుచున్నది అని పాదసంగతి. లేక, వెనుకటి పాదాంతాధికరణములో ఉద్గీథవిద్యకు పృథక్ఫలత్వేన పురుషార్థసాధకత్వము చెప్పబడినది. ఇప్పుడు విద్యకు పురుషార్థత్వము సిద్ధింపబడుచున్నదని సంగతి.

**విషయము:-** పురుషార్థసాధనతని గురించినది.

**సంశయము:-** పురుషార్థము - ఫలము విద్యచే సిద్ధించునా? లేక విద్యాంగమైన కర్మవలననా?

**సంశయము వచ్చుటకు కారణము:-** 'బ్రహ్మవిదాప్నోతి పరం' ఇత్యాది శ్రుతివాక్యములను పరామర్శించి చూచినచో, విద్యచేతనే పురుషార్థము సిద్ధించునని తోచుచున్నది. మరియు "అధీత్య స్నాయాత్" ఇత్యాది ఆచారాది వాక్యములను చూచినచో కర్మచేతనే పురుషార్థమని తోచుచున్నది. కనుక, విద్యకు కర్మ అంగమా? లేక కర్మకు విద్యఅంగమా అని నిశ్చయించలేనివారికి సందేహము కలుగుచున్నది.

**॥ సి.సూ.॥ పురుషార్థోఽతశ్శబ్దాదితి బాదరాయణః ॥ 3-4-1 ॥**

**సూత్రార్థము:-** **అతః=** (వెనుకటి పాదమందు విచారింపబడిన) బ్రహ్మవిద్యలనుండి, **పురుషార్థః=** మోక్షమనెడి ప్రయోజనము (కలుగుచున్నది), **శబ్దాత్=** వేదవాక్యము అట్లు చెప్పుటచేత, **ఇతి=** అని, **బాదరాయణః=** బాదరాయణులను బ్రహ్మసూత్రకారులు భావించుచున్నారు.

**సిద్ధాంతము:-** అతః- విద్యచేతనే, పురుషార్థః-పురుషార్థము లభించుచున్నదని బాదరాయణులు చెప్పుచున్నారు. ఎందుకనగా, శబ్దాత్- 'బ్రహ్మవిదాప్నోతి పరమ్'(బ్రహ్మమును ఉపాసించినవాడు బ్రహ్మమును పొందుచున్నాడు), 'వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ తమేవం విద్వాన్ అమృత ఇహ భవతి। నాన్య పన్థా విద్యతే అయనాయ' (ప్రకృతికి మీదిలోకములో కోటిసూర్యసమప్రభగలవాడైన పురుషుని నేను మహాత్మగా తెలుసుకొనుచున్నాను. అతడిని ఉపాసించువాడే ఇచ్చట ముక్తతుల్యుడగుచున్నాడు. మోక్షమును పొందుటకు అతడిని ఉపాసించుటతప్ప వేరు ఉపాయము లేదు.), 'యథా నద్యః స్యన్దమానాః సముద్రే అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ, తథా విద్వాన్ నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషం ఉపైతి' (నదులు సముద్రమును చేరుటయు, గంగ, యమున ఇత్యాది పేరులను, రూపములను పోగొట్టుకొనినవై సముద్రములో కలిసిపోవుచున్నవో, అదే విధముగా, విద్వాంసుడు దేవమనుష్యాదినామరూపములనుండి విముక్తుడై పరమపురుషుని పొందుచున్నాడు.) అను ఉపనిషద్వాక్యములు విద్యచేతనే పురుషార్థము అని చెప్పుచున్నవి. 'బ్రహ్మవిదాప్నోతి పరం' అను వాక్యము విద్యచే బ్రహ్మమును పొందుటను చెప్పుచున్నది.

వేదాహమేతం అను వాక్యము విద్యకు బ్రహ్మప్రాప్తిహేతుత్వము ప్రతిబంధకనివృత్తిద్వారకమనియు, బ్రహ్మమునకు దివ్యమంగళవిగ్రహవిశిష్టత్వము ఉపాయాన్తరనిషేధమనియు చెప్పబడుచున్నవి.

యథా నద్యః అను వాక్యములో ఉభయం- వెనుక చెప్పబడిన రెండును అభిప్రేతములు.

**॥పూ.సూ.॥ శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమినిః ॥ 3-4-2 ॥**

**సూత్రార్థము:-** **శేషత్వాత్=** (విద్యయనునది యాగమునకు) శేషముగా నున్నది గనుక, **పురుషార్థవాదః=** కర్తయైన పురుషుని కీర్తించునట్టి అర్థవాదమే యగును. **యథా అన్యేషు=** ద్రవ్యము మొదలైన ఇతరవిషయములలోవలె, **ఇతి జైమినిః=** అని జైమిని మహర్షి భావించుచున్నారు.

విద్యాతః- విద్యచేత, పురుషార్థః పురుషార్థము సిద్ధించుచున్నదనునది శబ్దముచేత తెలియుచున్నదని చెప్పుట యక్తము కాదు. "ఆదిత్యో యూపః- యూపస్తంభము ఆదిత్యుడు అనునది ప్రత్యక్షప్రమాణమునకు విరోధించుచున్నందున, ఎట్లు స్తోత్రపరముగా చెప్పుచున్నామో, అట్లే బ్రహ్మవిదాప్నోతి పరం ఇత్యాది వాక్యములు విద్యచేతనే పురుషార్థమని చెప్పుటలేదు. కర్మలకు కర్తయైన ఆత్మయొక్క యాథాత్మ్యమును - యథార్థతను

**మన్యతే। తదుక్తమ్, 'ద్రవ్యగుణసంస్కారకర్మసు పరార్థత్వాత్ ఫలశ్రుతిరర్థవాదః స్యాత్ (పూర్వమీ. 4-3-1) ఇతి।**

---

ఈ వాక్యములు చెప్పుచున్నవి. కనుక, కర్తయొక్క సంస్కారద్వారముగా విద్యయనునది క్రతుశేషముగనుక అచ్చట చెప్పబడిన ఫలశ్రుతిని అర్థవాదముగనే గ్రహించవలెను. అనగా, క్రతుసంస్కారద్వారముగా విద్యకు క్రతుశేషత్వము సిద్ధించుటచే అచ్చట చెప్పబడు ఫలశ్రుతి అర్థవాదమాత్రమే- స్తుతిమాత్రమే. 'ద్రవ్యము సంస్కారము, కర్మ' వీటిలో ఉన్న ఫలశ్రుతి అర్థవాదమే. అనగా స్తోత్రమే. ఎందుకనగా, ఇవి పరార్థములే గనుక - అని అభిప్రాయపడుచున్నారు. దీనిని "ఫలశ్రుతిః అర్థవాదః స్యాత్" అని పూర్వమీమాంస(4-3-1)లో చెప్పుచున్నారు. (పరార్థముగనుక, - వేరు కార్యముకొరకు చెయ్యబడునదిగనుక అచ్చట చెప్పబడు ఫలము అర్థవాదమే)

అనగా, వ్రీహ్యాదిప్రోక్షణము వ్రీహిద్వారా కర్మకు శేషమగుటవలె, విద్య ఆత్మద్వారా క్రతువునకు శేషమగుచున్నది. విద్య ఆత్మకు శేషముగా తెలియుచున్నది. "ఆత్మా జ్ఞాతవ్యః, ఆత్మా వా అరే ద్రష్టవ్యః, ఆత్మాన ముపాసీత' అని ద్వితీయాశ్రుతి ద్వయప్రత్యయములచే కర్మల కర్తృభూతాత్మసంస్కారత్వము తెలియుచున్నది. "అధీత్య స్నాయాత్" (వేదమును అధ్యయనము చేసిన పిదప స్నాతకవ్రతమును అనుష్ఠించవలెను.) అని శ్రుతి చెప్పియుండుటచేత జ్ఞానము కర్మశేషము అని తెలుపుచున్నది. వ్రీహ్యాదులకు శేషభూతమైన, విహితమైన ప్రోక్షణాదులకు క్రతుశేషత్వము ద్వారభూతవ్రీహ్యాదులు క్రతుశేషమగుటచే ఎట్లు ఉపపన్నమగుచున్నదో, అట్లే ఆత్మశేషభూతమైన జ్ఞానమునకు కర్మశేషభూతమైన ఆత్మద్వారా కర్మశేషత్వము సిద్ధించుచున్నది అనుటచే జ్ఞాతవ్యమైన ఆత్మ క్రతుశేషభూతమే. ఆత్మ కర్మలలో కర్తగానున్నందున, కర్మశేషభూతత్వము ఆత్మకు సిద్ధించుచున్నది. ఆత్మ యనగా జీవుడేగదా!. దాని స్వరూపమును వేదాంతవాక్యజాతము ప్రతిపాదించుచున్నది.

అయ్యా! కర్తృసంస్కారముద్వారా విద్యకు క్రత్వనుప్రవేశము - అనగా క్రత్వంగత్వము చెప్పుట యుక్తము కాదు. కర్తృత్వము లౌకిక, వైదిక సాధారణము గనుక, అవ్యభిచరితమైన కర్తృత్వము చెప్పుటకే లేదు. అందుచే క్రత్వంగత్వము ఆత్మకు సిద్ధించదు.

స్వామీ! ఇట్లు చెప్పుటయు యుక్తము కాదు. లౌకికమైన కర్మలను చేయువాడు దేహాతిరిక్తముగా ఆత్మను తెలుసుకొనకపోయినను, అతడికి కర్తృత్వము సిద్ధించుచున్నది. ఆత్మ దేహాతిరిక్తము, నిత్యము. ఇట్లు భావించువానికే యాగములో కర్తృత్వము సిద్ధించుటచే, అవ్యభిచరితమగుచున్నది. ఇటువంటి స్వరూపమును ప్రతిపాదించుటచే దీనిద్వారా యాగమందు అనుప్రవేశము వ్యభిచరితముకాదు. కనుక, విద్య క్రతుశేషమగు చున్నది. అందుచే విద్యచే పురుషార్థము లభించుట అని చెప్పుట కుదరదు. కర్మచేతనే పురుషార్థము సిద్ధించుచున్నది.

అయ్యా! ఇట్లు చెప్పుట యుక్తముకాదు. లౌకికమైన కర్మలను చేయువాడు ఆత్మ దేహాతిరిక్తమని తెలసుకొనకపోయినను, అతడికి కర్తృత్వము సిద్ధించుచున్నది. దేహాతిరిక్తమై, నిత్యమైన ఆత్మ అని తెలుసుకొనినవానికే యాగకర్తృత్వము సిద్ధించుటచే అవ్యభిచరితమగుచున్నది. ఇట్టి స్వరూపమును ప్రతిపాదించుటచే, దీనిమూలముగా యాగమందు అనుప్రవేశము వ్యభిచరితము కానేరదు. కనుక విద్య క్రతుశేషమగుచున్నది.



**నను చ- కర్మసు కర్తుర్జీవాదన్యో ముముక్షుభిః ప్రాప్యతయా వేదాన్తేషు వేద్య ఉపదిశ్యత ఇతి ప్రాగేవోపపాదితమ్ "నేతరోఽనుపపత్తేః (1-1-17), "భేదవ్యపదేశాచ్చ" (1-1-18), "అనుపపత్తేస్తు న శారీరః"(1-2-3), "ఇతరపరామర్శాత్ స ఇతి చేన్నాసంభవాత్" (1-3-17) ఇత్యేవమాదిభిః సూత్రైః। తదేవ బ్రహ్మ తత్త్వమస్యాది సామానాధికరణ్యేన జీవాదనతిరిక్తమిత్యేతదపి, 'అధికం తు భేదనిర్దేశాత్'(2-1-22) ఇత్యేవమాదిభిర్నిరస్తమ్। సామానాధికరణ్యనిర్దేశశ్చ "ఐతదాత్మ్యమిదం సర్వమ్॥" (ఛాం.6-8-7), "సర్వం ఖల్విదం బ్రహ్మ'(ఛాం.4-14-1) ఇతి చేతనాచేతనసాధారణః, "యః పృథివ్యాం తిష్ఠన్... య ఆత్మని తిష్ఠన్"(బృ.మ.6-7) ఇత్యాదినాఽవగతతత్తదాత్మతయాఽవస్థితినిబన్ధన ఇతి "అవస్థితేరితి కాశకృత్స్నః' (శారీ.1-4-22) ఇత్యాదిభిరుపపాదితమ్। తత్ కథం కర్మసు కర్తురాత్మనో యాథాత్మ్యోపదేశపరా వేదాన్తశబ్దా ఇతి విద్యాయాః కర్మాఙ్గత్వం ప్రతిపాద్యతే?**

**ఉచ్యతే – వేదాన్తవాక్యేష్వేవ విద్యాయాః కర్మప్రాధాన్యం సూచయద్భిర్లిఙ్గైః తదుపబృంహితసామానాధికరణ్యనిర్దేశేన**

---

అందుచే విద్యచే పురుషార్థము - ఫలము లభించుచున్నదని చెప్పుట కుదరదు. కర్మచేతనే పురుషార్థము సిద్ధించుచున్నది. అనగా, ఫలము లభించుచున్నది.

అయ్యా యాగాది కర్మలను చేయు జీవునికంటె వేరైన పరమాత్మ, మోక్షమును కోరువారిచే ప్రాప్యునిగా పొందబడదగినవాడని వేదాంతములలో ఉపనిషత్తులలో ఉపదేశింపబడియున్నదని వెనుకనే చెప్పియున్నాము. "నేతరోనుపపత్తేః" (1-1-17) (పరమాత్మ కంటెను, ఇతరః-ఇతరమైన జీవశబ్దముచేత చెప్పబడువాడు ముక్తదశను పొందియున్నను, మాంత్రవర్ణికుడు కానేరడు. ఎందువలన అనగా, అనుపపత్తేః- ముక్తావస్థలోనివాడైన ఆత్మకు నిరుపాధిక విపశ్చిత్వము సంభవించదు), "భేదవ్యపదేశాత్ చ అన్యః" (1-1-22) (య ఆదిత్యే తిష్ఠన్ ఆదిత్యాదన్తరః ఇత్యాదిశ్రుతులచే జీవునికంటెను పరమాత్మ, భేదవ్యపదేశాత్-వేరైనవానిగా చెప్పబడుటచేతను), "అనుపపత్తేస్తు న శారీరః"(1-2-3) "ఇతరపరామర్శాత్స ఇతి చేత్ న అసంభావాత్" (1-3-17) ఇత్యాది సూత్రములలో చెప్పబడియున్నది. "తత్త్వమసి" అను శ్రుతి సామానాధికరణ్యమును చెప్పుటచేత, జీవునికంటెను బ్రహ్మము వేరైనది కాదు, రెండును ఒకటే అని చెప్పుటయును, "అధికంతు భేదనిర్దేశాత్" (2-1-22) (ఆధ్యాత్మిక, ఆధిభౌతికాది దుఃఖసంబంధార్హుడైన ప్రత్యగాత్మకంటే బ్రహ్మము, అధికం- అర్థాన్తరభూతము, వేరైనది. ఎందుచేతననగా, భేదనిర్దేశాత్- య ఆత్మని తిష్ఠన్ అను శ్రుతి ప్రత్యగాత్మకంటె వేరైనదిగా చెప్పియుండుటచేత). ఇటువంటి సూత్రములచే పూర్వమే నిరసించబడియున్నది.

స్వామీ! సామానాధికరణశ్రుతి "ఐతదాత్మ్యమిదం సర్వమ్", "సర్వం ఖల్విదం బ్రహ్మ"అను శ్రుతులచే చేతనాచేతనసాధారణముగా చెప్పబడియున్నదే అన్నచో, ఇది "యః పృథివ్యాం తిష్ఠన్", "య ఆత్మని తిష్ఠన్" ఇత్యాది ఘటకశ్రుతులచే చేతనాచేతనములలో పరమాత్మయైనవాడు ఆత్మగానున్నాడు. అవి- అనగా, ఆ చేతనాచేతనములు అతడికి శరీరముగా యున్నవని "అవస్థితే రితి కాశకృత్స్నః"(1-4-22) అను సూత్రములో చెప్పియున్నాము. ఇట్లుండగా, కర్మలలో కర్తయొక్క యాథాత్మ్యమును "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యాది వాక్యములు చెప్పుచున్నవి అని విద్యకు కర్మాంగత్వము ఎట్లు చెప్పుచున్నారు?

అయ్యా, దీనికి సమాధానము చెప్పుచున్నాము- వేదాన్తవాక్యములలోనే విద్యకు కర్మప్రాధాన్యతను సూచించు లింగములచేతను, దానిని ఉపబృంహిత సామానాధికరణ్యానిర్దేశముచేతను వేదాంతశబ్దములు

చ వేదాన్తశబ్దాః దేహాతిరిక్తజీవస్వరూపయాథాత్మ్యోపదేశపరా ఇతి బలాదభ్యుపగమనీయమితి పూర్వపక్షిణోఽభిప్రాయః। నను చ కర్తృసంస్కారముఖేన విద్యాయాః క్రత్వనుప్రవేశో న శక్యతే వక్తుమ్, కర్తృలౌకికవైదికసాధారణత్వేనావ్యభిచరిత క్రతుసంబంధిత్వాభావాత్। నైవమ్; లౌకికస్య కర్మణః కర్తుః దేహాదవ్యతిరిక్తత్వేఽప్యుపపత్తేః దేహాతిరిక్తనిత్యాత్మస్వరూపస్య క్రతావేవోపయోగాత్ తత్స్వరూపప్రతిపాదనముఖేన క్రత్వనుప్రవేశో న విరుధ్యతే। అతో విద్యాయాః క్రతుశేషత్వాత్ నాతః పురుషార్థః॥ 2 ॥

కాని పునస్తాని లిఙ్గాని, యదుపబృంహితసామానాధికరణ్య నిర్దేశేన వేదాన్తశబ్దా జీవస్వరూపపరా ఇతి నిర్ణీయన్తే తత్రాహ-

॥పూ.సూ.॥ ఆచారదర్శనాత్ ॥ 3-4-3 ॥

బ్రహ్మవిదాం ప్రాధాన్యేన కర్మస్వేవాచారో దృశ్యతే - అశ్వపతిః కేకయః కిల ఆత్మవిత్తమః తద్విజ్ఞానాయ ఉపగతాన్ తానృషీన్ ప్రత్యాహ - "యక్ష్యమాణో హ వై భగవన్తోఽహమస్మి'(ఛాం.5-11-5) ఇతి। తథా జనకాదయో బ్రహ్మవిదగ్రేసరాః

---

దేహముకంటె జీవుడు వేరైనవాడు - అతిరిక్తమని ఉపదేశించుచున్నవని మాత్రము బలాదభ్యుపగమనీయమ్ అని పూర్వపక్షియైన నాయొక్క అభిప్రాయము

కర్తృసంస్కారముద్వారా విద్యకు క్రత్వనుప్రవేశమును - క్రత్వంగత్వమును చెప్పుట యుక్తముకాదు. కర్తృత్వమనునది లౌకికవైదికములకు సాధారణముగనుక అవ్యభిచరితమైన కర్తృత్వమును చెప్పుటకు కుదరదు. కనుక క్రత్వంగత్వము ఆత్మకు సిద్ధించదు అను ఆక్షేపమునకు సమాధానము - అట్లు చెప్పుట యుక్తము కాదు. లౌకికమైన కర్మలను చేయువాడు తనను(ఆత్మను) దేహాతిరిక్తమని తెలుసుకొనకపోయినను, వానికి కర్తృత్వము సిద్ధించుచున్నది. ఆత్మ దేహాతిరక్తము, నిత్యమును అయినది అని తెలుసుకొనినవానికే యాగమందు కర్తృత్వము సిద్ధించుటచే అట్టి కర్తృత్వము అవ్యభిచరితమేగదా! ఇటువంటి స్వరూపమును ప్రతిపాదించుటచే యాగానుప్రవేశము వ్యభిచరితము కాదు. కనుక విద్యయనునది క్రతుశేషముగుచున్నది. అందుచే విద్యచే పురుషార్థము- అనగా ఫలము, లభించుచున్నది అని చెప్పుటకు సాధ్యము కాదు. కర్మచేతనే పురుషార్థము సిద్ధించుచున్నది.

॥పూ.సూ.॥ ఆచారదర్శనాత్ ॥ 3-4-3॥

**సూత్రార్థము:-** **ఆచారదర్శనాత్=** (బ్రహ్మజ్ఞానులకు(జీవాత్మలకు) కర్మవిషయమందు) ఆచారము కనబడుటచేత విద్య కర్మాంగమే.

గుణముఖ్యయోః విరోధము కలిగినచో, ముఖ్యానుగుణముగా గుణమును చెప్పవలెను. గుణానుగుణముగా ముఖ్యమును చెప్పకూడదు. కనుక కర్మకు విద్య శేషమా? విద్యకు కర్మ శేషమా అను విచారమందు విద్యను అనుష్ఠించువారు అందరును తప్పక కర్మను అనుష్ఠించుచుండుటచే, కర్మానుష్ఠానము ప్రధానమని ఏర్పడుటచేత విద్య కర్మకు అంగము (గుణము) అని తెలియుచున్నది. అనగా, బ్రహ్మవేత్తలు ముఖ్యముగా కర్మను అనుష్ఠించుట ఆచారములో నుండుట చూచుచున్నాము. బ్రహ్మవిద్యానిష్ఠులైన అశ్వపతి అను కేకయరాజు తనవద్ద వైశ్వానరవిద్యను తెలుసుకొనుటకు వచ్చిన మహర్షులతో "యక్ష్యమాణో హ వై భగవన్తో అహమస్మి" (నేను యాగమును చేయనున్నాను) అని చెప్పియుండుటచేతను, బ్రహ్మవిదగ్రేసరులైన



కర్మనిష్ఠాః స్మృతిషు దృశ్యన్తే, "కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః" (గీ.3-20) "ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః (వి.పు.6-6-12)ఇతి। అతో బ్రహ్మవిదాం కర్మప్రధానత్వదర్శనాత్ విద్యాయాః కర్తృస్వరూపవేదనరూపత్వేన కర్మాఙ్గత్వమేవేతి న విద్యాతః పురుషార్థః॥ 3

లిఙ్గమిదమ్; ప్రాప్తిరుచ్యతామిత్యత్రాహ-

॥పూ.సూ.॥ తచ్ఛ్రుతేః ॥ 3-4-4 ॥

శ్రుతిరేవ హి విద్యాయాః కర్మాఙ్గత్వమాహ, 'యదేవవిద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి' 'ఛాం.1-1-10) ఇతి। నేయం శ్రుతిః ప్రకరణాదుద్గీథమాత్రవిషయేతి వ్యవస్థాపయితుం శక్యా; యతః ప్రకరణాత్ శ్రుతిర్బలీయసీ। యదేవ విద్యయా కరోతి ఇతి విద్యామాత్రవిషయా హీయం శ్రుతిః॥ 4

॥పూ.సూ.॥ సమన్వారమ్భణాత్ ॥ 3-4-5 ॥

"తం విద్యాకర్మణో సమన్వారభేతే" (బృ.6-4-1) ఇతి విద్యాకర్మణోః సాహిత్యం చ దృశ్యతే। సాహిత్యం చోక్తేన

---

జనకాదులును ధర్మనిష్ఠులుగా - అనగా యాగాదికర్మలను ముఖ్యముగా అనుష్ఠించుచున్నవారుగా "కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః", "ఇయాజ సోపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః (జనకుడు మొదలైన వారు కర్మచేతనే సిద్ధిని పొందిరి) అనియు, జ్ఞానవ్యపాశ్రయోపి- (బ్రహ్మవిద్యానుష్ఠానపరులుగా నున్నను, కేశిధ్వజమహారాజు ఎన్నో యాగములను చేసెనని స్మృతి, గీత మొదలైనవాటిలో చెప్పబడియుండుట చూచు చున్నాము. కనుక, బ్రహ్మవేత్తలు కర్మలను ముఖ్యముగ అనుష్ఠించుచున్నారని వారి ఆచారమునుండి తెలియుటచే, కర్మయే ప్రధానము అని తేలుచున్నది. విద్య కర్తయొక్క యథావస్థితస్వరూపమును చెప్పు చున్నది. కనుక, విద్యయనునది కర్మకు అంగమనియే చెప్పవలెను. విద్య ప్రధానముగా నున్నచో, విద్యానిష్ఠులైన వీరు యాగాదులను చేసియుండరుగదా! అందుచే, విద్యచే పురుషార్థము లభించదనియే చెప్పవలెను.3.

॥ పూ.సూ॥ తచ్ఛ్రుతేః ॥ 3-4-4 ॥

**సూత్రార్థము:-** **తత్=** విద్య కర్మాంగమని **శ్రుతేః=** వేదవాక్యమునుండి తెలియుచున్నది.

విద్యకంటెను కర్మయే ప్రధానమనుటకు అనుగ్రాహకమైన ప్రమాణము - లింగము ఉన్నదా అను ప్రశ్నకు సమాధానమును "తచ్ఛ్రుతేః" అని ఆరంభించి చెప్పుచున్నారు.

"యదేవ విద్యయా కరోతి శ్రద్ధయా ఉపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి (ఏకర్మ విద్యతోబాటుగా చేయబడుచున్నదో, అదియే వీర్యవత్తరమగుచున్నది) అని విద్యయా అని విద్యాపదోత్తరం తృతీయావిభక్తి యుండుటచే, "దధ్నా జుహోతి" ఇత్యాదులవలె విద్య కర్మకు అంగమని శ్రుతియే స్పష్టముగా చెప్పుచున్నది.

అయ్యా, ఈ శ్రుతి ఉద్గీథవిద్యనుమాత్రమే కర్మకు అంగముగా చెప్పుచున్నది అనునది ప్రకరణముచే తెలియుచున్నదిగదా! మీరు అన్ని విద్యలను కర్మలకు అంగములుగా చెప్పుట ఉపపన్నమగునా?

స్వామీ! ప్రకరణముకంటె శ్రుతి బలమైనది. యదేవ విద్యయా కరోతి అని విద్యాసామాన్యమును శ్రుతి చెప్పియుండుటచే ప్రకరణముతో ఉద్గీథవిద్యయే కర్మకు అంగము, శేషము అని చెప్పుట కుదరదు. (4)

॥ పూ.సూ. ॥ సమన్వారమ్భణాత్ ॥ 3-4-5 ॥

**సూత్రార్థము:-** **సమన్వారమ్భణాత్=** (వేదవాక్యము విద్యాకర్మలు ఒకపురుషునితోడనే) కలసియే యుండునని చెప్పుటచేత (విద్య కర్మాంగమే).

న్యాయేన విద్యాయాః కర్మాఙ్గత్వే సత్యేవ భవతి ॥

**॥పూ.సూ.॥ తద్వతో విధానాత్ ॥ 3-4-6 ॥**

విద్యావతః కర్మవిధానాత్ విద్యా కర్మాఙ్గమిత్యవగమ్యతే, 'ఆచార్యకులాత్ వేదమధీత్య యథావిధానం గురోః కర్మాతిశేషేణాభిసమావృత్య కుటుమ్బే శుచౌ దేశే" ఇత్యాదౌ। 'వేదమధీత్య'(ఛాం.8-15-1) ఇత్యధ్యయనవతః కర్మాణి విదధత్ అర్థావబోధ పర్యన్తాధ్యయనవత ఏవ విదధాతి। అర్థావబోధపర్యన్తం హ్యధ్యయనమితి స్థాపితమ్। అతో బ్రహ్మవిద్యాపి కర్మసు వినియుక్తేతి న పృథక్ఫలాయావకల్పతే ॥ 6 ॥

ఇతశ్చ న విద్యాతః పురుషార్థః-

**॥ పూ.సూ.॥ నియమాత్ ॥ 3-4-7 ॥**

'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేత్ శతం సమాః' (ఈశావాస్య-2) ఇత్యాత్మవిదః పురుషాయుషస్య సర్వస్య కర్మసు

నియమేన వినియోగాత్ కర్మణ ఏవ ఫలమిత్యవగమ్యతే। విద్యా తు కర్మాఙ్గమితి ॥ 7 ॥

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే-

**॥సి.సూ॥ అధికోపదేశాత్తు బాదరాయణస్యైవం తద్దర్శనాత్ ॥ 3-4-8 ॥**

తుశబ్దాత్ పక్షో వ్యావృత్తః । విద్యాత ఏవ పురుషార్థః, కుతః? అధికోపదేశాత్। కర్మసు కర్తుర్జీవాత్ హేయప్రత్యనీకానవధికాతి- శయాసంఖ్యేయకల్యాణగుణాకరత్వేనాధికస్య అర్థాన్తరభూతస్య పరస్య బ్రహ్మణో వేద్యతయోపదేశాత్ భగవతో బాదరాయణస్య విద్యాతః (ఫలమ్) ఇత్యేవమేవ మతమ్। లిఙ్గాని తిష్ఠన్తు; వేద్యతయోపదేశాస్తు తావత్ కర్తుః ప్రత్యగాత్మనోధికస్యైవ। కథమ్? తద్దర్శనాత్ – ప్రత్యగాత్మ న్యశుద్ధే శుద్ధేప్యసంభావనీయానన్తగుణాకరస్య వేద్యస్య నిరస్తనిఖిలహేయగన్ధస్య స్వసంకల్పకృతజగదుదయవిభవలయలీలస్య సర్వజ్ఞస్య సర్వశక్తేర్వాఙ్మనసాపరిచ్ఛేద్యానన్దస్య

---

అన్వారంభణము అనగా స్పర్శ. దానిచే సంబంధము వివక్షితము. "తం విద్యయా కర్మణి సమన్వారభేతే" అని విద్యను, కర్మను చేర్చి చెప్పబడియుండుట చూచుచున్నాము. కనుక విద్య కర్మకు అంగమని తెలియుచున్నది.

అయ్యా! కలిపి చెప్పుట కారణమైనచో, కర్మయే విద్యకు అంగమని ఎందుకు చెప్పకూడదు? ఎందుకనగా, వెనుక చెప్పబడిన న్యాయముచే, అనగా విద్య కర్మననుష్ఠించు కర్తయొక్క ఆత్మస్వరూప-యాథాత్మ్యమును చెప్పుటచే కర్మశేషమగును. ఆచారదర్శనముచేతకూడ విద్య కర్మకు అంగమని చెప్పిననే సాహిత్యశ్రుతి ఉపపన్నమగును. 5.

**॥పూ.సూ.॥ తద్వతో విధానాత్ ॥ 3-4-6 ॥**

**సూత్రార్థము:-** ***తద్వతః***= విద్యగలవానికి, ***విధానాత్***= కర్మ విధింపబడినందున (విద్య కర్మాంగమే)

విద్యావంతునిగురించి కర్మను అనుష్ఠించునట్లు విధింపబడినందున విద్య కర్మాంగమని తెలియుచున్నది. అనగా, "ఆచార్యకులాత్ వేదమధీత్య యథావిధానం గురోః కర్మాదిశేషేనాపి సమావృత్య కుటుమ్బే శుచౌ దేశే" అని (ఆచార్యకులమందు వేదమును అధ్యయనముచేసి సమావర్తనము చేసినపిదప, ఆచార్యుని నియమనమును పొంది, వివాహమును చేసికొని గృహస్థజీవితమును జీవించుచుండగా, జీవించియున్నంత కాలమును కర్మలను చేయుచుండవలెనని వేదమధీత్య అని వేదాధ్యయనము చేసినవాడు కర్మను చేయవలెనని విధించియుండుటచే విద్యయనునది కర్మాంగము అని తెలియుచున్నది.

అయ్యా! అధ్యయనము కర్మాంగము అని చెప్పినందున, విద్యను కర్మాంగముగా చెప్పలేదే! అన్నచో, అధ్యయనము అనునది అర్థజ్ఞానపర్యన్తము, అక్షరరాశిగ్రహణమాత్రముకాదని చెప్పబడియుండుటచే, అర్థ-పర్యన్తముగా విద్యకర్మాంగమనుటలో తప్పులేదు. అందుచే బ్రహ్మవిద్యయు, కర్మల వినియుక్తమైనను, అంగముగా సంబంధించుటచే విద్యయనునది కర్మయొక్క మూలముగనే ఫలసాధనమగునుగాని సాక్షాత్సాధనముకానేరదు.6

**॥పూ.సూ.॥ నియమాత్ ॥3-4-7 ॥**

**సూత్రార్థము:** ***నియమాత్*** = (పురుషుడు జీవించియున్న కాలమంతయు కర్మ చేయవలెనను) నియమము ఉన్నందువలనకూడ విద్య కర్మాంగమే.

విద్యచేత పురుషార్థము లభించదు అనువిషయమునకు ఇంకను మరికొన్ని హేతువులను చెప్పుచున్నాము. "కుర్వన్నేవ ఇహ కర్మాణి జిజీవిషేత్ శతం సమాః " అను ఈశావాస్యవాక్యమునుబట్టి నూరు సంవత్సరముల పురుషాయుర్దాయమున్నంత వరకును ఆత్మవిదుడైన జీవుడు తనకు విధించబడిన కర్మను అనుష్ఠించుచునే యుండవలెనని స్పష్టమగుచున్నది. దీనిచేకూడ కర్మయే పురుషార్థసాధనమగును. అనగా, ఆయుఃకాలమంతయు క్రతుశేషముగ చెప్పబడియున్నందున జీవించి యున్నంతవరకును చేయబడు కార్యములన్నియు కర్మకు శేషమని తాత్పర్యము. కనుక, విద్య కర్మకు అంగమేయగును. 7

ఇంతవరకును పూర్వపక్షసూత్రములు. ఇక పై సిద్ధాంతము.

**॥సి.సూ.॥ అధికోపదేశాత్తు బాదరాయణస్య ఏవం తద్దర్శనాత్ ॥ 3-4-8 ॥**

**సూత్రార్థము:** ***అధికోపదేశాత్ తు***=(కర్తయైన జీవునికంటెను)గొప్పవాడైన పరమాత్మయే (ఉపాసింపదగినవానిగా)ఉపదేశించబడుటచే, ***బాదరాయణస్య***= బాదరాయణులయొక్క, ***ఏవం***= (బ్రహ్మవిద్యవలననే ఫలమను) ఈ భావము, ***తద్దర్శనాత్***= (ఉపాసనవాక్యములలో) పరమాత్మయే కనబడుట వలన.

తు శబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. విద్యచేతనే పురుషార్థము సిద్ధించుచున్నది. దేనిచే ఈవిధముగా చెప్పుచున్నారన్నచో, అధికోపదేశాత్ - కర్మలయందు కర్తయైన జీవాత్మకంటెను, హేయ-ప్రత్యనీకుడును, అనవధికాతిశయములలైన, అసంఖ్యేయములైన కల్యాణగుణములకు ఆకరమైనందున అధికుడైనందునను, విలక్షణమైన పరబ్రహ్మము వేద్యముగా ఉపాసింపబడతగినదని ఉపదేశాత్- చెప్పియుండుటచే అని భగవానుడైన బాదరాయణుల ఆశయము. విద్యాతః-విద్యచేతనే పురుషార్థము - ఫలము సిద్ధించుచున్నదని ఉపదేశము. అయ్యా మనము కర్మకువిద్య అంగమని ఎన్నో లింగములను -హేతువులను- చూపినాముగదా! అని పూర్వపక్షివాదము.

అయ్యా! వాటిని అట్లుండనిండు. వాటికి వేరువేరుగా సమాధానమును తరువాత చెప్పుదుము. వేద్యతయా, ఉపదేశమైనది, కర్తయైన ప్రత్యగాత్మకంటెను, విలక్షణమైనవాడైన పరమాత్మను గురించినదేయగును. దేనిచే ఈవిధముగా చెప్పుచున్నామనగా - తద్దర్శనాత్- ప్రకృతితో చేరియున్న జీవునికిని, ప్రకృతి-వియుక్త శుద్ధజీవాత్మకును, అనన్తకల్యాణగుణాకరుడు నిరస్తనిఖిలదోషగంధుడును, అసంభావితమైన తనసంకల్పముచేతనే సృష్టించిన జగదుదయవిభవలయములు అను లీలగలవాడును, సర్వజ్ఞుడును సర్వశక్తుడును వాఙ్మనస్సులచే ఇంత అని చెప్పుటకు సాధ్యముకాని ఆనందముగలవాడును, జీవునికి అధిపుడును, చేతనాచేతనములన్నింటిని నియమించువాడును, అయిన బ్రహ్మను ఉపాసించుటను చెప్పుచున్న

జీవాధిపస్య కృత్స్న ప్రశాసితుః పరస్య బ్రహ్మణో వేదనోపదేశవాక్యేషు దర్శనాత్, అపహతపాప్మా విజరో విమృత్యుఃవిశోకో విజిఘత్సో అపిపాసః సత్యకామః సత్యసంకల్పః" (ఛాం.8-1-5), "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి తత్తేజో ऽసృజత" (ఛాం.6-2-3), "యః సర్వజ్ఞః సర్వవిత్"(ముం. 1-1-9) "పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" (శ్వే. 6-8) "స ఏకో బ్రహ్మణ ఆనన్దః"(తై.ఆన.8-4), "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ । ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనేతి" (తై. ఆనం.4-1), "ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణః" (బృ.6-4-22) 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః' (శ్వే. 6-9), "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః (ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావా పృథివ్యౌ విధృతే తిష్ఠతః)" బృ.5-8-9) "భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః । భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః" (తై.ఆన.8-1) ఇత్యాదిషు। తస్మాత్ వేదనోపదేశశబ్దేషు కర్తుః ప్రత్యగాత్మనః ఖద్యోతకల్పస్య అవిద్యాదిహేయసంబంధయోగ్యస్య గన్ధోऽపి నాస్తీతి పరమపురుష-

---

వాక్యములలో ప్రత్యగాత్మకంటెను అధికుడును విలక్షణుడును అగు పరమాత్మనుగురించియేచెప్పియుండుట చూచుచున్నాము. దానిని వివరించి చెప్పుచున్నారు. 'అపహతపాప్మా, విజరో విమృత్యుః విశోకః విజిఘత్సః అపిపాసః సత్యకామః సత్యసంకల్పః'' (పాపములేనివాడును, జరామరణములు, శోకమోహములు, ఆకలిదప్పులు లేనివాడును, సత్యకాముడు సత్యసంకల్పుడును) "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ ఇతి తత్తేజో అసృజత''- ఆబ్రహ్మము సంకల్పించినది. అనేకముగ అగుదును అని సంకల్పించి తేజస్సును సృష్టించినది. "యః సర్వజ్ఞః సర్వవిత్ ''(అతడు అన్నింటిని తెలసినవాడు, తెలసినవస్తువులను వాటివాటిప్రకారములతో ఎరిగినవాడు) "పరాస్య శక్తిః వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ'' ( భగవానుని శక్తి జ్ఞానము బలము, క్రియ - ఇవన్నియు స్వతస్సిద్ధములు, ఉత్కృష్టములు, అనేకవిధములుగా నున్నవి) "స ఏకో బ్రహ్మణా ఆనందః'' (ఇది బ్రహ్మానందము) "యతో వాచో నివర్తన్తే, అప్రాప్య మనసా సహ ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనేతి'' (వాక్కుకు మనస్సునకు అతడి మహత్త్వము అందనిది గనుక, అతడి ఆనందమును ఇంతదని, ఇట్టిదని తెలుసుకొనుట సాధ్యము కాక, వెనుకకు రావలసి వచ్చెను. బ్రహ్మమును ఉపాసించువాడు దేనికిని భయపడడు)

"ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాలః ఏష సేతుః విధరణః'' (ఇతడే సర్వేశ్వరుడు, ప్రజకు అధిపతి. ప్రజను రక్షించువాడు, ఇతడే సంసారమునుండి దాటించు సేతువు) "స కారణం కరణాధిపాధిపో న చ అస్య కఞ్చిత్ జనితా న చాధిపః'' (అతడు కారణము, ఇంద్రియములకు అధిపుడైన జీవునికి అధిపుడు. అతడిని సృష్టించువాడెవడును లేడు.) "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి, సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః'' (అక్షరపదవాచ్యుడైన పరమాత్మయొక్క నియమనముచేత ఆకాశమందు అవలంబనములేని చోట నుండు సూర్యచంద్రులు క్రిందకు పడకుండ నున్నారు) "భీషాస్మాద్వాతః పవతే । భీషోదేతి సూర్యః భీషాస్మా దగ్నిశ్చ ఇంద్రశ్చ। మృత్యుర్ధావతి పఞ్చమః'' (పరమాత్మయందలి భయముచే గాలి వీచుచున్నది, భయముచేత సూర్యుడు నిర్ణయింపబడిన కాలములో ఉదయించుచున్నాడు. అతడినుండి గల భయముచేత అగ్నియు, ఇంద్రుడును  వారివారి కార్యములను తప్పకుండ చేయుచున్నారు. మృత్యువుయు అతడి కార్యమును సరిగా చేయుచున్నాడు.) ఇటువంటి వాక్యములలో శుద్ధ, అశుద్ధజీవులకు సంభవించని గుణవిశేషములు చెప్పబడియుండుట చూచుచున్నాము. కనుక, వేదనోపదేశములలో కర్తయైన ఖద్యోతకల్పునుడైన - మిణుగురు



విషయాయా విద్యాయాః తత్ప్రాప్తిరూపమమృతత్వం తత్ర తత్ర శ్రూయమాణం ఫలమితి విద్యాతః పురుషార్థం ఇతి సుష్ఠూక్తమ్॥8.

లిఙ్గాన్యపి నిరస్యన్తే -

## సి.సూ॥ తుల్యం తు దర్శనమ్ ॥ 3-4-9 ॥

యదుక్తమ్- బ్రహ్మవిదాం కర్మానుష్ఠానదర్శనాత్ విద్యా కర్మాఙ్గమితి; తన్న। విద్యాయా అనఙ్గత్వేऽపి తుల్యం దర్శనమ్; బ్రహ్మవిదాం కర్మానుష్ఠానదర్శనమనైకాన్తికమిత్యర్థః; అననుష్ఠానస్యాపి దర్శనాత్ । దృశ్యతే హి బ్రహ్మవిదాం కర్మత్యాగః, 'ఏతద్ధ స్మ వై తద్విద్వాంస ఆహుః ఋషయః కావషేయాః, కిమర్థా వయమధ్యేష్యామహే' (ఐ.ఆ. 3-2-6) ఇత్యాదౌ । అతో బ్రహ్మవిదాం కర్మత్యాగదర్శనాన్న విద్యా కర్మాఙ్గమ్. కథమిదముపపద్యతే? - బ్రహ్మవిదాం కర్మానుష్ఠాన మననుష్ఠానఞ్చ। ఫలాభిసన్ధిరహితస్య యజ్ఞాది కర్మణో బ్రహ్మవిద్యాఙ్గత్వాత్ తథావిధస్య కర్మణోऽనుష్ఠానదర్శనముపపద్యతే- వక్ష్యతి చ, 'సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్' (శారీ.3-4-26) ఇతి । ఫలార్థస్య తస్యైవ యజ్ఞాదేః కర్మణో మోక్షైకఫలబ్రహ్మవిద్యావిరోధిత్వాత్ తస్యానుష్ఠానదర్శన ముపపన్నతరమ్ । విద్యాయాః కర్మాఙ్గత్వే కర్మత్యాగః కథమపి నోపపద్యతే ॥9॥

---

పురుగువంటి జీవాత్మకు- అవిద్యచే జ్ఞానసంకోచమును గలవానికి వెనక చెప్పబడియున్న గుణగణముల గంధము-వాసనకూడ లభించదు. పరమపురుషోపాసనమైన విద్యకు ఫలము అతడిని పొందుట అను అమృతత్వము అని ఉపనిషత్తులలో చెప్పబడియున్నది. కనుక, విద్యచేతనే పురుషార్థమని స్పష్టముగా తెలియుచున్నది.8.

## ॥ సి.సూ. ॥ తుల్యం తు దర్శనమ్॥ 3-4-9 ॥

**సూత్రార్థము:-** ***దర్శనం తు***= బ్రహ్మజ్ఞానులకు కర్మానుష్ఠానమును చూపుట, **తుల్యమ్**= (బ్రహ్మవిద్య కర్మను అంగముగా గల అంగియైనను) తగినదే.

పూర్వపక్షము-బ్రహ్మవేత్తలైన అశ్వపతి, జనకుడు మొదలైనవారు కర్మలను అనుష్ఠించుచున్నందున, విద్య కర్మకు అంగమని మీరు చెప్పుట సరి కాదు. విద్య అంగము కాకపోయినను, అంగిగనున్నను, తుల్యం దర్శనమ్ - విద్య అంగి అను పక్షములోకూడ బ్రహ్మవేత్తలు కర్మానుష్ఠానమును చేయుట చూచుచున్నాము. అనగా, బ్రహ్మవేత్తలు కర్మానుష్ఠానమును చేయుట అనైకాంతికము అనగా తప్పక అనుష్ఠించవలసిన అవసరము లేదని తెలియుచున్నది. అననుష్ఠానస్య దర్శనాత్ - 'ఋషయః కావషేయాః కిమర్థావయమ్ అధ్యేష్యామహే కిమర్థం యక్ష్యామహే' (మనము అధ్యయనము ఎందుకు చేయవలెను? మనము యాగము ఎందుకు చేయవలెను?) అని కావషేయులు మొదలగు ఋషులు చెప్పుటచేత, బ్రహ్మవేత్తలలో కొందరు కర్మను వదలివేసిరని తెలియుచున్నది. కర్మ అంగిగానున్నచో, వాటిని వదలుట ఎట్లు కుదురును? కనుక, కర్మ అంగికాదు. అందుచే బ్రహ్మవేత్తలలో కొందరు కర్మను వదలివేయుట యున్నందున విద్య కర్మకు అంగము కాదు.

సిద్ధాంతము-అయ్యా! బ్రహ్మవేత్తలు కర్మలను అనుష్ఠించుటయు, అనుష్ఠించకపోవుటయు ఎట్లు కుదిరినదన్నచో, ఫలాభిసంధిరహితముగా - ఫలమును కోరక చేయు యజ్ఞాదికర్మలు బ్రహ్మవిద్యకు అంగము. అట్టి యాగాద్యనుష్ఠానదర్శనము ఉపపన్నమగుచున్నది. పైన ఈ పాదములోనే "యజ్ఞాదిశ్రుతేః అశ్వవత్'' (శారీ. 3-4-26) అని యజ్ఞాది కర్మలను అనుష్ఠించవలెను అని చెప్పబోవుచున్నారు. ఫలమందు కోరికతో చేయు అదే యాగము మోక్షమును ఫలముగా కోరినవానికి - అనగా బ్రహ్మవిద్యానిష్ఠునికి- విరోధియైనందున బ్రహ్మవిద్యానిష్ఠుడు ఫలాభిసంధితో యాగమును చేయకుండుట ఉపపన్నమేయగును. విద్య కర్మకు అంగమన్నచో అంగియైన కర్మను వదలుట ఏవిధముగను తగదు. 9.

యదుక్తమ్- శ్రుత్యైవ విద్యాయాః కర్మాఙ్గిత్వం అవగమ్యతే ఇతి - తత్రాహ-

**॥సి.సూ.॥ అసార్వత్రికీ ॥ 3-4-10 ॥**

న సర్వవిద్యావిషయేయం శ్రుతిః; అపితూద్గీథవిద్యావిషయైవ, “యదేవవిద్యయా కరోతి’ ఇతి యచ్ఛబ్దస్యానిర్ధారిత విశేషస్య, ‘ఉద్గీథముపాసీత। ఇతి ప్రస్తుతోద్గీథవిశేషనిష్ఠత్వాత్। న హి, యత్ కరోతి, తత్ విద్యయేతి సంబధ్యతే। యదేవ విద్యయా కరోతి, తదేవ వీర్యవత్తరం ఇతి విద్యయా క్రియమాణం యచ్ఛబ్దేన నిర్దిశ్య, తస్య హి వీర్యవత్తరముచ్యతే॥ 10.

యచ్చేదముక్తమ్- ‘తం విద్యాకర్మణో సమన్వారభేతే ఇతి విద్యాకర్మణోః సాహిత్యదర్శనాత్ విద్యా కర్మాఙ్గమ్ ఇతి - తత్రాహ-

**॥సి.సూ.॥ విభాగః శతవత్ ॥ 3-4-11 ॥**

‘తం విద్యాకర్మణీ సమన్వారభేతే’ ఇత్యత్ర ఉక్తేన న్యాయేన విద్యాకర్మణోర్భిన్నఫలత్వాత్ విద్యా స్వస్మై ఫలాయ సమన్వారభతే, కర్మ చ స్వస్మై ఫలాయేతి విభాగో ద్రష్టవ్యః। శతవత్ - యథా క్షేత్రరత్నవిక్రయిణం శతద్వయమన్వేతీత్యుక్తే,

---

శ్రుతియే విద్య కర్మకు అంగమని చెప్పుచున్నదని మీరు చెప్పు హేతువుకూడ సరికాదు.

**॥ సి.సూ.॥ అసార్వత్రికీ ॥ 3-3-10 ॥**

**సూత్రార్థము:- అసార్వత్రికీ=** (యదేవ విద్యయా అని ప్రారంభమగు శ్రుతి) అన్ని విద్యలను గురించినది కాదు. (ఉద్గీథవిద్యను గురించినదే).

‘యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి’ అను శ్రుతి అన్నివిద్యలను గురించియు చెప్పలేదు. ఉద్గీథవిద్యను గురించిమాత్రమే చెప్పబడినది. ‘యదేవ విద్యయా కరోతి’ అని నిర్ధారణము చేయక, సామాన్యముగా యచ్ఛబ్దము ప్రయోగింపబడినందున ‘ఉద్గీథముపాసీత’ అని వెనుక ఆరంభించి చెప్పబడిన ఉద్గీథమును ‘య’చ్ఛబ్దముపరామర్శించుటచే ఉద్గీథమాత్రవిషయముగనే గ్రహించవలెను. ఇచ్చట ‘యత్కరోతి తద్విద్యయేతి’ (దేనిని చేసినను దానిని విద్యతోనే చేయవలెను) అని చెప్పుట సరికాదు. ‘యదేవ విద్యయా కరోతి, తదేవ వీర్యవత్తరమ్’ - విద్యతో చేయుట ‘య’చ్ఛబ్దముచే చూపించి దానికే వీర్యవత్తరత్వము (ఫలముగా) చెప్పబడుచున్నది. 10.

“తం విద్యా కర్మణి సమన్వారభేతే’ అని విద్యను కర్మను చేర్చి చెప్పుటచే విద్య కర్మాంగమని మీరు చెప్పిన మరియొక కారణముకూడ సరికాదు.

**॥సి.సూ.॥ విభాగశ్శతవత్॥ 3-4-11)**

**సూత్రార్థము:- విభాగః=** (తం విద్యా కర్మణి అని ఆరంభమగు శ్రుతిలో విద్య, కర్మలకు) వేరువేరుగానుండుటయే గమనీయము. ***శతవత్=*** (పొలమును, రత్నమును రెంటిని విక్రయించువానికి) రెండువందల నాణెములు (సమకూరుచున్నవి అనినట్లుగా).

‘తం విద్యాకర్మణి సమన్వారభతే’ అనునప్పుడు వెనుకచెప్పిన న్యాయప్రకారము ఫలాభిసంధితో చేయు యాగమునకు స్వర్గాదిఫలములే లభించును. ఉపాసించువానికి మోక్షము లభించునని చెప్పియున్నందున విద్యకు వేరు ఫలము, కర్మకు వేరు ఫలము అనుటచే విద్యనుపాసించుట, దాని ఫలమును పొందుటకై ఆరంభించి చేయబడుచున్నది; కర్మ, దాని ఫలమును పొందుటకు చేయబడుచున్నదని విభాగమును గ్రహించవలెను. లేనిచో బ్రహ్మవిద్యకు అంగముగా కర్మ అనుష్ఠింపబడుచున్నది అను అర్థమును గ్రహించవచ్చును. శతవత్- ఒకడు ఒకనినుండి భూమిని, రత్నమును కొనినాడు. వాటికై రెండువందల రూపాయలను ఇచ్చెను అన్నప్పుడు భూమికి కొన్ని రూపాయలు, రత్నమునకు మిగతసొమ్ము ఇచ్చెనని



క్షేత్రార్థం శతమ్, రత్నార్థం శతమితి విభాగః ప్రతీయతే- తథేహాపి ॥ 11.

**॥సి.సూ.॥ అధ్యయనమాత్రవతః॥ 3-4-12 ॥**

యదుక్తమ్- విద్యావతః కర్మవిధానాత్ విద్యాకర్మాఙ్గిభూ -ఇతి- నైతద్యుక్తమ్, వేదమధీత్య (ఛాం.8-15-1) ఇత్యధ్యయనమాత్రవతో విధానాత్ । న చ అధ్యయనవిధిరేవార్థబోధే ప్రవర్తయతి; ఆధానవత్ అధ్యయనస్య అక్షరరాశిగ్రహణమాత్రే పర్యవసానాత్। గృహీతస్య చ స్వాధ్యాయస్య ఫలవత్కర్మావబోధిత్వదర్శనాత్ తన్నిర్ణయఫలే తదర్థవిచారే పురుషః స్వయమేవ ప్రవర్తతే। తతః కర్మార్థీ కర్మజ్ఞానే ప్రవర్తతే, మోక్షార్థీ చ బ్రహ్మజ్ఞాన ఇతి న విద్యాకర్మాఙ్గమ్। యద్యప్యధ్యయనవిధిరేవార్థావబోధే ప్రవర్తయతి, తథాపి న విద్యా కర్మాఙ్గమ్; అర్థజ్ఞానా దర్థాన్తరత్వాత్ విద్యాయాః। యథా

---

ఎట్లు అర్థము చేసుకొనుచున్నామో, అట్లే ఇచ్చట కూడ గ్రహించవలెను. అనగా, విద్య నేహాభిక్రమ నాశోస్తి అను న్యాయము ప్రకారము ప్రారబ్ధావసానమందు ముక్తిని ఇచ్చుటలో అన్వయించుచున్నది - సంబంధముగల దగుచున్నది. కర్మయనునది జన్మాంతరమందును “నేహాభిక్రమనాశోస్తి’’ అను న్యాయప్రకారము విద్యోత్పత్తిని కలిగించుటలో సంబంధముగలదగుచున్నది అని అర్థము. 11.

**॥సి.సూ.॥ అధ్యయనమాత్రవతః ॥ 3-4-12 ॥**

**సూత్రార్థము:- అధ్యయనమాత్రవతః=** (వేదమధీత్య అని ఆరంభమగు వాక్యములో) వేదాధ్యయనమును మాత్రము చేసినవానికే (కర్మను విధించుటచేత).

విద్యావంతునికి కర్మానుష్ఠానము విధింపబడినందున విద్య కర్మాంగము అని చెప్పిన మరియొక హేతువుకూడ సరికాదు. ‘వేదమధీత్య’ అని అధ్యయనమాత్రమును చేసినవానికి మాత్రమే కర్మను అనుష్ఠించ వలెనని విధింపబడినందున అధ్యయనవిధియే అర్థబోధపర్యన్తము ప్రవర్తించుచున్నదని చెప్పకూడదు. ఆధానవత్- అక్షరరాశిగ్రహణమాత్రమున పర్యవసించుటచేత - అనగా, అగ్నీన్ ఆదధీత - అనునప్పుడు అగ్నిసంపాద్యత్వమాత్రము చెప్పబడినది. దానికి ఉత్తరక్రతువులో వినియోగము లేదు. అగ్ని శబ్దమునకు అంతమాత్రమే అర్థమును గ్రహించవలెను. ప్రసిద్ధిస్వారస్యముచే క్రత్వంగభూతమైన అగ్నిని గ్రహింపవలెనని విశేషగ్రహణము లేదు. ఇట్లే అధ్యయనవిధివాక్యమందును స్వాధ్యాయనమాత్రగ్రహణమని భావింపవలెను. అర్థపర్యన్తముగా తీసుకొనకూడదని తాత్పర్యము. ఈవిధముగా శబ్దస్వారస్యము చెప్పబడినది.

అయ్యా! అర్థజ్ఞానపర్యన్తము అధ్యయన శబ్దముయొక్క అర్థమును చెప్పకపోయినచో మీమాంసా-శాస్త్రమునకు ప్రవర్తకులు లేనందున, మీమాంసాశాస్త్రమునకు అనారంభణీయత్వము వచ్చును. అక్షరరాశిగ్రహణ-మాత్రము వేదమును తెలసినవాడును, అంగముతో అధ్యయనము చేసియుండుటచే “స్వర్గకామో యజేత’’ అని ఫలముతో నున్న కర్మను చెప్పియుండుటను తెలుసుకొని ఆ నిర్ణయమును ఫలముగాగల దాని అర్థవిచారమును పురుషుడు తనంతట తానుగా రాగతః ప్రవర్తించుచున్నాడు. కనుక కర్మను చేయవలెను అని భావించువాడు కర్మజ్ఞానమందు ప్రవర్తించుచున్నాడు. అందుచే విద్యయనునది కర్మకు అంగముకాదు. ఈవిధముగా చెప్పుటచే అనారంభణీయత్వము రాగతః ప్రవర్తింపచేయుచున్నా డనినందున పరిహరింప బడినది. శ్రుతిలో వివక్షింపబడని అర్థమును చెప్పుటకు ఆధానమువలె అనుటచేత పరిహారము చెప్పబడినట్లైనది. అధ్యయనవిధికి పరంపరగా ప్రయోజనపర్యవసాయిత్వముకూడ చెప్పబడినట్లైనది. దీనికి పైగా అధ్యయనవిధి యనునది అర్థపర్యన్తము చెప్పుట అభ్యుపగమ్యమని అంగీకరించినను విద్య కర్మకు అంగమని చెప్పసాధ్యము కాదు అనుచున్నారు. యద్యపి అనుటచే అధ్యయనవిధియే అర్థావబోధమందు ప్రవర్తించుచున్నదని అంగీకరింతుము. తథాపి - అయినను, అర్థజ్ఞానముకంటెను విద్య వేరైనదిగనుక, విద్య కర్మాంగము కానేరదు.

జ్యోతిష్టోమాదికర్మస్వరూపవిజ్ఞానాత్ ఫలసాధనభూతం కర్మానుష్ఠానమర్థాన్తరమ్; తథార్థజ్ఞానరూపాద్బ్రహ్మస్వరూపవిజ్ఞానాదర్థాన్తరమేవ ధ్యానోపాసనాదిశబ్దవాచ్యా పురుషార్థసాధనభూతా విద్యేతి న తస్యాః కర్మసంబంధగంధో విద్యతే॥

**॥సి.సూ.॥ నావిశేషాత్ ॥ 3-4-13 ॥**

యచ్చోక్తమ్ – "కుర్వన్నేవేహ కర్మాణి" ఇతి ఆత్మవిదం జ్ఞానాత్ వ్యావర్త్య యావజ్జీవం కర్మానుష్ఠానేనియమయతీతి – తన్నోపపద్యతే; అవిశేషాత్। న హ్యయం నియమః ఫలసాధనభూతస్వతంత్రకర్మవిషయ ఇతి విశేషహేతురస్తి; విద్యాఙ్గభూత కర్మవిషయతయాఽప్యుపపత్తేః। "కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః' ఇతి చ విదుషస్త్వాప్రయాణాదుపాసనస్యాను వర్తమానత్వాత్॥ 13.

ఏవమర్థస్వాభావ్యేన చోద్యం పరిహృత్య, కుర్వన్నేవేహ కర్మాణి' ఇత్యస్య వాక్యస్యార్థమాహ-

**॥సి.సూ.॥ స్తుతయేఽనుమతిర్వా ॥ 3-4-14 ॥**

వాశబ్దో అవధారణార్థః। "ఈశావాస్యమిదం సర్వం" ఇతి విద్యాప్రకరణాత్ విద్యాస్తుతయే సర్వదా కర్మానుష్ఠానానుమితిరియమ్। విద్యామాహాత్మ్యాత్ సర్వదా కర్మ కుర్వన్నపి న లిప్యతే కర్మభిరితి హి విద్యా స్తుతా భవతి। వాక్యశేషశ్చైవమేవ దర్శయతి, "ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే" ఇతి। అతో న కర్మాఙ్గం విద్యా॥ 14.

**॥ సి.సూ.॥ కామకారేణ చైకే ॥ 3-4-15 ॥**

అపి చైవమేకే శాఖినః కామకారేణ బ్రహ్మవిద్యానిష్ఠస్య గార్హస్థ్యత్యాగమధీయతే, 'కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయమాత్మాఽయం లోకః" (బృ.6-4-22) ఇతి। విదుషో విరక్తస్య కామకారేణ గార్హస్థ్యకర్మత్యాగం బ్రువదిదం వచనం బ్రహ్మవిద్యాయాః కర్మానఙ్గత్వం దర్శయతి। యజ్ఞాదికర్మాఙ్గత్వే హి విద్యాయాః, విద్యానిష్ఠస్య కామకారేణ గార్హస్థ్యత్యాగో న సంభవతి। అతో న విద్యాకర్మాఙ్గమ్॥15॥

**॥సి.సూ.॥ ఉపమర్దం చ ॥ 3-4-16 ॥**

పుణ్యాపుణ్యరూపస్య సమస్తసాంస్కారికదుఃఖమూలస్య కర్మణో బ్రహ్మవిద్యోపమర్దం చ ప్రతివేదాన్తమధీయతే, "భిద్యతే హృదయగ్రన్థి శ్ఛిద్యన్తే సర్వసంశయాః। క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే " (ముం.2-2-8) ఇత్యాదికమ్। తత్ విద్యాయాః కర్మాఙ్గత్వే న సఙ్గచ్ఛతే "16 ॥

---

అనగా జ్యోతిష్టోమాది కర్మస్వరూపజ్ఞానముకంటె కర్మసాధనభూతమైన కర్మానుష్ఠానము ఎట్లు వేరైనదో అట్లే అర్థజ్ఞానరూపబ్రహ్మస్వరూపవిజ్ఞానముకంటెను ధ్యానోపాసనాది శబ్దములచే చెప్పబడు పురుషార్థ-సాధనభూతమైన విద్య వేరైనది. కనుక విద్యకు కర్మసంబంధగంధము - వాసనకూడ లభించదు. అందుచే విద్యను కర్మకు అంగమని ఏవిధముగను కూడ చెప్పసాధ్యముకాదు. 12.

**॥సి.సూ.॥ నావిశేషాత్॥ 3-4-13 ॥**

**సూత్రార్థము:- అవిశేషాత్=** (కుర్వన్నేవేహ అని ఆరంభమగు వాక్యములో జ్ఞానికి చెప్పబడు కర్మనియమనము స్వతంత్రమైన కర్మని గురించినదే అని చెప్పుటకు) విశేషమైన కారణము లేనందున, **న=** విద్య కర్మాంగము కాదు.

అధ్యాత్మవేత్త జ్ఞానమును వదలి "కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేత్ శతంసమాః" అని యావజ్జీవము కర్మానుష్ఠానమును చేయుచునే యుండవలెను అని ఈశావాస్యశ్రుతి నియమించుటచే విద్య కర్మకు అంగము అని చెప్పు లింగముకూడ సరికాదు. అవిశేషాత్ - ఈ నియమము ఫలసాధకభూతకర్మవిషయముకాదు అనుటకు విశేషహేతువు - కారణము లేనందున విద్యాంగభూతమైన కర్మను యావజ్జీవము అనుష్ఠించవలెను అని చెప్పినను, అది ఉపపన్నమేయగును. 'కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః' అనునదికూడ అధ్యాత్మవేత్త మరణకాలపర్యన్తము ఉపాసనమును అనుష్ఠించవలెను అని విధించబడియుండుటచే ఉపాసనాంగమైన కర్మను యావజ్జీవము అనుష్ఠించుచుండిరని అర్థము.

ఈవిధముగా అర్థస్వభావముచే చేయబడిన ఆక్షేపములకు పరిహారమును చెప్పిన పిదప, "కుర్వన్నేవేహ కర్మాణి ..." అనువాక్యమునకు అర్థమును ప్రసాదించుచున్నారు.

**॥సి.సూ.॥ స్తుతయేఽనుమతిర్వా ॥ 3-4-14 ॥**

**సూత్రార్థము:- స్తుతయే=**(విద్యను) స్తుతించుటకొరకు, **అనుమతిర్వా=** (ఎల్లపుడును కర్మను అనుష్ఠించవలెనను)అనుమతియే

ఇచట ఏవ అను అవధారణార్థములో వా శబ్దము చెప్పబడినది. 'ఈశావాస్యం ఇదం సర్వం' (భగవానునిచే ఈపరిదృశ్యమగు జగత్తు అంతయు వ్యాపింపబడియున్నది.) అని ఆరంభించియున్న విద్య స్తుతించుటకొరకు సర్వదా కర్మానుష్ఠానానుమతికానేరదు. అనగా, కర్మలను ఎల్లపుడును చేయుచున్నను,



విద్యామాహాత్మ్యముచే కర్మతో ఫలసంబంధము కలుగుట లేదు. న లిప్యతే అని విద్యను స్తుతించినట్లైనది. "ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే' అని వాక్యశేషములో చెప్పబడియుండుట గమనీయము. కనుక విద్య కర్మాంగము కాదు. 14.

**॥సి.సూ.॥ కామకారేణ చైకే ॥ 3-4-15 ॥**

**సూత్రార్థము:- ఏకే చ=** పైగా, ఒకే వేదశాఖకు చెందినవారు, **కామకారేణ=**స్వేచ్ఛగా (బ్రహ్మవిద్యా-నిష్ఠుడు గృహస్థధర్మమును త్యజించుట చెప్పుచున్నారు.)

ఇంకను ఒక శాఖకు చెందినవారు, కామకారేణ- ఇష్టప్రకారము బ్రహ్మవిద్యానిష్ఠునికి గార్హస్థ్యత్యాగము - గృహస్థాశ్రమమును వదలుటను చెప్పుచున్నారు. "కిం ప్రజయా కరిష్యామో ఏషాం నోయమాత్మా అయం లోకః" (బృ. 6-4-22) విరక్తుడైన విద్వాంసునికి గృహస్థధర్మత్యాగము, కామకారేణ - ఇష్టముచే చేయవచ్చును అని చెప్పుచున్న వాక్యము బ్రహ్మవిద్య కర్మకు అంగముకాదని చూపుచున్నది. యజ్ఞాది కర్మలకు విద్య యనునది అంగమన్నచో విద్యానిష్ఠునికి కామకారేణ గృహస్థాశ్రమత్యాగము సంభవించదు కనుక విద్య యనునది కర్మకు అంగము కాదు. 15

**॥సి.సూ.॥ ఉపమర్దం చ ॥ 3-4-16 ॥**

**సూత్రార్థము:- ఉపమర్దం చ=** (పుణ్యాపాపములను కర్మము, బ్రహ్మవిద్యలవలన) నశించుటకూడ (వేదాంతవాక్యములు చెప్పుచున్నవి.)

పుణ్యాపుణ్యరూపమైన సమస్తసాంసారిక దుఃఖమునకు కారణమైన కర్మకు బ్రహ్మవిద్యచే ఉపమర్దము - నాశము ప్రతివేదాంతవాక్యమందును - ప్రతి ఉపనిషద్వాక్యమునందును చెప్పబడియున్నది. "భిద్యతే హృదయగ్రంధిః ఛిద్యన్తే సర్వ సంశయః క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" (ముం-2-2-8) అర్థప్రధానముగా నున్నది ఈ వాక్యము. దర్శనసమానాకారమైన ప్రత్యక్షము - స్మృతిసంతతి కలుగుటయు ఉపాసకుని (సంచితపుణ్యాపాపములు) కర్మలు అన్నియును నశించుచున్నవనుట కర్మకు అంగమన్నచో కుదరదు. అనగా, అంగముచేతనే అంగికి నాశము కలుగుచున్నదనుట ఉపపన్నముకాదు. కనుక, ఉపమర్దికా విద్యా - కర్మనాశమును చేయు విద్య ఉపమర్దనీయత- నాశమును పొందు కర్మకు అంగముకాదు అని అర్థము.16.

**॥సి.సూ.॥ ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి ॥ 3-4-17 ॥**

ఊర్ధ్వరేతస్సు ఆశ్రమేషు బ్రహ్మవిద్యాదర్శనాత్, తేష్వగ్నిహోత్రదర్శపూర్ణమాసాదికర్మాభావాచ్చ న విద్యా కర్మాఙ్గమ్। నన్వూర్ధ్వరేతస ఆశ్రమా న సన్త్యేవ, "యావజ్జీవమగ్నిహోత్రం జుహోతి" (ఆప.3-14-8) ఇత్యాదినా అగ్నిహోత్ర దర్శపూర్ణ-మాసాదీనాం యావజ్జీవాధికారశ్రుతేః, శ్రుతివిరుద్ధానాం స్మృతీనాం చాప్రామాణ్యాత్। తత్ర ఆహ- శబ్దే హి ఇతి। వైదిక ఏవ హి శబ్దే తే దృశ్యన్తే, 'త్రయో ధర్మస్కన్ధాః' (ఛాం.2-23-1) "యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే॥" (ఛాం.5-10-1), "ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి" (బృ-6-4-22)ఇత్యాదౌ। యావజ్జీవ శ్రుతిస్త్వవిరక్తవిషయా ॥ 17 ॥

**॥సి.సూ.॥ పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతి హి ॥ 3-4-18 ॥**

యదిదమ్ – "త్రయో ధర్మస్కన్ధాః" ఇత్యాదౌ వైదికే శబ్దే ఊర్ధ్వరేతస ఆశ్రమా దృశ్యన్తే; అతస్తే సన్త్యేవేతి- నైతదుపపద్యతే; యతః "త్రయో ధర్మస్కన్ధాః" ఇత్యాదిషు వాక్యేషు తేషాం ఆశ్రమాణాం పరామర్శమాత్రం క్రియతే- అనువాదమాత్రమిత్యర్థః। కుత ఏతత్? అచోదనాత్ అవిధానాదిత్యర్థః। న హ్యత్ర విధిశబ్దః శ్రూయతే "త్రయో ధర్మస్కన్ధాః" ఇత్యాదినా హి ప్రకృతం

---

**॥సి.సూ.॥ ఊర్ధ్వరేతస్సుచ శబ్దే హి ॥ 3-4-17 ॥**

**సూత్రార్థము:- ఊర్ధ్వరేతస్సు చ=** సన్న్యాసులలోకూడ, (బ్రహ్మవిద్య కనబడుటచేతను, వారికి కర్మాచరణము లేనందునను, విద్య కర్మకు అంగము కాదు) **శబ్దే హి=** వేదవాక్యములలోగదా (ఆ ఆశ్రమము చెప్పబడుచున్నది)

ఊర్ధ్వరేతస్కులైన సన్న్యాసులవిషయమందుకూడ బ్రహ్మవిద్యానుష్ఠానము కనబడుచున్నది. వారు అగ్నిహోత్ర,దర్శపూర్ణమాసాదులను అనుష్ఠించకూడదుగనుక, విద్యయనునది కర్మకు అంగము కాకూడదు.

అయ్యా! ఊర్ధ్వరేతసాశ్రమమనునది అనగా సన్న్యాసాశ్రమము అనునది ఎక్కడను చెప్పబడలేదు. ఎందుకనగా, "యావజ్జీవం అగ్నిహోత్రం జుహోతి" అని శ్రుతి విధించియుండుటచే జీవించినంతకాలమును అగ్నిహోత్రాది కర్మలను వదలుట శాస్త్రవిరుద్ధముగనుక సన్న్యాసాశ్రమమని ఒక ఆశ్రమమే లేదు. స్మృతులలో చెప్పబడినదే అనవచ్చును. శ్రుతివిరుద్ధమైన స్మృతి ప్రమాణముకాదు.

ఈ ఆక్షేపమునకు సమాధానమును చెప్పుచున్నారు - శబ్దే హి- వేదమందే (వైదికమైన శబ్దమందే) త్రయో ధర్మస్కన్ధాః (ఛాం.2-2-3) అనియు, "యే చేమే అరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే (ఛాం.5-10-1), "ఏతమేవ ప్రవ్రజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి" (బృ.6-4-22) ఇత్యాదులలో సన్న్యాసాశ్రమమును చెప్పబడియుండుట కనబడుచున్నది. "యావజ్జీవం అగ్నిహోత్రం జుహుయాత్" అనునది విరక్తిలేకుండ గృహస్థాశ్రమమునందున్నవారి విషయముగా గ్రహించవలెను. 17.

**॥పూ.సూ.॥ పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతి హి ॥ 3-4-18 ॥**

**సూత్రార్థము:- పరామర్శం=** (త్రయో ధర్మస్కన్ధాః' అని ప్రారంభమగు వాక్యములో ఆశ్రమములను) అనువదించుటయే (చేయబడుచున్నది. సన్న్యాసాశ్రమము దీనిచే స్పష్టముగా చెప్పబడలేదు). **అచోదనాత్=** (ఆ ఆశ్రమమును ఇచ్చట) విధించలేదుగనుక, **చ=** అంతేకాక, **అపవదతి హి=** (వేదవాక్యము వేరు ఆశ్రమమును) నిషేధించుచున్నది గదా! **(ఇతి) జైమినిః=** (అని) జైమిని (అభిప్రాయము).

త్రయో ధర్మస్కన్ధాః (ఛాం.2-23-1) అనుచోట ధర్మస్కన్ధాః అను వైదికశబ్దమందు - శ్రుతిలో - ఊర్ధ్వరేతసాశ్రమము చెప్పబడినది. కనుక, సన్న్యాసాశ్రమమున్నదని చెప్పుట ఉపపన్నము కాదు. ఎందుకనగా, త్రయో ధర్మస్కన్ధాః ఇత్యాది వాక్యములు ఆ ఆశ్రమములను పరామర్శించుటయే - అనువదించుటయే- చెప్పబడినది. దేనిచే ఇట్లు చెప్పుచున్నారన్నచో, అచోదనాత్- విధింపబడనందున. ఇచ్చట విధిశబ్దము లేదు.



ప్రణవేన బ్రహ్మోపాసనం స్తూయతే, "బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి" ఇత్యుపసంహారాత్। అతోఽన్యార్థమనువాదమాత్రమత్ర క్రియతే తేషామాశ్రమాణామ్। "యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే' ఇతి చ దేవయానవిధిపరత్వాత్ తత్రాపి నాశ్రమాన్తరవిధిసంభవః। అపి చాపవదతి హి శ్రుతిరాశ్రమాన్తరమ్, "వీరహా వా ఏష దేవానాం యోఽగ్నిముద్వాసయతే" (యజు-1-5-2) ఇత్యాదికా। అతః ఊర్ధ్వరేతస ఆశ్రమా న సన్తీతి జైమినిరాచార్యో మన్యన్తే॥18॥

**॥సి.సూ.॥అనుష్ఠేయం బాదరాయణః సామ్యశ్రుతేః॥3-4-19 ॥**

గృహస్థాశ్రమవత్ ఆశ్రమాన్తరమప్యనుష్ఠేయం భగవాన్ బాదరాయణో మన్యతే । కుతః? సామ్యశ్రుతేః। ఉపా-దేయతయాఽభిమత గృహస్థాశ్రమసామ్యం హి తేషామప్యాశ్రమాణాం శ్రూయతే । 'త్రయో ధర్మస్కన్ధాః' ఇత్యారభ్య, బ్రహ్మసంస్తుత్యర్థతయా సఙ్కీర్తనం గృహస్థాశ్రమస్యేతరేషాం చ సమానమ్। అథ గృహస్థాశ్రమస్యానువాదః ప్రాప్తౌ సత్యామేవ సంభవతీతి తస్య ప్రాప్తిరవశ్యాభ్యుపేత్యేతి మతమ్ – తత్ ఇతరేషామపి సమానమన్యత్రాభినివేశాత్। న చ- గార్హస్థ్యధర్మ ఏవ, యజ్ఞోఽధ్యయనం దానం తపో బ్రహ్మచర్యం ఇతి సర్వైః శబ్దైరభిధీయతే; బ్రహ్మచర్యతపసోర్గృహస్థస్యైవ సంభవాదితి యుక్తమ్, 'త్రయో ధర్మస్కన్ధాః' ఇతి త్రిత్వేన సంగృహ్య 'ప్రథమః...ద్వితీయః....తృతీయః' ఇతి విభాగవచనానుపపత్తేః। అతః

---

త్రయో ధర్మస్కన్ధాః అనుటచే ప్రకృతము ప్రణవముతో బ్రహ్మోపాసనము చెప్పబడుచున్నది. "బ్రహ్మసంస్థో అమృతత్వమేతి" అని పూర్తిచేయబడుటచే అతః అన్యార్థమ్ బ్రహ్మోపాసనస్తుత్యర్థమ్- అనువాదమాత్రమే ఆ ఆశ్రమములకు ఇచ్చట చెప్పబడుచున్నది. "యే చేమే అరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తే అర్చిషమేవ అభిసంభవంతి" అని దేవయానవిధిపరముగనుక, అచ్చటకూడ ఆశ్రమాంతరము విధించినట్లు కాదు. అపిచ, ఆశ్రమాంతరమును శ్రుతికూడ అపవాదనము చేయుచున్నది గదా! - "వీరహా వా ఏష దేవానాం యో అగ్నిం ఉద్వాస్యతే" (యజు- 1కాం.) (అగ్నిని వదలివేసినవాడు వీరహత్యను చేసినవాడగును) అని అగ్నిని త్యజించిన వానిగురించి నిందించియుండుటచే ఊర్ధ్వరేతసాశ్రమము లేదని జైమిని ఆచార్యుల అభిప్రాయము.18.

**॥సి.సూ.॥ అనుష్ఠేయం బాదరాయణః సామ్యశ్రుతేః ॥ 3-4-19 ॥**

**సూత్రార్థము:- అనుష్ఠేయం=** (గృహస్థాశ్రమమువలె ఇతరమైన సన్న్యాసాశ్రమముకూడ) అనుష్ఠించతగినదే, **సామ్యశ్రుతేః=** (ఈ వాక్యములో అన్ని ఆశ్రమములును)ఒక్కవిధమైనవేనని చెప్పుటచేత **(ఇతి) బాదరాయణః=** (అని) బాదరాయణులు భావించుచున్నారు.

గృహస్థాశ్రమమువలె ఆశ్రమాంతరధర్మములను కూడ అనుష్ఠించవలెను అని బాదరాయణభగవానులు అభిప్రాయపడుచున్నారు. ఎందుకనగా, సామ్యశ్రుతేః- ఉపాదేయముగా అభిమతమైన గృహస్థాశ్రమమునకు సమముగా ఇతరాశ్రమములనుకూడ చెప్పియుండుట కనబడచున్నది. త్రయో ధర్మస్కన్ధాః' అని ఆరంభించి బ్రహ్మసంస్తుత్యర్థతయా సంకీర్తనం అని గృహస్థాశ్రమమునకు ఇతరాశ్రమములు సమానము.

స్వామీ! గృహస్థాశ్రమమునకు అనువాదము- గృహస్థాశ్రమమున్నచో అనువాదము చేయుట సాధ్యమగును కనుక, గృహస్థాశ్రమమున్నదని అంగీకరించవలెనని అభిప్రాయపడినచో అట్లే ఇతరాశ్రమిలకును సమానము. ఇచ్చట చేర్చి చెప్పబడియుండుటచే స్తుత్యర్థతయా అనువాదసామ్యముకూడ 'ప్రమాణాన్తరప్రాప్తి సామ్యముకూడ సూత్రమందున్న సామ్యపదమునకు అభిప్రాయము.

అయ్యా! ఆశ్రమాన్తరము చెప్పబడియున్నచోగదా సామ్యము చెప్పుట అనుటచే అదియే లేదు. గృహస్థాశ్రమధర్మములే ఇచ్చట చెప్పబడుచున్నవి. అనగా, గృహస్థాశ్రమధర్మము యజ్ఞము, అధ్యయనము, తపస్సు, బ్రహ్మచర్యమని అన్ని శబ్దములచేతను చెప్పబడుచున్నది.

స్వామీ! బ్రహ్మచర్యము, తపస్సులను గృహస్థధర్మములని చెప్పకూడదు. త్రయో ధర్మస్కన్ధాః అని

'యజ్ఞోऽధ్యయనం దానం' ఇతి గృహస్థాశ్రమ ఉచ్యతే। అధ్యయనశబ్దో వేదాభ్యాసపరః। తపశ్శబ్దేన వైఖానస పారివ్రాజ్యయో ర్గ్రహణమ్, ఉభయోః తపః ప్రధానత్వాత్। తపశ్శబ్దో హి కాయక్లేశే రూఢః; స చ ద్వయోరపి సమానః। బ్రహ్మచారిధర్మ ఏవ బ్రహ్మచర్యశబ్దేనాభిధీయతే । "బ్రహ్మసంస్థోऽమృతత్వమేతి" ఇతి పరత్ర శ్రూయమాణో బ్రహ్మసంస్థశబ్దో యౌగికః సర్వాశ్రమసాధారణః; సర్వేషామాశ్రమిణాం బ్రహ్మసంస్థాసంభవాత్। బ్రహ్మణి సంస్థా- సంస్థితః బ్రహ్మసంస్థత్వమ్; తచ్చ సర్వేషాం సంభవత్యేవ। బ్రహ్మనిష్ఠావికలాః కేవలాశ్రమిణః పుణ్యలోకభాజః, తేష్వేవ బ్రహ్మనిష్ఠోऽమృతత్వభాక్ భవతి। తదేతత్ విస్పష్టముక్తం భగవతా పరాశరేణ, "ప్రాజాపత్యం బ్రాహ్మణానాం' ఇత్యారభ్య, 'బ్రాహ్మం సన్యాసినాం స్మృతమ్' (వి.పు.2-6-37) ఇత్యన్తేన వర్ణానామాశ్రమాణాం చ కేవలానాం బ్రహ్మలోకప్రాప్త్యన్తం ఫలమభిధాయ, 'ఏకాన్తినః సదా బ్రహ్మధ్యాయినో యోగినో హి యే। తేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యన్తి సూర్యః' ఇతి తేష్వేవ బ్రహ్మనిష్ఠానాం బ్రహ్మప్రాప్తిమభిదధతా। అతో గృహస్థాశ్రమతుల్యాః ఊర్ధ్వరేతస ఆశ్రమా అపి దృశ్యన్త ఇతి తేప్యనుష్ఠేయాః । "యే చేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే"(ఛాం.5-10-1) ఇతి చ అరణ్యే ఇతి తపఃప్రధానాశ్రయప్రాప్త్యపేక్షత్వాత్ దేవయానవిధానస్య తత్రాపి తత్ప్రాప్తి రఙ్గీకరణీయా ॥ 19 ॥

పరామర్శపక్షే విధానపక్షే చ గృహస్థాశ్రమతుల్యమేషామప్యనుష్ఠేయత్వమిత్యుపపాద్య, విధిరేవాయమాశ్రమాణాం సర్వేషాం నానువాప ఇత్యుపపాదయితుమాహ-

---

సామాన్యముగా చెప్పి, మొదటిది, రెండవది, మూడవది అని విభాగము చేసి విడదీసి చెప్పియుండుట ఉపపన్నము కాదు. కనుక, యజ్ఞము, అధ్యయనము, దానము అని గృహస్థాశ్రమధర్మములు చెప్పబడినవి. అధ్యయనశబ్దము వేదాభ్యాసమును చెప్పుచున్నది. తపశ్శబ్దముచేత వానప్రస్థసన్యాసధర్మములు చెప్పబడినట్లు అయినది. ఈ ఇద్దరు ఆశ్రమవాసులకును తపస్సు ముఖ్యము. తపస్సునది కాయక్లేశరూఢము. ఉపవాసాదులను చేసి శరీరమును వాడబెట్టుటే యగును. ఇది ఇద్దరికిని సమానము. బ్రహ్మచారిధర్మము బ్రహ్మచర్యశబ్దముచేత చెప్పబడుచున్నది. బ్రహ్మసంస్థో అమృతత్వమేతి అని ముందు చెప్పబడు బ్రహ్మసంస్థశబ్దము యౌగికము. అన్ని ఆశ్రమములవారికిని బ్రహ్మసంస్థ అనునది అనగా బ్రహ్మోపాసనము ఉన్నది. "బ్రహ్మణి సంస్థా బ్రహ్మసంస్థా సంస్థిః బ్రహ్మస్థత్వమ్ - బ్రహ్మమునందే మనస్సును నిలుపుట ఉపాసనము చేయుట అని తాత్పర్యము. ఇది అన్ని ఆశ్రమములవారికిని సంభవించతగినదే. కేవలాశ్రమధర్మములను అనుష్ఠించువారే పుణ్యాత్ములే బ్రహ్మలోకమును పొందదగినవారు. వారిలో బ్రహ్మనిష్ఠులు మోక్షమును పొందు భాగ్యమును పొందుచున్నారు. వీటిని పరాశరమహర్షి స్పష్టముగా చెప్పుచున్నారు. "ప్రాజాపత్యం బ్రాహ్మణానాం" అని ఆరంభించి "బ్రాహ్మం సన్యాసినాం స్మృతమ్" (వి.పు. 2-6-37) అని వర్ణములకును ఆశ్రమములకును బ్రహ్మలోకపర్యన్తము ఫలమును చెప్పి, "ఏకాంతినః సదా బ్రహ్మధ్యాయినో యోగినో హి యే", "తేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యన్తి సూర్యః" అని అచ్చటనే బ్రహ్మనిష్ఠులకు బ్రహ్మప్రాప్తిని పరాశరులు చెప్పుచున్నారు. కనుక, గృహస్థాశ్రమమునకు సమానమైనది. ఊర్ధ్వరేతస్కుల ఆశ్రమములును చెప్పబడియుండుటచేత వాటినికూడ అనుష్ఠించవలెను.

"యే చేమే అరణ్యే శ్రద్ధా తప ఇతి ఉపాసతే" (ఛాం.5-10-1) అని తపస్సును ప్రధానముగా గల ఆశ్రమవాసులు పొందగోరుటచే అర్చిరాదిమార్గవిధానమునకు వానప్రస్థపరివ్రాజకులకు ప్రమాణాన్తరప్రాప్తి సాపేక్షసమానవిధి యనునది ఉన్నదని గ్రహించవలెను.

అనువాద పరామర్శపక్షములోను, విధానపక్షములోనుకూడ గృహస్థాశ్రమతుల్యముగా మిగిలిన ఆశ్రమములును అనుష్ఠించవలెనని ఉపపాదించి విధిగా ఈ ఆశ్రమములకు ఉన్నది. అనువాదము లేదని ప్రసాదించుచున్నారు. 19



## ॥సి.సూ.॥ విధిర్వా ధారణవత్ ॥ 3-4-20 ॥

వాశబ్దోऽవధారణార్థః। విధిరేవాయమాశ్రమాణామ్; ధారణవత్ -యథా దిష్టాగ్నిహోత్రే "అతస్తాత్ సమిధం ధారయన్ అనుద్రవేత్; ఉపరి హి దేవేభ్యో ధారయతి' ఇత్యత్రానువాదసరూపాదపి వాక్యాత్, ఉపరిధారణస్యాప్రాప్తత్వాత్ విధిరాశ్రీయతే; తదుక్తం శేషలక్షణే, "విధిస్తు ధారణేऽపూర్వత్వాత్"(పూ.మీ. 3-4-5) ఇతి - తథాऽత్రాప్యప్రాప్తత్వాత్ విధిరేవాశ్రయణీయః। "బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్। గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్। యది వేతరథా, బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్; గృహాద్వా వనాద్వా। యదహరేవ విరజేత్, తదహరేవ ప్రవ్రజేత్ " (జాబాలోప. 4.ఖం.) ఇతి జాబాలానామాశ్రమవిధిమసన్తమివ కృత్వా ఏతేష్వన్యపరేష్వపి వాక్యేష్వాశ్రమప్రాప్తిరవశ్యాశ్రయణీయేత్యుపపాదితమ్॥ ఏవమాశ్రయమాన్తరవిధానాత్ ఋణశ్రుతిర్యావజ్జీవశ్రుతిరపవాదశ్రుతిశ్చ అవిరక్తవిషయా ఏవేతి వేదితవ్యాః। అన్యాశ్చ, బ్రహ్మవిదః కర్మణామాప్రయాణాదవశ్యకర్తవ్యతా విధాయిన్యః శ్రుతయః స్మృతయశ్చ స్వస్వాశ్రమధర్మవిషయాః। అత ఊర్ధ్వరేతస్సు చ బ్రహ్మవిద్యావిధానాత్ విద్యాతః పురుషార్థ ఇతి సిద్ధమ్॥ 20 ॥

---

## ॥ సి.సూ.॥ విధిర్వా ధారణవత్ ॥ 3-4-20 ॥

**సూత్రార్థము:-** **విధిః వా**=(అన్ని ఆశ్రమములును ఈ వాక్యమందు) విధింపబడుచున్నవే. **ధారణవత్**= (పూర్వమీమాంసయందు అనువాదమువలె నుండు )ఉపరిధారణము (అప్రాప్తముగనుక విధియే అగును అని నిర్ణయించుట)వలె.

'వా'శబ్దము ఏవ అను అర్థమునందు చెప్పబడియున్నది. విధులే ఈ ఆశ్రమములకు ఉన్నవి. ధారణవత్ - దిష్టాగ్నిహోత్రే అథస్తాత్ సమిధం ధారయన్ అనుద్రవేత్" "ఉపరి హి దేవేభ్యః ధారయతి" (పూ.మీ. 3-4-15) మృతాగ్నిహోత్రమందు స్రుక్పాత్రమునకు అథస్తాత్ -క్రిందను సమిధను పట్టుకొని అనుచరించుచు పోవలెను అని ప్రతిదినము చేయబడు దైవికాగ్నిహోత్రమందు స్రుక్కుకుమీదుగా సమిధ ధరింపబడవలెను) అనియు సమిధను మీదగా పట్టుకొనుట అనునది ఇంతవరకు చెప్పబడనందున అప్రాప్తమైనందున అనువాదమువలె అనిపించినను విధి అనియే అంగీకరించవలెను. శేషలక్షణమందు 'విధిస్తు ధారణే అపూర్వత్వాత్' (పూ.మీ.3-4-15) అని చెప్పబడియుండుట గమనీయము. అట్లే ఇచ్చట ఆశ్రమాదులు ఇంతకు పూర్వము చెప్పబడనందున విధింపబడినవిగనే గ్రహించవలెను. 'బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్, గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్, యదివేతరతా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్" గృహాద్వా వనాద్వా । యదహరేవ వ్రజేత్ తదహరేవ ప్రవ్రజేత్', (జాబాలోప. 4వ ఖం) (బ్రహ్మచర్యమును పూర్తిచేసి, గృహస్థాశ్రమమును స్వీకరించవలెను. గృహస్థాశ్రమమునుండి వానప్రస్థాశ్రమమును స్వీకరించి తరువాత సన్యాసాశ్రమమును పొందవలెను. లేక బ్రహ్మచర్యాశ్రమమునుండే నేరుగా సన్యాసాశ్రమమును స్వీకరించవచ్చును. గృహస్థాశ్రమమునుండికూడ తిన్నగా సన్యాసాశ్రమమును స్వీకరించవచ్చును. వానప్రస్థాశ్రమమునుండి సన్యాసమును పొందవచ్చును. ఎప్పుడు విరక్తి కలుగునో అప్పుడే ఆక్షణముననే సన్యాసాశ్రమమును స్వీకరించవలెను) అను జాబాలోపనిషత్తులో ఆశ్రమవిధియనునది లేదన్నట్లు భావించి అన్యపరమైన వాక్యములలో కూడ ఆశ్రమప్రాప్తి తప్పక ఆచరణీయము అని ఉపపాదింపబడినది. ఈవిధముగా, ఆశ్రమాంతరములు విధింపబడియున్నందున ఋణశ్రుతి యావజ్జీవ శ్రుతి అపవాదశ్రుతులు అవిరక్తుల విషయములోనని గ్రహించవలెను. ఉపాసనమును ఆప్రయాణపర్యన్తము కర్తవ్యమని విధించియుండుటచే దానికి అంగముగా కర్మలను ఆప్రయాణ- మరణకాలపర్యన్తము అనుష్ఠించవలెనని శ్రుతులు విధించుచున్నవి. స్మృతులు ఆశ్రమకర్మలను గురించినవి. కనుక ఊర్ధ్వరేతస్కులకు బ్రహ్మవిద్య విధింపబడియున్నందున విద్యచేతనే పురుషార్థమని సిద్ధించినది.

॥ఇతి పురుషార్థాధికరణమ్॥

**ప్రశ్న-సమాధానములు**

**ప్రశ్న-** అయ్యా కర్మకాండమందు కర్మలనుగురించి విచారింపబడినది. అవి స్వర్గస్వారాజ్యాది సాంసారిక ఫలసాధనములు. తరువాత వాటికంటెను ఉన్నతమైన స్వరూపముచేతను గుణములచేతను -నిరతిశయబృహత్తై జగత్కారణమైన బ్రహ్మము విచార్యము, నిర్ధారణీయమని "అథాతో బ్రహ్మ జిజ్ఞాసా" అను సూత్రమందు ప్రసాదించియున్నారు. "న కర్మణా, న ప్రజయా", "ప్లవాహ్యేతే అదృఢా యజ్ఞరూపాః" (సంసారసాగరమును యజ్ఞాదులను చిల్లుపడవతో దాటుట సాధ్యముగాదని, వాటిని త్యాజ్యములుగా చెప్పియుండుటచే ఈ పాదమందు మరల త్యాజ్యములైన కర్మలకు విద్యాంగత్వమును చెప్పుట వ్యర్థము, విరుద్ధమును అగును.

**సమాధానము:-** అయ్యా! పూర్వకాండమందు విచారింపబడిన ఫలతః త్యాజ్యములైన అగ్నిహోత్రాది కర్మలే ఫలత్యాగ, కర్తృత్వత్యాగ, మమతాత్యాగపూర్వకముగా అనుష్ఠేయములని భగవద్గీతలో ప్రసాదించి యున్నారు. ఈ విధముగా అనుష్ఠించుట కామ్యకర్మకానేరదు. నివృత్తిధర్మమే యగును. కామ్యకర్మలనే అనుష్ఠించకూడదని శాస్త్రము త్యాజ్యముగా చెప్పియున్నది. నివృత్తిధర్మము విద్యావిరోధ రజోగుణ తమోగుణములను అణిచిపెట్టి సత్వగుణమును వృద్ధిచేయుటద్వారా విద్యకు ఉపకరించును. అట్టి కర్మనే ఈ పాదములో విచారించుట జరుగు చున్నది. కనుక వినియోగప్రదత్వేన సంకల్పభేదముచేత అంగభూతమైన కర్మయొక్క విచారము ఈ పాదములో చేయబడుచున్నది. పైగా, స్వర్గాదిఫలసాధనముగా విధింపబడని పరమపురుష చరణయుగళ ధ్యానార్చన ప్రణామాదులైన అనేకమైనకర్మలను చేయునట్లు శ్రుతిస్మృతీతిహాస పురాణాదులలో విధింపబడియున్నవి. అవికూడ విద్యాంగములుగనే యుండుటచే ఇచట కర్మవిచారము సుసంగతమే.

అయ్యా విద్యాంగముగా కర్మను అనుష్ఠించవలెనన్నచో ఎట్టి కర్మను అనుష్ఠించవలెను, వేటిని అనుష్ఠించకూడదు అను విషయమును వివరించవలెను.

ఈ విషయమును వివరింతుము వినుడు. పరవిద్యను అనుష్ఠించువాడు ఫలార్థము విధింపబడిన కామ్యకర్మలను - పుత్రకామేష్టి, వర్షముకొరకు చేయబడు యాగములు, ఐశ్వర్యార్థియై చేయు యాగములు మొదలైనవాటిని స్వరూపతః చేయకూడదు. శత్రునాశమును కలిగించు శ్యేనయాగమును చేయుట పాపము గనుక, దానిని చేయకూడదు. ఈశ్వరనిరపేక్షముగా తానే కర్మయను భావముతోడను, పరమాత్మకు శేషభూతమైన కర్మను తనకు శేషమని భావించి చేయు కర్మలు అంగములు కావుగనుకవాటిని చేయకూడదు. ఈ మూడవ అధ్యాయము లోని నాలుగవపాదములో పాపమును నశింపజేయు కర్మలనే అనుష్ఠించవలెనని చెప్పబడినది. అనగా అన్ని వర్ణములవారును అనుష్ఠింపదగిన అహింస, సత్యవచనము, అస్తేయము మొదలగు వాటిని, వర్ణాశ్రమధర్మములను ఉపాసనాంగములుగా అనుష్ఠింపవలెనని శాస్త్రము చెప్పుచున్నది.

**ప్రశ్న:-** వెనుక చెప్పబడియున్న పదకొండు పాదములలోను పరమాత్మయే వేదాంతవేద్యమని స్పష్టముగా చెప్పబడియున్నది. అట్లుండగా, ఈ అధికరణములో బ్రహ్మవిద్య కర్మకర్తయైన జీవాత్మను చెప్పుచున్నది పరమాత్మను చెప్పుటలేదని ఎందువలన చెప్పుచున్నారు? ఈ పూర్వపక్షము సరికాదు, పూర్వపక్షి దీనికి చెప్పు హేతువులు యథార్థములుకావు. అందుచే తిరిగి విచారించుట యుక్తము కాదు.

**సమాధానము:-** మీరు చెప్పునది సత్యము. అయినను, అల్పశ్రుతులుగా మితముగా అభ్యసించిన శిష్యుల క్షేమముకొరకు ఏమాత్రము సందేహము కలుగకుండ మన సిద్ధాంతస్థిరప్రతిష్ఠ కొరకు జైమిని మహర్షి అహృదయముగా - అనగా మనపూర్వకముగా చెప్పక కర్మను వైదికులు వదలకూడదని, అందులో వారికి శ్రద్ధకలుగుటకు బౌద్ధమతమును నిరసించుటకు కర్మకు ప్రాధాన్యమును చెప్పిరి. యథార్థముగా జైమినిమహర్షి బ్రహ్మమును, ఆ బ్రహ్మము వేదాంతవేద్యమనియు అంగీకరించియున్నారు. ఇది "పరం జైమిని ముఖ్యత్వాత్" అని చెప్పియుండుటచే స్పష్టముగా తెలియుచున్నది. కనుక, జైమినిపరముగా చెప్పబడిన కర్మప్రాధాన్యతను ఎత్తుకొని దానినే ముఖ్యముగా చెప్పినవారిని నిరసించుటకు ఈ అధికరణము చెప్పబడి యున్నది.

పురుషార్థాధికరణము ముగిసినది.(402)



॥ స్తుతిమాత్రాధికరణమ్ ॥ 3-4-2 ॥

॥సి.సూ॥ స్తుతిమాత్రముపాదానాదితి చేన్నాపూర్వత్వాత్ ॥ 3-4-21 ॥

**ఇదమిదానీం చిన్త్యతే, "స ఏష రసానాం రసతమః, పరమః పరార్థ్యోఽష్టమః, యదుద్గీథః" (ఛాం.1-1-3) ఇత్యేవం జాతీయకాని వాక్యాని క్రత్వవయవభూతోద్గీథాదిస్తుతిమాత్రపరాణి, ఆహోస్విదుద్గీథాదిషు రసతమాదిదృష్టివిధానార్థానీతి। అత్ర ప్రతిపాదితముపాసన పరత్వమఙ్గీకృత్య ఉపాసనస్య పురుషార్థత్వేన క్రతుషూపాదాననియమ ఉక్తః। కిం యుక్తమ్?**

## ॥స్తుతిమాత్రాధికరణము ॥ 3-4-2 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో బ్రహ్మసంస్థత్వమును స్తుతించుటకై అనువాదపరముగా పూర్వపక్షమును చెప్పి రెండు ఆశ్రమములను విధించినట్లు నిర్ణయింపబడినది. అదేవిధముగా స్తుతిప్రసంగముచే ఉద్గీథమందు రసములలో రసతమత్వమును ప్రతిపాదించు వాక్యములు స్తుతియగును - అను శంకను పరిహరించుటకు ఈ అధికరణము ప్రాప్తమైనది.

**విషయము:-** "స ఏష రసానాం రసతమః పరమపరార్థ్యః అష్టమః య ఉద్గీథ ఓమితి ఉద్గాయతి తస్య ఉపవ్యాఖ్యానం ఏషాం భూతానాం పృథ్వీ రసః పృథివ్యా ఆపో రసః, అపాం ఓషధయో రసః, ఓషధీనాం పురుషో రసః, పురుషస్య వాగ్రసః వాచః ఋగ్రసః, ఋచః సామ రసః, సామ్నః ఉద్గీథో రసః ఏష రసానాం రసతమః పరమః ప్రార్థ్యః అష్టమో యదుద్గీథ ఇతి" ఇట్టి వాక్యములు.

**సంశయము:-** ఈ వాక్యములు క్రత్వంగమైన ఉద్గీథమును స్తోత్రము చేయుచున్నవా లేక ఉద్గీథాదులలోని రసతమత్వదృష్టిని విధించుచున్నదా?

**సంశయము కలుగుటకు కారణము:-** 'ఇయమేవ జుహూః స్వర్గో లోక ఆహవనీయః' అను వాక్యము జుహువును స్తుతించుచున్నట్లు కనబడుచున్నది. ఇంతకుముందు ఉద్గీథముయొక్క రసతమత్వమును చెప్పనందున, అప్రాప్తమైన రసతమత్వదృష్టిని విధించుచున్నట్లుగను కనబడుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమో నిశ్చయించలేనందున సంశయము కలుగుచున్నది.

వెనుకటి పాదములోనే ఉద్గీథోపాసనములకు పురుషార్థత్వము చెప్పబడినదిగదా! ఇట్లుండగా,ఉపాసన-విషయములో సంశయము కలుగుటకు కారణమేమనగా, ఇచ్చట చేయబడు అర్థనిర్ణయమును ఉపజీవించియే ఉపాసనము పురుషార్థమగుచున్నది గనుక, యాగములలో ఉపాదాననియమములేదుగనుక విరోధమేమియు లేదని సమాధానము.

### ॥సి.సూ.॥ స్తుతిమాత్రముపాదానాదితి చేన్నాపూర్వత్వాత్ ॥ 3-4-21 ॥

**సూత్రార్థము:- ఉపాదానాత్=** కర్మాంగమైన ఉద్గీథమును) అంగీకరించుటచే, **స్తుతిమాత్రం**

స్తుతిమాత్రపరాణీతి । కుతః? ఉద్గీథాద్యుపాదానాత్ । క్రత్వఙ్గభూతాని హ్యుద్గీథాదీన్యుపాదాయ తేషాం రసతమాదిత్వం ప్రతిపాదితమ్। యథా జుహ్వాదీనాం పృథివ్యాదిత్వం ప్రతిపాదయతో వచనస్య 'ఇయమేవ జుహూః స్వర్గో లోక ఆహవనీయః' ఇత్యాదికస్య తత్ స్తుతిమాత్రపరత్వమ్ – తథేహాపి। తదిదమాశఙ్క్యతే– స్తుతిమాత్రముపాదానాదితి చేత్ ఇతి। ఉద్గీథాద్యుపాదానాత్ తత్స్తుతిమాత్రమేవైషాం వాక్యానాం వివక్షితమితిచేత్,

అత్రోత్తరం – నాపూర్వత్వాత్ ఇతి। న స్తుతిమాత్రత్వముపపద్యతే; కుతః? అపూర్వత్వాత్– అప్రాప్తత్వాత్ । న హ్యుద్గీథాదయో రసతమాదితయా ప్రమాణాన్తరేణ ప్రతిపన్నాః; యేన తత్ ప్రాశస్త్య బుద్ధ్యుత్పత్త్యర్థం రసతమాదిత్వేనానూద్యేరన్। న చోద్గీథాదివిధిరత్ర సంనిహితః; యేన "ఇయమేవ జుహూః స్వర్గో లోక ఆహవనీయః' ఇత్యాదివత్ తదేకవాక్యత్వేన యయాకయాచనవిధయాతత్స్తుతిపరత్వమాశ్రీయేత । అతః క్రతువీర్యవత్తరత్వాదిఫలసిద్ధ్యర్థముద్గీథాదిషు రసతమాదిదృష్టివిధానమేవ

---

**ఇతి చేత్** = స ఏష అని మొదలగు వాక్యమందు ఉద్గీథమును రసతమమైనదిగా చెప్పుట) స్తుతిమాత్రముగనే అని గ్రహించుటకు, **న**= స్తుతిమాత్రము కాదు. **అపూర్వత్వాత్** = అప్రాప్తమైనందున.

**పూర్వపక్షము:-** స్తుతిమాత్రపరములు క్రత్వంగభూతములైన ఉద్గీథాదులను చెప్పి వాటికి రసతమత్వము శ్రుతిలో చెప్పబడినది. "ఇయమేవ జుహూః స్వర్గో లోక ఆహవనీయః" అని జుహువును పృథివిగా చెప్పుటను స్తోత్రపరముగా ఎట్లు గ్రహించుచున్నామో, అదే విధముగా ఉద్గీథాదులలో రసతమత్వమును స్తోత్రముగా గ్రహించవలెనని చెప్పబడినది. స్తుతిమాత్ర ముపాదానా దితిచేత్ - ఉద్గీథాదులను ఎత్తిచెప్పుటచే ఈ వాక్యములకు స్తుతిమాత్రత్వము వివక్షితమనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** "న అపూర్వత్వాత్ న" - స్తుతిమాత్రము కాదు. అపూర్వత్వాత్- అప్రాప్తత్వాత్. ప్రత్యక్షాదిప్రమాణాంతరములచే ఉద్గీథాదులు రసతమములుగా తెలియుటలేదుగనుక స్తుతిమాత్రత్వమును చెప్పుటకు కుదరదు. స్తుతి ప్రమాణాంతరముచే ప్రాప్తమైన గుణమును అనువదించుటచేతను, ప్రమాణాన్తరాప్రాప్తగుణమును విధించుటచేతగాని, ముఖ్యవృత్త్యుపస్థాపితగుణము లేకపోయినను వృత్త్యన్తరోపనీత గుణమును చేర్చుటచేతనుగాని, చేయబడుచున్నది. వీటిచే ప్రమాణాంతరముచే ప్రాప్తమైన గుణానువాదరూప స్తుతి చెప్పుటకు లేదనుటకు హేతువు సూత్రమునందే "న అపూర్వత్వాత్" అని స్పష్టముగా ప్రసాదింపబడినది. అట్లైనచో అప్రాప్తమైన గుణమును విధించినట్లుగా ఇది ఈ స్తుతియగును.

రసతమత్వాదులను ఇచ్చట చెప్పియుండుటచే అని చెప్పుట యుక్తముకానేరదు. ఉద్గీథాదులకు రసతమాదికత్వము యోగ్యముకానందున అయోగ్యమైన అర్థమును విధించుటకు వీలులేదుగనుక, దానిని శ్రుతి విధించినట్లు చెప్పుట ఉపపన్నము కాదు.

సూత్రమందును భాష్యమందును కూడ ఈ అర్థము అభిప్రేతము అనగా తోచుచున్నది. కాని, ముఖ్యార్థము చెప్పుటకు సాధ్యముకాని పక్షమున ఇయమేవజుహూః అను వాక్యములలోవలె 'వృత్త్యన్తరోపనీత-గుణాన్వయేన స్తుతిః స్యాత్ యది స్వరూపేణ అన్వయాయోగ్యస్స్యాత్ రసతమత్వాదేః ఆరోపణస్య శక్యత్వాత్ దృష్టివిధిః'- స్వరూపేణ అన్వయించసాధ్యముగాదన్నచో రసతమత్వాదులు ఆరోపించుట కుదురునుగనుక రసతమత్వాదులను దృష్టివిధిగా తీసుకొనవచ్చును.

ఇయమేవ జుహూర్భవతి అనునప్పుడు విధివాక్యము సన్నిహితముగా నున్నందున అచ్చట స్తుతిపరత్వము చెప్పబడియున్నది. అదేవిధముగా, ఈ వాక్యమునకు స్తుతిమాత్రత్వమును అంగీకరించుటకు కుదరదు. ఇచ్చట ఉద్గీథవిధి సంనిహితముగా లేనందున, స్తుతిపరత్వమును చెప్పుటకుదరదు. కనుక



న్యాయ్యమ్ ॥ 21 ॥

॥సి.సూ.॥ భావశబ్దాచ్చ ॥ 3-4-22 ॥

ఉపాసీత ఇత్యాదిభావశబ్దాచ్చ విధిపరత్వమేవ న్యాయ్యమ్ । విధిప్రత్యయయుక్తో హి క్రియాశబ్దో విధేయమేవ స్వార్థమవగమయతి। తస్మాదుపాసనవిధానార్థా ఏతాః శ్రుతయః ॥ 22 ॥

॥ ఇతి స్తుతిమాత్రాధికరణమ్ ॥

## ॥ పారిప్లవార్థాధికరణమ్॥ 3-4-3 ॥

॥సి.సూ.॥ పారిప్లవార్థా ఇతి చేన్న విశేషితత్వాత్॥ 3-4-23 ॥

"ప్రతర్దనో హ వై దైవోదాసిరిన్ద్రస్య ప్రియం ధామోపజగామ॥" (కౌ.3-1), "శ్వేతకేతుర్హారుణేయ ఆస॥" (ఛాం.6-1-1) ఇత్యేవమాదీని వేదాన్తేష్వాఖ్యానాని కిం పారిప్లవప్రయోగార్థాని, ఉత విద్యావిశేషప్రతిపాదనార్థానీతి చిన్తాయాం – 'ఆఖ్యానాని శంసన్తి' ఇత్యాఖ్యానానాం పారిప్లవే వినియోగాత్ న విద్యాప్రధానత్వం న్యాయ్యమితిచేత్ – న సర్వాణ్యాఖ్యానాని

---

క్రతువీర్యవత్తరత్వాదిఫలసిద్ధికొరకు ఉద్గీథాదులలో రసతమత్వాది దృష్టివిధి చెప్పబడుటయే న్యాయమగును.॥21॥

॥సి.సూ.॥ భావశబ్దాచ్చ ॥ 3-4-22 ॥

**సూత్రార్థము:-** ***భావశబ్దాత్ చ*** = (ఉపాసించవలెను అని) క్రియను విధించు ప్రత్యయముండుటచే కూడ (ఇది స్తుతిమాత్రపరముగా ఉపాసనావిధిపరముగనే గ్రహింపబడవలెను).

వెనుకటి సూత్రములో ఉద్గీథాదివిధి లేదు అనిరి. ఈ సూత్రములో ఉపాసనవిధియనునది యున్నదనుచున్నారు. ఉపాసీత మొదలగు భావవిధిశబ్దము విధిప్రత్యయమూలముగా విధేయమైనదానిని స్వార్థముగా తెలుపుచున్నది. కనుక, ఈ శ్రుతులు ఉపాసనమును విధించుచున్నవని నిశ్చయింపబడుచున్నది.22.

॥స్తుతిమాత్రాధికరణము ముగిసినది.॥

## ॥ పారిప్లవార్థాధికరణము ॥ 3-4-3 ॥

**సంగతి:-** ఈ అధికరణముకూడ ప్రాసంగికముగనే వచ్చినది. వెనుకటి అధికరణములో "స ఏషః రసతమః" ఇత్యాదివాక్యములకు స్తుతివత్తును నిరాకరించి ఉపాసనార్థత్వమును స్థాపించియున్నారు. అదేవిధముగా "ప్రతర్దనో హ వై దైవోదాసిరింద్రస్య ప్రియం ధామోపజగామ" ఇత్యాదివాక్యములు విద్యావిధానార్థము చెప్పబడినవా లేక స్తుత్యర్థము చెప్పబడినవా అను సందేహమును తీర్చుటకు ఈ అధికరణము వచ్చినది.

**విషయము:-** "ప్రతర్దనో హ వై దైవోదాసిరింద్రస్య ప్రియం ధామోపజగామ" "శ్వేతకేతు ర్హారుణేయ ఆస" ఇత్యాది ఆఖ్యానములను అనగా కథలను చెప్పు వాక్యములు.

**సంశయము:-** ఈ వృత్తాన్తములు పారిప్లవార్థము చెప్పబడియున్నవా? లేక ఆయా విద్యలను ప్రశంసించుటకు అనగా స్తుతించుటకు చెప్పబడినవా?

పారిప్లవః ఆఖ్యానము అనగా యాగము చేయునపుడు అచ్చట చేరియున్న జనములకు ఇతిహాస పురాణములలో ఉన్న కొన్ని కథలను చెప్పుట జరుగును. మనువు మొదలైనవారి కథలను చెప్పుటయే పారిప్లమవనబడుచున్నది.

**సంశయము వచ్చుటకు కారణము:-** పారిప్లవశబ్దము ఆఖ్యానమును చెప్పుచున్నదని సామాన్యముగా చెప్పినచో ఇచ్చటనున్న ఉపనిషత్తులలో చెప్పబడు ఆఖ్యానములనుకూడ చెప్పవలెనని తోచుచున్నది.

పారిప్లవప్రయోగే వినియోగమర్హన్తి; కుతః? విశేషితత్వా ద్వినియోగస్య । "ఆఖ్యానాని శంసన్తి" ఇత్యుక్త్వా, తత్రైవ "మనుర్వైవస్వతో రాజా" ఇత్యాదినా మన్వాదీనామాఖ్యానాని విశేష్యన్తే। అతస్తేషామేవ తత్ర వినియోగ ఇతి గమ్యతే। తస్మాన్న సర్వాః వేదాన్తేష్వాఖ్యానశ్రుతయః పారిప్లవప్రయోగార్థాః; అపి తు విద్యావిధ్యర్థాః॥ 23 ॥

### ॥సి.సూ.॥ తథా చైకవాక్యోపబన్ధాత్ ॥ 3-4-24 ॥

"ఆత్మా వా అరే ద్రష్టవ్యః" (బృ.6-5-6) ఇత్యాదివిధినా ఏకవాక్యతయా ఉపబన్ధాచ్చాఖ్యానానామ్, విద్యావిధ్యర్థాన్యేవ తానీతి గమ్యతే; "సోరోదీత్" (యజు. 1-5-1) ఇత్యేవమాదేః కర్మవిధ్యర్థత్వమ్; న పారిప్లవార్థత్వమ్॥ 24॥

॥ఇతి పారిప్లవార్థాధికరణమ్ ॥ 3-4-3 ॥

---

పారిప్లవశబ్దము మన్వాది ఆఖ్యానములనుమాత్రమే విశేషించి చెప్పుచున్నదన్నచో ఉపనిషత్తులలో చెప్పబడు ఆఖ్యానములు విద్యావిధానార్థములని చెప్పవలెనని తోచుచున్నది. ఈ పక్షములలో ఏది యుక్తము అని తెలియనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥ సి.సూ.॥ పారిప్లవార్థాః ఇతిచేత్ న విశేషితత్వాత్ ॥ 3-4-23 ॥

**సూత్రార్థము:** ***పారిప్లవార్థాః***= (ఉపనిషత్తులలో నున్న ఉపాఖ్యానములుకూడ) పారిప్లవమందు (అశ్వమేధయజ్ఞమందు) వినియోగపడునవియే, ***ఇతి చేత్,*** = అన్నచో, ***న***= అట్లు కాదు. ***విశేషితత్వాత్***= (పారిప్లవమందు వినియోగింపబడు ఉపాఖ్యానములు) సూచింపబడి ఎత్తుకొనబడినవి గనుక.

**పూర్వపక్షము:-** "ఆఖ్యానాని సంశన్తి" అని ఆఖ్యానములకు పారిప్లవమందు వినియోగము చెప్పబడినది గనుక ఉపనిషత్తులలో చెప్పబడిన ఆఖ్యానము(వృత్తాన్తము)లను కూడ పారిప్లవమనియే చెప్పవలెను. అవి విద్యావిధానార్థములు అని చెప్పుట న్యాయము కాదు.

**సిద్ధాంతము:-** న - అట్లు కాదు. అన్ని ఆఖ్యానములును పారిప్లవశబ్దముచే చెప్పబడుట లేదు. ఎందులకనగా, విశేషితత్వాత్ - "ఆఖ్యానాని సంశన్తి" అని చెప్పినపుడే, "మనుర్వైవస్వతో రాజా" అని చెప్పియుండుటచే మన్వాదుల చరిత్రములను విచారించి సూచించుటచే మన్వాదిచరిత్రములనే అచ్చట చెప్పవలెనని తెలయుచున్నది. కనుక, ఉపనిషత్తులలో చెప్పబడియున్న ఆఖ్యానములు వృత్తాన్తములు పారిప్లవార్థములు కావు. అవి విద్యను విధించుటకే చెప్పబడియున్నవి. 23.

### సి.సూ. ॥ తథా చ ఏకవాక్యోపబన్ధాత్ ॥ 3-4-24 ॥ (406)

**సూత్రార్థము:-** ***ఏకవాక్యోపబన్ధాత్ చ*** = విధివాక్యముతో ఒకేవాక్యముగా కలసియున్నందునను, ***తథా***= వెనుక చెప్పిన ఉపాఖ్యానములు బ్రహ్మవిద్యను స్తుతించుటకే ఏర్పడినవి.

ఉపబంధః అనగా అన్వయమని అర్థము.. "ఆత్మావా అరే ద్రష్టవ్యః"ఇత్యాది విధివాక్యములచే ఏకవాక్యతయా ఉపపన్నమైన అర్థము ఒకే వాక్యముగా అన్వయించుటకు ఉపనిషత్తులలో నున్న ఆఖ్యానములు విద్యను విధించుటకేనని తెలియుచున్నది. హిరణ్యదక్షిణను ఇచ్చు వాక్యముతో "సోరోదీత్యత్రోదీత్ తద్రుద్రస్య రుద్రత్వమ్" అనునపుడు పూర్వమీమాంసలోని నిర్ధారణము చేయబడినట్లు ఇచ్చుటకూడ, అర్థమును గ్రహించవలెను. అనగా, వాక్యములలో వెండి నాణెములను ఇవ్వకూడదు. ఇచ్చినచో వారికి కష్టము సంభవించును అని చెప్పబడియుండుట క్రియార్థమేగాని, పారిప్లవార్థముగాదని చెప్పినట్లే నని తాత్పర్యము. కనుక అన్ని ఆఖ్యానములను పారిప్లవార్థములుగా తీసుకొనుటకు లేదు. అందుచే ఇచ్చట విద్యావిధానార్థము - స్తుత్యర్థము ఆఖ్యానములు చెప్పబడినవని చెప్పవలెను. 24

పారిప్లవాధికరణము ముగిసినది.



## ॥ అగ్నీంధనాద్యధికరణమ్ ॥ 3-4-4 ॥

### ॥సి.సూ.॥ అత ఏవ చాగ్నీన్ధనాద్యనపేక్షా ॥ 3-4-25 ॥

స్తుతిప్రసఙ్గాదవాన్తరసఙ్గతివిశేషాణార్థద్వయం చిన్తితమ్। విద్యావన్త ఊర్ధ్వరేతస ఆశ్రమిణః సన్తీత్యుక్తమ్, "ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి' ఇత్యాదిభిః సూత్రైః। ఇదానీం ఊర్ధ్వరేతసో యజ్ఞాద్యభావాత్ తదఙ్గికా విద్యా న సంభవతీత్యాశఙ్క్య ఆహ– "అత ఏవ చాగ్నీన్ధనాద్యనపేక్షా ఇతి। యత ఊర్ధ్వరేతస ఆశ్రమిణో విద్యాసంబన్ధిత్వేన శ్రుత్యా పరిగృహ్యన్తే, 'బ్రహ్మసంస్థోఽమృతత్వ మేతి"(ఛాం.2-23-1), "యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే" (ఛాం.5-10-1), "ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి"(బృ.6-4-2), "యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి" (కఠ. 1-2-15) ఇత్యాదికయా - అత ఏవోర్ధ్వరేతస్తు విద్యా అగ్నీన్ధనాద్యనపేక్షా। అగ్నీన్ధనం అగ్న్యాధానమ్; ఆధానపూర్వకాగ్నిహెూత్ర దర్శపూర్ణమాసాదికర్మానపేక్షా తేషు విద్యా ।

---

## ॥అగ్నీంధనాద్యధికరణము॥ 3-4-4॥

**సంగతి:-** పురుషార్థాధికరణములో బ్రహ్మవిద్యానిష్ఠులైన ఊర్ధ్వరేతస్కులు - సన్యాసాశ్రమిలు గలరని "ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి"ఇత్యాది సూత్రములచే స్థాపింపబడినది. ఆ తరువాత స్తుతిప్రసంగముచే రెండు అధికరణములు ప్రాసంగికముగా వచ్చినవి. ఇప్పుడు ఊర్ధ్వరేతస్కులకు యజ్ఞాదికర్మలయందు అధికారము లేనందున ఆ కర్మలను అంగముగాగల బ్రహ్మవిద్యయందు ఊర్ధ్వరేతస్కులైన సన్యాసులకు అధికారము ఉన్నదా లేదా అనుదానినిగురించి ఈ అధికరణములో విచారింపబడుచున్నది.

**విషయము:-** సన్యాసులకు బ్రహ్మవిద్యలో అధికారమును గరించినది.

**సంశయము:-** సన్యాసాశ్రమిలకు బ్రహ్మవిద్యలో అధికారమున్నదా, లేదా?

**సంశయమువచ్చుటకు కారణము:-** సన్యాసులు యజ్ఞాదికర్మలననుష్ఠింపరాదుగనుక యజ్ఞాది కర్మలను అంగముగాగల బ్రహ్మవిద్యలో వారికి అధికారములేదని తోచును. కాని పురుషార్థాధికరణములో సన్యాసులకు బ్రహ్మవిద్యాయందధికారమున్నదని చెప్పబడినది. అందుచే ఏది యుక్తము అను సందేహము కలుగుచున్నది.

### ॥సి.సూ.॥ అత ఏవ చాగ్నీన్ధనాద్యనపేక్షా ॥ 3-4-25 ॥

**సూత్రార్థము:** ***అతః ఏవ చ***= సన్యాసులకు విద్యాసంబంధము చెప్పబడినందున, ***అగ్నీన్ధనాద్యనపేక్షా*** = వారి విద్య అగ్న్యాధానమును ముందుబెట్టుకొని చేయు అగ్నిహెూత్రము మొదలగు కార్యములను అపేక్షించదు (ఎదురుచూడదు)

సూత్రములోనున్న చ శబ్దము ఈ సందేహమును ద్యోతకము చేయుచున్నది - తెలుపుచున్నది.

**పూర్వపక్షము:-** యజ్ఞాదికర్మలలో ఊర్ధ్వరేతస్కులైన సన్యాసులకు అధికారము లేనందున బ్రహ్మవిద్యను వారు అనుష్ఠింపరాదు.

**సిద్ధాంతము:-** "బ్రహ్మసంస్థో అమృతత్వమేతి", "యే చేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే", "ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి", "యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి" అని శ్రుతులలో సన్యాసాశ్రమిలకు బ్రహ్మవిద్యాసంబంధము చెప్పబడియున్నది. అత ఏవ - కనుకనే ఊర్ధ్వరేతస్కులు అగ్నీన్ధనాది - అగ్న్యాధానము మొదలైనవాటిని చేయకనే - అనపేక్షముగనే బ్రహ్మవిద్యలో అధికారము గలవారని తెలయుచున్నది. అనగా, అగ్న్యాధానపూర్వకముగా అగ్నిహెూత్రదర్శపూర్ణమాసాది యజ్ఞములు అనపేక్షముగనే వారు విద్యను అనుష్ఠించవచ్చును. సన్యాసాశ్రమిలకు వారి ఆశ్రమకర్మలే వారు అనుష్ఠించు విద్యకు అంగములగుచున్నవి.25.

కేవలస్వాశ్రమవిహితకర్మాపేక్షేత్యర్థః॥ 25 ॥

ఇతి అగ్నీన్ధనాద్యధికరణమ్॥ 4 ॥

## ॥సర్వాపేక్షాధికరణమ్॥ 3-4-5 ॥

### ॥సి.సూ.॥ సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్ ॥ 3-4-26 ॥

యది విద్యా యజ్ఞాద్యనపేక్షైవ అమృతత్వం సాధయతి, తర్హి, గృహస్థేష్వపి తదనపేక్షైవ సాధయితుమర్హతి। యజ్ఞాదిశ్రుతిరపి "వివిదిషన్తి" (బృ.6-4-52) ఇతి శబ్దాత్ కర్మణో వేదనాఙ్గతాం న ప్రతిపాదయతీతి –

అతః ఆహ-సర్వాపేక్షా ఇతి। యజ్ఞాది(అగ్నిహోత్రాది)సర్వకర్మాపేక్షైవ విద్యా కర్మవత్సు గృహస్థేషు। కుతః?

---

॥అగ్నీంధనాద్యధికరణము ముగిసినది.॥

## ॥సర్వాపేక్షాధికరణము॥ 3-4-5 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో ఊర్ధ్వరేతస్కులు - అనగా సన్యాసులు యజ్ఞాదికర్మలను అనుష్ఠించకనే విద్యను అనుష్ఠించవచ్చునని నిర్ణయింపబడినది. అట్లైనచో విద్య యజ్ఞాదికర్మలను (అంగములుగా) అపేక్షించకనే ఫలసాధనమగుచున్నదనినచో గృహస్థాశ్రమిలుకూడ యజ్ఞాదికర్మలను అనుష్ఠించ నవసరములేదా అని కలుగు శంకను నివర్తింపచేయుటకు ఈ అధికరణము ప్రాప్తమగుచున్నది.

**విషయము:-** విద్వాంసుడైన గృహస్థు యజ్ఞాదికర్మలను అనుష్ఠించుటనుగురించినది.

**సంశయము:-** యజ్ఞాదికర్మలను అనుష్ఠించు గృహస్థునకే విద్యలో అనగా ఉపాసనకు అధికారమా? లేక యజ్ఞాదికర్మలను అనుష్ఠించనివానికికూడ ఉపాసనకు అధికారమా?

**సంశయము వచ్చుటకు కారణము:-** యజ్ఞాదికర్మలను అనుష్ఠించకున్నను, విద్య ఫలసాధనమగుచున్నదన్నచో, గృహస్థు అనుష్ఠించు విద్య, యజ్ఞాదికర్మలను అనుష్ఠించకపోయినను ఫలసాధనము కావచ్చునని తోచుచున్నది. యజ్ఞాదికర్మలను అనుష్ఠించవలెనని విధించినది శ్రుతి. అవి వేదనేచ్ఛలో అన్వయించుటచేతను, యజ్ఞాదికర్మలు విద్యకు అంగములు కావని తోచును. యజ్ఞాదివిధాయకశ్రుతి యజ్ఞాదులను కరణముగా చెప్పియున్నందున అవి వేదనలో అన్వయించుటయే ఉచితమగునని తోచుటచే వేదన- ఉపాసన- అనునది యజ్ఞాదికర్మలను అంగముగా గలదని నిశ్చయింపవలెననియు తోచుచున్నది. ఇందులో ఏది యుక్తియుక్తమైన పక్షము అని నిర్ణయింపలేనివానికి సంశయము కలుగును.

### ॥సి.సూ.॥ సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్ ॥ 3-4-26 ॥

**సూత్రార్థము:-** **సర్వాపేక్షా చ=** (గృహస్థులకు బ్రహ్మవిద్య) అగ్నిహోత్రమువంటి అన్ని కర్మలను అపేక్షించును. **యజ్ఞాదిశ్రుతేః=** "యజ్ఞేన దానేన" అని మొదలగు వేదవాక్యములో అట్లు చెప్పబడినందున. **అశ్వవత్=** (ప్రయాణమునకు సాధనమైన) గుఱ్ఱము (తనకు సంబంధించిన జీను, కళ్ళెము మొదలగు పరికరములను అపేక్షించినట్లు)వలె.

**పూర్వపక్షము:-** యజ్ఞాదికర్మలను అపేక్షించకనే విద్య ఫలమును సాధించుచున్నదన్నచో, గృహస్థుడు కూడ యజ్ఞాదులను అనుష్ఠించనవసరములేదు.

అయ్యా! "తమేవం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసా అనాశకేన" అను శ్రుతివాక్యము వేదనము యజ్ఞాది అంగములను గలదని విధించుచున్నది. ఇట్లుండగా, దానికి విరోధముగా అంగములను అనుష్ఠింపవలదని చెప్పుట ఉచితమగునా?

స్వామీ! యజ్ఞాదిశ్రుతియు "వివిదిషన్తి"- తెలుసుకొనగోరువారు అని చెప్పియున్నందున



యజ్ఞాదిశ్రుతేః। "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసానాశకేన" ఇత్యాదినా యజ్ఞాదయో హి విద్యాఙ్గత్వేన శ్రూయన్తే। యజ్ఞాదినా వివిదిషన్తి – వేదితుమిచ్ఛన్తి – యజ్ఞాదిభిర్వేదనం ప్రాప్తుమిచ్ఛన్తీత్యర్థః। యజ్ఞాదీనాం జ్ఞానసాధనత్వే సత్యేవ, యజ్ఞాదిభిః జ్ఞానం ప్రాప్తుమిచ్ఛన్తీతి వ్యపదేశ ఉపపద్యతే; యథా అసేర్హననసాధనత్వే సతి, అసినా జిఘాంసతీతి వ్యపదేశః। అతో యజ్ఞాదీనాం జ్ఞానసాధనత్వమవగమ్యతే। జ్ఞానం చ వాక్యార్థజ్ఞానా దర్థాన్తరభూతం ధ్యానోపాసనాదిశబ్దవాచ్యం విశదతమప్రత్యక్షతాపన్న స్మృతిరూపం నిరతిశయప్రియం అహరహరభ్యాసాధేయాతిశయం ఆప్రయాణాదనువర్తమానం మోక్షసాధనమిత్యుక్తమస్మాభిః పూర్వమేవ(లఘుసి.)। వక్ష్యతి చ 'ఆవృత్తిరసకృదుపదేశాత్' (4-1-1) ఇత్యాదినా। ఏవంరూపం చ ధ్యానమహరహమనుష్ఠీయమానైర్నిత్యనైమిత్తికకర్మభిః పరమపురుషారాధనరూపైః

---

యజ్ఞాదికర్మలు వేదనేచ్ఛయందే అన్వయించుచున్నవి. వేదనమందుకాదు. అనగా, యజ్ఞాదికర్మలను అనుష్ఠించినచో పాపము తొలగి, ఉపాసనమందు ఇచ్ఛ కలుగునని తాత్పర్యము. ఆపిమ్మట అతడు ఉపాసించుటకు అర్హుడగును. కనుక వేదనమందు ఇచ్ఛ కలుగుటకే యజ్ఞాదులను చేయవలెను. కనుక, యజ్ఞాదులు వేదనమునకు అంగముకాదుగనుక, వాటిని గృహస్థుడు అనుష్ఠించవలసిన అవసరము లేదు. అవిలేకనే విద్య ఫలసాధనమగునని చెప్పవలెను.

**సిద్ధాంతము:-** యజ్ఞాదికర్మలను అనుష్ఠింపనర్హతగల గృహస్థులవిషయమున సర్వకర్మలను విద్యకు అంగముగా అపేక్షితము. ఎందులకనగా - యజ్ఞాదిశ్రుతి "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసా అనాశకేన" - తమేతం-ఈ పరమాత్మను, బ్రాహ్మణా- బ్రహ్మవిద్యానిష్ఠులు, వేదానువచనేన- వేదాధ్యయనముచేతను, యజ్ఞేన- యాగము చేయుటచేతను, దానేన- దానము చేయుటచేతను, తపసా- కృచ్ఛ్రచాంద్రాయణాద్యనుష్ఠానములచేతను, అనాశకేన- ఉపవాసముండుటచేతను, వివిదిషన్తి- తెలుసుకొనుటకు కోరుచున్నారు అని శ్రుతియొక్క అర్థము. వీటిలో యజ్ఞాదులు విద్యకు అంగములుగా చెప్పబడియున్నవి.

యజ్ఞాదినా వివిదిషన్తి - యజ్ఞాదులచే తెలుసుకొనుటకు ఇచ్ఛించుచున్నారు. అనగా, యజ్ఞాదిభిః వేదనం ప్రాప్తుమిచ్ఛన్తీత్యర్థః - యజ్ఞాదులచే వేదనమును అనగా ఉపాసనమును పొందుటకు కోరుచున్నారని అర్థము. యజ్ఞాదులకు జ్ఞానసాధనత్వము (అంగత్వము) సిద్ధించిననే 'యజ్ఞాదిభిః జ్ఞానం ప్రాప్తుమిచ్ఛన్తి' - యజ్ఞాదులచే జ్ఞానమును పొందుటకు కోరుచున్నారు అను వ్యపదేశము - శబ్దము - ఉపపన్నమగును. ఒకడు కత్తితో ఒకనిని చంపెనన్నచో, వాని హననమునకు కత్తి సాధనమగుచున్నది. అప్పుడు 'అసినా జిఘాంసతి' - కత్తితో చంపగోరుచున్నాడని చెప్పబడుచున్నది. అప్పుడు కత్తి చంపుటకు సాధనమగుచున్నదేగాని, చంపగోరుచున్నాడనినప్పుడు ఇచ్ఛకు ఎట్లు సాధనముకాలేదో అట్లే 'యజ్ఞేన' అను తృతీయావిభక్తిచే యజ్ఞాదులకు వివిదిషన్తి అను విదిధాత్వర్థమైన వేదనక్రియాసాధనత్వము ఉపపన్నమగుచున్నది.

అయ్యా, యజ్ఞాదులను చేసిననే జ్ఞానము కలుగుట లేదు. వాక్యముచేగదా జ్ఞానము కలుగుచున్నది. కనుక, యజ్ఞాదులను అనుష్ఠింపనవసరము లేదు అన్నచో,

ఇచ్చట మనము చెప్పు జ్ఞానము వాక్యార్థజ్ఞానముకంటెను అర్థాంతరభూతము. అనగా, వేరైనది. విలక్షణమైనది. ధ్యాన, ఉపాసన శబ్దములచే చెప్పబడు దర్శనసమానాకారప్రత్యక్షతాపన్నస్మృతిసంతతరూపమై నిరతిశయప్రియమై, ప్రతిదినమును చింతనము చేయుటచే కలుగు అభ్యాసముచే అతిశయమై ఆప్రయాణాత్ - మరణకాలపర్యన్తము అనువర్తమానమై యుండుటయే మోక్షసాధనమని వెనుకనే చెప్పితిమి. అంగియైన

పరమపురుషప్రసాదద్వారేణ జాయత ఇతి, యజ్ఞాదినా వివిదిషన్తీతి శాస్త్రేణ ప్రతిపాద్యతే । అతః కర్మవత్సుగృహస్థేషు యజ్ఞాదినిత్యనైమిత్తిక సర్వకర్మాపేక్షా విద్యా । అశ్వవత్ – యథా గమనసాధనభూతోఽశ్వః స్వపరికరబన్ధపరికర్మాపేక్షః, ఏవం మోక్షసాధనభూతాఽపి విద్యా నిత్యనైమిత్తికకర్మపరికరాపేక్షా। తదిదమాహ స్వయమేవ భగవాన్ “యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్। యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్” (గీ.18–5), “యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః ” (గీ. 18–46) ఇతి ॥ 26 ॥

॥ఇతి సర్వాపేక్షాధికరణమ్ ॥ 5 ॥

---

ఉపాసనమును ఆయుస్సున్నంతవరకును అనుష్ఠించవలెనన్నచో దాని అంగమైన కర్మను యావదాయుషము అనుష్ఠించవలెనని స్పష్టమగుచున్నది. ఉపాసనము అసకృదావృత్తస్మృతిసంతతిరూపమై యుండునని “ఆవృత్తి రసకృదుపదేశాత్” అని చెప్పబోవుచున్నారు.

అయ్యా! యజ్ఞాదులలో ప్రవర్తించుట మనస్సును నియమించుటకు(ఏకాగ్రచింతనకు) విరోధమగును ప్రవృత్తిరూపముగా నున్నందున.

ఇట్లు మానసధ్యానము ప్రతిదినమును అనుష్ఠింపబడుచున్న నిత్యనైమిత్తిక పరమపురుషారాధనరూపమైన కర్మలచే సంతసించిన పరమపురుషుని ప్రసాదముచే - అనగా అనుగ్రహముచే కలుగుచున్నదని యజ్ఞాదినా వివిదిషన్తి అను శాస్త్రముచే తెలియుచున్నది. (అదృష్టముద్వారా ఉపకారకత్వము దోషము కాదు. కనుక, యజ్ఞాదికర్మలను చేయుటకు అధికారముగల గృహస్థుల విషయమున యజ్ఞాది నిత్యనైమిత్తిక సర్వకర్మలతోకూడినది విద్య.

అశ్వవత్ - ఎచ్చటికో ప్రయాణము చేయుటకు సాధనభూతమైన అశ్వము దాని పరికరమైన జీను, మొదలైనవాటిని అపేక్షించి ప్రయాణము చేయుటకు ఎట్లు సాధనమగుచున్నదో, అట్లే మోక్షసాధనభూత బ్రహ్మవిద్యకూడ నిత్యనైమిత్తికసర్వకర్మపరికరమును అపేక్షించుచున్నది. ఈవిషయమును భగవానుడే భగవద్గీతలో చెప్పుచున్నాడు - “యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ”(గీ. 18-5) (యజ్ఞము, దానము, తపస్సు మొదలైన వేదమందువిధింపబడిన కర్మలను మోక్షమందు ఆశగలవాడు ఎప్పుడును వదలకూడదు. మరణమును పొందునంతవరకును వాటిని ప్రతిదినమును అనుష్ఠించవలెను.) “యజ్ఞో దానం తపసశ్చైవ పావనాని మనీషిణామ్” (గీ.18-5) (యజ్ఞము, దానము, తపస్సు మొదలైన వర్ణాశ్రమ ధర్మములు ఉపాసనమును చేయువారికి భక్తిని కలిగించును. ఉపాసనమును చేయుటకు వీలులేక ఆటంకపరచు పాపములను పోగొట్టు వర్ణాశ్రమధర్మములను అనుష్ఠించవలెను. వర్ణాశ్రమధర్మములే ఉపాసకుని పరిశుద్ధుని చేయుచున్నది. “యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్ । స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః॥” (గీ.18-46) (ప్రాణులయొక్క ఉత్పత్తి, స్థితి, వ్యాపారములన్నియు ఎవనిఅధీనములో, ఎవనిచే ఈ లోకమంతయు చుట్టబడియున్నదో, ఆ నన్ను( సర్వేశ్వరుని) తనకు విధింపబడిన వర్ణాశ్రమ ధర్మములచే బాగుగా ఆరాధించి నా అనుగ్రహముచేతనే నన్ను పొందుటయను సిద్ధిని పొందుచున్నాడు) అని ప్రసాదించియుండుట గమనీయము. 26

॥ సర్వాపేక్షాధికరణము సమాప్తము ॥ 5 ॥



## ॥శమదమాద్యధికరణమ్ ॥ 3–4–6 ॥

*॥సి.సూ.॥ శమదమాద్యుపేతస్స్యాత్ తథాపి తు తద్విధేః తదఙ్గతయా తేషామప్యవశ్యానుష్ఠేయత్వాత్ ॥3–4–27॥*

గృహస్థస్య శమదమాదీన్యనుష్ఠేయాని, ఉత నేతి చిన్తాయామ్ – ఆన్తరబాహ్యకరణవ్యాపారరూపత్వాత్, కర్మానుష్ఠానస్య, శమదమాదీనాం తద్విపరీతరూపత్వాచ్చాననుష్ఠేయాని – ఇతి ప్రాప్తే ఉచ్యతే – యద్యపి గృహస్థః కరణవ్యాపార రూపకర్మసు ప్రవృత్తః, తథాపి స విద్వాన్ శమదమాద్యుపేతస్స్యాత్। కుతః? తదఙ్గతయా తద్విధేః – విద్యాఙ్గతయా తేషాం విధేః, తస్మాదేవంవిత్ శాన్తోదాన్త ఉపరతస్తితిక్షుః సమాహితో భూత్వా ఆత్మన్యేవాత్మానం పశ్యేత్”(బృ.6–4–23) ఇతి ॥

---

## ॥శమదమాద్యధికరణము॥ 3-4-6 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో గృహస్థులైన బ్రహ్మవేత్తలు యాగాదులను నిత్యనైమిత్తిక కర్మలను, అనుష్ఠించవలెనని నిర్ణయము చేయబడినది. ఇచ్చట ఇంద్రియవ్యాపారరూపమైన యజ్ఞాదులను అనుష్ఠించుటచే ఇంద్రియవ్యాపారనివృత్తిరూపమైన శమదమాదులను గృహస్థులు అనుష్ఠించ నవసరములేదా అను శంక ఉదయించగా, దానిని పరిష్కరించుటకు ఈ అధికరణము వచ్చినది.

**విషయము:-** శమదమాద్యనుష్ఠానమును గురించినది.

**సంశయము:-** గృహస్థుడు శమదమాదులను అనుష్ఠించవలెనా లేక అనుష్ఠించవలసిన అవసరము లేదా అని సంశయము.

**సంశయము వచ్చుటకు కారణము:-** శమదమాదులు ఇంద్రియవ్యాపారనివృత్తిరూపములగుటచే యజ్ఞాద్యనుష్ఠానమునకు విరోధించునవిగనుక, శమదమాదులను అనుష్ఠించనవసరములేదని తోచుచున్నది. నిషిద్ధవిషయమందు శమదమాదులను అనుష్ఠించవలెనని చెప్పినచో, యజ్ఞాద్యనుష్ఠానమునకును, దీనికిని విరోధమురాదుగనుక శమదమాదులను అనుష్ఠించవలెనని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తమైన పక్షమో నిశ్చయింపలేనందున సంశయము కలుగుచున్నది.

*॥సి.సూ.॥ శమదమాద్యుపేతస్స్యాత్ తథాపి తు తద్విధేః తదఙ్గతయా తేషామప్యవశ్యానుష్ఠేయత్వాత్॥3-4-27॥*

**సూత్రార్థము:** ***తథాపి తు*****=** (గృహస్థుడు) యజ్ఞాదికర్మలను చేయవలసినవాడైనను, ***శమదమాద్యుపేతః స్యాత్*****=** శమము, దమము మొదలైన గుణములుగలవానిగనుండవలెను. ***తద్విధేః*****=** శాన్తోదాన్తః అని ఆగుణములను విధించుటచే, ***తదఙ్గతయా*** = బ్రహ్మవిద్యాపూర్తిని పొందుటకొరకు దానికి అంగముగా, **తేషాం అపి అవశ్యానుష్ఠేయత్వాత్** = ఆగుణములనుకూడ తప్పక అనుష్ఠించవలెను గనుక.

**పూర్వపక్షము:-** ఆన్తర,బాహ్యేంద్రియములచే చెయ్యబడవలసినది కర్మానుష్ఠానము. దానికి ప్రత్యక్ష విరోధము మనస్సును చక్షురాదీంద్రియములను నిరోధించి ఏవ్యాపారమును చేయకుండ యుండుటయే శమదమాదులు. కనుక వెనుకటి అధికరణములో నిశ్చయింపబడినదానికి విరుద్ధముగా శమదమాదులను అనుష్ఠించకూడదు.

**సిద్ధాంతము:-** గృహస్థుడైన ఉపాసకుడు కరణవ్యాపారరూపమైన కర్మలలో ప్రవర్తించుచున్నను, అతడు శమదమాదులుగలవానిగనే యుండవలెను. ఎందుకనగా, “తదంగతయా తద్విధేః” - విద్యకు అంగముగా వాటిని విధించియుండుటచే. “తస్మాదేవంవిత్ శాన్తోదాన్త ఉపరతః తితిక్షుః సమాహితో భూత్వా ఆత్మన్యేవ ఆత్మానం పశ్యేత్” (కనుక ఇట్టి విద్వాంసుడు బాహ్యేంద్రియములను, ఆంతరేంద్రియమైన మనస్సును నిరోధించి ఇతరవ్యాపారములనుండి ఉపరతుడై క్షమగలవాడై ఆత్మను దర్శించవలెను) అని

విద్యోత్పత్తేః చిత్తసమాధానరూపత్వేన దృష్టపరికరత్వాచ్ఛమాదీనాం, విద్యానిర్వృత్తయే తేషాం శమదమాదీనామప్యవశ్యానుష్ఠేయత్వాచ్చ తాన్యప్యనుష్ఠేయాని । న చ కరణవ్యాపార-తద్విపర్యయరూపేణ కర్మణాం శమదమాదీనాం చ పరస్పరవిరోధః, భిన్నవిషయత్వాత్; విహితేషు కరణవ్యాపారః అవిహితేషు ప్రయోజనశూన్యేషు చ తదుపశమ ఇతి। న చ కరణవ్యాపారరూపకర్మసు వర్తమానస్య వాసనావశాత్ శమదమాదీనాముపాదేయత్వాసంభవః, విహితానాం కర్మణాం పరమపురుషారాధనతయా తత్ప్రసాదద్వారేణ నిఖిలవిపరీతవాసనోచ్ఛేదహేతుత్వాత్ । అతో గృహస్థస్య శమదమాదయోప్యనుష్ఠేయాః ॥ 27 ॥

॥ ఇతి శమదమాద్యధికరణమ్ ॥ 6 ॥

## ॥సర్వాన్నానుమత్యధికరణమ్ ॥ 3-4-7 ॥

### ॥సి.సూ.॥ సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే తద్దర్శనాత్ ॥ 3-4-28 ॥

వాజినాం ఛన్దోగానాం చ ప్రాణవిద్యాయాం, 'న హ వా అస్యానన్నం జగ్ధం భవతి; నానన్నం పరి(ప్రతి)గృహీతం భవతి' (బృ. 8-1-14), ' న హ వా ఏవంవిది కిఞ్చన అనన్నం భవతి" (ఛాం.5-2-1) ఇతి ప్రాణవిదః సర్వాన్నానుమతిః

---

విధింపబడియుండుటచే విద్యోత్పత్తి చిత్తసమాధానరూపముగనుక శమదమాదులు దృష్టపరికరములు- కంటికి తెలియు అంగములగుచున్నవి. విద్య పూర్తియగుటకు శమదమాదులను అవశ్యమనుష్ఠించవలెనుగనుక గృహస్థుడును శమదమాదులను తప్పక అనుష్ఠించవలెను.

ఇంద్రియములను ప్రవర్తించునట్లు చేసి కర్మలను అనుష్ఠించవలెనుగదా! శమదమాదులనునవి ఇంద్రియములను నియమించి ఎట్టి వ్యాపారమును చేయకుండునట్లు ఉండవలెను. ఇవి పరస్పరవిరుద్ధములని మీరు చెప్పుట సరికాదు. "భిన్నవిషయత్వాత్" శాస్త్రవిషయమందు విధింపబడిన కర్మలను చేయుటయే కరణవ్యాపారము. శాస్త్రములలో విధింపబడినవాటిని, నిషేధింపబడినవాటిని ప్రయోజనములేనికార్యములను చేయకుండనుండుటయే శమదమాదులు.

అయ్యా! కరణవ్యాపారరూపకర్మలను చేయుచున్నవానికి పూర్వజన్మవాసనావశముచే శమాదులను అనుష్ఠించుట సాధ్యముకాకపోవచ్చునని మీరు సందేహించుట సరికాదు. విహితకర్మలు భగవదారాధన-రూపములు గనుక వాటిని అనుష్ఠించుటచే భగవానుడు సంతోషించును. దానిచే విపరీతవాసనలన్నియు నశించుటకు ఈ కర్మానుష్ఠానమే కారణముగనుక, ఆ సమయములో విపరీతవాసన యుండదు. కనుక, గృహస్థుడు యజ్ఞాదులను అనుష్ఠించుటతోబాటు శమదమాదులనుకూడ అనుష్ఠించవలెను. 27.

॥ శమదమాద్యధికరణము ముగిసినది ॥ 6 ॥

## ॥సర్వాన్నానుమత్యధికరణము ॥ 3-4-7 ॥

***సంగతి:-*** బ్రహ్మవేత్తలు శమదమాదులను తప్పక అనుష్ఠించవలెనని వెనుకటి అధికరణములో చెప్పబడినది. ఈ అధికరణములో భోజననియమరూపమైన శమవిశేషమును బ్రహ్మవేత్తలు అనుష్ఠించవలెనా అను విషయము విచారింపబడుచున్నది.

***విషయము:-*** ప్రాణవేత్తల -అనగా ప్రాణోపాసకుల భోజననియమములను గురించినది. అనగా, వాజసనేయకములో చెప్పబడియున్న ప్రాణవిద్యలో "న హ వా అస్య అనన్నం జగ్ధం భవతి నానన్నం పరిగృహీతం భవతి।" (బృ.8-2-24), (ప్రాణోపాసకులు తినకూడని అన్నమేమియు లేదు. అన్నింటిని తినవచ్చును. వారు స్వీకరించకూడనిది ఏమియు లేదు.) అనియు, ఛాందోగ్య ములో "న హ వా ఏవంవిది కిఞ్చిదనన్నం భవతి" (ఛాం.5-2-1) ప్రాణవిద్యానిష్ఠులకు భుజింపకూడనిదానిని - అనగా నిషిద్ధమును



సఞ్కీర్త్యతే। కిమియం ప్రాణవిద్యానిష్ఠస్య సర్వాన్నానుమతిః సర్వదా, ఉత ప్రాణాత్యయాపత్తావితి విశయే – విశేషానుపాదానాత్ సర్వదా ఇతి ప్రాప్తే- ఉచ్యతే ప్రాణాత్యయే ఇతి । చ శబ్దోఽవధారణే; ప్రాణాత్యయాపత్తావేవేత్యర్థః । కుతః? తద్దర్శనాత్ ।

---

భుజించినందున వచ్చు దోషము లేదు, అనియు ఉపనిషత్తులలో ప్రాణోపాసకులకు సర్వాన్నానుమతి యనునది చెప్పబడియున్నది.

**సంశయము:-** ప్రాణవిద్యోపాసకులకు సర్వాన్నానుమతి యనునది అన్నికాలములలోను ఉన్నదా లేక ప్రాణాత్యయే ఏవ - ప్రాణముపోవునను భయము కలుగునప్పుడుమాత్రమే అను నియమము చెప్పవలెనా?

**సంశయము వచ్చుటకు కారణము:-** వెనుక చెప్పబడిన శ్రుతులను పరామర్శించినచో, ప్రాణవిద్యానిష్ఠునికి సర్వాన్నానుమతి ఎల్లప్పుడును చెప్పబడియున్నదని తోచుచున్నది. బ్రహ్మవిద్యానిష్ఠులైన ఉషస్తి అనువారు ప్రాణసంశయమేర్పడినప్పుడే అభక్ష్యభక్షణము చేసినట్లు తెలియుటచే ప్రాణవిద్యానిష్ఠునికి ప్రాణసంశయసమయమునందే సర్వాన్నానుమతి చెప్పబడినట్లు తోచుచున్నది. ఇందు ఏది యుక్తియుక్తమైన పక్షము అని నిర్ణయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥సి.సూ.॥ సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే తద్దర్శనాత్ ॥ 3-4-28 ॥

సూత్రార్థము:- **సర్వాన్నానుమతిః=** (ప్రాణవిద్యానిష్ఠునకు) అని అన్నములు అనుమతింపబడుట, **ప్రాణాత్యయే చ=** ప్రాణోత్క్రమణసమయమందే. **తద్దర్శనాత్=** (బ్రహ్మవిద్యానిష్ఠునికి వేరొక వేదవాక్యములో) ప్రాణోత్క్రమణసమయముననే అన్ని అన్నములును అనుమతింపబడుట కనబడుచున్నందున.

**పూర్వపక్షము:-** 'న హ వా అస్య అనన్నం జగ్ధం భవతి', ' న హ వా ఏవం విది కిఞ్చన అనన్నం భవతి' అను శ్రుతిలో ప్రాణవిద్యానిష్ఠునికి భుజింపకూడనిదియు, నిషిద్ధమైన అన్నము ఏదియు లేదని సర్వాన్నానుమతి చేసిన విషయములో విశేషమేమియు చెప్పబడనందున సర్వదా - ఎల్లప్పుడును సర్వాన్నానుమతి చేసినట్లు గ్రహించవలెను. సర్వాన్నానుమతి అనునది 'శూద్ర, అభిశస్తాదుల అన్నమును తినకూడదు. జాత్యాశ్రయనిమిత్తాదిదుష్టములైన అన్నమును తినకూడదు' అని శాస్త్రము నిషేధించినదికూడ తినవచ్చునని అనుమతించినదిగనే గ్రహించవలెను.

అయ్యా! ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః అని సామాన్యముగా ఆహారనియమము ఉపాసకులకు చెప్పబడియున్నదే, మీరు సర్వాన్నానుమతియందు సర్వదా అభ్యనుజ్ఞను చేసినట్లుగా ఎట్లు చెప్పుచున్నారు?

అయ్యా! మీరు చెప్పినది సరిగాదు. విశేషవిధితో సామాన్యశాస్త్రమును సంకోచము చేయుచున్నాము. అనగా, న హింస్యాత్ సర్వాభూతాని అని ప్రాణి హింస చేయకూడదని సామాన్యనిషేధమున్నను, అగ్నిష్టోమీయం పశుమాలభేత అను విధిబలముచే సామాన్యశాస్త్రమును విహితేతరవిషయముగా గ్రహించుచున్నట్లే ఇచ్చుటకూడ ఆహారశుద్ధౌ అను సామాన్యవచనమును ప్రాణవిద్యానిష్ఠునికి సర్వాన్నభక్షణమును విధించియుండుటచే ప్రాణవిద్యానిష్ఠులు తప్ప ఇతరులను మాత్రమే విషయముగా గ్రహించవలెను. కనుక, అల్పశక్తిమంతుడైన ప్రాణవిద్యానిష్ఠునికి సర్వాన్నానుమతి చేసియుండుటచే అధికప్రభావమున్న బ్రహ్మవిద్యానిష్ఠునికి భోజననియమరూపశమము చెప్పనవసరములేదు. కనుక, నియమము లేదని కైముతికన్యాయముచే సిద్ధించుచున్నది. "ప్రాణవిద్యానిష్ఠస్యాపి సర్వాన్నానుమతి దర్శనాత్ బ్రహ్మవిదః కింపునర్న్యాయసిద్ధా సర్వా- న్నానుమతి" అని పూర్వపక్షము. సూత్రము ప్రాణవిద్యామాత్రవిషయము. అయినను బ్రహ్మవిదాన్నానమతిః పూర్వపక్షే అభిప్రేతా (శ్రుత ప్రకా)

***సిద్ధాంతము:-*** సూత్రమందలి చ శబ్దమునకు ఏవ అను అవధారణమునందే అర్థము. "ప్రాణాత్యయే ఏవ - ప్రాణము పోవునేమో అను సంశయము కలుగు కాలమందుమాత్రమే సర్వాన్నానుమతి చేయబడుచున్నది.

దృశ్యతే హ్యన్యత్ర బ్రహ్మవిదామపి ప్రాణాత్యయాపత్తావేవ సర్వాన్నాభ్యనుజ్ఞా; కింపునః ప్రాణవిదః। (ఛా.1-10) “ఉషస్తిః కిల చాక్రాయణో బ్రహ్మవిదగ్రేసరో మటచీహతేషు కురుషు దుర్భిక్షదూషితేషు ఇభ్యగ్రామే అనశనేన ప్రాణసంశయమాపన్నో బ్రహ్మవిద్యానిష్పత్తయే ప్రాణానామనవసాదమాకాంక్షమాణః ఇభ్యం కుల్మాషాన్ ఖాదన్తం భిక్షమాణః, తేన చ “ఉచ్ఛిష్టేభ్యోఽన్యే న విద్యన్తే” ఇతి ప్రత్యుక్తః, పునరపి ‘ఏతేషాం మే దేహి’ ఇత్యుక్త్వా తేన చేభ్యేనోచ్ఛిష్టేభ్య ఆదాయ దత్తాన్ కుల్మాషాన్ ప్రతిగృహ్య, అనుపానప్రతిగ్రహమిభ్యేనార్థితః, “ఉచ్ఛిష్టం వై మే పీతం స్యాత్” ఇతి వదన్ చాక్రాయణః, (వదన్ చాక్రాయణః?) కిమేతే కుల్మాషా అనుచ్ఛిష్టా ఇభ్యేన పర్యనుయుక్తః, ‘న వా అజీవిష్యమిమాన్ అఖాదత్.... కామో మే ఉపాదానమ్’ ఇతి కుల్మాషాఖాదనే స్వస్య ప్రాణసంశయాపత్తేః తావన్మాత్రఖాదనేన ధృతప్రాణస్య స్వస్యోచ్ఛిష్టోదకాపానం కామకారితం నిషిద్ధం స్యాదిత్యుక్త్వా, స్వఖాదితశేషం జాయాయై దత్త్వా, తయా చ రక్షితాన్ అపరేద్యుర్యాజనేనార్జిజీషయా జిగమిషుః పునరపి ప్రాణసంశయమాపన్నః తానేవేభ్యోచ్ఛిష్టాన్ స్వోచ్ఛిష్టభూతాన్ పర్యుషితాంశ్చఖాద। అతో బ్రహ్మవిదామపి ప్రాణసంశయ ఏవ సర్వాన్నానుమతిదర్శనా దత్రావిశేషేణ కీర్తితమపి ప్రాణవిదః సర్వాన్నీనత్వం ప్రాణాత్యయాపత్తావేవేతి నిశ్చీయతే ॥ 28 ॥



**॥సి.సూ.॥ అబాధాచ్చ ॥ 3-4-29 ॥**

“ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః” (ఛాం.7-26-2) ఇతి బ్రహ్మవిద్యోత్పత్తావాహారశుద్ధివిధానాబాధా దపి బ్రహ్మవిదాం సర్వాన్నీనత్వ మాపద్విషయమవగమ్యతే। ఏవం బ్రహ్మవిదామతిశయితశక్తీనామపి సర్వాన్నీనత్వస్యాప-ద్విషయత్వాత్ ప్రాణవిదోఽల్పశక్తేః సర్వోన్నానుమతిరాపద్విషయైవ ॥

**॥ అపి స్మర్యతే ॥ 3-4-30 ॥**

అపి చ ఆపద్విషయమేవ సర్వాన్నీనత్వం బ్రహ్మవిదామయేషాం చ స్మర్యతే, “ప్రాణసంశయమాపన్నో యోఽన్నమత్తి యతస్తతః। లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా” ఇతి ॥ 30 ॥

**॥సి.సూ.॥ శబ్దశ్చాతోఽకామకారే ॥ 3-4-31 ॥**

---

తద్దర్శనాత్ - బ్రహ్మవేత్తలకు ప్రాణాపత్కాలమందే సర్వాన్నభక్షణమునకు అభ్యనుజ్ఞ యున్నపుడు కింపునః ప్రాణవిదామ్ - ప్రాణవిద్యానిష్ఠులను గురించి అడుగుటయే అవసరములేదు. అనగా, సర్వపాపములను పోగొట్టగల బ్రమ్మవిద్యను అనుష్ఠించువాడే ప్రాణాపత్కాలమందు, తాను వేరుమార్గములేక అభక్ష్యభక్షణము చేయవచ్చునన్నచో అల్పశక్తికుడైన ప్రాణవిద్యానిష్ఠునివిషయములో సంశయమెందులకు? అతడును ప్రాణ సంశయమేర్పడగా అభక్ష్యభక్షణమును చేయవచ్చునని తెలియుచున్నది. బ్రహ్మవేత్తయైన ఉషస్తులు అనువారు కురుక్షేత్రమందు వసించుచుండిరి. “మటకీహతేషు, అందులో రాళ్ళవర్షము వర్షించగా దుర్భిక్షము వచ్చినది. అందుచే ఆవూరువదలి సుభిక్షమైన వేరుదేశమునకు పోవదలంచినారు. తన పత్నినికూడ తీసుకొనిపోవు చున్నపుడు ఆయనకు ఆకలి సహించలేనిదయ్యెను. ప్రాణములే పోవునేమో అను భయము కలిగినది. వారు ఏనుగులు బాగుగా నున్న “ఇభ్యగ్రామము” అను పేరుగల గ్రామమును చేరిరి. ఆ గ్రామములో ఒకడు ఏనుగుయొక్క ఆహారమునకు ఉలవలను వేచి ఆరవేసినాడు అందునుండి ఒక పిడికెడు ఉలవలను చేతితో తీసికొని కొంచెము కొంచెముగా తినుటకు ఆరంభించెను ఉషస్తి అతడివద్దకు పోయి

“ఓ మావటీడా! నాకు చాల ఆకలిగానున్నది, కొంచెము ఉలవలను ఇయ్యవలెను” అని అడిగెను. దానికి అతడు “అయ్యా నేను తినగా మిగిలిన ఎంగిలిపడినవే ఉన్నవి. ఏమి చేతును?” అనెను. ఉషస్తి “వాటినే కొంచెము ఇయ్యవలెన”ని అడిగెను. దానికి అతడు వెంటనే చేతిని కడుగుకొని ఏనుగుకొరకు ఉంచిన ఉలవల నుండి ఉషస్తికి కావలసినంతమాత్రము ఇచ్చెను. వాటిని తీసికొని వారు భుజించిరి. ఉపాసనము పూర్తి యగుటకు బ్రహ్మవిద్యానిష్పత్త్యర్థము ప్రాణాపత్కాలమందు ఆ ఉలవలనే తినినారు. మావటివాడు త్రాగుటకు నీటిని ఇచ్చెను. దానిని త్రాగుటకు వద్దనిరి. “కామం మే ఉదపానం ఉచ్ఛిష్టం మే పీతం స్యాత్” - నాకు త్రాగుటకు నీరు వద్దు ఆ నీటిని త్రాగినచో ఉచ్ఛిష్టమును తినినవానిగ నగుదును అనినారు. పిదప తనవద్ద మిగిలియున్న ఉలవలను తన భార్యకు ఇచ్చెను. ఆమె వాటిని ఒక గుడ్డలో మూటకట్టినది. మరియొక ఊరికి పోవునపుడు మరునాడుకూడ వీరు ఆకలి తట్టుకొనలేక తన భార్యవద్దనున్న మొదటినాడు దాచియుంచిన ఆ ఉలవలనే అడిగి తినెను. ఈనాడుకూడ ప్రాణాపత్తిసమయమునందు దానిని తినినారు. ఈనాడు తినిన ఉలవలు మావటీడు తినగా మిగిలిన ఉచ్ఛిష్టము, తానుతినగా మిగిలిన ఉచ్ఛిష్టము, మొదటినాడు చేసినదాని - పర్యుషితము - ఇన్ని దోషములున్నను, బ్రహ్మవిద్యానిష్పత్త్యర్థము తన ప్రాణమును కాపాడుకొనుటకై తినెను. కనుక, బ్రహ్మవిద్యానిష్ఠుడే ప్రాణాపత్కాలమందు తినెననగా, ప్రాణవిద్యానిష్ఠునిగురించి కిముతః - వేరే అడుగవలెనా? ‘బ్రహ్మవిదామపి సర్వాన్నానుమతిః ప్రాణాత్యయే, కిం పునః దుర్బలప్రాణవిద్యానిష్ఠాం ఇతి కైముదికన్యాయాత్ - సిద్ధాన్తమ్’ (శ్రుత). ఆహారశుద్ధౌ అను సామాన్యనిషేధమును ప్రాణవిద్యానిష్ఠులకు సర్వాన్నానుమతి అభ్యనుజ్ఞను విధించినందున వారినికాక వేరువారి విషయములోనే ఆహారనియమమును చెప్పవలెనని మీరు చెప్పుట సరికాదు. ప్రాణవిద్యలో సర్వాన్నభక్షణానుమతి విద్యాంగముగా విధింపబడలేదు. అందుచే ప్రాణాపత్కాలముననే సర్వాన్నానుమతి ఇచ్చినట్లు గ్రహించవలెను. అనుమతివచనము “అంగధ్వేనాః అవిధేః ప్రాణభంగప్రసంగే స్యాత్” అని అధికరణసారావళిలో వివరించబడినది. 28.

**॥ సి.సూ. అబాధాచ్చ ॥ 3-4-29 ॥**

**సూత్రార్థము:- అబాధాత్ చ=** (ఆహారశుద్ధిని విధించు వేదవాక్యము) నిరసింపబడకపోయినందునను , (ఆపత్కాలమందే సర్వాన్నానుమతి)

‘ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః’ శాస్త్రవిహితమైన ఆహారమును తినిననే మనసు శుద్ధముగా నుండును. మనసు శుద్ధమైననే తైలధారవలె అవిచ్ఛిన్నముగా స్థిరమైన స్మృతిసంతతి కలుగును. అదియే ధ్యానము అనబడును. ఇట్లు బ్రహ్మవిద్యోత్పత్తికొరకు ఆహారశుద్ధి విధింపబడినందున అబాధాత్ అపి - దానిని నిషేధించినను బ్రహ్మవేత్తలకు సర్వాన్నానుమతి ఆపద్విషయమేనని తెలియుచున్నది. ఇట్లు బ్రహ్మవిద్యానిష్ఠులకే సర్వాన్నానుమతి. అదియును ఆపద్విషయమే అన్నందున అల్పశక్తిమంతుడైన ప్రాణవిద్యా-నిష్ఠుని విషయములో ప్రశ్నించుటయే అవసరములేదని భావము. వెనుకటి సూత్రములో బ్రహ్మవిద్యానిష్ఠుని అనుష్ఠానముతో కైముతికన్యాయమును ఉపపాదించినారు. ఈ సూత్రములో బ్రహ్మవేత్త విషయవచనముతో కైముతికన్యాయమును చెప్పుచున్నారు. 29

**॥ సి.సూ.॥ అపి స్మర్యతే ॥ 3-4-30 ॥**

**సూత్రార్థము:- స్మర్యతే అపి=** ఈ విషయము స్మృతులనుండికూడ తెలియుచున్నది.

“ప్రాణసంశయమాపన్నః యోన్నమత్తి యతస్తతః లిప్యతే న స పాపేన పద్మపత్ర ఇవామ్భసా” (ప్రాణసంశయమును పొందినవారు ఆపత్కాలమందు ఎట్టి ఆహారమును తినినను, తామరాకులోని జలము వలె వారికి అట్టి ఆహారమును తినిందున ఏ పాపమును అంటదు) అని స్మృతి చెప్పుటను చూచుచున్నాము. బ్రహ్మవేత్తలకు సర్వాన్నానుమతియనునది ఆపత్కాలమునందే యని స్పష్టమగుటచేత ప్రాణవిద్యానిష్ఠునికి గూడ సర్వాన్నానుమతి ఆపద్విషయమేనని స్థాపించబడుటయే కాక, స్మృతిగూడ సమస్తవిద్యానిష్ఠులకును సర్వాన్నానుమతి ఆపత్కాలీనమేనని కంఠోక్తముగా చెప్పుచున్నదని చూపిరి. 30

**॥సి.సూ.॥ శబ్దశ్చ అతః అకామకారే ॥ 3-4-31 ॥**

**సూత్రార్థము:- అతః చ=** అందువలననే, **అకామకారే శబ్దః=** ఇష్టప్రకారము చేయుటను నిషేధించు వేదవాక్యము (ఉన్నది).

**యతో బ్రహ్మవిదామన్యేషాం చ సర్వాన్నీనత్వమాపద్విషయమేవ; అత ఏవ సర్వేషామకామకారే శబ్దః – కామకారస్య ప్రతిషేధకః శబ్దో వర్తతే। అస్తి హి కఠాయాం సంహితాయాం కామకారస్య ప్రతిషేధకశబ్దః, "తస్మాద్బ్రాహ్మణః సురాం న పిబతి పాప్మనా నోత్సృజా ఇతి" ఇతి। పాప్మనా సంస్పృష్టో న భవానీతి మత్వా బ్రాహ్మణః సురాం న పిబతీత్యర్థః॥ 31॥**

**॥ ఇతి సర్వాన్నానుమత్యధికరణమ్ ॥ 7 ॥**

## ॥ విహితత్వాధికరణమ్ ॥ 3–4–8 ॥

### ॥సి.సూ.॥ విహితత్వాచ్చాశ్రయకర్మాపి ॥ 3–4–32 ॥

**యజ్ఞాదికర్మాఙ్గికా బ్రహ్మవిద్యేత్యుక్తమ్। తాని చ యజ్ఞాదీని కర్మాణి అముముక్షుణా కేవలాశ్రమిణాఽప్యనుష్ఠేయాని,**

---

దేనిచే సర్వాన్నానుమతి బ్రహ్మవేత్తవిషయమున ఆపద్విషయమో, అత ఏవ- అందుచేతనే అందరికిని, అకామకారే శబ్దః - ఇష్టప్రకారము చేయుటను ప్రతిషేధించు శబ్దమున్నది. అనగా, "బ్రాహ్మణః సురాం న పిబతి పాప్మనా నోత్స్రుజా ఇతి'' అని కఠసంహితలో కామకారే - ఇష్టప్రకారము చేయుట ప్రతిషేధించబడియున్నది. పాపసంబంధము కలుగునని భావించి బ్రాహ్మణులు సురాపానము - కల్లు త్రాగుట, చేయుట లేదని ఈ వాక్యమునకు అర్థము. ఇచ్చట చెప్పబడిన బ్రాహ్మణశబ్దము సంకోచింపబడి కొంతమంది బ్రాహ్మణులను మాత్రము చెప్పుటకాక, బ్రాహ్మణసముదాయమును చెప్పుటచేత ప్రాణవేత్తలనుగూడ చెప్పుటచే, మహాప్రభావశాలులైన బ్రహ్మవేత్తలకే భోజననియమమున్నపుడు అల్పశక్తిగల ప్రాణవిద్యానిష్ఠులను గురించి ప్రత్యేకముగ చెప్పనవసరములేదుగదా! అను కైముతికన్యాయముచే ప్రాణవిద్యానిష్ఠులకును సర్వాన్నానుమతి ఆపద్విషయమేనని నిశ్చయింపవలెను. 31.

॥ సర్వాన్నానుమత్యధికరణము ముగిసెను॥

## ॥ విహితత్వాధికరణము॥ 3-4-8 ॥

**సంగతిః:-** సర్వాపేక్షాధికరణమందు గృహస్థులు బ్రహ్మవిద్యాంగముగా యజ్ఞాదులను అనుష్ఠించవలెనని చెప్పబడినది. అవి బ్రహ్మవిద్యాంగమన్నచో మోక్షమందిచ్ఛలేని కేవలగృహస్థాశ్రమనిష్ఠులు యజ్ఞాదికర్మలను అనుష్ఠించవలెనా, లేదా? అను సందేహమును తీర్చుటకై ఈ అధికరణము ఆరంభింపబడుచున్నది.

**విషయము:-** మోక్షమందిచ్ఛలేని గృహస్థాశ్రమిల యజ్ఞాద్యనుష్ఠానమును గురించినది.

**సందేహము:** బ్రహ్మవిద్యాంగమైన యజ్ఞాదికర్మలను అముముక్షువైన కేవలగృహస్థాశ్రమనిష్ఠులు కూడ అనుష్ఠించవలెనా, లేదా?

**సందేహము వచ్చుటకు కారణము:-** కేవలాశ్రమిలును యజ్ఞాదికర్మలను అనుష్ఠించవలెనన్నచో నిత్యానిత్యఫలసాధనమైనందున విరోధము వచ్చునుగనుక, కేవలాశ్రమిలు అనుష్ఠించనవసరములేదని తోచుచున్నది. యావజ్జీవం అగ్నిహోత్రం జుహోతి అని జీవననిమిత్తముగా అగ్నిహోత్రయాగమును విధించియుండుటచే కేవలగృహస్థాశ్రమిలుకూడ యజ్ఞాదికర్మలను అనుష్ఠించవలెనని తోచుచున్నది. వీటిలో ఏపక్షము యుక్తియుక్తమో నిర్ణయింపలేక సందేహము వచ్చుచున్నది.

### సి.సూ. ॥ విహితత్వాచ్చ ఆశ్రమకర్మాపి॥ 3-4-32 ॥

**సూత్రార్థము:-** (బ్రహ్మవిద్యకు అంగములైన యజ్ఞాదికర్మలు) **ఆశ్రమకర్మ అపి=** గృహస్థాశ్రమమందున్నవారు అనుష్ఠించవలసిన కర్మలే (అగుచున్నవి). **విహితత్వాత్ చ=** వారిని గురించియే విధింపబడుటచే.

**పూర్వపక్షము:-** యజ్ఞాదులు విద్యాంగమన్నచో కేవలాశ్రమాంగత్వము వాటికి సంభవించదు. విద్యాంగమన్నచో ముముక్షువులకే విద్యయం దధికార మున్నందున మోక్షమందిచ్ఛయున్ననే యజ్ఞాదులను



**ఉత నేతి చిన్తాయాం, – విద్యాఙ్గానాం సతాం కేవలాశ్రమ(మి)శేషత్వే నిత్యానిత్యసంయోగవిరోధః ప్రసజ్యత ఇతి యజ్ఞాదీనాం కేవలాశ్రమధర్మత్వం న సంభవతి – ఇతి ప్రాప్తే ఉచ్యతే, – ఆశ్రమకర్మాపి ఇతి। ఆశ్రమస్య కర్మాపి భవతి। కేవలాశ్రమిణాఽపి అనుష్ఠేయానీత్యర్థః। కుతః? 'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతి' ఇత్యాదినా విహితత్వాత్ – జీవననిమిత్తతయా నిత్యవద్విహితత్వాదిత్యర్థః॥ 32 ॥**

**తథా విద్యాఙ్గతయా చ "తమేతం వేదానువచనేన"ఇత్యాదినా విహితత్వాత్ విద్యాశేషతయాఽప్యనుష్ఠేయానీత్యాహ–**

### ॥సి.సూ.॥ సహకారిత్వేన చ ॥ 3–4–33 ॥

**విద్యోత్పత్తిద్వారేణ విద్యాసహకారితయాఽప్యనుష్ఠేయాని। అగ్నిహోత్రాదీనామివ జీవనాధికార–స్వర్గాధికారవత్**

---

చేయవలెనుగనుక, అనిత్యఫలసాధనమై యుండును. గృహస్థాశ్రమధర్మమన్నచో "యావజ్జీవం అగ్నిహోత్రం జుహోతి'' అని గృహస్థునికి జీవననిమిత్తముగా అగ్నిహోత్రమును విధించియుండుటచే నిత్యఫలసాధనమగును. ఇందుచే నిత్యానిత్యవిరుద్ధములకు సమావేశము రావచ్చును.

ఒకే కర్మకు నిత్యత్వ కామ్యత్వములు రెండును సంభవించవుగనుక, అంగతాగ్రాహక ప్రమాణభేదరూప వినియోగపృథక్త్వన్యాయముచే నిత్యానిత్యసమావేశరూపవిరోధమును పరిహరించవచ్చునని చెప్పలేము. విద్యాంగకర్మలును ఆశ్రమాంగకర్మలును భిన్నాభిన్నప్రకరణవిహితములు. వాటికి స్వరూపైక్యతను చెప్పుటకు ప్రమాణమేదియును లేనందున స్వరూపైక్యతను చెప్పుట కుదరదు. విద్యాంగకర్మలకు ఆశ్రమాంగకర్మత్వము సంభవించదుగనుక, కేవలాశ్రమిలు యజ్ఞాదికర్మలను అనుష్ఠించనవసరములేదు.

**సిద్ధాంతము:** ఆశ్రమకర్మాపి - ముముక్షువులు కాని కేవలగృహస్థాశ్రమములోనున్నవారుకూడ "యావజ్జీవం అగ్నిహోత్రం జుహోతి'' అని విధింపబడియుండుటచే యజ్ఞాదికర్మలను అనుష్ఠించవలెను. అనగా, జీవననిమిత్తముగా నిత్యకర్మవలెనే విధింపబడియుండుటచే అని అర్థము. విద్యాంగముగా "తమేవం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసా'' అని విధింపబడియున్నందున వాటిని విద్యాశేషముగను అనుష్ఠించవలెనని అనుచున్నారు. 32.

### ॥సి.సూ.॥ సహకారిత్వేన చ ॥ 3-4-33 ॥

**సూత్రార్థము:** **సహకారిత్వేన చ=** (బ్రహ్మవిద్య) కలుగుటకు అంగముగా యజ్ఞాదికర్మలు అనుష్ఠింపదగినవి); **విహితత్వాత్ =** (అట్లుకూడ) విధింపబడియుండుటచే.

విద్యోత్పత్తిద్వారముగా అని అనుటచే విద్యాసహకారిగను, అనుష్ఠించవలెను. "అగ్నిహోత్రం జుహుయాత్ స్వర్గకామః'' అనుటచే స్వర్గరూపఫలములో ఇచ్ఛయున్నందున అనుష్ఠింపదగినదిగా విహితమైన అగ్నిహోత్రకర్మ యావజ్జీవము చేయవలెను అని నిత్యముగ విధింపబడియున్నందున నిత్యానిత్యవిరోధము వినియోజకప్రమాణభేదరూపవినియోగపృథక్త్వన్యాయముచే ఎట్లు పరిహారము చెప్పబడుచున్నదో అట్లే ఇచ్చటకూడ "తమేవం బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన'' అని విద్యాంగముగా విహితమైన యజ్ఞాదులకు 'యావజ్జీవం అగ్నిహోత్రం జుహోతి'' అని గృహస్థాశ్రమధర్మముగాకూడ విధింపబడి నందున వినియోగపృథక్త్వముచే నిత్యానిత్యవిరోధము లేదు. 33

వెనుకటి సూత్రములో యజ్ఞాదులు విద్యోత్పత్తిద్వారా విద్యాసహకారిగ నగునని చెప్పినట్లే యజ్ఞాదికర్మలను విద్యకొరకు ఒకసారియు, ఆశ్రమాంగముగా ఒకసారియు అనుష్ఠించనవసరము లేదనుచున్నారు.

### ॥సి.సూ॥ సర్వథాఽపి త ఏవ ఉభయలిఙ్గాత్ ॥ 3-4-34 ॥

**సూత్రార్థము:-** **సర్వథా అపి=** (విద్యాంగముగనో, ఆశ్రమాంగముగనో) ఎట్లైనను, **తే ఏవ=** (యజ్ఞము మొదలైనవి) అవియే. **ఉభయలిఙ్గాత్=** రెండింటిలోను (యజ్ఞాదిశబ్దములనే) చిహ్నములు

వినియోగపృథక్త్వేనోభయార్థత్వం న విరుధ్యత ఇత్యర్థః ॥ 33 ॥

॥సి.సూ.॥ సర్వథాఽపి త ఏవోభయలిఙ్గాత్ ॥ 3-4-34 ॥

సర్వథా విద్యార్థత్వే ఆశ్రమార్థత్వేఽపి త ఏవ యజ్ఞాదయ ఇతి ప్రతిపత్తవ్యమ్, న కర్మస్వరూపభేద ఇత్యర్థః। కుతః? ఉభయలిఙ్గాత్ – ఉభయత్ర శ్రుతౌ యజ్ఞాదిశబ్దైః ప్రత్యభిజ్ఞాప్య వినియోగాత్; కర్మస్వరూపభేదే ప్రమాణాభావాచ్చ ॥ 34॥

॥సి.సూ.॥ అనభిభవం చ దర్శయతి ॥ 3-4-35 ॥

"ధర్మేణ పాపమపనుదతి" (తై.నా. 50) ఇత్యాదిభిశ్చ తానేవ యజ్ఞాదిధర్మాన్ నిర్దిశ్య తైర్విద్యాయా అనభిభవం పాపకర్మభిరుత్పత్తిప్రతిబంధాభావం దర్శయతి। అహరహరనుష్ఠీయమానైర్హి యజ్ఞాదిభిర్విశుద్ధేఽన్తఃకరణే ప్రత్యహం ప్రకృష్యమాణా విద్యా ఉత్పద్యతే। అతస్త ఏవోభయత్ర యజ్ఞాదయః ॥ 35 ॥ ఇతి విహితత్వాధికరణమ్ ॥8 ॥

॥ విధురాధికరణమ్॥ 3-4-9 ॥

---

కనబడుటచే.

సర్వథా- విద్యయొక్క అంగముగను, ఆశ్రమాంగముగనుకూడ అవే కర్మలను అనుష్ఠించవలెను. కర్మలలో స్వరూపభేదములేదు. ఎందుకనగా, ఉభయలింగాత్ - రెండుచోట్లను శ్రుతిలో యజ్ఞాదిశబ్దము ప్రత్యభిజ్ఞానముచే అదియే ఇది అను ప్రత్యభిజ్ఞ కలుగుచున్నది. దానిచే విద్యకొరకును, ఆశ్రమము కొరకును తంత్రేణ - ఒకేసారి అనుష్ఠించిననే సరిపోవును. కుండపాయుల అయనాగ్నిహోత్రములో "మాసాగ్నిహోత్రం జుహోతి" అని విహితమేనచోట అగ్నిహోత్రప్రత్యభిజ్ఞ ఉన్నను, స్వరూపభేదము - వేరువేరుగా చేయవలసి యున్నదే, అట్లే వేరువేరుగా చేయవలెనని చెప్పుట కుదరదు. కర్మస్వరూపభేదే ప్రమాణాభాత్ - ఇచ్చట అనుష్ఠింపబడు కర్మస్వరూపభేదమును చెప్పు ప్రమాణమేదియును లేనందున తంత్రేణ - రెంటికిని కలసియే ఒకసారి అనుష్ఠించినచో చాలును.

॥సి.సూ.॥ అనభిభవం చ దర్శయతి ॥ 3-4-35 ॥

**సూత్రార్థము:-** **అనభిభవం చ=** (విద్యయుండుటకు పాపకర్మలవలన ఏర్పడు) ఆటంకము తీరుటయు, **దర్శయతి=** (యజ్ఞాదిఫలముగా) వేదవాక్యము చూపుచున్నది.

"ధర్మేణ పాపమపనుదతి"ఇత్యాదివాక్యములచే అవే యజ్ఞాదికర్మలను సూచించి, వాటిచే విద్యకు అనభిభవము- పాపకర్మలచే విద్యోత్పత్తికి ప్రతిబంధాభావమును, దర్శయతి-అని శ్రుతి చెప్పుచున్నది. ఇత్యాదిభిః అనుచోటనున్న ఆదిశబ్దము యజ్ఞాదులను చెప్పు వాక్యములుగా గ్రహించవలెను. కర్మలను విద్యకు అంగముగా చెప్పువారు "యజ్ఞేన దానేన" ఇత్యాదిశ్రుతులచే యజ్ఞాదికర్మలనుచెప్పుచున్నారు. అంగముచే అంగికి కిఞ్చిత్కారము - అతిశయాధాయిత్వము చెప్పుచున్న వాక్యమును, యజ్ఞాదిపర్యాయశబ్దముచే నిర్దేశము చేయుచున్నదని అర్థము. యజ్ఞాదికర్మలుచేయు కిఞ్చిత్కారము ప్రతిరోజును అనుష్ఠింపబడుచున్న యజ్ఞాది కర్మలచే అంతఃకరణము - మనస్సు శుద్ధిని పొందుచున్నది. దానిచే ప్రతిదినము చాలవిలక్షణముగా విద్య ఉత్పత్తియగుచున్నది. కనుక, ఆ యజ్ఞాదులే విద్యాంగముగను, ఆశ్రమాంగములుగను అగుచున్నవి. 35.

॥విహితత్వాధికరణము ముగిసినది ॥ 8 ॥

॥విధురాధికరణము ॥ 3-4-9 ॥

**సంగతి:-** బ్రహ్మచర్యాది నాలుగు ఆశ్రమములవారికి బ్రహ్మవిద్యలో అధికారమున్నదని నిర్ణయింపబడినది. ఆశ్రమధర్మములు విద్యాసహకారులు అనియును చెప్పబడినది. ఈ అధికరణములో విధురాదులకు బ్రహ్మవిద్యయం దధికారము గలదా? అనువిషయమునుగురించి విచారింపబడుచున్నది.



॥సి.సూ.॥ అన్తరా చాపి తు తద్దృష్టేః ॥ 3-4-36 ॥

చతుర్ణామాశ్రమిణాం బ్రహ్మవిద్యాయామధికారోఽస్తి (ఇతి) విద్యాసహకారిణ ఆశ్రమధర్మా ఇతి చోక్తమ్ । యే పునరాశ్రమాన్ అన్తరా వర్తన్తే విధురాదయః, తేషాం బ్రహ్మవిద్యాయామధికారోఽస్తి, నవేతి విశయే, ఆశ్రమధర్మేతికర్తవ్యతాకత్వాత్ విద్యాయాః, అనాశ్రమిణాం చ ఆశ్రమధర్మాభావాత్ నాస్త్యధికారః ఇతి ప్రాప్తే ఉచ్యతే – అన్తరా చాపి తు ఇతి। తుశబ్దః పక్షవ్యావృత్త్యర్థః। చ శబ్దోఽవధారణే। అన్తరా వర్తమానానాం –అనాశ్రమిణామపి విద్యాయామధికారోఽస్త్యేవ। కుతః? తద్దృష్టేః। దృశ్యతే హి రైక్వభీష్మసంవర్తాదీనామనాశ్రమిణామపి బ్రహ్మవిద్యానిష్ఠత్వమ్। న చాశ్రమధర్మైరేవ విద్యానుగ్రహ ఇతి శక్యం వక్తుమ్, 'యజ్ఞేన దానేన తపసాఽనాశకేన" (బృ.6-4-22) ఇతి దానాదీనాం ఆశ్రమేషు అనైకాన్తికానామప్యనుగ్రాహకత్వదర్శనాత్। యథోఽర్ధ్వరేతస్సు విద్యానిష్ఠత్వదర్శనాదగ్నిహోత్రాదివ్యతిరిక్తైరేవ విద్యానుగ్రహః క్రియతే ; తథాఽనాశ్రమిష్వపి విద్యాదర్శనాదాశ్రమానియతైః జపోపవాసదానదేవతారాధనాదిభి ర్విద్యానుగ్రహః శక్యతే కర్తుమ్ ॥ 36 ॥

॥సి.సూ. ॥ అపి స్మర్యతే ॥ 3-4-37 ॥

---

**విషయము:-** విధురాదులకు బ్రహ్మవిద్యలో అధికారమును గురించినది. విధురులనగా భార్య మరణించినవారు. పత్నిని పోగొట్టుకొనినవారు. ఆదిపదముచే అకృతదారకులనుకూడ కలుపుకొనవలెను. అనగా సమావర్తనము చేసినతరువాత వివాహము చేసుకొననివారు అని అర్థము.

**సంశయము:** విధురాదులకు బ్రహ్మవిద్యయందధికారమున్నదా, లేదా?

**సంశయము వచ్చుటకు కారణము:-** విధురాదులు నాలుగు ఆశ్రమములలో నుండరు. వారికి ఆశ్రమకర్మయనునది లేనందున ఆశ్రమకర్మలను అంగముగా గల బ్రహ్మవిద్యయందు అధికారము లేదు అని తోచుచున్నది. విధురాదులును అనుష్ఠింపదగిన తపస్సు, దానము, జపము మొదలైనవాటిని అంగములుగా గ్రహించినచో వారికిని బ్రహ్మవిద్యయందు అధికారమున్నదని చెప్పవచ్చుననియు తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమైన పక్షమో నిర్ణయింపలేనివానికి సందేహము కలుగుచున్నది.

॥సి.సూ.॥ అన్తరా చాపి తు తద్దృష్టేః ॥ 3-4-36 ॥

**సూత్రార్థము:-** **అన్తరా అపి చ=** (ఆశ్రమములకు) మధ్యనుండు అనాశ్రమవర్తనులకు (బ్రహ్మవిద్యలో అధికారము) ఉన్నది. **తత్ దృష్టేః=** (రైక్వుడు మొదలైన) అనాశ్రమిలును విద్యానిష్ఠులుగా కనబడుచున్నందున.

**పూర్వపక్షము:-** ఆశ్రమధర్మములను అంగములుగా గ్రహించి విద్యను అనుష్ఠింపవలెనుగనుక, విధురాదులు నలుగురును ఆ విధురాశ్రమములలో చేరనందునను, వారికి ఆశ్రమధర్మములు లేవుగనుక, తదంగమైన బ్రహ్మవిద్యలో విధురాదులకు అధికారము లేదు.

**సిద్ధాంతము:-** సూత్రమందున్న తు శబ్దము పూర్వపక్షము సరికాదు అనుచున్నది. "చ"శబ్దము అవధారణార్థములో చెప్పబడియున్నది. అన్తరా-వర్తమానానాం- అనాశ్రమిలకును బ్రహ్మవిద్యాధికారమున్నదని. అధికారోఽస్త్యేవ తద్దృష్టేః- రైక్వ, భీష్మసంవాదాదులు బ్రహ్మవిద్యానిష్ఠులుగా నుండుట చూచుచున్నాముగదా! ఆశ్రమధర్మములే విద్యానుగ్రాహకమని చెప్పుటకు లేదు. "యజ్ఞేన దానేన తపసా అనాశకేన" అని దానాదులు ఆశ్రమములలో అనైకాంతికులకు దానము తపస్సు మొదలైనవి ఆశ్రమధర్మములుకానివికూడ విద్యకు అనుగ్రాహకములుగా చెప్పబడుట కనబడుచున్నది. ఊర్ధ్వరేతస్కులైన సన్యాసుల విషయములో వారికి విద్య చెప్పబడినందున, అగ్నిహోత్రాదివ్యతిరిక్తధర్మములనే విద్యానుగ్రాహకములుగా గ్రహించినట్లుగా, విధురాదులకును విద్యను చెప్పియుండుటచేతను, ఆశ్రమానియతమైన - అందరికిని సామాన్యమైన జప, ఉపవాస,

అపి చ అనాశ్రమిణామపి జపాదిభిరేవ విద్యానుగ్రహః స్మర్యతే, "జప్యేనాపి చ సంసిద్ధ్యేత్ బ్రాహ్మణో నాऽత్ర సంశయఃకుర్యా దన్యన్న వా కుర్యాత్ మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే' (మను2-87) ఇతి। సంసిద్ధ్యేత్– జపాద్యనుగృహీతయా విద్యయా సిద్ధో భవతీత్యర్థః 37 ॥

॥సి.సూ.॥ విశేషానుగ్రహశ్చ॥ 3-4-38 ॥

న కేవలం న్యాయస్మృతిభ్యామయమర్థః సాధనీయః; శ్రూయతే చానాశ్రమనియతైర్ధర్మవిశేషైర్విద్యానుగ్రహః, తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాऽऽత్మానమన్విష్య" (ప్రశ్నో.1-10) ఇతి ॥ 38 ॥

॥సి.సూ.॥ అతిస్త్వితరజ్జ్యాయో లిఙ్గాచ్చ ॥ 3-4-39 ॥

తుశబ్దోऽవధారణే। అతః అనాశ్రమిత్వాత్ ఇతరత్ – ఆశ్రమిత్వమేవ జ్యాయః। అనాశ్రమిత్వమాపద్విషయమ్; శక్తస్య త్వాశ్రమిత్వమేవోపాదేయమిత్యర్థః; భూయోధర్మకాల్పధర్మకయోరతుల్యకార్యత్వాత్। లిఙ్గాచ్చ – స్మృతేరేవేత్యర్థః। స్మర్యతే చ శక్తం ప్రతి ఆశ్రమస్యోపాదేయత్వం, "అనాశ్రమీ న తిష్ఠేత్తు దినమేకమపి ద్విజః" (ద.స్మృ 1-16) ఇత్యాదినా। నివృత్తబ్రహ్మచర్యస్య

---

దానములను విద్యానుగ్రాహకముగా చెప్పుట సాధ్యమే. 36.

**॥ సి.సూ.॥ అపి స్మర్యతే ॥3-4-37 ॥**

**సూత్రార్థము:-** ***స్మర్యతే అపి***= (అనాశ్రమిలకు జపము మొదలైనవియే బ్రహ్మవిద్యాంగమైనవని) స్మృతిలోకూడ చెప్పబడుచున్నది.

"జప్యేనాపి చ సంసిద్ధ్యేత్ బ్రాహ్మణో నాత్ర సంశయః। కుర్యాత్ వా న వాకుర్యాత్ మైత్రో బ్రాహ్మణా ఉచ్యతే ॥(మనుస్మృ.2-87) (సంసిద్ధ్యేత్- జపాద్యనుగ్రాహకముగా విద్యయనునది సిద్ధించుచున్నదని అర్థము) అని అనాశ్రమిలకు జపాదులే విద్యానుగ్రాహకములగుచున్నవని మనుస్మృతిలో చెప్పబడియున్నది.॥37

**॥సి.సూ॥ విశేషానుగ్రహశ్చ ॥ 3-4-38 ॥**

**సూత్రార్థము:-** ***విశేషానుగ్రహః చ*** = (అనాశ్రమిలకు తగిన ధర్మ)విశేషములచేతకూడ (విద్యకు) అనుగ్రహము(న్నదని చెప్పబడుచున్నది.)

విశేషైః అనుగ్రహః - విశేషానుగ్రహః అని సమాసము. విశేషైః - ధర్మవిశేషైః, అనుగ్రహః- విద్యానుగ్రహః- జప, ఉపాసన, దానాదులు విద్యానుగ్రాహకములు అగుచున్నవి అను న్యాయముతోనో, స్మృతివల్లనో, మాత్రమే చెప్పలేదు. "తపసా బ్రహ్మచర్యేణశ్రద్ధయా విద్యయా ఆత్మానం అన్విష్యేత్॥ (ప్రశ్నో.1-10) అని శ్రుతియే అనాశ్రమిలకు జపాదులు విద్యానుగ్రాహకములని చెప్పుచున్నది. 38.

ఆశ్రమానియమధర్మములే విద్యానుగ్రాహకములన్నచో, పునఃవివాహముచేసికొని గృహస్థుడు కావలసినవాడును, సన్యాసాశ్రమమును స్వీకరించువానికి కూడ ఆశ్రమములను గ్రహించవలసిన అవసరములేక ఉపేక్షించుదురే అందుచే యజ్ఞాదికర్మలు వ్యర్థములగునే! అను ఆక్షేపమునకు సమాధానమునిచ్చుచున్నారు-

**॥సి.సూ.॥ అతస్తు ఇతరత్ జ్యాయః లిఙ్గాచ్చ ॥ 3-4-39॥**

**సూత్రార్థము:-** ***అతః ఇతరత్తు*** = అనాశ్రమిత్వముకంటె, వేరైన ఆశ్రమిత్వమే, ***జ్యాయః***= విశేషమైనది, ***లిఙ్గాత్ చ***= స్మృతివల్లనే (ఇది స్పష్టమగుచున్నది)

అవధారణార్థమందు తు శబ్దము చెప్పబడియున్నది. అతః- అనాశ్రమిగా నుండుటకంటె, ఇతరత్- ఆశ్రమిగ నుండుటయే జ్యాయః= శ్రేష్ఠమైనది. అనాశ్రమిగా నుండుట ఆపద్విషయము. దేహమందు శక్తియు ఇతరసౌకర్యములు గలవాడు ఏదో ఒక ఆశ్రమమును స్వీకరించుట ఉచితమగును. భూయో ధర్మక, అల్పధర్మకయోః అతుల్యకార్యత్వాత్ - అధికమైన ధర్మములను అనుష్ఠించి కార్యమును చేయుటయు, అల్పమైన ధర్మములను అనుష్ఠించి కార్యమును చేయుటయు రెండును సరిసమానములు కావుగదా!



మృతభార్యస్య చ అవైరాగ్యే సతి, దారాలాభః ఆపత్॥ 39 ॥ ఇతి విధురాధికరణమ్ ॥ 9 ॥

## తద్భూతాధికరణమ్ ॥ 3-4-10 ॥

॥సి.సూ.॥ తద్భూతస్య తు నాతద్భావో జైమినేరపి నియమాత్ తద్రూపాభావేభ్యః ॥ 3-4-40 ॥

నైష్ఠికవైఖానసపరివ్రాజకాశ్రమేభ్యః ప్రచ్యుతానామపి బ్రహ్మవిద్యాయామధికారోऽస్తి, నేతి చిన్తాయామ్ – విధురాదివత్ అనాశ్రమైకాన్తైర్దానాదిభిర్విద్యానుగ్రహసంభవాత్ అస్త్యధికారః ఇతి ప్రాప్తే ఉచ్యతే – తద్భూతస్య తు నాతద్భావః– ఇతి। తుశబ్దః పక్షవ్యావృత్త్యర్థః। తద్భూతస్య– నైష్ఠికాద్యాశ్రమనిష్ఠస్య, నాతద్భావః– అతథాభావః అనాశ్రమితత్వేనావస్థానం న సంభవతి। కుతః ? తద్రూపభావేభ్యో నియమాత్ – తద్రూపాణి – తేషాం నైష్ఠికాదీనాం రూపాణి – వేషాః, ధర్మా ఇత్యర్థః; తేషామభావాః – తద్రూపాభావాః; తేభ్యః శాస్త్రైర్నియమాత్ । నైష్టికాద్యాశ్రమప్రవిష్టాన్ స్వాశ్రమధర్మనివృత్తిభ్యో నియచ్ఛన్తి హి శాస్త్రాణి

---

"అనాశ్రమీ న తిష్ఠేత్తు దినమేకమపి ద్విజః" (బ్రాహ్మణుడు ఒకనాడైనను అనాశ్రమిగా నుండకూడదు) అను స్మృతి, శరీరపాటవముగలవాడు ఆశ్రమస్వీకారము చేయుటయే ఉచితమని చెప్పుచున్నది. నివృత్తబ్రహ్మచర్యస్య - స్నాతకవ్రతమును చేసి బ్రహ్మచర్యాశ్రమమునుండి నివర్తించినవానికిని, మృతభార్యగలవాడును వైరాగ్యము ఉన్నందున వాడు సన్యాసాశ్రమమును స్వీకరించుటయే ఉచితమగును. వైరాగ్యముకలుగలేదన్నచో వివాహము చేసుకొనకుండుట ఆపద్విషయము - అశక్తునిగురించినదేయగును. అనగా దేహమందు శక్తిలేనివాడే వివాహము చేసుకొనకుండనుండవలెను. 39.

॥ విధురాధికరణము ముగిసినది. ॥ 9 ॥

## ॥తద్భూతాధికరణము॥ 3-4-10 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో అనాశ్రమిలైన విధురాదులుకూడ జపోపవాసాదులను అనుగ్రాహకములుగా బ్రహ్మవిద్యను అనుష్ఠించవచ్చును కనుక, వారికి బ్రహ్మవిద్యలో అధికారమున్నదని నిర్ణయింపబడినది. అదేవిధముగా ఆశ్రమభ్రష్టులకును బ్రహ్మవిద్యలో అధికారముండునని చెప్పవచ్చునా అను శంకను పరిహరించుటకు ఈ అధికరణము ప్రాప్తమగుచున్నది.

**విషయము:-** ఆశ్రమభ్రష్టులకు బ్రహ్మవిద్యయందు అధికారమును గురించినది.

**సంశయము:-** వివాహము చేసుకొనను అని సంకల్పపూర్వకముగా బ్రహ్మచర్యమును అనుష్ఠించు నైష్ఠికులును, ఇక వనమందే వాసముచేయుదును అని సంకల్పించి వనమందే వాసముచేయు వైఖానసులును అనగా వానప్రస్థులును, సన్యాసులును వారివారి ఆశ్రమధర్మములనుండి ప్రచ్యుతులై భ్రష్టులైనచో వారికి బ్రహ్మవిద్యలో అధికారమున్నదా, లేదా?

**సంశయము వచ్చుటకు కారణము:-** నైష్ఠికాదులు ఆశ్రమభ్రష్టులే అయినను, అనాశ్రమిలు జపోపాసనాదులను సహకారిగా విద్యను అనుష్ఠించవచ్చునని తోచుచున్నది. ఆశ్రమభ్రష్టులైనందున ఎట్టి వైదికకార్యములనుకూడ అనుష్ఠించుటకును అనర్హులు కనుక, విద్యను అనుష్ఠించుటకు వారికి అధికారము లేదని తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమైన పక్షమో నిర్ణయింపలేనందున సంశయము కలుగుచున్నది.

॥సి.సూ.॥ తద్భూతస్య తు న అతద్భావః జైమినేరపి నియమాత్ తద్రూపాభావేభ్యః ॥ 3-4-40॥

**సూత్రార్థము:-** ***తద్భూతస్య తు*** = నైష్ఠికవానప్రస్థసన్యాసాశ్రమములలోనున్నవారికి, ***అతద్భావః నః***= ఆ ఆశ్రమములనుండి దిగజారుట సరిగాదు. ***తద్రూపాభావేభ్యః నియమాత్***= వారికి ఆశ్రమధర్మముల నుండి దిగజారుట (శాస్త్రములు) నిషేధించుటచేత. ***జైమినేరపి***= జైమినిభావమును (ఇదియే.)

**పూర్వపక్షము:-** అనాశ్రమిలైన విధురాదులవలె ఆశ్రమిలుకానివారును అనుష్ఠించతగిన దానాదులను

(ఛాం.2-23-1) బ్రహ్మచార్యాచార్యకులవాసీ తృతీయోఽత్యన్తమాత్మానం ఆచార్యకులేఽవసాదయన్' ఇతి (-) "అరణ్యమియాత్; తతో న పునరేయాత్" ఇతి, 'సంన్యస్యాగ్నిం న పునరావర్తయేత్' (యజు.కా?)ఇతి చ। అతో విధురాదివత్ నైష్ఠికాదీనా మనాశ్రమిత్వేనావస్థానాసంభవాత్ న తాన్ అధికరోతి బ్రహ్మవిద్యా। జైమినేరపి ఇతి అవిగానం దర్శయన్ ఉక్తం స్వాభిమతం ద్రఢయతి॥ 40 ॥

అథస్యాత్ - నైష్ఠికాదీనాం బ్రహ్మచర్యాత్ప్రచ్యుతానాం ప్రాయశ్చిత్తాధికారః సంభవతి। అస్తి చ ప్రాయశ్చిత్తమధికార లక్షణే నిరూపితమ్ 'అవకీర్ణిపశుశ్చ తద్వత్' (పూ.మీ. 6-8-22) ఇతి ॥ అతః ప్రచ్యుతబ్రహ్మచర్యస్య ప్రాయశ్చిత్తసంభవాత్ కృతప్రాయశ్చిత్తో బ్రహ్మవిద్యాయామధికరిష్యత -ఇతి। తత్రాహ

॥సి.సూ.॥ న చాఽఽధికారికమపి పతనానుమానాత్ తదయోగాత్ ॥ 3-4-41॥

అధికారలక్షణోక్తమపి ప్రాయశ్చిత్తం నైష్ఠికాదీనాం తద్ భ్రష్టానాం న సంభవతి; కుతః? పతనానుమానాత్

---

విద్యాసహకారిగా ఆశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులుకూడ బ్రహ్మవిద్యను అనుష్ఠించవచ్చును.

**సిద్ధాంతము:-** తద్భూతస్య తు తద్రూపాభావేభ్యః - తుశబ్దము పూర్వపక్షమును వ్యావర్తించుచున్నది. తద్భూతస్య- నైష్ఠికాద్యాచారనిష్ఠునికి, న అతద్భావః- అనాశ్రమిగానుండుట సంభవించదు. తద్రూపాభావేభ్యః నియమాత్ - తద్రూపాణి తేషాం రూపాణి తద్రూపాణి తేషాం- నైష్ఠికాదులకు, తద్రూపాభావః-తేషాం అభావాః - తద్రూపాభావాః నైష్ఠికాద్యాశ్రమనిష్ఠులు వారు అనుష్ఠింపవలసిన ఆశ్రమధర్మములను శాస్త్రము నియమించుచున్నది. "బ్రహ్మచారీ ఆచార్యకులవాసీత్పృతీయః అత్యన్తం ఆత్మానం ఆచార్యకులే అవసాదయేత్" నైష్ఠికబ్రహ్మచారియైనవాడు ఆయుస్సున్నంతవరకును బ్రహ్మచారిగనేయుండి ఆచార్యగృహమందు ఉండ వలెను అని శాస్త్రము విధించుచున్నది. "అరణ్యమియాత్తతో న పునరేయాత్"- అడవికి పోయి, వసించవలెను అచ్చటినుండి తిరిగి దేశమునకు రాకూడదు- అని వానప్రస్థాశ్రమిని గురించి విధించిన శాస్త్రము సన్యాసిని గురించి 'సన్యాసీ నాగ్నిం పునరావర్తయేత్' - సన్యాసియైనవాడు అగ్నికార్యములను అనగా యాగాదులను తిరిగి చేయకూడదు అని శాస్త్రము విధించుచున్నది. అతః విధురాదులవలె నైష్ఠికాదులు అనాశ్రమిలుగానుండ కూడదుగనుక, ఆశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులు బ్రహ్మవిద్యను అనుష్ఠించకూడదు. జైమినికూడ ఈవిధముగనే అభిప్రాయమును కలిగియున్నారు. దీనిచే తమయొక్క సిద్ధాంతమునకు వేరొక మహర్షియొక్క సమ్మతి యుండుటను చూపి తమ సిద్ధాంతమును దృఢపరచుకొనుచున్నారు. బ్రహ్మచర్యాశ్రమమునుండి ప్రచ్యుతు లైన నైష్ఠికులు దానికి నిర్ణయింపబడిన ప్రాయశ్చిత్తమును చేసినవారుగనుక వారు శుద్ధులగుచున్నారు. అందుచే వారికి బ్రహ్మవిద్యను అనుష్ఠించుటకు అధికారమున్నదని భావించవచ్చును. పూర్వమీమాంసలో అధికారలక్షణమను పేరుగల ప్రాయశ్చిత్తమును విధించు ఆరవ అధ్యాయములో "అవాకీర్ణః పశుః చ తద్వత్" అని ప్రాయశ్చిత్తము చెప్పబడి యున్నది. బ్రహ్మచర్యభ్రష్టుడు అవాకీర్ణుడనబడును. బ్రహ్మచర్యమనునది స్త్రీనియమము; స్త్రీతో చేరకూడదు. ఈ నియమము గృహస్థును వ్యావర్తించి మిగత మూడు ఆశ్రములకును ఉండును. బ్రహ్మచారియైనవాడు భ్రష్టుడైనచో అవాకీర్ణపశుయాగమును చేయవలెను. అవకీర్ణః పశుః గర్దభః - గాడిద. "బ్రహ్మచార్యావానకీర్ణీ నైఋుతం గార్దభమాలభేత" అని బ్రహ్మచర్యాశ్రమమునుండి ప్రచ్యుతులకు ప్రాయశ్చిత్తము చెప్పబడియుండుటచే బ్రహ్మచర్యాశ్రమమునుండి భ్రష్టులైన నైష్ఠికులును ఈ ప్రాయశ్చిత్తమును అనుష్ఠించి పరిశుద్ధులైనచో బ్రహ్మవిద్యలో అధికారముండునని దీనికి సమాధానము చెప్పిరి. 40.

**॥సి.సూ.॥ న చ ఆధికారికమపి పతనానుమానాత్ తదయోగాత్ 3-4-41 ॥**

**సూత్రార్థము:-** **ఆధికారికం అపి న చ=** (పూర్వమీమాంసలో) అధికారలక్షణమైన ఆరవ అధ్యాయము లో చెప్పబడిన ప్రాయశ్చిత్తముకూడ, (ఆశ్రమభ్రష్టుల విషయంలో కుదరదు), **పతనానుమానాత్ తదయోగాత్**



తదయోగాత్ - నైష్ఠికాదీనాం ప్రాచ్యుతానాం పతనస్మృతేః తస్య ప్రాయశ్చిత్త్యాసంభవాత్- 'ఆరూఢో నైష్ఠికం ధర్మ యస్తు ప్రచ్యవతే ద్విజః 7 ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్ స ఆత్మహా' (ఆగ్నేయ. 16-5-23)ఇతి) అతోధికారలక్షణోక్తం ప్రాశ్చిత్తమితరబ్రహ్మచారివిషయమ్ ॥ 41 ॥

॥పూ.సూ.॥ ఉపపూర్వమిత్యేకేభావమశనవత్ తదుక్తమ్ ॥ 3-4-42 ॥

నైష్ఠికాదీనాం బ్రహ్మచర్యప్రచ్యవనముపపూర్వం- ఉపపాతకం మహాపాతకేష్వపరిగణితత్వాదితి, తత్ర ప్రాయశ్చిత్తస్య భావం - విద్యమానతామప్యేకే ఆచార్యా మన్యన్తే; అశనవత్ యథా మధ్వశనాదినిషేధః తత్ప్రాయశ్చిత్తఞ్చ ఉపకుర్వాణస్య నైష్ఠికాదీనాం చ సమానమ్। తదుక్తం స్మృతికారైః, "ఉత్తరేషాం చైతదవిరోధి' (గౌత. 1-ప్ర) ఇతి। గురుకులవాసినో యదుక్తమ్, తత్ స్వాశ్రమావిరోధి ఉత్తరేషామప్యాశ్రమిణాం భవతీత్యర్థః । తద్వదిహాపి బ్రహ్మచర్యప్రచ్యవనే ప్రాయశ్చిత్తసంభవాత్ బ్రహ్మవిద్యాయోగ్యతాప్యస్తి ॥ 42.

॥సి.సూ.॥ బహిస్తు ఉభయధాఽపి స్మృతేరాచారాత్ చ ॥ 3-4-43 ॥

తు శబ్దో మతాన్తరవ్యావృత్త్యర్థః। ఉపపాతకత్వే మహాపాతకత్వేఽప్యేతే బహిర్భూతా ఏవ బ్రహ్మవిద్యాధికారిభ్యః; బ్రహ్మవిద్యాయామనధికృతా ఇత్యర్థః కుతః? స్మృతేః - పూర్వోక్తాత్ పతనస్మరణాత్। యద్యపి కల్మషనిర్హ్వారణాయ కైశ్చిద్వచనైః

---

= (వారు) పతితులని స్మృతి యున్నందున ప్రాయశ్చిత్తం కుదరదు గనుక.

ప్రాయశ్చిత్తము ఆధికారికోత్తమపి- అధికారలక్షణమందు చెప్పబడియున్నందునను నైష్ఠిక- బ్రహ్మచారులు ఇతరబ్రహ్మచారులవలె ఆ ప్రాయశ్చిత్తమును అనుష్ఠించుటకు లేదు. పతనానుమానాత్ తదయోగాత్ - ఆశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులను పతితులుగా స్మృతి చెప్పుటచే, వారికి అనగా నైష్ఠికాదులకు ప్రాయశ్చిత్తమే లేదు. "ఆరూఢో నైష్ఠికం ధర్మం తు ప్రచ్యవతే ద్విజః। ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్ స ఆత్మహా ॥"(నైష్ఠికుడు బ్రహ్మచర్యమునుండి జారినచో అట్టివానికి ప్రాయశ్చిత్తమును నేను చూడలేదు. అతడు ఆత్మహన్త, అది అప్రయోజకమగునట్లు చేసినవాడు.) అని ఆగ్నేయపురాణము చెప్పుచున్నది. కనుక అధికారలక్షణమందు చెప్పబడిన ప్రాయశ్చిత్తము నైష్ఠికేతరబ్రహ్మచారివిషయముగా గ్రహించవలెను. 41.

**॥పూ.సూ.॥ ఉపపూర్వకమపీత్యేకే భావమశనవత్ తదుక్తమ్॥ 3-4-42 ॥**

**సూత్రార్థము:-** **ఏకే=** కొంతమంది ఆచార్యులు, **ఉవపూర్వమపి ఇతి=** (ఆశ్రమమునుండి చ్యుతుడగుట) ఉపపాతకమేనను కారణముచే, **భావం=** (దానికి ప్రాయశ్చిత్తము)ఉన్నది (అని భావిస్తున్నవారు) **అశనవత్=** (కల్లు మొదలగువాటిని) త్రాగుట, (అడ్డుకొనుట, దానికి ప్రాయశ్చిత్తము, మిగత బ్రహ్మచారులకు కూడ- నైష్ఠికబ్రహ్మచారికికూడ సామాన్యమైనది)వలె. **తత్ ఉక్తమ్=** ఈ విషయం స్మృతిలో కూడ చెప్పబడినది.

ఈ సూత్రము సిద్ధాంతమును ఎత్తుకొనక చోద్యము- ఆక్షేపించు సూత్రము. బ్రహ్మచర్యాశ్రమము నుండి భ్రష్టులను మహాపాతకకోటిలో చేర్చనందున ఉపపాతకులలో వీరిని చేర్చవలెను. దానివలన పాపమునకు ప్రాయశ్చిత్తము ఉండునని ఒక ఆచార్యుడు అభిప్రాయపడుచున్నారు. - అశనవత్- బ్రహ్మచారియైనవాడు కల్లు త్రాగుట చేయకూడదు అని శాస్త్రము చెప్పుచున్నది. అయినను, మధుపానము చేసిన ఉపకుర్వానునికి బ్రహ్మచర్యభ్రష్టునికి ప్రాయశ్చిత్తము చెప్పియుండుట నైష్ఠికులకును ఉన్నది - సమమే అని చెప్పవలెను. దీనిని "ఉత్తరేషాం చేతదవిరోధి" అని స్మృతియనునది బ్రహ్మచారికి చెప్పిన ధర్మములుగాని, ప్రాయశ్చిత్తములు గాని నైష్ఠికులకును ఉన్నవని ఏతచ్ఛబ్దముచే పరామర్శించి చెప్పుచున్నది. ఇట్లు, ప్రాయశ్చిత్తము, పాపము ఉన్నవని ఒక అభిజ్ఞుడు చెప్పుచున్నారు. కనుక, ప్రాయశ్చిత్తము చేసికొను నైష్ఠికునికి బ్రహ్మవిద్యలో అధికారమున్నదనియే చెప్పవలెను. ఇది పూర్వపక్షియొక్క అభిప్రాయము 42.

**॥సి.సూ॥ బహిస్తూభయధాఽపి స్మృతేరాచారాచ్చ ॥ 3-4-43 ॥**

ప్రాయశ్చిత్తాధికారో విద్యతే, తథాపి, కర్మాధికారానుగుణశుద్ధిహేతుప్రాయశ్చిత్తం న సంభవతి, 'ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్ స ఆత్మహా' ఇతి స్మృతేరిత్యర్థః। ఆచారాచ్చ - శిష్టా హి నైష్ఠికాదీన్ భ్రష్టాన్ కృతప్రాయశ్చిత్తానపి వర్జయన్తి। తేభ్యో బ్రహ్మవిద్యాదికం నోపదిశన్తి॥ అతః తేషాం నాస్తి బ్రహ్మవిద్యాయామధికారః॥ 43.

॥ ఇతి తద్భూతాధికరణమ్ ॥ 10 ॥

**సూత్రార్థము:-** **ఉభయధా అపి=** (ఆశ్రమమునుండి చ్యుతి -మహాపాతకము, ఉపపాతకము అను) రెంటిలోను ఏదైనను, **బహిస్తు=** (వీరు బ్రహ్మవిద్యయందు అధికారమునకు) బాహ్యమైన వారే. **స్మృతేః =** (వెనుక ఎత్తుకొనిన) స్మృతి చేతనూ, **ఆచారాత్ చ=** పెద్దల అనుష్ఠానముచేతనూ (ఇది దృఢము).

తు శబ్దము వెనుక చెప్పిన మతాంతరమును త్రోసిపుచ్చుచున్నది. ఉభయధాపి - ఆశ్రమభ్రష్టుడైన నైష్ఠికుడు ఉపపాతకుడు గాని, మహాపాతకుడుగాని కావచ్చును. ఎట్లైనను-అనగా రెండు విధములుగను, బహిః- బ్రహ్మవిద్యాధికారమునకు బహిర్భూతులే. అనగా బ్రహ్మవిద్యలో వారికి అధికారము లేదని తాత్పర్యము. ఎందుకనగా, స్మృతేః-'ప్రాయశ్చిత్తం న పశ్యామి' అని పతితులైనవారికి ప్రాయశ్చిత్తము లేదని స్మృతిలో చెప్పబడియున్నది గనుక.

అయ్యా, ఉత్తరేషాం చ ఏతదవిరోధి అను అతిదేశవచనముచే వారికి ప్రాయశ్చిత్తము ప్రాప్తమైయున్నది. "...ప్రాయశ్చిత్తం న పశ్యామి యే న శుధ్యేత్ స ఆత్మహా" అను వచనముచే పతనము చెప్పబడియున్నది. ఇట్లు ప్రాయశ్చిత్తమున్నది, ప్రాయశ్చిత్తము లేదు అను పరస్పరవిరోధమైన వచనములకు పరిహారము ఎట్లు చెప్పబోవుచున్నారు? కొన్ని వచనములు పాపమును పోగొట్టగల ప్రాయశ్చిత్తమున్నదని చెప్పుచున్నదనుట నిజమే. అయినను, "ప్రాయశ్చిత్తం న పశ్యామి" అను వచనముచే కర్మను అనుష్ఠించుటకు అధికారానుగుణముగా శుద్ధిని పొందుటకు ఉన్న ప్రాయశ్చిత్తము లేదు. అనగా, పాపకర్మశక్తి మూడువిధములైనది. మొదటిది ప్రత్యవాయకరి- దోషమును కలిగించునట్టిది. మరియొకటి వైదికకర్మలను అనుష్ఠించుటకు అనుగుణమైన అర్హతను పోగొట్టునది. మూడవది - వెనుక చేసిన పాపమువంటి పాపమును చేయుటలో రుచిని కలిగించునది. ఈ విషయమందు, కొన్ని ప్రాయశ్చిత్తములు మూడువిధములైన పాపశక్తులను పోగొట్టగలవి. కొన్ని ప్రాయశ్చిత్తములు వీటిలొ ఏదైనను ఒక పాపశక్తిని తొలగించగలవి. ప్రకృతమందు అతిదేశపతనస్మృతులకు విరోధము కలిగినందున అతిదేశపతనస్మృతి ప్రత్యవాయదోషమును కలిగించగల శక్తిని నశింపజేయు ప్రాయశ్చిత్తమును చెప్పుచున్నది. పతనస్మృతి "ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్' అనుటచే వైదికకర్మలను అనుష్ఠించుటకు అధికారములేకుండునట్లు చేయు పాపశక్తిని నశింపజేయగల ప్రాయశ్చిత్తము లేదని తెలుపుచున్నది. . కనుక, విరోధము ఏదియు లేదు. అందుచే అతిదేశ వచనముచే సిద్ధమైన ప్రాయశ్చిత్తముచే వైదికకర్మాధికారమును తొలగించు పాపశక్తిచే కలుగు నరకానుభవము లేకపోయినను, పతనస్మృతివచనముచే విద్యయందధికారము లేదని అర్థము.

ఆచారాచ్చ- శిష్టులైన పెద్దలు నైష్ఠికులు మొదలైన ఆశ్రమభ్రష్టులను ప్రాయశ్చిత్తము చేసుకొనినను వారిని చేర్చుకొనలేదు. వారికి విద్యను ఉపదేశించరు. కనుక, ఆశ్రమభ్రష్టులకు బ్రహ్మవిద్యయందధికారము లేదు.

**ప్రశ్న:-** అయ్యా 'అనాశ్రమీ న తిష్ఠేత్'' అని అనాశ్రమిగా నుండకూడదని అనాశ్రమిత్వమును శాస్త్రము నిషేధించుచున్నది. అదేవిధముగ, ఆశ్రమభ్రంశమును -ఆశ్రమమునుండి జారుటను శాస్త్రము నిషేధించుచున్నది. ఈవిధముగా శాస్త్రనిషేధము సమముగా అనగా తుల్యముగా నుండగా, వీరిలో అనాశ్రములకు విద్యయందు అధికార మున్నదనియు, ఆశ్రమభ్రష్టునికి విద్యయందు అధికారము లేదనియు చెప్పుట ఎట్లు కుదురును?



## ॥స్వామ్యధికరణమ్ ॥ 3-4-11 ॥

### ॥పూ.సూ.॥ స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః॥ 3-4-44॥

కర్మాఙ్గాశ్రయాణ్యుద్గీథాద్యుపాసనాని కిం యజమానకర్తృకాణి ఉత ఋత్విక్కర్తృకాణీతి చిన్తాయాం - యజమానకర్తృకాణీత్యాత్రేయో మన్యతే, కుతః? ఫలశ్రుతేః - వేదాన్తవిహితేషు దహరాద్యుపాసనేషు ఫలోపాసనయో రేకాశ్రయత్వదర్శనాత్ ఇహ చ క్రతుఫలాప్రతిబన్ధరూపస్యోద్గీథోపాసనఫలస్య యజమానాశ్రయత్వశ్రవణాదిత్యర్థః। న చ గోదోహనాదివత్ అఙ్గాశ్రయత్వేన యజమానకర్తృత్వాసంభవః; గోదోహనాదిషు హ్యధ్వర్యుకర్తృకప్రణయనాశ్రయగోదోహన ఉపాదానమన్యేనాశక్యమ్; ఇహ తూద్గాతృకర్తృకేప్యుద్గీథే తస్యోద్గీథాదేః రసతమత్వానుసంధానం యజమానేనైవ కర్తుం శక్యతే ॥ 44 ॥

**సమాధానము:-** అయ్యా! "సర్వేతదేనం అభిసమేతి యత్కించ ప్రజాః సాధుకుర్వన్తి యః తత్ ఇహ రైక్వః'' - అందరును ఎవనిని పొందుచున్నారో, లోకమందున్నవారు చేయు సాధుకార్యములు అన్నింటిని ఎవరు చేయుచున్నారోవారు, రైక్వులను అనాశ్రమియైన రైక్వుని శ్రుతిలో ప్రశంసించినందున, అనాశ్రమికి అధికారమున్నదని అనుచున్నాము. ఆశ్రమభ్రష్టులవిషయములో అట్లు శ్లాఘించనందున ఆశ్రమభ్రష్టులకు బ్రహ్మవిద్యయందధికారము లేదనుచున్నాము.

తద్భూతాధికరణము ముగిసినది.

## ॥ స్వామ్యధికరణము ॥ 3-4-11 ॥

**సంగతి:-** వెనుకటి అధికరణములలో ఉపాసనమును అనుష్ఠించదగిన అధికారులు, అట్టి ఉపాసనకు అధికారము లేనివారిని గురించియు విచారింపబడినది. ఈ అధికరణములో క్రత్వంగభూతోద్గీథా-ద్యుపాసనమును అనుష్ఠించుటకు ఎవరికి అధికారమున్నదను విషయమును గురించి విచారింపబడుచున్నది. ప్రాసంగిక సంగతి.

**విషయము:-** ఉద్గీథోపాసనాధికారిని గురించినది.

**సంశయము:-** క్రత్వంగభూత ఉద్గీథోపాసనమును యజమానుడు చేయవలెనా? లేక ఋత్విక్కు చేయవలెనా? ఉద్గీథోపాసనాని యజమానకర్తృకాని అని సంశయకోటిని చెప్పవచ్చును. కాని ఉద్గీథోపాసనము కర్మాంగము కాదని తెలుపుటకు కర్మాంగాశ్రయాణి అనియు చెప్పబడుచున్నది.

**సంశయము వచ్చుటకు కారణము:-** దహరాద్యుపాసనములను ఫలేచ్ఛగల యజమానులే అనుష్ఠించుట చూచుచున్నాము. కనుక ఫలేచ్ఛగల యజమానులే అనుష్ఠించవలెనని తోచుచున్నది. పశు ఫలాకాంక్షియైన యజమానుడున్నను గోదోహనప్రణయనమును ఋత్విక్కులు చేయుట చూచుచున్నాము. అదేవిధముగా, ఉద్గీథాద్యుపాసనమును ఋత్విక్కే చేయవలెననియు తోచుచున్నది. ఈ రెండు పక్షములలో ఏది యుక్తియుక్తమో నిర్ణయింపలేనివానికి సంశయము కలుగుచున్నది.

### ॥పూ.సూ.॥ స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః ॥ 3-4-44॥

**సూత్రార్థము:-** **స్వామినః=** (ఉద్గీథోపాసన)యజమానుడు చేయవలసినదేయగును. **ఫలశ్రుతేః=** (అతడికేగదా! ఆ ఉపాసన)ఫలము చెప్పబడుచున్నది, **ఇతి ఆత్రేయః=** అని ఆత్రేయులు(భావించుచున్నారు)

**పూర్వపక్షము:-** ఈ సూత్రము పూర్వపక్షసూత్రము. ఉద్గీథోపాసనమును యజమానుడే చేయవలెను అని ఆత్రేయులు అభిప్రాయపడుచున్నారు.ఎందుకనగా, వేదాంతములలో విధింపబడిన దహరా-ద్యుపాసనములలో ఫలమును పొందువాడే ఉపాసనమును చేయుట కనబడుచున్నందున. 'ఫలోపాసనయోః ఏకాశ్రయత్వదర్శనాత్'. ఇచ్చుటకూడ క్రతుఫలాప్రతిబన్ధరూపఫలస్య - యాగముయొక్క ఫలము ఆటంకములు

ఇతి ప్రాప్తేఽభిధీయతే-

॥సి.సూ.॥ ఆర్త్విజ్యమిత్యౌడులోమిస్తస్మై హి పరిక్రీయతే ॥ 3-4-45 ॥

ఆర్త్విజ్యమ్- ఋత్విజః కర్మ ఉద్గీథాద్యుపాసనమిత్యౌడులోమిరాచార్యో మన్యతే। కుతః? తస్మై హి ప్రయోజనాయ ఋత్విక్ పరిక్రీయతే; ఫలసాధనభూతస్య సాఙ్గస్య క్రతోరుపాదానాయేత్యర్థః। కర్మవిధిషు, "ఋత్విజో వృణీతే", "ఋత్విగ్భ్యో దక్షిణాం దదాతి" (యజుః-6-3-7) ఇతి ఋత్విక్కర్తృకత్వశాస్త్రేణ ఫలసాధనభూతం సాఙ్గం కర్మ ఋత్విగ్భిరనుష్ఠేయమిత్యవగమ్యతే; తదన్తర్గతాని కాయికాని మానసాని చ కర్మాణి ఋత్విక్కర్తృకాణ్యేవ। న చ శక్త్యశక్తీ తస్య నిబన్ధనమ్। యద్యప్యుద్గీథాద్యుపాసనం పురుషార్థః, తథాపి క్రత్వధికృతాధికారత్వాత్ క్రతోశ్చ సాఙ్గస్య ఋత్విక్కర్తృకత్వాత్, "యదేవ విద్యయా కరోతి... తదేవ వీర్యవత్తరమ్" ఇతి ఋత్విక్కర్తృకక్రియోపయోగిత్వేన విద్యాయాస్తదేకకర్తృకత్వశ్రవణాత్

లేకుండ వెంటనే లభించవలెనని వీర్యవత్తరత్వరూపఫలమును కోరి చేయు ఉపాసనమును యజమానుడు చేయవలెనని చెప్పవలెను.

అయ్యా! గోదోహనప్రణయనము అంగాశ్రయముగా నుండుటచే ఋత్విక్కు చేయునది అని చెప్పిన విధముగనే ఇచ్చటకూడ ఉద్గీథోపాసనముకూడ క్రత్వంగభూతోద్గీథమును ఆశ్రయించి యుండుటచే ఋత్విక్కర్తృకమనియే చెప్పవలెను. అనగా, గోదోహనము పురుషార్థమైనను, తత్కరణప్రణయనము పురుషార్థసాధకమైన ప్రణయనమును ఋత్విక్కే చేయుచున్నాడు. అట్లే ఉద్గీథోపాసనము పురుషార్థమైనను, ఆ ఉద్గీథాద్యుపాసనమును ఋత్విక్కే చేయుట న్యాయము. (గోదోహనేన పశుకామః) అనియు, 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి'' అనియు విధింపబడినందున గోదోహన అపఃప్రణయనమునకు పశుఫలము పురుషార్థము. ఉద్గీథోపాసనమునకు వీర్యవత్తరత్వము ప్రతిబంధకనివృత్తిఫలము పురుషార్థము.

అయ్యా మీరు చెప్పునది సరిగాదు. అచ్చట గోదోహన అపఃప్రణయనమును యజమానుడు చేయుట శక్యము కాదు. అందుచే ఋత్విక్కులతో అపఃప్రణయనమును చేయమని చెప్పబడినది. ఇచ్చట అట్లు చెప్పుటకు లేదు. ఇచ్చట ఉద్గాతృకర్తృకము ఉద్గీథము. అచ్చట ఉద్గీథమును 'రసానాం రసతమత్వం' అను అనుసంధానమును యజమానునిచే చేయబడుట సాధ్యము. కనుక, యజమానకర్తృకమే. క్రత్వంగాశ్రయోద్గీథ ఉపాసనము అని ఆత్రేయమహర్షి అభిప్రాయపడుచున్నారు. 44.

॥సి.సూ.॥ ఆర్త్విజ్యమితి ఔడులోమిః తస్మై హి పరిక్రియతే ॥ 3-4-45 ॥

**సూత్రార్థము:-** **ఆర్త్విజ్యం** = (ఉద్గీథోపాసనము) ఋత్విక్కుచే అనుష్ఠింపబడవలసినదే, **ఇతి ఔడులోమిః**= అని ఔడులోమి అను మహర్షి (భావించుచున్నారు), **హి**= ఎందుచేతననగా, **తస్మై** = అంగములతోనున్న యాగమును చేయుటకొరకే, **పరిక్రీయతే**= (ఋత్విగ్దక్షిణ మొదలైనవాటిని ఇచ్చి) స్వీకరించుచున్నారు గదా!

ఈ సూత్రము సిద్ధాంతసూత్రము. ఉద్గీథోపాసనము ఆర్త్విజము అనగా ఋత్విక్కుల చేయవలసిన కర్మ. ఋత్విక్కే ఉద్గీథోపాసనమును చేయవలెనని ఔడులోమి అను ఆచార్యులు అభిప్రాయపడుచున్నారు. ఎందుకనగా, తస్మైహి- సాంగక్రత్వనుష్ఠానప్రయోజనముకొరకు, పరిక్రీయతే- అనగా ఫలసాధనభూతమైన అంగముతోకూడిన క్రతువును చేయుటకొరకు ఋత్విక్కులు దక్షిణను ఇచ్చి స్వీకరించబడుచున్నారు అని అర్థము. "ఋత్విజో వృణీతే (ఋత్విక్కులను వరించుచున్నారు) ఋత్విజో దక్షిణాం దదాతి(ఋత్విక్కులకు దక్షిణ ఇచ్చుచున్నారు) అని ఋత్విక్కులను గురించిన ప్రకరణములో సూత్రము చెప్పుచున్నది.

అంగములతో యాగము చేయుటకొరకు ఋత్విగ్వరణము, వారికి దక్షిణ నిచ్చుటయు,



ఋత్విక్కర్తృకాణ్యేతాని। దహరాదిషూపాసనేషు ఋత్విక్కర్తృకత్వాశ్రవణాత్, "శాస్త్రఫలం ప్రయోక్తరి" (పూ.మీ. 3-7-18) ఇతి న్యాయాచ్చ ఫలికర్తృకత్వమేవ ॥ 45 ॥

ఇతి స్వామ్యధికరణమ్ ॥

॥సహకార్యన్తరవిధ్యధికరణమ్ ॥ 3-4-12 ॥

॥సి.సూ. ॥ సహకార్యన్తరవిధిః పక్షేణ తృతీయం తద్వతో విధ్యాదివత్ ॥ (3-4-46)

'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్। బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాయ మునిః" (బృ5-5-1) ఇత్యత్ర బాల్యపాణ్డిత్యవత్ మౌనమపి విధీయతే, ఉతానూద్యత ఇతి విశయే - మౌనపాణ్డిత్యశబ్దయోః జ్ఞానార్థత్వాత్, "పాణ్డిత్యం

విహితమగుటచే క్రత్వన్తర్గతమైన కాయిక, మానసిక వ్యాపారములను ఋత్విక్కే చేయవలెనుగనుక ఉద్గీథోపాసనమునుకూడ ఋత్విక్కే చేయవలెను. ఈ విషయములో యజమానుడు చేయవచ్చును, చేయకూడదు అనునది శక్తి, అశక్తిప్రయోజకముకాదు, కారణము కాదు.

అయ్యా! ఉద్గీథోపాసనము క్రతువునకు అంగమైనగదా! ఋత్విక్కర్తృకమనవలెను! ఇది అంగముకాదే! యద్యపి ఉద్గీథోపాసనమునకు వీర్యవత్తరత్వరూపపురుషార్థమున్నది. దానిచే అది యాగమునకు అంగముకాదు. కాని ఋత్విక్కర్తృకకర్మకు ఉపయోగముగానున్నందున ప్రోక్షణాదులవలె ఇదియును ఋత్విక్కర్తృకమే! అనగా యదేవ విద్యయా కరోతి, తదేవ వీర్యవత్తరమితి అని ఋత్విక్కర్తృకమైన క్రియకు ఉపకారముగా నున్నందున, విద్యాయాః తదేకకర్తృకాశ్రయణం - ఉపాసనమును సాంగముగా కర్మను అనుష్ఠించు ఋత్విక్కే చేయవలెనని చెప్పబడుచున్నది. 45.

స్వామ్యధికరణము ముగిసెను.

॥ సహకార్యన్తరవిధ్యధికరణము॥ 3-4-12 ॥

**సంగతి:-** యజ్ఞాదులును, శమదమాదులును, విద్యకు అంగము అని సర్వాపేక్షాధికరణ(5)మందు శమదమాద్యధికరణ(6)మందును ప్రసాదించిబడియున్నది. ఆ తరువాత ప్రసక్తానుప్రసక్తముగా, వచ్చినవాటిని గురించి విచారింపబడి నిర్ణయింపబడినవి. ఇప్పుడు విద్యకు అంగాన్తరమును చెప్పుటకు ఈ అధికరణము ప్రాప్తమగుచున్నది.

**విషయము:-** మౌనమును గురించినది. విషయవాక్యము "తస్మాత్ బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్య అథ మునిః మౌనం చ అమౌనం చ నిర్విద్య బ్రాహ్మణః'' (బృ.5-5-1) తస్మాత్ - వైరాగ్యము తప్పక కావలెను గనుక, బ్రాహ్మణః-వేదము సమస్తమును సంపూర్ణముగా అధ్యయనము చేసినవాడు, పాండిత్యం- ఆచార్యోపదేశముచేపొందిన అర్థజ్ఞానమును, నిర్విద్య- పొంది, (ప్రాప్య) బాల్యేన తిష్ఠాసేత్- తనయొక్క గొప్పతనమును బహిర్గతముచేయక నున్న పిల్లలవలె స్వమాహాత్మ్యమును ప్రకటించకనే- 'బాల్యం చ పాండిత్యం చ నిర్విద్య అథ మునిః స్యాత్' - బాల్య, పాండిత్యములను పొందినతరువాత, మునిః స్యాత్- మరల మరల చింతనమును చేయుచున్న ఉపాసనమునకు అవలంబనముగా నున్న శుభాశ్రయమును చింతించువానిగా నుండవలెను. 'మౌనంచ అమౌనం చ'- బాల్య పాండిత్యమును శుభాశ్రయసంశీలనమును. 'నిర్విద్య'- పొంది, అతః- పిదప, బ్రాహ్మణః - నిదిధ్యాసమును - అనగా ధ్యానమును పొందినవాడగును అని మీద చెప్పిన విషయవాక్యమునకు అర్థము.

ఈ మూడంగములను ఎందుకు ఒకే అధికరణములో చేర్చక వేరువేరుగా చెప్పియున్నారు అనగా- వాటిని ఒకటిగా చెప్పుటకు వీలులేనివిధముగా సంగతివిశేషములుగలవిగా నుండుటచే వేరువేరుగా చెప్పవలసి వచ్చినది. అనగా, మననము అనునది చింతనము - ధ్యానించుట.ఇది ప్రవృత్తిరూపముగా నున్నను,

**నిర్విద్య" ఇతి విహితమేవ జ్ఞానమ్, "అథ మునిః" ఇత్యనూద్యతే; విధిశబ్దో న హ్యత్ర శ్రూయతే ఇత్యేవం ప్రాప్యతే బ్రూమః। సహకార్యన్తరవిధిః ఇతి। తద్వతః– విద్యావతః। విధ్యాదిత్ విధీయతే ఇతి యజ్ఞాదిః సర్వాశ్రమధర్మః శమదమాదిశ్చ విధిశబ్దేన**

---

ధ్యానమునకు అవలంబనముగా నుండు శుభాశ్రయము, భగవానునిదివ్యమంగళవిగ్రహము. దానిని విషయముగా గలది మౌనము. యజ్ఞము, శమదమాదులు శుభాశ్రయమును విషయముగా గలవికావు. కనుక, యజ్ఞములు, శమదమాదుల కంటెను మౌనము విలక్షణమైనది. శుభాశ్రయమును విషయముగా గలవికావు అనుటలో యజ్ఞశమదమాదులకు సాధర్మ్యముండుటచే వాటిని చెప్పిన తరువాత మౌనమును చెప్పుచున్నారు. శుభాశ్రయాగోచరవైలక్షణ్యముచే యజ్ఞశమదమాదుల మధ్యను మననమును విచారింపలేదు. విద్యాసహకారిత్వము మూడింటికిని ఉండుటచేత వాటిని నిరూపించినతరువాత మౌనమును విచారించు చున్నారు.

**సంశయము:-** ఈ వాక్యమందు మౌనము పాండిత్యమును అనువదించుచున్నదా? లేక మౌనమును విధించుచున్నదా?

**సంశయము వచ్చుటకు కారణము:-** పాండిత్యం నిర్విద్య అనునప్పటివలె అథ మునిః అన్నపుడు కూడ విధిప్రత్యయము లేనందున వెనుక చెప్పిన పాండిత్యముయొక్క అనువాదమే అని చెప్పవచ్చునని తోచుచున్నది. ఇంతవరకును మౌనమునుగురించి చెప్పనందున విధియున్నట్లు గ్రహించవలెనేమో అనియు తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమైన పక్షమో తెలియక సంశయము వచ్చుచున్నది.

**॥ సి.సూ.॥ సహకార్యన్తరవిధిః పక్షేణ తృతీయం తద్వతో విధ్యాదివత్ ॥ 3-4-46 ॥**

**సూత్రార్థము:-** **తద్వతః=** బ్రహ్మవిద్యను అనుష్ఠించువానికి, **విధ్యాదివత్=** (విద్యకు అంగముగా) విధింపబడు యజ్ఞాదులను, శమదమాదులను, అనువదింపబడు శ్రవణమననములవలె (అథ మునిః అను బృహదారణ్యకవాక్యమందు చెప్పబడు), **సహకార్యన్తరవిధిః=** మరికొన్ని ఇతరములైన అంగములను విధించినట్లే అగును. **తృతీయం=** (అది బాల్యము, పిండిత్యము మొదలగు వంటివాటితో) మూడవదగు మౌనము అనబడు మననమే. **పక్షేణ=** (మునిశబ్దమును) చాల ఆదరముతో (పరాశరులు మొదలగు బాగా మననమును చేయు మునివరుల విషయములో వ్యవహరించుటచేత)

**పూర్వపక్షము:-** 'అథ మునిః' అన్నపుడు, అశ్రవణాత్- విధిశబ్దము లేనందున వెనుక చెప్పిన పాండిత్యమును, పాండిత్య, ముని, శబ్దములు రెండును జ్ఞానార్థములు గనుక, పాండిత్యం నిర్విద్య-ఈ పాండిత్యశబ్దము విహితమైన జ్ఞానమును అనువదించుచున్నది. 'మౌనశబ్దస్య మననార్థత్వాత్ మననస్య శ్రవణప్రతిష్ఠార్థ జ్ఞానరూపత్వాత్ పండితశబ్దస్య విద్వద్విషయప్రసిద్ధేశ్చ మౌనపాండిత్యపదయోః జ్ఞానార్థత్వమ్'. (శ్రుతప్రకా) అనగా, మౌనశబ్దమునకు మననమని అర్థము. మననము అనునదియే ఆచార్యసకాశమున వినిన అర్థమును స్థిరపరచుకొనుటకు మరలమరల చింతనము చేయుట. కనుక, శ్రవణప్రతిష్ఠార్థత్వాత్ మననం జ్ఞానవిశేషరూప మగును. పాండిత్యశబ్దము విద్వాంసుని చెప్పునని ప్రసిద్ధము. కనుక, మౌనపాండిత్య శబ్దములు జ్ఞానార్థములని చెప్పబడినది.

**సిద్ధాంతము:-** తద్వతః బ్రహ్మవిద్యావతః- బ్రహ్మోపాసకునికి విధ్యాదులవలె సహకారిగా విధింపబడిన యజ్ఞాద్యాశ్రమధర్మములు శమదమాదులు. ఆదిశబ్దముచే శ్రవణమననములను గ్రహించవలెను. తద్వత్ - వాటివలె. అథ మునిః అన్నపుడు సహకార్యంతరవిధి. ఇచ్చటకూడ విధీయత ఇతి సహకార్యన్తరశ్చాసౌ విధిశ్చ సహకార్యన్తరవిధిః అని సమాసము. సహకార్యన్తరముగా విధింపబడినది. అనగా విధీయమానం సహకార్యన్తరం అని తాత్పర్యము. ఇట్లు మునిశబ్దముచే చెప్పబడు సహకార్యన్తరము. తృతీయం - బాల్య



**ఉచ్యతే। ఆదిశబ్దేన శ్రవణమననే గృహ్యేతే। సహకార్యన్తరవిధిరిత్యత్రాపి విధీయత ఇతి విధిః; సహకార్యన్తరవిధిశ్చేతి సహ-కార్యన్తర విధిః। ఏతదుక్తం భవతి– యథా 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన' ఇత్యాదినా, 'శాన్తో దాన్తః' ఇత్యాదినా చ సహకారీ యజ్ఞాదిః శమదమాదిశ్చ విధీయతే – యథా చ 'శ్రోతవ్యో మన్తవ్యః' (బృ.4-4-5) ఇతి శ్రవణమననే చార్థప్రాప్తే విద్యాసహకారిత్వేన గృహ్యేతే– తథా "తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య'ఇత్యాదినా పాణ్డిత్యం బాల్యం మౌనమితి త్రితయం విద్యాయాస్సహకార్యన్తరం విధీయతే – ఇతి। మౌనం చ పాణ్డిత్యాదర్థాన్తరమిత్యాహ – పక్షేణేతి। మునిశబ్దస్య పక్షేణ ప్రకృష్టమననశీలే వ్యాసాదౌ ప్రయోగదర్శనాత్ మౌనం పాణ్డిత్యబాల్యయోర్ద్వయోస్తృతీయమ్। యద్యపి, 'అథ మునిః' ఇత్యత్ర విధిప్రత్యయో న శ్రూయతే, తథాపి, మౌనస్యాప్రాప్తత్వాత్ విధేయత్వమఙ్గీకరణీయమ్' – అథ మునిస్స్యాత్ ఇతి। ఇదం చ మౌనం శ్రవణప్రతిష్ఠార్థాన్మననాదర్థాన్తరభూతముపాసనాలమ్బనస్య పునఃపునస్సంశీలనం తద్భావనారూపమ్।**

**తదేవం వాక్యార్థః– బ్రాహ్మణః–విద్యావాన్। పాణ్డిత్యం నిర్విద్య – ఉపాస్యం బ్రహ్మతత్త్వం పరిశుద్ధం పరిపూర్ణం చ విదిత్వా– శ్రవణమననాభ్యామప్రాప్తం (భ్యాం ప్రాప్తం) వేదనం ప్రతిలభ్యేత్యర్థః। తచ్చ భగవద్భక్తిసహకృతసత్త్వవివృద్ధికృతమ్;**

---

పాణ్డిత్యయోః తృతీయం పునఃపునః సంశీలనరూపం మౌనం - బాల్య పాండిత్యశబ్దములతో మూడవశబ్దమైన -మరలమరల శుభాశ్రయమును - దివ్యమంగళవిగ్రహమును మననముచేయుటయే, మౌనము- అని అర్థము పక్షేణ పరిగ్రహించియున్నందున ప్రకృష్టమననశీలులైన పరాశరాదులవిషయమున మునిశబ్దప్రయోగ మున్నందున మహాతపస్వులైన పరాశరుడు వ్యాసుడు మొదలైనవారిని మునులని చెప్పుట చూచుటచే, మునిశబ్దమునకు పునఃపునఃసంశీలనరూపమైన ఆలంబనశుభాశ్రయచింతనము చేయుట అను అర్థము లభించుచున్నదని సూత్రార్థము.

ఇక ఏతదుక్తం భవతి అని ఆరంభించి ఈ సూత్రమునకు వాక్యార్థమును చెప్పుచున్నారు. 'తమేతం వేదానువచనేన' అనుటచేతను, 'శాన్తోదాన్తః' అనుటచేతను యజ్ఞశమదమాదులు సహకారులుగా విధింపబడు చున్నట్లే ఎట్లు శ్రోతవ్యో మన్తవ్యః అని అర్థప్రాప్తములైన శ్రవణమననములు విద్యాసహకారులుగా గ్రహించు చున్నామో, అట్లే తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య ఇత్యాదివాక్యములచేత పాండిత్యము, బాల్యము మౌనములుగా మూడును విద్యాసహకార్యన్తరములుగా విధింపబడుచున్నవి. మౌనము అనునది పాండిత్యాత్ అర్థాన్తరం - వేరైనది అని పక్షేణ అను పదముచేత చెప్పుచున్నారు. ముని శబ్దము పక్షేణ- ప్రకృష్టమననశీలులు- మహాతపస్వులు అయిన వ్యాసాదులను మునులు అని చెప్పుట కనబడుచున్నందున, మౌనము అనునది బాల్యపాండిత్యములు రెంటితో మూడవది యగును. అథ మునిః అనునప్పుడు విధిప్రత్యయము లేకపోయినను, ఇంతవరకు మౌనమునుగురించి చెప్పనందున అథ మునిః స్యాత్ అని మౌనమును విధిగా చెప్పినట్లు గ్రహించవలెను. ఈ మౌనము శ్రవణప్రతిష్ఠార్థపునఃపునఃచిన్తనము చేయుట యను మననముకంటెను వేరైనది. ఉపాసనారంభమునకు పునఃపునఃసంశీలనము తద్భావనారూపము.

అనగా, దివ్యమంగళవిగ్రహమునే ధ్యానము చేసికొనుట భావనారూపము. మారీచుడు శ్రీరామునియే తలంచుకొనుచుండుటచే 'వృక్షే వృక్షే చ పశ్యామి చీరకృష్ణాజినం పరం' అని అంతటను శ్రీరాముడు ఉన్నట్లుగనే అతడికి తోచినట్లుగనే ఉపాసకునికిని భావనాప్రకర్షముచే శ్రీమన్నారాయణుడు తోచవలెను. అందులకై పునఃపునస్సంశీలనరూపమననమును చేయవలెను. ఇట్లు బ్రాహ్మణః-బ్రహ్మోపాసకుడు, పాండిత్యం నిర్విద్య - ఉపాస్యమైన బ్రహ్మతత్త్వము పరిశుద్ధమైనది, పరిపూర్ణమైనది, అని తెలుసుకొని, శ్రవణమననములచే - ఉపాసించి- అని అర్థము. ఆ వేదనము భగవద్భక్తిచే కలుగు సత్త్వవృద్ధిచే కలుగును. దీనినిగురించి, 'నాయమాత్మా వేదైః' అని ఆరంభించి, 'భక్త్యాతు అనన్యయా శక్యః జ్ఞాతుమ్' అని కృష్ణపరమాత్మ గీతలో

యథోక్తం, "నాహం వేదైః' ఇత్యారభ్య, 'భక్త్యా త్వనన్యయా శక్యః ...జ్ఞాతుమ్ " (గీ. 11-53,54) ఇతి। శ్రుతిశ్చ, "యస్య దేవే పరా భక్తిః" (శ్వే.6-23) "నాయమాత్మా ప్రవచనేన' (కఠ.2-2-23) ఇత్యాదికా। బాల్యేన తిష్ఠాసేత్। బాల్యస్వరూపం చానన్తరమేవ వక్ష్యతే। బాల్యం చ పాండిత్యం చ నిర్విద్యాథ మునిః స్యాత్ – బాల్యపాణ్డిత్యే యథావదుపాదాయ పరిశుద్ధే పరిపూర్ణే బ్రహ్మణి మననశీలో భవేత్ నిదిధ్యాసనరూపవిద్యావాప్తయే। ఏవమేవ త్రితయోపాదానేన లబ్ధవిద్యో భవతీత్యాహ, అమౌనం చ మౌనం చ నిర్విద్యాథ బ్రాహ్మణః ఇతి। అమౌనం మౌనేతరసహకారికలాపః; తం చ మౌనం చ యథావదుపాదదానో విద్యాకాష్ఠాం తదేకనిష్పాద్యాం లభేతేత్యర్థః। స బ్రాహ్మణః కేన స్యాత్ ఇతి ఉక్తా దుపాయాత్ కిమన్యోపాయోऽస్తీతి పృష్టే, యేన స్యాత్ తేనేదృశ ఏవ ఇతి, "యేన మౌనపర్యన్తేన బ్రాహ్మణస్స్యాదిత్యుక్తమ్, తేనైవేదృశస్స్యాత్; న కేనాప్యన్యేనోపాయేన' ఇతి పరిహృతమ్। అతః సర్వేష్వాశ్రమేషు స్థితస్య విదుషో యజ్ఞాదిస్వాశ్రమధర్మవత్ పాణ్డిత్యాదికం మౌనతృతీయం విద్యాయాస్సహకార్యన్తరం విధీయతే ॥ 46 ॥

అథ స్యాత్ – యది సర్వేష్వాశ్రమేషు స్థితానాం విదుషాం తత్తదాశ్రమధర్మసహకారిణో మౌనతృతీయసచివా విద్యా బ్రహ్మప్రాప్తిసాధనముచ్యతే, కథం తర్హి ఛాన్దోగ్యే, "అభిసమావృత్య కుటుమ్బే శుచౌ దేశే"(ఛాం.8-15-1) ఇత్యారభ్య, "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే; న చ పునరావర్తతే' ఇతి యావదాయుషం గార్హస్థ్యధర్మేణ స్థితిదర్శనముపపద్యతే అత ఆహ–

---

ప్రసాదించియున్నాడు. "యస్య దేవే పరాభక్తిః'', "నాయమాత్మా ప్రవచనేన లభ్యః' అని శ్రుతి చెప్పుచున్నది. 'బాల్యేన తిష్ఠాసేత్'- బాలస్వరూపమును గురించి తరువాతి అధికరణములో చెప్పబడుచున్నది. బాల్యం చ పాండిత్యం చ నిర్విద్య అథ మునిః స్యాత్ - బాల్యపాండిత్యములు యథావత్తుగా, స్వీకరించి పరిశుద్ధమైన పరిపూర్ణమైన బ్రహ్మమందు నిదిధ్యాసనరూపవిద్యను పొందుటకు మననశీలుడవవలెను. ఈవిధముగా, ఈ మూడింటిని గ్రమించుటచేత విద్యను పొందినవాడగుచున్నాడనుచున్నారు. "అథ అమౌనం చ మౌనం చ నిర్విద్య బ్రాహ్మణః'' అని అమౌనము- మౌనేతరమైన యజ్ఞశమదమాదులు సహకారులు. అమౌనమును, మౌనమును యథావత్తుగా అనుష్ఠించువాడు, వీటిచే కలిగిన విద్యయొక్క పూర్తిని పొందును అని అర్థము. "స బ్రాహ్మణః తేన స్యామ్?' - ఏ ఉపాయముచే బ్రహ్మవేత్తగా నగును అని ప్రశ్నించగా, 'యేనస్యాత్ తేన ఈదృశ ఏవ' యేన- మననపర్యన్తమైన అనుష్ఠానముచే బ్రాహ్యణుడు అగును అని చెప్పుచున్నారు. అందుచేతనే "ఈదృశః స్యాత్' ఇదితప్ప వేరు ఉపాయము లేదు అని పరిహారము - అనగా సమాధానము చెప్పబడినది. కనుక, సమస్తాశ్రమిలకును యజ్ఞాద్యాశ్రమధర్మములు శమదమాదులతోబాటు బాల్యపాండిత్యములు మూడవదిగా మౌనము, సహకార్యన్తరసాధనముగా విధింపబడుచున్నది. 46.

అయ్యా! అన్ని ఆశ్రమములలోనున్న ఉపాసకులకును వారివారి ఆశ్రమకర్మలతోబాటు మూడవదియైన మౌనముతోకూడిన విద్య అనగా ఉపాసనము బ్రహ్మప్రాప్తిసాధనము అని చెప్పుచున్నారు. ఛాందోగ్యములో "అభిసమావృత్య కుటుమ్బే శుచౌ దేశే'' అని ఆరంభించి, "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకం అభిసంపద్యతే న చ పునరావర్తతే'' అని ఆయుష్కాలపర్యన్తము గృహస్థాశ్రమధర్మముతోనున్నవానిగనే ఉండవలెనని చెప్పియుండుటచే ఇతరాశ్రమధర్మివ్యక్తులను గురించి చెప్పనందున, ఇతరాశ్రమిలును వారివారి ఆశ్రమములకు తగిన ధర్మములను అనుష్ఠించి ఉపాసనము చేయవచ్చునని ఎట్లు ఉపపన్నమగును? ఈ ఆక్షేపమునకు సమాధానమును ప్రసాదించుచున్నారు.

**॥సి.సూ.॥ కృత్స్నభావాత్ తు గృహిణోపసంహారః ॥ 3-4-47 ॥**

**సూత్రార్థము:-** ***కృత్స్నభావాత్ తు***= అన్ని ఆశ్రమములకును (బ్రహ్మవిద్య) ఉన్నది గనుక, ***గృహిణా ఉపసంహారః***= (ఛాందోగ్యములో)గృహస్థాశ్రమములో నున్నటువంటివారికి తగినదిగా, (సంబంధిం



**॥సి.సూ.॥ కృత్స్నభావాత్తు గృహిణోపసంహారః॥ 3-4-47 ॥**

తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి। కృత్స్నభావాత్ – కృత్స్నేషు భావాత్ కృత్స్నేష్వాశ్రమేషు విద్యాయాః సద్భావాత్ గృహిణోప్యస్తీతి తేనోపసంహారః। తస్మాత్ సర్వాశ్రమధర్మప్రదర్శనార్థో గృహిణోపసంహార ఇత్యభిప్రాయః ॥ 47॥

తథైతస్మిన్నపి వాక్యే, బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి' (బృ-5-5-1) ఇతి పారివ్రాజ్యైకాన్తధర్మం ప్రతిపాద్య, 'తస్మాత్ బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య' ఇత్యాదినా, పారివ్రాజ్యధర్మస్థితి-హేతుకమౌనతృతీయసహకారివిధానం ప్రదర్శనార్థమిత్యాహ–

**॥ సి.సూ.॥ మౌనవదితరేషామప్యుపదేశాత్ ॥3-4-48 ॥**

సర్వైషణావినిర్ముక్తస్య భిక్షాచరణపూర్వకమౌనోపదేశః సర్వేషామాశ్రమధర్మిణాం ప్రదర్శనార్థః। కుతః ? ఏవంవిధమౌనోపదేశవత్ ఇతరేషామాశ్రమిణామపి, 'త్రయో ధర్మస్కన్ధాః।' (ఛాం.2-23-1) ఇత్యారభ్య 'బ్రహ్మసంస్థోऽమృతత్వమేతి' ఇతి బ్రహ్మప్రాప్త్యుపదేశాత్। ఉపపాదితశ్చ పూర్వమేవ బ్రహ్మసంస్థశబ్దః, సర్వాశ్రమిసాధారణ ఇతి। అతః సుష్ఠూక్తమ్ – యజ్ఞాదిసర్వాశ్రమధర్మవత్ మౌనతృతీయః పాణ్డిత్యాదిర్విద్యాసహకారిత్వేన విధీయతే ఇతి ॥ 48 ॥

॥ ఇతి సహకార్యన్తరవిధ్యధికరణమ్ ॥12 ॥

---

చినదిగా) (బ్రహ్మవిద్యను) నిశ్చయించుట (ఇతరాశ్రమములకు ఉదాహరణముగ చూపుటకే యగును)

తు శబ్దము ఆక్షేపమును నిరసించుచున్నది. కృత్స్నభావాత్ - కృత్స్నేషు భావాత్ - అన్ని ఆశ్రమముల వారికిని విద్యయందు అధికారము ఉన్నది గనుక, గృహిణా- గృహస్థులకు నున్నదని యుపసంహారము గావించిరి. కనుక, సకలాశ్రమధర్మప్రదర్శనార్థము గృహిణా ఉపసంహారః - గృహస్థునిచే ఉపసంహారము చేయబడినది. అనగా, గృహస్థాశ్రమమును చెప్పుట, ఇతరాశ్రమధర్మములను చెప్పినట్లే యగునని అర్థము.47.

అయ్యా! బృహదారణ్యకములో నున్న ఈ వాక్యమందుకూడ - 'బ్రాహ్మణః పుత్రేషణాయాశ్చ, విత్తైషణాయాశ్చ, లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి' అని సన్యాసులకే చెందిన ధర్మమును చెప్పి. 'తస్మాత్ బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య' అనుటచే, పారివ్రాజ్యధర్మస్థితిహేతుకమైన మౌనమును తృతీయసహకారిగా విధించుట ఇతరాశ్రమిలకు ప్రదర్శనార్థమే ననుచున్నారు.

**॥సి.సూ.॥ మౌనవత్ ఇతరేషామపి ఉపదేశాత్ ॥ 3-4-48 ॥**

**సూత్రార్థము:-** ***మౌనవత్***= (బృహదారణ్యకములో బ్రహ్మవిద్యానిష్ఠునికి) మౌనమును (అంగముగా నుపదేశించుట) వలె, **ఇతరేషాం అపి**= (ఛాందోగ్యము మొదలైనవాటిలో, ఇతరాశ్రమములలోనున్నవారికి కూడ, ***ఉపదేశాత్***=(బ్రహ్మప్రాప్తిని) ఉపదేశించుటచే(బృహదారణ్యకములో మౌనమును సన్యాసికి అంగముగా విధించుటకూడ (ఇతరాశ్రమిలకు ఎత్తిచూపుటకే.)

అన్ని కోరికలను వదలి భిక్షాచరణపూర్వకమౌనోపదేశమనునది సమస్తాశ్రమిలయొక్క ధర్మములకును ప్రదర్శనమగుచున్నది. ఇది ఉపలక్షణము. ఎందులకనగా, 'త్రయో ధర్మస్కంధాః' అని ప్రారంభించి 'బ్రహ్మసంస్థో అమృతత్వమేతి'' అని బ్రహ్మప్రాప్తిని చెప్పియున్నందున మౌనమువలె ఇతరాశ్రమిలకును బ్రహ్మప్రాప్తి కలదు. వెనుకనే బ్రహ్మసంస్థశబ్దము సర్వాశ్రమసాధనమని చెప్పితిమి. అనగా, బ్రహ్మణి సంస్థా- సంస్థితః బ్రహ్మసంస్థత్వమ్; తచ్చ సర్వేషాం సంభవత్యేవ। అని 3-4-19వసూత్రములో వ్యాసులవారు ప్రసాదించియున్నారు. కనుక, యజ్ఞాది సర్వాశ్రమధర్మమువలె 'మౌనతృతీయపాండిత్యాదిః విద్యాసహకారిత్వేన విధీయతే' అని సుష్ఠూక్తము. 48.

సహకార్యన్తరవిధ్యధికరణము ముగిసినది.

## ॥ అనావిష్కారాధికరణమ్ ॥ 3-4-13 ॥

### ॥ సి.సూ.॥ అనావిష్కుర్వన్నన్వయాత్ ॥ 3-4-49 ॥

'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం బాల్యేన తిష్ఠాసేత్' (బృ. 5-5-21) ఇత్యత్ర విదుషా బాల్యముపాదేయతయా శ్రుతమ్। బాలస్య భావః, కర్మ వా బాల్యమ్ । బాలభావస్య వయోవస్థావిశేషస్య అనుపాదేయత్వాత్ కర్మైవేహ గృహ్యతే । తత్ర కిం బాలస్య కర్మ కామచారాదికం సర్వం విదుషోపాదేయమ్; ఉత డమ్భాదిరహితత్వమేవేతి విశయే - విశేషాభావాత్ సర్వముపాదేయమ్; నియమశాస్త్రాణి చ విశేషవిధినానేన బాధ్యన్త ఇతి ఏవం ప్రాప్తేభిధీయతే - అనావిష్కుర్వన్నితి. బాలస్య యత్ స్వభావానావిష్కారరూపం కర్మ, తదుపాదదానో వర్తేత విద్వాన్ । కుతః? అన్వయాత్ - తస్యైవాన్వయాత్ । బాల్యేన

---

## ॥ అనావిష్కారాధికరణము 3-4-13.॥

**సంగతి:-** వెనుకటి అధికరణములో బాల్యపాండిత్యమౌనములు మూడును విద్యాసహకారులని విహితములని చెప్పియున్నారు. వాటిలో బాల్యశబ్దముయొక్క అర్థమును తెలుపుటకు ఈ అధికరణము ప్రాప్తమగు చున్నది.

**విషయము:-** బాల్యశబ్దముయొక్క అర్థమును గురించినది. బాల్యశబ్దమునకు బాలస్య భావః బాల్యం అనియో, బాలస్య కర్మ బాల్యం అనియో చెప్పవచ్చును. బ్రహ్మోపాసకునికి బాలభావమనునది వయోవస్థావిశేషము అనగా చిరుప్రాయము సంభవించదుగదా! కనుక, బాలస్య కర్మ బాల్యం అనియే చెప్పవలెను. ఈ విషయములో సంశయము కలుగుచున్నది.

**సంశయము:-** విద్వాంసునికి కామచారకామభక్షణాదులన్నియు ఉపాదేయమా- గ్రహింపబడవలెనా, లేక డంభాదిరహితమైన స్వమాహాత్మ్యమును తెలుపకనుండుటయా?

**సంశయము కలుగుటకు కారణము:-** శాస్త్రము విధించుటచే కామచారకామభక్షణాదులు లన్నియు ఉపాదేయములే అని చెప్పవలెనని తోచుచున్నది. "నావిరతః దుశ్చరితాత్" అని శాస్త్రనిషేధమున్నందున స్వమాహాత్మ్యమును ప్రకటించక నుండుటయే బాల్యశబ్దమునకు అర్థముగా గ్రహించవలెనని తోచుచున్నది. ఇందు ఏది యుక్తియుక్తమైన పక్షమో నిశ్చయింపలేనందున సంశయము కలుగుచున్నది.

### ॥సి.సూ.॥ అనావిష్కుర్వన్ అన్వయాత్ ॥ 3-4-49 ॥

**సూత్రార్థము:-** **అనావిష్కుర్వన్=** (జ్ఞాని) తన స్వభావమును ప్రకటించకపోవుటయే (బాలుని) చర్యగా నుండవలెను. **అన్వయాత్=** (తిష్ఠాసేత్ అను విధిలో ఇట్టి) అన్వయమే సాధ్యము గనుక.

**పూర్వపక్షము:-** విశేషాభావాత్ - సూచించి, ఏమియు చెప్పనందున కామచారాదులన్నియు ఉపాదేయములే. అనగా, బాలులవలె ఆచారము, అనాచారము అని చూడకుండ ఇష్టప్రకారము మనస్సునకు తోచినట్లు నడుచుకొనుటయే. కామభక్షః కామవాదః- స్వేచ్ఛగా తినుట, ఇష్టమువచ్చినట్లు మాటలాడుట, - వీటన్నిటిని విద్వాంసుడు గ్రహించవలెననియే బాల్యేన తిష్ఠాసేత్ అని విధింపబడుచున్నది.

అయ్యా! రాగప్రాప్తమైన కామచారకామభక్షణాదులు విధింపబడుచున్నవా అని ఎట్లు సందేహము కలుగుచున్నది? పత్నితో కలయుట రాగప్రాప్తముగానున్నను, ఋతౌ ఉపేయాత్ అని విధింపబడలేదా? ఆ విధియనునది ఋతుకాలవ్యతిరిక్తకాలమందు పత్నితో చేరకూడదని నియమార్థము విధింపబడినట్లు ఇచ్చట గ్రహించవలెను. రాగప్రాప్తమైన విషయము నిషేధింపబడియున్నందున దానిని ఎట్లు విధింపవచ్చును?

ప్రాణిహింస చేయకూడదని నిషేధింపబడినను, స్వర్గఫలేచ్ఛుకులకు పశ్వాలంభనము విధింపబడలేదా? అదేవిధముగా, బాల్యవిధానముకూడ సంభవించవచ్చును.

విద్వాంసునికి ఆచారములను గురించియు, ఆహారమును గురించియు నియమమును శాస్త్రము కల్పించినపుడు కామచారకామభక్షణాదులు ఎట్లు కుదురును అన్నచో, బాల్యేన తిష్ఠాసేత్ అను విశేషవిధిని



తిష్ఠాసేత్ ఇత్యస్మిన్ విధౌతస్యైవ హ్యన్వయసంభవః; ఇతరేషాం విద్యావిరోధిత్వశ్రవణాత్, 'నావిరతో దుశ్చరితాన్నాశాన్తో నాసమాహితః। నాశాన్తమానసో వాపి ప్రజ్ఞానేనైనమాప్నుయాత్ (కఠ.2-24). 'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః (ఛాం.7-26-2) ఇత్యాదిషు.॥ 49॥ ఇతి అనావిష్కారాధికరణమ్॥ 13 ॥

## ॥ ఐహికాధికరణమ్ ॥ 3-4-14 ॥

### ॥సి.సూ.॥ ఐహికమప్రస్తుతప్రతిబన్ధే తద్దర్శనాత్ ॥ 3-4-50 ॥

ద్వివిధా విద్యా- అభ్యుదయఫలా, ముక్తిఫలా చ। తత్రాభ్యుదయఫలా స్వసాధనభూతైః పుణ్యకర్మభిః పుణ్యకర్మాన్తరమేవ ఉత్పద్యతే, ఉతానన్తరమ్ కాలాన్తరే వేత్యనియమ ఇతి సంశయః। పూర్వకృతైఃపుణ్యకర్మభిర్హి విద్వాన్ జాయతే। యథోక్తం

---

ఆ శాస్త్రములను బాధించును అని చెప్పవలెను. ఆ శాస్త్రము ఉపాసకుడగు విద్వాంసునిగురించి చెప్పినది కాదు. అపండితునిగురించి చెప్పినదియనియే చెప్పవలెను.

**సిద్ధాంతము:-** స్వమాహాత్మ్యమును బహిర్గతము చేయకనే యుండుట అను బాలుని చేష్ట ఏది యున్నదో దానిని విద్వాంసుడు స్వీకరించి అనుసరించవలెను. ఎందుకనగా, అన్వయాత్ - తస్మాత్ బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్'అని శ్రుతిలో విద్యాంగముగా విధింపబడిన బాల్యము స్వమాహాత్మ్యమును అనావిష్కారరూపకర్మగనే విద్యాంగముగా నుండదగినది. కామచారకామవాదకామభక్షణాదులు విద్యావిరోధులు గనుక వాటిని విద్యాంగములుగా చెప్పుట కుదరదు. 'నావిరతః దుశ్చరితాత్ నా శాన్తః నాసమాహితః। నాశాన్తమనసో వాపి ప్రజ్ఞానేనేనం ఆప్నుయాత్' (చెడునడువడిగలవాడును, అశాంతమనముగలవాడును, మనసును నిగ్రహించనివాడును జ్ఞానముచే బ్రహ్మమును పొందుట సాధ్యము కాదు) అని కామచారాదులు తగవని నిషేధింపబడినందునను, 'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః' (శుద్ధమైన శాస్త్రవిహితమైన ఆహారమును భుజించిననే మనశ్శుద్ధి యేర్పడును. మనసు శుద్ధముగానున్నచో, ధ్రువాస్మృతి - అవిచ్ఛిన్న స్మృతిసన్తానరూపధ్యానమును చేయుట సాధ్యమగును) అనియు, ఆహారశుద్ధిని చెప్పియున్నందున కామభక్షణము నిషిద్ధము. బ్రహ్మవిద్యానిష్ఠుని గురించియే ఇట్లు విశేషించి విధింపబడుచున్నది. స్వమాహాత్మ్యావిష్కారరూపబాలకర్మయే విద్యాంగముగా విధింపబడుటకు యోగ్యమగునని నిశ్చయింపవలెను. 49.

॥అనావిష్కారాధికరణము ముగిసెను॥ 13 ॥

## ॥ ఐహికాధికరణము॥ 3-4-14 ॥

**సంగతి:-** ఇంతవరకును బ్రహ్మవిద్యయొక్క అంగము విచారింపబడినది. అంగీభూత-బ్రహ్మవిద్యోత్పత్తిసమయమును నిరూపించుటకు రెండు అధికరణములు ప్రాప్తములగుచున్నవి. వీటిలో మోక్షేతరఫలసాధనభూతబ్రహ్మవిద్యోత్పత్తియొక్క సమయమును ఈ అధికరణములో చెప్పబడుచున్నది.

**విషయము:-** అభ్యుదయఫలవిద్య, మోక్షఫలవిద్య అని బ్రహ్మవిద్య రెండు విధములు. మోక్షేతరఫల-సాధనభూతబ్రహ్మవిద్యోత్పత్తియొక్క సమయమునుగురించి విచారించుట.

**సంశయము:-** ఐహికఫలసాధనభూతమైన ఉపాసనము స్వసాధనపుణ్యకర్మనిష్పత్త్యనంతరము-వెంటనే కలుగుచున్నదా? లేక కాలాంతరమున సంభవించుచున్నదా అనియు, దీనికి నియమము లేదా అనియు సంశయము.

**సంశయము కలుగుటకు కారణము:-** సాధనను పూర్తిచేసినచో సాధ్యమును పొందవలెనుగనుక, తరువాత లభించునని తోచుచున్నది. ప్రతిబంధకమున్నచో ప్రతిబంధక నివృత్త్యనంతరమును, ప్రతిబంధకము లేనిచో సాధనానంతరమే కలుగును. ఇందులో నియమమును చెప్పుటకేమియును లేదనునట్లు తోచుచున్నది. వీటిలో ఏది యుక్తియుక్తమో తెలియనందున సంశయము కలుగుచున్నది.

భగవతా "చతుర్విధా భజన్తే మాం జనాః సుకృతినోర్జున' (గీ.7-16) ఇతి । సాధనే నిర్వృత్తే విలమ్బహేత్వభావాదనన్తరమేవేతి ప్రాప్తే ఉచ్యతే- ఐహికమప్రస్తుతప్రతిబన్ధే-ఇతి । ఐహికమ్- అభ్యుదయఫలముపాసనమ్ అప్రస్తుతప్రతిబన్ధే అప్రస్తుతే - ప్రబలకర్మాన్తరప్రతిబన్ధే అసతి అనన్తరమ్, ప్రతిబన్ధే సతి తదుత్తరకాలమిత్యనియమః । కుతః? తద్దర్శనాత్ । దృశ్యతే హి ప్రబలకర్మాన్తరేణ, కర్మఫలప్రతిబన్ధాభ్యుపగమః శ్రుతౌ, 'యదేవవిద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరమ్' (ఛాం.1-1-10) ఇత్యుద్గీథవిద్యాయుక్తస్య కర్మణః ఫలాప్రతిబన్ధశ్రవణాత్ ॥ 50 ॥ ఇతి ఐహికాధికరణమ్ ॥ 14 ॥

**॥ ముక్తిఫలాధికరణమ్। 3-4-15 ॥**

***॥సి.సూ.॥ ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేస్తదవస్థావధృతేః॥ 3-4-51 ॥***

ముక్తిఫలస్యాప్యుపాసనస్య స్వసాధనభూతైరతిశయితకర్మభిరుత్పత్తావేవమేవ కాలానియమః, తస్యాపి

---

***॥సి.సూ.॥ ఐహికమప్రస్తుతప్రతిబన్ధే తద్దర్శనాత్ ॥ 3-4-50 ॥***

**సూత్రార్థము:-** **ఐహికం=** ఈ లోకమందు లభించునట్టి ఫలములకొరకు చేయు ఉపాసనమును, **అప్రస్తుతప్రతిబన్ధే=** బలిష్ఠములైన వేరొక పూర్వకర్మచే అడ్డుకొనబడనపుడు, (వెంటనే కలుగును, అడ్డుకొనబడినచో వేరుసమయమందు కలుగును. ఇట్లు ఫలోత్పత్తికాలనియమము లేదు. ఎందుకనగా) **తద్దర్శనాత్=** (బలిష్ఠమైన వేరొక పూర్వకర్మచే కర్మఫలము అడ్డుకొనబడునని) వేదవాక్యము చెప్పుటచే.

**పూర్వపక్షము:-** వెనుకటి జన్మములలో చేసిన పుణ్యకర్మలచే విద్వాంసుడగుచున్నాడు. దీనినే భగవానుడు భగవద్గీతలో "చతుర్విధా భజన్తే మాం జనాః సుకృతినః అర్జున!" (పుణ్యము చేసినవారు నాలుగువిధములుగానున్నవారు నన్ను ఉపాసించుచున్నారు.) అని చెప్పెను. కనుక, సాధనమును అనుష్ఠించి పూర్తిచేసినచో ఆలస్యమునకు కారణము లేదుగనుక ఆ వెనువెంటనే ఫలము లభించును అని చెప్పవలెను.

**సిద్ధాంతము:-** ఐహికము- మోక్షేతర(అభ్యుదయ)ఫలసాధనమైన ఉపాసనము -అప్రస్తుతప్రతిబంధే ప్రబల పాపకర్మాన్తరముచే ప్రతిబంధము లేనిచో, అనంతరమేవ - వెంటనే అనియు, ప్రతిబంధమేర్పడినచో అది తొలగినపిదపనే అనియు అనియమమును చెప్పవలెను. తద్దర్శనాత్ - యదేవ విద్యయా కరోతీతి శ్రద్ధయా ఉపనిషదా, తదేవ వీర్యవత్తరం భవతి అని ఉద్గీథోపాసనముతో చేయు కర్మ ఆటంకములు లేని ఫలము గలదగును అని శ్రుతిలో చెప్పబడియుండుటచే ప్రబలపాపకర్మాన్తరముచే కర్మఫలమునకు ప్రతిబంధకమును అభ్యుపగమము చేయవలెను. కనుక అనియమమే చెప్పవలెను. 50.

ఐహికాధికరణము ముగిసినది.

***॥ ముక్తిఫలాధికరణము॥ 3-4-15 ॥***

**సంగతి:-** ముక్తిని ఫలముగాగల ఉపాసనమునకును ఉత్పత్తికాలనియమము లేదు అని తెలుపుటకై ఈ అధికరణము చెప్పబడుచున్నది.

**విషయము:-** ముక్తిని ఫలముగా గల బ్రహ్మోపాసనఫలోత్పత్తికాలమును గురించినది. ఉద్గీథోపాసనము చేయని యజ్ఞాదులచే లభించు పరవిద్యోత్పత్తి కాలమును గురించినది.

**సంశయము:-** ముక్తిని ఫలముగా గల ఉపాసనము దానికి సాధనమైన కర్మానుష్ఠానాంతరము కలుగుచున్నదా? లేక తరువాతకూడ కలుగవచ్చును. కాలాంతరమందును కలుగవచ్చును. వీటిలో నియమము చెప్పుటకు వీలగునా?

**సంశయము వచ్చుటకు కారణము:-** పరవిద్యాసాధనముగనుక, కర్మాన్తరములు ప్రతిబంధకములు కావు అని తోచుటచే, నియమము చెప్పవచ్చునని తోచుచున్నది. దానికిని ప్రబలపాపకర్మచే



పూర్వవత్ప్రతిబన్ధాభావప్రతిబన్ధసమాప్తిరూపావస్థావగతేః - అత్రాపి తస్య హేతోస్సమానత్వాదిత్యర్థః ॥

సర్వేభ్యః కర్మభ్యో ముక్తిఫలవిద్యాసాధనస్య కర్మణః ప్రబలత్వాత్ప్రతిబన్ధాసంభవ ఇత్యధికా శంకా ॥

తత్రాపి బ్రహ్మవిదపచారాణాం పూర్వకృతానాం ప్రబలానాం సంభవాత్ప్రతిబన్ధసమ్భవ ఇతి పరిహారః। ద్విరుక్తిరధ్యాయపరిసమాప్తిం ద్యోతయతి ॥51 ॥

॥ ఇతి శ్రీశారీరకమీమాంసాభాష్యే ముఖ్తిఫలాధికరణమ్॥ 15 ॥

॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే

తృతీయస్యాధ్యాయస్య చతుర్థః పాదః ॥ 4 ॥

సమాప్తశ్చాధ్యాయః॥ 3 ॥

శుభం భూయాత్

---

ప్రతిబంధము కలుగును అన్నచో, అనియమము చెప్పవలెననియు తోచుచున్నది. వీటిలో యుక్తియుక్తమైన పక్షమును తెలుసుకొనలేక సంశయము కలుగుచున్నది.

***॥సి.సూ.॥ ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేస్తదవస్థావధృతేః॥ 3-4-51 ॥***

**సూత్రార్థము:-** **ఏవం** = వెనుకటి అధికరణములో చెప్పబడినవిధముగా, **ముక్తిఫలానియమః=** మోక్షమును ఫలముగాగల బ్రహ్మోపాసనమునకు (అది కలుగుటకు సాధనమైన పుణ్యకర్మను అనుష్ఠించిన వెంటనే ఆ ఉపాసనమునకు) ఫలము కలుగుచున్నదను నియమము లేదు. **తదవస్థాధృతేః=** ఆ మోక్షమును ఫలముగాగల బ్రహ్మోపాసనఫలోత్పత్తి కాలావధి నిర్ణయింపబడియున్నందున.

**పూర్వపక్షము:-** అన్ని కర్మలకంటెను ముక్తిని ఫలముగా గల విద్యకు సాధకమైన కర్మ, భగవత్ప్రీత్యతిశయమును కలిగించుటచే అది ప్రబలము. కనుక, దానికి ప్రతిబంధకము ఉండకూడదు. (ఇది అతిదేశాధికరణముగనుక ఈ పూర్వపక్షమును అధికశంక అని యందురు.)

**సిద్ధాంతము:-** ముక్తిని ఫలముగాగల ఉపాసనమునకుకూడ, సాధనభూతమైన అతిశయితకర్మలచే కలుగువిషయమందును, వెనుకటివలెనే కాలానియమము చెప్పవలెను. దానికిని పూర్వజన్మలలో చేసిన బ్రహ్మవేత్తల పట్ల చేసిన అపచారరూపమైన ప్రబలమైన ప్రతిబంధకము ఉన్నచో, ప్రతిబంధకమున్నందున అనంతరము అని చెప్పుటయును సాధ్యము కాదు. భగవదప్రీతిని కలిగించగల ప్రబలప్రతిబంధకమైన బ్రహ్మవిదపచారములేనిచో అనంతరమే ఉపాసననిష్పత్తి యని చెప్పవచ్చును. కనుక, అనియమమనియే చెప్పవలెను. మూడవ అధ్యాయపూర్తిని తదవస్థావధృతే స్తదవస్థాధృతేః అని రెండు సారులు చెప్పుట సూచించుచున్నది. 51.

అత్ర కశ్చిద్విశేషశ్చేత్ కృష్ణమార్యముఖోద్గతః।
దోషశ్చేన్మామకీనోయం క్షమ్యతాం హృదయాలుభిః॥
ఇతి విజ్ఞాపయత్యేషః శ్రీభాష్యాఖ్యావంశజః శ్రీవాసపదాశ్రయో శ్రీనివాసదాసః॥

శ్రీ శ్రీనివాసః ప్రీయతామ్

ముక్తిఫలాధికరణము ముగిసినది.

మూడవ అధ్యాయమున

నాలుగవ పాదము పూర్తియైనది

శ్రీమద్భగవద్రామానుజవిరచిత శారీరకమీమాంసాభాష్యమున

మూడవ అధ్యాయము సంపన్నము.

శుభమస్తు